# అర్థశాస్త్రం

## భారత దేశ ఆర్థికాభివృద్ధి - ప్రణాళికా రచన

(ఖండాలు I - III)

BRAOU

డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

హైదరాబాదు

2004

# రచయితల బృందం

**సంపాదకుడు**
ఆచార్య. పి. రామయ్య

**సహసంపాదకులు**
డా. బి. సుందర్ రావు
డా. కె. సతీష్ రెడ్డి

115049
27-4-05

**రచయితలు**
ఆచార్య. వి. లక్ష్మణ రావు
ఆచార్య. ఎన్. నారాయణ
ఆచార్య. పి. రామయ్య
ఆచార్య. ఎల్. కె. మోహన్ రావు
ఆచార్య. ఎన్. లింగమూర్తి
డా॥ ఏ.ఆర్. కె. మూర్తి
డా॥ బి. రాఘవులు నాయుడు
డా॥ ఏ. సుదర్శన్ రెడ్డి
డా॥ ఎం. సుందర్ రావు
డా॥ బి. సుందర్ రావు
శ్రీ ఎన్. సత్యనారాయణ

Dr. B R.A.O.U. LIBRARY
Acc. No. 115049
Date 27.4.2005
Call No 330
ART
330
ART
BRAOU

డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాద్.
ప్రథమ ముద్రణ - 1997
Re-print - 2000 , 2001 ,2004

1997 డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం.
అన్ని హక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలో ఏ భాగమైన ఉపయోగించదలచుకొంటే విశ్వవిద్యాలయం అనుమతి పొందాలి. ఈ పుస్తకం సార్వత్రిక విశ్వవిద్యాలయం పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులో ఒక భాగం.

ఇతర వివరాలకు : డైరెక్టర్ (అకాడమిక్) డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం,
రోడ్ నెం. 46, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ - 500 033ను సంప్రదించ గలరు.

Lr. No. 944/Dr. BRAOU/DMP/PTG/F.No. 80/J.O. 121/2004-05/ Dt.07-09-04/Copies 400
Printed at : **SHIVA ART PRINTERS**, 1-7-571, Zamistanpur, Musheerabad, Hyderabad-20. ✆ : 9246530

# పరిచయం

భారత దేశం రాజకీయంగా బ్రిటిష్ వలస దేశంగా దాదాపు 200 సంవత్సరాల అస్వతంత్ర దేశంగా మనవలసి వచ్చింది. బ్రిటిష్ పాలకుల వలస విధానం ఫలితంగా భారత దేశ ఆర్థికవ్యవస్థకు పరిపాలన వల్ల కలిగిన విఘాతాన్ని సరిదిద్ది, కోల్పోయిన స్వస్థతను చేకూర్చి ప్రగతి మార్గంలో నడపడానికి దేశనాయకులు ప్రణాళికల పరంపరను కొనసాగిస్తూ ప్రస్తుతం 9వ పంచవర్ష ప్రణాళిక అదులుచేసే స్థాయికి చేరుకోవడం జరిగింది. పంచవర్ష ప్రణాళికల చరిత్రలో కొన్ని ఆందోళన కలిగించే సంఘటనలు ఎదురైనా పట్టుదలతో ఎంచుకొన్న మార్గంలోనే పయనించడానికి నిశ్చయించారు దేశనాయకులు.

దేశకాల పరిస్థితులలో వచ్చిన పరిణామాలవల్ల ప్రభుత్వ దృక్పథాలలో మార్పులు కలుగుతూ వచ్చాయి. ఒకప్పుడు ప్రభుత్వ ఆధిపత్యానికి తిరుగులేని విధంగా విధాన రూపకల్పన జరిగితే ఈ మధ్య కాలంలో ప్రభుత్వరంగ ప్రాబల్యాన్ని, పాత్రను పునర్నిర్వచించాలనే ఆలోచనా ధోరణి ప్రాముఖ్యం సంతరించుకొంది. ప్రణాళికాయుగంలో దేశ ఆర్థికవ్యవస్థ అనేకానేక అవరోధాలను ఎదుర్కొంది. వాటిని తొలగించి వివిధ రంగాలలో సాధించిన పురోగతిని విమర్శనాత్మకంగా పరిశీలించే ఉద్దేశంతోనే భారతదేశ ఆర్థికాభివృద్ధి - ప్రణాళికా రచన అనే ప్రస్తుత గ్రంథం చేపట్టడం జరిగింది.

ఈ పాఠ్యాంశాలలో 6 ఖండాలు, 25 భాగాలు ఉన్నాయి. పఠన సౌలభ్యం దృష్ట్యా వీటిని రెండు విడివిడి పుస్తకాలుగా రూపొందించాం. మొదటి పుస్తకంలో 3 ఖండాలు, 13 భాగాలను చేర్చాం. మిగిలిన ఖండాలను, భాగాలను రెండో సంపుటిగా వెలువరిస్తున్నాం. మొదటి భాగంలో భారత ఆర్థికవ్యవస్థ స్వరూపం, లక్షణాలు, జాతీయాదాయంలోని మార్పులు, స్వాతంత్ర్యం తదుపరి ఆర్థిక ప్రగతిని తెలియజేయడంతో ప్రారంభించి, వ్యవసాయ రంగంలో, పారిశ్రామిక రంగంలో చేసిన కృషి, సాధించిన ప్రగతిని రెండవ ఖండంలో వివరించి చివరి ఖండంలో అవస్థాపన సౌకర్యాలు ఆర్థికాభివృద్ధికి ఎంత అవసరమో వివరించడంతో ముగించాం. ఈ పుస్తకం భారత దేశ ప్రగతి తీరు తెన్నులను సమగ్రంగా చిత్రించడం జరిగిందనే మేం విశ్వసిస్తున్నాం.

BRAOU

# విషయ సూచిక


| భాగం పేరు | | | పేజి |
|---|---|---|---|
| **ఖండం-I** | : | **భారత ఆర్థికవ్యవస్థ - స్వరూపం, లక్షణాలు** | 1 |
| భాగం-1 | : | భారత దేశ ఆర్థిక వ్యవస్థపై బ్రిటిష్ పాలన ప్రభావం (1850-1947) | 3 |
| భాగం-2 | : | 1947 తరువాత భారత దేశంలో ఆర్థిక ప్రగతి-సమీక్ష | 22 |
| భాగం-3 | : | జాతీయదాయం-నిర్మాణ గతమైన మార్పులు | 63 |
| **ఖండం-II** | : | **వ్యవసాయాభివృద్ధి** | 85 |
| భాగం-4 | : | జాతీయదాయంలో వ్యవసాయ రంగం వాటా | 87 |
| భాగం-5 | : | వ్యవసాయ ఉత్పాదకత | 99 |
| భాగం-6 | : | భూసంస్కరణలు | 113 |
| భాగం-7 | : | హరిత విప్లవం | 131 |
| భాగం-8 | : | వ్యవసాయ ధరల విధానం | 151 |
| **ఖండం-III** | : | **పారిశ్రామిక, అవస్థాపనల అభివృద్ధి** | 179 |
| భాగం-9 | : | స్వాతంత్ర్యానంతరం పారిశ్రామిక విధానం | 181 |
| భాగం-10 | : | భారత దేశంలో పారిశ్రామికాభివృద్ధి - తీరుతెన్నులు | 194 |
| భాగం-11 | : | భారత దేశపు, విదేశీయ మూలధనం వాటా ఇటీవలే సంభవించిన మార్పులు | 218 |
| భాగం-12 | : | చిన్నతరహా పరిశ్రమలు - కుటీర పరిశ్రమలు - ఆర్థికాభివృద్ధి | 237 |
| భాగం-13 | : | అవస్థాపన నిర్మాణం - రవాణా, శక్తి రంగాల అభివృద్ధి | 250 |


BRAOU

BRAOU

# ఖండం - 1: భారత ఆర్థిక వ్యవస్థ - స్వరూపం, లక్షణాలు

భారతదేశం పరాయిపాలనలో దీర్ఘకాలం అనేక ఇబ్బందులు ఎదుర్కొంది. వలస పాలనలో ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి దాదాపు లేదనే చెప్పవచ్చు. వలస పాలకులు తమ మాతృదేశానికి వలసలను మార్కెట్‌లుగాను, వాళ్ళ పరిశ్రమలకు అవసరమైన ముడిపదార్థాలు సప్లయ్ చేసే దేశాలుగానే పరిగణించారేగాని వలస దేశాల ఆర్థిక వ్యవస్థల అభ్యున్నతికి ఏమాత్రం కృషి చేయలేదనేది చారిత్రక సత్యం. పరపీడననుంచి విముక్తి చెంది సర్వస్వతంత్రమైన దేశంగా అవతరించే వరకు భారతదేశ ఆర్థిక వ్యవస్థలో స్తబ్దత నెలకొనేఉంది.

స్వాతంత్ర్యం లభించిన వెంటనే దేశం అనేక చిక్కు సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. వాటిలో ముఖ్యంగా పేర్కొనదగ్గవి దేశవిభజన, యుద్ధానంతరం భారతదేశానికి ఎదురైన సమస్యలు. ఈ సమస్యలున్నా భారతజాతీయ నాయకులు భారత దేశంలో ప్రణాళికాబద్ధ ప్రగతికి కంకణం కట్టుకొని పంచవర్ష ప్రణాళికలు రూపొందించడానికి పూనుకొన్నారు. పంచవర్ష ప్రణాళికల చరిత్రలో కొన్ని ఆందోళన కలిగించే సంఘటనలు ఎదురైనప్పటికీ పట్టుదలతో ఎంచుకొన్న మార్గంలోనే పయనించడానికి నిశ్చయించారు మన జాతీయ నాయకులు. ఈ కృషి ఫలితంగా ఈనాటి వరకు 7 పంచవర్ష ప్రణాళికలు అమలుజరిగాయి. ఎనిమిదో ప్రణాళిక ప్రస్తుతం అమలులో ఉంది.

దేశంలో కాలక్రమంలో వచ్చిన రాజకీయ పరిణామాలవల్ల విభిన్న దృక్పథాలున్న రాజకీయ పార్టీలు రాజ్యపాలకులు కావడం వల్ల, ప్రపంచ దేశాలలో కలుగుతున్న రాజకీయ, ఆర్థిక పరిణామాలవల్ల మన నాయకులు, ప్రభుత్వాల దృక్పథాలలో మార్పులు కలుగుతూ వచ్చాయి. ఒకప్పుడు ప్రభుత్వరంగానికే పెద్ద పీటవేయాలని నిర్ణయిస్తే, ఈనాడు వాటి పాత్రను పునర్నిర్వచించి, నడపవలసిన మార్గాన్ని నిర్దేశించడం జరుగుతోంది. పంచవర్ష ప్రణాళికల కాలంలో దేశం సాధించిన ఆర్థిక ప్రగతి స్వరూపాన్ని, ఎన్నుకొన్న మార్గాన్ని మూల్యాంకనం చేయడంతో పాటు ఆర్థిక విధానంలో కనిపిస్తున్న నూతన పోకడలను విమర్శనాదృష్టితో పరిశీలించి దాని ఉచితానుచితాలను బేరీజు వేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ బ్లాకులోని మొదటి రెండు పాఠాలు స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యం తరవాతి కాలాలలో జరిగిన అభివృద్ధి కృషిని సమీక్షించడంతో పాటు, సాధించిన ప్రగతిని, విధాన నిర్ణయాలలోని మార్పులను, వాటి పర్యవసానాలను అంచనావేయడానికి ప్రయత్నించడం జరిగింది.

మూడో పాఠంలో భారత దేశజాతీయాదాయాన్ని అంచనావేసే విషయంలో జరిగిన తొలి ప్రయత్నాలను గురించి ఆతరవాతి అంచనాల గురించి, జాతీయ, తలసరి ఆదాయాలలో జరిగిన వృద్ధి తీరు, ధోరణులు మొదలైన అంశాలను పరిశీలించి, వాటిలో కనిపించే మందకొడితనాన్ని వివరించడం జరిగింది.

**ఈ ఖండంలో కింది మూడు భాగాలను పొందుపర్చడమైంది.**

భాగం - 1: భారత దేశ ఆర్థిక వ్యవస్థ పై బ్రిటిష్ పాలన ప్రభావం
భాగం - 2: 1947 తరవాత భారతదేశ ఆర్థిక ప్రగతి - సమీక్ష
భాగం - 3: జాతీయాదాయం - నిర్మాణగతమైన మార్పులు.

BRAOU

BRAOU

# భాగం - 1 : భారతదేశ ఆర్థిక వ్యవస్థ పై బ్రిటిష్ పాలన ప్రభావం (1857-1947)

విషయ క్రమం


1.0 లక్ష్యాలు
1.1 పరిచయం
1.2 ఉపోద్ఘాతం
1.3 బ్రిటిష్‌పాలన : భారతదేశంపై ఆర్థిక పరిణామాలు
1.3.1 భారతీయ హస్త కళల పతనం, వ్యవసాయ వాణిజ్యీకరణ
1.3.2 బ్రిటిష్ పాలనాకాలంలో వ్యవసాయరంగం
1.3.3 భారత దేశంలో కరువుకాటకాలు
1.3.4 1947కు పూర్వం భారతదేశంలో పేదరికం
1.4 బ్రిటిష్ పాలనాకాలం - పారిశ్రామికీకరణ ప్రక్రియ- ప్రారంభం
1.5 ఇరవయ్యోశతాబ్దంలో పారిశ్రామిక ప్రగతి
1.6 బ్రిటిష్ పాలనా కాలం - పెద్ద పరిశ్రమల అభివృద్ధి - సమీక్ష
1.6.1 వస్త్ర పరిశ్రమ
1.6.2 జనపనార పరిశ్రమ
1.6.3 పంచదార పరిశ్రమ
1.6.4 ఇనుము, ఉక్కు పరిశ్రమ
1.7 వలసదోపిడీ - స్వరూపం, పర్యవసానం
1.8 సమీక్ష
1.9 ముగింపు
1.10 నమూనా పరీక్షా ప్రశ్నలు
1.11 చదవదగిన పుస్తకాలు
1.12 పారిభాషిక పదాలు


BRAOU

## 1.0 లక్ష్యాలు

బ్రిటిష్ పాలనాకాలంలో భారతదేశ ఆర్థికవ్యవస్థ స్వరూప స్వభావాలను తెలియజెప్పడం, వలసపాలన ప్రభావం భారతదేశ ఆర్థికవ్యవస్థలోని వివిధరంగాలపై ఎంత వరకు పడింది తెలపడం, భారతదేశ సమగ్రాభివృద్ధి ఆవశ్యకాన్ని తెలియజెయ్యడం ఈ పాఠం ముఖ్యోద్దేశాలు.

## 1.1 పరిచయం

బ్రిటిష్ పాలన ప్రారంభానికి ముందున్న పరిస్థితులను వివరించి బ్రిటిష్ పాలనాకాలంలో దేశంలో నెలకొన్న పరిస్థితులను వివరించడం జరిగింది. భారతదేశంలో బ్రిటిష్ పాలనవల్ల ఏర్పడిన ఆర్థిక పరిణామాలను కింది విధంగా చర్చించడం జరిగింది.

- భారతీయ హస్త కళల పతనం, వ్యవసాయ వాణిజ్యీకరణ
- బ్రిటిష్ పాలనలో వ్యవసాయరంగం స్థితి
- భారతదేశంలో ఏర్పడిన కరువు కాటకాలు
- 1947 కు పూర్వం భారతదేశంలోని పేదరికం
- పారిశ్రామికీకరణ ప్రారంభం
- ఇరవయ్యో శతాబ్దంలో సాధించిన పారిశ్రామిక ప్రగతి
- బ్రిటిష్ హయాంతో పెద్ద పరిశ్రమల ప్రగతి సమీక్ష
- వలసదోపిడీ స్వరూపం, పర్యవసానం
- బ్రిటిష్ పాలన సమీక్షలు ఇందులో మీరు చదువుతారు.

## 1.2 ఉపోద్ఘాతం

బ్రిటిష్ పాలకులు భారతదేశ గడ్డపై అడుగు పెట్టక ముందు దేశంలో రాకపోకలు అంతగా లేని చిన్నచిన్న గ్రామాలుండేవి. స్వయంపోషకాలు (Self-Sustaining), స్వావలంబన గల గ్రామాలు ఒక వైపు, పరిపాలనా కేంద్రాలుగాను, యాత్రాస్థలాలుగాను, వర్తక వాణిజ్య కేంద్రాలుగాను, హస్త కళలకు ఆయువు పట్టుగాను ఉండే చిన్న చిన్న పట్టణాలుండేవి. గ్రామీణ సామాజిక వ్యవస్థ వృత్తి పరంగా విభజితమై ఉండేది. వ్యవసాయం, కమ్మరం, కుమ్మరం, నేత, వడ్రంగం మొదలైనవి ప్రధానమైన వృత్తులు. ఇవన్నీ పరస్పరం ఆధారపడినవి. అందరు కలిసి మెలిసి జీవనం సాగించే వారు.

భారతదేశం, బ్రిటిష్‌వారు రాకపూర్వం అనేక విదేశీ దండయాత్రలకు, అక్రమణలకు గురి అయిన విషయం చరిత్ర చెబుతూనే ఉంది. ఇతర దేశ దండయాత్రలకు, బ్రిటిష్ అక్రమణకు మౌలికమైన తేడా కనిపిస్తుంది. బ్రిటిష్ వారి రాకకు పూర్వం భారత దేశాన్ని ఆక్రమించి పరిపాలించిన వారు ఈ దేశ ఆర్థిక, సామాజిక జీవనంతో తాదాత్మ్యం పొంది భారతీయులుగానే ప్రవర్తించడానికి, దేశప్రజలలో తామూ ఒక్కరమనే భావంతో పాలించడానికి ప్రయత్నించిన విషయాన్ని చరిత్రచాటి చెబుతూఉంది. కాని బ్రిటిష్‌వారు రావడం కేవలం భారతదేశంలోని సంపదను కొల్లగొట్టడం, వారిదేశ పరిశ్రమలకు ముడిసరుకులు సేకరించడం, ఆ దేశంలో ఉత్పత్తి అయిన వస్తువులకు మార్కెట్‌గా భారత దేశాన్ని వాడుకోవడమనేవే ప్రధాన ఆశయాలుగా ఉన్నాయన్న సత్యాన్ని ఎవరూ కాదనలేరు. స్థానిక ప్రజలలో కలిసి పోనందువల్ల, చివరి వరకు పరాయివారుగానే మెలగడం వల్ల వారిపట్ల తీవ్ర వ్యతిరేకత, వైమనస్యం ఏర్పడిందనే చెప్పవచ్చు. బ్రిటిష్ పాలన ఆర్థికంగా వెనకబడిన వ్యవస్థ మౌలిక లక్షణాలను ప్రస్ఫుటంచేస్తుంది.

బ్రిటిష్ పరిపాలన చరిత్రను పరిశీలిస్తే భారతదేశంలో అనాడు నెలకొన్న పరిస్థితి స్తబ్దత, ఆగిపోయిన అభివృద్ధి ప్రక్రియలుగానే కనిపించక మానదు. బ్రిటిష్ వారు రావడానికి కొద్ది కాలం ముందు నుంచే అభివృద్ధి కుంటుపడటానికి దోహదం చేసే పరిస్థితులు నెలకొంటూ వచ్చాయి. అప్పటికే దాదాపు స్తబ్దసమతౌల్య స్థితికి (Semi-static equilibrium) చేరుకొంది ఆర్థికవ్యవస్థ. బ్రిటిష్ పాలన ప్రారంభంకావడానికి ముందున్న దేశ పరిస్థితిలో రెండు ప్రధాన లక్షణాలు మనకు కనిపిస్తాయి. (1) ఆదాయాల అసమానత కొట్టవచ్చినట్లు ఉండటం, (2) ధనవంతుల ఆడంబర వినియోగం (Conspicious Consumption) అధికంగా ఉండటం. వినియోగానికి పోను మిగిలిన ఆదాయాలను పెట్టుబడికి వినియోగించి భవిష్యత్ మిగులు కల్పించడానికి, తద్వారా ఆర్థికాభివృద్ధికి తోడ్పడటానికి మారుగా ధనిక వర్గం వెండి, బంగారం వంటి వాటి కొనుగోలుకు ఖర్చుచేసి ఆడంబర వినియోగాన్ని పెంచడం ప్రారంభించింది. దీని ఫలితంగా దేశ ఆర్థికాభివృద్ధికి అవసరమైన పెట్టుబడి దాదాపు మృగ్యమేనని చెప్పవచ్చు. ఇలాంటి ధోరణి బ్రిటిష్ పాలన ప్రారంభమయ్యాక కూడా కొనసాగింది. డా.ఎస్.కె. మురంజన్ (Dr. S.K. Muranjan) ప్రకారం 1920 లో కనిపించే అమూల్య లోహాల నికరమైన పెరుగుదల కనిపించే పొదుపు బ్యాంకు డిపాజిట్లు, ప్రభుత్వరుణం, చెల్లించిన మూలధనం, జాయింట్ స్టాక్ కంపెనీల చెల్లించిన

మూలధనం, జీవిత భీమా సంస్థల ప్రీమియం ఆదాయం మొత్తాలన్నింటిలో దాదాపు 40 శాతం సమానమైన మొత్తం అమూల్య లోహాల కోసం వెచ్చించిందే.

## 1.3 బ్రిటిష్ పరిపాలన : భారతదేశంపై దాని ఆర్థిక పరిణామాలు

బ్రిటిష్ పరిపాలన పర్యవసానంగా భారతదేశ ఆర్థికవ్యవస్థపై పడిన ప్రభావ స్వరూప స్వభావాలను, దీర్ఘకాలిక ఫలితాలను సరిగా అవగాహన చేసుకోవాలంటే బ్రిటిష్ విధానాలను కింది అంశాల దృష్ట్యా పరిశీలించి, విశ్లేషించాల్సి ఉంటుంది.

(1) భారత దేశంలోని హస్త కళల పతనం, ఆర్థిక వ్యవస్థను క్రమంగా గ్రామీణీకరణ (ruralisation) చేయడం.

(2) నూతన భూస్వామ్య వ్యవస్థ అవతరణ, భారత దేశ వ్యవసాయంలో వాణిజ్యీకరణ (commercialisation ప్రవేశ పెట్టడం.

(3) భారత దేశంలో పారిశ్రామిక పరివర్తన ప్రక్రియను ప్రారంభించడం.

భారతదేశంలో బ్రిటిష్ పాలనను రెండు ప్రముఖ్యమైన యుగాలుగా విభజించవచ్చు. ఈస్ట్ ఇండియా పాలన 1757 నుంచి 1858 వరకు ఉన్నకాలం మొదటి యుగంగాను 1858 నుంచి 1947 వరకు కాలాన్ని రెండో యుగంగాను పరిగణించవచ్చు. 1858 నాటి ప్లాసీ యుద్ధం తరవాత బ్రిటిష్ పాలన స్వరూపం, విధానాలు స్పష్టంగా కనిపించడం ఆరంభమయింది. 1757 నుంచి 1858 వరకున్నకాలంలో బ్రిటన్‌లో అనేక మార్పులు కలిగాయి. బ్రిటిష్ వారి దండయాత్రతో ఇంచుమించు అదేకాలంలో ప్రారంభమైన పారిశ్రామిక విప్లవం (Industrial Revolution) మనదేశం ఉత్పత్తి చేస్తున్న హస్తకళలకు బదులు, బ్రిటన్‌లో యంత్రాల సహాయంతో తయారు చేసిన వస్తువులను భారత దేశంలో అమ్మడానికి మంచి అవకాశం లభించింది. బ్రిటిష్ ఆక్రమణతో మన గ్రామీణ వ్యవస్థ బాగా దెబ్బతిన్నది. వ్యవసాయాన్ని వాణిజ్యీకరించడంతో గ్రామీణవ్యవస్థ ఛిన్నాభిన్నం అయింది. ఫలితంగా గ్రామీణులు దోపిడికి గురిఅయ్యారు, కరువు కాటకాలు విలయతాండం చేయడం ప్రారంభమైంది. భారత దేశాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేయడమనేది బ్రిటిష్ వారి లక్ష్యంకాదు. వారి లక్ష్యం బ్రిటన్‌లో తయారైన వస్తువులకు భారత దేశాన్ని మంచి మార్కెట్‌గా వాడుకోవడమే. రైల్వేలను అభివృద్ధిచేసినా, నీటి పారుదల సౌకర్యాలు కల్పించినా, విద్యావ్యాప్తికి ప్రయత్నించినా, రెవెన్యూ సెటిల్‌మెంట్లు కల్పించినా వాటివెనక ఉన్న ఉద్దేశం భారతదేశ సంపదనంతా కొల్లగొట్టి తమ దేశానికి తరలించడమే ప్రధానమైంది. ఇట్లాంటి పాలకులు వివిధ రంగాల విషయంలో అనుసరించిన విధానాలను సమీక్షిస్తే బ్రిటిష్ పాలన దుష్ప్రభావం భారతదేశ ఆర్థికవ్యవస్థపై ఎంతవరకూ ఉందో స్పష్టమవుతుంది.

### 1.3.1 భారతీయ హస్త కళల పతనం, వ్యవసాయ వాణిజ్యీకరణ

(1) పారిశ్రామిక విప్లవానికి పూర్వం ఈస్టిండియా కంపెనీ భారత దేశంలో తయారైన వస్తువులు,వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలను ఐరోపా దేశాలకు ఎగుమతి చేస్తూ ఉండేది. ఆ వస్తువులకు ఆ దేశాలలో మంచి గిరాకీ ఉండేది. కానీ పారిశ్రామిక విప్లవం ప్రారంభంకావడంతో ఈస్టిండియా కంపెనీ వారి విదేశ వ్యాపార నీతి పూర్తిగా మారిపోయింది. ఇంగ్లండ్, ఇతర ఐరోపాదేశాలలో యంత్రాల సహాయంతో ఉత్పత్తి అయ్యే వస్తువులను అమ్ముకోడానికి అవసరమైన మార్కెట్ల కోసం వేట ప్రారంభమైంది. భారత దేశాన్ని ఆ వస్తువులకు చక్కని మార్కెటుగా భావించి అక్కడ తయారైన వస్తువుల దిగుమతులను ప్రోత్సహించడం, భారత దేశపు ఇదివరకటి ఎగుమతులను నిరుత్సాహపరచడం ప్రారంభమైంది. ఈ విధానంవల్ల భారతదేశ హస్తకళావస్తువుల ఉత్పత్తి బాగాదెబ్బ తినడం, ఆ కళాకారులకు పనిలేకుండా పోవడం జరిగింది.

(2) నవాబులు, రాజులు, రాజప్రముఖులు గతంలో మాదిరిగా వాళ్ళ రాజదర్బారుల్లో హస్తకళా కండాలతో అలంకరించడం మానివేయడం వల్ల కూడా వాటికి పూర్వపు గిరాకీ తగ్గి అవి క్రమంగా మరుగునపడ్డాయి.

(3) ఈస్టిండియా కంపెనీ, బ్రిటిష్ పార్లమెంట్ అనుసరించిన ప్రతికూల వైఖరి మరో ముఖ్య కారణంగా పేర్కొనవచ్చు. బ్రిటిష్ వారు ఎప్పుడూ వాళ్ళ స్వార్థ ప్రయోజనాల దృష్టితోనే వారి వ్యాపార విధానాన్ని రూపొందిస్తూ వచ్చారు. పారిశ్రామిక విప్లవానికి పూర్వం అనుసరించిన విదేశీ వ్యాపార నియమాలను పారిశ్రామిక విప్లవం తరవాత వారి వ్యాపార విధానాన్ని అనువైన విధంగా మార్చారు. ఉదాహరణకు,పారిశ్రామిక విప్లవానికి ముందు తమదేశ ఉన్ని, సిల్కు వస్త్రాలకు రక్షణకల్పించే ఉద్దేశంతో టారిఫ్‌లను విధించడానికి చర్యలు తీసుకోగా, విప్లవానంతరం తమదేశ పారిశ్రామికోత్పత్తులకు అవసరమైన మార్కెట్‌లను కల్పించడానికి స్వేచ్ఛా వ్యాపార విధానాన్ని(free trade policy) అనుసరించడం జరిగింది. పారిశ్రామికంగా తిరుగులేని శక్తిగా బ్రిటన్ రూపొందాక ఆ దేశ వర్తక నిబంధనల స్వరూపమే మారిపోయింది. దీనివల్ల భారతదేశ ఉత్పత్తులకు, బ్రిటిష్ పారిశ్రామికోత్పత్తులకు మధ్య తీవ్రమైన పోటీ ఏర్పడి, ఆ పోటీకి తట్టుకోలేక భారతదేశ వస్త్ర పరిశ్రమ,ఇతర హస్త కళలు బాగా దెబ్బతిని క్రమంగా అదృశ్యమయ్యాయి. ఇది ఆనాటి సామ్రాజ్యవాద దేశాల వ్యాపారనీతి. దీని ప్రభావం భారతదేశ హస్త కళలపై పడి అవి పతనమవడానికి కారణమైందని నిస్సందేహంగా చెప్పవచ్చు.

(4) పాశ్చాత్య విద్యా ప్రభావం వల్ల, పాశ్చాత్య నాగరకత ప్రభావంవల్ల భారతీయులలో ఒక నూతనవర్గం బయలుదేరింది. ఈ వర్గం వారు పాశ్చాత్యుల వేషభాషలను అనుకరించడం మొదలుపెట్టడంతో దేశంలో ఉత్పత్తి అయ్యే వస్త్రాలకు గిరాకీతగ్గి, బ్రిటన్‌లో తయారయ్యే బట్టలకు గిరాకీ పెరిగింది. దీనితో భారతదేశ వస్త్ర పరిశ్రమ చావు దెబ్బతింది. భారత దేశంలోని నేతగాండ్ల దీనస్థితిని గురించి లార్డ్ విలియం బెంటింగ్ తననివేదికలో (1834) ఈవిధంగా వర్ణించాడు : **"The misery hardly finds a parallel in the history of commerce. The bones of cotton weavers are bleaching the plains of India".**

(5) భారత దేశంలోని పరిశ్రమలు దెబ్బతినడంతో ఆ పరిశ్రమలపై ఆధారపడినవారు వ్యవసాయరంగానికి తరలిరావడం జరిగింది. దీని వల్ల భూమిపై ఒత్తిడి అధికం కావడం జరిగింది. ఈ ధోరణిని ''క్రమగ్రామీణీకరణ'' (Progressive ruralisation) గాను అపారిశ్రామికీకరణగాను (disindustrilisation) వర్ణించారు. పందొమ్మిదో శతాబ్దం మధ్యలో వ్యవసాయం పై ఆధారపడ్డ జనాభా 55 శాతం ఉండగా 1931 నాటికి ఆ జనాభా 72 శాతానికి పెరిగింది. ఇంతటి వత్తిడి భూమి విఘటనకు (Fragmentation) దారి తీసింది. భూమిలేని వ్యవసాయ కూలీల సంఖ్యను పెంచింది. అంటే భారతీయ హస్త కళల పతనం వ్యవసాయరంగ పతనానికి కూడా కారణమైందన్నమాట.

బ్రిటిష్ పాలనాకాలంలో భారతదేశ ఆర్థికవ్యవస్థలోని వివిధ రంగాలు - (1) వ్యవసాయరంగం, (2) పారిశ్రామిక రంగాలు-ఏవిధంగా దెబ్బతిన్నాయి, దీని పర్యవసానంగా పరపాలనలో భారతదేశం ఎదుర్కొన్న ప్రధాన సమస్యలైన (1) ఆహార సమస్య, (2) పేదరికం వంటి వాటిని విపులంగా పరిశీలించడం జరుగుతుంది. వలసదోపిడీ స్వరూపస్వభావాలను, వలసవాదం ఆధునికీకరణ వంటి సమస్యలను గురించి కూడా విపులంగా పరిశీలిద్దాం మొట్టమొదట బ్రిటిష్ పాలన ప్రభావం వ్యవసాయరంగంపై ఎట్లా ఉందో పరిశీలిద్దాం.

## 1.3.2 బ్రిటిష్ పాలనాకాలంలో వ్యవసాయరంగం

స్వాతంత్ర్యానికి పూర్వం వ్యవసాయాభివృద్ధి విషయంలో ప్రభుత్వానికి ఒక నిర్దిష్ట విధానమంటు ఉన్నట్లు కనబడదు. ఉత్పత్తి, విధానంలో ఏమార్పు జరగలేదు. బ్రిటిష్ పరిపాలనా కాలం అంతా

BRAOU

వ్యవసాయరంగానికి మూలధనపు కొరత ఒక సమస్యగానే ఉంటూ వచ్చింది. ఈ కొరతకు అనేక కారణాలు చెప్పవచ్చు. వాటిలో ముఖ్య మైనవి: (1) అభివృద్ధి నిరోధకమైన కౌలుదారీ చట్టాలు, (2) విస్తృతవ్యవసాయం (extensive cultivation) వల్ల భూమిపై ఒత్తిడి పెరిగిన పర్యవసానంగా భూమికి చెల్లించాల్సిన అద్దెలు విపరీతంగా పెరిగిపోవడం (3) అధిక వడ్డీ రేట్లు, వీటన్నింటికి తోడు (4) అస్థిరము, అనూహ్యము అయిన రుతుపవనాలు వ్యవసాయరంగాన్ని మరింత కుంగదీశాయి. (5) భూమిపై ఒత్తిడి పెరిగినందువల్ల కుటుంబ కమతం మరీ చిన్నదవడం వ్యవసాయేతర రంగాలలో ఉపాధి అవకాశాలు లేకపోవడం అనేవి వ్యవసాయరంగాన్ని బలహీన పరిచిన సమస్యలు. వీటన్నింటి ప్రత్యక్ష ప్రభావం ఫలితంగా బ్రిటిష్ కాలంనాటి భారతీయ వ్యవసాయాన్ని ''అణచబడ్డ పరిశ్రమ'' (depressed industry) అని వర్ణించడం ఎంతో సమంజసంగా ఉంటుంది.

స్వాతంత్ర్యానికి పూర్వం ఆర్థిక విషయాల పట్ల ఆనాటి ప్రభుత్వం అవలంబించిన వైఖరి దీనికి కారణమని చెప్పవచ్చు. వ్యవసాయాభివృద్ధికి జరిగిన కృషి నామమాత్రంగానే వుండేది. వ్యవసాయ కార్యక్రమాల దీర్ఘకాలిక లక్ష్యం స్థిరత్వం (Stability) కలిగిన వ్యవసాయరంగాన్ని రూపొందించడంగా ఉండేదేకాని వృద్ధిచెందుతుండే వ్యవసాయంకాదు. భయంకరమైన కరువుకాటకాలు సంభవిస్తుండే పరిస్థితుల్లో ప్రభుత్వ వైఖరి ఈ విధంగా ఉండటం అనూహ్యమైంది ఏమీకాదు. తెగుళ్ళను, క్రిమికీటకాలను, అనావృష్టి పరిస్థితులను తట్టుకోగల పంటల రకాలను రూపొందించడం వ్యవసాయపరిశోధన సాధించాల్సిన ప్రయోజనంగా ఉండేది. క్రిమికీటకాలవల్ల పంటలకు ప్రమాదమేర్పడినప్పుడే మొక్కల సంరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టేది. ఈ పరిశోధన విషయంలోనే కాక ఇతర విషయాలలో కూడ వృద్ధిని పెంపొందించిన తీరును ఈ సందర్భంలో ఉదాహరణగా పేర్కొనవచ్చు. అనావృష్టి ఏర్పడిన కాలంలో భూములకు నీరు సమకూర్చడానికి అనుగుణంగా ఉండేటట్లు వాటి నిర్మాణం జరిగింది. అంతేగాని నీటి పారుదలను వ్యవసాయరంగంలో ఉత్పాదకతను పెంపొందించే ముఖ్యసాధనంగా గుర్తించినట్లు కనబడదు.

ఈ శతాబ్దం మొదటి 45 సంవత్సరాలలో సేద్యపుభూమి, వ్యవసాయోత్పత్తి, జనాభా ఏవిధంగా పెరిగింది కింది పట్టిక నుంచి తెలుసుకోవచ్చు. ఈ 45 సం.ల కాలంలో జనాభాలో 37.9 శాతం ఉండగా సేద్యపు భూమిలో 18.4 శాతం, మొత్తం వ్యవసాయోత్పత్తిలో 12.6 శాతం పెరుగుదల ఉండటం అనేది కింది పట్టిక వల్ల స్పష్టంగా తెలిసే ముఖ్యవిషయం. ఆహారోత్పత్తి ఎదుగుబొదుగు లేక స్థిరంగా ఉన్నప్పటికీ ఆహారేతర వస్తువుల ఉత్పత్తి 53.3% పెరుగుదలవల్ల మొత్తం వ్యవసాయోత్పత్తిలో 12.6 శాతం వృద్ధి సాధ్యమైంది. దీనిని బట్టి వ్యవసాయరంగంలో ఉత్పాదకత తీరును తెలుసుకోవచ్చు.

**పట్టిక 1.1 వ్యవసాయరంగంలో ఉత్పాదకత తీరు**

| కాలం సూచీసంఖ్య | జనాభా భూమిసూచీ సంఖ్య | సేద్యపు ఆహార వస్తువులు | సాలుసరి ఆహారేతర వస్తువులు | సగటు అన్ని పంటలు | ఉత్పత్తి, సూచీ |
|---|---|---|---|---|---|
| 1900-1-1904-5 | 100 | 100 | 100 | 100 | 100 |
| 1905-6-1909-10 | 103.1 | 105.8 | 97.5 | 106.8 | 96.6 |
| 1910-11-1914-15 | 105.1 | 109.5 | 105.6 | 121.7 | 109.4 |
| 1915-16-1919-20 | 105.6 | 108.8 | 107.3 | 102.8 | 110.5 |
| 1920-21-1924-25 | 108.0 | 108.9 | 101.8 | 124.7 | 106.8 |
| 1925-26-1929-30 | 113.6 | 111.8 | 97.3 | 188.7 | 106.3 |
| 1930-31-1934-35 | 120.6 | 114.8 | 190.3 | 137.9 | 108.5 |
| 1935-36-1939-40 | 129.2 | 153.3 | 97.9 | 159.1 | 111.1 |
| 1940-41-1944-45 | 137.9 | 118.4 | 100.9 | 153.3 | 112.6 |

1900-1-44-45 మధ్య ఉత్పాదకత సూచీ సంఖ్య ఆహార వస్తువుల విషయంలో 100 నుంచి 85.2 కు, మొత్తం వ్యవసాయోఉత్పత్తి విషయంలో 100 నుంచి 95.1 కి తగ్గగా ఆహారేతర వస్తువుల విషయంలో 100 నుంచి 120.3కు పెరిగింది. ఇక ఉత్పత్తి సూచికలను జనాభా పెరుగుదలతో సరిదిద్దితే మొత్తం వ్యవసాయోత్పత్తి 17.9 శాతం ఆహారోత్పత్తి, 26.5 శాతం తగ్గినట్లు అర్థమవుతుంది. మొత్తం మీద స్వాతంత్ర్యానికి పూర్వం వ్యవసాయోత్పత్తి, సేద్యపు భూమితో పాటు సమానంగా పెరగలేదని చెప్పవచ్చు. అంటే మన వ్యవసాయం ''విస్తరించిందిగాని వృద్ధి చెందలేదన్నమాట''. వ్యవసాయ రంగంలోని పరిస్థితి ఈ విధంగా ఉండటానికి రెండు కారణాలను పేర్కొవచ్చు.

(1) వ్యవసాయం విస్తరించినప్పుడు తక్కువ సారవంతమైన భూములు, ఉపాంత భూములు (Marginal Lands) సాగులోకి రావడం.

(2) నీటిపారుదలవసతివున్న భూమి విస్తీర్ణం పెరగక పోవడం. వ్యవసాయరంగంలో గమనించదగ్గ మార్పు 1850-1947 మధ్యకాలంలోజరిగిన వాణిజ్యీకరణ (Commercialisation). వాణిజ్యీకరణ అంటే సొంత వినియోగానికి పంటలు పండించే దానికన్న, మార్కెట్‌లో అమ్ముకోడానికి వీలుగా ఉన్న వ్యవసాయ విధానమన్నమాట. వినియోగానికి పోను మిగిలిన పంటను మార్కెట్‌లో అమ్ముకొవడం అంటే అమ్మకానికి అవసరమైన మిగులు (Marketable surplus) ను అమ్ముకోవడం అనేది ఏ ఆర్థిక వ్యవస్థలోనైనా సహజమే. ఈ రకమైన మిగులును అధికం చేయడమనేది ఏదేశమైనా అనుసరించే విధానమే. కానీ బ్రిటిష్ పాలకుల ఒత్తిడికి లొంగి వారి దేశ పరిశ్రమలకు అవసరమైన వ్యవసాయ వస్తువులను ఉత్పత్తి చేయాల్సివచ్చింది భారతదేశ రైతులు. పందొమ్మిదో శతాబ్దం మధ్య కాలానికి బ్రిటన్‌లో పారిశ్రామిక విప్లవం తారాస్థాయికి చేరుకొంది. అక్కడ పరిశ్రమలకు ముడిపదార్థాలు అవసరమయ్యాయి. వీటిని వలస దేశమైన భారతదేశ రైతుల చేత పండించి బ్రిటన్‌కు ఎగుమతి చేయడమే నాటి బ్రిటిష్ పాలకుల పథకం. ఈ పథకం వల్ల బ్రిటిష్ పరిశ్రమలకు అవసరమైన ముడి సరుకులు లభించాయికాని భారతదేశంలో వ్యవసాయ పంటల తీరుమారిపోయి ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గి కరువు కాటకాలు ఏర్పడటానికి అవకాశం కలిగిందని చెప్పక తప్పదు. వాణిజ్య పంటలకు మంచి గిరాకీ ఉండటంతో రైతులు ఆహారేతర పంటలనే ఎక్కువగా పండిస్తూ తమ ఆహార అవసరాలకు మార్కెట్‌లో ధాన్యం కొనేవారు.

భారతీయ వ్యవసాయాన్ని వాణిజ్యీకరణంచేయడానికి మరింత మద్దతునిచ్చాయి 1850 తరవాత నిర్మించిన రైలు మార్గాలు. ఈ రైలు మార్గాలు ఉత్పత్తి స్థలాలను మార్కెట్లు, ఓడరేవులను అతిచేరువచేశాయి. రైతులుపండించే పంటలను ఇప్పుడు దేశీయ మార్కెట్లలోనేకాక అంతర్జాతీయ మార్కెట్లలో అమ్ముకొనే అవకాశాలు విస్తృతమయ్యాయి. పంజాబులో పండిన గోదుమలు, బొంబాయిలో పండిన పత్తి, బెంగాల్ ఉత్పత్తి చేసిన జనుము ఇంగ్లాండ్‌కు ఎగుమతి కాసాగినాయి. ఈ రైలుమార్గాలు ఇంగ్లండ్‌లో భారీయంత్రాల సహాయంతో తయారైన వస్తువులు భారతదేశానికి దిగుమతి అయ్యాయి. ఈ వస్తువులతో దేశీయ హస్తకళల ఉత్పత్తులు పోటీ పడలేక క్రమంగా క్షీణించి చివరికి కనుమరుగయ్యాయి. ఈ విధంగా మన దేశీయ పరిశ్రమలు మూతబడ్డాయి. పారిశ్రామికీకరణ జరిగే అవకాశాలు మృగ్యమయ్యాయి.

## 1.3.3 భారతదేశంలో కరువు కాటకాలు

పందొమ్మిదో శతాబ్దంలో మనదేశం తరుచు అనావృష్టికి గురిఅవుతూ ఉండేది. వ్యవసాయాన్ని వాణిజ్య సరళిలో నడిపించడం, పారిశ్రామికీకరణ అసలు జరగకపోవడం, దేశీయ పరిశ్రమలు దెబ్బతినడం వల్ల భారతదేశ ఆర్థికవ్యవస్థలో అంతర్గతంగానే అభివృద్ధిని అణిచివేసే శక్తులు తలెత్తడం ప్రారంభమైంది. అతివృష్టి, అనావృష్టులవల్ల

BRAOU

పంటలకు తీవ్రనష్టం కలిగేది. కానీ ఈరకమైన పరిస్థితి కొన్ని ప్రాంతాలకే పరిమితమై ఉండేది. రాకపోకల సౌకర్యాలు అభివృద్ధి చెందడంతో ఒకచోట నెలకొన్న పరిస్థితి ఇతర ప్రాంతాలకు వ్యాపించడమొదలైంది.

1923-24 వరకు మనదేశంలో క్షామపరిస్థితులు ఇంచుమించు ప్రతి 5 సం.ల కొకసారి ఏర్పడుతుండేవి. ఆ తరవాత వాటి తీవ్రత తగ్గినా 1943లో బెంగాల్ రాష్ట్రంలో సంభవించిన క్షామం దేశంలో పెద్దసంచలనం సృష్టించింది. దీనివల్ల ప్రభుత్వం తన దృష్టిని ఆహారసమస్య మీద కేంద్రీకరించాల్సివచ్చింది.

ఈ బెంగాల్ క్షామం విచిత్ర పరిస్థితుల్లో ఏర్పడింది. 1942-43, 1943-44 మధ్య మన దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 1.5 శాతం వరకు పెరిగినా ఒక ప్రాంతంలో లక్షలాది ప్రజలు ఆహారం లేక మరణించారు. మిగులు ప్రాంతాలనుంచి ఆహార ధాన్యాలను ఈ రాష్ట్రానికి తరలించడానికి సరిపోయినంతగా రవాణా సౌకర్యాలు లేకపోవడం, ఆహార ధాన్యాల వ్యాపారులు అక్రమంగా ప్రవర్తించడం, ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించకపోవడం అనేవి బెంగాల్ క్షామం ఏర్పడటానికి, ఉధృతం కావడానికి ముఖ్య కారణాలుగా పేర్కొనవచ్చు.

1937లో బర్మా మనదేశం నుంచి విడిపోయినప్పటి నుంచి మన ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవలసి వచ్చింది. బ్రిటిష్ పాలన ప్రారంభంకావడానికి ముందు భారతదేశం స్వయం పోషకము, స్వయం సమృద్ధము అయిన దేశంగా ఉండేది. బ్రిటిష్ వారి పాలనలో నిర్దిష్టమైన వ్యవసాయ విధానం లేకపోవడం మూలంగా ఆహారం విషయంలో ఇతరులపై ఆధారపడవలసిన అవసరం కలిగింది. బర్మా నుంచి 20 లక్షల టన్నుల బియ్యం దిగుమతి చేసుకొనే వాళ్ళం. 1947లో జరిగిన దేశ విభజన ఫలితంగా ఆహార ధాన్యాల విషయంలో క్లిష్టపరిస్థితి ఏర్పడింది. వరిధాన్యం పండించే భూమిలో 32 శాతం, నీటిపారుదల వసతులున్న భూవిస్తీర్ణంలో 31 శాతం మనదేశం కోల్పోయింది. కానీ జనాభాలో 82 శాతం మనదేశంలోనే మిగిలిపోయారు. ఈ పరిస్థితుల్లో ఆహార వస్తువుల కొరత ఏర్పడి ఇతర కారణాలవల్ల తీవ్రరూపం దాల్చింది.

బ్రిటిష్ వారు పరిపాలన విషయంలో చేస్తూ వచ్చిన విపరీత వ్యయం, బర్మా, ఆఫ్ఘనిస్తాన్‌లతో జరిపిన యుద్ధాలు, 1873లో భారత కరెన్సీ మూల్యం తగ్గించడం (depreciation), హోమ్ ఛార్జీలను భారత దేశంపై రుద్దడం వంటి చర్యలవల్ల భారత దేశ వ్యవసాయంపై అధికభారం పడింది. భారత దేశం కేవలం వ్యవసాయంపైనే ఆధారపడినందువల్ల భారమంతా ఈ రంగమే మోయాల్సివచ్చింది. అన్ని విధాల భారత దేశ వ్యవసాయం దెబ్బతిని దాని ఫలితంగా క్షామ పరిస్థితులు తరుచు ఏర్పడటం జరిగింది. బ్రిటిష్‌వారు ప్రవేశపెట్టిన కొత్త భూస్వామ్య వ్యవస్థవల్ల రైతులు అధిక కౌలు చెల్లించాల్సి వచ్చింది. రైతు అప్పుల పాలయ్యాడు. అప్పుఇచ్చిన షాహుకారు క్రమంగా భూములను ఆక్రమించుకోసాగాడు. దేశంలో రైతు కూలీల సంఖ్య క్రమంగా పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తి బాగా దెబ్బతింది. 1842లో భూమిలేని కూలీలు జనాభాలో ఎంతమంది ఉన్నారో లెక్క కట్టడంపట్ల సర్‌థామస్ మన్రో అంతశ్రద్ధ చూపలేదు. కానీ 1872 జనాభా కమిషనర్ వ్యవసాయరంగంలోని జనాభాలో 18శాతం కూలీలుగా పనిచేస్తున్నట్లు అంచనావేశారు. అంటే 30 సం.రాలు కాలంలో రైతు కూలీల సంఖ్య అంతగా పెరిగిందన్నమాట.

## 1.3.4 1947కు పూర్వం భారత దేశంలోని పేదరికం

మనదేశం సంపన్నమైందనీ ప్రజలు మాత్రం పేదవారని అనడం తరుచు వింటూనే ఉంటాము. వెనకబడిన దేశాలలో ఇట్లాంటి పరిస్థితి కనబడుతుంది. వలస పాలన ఉన్న దేశాలలో పేదరికం ఒక పెద్ద సమస్యగా పరిణమించి సామ్రాజ్యవాదరాజ్యాలు దేశాలను జయించి కొల్లగొట్టడమేకాని వాటిని అభివృద్ధి పరచడానికి ఎంతమాత్రం ప్రయత్నించినట్లు ప్రపంచ చరిత్రలో దాఖలాలు కనిపించవు.

భారతదేశంలో పేదరికం అనాదిగా విలయతాండవం చేస్తున్న విషమసమస్య. ఆంగ్లేయులు రాక పూర్వం భారతావనిలో పేదరికం మచ్చుకైనాలేదు. పేదరికం ఆంగ్లేయులు సృష్టించిన ఒక అగ్ని పర్వతం. ఆంగ్లేయుల

పాలనలో భారత దేశం ఆర్థికంగా ఎంతో చితికి పాయింది. సువిశాలమైన ఒక ఉపఖండంతో సరితూగేటంతటి భారత దేశంపై తిరుగులేని రాజకీయాధికారాన్ని చెలాయిస్తూ ఆంగ్లేయులు భారత దేశసంపదను భిన్నరీతుల్లో దోపిడీ చేయుటవే భారతదేశ పేదరికానికి ప్రబల కారణం. ఈ నగ్న సత్యాన్ని జాతీయనాయకులు దాదాబాయ్‌నవ్‌రోజీ తాను ప్రకటించిన ''భారతదేశం పేదరికం'' అనే వ్యాసంతో వెలుగులోకి తెచ్చాడు. ఈ ఆర్థిక దోపిడీనే ''డ్రెయిన్ సిద్ధాంతం'' (Drain Theory) అంటారు.

ఈ ఆర్థిక దోపిడీ 1757లోనే ప్రారంభమై 1858 వరకు ఈస్టిండియా కంపెనీ కింద, ఆ తరవాత బ్రిటిష్ రాచరికం కింద అవిచ్ఛిన్నంగా కొనసాగింది. ఆంగ్లేయులు అవలంబించిన ఆర్థిక విధానం ఈ దోపిడికీ దోహదం చేసింది. భారత దేశాన్ని ఒక అర్థవ్యవస్థగా రూపొందించారు. భారత దేశంలో ఆంగ్లేయులు అమలు పరిచిన రైల్వేల నిర్మాణం ఎక్కడో బ్రిటన్‌లోని ఇనుము, ఉక్కు పరిశ్రమలకు చేయూతనిచ్చింది. భారతదేశంలో ఈ పరిశ్రమలు అభివృద్ధిచెందడానికి అనుమతి నిరాకరించారు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు. భారతదేశంలో ఒకప్పుడు బాగా అభివృద్ధి చెందిన కుటీర పరిశ్రమలు, గృహపరిశ్రమలు ఆంగ్లేయుల నిరాదరణకు, నూతన ఆర్థిక విధానాలకు గురిఅయి అడుగంటాయి. ఇక మిగిలింది వ్యవసాయం.

వ్యవసాయం ఎదుగుబొదుగు లేక స్తబ్దతకు గురిలయింది. కారణం వ్యవసాయంపై అధిక పన్నుల భారాన్ని మోపి ఆ పన్నుల ద్వారా వచ్చే రాబడిలో కొంతకూడా వ్యవసాయాభివృద్ధికి వెచ్చించలేదు. 1876లో ఇంగ్లండ్‌లో భూమి పన్నురూపంలో లభించే ఆదాయం జాతీయాదాయంలో 8 శాతం మాత్రమేకాగా భారతదేశంలో 15% ఉండేది. వ్యవసాయరంగంలో నీటిపారుదల సౌకర్యాన్ని ఆంగ్లేయులు కల్పించలేదు. జాన్‌బ్రైట్, సర్ ఆర్థర్ కాటన్ మహాశయులు ఈ విషయాన్ని స్పష్టం చేశారు.

1880 నాటికి భారత దేశంలో బ్రిటిష్ వారికి లాభదాయకంగా ఉండే రైల్వేలపై చేసిన వ్యయం 125 మిలియన్ పౌన్‌లు కాగా తమకు లాభంలేని నీటిపారుదల అభివృద్ధికోసం 12మిలియన్ పౌండ్లే ఖర్చు చేయడం జరిగింది. తరచుగా క్షామాలకు గురిఅవుతుండే భారతదేశానికి రైల్వేల కన్న నీటిపారుదల అభివృద్ధి అత్యవసరమని 1872లో సర్ ఆర్థర్‌కాటన్ పేర్కొన్నాడు. అరమిలియన్ జనాభా ఉన్న మాంచెస్టర్ నగరంలో నీటి కోసం 5.5 మి.పౌ. వెచ్చించిన ఆంగ్లేయులు, రెండు వందల మిలియన్‌లున్న భారతదేశంలో నీటిపారుదల కోసం 30 మి.పౌ.లైనా ఖర్చు చేయాలని జాన్‌బ్రైట్ వాదించాడు. కానీ ప్రయోజనం లేకపోయింది.

ఇంతేగాక ఆంగ్లేయులు భారతదేశం పై స్వేచ్ఛవ్యాపార విధానాన్ని రుద్దారు. ఇంగ్లండ్‌లోని పరిశ్రమలలో తయారైన వినియోగ వస్తువులకు భారతదేశం ఒక పెద్ద మార్కెట్ అయింది. మరో వంక భారతదేశం నుంచి ముడిపదార్థల ఎగుమతులు విపరీతంగా పెరిగాయి. తన ఎగుమతుల మిగులు తాను అనుభవించే అవకాశం, ఆంగ్లేయులు భారతదేశానికి ప్రసాదించలేదు. భారతవిదేశీ వ్యాపారం నుంచి లభించే లాభాలు భారత ప్రజలకు కాక ఆ వ్యాపారాన్ని నిర్వహించే విదేశీ వర్తకులకు మాత్రమే చెందింది. భారతదేశ విదేశీ వ్యాపారం సహజమైందిగాక బ్రిటిష్‌వారు తీర్చిదిద్దినదై భారతదేశ జాతీయాదాయాన్నిగాని, ప్రజలసౌభాగ్యాన్నిగాని ప్రతిబింబించలేక పోయింది. ఉదాహరణకు 1881-82లోని ఎగుమతుల విలువ 8.3 మి. పౌలుకాగా కరువుకాటకాలు వికటాట్టహాసం చేసి 1900-01 సం.లో 122 మి.పౌనులకు పెరిగిపోయింది.

హోమ్‌ఛార్జీలను భారతదేశ ప్రజలపై రుద్దడం జరిగింది. హోమ్‌ఛార్జీలలో భాగంగా ఉండే చెల్లింపులను సర్‌జార్జ్ విన్గేట్ (Sir George Wingate) కిందివిధంగా సూచించాడు.

(1) కంపెనీ వాటాల మీద డివిడెండ్‌లు

(2) ఇంగ్లండ్‌లో తీసుకొన్న రుణాలపై వడ్డీ

(3) భారత ప్రభుత్వానికి సంబంధించిన ఇంగ్లండ్‌లోని కార్యాలయాల కోసం, అధికారులకోసం అయ్యే ఖర్చులు.

(4) భారత దేశంలో పదవీవిరమణ తరవాత ఇంగ్లండ్‌లో ఉండే సివిక్, మిలటరీ ఉద్యోగులకు పెన్షన్‌లు.

(5) సెలవుమీద ఇంగ్లండ్ వెళ్లిన వారికిచ్చే వేతనాలు

(6) మనదేశంలో పనిచేస్తున్న బ్రిటిష్ సైనికులకు సంబంధించి ఇంగ్లండ్ లో చెల్లించే అన్నిరకాల ఛార్జీలు

(7) ఇంగ్లండ్, భారత దేశాల మధ్య, బ్రిటిష్ సైనికుల రవాణా ఖర్చులో సగభాగం.

(8) మనదేశంలోగాని, ఇతర దేశాల్లోగాని బ్రిటిష్ వారు కొనసాగించిన యుద్ధాలకైన వ్యయం.

చివరికి బ్రిటిష్ ప్రభుత్వం ఈస్టిండియా కంపెనీ ప్రభుత్వం నుంచి మన దేశ పాలనను పొందినప్పుడు కంపెనీ వాటాదారులకు చెల్లించిన మొత్తాన్ని మన రుణానికి చేర్చడం జరిగింది. 1858 బ్రిటిష్ ప్రభుత్వ పరిపాలన మొదలైనప్పుడు భారత ప్రభుత్వ రుణం 69.4 మి.పౌ. ఈ మొత్తం 1876-77లో 138.9 మి.పౌ.లకు, 1900-01లో 223.8 మి.పౌ. లకు పెరిగింది. ఈ రుణాన్ని తీర్చేందుకు మన ఎగుమతుల మిగులును ఉపయోగించారు. ఈ విధంగా బ్రిటిష్ పాలనలో భారతదేశం ఎట్లా అభివృద్ధికి నోచుకోలేదో, ఆంగ్లేయుల దోపిడీకి గురిఅయి ఆర్థికంగా క్షీణించిందో తెలుస్తుంది.

## 1.4 బ్రిటిష్ పాలనాకాలం - పారిశ్రామికీకరణ ప్రక్రియ ప్రారంభం

భారతదేశంలోని పారిశ్రామికాభివృద్ధిలో రెండు స్పష్టమైన దశలను గుర్తించవచ్చు (1) 19వ శతాబ్దంలో జరిగిన పారిశ్రామిక ప్రగతి (2) 20వ శతాబ్దంలో (1947వరకు) జరిగిన పారిశ్రామికాభివృద్ధి. ఈ రెండు దశలలోను ప్రయివేట్ రంగం - అది విదేశీదికానీ, స్వదేశీదికాని - మాత్రమే ప్రముఖ పాత్రవహించినట్లు చరిత్ర చాటుతోంది. అంతేకాని పారిశ్రామికంగా దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం చేసింది బహుస్వల్పమనే చెప్పాలి.

B R A O U

భారతదేశ పారిశ్రామికీకరణ తొలిదశలలో ప్రపంచంలో జరిగిన రెండు యుద్ధాలు (1914, 1939) పారిశ్రామికీకరణకు అవసరమైన ప్రేరణను కల్పించి కొంత వరకు పరిశ్రమల స్థాపనకు, విస్తరణకు దోహదంచేశాయి. యుద్ధావసరాలు ఏర్పడకపోయినట్లయితే బహుశా ప్రభుత్వం కూడా పారిశ్రామికీకరణ ఆవశ్యకతను గుర్తించేది కాదేమో! పరిశ్రమల స్థాపనకు, విస్తరణకు కొంత ప్రభుత్వ మద్దతు లభించినప్పటికీ, దేశంలో భారీ పరిశ్రమలు - ఇనుము - ఉక్కు పరిశ్రమ, సిమెంటు, భారీ రసాయనాలు, యంత్రపరికరాల సంస్థల విషయంలో బ్రిటిష్ ప్రభుత్వ వైఖరి గమనార్హం. ఈ పరిశ్రమల స్థాపన జరగడానికి తోడ్పడి ఉంటే బ్రిటిష్ పరిశ్రమలకు దెబ్బ తగులుతుందనే భయం, బ్రిటిష్ పెట్టుబడిదారుల లాభాపేక్షలు ప్రధానకారణాలుగా పేర్కొనవచ్చు. ఆ పెట్టుబడిదారులు స్వల్పకాలంలో అధిక లాభాలు ఆర్జించడానికి, ఏవిధమైన నష్టభయం లేని రంగాలలోనే పెట్టుబడి పెట్టడానికే సముఖులుగా ఉంటూ వచ్చారు. దీనికి తోడు స్థానికులు ముందుకు రాక పోవడం కూడా తోడైంది. వీటన్నింటి ఫలితంగా 19వ శతాబ్దంలో పారిశ్రామికీకరణ ఊపందుకోలేదు. పందొమ్మిదో శతాబ్దంలో పారిశ్రామిక రంగంలో ప్రస్ఫుటంగా కనిపించే అంశం అప్పటి వరకూ ప్రముఖంగా ఉన్న దేశీయ పరిశ్రమలు మరుగునపడి వాటి స్థానంలో పెద్ద పరిశ్రమల స్థాపన జరగడం.

1850-55 సంవత్సరాల మధ్య కాలంలో మొట్టమొదటి నూలుమిల్లు, జనపనార మిల్లులు, బొగ్గుగనులు ఏర్పడటం గమనించదగ్గ అంశం. ఇదేకాలంలో ప్రథమంగా రైల్వేల నిర్మాణం జరిగింది. పందొమ్మిదో శతాబ్దం చివరికి దేశంలో 51 పత్తి మిల్లులు, 18 జనపనార మిల్లులు స్థాపితమయ్యాయి. ఆ కాలంలో భారత దేశంలోఒక మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించడం కూడా జరిగింది. శతాబ్దాంతానికి దేశంలో 194 పత్తి మిల్లులు

36 జనపనార మిల్లులు నెలకొల్పడమేకాక బొగ్గు ఉత్పత్తి, 6 మిలియన్ టన్నులకు చేరుకొంది. ఈ రకమైన పారిశ్రామిక ప్రగతి జరుగుతున్నా దేశంలో లభ్యమయ్యే బొగ్గు, ఇనుప ఖనిజాన్ని ఉపయోగించి ఇనుము, ఉక్కు పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం పూనుకోలేదు. బ్రిటిష్ వారి ధ్యేయం భారతదేశాన్ని తమదేశానికి ఒక వలసదేశంగా పరిగణించడం, బ్రిటిష్ పరిశ్రమలకు అవసరమైన ముడిపదార్థాలను సప్లయ్ చేసే దేశంగా తయారుచేయడమే. అందువల్లనే భారత్ దేశంలో సహజ సంపద పుష్కలంగా ఉన్నా పారిశ్రామికంగా కుంటినడక నడుస్తూనే వచ్చింది. బ్రిటిష్ వారికి కేవలం లాభాపేక్షేకానీ దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంలేదు. బ్రిటిష్ పెట్టుబడిదారులకు అనుభవం ఉండటంతోపాటు ప్రభుత్వసహాయ సహకారాలున్నా అధిక లాభాలు వచ్చే పరిశ్రమలలోనే పెట్టుబడి పెట్టేవారే కాని పారిశ్రామికీకరణకు ఏమాత్రం దోహదంచేసే విధంగా ప్రవర్తించలేదు.

దేశంలోని ధనిక వర్గం ఆడంబరాలకు వ్యయం చేయడం అధికమయింది. వ్యాపారులు లాభాల మోజులో పరిశ్రమల స్థాపన పట్ల ఆసక్తిచూపక, వడ్డీ వ్యాపారం పట్లనే అధికంగా ఆసక్తి కనబరచారు. సంప్రదాయ సిద్ధంగా నైపుణ్యమున్న వారికి ధనాభావం, తర్ఫీదు లేనందువల్ల పరిశ్రమల స్థాపనకు పూనుకోలేక పోయారు. అంటే డబ్బున్నవాడికి పెట్టుబడి పెట్టడం ఇష్టంలేదు, నైపుణ్యం కొంతఉన్న వారికి పెట్టుబడి పెట్టడానికి అవసరమైన మూలధనం లోపించింది. ఫలితంగా పారిశ్రామిక రంగంలో స్థానికుల పాత్ర అతిస్వల్పంగా ఉంటూ వచ్చింది.

## 1.5 ఇరవయ్యో శతాబ్దంలో పారిశ్రామిక ప్రగతి

1905 స్వదేశీ ఉద్యమం ప్రారంభమైంది. ఇది పారిశ్రామిక ప్రక్రియకు కొంత ఊపునిచ్చింది. అప్పటికే దేశంలో ఉన్న పరిశ్రమలను విస్తృతపరచడం, కొత్త పరిశ్రమలను స్థాపించడం మొదలైంది. ఇట్లాంటి కృషి 1914లో ప్రథమ ప్రపంచ సంగ్రామం ప్రారంభమయ్యే వరకు కొనసాగుతూ వచ్చింది. కొత్తగా 70 నూలు మిల్లులను స్థాపించడం, బొగ్గు ఉత్పత్తిని ద్విగుణీకృతం చేయడం జరిగింది. కొత్త రైలు మార్గాలను ఏర్పరచడం (దాదాపు సంవత్సరానికి 800 మైళ్ళ కొత్త మార్గాలను) జరిగింది. భారతదేశంలో ఇనుము-ఉక్కు పరిశ్రమస్థాపనకు అవసరమైన పునాది ఏర్పరచడం కూడా ఈ కాలంలోనే (1890-1914) ప్రారంభమైంది.

1914-18 నాటి మొదటి ప్రపంచ యుద్ధ ఫ్యాక్టరీలలో తయారైన వస్తువులకు భారతదేశంలో గిరాకీ పెరిగింది. ఇంగ్లండ్, ఇతర ఐరోపాదేశాలనుంచి ఆ ఉత్పత్తుల దిగుమతులు బాగా తగ్గాయి. దీనికి తోడు యుద్ధావసరాలకోసం ప్రభుత్వానికి ఈ రకం ఉత్పత్తులు ఎక్కువగా అవసరమయ్యాయి. ఈ కారణాలవల్ల ఫ్యాక్టరీల స్థాపనకు అవసరమైన ప్రేరణ లభించింది ఈ ప్రేరణ ఫలితంగా ఇనుము-ఉక్కు-ఉత్పత్తులు, జనపనార, తోలు వస్తువులు, నూలు, ఉన్ని వస్త్రాల ఉత్పత్తి బాగా పెరిగింది. భారతదేశంలోని మిల్లులు, ఫ్యాక్టరీలు వాటి ఉత్పాదన శక్తిని పూర్తిగా వినియోగించనారంభించాయి. కానీ భారీ పరిశ్రమలు, యంత్ర పరికరాలు తయారుచేసే పరిశ్రమలు దేశంలో లేని కారణంగా పారిశ్రామిక ప్రగతి వేగం పుంజుకోలేక పోయింది.

యుద్ధం సృష్టించిన అవసరాల దృష్ట్యా బ్రిటిష్ పాలకుల దృక్పథంలో కొన్ని మార్పులు వచ్చాయి. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో మన దేశం పారిశ్రామికంగా వెనకబడి ఉండటంవల్ల కలిగిన నష్టాన్ని ప్రభుత్వం గుర్తించి దేశంలో లభ్యమయ్యే వనరులను పారిశ్రామికీకరణకు అనువైన అంశాలను పరిశీలించడానికి 1916లో పారిశ్రామిక సంఘాన్ని (Industrial Commission) నియమించింది. కానీ సమగ్రమైన పారిశ్రామిక విధానాన్ని రూపొందించడానికి ప్రభుత్వం ప్రయత్నించలేదు. అయితే కొన్ని చిన్న విషయాలలోనైనా ప్రభుత్వ వైఖరి మార్పు చెందడం గమనించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమలశాఖలను నెలకొల్పి పరిశ్రమలకు ఋణాలివ్వడం, వాణిజ్య సమాచారాన్ని (Commerical Intelligence) అందజేయడం మొదలు పెట్టాయి. భారత ప్రభుత్వం దేశంలో తయారయిన వస్తువులను కొనడం ప్రారంభించింది. ఈ సందర్భంలో ముఖ్యంగా గమనించదగ్గ పరిణామం భారత

B R A O U

ప్రభుత్వం 1921 తరవాత స్వేచ్ఛావ్యాపార సిద్ధాంతాన్ని (Free Trade Theory) చాలా వరకు విడనాడటం.

1923లో బ్రిటిష్ పాలకులు మొదటి కోశసంఘం (First Fiscal Commission) సిఫారసులను ఆమోదించింది. దీని ఫలితంగా భారతదేశ పరిశ్రమలకు విదేశీ పరిశ్రమల పోటీ నుంచి రక్షణ కల్పించడం జరిగింది. 1924-39 మధ్యకాలంలో అనేక ముఖ్యమైన పరిశ్రమలకు రక్షణ ఏర్పడింది. వాటిలో ముఖ్యంగా పేర్కొదగ్గవి : ఇనుము-ఉక్కు పరిశ్రమ, వస్త్రపరిశ్రమ, జనపనార, పంచదార, కాగితం పరిశ్రమలు. ప్రభుత్వ విధానాలలో వచ్చిన ఈ మార్పులను భారత పారిశ్రామిక వేత్తలు అదునుగా తీసుకొని ఆ పరిశ్రమలను అభివృద్ధిచేయడానికి కృషిప్రారంభించారు. కొద్ది కాలంలోనే దేశంలోని మార్కెట్‌ను మొత్తం వారు ఆక్రమించగలిగారు, విదేశీ పోటీని తొలగించగలిగారు.

1939లో ప్రారంభమైన రెండో ప్రపంచ యుద్ధం ఫలితంగా పరిశ్రమలలో ఉత్పత్తి అయిన వస్తువులకు గిరాకీ బాగా పెరిగింది. విదేశాల నుంచి దిగుమతులు తగ్గాయి. ప్రభుత్వ అవసరాలు పెరిగాయి. ఈ పరిస్థితుల్లో సహజంగానే దేశంలోని పరిశ్రమలు వాటి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి అధికోత్పత్తి చేయనారంభించాయి. ఎన్నో కొత్త పరిశ్రమలను స్థాపించడం జరిగింది. ఆనాడు నెలకొల్పిన కొత్త పరిశ్రమలను ''యుద్ధం శిశువులు'' (War babies) అని పిలిచేవారు. కానీ మొదటి యుద్ధకాలంలో మాదిరిగానే ఇప్పుడు కూడా భారతీయ పరిశ్రమలు చెడిపోయిన యంత్రాల స్థానంలో కొత్తవాటిని నెలకొల్పే అవకాశాలు లోపించాయి. యంత్రపరికరాల పరిశ్రమలు లేనందువల్ల విడిభాగాల కొరత పెద్ద సమస్యగా పరిణమించింది. 1939-45 మధ్యకాలంలో పారిశ్రామిక ఉత్పత్తి పెరుగుదల 20% ఉండేది. కానీ యుద్ధం కారణంగా దేశంలో పారిశ్రామిక వస్తువులు, ఇతర వస్తువుల విషయంలో కొరత ఏర్పడింది. ఈ రకమైన కొరతలు యుద్ధానంతరం కూడా కొనసాగుతూనే వచ్చాయి.

భారతదేశ పారిశ్రామిక ప్రగతి చరిత్రలో గమనించదగ్గ మరో అంశం: రెండు ప్రపంచ యుద్ధాల మధ్యకాలంలో విదేశీ పెట్టుబడులు క్రమంగా తగ్గుతూ రావడం. మొదటి ప్రపంచ యుద్ధానికి పూర్వం బ్రిటిష్ పారిశ్రామిక వేత్తలు భారతదేశ పారిశ్రామికోత్పత్తిలో దాదాపు సగం పైగా తమ ఆధీనంలో ఉండేవి. ఈ రకమైన ఆధిపత్యం క్రమంగా తగ్గుతూ వచ్చింది. స్థూలమైన పారిశ్రామిక ఆస్తులలో (Gross Assets) 1914కు ముందు 43% బ్రిటిష్ పారిశ్రామిక వేత్తల గుప్పెట్లో ఉండగా అది 1914 నాటికి 10%నికి 1935 నాటికి 6.3% పడిపోయింది. అంటే స్వదేశీ పారిశ్రామికవేత్తలు పారిశ్రామిక ప్రగతిలో ప్రముఖపాత్ర వహించడానికి ఉపక్రమించారన్న మాట. బ్రిటిష్ వారి పాలనాకాలంలో దేశంలోని కొన్ని ముఖ్యమైన పరిశ్రమలు ఏవిధంగా మందకొడిగా అభివృద్ధిచెందాయో ఇప్పుడు పరిశీలిద్దాం.

## 1.6 బ్రిటిష్ పాలనాకాలం - పెద్ద పరిశ్రమల అభివృద్ధి : సమీక్ష

వందసంవత్సరాల పూర్వమే మనదేశంలో ఫ్యాక్టరీ పరిశ్రమ స్థాపన జరిగిన విషయం ఇదివరకే ప్రస్తావించడం జరిగింది. పందొమ్మిదో శతాబ్దంలో ఫ్యాక్టరీ పరిశ్రమ బొంబాయి, కలకత్తా వంటి కొన్ని కేంద్రాలకు మాత్రమే పరిమితమైంది. అంతే కాకుండా పారిశ్రామిక వ్యవస్థలో వైవిధ్యం కనిపించదు. వినియోగవస్తువుల పరిశ్రమలే తప్ప ఉత్పాదక వస్తువుల పరిశ్రమలు నెకొల్పడం జరగలేదు. ఇక పరిశ్రమలకు ప్రభుత్వం నుంచి లభించిన ప్రోత్సాహం అతిస్వల్పం. బ్రిటిష్‌వారు అనుసరించిన స్వేచ్ఛా వ్యాపార విధానం పారిశ్రామికాభివృద్ధికి ఆటంకంగా పరిణమించింది. పరిశ్రమల అభివృద్ధి మందకొడిగా సాగింది.

పెద్ద పరిశ్రమలలో ప్రముఖంగా పేర్కొదగినవి నాలుగు. అవి 1. వస్త్రపరిశ్రమ, 2. జనపనార పరిశ్రమ, 3. పంచదార పరిశ్రమ, 4. ఇనుము-ఉక్కు పరిశ్రమ. వీటి అభివృద్ధి బ్రిటిష్ కాలంలో ఎంతవరకు జరిగిందో క్లుప్తంగా సమీక్షిద్దాం.

BRAOU

## 1.6.1 వస్త్ర పరిశ్రమ

ఈ పరిశ్రమ 1818లోనే ప్రారంభమైనా వాస్తవానికి 1854 నుంచి అభివృద్ధి చెందుతూ పారిశ్రామిక రంగంలో బాగావేళ్ళూనింది. ఇదే దేశంలో అన్నింటికంటె పెద్ద పరిశ్రమగా పేరుపొందింది. వస్త్రపరిశ్రమ చాలాకాలం బొంబాయిలో కేంద్రీకృతమై ఉండేది. మొదట బొంబాయినగరంలోను ఆ తరవాత అహమ్మదాబాద్, షోలాపూర్ మొదలైన కేంద్రాలకు విస్తరించింది. మూలధనం, పరపతి సౌకర్యాలు, రవాణా, ఉద్యమిత్వం, శీతోష్ణస్థితి విషయంలో బొంబాయి అనుకూలంగా ఉన్న కారణంగా బొంబాయిలోనే కేంద్రీకృతమైంది. 1920 తరవాత ఈ పరిశ్రమ దేశంలోని ఇతర ప్రాంతాలకు - ముఖ్యంగా మద్రాసు, ఉత్తరప్రదేశ్, మైసూరు రాష్ట్రాలకు - వ్యాపించింది. ముడిపదార్థాలు, శ్రమ, మార్కెట్ల విషయంలో కొత్త ప్రాంతాలు అనుకూలంగా ఉండటం వల్ల పరిశ్రమలో కొంత వికేంద్రీకరణ సాధ్యమైంది.

పందొమ్మిదోశతాబ్దం ముగిసే సరికి వస్త్ర పరిశ్రమ ఎక్కువగా నూలును ఉత్పత్తిచేసి చైనాకు ఎగుమతి చేసేది. ఆ తరవాత నూలు ఎగుమతులకు అంతరాయం ఏర్పడటం వల్ల వస్త్రాల ఉత్పత్తికి ప్రాధాన్యమివ్వడం మొదలైంది. కానీ ఇంగ్లండ్, జపాన్ దేశాల నుంచి తీవ్రమైన పోటీని ఎదుర్కోవలసి వచ్చింది. 1927-47 మధ్య రక్షణ లభించడంతో ఈ పరిశ్రమ త్వరితంగా అభివృద్ధి చెందగలిగింది. రెండో ప్రపంచ యుద్ధం తరవాత తూర్పు, మధ్య ఆసియా దేశాలలో ఎగుమతి మార్కెట్లను సంపాదించుకో గలిగింది. స్వదేశీ ఉద్యమం కూడా ఈ పరిశ్రమ అభివృద్ధి చెందడానికి సహాయపడింది.

## 1.6.2 జనపనార పరిశ్రమ (JUTE INDUSTRY)

వస్త్ర పరిశ్రమ మాదిరిగానే జనపనార పరిశ్రమ కూడా 100 సంవత్సరాలకు పైగా చరిత్ర కలది. ఈ పరిశ్రమను బ్రిటిష్ పారిశ్రామిక వేత్తలు నెలకొల్పి అభివృద్ధి పరిచారు. బ్రిటిష్ మేనేజింగ్ ఏజెంట్లు సమర్థతతో నిర్వహించారు. ఈ కారణంగా 1855 మొదట నెలకొల్పినప్పటి నుంచి జనపనార మిల్లుల పరిమాణం పెద్దగానే ఉంటూ వచ్చింది. అంతేకాకుండా జనపనార మిల్లులలో మూలధనం, శ్రామికుల సంఖ్య కూడా ఎక్కువే.

1914 వరకూ జనపనార పరిశ్రమ అభివృద్ధి చెప్పుకోతగినంతగా లేదు. అధికోత్పత్తి కారణంగా మిల్లులను తరుచు మూసివేయడం జరుగుతూ ఉండేది. మొదటి ప్రపంచ యుద్ధకాలంలోను, ఆ తరవాతకూడా పరిశ్రమకు అవసరమైన దోహదం కలిగినా దేశంలో ఆర్థిక మాంద్యం ఏర్పడిన తరవాత ఉత్పత్తి తగ్గించడానికి మగ్గాలను మూసివేయడం, పనిచేసే కాలాన్ని తగ్గించడం అవసరమైంది. రెండో ప్రపంచ యుద్ధం మొదలైనప్పటినుంచి ఈ పరిశ్రమకు లాభసాటి పరిస్థితులేర్పడ్డాయి. పరిశ్రమ ఆర్థికస్తోమత పెరిగింది. కానీ దేశ విభజన ఫలితంగా జనుము పండించే భూమిలో 60% పైగా దేశం కోల్పోయింది. దీనితో ఈ పరిశ్రమకు సమస్యలు ఎదురయ్యాయి.

## 1.6.3 పంచదార పరిశ్రమ (SUGAR INDUSTRY)

ఆధునిక పద్ధతిలో పంచదార తయారుచేయడానికి ఈ శతాబ్దంలోనే మిల్లు నెలకొల్పడం జరిగింది. కానీ 1932 వరకు పరిశ్రమ అంతగా అభివృద్ధి చెందలేదు. దేశంలో అప్పట్లో 30 పంచదార మిల్లులు ఉండేవి. అవి 1.6 లక్షల టన్నుల పంచదార ఉత్పత్తి చేసేవి. 1932లో ప్రభుత్వం రక్షణ కల్పించడంతో ఈ పరిశ్రమ చాలా తక్కువ కాలంలోనే అభివృద్ధిచెంది ముఖ్యమైన పరిశ్రమగా రూపొందింది. 1931-32, 1935-36 మధ్యమిల్లుల సంఖ్య 30 నుంచి 135 కు పంచదార 1.6 నుంచి 9.2 లక్షల టన్నులకు పెరగడంతో దిగుమతుల పరిమాణం 12,000 టన్నులకు తగ్గింది. ఆతరవాత మిల్లుల సంఖ్య పెద్దగా పెరగకపోయినా 1939-40 ప్రాంతానికి 12.5 లక్షల టన్నుల ఉత్పత్తి స్థాయికి చేరుకుంది. అప్పటి నుంచి పరిశ్రమలో స్తబ్ధత ఏర్పడింది. రెండో ప్రపంచ

BRAOU

యుద్ధకాలంలో పంచదారకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. రవాణా ఇబ్బందుల మూలంగా, వ్యాపారుల అవినీతి చర్యలవల్ల పంచదార కొరత ఏర్పడింది. ప్రభుత్వం కంట్రోళ్ళు విధించాల్సి వచ్చింది. రక్షణ వల్ల విదేశాల నుంచి పోటీ తగ్గింది. కానీ పారిశ్రామికవేత్తలు వినియోగదారుల ప్రయోజనాల కన్న తమలాభాలను పెంచుకోడంపైనే ఎక్కువగా దృష్టి కేంద్రీకరించారు. ఈ పరిస్థితులు ప్రణాళికలు ప్రారంభమయ్యేంత వరకు కొనసాగాయి.

## 1.6.4 ఇనుము-ఉక్కు పరిశ్రమ (IRON AND STEEL INDUSTRY)

మనదేశంలో ఉక్కు తయారుచేసే కర్మాగారాలలో మొదటిది 1906లో జమ్‌షెడ్‌జీ తాతా నెలకొల్పిన తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ. ఈ సంస్థలో ఉక్కు ఉత్పత్తి 1906లో మొదలైనా 1913 నాటికి నాలుగు రెట్లు పెరిగింది. సంస్థచేపట్టిన విస్తరణ కార్యక్రమాల ఫలితంగా మొదటి 30 సం.రాలలో ఉక్కు ఉత్పాదకశక్తి సగటున 8.0% చొప్పున పెరిగింది.

1918లో హీరాపూర్ వద్ద ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీని, భద్రావతి వద్ద మైసూరు ప్రభుత్వం మైసూర్ ఐరన్ అండ్ స్టీల్ వర్క్సను నెలకొల్పడంతో ఉక్కు పరిశ్రమ చరిత్రలో మరోఘట్టం మొదలైంది. మొదట్లో హీరాపూర్ కర్మాగారం ఎగుమతికి అవసరమైన దుక్క ఇనుము (Pig Iron) ఉత్పత్తి చేసేది. 1936లో ఈ కంపెనీ ఉక్కు తయారుచేయడానికి దాని సమీపంలోనే స్టీల్ కంపెనీ ఆఫ్ బెంగాల్ అనే పేరుతో ఒక ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పింది. భద్రావతి కర్మాగారం కర్రబొగ్గు (Charcoal) వాడుతూ దుక్క ఇనుము తయారుచేసేది. 1930 తరవాత ఉక్కు ఉత్పత్తి చేయడం మొదలు పెట్టింది.

ప్రారంభంలో తాతా కర్మాగారం 1.5 లక్షల టన్నుల దుక్క ఇనుము, 9 లక్షల టన్నుల దిమ్మలను (Steel Ingots) ఐరన్ అండ్ స్టీల్ సంస్థ 3 లక్షల టన్నుల దుక్క ఇనుమను, భద్రావతి కర్మాగారం లక్ష టన్నుల దుక్క ఇనుము తయారు చేయగలిగి ఉండేవి.

1924-47 మధ్యకాలంలో ప్రభుత్వం కల్పించిన రక్షణ ఫలితంగా స్వాతంత్ర్యానికి పూర్వం పరిశ్రమను అభివృద్ధి పరచడానికి జరిగిన కృషి చాలా తక్కువే అని స్పష్టంగా తెలుస్తుంది.

ఇంత వరకు పేర్కొన్న 4 పెద్ద పరిశ్రమలలో మొదటి మూడు వినియోగ వస్తూత్పత్తి పరిశ్రమలు కాగా చివరిదైన ఇనుము-ఉక్కు పరిశ్రమ ఒక్కటే మూలధన వస్తూత్పత్తి పరిశ్రమ. బ్రిటిష్ పాలకులు భారతదేశ ఆర్థికవ్యవస్థకు పటిష్టమైన పారిశ్రామిక ప్రాతిపదిక (Industrial base) కల్పించడానికి ఎలాంటి ప్రయత్నంచేయలేదన్నది వాస్తవం. ఉక్కు పరిశ్రమ మౌలిక భారీ పరిశ్రమ. పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమంలో దానికున్న స్థానం కీలకమైంది. ఆధునిక పరిశ్రమలకు ఉక్కు ప్రధానమైన ముడి పదార్థం. ఉక్కు తలసరి వినియోగ స్థాయిని పారిశ్రామికీకరణకు సూచికగా తీసుకోవడం పరిపాటి. ఈ దృష్టితో చూస్తే బ్రిటిష్ పాలనాకాలంలో పారిశ్రామికాభివృద్ధికి తగిన ప్రోత్సాహం ఇవ్వలేదనే చెప్పాల్సివస్తుంది. యంత్ర పరికరాలు ఉత్పత్తి చేసే పరిశ్రమలను గాని, భారీ రసాయనాల పరిశ్రమను గాని బ్రిటిష్ వారు నెలకొల్పలేదు. వీటికోసం బ్రిటన్‌లోని పరిశ్రమలపై ఆధార పడాల్సి వచ్చేది. చిన్న చిన్న విడిభాగాలను కూడా ఇంగ్లండ్ నుంచి దిగుమతి చేసుకోవలసి వచ్చేది. దీర్ఘకాలిక పారిశ్రామిక ప్రగతిని దృష్టిలో ఉంచుకొని పారిశ్రామిక విధానాన్ని రూపొందించడం జరగలేదు. అసలు దేశాభివృద్ధి బ్రిటిష్ వారి లక్ష్యంగా ఏనాడు లేదు. భారత దేశాన్ని ఒక వలస వ్యవస్థగా, తమ దేశ పరిశ్రమలకు ముడిసరుకు సరఫరా చేసేదిగా, తమదేశంలో తయారైన వస్తువులకు మార్కెట్‌గా మాత్రమే పరిగణించింది గానీ దేశాభివృద్ధికి చిత్త శుద్ధితో కృషిచేయలేదనేది వాస్తవం.

Dr. BRAOU LIBRARY Acc. No. Class No.

BRAOU

## 1.7 వలస దోపిడి - స్వరూపం, పర్యవసానం

బ్రిటిష్‌వారు భారతదేశంలో అడుగుపెట్టింది వర్తకులుగానే అనే విషయాన్ని మరిచిపోకోడదు. వర్తకాన్నే దోపిడీకి శక్తి మంతమైన సాధనంగా ఉపయోగించారు. బ్రిటిష్‌వారి వ్యాపారం బాగా అభివృద్ధి పరుచుకోడానికి వివిధ రకాలైన విధానాలను రూపొందించుకొని భారతదేశ సిరిసంపదలను కొల్ల గొట్టడానికి ప్రయత్నించారు. బ్రిటిష్ దోపిడి కింద పేర్కొన్న రూపాలలో మనకు కనిపిస్తుంది.

1. భారతదేశాన్ని ఆహార పదార్థాలు ఎగుమతి చేసే వలస దేశంగాను, బ్రిటిష్ పరిశ్రమలకు ముడిసరకులనుఅందించే దేశంగాను పరిగణించడం.

2. భారతదేశంలో వినియోగవస్తువులు ఉత్పత్తి చేసే పరిశ్రమల స్థాపనకు బ్రిటిష్ పెట్టుబడి దారులను ప్రోత్సహించడం.

3. భారతదేశంలో నెలకొల్పదలచిన పరిశ్రమలకు అవసరమైన విత్త సహాయాన్ని మ్యానేజింగ్ ఏజెన్సీ ద్వారా అందించి లాభాలు డివిడెండ్ల రూపంలో భారతదేశ సంపదను బ్రిటన్‌కు తరలించడం.

4. బ్రిటిష్ పాలనకు ఆయిన ఖర్చులను భారతదేశంపై రుద్దడం. (హోమ్‌ఛార్జీల రూపంలో)

భారతదేశ ఎగుమతులను పెంచడానికి నీలిమందును పండించేవిధంగా భారతీయరైతులను బలవంతం చేయడం ప్రారంభమైంది. ఇందుకుగాను 500-1000 మంది బ్రిటిష్ ప్లాంటర్స్‌కు బెంగాల్‌లో స్థావరం ఏర్పరుచుకోవడానికి తగిన వసతులు కల్పించడం జరిగింది. జమీందారుల భూముల్లో కొంతభాగాన్ని ఇండిగోపంటకోసం కేటాయించేట్లు ఒత్తిడి చేశారు. పంట పండించడానికి ఒప్పందం కుదుర్చుకొన్న రైతులకు అడ్వాన్సులిచ్చి పండించిన పంటను తమకే అమ్మేట్లు కట్టడిచేశారు. బ్రిటిష్ ప్లాంటర్స్ ఇండిగో వ్యాపారంలో అధికలాభాలు ఆర్జించారే కానీ రైతులకు దక్కింది బహుస్వల్పంగా ఉండేది. ఈ విధంగా పేదరైతులను దోచుకోనారంభించారు.

ఎగుమతి దిగుమతి సుంకాలను వారికి అనుకూలంగా ఉండేట్లు సమయానుకూలంగా మారుస్తూ భారతదేశ ఉత్పత్తిదారులను దోచుకున్నారు. స్వేచ్ఛావ్యాపార విధానం అవలంబించే దేశంగా బ్రిటన్ ప్రకటించుకొన్నా భారతదేశ ఎగుమతి, దిగుమతుల విషయంలో ఈ విధానానికి స్వస్తి చెప్పి తమకు లాభసాటి ఆయిన విధంగా మార్పులు చేర్పులుచేస్తూ వచ్చింది. ఉదాహరణకు, బ్రిటన్‌లో మంచి ఆదరణపొందిన భారతీయ నూలు, పట్టు వస్త్రాలపై దెబ్బతీయడానికి, తమదేశంలో యంత్రాల సహాయంతో చేస్తున్న వస్త్రాలను కాపాడటానికి భారతీయ వస్త్రాలను బ్రిటన్‌లోకి దిగుమతి కావడాన్ని నిషేధించింది. అట్లాగే ఆహారేతర వస్తువులపైన భారీగా దిగుమతి సుంకాలు విధించింది. బ్రిటిష్‌పాలనలో భారతదేశం బానిస దేశంగా ఉన్న కారణంగా బ్రిటిష్ వాణిజ్య విధానాలను వ్యతిరేకించలేక పోయింది. భారత వస్త్రాలపై ఇట్లాంటి ఆంక్షలు లేకుంటే పైస్‌లీ మాన్‌చెస్టర్‌లలోని జౌళిమిల్లుల స్థాపన ఆదిలోనే నిలిపివేయాల్సివచ్చేదన్న హెచ్.హెచ్. విల్సన్ అన్నమాటలను శ్రీ రమేష్ చంద్ర దత్ తన (The Economic History of India, Vol-I, P.P. 180-181) లో ఉటంకించాడు.

ఇరవయ్యోశతాబ్దంలో భారత జాతీయ నాయకులు భారతీయ పరిశ్రమలపట్ల బ్రిటన్ అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా విమర్శించడం వల్ల విచక్షణాత్మక రక్షణ (discriminating protection) విధానాన్ని అనుసరించాలని నిర్ణయించింది. కానీ ఈ విధమైన రక్షణవిధానాన్ని అమలుచేయడంలో భారతీయ పరిశ్రమలకు బ్రిటిష్ పరిశ్రమలతో పోటీ మినహాయించి ఇతర దేశాలతో పోటీని ఎదుర్కోవడాన్ని తొలగించారు. ఉదాహరణకు అగ్గిపెట్టెల ఉత్పత్తిలో ఇదివరకూ స్వీడన్‌తోఉన్న పోటీ నుంచి భారతదేశ పరిశ్రమకు రక్షణ కల్పించడం జరిగింది.

BRAOU

కానీ ఉన్నిపరిశ్రమ విషయంలో బ్రిటిష్ విధానం దీనికి భిన్నంగా ఉంది. ఎందుకంటే భారతీయ ఉన్ని వస్తువులకు రక్షణ కల్పిస్తే బ్రిటన్‌లోని ఉన్ని పరిశ్రమ దెబ్బతింటుంది కాబట్టి. అట్లాగే సిమెంట్ పరిశ్రమ. దీని విషయంలో బ్రిటన్ ఒక్కటే ఆ కాలంలో పోటీదారుగా ఉండేది. ఇదే విధమైన వివక్ష భారీ రసాయనాలకు సంబంధించి కూడా చూపడం జరిగింది. కారణం బ్రిటిష్ పరిశ్రమకు నష్టం వస్తుందని భావించి భారతీయ పరిశ్రమకు రక్షణ కల్పించలేదు.

విచక్షణా పూర్వక రక్షణ విధానాన్ని కూడా చిత్తశుద్ధితో అమలు చేయలేదనడానికి మరో నిదర్శనం ఆ విధానంలో ఇంపీరియల్ ప్రిఫరెన్స్ (Imperial Preference) అన్న క్లాజు చేర్చడాన్ని పేర్కొనవచ్చు. ఈ క్లాజు కింద బ్రిటన్ నుంచి భారతదేశం చేసుకొనే దిగుమతుల విషయంలోను, బ్రిటన్ అన్నింటికంటే ప్రత్యేక అభిమానమున్న దేశంగా పరిగణించడం (Most Favoured Nation Treatment) తప్పనిసరి అయింది. అంటే ఒక వంక రక్షణ కల్పిస్తున్నామని చెబుతూనే బ్రిటన్‌ను ప్రత్యేకంగా చూసుకోవాలని నిర్బంధించే విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నమాట. భారతదేశ నాయకులు ఎందరో ఈ ఇంపీరియల్ ప్రిఫరెన్స్‌ను వ్యతిరేకించారు. 1903 లార్డ్‌కర్జన్ ప్రభుత్వం ఈవిధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ రకమైన వ్యతిరేకతకు ఆధారం 1. భారతదేశం దిగుమతులలో 3/4 వంతు బ్రిటన్ నుంచే మిగిలిన ¼ వంతు బ్రిటన్ తయారుచేయనటువంటివి అయి ఉండేవి. 2. కోశవిధాన నిర్ణయం సందర్భంలో అనేక మంది ఆంగ్లేయులు ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ, దీన్ని కొనసాగిస్తే భారతదేశం దానికి అనువైన వాణిజ్య విధానాన్ని రూపొందించుకోలేదని, ఆ దేశం సామ్రాజ్యదేశ అవసరాలకు అనుకూలమైన విధంగానే నడుచుకోవలసి వస్తుందని హెచ్చరించారు. కానీ బ్రిటిష్ పాలకులు వీరి అభిప్రాయాలను పెడచెవిని బెట్టి ఆ విధానాన్నే కొనసాగించారు. కానీ ఈ వాదనల ప్రభావం కొంతలేక పోలేదు. ఈ అంశాన్ని 1923లో నియమించిన ఇండియన్ ఫిస్కల్ కమీషన్ (Indian Fiscal Commission) కు నివేదించడం జరిగింది. ఈ కమీషన్ సిఫారసులను ఆమోదించింది. ఈ అంశం గురించి ఇదివరకే ప్రస్తావించడం జరిగింది.

వలసవాదం అమలు జరిగిన తొలి దశలో వ్యాపారం ద్వారానే వలసదేశాలను దోచుకోడానికి ప్రయత్నం జరిగింది. కానీ తరవాత తరవాత వలస ప్రాంతాలలో పెట్టుబడులను ప్రోత్సహించి ఆర్థికంగా మరింత పట్టు సంపాదించడానికి ప్రయత్నించడం ప్రారంభమైంది. పరిపాలనా పరంగా, విద్యాపరంగా బ్రిటిష్ వారు తమకు అనుకూల పరిస్థితులను, పాలనా యంత్రాంగాన్ని సృష్టించుకొన్నారు. 1857లో ఏర్పడిన సిపాయిల తిరుగుబాటు ఫలితంగా పరిపాలనను మరింత పటిష్ఠం చేయడం, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, విద్యుచ్ఛక్తి, నీటి వసతులు కల్పించడం వంటి వాటిపట్ల శ్రద్ధ చూపడం మొదలైంది.

బ్రిటిష్ పెట్టుబడిదారులకు భారతదేశంలో పెట్టుబడి పెట్టడానికి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది. విదేశీ పెట్టుబడులు ప్రధానంగా

1. ప్రాథమిక సౌకర్యాలైన రైల్వేలు, ఓడరేవుల నిర్మాణం, నౌకానిర్మాణం విద్యుదుత్పాదన, రహదారులు, కమ్యూనికేషన్‌లు మొదలైనవాటిలోను.
2. బొగ్గు, బంగారం, పెట్రోలియమ్, మెటలర్జికల్ పరిశ్రమలు.
3. వాణిజ్య సరళి వ్యవసాయాన్ని అభివృద్ధిచేయడం, తేయాకు, కాఫీ, రబ్బరు తోటలలో పెట్టుబడులు పెట్టడం.
4. వినియోగవస్తూత్పత్తి పరిశ్రమలైన జౌళి, జనుము, అగ్గిపెట్టెలు, ఉన్ని దుస్తులు, పొగాకు, పంచదార వంటివాటిలో పెట్టుబడి పెట్టడం.

5. బ్యాంకింగ్, భీమ, వ్యాపారం వంటివాటిలో పెట్టుబడులు.

6. యంత్రాలనిర్మాణం, ఇంజనీరింగ్ పరిశ్రమలు, రసాయనాలు.

భారతదేశంలో విదేశీపెట్టుబడుల పరిమాణానికి సంబంధించి ఫిండ్లేషిరాస్, బ్రిటిష్ అసోసియేటెడ్ ఛేంబర్స్ ఆఫ్ కామర్స్ వారు అంచనాలు తయారుచేశారు. ఈ సంస్థ అంచనాల ప్రకారం విదేశీ పెట్టుబడులలో 38శాతం ప్రభుత్వపు స్టెర్లింగ్ రుణాలు (Sterling debts of the Govt.) 50శాతం ఇతర దేశాలలో రిజిస్టర్ అయి, భారతదేశంలో పనిచేస్తున్న కంపెనీలలో పెట్టుబడిగాను ఉండేదని, కేవలం 12శాతం మాత్రమే భారతదేశంలో రిజిస్టరయిన కంపెనీలలో పెట్టడం జరిగిందని తెలిసింది. అంటే భారతదేశాన్ని దోపిడీచేయడంలో బహుళదేశ సంస్థలు ప్రముఖపాత్ర వహించాయనే వాస్తవం బయటపడుతుంది. బ్రిటిష్‌వారి విదేశీ పెట్టుబడి మొత్తం 4,000 పౌన్లుకాగా అందులో 20శాతం భారతదేశంలో పెట్టినటువంటిదిగా ఉంది. విదేశీ పెట్టుబడికి సంబంధించి వివిధ వ్యక్తులు, సంస్థలు కట్టిన అంచనాలు కిందివిధంగా ఉన్నాయి.

**పట్టిక 2 భారతదేశంలో విదేశీ మూలధనం**

| మూలం సంవత్సరం | రెఫరెన్స్ (మి.స్టెర్లింగ్‌లో) | మూలధనం మొత్తం |
|---|---|---|
| పైయిష్ (Paish) | 1911 | 365 |
| ఫిండ్లేషిరాస్ అసోసిఏటెడ్ | 1929 | 500 |
| ఛేంబర్ ఆఫ్ కామర్స్ | 1933 | 1000 |

పై పట్టికను బట్టి భారతదేశంలో విదేశీ మూలధనం క్రమంగా పెరుగుతూ వచ్చిందని తెలుస్తుంది. రైల్వేలు, ఖనిజాలు, తేయాకు మొదలైన పరిశ్రమలు ఈ మూలధనం వల్ల అభివృద్ధి చెందాయి. కానీ విదేశీ మూలధనం ఉత్పాదక వస్తువులుతయారు చేసే పరిశ్రమల స్థాపనకు తోడ్పడలేదు. ఖనిజ పరిశ్రమ అభివృద్ధిచెందినా మాంగనీస్, మైకా మొదలైన ఖనిజాలు ముడి పదార్థాలుగానే ఎగుమతి అవుతూఉండేవి. అసలు మన ఎగుమతులను హోమ్‌ఛార్జీలను చెల్లించడానికి బదులు దేశంలోనే ఉపయోగించుకొని ఉంటే మూధన అవసరం అంత ఉండేది కాదని మనదేశనాయకుల అభిప్రాయం.

## 1.8 సమీక్ష

మనదేశ ఆర్థికవ్యవస్థలో అభివృద్ధిని ప్రేరేపించే శక్తులు తలఎత్తకపోవడానికి అనేక కారణాలను పేర్కొన్నారు. అవి:

1. మత ప్రభావం, ప్రజల దృక్పథం, సాంఘిక వ్యవస్థ
2. జనసంఖ్య పెరుగుదల
3. మూలధనం, సాంకేతిక పరిజ్ఞానం అల్ప ప్రమాణంలో ఉండటం.
4. ప్రభుత్వ ఆర్థిక విధానం

వేరా ఆన్స్టే, బుకానన్, నోల్స్ మొదలైన పాశ్చాత్య అర్థశాస్త్రజ్ఞులు మొదటి రెండు అంశాలకే ప్రాధాన్యమిచ్చి మన దేశంలో అభివృద్ధి అల్పంగా ఉండటానికి ఆర్థిక విధానం ప్రధాన కారణం కాదనే భావాన్ని వెలిబుచ్చారు.

BRAOU

భారత దేశ ప్రజలలో ఆధ్యాత్మిక చింతన ఎక్కువని, అందువల్ల ఆర్థిక ప్రయోజనాలు సాధించడానికి వారు పాటుపడరని, వైజ్ఞానిక దృష్టి అలవరుచుకోకపోవడం వల్ల తమ భౌతిక సంక్షేమం పెంపొందించుకోడానికి వారు ప్రకృతిని అదుపులో ఉంచుకొని, ఉపయోగించుకోలేక పోతున్నారని, ఆచారాలు, సంప్రదాయాలు వ్యక్తులలో చొరవను, పూనికను నశింపజేస్తాయని, సాంఘిక వ్యవస్థ, విలువలు వ్యక్తుల స్వేచ్ఛను, ప్రతిభను ప్రోత్సహించే విగాలేవని, ఈ కారణాలవల్ల మనదేశంలో ఉద్యమిత్వంలోపించిందని, అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం నెలకొనలేదని కొందరి అభిప్రాయం. దేశస్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశం వెనకబడి ఉండటానికి ఈ కారణాలను చూపిస్తూ ఉంటారు. కానీ అన్ని వెనకబడిన దేశాలలోనూ ఇట్లాంటి పరిస్థితులే ఎదురవుతాయి. జపాన్‌లో కూడా మన సాంఘిక వ్యవస్థలాంటి వ్యవస్థే ఉండేది. అయినా 1880-90 మధ్య కాలంలోనే జపాన్ ప్లవన దశ (take-off stage) చేరుకోడానికి ఆదేశ సాంఘిక వ్యవస్థ ఆటంకం కాలేదు. సాంఘిక వ్యవస్థలోను, ప్రజల దృక్పథంలోను మార్పుకలగడం అవసరమే అయినా మార్పుకలగనంతవరకు అభివృద్ధి జరగడం అసంభవం అని అనడం సరిఅయ్యింది కాదు. ఐరోపాదేశాలలో కూడా సాంఘిక వ్యవస్థలో వచ్చిన మార్పులు పారిశ్రామిక విప్లవం తరవాత, దాని ఫలితంగా వచ్చినవేననే వాస్తవాన్ని విస్మరించరాదు.

ఉద్యమిత్వం లోపించడం వల్ల అభివృద్ధి కుంటుపడిందనే అభిప్రాయంకూడా సరైందికాదు. భారతీయ ఉద్యమదారులు వస్త్రపరిశ్రమను నెలకొల్పి అభివృద్ధి పరిచిన సంగతి మరిచిపోరాదు. 1880-90 మధ్య జె.ఎన్.తాతా ఇనుము - ఉక్కు వంటి భారీ పరిశ్రమలను స్థాపించడానికి ముందుకు వచ్చినా మొదట్లో అనుమతి నిరాకరించడం జరిగింది. వ్యవసాయదారులు కూడా తమస్థితిగతులను మెరుగు పరుచుకోడానికి, కొత్త పద్ధతులను అవలంబించడానిక ఉత్సాహం చూపేవారు. పంటల మార్పిడి (rotation of crops), మిశ్రమ పంటల (mixed crops) విధానం మొదలైన విషయాలు వారికి కొత్త కాదు. నీటి వనరుల విషయంలో మనదేశానికి ప్రపంచంలో మూడో స్థానముంది. అయినా 1947కు పూర్వం నదీజలాలలో 1.5శాతం మాత్రమే వ్యవసాయానికి లభించేది. నీటివనరులను అభివృద్ధి పరిచే బాధ్యత ప్రభుత్వానిది. కానీ ప్రభుత్వం ఈ బాధ్యతను నిర్వహించక పోవడం వల్ల వ్యవసాయం అభివృద్ధి చెందలేకపోయింది.

బ్రిటిష్ పాలనాకాలంలో మన ఆర్థికవ్యవస్థ మందకొడిగా పురోగమించడానికి జనసంఖ్య పెరుగుదలను ఒక ప్రముఖ కారణంగా పేర్కొంటున్నారు. పందొమ్మిదో శతాబ్దంలో జపాన్ జనసంఖ్య రెండు రెట్లు పెరిగినా జాతీయాదాయం 40% చొప్పున వృద్ధిచెందింది. కానీ మన దేశంలో 19881-1941 మధ్య అంటే 60 సం.ల కాలంలో - జన సంఖ్య 50% మాత్రమే పెరిగినా జాతీయాదాయం 0.5% చొప్పున కూడా పెరగలేదు. దీనిని బట్టి మనదేశంలో అనుసరించిన విధానాల వల్లనే ఆర్థిక ప్రగతి సాధించలేక పోయామని చెప్పడం సబబుగా ఉంటుంది.

మన ఆర్థిక వ్యవస్థలో లోపాలున్నప్పటికి ఆర్థికాభివృద్ధి అల్పంగా ఉండటానికి ప్రభుత్వ విధానం ప్రధాన కారణమని ఇంతవరకు జరిపిన చర్చవల్ల స్పష్టమవుతుంది. భారతదేశం ఒక వలసదేశంగా ఉన్నంతకాలం అల్పాభివృద్ధి అనివార్యం అన్న సత్యాన్ని గ్రహించిన మన దేశనాయకులు బ్రిటిష్ పాలన అంతం కావాలని ఉద్యమించారు. ఒక వెనకబడిన ఆర్థికవ్యవస్థ అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం ఏవిధంగా తోడ్పడగలదో జపాన్ దేశ చరిత్రను పరిశీలిస్తే తెలుస్తుంది. 1870లో జపాన్ పారిశ్రామికంగా మనదేశానికన్న వెనకబడే ఉంది. కానీ 1868-78 మధ్య ఉక్కు, సిమెంటు, బొగ్గు, నౌకానిర్మాణం, యంత్రనిర్మాణం మొదలైన పరిశ్రమలను ప్రభుత్వం స్థాపించి అభివృద్ధి చెందిన తరవాత ప్రయివేట్ రంగం పెట్టుబడిదారులకు అమ్మివేశారు. ఆతరవాత కూడ కీలక పరిశ్రమలు, రైల్వేలు ప్రభుత్వాధీనంలోనే ఉండేవి. ఎగుమతులను ప్రోత్సహించడానికి 1880లో ఒక బ్యాంకును నెలకొల్పింది. వ్యవసాయాభివృద్ధి పట్ల కూడా శ్రద్ధ చూపింది. ప్రభుత్వం తీసుకొన్న చర్యలవల్ల జపాన్ ఆర్థికవ్యవస్థ 1880-1940 మధ్య సాలీనా 4.0శాతం వృద్ధిరేటు సాధించింది.

బ్రిటిష్‌పాలకులు ఏనాడు భారతదేశ అభివృద్ధికి ప్రయత్నించలేదు. వారి పరిశ్రమలకు ముడి సరుకులు అందించే దేశంగాను, వారి దేశంలో యంత్రాల సహాయంతో తయారైన వస్తువులకు మార్కెట్‌గాను మాత్రమే పరిగణించారు. అంతేకాక బ్రిటిష్ వారు పాల్గొన్న యుద్ధాలకు అవసరమైన ధనం సమకూర్చే దేశంగాను, యుద్ధ సామగ్రి, సైనికులను సరఫరా చేసే దేశంగానే భారత దేశాన్ని పరిగణించిందే కానీ, ఆ దేశ సత్వరాభివృద్ధికి ఎంత మాత్రం కృషిచేయలేదనేది నిర్వివాదాంశం. బ్రిటిష్ వారు పాలించిన 200 సం.రాలు చరిత్రే దీనికి నిదర్శనం.

## 1.9 ముగింపు

మీరు ఇంత వరకు వలస దేశంగా 200 సం.రాల భారత దేశ ఆర్థిక చరిత్రను, అందులోని ముఖ్య ఘట్టాలను గురించి తెలుసుకొన్నారు. ఈస్టిండియా కంపెనీ పాలన లగాయతు 1947లో భారత దేశ ఆర్థిక చరిత్రలోని వివిధ దశలను సమీక్షించడం జరిగింది. బ్రిటిష్ వారు భారతదేశం పట్ల అవలంబించిన వివక్ష ఎట్లాంటి ఆర్థిక పరిణామాలకు దారి తీసిందో తెలియజేయడం జరిగింది. మన వ్యవసాయం, పరిశ్రమలు, ఎగుమతి దిగుమతులు ఏపి ఇబ్బందులను, విధానం విషయంలో ప్రదర్శించిన వివక్షను ఎదుర్కొందో తెలియజేయడం జరిగింది. అంతేకాక ప్రభుత్వం చిత్త శుద్ధితో సరి అయిన విధానాలు అవలంబించి ఉంటే జపాన్ దేశం మాదిరిగానే అభివృద్ధి సాధించి ఉండేదనే విషయాన్ని పేర్కొనడం కూడా జరిగింది. ఈ సుదీర్ఘ సమీక్షను బట్టి పరపాలన నుంచి భారతదేశం ఎందుకు స్వతంత్రదేశంగా అవతరించాలని మన జాతీయ నాయకులు ఆకాంక్షించారో, ఉద్యమించారో సులభంగా అర్థంచేసుకోవచ్చు. వలసపాలన అంతమై, భారతదేశ ప్రజలను ఉత్తేజపరిచి ఆర్థికవ్యవస్థకు జీవం పోసేటందుకు ఎంతటికృషి అవసరమో అర్థమవుతుంది.

## 1.10 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I కింది ప్రశ్నలకు 40 పంక్తులలో సమాధానాలు రాయండి.**

ఎ) బ్రిటిష్ పాలనలో జరిగిన వ్యవసాయ వాణిజ్యీకరణను వివరించండి.

బి) 1947 వరకు భారతదేశంలో నెలకొన్న పేదరికాన్ని వివరించుడి.

సి) బ్రిటిష్ పాలనలో జరిగిన పారిశ్రామికీకరణన్ని వివరించండి.

డి) 20వ శతాబ్దంలో (1947 వరకు) కలిగిన పారిశ్రామిక ప్రగతిని తెలపండి

ఇ) బ్రిటిష్ పాలనా కాలంలో ఏర్పడిన కరువుకాటకాలను గురించి రాయండి.

**I కింది ప్రశ్నలకు క్లుప్తంగా సమాధానాలు రాయండి.**

ఎ) డ్రెయిన్ సిద్ధాంతం

బి) హోమ్‌చార్జీలు

సి) విదేశీ పెట్టుబడులు

డి) ఇంపీరియల్ ప్రిఫరెన్స్

BRAOU

## 1.11 చదవదగిన పుస్తకాలు

1. Jawaharlal Nehru : Discovery of India
2. D.R. Gadgil : Industrial Evolution of India
3. Ranade : Essays on Indian Economics
4. Ramesh Chandra Dutt : Economic History of India
5. Industrial Commission Report
6. Famine Commission Report
7. Bipin Chandra : Colonialism and Modernisation

## 1.12 పారిభాషిక పదాలు

| | |
|---|---|
| Self-substaining | : స్వయం పోషకమైన |
| Self-dependent | : స్వావలంబనమైన |
| Static equilibrium | : స్తబ్ధ సమతౌల్యం |
| Conspicuous Consumption | : ఆడంబర వినియోగం |
| Ruralisation | : గ్రామీణీకరణ |
| Commercialisation | : వాణిజ్యీకరణ |
| Free Trade Policy | : స్వేచ్ఛా వ్యాపార విధానం |
| Depressed Industry | : అణచబడ్డ పరిశ్రమ |
| Stability | : స్థిరత్వం |
| Marginal Lands | : ఉపాంత భూములు |
| Commercial Intelligence | : వాణిజ్య సమాచారం |
| Take - off Stage | : ప్లవన దశ |
| Rotation of Crops | : పంటల మార్పిడి |
| Mixed Crops | : మిశ్రమ పంటలు |

రచయిత

డా. ఏ.ఆర్.కె. మూర్తి

B R A O U

# భాగం - 2 : 1947 తరవాత భారత దేశంలో ఆర్థిక ప్రగతి - సమీక్ష

విషయ క్రమం

2.0 లక్ష్యాలు
2.1 పరిచయం
2.2 అభివృద్ధికి ఆటంకాలు
2.3 ప్రణాళికాయుగ ఆరంభం
2.3.1 మొదటి పంచవర్ష ప్రణాళిక
2.3.2 రెండో పంచవర్ష ప్రణాళిక
2.3.3 మూడో పంచవర్ష ప్రణాళిక
2.3.4 వార్షిక ప్రణాళిక
2.3.5 నాలుగో ప్రణాళిక
2.3.6 ఐదో ప్రణాళిక
2.3.7 ఆరో ప్రణాళిక
2.3.8 ఏడో ప్రణాళిక
2.3.9 ఎనిమిదో ప్రణాళిక
2.4 నూతన ఆర్థిక విధానం
2.5 నూతన ఆర్థిక విధానం - మూల్యాంకనం.
2.6 ముగింపు
2.7 నమూనా పరీక్ష ప్రశ్నలు
2.8 చదవ దగిన పుస్తకాలు
2.9 పారిభాషిక పదాలు

## 2.0 లక్ష్యాలు

వలస దేశంగా ఉన్నప్పుడు భారతదేశంలోని ఆర్థిక ప్రగతి ఎలా నత్తనడక నడిచిందో తెలుసుకొన్న మీకు స్వాతంత్ర్యానంతరం స్వతంత్ర భారతదేశం దేశ సత్వర సర్వతోముఖాభివృద్ధికి చేసిన కృషి ని తెలియజెప్పడం ఈ పాఠం ప్రధానోద్దేశం. ఈ పాఠం చదివాక ఆర్థికాభివృద్ధికి రాజకీయ స్వాతంత్ర్యం ఎంత అవసరమో మీరు అవగాహన చేసుకోగలరు.

## 2.1 పరిచయం

ఆర్థికాభివృద్ధికి వెనకబడిన దేశాలలో ఎదురయ్యే ఆటంకాల పూర్వరంగంలో స్వతంత్ర భారతదేశం (1947తరవాత) అభివృద్ధి కోసం నిర్విరామంగా చేస్తూ ఉన్న కృషిని వివరించడం జరుగుతుంది. స్వతంత్ర భారత దేశ ఆర్థికాభివృద్ధి 45 సం.రాల సుదీర్ఘ చరిత్రలోని ముఖ్య ఘట్టాలను - పంచవర్ష ప్రణాళికలను విమర్శనాత్మకంగా పరిశీలించి ప్రగతి పథంలో మనకు ఎదురైన అడ్డంకులను అధిగమించి ముందుకు సాగిన వైనాన్ని తెలిజేయడం జరుగుతుంది.

ఈ పాఠంలో పంచవర్ష ప్రణాళికలను సమీక్షించడంతో పాటు అభివృద్ధి కోసం అనుసరించిన వ్యూహాన్ని, దాని సార్థకతను, సాధించిన ఫలితాలను, మార్పు చేయాల్సిన అవసరాన్ని వివరించడం జరుగుతుంది. దేశరాజకీయాలలో కలిగిన మార్పుల ఫలితంగా ఆర్థిక విధానాలలో ఈ మధ్యకాలంలో వచ్చిన మార్పులను -

పునర్నిర్వచించడం గురించి విమర్శనాత్మకంగా పరిశీలించడం జరిగింది. మొదటి రెండు అధ్యాయాల పఠనంతో 100 సం.ల పై బడ్డ ఆర్థిక చరిత్రలో ప్రధాన ఘట్టాలను తెలుసుకోవడంతో బాటు దేశం ఎదుర్కొన్న అనేక ఒడుదుడుకులను, వాటిని అధిగమించడానికి తీసుకొన్న చర్యలను చక్కగా అవగాహన చేసుకోవడం సాధ్యపడుతుంది.

బ్రిటిష్ పాలనా కాలంలో భారతదేశ ఆర్థికవ్యవస్థ ఎట్లా విచ్ఛిన్నమయిందో మొదటి పాఠంలో చదివే ఉన్నారు. బ్రిటిష్ కాలంలోని భారత ఆర్థికవ్యవస్థలో వెనకబడిన తనపు లక్షణాలు స్పష్టంగా కనబడ్డాయి. దేశంలో సహజవనరుల కొరతవల్ల కాక ప్రభుత్వ కృషిలోపంవల్ల, విచక్షణాయుత విధానాల ఫలితంగా దేశం ఆర్థికంగా పురోగమించలేక పోయిన విషయం ఇదివరకే ప్రస్తావించడం జరిగింది. వెనకబడిన ఆర్థికవ్యవస్థ లక్షణాలు ఆర్థికాభివృద్ధికి ఎట్లా ఆటంకాలవుతాయో, వాటిని తొలగించి పురోభివృద్ధికి ఎట్లాంటి కృషి చేయాలో ఈ పాఠంలో చర్చించడమేకాక భారత దేశంలో జరిగిన ప్రణాళికాబద్ధ కృషి ఎంతటితో, సాధించిన ఫలితాలు ఎట్లా ఉన్నాయో కూడా చర్చించడం జరుగుతుంది. ముందుగా ఆర్థికంగా వెనకబడిన ఆర్థికవ్యవస్థలలో అభివృద్ధికి ఎదురవుతున్న ఆటంకాలను గురించి తెలుసుకొందాం.

## 2.2 అభివృద్ధికి ఆటంకాలు

వెనకబడిన దేశాలలో వనరులు అనుపయుక్తంగా ఉంటున్నాయని వాటిని ఉపయోగించుకోవడం ద్వారా అవి అభివృద్ధి చెందగలవని అంటుంటారు. అయితే ఈ దేశాలు తమ వనరులను ఎందుకు ఉపయోగించుకోలేక పోతున్నాయనే అంశాన్ని పరిశీలించాల్సి ఉంది. మూలధన రాశి (capital stock) అల్ప స్థాయిలో ఉండటం, ఉద్యమిత్వం (entrepreneurship) లోపించడం ఈ పరిస్థితికి ముఖ్య కారణాలని ఆర్థిక వేత్తలు అంటారు. అభివృద్ధికి అవసరమైన అపేక్షితాలలో మూలధన సంచయనం (accumulation) ప్రధానమైంది. కానీ వెనకబడిన దేశాలలో మూలధన రాశి అల్ప స్థాయిలో ఉంటుంది. మూలధన కల్పనలో అంతర్భాగాలైన పొదుపుచేసే శక్తి, పెట్టుబడి రెండూ కూడా తృప్తికరంగా లేకపోవడంతో వనరులను అభివృద్ధి పరచడం సాధ్యంకాదు. పొదుపు, పెట్టుబడుల సగటురేటు 2.5శాతం మించని 1947 నాటి భారతదేశ పరిస్థితిని ఈ సందర్భంలో ఉదాహరణగా పేర్కొనవచ్చు. తమ జాతీదాయంలో ఇంతకన్న ఎక్కువగా పొదుపు చేసి దాన్ని పెట్టుబడిగా వినియోగించుకోవడం వెనకబడిన దేశాల ప్రధాన కర్తవ్యమై ఉంది. వెనకబడిన దేశాలు ప్లవనదశ (take-off stage) చేరుకోడానికి పొదుపు, పెట్టుబడుల రేటు కనీసం 10శాతం అయినా ఉండాలని రాస్టోపండితుడి అభిప్రాయం. 1 ప్రాక్ పశ్చిమ దేశాల మధ్య జీవన ప్రమాణాలలో ప్రస్తుతమున్న వ్యత్యాసం ఇంకా ఎక్కువ కాకుండా ఉండాలంటే మూలధన కల్పన రేటు 15శాతం, అంతకు పైన ఉండటం అవసరమని ఐక్యరాజ్య సమితి నిపుణులు అభిప్రాయ పడ్డారు. 2 అత్యల్ప జీవన ప్రమాణం, వేగంగా పెరుగుతున్న జనాభాలున్న వెనకబడిన లేదా అభివృద్ధి చెందుతున్న దేశాలలో - అభివృద్ధిరేటు అవసరాలకు తగినంత హెచ్చు స్థాయిలో ఉండాలంటే మూలధన కల్పన రేటు జాతీయాదాయంలో 20% శాతానికైనా పెరగాల్సి ఉంటుందని భారతీయ ప్రణాళికా సంఘంవారు పేర్కొన్నారు.

అయితే ఈ దేశ ప్రజల వినియోగ ప్రవృత్తి, (propensity to consume) అధికంగా ఉండటంతో వారిలో పొదుపు చేసే శక్తి చాలా తక్కువగా ఉంటుంది. అత్యధిక ఆదాయ వర్గాలకు చెందిన కొద్ది మంది మాత్రమే పొదుపుచేయగలరు. వారు భూస్వాములు, వ్యాపారులు. కానీ వారి దృష్టి దీర్ఘకాలిక పారిశ్రామిక పెట్టుబడుల వైపు మళ్ళదు. వాళ్ళను ఆకర్షించేవి భూములు, వాణిజ్యం, వడ్డీ వ్యాపారం. అంటే త్వరగా లాభాలు అందించే మార్గాలలోనే పెట్టుబడి పెట్టడానికి ఈ వర్గం వారు ముందుకువస్తారన్న మాట. ఈ విధంగా పెట్టుబడి విషయంలో కూడా పరిస్థితి అంత ప్రోత్సాహకరంగా ఉండదు. దీనికి తోడు చొరవ, పూనిక ఉన్న ఉద్యమదారులు(entrepreneurs) తక్కువగా ఉంటారు. ఉత్పాదక కార్యకలాపాలు చేపట్టాలనే ఆసక్తి ఉన్న

1 W.W. Rostow : Process of Economic Growth

2 U.N. : Measures for Economic Development of Underdeveloped Countries, P. 76



BRAOU

ఉద్యమదారులున్నప్పటికీ వారికి అనేక ఆటంకాలు ఎదురవుతాయి. సాంకేతిక శిక్షణ పొందిన శ్రామిక జనం లేక పోవడం, యంత్రసామగ్రి లభించకపోవడం, ఆర్థిక అవస్థాపన (economic infrastructure) నిర్మాణం తగినంతగా జరగకపోవడం, మార్కెట్లు పరిమితంగా ఉండటం, మూలధనపు మార్కెట్ (capital markets) లేకపోవడం, ఉన్నా లోపభూయిష్టంగా ఉండటం మొదలైన అంశాలను అభివృద్ధికి ఆటంకాలుగా పేర్కొనవచ్చు.

అల్పస్థాయిలో ఉన్న సాంకేతిక విజ్ఞానం వెనకబడిన దేశాలు అభివృద్ధి చెందలేక పోవడానికి మరో ముఖ్య కారణం. సాంకేతికంగా వెనకబడిన కారణంగా ఈ దేశాలలో మానవుడు ప్రకృతిని జయించలేక దానిముందు అసహాయుడుగా నిలిచిపోతున్నాడు. సహజ వనరులను సక్రమంగా, పూర్తిగా వినియోగించుకోలేక పోతున్నాడు. సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉండటం వల్ల ఉత్పాదక సామర్థ్యం (Productive Capacity) తక్కువగా ఉండటం, ఉత్పత్తి వ్యయం అధికంగా ఉండటం జరుగుతోంది.

వెనకబడిన దేశాలలో ఎదురయ్యే మరో సమస్య పేదరికం. దాన్ని నిర్మూలించడానికి ఈ దేశాలు పెద్ద ఎత్తున కృషి చేయాల్సి ఉంటోంది. జాతీయాదాయం, ప్రజల జీవన ప్రమాణం త్వరలో పెరగాలంటే ఆర్థికాభివృద్ధి అధికతర వేగంతోను, ఉన్నత స్థాయిలోను జరగాల్సి ఉంటుంది. ఆర్థిక వ్యవస్థలరూపురేఖలు ఎంతగానో మారాల్సి ఉంటుంది. ఈ దేశాలలో అభివృద్ధి ప్రక్రియ అంటే 80శాతం వ్యవసాయదారులుగా ఉన్న వ్యవస్థను 15శాతం వ్యవసాయదారులుగా ఉన్న వ్యవస్థగా మార్చటమేనని హన్స్ సింగర్ అనే ఆర్థికవేత్త అభిప్రాయం వ్యక్తంచేశాడు. ఈ విధానమైన మౌలిక పరివర్తన తీసుకొని రావడానికి పారిశ్రామికీకరణ పెద్ద ఎత్తున జరగాలి. దీనికి అధిక మొత్తంలో పెట్టుబడి అవసరమవుతుంది.

ఆర్థికాభివృద్ధికి పారిశ్రామికీకరణ అవసరమే అయినా వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. నిర్లక్ష్యం చేయడంవల్ల ఆహార పదార్థాల విషయంలోను, పరిశ్రమలకు కావలసిన ముడి పదార్థాల విషయంలోను క్లిష్టపరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుంది. అంతేకాక అభివృద్ధికి దోహదంచేసే శక్తులను పెంపొందించాలన్నా, ఆటంకాలుగా ఉండే వాటిని తొలగించాలన్నా ఆర్థిక, సాంఘిక వ్యవస్థలను పునర్వ్యవస్థీకరించాల్సి ఉంటుంది. ఈ సందర్భంలో భూసంస్కరణలు అమలు పరచడం, మేనేజింగ్ ఏజెన్సీలవంటి వాటిని తొలగించడం తప్పనిసరి అవుతాయి.

BRAOU

వెనకబడిన దేశాలు అభివృద్ధి కృషి ప్రారంభించినప్పుడు అవి ఎదుర్కోవాల్సిన సమస్యలు, తొలగించాల్సిన అడ్డంకులు, ఛేదించాల్సిన విషవలయాలు ఏమిటో పైన వివరించడం జరిగింది. ఈనాడు అభివృద్ధి చెందిన దేశాలుగా చలామణి అవుతున్న బ్రిటన్, అమెరికా వంటివి కూడా ఒకనాడు వెనకబడిన దేశాలే . వాటి అభివృద్ధిని స్వేచ్ఛాఉద్యమ వాతావరణంలో వ్యక్తుల చొరవ, పూనికల ఫలితంగా జరిగింది. అయితే వెనకబడిన దేశాలు కూడా ఈ విధంగానే స్వేచ్ఛా ఉద్యమ వాతావరణంలో, మార్కెట్ యంత్రాంగాన్ని ఆధారం చేసుకొని ఆర్థికాభివృద్ధిని కొనసాగించడం ఎంతవరకు ప్రయోజనకరంగా ఉంటుందనేది ఒక ప్రశ్నగా ఎదురయింది. మూలధనం, సాంకేతిక విజ్ఞానం, ఉద్యమిత్వం వంటివి లోపించిన ఈ దేశాలు సత్వరాభివృద్ధి సాధించాలంటే అవి అభివృద్ధి చెందిన దేశాలు అనుసరిస్తున్న మార్గంలోనే పయనించడం అంత ప్రయోజనకారిగా ఉండదనే అభిప్రాయం కూడా ఉంది. ఈ దేశాలలో ప్రభుత్వం ప్రత్యక్షంగా ఆర్థికరంగంలో ప్రవేశించి, అభివృద్ధి కార్యకలాపాలు కొనసాగించాల్సి ఉంటుంది. పైగా ఈ దేశాలలో జాతీయోత్పత్తిని పెంచడం ఒక్కటే ప్రధాన లక్ష్యం కాదు. ఆర్థికాభివృద్ధితోపాటు కొన్ని సాంఘిక ప్రయోజనాలు కూడా సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది -

అసమానతలు తొలగించడం వంటిది. అంటే పేదరికాన్ని నిర్మూలించడానికి వస్తుసేవల ఉత్పత్తిని తక్కువ కాలంలో అందజేయడమే కాకుండా ఆర్థిక, సాంఘిక అసమానతలను తొలగించడం, ఉద్యోగావకాశాలను ఎక్కువ చేయడం, వ్యవస్థాపూర్వకమైన మార్పులు తేవడం, అనేక విషయాల పట్ల ప్రజల వైఖరిని మార్చడం మొదలైన లక్ష్యాలు సాధించడానికి అపారమైన కృషి అవసరం. ఒక్కమాటలో చెప్పాలంటే స్తబ్దంగా ఉన్న ఆర్థికవ్యవస్థను చైతన్యవంతమైందిగా రూపొందించాలంటే ప్రభుత్వం ఉత్పత్తి దారుగాను, పెట్టుబడి దారుగాను, ఉద్యమదారుగాను బహు రూపాలలో ఆర్థిక రంగంలో ప్రవేశించాల్సి ఉంటుంది. అభివృద్ధి ప్రక్రియను దీర్ఘకాలిక దృక్పథంతో క్రమబద్ధంగా కొనసాగించాల్సి ఉంటుంది. అందుకోసం ఆర్థికవ్యవస్థను సమగ్రంగా పరిశీలించి ఒక అభివృద్ధి పథకాన్ని రూపొందించుకోవడం, ఆ పథకాన్ని అమలు చేయడానికి గాను కాలవ్యవధిని కూడా నిర్ణయించుకోవడం అవసరం. ఈ విధంగా కొన్ని లక్ష్యాలను నిర్ణయించుకొని వాటిని నిర్ణీతకాలంలో సాధించడానికి వనరులు సేకరించుకొని, ఒక వ్యూహాన్ని అనుసరిస్తూ కార్యకలాపాలు కొనసాగించినప్పుడు అభివృద్ధి ప్రణాళికాబద్ధమైందిగా రూపొందుతుంది. ప్రణాళికాబద్ధమైన ఇటువంటి కృషి ద్వారా సాధించగల విజయాన్ని రష్యా ప్రపంచానికి చాటి చెప్పింది. రష్యాదేశం 12 సం.రాల కాలంలో ప్లవన దశ చేరుకోగలిగింది.

మొత్తం మీద వెనకబడిన దేశాలలో నెలకొని ఉన్న పరిస్థితులే ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి ప్రక్రియ ఆవశ్యకాన్ని తెలియజేస్తాయి. అటువంటి అభివృద్ధి ప్రక్రియను కొనసాగించడంలో ప్రభుత్వం ప్రముఖ పాత్రవహించాల్సి ఉంటుంది. ప్రభుత్వం అభివృద్ధి బీజాలను నాటి, అభివృద్ధి ప్రక్రియను ప్రారంభించి కొనసాగించడం ఎంతైనా అవసరం. అటువంటి పరిస్థితులలో ఆర్థిక వ్యవస్థను ప్రణాళికా బద్ధమైంది చేయడం కన్నా వేరే గత్యంతరంలేదు.

ఈ విషయాన్ని గ్రహించిన భారత ప్రభుత్వం స్వాతంత్ర్యానంతరం ప్రణాళికాబద్ధ ఆర్థిక ప్రగతికి అవసరమైన చర్యలు ప్రారంభించాలని నిర్ణయించింది. నవభారత నిర్మాత అయిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రణాళికల రూపకల్పనకు అవసరమైన చర్యలు ప్రారంభించారు. కానీ స్వాతంత్ర్యానంతరం జరిగిన దేశ విభజన కొన్ని సమస్యలను సృష్టించింది. దేశ విభజన ఫలితంగా దేశంలో శాంతి భంగం కావడమే కాక, కాందిశీకుల రక్షణ బాధ్యతకూడా భారత ప్రభుత్వం పై బడింది. అంతేకాక రెండో ప్రపంచ యుద్ధం పర్యవసానంగా ఏర్పడిన సమస్యలను పరిష్కరించాల్సి వచ్చింది. యుద్ధం ముగిసిన తరవాత ఆర్థిక పునర్నిర్మాణానికి సంబంధించిన పథకం తయారు చేయడానికిగాను యుద్ధానంతర పునర్నిర్మాణ సంఘాన్ని (Post-War Reconstruction Committee) ఒక దాన్ని 1941లో ప్రభుత్వం నియమించింది. ఇంతేకాకుండా 1944 ఒక ప్రణాళికా శాఖను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. యుద్ధానంతరం అమలుచేయడానికి గాను అనేక అభివృద్ధి పథకాలను ఈ శాఖ రూపొందించింది. ప్రణాళికా రచనకు సంబంధించిన విషయాలను సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు సూచించడం కోసం 1946లో ప్రణాళికా సలహా సంస్థను (Advisory Planning Board) కేంద్రప్రభుత్వం ఏర్పరిచింది. ఇక 1948లో ప్రకటించిన పారిశ్రామిక విధాన తీర్మానంలో ఉత్తరోత్తర జరగబోయే అభివృద్ధి తీరును వివరిస్తూ ప్రభుత్వం ఒక ప్రణాళికా సంఘాన్ని నియమించాలనే తమ ఆశయాన్ని వ్యక్తపరిచింది. అటువంటి సంఘాన్ని 1950 మార్చిలో నెలకొల్పడం జరిగింది. దీనితో భారతదేశ ఆర్థిక చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభించినట్లయింది. ప్రణాళికా సంఘం వారు ప్రథమ పంచవర్ష ప్రణాళికను (1951-56) 1951 జూలైలో రూపొందించడంతో ప్రణాళికా యుగారంభానికి అంకురార్పణ జరిగింది. అప్పటి నుంచి ఈనాటి వరకు ప్రణాళికల పరంపర కొనసాగుతూనే ఉంది. ప్రణాళికల కాలంలో మన వ్యవస్థ ఎదుర్కొంటున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి అనువైన వ్యూహాలను రచించి పథకాలను అమలుచేస్తూనే వస్తున్నది. వివిధ ప్రణాళికల స్వరూపం, వ్యూహరచనలను, సాధించిన ఫలితాలను సమీక్షిద్దాం.

B R A O U

BRAOU

వ్యవసాయరంగానికి, నీటి పారుదల సౌకర్యాల అభివృద్ధికి కేటాయించడం జరిగింది. వ్యవసాయం తరవాత ప్రాధాన్యం వహించినవి రవాణా, సాంఘిక సేవలు, శక్తి, రవాణాభివృద్ధి అభివృద్ధిని ప్రేరేపిస్తాయి. అవి ప్రాథమిక అవసరాలు.

పరిశ్రమల అభివృద్ధిని ప్రయివేట్ రంగానికి వదిలి పెట్టడం వల్ల ప్రభుత్వ రంగంలో దానికి కేటాయించిన వ్యయం నామమాత్రంగా ఉంటడం గమనించవచ్చు. అయితే 42 పరిశ్రమల విషయంలో ఉత్పత్తి, లక్ష్యాలను నిర్దేశించివాటిని సాధించడానికిగాను రూ. 233 కోట్ల పెట్టుబడి కావలసి ఉంటుందని ప్రణాళికా సంఘంవారు అంచనా వేశారు. మొత్తం మీద ప్రయివేట్ రంగంలో పారిశ్రామికాభివృద్ధికి రూ. 707 కోట్ల వ్యయం వరకు ఖర్చుచేయాల్సి ఉంటుంది. పరిశ్రమల విషయంలో ప్రాధాన్యక్రమాలు కిందివిధంగా నిర్ణయించడం జరిగింది.

1. నూలు వస్త్రాలు, జనపనార, పంచదార, సబ్బులు, వనస్పతి మొదలైన పరిశ్రమలలో ఉన్న ఉత్పాదక శక్తిని ఇదివరలో కన్న ఇంకా అధికంగా వినియోగించడం.

2. ఇనుము-ఉక్కు, సిమెంటు, యంత్రపరికరాలు, భారీ రసాయనాలు, ఎరువులు మొదలైన ఉత్పాదక వస్తువుల పరిశ్రమలలో ఉత్పాదక శక్తిని విస్తృతపరచడం.

3. ఇంతకు పూర్వం ప్రారంభించిన పారిశ్రామిక పథకాల నిర్మాణం పూర్తిచేయడం.

4. కొన్ని కొత్త పరిశ్రమలు నెలకొల్పడం - జిప్సం నుంచి గంధకం తయారుచేయడం.

## సాధించిన ప్రగతి

మొదటి ప్రణాళిక నిర్దేశించిన లక్ష్యాలలో చాలా వాటిని సాధించిందనే చెప్పాలి.

1. జాతీయాదాయం నిర్ణయించిన 12.5శాతాన్ని మించి 17.5శాతం వృద్ధి అయింది.

2. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు వరసగా 21శాతం, 41శాతం వృద్ధి సాధించాయి.

3. పెట్టుబడి రేటు 1951 సం.లోని 5శాతం 1955-56 నాటికి 7.3శాతం పెరిగింది.

4. మొదటి ప్రణాళిక ముగిసే నాటికి దేశంలో ధరల స్థిరత్వాన్ని సాధించడం జరిగింది.

5. ఆహారం విషయంలో దాదాపు స్వయం సమృద్ధి సాధ్యమయింది.

కానీ ఈ రకమైన ప్రగతి రుతుపవనాలు అనుకూలించడంవల్ల, పరిశ్రమలలో ఉన్న అనుపయోగ ఉత్పాదకశక్తి (Idle Capacity) వల్లనే సాధ్యమైందని కొందరుపేర్కొనక పోలేదు. ఏది ఏమైనా మొదటి ప్రణాళిక విజయవంతంగానే ముగిసిందని తరవాత ప్రణాళికల రూపకల్పనకు అవసరమైన ప్రోత్సాహాన్ని కల్పించిందనేది నిర్వివాదాంశం. ఉద్యోగాలకన్న ఉత్పత్తినే ఎక్కువగా సమకూర్చిన పెట్టుబడి - అదిలోటు బడ్జెట్‌ను అనుసరించినా ధరలు తగ్గడానికి, నిరుద్యోగిత పెరగడానికి కారణాలయ్యాయని బెంజమిన్ హిగిన్స్ అంటాడు. జాతీయాదాయంతో పాటు నిరుద్యోగిత పెరిగినా పొదుపురేటు తగినంతగా పెరగకపోవడం ఈ సందర్భంలో గమనించవచ్చు.

## 2.3.2 రెండో పంచవర్ష ప్రణాళిక (1955-56 నుంచి 1960-61)

మొదటిప్రణాళిక విజయవంతంగా ముగియడం, అనుకొన్న లక్ష్యాలను చాలా వరకు సాధించడం జరగడంతో ద్విగుణీకృత ఉత్సాహంతో రెండో ప్రణాళికను కింది లక్ష్యాలతో రూపొందించడం జరిగింది.

1. జాతీయాదాయాన్ని 25% పెంచడం

2. భారీపరిశ్రమలకు అధిక ప్రాధాన్యమిస్తూ సత్వర పారిశ్రామికీకరణ సాధించడం.

3. ఉపాధి అవకాశాలను పెంచడం.

4. ఆదాయం, సంపదల పంపిణీలోని అసమానతలను తగ్గించడం.

పై లక్ష్యాల సాధనకు ప్రభుత్వ పెట్టుబడిని-జాతీయాదాయంలో 7శాతం ఉన్నదాన్ని 11శాతానికి పెంచాలని నిర్ణయించడమైంది. ఈ ప్రణాళికా కాలంలో అనుసరించదలిచిన అభివృద్ధి వ్యూహం అసంతులిత వృద్ధి (Unbalanced growth) నమూనా. (వివిధ ప్రణాళికలలో అనుసరించిన వ్యూహాలను గురించిన చర్చను విడిగా ఇవ్వడం జరుగుతుంది.) ఈ వ్యూహాన్ని అనుసరించి పారిశ్రామికీకరణ, ఖనిజాభివృద్ధులను పురోగామి రంగాలుగా (Leading Sectors) గుర్తించి కేటాయింపులలో అధిక ప్రాధాన్యమివ్వడం జరిగింది.

ఆర్థిక వ్యవస్థలోని వివిధరంగాల మధ్య పెట్టుబడి నిధుల కేటాయింపు పట్టిక 2.2 లో ఈ విధంగా నిర్ణయించడం జరిగింది.

**పట్టిక 2.2 రెండో ప్రణాళిక : వ్యయం, పెట్టుబడి (కోట్ల రూ.)**

| అంశం | వ్యయం | శాతం | ప్రభుత్వ రంగం | శాతం | ప్రయివేట్ రంగం | శాతం |
|---|---|---|---|---|---|---|
| వ్యవసాయం, సమాజాభివృద్ధి, నీటిపారుదల - | 530 | 11.0 | 210 | 5.7 | 625 | 20.1 |
| పెద్దవి, మధ్యరకం | 420 | 9.0 | 420 | 11.5 | - | - |
| శక్తి | 445 | 10.0 | 445 | 12.2 | 40 | 1.3 |
| గ్రామీణ పరిశ్రమలు, చిన్న పరిశ్రమలు | 175 | 4.0 | 90 | 2.4 | 175 | 5.6 |
| పరిశ్రమలు, ఖనిజాలు | 900 | 20.0 | 870 | 23.8 | 675 | 870 |
| రవాణా, కమ్యూనికేషన్లు | 1300 | 28.0 | 1275 | 35.0 | 135 | 4.3 |
| సాంఘిక సేవలు, ఇతరాలు | 830 | 18.0 | 340 | 9.3 | 950 | 30.6 |
| ఇన్వెంటరీలు | - | - | - | - | 500 | 16.1 |
| మొత్తం | 4600 | 100 | 3650 | 100 | 3100 | 100 |

BRAOU

## 1. రెండోప్రణాళికా కాలంలో ఎదురైన సమస్యలు

రెండో ప్రణాళిక మొదలైనప్పటి నుంచి అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయి. ధరల సూచీసంఖ్య 1955 మే లో 89 ఉండేది. 1957 ఆగస్టు నాటికి 112కు పెరిగింది. రెండో ప్రణాళిక రెండో సంవత్సరంలో ఆహారోత్పత్తి 6.25మి. టన్నులకు తగ్గింది. ఆ తరవాత ఉత్పత్తి పెరిగినా ఆహారధాన్యాల దిగుమతులు 1955లో 0.6 మి.ట. లుండేవి. 1957లో 3.17 మి.ట. లకు 1958లో 3.58 మి.ట. లకు పెరిగాయి. దేశంలో ఆహారధాన్యాల ధరలు పెరగడమే కాకుండా ప్రపంచమంతటా ద్రవ్యోల్బణ పరిస్థితులు చెలరేగడంతో మన అభివృద్ధి

BRAOU

BRAOU

సమీకరణ విషయంలో ప్రణాళికా సంఘంవారి ఆలోచన ''ఎంత సాధించవచ్చు'' అనే విషయం మీదే కేంద్రీకృతమైందని, ''ఏవిధంగా సాధించవచ్చు'' అనే విషయానికి ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శకుల అభిప్రాయం,. విల్‌ఫ్రెడ్ మాలెన్ బాయ్ అన్నట్లు *ఆర్థికాభివృద్ధి కార్యక్రమం అంటే పరస్పర సంబంధమున్న ప్రాజెక్టులు, వాటిని అమలు పరచడానికి కావలసిన మొత్తం మాత్రమేకాదు, పెట్టుబడులు మొదలైనవి అనుకొన్న విధంగా సమకూరేటట్లు చేయడానికి తగిన యంత్రాంగాన్ని నిర్దేశించాలి. అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలను, సంస్థలను ప్రభావితం చేయవచ్చు, ప్రజల నుంచి, సంస్థలనుంచి సహకారం లభించవచ్చు, లభించడం అవసరం కూడా. కానీ ప్రణాళిక జయప్రదంగా కొనసాగడానికి - ముఖ్యంగా. దశాబ్దాలపాటు అభివృద్ధి అంటూలేని మనదేశంలో- ప్రభుత్వం చేయాల్సిన కృషి ఎంతో ఉంది.*

ఎంతో సాధించాలని ప్రయత్నాలు ప్రారంభించిన రెండో ప్రణాళికాంతానికి లభించిన ఫలితాలు అంత ఆశాజనకంగా లేవు. అనుకొన్న విధంగా జాతీయాదాయంలో వృద్ధి 25శాతంనికి బదులు 23.5శాతం మాత్రమే సాధ్యమైంది. 11.0శాతం పెరుగుదలకలిగిన జనాభా (అనుకొన్న పెరుగుదల 6శాతం) వల్ల తలసరి ఆదాయం 12.5శాతం మాత్రమే పెరిగింది. వ్యవసాయోత్పత్తి-ముఖ్యంగా ఆహార ధాన్యాలు, జనుము, పత్తి, నూనెగింజల ఉత్పత్తి దెబ్బతింది. దీర్ఘ ఫలనకాలమున్న మౌలిక భారీ పరిశ్రమల నిర్మాణం అనుకొన్న సమయానికి పూర్తికాలేదు. కొత్తగా ఏర్పడిన డిమాండ్, చాలినంతగా లేని ఆహారవస్తువుల వల్ల కొరతలేర్పడి, ఆర్థికవ్యవస్థలో ద్రవ్యోల్బణ ఒత్తిడులు అధికమయ్యాయి. పారిశ్రామికాభివృద్ధికి కావలసిన పెట్టుబడి మూలధనంతో విదేశీ మూలధనం అధికంగా ఉండటంవల్ల, మనవిదేశీ చెల్లింపులలో సమస్యలు ఎదురయ్యాయి. వ్యవసాయ రంగంలో ఉత్పత్తులు పడిపోవడానికి 1957-58, 1959-60 సంవత్సరాలలో ఋతుపవనాలు అనుకూలంగాలేక పోవడమే ప్రధాన కారణంగా ప్రణాళికా సంఘం పేర్కొంది. పారిశ్రామికీకరణ వల్ల ఏర్పడిన కొత్త డిమాండ్‌కు అనుగుణంగా ఆహారధాన్యాల ఉత్పత్తి జరగలేదు. ఉపాధి రంగంలో వాస్తవానికి ఈ ప్రణాళిక ముగిసే నాటికి సమస్య తీవ్రమైందేకానీ ఏ విధంగాను ఉపశమనం కలగలేదు. ఈ నేపథ్యంలో మూడో ప్రణాళికకు రూపకల్పన చేయడం జరిగింది

## 2.3.3 మూడో పంచవర్ష ప్రణాళిక (1961-62 నుంచి 1965-66)

ఆర్థికవ్యవస్థను స్వావలంబనమైందిగాను (Self-reliant), స్వయం పోషకమైందిగాను (Self-generating) చేయుగల అభివృద్ధి వ్యూహాన్ని రూపొందించడం ముఖ్యమని మూడో ప్రణాళికను రూపొందించే సందర్భంలో ప్రణాళికావృద్ధికి, సాంఘికాభివృద్ధికి, జాతీయాదాయాభివృద్ధికి, ప్రాంతీయాభివృద్ధికి, దేశీయ వనరుల సమీకరణకు మధ్య ఉండే పరస్పర అవలంబనానికి (Inter-dependence) ఈ వ్యూహం ఎంతో ప్రాముఖ్యమిస్తుంది.

దీర్ఘకాలికాభివృద్ధి ఈ ప్రణాళికకు సంబంధించిన మరో ముఖ్యమైన అంశం. ఆర్థికవ్యవస్థ. అంతటిలోను ఉత్పాదకతా స్థాయిని పెంచడం ప్రధాన లక్ష్యం. ఇందుకోసం సాధారణ, సాంకేతిక విద్యా విషయంలో అవకాశాలను విస్తృత పరచడం, సాంఘిక సేవలను అభివృద్ధి చేయడం కోసం కృషిచేయాలి. ఈ సందర్భంలో దూరదృష్టిని ప్రదర్శించాల్సి ఉంటుందని అందుకే పదిపదిహేను సంవత్సరాల తరవాత ఏర్పడబోయే అవసరాలను దృష్టిలో ఉంచుకొని వాటిని తీర్చడానికి ఇప్పటినుంచే నిర్ణయాలు తీసుకోవాలని ప్రణాళికా సంఘంవారు పేర్కొన్నారు. ఈ విధమైన దీర్ఘకాలిక దృష్టితో రూపొందించిన మూడో ప్రణాళిక మన అభివృద్ధి పథకంలో ఒక ప్రధాన ఘట్టంగా పేర్కోవచ్చు. ప్రణాళికా సంఘంవారు తయారుచేసిన దీర్ఘదర్శి పథకం స్వరూపం కింది విధంగా ఉంది. పటిక 2.4లో దీర్ఘదర్శి ప్రణాళికా లక్ష్యాల దృష్ట్యా మూడో ప్రణాళికా లక్ష్యాలను కిందివిధంగా నిర్దేశించడం జరిగింది.

★ Wilfred Malen Balm : East and West in India's Development, Chapter – 1

## పట్టిక - 2.4 దీర్ఘదర్శి పథకం

| అంశం | లక్ష్యాలు | | | |
|---|---|---|---|---|
| | 1960-61 | 1965-66 | 1970-71 | 1975-77 |
| జాతీయాదాయం (1960-61 ధరలలో కోట్ల రూ.) | 14500 | 19000 | 25000 | 33000 |
| జనాభా (మిలియన్‌లు) | 438 | 492 | 555 | 625 |
| తలసరి ఆదాయం (సం.రానికి రూ.లు) | 330 | 385 | 450 | 530 |
| నికరమైన పెట్టుబడి (జాతీయాదాయంలో శాతంగా) | 11 | 14.15 | 17.18 | 19.20 |
| పొదుపు (జాతీయాదాయంలో శాతంగా) | 8.5 | 11.5 | 15-16 | 18-19 |

## 1. మూడో ప్రణాళిక - లక్ష్యాలు

మూడో ప్రణాళికా కాలంలో వ్యవసాయరంగంలోని అసంతృప్తికరమైన పెరుగుదలే పారిశ్రామికీకరణ మందకొడిగా జరగడానికి మూలకారణమనే వాస్తవాన్ని గ్రహించిన ప్రణాళికా సంఘంవారు మూడో ప్రణాళికలో వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యమిచ్చారు. కానీ పారిశ్రామికీకరణకు అవసరమైన భారీ పరిశ్రమల పట్ల అలక్ష్య వైఖరిని ప్రదర్శించలేదు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని మూడో ప్రణాళికా లక్ష్యాలను కిందివిధంగా నిర్దేశించడమైంది.

1. జాతీయాదాయంలో ఏటా 5శాతంకి పైగా వృద్ధి సాధించడం, తరవాతి ప్రణాళికలో ఈ వృద్ధిరేటును నిలబెట్టుకోడానికి తగినట్లుగా పెట్టుబడి తీరును రూపొందించుకోవడం.

2. ఆహార ధాన్యాలవిషయంలో స్వయం సమృద్ధిసాధించడం, పరిశ్రమల ఎగుమతి అవసరాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయోత్పత్తిని పెంచడం.

3. పది సంవత్సరాల కాలంలో పారిశ్రామికీకరణ అవసరాలను ప్రధానంగా దేశీయ వనరులతోనే తీర్చుకోవడం కోసం ఉక్కు, రసాయనాలు, ఇంధనం వంటి మౌలిక పరిశ్రమలను విస్తృతంచేయడం, యంత్ర నిర్మాణ శక్తిని స్థాపించడం.

4. అంగబలానికి సంబంధించిన వనరులను (Manpower) సాధ్యమైనంత మేరకు గరిష్ఠ స్థాయిలో వినియోగించుకోవడం, ఉద్యోగావకాశాలు విస్తారంగా పెరిగేటట్లు చూడటం.

5. క్రమంగా అవకాశాల విషయంలో ఎక్కువ సమానత్వం కల్పించడం, ఆదాయ, సంపదలలోని వ్యత్యాసాలను తగ్గించి ఆర్థిక స్తోమత కేంద్రీకరణను తగ్గించి వికేంద్రీకృతం చేయడం.

B R A O U

ఈ ప్రణాళికలో అభివృద్ధి సమస్యలను విశాల దృష్టితో పరిశీలించడం జరిగింది. ఈ ప్రణాళికలో ప్రధానంగా పేర్కోవాల్సిన అంశాలు 1. వ్యవసాయ వ్యవస్థను పటిష్టం చేయడం, 2. పరిశ్రమ, శక్తి, రవాణా రంగాలను అభివృద్ధి పరచడం, 3. సామ్యవాదరీతి సమాజ (Socialistic pattern of society) స్థాపన విషయంలో తగిన ప్రగతిసాధించడం, 4. అదనంగా ఏర్పడే పారిశ్రామిక జనానికి పనిపాటలు కల్పించడం.

ఈ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని మూడో ప్రణాళికా కాలంలో వివిధ రంగాలకు కేటాయించిన వ్యయాన్ని పట్టిక 2.5లో చూపడమైంది. ప్రాధాన్యక్రమంలో వ్యవసాయం ప్రథమ స్థానంలోఉన్నా, పరిశ్రమలప్రాముఖ్యం తగ్గలేదు. ఆర్థిక వ్యవస్థకంతటికీ వర్తించే అవసరాలు ప్రాధాన్య క్రమాలు దృష్టిలో ఉంచుకొని పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడం జరిగింది. ప్రయివేట్ రంగం చేయాల్సిన కృషి ఎక్కువగానే ఉంది. కాని ప్రభుత్వ రంగానికి ఇది వరలోకన్నా ఎక్కువ ఆధిక్యత ఇవ్వడం జరిగింది.

**పటిక - 2.5 మూడో ప్రణాళిక-వివిధ రంగాలకు పెట్టుబడి వ్యయం తీరు (శాతంలో)**

| అంశం | | | పెట్టుబడులు | | | |
|---|---|---|---|---|---|---|
| | వ్యయం | శాతం | ప్రభుత్వరంగం | శాతం | ప్రయివేట్ రంగం | శాతం |
| వ్యవసాయం, సమాజాభివృద్ధి | 1068 | 14 | 660 | 10.4 | 800 | 19.5 |
| నీటిపారుదల-మధ్య రకంవి, పెద్దవి | 650 | 9 | 650 | 10.3 | --- | --- |
| శక్తి | 1012 | 13 | 1012 | 16 | 50 | 1.2 |
| గ్రామీణ పరిశ్రమలు, చిన్న పరిశ్రమలు | 264 | 4 | 150 | 2.4 | 275 | 6.7 |
| పరిశ్రమలు, ఖనిజాలు | 1520 | 20 | 1520 | 24.1 | 1050 | 25.6 |
| రవాణా, కమ్యూనికేషన్‌లు | 1486 | 20 | 1486 | 23.5 | 250 | 6.1 |
| సాంఘిక సేవలు, ఇతరాలు | 1300 | 17 | 622 | 9.7 | 1075 | 26 |
| ఇన్వెంటరీలు | 200 | 3 | 200 | 2.1 | 600 | 14.6 |
| మొత్తం | 7500 | 100 | 6300 | 100 | 4100 | 100 |

BRAOU

## 2. మూడో ప్రణాళిక - సాధించిన ప్రగతి

మూడో ప్రణాళికా కాలంలో కొన్ని ప్రధాన రంగాలలో సాధించిన ప్రగతిని సమీక్షిస్తే అభివృద్ధి ధోరణి ఆశించిన రీతిలో ఉందో లేదో తెలుసుకోవచ్చు. ప్రధాన లక్ష్యాలైన 1. జాతీయ, తలసరి ఆదాయాల వృద్ధి, 2. వ్యవసాయ రంగంలో ప్రగతి, 3. పారిశ్రామికాభి వృద్ధి తీరు 4. ఉపాధికల్పనలను పరిశీలిద్దాం.

1. ప్రణాళిక ముగిసే నాటికి జాతీయాదాయంలో 30శాతం పెరుగుదల ఉంటుందని అంచనావేశారు. కానీ సాలీనా 5శాతం కంటే తక్కువగానే జాతీయాదాయం పెరగడం జరిగింది. అంటే లక్ష్యసాధన

అనుకొన్న విధంగా లేదన్నమాట. జాతీయాదాయం రూ. 14,140 కోట్ల నుంచి రూ. 19,500 కోట్లకు పెరుగుతుందని అంచనావేశారు. కానీ ఇది సాధ్యం కాలేదు.

2. వ్యవసాయరంగంలో చెరుకు, జనపనార విషయంలో తప్ప ఆహారధాన్యాల విషయంలో అనుకొన్న లక్ష్యాన్ని సాధించలేకపోయాం. ఆహారధాన్యాలవిషయంలో లక్ష్యానికంటే తక్కువ ప్రగతే సాధ్యమైంది. అంటే లక్ష్యంగా పెట్టుకొన్న 6శాతం సాలుసరివృద్ధికి బదులు కేవలం 2శాతంవృద్ధి మాత్రమే జరిగింది. ఫలితాలు నిరుత్సాహకరంగానే ఉన్నాయి.

3. స్వయంపోషకమైన పారిశ్రామిక వ్యవస్థను నిర్మించడం కోసం చేపట్టిన పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాలు చాలా వరకూ జయప్రదంగానే నెరవేరాయని చెప్పవచ్చు. ప్రణాళికా కాలంలో పారిశ్రామికోత్పత్తి, సాలీనా 11శాతం చొప్పున పెరుగుతుందని ఆశించారు. ఒక్క 1965-66లో తప్ప ఉత్పత్తి, 7-8 శాతం చొప్పున పెరిగింది. మౌలిక పరిశ్రమల ప్రగతిని పరిశీలిస్తే వీటిలో ఉత్పత్తి విస్తారంగానే వృద్ధిచెందింది. ఉదాహరణకు విద్యుత్ యంత్రసామగ్రి ఉత్పత్తి 82శాతం, లోహపు వస్తువుల ఉత్పత్తి 57శాతం రవాణా పరికరాల ఉత్పత్తి, 48శాతం పెరిగిన తీరును గమనిస్తే పారిశ్రామిక ప్రగతి సంతృప్తికరంగానే ఉన్నట్లు కనబడుతుంది.

4. ఉపాధి అవకాశాల కల్పనలో మాత్రం పరిస్థితి నిరుత్సాహకరంగానే ఉంది. మూడో ప్రణాళిక 7 మిలియన్ నిరుద్యోగులతో మొదలైంది. ఈ ప్రణాళిక ముగిసే నాటికి నిరుద్యోగుల సంఖ్య 9.6 మిలియన్‌లకు పెరిగింది. అంటే ఈ ప్రణాళికా కాలంలో నిరుద్యోగ సమస్య తీవ్రత తగ్గకపోగా మరింత ఎక్కువైందని స్పష్టమవుతుంది.

మొత్తం మీద ప్రణాళికా లక్ష్యాలు కొంత నిరాశాజనకంగానే ఉన్నాయి. కానీ అభివృద్ధి చెందడానికి అవసరమైన సంస్థాగతమైన ప్రాతిపదిక ఏర్పడడం జరిగిందనే విషయం కొంత సంతృప్తి నిస్తుంది. లక్ష్యాలను సాధించడంలో ఏర్పడిన లోటుకు ఈ ప్రణాళికా కాలంలో దేశం ఎదుర్కొన్న సమస్యలు కారణమని పేర్కొనవచ్చు. మూడో ప్రణాళికా కాలం అనేక విధాలుగా అసాధారణమైంది. మూడు సంవత్సరాలపాటు దేశంలో అనావృష్టి ఏర్పడింది. రెండో సంవత్సరంలోను (1962), చివరి సంవత్సరం (1965)లోను మనదేశం విదేశీ దండయాత్రలకు గురిఅయి దేశ రక్షణకు సంబంధించిన వ్యయం పెరగడంతో వనరులపై ఒత్తిడి అధికమైంది. ఇక విదేశీ సహాయం మొదట్లో సకాలంలో అందకపోవడం, చివరి సంవత్సరంలో పూర్తిగా ఆగిపోవడం అనేక ఇబ్బందులకు కారణమైంది. ఫలితంగా ప్రణాళికా లక్ష్యాలను సాధించడం జరగలేదు. కానీ నిర్దేశించిన లక్ష్యాలతో పాటు వ్యవస్థాపూర్వకమైన మార్పు ఆర్థికవ్యవస్థలో కలిగాయా లేదా అనే అంశం కూడా ముఖ్యమైందేనని ప్రణాళికా సంఘం భావించింది. ఈ దృష్టితో చూస్తే మూడో ప్రణాళిక ముగిసే నాటికి మన ఆర్థికవ్యవస్థ వేగంగా వృద్ధి చెందడానికి అవసరమైన పటిష్ఠత ఏర్పడిందనే అభిప్రాయం చాలా మంది ఆర్థిక వేత్తలు వెలిబుచ్చారు.

BRAOU

## 2.3.4 వార్షిక ప్రణాళికలు (1966-1969)

మూడో ప్రణాళికలో తలెత్తిన అసాధారణ పరిస్థితులు నాలుగో ప్రణాళికకు తుది రూపం ఇవ్వడాన్ని వెనక్కు నెట్టాయి. నాలుగో ప్రణాళికకు బదులు 1966-69 కాలానికి మూడు వార్షిక ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగింది. ఈ ప్రణాళికలను వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే ఉద్దేశంతోనే తయారుచేశారు. మూడు వార్షిక ప్రణాళికల స్థూల రూపాన్ని కింది పట్టికలోని వివరాలు తెలియజేస్తాయి.

### పట్టిక - 2.6 వార్షిక ప్రణాళికలలో వ్యయం

| అంశం | మొత్తం | | | |
|---|---|---|---|---|
| | 1966-67 | 1967-68 | 1968-69 | 1966-69 |
| వ్యవసాయం | 334 (15.4) | 314 (15) | 319 (16.4) | 967 (14.6) |
| నీటిపారుదల | 150 (6.9) | 145 (7.0) | 176 (7.4) | 471 (7.1) |
| శక్తి | 404 (18.7) | 396 (19.0) | 413 (17.4) | 1213 (18.3) |
| గ్రామీణ, చిన్న పరిశ్రమలు | 43 (2.0) | 42 (2.0) | 41 (1.7) | 126 (1.9) |
| రవాణా, కమ్యూనికేషన్లు | 424 (19.6) | 398 (19.1) | 400 (16.1) | 1222 (18.4) |
| సాంఘీక సేవలు, ఇతరాలు | 296 (13.6) | 319 (15.3) | 361 (15.2) | 976 (14.7) |
| ఆహార ధాన్యాల నిల్వలు | | | 140 (5.9) | 140 (2.1) |
| మొత్తం | 2165 | 2085 | 2376 | 6626 |

1) గమనిక : బ్రాకెట్లలో అంకెలు శాతాన్ని సూచిస్తాయి.

2) మూలం : Annual Plan Progress Report, 1988-89

B R A O U

## సమీక్ష

ఈ మూడు వార్షిక ప్రణాళికలు వృద్ధి స్థాయిని పెంపొందించడానికి చేపట్టినవి కావనే అంశాన్ని గుర్తుపెట్టుకోవాలి. అమలులోఉన్న అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించడమే ఈ వార్షిక ప్రణాళికల లక్ష్యం. వ్యవసాయం, పరిశ్రమలకు ఇంచుమించుగా సమాన ప్రాధాన్యం ఇవ్వడం గమనించవచ్చు.

1966-67లో అనావృష్టి పరిస్థితి ఏర్పడింది. పెరుగుతున్న ఆహార అవసరాల దృష్ట్యాచూస్తే ఆహార ధాన్యాల ఉత్పత్తి చెప్పుకోదగ్గ విధంగా పెరగలేదు. దీనివల్ల 1967లో 8.7 మి.టన్నుల ఆహార పదార్థాలను దిగుమతి చేసుకోవల్సి వచ్చింది. వ్యవసాయ రంగంలో ఈ పరిస్థితి పారిశ్రామిక ప్రగతి కుంటుబడేటట్లు చేసింది. పారిశ్రామిక ఉత్పత్తిలో కనబడిన పెరుగుదల 1966-67లో కేవలం 0.3శాతం మాత్రమే. గత సంవత్సరం 10.2శాతం ఉన్న పొదుపు రేటు ఈ కాలంలో 8.2శాతానికి తగ్గింది. ఈ విధమైన పరిస్థితులు ధరలపై ఒత్తిడి కలగజేశాయి. ద్రవ్యోల్బణ తీవ్రత మరింత ఎక్కువైంది. 1966-69లో నూతన వ్యవసాయ వ్యూహాన్ని (New Agricultural Strategy) అనుసరించారు. ఈ వ్యూహంలో భాగంగా నూతన, మెరుగైన ఉత్పాదకాల వాడకం (improved inputs) ముఖ్యంగా రసాయనిక ఎరువుల వాడకాన్ని కొన్ని ఎంపికచేసిన ప్రాంతాలలో ప్రచారంచేయడం జరిగింది. దీని ఉద్దేశం వ్యవసాయోత్పత్తులను స్వల్పకాలంలో అధికం చేయడమే. ఈ కాలంలో (1968-69) రుతుపవనాలు అనుకూలంగా ఉన్నందువల్ల వ్యవసాయోత్పత్తి పెరిగింది. పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాలు చాలినంతగా లభించడంతో పారిశ్రామికోత్పత్తి పెరిగింది. దీనితో పాటు ధరలసూచీ సంఖ్య కొంత వరకు తగ్గడంతో ఆర్థిక వ్యవస్థ కొంత వరకు పుంజుకొంది.

ఆర్థికవ్యవస్థ కొంత కోలుకొంటున్న పరిస్థితుల్లో-వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో వృద్ధి కనిపించిన పరిస్థితి, ధరలు తగ్గుముఖం పట్టిన పరిస్థితి 1969-74 కాలానికి నాలుగో ప్రణాళిక రూపకల్పన జరిగింది. గడిచిన మూడు పంచవర్ష ప్రణాళికలను, 3 వార్షిక ప్రణాళికలను అమలు చేయడం లక్ష్యంగా ''సుస్థిరతతో కూడిన వృద్ధి'' (Growth with stability) వ్యూహాన్ని అనుసరించడానికి అనువైన ప్రణాళికను రూపొందించారు.

## 2.3.5 నాలుగో పంచవర్ష ప్రణాళిక (1969-74)

వార్షిక ప్రణాళికల చివరి దశలో ఆర్థికవ్యవస్థ కొంతకోలుకోవడం ఆరంభించింది. ఈ నేపథ్యంలో తయారైన నాలుగో ప్రణాళిక, నిర్దేశించిన ప్రధాన లక్ష్యం-సుస్థిరతతో కూడిన వృద్ధి''ని దృష్టిలో ఉంచుకొని కిందపేర్కొన్న లక్ష్యాలను నిర్ధారించింది.

### 1. లక్ష్యాలు

1. జాతీయాదాయంలో సాలుసరి వృద్ధి రేటు 5.5శాతం ను తలసరి ఆదాయంలో 3శాతం వృద్ధిరేటును సాధించడం.

2. ప్రణాళికా కాలంలో వ్యవసాయోత్పత్తిలో 31శాతం పెరుగుదలను సాధించడం.

3. బఫర్ నిల్వలను - ఆహార ధాన్యాలు, ఇతర అవసర వస్తువులు- ఏర్పరచడం ద్వారా ధరలలో స్థిరత్వాన్ని సాధించడం.

4. క్రమంగా విదేశీ సహాయంపై ఆధారపడటాన్ని తగ్గిస్తూ స్వావలంబన (Self-reliance) ను పెంపొందించడం.

5. ఆదాయ, సంపదల పంపిణీని అనువైన విధంగా జరిపి సామాజికన్యాయాన్ని, సమానతను సాధించడం.

6. పెరుగుతున్న శ్రామిక వర్గానికి పని కల్పించడానికి అనువైన విధంగా ఉపాధి అవకాశాలను పెంచడం.

పై లక్ష్యాల సాధనకు ఈ ప్రణాళికలోని వనరులకేటాయింపు కింది పట్టికలో చూపిన విధంగా చేయడమైంది.

నాలుగో ప్రణాళికా వ్యయం, పెట్టుబడుల పరిమాణం మూడో ప్రణాళికలోని వాటి కన్న రెండు రెట్లు ఎక్కువగా ఉంది. ప్రభుత్వ రంగం వ్యయంలో 23.9శాతం వ్యవసాయం, నీటిపారుదలలకు కేటాయించిన తీరును బట్టి వ్యవసాయాభివృద్ధికి చూపిన ప్రాధాన్యం తెలుస్తుంది. పరిశ్రమల అభివృద్ధి విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ చూపడం జరిగింది. మూడో ప్రణాళికలో మాదిరిగానే ఈ ప్రణాళికలో కూడా దీనికి 20శాతం పెట్టుబడి కేటాయించడమైంది.

B R A O U

పట్టిక - 2.7: నాలుగో ప్రణాళిక : వనరుల కేటాయింపు (కోట్ల రూ.)

| అంశం | ప్రభుత్వ రంగంలో వ్యయం | పెట్టుబడి ప్రభుత్వరంగం | ప్రయివేటురంగం | మొత్తం పెట్టుబడి |
|---|---|---|---|---|
| వ్యవసాయం | 2728 (17.1) | 2118 (15.5) | 1600 (17.8) | 3718 |
| నీటిపారుదల | 1087(6.8) | 1073(7.8) | - | 1073 |
| శక్తి | 2448(15.0) | 2448(17.9) | 75(0.1) | 2523 |
| గ్రామీణ పరిశ్రమలు, చిన్న పరిశ్రమలు | 293(1.8) | 186(1.3) | 560(6.2) | 746 |
| పరిశ్రమలు, ఖనిజాలు | 3338(20.9) | 3298(24.1) | 2000(22.2) | 5298 |
| రవాణా, కమ్యూనికేషన్‌లు | 3237(20.3) | 3197(23.4) | 920(10.2) | 4117 |
| సాంఘిక సేవలు | 2771(17.6) | 1335(9.7) | 2225(24.7) | 3560 |
| ఇన్వెంటరీలు | --- | --- | 1600(17.8) | 1600 |
| మొత్తం | 15,902 | 13,655 | 8980 | 22,635 |

## 2. నాలుగో ప్రణాళిక : సాధించిన ఫలితాలు

ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో-1969-70, 1970-71 లక్ష్యాల ప్రకారమే ప్రగతిసాధించడం జరిగింది. జాతీయాదాయం సాలీనా 5.5శాతం పెరిగింది. కానీ దురదృష్టకరమైన అంశం ఏమంటే 1971-72లో మన ఆర్థిక వ్యవస్థపై అధికభారం పడి ఆందోళనకర పరిస్థితులేర్పడ్డాయి. తూర్పు పాకిస్తాన్ నుంచి కాందిశీకులు పెద్ద సంఖ్యలో భారతదేశంలో ప్రవేశించారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేయాల్సి వచ్చింది. దీని ఫలితంగా కీలకమైన ముడిపదార్థాలు (Critical raw materials) పెట్రోలు, ఇతర ఇంధనాల కొరత ఏర్పడింది. హరిత విప్లవం తీవ్రత మందగించింది. ప్రపంచ దేశాలెదుర్కొంటున్న కీలక ముడి పదార్థాల కొరత, ఇంధన ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణ ఒత్తిడుల ప్రభావం మన ఆర్థిక వ్యవస్థ పై కూడా పడింది. 1971-72, 1972-73 సంవత్సరాలలో వ్యవసాయోత్పత్తి వరుసగా 0.4శాతం, 8.0శాతం తగ్గింది. పారిశ్రామికాభివృద్ధిరేటు 3శాతానికి పడిపోయింది. 1972-73 అది 4.0శాతానికి తగ్గింది. పెరుగుతున్న అవసరాలకు సరిపడేటన్ని నిత్యావసర వస్తువులు లభ్యంకాకపోవడం అనేది తీవ్రంగా ఉన్న ద్రవోల్బణాన్ని మరింత తీవ్ర తరం చేసింది. టోకు ధరలు 10శాతం పెరిగాయి. 1972-73, 1973-74లో కనిపించిన పెరుగుదల 22.6శాతం వినియోగధరల సూచీ సంఖ్య (Consumer Price Index) (1960=100) 1968-69 174 ఉన్నది. 1975 నాటికి 275శాతానికి పెరిగింది. వాస్తవ జాతీయాదాయంలోని పెరుగుదలనామమాత్రంగానే ఉంది. పరుగులువారే ద్రవ్యోల్బణం (Galloping inflation)తో పాటు సామాజిక, ఆర్థిక సమస్యలు, అన్యాయాలు పెచ్చు పెరిగాయి. వస్తువులను దొంగచాటుగా అమ్ముకోవడం, అక్రమంగా నిల్వచేయడం పెద్ద ఎత్తునసాగాయి. కార్మికవర్గంలో అశాంతి పెరిగి సమ్మెలకు దారితీసింది. ప్రజలలో ప్రణాళికా బద్ధ ఆర్థిక ప్రగతిపట్ల విశ్వాసం సన్నగిల్లేంత దారుణంగా పరిస్థితులు మారాయి. మేధావులు జరిపే కసరత్తుగా ప్రణాళికా విధానాన్ని పరిగణించడం ప్రారంభమైంది.* మేధావివర్గం 1. తమరచనల ద్వారా ఆనాటి పరిస్థితులను విమర్శించారు. ఆనాటి పరిస్థితిని ''ఒక సంక్షోభం'' (Crisis) గా వర్ణించారు. ద్రవ్యోల్బణం (Inflation) ''క్రమ శిక్షణారాహిత్యం'' (indiscipline) ''ఉత్పత్తి పడిపోవడం'' (fall in production) వంటి సమస్యలను ఎదుర్కోడానికి సాహసోపేతమైన చర్యలు (bold action) అవసరమని పదేపదేచెబుతూ వచ్చారు.

* See B.S.Minhas: Planning and the Poor, Asok Mehata's "India To-day", B.M. Bhatia's "Deepening Economic Crisis"

పైన వివరించినటువంటి సంక్షోభ సమయంలోనే ప్రణాళికా సంఘం (Towards an Approach to the Fifth Plan)(మే 1972)ను తరవాత ఐదో పంచవర్ష ప్రణాళికను (Fifth Five Year Plant 1974-79) రూపొందించింది. ఇప్పుడు ఐదో పంచవర్ష ప్రణాళిక స్వరూపాన్ని, పెట్టుబడి తీరును, సాధించిన ప్రగతిని గురించి క్లుప్తంగా తెలుసుకొందాం.

## 2.3.6 ఐదో పంచవర్ష ప్రణాళిక-1974-79

నాలుగో ప్రణాళికాంతంలో దేశంలో నెలకొన్న పరిస్థితులను ఇంతకుముందే వివరించాంగదా! ఐదో ప్రణాళికారచన 1972లోనే ప్రారంభమైన విషయం మీకు తెలుసు. ప్రణాళిక ముసాయిదా 1974లో తయారైంది. కాని అప్పట్లో మన ఆర్థిక వ్యవస్థను ఆవరించిన ద్రవ్యోల్బణం నాలుగో ప్రణాళికను ధ్వంసంచేయడమేకాక ఐదో ప్రణాళికను ఒకేసారి ఐదు సంవత్సరాల కాలానికి తయారు చెయ్యడంలో ఇబ్బందులను సృష్టించింది. ఈ కారణంగా మొదటి మూడు సంవత్సరాలకు వర్తించే ప్రణాళికా స్వరూపాన్ని నిర్ధారించడం జరిగింది. ఈ ప్రణాళికా లక్ష్యాలను కింది విధంగా నిర్దేశించడం జరిగింది.

### 1 లక్ష్యాలు

1. దారిద్ర్య నిర్మూలన
2. అసమానతల తొలగింపు
3. నిరుద్యోగ నిర్మూలన
4. ఆర్థిక స్వావలంబన సాధించడం.

పై లక్ష్యాలు సాధించడానికి వనరులను పట్టికలో సూచించిన విధంగా కేటాయించడం జరిగింది. దారిద్ర్యాన్ని పరిష్కరించడానికి ఐదో ప్రణాళిక ఒక వ్యూహాన్ని సిద్ధం చేసింది. సంపన్నుల వినియోగాన్ని తగ్గించి తద్వారా జనాభాలో ఆర్థికంగా అట్టడుగున ఉన్న అభాగ్యుల తలసరి ఆదాయాన్ని గణనీయంగా పెంచడానికి ఈ ప్రణాళిక పూనుకొంది. దారిద్ర్య నిర్మూలనకు జాతీయ కనీస అవసరాల పథకాన్ని (National Minimum Needs Programme)ను తయారు చేసింది. ప్రజాహిత పంపిణీ పద్ధతి (Public Distribution System)ను అనుసరించడం ద్వారా నిత్య జీవితావసర వస్తువులను-ఆహార ధాన్యాలు వస్త్రాలు, నూనెలు, కిరోసిన్ వంటివి-సమర్థవంతంగా సరఫరా చేసేందుకు ఐదో ప్రణాళిక పూనుకొంది.

పైన పేర్కొన్న లక్ష్యాలను సాధించడానికి స్థూల జాతీయోత్పాదన 5.5% చొప్పున పెంచడం ద్వారా సాధించాలని సంకల్పించింది. అంతేకాక ఉపాధి అవకాశాలను పెంచడం, పేదప్రజలకు ప్రాథమిక విద్య, వైద్య సౌకర్యాలు-ముఖ్యంగా గ్రామీణులకు-మురికివాడలను అభివృద్ధి పరచడం చేపట్టడానికి ప్రణాళికలో వీలు కల్పించారు. ఈ ప్రణాళికలో వ్యవసాయరంగానికి, కీలక భారీ పరిశ్రమలకు సముచిత ప్రాధాన్యమివ్వడం జరిగింది. ఈ ప్రణాళికలో ద్రవ్యోల్బణాన్ని అదుపుచేయడానికి అవసరమైన చర్యలకు ప్రాధాన్యమివ్వడమైంది.

### 2 ఐదో ప్రణాళిక : 20 సూత్రాల ఆర్థిక పథకం

1975లో అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అత్యయిక పరిస్థితిని పురస్కరించుకొని 20 సూత్రాల పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం అమలులో ఉన్న ప్రణాళికకు ప్రత్యామ్నాయంకాదు. అమలులోఉన్న ప్రణాళికకు ఈ పథకం ఎంతో బలంచేకూర్చి దాన్ని అర్థవంతం చేసింది. ఈ పథకం సాఫల్యత తన విద్యుక్తధర్మంగా ఎంచి ఈ పథకాల అమలుకోసం సాంవత్సరిక ప్రణాళికలో అవసరమైన వనరులు కేటాయించడం జరిగింది. ఈ కేటాయింపులు కింది విధంగా ఉన్నాయి.

BRAOU

**పట్టిక - 2.8: 20 సూత్రాల ఆర్థిక పథకం - వివిధ రంగాల మధ్య వనరుల కేటాయింపు (రూ. కోట్లలో)**

| అంశం | 1975-76 | 1976-77 | శాతం |
|---|---|---|---|
| 1. భూసంస్కరణలు | 23.10 | 37.26 | 61.3 |
| 2. చిన్న నీటిపారుదల సౌకర్యాలు | 129.18 | 149.04 | 15.4 |
| 3. పెద్దనీటిపారుదల సౌకర్యాలు | 475.05 | 613.63 | 29.2 |
| 4. సహకారం | 43.21 | 57.52 | 33.1 |
| 5. విద్యుచ్ఛక్తి | 1150.56 | 1286.69 | 11.2 |
| 6. చేనేత పరిశ్రమలు | 8.98 | 11.0 | 30.3 |
| 7. భూమిలేని పేదలకు ఇండ్ల స్థలాలు | 9.83 | 9.97 | 1.4 |
| 8. విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, బుక్ బ్యాంకులు | 1.39 | 4.21 | 20.29 |
| 9. అప్రెంటిస్ పథకం | 0.38 | 0.95 | 15.0 |
| రాష్ట్రాల మొత్తం | 1850.68 | 2163.93 | 17.5 |
| కేంద్ర రంగం | 119.01 | 163.71 | 37.6 |
| మొత్తం | 1969.68 | 2337.68 | 18.7 |

## 3 సాధించిన ప్రగతి

ఐదో ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలలోను నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం జరిగింది. 1975-76లోనే జాతీయాదాయం రూ. 21200 కోట్లకు (1960-61ధరలలో) పెరిగింది. తలసరి ఆదాయం రూ. 353కు పెరిగింది. ఆర్థికవ్యవస్థలో అభివృద్ధిరేటు ఆశించిన విధంగానే 5.5శాతం. అన్నింటికి మించి ద్రవ్యోల్బణం తిరుగు ముఖం పట్టింది. 1974-75లో టోకు ధరల సూచీ 307.1 కాగా 1975-76 నాటికి 282.9కి పడిపోయింది. ప్రభుత్వం ధరలు తగ్గించేందుకు, ద్రవ్యోల్బణం అరికట్టేందుకు అనేక చర్యలు తీసుకొంది. కింది పట్టిక ఈ ప్రణాళికా కాలంలో సాధించిన ప్రగతి విశేషాలను తెలుపుతుంది.

BRAOU

**పట్టిక - 2.9: ఐదవ పంచవర్షప్రణాళిక - సాధించిన ప్రగతి**

| అంశాలు | 1973-74 | 1974-75 | 1975-76 | 1976-77 |
|---|---|---|---|---|
| 1. ఆహార ధాన్యాలు (మి.ట.) | 140 | 101 | 114 | 116 |
| 2. చెరుకు (మి.ట.) | 17 | 14.20 | 14.5 | 15 |
| 3. పత్తి (మి.బే.) | 8 | 7.07 | 6.9 | 7.5 |
| 4. జనుము (మి.బే) | 6.5 | 5.8 | 5.8 | 6.5 |
| 5. ఎరువులు (ల.ట.) | 40 | 25.89 | 28.92 | 36 |
| 6. నీటిపారుదల | 51.8 | 43.9 | 47.7 | 47.4 |
| 7. విద్యుచ్ఛక్తి (కి.వా.గం) | 100 | 70.71 | 79.92 | 94 |
| 8. ఉక్కు (మి.ట.) | 9.4 | 4.91 | 5.78 | 6.4 |
| 9. సిమెంటు | 2.5 | 14.7 | 17.2 | 18.2 |
| 10. పంచదార (మి.ట.) | 5.7 | 4.8 | 4.6 | 4.9 |

ఈ ప్రణాళిక ముగిసేనాటికి దేశంలో ఎన్నో రాజకీయ పరిణామాలు ఏర్పడ్డాయి. శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఓడిపోయి జనతా ప్రభుత్వం ఏర్పడింది. ఈ ప్రభుత్వం దాని ఆలోచనా ధోరణులననుసరించి ఆరో ప్రణాళికను రూపొందించింది.

## 2.3.7 ఆరో పంచవర్ష ప్రణాళిక (1980-85)

ఆరో ప్రణాళిక కూడ ఇతర ప్రణాళికా పరంపరలో ఆశించిన విధంగానే వృద్ధి, దారిద్ర్య నిర్మూలన, స్వావలంబనలు సాధించే ఉద్దేశంతోనే ప్రారంభించడం జరిగింది. కానీ ఈ ప్రణాళికను ప్రారంభించినప్పుడు దేశ పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయి. ఐదో ప్రణాళిక చివరి మూడు సంవత్సరాలలో కీలక రంగాలైన విద్యుచ్ఛక్తి, బొగ్గు, రైల్వేలు, ఉక్కు వంటి వాటిలో పరిస్థితి క్రమంగా క్షీణిస్తూ వచ్చింది. పెట్రోలియమ్ ధరలు విపరీతంగా పెరగడంతో ఆర్థికవ్యవస్థ సమగ్రాభివృద్ధికి విఘాతం కలిగింది. వృద్ధి కృషిని కొనసాగించడానికి, ముమ్మరం చేయడానికి అవసరమైన వనరులను సమకూర్చుకోవడంలో ఇబ్బందులు తలెత్తాయి. ఇదేకాలంలో మన విదేశీ చెల్లింపుల పరిస్థితి క్షీణించి విదేశీ మారకం లభ్యతలో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ లాంటి నేపథ్యంలో ఆరోప్రణాళికకు రూపకల్పన చేసి అమలుచేయడం జరిగింది. ఈ గడ్డు పరిస్థితులను అధిగమించి అభివృద్ధిపథంలో ఆర్థిక వ్యవస్థను నడిపించడానికి కిందపేర్కొన్న లక్ష్యాలను నిర్ధారించడం జరిగింది.

### లక్ష్యాలు

1. ఆర్థికాభివృద్ధి రేటులో గణనీయమైన పెరుగుదల సాధించడం, వనరులను అధిక సమర్థతతో వినియోగించడం, ఉత్పాదకతను పెంచడం.

2. ఆధునికీకరణ ప్రేరకాలను ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక, సాంకేతిక విషయాలలో స్వావలంబనను సాధించడం.

3. దారిద్ర్యం, నిరుద్యోగిత ప్రభావాలను క్రమంగా తగ్గించడం.

4. శక్తిని ఆదాచేసే, సమర్థతతో వినియోగించే వాటికి ప్రాధాన్యమిస్తూ దేశీయంగా లభించే శక్తి మార్గాలను త్వరితగతిలో అభివృద్ధి అయ్యేట్లు చర్యలు తీసుకోవడం.

5. ఆర్థికంగా, సామాజికంగా బలహీన వర్గం ప్రజల జీవితాలను మెరుగుపరిచే దృష్టితో జాతీయ కనీస అవసరాల పథకం ద్వారా వారికి సౌకర్యాలు కల్పించడం.

6. ఆదాయ, సంపదలలోని అసమానతలు తొలగించడానికి ప్రభుత్వవిధానాలను అనువైన విధంగా మార్చడం.

7. అభివృద్ధి తీరులో ప్రాంతీయ అసమానతలను తొలగించడం, సాంకేతిక ప్రయోజనాలు అన్ని ప్రాంతాలకు అందేటట్లు చర్యలు తీసుకోవడం.

8. జనాభా వృద్ధిని అరికట్టడానికి చిన్న కుటుంబం సూత్రాన్ని (small family norm) ప్రజలు స్వచ్ఛందంగా అనుసరించేటట్లు చేసే విధానాలను రూపొందించడం.

పైన పేర్కొన్న లక్ష్యాలను సాధించడానికి ఆరో ప్రణాళిక లో వనరులను పట్టిక 2.10 లోచూపిన విధంగా కేటాయించడం జరిగింది.

BRAOU

## పట్టిక - 2.10: ఆరో పంచవర్ష ప్రణాళిక - వనరుల కేటాయింపు (కోట్లరూ.)

| అభివృద్ధి అంశం | ప్రణాళికా కేటాయింపులు | | వాస్తవ కేటాయింపులు | |
|---|---|---|---|---|
| | రూ. కోట్లలో | శాతం | రూ. కోట్లలో | శాతం |
| 1. వ్యవసాయం | 5695 | 5.8 | 6624 | 6.1 |
| 2. గ్రామీణాభివృద్ధి | 5364 | 5.5 | 6997 | 6.4 |
| 3. ప్రత్యేక ప్రాంతాల పథకాలు | 1480 | 1.5 | 1580 | 1.4 |
| 4. నీటిపారుదల, వరదల నియంత్రణ | 12,160 | 12.5 | 10,930 | 10.0 |
| 5. శక్తి | 26,535 | 27.2 | 30,751 | 28.1 |
| ఎ) విద్యుచ్ఛక్తి | 19,365 | 19.9 | 18,462 | 16.8 |
| బి) పెట్రోలియం | 4,300 | 4.4 | 8,482 | 7.8 |
| సి) బొగ్గు | 2,870 | 2.9 | 3,808 | 3.5 |
| 6. పరిశ్రమ, ఖనిజాలు | 15,018 | 15.4 | 16,948 | 15.5 |
| ఎ) గ్రామీణ, చిన్న తరహా పరిశ్రమలు | 1,781 | 1.8 | 1,945 | 1.8 |
| బి) పెద్ద, మధ్యతరహా పరిశ్రమలు | 13,237 | 13.6 | 15,002 | 13.7 |
| 7. రవాణా, కమ్యూనికేషన్లు | 15,546 | 15.9 | 16.678 | 16.2 |
| 8. విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక రంగం | 865 | 0.9 | 1.020 | 0.9 |
| 9. సాంఘిక సేవలు | 14,837 | 15.1 | 16,764 | 15.4 |
| మొత్తం (1+9) | 97,500 | 100.0 | 1,09,292 | 100.0 |

మూలం : ఆరో పంచవర్ష ప్రణాళిక

ఆరో పంచవర్ష ప్రణాళికను 15సం.రాల కాలానికి వర్తించే దీర్ఘదర్శి ప్రణాళికను దృష్టిలో ఉంచుకొని రూపొందించడం జరిగింది. దీర్ఘదర్శి ప్రణాళికను 1981 నుంచి 1995 వరకు ఉన్నకాలానికి వర్తించే విధంగా రూపొందించడమైంది. కింది పట్టికలో ఆరో ప్రణాళికా కాలానికి, దీర్ఘకాలానికి (15సం.లకు) వర్తించే కొన్ని ఆర్థిక సూచికలను పొందు పరచడమైంది.

ఆరో ప్రణాళికను, దీర్ఘ ప్రణాళికను పరిశీలిస్తే ఆరో ప్రణాళికాకాలంలో స్థూల దేశీయ ఉత్పత్తి 5.2శాతం వృద్ధి సాధించాలని, తలసరి ఆదాయంలో 3.3శాతం వృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకొన్నట్లు తెలుస్తుంది. గడిచిన మూడు దశాబ్దాలలో సాధించిన ప్రగతి (1950-51 నుంచి 1978-79) వరసగా 3.5శాతం, 1.3 శాతం. దీన్ని బట్టి చూస్తే ఈ ప్రణాళికా కాలానికి నిర్దేశించిన వృద్ధిరేటు సాధించాలంటే అభివృద్ధి కృషిని ముమ్మరం చేయాల్సిన అవసరముందనే విషయం స్పష్టమవుతుంది.

ఈ ప్రణాళికలోని కొన్ని పథకాలను వివరించడం ద్వారా ఈ ప్రణాళికా లక్ష్యాలు మరింత స్పష్టం చేయవచ్చు.

ఆరో ప్రణాళికలో దారిద్ర్యనిర్మూలన, ఉపాధి అవకాశాల విస్తరణలకు అధిక ప్రాధాన్యమివ్వడం జరిగింది. ఈ రెండు లక్ష్యాలు పరస్పర సంబంధమున్నటువంటివి. సాధారణ వృద్ధి ప్రక్రియవల్లనే ఈ లక్ష్యాలను సాధించడం సాధ్యపడదన్న వాస్తవాన్ని గ్రహించిన ప్రభుత్వం కొన్ని ప్రత్యేక పథకాలను రూపొందించింది. వీటికి అవసరమైన వ్యవస్థాపూర్వక మార్పులను ప్రవేశపెట్టడం జరిగింది.

**పట్టిక - 2.11 1979-80 నుంచి 1994-95 వరకు అభివృద్ధి లక్ష్యాలు-ఆర్థిక, సామాజిక సూచికలు**

| అంశం | | 1979-80 | 1984-85 | 1994-95 |
|---|---|---|---|---|
| స్థూల జాతీయోత్పత్తి, (GDP) (రూ.కోట్లలో 1979-80) | | 97,051 | 125,050(5.2) | 213,600 (5.5) |
| స్థూలజాతీయోత్పత్తిలో శాతంగా పొదుపు (మార్కెట్ ధరలలో) | | 21.24 | 24.48 | 27.52 |
| స్థూలజాతీయోత్పత్తిలో శాతంగా పెట్టుబడి (మార్కెట్ ధరలలో) | | 21.76 | 25.11 | 26.92 |
| జనాభా (మిలియన్‌లు) | | 654.1(1.86 | 717.2 | 843.0(1.63) |
| తలసరి స్థూలజాతీయోత్పత్తి (GDP) | | 1,484 | 1,744(3.28) | 2,534(3.81) |
| తలసరి నెలవారి వినియోగం | | 95.62 | 109.67 (2.79) | 151.98 (3.32) |
| దారిద్ర్యరేఖకు దిగువనున్న జనాభా శాతం | | 48.44 | 30.0 | 8.74 |
| ఉపాధి (మిలియన్ ప్రామాణిక వ్యక్తి సంవత్సరాలు) | | 151 | 185 | 248 |
| నెలవారీ తలసరి ఆహార పదార్థాల వినియోగం (కేజీలు) | | 12.95 | 14.32(2.03) | 15.50(0.80) |
| నెలవారీ తలసరి పంచదార వినియోగం (కేజీలు) | | 0.68 | 0.79(3.00) | 1.15(3.82) |
| నెలవారీ తలసరి బట్ట వినియోగం (మీటర్లు) | | 0.85 | 0.92(1.60) | 1.41(4.36) |
| నెలవారీ తలసరి విద్యుత్ వాడకం (కిలోవాట్లు) | | 14.27 | 22.19(9.23) | 39.60(4.00) |
| విద్యావిషయంలో తలసరి అదనంగా కలిసిన విలువ (రూ.) | | 20.32 | 24.72(4.0) | 36.60(4.00) |
| ఆయుః ప్రమాణం (సం.రాలు) | పురుషులు | 52.6 | 55.1 | 60.1 |
| | స్త్రీలు | 51.6 | 54.3 | 59.8 |

సూచన : బ్రాకెట్లలోని అంకెలు శాతాన్ని సూచిస్తాయి.
మూలం: కేంద్ర ప్రభుత్వం, ఆరో ప్రణాళిక, P-18.

ఈ ప్రత్యేక పథకాలను సమాజంలోని పేదవర్గాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని రూపొందించడం జరిగింది. ఇట్లాంటి పథకాలలో సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం (Integrated Rural Development Programme - IRDP) షెడ్యూల్డు జాతులవారికి ప్రత్యేక కాంపొనెంట్ ప్రణాళిక (Special Component Plan for S.C.s) ప్రత్యేక సమస్యలెదుర్కొంటున్న - దుర్భిక్షం, గిరిజన, కొండ ప్రాంతాలు మొదలైనవి- ప్రత్యేక పథకాలు ముఖ్యమైనవి. వీటి ఫలితంగా దారిద్ర్యరేఖకు దిగువనున్న వర్గాలు అభివృద్ధి చెందడానికి వీలవుతుందని భావించడం జరిగింది.

ఉపాధి అవకాశాలను విస్తృతపరిచే ఉద్దేశంతో NREP, IRDP వంటి పథకాలను సిద్ధంచేశారు. ఈ పథకాల ప్రకారం వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ, చిన్నతరహా పరిశ్రమలు, నిర్మాణం, పరిపాలనా రంగాలలో ఉపాధి అవకాశాలను కల్పించడం సాధ్యమవుతుందని భావించడమైంది.

## కనీస అవసరాల పథకం

ఈ ప్రణాళిక అత్యవసర సర్వీసుల ప్యాకేజీని సిద్ధంచేసింది. గత అనుభవంవల్ల వృద్ధినిగాని, సామాజిక వినియోగాన్ని కానీ అనుకొన్న స్థాయిలో సాధించడం, వేగవంతం చేయడమనేది పరస్పరం ఆధారపడేటట్లు చూసినప్పుడే సాధ్యమవుతుందని గ్రహించి ఈ రకమైన ప్యాకేజిని సిద్ధం చేయడం జరిగింది. ఈ పథకాన్ని పేద ప్రజల, బడుగు వర్గాల కష్టాలను తొలగించే ఉద్దేశంతో ప్రవేశ పెట్టడం జరిగింది.



BRAOU

## సాధించిన ప్రగతి

ఈ ప్రణాళిక అనుకొన్న లక్ష్యాలను చాలా వరకు సాధించగలిగింది. సగటు సాంవత్సరిక వృద్ధి దాదాపు 5% ఉంది. ఆహార ధాన్యాల ఉత్పత్తి, 151.5 మి. టన్నులకు పెరిగింది. పారిశ్రామిక రంగంలోని అభివృద్ధి కూడా సంతృప్తికరంగానే ఉంది. ఆర్థిక వ్యవస్థలోని కొన్ని రంగాలు స్వావలంబన సాధించగలిగాయి. ఇదివరకే పేర్కొన్నట్లు ఈ ప్రణాళిక (IRDP, NREP, RLEGP) వంటి ప్రత్యేక పథకాల ద్వారా దారిద్ర్యాన్ని నిర్మూలించాలని ప్రయత్నించింది. ఈ ప్రణాళికాంతానికి 37శాతం ప్రజలు దారిద్ర్యరేఖకు అడుగున ఉన్నట్లు అంచనా. మొత్తం మీద ఈ ప్రణాళిక సంతృప్తికరంగానే ముగిసిందని చెప్పవచ్చు.

## 2.3.8 ఏడో పంచవర్ష ప్రణాళిక (1985-90)

ఏడో పంచవర్ష ప్రణాళిక 1985లో ప్రారంభమైంది. ఈ ప్రణాళికా ముసాయిదాను జాతీయ అభివృద్ధి మండలి నవంబరు 9, 1985లో ఆమోదిస్తూ కింది విధంగా పేర్కొంది. మన దేశంలో ప్రణాళికా ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి మౌలిక లక్ష్యాల సాధన దిశగానే పయనించింది. స్వతంత్ర, స్వాలంబ ఆర్థిక వ్యవస్థ స్థాపన, సమత, న్యాయాలను అందిస్తూ, ఆర్థిక, సామాజిక అసమానతలను తొలగించడానికి తీవ్రప్రయత్నం జరిగింది. ఈ ప్రక్రియ కొనసాగుతున్నప్పుడు దేశీయ సాంకేతిక అభివృద్ధికి అవసరమైన ప్రాతిపదికను కల్పించడం కూడా జరిగింది. అందువల్ల ఏడో ప్రణాళిక లక్ష్యాలను ఆహారం, పనిపాటలు, ఉత్పాదకత (Food, Work and Productivity)లనే వాటిని మౌలిక లక్ష్యాలుగా పేర్కొనడం జరిగింది.

### 1. ప్రణాళికా లక్ష్యాలు

1. ప్రణాళికా రచనా ప్రక్రియను వికేంద్రీకరించి, ప్రజలు పాల్గొనేట్లు చూడడం.
2. ఉత్పాదక ఉపాధిని సాధ్యమైనంత ఎక్కువగా కల్పించడం.
3. దారిద్ర్యాన్ని నిర్మూలించడం, ఆర్థిక అసమానతలను తొలగించడం.
4. ఉన్నత వినియోగ స్థాయుల్లో అవసరమైన ఆహార అవసరాలకు సబంధించి స్వయం సమృద్ధి సాధించడం.
5. సాంఘిక వినియోగాన్ని - ముఖ్యంగా విద్య, ఆరోగ్యం మొదలైన వాటి స్థాయిని పెంచడం.
6. ఎగుమతులను పెంపొందించడం, దిగుమతి ప్రత్యామ్నాయాలను అనుసరించడం ద్వారా స్వావలంబన సాధించడం.
7. ఉత్పత్తి శక్తి వినియోగాన్ని పెంచడం, ఉత్పాదక శక్తిని మెరుగుపరచడం.
8. పరిశ్రమలలో సామర్థ్యాన్ని, ఆధునికతను, పోటీతత్వాన్ని పెంపొందించడం.
9. అభివృద్ధి ప్రణాళికా ప్రక్రియలో శాస్త్ర, సాంకేతికాభివృద్ధి అంతర్భాగంగా ఉండేటట్లు చూడడం.
10. ఆహారం విషయంలో స్వయం పోషకత ద్వారా స్వావలంబనను సాధించడం.

### 2. ప్రణాళికలో వనరుల కేటాయింపు

పై లక్ష్యాలను సాధించడానికి ఏడో ప్రణాళికలో వివిధ రంగాలకు కేటాయించిన వనరుల తీరు కింది పట్టిక తెలియజేస్తుంది.

## పట్టిక - 2.12: వనరుల పంపిణీ-ఏడో పంచవర్ష ప్రణాళిక (కోట్లరూ.)

| | అంశం | అనుకొన్న కేటాయింపు | | వాస్తవంగా కేటాయించిన మొత్తం | |
|---|---|---|---|---|---|
| | | రూ. కోట్లు | శాతం | రూ. కోట్లు | శాతం |
| 1. | వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి | 22,333 | 12.4 | 30,313 | 13.6 |
| | ఎ) వ్యవసాయం, సంబంధిత కార్యక్రమాలు | 10,524 | 5.8 | 12,686 | 5.7 |
| | బి) గ్రామీణాభివృద్ధి | 8,906 | 5.0 | 14,195 | 6.4 |
| | సి) ప్రత్యేక ప్రాంతాల పథకాలు | 2,803 | 1.6 | 3436 | 1.5 |
| 2. | నీటిపారుదల, వరదల నియంత్రణ | 16,979 | 9.4 | 16,719 | 7.5 |
| 3. | శక్తి | 55,129 | 30.6 | 63.615 | 28.6 |
| 4. | పరిశ్రమలు, ఖనిజాలు | 22,108 | 12.3 | 30.052 | 13.5 |
| 5. | రవాణా | 22,645 | 12.6 | 30,140 | 13.6 |
| 6. | కమ్యూనికేషన్లు | 4,474 | 2.5 | 8,644 | 3.9 |
| 7. | శాస్త్ర, సాంకేతికాభివృద్ధి, పర్యావరణం | 2,463 | 1.4 | 3,086 | 1.4 |
| 8. | సాధారణ, ఆర్థికసేవలు | 31,545 | 17.5 | 35,037 | 15.8 |
| 9. | సాధారణ సేవలు | 1,028 | 0.6 | 1,677 | 0.8 |
| | మొత్తం | 1,80,000 | 100.0 | 2,22,169 | 100.0 |

మూలం: Economic Survey (1989-90)

## 3. సాధించిన ప్రగతి

ఏడో ప్రణాళికాంతానికి నికరజాతీయోత్పాదన (NP) 1984-85, 1989-90లలో సగటున 5.5శాతం చొప్పున వృద్ధి చెందింది. అంటే ఏడో ప్రణాళిక లక్ష్యం నెరవేరినట్లుగా భావించవచ్చు. తలసరి వృద్ధి రేటు పెరుగుదల 3.5శాతంఉంది. ఇది వాస్తవానికి చాలా సంతోషించాల్సిన విషయమే. మరోమాటలో చెప్పాలంటే భారత దేశ ఆర్థికవ్యవస్థ సాధించిన వృద్ధిరేటు ఆచార్య రాజ్‌కిషన్ సూచించిన హిందూ వృద్ధిరేటు (Hindu rate of growth)ను అధిగమించిందనే చెప్పవచ్చు.

ఇక వివిధ రంగాలు సాధించిన ప్రగతిని పరిశీలిస్తే లక్ష్యంగా పెట్టుకొన్న 2.5శాతం సాలుసరి వృద్ధిరేటుకు మారుగా వ్యవసాయరంగంలో వృద్ధిరేటు 3.0శాతం కనిపించింది. పారిశ్రామిక రంగంలో 5.5శాతంవృద్ధిరేటు సాధించాలనేది లక్ష్యంకాగా 7.0శాతం వృద్ధి సాధ్యమైంది. రవాణా రంగంలో వృద్ధిరేటు 5.5శాతం సాధించడం జరిగింది. ఇది ఎంతో సంతృప్తికరమైందని భావించడమైంది. కింది పట్టికలో వివిధ రంగాలలో సాధించిన వృద్ధిరేట్లను తెలపడం జరిగింది.

BRAOU

ఏడో ప్రణాళికా కాలంలో స్థూల దేశీయ మూలధన కల్పన (Domestic Capital Formation) స్థాయిని 1984-85లో 20.1శాతంనికి, 1988-89లో 23.9శాతం పెంచడం జరిగింది. అట్లాగే దేశీయ పొదుపురేటు 18.7శాతం నుంచి 21.1శాతం పెంచడం జరిగింది.

**పట్టిక - 2.13: 7వ ప్రణాళికా కాలంలో సాధించిన వృద్ధిరేటు (కోట్లరూ.)**

| అభివృద్ధి రంగం | 7వ ప్రణాళిక లక్ష్యం | సాధించిన వృద్ధి రేటు (1984-85 to 1989-90) |
|---|---|---|
| వ్యవసాయం | 2.5 | 3.0 |
| గనుల తవ్వకం | 11.7 | 8.1 |
| ఉత్పత్తి, నిర్మాణం, విద్యుచ్ఛక్తి, గ్యాస్, నీటిసరఫరా | 5.5 | 7.5 |
| రవాణా, కమ్యూనికేషన్లు, వర్తకం | 7.1 | 6.4 |
| కమ్యూనిటీ, వైయక్తిక సేవలు | 6.1 | 6.0 |
| అన్ని రంగాలు | 5.0 | 5.6 |

మూలం : 8వ పంచవర్ష ప్రణాళిక (1992-97)

BRAOU

వ్యవసాయరంగానికి సంబంధించి మొదట్లో నిర్ణయించిన లక్ష్యాలను మధ్యంతర సమీక్షా సమయంలో మార్చడం జరిగింది. అన్ని పంటల విషయంలోను మార్పులు జరిగాయి. బియ్యానికి సంబంధించి సవరించిన లక్ష్యం 72.5 మి.ట. కాగా 1989-90నాటి 73.7 మి.ట. అయింది. కానీ గోధుమ విషయంలో లక్ష్యం 54.0 మి.ట. ఉండగా 49.8 మి.టలు ఉత్పత్తి మాత్రమే సాధ్యమైంది. ఈ రకమైన ధోరణి పప్పు దినుసుల విషయంలో కూడా కనిపించింది. అన్నిరకాల ఆహార ధాన్యాలను తీసుకొంటే లక్ష్యాన్ని అధిగమించిన వృద్ధే కనిపిస్తుంది. పట్టిక 2,13లో వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతి తీరును తెలుపుతుంది.

**పట్టిక - 2.14: 7వ ప్రణాళిక ఉత్పత్తి, లక్ష్యాలు, సాధించిన ప్రగతి**

| అంశం | ఆధారసంవత్సరం 1984-85 | సవరించిన లక్ష్యాలు | సాధించిన ప్రగతి 1989-90 |
|---|---|---|---|
| వరి | 60.0 | 72.5 | 73.9 |
| గోదుమ | 45.0 | 54.0 | 49.8 |
| ఇతర ఆహార ధాన్యాలు | 32.0 | 33.8 | 34.8 |
| పప్పునుదినులు | 13.0 | 14.7 | 12.9 |
| ఆహార ధాన్యాలు | 150.0 | 175.0 | 171.0 |
| ముఖ్యమైన నూనె గింజలు | 13.0 | 16.2 | 16.9 |
| చెరుకు | 180.0 | 212.0 | 225.6 |

మూలం : Economic Survey (1991-92)

మన విదేశీ వ్యాపారానికి సంబంధించిన లోటు రూ. 54,204 కోట్లుగా తేలింది. మనదేశ దిగుమతుల విలువ రూ. 1,44,369 కోట్లుండగా ఎగుమతులు కేవలం రూ. 90,165 కోట్లు మాత్రమే. అందువల్లనే ఈ లోటు ఏర్పడింది. ఎగుమతుల ప్రోత్సాహక విధానాన్ని అవలంబించడం, దిగుమతి ప్రత్యామ్నాయ విధానాన్ని రూపొందించడం అనేవి ప్రధానమైన విధాన సంబంధ నిర్ణయాలకు దారితీసింది. కానీ అంతర్జాతీయ వ్యాపారం విషయంలో ఎప్పటికప్పుడు సరళీకృత విధానాన్ని మారుస్తూ వస్తున్నందువల్ల దేశ దిగుమతులు పెరుగుతూ పోయాయి. కానీ ఎగుతుల పెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరగలేదు.

ఏడో ప్రణాళికా కాలంలో లోటు ద్రవ్యం రూ. 14,000 కోట్లుంటుందని అంచనా వేశారు. కానీ వాస్తవానికి అది రూ. 28,457 కోట్ల వరకు అవసరమైంది. ఈ పరిమితి సురక్షితమైన పరిమితేనా అనే సందేహం అనేకులు వ్యక్తం చేశారు. ఈ విధానం ఫలితంగా ఏడో ప్రణాళికా కాలంలో టోకు ధరల సూచీ సగటున 6.5శాతం(సం.రానికి) పెర్గ్గా వినియోగ ధరల సూచీ 8.5శాతం చొప్పున పెరిగింది. ఈ రకమైన లోటు ద్రవ్యవిధానం వల్ల ద్రవ్యం సప్లయ్ పెరిగి సాలుసరి సగటు పెరుగుదల 19.4శాతం చేరుకొంది. ద్రవ్యం సప్లయ్ పెరగడం, దాని ప్రభావం ధరలపై పడటం సహజమే. లోటు ద్రవ్య విధానం ఒక పరిమితికి లోబడి ఉన్నంత కాలం ప్రణాళికా పథకాలకు అవసరమైన నిధులను సమకూర్చడమనే లక్ష్యం నెరవేరుతుందే కానీ, పరిమితిని దాటి పెరిగితే ద్రవ్యోల్బణానికి దారితీయడం తప్పక జరుగుతుందని మన ఈ 40 సంవత్సరాల అనుభవం వల్ల తెలుసుకోవలసిన వాస్తవం.

దేశంలో ఏర్పడిన రాజకీయ పరిణామాల వల్ల ఎనిమిదో ప్రణాళికకు తుది రూపం ఇవ్వడంలోను, విధాన నిర్ణయాలు, లక్ష్యాల నిర్ధారణ విషయంలోను కొంత కాలవిలంబన కలిగింది. ఈ ప్రణాళికా కాలం ప్రారంభంలోనే జనతాదళ్ ప్రభుత్వం పతనం కావడం తిరిగి కాంగ్రెస్ అధికారంలోనికి రావడంతో ప్రణాళికాలక్ష్యాలలో, విధానాలలో మౌలికమైన మార్పులు కలిగాయి. వీటిని గురించి క్లుప్తంగా తెలుసుకొందాం.

## 2.3.9 ఎనిమిదో పంచవర్ష ప్రణాళిక (1992-97)

ఎనిమిదో ప్రణాళికకు తుది రూపం ఇచ్చే సమయంలో మనదేశ ఆర్థిక వ్యవస్థ ఎన్నో గడ్డు సమస్యలను ఎదుర్కొంటోంది. కోశ సంబంధమైన అంతరం (fiscal gap) నానాటికీ పెరిగిపోతూ ఉండటం, మన విదేశీ మారక ద్రవ్యనిధులు క్షీణిస్తూ ఉండటంవల్ల ఆర్థిక వ్యవస్థలో తీవ్రపరిస్థితి ఏర్పడి, ఆకారణంగా దిగుమతుల పై ఆంక్షలు విధించాల్సిరావడం, ఉధృతరూపం దాల్చిన ద్రవ్యోల్బణం, పారిశ్రామిక రంగం మందకొడిగా ఉండటం వంటి పరిస్థితులు దేశ ఆర్థిక వ్యవస్థను ఆవరించి ఉన్నాయి. ప్రజల జీవన పరిస్థితులను, విద్య, ఆరోగ్య పరిస్థితులని మెరుగుపరచడం, సంపూర్ణోద్యోగితా పరిస్థితిని కల్పించడం, దారిద్ర్యాన్ని నిర్మూలించడం, జనాభా పెరుగుదలను క్రమబద్ధం చేయడం వంటి లక్ష్యాలు సాధించాలంటే ప్రణాళికకు కొత్తరూపు, నూతన దృక్పథం కల్పించాల్సి ఉంటుందని ప్రభుత్వం, ప్రణాళికా సంఘాలు భావించాయి. ఈ కారణంగానే దేశ ఆర్థికాభివృద్ధిలో ప్రభుత్వరంగం నిర్వహించాల్సిన పాత్రను కొత్తగా నిర్వచించడం తప్పనిసరని భావించడం జరిగింది.

### 1 ప్రభుత్వ రంగం నిర్వహించాల్సిన పాత్ర

నూతన విధానంలో ప్రభుత్వ రంగం ఏఏ రంగాలలో ప్రవేశించాలో స్పష్టంగా పేర్కొనడం జరిగింది. అవి:

1. ప్రాథమిక సదుపాయాలు (Infrastructure Facilities) కల్పించడంలోనే ప్రభుత్వరంగం పెట్టుబడి పెట్టాలి.

BRAOU

2. ప్రజావసరాలతో సంబంధంలేని రంగాలనుంచి ప్రభుత్వరంగం ఉపసంహరించుకోవాలి. దేశ వనరులను పెంపొందించే రంగాలలో భూమి పునరుద్ధరణ, అడవుల అభివృద్ధి, నీటి సరఫరా, పర్యావరణ పరిరక్షణ, శాస్త్ర, సాంకేతికాభివృద్ధి మొదలైనవి తప్ప మిగిలిన వాటి నుంచి ప్రభుత్వ రంగం పెట్టుబడులను క్రమంగా ఉపసంహరించుకోవడం, దేశపు దీర్ఘకాలిక లక్ష్యాలైన జనాభా నియంత్రణ (population control) విద్య, ఆరోగ్యం వంటి సామాజిక ప్రయోజనాలలో అభివృద్ధి సాధించడం ప్రభుత్వరంగం బాధ్యత కావాలి.

3. ప్రజావసరాలు తీర్చే వస్తువుల ఉత్పత్తి, పంపిణీలు చేపట్టిన ప్రభుత్వ రంగ సంస్థలు, సమాజంలో అట్టడు వర్గాల ప్రయోజనాలను కాపాడాల్సిన సందర్భంలో తప్ప, మిగిలిన సందర్భంలలో మార్కెట్ యంత్రాంగం పనిచేసే తీరుగానే ప్రభుత్వ రంగం సంస్థలు కూడా వ్యయాన్ననుసరించి ధరనిర్ణయం, పూర్తి సామర్థ్యంతో పనిచేయడం వంటి సూత్రాలను అనుసరించాలి.

ప్రణాళికా ప్రక్రియలో ప్రభుత్వం నిర్వహించాల్సిన పాత్రను పునర్నిర్వచించడం జరిగింది. అత్యున్నత ఉత్పాదకతా సంస్కృతిని (high productivity culture)వ్యయానికి సంబంధించిన సామర్థ్యాన్ని (cost efficiency) ద్రవ్య క్రమ శిక్షణను (finincial discipline) అలవడేటట్లు చూసే బాధ్యత ప్రభుత్వానిదై ఉండాలని భావించడం జరిగింది. ఈ విధంగా అనేక నూతనమైన మార్పులతో కొత్త దృక్పథంతో ఎనిమిదో ప్రణాళికను రూపొందించడం జరిగింది. ఈ ప్రణాళికా లక్ష్యాలను స్థూలంగా కింది విధంగా పేర్కొనవచ్చు:

## 2. లక్ష్యాలు

1. 6శాతం సాలుసరి వృద్ధిరేటు సాధించడం
2. పొదుపు రేటును, ప్రభుత్వరంగం మిగులును పెంచడం
3. ప్రణాళికేతర వ్యయాన్ని అదుపు చేయడం ఆహారం , ఎరువులు సబ్సిడీలు, వడ్డీచెల్లింపులు, రక్షణ, పాలనావ్యయాలు మొదలైన వాటి వ్యయాన్ని తగ్గించడం.
4. మూలధన సామర్థ్యాన్ని పెంచడం, మూలధన-ఉత్పత్తి, నిష్పత్తిని తగ్గించడం.
5. దారిద్ర్యాన్ని తగ్గించడం
6. నెహ్రూ రోజ్‌గార్ యోజన కింది ఉపాధి అవకాశాలు పెంచడం
7. వెనకబడిన ప్రాంతాలలో వ్యవసాయాన్ని అభివృద్ధిచేయడం
8. గ్రామీణ ప్రాంతాలలో అవస్థాపన సౌకర్యాలను, ప్రాసెసింగ్ సౌకర్యాలు కల్పించడం.
9. ఎగుమతులను ప్రోత్సహించడం, దిగుమతులను నియంత్రించడం
10. ప్రాంతీయ అసమానతలను తగ్గించి, సంతులిత ప్రాంతీయాభివృద్ధి-(balanced regional development) సాధించడం.

పైన పేర్కొన్న లక్ష్యాలు సాధించడానికి ఈ ప్రణాళికలో చేసిన వనరుల కేటాయింపును పరిశీలించాల్సి ఉంటుంది. ఎనిమిదో ప్రణాళికలో వివిధ రంగాలకు కేటాయించిన తీరు పట్టిక 2.14లో చూడవచ్చు.

**పట్టిక - 2.15: ఎనిమిదో ప్రణాళిక : వనరుల కేటాయింపు (రూ. కోట్లలో)**

| అంశం | ఎనిమిదో ప్రణాళిక 1992-97 | | 1992-93 (సవరించిన అంచనాలు) | | 1993-94 | |
|---|---|---|---|---|---|---|
| | మొత్తం | శాతం | మొత్తం | శాతం | మొత్తం | శాతం |
| వ్యవసాయం, అనుబంధ కార్యక్రమాలు | 22,467 | 5.2 | 4,373 | 5.7 | 5,409 | 5.4 |
| గ్రామీణాభివృద్ధి | 34,425 | 7.9 | 5,010 | 6.5 | 6,188 | 6.2 |
| ప్రత్యేక ప్రాంతాల పథకం | 6,750 | 1.6 | 1,154 | 1.5 | 1,405 | 1.4 |
| నీటి పారుదల, వరదలనియంత్రణ | 32,525 | 7.5 | 4,419 | 5.7 | 5,853 | 5.8 |
| శక్తి (ఎ+బి+సి+డి) | 1,15,561 | 26.6 | 23,412 | 30.4 | 30,920 | 30.9 |
| ఎ) విద్యుచ్ఛక్తి | 79,589 | 18.3 | 12,781 | 16.6 | 16,420 | 16.4 |
| బి) పెట్రోలియం | 24,000 | 5.5 | 8,159 | 10.6 | 11,524 | 11.5 |
| సి) బొగ్గు, లిగ్నైట్ | 10,507 | 2.4 | 2,309 | 3.0 | 2,722 | 2.7 |
| డి) సంప్రదాయేతర శక్తి | 1,465 | 0.3 | 162 | 0.2 | 254 | 0.3 |
| పరిశ్రమలు, ఖనిజాలు (ఇ+ఎఫ్) | 46,922 | 10.8 | 9,271 | 12.0 | 11,363 | 11.4 |
| ఇ) గ్రామీణ, చిన్న పరిశ్రమలు | 6,334 | 1.5 | 1,023 | 1.3 | 1,290 | 1.3 |
| ఎఫ్) పెద్ద మధ్య తరహా పరిశ్రమలు | 40,588 | 9.3 | 8,248 | 10.7 | 10,072 | 10.1 |
| రవాణా | 55,926 | 12.9 | 10,515 | 13.6 | 13,948 | 13.9 |
| కమ్యూనికేషన్లు | 25,110 | 5.8 | 4,968 | 6.4 | 6,248 | 6.2 |
| శాస్త్ర, సాంకేతిక, పర్యావరణం | 9,042 | 2.1 | 956 | 1.2 | 1,317 | 1.3 |
| సాంఘిక సేవలు | 79,012 | 18.2 | 11,938 | 15.5 | 15,430 | 15.4 |
| సాధారణ, ఆర్థిక సేవలు | 6,360 | 1.4 | 1,112 | 1.5 | 2,039 | 2.0 |
| మొత్తం | 434,100 | 100.00 | 77,128 | 100 | 100,120 | 100.00 |

## 3. ఎనిమిదో ప్రణాళిక : ఉత్పత్తి లక్ష్యాలు

ఎనిమిదో ప్రణాళికలో వివిధ రంగాలలో జరగాల్సిన ఉత్పత్తి, అంచనాలను - వ్యవసాయం, పరిశ్రమలు, అవస్థాపన సౌకర్యాలు - కిందివిధంగా పేర్కొనడం జరిగింది.

## 4 వ్యవసాయోత్పత్తి

వ్యవసాయరంగంలో సాలుసరి వృద్ధిరేటు 4శాతం ఉంటుందని అంచనా. ఈ రంగం ఆహార ధాన్యాల విషయంలో స్వయం సమృద్ధి సాధించడమేకాక ఎగుమతులకు అవసరమైన మిగులును కూడా కల్పించగలదని అంచనా వేయడం జరిగింది. ఈ రంగంలో నిర్దేశించిన ఉత్పత్తి, లక్ష్యాలు పటిక 2.15లో గమనించండి.

BRAOU

పట్టిక - 2.16: ఎనిమిదో ప్రణాళిక : వ్యవసాయ ఉత్పత్తి లక్ష్యాలు

| అంశాలు | యూనిట్లు | ఉత్పత్తి | | ఉత్పత్తిలో సాలుసరి వృద్ధిరేటు |
|---|---|---|---|---|
| | | 1991-92 | 1996-97 | |
| వరి | మి.టన్నులు | 72.5 | 88.0 | 3.95 |
| గోధుమ | మి.టన్నులు | 56.0 | 66.00 | 3.4 |
| ముతక ధాన్యాలు | మి.టన్నులు | 30.0 | 39.0 | 5.40 |
| పప్పుదినుసులు | మి.టన్నులు | 14.0 | 17.0 | 3.96 |
| అన్ని ఆహార ధాన్యాలు | మి.టన్నులు | 172.3 | 210.0 | 4.01 |
| నూనె గింజలు | మి.టన్నులు | 17.5 | 23.0 | 5.61 |
| చెరుకు | మి.టన్నులు | 235.0 | 275.0 | 3.19 |
| పత్తి | మి.బేల్స్ | 10.5 | 14.0 | 5.92 |
| జనుము, మెస్తా | మి.టన్నులు | 9.0 | 9.5 | 1.09 |
| పాలు | మి.టన్నులు | 57.5 | 70.0 | 4.04 |

వ్యవసాయోత్పత్తుల విషయంలో స్వయం సమృద్ధి సాధించడమేకాక ఎగుమతులకు ప్రయత్నాలు ప్రారంభం కావడం సంతృప్తి కలిగించే విషయమే అవుతుంది. కానీ ఈ రంగంలో మరింత వృద్ధి సాధించాలంటే దేశంలో సాగులో ఉన్న భూమిలో దాదాపు 2/3 వంతులు ఏ నీటిపారుదల సౌకర్యంలేని మెట్టభూమి. ఈ భూమి కేవలం వర్షాధారం. ఇట్లాంటి పరిస్థితి దృష్ట్యా మెట్ట సాగు పట్ల అధిక శ్రద్ధ చూపాల్సిన అవసరముంది. అట్లాగే హరిత విప్లవ ప్రయోజనాలను దేశంలోని ఇతర ప్రాంతాలకు - ముఖ్యంగా తూర్పు ప్రాంతంలోని రాష్ట్రాలకు - విస్తరింపజేయాలి. ఈ ప్రాంతంలో వర్షాలు బాగా కురవడమే కాక, భూమి కూడా సారవంతమైనది. వీటన్నింటికి తోడు నీటిపారుదల విషయంలో మరింత సామర్థ్యంతో నిర్వహించి నీరు దుబారా కాకుండా కాపాడటం, భూమి దెబ్బతినకుండా రక్షించడం వంటి చర్యలు కూడా చేపట్టడం ఎంతైనా అవసరం.

## 5. పారిశ్రామికోత్పత్తి, ప్రాథమిక అవసరాల విస్తరణ

ఖనిజాల తవ్వకం, ఇతర ఉత్పత్తులకు సంబంధించి 8.12శాతం సాలుసరి వృద్ధి సాధించాలనేది లక్ష్యంగా నిర్దేశించడం జరిగింది.పారిశ్రామికోత్పత్తులలో సాధించిన ప్రగతి వివరాలను కింది పట్టికలో చూపడమైంది.

ఆ పట్టిక 2.17ను పరిశీలించినట్లయితే కొన్ని పారిశ్రామికోత్పత్తుల విషయంలో జరుగుతున్న కృషి ముమ్మరంగా ఉన్నట్లు, స్వావలంబన స్థితికి చేరుకోడానికి ఈ కృషి ఎంతో తోడ్పడగలదని ఆశించవచ్చు, అమూల్యమైన విదేశీ మారకద్రవ్యాన్ని ఇతోధికంగా ఆదాచేయడం సాధ్యం కావచ్చుననే ఆశ కలుగుతుంది. ఉదాహరణకు ముడి చమురు దిగుమతులను 1996-97 నాటికి 13.3 మి.ట.లకు తగ్గించాలనే లక్ష్యం (ప్రస్తుతపు దిగుమతి 24మి.ట.) ఆశాజనకంగానే ఉంది. దీనికి ఆధారం ప్రస్తుతం దేశంలో జరుగుతున్న ముడిచమురు ఉత్పత్తి 1996-97 నాటికి 50-60 మి.ట. ఉంటుందని వేసిన అంచనాలే. 1991-92 నాటి 49 మి.ట. ఉత్పత్తి, 1996-97కు 62 మి.ట.లకు పెరిగినప్పటికీ దిగుమతులు 9.4 మి.ట. లనుంచి 1996-97నాటికి 22.9 మి.ట.లకు పెరిగే సూచనలున్నట్లు అంచనావేయడం జరిగింది. ఈ పెరుగుదలకు కారణం ఈ వస్తువులకున్న డిమాండ్ నానాటికి పెరిగిపోతూ ఉండటమేనని చెప్పవచ్చు. కానీ పూర్తిగా తయారైన ఉక్కు ఉత్పత్తిలో ఆశించిన పెరుగుదల 22.8 మి.ట. దాదాపు స్వావలంబన సాధించడానికి తోడ్పడవచ్చు.

BRAOU

రాగి, తుత్తనాగం (Zinc) అల్యూమినియం, సీసం(Lead) వంటి వాటికి సంబంధించిన ఉత్పత్తి, వంన అవసరాలకు చాలినంతగా లేదు. చేస్తున్న ప్రయత్నాలు ఎంత తీవ్రంగా ఉన్నా వీటి దిగుమతి అనివార్యమవుతుందనే అభిప్రాయం ఉంది. ఈ ప్రణాళిక ముగియడానికి ఇంకా 2సం.రాల కాలం ఉంది. కాబట్టి నూతన ఆర్థిక విధాన ప్రభావం ఎంతమేరకు ఉంటుందో ఇప్పుడప్పుడే అంచనా వేయడం కష్టం కాబట్టి పరిస్థితిని అంచనా వేయడం కష్టమవుతుంది.

**పట్టిక - 2.17 : కొన్ని ఎంపిక చేసిన పారిశ్రామికోత్పత్తులు - 8వ ప్రణాళికా కాలం**

| వస్తువు | యూనిట్ | ఉత్పత్తి 1991-92 | ఉత్పత్తి 1996-97 | 5సం.లలో పెరుగుదల % | సాలుసరి సగటు వృద్ధి % |
|---|---|---|---|---|---|
| బొగ్గు | మి.ట | 229.2 | 308.0 | 34.3 | 6.0 |
| ముడిచమురు | మి.ట | 30.3 | 50.00 | 65.0 | 10.5 |
| ఇనపఖనిజం | మి.ట | 56.5 | 72.00 | 27.4 | 4.9 |
| పంచదార | మి.ట | 12.0 | 15.5 | 29.2 | 5.2 |
| బట్ట | బి.మీ. | 18.3 | 24.7 | 35.0 | 6.2 |
| పెట్రోలియం ఉత్పత్తులు | మి.ట | 49.2 | 61.6 | 25.2 | 4.6 |
| ఎరువులు (ఎన్+పి+కె) | మి.ట | 9.8 | 12.8 | 30.6 | 5.5 |
| సిమెంట్ | మి.ట | 53.0 | 76.0 | 43.3 | 7.4 |
| తయారైన ఉక్కు | మి.ట | 14.5 | 22.8 | 57.2 | 9.4 |
| అల్యూమినియం | వేల టన్నులు | 514.2 | 656.0 | 27.6 | 5.0 |
| రాగి (శుద్ధిచేసినది) | వేల టన్నులు | 45.5 | 55.0 | 20.9 | 3.9 |
| జింక్ | వేల టన్నులు | 102.0 | 154.0 | 51.0 | 8.7 |
| సీసం | వేల టన్నులు | 48.4 | 96.0 | 98.3 | 14.6 |
| విద్యుచ్ఛక్తి | బి.కి. వాట్స్ | 311.2 | 448.0 | 44.0 | 7.6 |
| రైల్వే ట్రాఫిక్ | మి.ట. | 363.8 | 443.4 | 22.1 | 4.1 |

మూలం : 8వ ప్రణాళిక (1992-97)

BRAOU

# 6 భారతదేశ పంచ వర్ష ప్రణాళికలు : అనుసరించిన వ్యూహం-సమీక్ష

**(Indian Five Year Plans : Strategy - A Critical Review)**

దేశ ఆర్థికాభివృద్ధి సామ్యవాదరీతి మార్గంలో జరుగుతూ సత్వర ఆర్థికాభివృద్ధి సాధించడం, ఉపాధి అవకాశాలను విస్తృతం చేయడం, ఆదాయ సంపదలలోని అసమానతలను తొలగించడం, ఆర్థిక శక్తి కొందరిచేతుల్లోనే కేంద్రీకృతం కాకుండా చూడటం, స్వేచ్ఛాయుత సమానతాభావాలను, విలువలను ప్రజలలో కలిగించే విధానాలను అనుసరించడం అనేవి మన ప్రణాళికల మౌలికలక్ష్యాలు.

మొదటి ప్రణాళికలో ఒక నిర్దిష్టమైన అభివృద్ధి వ్యూహాన్ని నిర్దేశించడం జరగలేదు. కానీ వ్యవసాయం, రవాణా, కమ్యూనికేషన్లకు అధిక ప్రాధాన్యమివ్వడాన్ని గమనించవచ్చు. దీనికి కారణాన్ని కిందివిధంగా ప్రణాళికా సంఘంపేర్కొంది. ఆహారధాన్యాలు, పారిశ్రామిక ప్రగతి ఆశించినంత ఎక్కువగా జరగడంగానీ, దాన్ని కొనసాగించడం గాని సాధ్యంకాదు. ఈ రెండు పరస్పరపూరకాలు (Complementary). భారతదేశంలో లభ్యమవుతున్న వివిధ రకాల వనరులు సంతులిత ఆర్థికాభివృద్ధికి అనువైనవిగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాభివృద్ధి విధానంలో సత్వర సంతులిత ఆర్థికాభివృద్ధి (rapid balanced economic development) కీలకమైన అంశంగా ఉంటుంది. మూలధన పరిశ్రమలకు అధిక ప్రాధాన్యమిచ్చిన రెండో ప్రణాళికలో ఈ విధాన నిర్ణయాన్ని గురించి స్పష్టంగా పేర్కొన్నారు [1]

రెండో ప్రణాళికను రూపొందించిన వారిలో ఒకరైన ఆచార్య మహలనోబిస్ ఒక అభివృద్ధి వ్యూహాన్ని తొలిసారిగా ప్రతిపాదించారు. ఈ వ్యూహం సోవియట్ యూనియన్ అనుభవం ఆధారంగా రూపొందించినటువంటిది. ఈ వ్యూహాన్ని అనుసరించి భారీ మౌలిక పరిశ్రమలలో అధికంగా పెట్టుబడి పెట్టడం జరుగుతుంది. అప్పటి భారత ప్రధాని శ్రీజవహర్‌లాల్ దృష్టిలో పారిశ్రామికీకరణ అంటే భారీపరిశ్రమల అభివృద్ధేనని మనం పారిశ్రామికీకరణను కోరుతూ ఉంటే యంత్రాలను తయారు చేయగల భారీ పరిశ్రమలు తప్పనిసరి. కొంతమంది భారీ పరిశ్రమలకు బదులు తేలిక పరిశ్రమల స్థాపన చేపట్టడం అవసరమని వాదిస్తున్నారు. తేలిక పరిశ్రమలు కూడా అవసరమే. కానీ సత్వర పారిశ్రామికీకరణకు భారీ పరిశ్రమలు అత్యావశ్యకమని నెహ్రూ ఉద్ఘాటించారు 2

రెండో ప్రణాళికలో ఈ వ్యూహం అవశ్యకతను గురించి స్పష్టంగా పేర్కొనడం జరిగింది. ''దీర్ఘకాలంలో పారిశ్రామికీకరణరేటు, జాతీయ ఆర్థికవ్యవస్థ వృద్ధిరేటు బొగ్గు, విద్యుచ్ఛక్తి ఇనుము, ఉక్కు, భారీ యంత్రాలు, భారీ రసాయనాలు, భారీపరిశ్రమలు ఉత్పత్తుల స్థాయిపై ఆధార పడి ఉంటాయి. ఇవన్నీ మూలధన కల్పన శక్తిని పెంపొందిస్తాయి. మన ప్రధాన లక్ష్యం వీలైనంత స్వల్పకాలంలో ఉత్పాదకవస్తువులను విదేశాలనుంచి దిగుమతిచేసుకోవడం నుంచి కాపాడి మూలధన సంచయనాన్ని (capital accumulation) పెంచడమే. దీనికి గాను భారీ పరిశ్రమలను వీలైనంతవేగంతో అభివృద్ధిచేయాలి.[2]

పైన వివరించిన విధంగా రెండో ప్రణాళికా కాలంలో భారీ పరిశ్రమల వ్యూహం (Heavy industries strategy)ని అనుసరించడం జరిగింది. దీన్ని విమర్శించిన వారున్నారు. ప్రణాళికా పెట్టుబడులను పెంచాలంటే దేశీయంగా పారిశ్రామిక ఉత్పత్తుల స్థాయి పెరగాల్సి ఉంటుందన్న మహలనోబిస్ ప్రతిపాదనను విమర్శించారు. ప్రణాళిక అమలులోని కొన్ని పరిమితుల దృష్ట్యా- ప్రభుత్వ పెట్టుబడి విధానం ప్రభుత్వ రంగ సంస్థలలో సమర్థవంతంగా అమలుచేయవచ్చునే గానీ ప్రయివేట్ రంగం పై ప్రభుత్వానికున్న నియంత్రణాధికారం పరిమితంగా ఉన్నందువల్ల సాధ్యంకాదనే అభిప్రాయం వ్యక్తమయింది. అంతేకాక, అభివృద్ధి ప్రక్రియలో విదేశీ వ్యాపారం పాత్రను మహల నోబిస్ పూర్తిగా విస్మరించాడనే విమర్శ ఉంది.

1 చూ: రెండో పంచవర్ష ప్రణాళిక P.1

2 Problems in Third Plan - A Critical Miscellany, PP. 34-35

BRAOU

ఆచార్య కె.ఎన్. రాజ్ ఈ వ్యూహాన్ని కింది విధంగా విమర్శించాడు. భారీ పరిశ్రమలలో తయారైన ఉక్కును ప్రయివేట్ పారిశ్రామికులు కొద్ది మంది ధనవంతులు వినియోగించు విలాసవస్తువుల ఉత్పత్తికి వినియోగించడం జరిగింది. మొదట్లో అనుకొన్న ప్రకారమయితే భారీ పరిశ్రమ ఉత్పత్తులు పారిశ్రామిక ప్రాతిపదికను పటిష్ఠంచేయాలి. కానీ ఈ రంగంలో పునరుత్పత్తిరేటు (reproduction rate) చాలా తక్కువగా ఉంది. అంటే ప్లవ్‌బాక్ రేటు స్వల్పంగా ఉందని విమర్శకుల అభిప్రాయం.

ఈ భారీ వ్యూహాన్ని గురించి ఆచార్య గౌతం మాథుర్‌గారు చేసిన విమర్శ కింది విధంగా ఉంది. మన ప్రణాళికా విధానం ద్రవ్యోల్బణను కల్పించేదిగా ఉందేకానీ ద్రవ్యోల్బణాన్ని అణచివేసేదిగా లేదు. అంతేకాక ఈ విధానం శ్రమను ఆదాచేసేదిగాను, మూలధన-ఉత్పత్తి నిష్పత్తి (Capital - output ratio) అధికంగా ఉండేది, లాభాలు, వేతనాల నిష్పత్తి (Profit-wage ratio) అధికంగా ఉండేది అని విమర్శించారు. [1]

మన ప్రణాళికా విధానంలో కనిపించే ప్రధానమైన లోపం దేశంలో ఎదురయ్యే తీవ్ర నిరుద్యోగిత, అవసర వినియోగ వస్తువుల కొరతలను పరిగణనలోకి తీసుకోకపోవడం. భారీ పరిశ్రమలు అభివృద్ధికి దోహద పడాల్సిందిపోయి ఆర్థిక వ్యవస్థలో అనేక అవకతవకలకు కారణమైందనే విమర్శచేసిన వారు జి. రక్షిత్ అనే ఆర్థిక నిపుణుడు.

వ్యవసాయోత్పత్తి తగినంతగా లేకపోతే ఆర్థికాభివృద్ధి మందగిస్తుందని రెండో ప్రణాళికానుభవం వల్ల తెలుసుకొని మూడో ప్రణాళికలో పారిశ్రామికాభి వృద్ధిని తగ్గించకుండా వ్యవసాయాభివృద్ధిపట్ల ప్రత్యేక శ్రద్ధకనబరచాలని నిర్ణయించడం జరిగింది. పరిశ్రమల రంగంలో ఆర్థికవ్యవస్థ ను స్వయం పోషకంగా ఉండేటట్లుచేసే ఉక్కు, యంత్రనిర్మాణం వంటి భారీపరిశ్రమల అభివృద్ధికి ప్రాముఖ్యమివ్వడం జరిగింది.

నాలుగో ప్రణాళికా వ్యూహంలో కొద్దిగా మార్పులు చేయడం జరిగింది. త్వరగా ఫలితాలనిచ్చే తేలిక పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. వ్యవసాయరంగానికి సంబంధించి మేలైన విత్తనాల వాడకాన్ని, రసాయన ఎరువులవాడకాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించారు. ఆచార్యులు దండేకర్, రాథ్, బి.యహ్. మిన్‌హాస్, ప్రనబ్ బర్ధన్‌లు చేసిన అధ్యయనాల ప్రకారం అభివృద్ధి ఫలితాలు పేదప్రజలకు అందలేదని తెలుస్తుంది. శస్యవిప్లవ ప్రయోజనాలు కేవలం ధనవంతులైన భూస్వాములకే దక్కాయి. నిజం చెప్పాలంటే దీనివల్ల గ్రామీణ ప్రాంతాలలో పేదరికం హెచ్చుపెరగడానికి దారితీసిందని వారి అధ్యయనాలవల్ల స్పష్టమవుతుంది.

ఐదో పంచవర్ష ప్రణాళికా కాలంలో అనుసరించిన అభివృద్ధి వ్యూహాన్ని ఆ ప్రణాళిక ముసాయిదాలో స్పష్టంగా పేర్కొనడమైంది. అప్పటి ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ పి.యన్.ధార్ ప్రణాళికా స్వరూపాన్ని ఆర్థిక వ్యవస్థలోని ఆదాయ సంపదలలోని అసమానతలను తొలగించే విధంగా పునర్నిర్మించడం జరుగుతుందని ప్రకటించారు. కానీ కొద్దికాలంలోనే రాజకీయ పరిస్థితుల్లో మార్పువచ్చి తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటయింది. పేదలపట్ల కేవలం సానుభూతిచూపడం, సాంఘికన్యాయాన్ని గురించి ప్రస్తావించినంత మాత్రాన సరిపోదని భావించి ఐదో ప్రణాళికా వ్యూహాన్ని ప్రకటించింది. నూతన ప్రణాళికా సంఘం మన ప్రణాళికలలోని ప్రధానమైన లోపాన్ని-సాంఘిక న్యాయాన్ని భంగపరిచే ఆర్థికాభివృద్ధి జరగడాన్ని-గుర్తించి అనుసరించదలచిన వ్యూహాన్ని కిందివిధంగా పేర్కొంది. జాతీయోత్పత్తిలో పెరుగుదలను సాధించినంత మాత్రాన సరిపోదు. ఒక నిర్దిష్ట కాలంలో కోటాన కోట్ల ప్రజల సంక్షేమం పెరిగేట్లు చేయగలగడం ప్రధానం. ఈ దృష్టితోనే ఉపాధికల్పనకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. కనీస అవసరాల పథకం ద్వారా నిత్యావసర వస్తువులను ప్రజలకు

---

1. K.N.Raj, New Economic Policy - Engine of Growth, Economic Times, Dec. 21, 1985

BRAOU

అందించాలని నిర్ణయించింది. మహలనోబిస్ ప్రతిపాదించిన భారీపరిశ్రమల వ్యూహాన్ని విడనాడి మహాత్మాగాంధీ ఊహించిన సమసమాజ నిర్మాణానికి శ్రమసాంద్రమైన (Labour intensive) చిన్న, కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది.

ఆరో ప్రణాళిక నిర్మాణ గతమైన మార్పులను తలపెట్టాలని నిర్ణయించింది. స్వయం పోషకమైన అభివృద్ధి సాధించడం, ప్రజాబాహుళ్యం జీవన ప్రమాణాన్ని పెంచడం, దారిద్ర్యం, నిరుద్యోగితను నిర్మూలించడం అనేవి స్వావలంబనమైన ఆర్థిక వ్యవస్థకు ప్రాతిపదికలని భావించి పునఃపంపిణీ చర్యలయిన (IRDP, NREP, RLEGP) వంటి పథకాలను రూపొందించింది. అంటే మహలనోబిస్ ప్రతిపాదించిన వ్యూహం నుంచి వైదొలిగి నూతన పంథాను అనుసరించాలని ఈ ప్రణాళికా కాలంలో నిర్ణయించడం జరిగింది. విదేశీ చెల్లింపులలోని అసమతౌల్యాన్ని సరిదిద్దేందుకు దేశ ఎగుమతులు పెంచడానికి అధిక ప్రాధాన్యమివ్వడం జరిగింది.

ఏడో పంచ వర్ష ప్రణాళిక వ్యూహంలో ప్రధానాంశాలు మూడు: 1. ఆహారం, పనిపాటలు, ఉత్పాదకత (Food, Work and Productivity). ఈప్రణాళిక ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుదలకు, ఉపాధి అవకాశాల విస్తరణకు, ఉత్పాదకతా స్థాయి పెరుగుదలకు అధికక ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించింది. ఈ తక్షణ అత్యవసర పథకాల ద్వారానే దీర్ఘకాలిక లక్ష్యాలైన స్వావలంబన గల ఆర్థిక వ్యవస్థ నిర్మాణం సాధ్యమవుతుందని భావించడం జరిగింది. సమాజంలో సమానత్వం, సాంఘిక న్యాయం వంటి లక్ష్యాలు సాధించాలంటే ఈ విధమైన వ్యూహాపరమైన మార్పులు అవసరమని నిర్ధారించింది మన ప్రణాళికా సంఘం.

ప్రస్తుతం ఎనిమిదో ప్రణాళిక అమలు జరుగుతోంది. ఈ ప్రణాళిక రూపొందించే సమయానికి మన ఆర్థిక వ్యవస్థలో ఎట్లాంటి పరిస్థితి నెలకొని ఉందో ఇదివరకటి ఎనిమిదో ప్రణాళికకు సంబంధించిన చర్చద్వారా తెలుసుకొనే ఉన్నారు. ప్రణాళిక విధానంలో మౌలికమైన మార్పులు తలపెట్టిన విషయం కూడా తెలుసుకొనే ఉన్నారు. అందువల్ల నూతన ఆర్థిక విధానాన్ని గురించిన చర్చ సందర్భంలో ఎనిమిదో ప్రణాళికా కాలంలో నూతనంగా ప్రతిపాదించిన వ్యూహాన్ని గురించి తెలుసుకొంటారు.

## 2.4 నూతన ఆర్థిక విధానం (New Economic Policy)

మూడు దశాబ్దాల ప్రణాళికాబద్ధ ఆర్థికాభివృద్ధి ప్రక్రియ అమలు జరిపిన తరవాత మన ప్రణాళికావిధానం గురించి సమీక్షించడం ప్రారంభమైంది. గత మూడు దశాబ్దాల కాలంలో ప్రణాళికలలో చూపిన ప్రాధాన్యతల విషయంలో- ముఖ్యంగా ప్రభుత్వ రంగానికి పెద్ద పీట వేయడంలోని ఉచితానుచితాలను గురించి పునరాలోచించడం మొదలైంది. అంతవరకు ప్రభుత్వరంగం ఆర్థిక వ్యవస్థలో నిర్వహించిన పాత్రను సమీక్షించగా ఆశించిన విధంగా ఆరంగం ఆర్థికాభివృద్ధికి తోడ్పడలేదని, ఒకభారంగా తయారైందనే భావం మొలకెత్తింది. ఆ రంగంలో పెట్టిన భారీ పెట్టుబడులకు సరి అయిన ప్రతిఫలం లభించక పోవడం, దేశంలోని మొత్తం పొదుపులో ఈ రంగంవాటా కేవలం 8శాతం ఉండగా, ప్రయివేట్ రంగం వాటా 92%కావడం, పనిచేసే తీరుకు ప్రధాన సూచిక అయిన ఉత్పాదకశక్తి వినియోగం (capactiy utilization) ఆశించినంతగా లేకపోవడం (కొన్ని పరిశ్రమల విషయంలో మాత్రమే ఉత్పాదక శక్తి వినియోగం ఆశించినంత ఉంది) ప్రయివేట్ రంగంతో పోలిస్తే ప్రభుత్వరంగం పనితీరు ఆశాజనకంగా ఉండకపోవడమనే అంశాలు ఈ రంగం లక్ష్యాలను పునర్నిర్వచించాల్సిన అవసరముందని ప్రభుత్వం భావించింది. ఈ సందర్భంలో పట్టిక 2.18 వివరాలు ప్రభుత్వ ప్రయివేట్ రంగాల తులనాత్మక పరిశీలనకు తోడ్పడతాయి.

BRAOU

**పట్టిక - 2.18: ప్రభుత్వ, ప్రైవేటు రంగాల తులనాత్మక పరిశీలన**

| సంవత్సరం | వినియోగించిన మూలధనం | | స్థూలలాభం | | మూలధనంలో శాతంగా | |
|---|---|---|---|---|---|---|
| | కేంద్రప్రభుత్వ పరిశ్రమలు | సి.ఎం.ఐ.ఈ ఎంపిక చేసిన పరిశ్రమలు | కేంద్రప్రభుత్వ పరిశ్రమలు | సి.ఎం.ఐ.ఈ ఎంపిక చేసిన పరిశ్రమలు | కేంద్రప్రభుత్వ పరిశ్రమలు | సి.ఎం.ఐ.ఈ ఎంపిక చేసిన పరిశ్రమలు |
| 1980-81 | 32,744 | 17,837 | 1,418 | 2,203 | 4.3 | 12.3 |
| 1981-82 | 40,704 | 21,224 | 2,654 | 2,382 | 6.5 | 11.2 |
| 1982-83 | 50,518 | 25,184 | 3,465 | 2,469 | 6.9 | 9.8 |
| 1983-84 | 59.366 | 30,162 | 3,565 | 2,847 | 6.0 | 9.4 |
| 1984-85 | 70,104 | 34,702 | 4,628 | 3,336 | 6.6 | 9.6 |
| Average ROI for 1980-81 to 1984-85 | | | | | 6.1 | 10.5 |
| 1985-86 | 80,639 | 39,810 | 5,287 | 3,801 | 6.6 | 9.5 |
| 1986-87 | 98,818 | 46,762 | 6,521 | 3,840 | 6.6 | 8.2 |
| 1987-88 | 112,351 | 51,353 | 6,940 | 4,169 | 6.2 | 8.1 |
| 1988-89 | 1,32,886 | 65,204 | 8,572 | 6,117 | 6.5 | 9.4 |
| 1989-90 | 162,434 | 64,610 | 10,623 | 7,284 | 6.5 | 11.3 |
| Average ROI for 1985-86 to 1989-90 | | | | | 6.5 | 9.3 |

Source: Compiled from CMIE, Public Sector in India, May 1991

ప్రభుత్వరంగం ప్రదర్శించిన ఈ పరిస్థితి భారత ప్రభుత్వం పునరాలోచనకు కారణమైంది. నూతన ఆర్థిక విధానాన్ని రూపొందించాలని, అందులో ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలు నిర్వహించాల్సిన పాత్రను పునఃనిర్వచించి, నిర్దిష్ట ప్రతిపాదనలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని తొలిసారిగా 1985లో ఆలోచించడం ఆరంభమైంది. నూతన ఆర్థిక విధానం తాలూకు ప్రతిపాదనలను శ్రీరాజీవ్‌గాంధీ హయాంలో (1985-90) చేయడం జరిగింది.

శ్రీ రాజీవ్‌గాంధి అధికారంలోకి రాగానే ఆర్థిక విధానంలో నూతన ధోరణులను ప్రారంభించడమైంది. ఈ విధానంలోని మూలసూత్రాలు. 1. ఉత్పాదకతను మెరుగు పరచడం (improvement of productivity) 2. నూతన సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టడం, 3. ఉత్పాదక శక్తిని పూర్తి స్థాయిలో వినియోగించడం. నూతన ఆర్థిక విధానంలో కనిపించే ప్రధాన ధోరణి ప్రయివేట్‌రంగానికి పూర్వంలో కన్నా అత్యంత ప్రధాన పాత్ర నివ్వడం అని చెప్పవచ్చు. ఈ సందర్భంలో అప్పటి ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ గారి ప్రకటన నూతన ఆర్థిక విధాన

BRAOU

నూతన పోకడలను స్పష్టపరుస్తుంది. ''ఇప్పటికే ప్రభుత్వరంగం విస్తరించకూడని అనేక రంగాలకు విస్తరించింది. కానీ ఇక ముందు ప్రయివేట్ రంగం చేయలేని పనులనే ప్రభుత్వరంగంచేపట్టే విధంగా రూపొందించడం జరుగుతుంది. ఇకమీదట అనేక పరిశ్రమల రంగంలో ప్రయివేట్ ఉద్యమదారులు ప్రవేశించడానికి వీలు కల్పించడం జరుగుతుంది. దీనివల్ల ఆర్థిక వ్యవస్థ మరింత స్వేచ్ఛగా ఎదిగేందుకు అనువైన వాతావరణం ఏర్పడుతుంది''.

ప్రయివేట్ రంగానికి విస్తృత అవకాశాలు కల్పించడానికి విధాన నిర్ణయాలలో అనేక మార్పులు చేయడం గమనించవచ్చు. ఉదాహరణకు-పారిశ్రామిక లైసెన్సింగ్, ఎగుమతి విధానం, సాంకేతిక పద్ధతిని అధునాతనం చేయడం, కోశవిధానం, విదేశీ ఈక్విటీ మూలధనం కంట్రోళ్ళను తొలగించడం, కోశ, పాలనా సంబంధమైన నిబంధనలను క్రమబద్ధంచేయడం వంటి వాటికి సంబంధించి అనేక మార్పులు చేర్పులు చేయడం జరిగింది. ఈ విధాన పరమైన మార్పులు ప్రయివేట్ రంగం భారీఎత్తున పెట్టుబడి పెట్టడానికి అనుకూల వాతావరణం ఏర్పడి ఆర్థికాభివృద్ధి వేగం పుంజుకొంటుందని ఆశించడం జరిగింది. ఈ విధమైన నూతన విధాన నిర్ణయాలను గురించి ప్రస్తావిస్తూ ఆచార్య కె.యన్.రాజ్ ప్రయివేట్ రంగం స్వేచ్ఛా వాతావరణంలో పనిచేయడానికి అనువైన పరిస్థితులు కల్పించినట్లవుతుందని ప్రశంసించాడు[2]

**6. నూతన ఆర్థిక విధానంలో భాగంగా కింద పేర్కొన్న నిర్ణయాలు చేయడం జరిగింది.**

1. సిమెంట్ పైన కంట్రోళ్ళను ఎత్తి వేయడం, కొన్ని పరిశ్రమలకు తమ ఉత్పత్తి శక్తిని విస్తృతం చేసుకోవడానికి అనుమతి ఇవ్వడం జరిగింది.
2. పంచదారకు సంబంధించి స్వేచ్ఛామార్కెట్‌లో అమ్మకానికి అనుమతించే పంచదారా పరిమాణాన్ని పెంచడం జరిగింది.
3. పెద్ద పరిశ్రమల ఆస్తి, గరిష్ఠ పరిమితిని రూ. 20కోట్ల నుంచి రూ. 100 కోట్లకు పెంచడం.
4. లైసెన్స్‌కు సంబంధించి బ్రాడ్ బాండింగ్ (Broad-banding) విధానాన్ని అనుసరించడం.
5. 94 మందుల (drugs)కు సంబంధించి లైసెన్స్‌లను రద్దు చేయడం, 27 పరిశ్రమలను (MRTP)చట్టం పరిధిలోకి తీసుకొని రావడం జరిగింది.
6. 1985లో నూతన జౌళి విధానాన్ని ప్రకటించడం జరిగింది.
7. ఎలక్ట్రానిక్ పరిశ్రమను (MRTP)చట్టం నుంచి తప్పించడం జరిగింది. (FERA) పరిశ్రమల ప్రవేశాన్ని ఆహ్వానించడం జరిగింది.
8. 1985లో నూతన ఎగుమతి-దిగుమతి విధానాన్ని కింది లక్ష్యాలతో ప్రకటించడమైంది. ఎ) సులువైన, అల్పవ్యవధిలో ఉత్పత్తి, చేయడానికి దిగుమతులకు అవకాశాలు కల్పించడం. బి) దిగుమతులలో నిరంతరాయతను ఎక్సిమ్ విధానంలో స్థిరత్వాన్ని కల్పించడం. సి) ఎగుమతి అభివృద్ధి ప్రాతిపదికను పటిష్ఠంచేయడం, డి) సాంకేతిక పద్ధతిని ఆధునాతనం చేయడానికి వీలుకల్పించడం.
9. 1985లో దీర్ఘకాలిక కోశ విధానాన్ని ప్రకటించడం జరిగింది. దీన్ని ఏడో ప్రణాళికను విజయవంతంగా అమలుచేయడానికి అనువుగా ఉంటుందనే ఉద్దేశంతో ప్రకటించడమైంది.

2. K.N.Raj, New Economic Policy - Engine of Growth, Economic Times, Dec. 21, 1985

పైన వివరించిన ఆర్థిక విధానం ఆశించిన ఫలితాలు ఇవ్వలేక పోయిందని కింది వివరాలు స్పష్టంచేస్తున్నాయి. మనదేశ విదేశీ వ్యాపార చెల్లింపులని లోటు ఆరో ప్రణాళికా కాలంలో (1980-81 to 1984-85)లోని రూ. 5,935 కోట్లది 1989-90 నాటికి రూ. 10,841 కోట్లకు పెరిగింది. దీనితోపాటు అదృశ్య అంశాల ద్వారా లభించే మొత్తం రూ. 19,072 కొట్ల నుంచి (ఆరో ప్రణాళికా కాలంలో) పదో ప్రణాళికా కాలంలో రూ. 15,891 కోట్లకు పడిపోయింది. ఫలితంగా విదేశీ చెల్లింపులలో ఒక సంక్షోభం ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో భారత ప్రభుత్వం ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధిని పెద్ద మొత్తంలో రుణ సహాయం చేయాల్సిందిగా అర్థించాల్సి వచ్చింది. ఈ కాలంలో కోరిన రుణం మొత్తం 7 బిలియన్ అమెరికా డాలర్ల సహాయం. 1991లో ఆర్థిక మంత్రి డా. మన్మోహన్‌సింగ్ కీలకమైన స్థూల ఆర్థిక లక్ష్యాలను (Key macro-economic objectives) సాధించడం, నిర్మాణగతమైన సర్దుబాట్లను (Structural readjustments) ప్రవేశపెట్టడం జరుగుతుందని వాగ్దానం చేశాడు. దీనితో మరోమారు ఆర్థిక విధానాన్ని రూపొందించి ప్రకటించడం జరిగింది.

## 2. 1991 నాటి నూతన ఆర్థిక విధానం

భారతదేశంలో నెలకొన్న ఆర్థిక పరిస్థితిని సరిదిద్ది ఇటు ప్రజల, అటు దేశాల విశ్వాసాన్ని పొందేందుకుగాను 1991లో ఏర్పడిన శ్రీ పి.వి. నరసింహ్మారావు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొంది. వాటిలో ప్రధానంగా పేర్కోదగినవి.

1. వడ్డీ రేట్లను పెంచడం ద్వారా ద్రవ్యవిధానాన్ని మరింత కట్టుదిట్టంచేయడం.
2. వినిమయం రేటులో 22శాతం సర్దుబాటు చేయడం.
3. వ్యాపారానికి సంబంధించి సరళీకృత, ఉదారవిధానాలను అనుసరించడం.

BRAOU

కోశ సంబంధమైన అసంతులనాలను సరిద్దడానికి కొత్తగా చర్యలు తీసుకొంటూనే దీని మద్దతు నూతన చైతన్యం కలిగించి, అభివృద్ధి వేగాన్ని పెంచేందుకు దోహదంచేసే నూతన ఆర్థికవిధానాన్ని రూపొందించడం అవసరమని ప్రభుత్వం భావించింది. ఈ నూతన విధానం లక్ష్యాలు. 1. భారత దేశ పారిశ్రామికోత్పన్నాలు అంతర్జాతీయ పోటీకి తట్టుకొనేట్లు చూడటం, 2. గతంలోకన్న ఇకముందు విదేశీ పెట్టుబడులను అభివృద్ధివేగాన్ని పెంచడానికి ఎక్కువగా వినియోగించుకోవడం, 3. మన ప్రభుత్వరంగం పనితీరును మెరుగుపరచడం, క్రమబద్ధీకరించడం, సంస్కరించడం, 4. దేశ ఆర్థికాభివృద్ధి అవసరాలకు అనుగుణంగా మన ద్రవ్య రంగాన్ని సంస్కరించి, ఆధునికీకరించడం. నూతన ఆర్థిక విధానంలోని కీలకమైన స్థూల ఆర్థిక లక్ష్యాలు కింది విధంగా ఉన్నాయి.

## 3. కీలక స్థూల ఆర్థిక లక్ష్యాలు (Key Macro Economic Objectives)

1. 1991-1992 సంవత్సరంలో అంచనావేసిన వృద్ధిరేటు 3శాతం నుంచి 3.5శాతం ఉన్నా 1992-93లో క్రమంగా 4శాతంనికి పెరుగుతుందని.
2. 1991-92 అంతానికి ద్రవ్యోల్బణం రేటు 9శాతంగాను, 1992-93 నాటికి 6శాతం తగ్గించాలని.
3. విదేశీ మారక నిధులు విషయంలో ఆందోళనకరమైన 1.3 బిలియన్ డాలర్ల స్థాయినుంచి 1991-92 నాటికి 2.2 బిలియన్ డాలర్లకు పెంచాలని.
4. 1991-92లో 2.5శాతం కరంట్ అకౌంట్‌ను, 1992-93 నాటికి 2శాతంకి తగ్గించాలని.

**పట్టిక - 2.19: కీలక స్థూల ఆర్థిక లక్ష్యాలు**

| అంశాలు | 1990-91 | 1991-92 | | 1992-93 | |
|---|---|---|---|---|---|
| | | ప్రారంభంలోని పథకం | వాస్తవ అంచనాలు | ప్రారంభంలోని వాస్తవ పథకం | అంచనవేసిన పథకం |
| వాస్తవ స్థూల దేశీయోత్పత్తి పెరుగుదల | 5.5 | 3-3.5 | 2.5 | 4 | 3.5-4.0 |
| ద్రవ్యోల్బణం | 12.1 | 9-0 | 12.8 | 6.0 | 8.0 |
| మొత్తం ప్రభుత్వపు లోటు/ | 12.2 | 10.0 | 10.0 | 8.5 | 8.5 |
| యూనియన్ ప్రభుత్వం లోటు/ | 8.7 | 6.5 | 6.5 | 5.0 | 5.0 |
| బ్రాడ్ మనీ గ్రోత్ | 15.1 | 13 | 18.5 | 11-12 | 10.4 |
| నిల్వఉన్న ద్రవ్యం పెరుగుదల | 13.1 | 15.6 | 13.3 | 11-12 | 13.8 |
| విదేశీ కరెంట్ అకౌంట్ లోటు/ | 3.0 | 2.7 | 1.4 | 2.6 | 2.5 |
| స్థూల అధికారిక నిల్వలు(In months of Imports) | 1.3 | 1.3 | 3.7 | 1.7 | 3.2 |
| అధికార విదేశీ మారక నిల్వలు (యు.ఎస్. (U.S. $) బిలియన్లు) | 2.2 | 2.2 | 5.6 | 3.2 | 5.0 |

మూలం : Memorandum on Economic Policies 1992-93, submitted by the Finance Minister to IMF 1992

నూతన ఆర్థిక విధానం ప్రధానంగా కింద పేర్కొన్న రంగాలలో అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్దేశించింది. అవి:

1. కోశ విధాన సంస్కరణ, 2. ద్రవ్యవిధాన సంస్కరణ, 3. ధరల విధాన సంస్కరణ, 4. విదేశీ విధాన సంస్కరణ, 5. పారిశ్రామిక విధాన సంస్కరణ, 6. విదేశీ పెట్టుబడుల విధాన సంస్కరణ, 7. వ్యాపార విధాన సంస్కరణ, 8. ప్రభుత్వ రంగం తాలూకూ విధాన సంస్కరణ.

## 2.5 నూతన ఆర్థిక విధానం - మూల్యాంకనం

**ఆర్థిక సంస్కరణలకు అనుకూల వాదనలు:** మన ప్రణాళికా రచనలో గతంలో ఏర్పడిన లోపాలను సరిదిద్దింది. ఆశించిన ఫలితాలు సాధించడానికి ఉద్దేశించినవీ సంస్కరణలని సమర్థించడం జరుగుతోంది. వారి వాదనను కింది విధంగా క్లుప్తీకరించవచ్చు.

1. ప్రణాళికాబద్ధ ఆర్థికాభివృద్ధి ప్రక్రియ తొలిదశలలో ప్రభుత్వ రంగం అభివృద్ధిని

ప్రోత్సహించే విధంగానే నడుచుకొందని భావిస్తారు. మూలధనం కొరతగా ఉన్నప్పుడు, ఉద్యమిత్వం తగినంతగా లేనప్పుడు దేశ పారిశ్రామిక ప్రగతికి ప్రభుత్వ రంగం ఎంతో తోడ్పడిన విషయం మరిచిపోకూడదు. కానీ ప్రభుత్వరంగంలో ఏర్పడిన నష్టాలు సామాజిక వ్యవస్థాపరమైన వ్యయాల మూలంగానే కానీ, సామర్థ్య లోపంవల్ల కాదని వీరి వాదన.

2. వ్యవస్థీకృతరంగంలోని వేతనాలు ఉత్పాదకతకు సంబంధించినటువంటివి. అన్నింటి కంటే దారుణమేమంటే అవి స్థిరమైన అంశమే (fixed) గాని చలాంకాలుగా లేవు. అందువల్ల కూడా ఈ రంగంలో భారీ నష్టాలు ఏర్పడుతున్నాయి. శ్రామికుల ఉపాంత ఉత్పాదక శక్తి వారికి చెల్లించే వేతనాలను మించి లేకున్నా కనీసం సమానంగానైనా ఉండేట్లు చూడాల్సి ఉంటుంది.

3. ప్రణాళికేతర వ్యయం ఈ మధ్యకాలంలో విపరీతంగా పెరగడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయి. సబ్సిడీల రూపంలో కోట్లాది రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. వీటిని తగ్గించడానికి ఆర్థిక మంత్రి 1991-92 బడ్జెట్‌లో ప్రతిపాదనలు చేశారు. కానీ సబ్సిడీలను ఉపసంహరించడంవల్ల రాజకీయంగా ఎన్నో సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉండటంవల్ల 1992-93 బడ్జెట్‌లో ఈ విషయంలో కొంత జాగ్రత్త వహించాల్సి వచ్చింది.

4. విదేశీ పెట్టుబడులకు సంబంధించి మన ధోరణి చాలా అననుకూలంగా ఉంటూవచ్చింది. కానీ ఆర్థికాభివృద్ధి వేగాన్ని పెంచడానికి, నూతన సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టడానికి విదేశీ పెట్టుబడుల అవసరాన్ని గుర్తించి ప్రోత్సహించాలని నిర్ణయించడమైంది. విదేశీ పెట్టుబడుల సహాయంతోనే దక్షిణకొరియా గణనీయమైన అభివృద్ధి సాధించగలిగిందని ఆ దేశాన్ని ఉదాహరణగాతీసుకొని మనదేశం కూడా విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడంలో తప్పులేదని వీరు పేర్కొంటారు.

5. చివరిగా మనదేశం నానాటికి పెరిగిపోతున్న ప్రణాళికేతర వ్యయాన్ని దేశీయ రుణాల ద్వారాకానీ లేదా లోటు ద్రవ్య విధానం ద్వారా గానీ భరిస్తూ వస్తున్నాం. పన్నుల ద్వారా లభించే రాబడి మన వ్యయానికి సరిపడకపోవడంవల్ల లోటు ద్రవ్యవిధానాన్ని అనుసరించాల్సివస్తున్నది. దీనివల్ల ద్రవ్యోల్బణఒత్తిడులు అధికమవుతూ వచ్చాయి. అందుకే నూతన విధానం ప్రభుత్వ వ్యయాన్ని గణనీయంగా తగ్గించాలని, దీనిద్వారా దేశీయ రుణభారాన్ని, లోటు ద్రవ్యాన్ని తగ్గించి ఆర్థిక వ్యవస్థను ద్రవ్యోల్బణం బారి నుంచి రక్షించదలిచిన నూతన ఆర్థిక విధానం ఆహ్వానించదగిందేనని వీరు సమర్థించడానికి ప్రయత్నించారు.

## నూతన ఆర్థిక విధానం - విమర్శ

నూతన ఆర్థిక విధానం తీవ్ర విమర్శలకు గురి అయింది. విమర్శల తీరు కింది విధంగా ఉంది

1. నూతన ఆర్థిక విధానం ద్రవ్యోల్బణం ఒత్తిడిని అరికట్టడంలో విఫలమైందనేది తీవ్రమైన విమర్శ. (IMF)కు వాగ్దానంచేసినట్లు ద్రవ్యోల్బణాన్ని 9శాతంకి తగ్గించలేకపోగా అది 1991-92 నాటికి 13శాతంకి చేరుకొంది. 1993-94లో టోకు ధరల సూచీలో 10శాతం మించిన పెరుగుదల, వినియోగదారుల ధరల సూచీలో 13 నుంచి 14శాతం పెరుగుదల

ఏర్పడ్డాయి. ఆర్థిక విధాన వైఫల్యానికి ఇంతకంటే నిదర్శనం ఏమిటని వీరు ప్రశ్నిస్తున్నారు. కానీ ప్రస్తుతం (1995లో) ద్రవ్యోల్బణంరేటు 8.49శాతం ఉన్నట్లు అధికారుల అంచనాలు తెలుపుతున్నాయి.

2. ఉపాధి విషయానికి సంబంధించి నూతన ఆర్థిక విధానం ఫలితంగా వేలాది మంది కార్మికులను పనిలోనుంచి తొలగించడం జరుగుతోందనే విమర్శ ఉంది. స్వచ్ఛంద పదవీ విరమణ పథకాన్ని అనేక ప్రభుత్వరంగ సంస్థలు అమలు చేయాలని నిర్ణయించాయి. అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేట్ రంగానికి అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నందువల్ల ఉద్యోగులు, కార్మికులు ఆందోళన చెందుతున్నారు.

3. 1991-92 నాటి విదేశీ వ్యాపారంలో కనిపించే పెరుగుదల మనదేశ ఎగుమతులు పెరగడం వల్లకాక, దిగుమతులను తగ్గించడం వల్లనే సాధ్యమైందనే విమర్శ ఉంది.

4. అన్నింటికంటే తీవ్రమైన విమర్శ భారతదేశం తన సార్వభౌమాధికారాన్ని (Sovereignty) రుణంకోసం ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యసంస్థకు ధారాదత్తంచేసిందని, దాసోహమయిందనేది. దిగుమతి సుంకాలు తగ్గించడంవల్ల అభివృద్ధి చెందిన దేశాల నుంచి చేసుకొనే దిగుమతులు గణనీయంగా పెరుగుతాయి - ముఖ్యంగా అమెరికా నుంచి. దేశ సార్వభౌమాధికారాన్ని కోల్పోతున్నామనే వాదన బహుశా రాజకీయ ఉద్దేశంతో చేస్తున్నదై ఉంటుంది. ఏది ఏమైనప్పటికీ నూతన ఆర్థిక విధానం పూర్తి ప్రభావాన్ని అంచనా వేయడానికి రెండు సంవత్సరాల కాలం సరిపోదు. విదేశీ వ్యాపారంలో మెరుగుదల కనిపించింది. ద్రవ్యోల్బణం 8.49%కి తగ్గింది. సత్ఫలితాలు రావడానికి మరికొంత సమయం పడుతుందని, పరిస్థితి తప్పక మెరుగుపడుతుందని ఆశించడం తప్ప ఈ కొద్ది కాలంలో చేయగలిగేది ఏమీలేదు.

## 2.6 ముగింపు

ఇంతవరకు స్వాతంత్ర్యానంతరం భారతదేశ ఆర్థికాభివృద్ధిలోని వివిధ దశలను పరిశీలించాం. ప్రణాళికా ప్రక్రియలో కాలానుగతంగా వచ్చిన మార్పులు, అభివృద్ధి వ్యూహంలో ప్రణాళికా కాలంలో వచ్చిన మార్పులు, వాటి ఫలితాలు, సాధించిన ప్రగతి, ప్రగతికి ఎదురైన అవరోధాలు పరిశీలించాం. భారతదేశ ఆర్థికాభివృద్ధి చరిత్రలో 1985 నుంచి నూతనశకం ఆరంభమైంది. నూతన ఆర్థిక విధానానికి శ్రీ రాజీవ్ గాంధీ హయాంలోనే అంకురార్పణ జరిగి 1991లో శ్రీ నరసింహారావు ప్రభుత్వం నూతన ఆర్థిక విధానానికి ఒక నిర్దిష్ట రూపం ఇచ్చిన విషయాలను ఈ పాఠంలో చర్చించడం జరిగింది. పరపాలనలో ఉన్న భారతదేశ ప్రగతిని, స్వాతంత్ర్యానంతరం సాధించిన ప్రగతిని తులనాత్మకంగా అధ్యయనం చేయడం సాధ్యమవుతుంది. ఆర్థికాభివృద్ధికి రాజకీయ స్వాతంత్ర్యం ఎంత అవసరమో అర్థమవుతుంది.

రచయిత

డా. ఏ.ఆర్.కె. మూర్తి

BRAOU

## 2.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I కింది ప్రశ్నలకు 40 పంక్తులలో సమాధానాలు రాయండి.**

1. ఆర్థికాభివృద్ధికున్న ఆటంకాలను తెలపండి.
2. ప్రణాళికలలో రెండో ప్రణాళిక ప్రాముఖ్యాన్ని తెలిపి, ఆ ప్రణాళికా కాలంలో సాధించిన ప్రగతిని వివరించండి.
3. వార్షిక ప్రణాళికలను ఏ కారణాలవల్ల ప్రారంభించారో వివరించండి.
4. ఐదో పంచవర్ష ప్రణాళికలోని ప్రధాన పథకాలను గురించి రాయండి.
5. నూతన ఆర్థిక విధానాన్ని గురించి చర్చించండి.

**II కింది ప్రశ్నలకు క్లుప్తంగా సమాధానాలు రాయండి.**

1. భారీ పరిశ్రమల వ్యూహం
2. వార్షిక ప్రణాళికలు
3. 20 సూత్రాల ఆర్థిక పథకం
4. కనీస అవసరాల పథకం

## 2.8 చదవదగిన పుస్తకాలు


1. S. Chakravarthy : Development Planning - The Indian Experience
2. Planning Commission : Draft Five Year Plans
3. U.N. Mehra : Economic Development of Underdeveloped Countries
4. B. Higgins : Economic Development - Principles, Problems and Policies
5. Annual Progress Reports. : Five Year Plans
6. B.M. Bhatia : India's Deepening Economic Crisis
7. Gautham Mathur : Percolation and Permeation in Egalitarian Society, Yogana, Aug. 1972
8. K.N. Raj : New Economic Policy : Economic Times, Dec. 24 and 25, 1995
9. B.B. Bhattachary : Weather Long-Term Fiscal Policy - This Countinues to Haunt us, Yojana, March 16-31, 1986
10. Ruddar Datt : India's New Economic Policy, 1987
11 Economic Survey Reports - Annual


BRAOU

## 2.9 పారిభాషిక పదాలు

| | |
|---|---|
| Capital Stock | - మూలధనరాశి |
| Entrepreneurship | - ఉద్యమిత్వం |
| Propensity to consume | - వినియోగ ప్రవృత్తి |
| Economic Infrastructure | - ఆర్థిక అవస్థాపన |
| Priorities | - ప్రాధాన్యాలు |
| Marginal | - ఉపాంత |
| Capital-Output ratio | - మూలధన-ఉత్పత్తి, నిష్పత్తి |
| Disequilibrium | - అసమతౌల్యం |
| Idle Capacity | - అనుపయోగ (ఉత్పాదక) శక్తి |
| Unbalanced growth | - అసంతులిత వృద్ధి |
| Leading sector | - పురోగామి రంగం |
| Strategy | - వ్యూహం |
| Crisis | - సంక్షోభం |
| Self-Reliance | - స్వావలంబన |
| Galloping inflation | - పరుగులు వారే ద్రవ్యోల్బణం |
| Minimum Needs Programme | - కనీస అవసరాల పథకం |
| Capital formation | - మూలధన కల్పన |
| Cost efficiency | - వ్యయసామర్థ్యం |
| Balanced Regional development | - సంతులిత ప్రాంతీయాభివృద్ధి |
| Heavy Industries | - భారీ పరిశ్రమలు |
| Reproduction rate | - పునరుత్పత్తి రేటు |

BRAOU

# భాగం - 3 : జాతీయాదాయం-నిర్మాణగతమైన మార్పులు

విషయ క్రమం


3.0 లక్ష్యాలు

3.1 పరిచయం

3.2 స్వాతంత్ర్యానికి పూర్వకాలంలో జరిగిన ప్రయత్నాలు

3.3 స్వాతంత్ర్యానంతరం జరిగిన కృషి

3.4 జాతీయాదాయం పెరుగుదల - ప్రణాళికా కాలంలోని ధోరణులు

3.5 తలసరి ఆదాయం పెరుగుదల ధోరణులు

3.5.1 అల్పాభివృద్ధికి కారణాలు

3.6 జాతీయాదాయం-వివిధరంగాల వాటా

3.7 జాతీయాదాయం-ప్రభుత్వరంగం వాటా

3.8 ఆదాయ, సంపదల పంపిణీ

3.8.1 వైయక్తిక ఆదాయ పంపకం

3.8.2 పారిశ్రామిక సంపద పంపిణీ

3.9 భారతదేశంలో జాతీయాదాయం అంచనాలు-లోపాలు

3.10 ముగింపు

3.11 నమూనా పరీక్షా ప్రశ్నలు

3.12 చదవదగిన పుస్తకాలు

3.13 పారిభాషిక పదాలు


## 3.0 లక్ష్యాలు

BRAOU

ఆర్థికాభివృద్ధికి సంబంధించిన వివిధాంశాలను అర్థం చేసుకోవడానికి సహాయపడే సాధనాలలో ఒక్కటైన జాతీయాదాయం, దానిలో కాలానుగతంగా కలిగిన మార్పులను విద్యార్థులకు తెలియజెయ్యడం ఈ పాఠం ప్రధానోద్దేశం.

## 3.1 పరిచయం

ఆర్థికాభివృద్ధికి సంబంధించిన వివిధాంశాలను అర్థం చేసుకోవడానికి జాతీయాదాయపు అంచనాలు ఉపయోగకరమైన గణాంకసాధనం. జాతీయాదాయంలో పెరుగుదల సాధించడం కోసమే వివిధ దేశాలు అనేక ఆర్థిక కార్యకలాపాలు కొనసాగిస్తూ ఉంటాయి. వస్తువులు, సేవలు, దాని నిజస్వరూపం కావడంవల్ల జాతీయాదాయం సమాజంలోని ప్రజల ఆర్థిక సంక్షేమాన్ని, జీవన ప్రమాణాన్ని తెలుపుతుంది. అభివృద్ధి ధోరణి ఎట్లాఉంది. ఏరంగంలో ఎంత ఆదాయం ఉత్పన్నమవుతున్నది తెలుసుకొంటే ఆర్థిక వ్యవస్థలోని లోపాలు, వాటి నివారణకు అనుసరించవలసిన విధానాలను నిర్ణయించడం సులభమవుతుంది.

ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధికి కృషిచేస్తున్నప్పుడు జాతీయాదాయపు అంచనాలు మరింత ప్రాధాన్యం వహిస్తాయి. ప్రణాళికలు రూపొందించడానికి, అభివృద్ధి లక్ష్యాలు నిర్దేశించడానికి ఈ అంచనాలు సహాయకారిగా ఉంటాయి. ప్రణాళికలు కేవలం అభివృద్ధి కార్యక్రమాలను స్పష్టపరచడమేకాకుండా ఆర్థికవ్యవస్థ అంతటికీ సంబంధించిన ఆదాయం, వినియోగం, పొదుపు, పెట్టుబడి మొదలైన అంశాలను పరిశీలించాల్సి ఉంటుంది.

కాబట్టి జాతీయాదాయం తాలూకుసరైన అంచనాలు ఎక్కువ వివరాలతో అందుబాటులో ఉండటం అత్యావశ్యకమని చెప్పవచ్చు.

ఇంతటి ప్రాధాన్యమున్న జాతీయాదాయం అంచనాలు తయారుచేయడానికి భారతదేశంలో ఎలాంటి ప్రయత్నాలు జరిగాయి? జాతీయాదాయం అంచనాల చరిత్రలో రెండు ప్రధాన ఘట్టాలను గుర్తించవచ్చు. 1. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగిన ప్రయత్నాలు 2. స్వాతంత్ర్యానంతరం ప్రారంభించి కొనసాగిస్తున్న కృషి మొదట స్వాతంత్ర్యానికి పూర్వం జరిగిన కృషిని క్లుప్తంగా తెలుసుకొని, స్వాతంత్ర్యానంతర కాలం- అంటే ప్రణాళికా యుగం ప్రారంభమైన నాటి నుంచి కొనసాగుతున్న కృషిని పరిశీలిద్దాం.

## 3.2 స్వాతంత్ర్యానికి పూర్వకాలంలో జరిగిన ప్రయత్నాలు

స్వాతంత్ర్యానికి ముందు భారతదేశంలో సరిఅయిన గణాంక వివరాలు అందుబాటులు ఉండేవికావు. ప్రభుత్వం జాతీయాదాయాన్ని అంచనా వేయడానికి ఎలాంటి ప్రయత్నంచేయలేదు. కాని కొందరు వ్యక్తులు స్వతంత్రంగా జాతీయాదాయాన్ని మదింపుచేయడానికి, ప్రజల జీవన ప్రమాణాన్ని అంచనా వేయడానికి ప్రయత్నించారు. అలాంటి వారిలో దాదాభాయ్ నౌరోజీ ప్రథముడు. ఈయన 1867-70 సం.రాల కాలంలో జాతీయాదాయాన్ని మదింపుచేశాడు. తరవాత చాలామంది ఇలాంటి ప్రయత్నంచేశారు. వాళ్ళలో ఫిండ్లేషిర్రాస్ (Findly Shirras), వాడియా (Wadia), జోషి(Joshi), కర్జన్ (Curzon)లు ముఖ్యంగా పేర్కొనదగిన వారు. వారు కట్టిన అంచనాల వివరాలను పట్టిక 3.1లో చూపడమైంది.

**పట్టిక - 3.1 జాతీయాదాయ పట్టిక**

| పేరు | సంవత్సరం | తలసరి ఆదాయం | (రూ. కోట్లలో) |
|---|---|---|---|
| 1. | దాదాభాయ్ నౌరోజీ | 1867-70 | 20-0-0 |
| 2. | లార్డ క్రోమర్‌బార్‌బర్ | 1882 | 27-0-0 |
| 3. | డిగ్బీ | 1898-99 | 17-8-5 |
| 4. | లార్డ్ కర్జన్ | 1900 | 30-0-0 |
| 5. | వాడియా, జోషి | 1913-14 | 44-5-6 |
| 6. | షా, కబట్టా | యుద్ధకాలం తరవాత | 38-0-0 |
| 7. | ఫిండ్లే షిర్రాస్ | 1921 | 107-0-0 |
| 8. | సైమన్ కమీషన్ | 1929 | 116-0-0 |
| 9. | డా. వి.కె.ఆర్.వి. రావు | 1931-32 | 65-0-0 |
| 10. | సర్‌జేమ్స్ గ్రిగ్ | 1937-38 | 56-0-0 |
| 11. | డా.వి.కె.ఆర్.వి రావు | 1942-43 | 114-0-0 |

BRAOU

పైన పేర్కొన్న అంచనాలు వారు తీసుకొన్న ప్రమేయాల ఆధారంగా వేసినటు వంటివి. అందువల్ల అవి సరి అయిన అంచనాలు కావు. అంతేకాక వీరు తమ అంచనాలను ఎక్కువగా వ్యవసాయ రంగ గణాంక వివరాల ఆధారంగా తయారు చేశారు. వీరు పరిగణనలోకి తీసుకొన్న వస్తువులలో కూడా తేడా కనిపిస్తుంది. వీరి అంచనాలు శాస్త్రీయ పద్ధతిలో విశ్వసించదగ్గ గణాంక వివరాల ఆధారంతో తయారుచేసినవి కావని, అందువల్ల ఇవి సరిఅయిన అంచనాలు కావని నిర్ధారించి స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వం జాతీయాదాయ గణనకు ప్రయత్నాలు ప్రారంభించింది.

## 3.3 స్వాతంత్ర్యానంతరం జరిగిన కృషి

శాస్త్రీయమైన జాతీయాదాయపు అంచనాల ఆవశ్యకాన్ని గుర్తించి భారత ప్రభుత్వం 1949లో ఒక జాతీయాదాయ సంఘాన్ని నియమించింది. ఈ సంఘంవారు ఉత్పత్తి, ఆదాయపద్ధతులను వేళవించి జాతీయాదాయం 1948-49లో రూ. 8,650 కోట్లు, 1949-50లో రూ. 8,820 కోట్లు, 1950-51లో రూ. 8,500 కోట్లు అని తేల్చింది. ఆ తరవాత జాతీయాదాయన్ని గణించే బాధ్యతను కేంద్రగణాంక సంస్థ (Central Statistical Organisation - CSO) లోని జాతీయాదాయ విభాగానికి అప్పగించడం జరిగింది. ఈ సంస్థ ప్రతి సంవత్సరం జాతీయాదాయం, తలసరి ఆదాయాలను మదింపు చేస్తున్నది. ఈ విభాగం తయారుచేసే అంచనాను పరిశీలిస్తే జాతీయాదాయంలో జరుగుతూ వస్తున్న మార్పులు స్పష్టమవుతాయి.

భారతదేశం గతం 45 సంవత్సరాల నుంచి అమలుపరుస్తున్న పంచవర్ష ప్రణాళికల ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి జాతీయాదాయంలోని ధోరణులను, దాని నిర్మితిని విశ్లేషించడం ఎంతైనా అవసరం.

జాతీయ, తలసరి ఆదాయాలను ప్రస్తుత ధరలలో అంచనావేయడం జరిగింది. కానీ ప్రస్తుత ధరలలో అంచనా వేసిన జాతీయాదాయం ఆర్థికవ్యవస్థ అసలైన పెరుగుదలను ఏమాత్రం సూచించదు. కారణం-ప్రస్తుత ధరలు రెండు ప్రధాన అంశాల ప్రభావానికి గురిఅయి ఉంటాయి. 1. వాస్తవ వస్తుసేవల ఉత్పత్తిలో పెరుగుదల 2. ధరలోని పెరుగుదల. మొదటి అంశం ప్రభావం వల్ల జాతీయాదాయంలో వృద్ధి ఏర్పడితే దాన్ని వాస్తవమైన పెరుగుదలగా భావించవచ్చు. అదే రెండో అంశం కారణంగా జాతీయాదాయంలో పెరుగుదల కనిపిస్తే జాతీయాదాయం అంచనాలు ద్రవ్యోల్బణ ప్రభావితమైనవని చెప్పకతప్పదు. ఇవి మనలను తప్పుదారి పట్టించే, అవాస్తవమైన పరిస్థితిని సూచిస్తాయి. ఈ కారణంవల్లనే జాతీయాదాయాన్ని స్థిరమైన ధరల (Constant Prices)కు కుదించి అంచనావేయడం జరుగుతుంది. అయినా జనాభా పెరుగుదల ప్రభావం ఈ రకమైన అంచనాలలో కూడా ప్రతిబింబించదు. అందువల్ల జాతీయ తలసరి ఆదాయాన్ని (National Per capita income) లెక్కకడతారు. దీనిలో జనాభా పెరుగుదల ప్రభావం కూడా ప్రతిబింబితమవుతుంది. స్థిరమైన ధరలలో నికర జాతీయోత్పాదనను (NNP) అంచనా వేయడంవల్ల, దేశంలో ఉత్పాదక కృషిలో నికరంగా ఎంత పెరుగుదల ఏర్పడింది, నిలకడైన ధరలలో తలసరి ఆదాయాన్ని అంచనా వేయడంవల్ల ప్రజల జీవన ప్రమాణం (Standard of Living)లో ఎంతమార్పు వచ్చింది సూచితమవుతుంది.

ఇప్పుడు నికర జాతీయోత్పాదనలో, తలసరి ఆదాయంలో వివిధకాలాలలో జరిగిన వృద్ధిని 1980-81 ధరలలోను, ప్రస్తుత ధరలలోను అంచనా వేసిన వివరాలను పట్టిక 3.2 ద్వారా తెలుసుకొందాం.

B R A O U

పట్టిక - 3.2 కారకాల వ్యయం దృష్ట్యా నికర జాతీయోత్పాదన, తలసరి జాతీయోత్పాదన (రూ. కోట్లలో)

| సంవత్సరాలు | 1980-81 ధరలలో | | ప్రస్తుత ధరలలో | |
|---|---|---|---|---|
| | NNP | Per capita NNP | NNP | Per Capita NNP |
| 1950-51 | 40,454 | 1,127 | 8,525 | 238 |
| 1960-61 | 58,602 | 1,350 | 14,160 | 326 |
| 1970-71 | 82,211 | 1,520 | 36,362 | 672 |
| 1980-81 | 110,848 | 1,627 | 110,848 | 1,627 |
| 1984-85 | 133,972 | 1,813 | 184,273 | 2,494 |
| 1990-91 | 1,85,683 | 2,213 | 416,495 | 4,964 |
| 1991-92 | 185,503 | 2.167 | 477,868 | 5,583 |
| 1992-93 | 193,222 | 2,216 | 544,938 | 6,249 |
| **RATES OF GROWTH** | | | | |
| 1950-51 టు 1960-61 | 3,8 | 1,8 | 5.2 | 3.2 |
| 1960-61 టు 1970-71 | 3.4 | 1.2 | 9.9 | 7.5 |
| 1970-71 టు 1980-81 | 3.0 | 0.7 | 11.7 | 9.2 |
| 1980-81 టు 1990-91 | 5.3 | 3.1 | 13.6 | 11.3 |
| 1950-51 టు 1980-81 | 3.4 | 1.2 | 8.9 | 6.6 |

Source: Data obtained from National Accounts Statistics (New Series) 1950-51) to 1979-81 (1989) and Economic Survey (1993-94) Growth rates have been computed.

## 3.4 జాతీయాదాయం పెరుగుదల-ప్రణాళికా కాలంలోని ధోరణులు

మనదేశంలో ప్రణాళికా యుగం ప్రారంభమైనప్పటి నుంచి జాతీయ, తలసరి ఆదాయాలు ఏవిధంగా వృద్ధి చెందింది తెలుసుకొంటే మనదేశ ఆర్థికాభివృద్ధి తీరు, దిశలు స్పష్టంగా తెలుస్తాయి. దేశ ప్రజల ఆర్థిక స్థితిగతులు ఒక ప్రణాళిక నుంచి మరో ప్రణాళికకు మెరుగుపడ్డాయి, ఎదుగుబొదుగులేకుండా స్తబ్దంగా ఉన్నాయి తెలుసుకోవచ్చు. మన కృషి ఆశించిన ఫలితాలు ఇచ్చిందా లేదా తెలుస్తుంది. కింది పట్టికలో మొదటి 7 పంచవర్ష ప్రణాళికల కాలంలో జాతీయ, తలసరిఆదాయాల వృద్ధిలోని ధోరణులను తెలిపే వివరాలు చూడవచ్చు.

BRAOU

### పట్టిక - 3.3 జాతీయ, తలసరి ఆదాయ వృద్ధిరేటు (కాంపౌండ్) - ప్రణాళికల వారీగా

| ప్రణాళికా కాలం | జాతీయాదాయం | | తలసరి ఆదాయం | |
|---|---|---|---|---|
| | లక్ష్యంగా పెట్టుకొన్న పెరుగుదల రేటు | వాస్తవమైన వృద్ధి రేటు | లక్ష్యంగా పెట్టుకొన్న పెరుగుదల రేటు | వాస్తవమైన వృద్ధి రేటు |
| మొదటి పంచవర్ష ప్రణాళిక (1950-51) | 2.1 | 3.6 | 0.9 | 1.2 |
| రెండో పంచవర్ష ప్రణాళిక (1956-61) | 4.5 | 4.0 | 3.3 | 2.0 |
| మూడో పంచవర్ష ప్రణాళిక (1961-66) | 5.6 | 2.2 | 3.2 | 0.2 |
| వార్షిక ప్రణాళికలు (1966-69) | - | 4.2 | NA | 2.0 |
| నాలుగో పంచవర్ష ప్రణాళిక (1969-74) | 5.7 | 3.3 | - | 1.0 |
| ఐదో పంచవర్ష ప్రణాళిక (1974-78) | 5.4 | 3.6 | - | 1.5 |
| ఆరో పంచవర్ష ప్రణాళిక (1980-85) | 5.2 | 5.2 | 3.5 | 2.7 |
| ఏడో పంచవర్ష ప్రణాళిక (1985-90) | 5.0 | Likely to exceed 50% during the First Year (1988-89) | 2.3 | - |

Source: CSO, Govt. of India and Plan Documents.

పట్టికను 3.3 పరిశీలిస్తే ఏడు పంచవర్ష ప్రణాళికల కాలంలో మన ఆర్థిక వ్యవస్థలో జరిగిన అభివృద్ధి తీరుతెన్నులు స్పష్టమవుతాయి. ఈ పట్టికవల్ల తెలిసే విషయాలను సంక్షిప్తంగా కిందివిధంగా పేర్కొన వచ్చు. ఇప్పుడు ఒక్కొక ప్రణాళికా కాలంలోజరిగిన అభివృద్ధిని పరిశీలిద్దాం.

మొదటి, ఆరోప్రణాళికలను మినహాయిస్తే, మిగిలిన అన్ని ప్రణాళికల కాలంలోను లక్ష్యాలను సాధించడం జరగలేదనే విషయం స్పష్టమవుతుంది. మొదటి ప్రణాళిక కాలంలో లక్ష్యంగా నిర్ణయించి 2.1 శాతాన్ని మించి 3.4 శాతం వృద్ధి సాధించడం జరిగింది. ఇది నిజంగా ఆశాజనకమైన విజయమేనని భావించడమైంది. చేసిన కృషికి తోడు రెండు పంటకాలాల్లో మంచి ఫలసాయం సాధించగలగడం, మనదగ్గరున్న స్టెర్లింగ్ నిల్వల ఫలితంగా ఇంతటి వృద్ధి సాధ్యమయిందనే వాస్తవాన్ని మరవకూడదు. ఈ కాలంలో మనవిదేశీ వ్యాపార శేషం తగినంతగా ఉండటం, ముడి పదార్థాలు పుష్కలంగా లభించడం కూడా ఈ పరిస్థితికి ప్రధాన కారణాలుగా పేర్కొవచ్చు. ఇన్ని ప్రణాళికలు అమలు చేసి ఇంతటి భారీ కృషి జరుగుతున్నప్పటికీ ఈనాటికి కూడా వ్యవసాయం ప్రకృతి దయాదాక్షిణ్యాలపైనే ప్రధానంగా ఆధారపడుతూ వస్తున్నది. మొదటి ప్రణాళికలో దృష్టి ప్రధానంగా వ్యవసాయ రంగంపైనే కేంద్రీకరించడం జరిగింది. దీని ఫలితంగా స్థూల జాతీయోత్పత్తి లో (GDP) గణనీయమైన వృద్ధి సాధ్యమయింది. బ్రిటిష్ పాలనా కాలంలోని ఆర్థిక పరిస్థితితో పోల్చిచూసినప్పుడు మొదటి

పంచవర్ష ప్రణాళికాంతానికి దేశం సాధించిన ప్రగతి ప్రశంసనీయంగానే ఉందనేది నిర్వివాదాంశం. చేయాల్సిన కృషి మరింతో ఉన్న విషయం విస్మరించకుండా తరవాతి ప్రణాళికలలో కృషిని ముమ్మరం చేయడం జరిగింది.

భారీ పరిశ్రమలకు ప్రాధాన్య మిస్తూ తయారుచేసిన రెండో ప్రణాళికలో జాతీయాదాయం విషయంలో వృద్ధిరేటు 2.5శాతం లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది. అంతేకాక ప్రజల జీవన ప్రమాణాన్ని గణనీయంగా పెంచగలమని ప్రకటించడం కూడా జరిగింది. కానీ వాస్తవంగా సాధించిన వృద్ధిరేటు 21.4 శాతంలేదా సాలీనా 4 శాతం వృద్ధిని మాత్రమే. ఈ వృద్ధి కూడా ప్రణాళికా కాలం అంతా సమానంగా లేదు. ప్రణాళిక మొదటి సంవత్సరంలో సాధించిన వృద్ధి రేటు 5 శాతంగా 1958-59లో అది బాగా తగ్గిపోయింది. దీనికి కారణం ఆకాలంలో పంటలు బాగా పండకపోవడమేనని పేర్కొనడం జరిగింది. తరవాతి కాలంలో కొంత వరకు కోలుకోవడం జరిగింది. మంచి పంటలు పండటమే దీనికి కారణంగా పేర్కొవచ్చు. దీన్ని బట్టిచూస్తే ఈ ప్రణాళికా కాలంలో సాలుసరి వృద్ధి నిలకడగా లేదనే అంశం స్పష్టమవుతుంది.

మూడో ప్రణాళిక రెండో ప్రణాళికా కాలంలో ప్రారంభించిన అనేక ప్రాజెక్టులను విస్తరించడం, పూర్తి చేయడం, కొత్తవాటిని ప్రారంభించడంపై దృష్టిని కేంద్రీకరించింది. ఈ ప్రణాళికాంతానికి జాతీయాదాయంలోని వృద్ధి 30 శాతం ఉంటుందని అంచనా వేయడం జరిగింది. కానీ మొదటి మూడు సంవత్సరాలలో పెరుగుదల కేవలం 10 శాతం మాత్రమే. ఇది చాలా నిరాశకలిగించింది. మూలధన-ఉత్పత్తి నిష్పత్తి (Capital - Output ratio) అనుకూలంగా ఉన్నందువల్ల ఉత్పాదనలో పెరుగుదల మందకొడిగా సాగింది. నాలుగో సంవత్సరంలో 8 శాతం వృద్ధిరేటు సాధించగలిగాం. 1965-66లో సంభవించిన దుర్భిక్ష పరిస్థితి కారణంగా ఐదో సంవత్సరంలో వృద్ధిరేటు పడిపోయింది. మొత్తం మీద ఈ ప్రణాళికాంతానికి సాధించగలిగిన వృద్ధి కేవలం 2.2 శాతం మాత్రమే. ఇది కేవలం జనాభా పెరుగుదలకు సరిసమానంగా ఉంది. కింది పట్టికలోని వివరాలు మూడో ప్రణాళికా కాలంలో జరిగిన వృద్ధిని తెలియజేస్తాయి.

**పట్టిక - 3.4 మూడో ప్రణాళికా కాలంలో సాధించిన వృద్ధి రేటు (శాతంలో)**

| సంవత్సరం | వృద్ధిరేటు శాతం |
|---|---|
| 1961-62 | 2.7 |
| 1962-63 | 1.9 |
| 1963-64 | 5.0 |
| 1964-65 | 7.7 |
| 1965-66 | 3.7 |
| 1961-66 | 2.2 |

మూడో ప్రణాళిక తరవాత నాలుగో ప్రణాళిక ప్రారంభం కాకుండా 3 వార్షిక ప్రణాళికలను అమలు చేయడం జరిగిన విషయం మీకు తెలిసిందే. దీనికి కారణం మూడో ప్రణాళిక విజయవంతం కాకపోవడమేనని విషయం నిర్వివాదాంశం. ఈ ప్రణాళికా కాలంలో ఆర్థిక వ్యవస్థలోని వివిధరంగాలలో అనుకొన్న ప్రగతి సాధించ

BRAOU

లేక పోవడంవల్ల దేశంలో ద్రవ్యోల్బణ పరిస్థితి తీవ్రరూపం దాల్చింది. అదే వార్షిక ప్రణాళికల కాలంలో ప్రభుత్వ వ్యయాన్ని బాగా తగ్గించివేయడం వల్ల ఆర్థిక వ్యవస్థలో మాంద్య పరిస్థితులు ఏర్పడ్డాయి. మూడో ప్రణాళిక తరవాతి రెండు సంవత్సరాలలో ఏర్పడిన అనావృష్టివల్ల ప్రణాళికా కృషి ఫలితాలు దెబ్బతిన్నాయి. ఈ కాలంలోని వృద్ధిరేట్లు నిరాశాజనకంగాను, లక్ష్యాలకంటే అతితక్కువగాను ఉన్నాయి.

నాలుగో పంచవర్ష ప్రణాళికాకాలంలో జాతీయాదాయంలో లక్ష్యంగా పెట్టుకొన్న 5.7 శాతం వృద్ధికి బదులు 3.3 శాతం మాత్రమే సాధించడం జరిగింది. దీనికి కారణం-ఉత్పత్తి శక్తిని తక్కువగా వినియోగించడం వల్ల ఉత్పత్తిస్థాయి పడిపోవడం, సాధారణ ధరలలో కనీవినీ ఎరుగని పెరుగుదల అనిచెప్పవచ్చు. రెండు, మూడు ప్రణాళికలవల్ల గడించిన అనుభవం ఆధారంగా ఈ ప్రణాళికా కాలంలో సాలుసరి జాతీయాదాయాభివృద్ధి ఒడుదుడుకులకులోనై అనిశ్చితంగా ఉంది. ఈ అంశాన్ని పట్టిక 3 స్పష్టం చేస్తుంది.

**పట్టిక - 3.5 నాలుగో ప్రణాళికా కాలం - జాతీయాదాయం వృద్ధి రేటు (శాతంలో)**

| సంవత్సరం | వృద్ధిరేటు |
|---|---|
| 1969-70 | 5.2 |
| 1970-71 | 4.2 |
| 1971-72 | 1.4 |
| 1972-73 | 1.4 |
| 1973-74 | 5.3 |
| 1969-74 | 3.3 |

స్థిరత్వంతో కూడిన వృద్ధి (Growth with stability) అనే లక్ష్యాన్ని సాధించడంలో విజయం పొందలేదని, ఆ లక్ష్యం ఒక కలగానే మిగిలిపోయిందని చెప్పక తప్పదు.

ఐదో ప్రణాళికా కాలంలో జాతీయాదాయంలో 5.4 శాతం వృద్ధి లక్ష్యంకాగా సాధించిన వృద్ధిరేటు 4.4 శాతం మాత్రమే. తలసరి ఆదాయంలో 2.3 శాతం పెరుగుదల మాత్రమే సాధ్యమైంది. ఆచార్యులు దండేకర్, మిన్‌హాస్‌లు ఈ ప్రణాళికా లక్ష్యం ఏకపక్షంగాను, రాజకీయ ప్రయోజనాల వల్ల ప్రేరితమైందిగాను విమర్శించారు. ఈ ప్రణాళికను అనుకొన్న దానికంటే ఒక సంవత్సరం ముందుగానే (1977-78)లోనే ముగించినట్లు ప్రకటించారు. ఇంతకు ముందు ప్రణాళికల కాలంలో మాదిరిగానే వృద్ధిరేటు నిలకడగా లేదు. 1974-75 జాతీయాదాయంలో 1.55 పెరుగుదల సాధ్యంకాగా 1975-76లో 10% పెరుగుదల సాధించడం జరిగింది. 1977-78లో 8.9 శాతం సాధించడమైంది.

ఆరో ప్రణాళికా కాలంలోనే అనుకొన్నట్లు 5.2 శాతం వృద్ధిరేటును సాధించడం జరిగిందని చెప్పవచ్చు. పట్టిక 3.6ను పరిశీలించండి.

B R A O U

**పట్టిక - 3.6 6వ ప్రణాళిక కాలంలో జాతీయాదాయం కాంపౌండ్ వృద్ధిరేటు**

| రంగం | 6వ ప్రణాళిక లక్ష్యం | అంచనావేసిన వాస్తవాలు (1979-80 నుంచి 1984-85) |
|---|---|---|
| వ్యవసాయం | 3.8 | 4.3 |
| ఖనిజాలు, ఉత్పత్తి | 6.9 | 3.7 |
| ఇతర రంగాలు | 5.5 | 6.6 |
| మొత్తం వృద్ధిరేటు | 5.2 | 5.2 |

మూలం : Seventh Five Year Plan Document

5.2 శాతం సాలుసరి వృద్ధిరేటు సాధించడానికి తోడ్పడిన పరిస్థితులు : వ్యవసాయ రంగంలో ప్రశంసనీయమైన కృషి, సేవల రంగంలో జరిగిన శీఘ్ర పురోగతి. కానీ నిరాశాజనకమైన పరిస్థితి ఖనిజాలు, పారిశ్రామిక ఉత్పత్తుల విషయంలో కనిపిస్తుంది. ఈ రంగంలో లక్ష్యాలలో దాదాపు 50 శాతం కూడా సాధించడం జరగలేదు. దీనికి ముఖ్యమైన కారణం మౌలిక పరిశ్రమలైన ఉక్కు, ఎరువులు, సిమెంట్, జౌళులలో ప్రగతి మందకొడిగా సాగడం. మరోముఖ్యాంశ: ఇన్ని ప్రణాళికలు అమలు జరిగినప్పటికీ మన దేశపు జాతీయాదాయం పెరుగుదల మంచి ఋతుపవనాలపైనే ఆధారపడి ఉండటాన్ని గమనించదగ్గ అంశంగా కొనసాగడం, ప్రణాళికాబద్ధ కృషి ఎంత జరుగుతున్నా పారిశ్రామిక రంగం వెనకబడి పోవడం. ఈ పరిస్థితి మన ప్రణాళికా ప్రక్రియ విశ్వసనీయతను సవాలు చేసేదిగా ఉందని చెబితే అతిశయోక్తికాదు. ఆరో ప్రణాళికా కాలంలో జాతీయాదాయంలో సాలుసరి వృద్ధి రేటు వివరాలను కింది పట్టికలో చూడ వచ్చు.

**పట్టిక - 3.7 ఆరో ప్రణాళికా కాలం - జాతీయాదాయపు సాలుసరి వృద్ధిరేటు (1970-71 నాటి ధరంలో)**

| సంవత్సరం | వృద్ధిరేటు |
|---|---|
| 1980-81 | 7.4 |
| 1981-82 | 5.3 |
| 1982-83 | 2.4 |
| 1983-84 | 8.1 |
| 1984-85 | 3.5 |
| మొత్తంమీద వృద్ధిరేటు | 5.2 |

1985-86లో ప్రారంభమైన ఏడో పంచవర్ష ప్రణాళిక జాతీయాదాయానికి సంబంధించి 5 శాతం (వార్షిక) వృద్ధిసాధించాలని లక్ష్యంగా నిర్ణయించింది. (1985-90). ప్రణాళిక మొదటి సంవత్సరంలో సాధించిన వృద్ధిరేటు 5% తరవాత సంవత్సరంలోని వృద్ధిరేటు 3.8%. 1987-88లో తీవ్రదుర్భిక్ష పరిస్థితి ఏర్పడిన కారణంగా ఈ విధమైన తగ్గుదల కనిపిస్తుందని చెప్పడం జరిగింది. దుర్భిక్ష పరిస్థితులున్నా మొత్తం ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు 3 శాతంగా నమోదయింది. దీనికి ముఖ్యకారణం పారిశ్రామిక వృద్ధి సంతృప్తికరంగా సాగడమేనని భావించవచ్చు. ఆర్థిక సర్వేక్షణ (1989-90) లెక్కల ప్రకారం 1988-89లో వృద్ధిరేటు 10.6 శాతం సాధించగల

BRAOU

స్వావంత ఆర్థిక వ్యవస్థకు కలిగిందని, గణనీయమైన ప్రగతిని సాధించగలదని ఆశించడమైంది. దీనివల్ల జాతీయాదాయంలో అనుకొన్నట్లు 5 శాతం వృద్ధి సాధించడం తథ్యమని ప్రకటించింది ప్రభుత్వం. అనుకొన్నట్లుగానే ఈ ప్రణాళికాంతానికి నికర జాతీయోత్పాదనలో సగటు వృద్ధిరేటు 5.4 శాతంగా నమోదు అయింది.

పై చర్చను పరిశీలించి చూస్తే వివిధ ప్రణాళికలలో శీఘ్ర అభివృద్ధికి తీవ్రమైన కృషిచేసినప్పటికీ ప్రణాళికల కాలంలో అన్ని సం.రాలలో సగటు వృద్ధిరేటు సమానంగా లేదని స్పష్టమవుతుంది. దీనికి ప్రధాన కారణం వాతావరణ పరిస్థితులు అనుకూలించక పోవడం, దేశంలో దుర్భిక్ష పరిస్థితులు నెలకొనడం, వ్యవసాయరంగంపైనే మన జాతీయోత్పాదన అంతా ఆధారపడటం అని అర్థమవుతుంది.

## 3.5 తలసరి ఆదాయం పెరుగుదల ధోరణులు

బ్రిటిష్ పాలనలో మన దేశం విదేశీ దోపిడీకి గురిఅయి ఆర్థికంగా ఎదుగుబొదుగు లేకుండా ఉండిపోయిన విషయం గురించి మొదటి పఠంలో తెలుసుకొని ఉన్నారు. స్వాతంత్ర్యం తరవాత భారత ప్రభుత్వ ప్రణాళికాబద్ధ ఆర్థికాభివృద్ధికి కృషిచేయడం, జాతీయాభివృద్ధి సాధించడం గురించి రెండో పాఠంలో చదివారు. ప్రణాళికల అమలువల్ల సాధించిన అభివృద్ధి ఫలితాలు ప్రజలకు తగినంతగా అందకపోవడానికి దురదృష్టవశాత్తు మనదేశ జనాభా అదుపు, ఆటంకం లేకుండా పెరిగిపోవడమేనని చెప్పాల్సిఉంటుంది.

ఆర్థికాభివృద్ధికి ప్రధాన సూచిక దేశ ప్రజల తలసరి ఆదాయంలో పెరుగుదల, మెరుగుపడిన జీవన ప్రమాణస్థాయిలేనని కచ్చితంగా చెప్పవచ్చు. కొంతమేరకు వివిధవర్గప్రజల మధ్య ఆదాయ, సంపదల విషయంలో అసమానతలు ఉండటం సహజం. ఈ అసమానతలు సమర్థనీయమైన స్థాయిలో ఉండేట్లు చూడం ప్రభుత్వం బాధ్యత. జాతీయాదాయంలో పెరుగుదల ఆర్థికాభివృద్ధికి సూచికంగా తీసుకోవచ్చు. కానీ పెరిగిన ఆదాయమంతా అతిత్వరగా పెరుగుతున్న జనాభా హరించివేయడంవల్ల తలసరి ఆదాయం తగినంతగా పెరగదు. ఆర్థికాభివృద్ధి అంటే తలసరి ఆదాయం దీర్ఘకాలం అభివృద్ధి సాధించడమేనని ఆర్థికవేత్తల అభిప్రాయం. గడిచిన 45 సంవత్సరాలలో 7 పంచవర్ష ప్రణాళికలు 3 వార్షిక ప్రణాళికలు అమలు జరిగాయి. వివిధ అభివృద్ధి పథకాలు ప్రారంభించి పూర్తిచేయడం జరిగింది. ప్రస్తుతం 8వ పంచవర్ష ప్రణాళిక అమలులో ఉంది. ఈ ప్రణాళికా యుగంలో జాతీయాదాయంలో ఏర్పడిన పెరుగుదలను గురించి ఇంతకు క్రితం చర్చించాం. ఇప్పుడు ప్రణాళికల కాలంలో తలసరి ఆదాయంలో కలిగిన మార్పులను తెలుసుకొందాం.

గడిచిన 4 దశాబ్దాలలో భారతదేశంలో తలసరి ఆదాయం పెరుగుదల నిలకడగాను, నిరవధికంగాను లేదనే చెప్పాలి. జాతీయాదాయం పెరుగుదల మాదిరిగానే తలసరి ఆదాయం కూడా మొదటి 6 పంచ వర్ష ప్రణాళికల కాలంలో తలసరి ఆదాయం పెరుగుదలలో ఒడుదుడుకులు కనిపిస్తాయి. (3.4లోని పట్టికను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది).1977 నాటికి జాతీయ తలసరి ఆదాయాన్ని రెండింతలు చేయాలనేది లక్ష్యమని ప్రణాళికా సంఘం తన రెండో ప్రణాళికలో పేర్కొంది. కానీ ఇది ఒక కలగానే మిగిలింది. 1950-51, 1985-86 మధ్యకాలంలో తలసరి ఆదాయం 71 శాతం పెరిగింది. రూ. 466 నుంచి రూ. 795 (1970-71 ధరలలో) గడిచిన 35 సంవత్సరాలలో తలసరి ఆదాయపు కంపౌండ్ వృద్ధిరేటు కేవలం 1.55 శాతం మాత్రంగానే ఉంది.

BRAOU

1975 నుంచి కొంత మెరుగుదల కనిపించింది. 1975-76లో నమోదయిన పెరుగుదల 7.5 శాతం, 1977-88లో 6.5 శాతం, 1980-81లో 5 శాతం, 1983-84లో 5.9 శాతం, 1991-92లో 5.4 శాతం వృద్ధి ఏర్పడింది. వాటిని గుర్తించినప్పుడే విధాన నిర్ణయాలలో తగిన మార్పులుచేసి, అనువైన అభివృద్ధి వ్యూహాన్ని రూపొందించి అనుసరించడానికి వీలవుతుంది. ఇప్పుడు ఇంత అల్పంగా జాతీయ తలసరి ఆదాయాలు పెరగడానికున్న కారణాంశాలను గుర్తిద్దాం.

## 3.5.1 అల్పాభివృద్ధికి కారణాలు

అల్పాభివృద్ధికి రెండు అంశాలను ప్రధాన కారణాలుగా కొందరు గుర్తించారు. అవి:

1. బాహ్యమైన కారణాలు

2. ప్రణాళికా వ్యూహంలో లోపం

**బాహ్యమైన కారణాలు :** అ) 1962 నుంచి రక్షణ వ్యయం బాగా పెరుగుతూ వచ్చింది. అభివృద్ధి పథకాలకు కేటాయించవలసిన వనరులను రక్షణ వ్యయం కోసం మళ్ళించాల్సి రావడంవల్ల అభివృద్ధి కుంటుబడింది. మన ప్రణాళికా కాలంలోనే మూడు మార్లు యుద్ధాలు చేయాల్సి వచ్చింది. 1962లో చైనాతో యుద్ధం, 1965లో పాకిస్తాన్‌తో యుద్ధం, ఈ సమయంలో అభివృద్ధిరేటు బాగాపడి పోయిన విషయం గమనించే ఉన్నారు.

అ) జనాభా విస్ఫోటనం (Population Explosion): జనాభా పెరుగుదల విపరీతంగా ఉండటం వల్ల కొరతగా ఉన్న వనరులను ప్రజల నిత్యావసరాల ఉత్పత్తికే వినియోగించాల్సి వచ్చింది. దీనివల్ల ముందుగానే అల్పంగా ఉన్న వాస్తవ తలసరి ఆదాయం (Real per capita income) మరింత అల్పంగా తయారయింది. జనాభా ప్రతిసంవత్సరం 2.4 శాతం చొప్పున పెరుగుతూ ఉన్న విషయాన్ని ప్రణాళికా సంఘం వారు గుర్తించారు. కానీ మొదటి నుంచి ఈ పెరుగుదలను అరికట్టే ప్రయత్నాలు ముమ్మరంగా చేయాల్సి ఉంది. కానీ అట్లాంటి ప్రయత్నాలు జరగలేదు.

ఇ) తీవ్ర అనావృష్టి పరిస్థితులు: భారతదేశం తరుచు తీవ్ర అనావృష్టి పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తోంది. దీనివల్ల జాతీయాదాయం, తలసరి ఆదాయం తగ్గుతూ వస్తున్నాయి. ఇంతటి ప్రణాళికాబద్ధ కృషి జరుగుతున్నా ఈ నాటికి మన ఆర్థిక వ్యవస్థ ప్రకృతి కరుణాకటాక్షాలపైనే ఆధార పడాల్సివస్తోంది.

**ప్రణాళికవ్యూహంలోని లోపం:** మన పంచవర్ష ప్రణాళికలలో పారిశ్రామిక రంగానికి -అందులోను భారీ పరిశ్రమలకు-ప్రాధాన్యమిచ్చే అభివృద్ధి వ్యూహాన్ని అనుసరించడం, వ్యవసాయరంగాన్ని కొంతవరకు అలక్ష్యం చేయడంవల్ల ఆర్థిక వృద్ధి దెబ్బతిందన్న విమర్శ ఉంది. 1965లో వ్యవసాయ రంగంలో ప్రవేశపెట్టిన వ్యూహం- అధిక దిగుబడి వంగడాల వాడకం, ఎరువులు, క్రిమిసంహారక మందులవాడకం-గణనీయమైన పెరుగుదలకు దారితీసిన విషయం గమనించాలి. దీన్నే ''సస్యవిప్లవంగా'' పేర్కొనడం పరిపాటి అయింది. ఈ మార్పు తప్ప వ్యవసాయరంగంలో చెప్పుకోదగ్గ పెద్ద మార్పులేవి కలగలేదు. మొదటి 5 ప్రణాళికలలోని వ్యూహాన్ని కాదని ఆరో ప్రణాళికలో వ్యవసాయానికి అధిక ప్రధాన్యమివ్వడం వల్ల వరసగా రెండేళ్ళు దుర్భిక్ష పరిస్థితులను విజయవంతంగా ఎదుర్కోగలిగాం.



B R A O U

పారిశ్రామిక రంగంలో అనుసరించిన వ్యూహం మనకు తెలిసిందే. ప్రాథమిక సౌకర్యాలు (infrastructural facilities) ఏర్పరచడానికి తగినంత పెట్టుబడి పెట్టనందువల్ల ప్రయివేట్ రంగానికి బాహిరమైన ఆదాలు (external economies) లోపించి, వాటి అభివృద్ధి కుంటుబడింది. 2. మూలధన-ఉత్పత్తి, నిష్పత్తిలో పెరుగుదల వల్ల ఆదాయాల పెరుగుదల అల్పంగా ఉంది. మూలధన కల్పన (Capital formation) పెరుగుతున్నప్పటికీ ఈ పెరుగుదల ఉత్పాదన వృద్ధికి తోడ్పడలేక పోయింది. దీనికి కారణం అదనపు మూలధన-ఉత్పత్తి నిష్పత్తి (incremental capital - output ratio) మొదటి ప్రణాళికలలోని 3.7 శాతం మూడో ప్రణాళిక నాటికి 7.9 శాతానికి పెరిగడమేనని కొందరి అభిప్రాయం. ఇది నాలుగో ప్రణాళికలో 4.3 శాతం. ఐదో ప్రణాళికలో 4.3 శాతం, ఆరో ప్రణాళికలోను, ఆ తరవాత 4.7 శాతం. దీనికి తోడు మరో ఆందోళన కలిగించే విషయం వృద్ధి నిలకడగా, నిరవధికంగా లేకపోవడం. వీటికి కారణాలను గుర్తించడం అంతకష్టమైన విషయంకాదు. కారణాలలో ముఖ్యమైనవి ద్రవ్యోల్బణం, ముడి పదార్థాల కొరత, లైసెన్స్‌లను హస్తగతంచేసుకొని కోల్డ్ స్టోరేజీలో వేయడం, పారిశ్రామిక అస్వస్థత (industrial sickness) ఉత్పత్తి శక్తి అల్పవినియోగం (under utilisation of capacity).

బాహిరమైన కారణాలవల్ల, ప్రణాళికా వ్యూహంవల్ల భారతదేశంలో జాతీయ, తలసరి ఆదాయాలు ఆశించినంతగా పెరగలేదు. అసలు అభివృద్ధి ఏమీ జరగలేదని కాదు. అభివృద్ధి ఫలితాలు కేవలం కొందరు బడాపెట్టుబడిదారులు, రాజకీయ నాయకులకే దక్కడం విచారించదగ్గ విషయం. మన పంచవర్ష ప్రణాళికలు కొన్ని సౌభాగ్యంతో తులతూగే ద్వీపాలనే (Islands of prosperity) సృష్టించాయనే విమర్శను కాదనలేము.

## 3.6 జాతీయాదాయం - వివిధ రంగాల వాటా

ఆర్థికవ్యవస్థలోని వివిధ రంగాలలో జరిగే కార్యకలాపాల ఫలితంగా జాతీయాదాయం ఏర్పడుతుంది. ప్రతి ఒక్కరంగం పరిశీలిస్తే ఆ రంగానికి ఉండే ప్రాముఖ్యం, దానిలోకలిగే మార్పులు తెలుస్తాయి.

జాతీయాదాయం విషయంలో రంగాల వారీ వాటాలను విశ్లేషించడం-అభివృద్ధిచెందుతున్న, చెందిన ఆర్థిక వ్యవస్థల స్థితి గతులు తెలుసుకోవడానికి చాలా అవసరం. ఈ రకమైన విశ్లేషణ ఒక దేశ ఆర్థికవ్యవస్థకు ఎదురయ్యే నిర్మాణగతమైన అసంతులనాలేవో (structural imbalances) తెలుస్తాయి.

అభివృద్ధిచెందుతున్న ఆర్థికవ్యవస్థలలో స్థూల జాతీయోత్పాదన (GDP) ప్రధానంగా వ్యవసాయరంగం నుంచే లభిస్తూ ఉంటుంది. మొదటి ప్రణాళిక ప్రారంభం కావడానికి ముందు జాతీయాదాయంలో 61.3 శాతం వ్యవసాయరంగం నుంచే లభించేది. పారిశ్రామిక ఇతర ఆర్థిక కార్యకలాపాల వాట 24.2 శాతం ఉండేది. ఇట్లాంటి పరిస్థితే ఇతర అభివృద్ధిచెందుతున్న వ్యవస్థల్లో కూడా కనిపిస్తుంది. 1950-51లో గాని 1964-65లో గాని జాతీయాదాయంలో ఎక్కువ భాగం వ్యవసాయరంగంలో ఏర్పడింది. మన ఆర్థికవ్యవస్థలో ఇతర రంగాలు విస్తరిస్తూన్నా వ్యవసాయరంగం వాటాలో మార్పులేదు. కానీ 1964-65 తరవాత వ్యవసాయ రంగం వాటా.

BRAOU

## పట్టిక - 3.8 స్థూల జాతీయోత్పాదన-వివిధరంగాల వాటా

| | | పంపిణీ శాతం | | |
|---|---|---|---|---|
| | 1950-51 | 1970-71 | 1980-81 | 1990-91 |
| I వ్యవసాయం మొ. | 58.3 | 44.5 | 38.1 | 31.6 |
| 1) వ్యవసాయం | 48.6 | 39.7 | 34.7 | 29.5 |
| 2) అటవీశాఖ | 5.0 | 4.0 | 2.7 | 1.4 |
| 3) చేపల పరిశ్రమ | 0.7 | 0.8 | 0.8 | 0.8 |
| II గనుల తవ్వకం, ఉత్పత్తి రంగం | 16.1 | 23.6 | 25.9 | 28.7 |
| 1) గనుల తవ్వకం | 1.1 | 1.3 | 1.5 | 1.7 |
| 2) ఉత్పత్తి రంగం | 11.4 | 16.1 | 17.7 | 20.6 |
| ఎ) ఫ్యాక్టరీ | 5.4 | 9.4 | 10.0 | 12.5 |
| బి) ఫ్యాక్టరీఏతర | 6.0 | 6.7 | 7.6 | 8.1 |
| 3) విద్యుచ్ఛక్తి, గ్యాస్, నీటి సరఫరా | 0.3 | 1.2 | 1.7 | 2.3 |
| 4) నిర్మాణం | 3.3 | 5.0 | 5.0 | 4.1 |
| III రవాణా, కమ్యూనికేషన్లు, వ్యాపార రంగం | 11.0 | 14.2 | 16.7 | 18.1 |
| IV ద్రవ్యం, రియల్ ఎస్టేట్‌లు | 9.00 | 8.0 | 8.8 | 10.3 |
| **ఎ) ఉత్పాదితరంగం** (I+II) | 71.5 | 68.1 | 64.0 | 60.4 |
| **బి) సేవల రంగం** (III+IV+V) | 28.5 | 31.9 | 36.0 | 39.6 |
| V కమ్యూనిటి సర్వీసులు | 8.5 | 10.7 | 10.5 | 11.2 |
| మొత్తం | 100.0 | 100.0 | 100.0 | 100.0 |

మూలం: Complied and computed from CMIE basic statistics relating to the Indian Economy Vol. I All India 1992.

తగ్గుతూ వచ్చింది. ఈ తగ్గుదల 1970-71కి 39.7 శాతంగాను 190-91కి 30 శాతం ఉంది. అభివృద్ధి చెందిన ఇంగ్లండ్, అమెరికా దేశాలలో వ్యవసాయ రంగం వాటా 4 శాతం మాత్రమేనని గుర్తుంచుకోవాలి.

2) ఆర్థిక వ్యవస్థలో ద్వితీయ రంగమైన ఉత్పత్తి పరిశ్రమలు (Manufacturing industries) నిర్మాణం, విద్యుచ్ఛక్తి, గ్యాస్, నీటి సప్లయ్ మొదలైనవి కలిసి ఉంటాయి. జాతీయాదాయానికి ఈ రంగం అందించే వాటా క్రమంగా 1950-51లోని 16.1 శాతం నుంచి 1990-91 నాటికి 28.7 శాతం పెరుగుతూ వచ్చింది. ఈ ద్వితీయ రంగంలో ప్రధానమైనది ఉత్పత్తి పరిశ్రమలు, నిర్మాణం. మనదేశ స్థూల జాతీయోత్పాదనలు ఉత్పత్తి, పరిశ్రమలవాటా 1950-51లోని 11.4 శాతం నుంచి 1990-91 నాటికి 20.6



B R A O U

శాతం పెరిగింది. నిర్మాణరంగం వాటా 1950-51లోని 3.3 శాతం నుంచి 1970-71లో 5.0 శాతంగా ఉండి ఆతరవాత 1990-91కి 4.1 శాతం తగ్గింది. స్థూలజాతీయోత్పాదనలో వివిధ రంగాల వాటాలు ఏవిధంగా ఉంటూవచ్చాయో (1950-51 నుంచి 1990-91 వరకున్న కాలంలో) 3.8 పట్టికలో వివరించడమైంది.

3) తృతీయ రంగంలో వ్యాపారం, రవాణా, నిల్వలు, కమ్యూనికేషన్లు, బ్యాంకింగ్, భీమా, రియల్ ఎస్టేట్, కమ్యూనిటి, వ్యక్తిగత సేవలు మొదలైన వాటికి సంబంధించి 1950-51లోని 28.5 శాతం వాటా క్రమంగా పెరుగుతూ 1970-71 నాటికి 2 శాతంగాను 1990-91కి 40 శాతం గాను ఉంది. ఈ రంగంలోని రవాణా, కమ్యూనికేషన్‌లు, వ్యాపారాల వాటా 11 శాతం నుంచి (1950-51) 1990-91 కల్లా 18.1 శాతం పెరిగింది.

తృతీయ రంగం ఇంత త్వరితంగా అభివృద్ధిచెందడానికి ముఖ్యమైన కారణం రక్షణవ్యయం కూడా కలిసి ఉండటమేనని చెప్పవచ్చు. అంతేకాక ఉన్నత ఆదాయవర్గాల అవసరాలు తీర్చడానికి ఉద్దేశించిన ఖరీదైన సేవలు - 5నక్షత్రాల హోటళ్ళు, విలాసవంతమైన యంత్రసేవలు మొదలైన వాటిని సమకూర్చడానికి అధికంగా వ్యయంచేయడం జరిగింది. దీనివల్ల కొరతగా ఉన్న వనరులను అభివృద్ధి కోసంకాక ధనికులను తృప్తిపరిచే తృతీయ రంగానికి తరలించాల్సి వస్తున్నది. ఇది నిజంగా ఆందోళన కలిగించే విషయమే. భారతదేశ ప్రజలలో 37 శాతం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నప్పుడు విలాసాలకు ఖర్చు చేయవలసి రావడం ఆందోళన కలిగించక మానదు. డా.వి.కె.ఆర్.విరావుగారు దీనికి ముఖ్యకారణాలను ఈ విధంగా పేర్కొన్నారు: ఉత్పత్తి నిర్మాణ కార్యకలాపాలలో తగిన వృద్ధి సాధించలేకపోవడమే పారిశ్రామికాభివృద్ధి తగినంతగా ఉండటానికి ఉపాధికల్పనకు సన్నిహిత సంబంధం ఉంది.

జాతీయాదాయానికి సంబంధించి వివిధ రంగాల వాటాలలోని నిర్మాణ సంబంధమైన (structural) మార్పులు అభివృద్ధి ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో ఏర్పడటం సహజమే. ప్రణాళికలు అమలు జరుగుతూ ఉండటంవల్ల వ్యవస్థీకృతరంగంలో ఉత్పత్తి ముమ్మరంగా సాగడం సహజమే. కానీ వ్యవసాయరంగంలో ఆశించిన శీఘ్ర ప్రగతి జరగలేదు. వ్యవసాయోత్పత్తిలో కలిగే ఒడుదుడుకులవల్ల మొత్తం జాతీయాదాయం ప్రభావితమవుతున్నది. ఈ కారణాలవల్ల మన జాతీయాదాయంలో పెరుగుదలస్థాయి వ్యవసాయరంగంలోని పెరుగుదల స్థాయిననుసరించి ఉంటూవస్తున్నది. ఈ పరిస్థితి నుంచి బయటపడాలంటే ఆర్థికవ్యవస్థలో పరిశ్రమలు, రవాణా, వాణిజ్యం మొదలైన రంగాలు విశేషంగా అభివృద్ధిచెందాల్సి ఉంటుంది.

జాతీయాదాయంలోని వివిధ అంశాలలో నిర్మాణపరమైన మార్పులు అభివృద్ధి ప్రక్రియ ఫలితంగా ఏర్పడినవే. అభివృద్ధి ప్రక్రియ ప్రారంభం కావడంతో ఉత్పత్తి రంగంలో పెరుగుదల కలగడం అనేది సహజమైన పరిణామంగా గుర్తించవచ్చు. కానీ వ్యవసాయరంగం అంత వేగంగా పెరగకపోవడం గమనించాల్సిన అంశం. ఆర్థిక వృద్ధి విశ్లేషణకు సంబంధించిన వివిధ సిద్ధాంతాలు కూడా జాతీయోత్పాదనకు సంబంధించిన నిర్మాణగతమైన మార్పులను సమర్థిస్తాయి. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలలో జాతీయోత్పాదనలో అధిక శాతం పరిశ్రమలు సేవల రంగానికే చెందుతుండటాన్ని గమనించవచ్చు. అదే అభివృద్ధి చెందుతున్న వ్యవస్థలలో అధికశాతం వ్యవసాయరంగానికి చెందుతుంది. ఈ రెండు వ్యవస్థల మధ్య కనిపించే వ్యత్యాసం ఆదేశ ప్రజల తలసరి ఆదాయాలలో కూడా ప్రతిబింబిస్తూ ఉంటుంది. మరోవిధంగా చెప్పాలంటే అభివృద్ధి చెందుతున్న వ్యవస్థల నిర్మాణ స్వభావం ప్రధానంగా వ్యావసాయికంగానే ఉంటుంది.

Dr. BRAOU LIBRARY

పారిశ్రామికీకరణ విస్తరిస్తున్నకొద్దీ జాతీయోత్పాదనలో పరిశ్రమలు, సేవల రంగం వాటా గణనీయంగా పెరుగుతూ పోతుంది. భారతదేశం వ్యావసాయిక ఆర్థికవ్యవస్థ దశనుంచి పారిశ్రామిక ఆర్థికవ్యవస్థ దశకు మారుతున్న సంధికాలంలో (Transition) ఉంది. ఈ విధమైన పరివర్తన కొనసాగుతున్న కాలంలో జాతీయాదాయం విషయంలో నిర్మాణగతమైన మార్పులు అనివార్యమవుతాయి. ఈ విధమైన మార్పులు కొంత మందకొడిగా సాగుతున్నాయి. ఈ రకమైన మందకొడి అయిన మార్పులకు ప్రధానకారణం ఉత్పత్తిరంగంలో తగినవిధంగా వృద్ధికలగకపోవడమేనని భావించడం జరుగుతోంది. ఈ రంగంలో కనిపించే వృద్ధిరేటు 1950-51, 1990-91 మధ్య కాలంలో 4.1 శాతం మాత్రమే. సేవల రంగం వాటా 4.9 శాతం వృద్ధిరేటు తో పోల్చిచూస్తే, ఇది అల్పంగా ఉందనే చెప్పాల్సివస్తుంది.

పైన వివరించిన నిర్మాణగతమైన మార్పులను మరింత పరిపుష్టంచేసి శీఘ్రతరం చేయాలంటే పారిశ్రామికీకరణను వేగవంతం చేయాల్సిఉంటుంది. అంటే వ్యవసాయరంగాన్ని అలక్ష్యం చేయాలని అర్థంకాదు. వ్యవసాయరంగంలో అభివృద్ధి రేటును పెంచడానికి వ్యవసాయ ఆధార పరిశ్రమలను అభివృద్ధి చేయడం, వ్యవసాయాభివృద్ధికి అవసరమైన ఉత్పాదకాలను (inputs) ఉత్పత్తిచేసే పరిశ్రమలను అభివృద్ధిచేయడం అవసరం. ఇట్లా చేసినప్పుడే అల్పాభివృద్ధి దశలోఉన్న వ్యవస్థలో అభివృద్ధి సాధించడం సాధ్యమవుతుంది.

## 3.7 జాతీయాదాయం-ప్రభుత్వ రంగం వాటా

1948 తరవాత మనజాతీయాదాయంలో ప్రభుత్వరంగం వాటా పెరగడం ప్రత్యేకంగా గమనించాల్సిన విషయం. 1948-49లో ప్రభుత్వరంగంలో రూ640కోట్ల ఆదాయం ఉత్పన్నమయ్యేది. 1968-69లో ఈ మొత్తం రూ. 3945కోట్లకు పెరిగింది. అంటే 20సం.రాలలో జాతీయాదాయంలో ప్రభుత్వరంగం వాటా 7.4 శాతం నుంచి 13.6 శాతానికి పెరిగింది. అది 1990-91నాటికి 24.4 శాతానికి చేరుకొంది. ఈ విధంగా ప్రభుత్వ రంగం వాటా క్రమంగా పెరుగుతూ పోవడానికి కారణం ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలు విస్తరించడం, పాలనాసేవలు ముమ్మరం కావడం, ప్రభుత్వరంగ సంస్థలలో ఉత్పత్తి, కార్యక్రమాలు తీవ్రతరం కావడమేనని చెప్పవచ్చు. శాఖేతర పరిశ్రమ వాటా పెరగడానికి దోహదం చేసిన అంశాలు: కొత్తపరిశ్రమలస్థాపన, ఉన్న పరిశ్రమల విస్తరణ, బొగ్గు గనులు, బ్యాంకులు, భీమాసంస్థల జాతీయాకరణ, ప్రయివేట్ విద్యుచ్ఛక్తి కంపెనీలను విద్యున్మండలులలో విలీనంచేయడం.

## 3.8 ఆదాయ, సంపదల పంపిణీ

ఆర్థికాభివృద్ధి సాధించడంతో బాటు సాంఘికంగా ఆర్థికంగా న్యాయంచేకూర్చే సాంఘిక, ఆర్థిక వ్యవస్థను నెలకొల్పాలని భారత ప్రభుత్వం సంకల్పించింది. అందువల్ల అభివృద్ధి చెందుతున్న మన ఆర్థిక వ్యవస్థను పరిశీలించేటప్పుడు జాతీయ, తలసరి ఆదాయాలలో పెరుగుదలనే కాకుండా ఆదయ-సంపదల పంపకాన్ని గురించి కూడా తెలుసుకోవడం అవసరం.

**3.8.1 వైయక్తిక ఆదాయం పంపకం** : వైయక్తిక ఆదాయ పంపకానికి సంబంధించిన వివరాలను పరిశీలిస్తే వ్యక్తిగత ఆదాయాలు ఏవిధంగా పంపిణీ అయింది విదిత మవుతుంది.

ఇంతవరకు వివరించిన విశ్లేషణవల్ల భారతదేశంలో స్థూలజాతీయోత్పాదన అల్పంగా-జాతీయ తలసరి ఉంటున్న విషయం స్పష్టంగా తెలుస్తుంది. అన్నిటికన్నా ఆందోళనకలిగించే అంశం విపరీతంగా ఉన్న పేదరికం, ఆదాయ, సంపదలలో అసమానతలు, జీవన స్థాయిలో కొట్టవచ్చినట్లు కనిపించే వ్యత్యాసాలు. మనదేశంలో వివిధ వర్గాల ప్రజల మధ్య ఆదాయం అంచనా వేయడానికి అనువైన సంస్థ ఏదీలేదు. ఈ లోపాన్ని గుర్తించి 1960లో భారత ప్రభుత్వ (Committee on Distribution of Income and Levels of Living) ను ఏర్పరిచింది. (దీన్నే మహలనోబిస్ కమిటీ అనికూడా అంటారు). ఈ సంఘం వారు ఆదాయపంపిణీకి సంబంధించిన గణాంకాలను సేకరించి వివిధ వర్గాల మధ్య ఆదాయ పంపిణీలోని వ్యత్యాసాలను తెలిపే నివేదికను తయారు చేసింది. వైయక్తిక ఆదాయ పంపకానికి సంబంధించిన వివరాలను కింది పట్టిక 3.9 నుంచి తెలుసుకోవచ్చు.

**పట్టిక - 3.9 ఆదాయం పంపకం (శాతంలో)**

| వర్గం | రిజర్వ్‌బాంకు అంచనా (1953-54 - 1956-57) | | జాతీయ ఆర్థిక (అన్వయ) పరిశోధనా సంస్థ అంచనా | |
|---|---|---|---|---|
| | గ్రామీణ ప్రాంతాలలో | పట్టణ ప్రాంతాలలో | గ్రా. ప్రాంతాలలో. | ప. ప్రాంతాలలో |
| పై. 5 శాతం | 17.0 | 26.0 | - | 31 |
| పై. 10 శాతం | 25.0 | 37.0 | 33.6 | 42.4 |
| పై. 50 శాతం | 69.0 | 75.0 | 79.3 | 83.0 |
| పై. 20 శాతం | 9.0 | 7.0 | 4.0 | 4.0 |

మూలం: మహలనోబిస్ కమిటీ నివేదిక

రిజర్వ్‌బాంకు అంచనాలను బట్టి గ్రామీణ ప్రాంతాలలో పై 5 శాతం ప్రజలు మొత్తం ఆదాయంలో 17 శాతం అనుభవిస్తూ ఉండగా కింది 20 శాతం ప్రజలకు 9 శాతం ఆదాయం లభిస్తున్నది. అట్లాగే పై 50 శాతం ప్రజలకు ఆదాయంలో 69 శాతం, కింది 50 శాతం ప్రజలకు 31.0 శాతం లభిస్తున్నది. పట్టణ ప్రాంతాలలో కూడా ధోరణులు ఇదే మాదిరిగా ఉన్నాయి. అయితే వివిధ వర్గాల మధ్య వ్యత్యాసాలు ఇంకా ఎక్కువగా ఉన్నాయి. పై 5 శాతం ప్రజల ఆదాయంలో 26 శాతం పొందుతున్నారు. కాని కింది 20 శాతం ప్రజలకు 7.0 శాతం ఆదాయమే లభిస్తున్నది. అట్లాగే పై 50 శాతం ప్రజలు ఆదాయంలో 75 శాతం అనుభవిస్తూ ఉంటే కింది 50 శాతం ప్రజలు 25 శాతం ఆదాయంతో తృప్తి పడాల్సి వస్తున్నది.

ఆర్థిక పరిశోధనా సంస్థ (NCAER) అంచనాలు కూడా పైన వివరించిన ధోరణులను ధ్రువపరుస్తున్నాయి. 1960లో ఆదాయ వ్యత్యాసాలు ఎక్కువైనట్లు తెలుస్తున్నది. ఈ సంస్థ ప్రకటించిన మరో అంచనా ప్రకారం 1960లో కింది 10 శాతం గ్రామీణ కుటుంబాలు 1.3 శాతం ఆదాయం తెచ్చుకొంటుండగా పై 10 శాతం కుటుంబాలు గ్రామ ప్రాంతాలలో 34 శాతం పట్ట ప్రాంతాలలో 43 శాతం ఆదాయం పొందుతున్నట్లు తెలుస్తుంది.

ఆదాయ పంపకంలోని ఈ అసమానతలకు, ఆదాయం కేంద్రీకృతమై ఉండటానికి దేశంలో నిరుద్యోగం పెరగడం ఒక ముఖ్య కారణమని మహలనోబిస్ సంఘంవారు తమనివేదికలో (1964) సూచించారు. అందువల్ల

అల్పాదాయవర్గాల ఆదాయ స్థాయిని పెంచడానికి సత్వర ఆర్థికాభివృద్ధి సాధించడం అవసరమని, ఆదాయంలోని వ్యత్యాసాలను తగ్గించడానికి అనుగుణంగాఉండే అభివృద్ధి వ్యూహం రూపొందించాలని ఆసంఘం పేర్కొంది.

జాతీయ ఆర్థిక పరిశోధనా మండలి(NCAER) 1967-68సం.లో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఆదాయం, పొదుపులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడానికి ఒక సర్వే జరిపింది. ఆ సర్వే ద్వారా లభించిన వివరాలను పట్టిక 3.9లో పొందుపరచడమైంది.

ఆ పట్టికను నిశితంగా పరిశీలించి చూసినప్పుడు కేంద్రీకరణ లారంజ్‌కోఎఫిషియంట్ (Lorenz co-efficient of concentration) 0.41 నుంచి (1962లోని) 1967-68 నాటికి 0.46 అయింది. అంటే గ్రామీణ ప్రాంతాలలో సంపద కేంద్రీకరణ పెరిగిందని, అదే పట్టణ ప్రాంతాల విషయంలో 1962లోని 0.49, 1967-68నాటికి 0.46కు తగ్గిందని తెలుస్తుంది. అంటే ఈ తగ్గుదలవల్ల పై 20 శాతం కింది 20 శాతం ప్రజల ఆదాయాలలోని అంతరం కొంతమేరకు తగ్గిందని స్పష్టమవుతుంది.

## 3.8.2 పారిశ్రామిక సంపద పంపిణీ

పారిశ్రామిక సంపద (Industrial Wealth)లో కూడా అధిక వ్యత్యాసాలు గోచరిస్తాయి. 1951లో మొదటి పంచవర్ష ప్రణాళికను అమలుచేయడం జరిగినప్పటి నుంచి ప్రయివేట్ రంగం ఆస్తులలో కొన్ని గుత్త సంస్థల వాటా పెరుగుతూపోతున్నది. 1974-75 మధ్య పై 20 శాతం గుత్త సంస్థల సముదాయాల వాటా 22.8 శాతం నుంచి 24.3 శాతం పెరిగింది. దీనికి సంబంధించిన వివరాలను పట్టిక 3.10 లో చూడవచ్చు.

**పట్టిక - 3.10 గుత్త సంస్థలలో ఆస్తుల కేంద్రీకరణ**

| పోల్చిన కాలం | గుత్త సంస్థల కూటములు ఆస్తులు (రూ. కోట్లలో) | ప్రయివేట్ కార్పొరేట్ రంగం ఆస్తులు (రూ. కోట్లలో) | 3 కాలంలోని వాటిలో 2 రెండో కాలంలోని వాటి శాతం |
|---|---|---|---|
| ఎ) పంజారీల 24 గ్రూపులు | 538 | 2380 | 24.7 |
| దిశ 1951 | | | |
| డిశంబర్ 1958 | 1,122 | 4,014 | 28.0 |
| బి) పై 20 () గ్రూపులు: | | | |
| డిశంబర్ 1969 | 2420 | 10,030 | 24.1 |
| డిశంబర్ 1972 | 3,046 | 13,044 | 23.4 |
| డిశంబర్ 1973 | 3,378 | 14,243 | 23.7 |
| డిశంబర్ 1974 | 3,918 | 17.171 | 22.8 |
| డిశంబర్ 1975 | 4,052 | 18,493 | 24.3 |

మూలం : (N.K. Chandra 1979)

ఆదాయ పంపిణీ, జీవన స్థాయి పరిశీలనకు సంబంధించిన మహలనోబిస్ కమిటీ భారత దేశంలో పారిశ్రామిక సంస్థల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉండటానికి ప్రణాళికాబద్ధ ఆర్థికాభివృద్ధి ప్రక్రియే కారణమని

BRAOU

వ్యాఖ్యానించింది. ఈ విధమైన కేంద్రీకరణకు ప్రధాన కారణాలను కింది విధంగా పేర్కొనవచ్చు: తీరువారులేని పారిశ్రామికీకరణ (hapazard industrialisation), లోపభూయిష్టమైన లైసెన్సింగ్ విధానం, డైరెక్టర్ల ఇంటర్ లాకింగ్, ఇంటర్ కార్పొరేట్ పెట్టుబడులు, దిగుమతి, వినిమయపు కంట్రోళ్ళు, జాతీయాకరణకు ముందు పెద్ద పారిశ్రామిక సంస్థలకు వాణిజ్య బ్యాంకులు భారీ ధనసహాయం అందివ్వడం, ప్రభుత్వ విత్త సంస్థలైన (IFC, NIDC, L.I.C., SBI, IDBI) వంటివి భారీ ఎత్తున ప్రయివేట్ పారిశ్రామికవేత్తలకు విత్తం సమకూర్చడం మొదలైనవి.

కొద్ది మంది పారిశ్రామికవేత్తల చేతుల్లోనే ఆర్థిక శక్తి కేంద్రీకృతమై ఉండటానికి సంబంధించి శ్రీ సురేష్ తెందూల్కర్[1] కొన్ని కారణాలను పేర్కొన్నాడు. అవి 1. కొరతగా ఉన్న సబ్సిడీ ఇచ్చిన ఉత్పాదకాల వాడకాన్ని, వాటిని తిరిగి అమ్మే చర్యలను సమర్థతతో పర్యవేక్షించడంలో ప్రభుత్వం ప్రదర్శించిన అసమర్థత, 2. ప్రభుత్వ రంగ సంస్థలు ఉత్పత్తి చేస్తున్న వస్తువుల ధర నిర్ణయంలోను, అరంగానికి కేటాయించే వస్తువుల విషయంలో తమకు అనుకాలమైన విధానాలు ప్రభుత్వాలు అనుసరించేలా పెద్ద పారిశ్రామిక వేత్తలు ఒత్తిడి తీసుకొని రావడం.

1964 ఏప్రిల్‌లో భారత ప్రభుత్వం శ్రీ కె.పి.దాస్ గుప్తా, సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతకింద ఏక స్వామ్యాల పరిశీలనా సంఘాన్ని నియమించింది. ఈ సంఘం ప్రయివేట్ రంగం, ఆర్థిక సంస్థలు ఏవిధంగా పనిచేస్తున్నది, ఆర్థిక వ్యవస్థ మీద వాటి ప్రభావం ఎట్లాఉన్నది పరిశీలించింది. ఏకస్వామ్య సంఘంవారు ఆర్థికశక్తి కేంద్రీకరణ ఫలితాలను ఆర్థికాభివృద్ధి అవసరాలను దృష్టిలో ఉంచుకొని చర్చించారు. ఆర్థిక స్తోమత కేంద్రీకరణ అభివృద్ధిని పెంపొందించడానికి తోడ్పడుతుందనీ, దేశాభ్యుదయానికి విరుద్ధంగా లేనంతవరకు కేంద్రీకరణ ధోరణులను అరికట్టాల్సిన అవసరంలేదనివారు పేర్కొన్నారు. నిర్వహణ నైపుణ్యాలను (Mangerial Skills) పెట్టుబడి వనరులను సమకూర్చే విషయంలో ఆర్థిక స్తోమత కేంద్రీకరణ ఎంతో ప్రయోజన కరంగా ఉన్నదని వారి అభిప్రాయం.

ఈ సంఘంలో సభ్యుడైన శ్రీ ఆర్.వి.దత్ పై వాదనను విమర్శించాడు. పెద్ద పారిశ్రామిక సంస్థలను నెలకొల్పినప్పుడు ఆర్థికస్తోమత కేంద్రీకృతం కావచ్చు. ఆర్థిక స్తోమతను కేంద్రీకృతం చేసుకొన్న వ్యక్తులు అభివృద్ధి ప్రక్రియను దోహదపరిచి ఉండవచ్చు. కానీ ఆర్థిక స్తోమత కేంద్రీకరణ అభివృద్ధి సాధించడానికి కారణభూతమైందనడానికి వీలులేదని దత్ పేర్కొన్నాడు. అట్లాగే ఆర్థికాభివృద్ధికి మూలధన సంచయనం (Capital accumulation) అవసరమైనా దాన్ని పెంపొందించడానికి ఆర్థిక స్తోమత కేంద్రీకరణను ప్రోత్సహించకూడదు. ఆర్థిక స్తోమత కేంద్రీకృతమైనప్పుడు కొద్ది మంది వ్యక్తులు ఆర్థికమైన మిగులును (Economic surplus) సంపాదించి తమ ఇష్టం వచ్చినట్లుదాన్ని వినియోగిస్తారు. అందువల్ల పెట్టుబడి పెట్టడానికి కావలసిన మిగులు పెరుగుతుందని చెప్పలేం. ఆమాటకొస్తే. ఆర్థిక స్తోమత కేంద్రీకరణ ఫలితంగా పెట్టుబడి తీరు సక్రమంగా ఉండకపోవచ్చు. తక్కువ లాభాన్నిచ్చే ఉత్పాదక కార్యకలాపాలకు తగినంత పెట్టుబడి లభించక పోవచ్చు. ఎక్కువ లాభాలు వచ్చే వాటికే పెట్టుబడి కేటాయించడం జరగవచ్చు. ఇక ఆర్థిక శక్తి కేంద్రీకరణ ఫలితంగా ఉన్నత ప్రమాణంలో నిర్వహణ నైపుణ్యాలు సమకూరుతాయనేది సమర్థనీయమైన వాదం కాదు.

పంచవర్ష ప్రణాళికల పరంపర వల్ల జాతీయోత్పాదన పంపకం విషయంలో ఆశించినంత ప్రగతి కనిపించలేదని, పేదరికం తీవ్రత ఆశించినంత తగ్గలేదనేవి వాస్తవాలు. పేదరిక నిర్మూలన, ప్రజల వినియోగస్థాయిని

---

[1] "Economic Inequalities and Poverty in India" - An interprетective View", Published in " The Development Process in the Economy" Ed. by Bramhananda and Pancha Mukhi, 1467

BRAOU

పెంచవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించే ఐదో ప్రణాళిక తాలూకు "అప్రోచ్‌పేపర్"లో దీనికిసంబంధించి కొన్ని నిర్దిష్ట ప్రతిపాదనలు సూచించడం జరిగింది. ఇంతవరకు జాతీయాదాయం వృద్ధిరేటును త్వరితంగా పెంచడానికి ఎక్కువ ప్రాముఖ్యమిచ్చినట్లు ప్రణాళికలలో అనుసరించిన అభివృద్ధి వ్యూహాన్ని పరిశీలిస్తే తెలుస్తుంది. ఆర్థిక వృద్ధి ఉద్యోగితా స్థాయిని పెంచగలదని, పేదప్రజలకు ఉన్నత జీవన ప్రమాణాలను సమకూర్చగలదనీ ప్రణాళికా సంఘంవారు ఆశించారు. ఆదాయ సంపదలలో వ్యత్యాసాలను తగ్గించడానికి పంపిణీ విధానాలకు చాలా పరిమితమైన ప్రభావం ఉంటుందని కూడా వారు పేర్కొన్నారు. తలసరి ఆదాయం పెరిగినప్పుడు ఆదాయ సంపదలో, పంపిణీలో ఉచితమైన మార్పులు కలుగుతాయని వారు భావించారు. కానీ ఇరవై సంవత్సరాల తరవాత తలసరి ఆదాయం పెరిగినా వారు ఆశించిన మార్పులు జరగలేదు. ఆదాయసంపదల పట్ల శ్రద్ధ వహించకుండా కేవలం ఆర్థిక వృద్ధి సాధించడంతోనే తృప్తిపడితే పేదప్రజల కనీస వినియోగ స్థాయిని చేరుకోడానికి ఇంకా 30, 40సంవత్సరాలు పట్టవచ్చు. అంతవరకు ఓపిక పట్టమని పేద ప్రజలకు ఉద్బోధించడం ఎంతవరకు సమర్థనీయమో, ఎంతవరకు వాంఛనీయమో ఆలోచించాలి.

వేతన వస్తువుల ఉత్పత్తి అభివృద్ధి ప్రక్రియలో అధిక ప్రాధాన్యం వహించడం, ద్రవ్యోల్బణం తీవ్రతను నియంత్రించడానికి తగిన చర్యలు తీసుకోవడం, దీనికోసం సరిఅయిన ద్రవ్య, కోశ విధానాలను రూపొందించడం, హేతుబద్ధమైన జాతీయ వేతన విధానాన్ని రూపొందించడం, జనాభా పెరుగుదలను అరికట్టడానికి సమర్థవంతమైన, కచ్చితమైన, పటిష్ఠమైన చర్యలు తీసుకోవడం, కొత్త పరిశ్రమలను వెనకబడిన ప్రాంతాలలో నెలకొల్పడం ద్వారా సంతులిత ప్రాంతీయాభివృద్ధికి కృషిచేయడం, వెనకబడిన ప్రాంతాలకు అవస్థాపన సౌకర్యాలను విస్తరింపచేయడం, ఉపాధి కల్పనకు తోడ్పడే పథకాలు చేపట్టడం మొదలైన చర్యలు తీసుకోవడం వల్ల ఆదాయాలలోని అసమానతలను తొలగించడం, అభివృద్ధి ఫలితాలు అట్టడుగు వర్గాల ప్రజలకు అందేట్లు చూడటం సాధ్యమవుతుంది. ప్రజల జీవన ప్రమాణస్థాయిని మెరుగుపరచడం, శ్రేయోరాజ్యస్థాపన లక్ష్యం నెరవేరడం జరుగుతుంది.

## 3.9 భారత దేశంలో జాతీయాదాయం అంచనాలు - లోపాలు

జాతీయాదాయాన్ని ఒక నిర్ణీత కాలంలో ఒక దేశంలోని ఉత్పత్తి కారకాలు ఆ దేశంలో లభ్యమయ్యే వనరులనుపయోగించి ఉత్పత్తి చేసే వస్తుసేవల సముదాయంగా నిర్వచించవచ్చు. దీన్ని బట్టిచూస్తే జాతీయాదాయన్ని గణించేటప్పుడు వివిధ ఆర్థిక పరిమాణాలను (Economic Quantites) పరిగణనలోకి తీసుకోవలసి వస్తుందని తెలుస్తుంది. దీనికోసం ఆయాదేశాల ఆర్థిక, సామాజిక సంస్కృతి, సంప్రదాయాలను, సాంఘిక విలువలను ఆధారంగా తీసుకొనే అంచనా వేయాల్సి ఉంటుంది. ఉదాహరణకు సేవలను ఆర్థిక కార్యకలాపంగా పరిగణించాలా అవసరం లేదా అన్నది వివాదగ్రస్తమైన అంశంగానే ఉంది. హంగేరీ ఆర్థికవేత్తలైన ఫెల్నర్, వాగా (Felner and Vaga)లు ఈసేవలను పరిగణించకూడదంటారు. రష్యాలో అన్ని అభౌతిక సేవలను మినహాయించడం జరుగుతోంది. కానీ భారతదేశంతో సహా మరికొన్ని దేశాలలో డబ్బుకోసం చేసే సేవలను జాతీయాదాయ మదింపులో పరిగణనలోకి తీసుకోవడం జరుగుతోంది. అట్లాగే పరిపాలనా సేవలకు సంబంధించి కూడా అభిప్రాయ భేదాలున్నాయి. ఇదే మాదిరి సమస్య నికర ఉత్పాదనను నిర్ధారించడంలో కూడా ఎదురవుతున్నట్లు జాతీయాదాయ సంఘం (National Income Committee)[1] పేర్కొంది. ఈ విధమైన భావన పరమైన సంద్దిగ్ధ అంశాలేకాక మనదేశంలో జాతీయాదాయపు అంచనాలకు కొన్ని పరిమితులను గుర్తించడం జరిగింది. వాటిని గురించి సంక్షిప్త వివరణ కింది ఇవ్వడమైంది.

[1] First Report of National Income Committee, P. 8-9



BRAOU

## 1. ద్రవ్యీకరణం చేయని రంగాలలోని ఉత్పత్తి పరిగణన: (The output of non-monetised sector)

సాధారణంగా ద్రవ్యానికి వినిమయం చేయడానికి వీలున్న వస్తువులనే జాతీయాదాయ అంచనాలలో పరిగణించడం జరుగుతుంది. భారతదేశం వంటి దేశంలో సాగుతున్న వ్యవసాయం చాలా మట్టుకు కనీస జీనాధార స్థాయి (Subsistence Level)లో ఉండటం, ఆరంగంలో విక్రయంకాగల మిగులు (Marketable Surplus) తక్కువగా ఉండటం అందరికీ తెలిసిన విషయమే. పండించిన పంటలో అధిక శాతం సొంత వినియోగానికే వినియోగిస్తుండటం, విక్రయంలో కొంత భాగాన్ని వస్తుమార్పిడి పద్ధతిలోనే (Barter) జరుగుతూ ఉండటం ఈనాటికీ మనగ్రామ ప్రాంతాలలో కనిపిస్తూనే ఉంది. ఇట్లాంటి పరిస్థితుల్లో జరిగిన మొత్తం ఉత్పత్తి ఎంత, అందులో గృహవినియోగానికి ఉపయోగించిన దెంత అనే దాన్ని నిర్ధారించడానికి మనదేశంలో సంతృప్తికరమైన విధానం ఏదీలేదు. అందువల్ల ఈ రంగంలో జనించే ఆదాయాన్ని నిర్దుష్టంగా అంచనావేయడం కష్టమవుతుంది.

2. చిన్నచిన్న ఉత్పత్తిదారులు, గృహపరిశ్రమలో అయ్యే ఉత్పత్తులకు సంబంధించిన సమాచారం అందుబాటులో లేకపోవడం మరోలోపం. ఈ విధమైన పరిమితిని గురించి జాతీయాదాయ సంఘం గుర్తించింది.

3. ఆర్థిక విధులను గుర్తించడం, వేరుచేయడం కష్టమవుతున్నది. పరిశ్రమలవారీగా ఆదాయ సృష్టిని గురించిన లెక్కలు తయారుచేయడం సంప్రదాయంగా వస్తున్న పద్ధతి. కానీ ఇది అంత కచ్చితమైనది కాకపోవడానికి కారణం వివిధ ఆర్థిక విధులను గుర్తించడంలో ఎదురయ్యేసమస్యలే. ఉదాహరణకు ఒక పేదరైతు సంవత్సరంలో కొంతకాలం పొలం దున్నడంలోను, కొంతకాలం పట్టణ ప్రాంతంలో రిక్షా నడపడంలోను, కొంతకాలం ఏ పరిశ్రమలోనో కూలీగాను గడుపుతుండ వచ్చు. అట్లాంటప్పుడు ఏపనిచేస్తున్నప్పుడు ఆర్జించిన దాన్నే ఆదాయంగా పరిగణించాలి? మిగిలిన పనులవల్ల లభించిన ఆదాయం మాటేమిటి? అనే ప్రశ్నలు జవాబులేని ప్రశ్నలుగానే మిగిలిపోయాయి. ఈ పద్ధతిని అనుసరించి తయారుచేసిన ఆదాయపు అంచనాలు సంతృప్తికరమైనవి, వాస్తవాన్ని ప్రతిబింబించేవి అని చెప్పడం సాధ్యంకాదు.

4. చట్ట వ్యతిరేకంగా ఆర్జించే నల్లధనం ఎంత భారీగా మన ఆర్థిక వ్యవస్థలో చలామణిలో ఉందో మనమందరం వింటున్నదే. (National Institute of Public Finance) మనదేశంలో నల్లధనం (Black Money) 1983-84 కాలంలో 18నుంచి 21శాతం ఉన్నట్లు అంచనా వేసింది. ఇంత మొత్తాన్ని జాతీయాదాయం నుంచి మినహాయించి లెక్కలు కట్టడం ఎంతవరకు సబబు అనే సందేహం కలగకమానదు.

5. అన్నింటికన్న ముఖ్యమైన లోపం జాతీయాదాయానికి సంబంధించిన గణాంక వివరాల విశ్వసనీయత (reliability). గ్రామీణ ప్రాంతాలలో కుటుంబాల ఆదాయ వివరాలు అందించేవారు ఏవిధమైన విద్యాగంధంలేని వ్యక్తులు అందించే సమాచారం ఆధారంగానే జాతీయాదాయం అంచనాలు తయారుచేయడం జరుగుతోంది. ఇవి ఎంత వరకు విశ్వసనీయమైనవి అనే సందేహం వెలువడుతోంది. అంతేగాక కేంద్ర గణాంక సంస్థ ఒక సంవత్సరానికి సంబంధించిన జాతీయాదాయపు లెక్కలను నిర్ధారించడానికి 4సం.రాలు తీసుకొంటోంది. దీనివల్ల మొదటి సంవత్సరంలో ప్రకటించిన సమాచారానికి పొంతన లేకుండా పోతోంది. ఉదాహరణకు 1974-75 సం.రానికి లెక్కకట్టిన (GNP) 0.5గా 1977-78 నాటి (Economic Survey)లో పేర్కొనడం జరిగింది. 1980-81నాటి డిశంబర్ 1969 రిపోర్టులో దాన్ని 1.2 శాతంగా అంచనావేయడమైంది. ఇట్లాగే 3.5 శాతంగా పునః అంచనావేయడమైంది. ఈ విధమైన తీవ్రమైన మార్పులు ఈ అంచనాల విశ్వసనీయతను శంకించేవిగా ఉండటమే కాక వాస్తవ పరిస్థితి ఏమిటో ప్రజలకు అంతు పట్టని అగమ్యగోచరమైనదిగా తయారయిందనే విమర్శ సర్వత్రా వినిపిస్తూ ఉంది. ఇన్నేళ్ళ ప్రణాళికాభివృద్ధి కాలం గడిచాక కూడా మనదేశంలోని దత్తాంశ సేకరణ పద్ధతులు సముచిత విశ్వసనీయ స్థాయికి చేరుకోలేదనడం వాస్తవ విరుద్ధమైన విషయం కాబోదు.

BRAOU

## 3.10 ముగింపు

మీరు ఇంత వరకు జాతీయాదాయం విశిష్టతను, ప్రాధాన్యాన్ని గురించి చదివారు. స్వాతంత్ర్యానికి పూర్వపరిస్థితి నేపథ్యంలో స్వాతంత్ర్యానంతర కాలంలో మన దేశంలో జాతీయాదాయాన్ని అంచనా వేయడానికి జరిగిన కృషిని పరిశీలించడం జరిగింది. ప్రణాళికా యుగంలో మనదేశ జాతీయాదాయంలో కలిగిన పెరుగుదలను సమీక్షించడంతో పాటు, తలసరి ఆదాయంలోని మార్పులను, రంగాల వారీ వాటాలను తెలిపి అభివృద్ధి తీరును స్పష్టపరిచే అంశాలను విద్యార్థులకు అందించడం జరిగింది. ప్రణాళికల అమలువల్ల దేశ ఆర్థికవ్యవస్థ ఎటువంటి మార్పులకు గురి అయింది-ముఖ్యంగా నైయక్తిక ఆదాయాలలో మార్పులు, ఆర్థిక శక్తి కేంద్రీకరణ, పేదరిక నిర్మూలన, ప్రజల జీవన ప్రమాణాల స్థితి మొదలైన అంశాలను గురించి వివరించడం జరిగింది. చివరిగా మనదేశంలో జాతీయాదాయానికి సంబంధించిన అంచనాలలోని లోపాలను గుర్తించి వివరించడం జరిగింది. ఈ పాఠం చదివాక విద్యార్థికి మన ఆర్థిక వ్యవస్థలోని పరిణామాల తీరుతెన్నులను గుర్తించి చక్కటి అవగాహన కులుగుతుందని భావించవచ్చు.

రచయిత
డా. ఏ. ఆర్.కె. మూర్తి.

BRAOU

## 3.11 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I కింది ప్రశ్నలకు 40 పంక్తులలో సమాధానాలు రాయండి.**

1. స్వాతంత్ర్యానికి పూర్వం జాతీయాదాయ గణన విషయంలో జరిగిన కృషిని వివరించండి.
2. ప్రణాళికా యుగం ప్రారంభమయ్యాక జరిగిన కృషిని వివరించండి.
3. వివిధ ప్రణాళికల కాలంలో స్థూలజాతీయోత్పాదన తలసరి ఉత్పాదనలలోని మార్పులను పేర్కొనండి.
4. మనదేశంలో జాతీయాదాయం అంచనాలలోని లోపాలను వివరించండి.

**II కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలు రాయండి**

1. స్థూల జాతీయాదాయం
2. తలసరి ఆదాయం
3. జాతీయాదాయం-ఆదాయ సంపదల పంపిణీ
4. ఆర్థిక శక్తి కేంద్రీకరణ.

## 3.12 చదవదగిన పుస్తకాలు

1. First Report of the National Income Committee

2. Final Report of the National Income Committee

3. V.K.R.V. Rao : Political and Economic Weekly 1979 Changing Structure of the Indian Economy as seen through National Accounts Data.

4. V.K.R.V. Rao : India's National Income - 1950-1980 (1983)

5. Govt. of India : Economic Survey 1993-94

6. CMIE : Basic Statistics Relating to the Indian Economy, Vol. I Aug. 1993

7. Suresh Tendulkar : Economic Inequalities and Poverty in India - An interpre tative View" Published in the "Development Process in the Indian Economy" by Brahmananda and Panchamukhi, 1967

## 3.13 పారిభాషిక పదాలు

| | |
|---|---|
| Constant Prices | : స్థిరమైన ధరలు |
| Per Capita Income | : తలసరి ఆదాయం |
| Standard of living | : జీవన ప్రమాణం |
| Capital - Output Ratic | : మూలధన-ఉత్పత్తి నిష్పత్తి |
| Population Explosion | : జనాభా విస్ఫోటనం |
| External Economics | : బాహిరమైన ఆదాలు |
| Industrial Sickness | : పారిశ్రామిక అస్వస్థత |
| Structural Changes | : నిర్మాణ గతమైన మార్పులు |
| Personal Income | : వైయక్తిక ఆదాయం |
| Managerial Skills | : నిర్వహణ నైపుణ్యం |
| Capital Accumulation | : మూలధన సంచనయనం |
| Barter System | : వస్తు మార్పిడి పద్ధతి |

BRAOU

BRAOU

# ఖండం - 2 : వ్యవసాయాభివృద్ధి

అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో వ్యవసాయరంగం ప్రముఖ రంగంగా ఉంటుంది. భారతదేశం కూడా వ్యవసాయ ప్రధాన దేశం. అధునాక కాలంలో ఒక దేశ ఆర్థికాభివృద్ధికి పారిశ్రామికాభివృద్ధి బాగా తోడ్పడుతుందని భావిస్తున్నప్పటికీ వ్యవసాయభివృద్ధి కూడా పారిశ్రామికాభివృద్ధితో సమానంగా ఉన్నప్పుడే ఆర్థికాభివృద్ధి జరుగుతుందనే వాస్తవానికి నిపుణులు గుర్తించక పోలేదు.

ఈ ఖండంలో భారత దేశ ఆర్థికాభివృద్ధి ప్రక్రియ వ్యవసాయ రంగం నిర్వహించిన, నిర్వహిస్తున్న ప్రముఖ పాత్రను వివరించడంజరిగింది. వ్యవసాయరంగం ప్రాముఖ్యాన్ని తెలిపి ప్రధాన సూచిక దేశజాతీయాదాయంతో వ్యవసాయ రంగం వెనకబడిందా, ప్రగతిపథంలో నడుస్తోందా లేద అనే విషయాన్ని స్పష్టంచేసే అంశం వ్యవసాయ ఉత్పాదకత స్థాయి ఈ అంశానికి సంబంధించిన వివరణ యూనిట్ 5 లో ఉంది. వ్యవసాయాభివృద్ధిని ప్రోత్సహించే వ్యవస్థాపరమైన ఏర్పాట్ల పరిస్థితి తాలూకు వివరాలు యూనిట్ 6 లో పొందు పరచడమైంది.

ఆధునిక ఉత్పాదకాల వాడకంతో వ్యవసారంగంలో ఇటీవలి కాలంలో ఏర్పడిన సస్య విప్లవం స్వరూప స్వభావాలను, విప్లవసాఫల్యానికి అనువైన పరిస్థితులను గురించి యూనిట్ వ్యవసాయిక ధరల తీరుతెన్నులను, వ్యవసాయ పారిశ్రామిక రంగాల మధ్య ఉన్న టర్మ్స్ ఆఫ్ట్రేడ్ వివరాలను పొందు పరచడమైంది.

**ఈ ఖండంలోని భాగాలు కింది విధంగా ఉంటాయి.**

భాగం - 4. జాతీయాదాయంలో వ్యవసాయ రంగం వాటా

భాగం - 5. వ్యవసాయ ఉత్పాదకత

భాగం - 6. భూసంస్కరణలు

భాగం - 7. హరిత విప్లవం

భాగం - 8. వ్యవసాయ ధరల విధానం.

B R A O U

BRAOU

# భాగం - 4 : జాతీయదాయంలో వ్యవసాయ రంగం వాటా

విషయక్రమం


4.0 లక్ష్యాలు

4.1 పరిచయం

4.2 జాతీయదాయంలో వ్యవసాయ రంగంవాటా

4.3 వ్యవసాయరంగంలో శ్రామిక శక్తి

4.4 వ్యవసాయరంగంలో శ్రామిక శక్తి 1901-1951

4.5 వ్యవసాయరంగంలో శ్రామిక శక్తి 1951-1991

4.6 తలసరి ఆదాయం పెరుగుదల

4.7 పంచవర్ష ప్రణాళికా కాలంలో తలసరి ఆదాయం వార్షిక పెరుగుదల రేటు

4.8 అంతర్జాతీయ అనుభవం

4.9 ముగింపు

4.10 నమూనా పరీక్షా ప్రశ్నలు

4.11 చదవదగిన పుస్తకాలు


## 4.0 లక్ష్యాలు

BRAOU

ఒక దేశ ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులను తెలుసుకోవాలంటే ఆ దేశం యొక్క జాతీయదాయ వివరాలను విశ్లేషించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఆర్థివ్యవస్థపరిస్థితి ఎలా ఉన్నది, ఏ దిశలో పయనిస్తున్నది, ఏ యే రంగం నుండి ఎంత లభిస్తుందనేది తెలుసుకోవచ్చు. భారతదేశంలాంటి అభివృద్ధి చెందుతున్నదేశంలో ఏయే రంగాలనుండి ఎంత ఆదయం లభిస్తుందనే విషయాన్నిబట్టి ఆర్థిక ప్రణాళికల్లో ఏయే రంగాలను అభివృద్ధి చేయాలనే విషయాలు స్పష్టమవుతాయి. మన దేశం అనాదిగా వ్యవసాయ ప్రధానదేశం. ఆదినుండి జాతీయాదాయంలో ఎక్కువ భాగం వ్యవసాయ రంగం నుండే లభిస్తున్నది. అయితే అభివృద్ధి దిశలో ఉన్నదేశంలో వ్యవసాయరంగం వాటా తగ్గటం అవసరం. ఇతర రంగాల ప్రాధాన్యత పెరగాల్సిన అవసరం ఎంతయినా ఉంది. ఈ నేపథ్యంలో భారతదేశపు వ్యవసాయరంగంవాటా, శ్రామికశక్తి, తలసరి అదాయం మొదలైన అంశాలను ఈ పాఠంలో వివరించడం జరిగింది.

## 4.1 పరిచయం

మన దేశ స్థూల జాతీయోత్పత్తికి అధిక మొత్తంలో ఆదాయాన్ని సమకూర్చేది వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు. మన ప్రజల ఆహార అవసరాలను తీర్చటమే కాకుండా దేశంలోని అనేక పరిశ్రమలకు ముడి సరుకులనందిస్తున్నది. పైగా దేశజనాభాలో మూడింట రెండువంతులవుంది ఈ రంగంపై ఆధారపడి బ్రతుకుతున్నారు మన దేశం నుంచి ఎగుమతయ్యే ప్రాథమిక ఉత్పత్తులు ప్రాసెస్ చేయబడిన ఉత్పత్తులలోను వ్యవసాయరంగం ప్రధాన పాత్రను పోషిస్తున్నది. గత 45 సంవత్సరాలలో మన దేశంలో వ్యవసాయరంగం గణనీయంగా అభివృద్ధి చెందింది. 1950-1951లో మనదేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి 51 మిలియన్ టన్నులుండగా 1994-95 నాటికి 191 మిలియన్ టన్నులకు చేరుకుంది. దీనితో దాదాపుగా ఆహారధాన్యాల విషయంలో స్వయం సమృద్ధిని సాధించడమే కాకుండా, పెరుగుతున్న జనాభాకు తలసరి ఆహారధాన్యాల లభ్యతను తగ్గకుండా చూడ గలుగుతున్నాం.

ఒక దేశ ఆర్థికాభివృద్ధిలో వ్యవసాయరంగం ఏ రకమైన పాత్రను పోషిస్తున్నదనే విషయాన్ని జాతీయాదాయంలో వ్యవసాయరంగం వాటాని బట్టి నిర్ణయించవచ్చు. దేశంలో అభివృద్ధి సాధిస్తున్న కొద్ది యితర రంగాల ప్రాధాన్యత పెరిగి జాతీయాదాయంలో వ్యవసాయరంగం వాటా తగ్గుతూవస్తుంది. వ్యవసాయేతర రంగాలు అభివృద్ధి చెందడంతో మిగులు శ్రామిక శక్తిని వ్యవసాయ రంగం నుండి యితర రంగాలకు మళ్ళించటానికి వీలవుతుంది. వ్యవసాయరంగంలో కొద్ది మందితో ఎక్కువ ఉత్పత్తి చేయటానికి వీలవుతుంది. వ్యవసాయరంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేస్తూ వ్యవసాయోత్పత్తులను ఇబ్బడి ముబ్బడిగా పెంచుతూ ఎగుమతులను కూడా పెంచుకోవచ్చు. అంటే అభివృద్ధి జాతీయాదాయంలో పెరుగుదలనే కాకుండా ఆర్థికాభివృద్ధిలో పెరుగుదలను కూడా ప్రతిబింబిస్తుంది. అయితే భారత ఆర్థికవ్యవస్థలో వ్యవసాయరంగం నేటికీ ప్రధాన పాత్రను నిర్వహిస్తున్నది. మన శ్రామిక శక్తి దాదాపు 70 శాతం వ్యవసాయరంగం మీదే ఆధారపడి ఉంది. జాతీయాదాయంలో దాదాపు 30 శాతం వ్యవసాయరంగం నుండే సమకూరుతున్నది.

## 4.2 జాతీయదాయంలో వ్యవసాయరంగం వాటా.

మనదేశంలో జాతీయాదాయపు అధికారిక అంచనాలు 1948-49 నుండి లభ్యమవుతున్నాయి. అయితే దీనికి పూర్వం కూడా మన దేశంలో జాతీయాదాయం అంచనాలను వేసిన వారు లేక పోలేదు. అయితే ఈ అంచనాలలో అనేక వ్యత్యాసాలున్నాయి. దాదాభాయ్ నౌరోజీ, బేరింగ్, బార్బర్, కర్జన్, వకీల్, మురంజన్ మొదలయినవారు ఈ అంచనాలు వేశారు. 19వ శతాబ్దపు రెండో అర్ధభాగం నుండి మొదటి ప్రపంచయుద్ధం వరకు మన జాతీయాదాయంలో వ్యవసాయరంగంవాటా యించుమించుగా 6 శాతంగానే ఉంది. డా॥ వి.కె.ఆర్.వి. రావు అంచనాల ప్రకారం తర్వాత కాలంలో స్వల్పంగా తగ్గుదల గోచరించింది. ఈయన అంచనాల ప్రకారం 1925-29 మధ్య యిది 57 శాతం ఉంది. 1931-32 కాలానికి 53 శాతానికి తగ్గింది. భారత ప్రభుత్వ వాణిజ్య మంత్రిత్వశాఖ వారు 1945-46 సంవత్సరానికి వేసిన అంచనాల ప్రకారం వ్యవసాయరంగంవాటా 44 శాతం ఉంది. వీరు తీసుకున్న భావనలు, లెక్కించిన పద్ధతులు, ఎంచుకున్న భౌగోళిక ప్రాంతాల స్వరూపాలదృష్ట్యా వీరి అంచనాలను ఖచ్చితంగా పోల్చి చూడలేక పోయినప్పటికి మనకు ఒక విషయం మాత్రం స్పష్టమవుతున్నది. అదేమిటంటే స్వాతంత్ర్యానికి పూర్వం 25-30 సంవత్సరాల వుందు జాతీయాందాయంలో వ్యవసాయరంగంవాటా తగ్గుతున్నది.

స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి మనకు అధికార అంచనాలు లభ్యమవుతున్నాయి. 1948-49 లో అధికారిక అంచనాల ప్రకారం జాతీయాదాయంలో వ్యవసాయరంగంవాటా 49 శాతం ఉంది. పట్టిక 4.1 లో ఈ వివరాలు చూడవచ్చు.

**పట్టిక - 4.1 జాతీయదాయంలో వ్యవసాయరంగం వాటా (రూ.కోట్లలో)**

| సంవత్సరం | జాతీయాదాయం కోట్ల రూ.లలో | వ్యవసాయాదాయం కోట్ల రూ.లలో | మొత్తం జాతీయాదాయంలో వ్యవసాయరంగం ఆదాయ శాతం |
|---|---|---|---|
| 1950-51 | 42,871 | 24,204 | 56.46 |
| 1960-61 | 62,904 | 32,793 | 52.13 |
| 1970-71 | 90,426 | 41,385 | 45.77 |
| 1980-81 | 1,22,427 | 45,536 | 39.63 |
| 1990-91 | 2,12,253 | 69,860 | 32.91 |
| 1991-92 | 2,13,983 | 68,480 | 32.00 |
| 1994-95 | 2,51,010 | 78,479 | 31.27 |



BRAOU

పట్టిక 4.1ను పరిశీలిస్తే 1950-51 లో జాతీయాదాయంలో 56.46 శాతం ఉన్న వ్యవసాయరంగం వాటా తర్వాత పది సంవత్సరాలలోను 50 శాతం పైననే ఉన్నట్లు స్పష్టమవుతున్నది. అదే 1994-95 సంవత్సరానికొచ్చేసరికి 31.27శాతానికి తగ్గింది. పై పట్టిక ద్వారా మనకు రెండు అంశాలు స్పష్టమతున్నాయి : మొదటిది, వ్యవసాయం దాని అనుబంధ రంగాలు జాతీయాదాయంలో అత్యధిక వాటాని కలిగి ఉన్నాయి. రెండోది 1950-51నుండి క్రమేపీ వ్యవసాయ రంగంవాటా తగ్గుతూవస్తున్నది. వ్యవసాయరంగం జాతీయాదాయంలో అత్యధిక వాటాను కలిగి ఉందనే విషయాన్ని దిగువ ఇచ్చిన పట్టిక 4.2 స్పష్టం చేస్తున్నది.

### పట్టిక - 4.2 జాతీయాదాయంలో వివిధ రంగాల వాటా (1980-81 ధరలలో)

| | రంగం | 1950-51 | 1960-61 | 1970-71 | 1980-81 | 1990-91 | 1994-95 |
|---|---|---|---|---|---|---|---|
| 1. | వ్యవసాయం | 56.45 | 52.13 | 45.77 | 39.63 | 32.91 | 31.27 |
| 2. | పరిశ్రమలు | 15.05 | 18.74 | 22.35 | 24.37 | 28.03 | 27.53 |
| 3. | వాణిజ్యం రవాణ కమ్యూనికేషన్లు | 11.00 | 12.63 | 14.25 | 16.70 | 17.78 | 19.01 |
| 4. | ఇతర సేవలు | 17.49 | 16.50 | 17.63 | 19.30 | 21.28 | 22.19 |
| | మొత్తం | 100.00 | 100.00 | 100.00 | 100.00 | 100.00 | 100.00 |

పారిశ్రామికీకరణ ఫలితంగా నానాటికి వ్యవసాయ రంగంవాటా తగ్గుతున్నప్పటికి పై పట్టికను పరిశీలిస్తే భారత ఆర్థిక వ్యవస్థలో జాతీయాదాయాన్ని సమకూర్చటంలో నేటికీ వ్యవసాయరంగమే అగ్రస్థానంలో ఉందని నిస్సందేహంగా చెప్పవచ్చు. 1950-51 లో 56.46 శాతం ఉన్న వ్యవసాయరంగంవాటా 1994-95 నాటికి 31.27 శాతానికి తగ్గగా యిదేకాలానికి పారిశ్రామిక రంగంవాటా 15.05 శాతం నుండి 27.53 శాతానికి పెరగటం గమనార్హం. ఇతర రంగాలు అభివృద్ధి చెందటంవల్ల వ్యవసాయ రంగంవాటా 30 శాతం దగ్గర నిలకడగా ఉంది. అయినప్పటికీ యిది ఎక్కువే అని చెప్పవచ్చు. అయితే మన వ్యవసాయరంగం ఎక్కువగా ప్రకృతి మీద ఆధారపడి ఉండటంవల్ల యిది ఎప్పటికప్పుడు ఒడిదుడుకులకు లోనవుతున్నది. నీటి పారుదల విద్యుచ్ఛక్తి మొదలైన సౌకర్యాలున్నచోట మేలురకం వంగడాలు, రసాయనిక ఎరువులు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు మొదలైనవి అనుసరించటం ద్వారా మంచి దిగుబడి సాధ్యమవుతున్నది.

మన జాతీయాదాయంలో వస్తున్న ఈ మార్పులకు కారణం ఆర్థిక ప్రణాళికల్లో మనం చేపట్టిన ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలే. అభివృద్ధి పథంలో పారిశ్రామిక రంగంలో శీఘ్రగతిన పెరుగుదల ఉండటంవల్ల పారిశ్రామిక రంగం వాటా పెరుగుదల కూడా మిగిలిన వాటితో పోల్చినపుడు ఎక్కువ ఉంది. అయితే వ్యవసాయరంగంలో యింతటి పెరుగుదల రేటు లేదు. ఇదే విషయాన్ని దిగువ పట్టిక (4.3) స్పష్టం చేస్తున్నది.

BRAOU

పట్టిక - 4.3 స్థూలజాతీయోత్పత్తిలో వివిధ రంగాల పెరుగుదల రేటు

| రంగాల పేర్లు | సాలుసరి కాంపౌండ్ వృద్ధి రేటు 1950-51 నుండి 1960-61 | 1960-61 నుండి 1970-71 | 1970-71 నుండి 1980-81 | 1980-81 నుండి 1990-91 | 1950-51 నుండి 1990-91 |
|---|---|---|---|---|---|
| 1. వ్యవసాయ రంగం | 3.0 | 2.3 | 1.5 | 3.6 | 2.6 |
| 2. పారిశ్రామిక రంగం | 6.2 | 5.4 | 4.0 | 6.7 | 5.6 |
| 3. సేవల రంగం | 4.1 | 4.6 | 4.3 | 6.6 | 4.9 |
| స్థూల దేశీయోత్పత్తులు | 3.9 | 3.7 | 3.1 | 5.6 | 4.1 |

పట్టిక 4.3ను పరిశీలిస్తే వ్యవసాయ రంగంలో 1950-51లో 3 శాతం ఉన్న పెరుగుదలరేటు 1980-81 నాటికి 1.5 శాతానికి పడిపోయింది. తర్వాత 1980-81 నుండి 1990-91 నాటికి ఊపందుకుని 3.6 శాతానికి చేరుకున్నది. మొత్తం 40 సంవత్సరాల కాలాన్ని-అంటే 1950-51 నుండి 1990-91 వరకు-తీసుకుని పరిశీలిస్తే వ్యవసాయరంగంలో సగటున సంవత్సరానికి 2.6 శాతం పెరుగుదల మాత్రమే ఉంది. అయితే యిదే 40 సంవత్సరాల కాలంలో పారిశ్రామిక రంగంలో వార్షిక పెరుగుదల సగటున 5.6 శాతం ఉండటం గమనించదగినది. సేవల రంగంలో సయితం వార్షిక పెరుగుదల 4.9 శాతం ఉండటం హర్షించదగిన విషయం

జాతీయాదాయంలో వివిధ రంగాలలోని వాటాల మార్పులను అర్థికాభివృద్ధి సిద్ధాంతాలు కూడా బలపరుస్తున్నాయి. అభివృద్ధిచెందిన దేశాలు స్థూలదేశీయోత్పత్తిని పరిశీలిస్తే పరిశ్రమలు, సేవల రంగం ఎక్కువ వాటాను వ్యవసాయరంగం తక్కువ వాటాను కలిగి ఉండటం గమనించవచ్చు. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల తలసరి ఆదాయాల్లో వ్యత్యాసాల్లో కూడ జాతీయాదాయంలో వివిధ రంగాల వాటాలేనని చెప్పవచ్చు. అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థలన్నీ ప్రధానంగా పారిశ్రామిక దేశాలు కాగా అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రధానంగా వ్యావసాయికదేశాలు గా ఉన్నాయి.

పారిశ్రామికీకరణ పెరుగుతున్న కొద్దీ పరిశ్రమలు, సేవల రంగాలు పెరుగుతాయి. ప్రస్తుతం భారత ఆర్థికవ్యవస్థ యిదే రకమైన సంధికాలంలో ఉంది. అంటే వ్యవసాయార్థిక వ్యవస్థ నుండి పారిశ్రామిక వ్యవస్థగా రూపొందుతున్నది. ఈ ప్రక్రియలో జాతీయాదాయ నిర్మాణంలోను మార్పులు అనివార్యం. అయితే మన దేశంలో ఈ మార్పులు చాలా నెమ్మదిగా జరుగుతున్నాయి. దీనికి గల ముఖ్య కారణం మన దేశంలో పారిశ్రామిక పెరుగుదలరేటు స్వల్పంగా ఉండటం. అభివృద్ధి దిశలో సేవల రంగంలో అభివృద్ధి ఉంటుందనే విషయం భారతదేశం విషయంలోను రుజువయింది.

జాతీయాదాయ నిర్మాణంలో యింకా మార్పులు తీసుకుని రావాలంటే పారిశ్రామికీకరణను వేగిర పరచాలి: అలా అని వ్యవసాయరంగాన్ని అశ్రద్ధ చేయకూడదు. వ్యవసాయ ప్రధానమైన పరిశ్రమలకు వ్యవసాయరంగం ముడి సరుకులను అందిస్తుందనే విషయాన్ని గుర్తుంచుకొని పారిశ్రామికీకరణలో వ్యవసాయరంగ అభివృద్ధికి తగిన విధంగా కృషిచేయాలి. ఈ విధంగా పారిశ్రామిక రంగంతో పాటు వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేస్తేనేగాని భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా రూపు చెందదు.

BRAOU

## 4.3 వ్యవసాయరంగంలో శ్రామిక శక్తి (Share of Agriculture in the Work Force)

మూడో ప్రపంచదేశాలలోని గ్రామీణ జనాభా 1950 లో 1.4 బిలియన్లుండగా 1990 నాటికది 2.7 బిలియన్లకు చేరుకున్నది. 2000 సంవత్సరాలకిది 3 బిలియన్లుండవచ్చని అంచనావేస్తున్నారు. ఈ పెరుగుదల కూడా కారణాలు జనాభా పట్టణ ప్రాంతాలకు వలస వెళ్ళటం. మరొకటి జనాభా పెరుగుదల రేటు స్వల్పంగా తగ్గటం. తక్కువ ఆదాయాలుండే ఆర్థికవ్యవస్థలలో వ్యవసాయమే ప్రధాన వృత్తి. వ్యవసాయేతర కార్యకలాపాలు గ్రామీణ రంగాలలో చాలా తక్కువ. కొద్దో గొప్పో ఉన్నప్పటికి ఆధునిక పరిశ్రమలధాటికి తట్టుకో లేక అవికూడా మృగ్యమై పోతున్నాయి. ప్రపంచబాంకు అంచనా ప్రకారం 1988లో వ్యవసాయరంగం 72 శాతం శ్రామికశక్తి ఉపాధి కల్పిస్తు న్నప్పటికి స్థూల దేశీయోత్పత్తిలో దాని వాటా 32 శాతం మాత్రమే. అదే అభివృద్ధి చెందిన దేశాలలో ఈ వాటా 7 నుండి 3 శాతం మాత్రమేననే విషయాన్ని గమనించాల్సి ఉంది.

భారతదేశంలో వ్యవసాయరంగం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అత్యధిక జనాభాకు ప్రధాన వృత్తిగా ఉన్నది. జనాభాలెక్కలను పరిశీలిస్తే మన దేశంలో 67 శాతం శ్రామిక శక్తికి వ్యవసాయరంగం ఆలంబనగా ఉన్నట్లు తెలుస్తున్నది. దీనిలోను ఎక్కువ మంది వ్యవసాయసేద్యపు పనుల్లోనే ఉన్నట్లు వెల్లడవుతున్నది. వ్యవసాయ అనుబంధరంగాలయిన పశుపోషణ, అడవులు, మత్స్యపరిశ్రమ మొదలైన వాటిపై ఆధారపడిన వారి సంఖ్య చాలా స్వల్పం. పైగా మొత్తం శ్రామిక శక్తిలో వీరి నిష్పత్తిని పరిశీలిస్తే 1980 వరకు నిలకడగా ఉన్నట్లు ఆ తర్వాత తగ్గ తున్నట్లు తెలుస్తున్నది. ఎక్కువ మంది జనాభా వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై ఆధారపడటం వ్యవసాయరంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగితను సూచిస్తున్నది. ప్రచ్ఛన్న నిరుద్యోగిత ఫలితంగా తలసరి శ్రామిక ఉత్పత్తి తక్కువగా ఉండటమే కాకుండా పేదరికం కూడా పెరుగుతుంది.

భారతదేశ జనాభా వృత్తుల వారీ విభజనలో కనపడే మరో అంశం ఏమిటంటే గత 90 సంవత్సరాలుగా పారిశ్రామిక రంగంపై ఆధారపడిన శ్రామిక శక్తి కూడా నిలకడగానే ఉంది. మన జనాభాలోని వృత్తుల వారీ విభజనలో ఈ స్తబ్దతకుగల కారణాలను పరిశీలించటానికి స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యం తర్వాత కాలాన్ని పరిశీలించాల్సి ఉంది.

## 4.4 వ్యవసాయరంగంలో శ్రామిక శక్తి 1901-1951

ఈ శాతాబ్దపు తొలి సగభాగంలో వ్యవసాయరంగం పై ఆధారపడిన శ్రామిక శక్తి విషయంలో మార్పేమీ లేదు (71 శాతం దగ్గర నిలకడగా ఉంది). బ్రిటిష్ వారనుసరించిన దమననీతి ఫలితంగా బ్రిటిష్ వారి వస్తువులు మన దేశపు చేతివృత్తులను క్షీణంపచేశాయి. దీనితో చేతివృత్తులు, గృహపరిశ్రమలమీద ఆధారపడిన కుటుంబాల సంఖ్య తగ్గటమే కాకుండా వీరికి వేరే వృత్తులు లభించక వ్యవసాయరంగంపై ఆధార పడనారంభించారు. ఈ కాలంలో అంటే 1901 లో 17 శాతం ఉన్న భూమిలేని శ్రామికలసంఖ్య 1950 నాటికి 20 శాతానికి పెరిగింది. 19వ శాతాబ్దంలో ప్రారంభించబడిన తోటలపెంపకం, వస్త్ర పరిశ్రమ పెద్దగా అవకాశాలను పెంచలేకపోయింది. ఆధునిక పారిశ్రామిక రంగం కేవలం యంత్రాల దిగుమతి, సాంకేతిక పరిజ్ఞానం దిగుమతులకు పరిమితమైఉంది. అంటే మూలధన సాంద్రత కలిగిన పరిశ్రమలు దిగుమతి చేసుకున్న యంత్రాలతో చాలా తక్కువ సంఖ్యలో ప్రత్యక్ష ఉపాధిని కల్పించింది. పారిశ్రామిక రంగం పెరుగుదల పరిమితంగా ఉండటానికి మరో కారణం అధిక జనాభాతో అస్తవ్యస్తంగా ఉన్న వ్యవసాయరంగం. వ్యవసాయరంగం కేవలం జీవనాన్ని సమకూర్చిందిగాని కొంచమైనా మిగులు ఏర్పరచక పోవటంతో పారిశ్రామికంగా ఉత్పత్తి అయిన వినియోగ వస్తువులను కొనుగోలుచేయలేక పోయారు.

BRAOU

ఫలితంగా ఈ వస్తువులకు డిమాండ్ పెరగకపోవటంతో ఈ వస్తువులనుత్పత్తి చేసే పరిశ్రమలు పెరగలేదు. అధికవత్తిడికి లోనైన వ్యవసాయరంగం మఖ్యంగా కొంతమేర పారిశ్రామికాభివృద్ధికుంటుపడి ఆధునిక పారిశ్రామికీకరణను అడ్డుకున్నది.

## 4.5 వ్యవసాయరంగంలో శ్రామిక శక్తి 1951-91

మన దేశంలో వృత్తుల వారీ విభజనను మార్చేందుకు ప్రభుత్వం ఎంత ప్రయత్నించినప్పటికి పరిస్థితిలో పెద్ద మార్పేమీలేదు. 1951 నుండి ప్రభుత్వం పారిశ్రామికీకరణకు అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికి 1951 నుండి వృత్తుల వారీ విభజనపై దాని ప్రభావం నామ మాత్రం. దిగువ ఇచ్చిన పట్టిక (4.4)లో మన దేశంలో వృత్తుల వారీ విభజనను గమనించండి.

**పట్టిక - 4.4 1951-91 మధ్య వివిధరంగాలలో వృత్తులవారీ విభజన**

| రంగాలు | 1951 | 1961 | 1971 | 1981 | 1991 |
|---|---|---|---|---|---|
| ఎ. వ్యవసాయరంగం | 72.1 | 71.8 | 72.1 | 68.8 | 66.8 |
| 1. వ్యవసాయదారులు | 50.0 | 52.8 | 43.4 | 41.6 | 38.4 |
| 2. వ్యవసాయకార్మికులు | 19.7 | 16.7 | 26.3 | 24.9 | 26.4 |
| 3. పశుసంపద, అడవులు, మత్స్య పరిశ్రమ, వేట, తోటలపెంపకం | 2.4 | 2.3 | 2.4 | 2.3 | 1.9 |
| బి. పారిశ్రామికరంగం | 10.7 | 12.2 | 11.2 | 13.5 | 12.7 |
| సి. సేవలరంగం | 17.2 | 16.0 | 16.7 | 17.7 | 20.5 |

పట్టిక 4.4 ను పరిశీలిస్తే వ్యవసాయరంగంపై ఆధారపడిన వారి శాతం 1951 నుండి 71 వరకు 72 శాతంగా ఉండగా 1991 నాటికది 67 శాతం తగ్గింది. స్పష్టంగా కనిపించే మార్పేమంటే 1951 లో 50 శాతం ఉన్న వ్యవసాయదారులు 1991 నాటికి 38 శాతానికి తగ్గారు. అయితే యిదే కాలంలో వ్యవసాయ శ్రామికులు 19.7 శాతం నుండి 26.4 శాతానికి పెరిగారు. దీనినిబట్టి మనకు అర్థమయ్యేదేమంటే భూమిఅనేది కొందరిచేతుల్లోనే కేంద్రీ కృతమై ఉందని, ఉపాంత, చిన్న రైతులు తమ భూములను కోల్పోయి వ్యవసాయ శ్రామికులుగా మారుతున్నారని.

పరిశ్రమలు, సేవల రంగంలో భారీ పెట్టుబడులు పెట్టినప్పటికి 1951 నుండి వృత్తులవారీ విభజనలో దాని ప్రభావం పెద్దగా కనపడలేదు. 1951-1971 మధ్య పారిశ్రామిక, సేవారంగాలలో 28 శాతం శ్రామికశక్తి ఉండగా, పారిశ్రామిక రంగంలో కొంచెం తగ్గుదల ఉండి ఆమేర సేవలరంగంలో ఉన్న వారి శాతం పెరిగింది. 1991 నాటికి పరిస్థితిలో కొంత మార్పు చోటు చేసుకుని పరిశ్రమలు, సేవల రంగంలోని శ్రామిక శక్తి 28 నుండి 33 శాతానికి పెరిగింది. పై విషయాలన్నింటిని పరిశీలిస్తే మనకు స్థూలంగా స్పష్టమయ్యేదేమంటే 1951 నుండి దేశంలో వ్యవసాయ రంగం నుండి పరిశ్రమలు, సేవల రంగాలకు తరలి వెళ్ళినవారి సంఖ్య స్వల్పం, ఆర్థికాభివృద్ధి జరిగినపుడు వృత్తులవారీ విభజనలో వ్యవసాయరంగంలో ఉన్న జనాభా పరిశ్రమలు, సేవల రంగానికి తరలి వెళ్ళుతుందనే విషయాన్ని మనం అంగీకరించేపక్షంలో భారతదేశం యింకా ఆర్థికాభివృద్ధి సాధించలేదని చెప్పవచ్చు.

BRAOU

## 4.6 తలసరి ఆదాయం పెరుగుదల

దేశంలోని ఆర్థిక కార్యకలాపాలన్నింటిని కొలవటానికి తలసరి ఆదాయాన్ని సాధారణంగా ప్రమాణంగా తీసుకుంటారు. అభివృద్ధిచెందుతున్న దేశాలలో తలసరి ఆదాయం తక్కువగా ఉంటుంది. 1991 లో భారతదేశపు తలసరి ఆదాయం 330 అమెరికన్ డాలర్లు. ఏవోకొన్నిదేశాలను మినహాయిస్తే ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం అనుభవిస్తున్న కోవలో ఉంటుంది భారతదేశం. 1951 నుండి ఆర్థిక ప్రణాళికలు మొదలయి ఎనిమిదో ప్రణాళిక పూర్తవుతున్నది. మన ప్రణాళికల ప్రధాన లక్ష్యాలలో ఒకటేమంటే ఉత్పత్తిని గరిష్ఠస్థాయికి పెంచి అత్యధిక జాతీ యాదాయాన్ని తద్వారా తలసరి ఆదాయాన్ని పెంపొందించుకోవటం. మన ప్రణాళికల్లో ఈ విషయమై జరిగిన కృషిని పరిశీలించాలంటే తలసరి అదాయపు పెరుగుదల తీరుతెన్నులను పరిశీలించాల్సి ఉంటుంది. అందు వలన గత నలభై సంవత్సరాలుగా మన జాతీయాదాయం, తలసరి ఆదాయం పెరుగుదల ధోరణులను యిప్పుడు పరిశీలిద్దాం.

జాతీయాదాయం, తలసరి ఆదాయం లెక్కలను ప్రస్తుతధరలలో లెక్కిస్తుంటారు. ప్రస్తుతధరలలో అంచనా వేసిన జాతీయదాయం లెక్కలు ఆర్థికవ్యవస్థపెరుగుదలకు సంబంధించిన ఖచ్చితమైన అంచనాలు చూపవు. ఎందుకంటే ప్రస్తుత ధరలలో జాతీయాదాయం పెరుగుదల అనేది రెండు అంశాల ప్రభావం మూలంగా ఉంటుంది. అందులో మొదటిది నిజమైన వస్తు సేవల ఉత్పత్తిలో పెరుగుదల. రెండోది ధరల పెరుగుదల. జాతీయాదాయం పెరుగుదల మొదటి అంశం కారణమైతే అది నిజమైన వృద్ధిని సూచిస్తుంది. వాస్తవికంగా ప్రజలకు ఎక్కువ వస్తు సేవలు లభ్యమవుతాయి. అదే రెండవ అంశం మూలంగానైతే ద్రవ్యరూపంలో ధరల పెరుగుదలను సూచిస్తుంది. అందుకని ధరల స్థాయుల్లోని మార్పుల ప్రభావాన్ని తొలగించి చూపించేందుకని జాతీయాదాయపు లెక్కలను నిలకడధరలలో చూపుతారు. అందువల్ల నిలకడ ధరలలో ఉన్న జాతీయాదాయపు అంచనాలు పోల్చి చూసుకోవటానికి ఉపకరిస్తాయి కాని యివి జనాభా ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోవు. అందు వల్ల జనాభా పెరుగుదల ప్రభావాలు లేకుండా చేయాలంటే తలసరి జాతీయోత్పత్తిని కాని లేదా తలసరి అదాయాన్ని గాని అంచనా వేయాల్సి ఉంటుంది. నిలకడధరలలో నికరజాతీయోత్పత్తి పెరుగుదల మొత్తం ఉత్పత్తిలోని పెరుగుదలను వస్తుసేవల ఉత్పత్తిలోని పెరుగుదలను సూచించగా, నిలకడ ధరలలో జాతీయాదాయం జీవన ప్రమాణ స్థాయిల్లోని మార్పులను సూచిస్తుంది. ఇదే విషయం దిగువ సూచించిని పట్టికలో గమనించవచ్చు.

BRAOU

పట్టిక 4.5 ను గమనిస్తే 1950-51 నుండి 1980-81 వరకు అంటే మూడు దశాబ్దాల కాలంలో జాతీయదాయం యొక్క వార్షిక పెరుగుదలరేటు 3.4 శాతం ఉండగా, తలసరి ఆదాయం పరుగుదల రేటు 1.2 శాతం ఉంది. అదే ప్రస్తుత ధరలలో లెక్కించినపుడు నికరజాతీయోత్పత్తిలో పెరుగుదల రేటు 8.9 (సంవత్సరానికి) అదే తలసరి ఆదాయంలో పెరుగుదల 6.6 శాతం ఉంది. అయితే ప్రస్తుత ధరలలో నికర జాతీయాత్పత్తి లో పెరుగుదల అనేది భ్రాంతి మాత్రమే. ఎందుకంటే అది ద్రవ్యరూపం ధరల పెరుగుదలను పరిగణనలోకి తీసుకుంటుంది కాబట్టి.

## పట్టిక - 4.5 నికర, తలసరి జాతీయోత్పత్తి (1950 నుండి 1993-94)

| సంవత్సరం | 1980-81 ధరలలో | | ప్రస్తుత ధరలలో | |
|---|---|---|---|---|
| | నికరజాతీ యోత్పత్తి | తలసరి నికర జాతీయోత్పత్తి | నికరజాతీ యోత్పత్తి | తలసరి నికర జాతీయోత్పత్తి |
| 1950-51 | 40,454 | 1,127 | 8,525 | 238 |
| 1960-61 | 58,602 | 1,350 | 14,160 | 326 |
| 1970-71 | 82,211 | 1,520 | 36,362 | 672 |
| 1980-81 | 1,10,685 | 1,630 | 1,10,685 | 1,630 |
| 1990-91 | 1,86,469 | 2,223 | 4,18,057 | 4,983 |
| 1991-92 | 1,86,418 | 2,178 | 4,79,001 | 5,596 |
| 1992-93 | 1,94,093 | 2,236 | 5,43,566 | 6,234 |
| 1993-94 | 2,02,670 | 2,282 | 6,15,273 | 6,929 |
| **పెరుగుదల రేటు:** | | | | |
| 1950-51 నుండి 1960-61 | 3.8 | 1.8 | 5.2 | 3.2 |
| 1960-61 నుండి 1970-71 | 3.4 | 1.2 | 9.9 | 7.5 |
| 1970-71 నుండి 1980-81 | 3.0 | 0.7 | 11.7 | 9.2 |
| 1980-81 నుండి 1990-91 | 5.4. | 3.1 | 14.2 | 11.6 |
| 1990-91 నుండి 1993-94 | 2.6 | 1.0 | 13.7 | 12.4 |
| 1950-51 నుండి 1980-81 | 3.4 | 1.2 | 8.9 | 6.6 |

BRAOU

పట్టిక 4.5లో వివరాలను ఇంకాలోతుగా పరిశీలించేందుకు మూడు భాగాలుగా విడగొట్టి పరిశీలించినప్పుడు ప్రణాళికాయుగపు తొలి దశాబ్దం (1950-51) నుండి 1960-61) లో నికర జాతీయోత్పత్తి వార్షిక పెరుగుదల రేటు సగటున 3.8 శాతం ఉంది. కాని తర్వాత కాలంలో తగ్గింది. 1960-61 నుండి 1970-71 వరకు, నికర జాతీయోత్పత్తి 3.4 శాతానికి పడిపోగా అదే నికర తలసరి జాతీయోత్పత్తి అయితే 1.2 శాతానికి పడి పోయింది. తర్వాత పది సంవత్సరాలు అంటే 1970-71 నుండి 1980-81 వరకు నికర జాతీయోత్పత్తిలో పెరుగుదల సంవత్సరానికి 0.7 శాతం చొప్పున పడి పోయింది.

1977 సంవత్సరం నాటికి తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేసి ప్రజల జీవన ప్రమాణస్థాయిని మెరుగు పరచాలని ద్వితీయ పంచవర్ష ప్రణలిక దీర్ఘకాలిక లక్ష్యాలుగా పేర్కొన్నారు. కాని మొత్తం మీద పరిశీలిస్తే 1950-51 నుండి 1980-81 నాటికి అంటే ముప్పయి సంవత్సరాల కాలంలో ఇది 50 శాతం మాత్రమే పెరిగింది. దీనిని బట్టి మన ప్రణాళికలెంత విజయవంతమవుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. 43 సంవత్సరాలకు అంటే 1993-94 నాటికి గాని మన తలసరి ఆదాయం రెట్టింపు కాలేదు.

80 దశకంలో పెరుగుదల రేటులో గణనీయమైన అభివృద్ధి కన్పించింది. 1980-81, 1990-91 మధ్య నికర జాతీయోత్పత్తిలో పెరుగుదల సంవత్సరానికి సగటున 5.4 శాతం ఉండగా తలసరి నికర జాతీయోత్పత్తిలో పెరుగుదల 3.1 శాతం ఉంది (1980-81 ధరలలో). ఇది చాలా ఆరోగ్యకరమైన మార్పు. 1990-91 నుండి 1993-94 మధ్య 1980-81 ధరలలో నికర జాతీయోత్పత్తి వార్షిక పెరుగుదల రేటు సగటున 2.6 శాతం ఉండగా తలసరి ఆదాయంలో పెరుగుదల కేవలం 1 శాతం మాత్రమే ఉంది.

## 4.7 పంచవర్ష ప్రణాళికా కాలంలో తలసరి ఆదాయం వార్షిక పెరుగుదల రేటు

మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో నికర జాతీయోత్పత్తిలో పెరుగుదల సంవత్సరానికి సగటున 3.6 శాతం (1970-71 ధరలలో) ఉండగా రెండో ప్రణాళికా కాలంలో అది 4 శాతానికి చేరుకున్నది. కాని మూడో ప్రణాళికా కాలంలో మాత్రం యిది 2.2 శాతానికి పడిపోయింది అంటే కేవలం పెరుగుతున్న జనాభా ప్రభావాన్ని తట్టు కోవటానికి ఉపయోగ పడింది. మూడో ప్రణాళికా కాలంలో తలసరి ఆదాయం పెరుగుదల శూన్యం. దీనికి గల ముఖ్యకారణం 1965-66 లో ఏర్పడిన క్షామం. తర్వాత కాలంలో కూడా కరువుతో పాటు వాణిజ్యరంగంలో మాంద్యం ఏర్పడింది. 1967-68 తర్వాత తిరిగి ఆర్థికవ్యవస్థ పుంజుకోనారంభించి క్రమేపీ పెరుగుదలవైపు మళ్ళింది. నాలుగో పంచవర్ష ప్రణాళికా కాలంలో, జాతీయదాయంలో వార్షిక పెరుగుదల సగటున 3.1 శాతానికి పడిపోగా అదే తలసరి ఆదాయమైతే సంవత్సరానికి సగటున 1.0 శాతానికి పడిపోయింది. నాల్గో ప్రణాళికలో పెరుగుదల రేటు అల్పంగా ఉండటానికి గల కారణాలు 1972-73, 1973-74 లలో ధరలు విపరీతంగా పెరగటం, ఉత్పత్తులు పడి పోవటం.

ఐదో ప్రణాళికా కాలంలో జాతీయాదాయంలో వార్షిక పెరుగుదలరేటు 4 శాతం ఉండగా, తలసరి ఆదాయంలో పెరుగుదల రేటు 2.3 శాతం ఉంది. ఆరో ప్రణాళికా కాలంలో జాతీయాదాం పెరుగుదల రేటు 4.7 శాతం ఉండగా తలసరి ఆదాయం పెరుగుదల రేటు 2.5 శాతం ఉంది. ఏడో ప్రణాళికా కాలంలో జాతీయాదాయం పెరుగుదల రేటు 5.4 శాతం ఉండగా, తలసరి ఆదాయంలో పెరుగుదల 3.34 శాతం ఉంది. ఏడో ప్రణాళిక తన లక్ష్యమైన జాతీయాదాయపు పెరుగుదల 5 శాతాన్ని సాధించటమే కాకుండా తలసరి ఆదాయంలో సయితం నిర్దేశించిన 3 శాతం లక్ష్యాన్ని చేరుకోవటం హర్షించదగిన విషయం.

BRAOU

## 4.8 అంతర్జాతీయ అనుభవం

కోలిన్ క్లార్క్ తన ఆర్థిక పురోభివృద్ధి పరిస్థితులు (Conditions of Economic Progress) (1940) అనే గ్రంథంలో అత్యున్నత సగటు తలసరి వాస్తవిక ఆదాయం తృతీయ రంగంలో ఎక్కువ మంది జనాభా ఆధార పడటాన్ని సూచిస్తుందని, తక్కువ తలసరి సగటు వాస్తవిక ఆదాయం తక్కువ మంది తృతీయ రంగంపై ఆధార పడటాన్ని ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధార పడటాన్ని సూచిస్తుందని పేర్కొన్నాడు ఎజిబి ఫిషర్ కూడా యిదే అభిప్రాయాన్ని వెల్లడించాడు. కొంతమంది ఆర్థిక వేత్తలు కోలిన్ క్లార్క్ చెప్పిన విషయాన్ని సమర్థించగా మరికొందరు వ్యతిరేకించారు. దిగువ ఇచ్చిన పట్టికలో జాతీయాదాయంలో వ్యవసాయ రంగ వాటాలు శ్రామిక శక్తి ఎంపికచేసిన దేశాలలో ఇవ్వడమైంది.

**పట్టిక - 4.6 ఎంపిక చేసిన దేశాలలో తలసరి ఆదాయం, జాతీయాదాయంలో వ్యవసాయ రంగంలో శ్రామికశక్తి వాటా**

| దేశం | సంవత్సరం | తలసరి ఆదాయం అమెరికన్ డాలర్లలో | జాతీయాదాయంలో వ్యవసాయరంగ వాటా శాతంలో | శ్రామిక శక్తి వ్యవసాయరంగంలో |
|---|---|---|---|---|
| యు యస్ ఎ | 1960 | 2,500 | 4 | 7 |
| | 1993 | 24,740 | 3 | 2 |
| యు.కె. | 1960 | 1,200 | 4 | 4 |
| | 1993[1] | 18.060 | 2 | 2 |
| జర్మనీ | 1960 | 1220 | 6 | 14 |
| | 1993 | 23,560 | 1 | 3 |
| జపాన్ | 1960 | 420 | 13 | 33 |
| | 1993 | 31,490 | 2 | 7 |
| ఇండియా | 1960 | 70 | 50 | 74 |
| | 1993 | 300 | 31 | 66 |

[1]1993 నాటి అంకెలు సమైక్య జర్మనీవి.

పట్టిక 4.6 ను పరిశీలిస్తే తక్కువ మంది వ్యవసాయ రంగంపై ఆధారపడిన చోట ఎక్కువ తలసరి ఆదాయం ఉన్నట్లు వెల్లడవుతున్నది. అభివృద్ధిచెందిన అమెరికా, ఇంగ్లండ్, జర్మనీ, జపాన్ దేశాలలో వ్యవసాయరంగంపై ఆధారపడిన వారి శాతం చాలా స్వల్పంగా ఉంది. తలసరి ఆదాయాలు మాత్రం చాలా హెచ్చుగా ఉన్నాయి. దీనికి భిన్నంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో ఎక్కువ మంది వ్యవసాయరంగంపై ఆధారపడి ఉన్నారు, అతి తక్కువ తలసరి ఆదాయాన్ని కలిగి ఉన్నారు. తలసరి ఆదాయం పెరుగుతున్నకొద్దీ వ్యవసాయరంగంపై ఆధారపడే వారి సంఖ్య తగ్గి పరిశ్రమలు, సేవారంగంపై ఆధారపడే వారి సంఖ్య పెరుగుతున్నది. దీనిని బట్టి కోలిన్ క్లార్క్ చెప్పిన విషయం నిజమని రుజువవు తున్నది. అభివృద్ధి చెందిన అమెరికా, ఇంగ్లండ్, జర్మనీ, స్వీడన్, జపాన్, పూర్వపు సోవియట్ యూనియన్ దేశాల ఆర్థికాభివృద్ధి తీరుతెన్నులను పరిశీలించినప్పుడు వ్యవసాయం, దాని అనుబంధ రంగాలనుండి పారిశ్రామిక, సేవల రంగాలకు శ్రామిక శక్తి తరలివెళ్ళి నట్లు స్పష్టమైంది.

గత కొన్ని దశాబ్దాలుగా అనేక అభివృద్ధిచెందిన దేశాలు చెప్పుకోతగిన రీతిలో నికరజాతీయోత్పత్తిలో పెరుగుదలను సాధించాయి. ఈ దేశాలలో తయారీరంగం, వాణిజ్యరంగాలలో పెరుగుదలరేటు చాలా ఎక్కువగా ఉంది. ఈ రంగాలలో పెరుగుదల సంవత్సరానికి 10 శాతం పైనే ఉంది. అభివృద్ధిచెందుతున్న దేశాలలో వ్యవసాయరంగం అత్యధిక జనాభాకు పని పాటలు కల్పిస్తున్నప్పటికి, ఉత్పత్తిలో తక్కువ వాటాను కలిగి ఉన్నాయి. నిజం చెప్పాలంటే తృతీయ ప్రపంచదేశాలలో దేనిలోను మొత్తం జాతీయత్పత్తిలో వ్యవసాయరంగ ం ఉత్పత్తి 35 శాతం మించిలేదు. చారిత్రకంగా పరిశీలిస్తే అభివృద్ధి చెందిన దేశాలు తమ తొలిదినాల్లో వ్యవసాయరంగంలో ఎంత జనాభా ఆధారపడి ఉందో అంత శాతం ఉత్పత్తిని పొందాయి. అయితే తృతీయ

BRAOU

ప్రపంచదేశాలలో ఉపాధి పొందిన వారి నిష్పత్తిలో సగం కూడా ఉత్పాదకత నిష్పత్తి లేదు. ఆఖరుకు ఈ దేశాలలోనే తయారీ, వాణిజ్యరంగాలతో పోల్చినపుడు కూడా వ్యవసాయరంగంలో ఉత్పాదకత తక్కువగానే ఉంది.

తృతీయ ప్రపంచదేశాలలో వ్యవసాయరంగం ఇంత వెనకబడి ఉండటానికి గల కారణం ఆయా ప్రభుత్వాలు తమ ప్రాధాన్యతాక్రమాల్లో ఈ రంగం పట్ల కొంత అశ్రద్ధ వహించటమే. దీనికి గల కారణం పారిశ్రామిక రంగం పట్ల అపారమైన నమ్మకం కలిగి ఉండటం, దిగుమతుల ప్రతిష్ఠాపన ద్వారా పారిశ్రామికీకరణను వేగిరంచేస్తే త్వరితగతిని అభివృద్ధి చెందుతామని నమ్మటమే. ఉదాహరణకు 1950, 60 దశాబ్దాలలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందని దేశాలు 18ని పరిశీలిస్తే వీటిలో వ్యవసాయరంగం పై పెట్టుబడి మొత్తం జాతీయ పెట్టుబడిలో 12 శాతం మాత్రమే ఉంది. అయితే ఈ దేశాలలో 60 శాతం పైగా జనాభాకు వ్యవసాయరంగం ఉపాధి కలిగించటమే కాకుండా, స్థూలజాతీయోత్పత్తికి సయతం 30 శాతాన్ని సమకూర్చు పెడుతున్నాయి. ఈ రకమైన అనుభవాలతో ఈ దేశాలు తాము అనుసరిస్తున్న దృక్పథాలను మార్చుకోవాలని నిర్ణయించి తదనుగుణంగా విధాన నిర్ణయాలను తీసుకోసాగాయి. 1970 లో ప్రారంభమైన ఈ మలుపు 1980 లో కూడా కొనసాగింది. తర్వాత కాలంలోను కొనసాగిస్తూ పూర్తిగా పారిశ్రామికీకరణపైనే ఆధారపడకుండా, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి పట్ల కూడా తగిన శ్రద్ధ తీసుకుంటున్నాయి.

## 4.9 ముగింపు

భారతదేశంలో నేటికీ స్థూలజాతీయోత్పత్తిలో 30 శాతం వ్యవసాయరంగం నుండే లభిస్తున్నది. మూడింట రెండువంతుల శ్రామిక శక్తి వ్యవసాయరంగం పైనే ఆధారపడి ఉంది. మొత్తం వ్యవసాయోత్పత్తులలో 5 శాతం, మొత్తం దేశం నుండి ఎగుమతయ్యే వస్తువులలో వ్యవసాయోత్పత్తులు 16 శాతం ఉన్నాయి. కాని విచారించదగిన విషయమేమిటంటే వ్యవసాయరంగంలో వార్షిక పెరుగుదల రేటు 2.2 శాతం ఉండటం. అంటే యించుమించుగా సంవత్సరానికి మన పెరుగుతున్న జనాభా రేటుతో సమానంగా ఉంది. ఫలితంగా తలసరి ఆహారధాన్యాల లభ్యతలో పెరుగుదల నామమాత్రం గానే ఉండిపోయింది. 1965లో ఇది 418.5 గ్రాములుండగా 1990 నాటికది 435.3 గ్రాములకు చేరుకున్నది. వ్యవసాయరంగంలో శ్రామికుల ఉత్పత్తి తగ్గింది, స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయరంగం వాటా తగ్గుతూ వస్తుంది కాని వ్యవసాయరంగం మీద ఆధారపడిన జనాభాశాతంలో మార్పువాలా స్వల్పంగా ఉంది. 1950-51 నుండి 1980-81 వరకు, తలసరి ఆదాయం సాలీనా సగటున (1980-81=100) 1.2 శాతం మాత్రమే పెరిగింది.

BRAOU

అంతర్జాతీయ అనుభవాలను పరిశీలిస్తే పరిస్థితి దీనికి పూర్తిగా భిన్నంగా ఉంది. అతి తక్కువ శాతం జనాభా వ్యవసాయరంగంపై ఆధారపడటమే కాకుండా అత్యధిక తలసరి ఆదాయాన్ని కూడా అనుభవిస్తున్నారు. భారతదేశంలో అత్యధిక తలసరి ఆదాయాన్ని కూడా అనుభవిస్తున్నారు. భారతదేశంలో అత్యధిక జనాభా వ్యవసాయరంగంపై ఆధారపడి ఉండటమే కాకుండా అత్యల్ప తలసరి ఆదాయాన్ని అనుభవిస్తున్నారు. ఉదాహరణగా చెప్పాలంటే 1986లో స్విట్జర్లాండ్ లో తలసరి ఆదాయం భారతదేశపు తలసరి ఆదాయంకంటే 66 రెట్లు ఎక్కువ.

స్థూలజాతీయోత్పత్తిలో 19950-51 లో వ్యవసాయరంగవాటా 55.3 శాతం ఉండగా 1994-95 నాటికది 31.27 శాతానికి పడిపోయింది. జాతీయాదాయంలో పెరుగుదలలో ఈ మార్పు అభిలషణీయమైనది. అయినప్పటికి దీనిని ఇంకా వేగవంతం చేయాలంటే పారిశ్రామికీకరణను వేగిర పరచాలి. అలా అని వ్యవసాయరంగాన్ని విస్మరించటానికి వీల్లేదు. పారిశ్రామికీకరణతో పాటు వ్యవసాయాధార పరిశ్రమలను విస్తరింపచేసుకుంటూ వ్యవసాయరంగం అభివృద్ధిని కూడా వేగిరపరచినప్పుడే ఆశించిన లక్ష్యాలను

సాధించగలుగుతాం. మనకు లభ్యమవుతున్న వివరాలనుబట్టి తెలుస్తున్నదేమిటంటే వ్యవసాయరంగం నుండి పరిశ్రమలు, సేవలరంగం వైపు జనాభాతరలి వెళ్ళలేదు. దీనికి గల ముఖ్య కారణం 1951 నుండి మనం అనుసరిస్తున్న ఉపాధి విధానమేనని చెప్పవచ్చు. గత నాలుగు దశాబ్దాల ఉపాధి విధానాలను పరిశీలిస్తే మన ప్రణాళికవేత్తలు గ్రామీణార్థికవ్యవస్థ అభివృద్ధి పట్ల తగినంత శ్రద్ధ వహించలేదనేది స్పష్టమైంది. పైగా మనం అనుసరించిన గ్రామీణాభివృద్ధి విధానాలు వ్యవసాయరంగ ఉపాధి పై తీవ్రమైన ప్రభావాన్నిచూప లేక పోయాయి. భారతదేశంలో ఆర్థికాభివృద్ధి అంటే వాస్తవిక జాతీయాదాయం, వాస్తవిక తలసరి ఆదాయం పెంచటంతో సరిపోదు. దేశం లో తీవ్రంగా ఉన్న నిరుద్యోగాన్ని, అల్పఉద్యోగితను కూడా నివారించాల్సి ఉంటుంది.

## 4.10 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I కింది ప్రశ్నలకు సుమారు 40 పంక్తులలో జవాబులు రాయండి.**

1) స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి భారతదేశ జాతీయదాయంలో వ్యవసాయరంగ వాటా తీరుతెన్నులను విశ్లేషించండి

2) స్వాతంత్ర్యానంతరం భారతవ్యవసాయరంగంలో శ్రామిక శక్తి స్థితిగతులను వివరించండి

3) స్వాతంత్ర్యానంతర భారతదేశంలో తలసరి ఆదాయం పెరుగుదల ధోరణులను విశ్లేషించండి

**II కింది ప్రశ్నలకు సుమారు 20 పంక్తులలో సమాధానాలు రాయండి.**

1. పంచవర్ష ప్రణాళికలలో తలసరి ఆదాయం

2. ఎంపిక చేసిన దేశాలలో జాతీయాదాయంలో వ్యవసాయరంగంవాటాను భారతదేశంతో పోల్చి విశ్లేషించండి

3) మన దేశంలో జాతీయాదాయం ఏయే రంగాలలో ఎంత మొత్తాల్లో లభిస్తున్నదో (1950-1995) వివరించండి

## 4.11 చదవదగిన పుస్తకాలు


1. CMIE, "Basic Statistics Relating to the Indian Economy", Vol. I, August 1992
2. Datt & Sundharam : Indian Economy
3. Govt. of India, Ministry of Agriculture and Irrigation, Report of the National Commission on Agriculture, Part II
4. Govt. of India, Economic Survey, 1994-95 and 1995-96.
5. Govt. of India, Eighth Five Year Plan 1992-97 **VOL. I**
6. Human Development Report 1994
7. M.P. Tadaro: Economic Development in the Third World
8. United Nations Statistical Year Book, 1977
9. World Development Report 1995.



రచయిత

డాక్టర్ బి. రాఘవులు నాయుడు


B R A O U

# భాగం - 5 : వ్యవసాయ ఉత్పాదకత

విషయ క్రమం


5.0 లక్ష్యాలు

5.1 పరిచయం

5.2 వ్యవసాయ ఉత్పాదకత అంటే ఏమిటి ?

5.2.1 తలసరి ఎకరా/హెక్టారు ఉత్పత్తి

5.2.2 తలసరి శ్రామిక ఉత్పాదకత

5.3 భారత దేశంలో వ్యవసాయ ఉత్పాదకత తీరుతెన్నులు

5.4 వ్యవసాయోత్పత్తి తక్కువగా ఉండటానికి కారణాలు

5.4.1 సాధారణ కారణాలు

5.4.2 వ్యవస్థాపరమైన కారణాలు

5.4.3 సాంకేతిక కారణాలు

5.5 సాంకేతిక అంశాలు-ఉత్పాదకతపై ప్రభావం

5.5.1 సాంకేతిక మార్పులు, ఆధునిక ఉత్పాదకాలు

5.5.2 అధిక దిగుబడి వంగడాలు

5.5.3 రసాయనిక ఎరువులు

5.5.4 బహుళ పంటలు

5.5.5 యాంత్రికీకరణ

5.5.6 నీటిపారుదల సౌకర్యాలు

5.5.7 వ్యవసాయోత్పత్తి పెరుగుదల

5.5.8 వ్యవసాయ ఉత్పాదకతలో పెరుగుదల

5.6 ముగింపు

5.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

5.8 చదవదగిన పుస్తకాలు


## 5.0 లక్ష్యాలు

ఆర్థికాభివృద్ధిలో వ్యవసాయ రంగం పాత్ర చాలా ప్రముఖమైంది. ఆధునిక కాలంలో ఆర్థికాభివృద్ధికి పారిశ్రామికాభివృద్ధి బాగా తోడ్పడుతుందని భావిస్తున్నప్పటికీ, వ్యవసాయాభివృద్ధి కూడా పారిశ్రామికాభివృద్ధితో సమానంగా ఉన్నప్పుడు మాత్రమే ఆర్థికాభివృద్ధి జరుగుతుందని చెప్పవచ్చు. ముఖ్యంగా పారిశ్రామికీకరణ గతిని నిర్ణయించేది వ్యవసాయపు మిగులేనని మారిస్‌డాబ్ (Mourice Dobb) అభిప్రాయం. అన్సిలె జె.కో, ఎడ్గర్ యం. హూవర్ అభిప్రాయం ప్రకారం కూడా వ్యవసాయ రంగం కంటే పారిశ్రామిక రంగం ఆలంబనమైందిగా

B R A O U

(dependent) వ్యవసాయ రంగం స్వతంత్రంగా (independent) ఉండే రంగంగా గుర్తించారు. భారతదేశం అనాదిగా వ్యావసాయిక దేశమైనప్పటికీ నేటికీ వ్యవసాయరంగంలో వెనకబడే ఉంది. వెనకబడిన దేశాలకు సంబంధించిన ఆర్థిక శాస్త్రవేత్తలు భారత దేశం వెనకబడి ఉండటానికి ప్రధాన కారణం వ్యవసాయ ప్రాముఖ్యతేనని పేర్కొన్నారు. అయితే మనదేశంలో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతయితే ఉంది కాని అభివృద్ధి మాత్రం అల్పంగా ఉంది. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ఉత్పాదకత చాలా తక్కువగా ఉంది. స్వాతంత్ర్యానికి పూర్వం మన వ్యవసాయరంగంలో స్తబ్దత నెలకొనిఉంది. ఉత్పాదకత చాలా తక్కువగా ఉండేది. స్వాతంత్ర్యానంతరం వ్యవసాయరంగంలో ఉత్పాదకత క్రమంగా పెరుగుతున్నా ఆశించిన మేరలేదనే చెప్పాలి. ఈ పాఠంలో భారతదేశంలో వ్యవసాయ ఉత్పాదకత, ఉత్పాదకతను నిర్ణయించే అంశాలు, ఉత్పాదకత తక్కువగా ఉండటానికిగల కారణాలను విశ్లేషించటం జరిగింది.

## 5.1 పరిచయం

మన దేశంలో ప్రణాళికలు విజయవంతం కావటమనేది వ్యవసాయ రంగం మీద ఆధారపడి ఉన్నదనే విషయం మనకు తెలుసు. ప్రణాళికల్లో అనేక లక్ష్యాలను చేరుకోకపోవటానికి ఉన్న కారణాలలో ప్రముఖమైన కారణంగా వ్యవసాయరంగ వైఫల్యాన్ని పేర్కొనవచ్చు. భారతదేశంలో అనేక పంటలు పండుతాయి. మొత్తం సేద్యయోగ్యమైన భూమిలో ఎక్కువ భాగం ఆహార ధాన్యాలనే పండిస్తున్నారు. దాదాపు ఐదింట నాలుగు వంతులు (4/5) ఆహార ధాన్యాలను పండిస్తుండగా మిగిలిన దానిలో వాణిజ్య పంటలు పండిస్తున్నారు. ముఖ్యమైన ఆహార ధాన్యాలతో పాటు దేశంలోని ప్రధాన పరిశ్రమలకు - ముఖ్యంగా జనపనార, పత్తి, చెరుకు, నూనె గింజలు మొదలైన ముడిసరకులను అందించటమే కాకుండా తేయాకు, కాఫీ, పొగాకు, సుగంధ ద్రవ్యాలు మొదలైన వాటి ఎగుమతుల ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని సమకూర్చి పెడుతున్నది. ఇప్పుడు ఈ పంటల దిగుబడులు, దేశంలో ఉత్పాదకతా తీరుతెన్నులను పరిశీలిద్దాం.

BRAOU

## 5.2 వ్యవసాయ ఉత్పాదకత అంటే ఏమిటి ?

వ్యవసాయ ఉత్పాదకత అనే పదాన్ని విభిన్న అర్థాలలో ఉపయోగించవచ్చు. ఇతర ఉత్పత్తి సాధనాలలో మార్పులేకుండా వ్యవసాయ రంగంలో ప్రధాన ఉత్పాదకాలయిన భూమి లేదా శ్రమ లేదా మూలధనం సాయంతో భూమిలో ఉత్పత్తి చేసే ఉత్పాదితానికి ఉన్న సంబంధాన్ని తెలియచేసేదే వ్యవసాయ ఉత్పాదకత. దీనిని రెండు రకాలుగా చెప్పవచ్చు. మొదటిది, భూమి ఉత్పాదకత - అంటే తలసరి ఎకరా/హెక్టారు ఉత్పత్తి. రెండోది శ్రామిక ఉత్పాదకత - అంటే తలసరి కార్మిక ఉత్పత్తి. అయితే సాధారణంగా ఉత్పత్తి అంటే ఎకరా భూమి నుంచి లభించే ఉత్పత్తి గురించి చెప్పటం పరిపాటి. ఈ ఉత్పాదకత అనేది విలువ రూపంకంటె భౌతిక రూపంలోనే ఎక్కువగా చెప్పటం జరుగుతుంది. అంటే విలువను కాకుండా పరిమాణంలో ఉత్పత్తి అయిన దానినే పరగణనలోకి తీసుకుంటామన్న మాట.

### 5.2.1 తలసరి ఎకరా/హెక్టారు ఉత్పత్తి

పట్టిక 5.1లో తలసరి ఎకరా/హెక్టారు ఉత్పత్తి ఇవ్వడమైంది. భారతదేశంలో ప్రధానమైన పంటల ఉత్పత్తి, ఎంపిక చేసిన దేశాలలో వీటి ఉత్పత్తి ఎలా ఉన్నదనేది పోల్చి చూపించటం జరిగింది.

## పట్టిక - 5.1 1993-94లో హెక్టారుకు దిగుబడులు (క్వింటాళ్ళలో)

| పంటలు | భారతదేశంలో అధిక దిగుబడి విత్తనాల ఉత్పత్తి చేయగల సామర్థ్యం | భారతదేశంలో నికరంగా దిగుబడి | ప్రపంచంలో అత్యధిక దిగుబడి సాధ్యం కలిగిన దేశంలో అసలు దిగుబడి | దేశం | ప్రపంచంలో అత్యధికంగా దిగుబడిసాధించినది | దేశం |
|---|---|---|---|---|---|---|
| **ఆహారపంటలు** | | | | | | |
| వరి | 40-58 | 18.8 | 55.1 | చైనా | 75.0 | ఉ.కొరియా |
| గోధుమ | 60-68 | 23.7 | 31.2 | చైనా | 74.5 | ఐర్లండ్ |
| జవార్ | 30-42 | 8.9 | 37.3 | అమెరికా | 55.4 | స్పెయిన్ |
| మొక్కజొన్న | 60-80 | 15.8 | 68.4 | అమెరికా | 85.0 | గ్రీస్ |
| **ఆహారేతరపంటలు** | | | | | | |
| బంగాళాదుంపలు | 238-309 | 160 | 100 | పాత (U.S.S.R.) | 443.2 | బెల్జియం |
| వేరుశనగ | 20-30 | 9.3 | 9.2 | ఇండియా | 64.5 | ఇజ్రయిల్ |
| రేప్‌సీడ్ | 15-20 | 8.6 | 12.1 | చైనా | 35.7 | నెదర్‌లాండ్ |
| సోయాబీన్ | 15-25 | 10.2 | 22.5 | అమెరికా | 31.9 | ఇటలీ |
| జనుము | 25-30 | 19.0 | 18.0 | ఇండియా | 35.6 | భూటాన్ |

పట్టిక 5.1ను పరిశీలిస్తే మనకు కొన్ని ఆసక్తికరమైన అంశాలు స్పష్టమవుతాయి. వరి, గోధుమ విషయంలో ప్రపంచంలో హెక్టారుకు అత్యధిక దిగుబడి 75క్వింటాళ్ళు ఉత్తర కొరియా, ఐర్లండ్‌లలో ఉండగా పై రెండింటి ఉత్పత్తిలో అగ్రభాగాన ఉన్న చైనాలో సగటు ఉత్పత్తి 55, 31 క్వింటాళ్ళు ఉంది. అదే భారతదేశాన్ని పరిశీలిస్తే వరి 18.8 క్వింటాళ్ళు, గోధుమలు 23.07 క్వింటాళ్ళు ఉత్పత్తి మాత్రమే ఉన్నది. భారతదేశంలో ప్రధాన పంట వరి అయినప్పటికీ దాని ఉత్పత్తి ఉత్తరకొరియా ఉత్పత్తిలో 23శాతం చైనా ఉత్పత్తిలో 31శాతం ఉండటం గమనించవచ్చు. అంతేకాదు గోధుమలు, బంగాళ దుంపలు గత ముప్పై సంవత్సరాలలో మనదేశంలో ఈ రెండు పంటలు గణనీయమైన ప్రగతిని చూపినప్పటికి ప్రపంచంలో అత్యధికంగా పండించిన దేశంతో పోల్చినప్పుడు సాధించింది చాలా స్వల్పమని చెప్పవచ్చు. బెల్జియం, లక్సెంబర్గ్‌లలో హెక్టారుకు 443 క్వింటాళ్ళు బంగాళ దుంపలు దిగుబడి ఉండగా మనదేశంలో కేవలం 162 కింటాళ్ళు మాత్రమే ఉండటం శోచనీయం.

మొత్తంమీదపై పట్టికలో పేర్కొన్న అన్ని పంటల వార్షిక దిగుబడులను లెక్కలోకి తీసుకొని భారతీయ దిగుబడులతో పోల్చిచూసినపుడు మన దిగుబడులు అత్యధిక దిగుబడుల దేశాల దిగుబడులలో 14-20 శాతం మధ్య మాత్రమే ఉన్నాయి. దీనిని బట్టి మన వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను ఎంతో పెంచాల్సిన అవసరం ఉందనే విషయం స్పష్టమవుతుంది.

## 5.2.2 తలసరి శ్రామిక ఉత్పాదకత

పైన పేర్కొన్న అంశాలను బట్టి భారతదేశంలో భూమి ఉత్పాదకత బాగా తక్కువ అని తెలుసుకున్నాం. దీనికి తోడు శ్రామికుల తలసరి ఉత్పాదకత కూడా చాలా తక్కువ అని చెప్పవచ్చు. వ్యవసాయ రంగం వ్యవసాయేతర రంగంలో సగటు శ్రామిక ఉత్పత్తిలో పెరుగుదలను దిగువ పట్టికలో గమనించవచ్చు.

BRAOU

**పట్టిక - 5.2 వికర జాతీయోత్పత్తిలో సగటు శ్రామిక ఉత్పత్తి విలువ (రూపాయలలో)**

| రంగం | 1950-51 | 1977-78 | 1979-80 | పెరుగుదల శాతం |
|---|---|---|---|---|
| వ్యవసాయ రంగం | 506.9 | 661.7 | 581.1 | 14.64 |
| వ్యవసాయేతర రంగం | 993.6 | 2134.2 | 2167.0 | 118.00 |
| మొత్తం | 653.9 | 1147.6 | 1150.9 | 76.00 |

పట్టిక 5.2 ను పరిశీలిస్తే వ్యవసాయ రంగంలో శ్రామికుని సగటు ఉత్పత్తి, వ్యవసాయేతర రంగంకంటె చాలా తక్కువగా ఉంది. పైగా పెరుగుదల రేటు చాలా స్వల్పంగా ఉండటాన్ని గమనించవచ్చు. ప్రాంతాలవారీ శ్రామిక ఉత్పత్తి కూడా అన్ని రాష్ట్రాలలో సమానంగా లేదు. ఈ విషయాన్ని పట్టిక 5.3లో చూడవచ్చు.

**పట్టిక 5.3 వ్యవసాయరంగంలో శ్రామిక తలసరి ఉత్పాదన 1967-68 నుంచి 1969-70 (సగటు)**

| వరుస క్రమం | రాష్ట్రం | శ్రామికుని సగటు ఉత్పత్తి ప్రస్తుత ధరలు (రూపాయలలో) |
|---|---|---|
| 1. | పంజాబ్ | 3195 |
| 2. | హర్యానా | 2922 |
| 3. | కేరళ | 2072 |
| 4. | పశ్చిమబెంగాల్ | 1819 |
| 5. | అస్సాం | 1707 |
| 6. | గుజరాత్ | 1457 |
| 7. | ఒరిస్సా | 1400 |
| 8. | జమ్ము కాశ్మీర్ | 1393 |
| 9. | కర్నాటక | 1321 |
| 10. | హిమాచల్‌ప్రదేశ్ | 1314 |
| 11. | ఉత్తరప్రదేశ్ | 1236 |
| | మొత్తం భారతదేశం | 1213 |
| 12. | రాజస్థాన్ | 1129 |
| 13. | ఆంధ్రప్రదేశ్ | 993 |
| 14. | తమిళనాడు | 955 |
| 15. | మహారాష్ట్ర | 949 |
| 16. | మధ్యప్రదేశ్ | 859 |
| 17. | బీహార్ | 755 |

భారతదేశం మొత్తం మీద శ్రామికుని సగటు ఉత్పాదన 1213 రూపాయలుండగా పంజాబ్‌లో అత్యున్నతంగా - అంటే రూ. 3195 ఉండగా, తర్వాత స్థానాలలో హర్యానా, కేరళ ఉన్నాయి. బీహార్‌లో మరీ తక్కువ - అంటే 755 రూపాయలున్నది.

ఇక ఇతర దేశాలతో పోల్చిచూసినపుడు భారతదేశ వ్యవసాయ కార్మిక ఉత్పత్తి చాలా తక్కువగా ఉంది. భారతదేశంలో శ్రామిక ఉత్పత్తి విలువ 105 ఉండగా, పశ్చిమ జర్మనీలో 2442, అమెరికాలో 2408, జపాన్‌లో 2265ఉంది. భారతదేశపు సగటు ఉత్పత్తి కంటె న్యూజిలాండ్, పశ్చిమ జర్మనీల సగటు ఉత్పత్తి 35 రెట్లు, ఆస్ట్రియా, అమెరికా 24 రెట్లు, జపాన్ 23 రెట్లు అధికంగా ఉంది.

BRAOU

## 5.3 భారతదేశంలో వ్యవసాయ ఉత్పాదకత తీరుతెన్నులు

1950-51లో ఆర్థిక ప్రణాళికలు ప్రారంభించి వ్యవసాయరంగ అభివృద్ధికి తీవ్రంగా కృషిచేయటంతో వ్యవసాయరంగంలో నెలకొన్న స్తబ్దత చాలావరకు తొలగిపోయింది. ముఖ్యంగా 1962 తర్వాత స్తబ్దత స్థానంలో పెరుగుదల చోటు చేసుకోనారంభించింది. ముందుగా స్వాతంత్ర్యం తరవాత ప్రధాన పంటల విస్తీర్ణంలో జరిగిన మార్పులను పరిశీలిద్దాం. 1949-50లో మొత్తం ఆహారధాన్యాలు పండే భూమి 99 మిలియన్ హెక్టార్లుకాగా 1993-94 నాటికది 122 మిలియన్ హెక్టార్లకు పెరిగింది. 1949-50 నుంచి 1964-65వరకు సగటున సంవత్సరానికి 1.4 శాతం పెరుగుదల ఉండగా 1964-65 నుంచి 1993-94 నాటికది. 0.1 శాతం మాత్రమే పెరిగింది. ఇదే కాలంలో ఆహారేతర పంటలు పండే భూమి 23మిలియన్ హెక్టార్ల నుంచి 40 మిలియన్ హెక్టార్లకు పెరిగింది. అంటే 1994-95 వరకు సగటున 2.5 శాతం వార్షిక పెరుగుదల ఉండగా 1965 నుంచి 94 నాటికది 0.7 శాతం ఉంది. దీనిలో బంగాళ దుంపలు పండించే భూమి విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. ఇదే విషయాన్ని పట్టిక 5.4 లో గమనించవచ్చు.

**పట్టిక - 5.4 స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రధాన పంటల విస్తీర్ణంలో పెరుగుదల**

| పంటలు | మిలియన్ హెక్టార్లలో | | | వార్షిక పెరుగుదల రేట్లు | |
|---|---|---|---|---|---|
| | 1949-50 | 1964-65 | 1993-94 | 1949-50 నుంచి 1964-65 | 1964-65 నుంచి 1993-94 |
| 1. మొత్తం ఆహారధాన్యాలు | 99 | 118 | 122 | 1.4 | 0.1 |
| వరి | 30 | 36 | 42 | 1.3 | 0.5 |
| గోధుమ | 10 | 13 | 25 | 1.7 | 2.2 |
| తృణధాన్యాలు | 39 | 44 | 33 | 0.9 | 1.1 |
| కాయధాన్యాలు | 20 | 24 | 22 | 1.2 | 0.3 |
| 2. ఆహారేతర ధాన్యాలు | 23 | 33 | 40 | 2.5 | 0.7 |
| నూనెగింజలు | 10 | 15 | 27 | 2.6 | 0.3 |
| చెరుకు | 1.5 | 2.6 | 3.4 | 2.5 | 0.4 |
| పత్తి | 4.9 | 8.4 | 7.3 | 3.3 | 1.5 |
| బంగాళా దుంపలు | 0.2 | 0.4 | 1.1 | 4.4 | 3.9 |
| 3. మొత్తం పంటలు | 122 | 151 | 162 | 1.6 | 0.3 |

హరిత విప్లవం మొదలయ్యాక-ముఖ్యంగా 1967-68 తరవాత - వ్యవసాయాన్ని విస్తృతపరిచే అవకాశం బాగా తగ్గుతూవచ్చింది. 1968-94 మధ్య కాలంలో మొత్తం పంట పండే భూమి విస్తీర్ణంలో వార్షిక పెరుగుదల రేటు 0.3 శాతానికి పడిపోగా ఆహారధాన్యాలు పండే భూముల వార్షిక పెరుగుదల 1.2 శాతం ఉండగా ఆహారేతర పంటలు పండే భూమి వార్షిక పెరుగుదల 0.7 శాతం మాత్రమే ఉంది.

BRAOU

## పట్టిక - 5.5 స్వాతంత్ర్యం పొందినప్పటి నుంచి ప్రధానపంటల దిగుబడుల పెరుగుదల-తీరుతెన్నులు

(వార్షిక పెరుగుదల రేటు శాతంలో)

| అంశాలు | 1949-50 | 1964-65 | 1993-94 | 1949-50 నుండి 1964-65 | 1964-65 నుండి 1993-94 |
|---|---|---|---|---|---|
| **1. మొత్తం ఆహార ధాన్యాలు** | 5.5 | 7.6 | 14.9 | 1.4 | 2.1 |
| వరి (క్వింటాళ్ళు) | 7.1 | 10.8 | 18.8 | 2.1 | 2.1 |
| గోధుమ (క్వింటాళ్ళు) | 6.6 | 9.1 | 23.7 | 1.3 | 3.6 |
| తృణధాన్యాలు క్వింటాళ్ళు | 4.3 | 5.1 | 10.0 | 1.3 | 2.3 |
| కాయధాన్యాలు (క్వింటాళ్ళు) | 4.0 | 5.2 | 5.8 | 0.2 | 0.5 |
| **2. మొత్తం ఆహారేతర పంటలు** | | | | 0.9 | 1.6 |
| నూనె గింజలు (క్వింటాళ్ళు) | 5.2 | 5.6 | 8.0 | 0.1 | 1.6 |
| చెరుకు (టన్నులు) | 34 | 47 | 67 | 1.0 | 1.2 |
| పత్తి (కిలోగ్రాంలు) | 95 | 122 | 248 | 2.0 | 2.4 |
| బంగాళదుంపలు (క్వింటాళ్ళు) | 66 | 84 | 160 | 1.6 | 3.0 |

పట్టిక 5.5 ను పరిశీలిస్తే హరితవిప్లవ కాలానికి ముందు అంటే 1949-50లో 7 క్వింటాళ్ళు నుంచి 1964-65 నాటికి 11 క్వింటాళ్ళను చేరుకున్నది. అంటే వార్షిక పెరుగుదల రేటు 2.1శాతం ఉంది. అయితే ఇదే కాలంలో గోధుమ 6.6 క్వింటాళ్ళు నుంచి 9.1 క్వింటాళ్ళకు పెరిగింది. ఆహారేతర పంటలలో ప్రత్తి, చెరుకు ఉత్పాదనలో ఒక మోస్తరు పెరుగుదల కనిపించింది. ఇక రెండో కాలం - అంటే హరిత విప్లవం తర్వాత కాలంలో గోధుమ. 3.6 శాతం, బంగాళాదుంపలు 3 శాతం పెరుగుదలని సాధించాయి. మిగిలిన వాటిల్లో వరి తప్పించి ఇతర ధాన్యాల పెరుగుదల రేట్లలో స్వల్పపెరుగుదలలు కనిపించాయి. అంటే దీనిని బట్టి మనకు అర్థమవుతుందేమంటే నూతన సాంకేతిక పరిజ్ఞానం గోధుమ ఉత్పత్తిని పెంచినంత వేగంగా ఇతర పంటల విషయంలో పనిచేయలేదు.

BRAOU

## పట్టిక - 5.6 ఉత్పత్తిలో సాంవత్సరిక పెరుగుదల రేటు (శాతంలో)

| | 1949-50 | 1964-65 | 1994-95 | 1949-50 నుండి 1964-65 | 1964-65 నుండి 1994-95 |
|---|---|---|---|---|---|
| **1. మొత్తం ఆహారధాన్యాలు** (మి.టన్నులు) | 55 | 89 | 185 | 3.2 | 2.5 |
| వరి (మి.టన్నులు) | 24 | 39 | 80 | 3.5 | 2.4 |
| గోధుమ (మి.టన్నులు) | 6 | 12 | 58 | 4.0 | 5.4 |
| తృణధాన్యాలు (మి.టన్నులు) | 17 | 25 | 32 | 2.2 | 0.4 |
| కాయధాన్యాలు (మి.టన్నులు) | 8 | 12 | 15 | 1.4 | 0.4 |
| **2. మొత్తం ఆహారేతర ధాన్యాలు-** | | - | - | 3.5 | 2.6 |
| నూనె గింజలు (మి.టన్నులు) | 5 | 9 | 21 | 3.3 | 2.9 |
| చెరకు (మి.టన్నులు) | 50 | 122 | 245 | 4.3 | 2.3 |
| పత్తి (మి.బేళ్ళలో) | 3 | 6 | 12 | 4.6 | 2.3 |
| బంగాళాదుంపలు (మి.టన్నులు) | 2 | 4 | 18 | 4.3 | 5.1 |
| మొత్తం పంటలు | | | | 3.1 | 2.6 |

మొదటి కాలం (1950-65) మధ్య ఆహారధాన్యాల వార్షిక పెరుగుదల రేటు చాలా ఎక్కువగా - అంటే 3.2 శాతం ఉంది. దీనిలో ప్రధాన పంటలయిన వరి, గోధుమల విషయంలో 3.5 శాతం 4 శాతం పెరుగుదల ఉండగా ముతకధాన్యాలు, కాయధాన్యాల పెరుగుదలలో పెద్ద ప్రగతి లేదు. ఆహారేతర పంటల విషయంలోను 3.5శాతం పెరుగుదల కనిపించింది. ఈ పెరుగుదలలకు ముఖ్యకారణం పండించే విస్తీర్ణం బాగా పెరగటం, దిగుబడి రేటు పెరగటం. ఇక 1962 తరవాత పరిస్థితిని పరిశీలిస్తే గోధుమలో 5.3 శాతం (వార్షిక పెరుగుదల) బంగాళా దుంపలలో వార్షిక పెరుగుదల రేటు 6.7 శాతం తప్పించి మిగిలిన వాటి విషయంలో చెప్పుకోతగిన ప్రగతి ఏమీలేదు. మొత్తం మీద వ్యవసాయరంగంలో ఉత్పాదకత పెరుగుతున్నప్పటికి ఇతర దేశాలతో పోల్చినపుడు అది చాలా స్వల్పమని ముందే తెలుసుకున్నాం. కాబట్టి ఇప్పుడు వ్యవసాయరంగంలో అల్ప ఉత్పాదకతకున్న కారణాలను విశ్లేషిద్దాం.

## 5.4 వ్యవసాయోత్పత్తి తక్కువగా ఉండటానికి కారణాలు

భారతదేశంలో వ్యవసాయ రంగంలో ఉత్పాదకత ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చినపుడు చాలా స్వల్పమని తెలుసుకున్నాం. ప్రణాళికా కాలంలో ఈ పరిస్థితి కొంత మెరుగుపడినప్పటికీ వ్యవసాయ రంగంలో ఉత్పత్తి గణనీయంగా పెరగలేదు.కాబట్టి మన వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకతకు కారణాలను ఇప్పుడు విశ్లేషిద్దాం. వీటిని ప్రధానంగా సాధారణ కారణాలు, వ్యవస్థాపరమైన కారణాలు, సాంకేతిక కారణాలంటూ మూడు రకాలుగా విభజించవచ్చు.

### 5.4.1 సాధారణ కారణాలు

#### ఎ) వ్యవసాయ రంగంపై అధిక జనాభా ఒత్తిడి

అనాదిగా భారతీయ వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అధిక జనాభా ఒత్తిడి. 1901 నుంచి 1991 వరకు పరిశీలిస్తే వ్యవసాయ రంగంపై ఆధారపడిన వారి శాతం ఇంచుమించుగా 70దగ్గరే స్థిరంగా ఉంది. 1901లో వ్యవసాయం మీద ఆధారపడిన వారి శాతం 163మిలియన్లుండగా 1991 నాటికది 590 మిలియన్లకు పెరిగింది. ఫలితంగా కమతాల విభజన, విఘటన జరిగి తలసరి కమతం పరిమాణం తగ్గింది. 1891లో తలసరి కమతం పరిమాణం 1.09 ఎకరాలుండగా, 1991 నాటికది 0.20 హెక్టార్లకు తగ్గింది. కమతం సగటు పరిమాణం తగ్గటంవల్ల నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించలేక, ఉత్పాదకత పెంచలేక పోతున్నాం. కాబట్టి ఈ దుస్థితి నుంచి బయట పడాలంటే గ్రామీణజనాభా పెరుగుదలనరికట్టాలి. 2. భూమి మీద జనాభా ఒత్తిడిని తగ్గించాలి.

#### బి. నిరుత్సాహపరుస్తున్న గ్రామీణ వాతావరణం

భారతీయ రైతులు నిరక్షరాస్యులు, పేదవారు, అమాయకులు, అంధ విశ్వాసాలపై అమిత నమ్మకం కలవారు, సంకుచిత భావాలు, సంప్రదాయ దృక్పథాలుకలవారు. వీటికి తోడు కులవ్యవస్థ, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ వీరిని సంప్రదాయ శృంఖలాలనుంచి బయటకు రాకుండా అడ్డుకుంటున్నాయి. తన శక్తి కంటె 'కర్మ' మీద అపారమైన నమ్మకం, అనవసరమైన చిలిపి తగాదాలవల్ల గ్రామీణ వాతావరణం కలుషితమవుతున్నవి మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మారి నూతన సాంకేతిక విజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించుకుంటేనే గ్రామీణ రంగం - ముఖ్యంగా వ్యవసాయరంగం - అభివృద్ధి చెందుతుంది.

BRAOU

### సి) వివిధ సంస్థల కొరత

భారతీయ వ్యవసాయదారులు అప్పుల్లో పుట్టి, అప్పుల్లో పెరిగి అప్పుల్లో మరణిస్తారని రాయల్ కమీషన్ వారు వ్యాఖ్యానించినట్లు భారతీయ రైతులు వ్యవసాయావసరాలకు వడ్డీ వ్యాపారస్తుల మీద ఆధారపడాల్సివస్తుంది. తక్కువ వడ్డీతో సకాలంలో సంస్థాగతమైన పరపతి అందించే సంస్థలు కొరవడటంతో వడ్డీ వ్యాపారస్తుల బారిని పడి చివరకు పొలాన్ని పోగొట్టుకుని వ్యవసాయ కార్మికులుగా మారుతున్నారు. ఉత్పత్తిచేసిన ధాన్యాన్ని దాచుకునే గిడ్డంగుల కొరత, మార్కెట్లుకు చేరవేయడానికి రవాణా సౌకర్యాల కొరత, మార్కెటింగ్ సౌకర్యాల కొరతవల్ల శ్రమకు తగిన ఫలితంలేకపోగా తిరిగి పెట్టుబడికి సొమ్ములేక నిరాశా,నిస్పృహలకు లోనవుతున్నాడు; ఫలితంగా ఉత్పాదకత కుంటుపడుతున్నది.

### డి) వలస విధానం

18,19 శతాబ్దాలలో ప్రపంచంలో చాలా దేశాలు వ్యవసాయ విప్లవాలకు లోనయ్యాయి. కానీ బ్రిటిష్‌వారి దమన నీతివల్ల భారతీయ వ్యవసాయరంగం ఈ విప్లవాల దరిదాపులకు వెళ్ళలేకపోయింది. భారతదేశంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధిచేసినట్లయితే వ్యవసాయదారులు తెలివితేటలు పెంచుకుని స్వాతంత్ర్యం కోసం వలస పీడన నుంచి విముక్తి కోసం ప్రయత్నిస్తారని భావించి బ్రిటిష్ ప్రభుత్వం భారతీయ వ్యవసాయ రంగాన్ని స్తబ్దతలోనే ముంచివేసింది. వ్యవసాయ రంగం కాని పారిశ్రామిక రంగంకాని అభివృద్ధి చెందకుండా ఉండే విధానాలు భారతదేశాన్ని నిర్వీర్యం చేయటాన్ని ఆ దుష్ఫలితాల నుంచి తేరుకోలేక ఈనాటికి అల్ప ఉత్పాదకతను పొందాల్సి వస్తోంది.

## 5.4.2 వ్యవస్థాపరమైన కారణాలు

### ఎ) కమతాల పరిమాణం

భారతదేశంలో కమతాలు చాలా చిన్నవి. పైగా వీటి పంపిణీ చాలా అసమానతలతో కూడుకుని ఉంది. పెద్ద పెద్ద కమతాలు ఎక్కువ భూమి సేద్యం చేయనటువంటి కామందుల చేతుల్లో ఉండగా మరోవైపు చిన్నచిన్న కమతాలు తక్కువ భూమి చాలామంది చేతుల్లో ఉంది. చిన్న కమతాలవల్ల ఆదాయాలు తక్కువగా ఉండి భూమిని, భూసారాన్ని అభివృద్ధి చేయలేని స్థితిలో ఉంటారు. అధికోత్పత్తినిచ్చే నూతన వంగడాలను, ఎరువులను, క్రిమిసంహారక మందులను, నూతన ఉత్పాదకాలను, ఉత్పత్తి పద్ధతులను వినియోగించటానికి అవకాశం ఉండదు. ఫలితంగా ఉత్పత్తి వ్యయాలు ఎక్కువగా ఉంటాయి. కమతాల విభజన, విఘటన మూలంగా సరిహద్దులు, కాలిబాటల కోసం బోలెడు భూమి నిరుపయోగంగా తయారవుతున్నది. కాబట్టి చిన్న కమతాలు తక్కువ దిగుబడులకు మూలకారణాలని చెప్పవచ్చు.

### బి) భూస్వామ్య వ్యవస్థ - కౌలు విధానాలు

వ్యవసాయ దారులకు తగినటువంటి ప్రోత్సాహకాలు లేకపోతే వ్యవసాయ ఉత్పాదకత తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా భారతదేశంలో అమల్లో ఉన్న కౌలు విధానాలలోని లోపాలు వ్యవసాయోత్పత్తి తక్కువగా ఉండటానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా పేర్కొనవచ్చు. బ్రిటిష్‌వారు అనుసరించిన భూస్వామ్య పద్ధతులవల్ల మనదేశంలో కౌలువిధానం అభివృద్ధి చెంది, భూమిదున్నేవారికి ప్రోత్సాహం కరువైంది. ఫలితంగా జమీందార్లు, జాగీర్దార్లు, వడ్డీ వ్యాపారస్తులు వ్యవసాయదారుణ్ణి ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా, సాంఘికంగా అణగదొక్కారు. కౌలుదారులకు రక్షణలేకపోవటం, అధిక కౌలుపరిమాణంవల్ల కౌలుదారులకు ప్రోత్సాహం కరువై వ్యవసాయోత్పత్తి తక్కువగా ఉండటానికి కారణమైంది.

BRAOU

## 5.4.3 సాంకేతిక కారణాలు

### ఎ) ప్రాచీన పద్ధతులు

భారతీయ రైతులు తరతరాలుగా అసమర్థమైన ప్రాచీన ఉత్పత్తి పద్ధతులనే అనుసరిస్తున్నారు. ఈ పద్ధతులవల్లనే రైతులు తగిన ప్రతిఫలం పొందలేక పోతున్నారని షుల్ట్జ్ అభిప్రాయం. అధిక దిగుబడినిచ్చే మేలురకం వంగడాలనుపయోగించడంవల్ల ఉత్పత్తిలో 10 నుంచి 20 శాతం ఉత్పత్తి పెరిగే అవకాశముంది. అయితే భారతీయరైతు నాణ్యమైన విత్తనాలు వాడకపోవటంవల్ల ఉత్పాదకతను పోగొట్టుకుంటున్నాడు. రసాయనిక ఎరువులవాడకాన్ని ఎక్కువచేస్తే ఉత్పత్తి పెరుగుతుంది. నూతన సాంకేతిక పనిముట్లు, ఇనపనాగలి, చెరకు క్రషర్స్, పంపుసెట్లు, ట్రాక్టర్‌లాంటి వస్తువుల వినియోగం కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితం కావడంవల్ల ఉత్పాదకత తగ్గిపోతున్నది. పైన పేర్కొన్న అంశాలన్నింటిని జాగ్రత్తగా ఉపయోగించి ఉత్పత్తి కొనసాగిస్తే ఉత్పాదకత పెరుగుతుంది. అయితే భారతీయరైతులలో ఎక్కువ భాగం పేదవారు కావటంవల్ల, సంప్రదాయ పద్ధతులకే ప్రాధాన్యం ఇవ్వటంవల్ల ఉత్పాదకత తగ్గిపోతున్నది.

### బి) నీటిపారుదల సౌకర్యాల కొరత

భారతదేశ వ్యవసాయరంగం రుతుపవనాలతో జూదమాడుతున్నది. అంటే అనాదిగా భారతీయ వ్యవసాయరంగం ప్రకృతి దయాదాక్షిణ్యాలమీద ఆధారపడి ఉంది. స్వాతంత్ర్యానికి పూర్వం 24 శాతం భూభాగానికి నీటిపారుదల సౌకర్యాలుండగా, దేశ విభజన తరవాత ఇది 19శాతానికి తగ్గింది. వివిధ పంచవర్ష ప్రణాళికల్లో జరిగిన కృషి వల్ల సాగుబడిలో ఉన్న భూమిలో 64శాతం భూమికి మాత్రమే నీటి సౌకర్యాలున్నాయి. అంటే ఇంకా 64 శాతం భూమి వర్షపాతంపై ఆధార పడిఉందన్నమాట. అంటే ప్రకృతి కరుణించకపోతే ఆ సంవత్సరం ఉత్పాదకత తగ్గుతుంది.

BRAOU

## 5.5 సాంకేతిక అంశాలు-ఉత్పాదకతపై ప్రభావం

భూమి ఉత్పాదకతను పెంచటానికి, ఆహారధాన్యాల ఉత్పత్తులను పెంచటానికి సరయిన మార్గం సాంకేతిక మార్పులను ప్రవేశపెట్టటమే. ఆహారధాన్యాల ఉత్పత్తిని పెంచటానికి మేలురకం విత్తనాలు, రసాయనిక ఎరువులు విరివిగా వాడటం, వ్యవసాయదారులకు నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచటం మొదలైన చర్యలను చేపడితే ఉత్పాదకత గణనీయంగా పెరుగుతుంది. సాంకేతిక మార్పులు ఉత్పాదకతను ఏ విధంగా ప్రభావితం చేస్తాయనే అంశాన్ని ఇప్పుడు పరిశీలిద్దాం.

### 5.5.1 సాంకేతిక మార్పులు - ఆధునిక ఉత్పాదకాలు

1960 దశాబ్దపు మధ్యకాలం నుంచి మనదేశంలో వ్యవసాయరంగంలో ప్రాచీన పద్ధతుల స్థానంలో ఆధునిక సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టి విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టటం జరిగింది. 1960-61లో ఏడు జిల్లాలలో పరిమితంగా ప్రారంభించిన ఈ కార్యక్రమం 1965 అక్టోబర్ నెలలో 114 జిల్లాలకు విస్తరింపచేశారు. 1968 నుంచి హరితవిప్లవంగా పేర్కొనబడుతున్న ఆధునిక సాంకేతిక మార్పులు ఉత్పత్తి-ఉత్పాదకతపై ఎటువంటి ప్రభావాన్ని చూపాయనేది దిగువ చర్చద్వారా వెల్లడవుతుంది.

## 5.5.2 అధిక దిగుబడి వంగడాలు

మనదేశంలో కొన్ని ఎంపికచేసిన ప్రాంతాలలో 1966 ఖరీఫ్ సీజన్ నుంచి అధిక దిగుబడి వంగడాల ఉపయోగం మొదలయింది. అప్పటినుంచి ఈ విత్తనాలు ఉపయోగించే విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. 1966-67లో 1.89 మిలియన్ హెక్టార్లలో విత్తనాల ఉపయోగం ఉండగా 1992-93 నాటికది 67.1 మిలియన్ హెక్టరులకు పెరిగింది. గణనీయంగా పెంచటమే కాకుండా స్వల్పకాలంలో పంటను ఇస్తాయి. ఫలితంగా సంవత్సరంలోనే బహుళ పంటలు వేసుకునే వీలుకలిగింది. పైగా ఈ విత్తనాలు అన్ని రుతువులలో పండించటానికి అనువుగా ఉండటమే కాకుండా రసాయనికి ఎరువులు ఉపయోగించినపుడు ఎక్కువ దిగుబడులనిస్తాయి. 1965-66 సంవత్సరంతో పోల్చినపుడు నూతన వంగడాలు ఉపయోగించే భూమి అతిస్వల్పకాలంలో మొత్తం సేద్యపు భూమిలో సుమారుగా 30శాతం పెరిగింది.

## 5.5.3 రసాయనిక ఎరువులు

అధిక దిగుబడినిచ్చే మేలురకం వంగడాలు రసాయనిక ఎరువులకు, తెగుళ్ళకు తట్టుకోగలిగి హెచ్చు ప్రతిఫలాలిస్తాయని మనం ఇంతకుముందే తెలుసుకున్నాం. అధిక దిగుబడి విత్తనాలను ఉపయోగించినపుడు రసాయనిక ఎరువుల, క్రిమిసంహారక మందుల వినియోగం కూడా గణనీయంగా పెరుగుతుంది. రసాయనిక ఎరువుల వినియోగం ద్వారా అతి స్వల్పకాలంలో అత్యధిక తలసరి ఎకరా ఉత్పత్తిని పెంచటానికి అవకాశం ఉందని వివిధ పరిశీలనలు వెల్లడించాయి. 1960-61లో 2.92 లక్షల టన్నుల వినియోగం ఉన్న రసాయనిక ఎరువులు 1992-93 నాటికి 122 లక్షల టన్నులకు పెరిగాయి. అయినప్పటికీ ఇతర దేశాలతో పోల్చినపుడు భారతదేశంలో రసాయనికి ఎరువుల తలసరి హెక్టారు వినియోగం తక్కువగా ఉన్నప్పటికీ 1960-61తో పోల్చి చూసినపుడు బాగా పెరిగింది. ఇక సస్యరక్షణకు వినియోగించే క్రిమిసంహారక మందుల విషయంలోను ఈ పెరుగుదల కనిపించింది. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ వారి వార్షిక నివేదిక (1983-84) ప్రకారం ప్రతి సంవత్సరం 30 మిలియన్ హెక్టార్ల భూమిలో క్రిమికీటకాలవల్ల, రోగాల వల్ల 5నుంచి 25 శాతం వరకు వ్యవసాయ ఉత్పత్తులు నష్టపోతున్నట్లు తెలుస్తుంది. అందువల్ల సస్యరక్షణ గురించి బాగా శ్రద్ధ వహించాలనే విషయం విస్మరించకూడదు. 1965-66లో 24,000 టన్నుల క్రిమిసంహారక మందులు వాడగా 1987-88 నాటికి 72,000 టన్నుల క్రిమిసంహారక మందుల వాడకం జరిగింది. అంటే సుమారు 3 రెట్లు వినియోగం పెరిగింది. పంటల సంరక్షణకు ప్రత్యేకించి నాలుగో ప్రణాళికా కాలం నుంచి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారు.

BRAOU

## 5.5.4 బహుళ పంటలు (Multiple Cropping)

త్వరితంగా చేతికి వచ్చే మేలయిన వంగడాల మూలంగా సంవత్సరానికి మూడు మరికొన్ని సందర్భాలలో నాలుగు పంటలు కూడా పండించటానికి వీలు కలిగింది. దీనితో వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంలోనే తీవ్రమైన మార్పులు సంభవించాయి.

## 5.5.5 యాంత్రికీకరణ (Mechanisation)

సంవత్సరానికి రెండుకంటే ఎక్కువ పంటలు పండించేటప్పుడు సంప్రదాయ కార్యకలాపాలు సరిపోవు. అందువల్ల నూతన యంత్రాల అవసరం ఏర్పడుతుంది. ఆధునిక యంత్రాలతో ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేసినప్పుడు, సంప్రదాయ వ్యవసాయం కంటె 25 నుంచి 30 శాతం వరకు వ్యవసాయ ఉత్పాదకత పెంచవచ్చని రోషన్‌సింగ్, బి.బి.సింగ్ అభిప్రాయం. నూతన యంత్రాల ద్వారా ఉత్పత్తి వ్యయాలు తగ్గుతాయని పి.సి. బన్సాల్ పేర్కొన్నాడు. నేషనల్ కౌన్సిల్‌ఫర్ అగ్రికల్చర్ అండ్ అప్లయిడ్ ఎకనామిక్స్ రిసెర్చివారి పరిశోధన ప్రకారం పశువుల జతకయ్యే ఖర్చు ప్రతి యూనిట్‌కు రూ. 846 కాగా, ట్రాక్టర్ వల్ల ప్రతి హెక్టారుకు రూ. 485 మాత్రమే

ఖర్చవుతుంది. పైగా యాంత్రికీకరణ ద్వారా వేగంగా బహుళ పంటలను పండించటానికి అవకాశాలు ఏర్పడతాయని అనేక పరిశీలనల్లో వెల్లడయింది. మనదేశంలో స్వాతంత్ర్యానంతరం అంటే 1951-71 మధ్య వ్యవసాయరంగంలో యాంత్రికీకరణ చాలా అల్పంగా ఉంది. అదే 1971 నుంచి విద్యుత్ పంపుసెట్లు, డీజిల్ యింజన్లు, ట్రాక్టర్లు తదితర వ్యవసాయ యంత్రాల వినియోగం ఇబ్బడి ముబ్బడిగా పెరిగింది.

మనదేశంలో 1951లో మొత్తం 9000 ట్రాక్టర్లు మాత్రమే ఉండగా 1988-89 నాటికి వీటిసంఖ్య 12 లక్షలపై చిలుకు కుచేరింది. 1950-51లో సాగుబడిలో ఉన్న భూమిలో ఒక లక్ష హెక్టార్లకు సగటున 7 ట్రాక్టర్లు మాత్రమే వినియోగంలో ఉండగా 1988 నాటికి లక్ష హెక్టార్లకు 595 ట్రాక్టర్లను వినియోగిస్తున్నారు. ఇక ఆయిల్ ఇంజన్ల విషయాన్ని పరిశీలిస్తే 1951లో 82,000 ఆయిల్ ఇంజన్లు వినియోగంలో ఉండగా 1988 నాటికి వీటి వినియోగం 42.5 లక్షల వరకు పెరిగింది. 1950-51 లక్ష హెక్టార్లకు సగటున 50 ఆయిల్ ఇంజన్ల వినియోగం ఉండగా 1988లో యిది 2400 కు పెరిగింది. ఇక విద్యుత్ పంపుసెట్ల విషయంలోను ప్రగతి ప్రశంసనీయంగా ఉంది. 1951లో ప్రతి లక్ష హెక్టర్లలో ఉపయోగించే విద్యుత్ పంపుసెట్ల సంఖ్య 16కాగా 1988 నాటికిఅవి 3955కు పెరిగాయి. వీటితో పాటు ఇనప నాగళ్ళు, చెరుకు క్రషర్స్ మొదలైన యంత్ర పరికరాల వినియోగంలోను గణనీయమైన ప్రగతి సాధించినట్లు చెప్పవచ్చు.

## 5.5.6 నీటి పారుదల సౌకర్యాలు

సాంకేతిక మార్పులలో అధిక దిగుబడినిచ్చే వంగడాలకు, రసాయనిక ఎరువుల వాడకానికి, నీటి పారుదల సౌకర్యాలకు చాలా దగ్గర సంబంధం ఉంది. ఆధునిక ఉత్పాదితాల నుంచి తగినటువంటి ప్రతిఫలం పొందాలంటే అవసరమైన మేర నీటి పారుదల సౌకర్యాలుండాలి. 1969-70 సంవత్సరంలో ఆహార పంటలను పండించే భూమిలో 20 శాతం భూమికి మాత్రమే నీటిపారుదల సౌకర్యాలుండగా 1984-85 సంవత్సరంలో మొత్తం సేద్యమవుతున్న భూమి 158.97 మిలియన్ హెక్టార్లు కాగా, దానిలో ఆహార పంటలను పండించే భూమి 126.67 మిలియన్ హెక్టార్లుంది. కానీ దీనిలో 67.90 మిలియన్ హెక్టర్లు అంటే ఆహార పంటలను పండించే భూమిలో 53.6 శాతం భూమికి నీటిపారుదల సౌకర్యాలున్నాయి. పైగా హెచ్చు దిగుబడినిచ్చే వంగడాలు నీటిపారుదల సౌకర్యాలున్న భూమికి మాత్రమే పరిమితమైంది. అంటే సాంకేతిక విప్లవం నీటిపారుదల ఉన్న భూములకే పరిమితమైనట్లు వెల్లడవుతుంది. పంజాబ్‌లో 64 శాతం భూమికి నీటి సౌకర్యాలుండగా దానిలో ఎక్కువ భాగం గోధుమ పండించేదిగాను, అధిక దిగుబడి విత్తనాలను ఉపయోగించే భూమిగాను గుర్తించటం జరిగింది. మిగిలిన రాష్ట్రాలలోను ఇదే పరిస్థితి కనపడుతున్నది.

## 5.5.7 వ్యవసాయోత్పత్తి పెరగుదల

వ్యవసాయరంగంలో సాంకేతిక మార్పులు వ్యవసాయోత్పత్తిని బాగా పెంచాయి. 1969-70లో 99.5 మిలియన్ టన్నులున్న ఆహార ధాన్యాల ఉత్పత్తి 1995-96 నాటికి 185 మిలియన్ టన్నులనధిగమించింది. పైగా ముందు ముందు ఇంకా పెరుగుదల ఉంటుందనే విశ్వాసాన్ని సయితం కల్పించింది. ముఖ్యంగా గోధుమ ఉత్పత్తి విషయంలో అద్భుతమైన ప్రగతి కనిపించింది. 1965-66 సంవత్సరానికి పూర్వపు ఐదు సంవత్సరాలలో సంవత్సరానికి సగటున 11 మిలియన్ టన్నులున్న గోధుమ ఉత్పత్తి 1969-70లో 20 మిలియన్ టన్నులకు 1970-71లో 23.8 మిలియన్ టన్నులకు, 1980-81 నాటికి 36.3 మిలియన్ టన్నులకు 1992-93 నాటికి రికార్డు స్థాయిలో అంటే 56.8 మి.టలు. ఉత్పత్తి అయింది. 1973-74లో 30.4 మిలియన్ టన్నులున్న వరి

ఉత్పత్తి 1978-79 నాటికి 53.8 మిలియన్ టన్నులకు పెరిగింది. 1966-67 తరవాత ఉత్పాదకతలో పెరుగుదలకు ప్రధాన కారణాలు సాంకేతిక విప్లవమేనని విస్తీర్ణంలో పెరుగుదల కాదని కింద ఇచ్చిన పట్టిక (5.6) ద్వారా తెలుస్తుంది. సాంకేతిక విప్లవానికి ముందు అంటే (1949-50 నుంచి 1964-65 కాలానికి సంబంధించినది) సాంకేతిక విప్లవం తర్వాత కాలం అంటే (1967-68 నుంచి 1988-89కాలానికి సంబంధించినది)

**పట్టిక - 5.6 వ్యవసాయోత్పత్తులలో పెరుగుదల (వార్షిక పెరుగుదల)**

| పంటలు | విస్తీర్ణం | దిగుబడి | శాతంలో ఉత్పత్తి |
|---|---|---|---|
| **మొత్తం పంటలు** | | | |
| సాంకేతిక విప్లవానికి ముందు | 1.6 | 1.3 | 3.1 |
| సాంకేతిక విప్లవం తరవాత | 0.3 | 1.9 | 2.6 |
| **ఆహార ధాన్యాలు** | | | |
| సాంకేతిక విప్లవానికి ముందు | 1.4 | 1.4 | 3.2 |
| సాంకేతిక విప్లవం తరవాత | 0.2 | 2.1 | 2.9 |
| **ఆహారేతర ధాన్యాలు** | | | |
| సాంకేతిక విప్లవానికి ముందు | 2.5 | 0.9 | 3.5 |
| సాంకేతిక విప్లవం తరవాత | 0.4 | 1.6 | 2.6 |

మొత్తం మీద గోధుమ, వరి మాత్రమే కాకుండా ప్రత్తి, చెరుకు, జనుము ఉత్పత్తిలో కూడా గణనీయమైన పెరుగుదల ఉంది.

## 5.5.8 వ్యవసాయ ఉత్పాదకతలో పెరుగుదల

వ్యవసాయోత్పత్తుల పెరుగుదలతో పాటు వ్యవసాయరంగంలో ఉత్పాదకత గణనీయంగా పెరగటానికి సాంకేతిక మార్పులు దోహదపడ్డాయి. 1960-61లో 35 మిలియన్ టన్నులున్న వరి పంట 1994-95 నాటికి 80 మిలియన్ టన్నులకు చేరుకుంది. అంటే 1960-61లో సగటున హెక్టారుకి 1010కిలో గ్రాములున్న వరి దిగుబడి 1994-95నాటికి 1900కిలోగ్రాములకు చేరుకున్నది. గోధుమ విషయానికొస్తే 1960-61 లో 11 మిలియన్ టన్నులున్నది. 1994-95 నాటికి 59 మిలియన్ టన్నులకు చేరుకుంది. అంటే 1960-61లో సగటున హెక్టరుకి 850 కిలోగ్రాములున్న గోధుమ దిగుబడి 1994-95 నాటికి 2400కిలోగ్రాములకు చేరుకుంది. అంటే గత 35 సంవత్సరాలలో 200శాతం అభివృద్ధి సాధించింది. దేశంలో భూమికి కొరత ఉన్న దృష్ట్యా ఈ పెరుగుదల అత్యవసరం, అభిలషణీయం అయినప్పటికి ఇది ప్రధానంగా గోధుమ పంటకే పరిమితమైన దనే విషయాన్ని విస్మరించరాదు. ఈ ఉత్పాదకతా పెరుగుదలలు కూడా సాంకేతిక మార్పులు ప్రవేశపెట్టిన తొలి సంవత్సరాలలో ఉన్నంత తరవాతి సంవత్సరాలలో లేవనే విషయాన్ని మనం విస్మరించటానికి వీలులేదు. మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తులు హెక్టారుకు సగటు ఉత్పాదన తీసుకుంటే 1967-68లో 783 కిలోగ్రాములుండగా, 1970-71లో 872 కిలోగ్రాములు, 1993-94లో 1487 కిలోగ్రాములుగా ఉంది. మొత్తం మీద భూమి ఉత్పాదకత హెక్టారుకి 1970-71 నాటికది 1307కిలోగ్రాములు 1980-81 నాటికి 1630 కిలోగ్రాములు1993-94 నాటికి 2373 కిలోగ్రాములుంది.

BRAOU

## 5.6 ముగింపు

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారత వ్యవసాయరంగం అనేక దశల్లో అనేక మార్పులను చవిచూసింది. మొదటి దశలో-అంటే 1950 నుంచి 1960 దశాబ్దపు మధ్యకాలం వరకు పండించే విస్తీర్ణాన్ని పెంచటంవల్ల సంవత్సరానికి 2.9 శాతం చొప్పున ఆహారధాన్యాల పెరుగుదల రేటుని సాధించింది. తరవాత రెండో దశ అంటే 1965-66 ప్రాంతం నుంచి 1980 వరకు హరిత విప్లవం పేరుతో సాంకేతిక మార్పులను ప్రవేశపెట్టిన తరవాత ఉత్పత్తిని, ఉత్పాదకతను పెంచగలిగాం. ఈ కాలంలో వార్షిక పెరుగుదల రేటు 2.8 శాతం ఉంది. ఇక మూడో దశలో అంటే 1980 నుంచి వ్యవస్థాపరమైన సంస్కరణలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వటం జరుగుతున్నది. వ్యవసాయరంగంలో మొత్తం మీద ఉత్పాదకతను పెంచుతున్నప్పటికీ ఇది పెరుగుతున్న జనాభా అవసరాలకు సరిపోదు. అందువల్ల వ్యవసాయోత్పత్తిని, ఉత్పాదకతను పెంచటానికి తగిన చర్యలు తీసుకుంటూనే మరోవైపు జనాభా ఒత్తిడి తగ్గించటానికి ఒకవైపు జనాభా పెరుగుదలరేటుని తగ్గించడం మరోవైపు గ్రామీణప్రాంతాలలో వ్యవసాయేతర రంగాలను అభివృద్ధి చేయాల్సి ఉంది. ఆర్థిక సౌకర్యాలను మెరుగుపరచటానికి అనేక రకాలయిన ఆర్థిక సంస్థలు స్థాపించి, సామాన్య కారణాలను పరిష్కరించవచ్చు. ఇక సాంకేతిక కారణాలను సమర్థవంతంగా పరిష్కరించటానికి అమలు చేయటానికి ప్రజల్లో అక్షరాస్యతను పెంచటం, శిక్షణా సౌకర్యాలను అభివృద్ధిచేయడం, నూతన సాంకేతిక వస్తువులను విజ్ఞానాన్ని అందించటం ద్వారా ఈ పరిజ్ఞానం అందరికీ అందించటం, నీటిపారుదల సౌకర్యాలను ఇతోధికంగా మెరుగుపరిస్తే భారత వ్యవసాయరంగంలో ఉత్పాదకతను ఇంకా పెంచగలం.

BRAOU

## 5.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I కింది ప్రశ్నలకు సుమారు 40 పంక్తులలో జవాబులు రాయండి.**

1. భారతీయ వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకతకున్న కారణాలను విశ్లేషించండి
2. భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తరవాత వ్యవసాయ రంగంలో ఉత్పాకత తీరు తెన్నులను వివరించండి
3. భారతదేశంలో వ్యవసాయ రంగంలో ప్రవేశపెట్టిన సాంకేతిక మార్పులు ఉత్పాదకతపై ఎటువంటి ప్రభావాన్ని చూపించాయో వివరించండి.

**II కింది ప్రశ్నలకు సుమారు 20 పంక్తులలో జవాబులు రాయండి.**

1. వ్యవసాయ ఉత్పాదకత అంటే ఏమిటో వివరిస్తూ తలసరి హెక్టారు ఉత్పత్తి, తలసరి శ్రామిక ఉత్పాదకతను వివరించండి
2. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రధాన పంటల విస్తీర్ణంలో పెరుగుదలలను వివరించండి.
3. అల్ప ఉత్పాదకతకు కారణమవుతున్న వ్యవస్థాపూర్వక కారణాలను పేర్కొనండి.
4. అల్ప ఉత్పాదకతకు కారణమవుతున్న సాంకేతిక కారణాలను పేర్కొనండి.

## 5.8 చదవదగిన పుస్తకాలు


| | | | |
|---|---|---|---|
| 1. | V.K.R.V. Rao | : | India's National Income 1950-80 |
| 2. | Ruddar Dutt & KPM Sundaram | : | Indian Economy |
| 3. | Govt. of India | : | Economic Survey 1995-96\ |
| 4. | Ch. Hanumantha Rao | : | Technology Change and Distribution of Gains in Indian Agriculture |



రచయిత

నెల్లూరి సత్యనారాయణ


BRAOU

# భాగం - 6 : భూ సంస్కరణలు

విషయ క్రమం


6.0 లక్ష్యాలు
6.1 పరిచయం
6.2 భారతదేశంలో వ్యవసాయ భూములు - పరిశీలన
6.3 భూసంస్కరణలు - నిర్వచనాలు
6.4 భూసంస్కరణల ఆవశ్యకత
6.5 భారతదేశంలో భూసంస్కరణల పరిధి
6.6 మధ్యవర్తుల తొలగింపు చట్టం
6.6.1 జమీందారీ పద్ధతి
6.6.2 మహల్వారీ పద్ధతి
6.6.3 రైతువారి పద్ధతి
6.6.4 మధ్యవర్తుల తొలగింపు చట్టం
6.7 కౌలు సంస్కరణలు
6.7.1 కౌలు పరిమాణం
6.7.2 కౌలు భద్రత
6.7.3 కౌలుదారులకు యాజమాన్యపు హక్కులు
6.8 భూకమతాలపై గరిష్ఠ పరిమితి
6.8.1 కమతాల గరిష్ఠ పరిమితి - ఆవశ్యకత
6.8.2 గరిష్ఠ పరిమితి శాసనాలు-ముఖ్యాంశాలు
6.8.3 కమతాల గరిష్ఠ పరిమితి చట్టం అమలులో సమస్యలు
6.8.4 అభివృద్ధికి సూచనలు
6.8.5 కనిష్ఠ పరిమాణ కమతాలు ఏర్పాటుచేయటం
6.9 సహకార వ్యవసాయం
6.9.1 సహకార వ్యవసాయం-ప్రయోజనాలు
6.9.2 సహకార వ్యవసాయం - లోపాలు
6.10 భూమిలేని శ్రామికులు-సన్నకారు, ఉపాంత రైతులు
6.11 ముగింపు
6.12 నమూనా పరీక్షా ప్రశ్నలు
6.13 చదవదగిన పుస్తకాలు


## 6.0 లక్ష్యాలు

అభివృద్ధి చెందుతున్న అనేక దేశాల మాదిరిగానే భారతదేశంలో వ్యవసాయ రంగం వెనకబడి ఉండటానికి వ్యవస్థాపూర్వక కారణాలు ప్రధానమైనవి. నిజానికి స్వాతంత్ర్యానికి పూర్వమే మనదేశంలో భూసంస్కరణల గురించి చర్చలు జరిగాయి. భారతదేశంలో నెలకొని ఉన్న లోపభూయిష్టమైన భూస్వామ్య విధానాలే వ్యవసాయ రంగంలో తక్కువ ఉత్పాదకతకు కారణమనే అభిప్రాయాన్ని 1899లోనే డా. వాల్కర్

BRAOU

(Volcker) వెలిబుచ్చాడు. వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలలో భూసంస్కరణలు కీలక స్థానాన్ని ఆక్రమిస్తున్నాయి. వ్యవసాయరంగంలో ఉన్న వ్యవస్థాపూర్వక లోపాలను పరిష్కరించి వ్యవసాయాభివృద్ధి ఆటంకాలను తొలగించటానికి, వ్యవసాయ రంగంలో నెలకొనిఉన్న సాంఘిక పీడనలను, అన్యాయాలను తొలగించి గ్రామీణ జనాభా అందరికీ సమానావకాశాలను కల్పించటానికి ప్రభుత్వం భూసంస్కరణలను ప్రవేశపెట్టింది. భారతదేశంలో భూసంస్కరణల ఆవశ్యకత, మధ్యవర్తుల తొలగింపు, కౌలుసంస్కరణలు, కమతాల గరిష్ఠ, కనిష్ఠ హద్దులు, సహకార వ్యవసాయం మొదలైన అంశాలను ఈ పాఠంలో వివరించటం జరిగింది.

## 6.1 పరిచయం

వ్యవసాయ ఉత్పాదకత అనేది ప్రధానంగా రెండు అంశాల మీద ఆధారపడి ఉంటుంది. మొదటిది, సాంకేతిక అంశాలు. రెండోది వ్యవస్థాపూర్వక అంశాలు. దీనిలో సాంకేతిక అంశాల గురించి గడిచిన పాఠంలో కొంత నేర్చుకున్నారు. తరవాత హరిత విప్లవం అనే భాగంలో కూడా వివరంగా చదువుతారు. భూసంస్కరణల విషయంలో రెండు రకాలయిన వాదనలున్నాయి. వీటిలో మొదటిది ఆర్థర్‌లూయీస్, బ్లాంకెన్‌బర్గ్ వాదన. వీరి అభిప్రాయం ప్రకారం వ్యవసాయ ఉత్పాదకత తక్కువగా ఉండటానికి, వ్యవసాయ రంగం వెనకబడి ఉండటానికి సాంకేతిక లోపాలే కారణం. వీరి అభిప్రాయం ప్రకారం వ్యవస్థాపూర్వకమైన మార్పులకంటే సాంకేతిక మార్పులే వ్యవసాయరంగంలో అధికోత్పత్తిని సాధిస్తాయి. కానీ గున్నార్ మిర్డాల్, హెరాల్డ్‌మన్, జాకోబీ మొదలయిన సామ్యవాద మేధావులు వెనకబడిన దేశాలలో వ్యవసాయ రంగం వెనకబడి ఉండటానికి వ్యవస్థాపూర్వకమైన కారణాలే ముఖ్యం. పెట్టుబడిదారీ దేశాలు కొన్ని రకాలయిన భూసంస్కరణలను అమలుపరిచి వారి వ్యవసాయ ఉత్పత్తిని పెంచుకున్న విషయాన్ని విస్మరించకూడదు. ఈ సందర్భంలో జపాన్ దేశంలో సయితం కౌలుదారీ సంస్కరణలవల్ల ఉత్పాదకత పెరిగిందనే విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలి. వ్యవస్థాపూర్వకమైన సంస్కరణల గురించి విశ్లేషించే ముందు భారతదేశంలో వ్యవసాయ భూముల నిర్మాణాన్ని పరిశీలిద్దాం.

## 6.2 భారతదేశంలో వ్యవసాయ భూములు - పరిశీలన

మనదేశంలో సేద్యమవుతున్న భూముల వివరాలను 1970-71, 1990-91 మధ్య అనేక పర్యాయాలు లెక్కించటం జరిగింది. దిగువ పట్టికను పరిశీలిస్తే మనదేశంలో వ్యవసాయ భూముల నిర్మాణం-మొత్తం కమతాలెన్ని, ఎవరెవరి చేతుల్లో ఎన్ని కమతాలున్నాయి, మొత్తం సేద్యమవుతున్న భూమి ఎంత మొదలైన వివరాలు తెలుస్తాయి.

పట్టిక 6.1ను పరిశీలిస్తే 1970-71లో సేద్యమవుతున్న కమతాలు 71 మిలియన్లు ఉండగా అవి 1990-91 నాటికి 106 మిలియన్లకు పెరిగాయి. అంటే 48 శాతం పెరిగింది. అయితే సేద్యమవుతున్న విస్తీర్ణంలో పెరుగుదల చాలా స్వల్పంగా ఉంది. సేద్యమవుతున్న భూమి 1970-71లో 162 మిలియన్ హెక్టార్లుండగా అది 1990-91 నాటికి 166 మిలియన్ హెక్టార్లకు అంటే కేవలం 2.4 శాతం మాత్రమే పెరిగింది.

ఉపాంత కమతాల విషయానికొస్తే మొత్తం 71 మిలియన్ కమతాల్లో 36 మిలియన్ కమతాలు - అంటే దాదాపు 51 శాతం ఈ కోవలో ఉన్నాయి. ఇది 1970-71నాటి పరిస్థితి. ఉపాంత కమతాలంటే ఒక హెక్టారు కంటే తక్కువ ఉన్న భూములు. మొత్తం భూమి విస్తీర్ణంలో ఇవి 1970-71లో 15 మిలియన్ హెక్టార్లు - అంటే 9 శాతం ఉన్నాయన్నమాట. ఇవే 1990-91 నాటికి 62 మిలియన్ కమతాలకు పెరిగాయి. మొత్తం ఈ కోవలో సేద్యమయ్యే భూమికూడా 25 మిలియన్ హెక్టార్లకు అంటే మొత్తంలో 15 శాతానికి పెరిగింది. అంటే దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వీరి శాతం పెరుగుతోందన్నమాట.

B R A O U

చిన్న కమతాల విషయానికొస్తే (1నుంచి 4 హెక్టారుల మధ్యగలవి) 1970-71లో 24 మిలియన్ కమతాలుండగా 1990-91 నాటికివి 34 మిలియన్లకు పెరిగాయి. అదే విధంగా భూమి కూడా 49 మిలియన్ హెక్టార్ల (30శాతం) నుంచి 67 మిలియన్ హెక్టార్లకు (41శాతం) పెరిగింది. అంటే ఈ కోవలో పెరుగుదల పెద్దగా లేదని చెప్పుకోవాలి. ఈ చిన్నకమతాల సగటు పరిమాణం 2 హెక్టార్ల కంటె కొంచెం ఎక్కువఉంది.

మధ్య తరహా కమతాలు (4 నుండి 10 హెక్టార్ల మధ్యగలవి) 1970-71లో 8 మిలియన్‌ల కంటె కొంచెం తక్కువ ఉండగా (11శాతం), 1990-91 నాటికివి 8 మిలియన్ హెక్టార్లుగానే ఉండిపోయాయి (7శాతం) 1970-71లో ఈ కమతాలు 48 మిలియన్ హెక్టార్లుండగా, 1990-91 నాటికవి 45 మిలియన్ హెక్టార్లకు తగ్గాయి. 1971లో ఈ కోవలోని కమతాల సగటు పరిమాణం 6 హెక్టార్లుండగా అది 1990-91నాటికి 5.6 హెక్టార్లుకు తగ్గింది.

ఇక పెద్ద కమతాల విషయానికొస్తే (10హెక్టార్లకు పై బడినవి) 1970-71లో ఈ కమతాలు 3 మిలియన్లు (4శాతం) ఉండగా 1990-91 నాటికవి 1.6 మిలియన్లకు (1.6శాతం) తగ్గాయి. 1970-71లో ఈ విభాగం కింద 50 మిలియన్ హెక్టార్ల భూమి ఉండగా 1990-91నాటికది 29 మిలియన్ హెక్టార్లకు తగ్గింది. అంటే 20 సంవత్సరాల కాలంలో గణనీయమైన మార్పు కనిపించింది. ఈ కోవలోని కమతాల సగటు పరిమాణం 1970-71లో 18హెక్టార్లుండగా 1990-91నాటికి 17.16 హెక్టార్లకు పడిపోయింది.

**పట్టిక - 6.1 సేద్యమవుతున్న కమతాల వివరం**

| | సంఖ్య 1970-71 | (మిలియన్లలో) 1990-91 | (విస్తీర్ణం) 1970-71 | (మిలియన్ హెక్టార్లలో) 1990-91 |
|---|---|---|---|---|
| ఉపాంత కమతాలు | 36(51) | 62(58) | 15(9) | 25(5) |
| చిన్న కమతాలు | 24(34) | 34(33) | 49(30) | 67(41) |
| మధ్యతరహా కమతాలు | 8(11) | 8(7) | 48(30 | 45(27) |
| పెద్ద కమతాలు | 3(4) | 2(1) | 50(31) | 29(17) |

(బ్రాకెట్లలో ఇచ్చిన సంఖ్య మొత్తంలో శాతాన్ని సూచిస్తుంది)

పట్టిక 6.1ను పరిశీలిస్తే ఉపాంత, చిన్న కమతాలు పెరిగాయి. మధ్యతరహా, పెద్దకమతాల సంఖ్య తగ్గింది. కమతాల సంఖ్యతో పాటు భూమి విస్తీరయణం కూడా 61 శాతం నుంచి 44 శాతానికి తగ్గింది. అయితే మధ్య తరహా కమతాల సంఖ్యలో మార్పేమిలేదు. (48 మిలియన్లనుంచి 45మిలియన్లకు తగ్గింది. కానీ ఇదేకాలంలో-అంటే 20 సంవత్సరాలలో పెద్దకమతాల విషయంలో గణనీయమైన మార్పు కనిపిస్తుంది. కమతాలు 3 మిలియన్ల నుంచి 106 మిలియన్లకు తగ్గటమే కాకుండా భూమి కూడా 50 మిలియన్ హెక్టార్ల నుంచి 29 మిలియన్ హెక్టార్లకు తగ్గింది. పై విషయాలన్నింటిని పరిశీలిస్తే మనదేశంలో శుభసూచకమైన పరిమాణం - అంటే వ్యవస్థాపూర్వకమైన చర్యల మూలంగా భూమి పంపిణీ ఉపాంత, చిన్న రైతులవైపు మొగ్గుతున్నది. అదేసమయంలో భూకామందుల వద్ద భూమి కేంద్రీకరణ కూడా తగ్గుతున్నట్లు తెలుస్తుంది. ఈ పరిస్థితికి కారణమైన భూ సంస్కరణల గురించి ఇప్పుడు వివరంగా పరిశీలిద్దాం.

## 6.3 భూసంస్కరణలు - నిర్వచనాలు

"కౌలుదార్ల, సన్నకారు రైతుల వ్యవసాయ కూలీల మేలునుదృష్టిలో ఉంచుకొని భూమిని పునఃపంపకం చేయటమే భూసంస్కరణలు" అని ఐక్యరాజ్య సమితి నిర్వచించింది. అయితే తరవాతి కాలంలో ఈ నిర్వచనం

BRAOU

సమగ్రంగా లేదని మరో నిర్వచనాన్ని ఇచ్చింది. అదేమిటంటే "భూమి పునఃపంపకమే కాకుండా, కౌలుపరిమాణ నిర్ణయం, కౌలుదారులకు భద్రత, వ్యవసాయ కూలీల వేతన నిర్ణయం, వ్యవసాయ పరపతి మార్గాల అభివృద్ధి, భూమి పన్నుల విధానాల మెరుగుదల, సహకార సంస్థల అభివృద్ధి, వ్యవసాయ విద్యాబోధన, వ్యవసాయంలో సాంకేతిక మార్పులు మొదలయినవన్నీ భూసంస్కరణలకు సంబంధించినవే.

థియోడర్ బెర్గ్‌మన్ అభిప్రాయం ప్రకారం అధికారబలం ఉన్న భూస్వాములను నాశనంచేసి, చిన్న కమతపుదారులను, భూమిలేని శ్రామికులను సంతృప్తి పరిచి ప్రజాస్వామ్య వికేంద్రీకరణ వ్యవస్థను సాధించవచ్చు. భూమి పునఃపంపకం, కౌలుదార్లకు రక్షణ మొదలయినవాటి ద్వారా ఆదాయ అసమానతలను తొలగించి ఆర్థిక సమానత్వ లక్ష్యాన్ని సాధించవచ్చు. పై లక్ష్యాలు సాధించినప్పుడు ప్రజల జీవిత విధానాలను, మానసిక బలాన్ని పెంపొందించి, సాంఘిక న్యాయాన్ని సాధించవచ్చు.

భూసంస్కరణల వల్ల వ్యవసాయ ఉత్పత్తిలో పెరుగుదల వ్యవసాయ ఆదాయాన్ని న్యాయంగా పంపిణీ చేయడం, సాంఘిక, ఆర్థిక న్యాయం చేకూర్చటం, రైతులకు ప్రోత్సాహం, సమర్థవంతమైన నిర్వహణ, అధికమూలధనకల్పన మొదలైన ప్రయోజనాలను పొందవచ్చు. వ్యావసాయిక దేశాల ఆర్థికాభ్యున్నతికి ఇవి ఎన్నో రకాలుగా పాటు పడతాయనే విషయం మెక్సికో, డెన్మార్క్, స్వీడన్, జపాన్, చైనా దేశాల అనుభవాన్ని బట్టి వెల్లడవుతున్నాయి.

## 6.4 భూసంస్కరణల ఆవశ్యకత

భూసంస్కరణలు నిర్జీవమైన వ్యవసాయరంగంలో సజీవమైన మార్పులను తెచ్చి, వ్యవసాయ రంగాన్ని చైతన్యవంతంగాను, సమర్థవంతంగాను రూపుదిద్దటానికి ఉపకరిస్తాయి. భారతదేశంలో కింది కారణాలవల్ల భూసంస్కరణల ఆవశ్యకతను తెలుసుకోవచ్చు.

### 6.4.1 వ్యవసాయభివృద్ధికి ప్రోత్సాహం

సాంకేతికమైన మార్పులతో పాటు వ్యవస్థాపరమైన మార్పులు - ముఖ్యంగా కౌలుభద్రత, గరిష్ఠ పరిమితి చట్టాల వంటివి - వ్యవసాయదారులకు మంచి ప్రోత్సాహాన్ని కలిగించి వ్యవసాయాభివృద్ధికి దారితీస్తాయి.

### 6.4.2 కమతాల పరిమాణంలో మార్పులు

కమతాల పరిమాణంలో మార్పు ద్వారా కొరతగా ఉన్న భూవనరులను లాభసాటిగా ఉపయోగించుకోవచ్చు. దీని వల్ల శ్రమ, మూలధనాలు ఏమాత్రం వృథాకావు.

### 6.4.3 ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధి

ప్రభుత్వ ప్రణాళికా విధానాలు సమర్థవంతంగా సక్రమంగా అమలు కావాలంటే వ్యవసాయ వ్యవస్థ దానికి అనుకూలంగా ఉండాలి. ఈ వ్యవస్థ భూసంస్కరణల ద్వారా సంస్కరించబడితే ప్రజలు ప్రణాళికలు అమలు జరపటానికి పూర్తిగా సహకరిస్తారు.

### 6.4.4 దున్నేవానికే భూమి

మనదేశంలో యాజమాన్యానికి, కష్టించే వారికి మధ్యతేడా చాలా ఉంది. పైగా ఏళ్ళ తరబడి సేద్యం చేస్తున్నా తమ పరిస్థితులలో మార్పులేదే అని బాధపడే చిన్న, సన్నకారు రైతాంగం ఎక్కువ. దున్నేవారికి అనుకూలంగా భూవ్యవస్థ మారితే రైతులకు ప్రోత్సాహకరంగా ఉండి ఉత్పాదకత పెరుగుతుంది.

### 6.4.5 సామాజిక న్యాయం

కౌలు విధానంలో మార్పులు, గరిష్ఠ పరిమితి చట్టాల అమలు, కౌలు భద్రత వంటి చర్యల ద్వారా సాంఘిక న్యాయం జరుగుతుంది. భూసంస్కరణలు ఆర్థిక అసమానతలు తగ్గించటమే కాకుండా వ్యవసాయ రంగంలో కొందరు ప్రజల సాంఘిక హోదాను కూడా పెంచుతుంది.

## 6.5 భారతదేశంలో భూసంస్కరణల పరిధి

భారతదేశంలో భూసంస్కరణల ప్రధాన లక్ష్యం గురించి జాతీయ ప్రణాళికా సంఘం అధికారికంగా రెండు లక్ష్యాలను ప్రకటించింది. అవి ఏమంటే: గతం నుంచి వ్యవసాయ రంగంలో పరంపరగా వచ్చి ఏ ప్రతిబంధకాలయితే వ్యవసాయోత్పత్తుల పెరుగుదలను నిరోధిస్తున్నాయో వాటిని తొలగించాలి. వ్యవసాయరంగంలో ఉన్న అన్ని రకాల దోపిడీలను, సాంఘిక అన్యాయాలను తొలగించి భూమిని దున్నేవాడికి పూర్తి రక్షణ ఇవ్వాలని, గ్రామీణ జనాభాలో అన్ని వర్గాలవారికి సమాన అవకాశాలు, హోదా కల్పించటం జరగాలని భావించడం మొదలైంది.

పైన పేర్కొన్న లక్ష్యాల కనుగుణంగా మన దేశంలో నాలుగు రకాలయిన భూసంస్కరణలను చట్టాల ద్వారా అమలు చేయటమైంది. అవి:

1. మధ్య వర్తుల తొలగింపు చట్టం
2. కౌలుదారీ చట్టం (కౌలుసంస్కరణలు)
3. భూ కమతాలపై గరిష్ఠ పరిమితి చట్టం
4. కమతాల సమీకరణ

ఇప్పుడు వీటిని విశదంగా చర్చిద్దాం.

BRAOU

## 6.6 మధ్యవర్తుల తొలగింపు చట్టం (Abolition of Intermediaries)

స్వాతంత్ర్యం పొందిన తరవాత మనదేశంలో వచ్చిన చట్టాలు, అమలుపరిచిన భూసంస్కరణలలో మధ్యవర్తుల తొలగింపు చట్టాన్ని మొదటిదిగా గుర్తించవచ్చు. మధ్యవర్తులంటే భూమిని వాస్తవంగా దున్నేవారికి, ప్రభుత్వానికి మధ్య ఉండేవారు. మనదేశంలో ప్రభుత్వానికి, భూమిదున్నే వాడికి మధ్య ఉండే సంబంధం ప్రత్యక్షమైనదా? పరోక్షమైనదా అనే విషయాన్ని పరిశీలించాలంటే మన దేశంలో ఉన్న భూస్వామ్య వ్యవస్థను, పరిశీలించాల్సి ఉంటుంది.

స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశంలో మూడు రకాలయిన భూస్వామ్య పద్ధతులుండేవి అవి: 1. జమీందారీ పద్ధతి 2. మహల్వారీ పద్ధతి 3. రైతువారీ పద్ధతి

### 6.6.1 జమీందారీ పద్ధతి

ఈ పద్ధతిని 1793లో కారన్ వాలిస్ బెంగాల్‌లో ప్రవేశపెట్టాడు. దీనిని శాశ్వత భూమిశిస్తు విధానం అని కూడా పిలుస్తారు. దీని ప్రకారం రైతుల నుంచి శిస్తు వసూలుచేసే అధికారాన్ని కొందరు వ్యక్తులకు శాశ్వతంగా, వంశపారంపర్యంగా ఇవ్వటం జరిగింది. వీరిని జమీందార్లు, జాగీర్దార్లు, ఇనాందార్లు అనే పేరుతో వ్యవహరించే వారు. భూమి శిస్తును వసూలుచేసినందుకుగాను వీరికి 1/11 వంతు కమీషన్‌గా ఇచ్చేవారు.

ప్రయోజనాలు:

1. ప్రభుత్వానికి ఒడుదుడుకులు, హెచ్చుతగ్గులు లేకుండా నిర్ణీత మొత్తంలో భూమి శిస్తు లభిస్తుంది.
2. జమీందార్లు ప్రభుత్వానికి విశ్వాసపాత్రులుగా ఉంటారు.
3. జమీందార్లు భూములను మెరుగుపరిచి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడతారు.

లోపాలు:

బ్రిటీష్‌వారు ఆశించిన పై ప్రయోజనాలు సమకూరకపోగా ఈ పద్ధతి మరింత లోపభూయిష్టంగా పరిణమించింది.

1. రైతులకు, ప్రభుత్వానికి మధ్య వీరు అడ్డుగోడలుగా నిలిచారు.
2. ప్రకృతి వైపరీత్యాలు, ఇతర ఇబ్బందులు ఏర్పడినా రైతులు ఖచ్చితంగా మొత్తం భూమి శిస్తు చెల్లించాల్సి ఉంది.
3. జమీందార్లు పల్లెలకు దూరంగా జీవిస్తూ వ్యవసాయాభివృద్ధి పట్ల ఇసుమంత శ్రద్ధ చూపలేదు.
4. ప్రభుత్వం తన శిస్తుని పెంచనప్పటికీ జమీందార్లు రైతులనుంచి వసూలుచేసే శిస్తుని మాత్రం యథేచ్ఛగా పెంచేవారు.
5. జమీందార్లు తమకు ఉన్న శిస్తు వసూలు హక్కును ఇతరులకు అమ్మేవారు.

ఫలితంగా జమీందారులకు, రైతులకు మధ్య కూడా చాలా మంది మధ్యవర్తులేర్పడ్డారు. అయితే కంపెనీ వారి అభిప్రాయం మరో విధంగా ఉంది. విలియం బెంటింక్ మాటల్లో చెప్పాలంటే ''ఈ జమీందారీ వ్యవస్థలో ఎన్ని లోపాలున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో తలెత్తే అశాంతిని, విప్లవాన్ని అణగదొక్కే ముఖ్యమైన సాధనం జమీందారీ వ్యవస్థ''. దీనిని బట్టి దీనిని ప్రవేశ పెట్టటంలో వారి ఉద్దేశమేమిటో అర్థమవుతుంది.

B R A O U

## 6.6.2 మహల్వారీ పద్ధతి

ఈ పద్ధతిని మొదట సర్ మెకెంజీ ఆగ్రా, అయోధ్య ప్రాంతాలలో ముస్లిం సంప్రదాయాలకు అనుగుణంగా ఏర్పాటుచేశాడు. తరవాత కాలంలో ఇది పంజాబ్‌కు కూడా వ్యాప్తి చెందింది. ఈ పద్ధతిలో గ్రామానికి చెందిన భూమినంతటిని గ్రామస్థుల ఆస్తిగా పరిగణించి గ్రామం అంతటికి శిస్తుని నిర్ణయించేవారు. ఈ శిస్తు చెల్లించే బాధ్యత ఉమ్మడిగాను, వ్యక్తిగతంగాను ప్రతి ఒక్కరి పైనా ఉండేది. ఈ శిస్తును వసూలుచేసే బాధ్యతను గ్రామస్థులంతా కలిసి ఒక వ్యక్తికి అప్పగించేవారు. అతనికి కమీషన్ కింద 5 శాతం ఇచ్చేవారు. అయితే ఇతను కూడా మధ్యవర్తిగా మారే అవకాశాలు ఎక్కువగా ఉండేవి.

## 6.6.3 రైతువారీ పద్ధతి

ఈ పద్ధతిని 1772లో థామస్ మన్రో తొలిసారిగా మద్రాస్ రాష్ట్రంలో ప్రవేశపెట్టాడు. తరవాత ఇది బొంబాయి, బీహార్ రాష్ట్రాలకు కూడా వ్యాపించింది. ఈ పద్ధతిలో భూమిని సాగుచేసే రైతే నేరుగా ప్రభుత్వానికి శిస్తు చెల్లించేవాడు. ఈ శిస్తుకూడా భూసారం, ఎకరా దిగుబడి, ఉత్పత్తి ఖర్చు మొదలైన వాటిని దృష్టిలో ఉంచుకొని 20 లేదా 30 సంవత్సరాల కొకసారి నిర్ణయించేవారు. అతివృష్టి, అనావృష్టి సమయాల్లో అవసరాన్ని బట్టి శిస్తుని తగ్గించడమో లేదా పూర్తిగా మాఫీ చేయటమో చేసేవారు. అయితే ఈ పద్ధతిలో వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. అయితే ఈ పద్ధతిలోను భూములు నేరుగా సాగుచేసేవారు లేనపుడు కౌలుదార్లు ఏర్పడి తద్వారా మధ్యవర్తులు ఏర్పడటం దానిలోని లోపాలు దీనిలో కూడా చోటు చేసుకున్నాయి.

### 6.6.4 మధ్యవర్తుల తొలగింపు చట్టం

పైన పేర్కొన్న భూస్వామ్య పద్ధతులలో ఉన్న లోపాల దృష్ట్యా ''దున్నేవాడికే భూమి'' ఉండాలనే తీర్మానాన్ని భారత జాతీయ కాంగ్రెస్ 1935లోనే చేసింది. మధ్యవర్తులను తొలగించటమే ఈ తీర్మానం ముఖ్య ఉద్దేశం. భూమి దున్నేవాడికి, ప్రభుత్వానికి మధ్య ఉన్న మధ్యవర్తులను తొలగించాలనే ఉద్దేశంతో తొలిసారిగా 1948 సంవత్సరంలో మద్రాస్‌లోచట్టం రూపొందించటం జరిగింది. జమీందారుల దగ్గర కౌలుదారులుగా ఉన్న వారికి ప్రభుత్వంతో ప్రత్యక్ష సంబంధం ఏర్పడింది. వీరు భూమి శిస్తుని నేరుగా ప్రభుత్వానికి చెల్లించేవారు. భూమి శిస్తుకు కొన్ని రెట్లు సొమ్మును చెల్లించగలిగితే కౌలుదారులు భూమిపై యాజమాన్యపు హక్కు పొందుతారు. ఈ చట్టం అమలువల్ల 2 కోట్ల కౌలుదారులు, ఉపకౌలుదారులకు ప్రభుత్వానికి మధ్య ప్రత్యక్ష సంబంధం ఏర్పడింది. 17.5 కోట్ల ఎకరాల భూమికి యజమానులయ్యారు. జమీందారులకు ప్రభుత్వం 670 కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించింది. దీనిలో కొంత భాగం నగదు రూపంలో మరికొంత భాగం బాండ్లరూపంలో చెల్లింది. అయితే ఈ చట్టాల వల్ల కొన్ని సమస్యలేర్పడినప్పటికీ అవి దేశంలో విప్లవాత్మకమైన పరిణామాలను తెచ్చాయని నిస్సందేహంగా చెప్పవచ్చు.

## 6.7 కౌలు సంస్కరణలు

జమీందారీ, రైతువారీ విధానాలు అమలులో ఉన్న ప్రాంతాలలో కౌలుదారీ విధానం బాగా అమల్లో ఉండేది. జమీందార్లు అనుపస్థిత భూస్వాములు, వితంతువులు, మైనారిటీ తీరని పిల్లలు, సొంతంగా వ్యవసాయం చేయలేక తమ భూమిలో కొంత భాగంకాని, పూర్తిగాకాని ఇతరులకు-అంటే సన్నకారు రైతులకు, పొలంలేని శ్రామికులకు సేద్యం చేయటానికిచ్చే పద్ధతిని కౌలుదారీ వ్యవసాయం అంటారు. ఇది ప్రధానంగా మూడు విధాలుగా ఉండేది. 1. శాశ్వత కౌలుదారులు 2. తాత్కాలిక కౌలుదారులు 3. ఉపకౌలుదారులు.

శాశ్వత కౌలుదారులను జిరాయితీ హక్కులున్న కౌలుదారులని పిలిచేవారు. వీరికి అనేక రక్షణ సౌకర్యాలున్నాయి. కౌలుచెల్లిస్తున్నంత కాలం వీరిని తొలగించటానికి వీలులేదు. అంటే కౌలు శాశ్వతమన్న మాట. వంశపారంపర్యంగా ఉంటుంది. భూమి అభివృద్ధి కార్యక్రమాలకయ్యే ఖర్చుని భూస్వామి భరిస్తాడు. ఒకవేళ భూస్వామి భూమిని అమ్మాలనుకుంటే ముందుగా కౌలుదారునికే కొనే అవకాశం ఇవ్వాలి. ఇన్ని అంశలుండటంవల్ల కౌలుదారు భూమిని అభివృద్ధి పరచటంలో, ఫలసాయాన్ని పెంచుకోవటంలో ఎక్కువ శ్రద్ధ చూపేవాడు; ఫలితంగా వ్యక్తిగత లాభాల్ని పొందేవాడు.

ఇక ఏ హక్కులులేని కౌలుదారులు, ఉపకౌలుదారులకు పైన పేర్కొన్న రక్షణలేమీ ఉండేవికావు. వీరికి కౌలు బాధ్యత ఉండదు. పైగా వీరు చెల్లించాల్సిన కౌలుని తరచూ పెంచుతుండేవారు. ఇది కూడా రకరకాలుగా ఉండేది. భూమి అభివృద్ధికోసం అయ్యే ఖర్చుని భూస్వామి భరించకపోవటం, పేదరికంవల్ల కౌలుదారు భూమిని అభివృద్ధి చేయలేకపోవటం వల్ల వ్యవసాయ ఉత్పత్తిలో పెరుగుదల ఉండదు. ఈ సందర్భంలో ఆర్థర్‌యంగ్ అనే ఆర్థికవేత్త అభిప్రాయాన్ని మనం తెలుసుకోవటం అవసరం. ''ఎవరైనా ఒక వ్యక్తికి బండనేలను అంటే నిస్సారమైన భూమిని శాశ్వతంగా ఇస్తే అతడు దానిని ఉద్యానవనంగా మారుస్తాడు. ఒకవేళ మంచి తోటను తొమ్మిది సంవత్సరాలకు కౌలుకు ఇస్తే అతడు దానిని ఎడారిగా మారుస్తాడు''. కాబట్టి శాశ్వత రక్షణ, ఆర్థికమైన అభివృద్ధి మొదలైన ప్రోత్సాహకాల వల్ల వ్యవసాయ ఫలసాయాన్ని పెంపొందించవచ్చు.

నేషనల్ శాంపిల్ సర్వే పరిశీలన ప్రకారం సేద్యపు భూమిలో 20% కౌలుదారుల కింద ఉన్నదని, వ్యవసాయదారులలో 13% కౌలుదారులుగా ఉన్నారని తెలుస్తోంది. కౌలుదారుల సమస్యలు పరిష్కరించుకోవటానికి భారతదేశంలో మూడు రకాలయిన కౌలు సంస్కరణలను చేపట్టారు 1. కౌలు పరిమాణం 2. కౌలు భద్రత 3. కౌలుదార్లకు యాజమాన్యపు హక్కులు.

BRAOU

## 6.7.1 కౌలు పరిమాణం

మనదేశంలో కౌలు పరిమాణాన్ని నిర్దేశించే శాసనాలు లేనప్పుడు కౌలుదారులుమొత్తం ఉత్పత్తిలో సగభాగం, మూడింట రెండు వంతులు కౌలురూపంలో చెల్లించేవారు. దీనికి తోడు ఉత్పత్తి ఖర్చులుకూడా భరించేవారు. కౌలుచేసేవారి సంఖ్య ఎక్కువగా ఉండటంవల్ల కౌలు పరిమాణాన్ని యజమానులు తమ ఇష్టం వచ్చిన రీతిలో పెంచుతూ పోయేవారు. అందువల్ల కౌలుదారుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే చర్యలలో మొదటిది సమంజసమైన కౌలు పరిమాణాన్ని నిర్ణయించటం. ''కౌలుపరిమాణం మొత్తం ఉత్పత్తిలో 20 నుండి 25 శాతం మించకూడదని'' ప్రణాళికా సంఘం సూచించింది. దాని కనుగుణంగా మనదేశంలో వివిధ రాష్ట్రాలు వివిధ రకాలుగా కౌలుపరిమాణాన్ని నిర్ణయిస్తూ శాసనాలు చేశాయి.

అస్సాం, త్రిపుర, కర్ణాటక, మణిపూర్‌లలో స్థూల ఉత్పత్తిలో కౌలు పరిమాణం 1/5 నుంచి 1/4 భాగంగా, కేరళలో 1/4 నుంచి 1/2 భాగంగా, పంజాబ్, హర్యానా, జమ్మూ అండ్ కాశ్మీర్‌లో 1/3 భాగంగా, తమిళనాడులో 33.3 నుండి 40 శాతం వరకు, ఆంధ్ర ప్రాంతంలో 25 నుంచి 30 శాతం, తెలంగాణా ప్రాంతంలో 20 నుంచి 25 శాతం వరకు నిర్ణయించటం జరిగింది. కౌలు వస్తురూపంలో కాకుండా రొక్కం రూపంలో నిర్ణయించాలనే సూచన ఉంది. మన దేశంలో కౌలు ఎక్కువగా వస్తురూపంలో అంటే పంట రూపంలోనే వసూలు చేయటం జరుగుతోంది.

## 6.7.2 కౌలు భద్రత

కౌలు రక్షణలేని ఏ హక్కులులేని కౌలుదారులు, ఉపకౌలుదారులకు కౌలురక్షణ కలిగించటమే కౌలు భద్రత చట్టం ముఖ్య ఉద్దేశం. కౌలుదారు కౌలును సక్రమంగా చెల్లిస్తున్నంతవరకు వారిని తొలగించటానికి వీలులేదు. ఈ చట్టంలోని ముఖ్యాంశాలు: 1. చట్టం అనుమతిస్తే తప్ప కౌలుదారులను ఎక్కువ సంఖ్యలో వెళ్ళగొట్టకుండా చూడటం 2. భూస్వాములు సొంతసేద్యానికి తప్ప మరి ఏ యితర కారణంగా భూమిని స్వాధీనం చేసుకోకుండా చూడటం. కౌలుభద్రత కోసం వివిధ రాష్ట్రాలలో ప్రధానంగా మూడు రకాలుగా శాసనాలను రూపొందించటం జరిగింది.

1. ఉత్తరప్రదేశ్, ఢిల్లీలలో భూస్వాములకు స్వంత సేద్యం పేరు మీద భూమిని తిరిగి తీసుకోటానికి హక్కులేకుండా కౌలుదాలకు సంపూర్ణమైన కౌలు రక్షణ ఇవ్వటం జరిగింది.
2. భూ స్వాములు స్వంత వ్యవసాయం కోసమైతే కౌలుదారుల నుంచి కొంత భూమిని తీసుకోవచ్చుగాని తప్పని సరిగా కొంత భూమిని కౌలుదారులకు వదలిపెట్టాలని నిర్దేశిస్తూ అస్సాం, మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్, రాజస్థాన్, కేరళ, ఒరిస్సా, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో చట్టాలు వచ్చాయి.
3. పశ్చిమ బెంగాల్, జమ్ము కాశ్మీర్, మణిపూర్, త్రిపురలలో యజమాని స్వంతసేద్యానికి తీసుకునే భూమికి ఒక గరిష్ఠ పరిమితి నిర్ణయించటం జరిగింది.

సొంత వ్యవసాయం పేరిట భూస్వాములు కౌలుదారులను తొలగించటం జరుగుతున్నది. అందువల్ల అసలీ సొంత వ్యవసాయం అంటే ఏమిటో ప్రణాళికా సంఘంవారు నిర్వచించి తదనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వాలను అమలు పరచమన్నారు. సొంతవ్యవసాయమంటే యజమానుల వ్యక్తిగత పర్యవేక్షణ ఉండాలని పనిచేయాలని వ్యవసాయయానికి సంబంధించిన లాభనష్టాలను పూర్తిగా భరించాలని ప్రణాళికా సంఘం నిర్వచించింది. అయితే చాలా రాష్ట్రాలు ఈ నిర్వచనాన్ని పాటించటం లేదనే చెప్పాలి.

కౌలు భద్రత ఉన్నా, యజమానుల దౌర్జన్యం, ఒత్తిడివల్ల కౌలుదారులు భూమిని వదలివేస్తున్నారు.



BRAOU

పైగా వారే స్వచ్ఛందంగా భూములను వదిలివేసినట్లు బలవంతంగా రాయించుకుంటున్నారు. ఎక్కువ భాగం యజమాని-కౌలుదారు ఒప్పందాలు నోటిమాటతో జరగటంవల్ల, కౌలుపట్టాలు లేకపోవటంవల్ల, సేద్యంచేయటానికి తమకున్న హక్కును నిరూపించుకోలేక పోతున్నారు. దీనిని అరికట్టేందుకు ప్రణాళికా సంఘంవారు దిగువ సూచనలు చేశారు.

1. కౌలుదారులు భూమిని వదలుకున్నపుడు అది రెవిన్యూ అధికారులు రిజిస్టరు చేస్తేతప్ప సక్రమమైనదిగా పరిగణించకూడదు.

2. కౌలుదారులు భూములను వదిలినప్పుడు భూస్వామికి సంక్రమించే భూమి చట్టరీత్యా అతడు సొంత వ్యవసాయం కోసం స్వాధీనం చేసుకునే భూమి పరిమాణం కంటే మించకూడదు.

3. ప్రతి గ్రామంలోను కౌలు పట్టాలు తయారుచేయాలి.

4. కౌలు ఒప్పందాలు నోటి మాటలతో ఉండరాదు.

## 6.7.3 కౌలుదారులకు యాజమాన్యపు హక్కులు

భూసంస్కరణలలో అతిప్రధానాంశం ''దున్నేవాడికి భూమి'' యాజమాన్యపు హక్కు కలిగించటం. సొంత వ్యవసాయం కోసం భూమిని తీసుకునే వీలులేని భూములమీద యాజమాన్యం పొందే హక్కును కౌలుదారులకు ఇవ్వాలని ప్రణాళికా సంఘం సూచించింది. గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఒరిస్సా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు ఈ మేరకు యాజమాన్యపు హక్కులు కల్పిస్తూ శాసనాలు చేశాయి. బెంగాల్ ప్రభుత్వం కౌలుదారులకు పూర్తి యాజమాన్యపు హక్కులు కల్పించింది. వివిధరాష్ట్రాలలో అమలుచేసిన శాసనాలు, ప్రభుత్వాల కృషి ద్వారా 3.7 లక్షల కౌలుదారులు, 36.7 లక్షల ఎకరాల భూమికి యజమానులుగా రూపొందారని నాలుగో ప్రణాళికలో తెలియజేశాం. కౌలుదారులు భూయాజమాన్యపు హక్కును పొందాలంటే యాజమానులకు నష్టపరిహారం చెల్లించాలి. ఈ నష్టపరిహారం భరించే ఆర్థిక స్తోమత కౌలుదారుల దగ్గరలేనందువల్ల యాజమాన్యపు హక్కులు పొందలేక పోతున్నారు. ఈ సందర్భంలో దక్షిణాసియా దేశాలలో కౌలుచట్టాల గురించి గున్నార్ మిర్దాల్ చేసిన వాఖ్యలు గమనించదగినవి: 1. కౌలుదారులకు శాసనాల గురించి, వాటి ద్వారా చేకూరే హక్కులను రక్షించుకునే ఆర్థిక స్తోమతలేదని, భూస్వాములే వడ్డీవ్యాపారస్తులు కావటంవల్ల, కౌలుదార్లు రుణగ్రస్తులుగా ఉండటంవల్ల వారి హక్కులను రక్షించుకోలేక పోతున్నారు.

BRAOU

## 6.8 భూకమతాలపై గరిష్ఠ పరిమితి

కమతాల పరిమాణానికి సంబంధించిన సమస్యను రెండు విధాలుగా పరిశీలించాల్సి ఉంది. 1. కమాతాలకు గరిష్ఠ పరిమితిని నిర్ణయించటం 2. కనిష్ఠ పరిమాణ కమతాలను ఏర్పాటు చేయటం, కమతాల సమీకరణ, లాభసాటి కమతాలు ఏర్పరచటం.

కమతాల గరిష్ఠ పరిమాణం అంటే ''ఒక వ్యవసాయదారు యాజమాన్యం కింద ఉండే భూమికి గరిష్ఠ పరిమితిని నిర్దేశించటం. ఈ విధంగా కమతాలకు గరిష్ఠ పరిమాణాన్ని నిర్ణయించినపుడు ఆ పరిమితిని మించి ఉన్న భూములను ''మిగులు భూములు''గా పరిగణిస్తారు. ఈ మిగులు భూములను కౌలుదారులకు, లాభసాటిగా లేని కమతాలున్న సన్నకారు రైతులకు, వ్యవసాయ కార్మికులకు పంచిపెట్టడం ద్వారా భూములులేని వాళ్ళకు భూములను లభింపచేయడానికి అవకాశమేర్పడుతుంది. ఈ విధంగా చేయటం వల్ల భూయాజమాన్య విషయంలో కేంద్రీకరణ ధోరణులను అరికట్టడం సాధ్యమవుతుంది.

1960-61లో నేషనల్ శాంపుల్ సర్వేవారి అంచనా ప్రకారం మనదేశంలో భూమిపంపకం ఈ రీతిలో ఉంది. వ్యవసాయ కుటుంబాలలో అట్టడుగు వర్గానికి చెందిన 20 శాతం ప్రజలకు భూమి అసలే లేదు. కింది వర్గంలో 50శాతం వ్యవసాయ కుటుంబాల దగ్గర 2.75 వాతం ఉండగా, పై వర్గానికి చెందిన 50శాతం వ్యవసాయ కుటుంబాల దగ్గర 97.25 శాతం భూమి ఉందన్న మాట. అంటే పై వర్గానికి చెందిన 20 శాతం కుటుంబాల దగ్గర 75.15 శాతం భూమి ఉండగా మిగిలిన 80శాతం కుటుంబాల దగ్గర 24.85 శాతం భూమి మాత్రమే ఉంది. అదే విధంగా పై వర్గానికి చెందిన 10శాతం కుటుంబాల దగ్గర 56.23 శాతం భూమి అంటే సగం కంటె ఎక్కువ భూమి ఉన్నదన్నమాట. దీనిని బట్టి భూయాజమాన్యం ఈ 10 లేదా 20 శాతం కుటుంబాల దగ్గర కేంద్రీకరణ జరిగినట్లు ఈ సర్వేవల్ల తెలుస్తుంది. ఈ భూకేంద్రీకరణ సమస్యను పరిష్కరించటానికే గరిష్ఠ పరిమితి చట్టం అవసరం ఏర్పడింది.

## 6.8.1 కమతాల గరిష్ఠ పరిమితి ఆవశ్యకత

### ఎ) భూమి పంపకంలో అసమానతల తగ్గింపు-సామ్యవాద రీతి సమాజస్థాపన

గ్రామీణ ఆర్థికవ్యవస్థలో భూమి కొద్దిమంది యాజమాన్యంలోనే కేంద్రీకృతమై ఉన్నట్లు ముందే తెలుసుకున్నాం. కాబట్టి భూమి పంపకాలలోని అసమానతలను తొలగించటానికి, గ్రామీణ ఆర్థికవ్యవస్థను సామ్యవాద ప్రాతిపదికపై నిర్మించటానికి కమతాలకు గరిష్ఠ పరిమితిని నిర్ణయించాలి.

### బి) ఉత్పత్తి పెరుగుదల

కమతాలపై గరిష్ఠ పరిమితిని విధించి మిగులు భూమిని భూమిలేనివారికి, సన్నకారు రైతులకు పంపిణీ చేయటం ద్వారా చిన్నకమతాలను, చిన్న రైతులను అధికసంఖ్యలో ఏర్పాటుచేయవచ్చు. తద్వారా చిన్న కమతాలలో కూడా అధికోత్పత్తి సాధించవచ్చు. ఉదాహరణకు, జపాన్‌లో సగటు కమతం పరిమాణం 1.2 హెక్టార్లు, హెక్టారుకు వరి దిగుబడి 5,700 కిలోగ్రాములుండగా అదే 123 హెక్టార్లు సగటు కమత పరిమాణంగల అమెరికాలో హెక్టారుకు దిగుబడి 4600 కిలోగ్రాములు మాత్రమే. మనదేశంలో అనేక ప్రాథమిక సర్వేలను నిర్వహించిన సి.హెచ్. హనుమంతరావు మాటల్లో చెప్పాలంటే ''అన్ని ఉత్పాదితాలు సక్రమంగా లభిస్తే చిన్న కమతాల ఉత్పత్తి పెద్దకమతాల ఉత్పత్తికి ఏమాత్రం తీసిపోదు''.

### సి) ఉద్యోగితను పెంచవచ్చు

మనదేశంలో శ్రామికులు ఎక్కువగా ఉన్నారు. కాబట్టి చిన్నకమతాలను ఏర్పాటుచేస్తే ఉత్పత్తి శ్రమ సాంద్రితమై అనేక మందికి ఉపాధి లభిస్తుంది. దీనికి తోడు గరిష్ఠ పరిమితికి మించి ఉన్న భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు, సన్నకారు రైతులకు పంపిణీ చేయటం వల్ల స్వయం ఉద్యోగిత కూడా పెరుగుతుంది.

### డి) లాభసాటి కమతాల ఏర్పాటు

మిగులు భూమిని సన్నకారు రైతులకు పంచి పెట్టటం ద్వారా లాభసాటి కమతాలను ఏర్పాటు చేయవచ్చు. దీని వల్ల ఉత్పత్తి కూడా పెరుగుతుంది.

### ఇ) సహకార వ్యవస్థను పెంపొందించటం

చిన్నరైతులను సహకార వ్యవసాయ సంఘాల కింద సంఘటితం చేసి పరస్పర సహకార భావాన్ని పెంపొందింపచేసి ప్రభుత్వ సహకారం, ప్రోత్సాహంతో వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టవచ్చు.

BRAOU

## 6.8.2 గరిష్ఠ పరిమితి శాసనాలు - ముఖ్యాంశాలు

భూ సంస్కరణలలో ముఖ్య అంశం కమతాలకు గరిష్ఠ పరిమితిని నిర్ణయించటం. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కమతాలకు గరిష్ఠ పరిమితి చట్టాలనుచేసి అమలు పరుస్తున్నాయి. భూపరిమితి అంటే ఒక వ్యక్తికి చట్టరీత్యా ఉండాల్సిన గరిష్ఠ భూమిని నిశ్చయించటం. దీనినే గరిష్ఠ కమతం అంటారు. దీనికంటె ఎక్కువగా ఉన్న భూమిని మిగులు భూమిగా పరిగణించి, ప్రభుత్వం తీసుకుని పేదలకు పంచుతుంది. కమతాలకు గరిష్ఠ పరిమితి నిర్ణయాన్ని కింది అంశాల దృష్ట్యా పరిశీలించాలి: ఎ) గరిష్ఠ పరిమితి వర్తించే యూనిట్ బి) భూమికి గరిష్ఠ పరిమితి సి) మినహాయింపులు డి) మిగులు భూమి లభ్యత, పంపిణీ.

### ఎ) గరిష్ఠ పరిమితి వర్తించే యూనిట్

గరిష్ఠ పరిమితిని నిర్ణయించటానికి కుటుంబాన్ని ఆధారంగా తీసుకున్నారు. కుటుంబంలో ఐదుగురు సభ్యులను ఒక యూనిట్‌గా తీసుకున్నారు. కానీ కుటుంబంలోఐదుకంటె ఎక్కువ మంది సభ్యులున్నపుడు గరిష్ఠ పరిమితిని పెంచవచ్చని అయితే ఏ సందర్భంలోను ఇది కుటుంబ కమతానికి రెండు రెట్లకన్న మించరాదు. కుటుంబంలో మెజారిటీ వచ్చిన పిల్లవాడిని ప్రత్యేక యూనిట్ కింద తీసుకుంటారు.

### బి) గరిష్ఠ పరిమితి

గరిష్ఠ పరిమితిని నిర్ణయించటానికి భూసారం, మాగాణి లేదా మెట్ట, నీటిపారుదల సౌకర్యాలు, సేద్యపు పంటలు, పంటలతీరు, వాటిమీద వచ్చే ఆదాయం మొదలైన అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. ఈ గరిష్ఠ పరిమితికూడా అన్ని రాష్ట్రాలలో ఒక రకంగా లేదు. భూములను వివిధ తెగల కింద వర్గీకరించి ప్రతి తెగకు చెందిన భూమికి వేరువేరు గరిష్ఠ పరిమితులను నిర్ణయించారు.

1) భూమి సారవంతంగా ఉండి నీటిపారుదల వసతులు కూడా ఉండి ఏటా రెండు పంటలుపండే భూమికి గరిష్ఠ పరిమితి 10 నుంచి 18 ఎకరాలు.

2) నీటిపారుదల ఉండి ఏటా ఒకే పంట పండే పక్షంలో గరిష్ఠ పరిమితి 27 ఎకరాలకు మించకూడదు.

3) భూసారం ఒకే తీరులేని వివిధ భూములకు గరిష్ఠ పరిమితి 54 ఎకరాలకు మించి ఉండకూడదు.

### సి) మిగులు భూమి పంపిణీ ప్రాధాన్యత

గరిష్ఠ పరిమితిని నిర్ణయించిన తరవాత ప్రభుత్వానికి లభించే భూములను పంపిణీ చేయటంలో కింది ప్రాధాన్యత క్రమాలను పాటించాలి:

1. యాజమానులు సొంత వ్యవసాయాన్ని ఆరంభించటంతో తొలిగింపబడిన కౌలుదారులు.
2. లాభసాటి కమతాలను ఏర్పాటుచేయటానికి చిన్న కమతాలు గలవారు.
3. సన్నకారు రైతులు
4. భూమిలేని వ్యవసాయ కూలీలు-ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులకు చెందిన వారు.
5. మిగులు భూమిని పొందినవారిని సహకార వ్యవసాయానికి ప్రోత్సహించాలి.

### డి) యాజమానులకు నష్టపరిహారం

గరిష్ఠ పరిమితికి మించి ఉన్న భూములను ప్రభుత్వం తీసుకుంటుంది. అయితే దీనికి యజమానులకు నష్టపరిహారం చెల్లించాలి. ఈ నష్టపరిహారాన్ని భూమిపై చెల్లిస్తున్న భూమిశిస్తును ఆధారంగా చేసుకుని

BRAOU

న్ణయించటం జరిగింది. ఈ నష్టపరిహారాన్ని భూములు పొందిన వారి నుంచి రాబట్టాలని సూచించారు. అయితే భూములు పొందినవారికి భారం కాకుండా ఉండే ఉద్దేశంతో వాయిదా పద్ధతులలో చెల్లించాలని అయితే అది వాయిదా, దానిమీద వడ్డీ భూమి శిస్తు అన్నీ కలిపి ఉత్పత్తిలో ఐదు లేదా నాలుగు భాగాల కంటె అధికంగా ఉండకూడదని నాలుగో పంచవర్ష ప్రణాళిలో సూచించటం జరిగింది.

**ఇ) మినహాయింపులు**

1972 జూలైలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో మినహాయింపుల పట్ల కొన్ని మార్గదర్శక సూత్రాలను ఏర్పాటు చేశారు. అవి:

1. తేయాకు, రబ్బరు, కాఫీ, ఏలకులు పండించే తోటలు 2. ఫల వృక్షాల తోటలు 3. పశుమేత భూములు, పచ్చిక బయళ్ళు 4. పశు అభివృద్ధి క్షేత్రాలు 5. యాంత్రికీకరణ కలిగిన వ్యవసాయ క్షేత్రాలు 6. పంచదార మిల్లులు 100 ఎకరాలు మించకుండా చెరుకు ఉత్పత్తి చేసే భూములు 7. సహకార వ్యవసాయ క్షేత్రాలు 8. మతానికి సంబంధించిన ట్రస్టుల, ధర్మ ట్రస్టులు, విద్యకు సంబంధించిన ట్రస్టుల భూములు. 9. పారిశ్రామిక సంస్థలు, వాణిజ్య సంస్థలు వ్యవసాయం కోసం కాక యితర అవసరాలకు ఉంచుకొన్న భూములు.

ఈ మినహాయింపులలోను కొన్ని రాష్ట్రాలలో ఎక్కువగాను మరికొన్నింటిలో తక్కువగాను ఉన్నాయి. ఫలితంగా మిగులు భూమి చాలా తక్కువగా లభించింది.

**యఫ్) మిగులు భూమి, పంపిణీ**

కింది పట్టికను పరిశీలిస్తే గరిష్ఠ పరిమితి శాసనాలెంత నిష్ప్రయోజనమైనవో వాటివల్ల అనుకొన్న లక్ష్యాలను మాత్రం సాధించడం జరగలేదో వెల్లడవుతుంది.

**30-6-92 నాటి అంచనా ప్రకారం మిగులు భూమి పంపిణీ**

| | |
|---|---|
| మిగులు భూమిగా ప్రకటించినది | 72.81 లక్షల ఎకరాలు |
| ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమి | 63.53 లక్షల ఎకరాలు |
| పంపిణీ చేసిన భూములు | 49.75 లక్షల ఎకరాలు |
| ప్రయోజనం పొందినవారు | 47.59 లక్షల మంది |

## 6.8.3 కమతాల గరిష్ఠ పరిమితి చట్టం అమలులో ఏర్పడిన సమస్యలు

కమతాల గరిష్ఠ పరిమితి చట్టం అమలుచేయటంలో అనేక చిక్కులున్నాయి.

**1. గరిష్ఠ పరిమితి చట్టం ఏర్పాటుకు, ఆచరణలో పెట్టటానికి మధ్య వ్యవధి**

గరిష్ఠ పరిమితిని నిర్ణయిస్తూ చట్టంచేసిన కాలానికి (1972 సెప్టెంబర్) దానిని ఆచరణలో పెట్టిన కాలానికి (జనవరి 1975) మధ్య ఎక్కువ వ్యవధి ఉన్నందువల్ల చాలామంది భూస్వాములు అక్రమ మార్పిడులను చేసి చట్టాల పరిధి నుంచి తప్పించుకోగలిగారు.

**2. బదలాయింపులు లేదా అక్రమ మార్పిళ్ళు**

గరిష్ఠ పరిమితి నుంచి తప్పించుకోవటానికి భూస్వాములు అనేక అక్రమ మార్పిళ్ళు చేశారు. కుటుంబ బంధువులకు, స్నేహితులకు బదలాయించారు. తగిన విలువ తీసుకోకుండా, రిజిస్టర్ చేయకుండా ఇతరులకు



BRAOU

భూమిని అమ్మినట్లు దొంగ మార్పిడులు చేశారు. తగిన విలువకు అమ్మినట్లు రిజిస్టరు చేసి తమ ఆధీనంలో ఉంచుకున్నారు.

### 3. మినహాయింపులు

కొంతమంది భూస్వాములు తమ భూములను అధికారుల సహాయంతో మినహాయించిన భూముల కింద చూపించి చట్టం బారి నుంచి తప్పించుకున్నారు.

### 4. కోర్టుల జోక్యం

భూసంస్కరణలన్నీ సివిల్ కోర్టులకు సంబంధించినవి కావటంవల్ల కోర్టుల జోక్యంతో ఈ చట్టం అమలులో విపరీతమైన ఆలస్యం జరిగింది. 1980 ఫిబ్రవరి వరకు ట్రిబ్యునల్స్‌లో ఉన్న 2.3 మిలియన్ల కేసులు పరిష్కారం పొందలేక పోయాయి. ఆంధ్రప్రదేశ్ 5 లక్షల కేసులతో అగ్రస్థానంలో ఉండగా, పశ్చిమ బెంగాల్, కర్ణాటక రాష్ట్రాలు వరసగా ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచాయి.

### 5. మిగులు భూమి

ప్రణాళికా సంఘం ''భూమిలేని పేదలకు పంపకం చేయటానికి అందుబాటులో ఉన్న మిగులు భూమిలో అత్యధిక భాగం వ్యవసాయానికి పనికిరాదని అభిప్రాయపడింది''. భూ గరిష్ఠ పరిమితి శాసనాల వల్ల ఆశించిన ఫలితాలు రాలేదు. రిపోర్ట్ ఆఫ్ టాస్కఫోర్స్ ఆన్ అగ్రేరియన్ రిలేషన్స్ వారు వ్యాఖ్యానించినట్లుగా ''చట్టాలు, కోర్టు పరిపాలనా సంప్రదాయాలు, ఆచారాలు ఎంతకాలమైతే ప్రైవేటు ఆస్తుల రక్షణ కోసం మొగ్గు చూపుతాయో అంతవరకు భూసంస్కరణలు ముఖ్యంగా గ్రామప్రాంతాలకు వర్తింపచేసి అమలుచేయటం కష్టసాధ్యం.''

## 6.8.4 అభివృద్ధికి సూచనలు

ఆసియా అభివృద్ధి బ్యాంకు వారు ఆసియా ఖండంలో నిర్వహించిన సర్వేను ఆధారం చేసుకుని భూసంస్కరణల అమలుకు దిగువ పేర్కొన్న సూచనలు చేశారు.

1. ఉన్నత వర్గ రాజకీయ నిబద్ధతను పెంచాలి.
2. శాసనాల తయారీలో సాంకేతికంగా అభివృద్ధి, అమలుకావలసిన ఆర్థికవనరులను కల్పించటం, చట్టం అమలుకు కావలసిన వ్యవస్థాపూర్వకమైన యంత్రాంగాన్ని సరైన మార్గంలో నడిపే పరిపాలనా యంత్రాంగాన్ని సిద్ధం చేయాలి.
3. లబ్ధిదారులకు కావలసిన మేరకు సేవలను సమకూర్చాలి.
4. ఈ చట్టాల అమలువల్ల లాభం పొందేవారు సంఘటితమైన సంఘాలను రూపొందించుకోవాలి.

## 6.8.5 కనిష్ఠ పరిమాణ కమతాలు ఏర్పరచటం

కమతాల పరిమాణానికి సంబంధించిన రెండో అంశం కనిష్ఠ పరిమాణ కమతాలను ఏర్పాటుచేయటం, కమతాల సమీకరణ, లాభసాటి కమతాలు ఏర్పాటుచేయటం.

### ఎ) కమతాల సమీకరణ

చిన్నచిన్న కమతాలవల్ల ఏర్పడే సమస్యల పరిష్కార మార్గమే కమతాల సమీకరణ. భూసంస్కరణ

B R A O U

కార్యక్రమంలో ఇది ఒక భాగం. ఒక వ్యక్తికి వేర్వేరు ప్రదేశాలలో ఉన్న భూమిని ఏక ఖండంగా ఒకేచోట ఏర్పాటు చేయటాన్ని కమతాల సమీకరణ అంటారు. ఇది రెండు విధాలుగా ఉంటుంది.

1. ఒక గ్రామంలోని కమతాలన్నింటిని ఒక బ్లాకుగా ఏర్పాటుచేసి ఒక్కొక్క వ్యక్తికి అతని భూమి విలువకు సమానంగా ఉండేలా ఒకే చోట భూమిని ఇవ్వటం.
2. రైతులు ఒకరికొకరు స్వచ్ఛందంగా తమ భూములను మార్పు చేసుకుని భూమి అంతా ఒకే చోట ఏర్పాటు చేసుకోవటం.

అయితే కమతాల సమీకరణలోను సమస్యలు లేకపోలేదు.

1. పూర్వీకుల ఆస్తి పోగొట్టుకోకూడదని, భూమిపై ఉన్న ప్రేమవల్ల కమతాల సమీకరణకు రైతులు ఉత్సాహం చూపేటంలేదు.
2. ఈ ప్రక్రియవల్ల తమకున్న మంచి భూములు పోయివాటి స్థానంలో నాసిరకం భూములు వస్తాయనే భయం.
3. భూమి యాజమాన్య పట్టాలు సక్రమంగా లేకపోవటం.
4. సమీకరణం చాలా క్లిష్టమైన సమస్య. దీనికి సుశిక్షితులైన సిబ్బంది అవసరం. సమీకరణకు గ్రామాలకు నిపుణులను పంపించటంలో వాటికయ్యే ఖర్చు భరించటంలోను ఆలస్యంచేయటంవల్ల అవినీతిచోటు చేసుకుని ఈ కార్యక్రమం అభివృద్ధి చెందటంలేదు.

1992-93 సంవత్సరానికి గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వశాఖ రిపోర్టు ప్రకారం 1992 సంవత్సరానికి 61 మిలియన్ హెక్టారులను సమీకరించడమైంది. కమతాల సమీకరణవల్ల అధికోత్పత్తి, భూసార రక్షణ, నీటి పారుదల, మురుగునీటి పథకాల అభివృద్ధి సాధ్యపడతాయి.

BRAOU

**బి) లాభసాటి కమతాలు**

చిన్న కమతాలు లాభసాటి కావు. కానీ మనదేశంలో 4 ఎకరాలు అంతకన్నా తక్కువ పరిమాణమున్న కమతాలు వ్యవసాయ కుటుంబాలలో 60శాతం వరకు ఉన్నాయి. ఒక ఎకరం వరకు ఉన్న కుటుంబాలు 17.3 శాతం, వ్యవసాయోత్పత్తి పెరగాలంటే, రైతుల పరిస్థితి మెరుగుపడాలంటే లాభసాటి కమతాలను ఏర్పాటు చేయాలి. ''ఒక వ్యవసాయదారుని కుటుంబానికి సమంజసమైన జీవన ప్రమాణాన్ని సమకూర్చేదిగాను, కుటుంబ సభ్యులకు, ఒక జత ఎడ్లకు సంపూర్ణ ఉద్యోగిత కల్పించేదిగాను ఉండే కమతం'' లాభసాటి కమతమని కాంగ్రెస్ వ్యవసాయ సంస్కరణల సంఘంవారు నిర్వచించగా, వ్యవసాయ కుటుంబానికి సాలీనా 1200 రూపాయల నికర ఆదాయాన్నిచ్చేది కుటుంబ కమతమని ప్రణాళికా సంఘంవారు నిర్ణయించారు. అయితే ఈ లాభసాటి కమతాలనేవి అన్ని ప్రాంతాలలో ఒకే రకంగా ఉండవు. భూసారాన్ని బట్టి, నీటిపారుదల వసతులను బట్టి మారతాయి. లాభసాటికమతాల ఏర్పాటుకు కింది పద్ధతులను అవలంబించవచ్చు.

1. కమతాల గరిష్ఠ పరిమాణం నిర్ణయించిన తరవాత లభించే మిగులు భూమిని చిన్న కమతాల వారికిచ్చి లాభసాటి కమతాలుగా మార్చవచ్చు.
2. మరీ చిన్న కమతాలున్న వారి భూమిని ప్రభుత్వం తీసుకొని లాభసాటి కమతాలు ఏర్పరచవచ్చు.

అయితే లాభసాటి కమతాల ఏర్పాటులోను అనేక ఇబ్బందులున్నాయి. అవి:

1. లాభసాటి కమతాల ఏర్పాటుకు కావలసిన భూమి లభ్యంకాకపోవచ్చు.
2. మిగులు భూములు ఒకచోట, చిన్న కమతాలు వేరొకచోట ఉంటే ఈ ప్రయత్నం ఫలించదు.
3. చిన్న కమతాల రైతులు నష్టపరిహారమిచ్చినా తమకు లాభసాటిలేని కమతాలను వదులుకోరు. వారికి భూమి జీవనోపాధి కలిగిస్తుంది.

## 6.9 సహకార వ్యవసాయం

చిన్న కమతాల వల్ల ఏర్పడే సమస్యలను పరిష్కరించటానికి శాశ్వత పరిష్కారం సహకార వ్యవసాయం. వ్యవసాయ రంగంలో సహకార వ్యవసాయాన్ని అనేక రకాలుగా ప్రవేశ పెట్టవచ్చు.

**1. సహకార ఉమ్మడి వ్యవసాయం**

సభ్యులందరూ తమ చిన్న చిన్న కమతాలన్నింటిని కలిపి పెద్ద కమతంగా సేద్యం చేస్తారు. అయితే సభ్యులు తమ భూమిపై యాజమాన్యపు హక్కును వదులుకోరు.

**2. సహకార సామూహిక వ్యవసాయం**

సభ్యులు తమ భూములకు సహకార సంఘానికి శాశ్వతంగా వదులుకుంటారు. సహకార సంఘానికివచ్చే లాభాలలో వారికి భాగముంటుంది. పనిచేసినందుకు వేతనాలు లభిస్తాయి.

**3. కౌలుదారుల సహకార వ్యవసాయం**

భూమి సహకార సంఘం యాజమాన్యం కింద ఉంటుంది. చిన్న చిన్న కమతాలుగా విభజించి సభ్యులకు కౌలుకు యిస్తుంది. సంఘానికి సభ్యులు భాటకం చెల్లించాలి. మిగతా ఫలసాయాన్ని వారు అనుభవించవచ్చు.

**4. సహకార సేవా సంఘాలు**

ఈ సంఘంలో వ్యవసాయం సభ్యులే చేసుకుంటారు. కానీ విత్తనాలు, ఎరువులు, యంత్రాలు మొదలయినవి సహకార సంఘం సప్లయ్ చేస్తుంది. మేలురకం సేద్యపు పద్ధతులను ప్రవేశ పెట్టడానికి సహాయం చేస్తుంది. వీటిని మేలురకపు సేద్యపు సంఘాలు అని కూడా అంటారు.

B R A O U

### 6.9.1 ప్రయోజనాలు

1. లాభసాటిగాలేని కమతాలను కలిపి ఒకే క్షేత్రంగా మార్చి వ్యవసాయాన్ని నిర్వహించడం వల్ల ఉత్పత్తిని అధికం చేయవచ్చు. చిన్న కమతాలు హెచ్చుగా ఉన్న భారతదేశంలో అధికోత్పత్తి సాధించవచ్చు.
2. కమతాల విస్తీర్ణం పెరగటం వల్ల ఆధునిక పనిముట్లు ఉపయోగించవచ్చు. వ్యవసాయ పరికరాలను, యంత్రాలను, శ్రామిక శక్తిని సంపూర్ణంగా వినియోగించుకోవచ్చు. అందువల్ల వ్యవసాయ ఖర్చులు తగ్గుతాయి. మేలురకం విత్తనాలు, రసాయనిక ఎరువులు ఉపయోగించటం ద్వారా ఉత్పాదకతను పెంచవచ్చు. ఇలా పెద్ద తరహా ఉత్పత్తివల్ల కలిగే ఆదాలను పొందవచ్చు.
3. సహకార సంఘానికి ఆర్థిక స్తోమత ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వం నుంచి, ఇతర సంస్థల నుంచి విరివిగా పరపతి సమకూర్చుకోవచ్చు.
4. యాంత్రికీకరణను ప్రవేశ పెట్టవచ్చు.
5. చిన్న కమతాలలోని లోపాలను సరిచేయవచ్చు. కమతాల మధ్య అనవసరంగా ఉన్న గట్లను తొలగించి నందువల్ల సరిహద్దు తగాదాలు, నీటి తగాదాలు సమసి పోతాయి.
6. సహకార వ్యవసాయ సంఘాలు గ్రామీణ పరిశ్రమలను నెలకొల్పటానికి కూడా సహాయం చేయవచ్చు. ఉద్యోగావకాశాలను పెంపొందింపచేస్తుంది.
7. అధికోత్పత్తి జరిగి విక్రయంకాగల మిగులు (Marketable surplus) పెరుగుతుంది.
8. అందరూ కలిసి సాగుచేయటం వల్ల సాంఘిక సమైక్యత పెరుగుతుంది.

## 6.9.2 లోపాలు

ఇన్ని ప్రయోజనాలున్నప్పటికీ సహకార వ్యవసాయంలో అనేక సమస్యలున్నాయి. అవి:

1. సహకార వ్యవసాయం నిరుద్యోగానికి దారి తీయవచ్చు. సహకార వ్యవసాయంలో యాంత్రీకరణ ప్రవేశ పెట్టడంవల్ల శ్రామికులలో కొంత మందికి పనిపోతుంది. అయితే సహకార సంఘాలు భూమి పునరుద్ధరణ, భూసంరక్షణ, బావుల త్రవ్వకం మొదలయిన అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుంది. గనక ఉద్యోగావకాశాలు కూడా విస్తరిస్తాయనే అంశాన్ని విస్మరించరాదు.

2. పరపతి సంఘాలకు, విక్రయ సంస్థలకు అవసరమైన సాంకేతిక నిపుణులు లేనట్లయితే ఈ ఉద్యమం అభివృద్ధి చెందదు.

3. చిన్న చిన్న కమతాలు నిర్వహించే సభ్యులు పెద్ద తరహా వ్యవసాయ కార్యకలాపాలు నిర్వహించేటప్పుడు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించలేకపోవచ్చు. పైగా పెద్ద క్షేత్రాలను నిర్వహించే శక్తి, సామర్థ్యం మన్రైతులకు అలవడలేదు.

4. అందరికీ సంబంధించిన పని కనుక ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యక్తిగత వ్యవసాయం పట్ల చూపిన శ్రద్ధ సహకార వ్యవసాయంలో చూపించరు.

5. సహకార వ్యవసాయ సంఘాల్లో సభ్యులుగా చేరటానికి చాలామంది ఇష్టపడటం లేదు. ఎందుకంటే భూమిపై ఉండే మక్కువవల్ల తమ భూమిని వేరొకరు సేద్యం చేయటం ఇష్టపడరు. సహకార సంఘాలలో చేరితే తాము వ్యవసాయ శ్రామికుల స్థాయికి దిగజారుతామని వారి భయం.

మనదేశంలో 1970 నాటికి 2 లక్షల 41వేల సభ్యులతో 8819 సహకార వ్యవసాయ సంఘాలున్నాయి.
ఈ సహకార సంఘాల కింద ఉన్న భూమి 4.75 లక్షల హెక్టార్లు. అంటే మొత్తం మనదేశంలో సాగులో
ఉన్న భూమిలో 0.4 శాతం. పైగా వ్యవసాయ దారులలో కేవలం 8 శాతం మాత్రమే వీటిలో సభ్యులుగా
ఉన్నారు. ప్రస్తుత పరిస్థితులలో సహకార వ్యవసాయాన్ని విస్తృతపరచటం కన్న ఇంతవరకు సాధించిన
అభివృద్ధిని సంఘటిత పరచుకోవటమే మేలని ప్రభుత్వం భావిస్తున్నది.

## 6.10 భూమిలేని శ్రామికులు-సన్నకారు, ఉపాంత రైతులు

ఖచ్చితంగా చెప్పాలంటే మనదేశంలో భూమిలేని శ్రామికులు, సన్నకారు, ఉపాంత రైతుల సంఖ్యకాని,
వారి ఆదాయాలుగాని, జీవన ప్రమాణ స్థాయిగాని తెలియవు. 1960లో ప్రచురించిన రెండవ వ్యవసాయ శ్రామికుల
కమీషన్ నివేదిక ప్రకారం మొత్తం గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కుటుంబాలలో 2.5శాతం వ్యవసాయ కూలీల
కుటుంబాలున్నాయి. గ్రామీణ శ్రామికుల్లో 85 శాతం ఎక్కడపని దొరికితే అక్కడ చేసేవారు కాగా మిగిలిన 15
శాతం స్థిరంగా భూస్వాముల వద్ద పనిచేస్తున్నారు. వీరిలో సగానికిపైగా అసలు భూములులేని వారు, మిగిలిన
వారికయినా చాలా స్వల్ప మొత్తంలో భూమి ఉంది. ఒక అంచనా ప్రకారం మన దేశంలో వ్యవసాయ శ్రామికుల్లో
75 నుంచి 80 శాతం షెడ్యూల్డ్ కులాలకు చెందినవారే. నేషనల్ కమీషన్ ఆన్ రూరల్‌లేబర్ (1991) వారి అంచనా
ప్రకారం 1987-88లో మొత్తం గ్రామీణ కుటుంబాలలో 77శాతం వ్యవసాయ శ్రామిక కుటుంబాలకు చెందినవారే.
వీరి అంచనా ప్రకారం 70,80 దశాబ్దాలలో గ్రామీణ జనాభా 2, 1.5 శాతం పెరగగా, వ్యవసాయ శ్రామికుల
పెరుగుదల 4.1, 3 శాతం చొప్పున పెరిగింది. దీనిని బట్టి ఉపాంత రైతుల సంఖ్య బాగా పెరుగుతున్నట్లు
అర్థమవుతున్నది. భూమి పంపిణీని పరిశీలిస్తే 61 శాతం గ్రామీణ కుటుంబాలు అసలు భూమిని కలిగి ఉండక

BRAOU

పోవటమో, ఉన్నా ఒక హెక్టారుకంటె తక్కువ భూమినే కలిగి ఉండటమో కనిపిస్తుంది. అంటే మొత్తం 61 శాతం కుటుంబాలు సేద్యమవుతున్న భూమిలో 8 శాతాన్ని మాత్రమే కలిగి ఉన్నారు. వీరిలో మళ్ళీ 22 శాతం కుటుంబాలకు అసలు భూమే లేదు. 25 శాతం మందికి 1.2 ఎకరాలకంటె తక్కువ భూమి ఉంది. దీనిని బట్టి భూ సంస్కరణల వల్ల సాధించింది శూన్యమని చెప్పవచ్చు.

## 6.11 ముగింపు

భారతదేశంలో భూసంస్కరణలు మంచి ఆశయాలతో ఆర్భాటంగా ప్రారంభమైనా వాటివల్ల పేదవారికి ఆశించిన ప్రయోజనాలెంత మాత్రం సమకూరలేదు. రాష్ట్రాలు అధికారికంగా భూసంస్కరణలకు అంగీకరించినా ఆచరణలో తిరస్కరించటం జరిగిందని లెడెన్‌జిన్‌స్కీ అన్నారు. కౌలు సంస్కరణలు, చట్టాలు సమగ్రంగా లేవని ఆచార్య మిర్దాల్ విమర్శించారు. భూసంస్కరణల ద్వారా వ్యవసాయోత్పత్తి పెరిగిందని చెప్పటానికి సరయిన ఆధారల్లేవనేది అక్షర సత్యం. భూ సంస్కరణలను ఖచ్చితంగా అమలుచేయాలంటే ఏ స్థాయిలోను న్యాయవ్యవస్థ జోక్యం ఉండకూడదు. చిన్నకారు, సన్నకారు, ఉపాంత రైతులు మొదలయిన వారికి భూసంస్కరణల కమిటీలలో విస్తృత ప్రాతినిధ్యం ఇవ్వాలి. భూములకు సంబంధించిన రికార్డులను వేగంగా తయారు చేయాలి. భూసంస్కరణల ప్రయోజనాలను లబ్ధిదారులకు అర్థమయ్యేలా విద్యా విస్తరణ, రాజకీయ చైతన్యం కలగచేయాలి. భూసంస్కరణల అమలులో అన్ని వర్గాల ప్రజల సహకారం ముఖ్యం. అదిలేనప్పుడు సంస్కరణలు సత్ఫలితాలను ఇవ్వవు.

## 6.12 నమూనా పరీక్షా ప్రశ్నలు

BRAOU

**I కింది ప్రశ్నలకు సుమారు 40 పంక్తులలో జవాబులు రాయండి**

1. భారతదేశంలో భూసంస్కరణల ఆశయాలేవి? వాటిని సాధించటానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించండి.
2. భూసంస్కరణ చట్టాలను విమర్శనాత్మకంగా పరిశీలించండి.
3. మనదేశంలో కౌలుసంస్కరణలను వివరించండి. వాటివల్ల కౌలుదారులు ఎంతవరకు ప్రయోజనం పొందారు?
4. కమతాలపై గరిష్ఠ పరిమితి అంటే ఏమి? కమతాలపై గరిష్ఠ పరిమితి విధించటంలో ఎదురయిన సమస్యలేవి?
5. భారత దేశంలో భూస్వామ్య పద్ధతులను వివరించండి.

**II కింది ప్రశ్నలకు సుమారు 20 పంక్తులలో జవాబులు రాయండి.**

1. జమీందారీ పద్ధతి
2. మధ్యవర్తుల తొలగింపు గురించి రాయండి
3. కౌలు సంస్కరణలు
4. కమతాల సమీకరణ
5. లాభసాటి కమతాలు
6. సహకార వ్యవసాయం - ప్రయోజనాలు - లోపాలు వివరించండి.

## 6.13 చదవదగిన పుస్తకాలు


Ruddar Dutt & KPM Sundaram : Indian Economy

Planning Commission : Report of the Committee of the Panel on land Reforms

Sidhu B.J : Land Reforms, Welfare and Economic Growth

Planning Commission : Report of the Task Force on Agrarian Relations (1978)



రచయిత

నెల్లూరి సత్యనారాయణ


B R A O U

# భాగం - 7 : హరిత విప్లవం (GREEN REVOLUTION)

విషయ క్రమం


7.0 లక్ష్యాలు

7.1 పరిచయం

7.2 సాంద్ర వ్యవసాయ జిల్లాల కార్యక్రమం

7.3 హరితవిప్లవం అంటే ఏమిటి?

7.4 నూతన వ్యావసాయిక వ్యూహం - మార్పులు.

7.4.1 జీవశాస్త్ర మార్పులు

7.4.2 రసాయనిక మార్పులు

7.4.3 యాంత్రిక మార్పులు

7.5 హరిత విప్లవం - నీటిపారుదల సౌకర్యాలు

7.6 హరిత విప్లవం - అవస్థాపన సౌకర్యాలు

7.7 హరిత విప్లవం - బహుళ పంటల కార్యక్రమం

7.8 హరిత విప్లవం - ప్రోత్సాహక ధరలు

7.9 హరిత విప్లవం - వ్యవసాయపరపతి

7.10 హరిత విప్లవం - ప్రభావాలు

7.10.1 వ్యవసాయోత్పత్తి పెరుగుదల

7.10.2 వ్యవసాయ ఉత్పాదకతలో పెరుగుదల

7.10.3 ఉద్యోగిత పై ప్రభావం

7.10.4 ఆదాయాలపై ప్రభావం

7.10.5 పేదరికంపై ప్రభావం

7.11 హరిత విప్లవం - బలహీనతలు

7.11.1 కొన్ని పంటలకే పరిమితం

7.11.2 కొన్ని ప్రాంతాలకే పరిమితం

7.11.3 పెట్టుబడిదారీవ్యవసాయాభివృద్ధి

7.11.4 ఆదాయ అసమానతల అభివృద్ధి

7.11.5 వ్యవస్థాపూర్వక మార్పులు

7.11.6 ఉద్యోగావకాశాలు

7.11.7 గ్రామీణ అశాంతి - విరోధాల పెరుగుదల

7.11.8 విదేశీ మూలధన అభివృద్ధి - విదేశీ రుణభారం

7.12 హరిత విప్లవం విజయవంతం కావటానికి అపేక్షితాలు.

7.13 ముగింపు

7.14 నమూనా పరీక్షా ప్రశ్నలు

7.15 చదవదగిన పుస్తకాలు


## 7.0 లక్ష్యాలు

1960 దశాబ్దంలో భారతీయ వ్యవసాయరంగం ఉత్పాదకతలో కొన్ని అద్భుతాలను సృష్టించింది - ముఖ్యంగా గోధుమ, వరి పంటల ఉత్పాదనలలో. ఈ పంటల విషయంలో హెక్టారు దిగుబడి గణనీయంగా

BRAOU

పెరిగింది. ఈ ఉత్పాదన పెరుగుదల ఎంత అనూహ్యంగా ఉందంటే కొందరు అర్థికవేత్తలు దీనిని ''హరిత విప్లవం'' (Green Revolution) అని పిలవ సాగారు. భారత దేశంలో వ్యవసాయరంగంలో పెనుమార్పులకు మూలమైన ఈ సస్య విప్లవాన్ని - సాంకేతిక అద్భుతంగా పేర్కొనవచ్చు. జీవశాస్త్ర మార్పుల సహాయంతో వ్యవసాయదారులకు ఆకర్షణీయమైన, లాభదాయకమైన అధిక దిగుబడి విత్తనాలను ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ విత్తనాలు, రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు, నీటిపారుదల సౌకర్యాలతో కలసి అద్భుతమైన మార్పులకు నాంది పలికింది. ఆ మార్పులేమిటి? ఇవి భారత దేశంలో ఎప్పుడు? ఎలా ప్రవేశ పెట్ట బడ్డాయి? భారత ఆర్థిక వ్యవస్థపై వీటి ప్రభావమేమిటి? మొదలైన అంశాలను ఈ భాగంలో చర్చించటం జరిగింది.

## 7.1 పరిచయం

వ్యవసాయాభివృద్ధికి, ఆర్థికాభివృద్ధికి సంబంధం ఉందని చెప్పటంలో అణుమాత్రమైనా అతిశయం లేదు. అభిరుకు అభివృద్ధి చెందిన దేశాల ఆర్థికాభివృద్ధి తొలి దశలలో వ్యవసాయోత్పత్తి పెరుగుదల కీలకమైన పాత్ర నిర్వహించింది. రష్యా, చైనా, జపాన్ దేశాలలో ఆర్థికాభివృద్ధికి పటిష్ఠమైన పునాదులు వేయగలిగింది. ఫ్రాన్స్, బెల్జియం, స్వీడన్, జర్మనీ దేశాలలోని ప్లవన దశ వ్యవసాయోత్పత్తి రేటుపై ఆధారపడినట్లు తెలుస్తుంది. భారతదేశం అనాదిగా వ్యావసాయిక దేశం. ఇక్కడ కూడా వ్యవసాయాభివృద్ధి ఆర్థికావృద్ధికి గణనీయంగా తోడ్పడుతుందని చెప్పవచ్చు. కానీ భారతదేశంలో వ్యవసాయాభివృద్ధిని నిరోధిస్తున్న అనేక అంశాలలో సంప్రదాయ వ్యవసాయ పద్ధతి ఒకటి అని చెప్పవచ్చు. తరతరాలుగా ఉపయోగిస్తున్న ఉత్పత్తి సాధనాలపైననే పూర్తిగా ఆధారపడి చేసే వ్యవసాయం సంప్రదాయం వ్యవసాయమని షుల్జ్ (Schultz) పండితుని అభిప్రాయం. పైగా సంప్రదాయ వ్యవసాయంపై ఆధారపడిన దేశం తప్పనిసరిగా పేద దేశంగా ఉంటుందని, పేద దేశాలు వ్యవసాయంపై న తగినంత పెట్టుబడి పెడుతున్నప్పటికి, ఆ పెట్టుబడి సక్రమమైనది కాదని, సాంప్రదాయక ఉత్పాదకాలపైన పెట్టుబడి పెట్టడం వల్ల తగిన ప్రతిఫలం పొందలేకపోతున్నారని షుల్జ్ పేర్కొన్నాడు. ఆధునిక ఉత్పాదకాలపైన పెట్టుబడి పెట్టటంతో ప్రతిఫలం ఎక్కువగా ఉండి వ్యవసాయ వ్యవస్థ అభివృద్ధి చెంది ఆర్థిక వ్యవస్థలో గొప్ప మలుపుని తీసుకుని రాగలదని ఆయన అభిప్రాయం. ఈ విషయాన్ని గుర్తించి మన ప్రభుత్వం మన దేశంలో వ్యవసాయాభివృద్ధికి అనేక వ్యూహాలను ప్రవేశ పెట్టింది. అధికాహారోత్పత్తి కార్యక్రమం, సమాజాభివృద్ధి, జాతీయ విస్తరణ కార్యక్రమాలతో పాటు ప్రణాళికలలో కూడా వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నది. అయితే ఈ చర్యలేవీ ఆశించిన ఫలితాలనందించలేదు. అందువల్ల భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తిని పెంచటానికి అవసరమైన చర్యలను సూచించటానికి 1959లో భారత ప్రభుత్వం ఫోర్డు ఫౌండేషన్‌వారి వ్యవసాయోత్పత్తి టీమ్‌ను ఆహ్వానించడం జరిగింది. ఈ కమిటీ సూచనలకనుగుణంగా సాంద్ర వ్యవసాయం జిల్లాల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సాంద్ర వ్యవసాయ జిల్లాల కార్యక్రమమంటే ఏమిటి? ఇది ఏ విధంగా హరిత విప్లవానికి దారి తీసింది? హరిత విప్లవం వల్ల మనం ఏం సాధించాం? ఆర్థిక వ్యవస్థపై దీని ప్రభావమేమిటి అనే విషయాలను యిప్పుడు విశ్లేషిద్దాం.

BRAOU

## 7.2 సాంద్ర వ్యవసాయ జిల్లాల కార్యక్రమం

ఫోర్డ్ ఫౌండేషన్‌వారి సూచనలలో ముఖ్యమైనది సాంద్ర వ్యవసాయ పథకం. దేశంలో వ్యవసాయాభివృద్ధి అనేది అన్ని ప్రాంతాలలో సమానంగా చేయడం వల్ల గుర్తించే విధంగా ప్రతిఫలాలురావని, సాంద్ర వ్యవసాయాన్ని కొనసాగించటానికి అనువుగాను, లాభదాయకంగాను ఉండే ప్రాంతాలలో సాంకేతికంగా అభివృద్ధి చెందిన అన్ని రకాల ఉత్పాదితాలను, వనరులను వీరు సూచించారు. దీనికనుగుణంగా వ్యవసాయాభివృద్ధికి అనుకూలమైన ప్రాంతాలను ఎంపిక చేసి, ఆధునిక సాంకేతిక ఉత్పాదితాలను అక్కడ రైతులకు అందచేసి ఎకరా ఉత్పాదకతను పెంపొందించటానికి 1960-61 సంవత్సరంలో సాంద్ర వ్యవసాయ జిల్లాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనినే

ప్యాకేజి కార్యక్రమం అని కూడా పిలిచేవారు. ఈ కార్యక్రమాన్ని దేశంలో ఎంపిక చేసిన ఏడు జిల్లాలలో ప్రారంభించారు. అందులో మన రాష్ట్రంలో పశ్చిమ గోదావరి జిల్లా కూడా ఒకటి. ఈ కార్యక్రమం ఫలితంగా పంజాబ్‌లోని లూధియానా జిల్లాలో 1960-61-1964-65 సంవత్సరాల మధ్య గోధుమ ఉత్పత్తి ఎకరాకు 50 శాతం పెరగగా, ఇతర జిల్లాలలో 20 నుండి 33 శాతం పెరుగుదల ఉన్నట్లు అంచనా వేశారు. అయితే ఈ కార్యక్రమాన్ని కొన్ని ప్రాంతాలకే పరిమితం చేయటం వలన ప్రాంతీయ అసమానతలు మరింత పెరుగుతాయని, ఇంకా ఈ పథకంలో ఉన్న లోసుగులను గుర్తించి దీనిని విస్తరించాలని నిర్ణయించారు. తత్ఫలితంగా 1965 అక్టోబర్ నెలలో 114 జిల్లాలలో కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనికి సాంద్ర వ్యవసాయ ప్రాంతాల కార్యక్రమం (Intensive Agricultural Programme) అని పేరు పెట్టారు. సాంద్ర వ్యవసాయ జిల్లాల కార్యక్రమంలో జిల్లాకు ప్రాముఖ్యమిస్తే సాంద్ర వ్యవసాయ ప్రాంతాల కార్యక్రమంలో ప్రాంతాలకు ప్రాధాన్యతనివ్వటం జరిగింది. 1967నాటికి ఈ కార్యక్రమ పరిధిలోకి 25,639 గ్రామాలు, 13 లక్షల వ్యవసాయదారులు, 32 లక్షల హెక్టార్ల భూమిని తీసుకొని రావటం జరిగింది. అయితే ఈ కార్యక్రమాలు అనుకున్నంత విజయవంతంకాకపోయినప్పటికీ హరిత విప్లవానికి దారి తీశాయని చెప్పవచ్చు.

## 7.3 హరిత విప్లవం అంటే ఏమిటి?

1968 మార్చి నెలలో అంతర్జాతీయ అభివృద్ధి సంఘంలో ఉపన్యసిస్తూ విలియం ఎస్. గాండ్ (William S. Gand) తొలిసారిగా ''హరిత విప్లవ''మనే పదాన్ని ఉపయోగించాడు.

అధిక దిగుబడినిచ్చే వంగడాలను నవకల్పన చేసి, ఇతర ఆధునిక ఉత్పాదకాల సహాయంతో వ్యవసాయోత్పత్తిని అధికం చేసి, ఒక వైపు వ్యవసాయదారులలో నూతన ఉత్సాహాన్ని కలగచేస్తూ మరోవైపు అభివృద్ధి చెందుతున్న దేశాలలోని వ్యవసాయాన్ని జీవన విధానం నుంచి, పరిశ్రమగా మార్చే అవకాశం కల్పించిన విప్లవాత్మకమైన మార్పుల సమాహారాన్ని హరితవిప్లవం అనవచ్చు. దీనిని లెస్టర్ ఆర్. బ్రౌన్ 'వ్యవసాయ విప్లవం'గాను జాన్సన్ బి.యఫ్, కాని, జె హెచ్చు దిగుబడినిచ్చే విత్తనాలు, రసాయనిక ఎరువుల విప్లవం (Seed Fertilizer Revolution) గాను అభివర్ణించారు. హరిత విప్లవమన్నది నిజానికి వ్యవసాయోత్పత్తికి కీలక సాధనాలైనటువంటి విత్తనాలు, రసాయనిక ఎరువుల విప్లవమే. ఎక్కువ రాబడినిచ్చే వంగడాలు ఉపయోగించే అమెరికా, జపాన్ మొదలయిన దేశాలు ఎకరాలో అధిక ఫలసాయాన్ని రాబట్టి, వ్యవసాయోత్పత్తిలో అభివృద్ధి సాధించాయి. ఈ విప్లవాన్నే నూతన వ్యావసాయిక వ్యూహం అని పిలుస్తారు.

BRAOU

## 7.4 నూతన వ్యావసాయిక వ్యూహం - మార్పులు

నూతన వ్యవసాయాభివృద్ధి వ్యూహంలో మూడు రకాలయిన మార్పులు కన్పిస్తాయి. అవి: 1 జీవశాస్త్ర మార్పు 2) రసాయనిక మార్పులు 3) యాంత్రిక మార్పులు. ఇపుడీ మార్పులను వివరంగా విశ్లేషిద్దాం.

### 7.4.1 జీవశాస్త్ర మార్పులు (Biological Changes)

అధిక దిగుబడినిచ్చే వంగడాల అభివృద్ధిలో వచ్చే మార్పులన్నీ ఈ కోవలోకి వస్తాయి. మేలు రకం గోధుమ విత్తనాలు కనిపెట్టి గోధుమ పంట ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతిని సాధించింది మెక్సికో. ఈ మెక్సికన్ గోధుమ విత్తనాలను భారతదేశంలో 1965నుంచి ఉపయోగించటం ప్రారంభించారు. వరి పంటలో సయితం అధిక దిగుబడినిచ్చే విత్తనాలను 1965 నుంచే వాడటం ప్రారంభించారు.

ఈ అధిక దిగుబడి వంగడాలు ఉత్పాదకతను గణనీయంగా పెంచటమే కాకుండా పంటను కూడా స్వల్పకాలంలో అందిస్తుంది. దీని వల్ల సంవత్సరంలో బహుళ పంటలను వేయటానికి అవకాశం లభిస్తుంది. ఈ వంగడాలు అన్ని ఋతువుల్లోను పైర్లు వేయటానికి అనువుగా ఉండటమే కాకుండా రసాయనిక ఎరువులు ఉపయోగించినప్పుడు ఎక్కువ ప్రతిఫలాన్ని ఇచ్చేవిగా ఉంటాయి. అందువల్ల ఈ నూతన వంగడాలను కనుక్కోవటానికి, పంపిణీ చేయటానికి 1963లో జాతీయ విత్తనాల కార్పొరేషన్ 1969లో స్టేట్ ఫామ్ కార్పొరేషన్‌లు, ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చరల్ రిసెర్చి మొదలయిన సంస్థలను ప్రారంభించింది. గత 20 సంవత్సరాలుగా ధృవీకృత విత్తనాలు (Certified Seeds) ఉపయోగం ఇబ్బడిముబ్బడిగా పెరిగింది. అధిక దిగుబడినిచ్చే వంగడాలు, ఫౌండేషన్ విత్తనాల వినియోగం ముమ్మరంగా పెరిగింది. అధిక దిగుబడినిచ్చే వంగడాలను ఉపయోగించే వైశాల్యం, ఉత్పాదన పెరిగిన తీరుతెన్నులను కింది పట్టికలో (7.1) చూడవచ్చు.

**పట్టిక - 7.1 నూతన వంగడాం వినియోగం-ఉత్పాదన తీరు (టన్నులలో)**

| సంవత్సరం | విస్తీర్ణం ('000' టన్నులు) | ఉత్పత్తి ('000' టన్నులు) | హెక్టారుకు దిగుబడి (కి.గ్రాలలో) |
|---|---|---|---|
| 1950-51 | 978.3 | 50.8 | 522 |
| 1960-61 | 115.6 | 82.0 | 710 |
| 1967-68 | 121.42 | 95.1 | 786 |
| 1969-70 | 123.57 | 99.1 | 805 |
| 1970-71 | 124.3 | 108.03 | 872 |
| 1975-76 | 128.18 | 121.03 | 872 |
| 1980-81 | 126.7 | 129.6 | 1023 |
| 1985-86 | 128 | 150.4 | 1175 |
| 1990-91 | 127.8 | 176.4 | 1380 |
| 1991-92 | 121.87 | 168.4 | 1382 |
| 1992-93 | 123.15 | 179.5 | 1457 |
| 1993-94 | 122.44 | 182.12 | 1487 |

పట్టిక 7.1 ను పరిశీలిస్తే 1967-68లో 95.1 మిలియన్ టన్నులున్న ఆహారధాన్యాల ఉత్పత్తి 1993-94 నాటికి 182.12 మిలియన్ టన్నులకు అంటే 8702 శాతం పెరుగుదల కన్పిస్తున్నది. విస్తీర్ణంలో పెద్ద పెరుగుదల లేక పోయినప్పటికీ ఉత్పాదకతలో ఇంత పెద్ద మొత్తంలో మార్పు రావటానికి గల కారణం అధికదిగుబడి వంగడాల వాడకం విరివిగా పెరగటమేనని చెప్పవచ్చు. ఈ అధిక దిగుబడి విచ్చే విత్తనాల కార్యక్రమం అమలువల్ల ఏర్పడిన మార్పులను గురించి ఎ.యస్. క్లైన్ ఇలా వ్యాఖ్యానించారు: ''జీవ సంబంధమైన ఇంజనీరింగ్ శాస్త్రంలో అధిక దిగుబడి ప్రణాళిక ఒక ప్రముఖమైన ప్రక్రియగా పేర్కొనవచ్చు''.



BRAOU

### 7.4.2 రసాయనిక మార్పులు (Chemical Changes)

అధిక దిగుబడి ఇచ్చే వంగడాలు రసాయనిక ఎరువులకు, తెగుళ్ళకు తట్టుకోగలిగి హెచ్చు ప్రతిఫలాలనిస్తాయి. ఈ విత్తనాలను ఉపయోగించినపుడు రసాయనికి ఎరువుల వినియోగం కూడా బాగా పెరుగుతుంది. పైగా పంటలను చీడలు, తెగుళ్ళ ఆశించే అవకాశం ఉండటంవల్ల క్రిమిసంహారక మందుల వినియోగం కూడా బాగా అధికమవుతుంది. రసాయనికి ఎరువుల ద్వారా అతి స్వల్పకాలంలో అత్యధిక తలసరి ఎకరా ఉత్పత్తిని పెంచటానికి అవకాశం ఉందని వివిధ పరిశీలనల ద్వారా వెల్లడయింది. ఒకటన్ను రసాయనిక ఎరువుల ద్వారా లభించే ఉత్పత్తిని సాధించాలంటే అదనంగా నాలుగు హెక్టార్ల భూమిని సేద్యం చేయాల్సి ఉంటుందని కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖవారి అంచనాలు తెలుపుతున్నాయి.

1960-61లో 0.3 మిలియన్ టన్నులున్న రసాయనిక ఎరువుల వినియోగం 1993-94 నాటికి 13.8 మిలియన్ టన్నులకు చేరుకుంది. అదే విధంగా తలసరి హెక్టరుకు రసాయనిక ఎరువుల వినియోగం కూడ 2 కిలోగ్రాముల నుంచి 72 కిలోగ్రాములకు పెరిగింది. ఇతర దేశాలలో మన దేశంకంటే అత్యధిక స్థాయిలో రసాయనిక ఎరువుల వినియోగం జరుగుతున్నది. భారతదేశంలో కన్న కిసాన్‌లో 47 రెట్లు, చైనాలో 36రెట్లు, కొరియాలో27 రెట్లు.

అధికంగా వినియోగిస్తున్నారని గణాంక వివరాలు తెలియజేస్తున్నాయి. అయితే మనం ఇక్కడ ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఏ పరిస్థితులైతే అధిక దిగుబడినిచ్చే వంగడాలవల్ల అధికోత్పత్తికి ఉపయోగపడతాయో అవే పరిస్థితులు క్రిమి కీటకాలు, తెగుళ్ళు అధికం కావటానికి అనుకూలంగా ఉంటాయనే విషయాన్ని విస్మరించరాదు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనామిక్ రీసెర్చ్ (NCAER) వారి అంచనాల ప్రకారం 25 శాతం పంట కోతకు ముందు, 15 శాతం పంట అభివృద్ధి దశలో 10 శాతం కోత తర్వాత నాశనం అవుతుందని పేర్కొన్నారు. అందుకని నాలుగో ప్రణాళికా కాలంనుంచి పంటల సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నారు. 1960-61లో 6000 టన్నులున్న క్రిమిసంహారక మందుల వినియోగం 1994-95 నాటికి 8500 టన్నులకు పెరిగింది.

### 7.4.3 యాంత్రిక మార్పులు (Mechanical Changes)

అధిక దిగుబడినిచ్చే వంగడాలు స్వల్పకాలంలో పంటనందిస్తాయి. అందువల్ల ఏడాదికి రెండు లేదా మూడు పంటలను పండించే అవకాశం ఉంది కాబట్టి వ్యవసాయ కార్యకలాపాలను త్వరితంగా సకాలంలో పూర్తి చేసుకోవాలంటే యంత్రాల అవసరం అందులోను నూతన యంత్రాల అవసరం ఎంతయినా ఉంది. ఆధునిక యాంత్రిక పద్ధతులలో వ్యవసాయం చేయటం ద్వారా, సంప్రదాయ వ్యవసాయం కంటే 25 నుంచి 30 శాతం వరకు వ్యవసాయ ఉత్పాదకతను పెంచవచ్చని రోషన్ సింగ్, బి.బి. సింగ్ అంచనాల వల్ల తెలుస్తున్నది. నూతన యంత్రాల వాడకం వల్ల ఉత్పత్తి వ్యయాలు తగ్గుతాయని పి.సి. బన్సాల్ అభిప్రాయం. ఇటీవల (NCAER) వారు నిర్వహించిన జాతీయ పరిశోధనలో పశువుల జతకయ్యే ఖర్చు ప్రతి యూనిట్‌కు రూ. 846కాగా, ట్రాక్టర్ వల్ల ప్రతి హెక్టారుకు రూ 485 ఖర్చు మాత్రమే అవుతుందని తెలిపారు. పైగా యాంత్రికీకరణ ద్వారా వేగంగా బహుళ పంటలను పండించటానికి అవకాశాలు ఏర్పడతాయని అనేక పరిశీలనలలో వెల్లడయింది.

భారతదేశంలో స్వాతంత్ర్యానంతరం రెండు దశాబ్దాల కాలంలో (1951-71) వ్యవసాయ రంగంలో యాంత్రికీకరణ చాలా మందకొడిగా ఉన్నదని చెప్పవచ్చు. అయితే 1971 నుంచి యాంత్రికీకరణ పెరుగుతున్నట్లు దిగువ పట్టిక ద్వారా తెలుసుకొనవచ్చు.

**పట్టిక - 7.2 భారతదేశంలో యంత్ర పరికరాల అభివృద్ధి**

| సంవత్సరం | 1951-52 | 1961-62 | 1966-67 | 1972-73 | 1990-91 |
|---|---|---|---|---|---|
| విద్యుత్‌తో నడిచే | 26 | 160 | 415 | 1618 | 9100 |
| పంపులు (000) | 83 | 230 | 471 | 1546 | 4850 |
| డీజిల్ ఇంజన్లు (000) | 86 | 310 | 540 | 1482 | 14500 |
| పవర్ క్రషర్స్ (000) | 213 | 333 | 451 | 872 | - |

పట్టిక 7.2ను పరిశీలిస్తే భారతదేశంలో వ్యవసాయ రంగంలో యాంత్రికీకరణ ఎంత వేగంగా అభివృద్ధి చెందిందో తెలుస్తుంది. 1951లో మొత్తం 8600 ట్రాక్టర్లుండగా అవి 1990-91 నాటికి 14.5 లక్షలకు, 1992-93 నాటికి 18 లక్షలకు పెరిగాయి. అదే విధంగా ఆయిల్ యింజన్లు సయితం 1950-51లో 83వేలు ఉండగా 1992-93 నాటికి 18 లక్షలకు పెరిగాయి. అదే విధంగా ఆయిల్ యింజన్లు సయితం 1950-51లో 83 వేలు ఉండగా 1992-93నాటికవి 5.2 మిలియన్లకు పెరిగాయి. ఇదే కాలంలో విద్యుత్‌తో నడిచే పంపుసెట్లు 26 వేల నుంచి 9.6 మిలియన్లకు పెరిగాయి. ఇవిగాక ఇనప నాగళ్ళు, చెరుకు క్రషర్స్ మొదలైన యంత్ర పరికరాల వినియోగంలో కూడా అభివృద్ధి జరిగింది.

## 7.5 హరిత విప్లవం - నీటిపారుదల సౌకర్యాలు

నీటిపారుదలకు, అధిక దిగుబడినిచ్చే వంగడాలకు, రసాయనిక ఎరువుల వినియోగానికి మధ్య చాలా దగ్గర సంబంధం ఉంది. అందువల్ల హరిత విప్లవాన్ని సాధించటంలో నీటిపారుదల సౌకర్యాల పాత్రను విస్మరించటానికి వీలు లేదు. నిజానికి హరిత విప్లవం నీటిపారుదల సౌకర్యాలున్న భూమికి అందులోను వరి, గోధుమ పంటకు పరిమితమైందని చెప్పవచ్చు. పైగా దేశంలోని రాష్ట్రాలలో లభ్యమయ్యే నీటిపారుదల సౌకర్యాలను బట్టే హరిత విప్లవ స్థాయి ఉందని చెప్పవచ్చు.

BRAOU

**పట్టిక - 7.3 భారతదేశంలో నీటిపారుదల సౌకర్యాల అభివృద్ధి (విస్తీర్ణం మి.హె)**

| నీటివనరులు | 1950-51 | | 1990-91 | |
|---|---|---|---|---|
| | విస్తీర్ణం (మి. హె) | శాతం | విస్తీర్ణం | శాతం |
| కాలువలు | 8.3 | 40 | 16.9 | 35 |
| బావులు (గొట్టపు బావులతో సహా) | 6.0 | 29 | 24.1 | 51 |
| చెరువులు | 3.6 | 17 | 3.2 | 7 |
| ఇతర వనరులు | 3.0 | 14 | 3.2 | 7 |
| మొత్తం | 20.9 | 100 | 47.4 | 100 |

పట్టిక 7.3ను పరిశీలిస్తే 1950-51లో 20.9 మిలియన్ హెక్టార్లకు నీటిపారుదల సౌకర్యాలుండగా 1990-91 నాటికి అవి 47.4 మిలియన్ హెక్టార్లకు పెరగటాన్ని గమనించవచ్చు. కాలువల ద్వారా సేద్యం 8.3 మిలియన్ హెక్టార్ల నుంచి 24.1 మిలియన్ హెక్టార్లకు, అంటే మొత్తం నీటి వనరులలో 51 శాతానికి పెరిగింది. అది కేవలం 29 శాతం మాత్రమే ఉండటాన్ని (1950-51లో) గమనించండి.

## 7.6 అవస్థాపన సౌకర్యాల అభివృద్ధి

మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలలో వ్యవసాయరంగ అభివృద్ధికి అవసరమైన అవస్థాపన సౌకర్యాలను నిర్మించటం వల్లనే భారతదేశంలో సస్యవిప్లవం విజయవంతమైనదని చెప్పవచ్చు. అవస్థాపన సౌకర్యాలలో ముఖ్యంగా రవాణా, కమ్యూనికేషన్లు, రెగ్యులేటెడ్ మార్కెట్లు, గిడ్డంగులు, వేర్‌హౌస్‌లు, వ్యవసాయం, విద్య, శిక్షణ మొదలైనవి బాగా అభివృద్ధి చేయటం జరిగింది. ఈ సౌకర్యాలు రైతులకు నూతన మార్పులను ప్రోత్సహించేవిగాను, ఆధునిక పద్ధతులలో వ్యవసాయాన్ని తీర్చిదిద్దేవిగాను ఉపయోగపడ్డాయి.

## 7.7 బహుళ పంటల కార్యక్రమం (Mutiple Cropping Programme)

1967-68లో బహుళ పంటల కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టటం జరిగింది. ఉన్న పొలంలోనే పంటలను ఎక్కువగా పండించటం అంటే సంవత్సరానికి రెండు లేదా మూడు పంటలను పండించాలనేది లక్ష్యం. 1950-51లో ఒకటికంటే ఎక్కువ సార్లు పండించిన భూమి 1.7 మిలియన్ హెక్టార్లు కాగా 1970-71 నాటికది 7.1 మిలియన్ హెక్టార్లకు 1990-91 నాటికి 14.4 మిలియన్ హెక్టార్లకు చేరుకుంది.

## 7.8 ప్రోత్సాహక ధరలు (Incentive Prices)

నూతన వ్యావసాయక వ్యూహం వ్యవసాయరంగంలో ఉత్పత్తులను పెంచటమే కాకుండా వ్యయాన్ని కూడా పెంచిందనే విషయాన్ని మరువ కూడదు. కాబట్టి ఈ వ్యయాలను తట్టుకునే రీతిలో, అవసరమైన ఉత్పాదితాలను కొనుగోలు చేసుకునేందుకు వీలుగా రైతులకు గిట్టుబాటు ధరలుండాలి. అంటే వారికి కనీస గిట్టుబాటు ధరలు ఉంటేనే కానీ వారు ఈ కార్యక్రమాలను ముందుకు నడిపించలేరు. అందుకని ప్రభుత్వం 1965లో వ్యవసాయ ధరల కమీషన్‌ను ఏర్పాటు చేసి ప్రభుత్వానికి ధరల నిశ్చయంలో ఎప్పటికప్పుడు సలహాలు ఇవ్వవలసిందిగా కోరింది. ఇదే సంవత్సరంలో ఆహార ధాన్యాలను కొనుగోలు చేసేందుకుగాను భారతీయ ఆహార సంస్థను స్థాపించింది. ప్రతి సంవత్సరం పరిస్థితులను, వ్యయాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకటిస్తున్నది.

BRAOU

## 7.9 వ్యవసాయపరపతి

రైతులకు చౌకగా వ్యవసాయ పరపతిని అందించటంలో నూతన వ్యావసాయిక వ్యూహానికి మరింత ఊపు లభించింది. నూతన వంగడాలు, ఆధునిక పరికరాలు, రసాయనిక ఎరువులు, సస్య రక్షణ మందులు, భూమి అభివృద్ధి మొదలైన వాటికి రైతులకు రుణాలవసరం. కాబట్టి ఈ పరిస్థితులలో ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులు కాకుండా సంస్థాగత పరపతిని పెంచాల్సిన అవసరం ఎంతయినా ఉంది. దీనికనుగుణంగా సహకారపరపతి సంఘాలు, భూమి అభివృద్ధి బాంకులు మొదలయినవి రైతులకు విరివిగా రుణాలందించేటట్లుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. జాతీయం చేసిన తరవాత వాణిజ్య బ్యాంకులు సయితం వ్యవసాయ రంగానికి పరపతిని బాగా అందిస్తున్నారు. 1975 నుంచి దేశమంతటా గ్రామీణ బ్యాంకులను నెలకొల్పి గ్రామీణ పరపతిని విస్తృతంగా అందజేస్తున్నది. 1982లో జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంక్ (NABARD)ని ఏర్పాటు చేసింది. వ్యవసాయ ఉత్పాదకాలను అందజేసేందుకుగాను నేషనల్ సీడ్స్ కార్పొరేషన్, ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్, నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, అగ్రికల్చరల్ రిఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ని ఏర్పాటు చేసింది.

## 7.10 హరిత విప్లవం - ప్రభావం

హరిత విప్లవం ఫలితంగా అనేక ఆర్థిక ప్రయోజనాలు, ఫలితాలను పొందటం జరిగింది. వాటిని ఇప్పుడు వివరంగా పరిశీలిద్దాం.

### 7.10.1 వ్యవసాయోత్పత్తి పెరుగుదల

హరిత విప్లవ ఫలితంగా వ్యవసాయ రంగంలో ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. 1950-51లో మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి 50.8 మిలియన్ టన్నుల నుంచి 1994-95 నాటికి 185 మిలియన్ టన్నులకు చేరుకుంది. అయితే హరిత విప్లవ ఫలితంగా రెండు ఆహార పంటలు-అంటే, వరి, గ ధుమ యొక్క ఉత్పాదకత మాత్రమే పెరిగింది. దిగువనిచ్చిన పట్టిక ద్వారా ఆ విషయాన్ని గమనించండి.

**పట్టిక - 7.4 భారతదేశంలో వరి, గోధుమ, ఇతర ఆహారధాన్యాల ఉత్పత్తి తీరు తెన్నులు (మి. టన్నులలో)**

| సంవత్సరం | వరి | గోధుమలు | ఇతర ఆహారధాన్యాలు |
|---|---|---|---|
| 1950-51 | 20.54 (40.33) | 6.46(12.67) | 23.97(47.00) |
| 1960-61 | 34.60 (42.19) | 11.0(13.42) | 36.40(44.39) |
| 1967-68 | 37.62(39.56) | 16.54(17.39) | 40.94(43.05) |
| 1969-70 | 40.43(40.80) | 20.09(20.27) | 38.58 (38.93) |
| 1975-76 | 48.74 (40.27) | 28.85(23.83) | 43.44(35.89 |
| 1980-81 | 53.63 (41.41) | 36.31 (28.83) | 39.58 (30.56) |
| 1985-86 | 63.33(42.43) | 47.05(31.27) | 39.56(26.30) |
| 1990-91 | 74.29(42.12) | 55.14(31.26) | 46.96(26.62) |
| 1993-94 | 78.97(43.36) | 59.13(32.47) | 44.02(23.17) |

బ్రాకెట్లలో ఇచ్చిన అంకెలు మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో వాటి శాతాన్ని తెలియజేస్తాయి.

పట్టిక 7.4లో 1967-68 నుంచి గోధుమలు, 'వరి ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి ఉన్నట్లు వెల్లడయింది. అయితే గమనించదగిన అంశమేమిటంటే ఇతర ఆహార ధాన్యాల వాటా తగ్గటాన్ని గమనించవచ్చు.

హరితవిప్లవాన్ని, గోధుమ విప్లవమని కూడా కొందరు పిలవసాగారు. 1950-51లో మొత్తం ఆహార ధాన్యాలలో గోధుమ శాతం 12.67 శాతం ఉండగా అది 1967-68లో 17.39 శాతానికి 1993-94 నాటికి 32.47 శాతానికి పెరిగింది. వరి విషయానికొస్తే 1950-51లో 20.54 మిలియన్ టన్నులుండగా అది 1993-94 నాటికి 78.97 మిలియన్ టన్నులకు చేరుకుంది. ఇక మొత్తం ఆహార ధాన్యాల విషయానికొస్తే 1950-51లో 50.97 మిలియన్ టన్నులుండగా అవి 1993-94 నాటికి 182.12 మిలియన్ టన్నులకు చేరుకుంది. దీనిలో గోధుమ, వరి వాటా నాలుగింట మూడు వంతులున్నది.

### 7.10.2 వ్యవసాయ ఉత్పాదకతలో పెరుగుదల

హరిత విప్లవం ఫలితంగా హెక్టారుకు ఉత్పాదకత కూడా పెరిగింది. దేశంలో కొన్ని ప్రధానమైన పంటల ఉత్పాదకతలో పెరుగుదలను దిగువ పట్టికలో(7.5)ఇవ్వటం జరిగింది.

BRAOU

పట్టిక - 7.5 వివిధ సంవత్సరాలలో ప్రధానమైన పంటల [illegible] దిగుబడి (హె. క్వి.)

| పంట | 1960-61 | 1965-66 | 1970-71 | 1980-81 | 1990-91 | [illegible] |
|---|---|---|---|---|---|---|
| 1. వరి | 6,7 | 10.1 | 11.2 | 13.4 | 17.4 | 17.4 |
| 2. జొన్న | 3.5 | 5.3 | 4.7 | 6.6 | 8.14 | 9.82 |
| 3. రాగి | 2.9 | 2.9 | 6.2 | 4.11 | 6.58 | 8.36 |
| 4. మొక్కజొన్న | 5.5 | 9.3 | 12.8 | 11.6 | 15.18 | 16.76 |
| 5. గోధుమ | 6.6 | 8.5 | 13.1 | 16.3 | 22.81 | 23.27 |
| 6. ప్రత్తి | 0.9 | 1.2 | 1.1 | 1.5 | 2.25 | 2.57 |
| 7. చెరుకు (టన్నులో./ హెక్టారుకు) | 45.5 | 43.7 | 51.1 | 58 | 65 | 64 |

పట్టిక 7.5 ను పరిశీలిస్తే మనకు దిగువ విషయాలు వెల్లడవుతాయి. హరిత విప్లవ ప్రభావం గోధుమ. వరి మీద గణనీయంగా ఉంది.

హరిత విప్లవం ఆరంభమయ్యాక గోధుమ ఉత్పాదకత 1960-61లో ఉన్న 6.6 క్వింటాళ్ళ నుంచి 1992-93 నాటికి 23.27 క్వింటాళ్ళకు చేరుకుంది. అంటే 32 సంవత్సరాలలో అది మూడు రెట్లపైగా పెరిగింది. వరి ఉత్పత్తి 1960-61లో 6.7 క్వింటాళ్ళ నుంచి 1993-94 నాటికి 18.79 క్వింటాళ్ళకు పెరిగింది. అత్యధిక జనాభా వినియోగించే పప్పు ధాన్యాల విషయంలో హరితవిప్లవ ప్రభావమేదీ లేదని చెప్పవచ్చు. వాణిజ్య పంటల విషయంలోను ఇంచుమించు పరిస్థితి ఇదే విధంగా ఉంది. కాబట్టి ఈ ఫలితాలను పరిశీలిస్తే హరిత విప్లవం అనేది ఒక్క గోధుమ పంట విషయంలో మాత్రమే తన ప్రభావం చూపిందనటంలో అతిశయోక్తి లేదు. పైగా వరి పంటపై దీని ప్రభావం తక్కువగా ఉందనే విషయాన్ని విస్మరించలేం.

## 7.10.3 హరిత విప్లవం - ఉద్యోగితపై ప్రభావం

హరితవిప్లవం వ్యవసాయం, వ్యవసాయేతర రంగాలలో ఎక్కువ ఉపాధిసౌకర్యాలను సృష్టించింది. [illegible] సాంకేతిక పరిజ్ఞానం ఎక్కువ నీటిపారుదల సౌకర్యాలను, ఎక్కువ రసాయనిక ఎరువులను, క్రిమి సంహారక ఎరువులను వాడవలసిన అవసరాన్ని కల్పిస్తుంది. అంటే ఇవన్నీ ఎక్కువ శ్రామికశక్తిని కోరతాయి. ఈ కార్యకలాపాలన్నింటికి శ్రామికుల అవసరం పెరుగుతుంది. ఎక్కువ ఉత్పత్తి అంటే పంట చేతికొచ్చే సమయంలో కూడా ఎక్కువ మందికి ఉపాధి లభిస్తుంది. బహుళ పంటలు కూడా అధిక శ్రామిక శక్తిని కోరతాయి. వ్యవసాయ ఉత్పత్తులు పెరగటంతోపాటు వ్యవసాయ ప్రధానమైన పరిశ్రమలు కూడా పెరుగుతాయి. దానితో వాటిలో పనిచేసేవారి సంఖ్య కూడా పెరుగుతుంది ఇక రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు, వ్యవసాయ పనిముట్లు తయారు చేసేకర్మాగారాలలో కూడా ఎక్కువ మందికి ఉపాధి లభిస్తుంది. వ్యవసాయ మార్కెటింగ్, రవాణాలో మరికొందరికి ఉపాధి లభిస్తుంది. సస్యవిప్లవం ఫలితంగా గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తి బాగా పెరిగింది. ఫలితంగా రేడియోలు, టి.వి.లు, ఫ్యాన్లు, వాచీలు, మోటారు సైకిళ్ళు మొదలయిన వాటికి గిరాకీ ఏర్పడి ఆ పరిశ్రమలలో మరి కొందరికి ఉపాధి లభించింది. అయితే యాంత్రికీకరణవల్ల కొంత నిరుద్యోగిత ఏర్పడుతుందేమోననే సందేహం లేకపోలేదు. అయితే భల్లా, త్యాగిల అభిప్రాయం ప్రకారం జీవ శాస్త్రమార్పులు, యాంత్రికీకరణ రెండూ ఉపాధిని పెంచటమే కాకుండా శ్రామిక ఉత్పాదకతను పెంచటానికి కూడా ఉపయోగపడ్డాయి. హరిత విప్లవాన్ని ప్రవేశపెట్టిన ప్రాంతాలలో ఉపాధి సౌకర్యాలు బాగా విస్తరించినట్లు అనేక అధ్యయనాలు తెలుపుతున్నాయి. ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చరల్ రిసెర్చ్, ప్రణాళికా సంఘం, పంజాబ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ, సి.హెచ్. హనుమంతరావు, జి.యస్. భల్లా, యస్.భల్లా, సౌనీ-వీరందరి అధ్యయనాలుపై విషయాన్ని బలపరుస్తున్నాయి. హరితవిప్లవం ద్వారా వ్యవసాయ రంగంలో ఉపాధి పెరిగింది

BRAOU

... ఉద్యమాన్ని తీసుకోవచ్చు. పంజాబ్-హర్యానా పక్కరాష్ట్రాల నుంచి అనే విషయాన్ని రుజువుచేయ... వలస వచ్చిన కార్మికులవల్ల అప్పటికే పనిచేస్తున్న స్థానిక శ్రామికులకు ఎటువంటి ఇబ్బంది కలిగించలేదు. పైగా పంజాబ్ ఉదంతాన్ని బట్టి ఇలా వలస వచ్చిన శ్రామికులు అప్పటికి స్థానికంగా ఉన్నవారితో పాటు అదనంగా పనిచేయటానికేగాని ఉన్నవారి భుక్తికి ఎసరు పెట్టటానికి కాదనే విషయాన్ని గమనించాలి.

## 7.10.4 హరిత విప్లవం-ఆదాయాలపై ప్రభావం

హరిత విప్లవం ఆదాయాలపై ఎటువంటి ప్రభావాన్ని చూపిందనే విషయంపై అనేక వాదాలున్నాయి. సాంప్రదాయిక పద్ధతులలో చేసే వ్యవసాయం కన్న నూతన వ్యూహపు ఉత్పాదితాలను ఉపయోగించటంవల్ల హెక్టారుకు ఆదాయం అధికంగా ఉంటుందని అనేక పరిశోధనల ద్వారా వెల్లడయింది.

అధిక దిగుబడినిచ్చే వంగడాలు స్వల్పకాలంలో పంట నిస్తాయి. కాబట్టి రెండు మూడు పంటలను పండించి ఆదాయాన్ని పెంచుకోవచ్చని ముందే చదివాం. రాబర్ట్ డబ్ల్యు. హెర్ట్ 1969 అంచనాల ప్రకారం ఒక హెక్టారులో సాంప్రదాయక వరి విత్తనాల వల్ల ఖర్చులు పోను రూ. 1521-00 మిగులు ఉండగా, వరి అధిక దిగుబడి విత్తనాలవల్ల ఖర్చులుపోను రూ. 1955-00 మిగులు లభిస్తున్నదని, అదే విధంగా గోధుమ పంటలో రసాయనిక ఎరువులను ఉపయోగించిన ఖర్చులుపోగా ఒక హెక్టారుకు రూ. 3152-00 మిగులు ఉంటుందని, అదే సంప్రదాయ విత్తనాల వల్ల రూ. 2534-00 మాత్రమే మిగులుతాయని తెలిపారు.

జి.ఆర్. సయని పంజాబ్, హర్యానాలో జరిపిన పరిశోధనలలో కూడా ఇదే విషయం వెల్లడియింది. నీటిపారుదల సౌకర్యాలుండి, అధికదిగుబడి విత్తనాలను ఉపయోగించి, వాస్తవంగా వినియోగించి రసాయనిక ఎరువులను బట్టి ఒక హెక్టారు పంటవల్ల పంజాబ్‌లో రూ. 2651-91, హర్యానాలో 1506-31 రూపాయల మిగులు లభించిదని, సరయిన ప్రమాణంలో అవసరమైనంత మేరకు రసాయనిక ఎరువులను ఉపయోగిస్తే, పంజాబ్‌లో రూ. 2889-21 హర్యానాలో రూ. 1862-11 మిగులు లభిస్తుందని పేర్కొన్నారు. అదే నూతన వంగడాలను ఉపయోగించకుండా చేసే వ్యవసాయంవల్ల హెక్టారుకు పంజాబ్‌లో రూ. 1760-71, హర్యానాలో రూ. 1206-31 మిగులు లభిస్తుందని తెలిపారు. హరిత విప్లవం వల్ల ఒక యూనిట్ భూమిని సాగుచేయటం వల్ల భూమి యజమానికి 50 నుంచి 100 శాతాల ఆదాయాల అభివృద్ధి, వ్యవసాయ కార్మికులకు 25 నుంచి 30 శాతం ఆదాయం అభివృద్ధి జరిగిందని జి. నంజమ్మ చిన్నప్ప పరిశీలనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సయితం ఆచార్య జి. పార్థసారధి, ఆచార్య కె.యస్. సూర్యానారాయణల పరిశీలనల్లో అధిక దిగుబడి విత్తనాలవల్ల సాంప్రదాయక వ్యవసాయం కంటె అధిక ఆదాయాలు లభిస్తాయని వెల్లడయింది.

## 7.10.5 హరిత విప్లవం-పేదరికం

హరిత విప్లవంవల్ల పెరిగిన వ్యవసాయ ఉత్పత్తికి, దారిద్ర్య రేఖకు దిగువన జీవించేవారికి వ్యతిరేక సంబంధం ఉందని సి.హెచ్. హనుమంతరావు, ఆర్. రాధాకృష్ణ, సుధాకర రెడ్డి పరిశీలనల్లో వెల్లడయింది. వీరి అభిప్రాయం ప్రకారం ఆహారధాన్యాల అభివృద్ధివల్ల ఉద్యోగావకాశాలు విస్తరించి గ్రామీణ పేదల ఆదాయం పెరిగి పేదరికపు స్థాయిని తగ్గించవచ్చు. హరిత విప్లవం విజయవంతమైన పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో మిగిలిన అన్ని రాష్ట్రాలకంటె తక్కువ పేదరికపు స్థాయి ఉండటాన్ని దీనికి నిదర్శనంగా పేర్కొనవచ్చు. గ్రామీణ పేదరిక నిర్మూలనకు ఇది ఎంతో ఉపకరించింది. వ్యవసాయాభివృద్ధి వల్ల ఆహార ధాన్యాలలో మిగుళ్ళు ఏర్పడ్డాయి. దానితో ప్రభుత్వానికి అనేక గ్రామీణాభివృద్ధి పథకాలను రూపొందించుకునే అవకాశం ఏర్పడింది. పనికి ఆహారపథకం, జాతీయ గ్రామీణ ఉద్యోగ పథకం మొదలయినవి గ్రామీణ ప్రజలకు ఉద్యోగ అవకాశాలను, ఆదాయాలు పెంచుకోవటానికి అవకాశాలు సుగమం చేసింది.

## 7.11 హరిత విప్లవం బలహీనతలు

హరిత విప్లవం వల్ల ఎన్ని ప్రయోజనాలున్నప్పటికి పూర్తిగా దోషరహితమైనదని భావించటానికి వీలులేదు. కాబట్టి హరిత విప్లవంలోని సమస్యలను ఇప్పుడు పరిశీలిద్దాం.

### 7.11.1 హరిత విప్లవం - కొన్ని పంటలకే పరిమితం కావటం

మనం ఎన్నో ఆహార పంటలు మరెన్నో ఆహారేతర పంటలను పండిస్తున్నప్పటికీ ఇది కేవలం కొన్ని పంటలకే - ముఖ్యంగా వరి, గోధుమకే పరిమితమైందని అందులోను ఇది గోధుమలో ఎక్కువ ఉత్పాదకతను సాధించిందని ముందే చదివాం. గోధుమ పంటలో సంభవించిన విప్లవాత్మకమైన మార్పులను దృష్టిలో పెట్టుకుని దీనిని గోధుమ విప్లవమని కూడా కొందరు అభివర్ణించటం జరిగింది. మిగిలిన పంటల విషయంలో కొంతవరకు మొక్కజొన్న, బజ్రా పంటల విషయంలో కొంత పురోగతి కనిపించింది. ఇక వాణిజ్య పంటల విషయానికొస్తే నూనెగింజలు, ప్రత్తి , జనపనార మొదలైన వాటిలో అల్పస్థాయిలో అభివృద్ధి కనిపించింది. హెచ్చు శాతం ప్రజలకు అవసరమయ్యే పప్పు ధాన్యాల విషయంలో ఈ విప్లవ ఫలితాలు చాలా నిరాశాజనకంగా ఉన్నాయి.

### 7.11.2 హరిత విప్లవం కొన్ని ప్రాంతాలకే పరిమితం కావటం

హరిత విప్లవం ఏ విధంగా నయితే కొన్ని పంటలకే పరిమితమైనదని వివిధ అధ్యయనాలు చెబుతున్నాయో అదే విధంగా హరిత విప్లవం ప్రభావం కూడా కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది. ఆహార పంటల ఉత్పత్తిలో పంజాబ్, హర్యానాలోను, పశ్చిమ ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడులలోని కొన్ని ప్రాంతాలకే దీని ఫలితాలు పరిమితమయ్యాయి. దీనివల్ల వ్యవసాయ రంగంలో అసమానతలు తలెత్తాయి. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపంపిణీ వ్యవస్థకు దాదాపు 80శాతం ఆహార ధాన్యాలను ఉత్తర భారతదేశ రాష్ట్రాలయిన పంజాబ్, హర్యానా పశ్చిమ ఉత్తరప్రదేశ్‌నుంచి లభిస్తున్నాయి. అంటే హరిత విప్లవం వ్యవసాయ రంగంలో ఇప్పటికే ఉన్న అసమానతలకు విప్లవం ఆజ్యం పోసింది. ఇప్పటికే నీటి పారుదల సౌకర్యాలు కలిగి హరిత విప్లవాన్ని అనుసరించిన ప్రాంతాలలో ఆదాయాలు గణనీయంగా పెరగగా మిగిలిన ప్రాంతాలలో ముఖ్యంగా నీటి సౌకర్యం కోసం వర్షాలపై ఆధారపడినవారి పరిస్థితులలో పెద్ద మార్పేమీ కలగలేదు. హరిత విప్లవంవల్ల ప్రయోజనం పొందిన రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, నాణ్యమైన విత్తనాలను, రసాయనిక ఎరువులను, పరపతి సౌకర్యాలను ఇతోధికంగా పొంది ఎంతో ప్రయోజనాలు పొందగా రుతుపవనాలపై ఆధారపడిన రైతులు తమకు అటువంటి అవకాశాలు లభించలేకపోవటం వల్ల వెనకబడే ఉండిపోయారు. ఫలితంగా నీటి పారుదల మొదలైన సౌకర్యాలు సమృద్ధిగా ఉన్న ఉత్తర ప్రాంతాలు వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకొన్నారు, ఆహార ధాన్యాల ఉత్పత్తిని గణనీయంగా పెంచుకున్నారు.

BRAOU

ఉత్తర ప్రాంతంలో 1960-61, 1980-81 మధ్య ఉత్పాదకతలో 125.6 శాతం పెరుగుదల సాధించింది. ఇదే కాలానికి ఇతర ప్రాంతాల వివరాలు పరిశీలిస్తే మధ్య ప్రాంతంలో 36 శాతం, తూర్పు ప్రాంతంలో 22.7 శాతం, దక్షిణ ప్రాంతంలో 36 శాతం, పశ్చిమ ప్రాంతంలో 31.6 శాతం ఉంది. మొత్తం భారతదేశం మీద సగటు పెరుగుదల అయితే 40.87 శాతం ఉంది. ఇదే కాలంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో ఉత్తర భారతదేశంలో 184.7 శాతం మధ్య భారతంలో 52.7శాతం, తూర్పు భారతదేశంలో 45.64శాతం, దక్షిణ భారతదేశంలో 39.52 శాతం, పశ్చిమ భారత దేశంలో 48.95 శాతం ఉంది. మొత్తం భారతదేశం మీద సగటు పెరుగుదల అయితే 58 శాతం ఉంది. అంటే ఆహారధాన్యాల ఉత్పత్తిని పరిశీలించినపుడు ఒక్క ఉత్తరభారతదేశం తప్పించి మిగిలిన ప్రాంతాలలో పెరుగుదల జాతీయ సగటు కంటె తక్కువ ఉంది. కింది పట్టికలో అఖిల భారతస్థాయి, ప్రాంతాలావారీ ఆహారధాన్యాల ఉత్పత్తుల వివరాలను 1962-65 నుంచి 1990-93 వరకు ఇవ్వడం జరిగింది.

## పట్టిక - 7.16 అఖిలభారత, ప్రాంతీయ ఆహార ధాన్యాల ఉత్పత్తులు

| ప్రాంతం | సగటు విస్తీర్ణం హెక్టార్లలో | | | | సగటు ఉత్పత్తి (వేలటన్నులలో) | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | 1962-65 | 1970-73 | 1980-83 | 1990-93 | 1970-73 over 1762-65 | 1980-83 over 1970-73 | 1990-93 over 1980-83 | 1990-93 over 1962-65 |
| వాయువ్య ప్రాంతం | 26,635.60<br>(20,914.3) | 28.925.80<br>(32,467.60) | 30.930.00<br>(46,960.00) | 31.570.70<br>(67,845.80) | 2290.22<br>(11,553.28) | 2004.17<br>(14,492.39) | 640.66<br>(20,885.88) | 4,935.05<br>(46,931.55) |
| తూర్పు ప్రాంతం | 22,734.1<br>(19,666.0) | 24,103.8<br>(23,043.7) | 24,487.0<br>(23,368.2) | 25,184.7<br>(33,778.50) | 1,369.76<br>(3,377.76) | -338.18<br>(324.46) | 697.66<br>(10410.28) | 2450.60<br>(14,112.50) |
| మధ్యప్రాంతం | 44,522.1<br>(23,509.8) | 46,198.4<br>(25,984.9) | 49,277.9<br>(34,429.0) | 47,544.4<br>(43,003.0) | 1676.27<br>(2475.07) | 3029.50<br>(8,444.12) | 1673.45<br>(8,574.05) | 3032.32<br>(19,493.24) |
| దక్షిణ ప్రాంతం | 23,084.0<br>(18,714.9) | 21,907.9<br>(21,069.0) | 21,108.2<br>(24,525.4) | 19,212.9<br>(28,529.1) | -1,176.17<br>(2,354.07) | -799.67<br>(2,456.38) | -1,895.31<br>(4003.72) | -3,871.15<br>(9,814.17) |
| మొత్తం భారతదేశం | 117,623.0<br>(83,265.1) | 122,072<br>(103,538.4) | 126803.6<br>(131,653.5) | 124,763.0<br>(174.902.0) | 4,449.05<br>(20,273.30) | 4,731.48<br>(28,115.10) | -2040.53<br>(43,248.74) | 7140.00<br>(91,637.14) |

బ్రాకెట్లలో యిచ్చిన వివరాలు సగటు విస్తీర్ణంలో వృద్ధిరేటును, సగటు ఉత్పాదకతను తెలియచేస్తాయి.

BRAOU

ప్రాంతాలవారీగా పరిశీలించినపుడు 1980-83 నుంచి 1990-93 మధ్యకాలంలో ఉత్పాదకతలో వృద్ధిని పరిశీలిస్తే మొత్తం 43.25 మిలియన్ టన్నులని తేలింది. దీనిలో 20.89 మిలియన్ టన్నులు వాయువ్య ప్రాంతాలయిన పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, జమ్ము-కాశ్మీర్ ,ఉత్తర ప్రదేశ్‌లో ఉత్పత్తికాగా, బీహార్ ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, అస్సాంలతో కూడిన తూర్పు ప్రాంతాలలో 10.41 మిలియన్ టన్నులు మాత్రమే. రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర మొదలైన మధ్యభారతదేశంలో 8.57 మిలియన్ టన్నులు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడులతో కూడిన దక్షిణ భారతదేశంలో 4 మిలియన్ టన్నులు మాత్రమే ఉంది. అంతేకాదు హరిత విప్లవం అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో సయితం ప్రాంతీయ వ్యత్యాసాలను కలిగచేసింది. ఉధాహరణకు పంజాబ్‌లోని రోపార్, హోషియార్‌పూర్ జిల్లా, నర్నాల్ జిల్లా దాని పరిసర బ్లాకులలో నీటిపారుదల సౌకర్యాలు లేనందువల్ల ఆధునిక ఉత్పాదితాలను ప్రవేశపెట్టటం కుదరలేదు. ఫలితంగా ఈ ప్రాంతంలో ఉత్పాదకత చాలా తక్కువగానే మిగిలిపోయింది. హరితవిప్లవం అన్ని హంగులున్న ప్రాంతాలకు పరిమితంకాగా, నీటిపారుదల సౌకర్యాలులేని ప్రాంతాలు వెనకబడిన ప్రాంతాలుగా మిగిలిపోయాయి. ప్రాంతాలమధ్య, రాష్ట్రాల మధ్య అసంతులిత అభివృద్ధి జరగటానికి అనేక కారణాలున్నాయి.

1. ఆయా రాష్ట్రాలలో లభించే నీటి వనరులు, నీటిపారుదల సౌకర్యాలు
2. కావలసిన సమయంలో కావలసిన మేరకు రసాయనిక ఎరువులను వినియోగించటం.
3. అధిక దిగుబడి వంగడాల గురించి సమాచారం లభించటం.
4. అధిక దిగుబడి విత్తనాల సప్లయ్‌తో బాటు ఇతర ఉత్పాదితాలు, రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు, యంత్రపరికరాలు లభించటం, నూతన వంగడాల అభివృద్ధిలో నీటి పారుదల సౌకర్యాలున్న భూములకు వర్తించే వంగడాలకు మాత్రమే ప్రాధాన్యమివ్వటం వల్ల దేశంలోని ఎక్కువ భూభాగం హరితవిప్లవం పరిధినుంచి దూరంగా ఉండి ప్రాంతీయ అసమానత లేర్పడ్డాయి. దీనికి తోడు కొన్ని ప్రాంతాలలోని వ్యవసాయదారులు నష్టభయ సంసిద్ధతను ఎదుర్కొనే మనోబలం ఉండటం వల్ల సస్య విప్లవం విజయవంతమైంది. లేని ప్రాంతాలలో వెనకబడి మొత్తంమీద ఫలితాలు అన్ని రాష్ట్రాలకు, అన్ని ప్రాంతాలకు సమానంగా లేక ప్రాంతీయ అసమానతలకు దారితీస్తున్నాయి.

B R A O U

## 7.11.3 హరిత విప్లవం పెట్టుబడిదారీ వ్యవసాయాభివృద్ధి

హరితవిప్లవ ఫలితంగా వ్యవసాయ ఖర్చులు బాగా పెరిగాయి. అధిక దిగుబడి వంగడాలతో పాటు, రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు మొదలైన అన్ని ఉత్పాదితాలను కలిపి ఉపయోగించాల్సి ఉంటుంది. దీనివల్ల పెద్ద భూస్వాములు తమకు భూమి ఎక్కువగా ఉండటం వల్ల పెట్టుబడి పెట్టగల స్తోమత ఉండి నూతన ఉత్పాదకాలను విరివిగా ఉపయోగించగలుగుతున్నారు. ఉపాంత, చిన్న కమతపుదార్లు పేదవారు కావటం వల్ల అన్ని ఉత్పాదకాలను కొనటానికి కావలసినంత పెట్టుబడి పెట్టలేకపోతున్నారు. పెద్దరైతులు, భూస్వాములకున్న పలుకుబడి, వారికున్న హామీలు, వ్యవస్థాపూర్వకమైన పరపతి సంస్థల ద్వారా పెద్ద మొత్తాల్లో తక్కువ వడ్డీరేట్లకు ఋణాలను పొందలేరు. అందువల్ల పెట్టుబడులు ఎక్కువ పెట్టిన భూస్వాములు అధికోత్పత్తి ద్వారా అధిక ఆదాయాలను పొందుతున్నారు. దీనితో పాటు వ్యవసాయం వాణిజ్యంగా మారటం, మూలధన పెట్టుబడి అధికం కావటం, వేతనానికి పనిచేసే శ్రామికుల అవసరాలు పెరగటం, మొదలైన లక్షణాలను పరిశీలిస్తే వ్యవసాయరంగంలో పెట్టుబడిదారీ పోకడలు ఏర్పడ్డాయని తెలుస్తున్నది. అంటే భూములు, పెట్టుబడి, ఉత్పత్తి, ఆదాయాలు కేంద్రీకరణ అవుతున్నాయని తెలుస్తున్నది. హరిత విప్లవం తరవాత ప్రైవేటు పెట్టుబడులు గణనీయంగా పెరిగాయని ప్రణబ్‌బర్ధన్ పేర్కొన్న సంగతి విస్మరించటానికి వీలులేదు. ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్స్ రిసర్చ్ వారి అభిప్రాయం కూడా ఈ విషయంలో ఏకీభవించింది.

## 7.11.4 హరిత విప్లవం - ఆదాయ అసమానతల అభివృద్ధి

హరిత విప్లవం భారత గ్రామీణ ఆర్థికవ్యవస్థలో ఆదాయ అసమానతలను తీవ్రం చేసిందని ముందే చదివాం. చిన్న, సన్నకారు రైతులు నూతన ఉత్పాదకాలను వినియోగించుకోకపోవటం వల్ల వారి ఉత్పత్తి, ఆదాయాలు బాగా తక్కువగా ఉన్నాయి. మరోవైపు పెద్దరైతులు మూలధన పెట్టుబడి అధికంగా పెట్టడం వల్ల వారి ఉత్పత్తి, ఆదాయాలు ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్నాయి. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో కె.ఆర్. చౌదరి చేసిన పరిశీలనను పట్టిక 7.7లో గమనించండి.

**పట్టిక - 7.7 వివిధ వర్గాల, కమతాల వల్ల లభించే ఉత్పత్తి, ఆదాయ ఉద్యోగితం అభివృద్ధి (శాతంలో)**

| కమతం పరిమాణం | ఉత్పత్తి పెరుగుదల | ఆదాయ పెరుగుదల | ఉద్యోగిత పెరుగుదల |
|---|---|---|---|
| పెద్ద కమతాలు | 45 | 80 | 13.0 |
| మధ్య తరగతి కమతాలు | 20 | 46 | 11.2 |
| చిన్న కమతాలు | 06 | 08 | 2.3 |
| కౌలు కమతాలు | 08 | 04 | 2.8 |

పట్టిక 7.7ను పరిశీలిస్తే పెద్ద కమతాల వారు అధిక ఉత్పత్తి పెరుగుదలతో పాటు అధిక ఆదాయాలు పొందుతున్నారని, చిన్నకమతాలు, కౌలుకమతాలతో పోల్చినపుడు 100 రెట్లు అధిక ఆదాయాలు పొందుతున్నారని తెలుస్తున్నది. మెంచర్, ఫ్రాంకెల్, జోఫండే, లాడేజిన్స్కీ, సి.హెచ్. హనుమంతరావు, డాక్టర్ వి.కె.ఆర్.వి.రావు మొదలైన వారి ఫలితాలు కూడా హరిత విప్లవంవల్ల చిన్న కమతదార్ల కంటె పెద్ద కమతపుదారులే ఎక్కువ ప్రయోజనం పొందుతున్నారని తెలిపాయి.

యస్.కె.సేన్, సి.హెచ్. హనుమంతరావు మొదలైనవారు అన్ని రకాలయిన నూతన ఉత్పాదితాలను సమకూర్చినపుడు చిన్న కమతాలనుంచి కూడా అధికోత్పత్తిని పొందవచ్చని తెలిపారు. కానీ వీరికి ఈ ఉత్పాదకాలను సమకూర్చుకునే స్తోమత తక్కువగా ఉండటం వల్ల వీరు అధికోత్పత్తిని సాధించలేక పోతున్నారు. పైన పేర్కొన్న అంశాలన్నింటివల్ల స్పష్టమవుతుందేమంటే హరితవిప్లవం మూలంగా గ్రామీణ ప్రాంతాల్లో ధనవంతులు మరీ ధనవంతులవుతున్నారని, పేదవాళ్ళు మరీ పేదవారు అయిపోతున్నారని చెప్పవచ్చు. ఈ పెద్ద భూస్వాములకు పెట్టుబడి పెట్టటానికి కావలసిన ఆర్థిక స్తోమత, వనరులు, నష్టభయాన్ని ఎదుర్కొనే ఆర్థికబలం, మనోధైర్యం, వ్యవసాయరంగంలో ఎప్పటికప్పుడు సంభవిస్తున్న నూతన పోకడలను గుర్తించి దానిని ఉపయోగించుకోవటంవల్ల వీరు అధిక ప్రయోజనాలను పొందుతున్నారు. కాబట్టి హరితవిప్లవం గ్రామీణ ప్రాంతాలలో ఆదాయం, సంపద విషయాల్లో అసమానతలకు దారితీసిందని చెప్పవచ్చు.

## 7.11.5 హరిత విప్లవం - వ్యవస్థాపూర్వక మార్పులు

హరిత విప్లవం మూలంగా సగటు ఉత్పాదకత అధికం కావటంవల్ల, రైతులకు నికరాదాయం పెరుగుతున్నది. ఈ కారణంవల్ల స్వంతసేద్యం ద్వారా నికరాదాయాన్ని పెంపొందించుకోవచ్చని భూమి యజమానులు కౌలుదార్ల భూములను కూడా తీసుకోవటంవల్ల కౌలుదార్లు వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు. తమిళనాడులో జోన్.వి. మెంచర్ పరిశోధన ప్రకారం భూస్వామి తరచుగా కౌలుదార్లను మారుస్తున్నట్లు, ఒక్కొక్కప్పుడు భూమిని ఒక కౌలుదారుడి నుంచి మరో కౌలుదారుకు మారుస్తున్నట్లు వెల్లడయింది.

కొత్తవంగడాలనుపయోగించి అధికోత్పత్తిని సాధించినపుడు యజమానికిచ్చే భాటకం కూడా బాగా పెరిగినట్లు ఆచార్య జి. పార్థసారథి పరిశోధనలో వెల్లడయింది. అంటే వీటన్నింటిని బట్టి కౌలుదార్లకు రక్షణలేదని అర్థమవుతున్నది. కౌలు సంస్కరణలను అమలుచేయకుండా నూతన సాంకేతిక మార్పులను తీసుకుని రావటం సాధ్యంకాదు. కౌలుదార్లకు రక్షణ, సముచిత భాటక పరిమాణాన్ని నిర్ణయించనపుడు కౌలుదార్లు వ్యవసాయాభివృద్ధికి పాటుపడలేరనేది నిర్వివాదాంశం. మినహాస్, శ్రీనివాస్‌ల పరిశీలనలో కౌలుదారీ విధానమే రసాయనిక ఎరువుల వినియోగానికి అడ్డంకిగా ఉన్నట్లు వెల్లడయింది. అధిక దిగుబడినిచ్చే వంగడాల కార్యక్రమం అమలు జరిగిన ప్రాంతాలలో కౌలుదార్ల ఆర్థిక స్థితిగతులలో అభివృద్ధి అనేదేమీలేదని లేడీ జిన్స్కీ, ఫ్రాంకెల్, ఆచార్య పార్థసారధి పరిశోధనలలో వెల్లడయింది. భూ సంస్కరణల ద్వారా వ్యవసాయదారులకు తగిన ఆర్థిక వాతావరణం కలగచేయకపోవటంవల్ల అధిక దిగుబడి వంగడాల కార్యక్రమం వ్యాప్తి చెందలేక పోతున్నదని వెస్టర్ ఆర్. బ్రౌన్ అభిప్రాయం. పై చర్చ ద్వారా దేశంలో హరిత విప్లవంవల్ల వ్యవసాయరంగంలో అధికోత్పత్తి సాధ్యమైనందున వ్యవస్థాపూర్వకమైన మార్పులకు ప్రాధాన్యం తగ్గి పోతున్నదని పేర్కొనవచ్చు.

### 7.11.6 హరిత విప్లవం - ఉద్యోగ అవకాశాలు

ఈ విషయమై పరస్పర వాదోపవాదాలున్నాయని ముందే పేర్కొనటం జరిగింది. స్వల్పకాలంలో పంట నివ్వటంవల్ల బహుళ పంటలు పండించటం సాధ్యమవటంతో నాట్లు వేయటం, కలుపుతీయటం, పంటనూర్పిడి, రసాయనిక ఎరువులు క్రిమిసంహారకమందులు చల్లటం మొదలైన అనేక కార్యక్రమాలు బాగా విస్తృతమవుతాయి కనుక శ్రామికులకు డిమాండ్ కూడా బాగాపెరుగుతుంది. అయితే జీవశాస్త్ర నవకల్పనలు ఎక్కువగా శ్రామికులను ఆకర్షిస్తాయని, యాంత్రిక కల్పనలు శ్రామికుల పొదుపును పెంచుతాయని పరిశోధనలు తెలుపుతున్నాయి. అంతేకాకుండా యాంత్రీకీకరణ శ్రామికుల డిమాండ్ పెరుగుదలను తగ్గిస్తుందని, భారత దేశంలాంటి అధిక శ్రామికులు గల వ్యవస్థలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను ఇది మరింత జటిలం చేస్తుందని మరికొందరి అభిప్రాయం. ఆంధ్రప్రదేశ్‌లో జరిపిన పరిశోధనలలో శ్రామికుల అవసరం 17 శాతం అధికమవుతుందని తేలింది. సి.హెచ్. హనుమంతరావు పరిశోధనలో కూడా హరితవిప్లవంలో వచ్చిన ఆధునిక ఉత్పాదకాలకనుగుణంగా ఉద్యోగావకాశాలు కూడా అభివృద్ధి అవుతాయని తెలిపారు. వ్యవసాయ రంగంలో అధికోత్పత్తికి అధిక దిగుబడినిచ్చే వంగడాల అవసరం ఉన్నప్పటికీ శ్రమ సాంద్ర పద్ధతులవల్ల ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలుస్తుంది. ప్రస్తుతం హరిత విప్లవం అనుసరిస్తున్న పద్ధతులను ముఖ్యంగా ట్రాక్టర్లు మొదలైన యంత్రాల ఉపయోగం అధికమయ్యే కొద్దీ నిరుద్యోగం పెరిగే అవకాశం ఎక్కువ ఉందని లేడీ జిన్సికీ అభిప్రాయం. మార్టిన్ హెచ్ బిల్లింగ్స్, అర్జున్ సింగ్‌లు హరిత విప్లవానికి అనుగుణంగా గ్రామీణ పారిశ్రామికాభివృద్ధిని పెంచి ఈ సమస్యను పరిష్కరించవచ్చని సూచించారు.

### 7.11.7 హరిత విప్లవం - గ్రామీణ అశాంతి, విరోధాల పెరుగుదల

హరిత విప్లవం వివిధ ప్రాంతాలలో అసమానతలకే కాకుండా వ్యవసాయదారుల ఆదాయాలలో కూడా అసమానతలకు దారితీసిందని ముందే తెలుసుకున్నాం. పెద్ద భూస్వాములకు, చిన్న రైతులకు మధ్య, భూస్వాములకు కౌలుదార్లకు మధ్య, భూస్వాములకు వ్యవసాయ కార్మికులకు మధ్య వైషమ్యాలు పెరిగాయి. పెద్ద భూస్వాములు అధికోత్పత్తితో పాటు మంచి ధర కోసం ధాన్యాన్ని భద్ర పరచుకోవటంవల్ల ప్రతిఫలంకూడా ఎక్కువగా పొందుతున్నారు. ప్రభుత్వ సంస్థలు, సహకార పరపతి సంఘాలు ఆయా సంవత్సరాలలో అందచేసిన సహాయం కూడా హెచ్చు భూములున్న వర్గాలకే అందినట్లు తెలుస్తున్నది. సదుపాయాలు లేకపోవటంవల్ల చిన్న రైతులకు ఉపాంత రైతులకు అభిలషణీయంగా వ్యవసాయం చేసే అవకాశం లేకపోవటం వల్ల తమ భూములను పెద్ద రైతులకు కౌలుకిచ్చి, వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు. దీనివల్ల పెట్టుబడిదారీ వ్యవసాయం అభివృద్ధి

BRAOU

చెంది ఆదాయ అసమానతలు మరింత పెరిగి వైషమ్యాలకు దారితీస్తున్నాయి. హరిత విప్లవం వల్ల సగటు ఉత్పత్తి పెరగటమే కాకుండా భూమి విలువకూడా పెరిగింది. ఫలితంగా భవిష్యత్తులో ఏర్పడబోయే కౌలుసంస్కరణలవల్ల భూమిని కోల్పోయే ప్రమాదం ఉందని భావించి కౌలుదార్లను తొలగిస్తున్నారు. మరోవైపు భూమి మీద భాటకాన్ని విపరీతంగా పెంచుతున్నారు. దీనిలో కౌలుదార్లకు రక్షణ కొరవడటంతోపాటు, ఆదాయాన్ని కూడా కోల్పోవాల్సి వస్తుంది. పైగా కొద్దోగొప్పో నూతన ఉత్పాదకాలను ఉపయోగించుకోవాలన్నా చిన్న కౌలుదార్లు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించాల్సి వస్తుంది. ఒకసారి వారి బారిన పడిన తర్వాత బయటపడటం చాలా కష్టమవుతుంది. పైగా కౌలు నిర్ణయాల విషయంలో సయితం భూస్వాములతో విరోధాలు తప్పనిసరి అవుతున్నాయి.

సమస్యను మరో కోణం నుంచి పరిశీలిద్దాం. భూస్వాముల ఆదాయాలు ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్నా శ్రామికుల వేతనాలను పెంచటానికి వారు విముఖత చూపటంతో వైషమ్యాలు పెరుగుతున్నాయి. ప్రణబ్ బర్ధన్ పరిశీలన ప్రకారం పంజాబ్, హర్యానాలో వ్యవసాయ కూలీల వాస్తవిక వేతనాలు తగ్గినట్లు వెల్లడయింది. టోబియాస్, బి. పార్థసారథి, ప్రభుత్వ విచారణ సంఘాలు వ్యవసాయ శ్రామికుల విచారణ సంఘాలు 1951, 1956 గ్రామ శ్రామికుల విచారణ సంఘాలు 1963-73 ప్రణాళికా సంఘం అభిప్రాయ ప్రకారం ద్రవ్యవేతనాలలో కొంతమేర పెరుగుదల ఉన్నప్పటికి వాస్తవ వేతనంలో పెరుగుదల లేదని వెల్లడయింది. అయితే నేడు ఈ పరిస్థితులలో కొంత మార్పు కనిపిస్తున్నది. హరిత విప్లవ ఫలితంగా వ్యవసాయదారుల ఆదాయాలు పెరగటంవల్ల శ్రామికులు కూడా హెచ్చు వేతనాన్ని డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా ఉన్నపుడు, శ్రామికుల కొరత ఎక్కువగా ఉన్నపుడు అధిక వేతనాల కోసం డిమాండ్ చేస్తున్నారు. పైగా ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలవల్ల కూడా గ్రామీణ శ్రామికుల్లో కొంత చైతన్యమేర్పడింది. ఫలితంగా వారికి బేరమాడే శక్తి పెరిగింది. వెట్టిచాకిరి నుంచి విముక్తి పోరాటం, అధిక వేతనాలను పొందటం ద్వారా తమ వర్గాల ప్రయోజనాలను పరిరక్షించుకోవటానికి శ్రామిక వర్గాలు అనుక్షణం పాటుపడుతుంటే, తరతరాలుగా చెలాయిస్తున్న తమ ఆధిపత్యాన్ని, శ్రామికవర్గంపై తమ పట్టుని కోల్పోవటం పట్ల భూస్వాములు ఆగ్రహంగా ఉండటం-ఫలితంగా ఇరువర్గాల మధ్య వైరిభావం, అశాంతి నానాటికి పెరుగుతున్నది. ఈ సందర్భంలో మాట్లాడుతూ ప్రముఖ ఆర్థికవేత్త డా. వి.కె.ఆర్.వి. రావు ఇలా చెప్పారు : హరిత విప్లవం ఆహారధాన్యాల ఉత్పత్తిని అధికం చేయటమేకాకుండా గ్రామీణ ఆదాయాలలో అసమానతల స్థాయిని పెంచింది. చాలా మంది రైతులు తమ కౌలుదారీ హోదాను పోగొట్టుకోవటం వల్ల గ్రామీణ ప్రాంతంలో సాంఘిక, ఆర్థిక అలజడులు, అశాంతి బయలుదేరాయి. కాబట్టి వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఉత్పత్తి ఒక్కటేకాదని, పంపిణీ కూడానని పేర్కొన్నారు. అందువల్ల సస్యవిప్లవంతోపాటు, సామాజిక న్యాయంపై ఆధారపడిన విప్లవం వస్తే తప్ప, ఈ హరిత విప్లవం ఎంతమాత్రం పచ్చగా ఉండబోదని ఆయన వ్యాఖ్యానించారు. పంటపంచుకునే కౌలుదార్లను, ఇతర కౌలుదార్లను పెద్దమొత్తంలో ఆపివేయకపోతే ఈ హరిత విప్లవం ఎర్రగా (Red) మారే అవకాశం ఉందని లాడెజిన్స్కీ అభిప్రాయం.

BRAOU

## 7.11.8 హరిత విప్లవం - విదేశీ మూలధన అభివృద్ధి – విదేశీ రుణభారం

హరిత విప్లవాలకవసరమైన నూతన ఉత్పాదకాలు మన దేశంలో లభ్యంకానందువల్ల అమెరికా, ఇంగ్లాండ్ మొదలైన దేశాలనుంచి దిగుమతి చేసుకోవాల్సిన ఆగత్యమేర్పడింది. ఫలితంగా ఆదేశాల బహుళజాతి సంస్థలు ముందుకువచ్చి మనకవసరమైన ఉత్పాదకాలను అందించటంతో వారికి కావలసిన మార్కెట్లను హరిత విప్లవం కల్పించగలిగింది. అసలు మనదేశంలో నూతన వ్యావసాయిక వ్యూహం ప్రారంభించటానికి కారణం ప్రపంచ

బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి, అమెరికా ప్రభుత్వ సూచనలే కారణమని చెప్పవచ్చు. నిజానికి 1964 ఆగస్టులో ప్రపంచబ్యాంకు తరపున ఏర్పాటయిన "భేల్" కమిటీ నివేదిక రూపొందించిన వ్యూహమే ఈ నూతన వ్యావసాయిక వ్యూహం. దీన్ని ప్రారంభించటానికి వివిధ దేశాలు, సంస్థలు, పలుమార్గలద్వారా - అంటే గ్రాంట్లు, రుణాలు, ఇతర మార్గాల ద్వారా - సహాయాన్ని అందించాయి. అంటే భవిష్యత్తులో ఈ సహాయాన్ని - వారికి ఉపయోగపడతాయనే ఉద్దేశంతోనే చేయటం జరిగింది. ఉదాహరణకు అమెరికన్ వాణిజ్యవర్గాలు విదేశీ సహాయం వల్ల వారికి ఒనగూడే ప్రయోజనాలు ఏరీతిలో ఉంటాయని ఆరోపిస్తున్నారో గమనించండి.

1. విదేశీ సహాయంవల్ల అమెరికన్ సరుకులకు, సర్వీసులకు గణనీయమైన తక్షణ మార్కెట్ లభిస్తుంది.
2. అమెరికన్ కంపెనీలకు నూతన దేశాంతర మార్కెట్ అభివృద్ధికి ప్రోత్సాహాన్నిస్తుంది.
3. అమెరికన్ కంపెనీలు సంపన్నవంతం కాగల స్వేచ్ఛావాణిజ్య వ్యవస్థలోకి ఆయాదేశాలు జాతీయార్థిక వ్యవస్థలను మలచటానికి ఈ సహాయం తోడ్పడుతుంది.

దీనికి తోడు విదేశాలు ఇచ్చే రుణాలు అనేక షరతులతో కూడి ఉంటాయనే విషయాన్ని విస్మరించటానికి వీలు లేదు. అంటే రుణాన్ని ఎవరు ఏవిధంగా ఎప్పుడు ఏయేరకంగా వినియోగించాలి అనే నిబంధనలతోనే ఇస్తారు. పైగా వారిచ్చే రుణాలన్నీ మనదేశంలో లభ్యంకానటువంటి ఉత్పాదకాలకోసం ఖర్చుచేసే విధంగా ముడిపెడతారు. ఫలితంగా వారి అమ్మకాలు, బహుళజాతిసంస్థల మూలధన అభివృద్ధికి సహాయపడతాయి. మూలధన సాంద్రిత యంత్రాలనుపయోగించటంవల్ల నిరుద్యోగిత పెరుగుతున్నది. రసాయనిక ఎరువులు దిగుమతి చేసుకోవటం వలన విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని కోల్పోవాల్సి వస్తుంది. వీటన్నిటికంటె ముఖ్యంగా ప్రపంచబ్యాంకు ఇతర దేశాలచ్చే సహాయం దేశంలో ఉండే ఆదాయ, అసమానతలను తగ్గించటానికి కొంచెమైనా ఉపయోగపడలేదు. ప్రపంచబ్యాంకు ఉద్దేశం వ్యవసాయ కార్యక్రమం ద్వారా ఆదాయ సంపదల పునః పంపిణీకాదు. ఉత్పాదకతను పెంచటం దాని ద్వారా అభివృద్ధి ప్రయోజనాలను సమానంగా పెంచటమేనని పేర్కొన్నారు. అంటే హరితవిప్లవం ఒకవైపు అసమానతలను పెంచటమే కాకుండా మరోవైపు బహుళ జాతి సంస్థలకు, విదేశీపెట్టుబడులకు అవకాశాలు కల్పించటం దాని ద్వారా వ్యవసాయ రంగంలో పెట్టుబడి దారీ విధానాన్ని ప్రోత్సహించి ఆధాయ అసమానతలు పెరగటానికి సహాయపడుతుందని భావించవచ్చు.

BRAOU

## 7.12 హరిత విప్లవం విజయవంతం కావటానికి కావలసిన అపేక్షితాలు

ఇంత వరకు హరిత విప్లవం అంటే ఏమిటి? దాని ప్రభావం వివిధ రంగాలపై ఎలా ఉన్నది దానిలోని బలహీనతలను చర్చించటం జరిగింది. అయితే ఇప్పుడు ఈ హరిత విప్లవ ఫలితాలు సక్రమంగా ఉండాలంటే తీసుకోవలసిన చర్యలను పరిశీలిద్దాం. ప్రముఖ ఆర్థికవేత్త యం.యస్. స్వామినాథన్ హరిత విప్లవ ఫలితాలు సక్రమంగా ఉండాలంటే దిగువ సూచించిన చర్యలను తీసుకోవాలని పేర్కొన్నారు. అవి:

1. అధిక దిగుబడి నిచ్చే వంగడాలు, క్రిమిసంహారక, సస్యరక్షణ మందులను కావలసినంతమేర వ్యవస్థాగతమైన సంస్థల ద్వారా సప్లయిచేయాలి.
2. అన్ని రకాల పంటలకు అధిక దిగుబడి విత్తనాలను అందచేయాలి. అందులోను ముఖ్యంగా నీటిపారుదల సౌకర్యాలు అవసరంలేని పంటలకు కావలసిన అధిక దిగుబడి విత్తనాలను అభివృద్ధిచేయాలి.
3. బహుళ పంటల కార్యక్రమంవల్ల తగ్గుతున్న భూసారాన్ని తిరిగి పెంపొందింపచేసుకునేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలి.

4. సన్నకారు, చిన్నకారు రైతులకు, ఉపాంతరైతులకు నూతన వ్యవసాయ ఉత్పాదకాలను అవసరమైనంత మేరకు తేలిక పద్ధతులలో పరపతి సమకూర్చాలి.

5. ముందు ఈ విప్లవం విజయవంతం కావాలంటే దేశంలో నీటి పారుదల సౌకర్యాలను బాగా అభివృద్ధి పరచాలి.

6. నూతన వ్యవసాయిక వ్యూహాలననుసరించటానికి అవసరమైన విద్యను, శిక్షణను, అవగాహనను పెంపొందింప చేయటానికి తగిన చర్యలు తీసుకోవాలి.

7. వ్యాపారస్తుల దోపిడీ నుంచి వ్యవసాయదారులకు రక్షణ కల్పించటానికి ప్రభుత్వం ధాన్యసేకరణ కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలి.

8. గ్రామీణ ప్రాంతాలలో రవాణా సౌకర్యాలను బాగా మెరుగుపరచాలి. తద్వారా పంటలను ధాన్యసేకరణ కేంద్రాలను మార్కెట్ కేంద్రాలకు తరలించుకోవటం సులభమవుతుంది.

స్వామినాథన్ సూచించిన పై అపేక్షితాలతో పాటు దిగువ సూచించిన చర్యలు కూడా అవసరమైనవే.

9. మార్కెటింగ్ సౌకర్యాలను, గిడ్డంగి సౌకర్యాలను అభివృద్ధి పరచాలి.

10. ధరల విధానం రైతులకు ప్రోత్సాహకరంగా ఉండేలా చూడాలి.

11. గ్రామీణ వ్యవసాయ కూలీల కనీస వేతనరేట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వాటిని సక్రమంగా నిర్ణయించి అమలు చేసేలా చూడాలి.

12. భూ సంస్కరణలు మొదలైన వ్యవస్థాపూర్వకమైన మార్పులను చిత్తశుద్ధితో అనుకున్న లక్ష్యాలమేర అనుకున్న విధంగా అమలుచేయాలి.

13. వ్యవసాయరంగంలో స్వయంపోషకత్వాన్ని సాధించాలి. వ్యవసాయ రంగానికి అవసరమైన ఉత్పాదకాలన్నింటిని దేశీయ పరిజ్ఞానంతో దేశంలోనే అభివృద్ధి చేసుకునే విధంగా పారిశ్రామికీకరణ జరగాలి.

## 7.13 ముగింపు

సంప్రదాయ వ్యవసాయపు సంకెళ్ళను ఛేదించి వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన పెనుమార్పులకు శ్రీకారం చుట్టింది హరితవిప్లవం. ఇంతకాలం భారతీయ రైతుల జనజీవన సరళిలో అంతర్భాగంగా ఉన్న వ్యవసాయరంగాన్ని వ్యాపార సరళిలోకి మార్చిందీ విప్లవం. ఈ విప్లవ ఫలితంగా నేడు రైతు వ్యవసాయాన్ని వాణిజ్య సరళిలోనే నిర్వహిస్తుండటం గమనార్హం. అయితే ఈ నూతన విప్లవ ఫలితాలు నీటిపారుదల సౌకర్యాలున్న శ్రీమంతులైన రైతుల అభ్యున్నతికే ఉపయోగపడ్డాయనేది నిర్వివిదాంశం. జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న సన్నకారు, ఉపాంతరైతులు ఈ నూతన వ్యావసాయిక వ్యూహపు ఫలితాలను పొందలేదని చెప్పటంలో అణుమాత్రం అతిశయోక్తి లేదు. ఫలితంగా ఆదాయాలలో అసమానతలు బాగా పెరిగాయి.

హరిత విప్లవంతోపాటు సాంఘిక న్యాయం జరగకుంటే హరిత విప్లవం ఏమాత్రం పచ్చగా ఉండదని వి.కె.ఆర్.వి. రావు చెప్పిన సంగతిని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బలహీనవర్గాలు

B R A O U

సన్నకారు రైతులకు నూతన ఉత్పాదితాలను, పరపతి సౌకర్యాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇతర సౌకర్యాలను అందచేయటం ద్వారా ఈ విప్లవాన్ని విజయవంతం చేయవచ్చు.

భారతదేశపు ఉజ్వల భవితకు ఆశాదీపం హరితవిప్లవం. దానిని విజయవంతం చేయటానికి ఆర్థిక వ్యవస్థలో ఉన్న లోపాలన్నింటిని సరిచేయాలి. వరి, గోధుమల వంగడాల విషయంలో తగినంత ప్రగతి సాధించిన తరవాత ఆరు, ఏడు పంచవర్ష ప్రణాళికలలో నూనెగింజలు, ప్రత్తి, జనుము, కాయధాన్యాల విత్తనాల విషయంలో అధికదిగుబడి వంగడాల సృష్టికి ప్రయత్నాలు జరిగాయి. వీటికి తగినట్లుగా సకాలంలో బలహీనవర్గాలకు, చిన్నకారు రైతులకు నూతన ఉత్పాదితాలను అందచేస్తే ఆశించిన ఫలితాలను పొందవచ్చు. మరిన్ని పంటలను ఇతోధికంగా ప్రోత్సహించేందుకు వాటిని మద్దతు ధరల పరిధిలోకి కూడా తీసుకొని రావటం జరిగింది. పైన పేర్కొన్న అంశాలను దృష్టిలో ఉంచుకొని విజయవంతంగా అమలుచేస్తే భారతదేశం ఆహారధాన్యాల విషయంలో స్వయం సమృద్ధి సాధించటమే కాకుండా వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసున్న ప్రధాన దేశాలలో ఒకటిగా రూపొందనున్నదనటంలో అతిశయోక్తిలేదు.

## 7.14 నమూనా పరీక్షా ప్రశ్నలు

**ఈ కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. హరిత విప్లవమంటే ఏమిటి? దానిలో ప్రధాన అంశాలేమిటి?
2. హరిత విప్లవం ప్రభావాలను చర్చించండి.
3. హరిత విప్లవం బలహీనతలను పేర్కొనండి.
4. ''హరిత విప్లవం కొన్ని ప్రాంతాలకు, కొన్ని పంటలకే పరిమితమైనది'' చర్చించండి.
5. హరిత విప్లవం ఆదాయ అసమానతలకు దారితీసింది - చర్చించండి.
6. హరిత విప్లవం విజయవంతం కావటానికి అవసరమైన అపేక్షితాలను పేర్కొనండి.
7. సాంద్ర వ్యవసాయ జిల్లాల కార్యక్రమాన్ని సమీక్షించండి.
8. నూతన వ్యావసాయిక వ్యూహంలోని ప్రధనా మార్పులను సూచించండి.
9. హరిత విప్లవం - వ్యవసాయోత్పత్తిపై ప్రభావాన్ని చర్చించండి.
10. హరిత విప్లవం పేదరికాన్ని, సాంఘిక అశాంతిని నిర్మూలించగలిగిందా?

## 7.15 చదవదగిన పుస్తకాలు


1. Bhalla G.S. (1974), Changing Agrarian Structure in India - A Study of the Impact of Green Revolution in Haryana.
2. Frankel, F.R. (1971) India's Green Revolution : Economic gains and Political Costs.
3. Hanumantha Rao (1975), Technical Change and Distribution of Gains in India Agriculture.


BRAOU

4. Soni R.N. (1992) Leading Issues in Agricultural Economics.

5. Bhatia, B.M. (1988) Indian Agriculture-A Policy Preceptive.

6. Farner B.H., Edited (1982) Green Revolution?

7. Government of India (1976) Report of the National Commission on Agriculture, Part V.

8. Government of India, Economic Survey (Various Issues)

9. Brown L.R. (1970) Seeds of Change, Over Sea Development Council.

10. Sen Bandheedas (1974) The Green Revolution in India : A Perspective

11. Economic and Political Weekly (Various Issues)

12. Indian Journal of Agricultural Economics (Various Issues) Bombay.

13. K.R. Chowdary, Green Revolution and Distribution of Gains in Indian Agriculture, Some Random notes Edited by Y.V. Krishna Rao & Others.

రచయిత
డా. బి. రాఘవులు నాయుడు

B R A O U

# భాగం - 8 : వ్యవసాయ ధరల విధానం

**విషయ క్రమం**


8.0 లక్ష్యాలు

8.1 పరిచయం

8.2 వర్తక నిబంధనలు-అర్థవివరణ

8.2.1 వర్తక నిబంధనల రకాలు - గణించే పద్ధతులు

8.2.2 వర్తక నిబంధనలపై వివిధ ఆర్థిక శాస్త్రవేత్తల మధ్య చర్చ.

8.3 వ్యవసాయ ఉత్పత్తుల పెరుగుదల ధోరణులు

8.4 ప్రధాన పంటల సప్లయ్ స్పందన

8.4.1 సప్లయ్ స్పందనపై జరిగిన వివిధ అధ్యయనాలు

8.5 ధరలననుసరించి విక్రయం కాగల మిగులు స్పందన

8.6 వ్యవసాయ ధరల విధానం - సేకరణ విధానం

8.7 ఆహార ధాన్యాల సేకరణ ధరల విధానం

8.7.1 వ్యవసాయ గరిష్ఠ ధరల విధానం

8.7.2 ప్రజా పంపిణీ వ్యవస్థ

8.7.3 ప్రజా పంపిణీ వ్యవస్థ - లోపాలు

8.8 ముగింపు

8.9 నమూనా పరీక్షా ప్రశ్నలు

8.10 చదవదగిన పుస్తకాలు


BRAOU

## 8.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివిన తరువాత మీరు :

- వ్యవసాయ ధరల విధానం, వ్యవసాయ పారిశ్రామిక రంగాల మధ్య ఉన్న ప్రాధాన్యతలు, వాటి మధ్య ఉన్న సంబంధాలు
- వర్తక నిబంధనల అర్థ వివరణ. దానిని గణించే పద్ధతులు దీనిపై వివిధ ఆర్థిక శాస్త్రవేత్తల మధ్య జరిగిన చర్చను విపులంగా తెలుసుకుంటారు.
- వ్యవసాయ ఉత్పత్తులలో పెరుగుదల ధోరణులను సమీక్షిస్తారు.
- ప్రధాన పంటలలో సప్లయ్ స్పందన ఎలా ఉందో వ్యవసాయ ఉత్పత్తుల, నిర్బంధ సేకరణ విధానం గురించి తెలుసుకుంటారు.
- ప్రజా పంపిణీ వ్యవస్థ - పనితీరు, దీని లోపాలను విపులంగా చర్చిస్తారు.

## 8.1 పరిచయం

అనాది నుంచి ప్రజలు ఆహార ధాన్యాల కోసం వ్యవసాయ రంగంపైననే ఆధారపడి జీవనోపాధిని సాగిస్తున్నారు వ్యవసాయ రంగంలో వృద్ధి రేటును, సాంకేతికాభివృద్ధిని, ఆధునికీకరణ సాధించడంతో వ్యవసాయ రంగం ముందడుగు వేస్తున్నది. దీనివల్ల ఉత్పత్తి, వినియోగ రంగాలలో మార్పులు సాధించాయి. కానీ వివిధ రంగాల మధ్య, ఆదాయ వర్గాల, వివిధ ప్రాంతాల మధ్య అసమానతలు పెరిగిపోయాయి.

పాశ్చాత్య దేశాలలో ప్రారంభ దశలోనే పారిశ్రామిక విప్లవం వచ్చింది. దీనిలో ఆయా దేశాల అభివృద్ధి ప్రక్రియలో పెట్టుబడిదారీ దేశాలుగా మారాయి. పెట్టుబడులు బాగా పెరిగాయి, ఈ వ్యవస్థలు మరింత ఆర్థిక పుష్టిని చేకూర్చుకుని వ్యవసాయం, పారిశ్రామిక రంగాలలో ఆధిపత్యాన్ని పెంచుకున్నాయి. అభివృద్ధి ప్రకియలో జరిగిన వృద్ధి రేటులు వాణిజ్యీకరణను ఆకర్షించాయి. ఫలితంగా రైతులలో వాణిజ్య చైతన్యం జరిగి వారు తమ కుటుంబ అవసరాలకే కాక, పంటను వినిమయం కోసం పండించి, అధిక లాభాలను సంపాదించేందుకు వ్యవసాయ మిగులు ఉత్పత్తిపై దృష్టి కేంద్రీకరించారు. దీనితో శ్రామికుల శక్తి కూడా వస్తూత్పత్తిలో భాగంగా మారింది. వ్యవసాయ రంగంలో ఫ్యూడల్‌సంబంధాలు విభిన్నమైనవి. వ్యవసాయ రంగంలో ఉన్న మిగులు జనాభా (Surplus Population) పారిశ్రామిక రంగానికి తరిగి పోయిందని ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త ఆర్థర్ డేవిస్ వివరించారు. వ్యవసాయ రంగంలో ప్రారంభ దశలో పెట్టుబడిదారీ సంబంధాలు అభివృద్ధి చెందుతున్నప్పుడు, ఆ రంగం నుంచి మిగులు జనాభా పారిశ్రామిక రంగానికి తరలిపోయింది. పారిశ్రామిక రంగం మరింత వృద్ధి చెందింది. దీనివల్ల పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి అయ్యే వస్తువులకు వ్యవసాయ రంగం నుంచి డిమాండ్ ఏర్పడుతుంది. పారిశ్రామిక రంగానికి వర్తక నిబంధనలు అనుకూలంగా ఏర్పడతాయి.

రెండో ప్రణాళికలో మహలనోబిస్ తన వృద్ధి నమూనాలో ఈ వ్యూహాన్ని వ్యవసాయం, పారిశ్రామికీకరణల మధ్య వర్తక నిబంధనల సంబంధాన్ని చర్చించారు.

1960 మధ్య కాలంలో, వ్యవసాయ రంగం క్రమంగా కరువు కాటకాలకు గురి అయింది. ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగాయి. విదేశీయ వర్తకంలో మారక ద్రవ్యపు సంక్షోభవం ఏర్పడింది. పెరుగుతున్న జనాభా ఆహారపు అవసరాల మేరకు వ్యవసాయ ఉత్పత్తులు పెంచవలసిన ఆవశ్యకత ఏర్పడింది. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించడానికి నూతన వ్యవసాయ పద్ధతుల (New Agricultural Production Techniques)ను అనుసరించి, దీనికి కావలసిన వ్యవసాయ పనిముట్లు, సాంకేతిక పరిజ్ఞానం, రసాయనిక ఎరువుల తయారీపై పారిశ్రామిక రంగంపై ఆధారపడవలసి వచ్చింది. అభివృద్ధి ప్రక్రియలో రోజురోజుకు వ్యవసాయరంగం ప్రాధాన్యతలలో మార్పులు వచ్చాయి. దీనితో పారిశ్రామిక రంగం ప్రాధాన్యత మరింతగా పెరిగింది.

ప్రపంచ వర్తకంలో వివిధ దేశాల మధ్య వర్తక సంబంధాలు ఏర్పడ్డాయి. వ్యవసాయ, పారిశ్రామిక వస్తువుల మధ్య పోటీ పెరిగింది. పారిశ్రామిక వస్తువులను ఉత్పత్తి చేసే దేశాలు, అంతర్జాతీయ వర్తకంలో వ్యవసాయ వస్తువులకు మార్పిడి (Exchange) చేస్తూ, ఎక్కువ లాభాలు పొందుతున్నాయి. ఏఏ దేశాలు పారిశ్రామిక వస్తువులను అధికంగా ఉత్పత్తి చేస్తున్నాయో, వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పాదకతల మధ్య తేడా వల్ల ఎక్కువ మిగులును (Surplus) సంపాదిస్తున్నారు.

ఈమధ్యకాలంలో అభివృద్ధిచెందుతున్న దేశాలు కూడా వ్యావసాయకాభివృద్ధి సాధించడంపైనే కాక, పారిశ్రామిక రంగంలో అధిక ఉత్పత్తులను సాధించి, అధికంగా విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాధించడంపై దృష్టి మళ్ళించాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు రంగాలు పరస్పరం సహకరించుకుని ఒక్కటిగా దేశాభివృద్ధికి కృషి చేయాలి. అందుకు వ్యవసాయ, పారిశ్రామిక రంగాల మధ్య వర్తక నిబంధనలు ఏర్పరచుకోవాలి. వ్యవసాయాభివృద్ధి అధికంగా సాధించే భాగంలో కృషి చేసిన రైతులకు ప్రోత్సాహకరమైన వ్యవసాయ ధరల విధానముఉండాలి. అప్పుడే వ్యవసాయ రంగానికి

BRAOU

అనుకూల వర్తక నిబంధనలు ఏర్పడగలవు. ఈ భాగంలో మనం ముందుగా వర్తక నిబంధనల అర్థవివరణ, దీనిని కొలిచే పద్ధతులు, వర్తక నిబంధనలపై వివిధ అర్థశాస్త్రవేత్తల మధ్య జరిగిన చర్చ, వ్యవసాయ రంగపు ఉత్పత్తుల ధోరణులు, సప్లయ్, డిమాండ్ స్పందన, వ్యవసాయ వస్తువుల సేకరణ ధరల విధానాలను పరిశీలిద్దాం.

## 8.2 వర్తక నిబంధనలు - అర్థ వివరణ

వ్యావసాయక, పారిశ్రామిక రంగాల మధ్య సహకారముండి, ఉమ్మడిగా పనిచేస్తూ దేశాభివృద్ధికి కృషి చేయవలసిన ఆవశ్యకత ఉందని ముందుగానే చెప్పుకోవాలి. వ్యవసాయ రంగ ఉత్పత్తులు పారిశ్రామిక రంగంలో ముడి సరుకులుగాను, వినియోగ వస్తువులుగాను, పారిశ్రామిక రంగంలో తయారైన వస్తువులు వ్యవసాయదారులకు వినియోగ వస్తువులుగా ఉపయోగింపబడతాయి. కాబట్టి ఈ రెండు రంగాల మధ్య వస్తు మార్పిడి ఎంతో అవసరం. ఈ రెండు రంగాల ఉత్పత్తుల వస్తువులు నిర్ణీత ధర వద్ద మార్చుకోవడాన్నే వాణిజ్యం లేదా వర్తకమంటారు. ఈ వస్తువుల విలువలు ధరల మార్పులు, వాతావరణ పరిస్థితులు, కాలం, స్థలం, ప్రాంతీయాభివృద్ధి స్థాయిలపై, ప్రభుత్వ విధానాలపై ఆధారపడతాయి. దీనిని బట్టి వస్తు మారక పరిణామం వర్తక స్థాయికి మారుతుంది. ఈ రెండు రంగాల మధ్య జరిగే వ్యాపార వ్యవహారాలకు కొన్ని పరిమితులుంటాయి. వీటినే వర్తక నిబంధనలు అంటారు. సాధారణంగా రెండు రంగాల మధ్య వస్తువుల మారకం అనుకూలమైన, ఆమోద యోగ్యమైన ఒప్పందాలు వర్తక నిబంధనలను తెలియజేస్తాయి. ఈ వర్తక నిబంధనలు కొన్ని సమయాలలో ఏ ఒక్క రంగానికి అనుకూలంగాను, మరికొన్ని సమయాలలో ప్రతికూలంగాను ఏర్పడవచ్చు. రెండు రంగాల మధ్య, రెండు వస్తువుల ధరల్లోని మార్పులకనుగుణంగా వర్తక నిబంధనలు ఆయా రంగాలకు అనుకూలంగాను, ప్రతికూలంగాను మారుతుంటాయి. ఉదాహరణకు, వ్యవసాయ వస్తువుల ధరలు ఒక నిర్దిష్ట సమయంలో పారిశ్రామిక వస్తువుల ధరలకన్న ఎక్కువ రేటులో పెరిగితే వర్తక నిబంధనలు వ్యవసాయ రంగానికి అనుకూలంగా ఉంటాయని చెప్పవచ్చు. లేదా వ్యవసాయ రంగ వస్తువుల ధరలు పారిశ్రామిక ధరల కన్నా తక్కువగా ఒక నిర్దిష్ట సమయంలో ఉంటే ప్రతికూలంగా ఉంటాయని చెబుతారు.

### 8.2.1 వర్తక నిబంధనల రకాలు - గణించే పద్ధతులు

1980 మధ్య కాలం నుంచి వర్తక నిబంధనలపై మన దేశంలో వివిధ ఆర్థిక శాస్త్రవేత్తల మధ్య చర్చ కొనసాగుతోంది. కొందరు వర్తక నిబంధనలు వ్యవసాయ రంగానికి అనుకూలంగా ఉన్నాయని పారిశ్రామిక రంగానికి లాభం చేకూరటంలేదని, మరి కొందరు పారిశ్రామిక రంగానికి వర్తక నిబంధనలు అనుకూలంగా ఉంటే వ్యవసాయ రంగం నష్టపోతుందని వాదనలున్నాయి. ఈ వాదనల మధ్య వర్తక నిబంధనలు ఏఏ రంగాలకు ప్రయోజనాన్ని చేకూర్చుతున్నాయో తెలుసుకోవాలంటే వర్తక నిబంధనలను శాస్త్రీయంగా కొలిచే పద్ధతి అనుసరించడమనే దానికి ఎంతో ఆవశ్యకత ఉంది. ఈ వర్తక నిబంధనలను వివిధ రకాలుగా కొలిచినప్పటికీ, మన దేశంలో మాత్రం రెండు పద్ధతులలో కొలుస్తున్నారు. మొదటి పద్ధతి నికర మారక వర్తక నిబంధనలు **(Net Barter Terms of Trade)** అంటారు.

వ్యవసాయదారులకు లభించిన ధరలు, వారు పారిశ్రామికులకు చెల్లించిన ధరల నిష్పత్తులు వ్యవసాయదారుల వర్తక నిబంధనలను సూచిస్తాయి. దీనిని నికర మారక వర్తక నిబంధనలు లేదా సాపేక్ష ధరల నిష్పత్తి అంటారు.

$$\text{వ్యవసాయదారుల వర్తక నిబంధనలు: } \frac{\text{వ్యవసాయ వస్తువుల ధరలు}}{\text{పారిశ్రామిక వస్తువుల ధరలు}}$$

ఈ ధరల నిష్పత్తి 1 కంటే ఎక్కువగా ఉంటే (అనుకూల వర్తక నిబంధనలు) వ్యవసాయ దారులకు లాభదాయకమైనది. 1 కంటే తక్కువగా ఉంటే ప్రతికూల వర్తక నిబంధనలు పారిశ్రామిక రంగానికి ప్రయోజనకరమైనవని చెప్పవచ్చు.

BRAOU

రెండు దేశాల మధ్య, వ్యవసాయ వస్తువుల, పారిశ్రామిక వస్తువుల ఒక నిర్దిష్ట ధరల వద్ద జరిగే ఎగుమతుల, దిగుమతుల పరిమాణాన్ని ఆశయ వర్తక నిబంధనలంటారు.

ఏ దేశమైతే వ్యవసాయ వస్తువుల ధరలు, పారిశ్రామిక వస్తువును ఉత్పత్తి చేసిన దానికన్నా ఎక్కువ ధర ఎగుమతి ద్వారా పొందితే వ్యవసాయ వస్తువులను ఉత్పత్తి చేసిన దానికి అనుకూల వర్తక నిబంధనలు ఎర్పడతాయి. ఏ దేశమైనా పారిశ్రామిక వస్తువులను ఉత్పత్తి చేసి, ఇతర దేశపు వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు ఎక్కువ ధర ఎగుమతిలో పారిశ్రామిక రంగపు దేశానికి అనుకూలంగా వర్తక నిబంధనలు ఏర్పడతాయి.

$$\text{ఆదాయ వర్తక నిబంధనలు} : \frac{\text{వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక రంగపు ఎగుమతి జరిగి పరిణామపు సూచిక}}{\text{ఎగుమతులు X దిగుమతులైన వస్తువులు}}$$

ఈ పద్ధతి ద్వారా కొలవడానికి అనేక అర్థ శాస్త్రవేత్తలు ప్రయత్నించారు. ప్రస్తుతానికి సాపేక్ష ధరల నిష్పత్తి భావాన్ని లెక్కలోకి తీసుకొంటున్నారు.

## 8.2.2 వర్తక నిబంధనలపై వివిధ ఆర్థిక శాస్త్రవేత్తల మధ్య చర్చ

వర్తక నిబంధనలపై ఎప్పటినుంచో వివిధ అర్థ శాస్త్రవేత్తల మధ్య వాదోపవాదాలు జరుగుతూ వస్తున్నాయి. వివిధ అర్థశాస్త్ర శాస్త్రవేత్తల వర్తక నిబంధనలను కొలవడంలో ఉపయోగించే పద్ధతులు తీసుకొన్న అంశంలోను, ధరల సూచికల పైన ఏకాభిప్రాయం లేదు - దీనిపై కొన్ని సంవత్సరాల కొద్దీ జరుగుతూ వస్తున్నాయి. తామర జాక్షి నళిని విటల్ ఒకవైపు, మరొక వైపు ఎ.ఎస్.కాహలాన్, డి.ఎస్.త్యాగికి మధ్య జరుగుతూ వచ్చాయి. అయినప్పటికీ వారికంటే ముందు కొందరు ఆర్థిక శాస్త్రవేత్తలు ఈ వర్తక నిబంధనలపై పరిశోధన జరిపారు.

వ్యవసాయ, పారిశ్రామిక వస్తువుల ధరల సాపేక్ష కదలిన మార్పును పరీక్షిస్తూ వర్తక నిబంధనల మదింపుకు మొట్టమొదటి సారిగా ధార్ అనే **(Dhar)** ఆర్థిక వేత్త 1968వ సంవత్సరంలో ప్రయత్నించారు. ఆర్థిక సలహాదారు నివేదిక (Report) నుంచి లభించిన దత్తాంశం ఆధారంగా (1952-53, 1964-65)లో టోకు ధరల (Wholesale Price) సూచి సంఖ్యలను ఉపయోగించి పరిశోధన జరిపారు. ఈ పరిశోధన కాలంలో వర్తక నిబంధనలు వ్యవసాయ రంగానికి అనుకూలంగా ఉన్నాయని నిరూపించారు.

తరువాత దంతవాలా **(Dantawala)** 1960-61, 1973-74వ సంవత్సరపు దత్తాంశాలను (Data) తీసుకొని అధ్యయనం చేశారు. చివరకు, వర్తక నిబంధనలు ఈ కాలంలో వ్యవసాయ రంగానికి అనుకూలంగా ఉన్నట్లు ధృవపరిచారు.

1977వ సంవత్సరంలో నికరమారక వర్తక నిబంధనలు (Net Barter Terms of Trade)ను ఉపయోగించి అశోక్ మిత్రా అధ్యయనం చేశారు. 1961-62వ సంవత్సరంను ఆధారంగా (Base Year) తీసుకుని, 1964-65, 1973-74వ సంవత్సరం మధ్యకాలంలో వర్తక నిబంధనలు వ్యవసాయ రంగానికి అనుకూలంగా ఏర్పడ్డాయని ఈ ఫలితంగా ధనవంతులైన వ్యవసాయదారులే లాభపడ్డారని, పారిశ్రామిక రంగానికి వర్తక నిబంధనలు ప్రతికూలత ఏర్పడిందని ఈ రంగాలు మాంద్య స్థితిని ఎదుర్కోవలసి వచ్చిందని అశోకమిత్రా వివరించారు.

1969లో తామరజాక్షి శాస్త్రీయ దృక్పథంలో వర్తక నిబంధనలపై పరిశోధన జరిపారు. ఆర్థిక సలహాదారుడనే నివేదిక అందించిన టోకు ధరల సూచనలను (Indices of Wholesale Prices) జాతీయ నమూనా సర్వే (National Sample Survey) వారు అందించిన వినియోగదారు వ్యయ ఆధారాలను (Weightage of Consumer Coot) లెక్కలోనికి తీసుకొన్నది. వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తుల రెండు రంగాల మధ్య జరిగే ఎగుమతుల, దిగుమతుల

BRAOU

నిష్పత్తులను ఉపయోగించి వర్తక నిబంధనలను లెక్కించారు. ఈమె విక్రయం కాగల మిగులు (Marketable Surplus) నికర మారక వర్తక నిబంధనలను అంచనా వేశారు. మొదటి రెండు ప్రణాళిక కాలంలో అంటే 1951-52, 1965-66లోను వర్తక నిబంధనలు వ్యవసాయ రంగానికి అనుకూలంగా ఏర్పడ్డాయి. నికర మారక వర్తక నిబంధనలు వ్యవసాయ రంగానికి 0.51 శాతం వార్షికంగా అనుకూలంగా ఉండగా, ఆదాయ వర్తక నిబంధనలు వార్షికంగా 3.4 శాతానికి పెరిగాయి. వ్యవసాయేతర రంగంలో అభివృద్ధి ఏర్పడినందువల్ల వ్యవసాయ రంగం లాభపడుతుందని చెప్పారు. పెరిగిన విక్రయం కాగల మిగులు వ్యవసాయ రంగాలలో ఏర్పడినందువల్ల పారిశ్రామిక రంగం వస్తువులకు డిమాండును సృష్టించింది.

1979వ సంవత్సరంలో వెంకటరామన్, ప్రహ్లాద్ చారీ కలిసి వర్తక నిబంధనలను గురించి అధ్యయనం చేశారు. 1960-61, 1973-74 మధ్యకాలంలో వ్యవసాయ రంగానికి వర్తక నిబంధనలు అనుకూలంగా ఏర్పడ్డాయని వీరు వాదించారు.

1983వ సంవత్సరంలో వివిధ అధ్యయనాలలో పరిమితమైన అంశాలను, సరైన భారాలను (Proper Weightages) ఉపయోగించలేదని కొహ్లాన్ (Kohlan), త్యాగి (Tyagi)లు విమర్శించారు. దీనిలో వివిధ ఆర్థిక శాస్త్రాల మధ్య వివాదం మొదలైంది. వీరు వర్తక నిబంధనలను మళ్ళీ నిర్మించారు. 1977-75వ సంవత్సరంలో వ్యవసాయ రంగానికి స్వల్పంగా ప్రతికూలంగా ఉన్నదని ధృవపరిచారు.

ఆ తరువాత 1986వ సంవత్సరంలో డిసెంబరు 8న ఢిల్లీలో జరిగిన ఎనిమిదో ప్రపంచ ఆర్థిక సదస్సు (8th World Economic Conference)లో డి.ఎస్.త్యాగి వర్తక నిబంధనలపై పరిశోధన వ్యాసాన్ని సమర్పించారు. ఈ వ్యాసం 1952-53, 1983-84 వరకున్న దత్తాంశాల ఆధారంగా జరిపారు. ఇతని అధ్యయనంలో కొన్ని గమనించదగిన ఫలితాలు (Findings) బయట పడ్డాయి. అవి :

1) 1952-53, 1963-64వ సంవత్సర మధ్యకాలంలో వ్యవసాయ రంగానికి వర్తక నిబంధనలు ప్రతికూలంగా ఏర్పడ్డాయి.

2) 1964-65, 1971-72 మధ్య కాలంలో వర్తకనిబంధనలు వ్యవసాయ రంగానికి అనుకూలంగా ఏర్పడ్డాయి.

3) 1978-76, 1983-84 మధ్య కాలంలో వర్తక నిబంధనలు వ్యవసాయ రంగానికి ప్రతికూలంగా ఏర్పడ్డాయి. కానీ ఈ కాలంలో వ్యవసాయ రంగానికి ప్రతికూలంగా వర్తక నిబంధనం ఏర్పడినప్పటికీ, 1952-53, 1963-64 మధ్య కాలంలో ఉన్న ప్రతికూలత తక్కువ స్థాయిలో ఉందని త్యాగి అభిప్రాయ పడ్డారు.

తరువాత 1987-88 వరుసగా నికరమారక వర్తక నిబంధన సవరిస్తూ పరిశోధనను తామరిజాక్షి మళ్ళీ సాగించారు. వర్తక నిబంధనలు 1961-63, 1973-74 మధ్య కాలం వార్షిక, చక్ర వృద్ధి రేటు (Annual Compound rate) 2.38 శాతం పెరిగింది. కానీ 1974-75, 1985-86 మధ్యకాలంలో వార్షిక చక్రవద్ధి రేటు (Annual Compound rate) 0.94 శాతానికి వర్తక నిబంధనలు పడిపోయాయి. వర్తక నిబంధనలలో పడిపోయిన వ్యవసాయ రంగంలో అధిక దిగుబడి వంగడాల, వ్యవసాయ పనిముట్లు, నీటి వనరుల విస్తీర్ణం, వ్యవసాయంలో అధిక పెట్టుబడులు మొదలైనవి. పూర్తిగా వర్తక నిబంధనలు తెలుసుకొనేందుకు పట్టిక 8.1ను గమనించగలరు.

BRAOU

## పట్టిక - 8.1: వ్యవసాయ, వ్యవసాయేతర రంగాల మధ్య వర్తక నిబంధనలు 1960-61 నుంచి 1982-83 వరకు

| సంవత్సరం | ఆహార ధాన్యాల, వస్తూత్పత్తుల సాపేక్ష ధరలు | వ్యవసాయ పారిశ్రామిక ధరల నిష్పత్తి | తామర జాక్షి అధ్యయనం | కొహలాన్, త్యాగిల అధ్యయనం |
|---|---|---|---|---|
| 1960-61 | 82.9 | 83.6 | 78.5 | - |
| 1961-62 | 80.4 | 84.2 | 79.1 | - |
| 1962-63 | 81.2 | 85.6 | 77.8 | - |
| 1963-64 | 83.9 | 92.7 | 76.5 | - |
| 1964-65 | 100.6 | 103.7 | 89.9 | - |
| 1965-66 | 100.3 | 114.3 | 96.7 | - |
| 1966-67 | 106.0 | 114.6 | 98.2 | 115.6 |
| 1968-69 | 104.7 | 106.4 | 98.7 | 101.8 |
| 1969-70 | 108.2 | - | - | - |
| 1970-71 | 100.0 | 100.0 | 100.0 | 100.0 |
| 1971-72 | 94.4 | 98.4 | 94.6 | 97.5 |
| 1972-73 | 98.0 | 108.8 | 97.2 | 103.6 |
| 1973-74 | 101.8 | 120.6 | 105.3 | 108.3 |
| 1974-75 | 116.0 | 108.8 | 102.3 | 99.3 |
| 1975-76 | 101.7 | 86.6 | 92.4 | 84.6 |
| 1976-77 | 87.2 | 90.4 | 90.9 | 89.3 |
| 1977-78 | 95.1 | 97.9 | 95.1 | 90.8 |
| 1978-79 | 96.2 | 84.6 | 91.0 | 85.4 |
| 1979-80 | 85.9 | 88.1 | 87.3 | 88.6 |
| 1980-81 | 84.4 | 86.2 | 81.6 | 87.5 |
| 1981-82 | 87.7 | 82.5 | 81.8 | - |
| 1982-83 | 91.5 | 82.4 | 83.4 | - |

మూలం : Misra & Puri " Indian Economy " Himalaya Publishing House.

BRAOU

పట్టిక - 8.2: అంతరరంగాల మధ్య వర్తక నిబంధనలు. 1951-52 నుండి 1987-88
(ఆధార సంవత్సరం 1978-88)

| సంవత్సరం | మొదటి ఉప కాలపరిధి | సంవత్సరం | రెండో ఉప కాలపరిధి |
|---|---|---|---|
| 1951-52 | 86.9 | 1974-75 | 112.4 |
| 1952-53 | 85.6 | 1925-76 | 101.5 |
| 1953-54 | 89.5 | 1976-77 | 99.9 |
| 1954-55 | 83.7 | 1977-78 | 104.5 |
| 1955.56 | 81.8 | 1978-79 | 100.0 |
| 1956-57 | 88.4 | 1979.80 | 95.9 |
| 1957-58 | 85.0 | 1980-81 | 89.7 |
| 1958-59 | 87.8 | 1981-82 | 89.9 |
| 1959-60 | 87.8 | 1982-83 | 91.7 |
| 1960-61 | 86.3 | 1983-84 | 97.0 |
| 1961-62 | 86.9 | 1984-85 | 97.0 |
| 1962-63 | 85.5 | 1985-86 | 91.6 |
| 1963-64 | 84.1 | 1986-87 | 91.1 |
| 1964-65 | 93.8 | 1987-88 | 98.5 |
| 1965-66 | 98.8 | | |
| 1966-67 | 106.2 | | |
| 1967-68 | 107.9 | | |
| 1968-69 | 100.4 | | |
| 1969-70 | 108.5 | | |
| 1970-71 | 109.9 | | |
| 1971-72 | 104.0 | | |
| 1972-73 | 106.8 | | |
| 1973-74 | 115.7 | | |

మూలం: R.Thamarajakshi "Inter-Sectoral Terms of Trade Revised" Economic and Political Weekly, March 31, 1990. Table 2. P.A - 49)

B R A O U

## 8.3 వ్యవసాయ ఉత్పత్తుల పెరుగుదల ధోరణులు

ఇంతవరకు వ్యవసాయ ధరల విధానంతో వర్తక నిబంధనలకున్న సంబంధాలను చర్చించాం. మనమిక్కడ స్వాతంత్ర్యం తరువాత వ్యవసాయ ఉత్పత్తులు ఎలా వున్నాయి. వీటి ఉత్పత్తుల పెరుగుదల వివిధ రాష్ట్రాలలో ఎలా వుండేది, వ్యవసాయ ఉత్పత్తుల పెరుగుదలకు ధరల పెరుగుదలకు, మధ్య ఉన్న సంబంధంగురించి చర్చించడమైంది.

స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే, భారత ప్రభుత్వం వ్యవసాయాభివృద్ధి సాధించాలని అనేక వ్యూహాలను అనుసరించింది. అనాది కాలం నుంచి నేటి వరకు జనాభాలో సుమారు 70 శాతం మంది కన్నా ఎక్కువగానే వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. అత్యధిక జనాభా ఆహారపు అవసరాలను తీర్చే నిమిత్తం ప్రణాళిక ప్రారంభంలో వ్యవసాయాభివృద్ధిని ముఖ్య లక్ష్యంగా ప్రభుత్వం భావించింది.

మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో సంస్థాపరమైన మార్పులు, వ్యవసాయ సంస్కరణలతో పాటు నీటి పారుదల అవసరాలను విస్తృత పర్చడం వంటి వ్యూహాలపై ప్రభుత్వం దృష్టి మళ్ళించింది. ఈ ప్రయత్నాల ఫలితంగా భూ సంస్కరణల వల్ల సాధించిన అభివృద్ధి ఆశాజనకంగా లేక పోయినా జమీందారీ పద్ధతి, మధ్యవర్తులను రద్దు పర్చడంతో అభ్యుదయ మార్గం ఏర్పడింది. నేటి సేద్యపు విస్తీర్ణంలో 40 శాతం వ్యవసాయ సంస్కరణలో వచ్చిన మార్పుని మనం గుర్తించాలి. కౌలుదారీ సంస్కరణలు, భూకమతాలపై గరిష్ఠ పరిమితి చట్టాల విధింపు అమలు తృప్తికరంగా లేక పోయినా వ్యవసాయాభివృద్ధికి సంస్థాపరమైన మార్పులు సాధించామని చెప్పవచ్చు.

జమిందారీ పద్ధతి రద్దు వల్ల కౌలుదారీ చట్టం అమలు వల్ల పెద్ద రైతులకు, పెద్ద తరహా కౌలుదార్లకే ప్రయోజనం చేకూరింది. భూకమతాలపై గరిష్ఠ పరిమితి చట్టం విధించడంలోను, మిగులు భూముల పంపిణీలలోను ఏ విధమైన మార్పులు లేవు. ఈ కాలంలో సహకార సంస్థలను అభివృద్ధి పరచడానికి ప్రయత్నాలు జరిగాయి. మొదటి పంచవర్ష ప్రణాళిక చివరకు 2 మిలియన్ల వ్యవసాయ సహకార సంస్థలు ఏర్పడ్డాయి. ఇందులో 18 శాతం సంఘాలు పరపతి సంఘాలనే చెప్పాలి.

రెండో పంచవర్ష ప్రణాళికలో ఉమ్మడి సహకార ప్రాతిపదికగా సామాజికాభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనివల్ల 300 మిలియన్ల గ్రామీణ ప్రజలకు ప్రయోజనం చేకూరింది. ఈ ప్రణాళికలో భారీ పరిశ్రమలను అభివృద్ధి పరచడానికి తగిన వ్యూహాన్ని అనుసరించారు. కాని ఈ మేరకు వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక రంగపు అభివృద్ధికి వనరుల తరలింపు జరగలేదని దంతవాలా (1986), చక్రవర్తి (1987) వారి పరిశోధనలో నిరూపించారు. ఈ మధ్య కాలంలో వ్యవసాయ రంగంలో నీటి వసతులు, భూ విస్తీర్ణం పెరిగాయి.

ఈ కాలంలో వ్యవసాయాభివృద్ధిని దోహదపర్చేందుకు "అనుకూల ధరల విధానం ఒక శక్తిమంతమైన ఆయుధంగా వెలువడింది. దీనితో వ్యవసాయ రంగంలో ఆధునికీకరణ, నూతన వంగడాల అన్వేషణ, రసాయనిక ఎరువులు, అధిక దిగుబడి వంగడాలవాడకం మొదలయినవి వ్యవసాయాభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహించాయి. దీనితో మన దేశంలో పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాలలో వివిధ వ్యావసాయక పరిజ్ఞానాన్ని అన్వయించి, అధిక దిగుబడి సాధించారు.

మూడో పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో అభివృద్ధి శీఘ్రంగా సాధించేందుకు నూతన వంగడాలను ప్రవేశ పెట్టడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించేందుకు ఆధునికీకరణ ప్రవేశ పెట్టారు. వివిధ ప్రణాళికల కాలంలో వ్యవసాయ ఉత్పత్తుల పెరుగుదలను మనమిక్కడ గమనించవలసి ఉంది.

పట్టిక 8.3 లోని వ్యవసాయ ఉత్పత్తుల పెరుగుదల రేట్లను రెండుగా విభజించవచ్చు. 1950-51 నుంచి 1961-66 వరకున్న కాలాన్ని "హరిత విప్లవపు ముందు కాలంగా భావించాలి. 1966-67 నుంచి 1993-94 వరకున్న కాలాన్ని 'హరిత విప్లవ కాలంగా' చెప్పాలి. మొత్తం వ్యవసాయ ఉత్పత్తులను ఆహార ధాన్యాలు (Food Grains)గాను,

పట్టిక - 8.3 : వ్యవసాయ ఉత్పత్తులు: 1950-51 నుంచి 1993-94 వరకు (మిలియన్ల యూనిట్)

| వరుస క్రమం | పంట పేరు | యూనిట్ | హరిత విప్లవానికి ముందు కాలం | | | | హరిత విప్లవ కాలం (1966 - 1993-94) | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | 1950-51 | మొదటి ప. ప్రణాళిక (1951-56) | రెండో ప. ప్రణాళిక (1956-61) | మూడో ప. ప్రణాళిక (1960-66) | వార్షిక ప్రణాళికలు (1966-69) | నాలుగో ప. ప్రణాళిక (1969-74) | ఐదవ ప. ప్రణాళిక (1974-79) | ఆరవ ప. ప్రణాళిక (1980-85) | ఏడో ప. ప్రణాళిక (1980-90) | 1992-93 | 1993-94 |
| 1. | వరి | టన్నులు | 25.0 | 30.8 | 35.1 | 35.9 | 41.8 | 47.3 | 54.5 | 65.1 | 72.9 | 79.0 | |
| 2. | గోధుమ | టన్నులు | 6.4 | 7.9 | 9.7 | 11.1 | 15.5 | 25.4 | 29.8 | 41.2 | 48.3 | 57.2 | 59.1 |
| 3. | జొన్న | ,, | 5.5 | 7.5 | 8.7 | 8.8 | 9.7 | 8.3 | 10.8 | 11.3 | 10.9 | 12.8 | 11.5 |
| 4. | సజ్జ | ,, | 2.6 | 3.4 | 3.4 | 3.9 | 4.5 | 6.0 | 5.0 | 6.0 | 5.2 | 8.9 | 5.0 |
| 5. | మొక్కజొన్న | ,, | 1.7 | 2.7 | 3.6 | 4.6 | 5.6 | 6.1 | 6.3 | 7.3 | 7.6 | 10.0 | 9.5 |
| 6. | ఇతర ఆహార ధాన్యాలు | ,, | 6.1 | 6.6 | 6.5 | 6.3 | 6.2 | 6.4 | 7.1 | 6.0 | 5.4 | 4.8 | 4.9 |
| 7. | పప్పు ధాన్యాలు | ,, | 8.4 | 10.1 | 11.7 | 11.1 | 10.3 | 10.9 | 11.7 | 11.8 | 12.5 | 12.8 | 13.1 |
| 8. | మొత్తం ఆహార ధాన్యాలు | ,, | 6.2 | 5.5 | 6.7 | 7.3 | 7.2 | 8.3 | 8.9 | 11.4 | 13.9 | 20.1 | 21.5 |
| 9. | నూనె గింజలు | ,, | 6.2 | 5.5 | 6.7 | 7.3 | 7.2 | 8.3 | 8.9 | 11.4 | 13.9 | 20.1 | 21.5 |
| 10. | చెరకు | ,, | 57.1 | 55.3 | 80.3 | 109.2 | 104.3 | 128.1 | 153.3 | 14.9 | 196.4 | 228.0 | 227.1 |
| 11. | ప్రత్తి | బేళ్ళు | 3.0 | 3.9 | 4.8 | 5.4 | 5.5 | 5.9 | 6.8 | 7.5 | 8.4 | 11.4 | 10.7 |
| 12. | జనుము | బేళ్ళు | 3.3 | 3.9 | 4.4 | 5.7 | 4.9 | 5.5 | 5.2 | 6.4 | 8.9 | 7.5 | 7.4 |

మూలం: Misra and Puri ""Indian Economy" Himalaya Publishing House 1993.

ఆహారేతర ధాన్యాలు (Non - Food Grains) గాను విభజించవచ్చు. ఆహార ధాన్యాలంటే వరి (Rice), గోధుమ (Wheat) వంటివి. ఆహారేతర ధాన్యాలంటే నూనె గింజలు, చెరకు వంటి పంటలు హరిత విప్లవ కాలంలో గోధుమ పంట ఉత్పత్తి బాగా పెరిగింది. జొన్న, సజ్జ, మొక్కజొన్న వంటి పంటల ఉత్పత్తుల పెరుగుదలలో మాత్రం ఒడిదుడుకులు ఉన్నట్లు తెలుస్తుంది. కాని వరి పంట విషయంలో కొన్ని సంవత్సరాలలో తప్ప మిగిలిన అన్ని కాలాల్లో క్రమంగా ఉత్పత్తులు పెరుగుతూ వచ్చాయి.

ఇక ఆహారేతర ధాన్యాల ఉత్పత్తుల పెరుగుదలను గమనిస్తే నూనె గింజలు, ప్రత్తి, జనుము వంటి పంటలు రెండు కాలాల్లోను అభివృద్ధి సాధించలేదు. కాని వీటి పెరుగుదల మాత్రం నెమ్మదిగా సాగింది. చివరి కొన్ని సంవత్సరాల కాలంలో నూనెగింజల ఉత్పత్తి బాగా పెరిగింది. ఉదాహరణకు 1987-88వ సం॥లో 12.7 మిలియన్ల టన్నుల నూనె గింజల ఉత్పత్తి జరగగా, 1988-89వ సంవత్సరం నాటికి 18.0 మిలియన్ టన్నులకు పెరిగింది. ఇంకా 1990-91 నాటికి ఈ ఉత్పత్తి 18.6 మిలియన్ల టన్నులకు పెరిగింది. 1993-94 నాటికి ఈ నూనె గింజల ఉత్పత్తి 21.5 మిలియన్ల టన్నుల వరకు ఉంది.

ఇక ప్రత్తి ఏడో ప్రణాళికలో 8.4 మిలియన్ల బేళ్ళు ఉత్పత్తి ఉండగా (సరాసరి వార్షిక విలువలలో) 1991-92 నాటికి 9.7 మిలియన్ బేళ్ళకు పెరిగి, 1993-94లో 1.7 మిలియన్ల బేళ్ళకు పెరిగింది. ఇక చెరకు పంట ఉత్పత్తి మాత్రం 1950-51 నుంచి 1993-94వ సంవత్సరం వరకు పెరుగుదల క్రమంగా ఉంది.

**పట్టిక - 8.4 : ప్రధాన పంటల తలసరి హెక్టరు దిగుబడి**

| పంటలు | 1950-51 | 1960-61 | 1971-72 | 1985-86 | 1992-93 | 1993-94 |
|---|---|---|---|---|---|---|
| 1. వరి | 668 | 1,013 | 1,141 | 1,552 | 1,744 | 1,879 |
| 2. గోధుమ | 655 | 851 | 1,380 | 2,046 | 2,327 | 2,373 |
| 3. జొన్న | 353 | 533 | 460 | 633 | 982 | 894 |
| 4. సజ్జ | 288 | 286 | 452 | 344 | 836 | 527 |
| 5. మొక్కజొన్న | 547 | 926 | 900 | 1,146 | 1,676 | 1,583 |
| 6. పప్పు ధాన్యాలు | 441 | 539 | 501 | 547 | 573 | 584 |
| **మొత్తం ఆహార ధాన్యాలు** | **552** | **710** | **858** | **1,175** | **1,457** | **1,487** |
| 7. నూనె గింజలు | 481 | 507 | 546 | 570 | 797 | 801 |
| 8. ప్రత్తి | 88 | 125 | 151 | 197 | 257 | 248 |
| 9. జనుము | 1,044 | 1,183 | 1,255 | 1,710 | 1,857 | 1,907 |

మూలం: Misra and Puri, "Indian Economy", Himalaya Publishing House, 1995.

B R A O U

పట్టిక 8.4 లో మొత్తం ఉత్పత్తులను నాలుగు దశాబ్దాలలో తలసరి హెక్టర్ దిగుబడులను తెలుపుతుంది. ఒక హెక్టర్ దిగుబడి ఆహార ధాన్యాల విషయంలో 1950-51లో 552 కేజీలుండగా 1993-94వ సంవత్సరానికి 1,487 కేజీలకు

పెరిగింది. అంటే సుమారు 21/2 వంతులు ఉత్పత్తి నాలుగు దశాబ్దాల కాలంలో పెరిగిందని చెప్పవచ్చు. 1950-51వ సంవత్సరంలో గోధుమ పంట ఉత్పత్తి ఒక హెక్టారుకు 655 కేజీలు ఉండగా 1993-94కు వచ్చే సరికి 2,373 కేజీలకు పెరిగి ఎంతో అధిక దిగుబడిని సాధించింది. పట్టిక 8.5 మొత్తం పంటల కింద ఉన్న విస్తీర్ణంలో ఆహార, ఆహారేతర ధాన్యాలలో అధిక దిగుబడి వంగడాల కింద వున్న విస్తీర్ణం వివిధ రాష్ట్రాలలో ఎలా ఉందో చూద్దాం.

**పట్టిక - 8.5 : రాష్ట్రాల వారీగా ఆహార, ఆహారేతర ధాన్యాం కింది విస్తీర్ణం (శాతాలలో)**

| క్రమ సం | రాష్ట్రం | 1971-72 | 1984-85 | 1971-72 | 1984-85 | 1971-72 | 1984-85 |
|---|---|---|---|---|---|---|---|
| 1. | ఉత్తరప్రదేశ్ | 15.8 | 15.4 | 77.9 | 81.7 | 22.1 | 18.3 |
| 2. | మధ్యప్రదేశ్ | 12.7 | 12.7 | 85.4 | 55.7 | 14.6 | 44.3 |
| 3. | మహారాష్ట్ర | 10.6 | 11.9 | 73.4 | 71.3 | 26.6 | 28.7 |
| 4. | రాజస్థాన్ | 10.0 | 9.6 | 80.5 | 72.7 | 19.5 | 27.8 |
| 5. | ఆంధ్ర ప్రదేశ్ | 7.7 | 6.9 | 71.8 | 69.1 | 28.2 | 30.9 |
| 6. | బీహార్ | 6.7 | 6.1 | 71.3 | 67.5 | 28.7 | 32.3 |
| 8. | గుజరాత్ | 5.8 | 5.6 | 54.1 | 51.4 | 45.9 | 48.6 |
| 9. | పశ్చిమ బెంగాల్ | 4.5 | 4.4 | 87.9 | 83.3 | 12.1 | 6.7 |
| 10. | ఒరిస్సా | 4.2 | 5.0 | 91.1 | 83.1 | 8.9 | 16.7 |
| 11. | పంజాబ్ | 3.1 | 3.0 | 85.7 | 78.6 | 14.3 | 21.4 |
| 12. | తమిళనాడు | 4.6 | 4.4 | 71.6 | 68.8 | 28.4 | 31.2 |
| 13. | హర్యాన | 2.9 | 3.0 | 85.7 | 78.6 | 14.3 | 21.4 |
| 14. | కేరళ | 1.5 | 1.2 | 39.7 | 38.1 | 60.3 | 61.9 |
| 15. | హిమాచల్ ప్రదేశ్ | 0.6 | 0.4 | 94.2 | 95.4 | 5.8 | 4.6 |
| 16. | జమ్ము కాశ్మీర్ | 0.5 | 0.6 | 95.1 | 92.3 | 4.9 | 7.5 |
| 17. | త్రిపుర | 0.2 | 0.4 | 87.5 | 87.1 | 12.5 | 12.9 |
| 18. | మణిపూర్ | 0.1 | 0.2 | 100.0 | 89.5 | - | 10.5 |
| 19. | మేఘాలయ | 0.1 | 0.1 | 70.6 | 61.9 | 29.4 | 38.1 |
| 20. | నాగాలాండ్ | - | 0.1 | 100.0 | 93.3 | - | 6.7 |

మూలం: (CMIE) 1987 Centre for Monitoring Indian Economy)

BRAOU

పట్టిక 8.5ని పరిశీలిస్తే ఎన్నో ఆశ్చర్యం కలిగించే ఫలితాలు బయటకు వస్తాయి. ఉత్తర ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌వంటి రాష్ట్రాలు తప్ప మిగిలిన అన్ని రాష్ట్రాలు హరితవిప్లవ కాలంలో ఆహార ధాన్యాల కింద ఉన్న భూ విస్తీర్ణంలో తగిన ఆహారేతర ధాన్యాలు పండించడానికి ఆయా రాష్ట్రాల రైతులు ముందుకు వస్తున్నారని గమనించవచ్చు. పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాలు, మధ్యప్రదేశ్ లలో 1971-72లో ఆహార ధాన్యాల పంటల కింద ఎక్కువ భూమి

సాగులో ఉండేది. 1984-85 సంవత్సరం నాటికి పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాలలో ఆహారేతర ధాన్యాలను పండించడానికి ఎక్కువ విస్తీర్ణం కేటాయించారు. మధ్యప్రదేశ్‌లలో 1971-72లో ఆహారధాన్యాల పంటల కింద వున్న విస్తీర్ణం 85.4 శాతం ఉండగా, 1984-85 సంవత్సరం నాటికి 55.7నకు పడిపోయింది. అదే ఆహారేతర ధాన్యాల పంటల కింద వున్న విస్తీర్ణం 1971-72లో 14.6 శాతం ఉండగా 1984-85 నాటికి ఈ విస్తీర్ణం 44.3 శాతానికి పెరిగింది.

గుజరాత్ లలో ఆహార ధాన్యాల పంటల కింద విస్తీర్ణం 1971-72లో 54.1 శాతముండగా, 1984,85 నాటికి 51.4 శాతానికి పడిపోయింది. అదే ఆహారేతర ధాన్యాల పంటల కింద విస్తీర్ణం 1971-72లో 45.9 శాతం వున్నది. 1984-85 నాటికి 48.6 శాతానికి పెరిగింది. ఇది స్వల్పమైన మార్పే అని చెప్పవచ్చు.

ఆంధ్రప్రదేశ్, బీహార్, హిమాచల్ ప్రదేశ్, త్రిపుర వంటి రాష్ట్రాలలో ఆహార ధాన్యాల కింది భూవిస్తీర్ణంలో చెప్పుకోదగ్గ మార్పులు జరగలేదు.

మణిపూర్, నాగాలాండ్ రాష్ట్రాలలో ఇప్పుడిప్పుడే అధిక దిగుబడి వంగడాలను వాడటంలో మెళకువ, శ్రద్ధ చూపుతున్నట్లుగా తెలుస్తున్నది.

పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాలలో వ్యవసాయ పరపతి సేవలు, మార్కెట్ సేవలు అందుబాటు అవుతున్నందున రైతులు అధిక లాభాలు పొందేందుకు ఆహార ధాన్యాలకన్నా ఆహారేతర ధాన్యాలను ఎక్కువ పండిస్తున్నారు.

## 8.4 ప్రధాన పంటల సప్లయ్ స్పందన

వ్యవసాయ రంగంలో అనుకూల ధరల విధానం (Positive Price Position) అమలు జరిగితే ఉత్పత్తుల స్థాయి పెరిగుతుంది. ఈ ధరల విధానం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని, వనరులను రైతు తనకున్న అవసరాల మధ్య కేటాయించుకొని, అధిక లాభాలు సాధించడానికి రైతులకు మార్గదర్శకంగా పనిచేస్తుంది. అప్పుడే ధరలననుసరిస్తూ సరైన దిశలో (Director) సప్లయ్ స్పందన ఏర్పడుతుంది. ఈ ధరల విధానం రైతులకు దిక్సూచిగా పనిచేస్తూ, వ్యవసాయ రంగంలో లాభదాయకమైన పంటలను పండించేందుకు మార్గాన్ని సులభతరం చేస్తుంది. మార్కెట్‌లో ఉన్న ధరల పెరుగుదలను దృష్టిలో ఉంచుకొంటూ రైతులు ఏఏ పంటలను ఎంత పరిమాణంలో పండించాలి, వీటికింద ఎంత విస్తీర్ణ ఉండాలి, ఏమేరకు విక్రయం కాగల మిగులు (Marketable Surplus) ఉండాలి. ఏఏ పంటలను ఏఏ పంటలతో సమ్మేళన చేయాలి. (Crops Mixing) అనే వివిధ నిర్ణయాలన్ని ధరలననుసరించి సప్లయ్ స్పందనపై ఆధారపడి ఉంటాయి. పైన చెప్పినవే కాక, సాధించవలసిన ఆదాయాలు, ధరేతర అంశాలు (Non-price factors) వంటివి కూడా ఈ సప్లయ్ స్పందనలో ప్రాధాన్యం వహిస్తాయి.

ధరల ననుసరించి రైతులు ఎంత మేరకు వ్యక్తిగత పంటల విస్తీర్ణంపై మనదేశంలో వివిధ చోట్ల కొన్ని అధ్యయనాలు జరిగాయి. కానీ ఈ సప్లయ్ స్పందన ప్రాంతానికి, ప్రాంతానికి పంటలకు, పంటలకు ప్రజలలో వర్గాలవారు వర్గాలకు మధ్య మారుతూ ఉంటుంది.

అనాది నుంచి మన దేశంలో రైతులు సాంప్రదాయకమైన వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. తన కుటుంబ అవసరాల మేరకు పంటలు పండించుకొంటారు. వీరికి లాభాలు పొందాలనే అభిమతం ఉండేది కాదు. నేటి రైతులలో వీరి ఆలోచనలో పూర్తి మార్పు వచ్చింది. నేడు చిన్నకారు రైతులు కూడా వారి జీవనోపాధికి ఉత్పత్తి చేయడమే కాక, లాభదాయకమైన పంటలు పండించి, అధికంగా లాభాలను పొందాలని భావిస్తున్నారు. నేడు వ్యవసాయ రంగంలో వారి పంటలకు వినిమయ సంబంధాలు లేకుండా ఏ రైతులు ఉత్పత్తి చేపట్టడం లేదని చెప్పవచ్చు. (భాదురీ భరద్వాజ్ 1985).

BRAOU

నేటి ఆర్థిక వ్యవస్థలో వ్యాపారం రవాణా సౌకర్యాలు బాగా పెరిగాయి. ప్రసార సాధనాలను విస్తృత పర్చడంలో ప్రభుత్వ పాత్ర మరింత పెరిగింది. దీనితో రైతులలో వివిధ పంటల ధరలపై సరైన సమాచారం అందుబాటులోకి వస్తున్నది. కాబట్టి వ్యవసాయ రంగంలో మూల ధన పెట్టుబడులు బాగా పెరిగాయి. వ్యవసాయ ఉత్పత్తుల సమాచారంపై మార్కెట్‌లో వివిధస్థాయిలలో (Different Levels of Market) అనుబంధాలు (Linkages) ఏర్పడ్డాయి. దీనివల్ల వివిధ ఉత్పత్తి దారుల మధ్య పోటీ ఏర్పడింది. కాని ఇదే స్థాయిలో భూమి అభివృద్ధి శ్రామిక శక్తులు, పరపతి మార్కెట్‌లో కావలసినంత మేరకు వృద్ధిలేక వెనకబడిపోయాయనే భరద్వాజ్ (1986) అభిప్రాయం.

రానురాను రైతులు వాణిజ్య పంటలు పండించడానికి మొగ్గు చూపుతున్నారు. అధిక లాభాలను సాధించారు. కాని ఈ అభివృద్ధి ఒకే విధంగా లేక వివిధ ప్రాంతాల మధ్య, వివిధ రైతుల మధ్య వర్గాల భేదా, అసమానతలను ఏర్పడడానికి దారితీసింది. మార్కెట్లో ధరలను బట్టి రైతులు వారి ఉత్పత్తుల స్థాయిలను సర్దుబాటు చేసుకుంటూ పెట్టుబడి నిర్ణయాలలో మార్పులు చేస్తూ ఉంటారు.

## 8.4.1 సప్లయ్ స్పందనపై జరిగిన వివిధ అధ్యయనాలు

మనదేశంలో వలస కాలంలో ఉన్న దత్తాంశాల ఆధారంగా (1900-1939) ప్రథమంగా నారాయణ్ (1957) అధ్యయనం చేశారు. ధరల ప్రభావాన్ని (Price Impact) గణించేందుకు మొత్తం ఆరు పంటల కింద ఉన్న విస్తీర్ణాన్ని లెక్కలోకి తీసుకొన్నారు. ఆహార ధాన్యాలలో వరి, గోధుమ పంటను, పారిశ్రామిక వస్తువుల (Industrial Commodities)లో పత్తి, జనుమును, ప్రధానమైన నూనె గింజల (Oil Seeds)లో వేరు శనగను, ప్రధాన వాణిజ్య పంటల (Commercial Crops)లో చెరకును ఎంపిక చేశాడు. రైతులు ధరలకు స్పందన లాభదాయకమైన పంటలను ఎంపిక చేసి, వారి ఉత్పత్తులను పెంచడానికి రైతులు ముందుకు వస్తారనే వాదనను తన అధ్యయనం ద్వారా రుజువు చేశాడు. ఇంకా ఇతని అధ్యయనంలో రెండు విషయాలు బయలు పడ్డాయి. ధరల స్పందన ప్రకారంగా విస్తీర్ణంలో వాణిజ్య పంటల విస్తీర్ణంలో ఎందుకు తేడా ఏర్పడుతుందనేది. ఈ రెండు అంశాలు ధరల కన్నా ధరేతర కారకాలు ప్రభావితం చేస్తున్నాయని ఈ అధ్యయనం తెలుపుతుంది.

ఒకవేళ వ్యవసాయదారులు సాంప్రదాయక వ్యవసాయ విధానాలపై ఆధారపడి ఉంటే భూమి భౌతిక పరిస్థితులు మాత్రమే కాక, సాంకేతిక పరిస్థితులు, కుటుంబ కమతాలపై ఆధారపడి నిర్ణయాలు తీసుకొంటాడు. దీనికి కొన్ని సాక్ష్యాలున్నాయి. వాణిజ్యపంటల విషయంలో ఉత్పత్తి దారు సాధ్యమైనంత వరకు ధరలననుసరించి పంట విస్తీర్ణం పెంచుతాడు. అదే ఆహార ధాన్యాల విషయాలలోనైతే, వర్షపాతంపై ఆధారపడి పంటల సహారా కేటాయింపులు లెక్కలోకి తీసుకొంటాడు. ఎప్పుడైతే మార్కెట్‌లో ఆహార ధాన్యాలు, వాణిజ్య పంటలతో ధర ప్రభావంలో పోటీ పడుతాయో ధర ప్రభావం (Price Impact) సార్థకమవుతుంది.

పంజాబ్ రాష్ట్ర అవతరణకు ముందున్న దత్తాంశాలను ఆధారం చేసుకొని కృష్ణ (1963) పంటల సాపేక్ష ధరలననుసరించి, ఏకరా విస్తీర్ణంపై అధ్యయనం చేశారు. ఈ పరిశోధనలో పంట సాపేక్ష దిగుబడి (Relative Fielding of Crop) నీటిపారుదల, వర్షపాతం వంటి ఆధారిత చలాంకాలను (Dependent Variables) తీసుకున్నాడు. పంటల ఉద్పాదక ధరల స్పందనపై తుది అభిప్రాయానికి రాకపోయినా కొన్ని పంటలలోను, ప్రాంతాలలోను స్పందనలో మార్పు కనిపిస్తుంది. మొక్కజొన్న, చెరకు పంటల విస్తీర్ణాన్ని ధరలు మాత్రమే ప్రభావితం చేశాయి. పత్తి, గోధుమ పంటల ధరలకన్నా నీటి పారుదల సౌకర్యం ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. ఇక ఆహార ధాన్యాల విషయంలో ధరలకన్నా ఎకరా దిగుబడి ప్రభావితం చేస్తుంది. వర్షాధార ప్రాంతాలలో గోధుమ, బార్లీ, పప్పుధాన్యాలను వర్షపాతమే ఎక్కువ ప్రభావితం చేస్తున్నదని ఇతని అధ్యయనాల ఫలితాలు వెల్లడి చేశాయి.

ఆతరువాత కాలంలో కృష్ణగారు తన అధ్యయనంలో కొన్ని ఫలితాలను బయలు పర్చారు. ఉత్పత్తిని వృద్ధిపర్చడంలో ధరలకన్న అందుబాటులో ఉన్న నీటి వనరులలో వచ్చే మార్పులు, విస్తరణ సేవలలో అభివృద్ధి స్థాయిలు వంటి ధరేతర కారకాలు ఎక్కువ ప్రభావానికి గురిచేశాయని తెలిపారు.

గుప్తా, మజీద్, డోరియా జిల్లాలో చెరకు, వరిపంట కింది విస్తీర్ణంలో ఉన్న మార్పులు 1965 సంవత్సరంలో అధ్యయనం చేశారు. వరి పంటకు ధరల విధానం అనుకూలంగా ఉన్నప్పటికీ, వరిపంట పండించిన రైతుల కన్న చెరకు పంట పండించిన రైతులకే వరిపంట నుంచి వచ్చే లాభాలకన్నా నాలుగు వంతులు ఎక్కువ లాభాలు పొందారు. ఈ ఫలితంగా రైతులు చెరకు పంటను దృష్టిలో ఉంచుకొని ఆ పంట కింద విస్తీర్ణం పెంచారు. ఈ పంట అమ్మడానికి సహకార మార్కెటింగ్ సేవలు, ప్రభుత్వం కల్పించిన వివిధ ప్రోత్సాహకాలు (Incentives) రైతులకు లాభాలు పొందడానికి సహకరించాయని చెప్పవచ్చు.

1967వ సంవత్సరంలో కృష్ణగారు అభివృద్ధి చెందుతున్న దేశాలలోని సప్లయ్ స్పందనపై జరిగిన వివిధ అధ్యయనాలను క్రోడీకరిస్తూ, వీటిని తక్కువ స్పందన (Low response), మాధ్యమిక స్పందన (Medium Response) అత్యధిక స్పందన (High response) వర్గాలుగా విభజించారు. అదే విధంగా ఈ వర్గాల కిందికి వచ్చే ప్రధాన పంటలను కూడా విభజించారు. గోధుమ, బార్లీ, మొక్కజొన్న, వరి, జొన్న, పప్పుధాన్యాల వంటివి ప్రధాన పంటల ధరలకు తక్కువ స్పందన (Low response) ఉంటుంది. మిగులు ఉత్పత్తులను పండించే ప్రాంతాల్లో గోధుమలు, మొక్కజొన్న వంటివి స్వయం పోషణకే కాక, అమ్మకానికి ఉండే చెరకు పంటలు మొదలయినవి మాధ్యమిక స్పందన ఉన్నటువంటివి. వాణిజ్య పంటలన్నీ అత్యధిక స్పందన (High response) ఉన్నటువంటివని చెబుతారు.

ధరల విధానం కొన్నిసార్లు ప్రోత్సాహకరంగా ఉన్నప్పటికీ సప్లయ్ స్పందన ప్రభావం చూపదు. రైతులు పండించే పంట తీరు (Cropping Pattern) కూడా ప్రభావితం చేస్తాయనేది గమనించాలి. హరిత విప్లవం తరువాతి కాలంలో, అధిక ధరలున్నప్పటికీ పప్పుధాన్యాలు, జొన్నలు, సజ్జలు, నూనె గింజల కింద ఉన్న విస్తీర్ణం తగ్గిపోయింది. గోధుమ పంట ధరకన్న వరి పంట ధర సాపేక్షంగా ఎక్కువగా ఉన్నప్పటికీ, గోధుమ పంట కింద వున్న విస్తీర్ణం వరిపంట కన్న త్వరితంగా పెరిగింది.

1986వ సంవత్సరంలో ''వ్యవసాయ మంత్రిత్వం శాఖ ఆధ్వర్యంలో'' వ్యవసాయ ధరల విధానం - దీర్ఘకాలిక ధ్యేయం అనే వ్యాసాన్ని విడుదల చేసింది. ఈ వ్యాసంలో గమనించవలసిన విషయమేమంటే, చెరకు పంటలకన్నా పప్పుధాన్యాలు, నూనె గింజలు, ముతక ధాన్యాల (Coarse) వంటి పంటల కింది భూమి వినియోగం, నీటి వినియోగం సమర్థనీయంగా పెరిగాయి. వీటి విస్తీర్ణం పెంచడంలో ధరల విధానం ఒక సాధనంగా పనిచేసింది. ఇక్కడ ధరల విధానం ఆయుధంగా పనిచేసినా, రైతులు అన్వయించిన సాంకేతిక పరిజ్ఞాన పద్ధతులు, బట్వాడా సేవలు (Delivery Services) రెండు కలిసి మద్దతు ధరల విధానం (Support price policy) వంటివి ఈ ఫలితాన్ని సాధించడంలో సమర్థనీయంగా పనిచేశాయి. ఇక్కడ మూడు ముఖ్యాంశాలను ఇతను ప్రస్తావించాడు. అవి ఏ పంట ఉత్పత్తిని పెంచాలన్న లాభదాయకమైన సాంకేతిక పరిజ్ఞానం (Profitable Technology) ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థనీయంగా వినియోగించడం సమర్థనీయమైన ఉత్పాదకత సేవాలు, రైతులకు లాభాలను అందించే ధరల విధానం వంటివి పనిచేస్తాయని వివరించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని, రైతులు ముంగ్ (Pulses) పంటను బాగా అభివృద్ధి చేశారు. ఈ పంటకు వచ్చిన ధర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకన్న ఎక్కువగా ఉన్నందువల్ల రైతులకు అధిక లాభాలు వచ్చాయి.

అదే విధంగా, మధ్యప్రదేశ్‌లో సోయాబీన్ (Soyabeans) ఉత్పత్తులు గత 10 సంవత్సరాలనుంచి గణనీయమైన అభివృద్ధిని సాధించాయి. పై మూడు అంశాలను దృష్టిలో ఉంచుకొని పండించారు. అందుచేత, ఈ పంట 17 వంతుల ఉత్పత్తిని అధికంగా సాధించారు. కనిష్ఠ స్థాయిలోనే ఉత్పత్తులు బాగా సాధించినప్పుడు ధరల విధానం సమర్థనీయంగా పనిచేస్తుంది.

BRAOU

## 8.5 ధరలననుసరించి విక్రయుంకాగల మిగులు స్పందన

ఇంతకు ముందు ధరలననుసరించి సప్లయ్ స్పందన గురించి తెలుసుకున్నాం. ఇప్పుడు ధరలననుసరించి విక్రయంకాగల మిగులు తాలూకు స్పందన ఏ విధంగా ఉంటుందో తెలుసుకోవలసిన అవసరమున్నది.. పండించిన పంట మొత్తం అమ్మకం జరిగినప్పుడు విక్రయంకాగల మిగులులో జరిగే మార్పులు ఉత్పత్తిలో మార్పులకు దారి తీస్తాయి. రైతులు పండించిన పంట కేవలం వారి స్వంత వినియోగం నిమిత్తం జరిగితే ఉత్పత్తి స్పందన, మార్కెట్ కాగల మిగులు స్పందన మధ్య తేడా సులభంగా తెలుసుకొనవచ్చు. భారతదేశంలో వ్యవసాయరంగంలో 1960 తరువాత హరిత విప్లవం వచ్చింది. వివిధ పంటలను వినిమయసంబంధాలను దృష్టిలో ఉంచుకొని, లాభార్జనను దృష్టిలో ఉంచుకొని వాణిజ్యీకరణకు మార్గాన్ని ఏర్పరచారు. దీనివల్ల అసమానతలు ఏర్పడ్డాయి. వినిమయ సంబంధాలలో కూడా మార్పులు వచ్చాయి. మార్కెట్ వ్యవస్థ కొనుగోలుదార్లు, అమ్మకందార్లు అధిక సంఖ్యలో ఉంటారు. వీరు చేసే క్రయవిక్రయ వ్యవహారాలపై మార్కెట్ ఆధారపడి ఉంటుంది.

కొన్నిసార్లు సన్న, చిన్నకారు రైతులు కూడా తమ కుటుంబ అవసరాలకే కాకుండా ద్రవ్యపరమైన అవసరాలకు కూడా విక్రయంకాగల ఉత్పత్తిని పండించవచ్చు. ఎప్పుడైతే మార్కెట్‌లో ధరలు పెరుగుతాయో అమ్మకం కాగల మిగులును తగ్గించుకొంటాడు. ఇది అన్ని పరిస్థితులలో జరగకపోవచ్చు. కొన్నిసార్లు రుణగ్రస్తతలో ఉన్న రైతులు పండించే పంటలు వారి చేతిలో లేకపోవచ్చు. అప్పు ఇచ్చిన భూస్వామి నిర్ణయించిన పంటనే పండిస్తాడు. ఇంకా కొన్ని సార్లు పేద రైతులు కూడా వారు పండించే పంటకు సరైన ధర పుడుతుందని భావిస్తే వ్యవసాయ పనిముట్లు కొనుగోలు చేయకుండానే, తన కుటుంబ సభ్యులతో సేద్యం చేపట్టవచ్చునని భరద్వాజ్ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈవిధమైన ప్రయోగాన్ని వాణిజ్యీకరణం ప్రారంభంలో ఉన్నప్పుడే సన్నకారు, చిన్నకారు రైతులు చేశారు. మార్కెట్‌లో వచ్చే ఉత్పత్తి అన్ని రకాల రైతులనుంచి సమీకరించబడుతుంది. కాబట్టి వారి వారి ఉత్పత్తి స్థాయిలు వేరువేరుగా ఉంటాయి. కాబట్టి వారి విక్రయం కాగల మిగులు వేరువేరుగాఉంటుంది, విక్రయంకాగల మిగులు స్పందనను లెక్కించడం కష్టసాధ్యమైన పని.

మార్కెట్‌లో వివిధ రకాల రైతులుంటారు. వారి వారి ఉత్పత్తుల స్థాయిలలో తేడాలు ఉంటాయనే వాస్తవాన్ని నారాయణ్ (1961) తన పరిశోధనలో నిరూపించారు. 1951వ సంవత్సరంలో జాతీయ స్థాయిలో ఉన్న వ్యవసాయ కుటుంబాల దత్తాంశాల ఆధారంగా పరిశీలన జరిపారు. ఇతని అధ్యయనంలో తేలిన ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి. 1) 15 ఎకరాలు గల రైతులు మొత్తం ఉత్పత్తిలో 54.4 శాతం విక్రయం కాగల మిగులు ఏర్పడుతుంది. 2) పెద్ద రైతులు విక్రయంకాగల మిగులు మొత్తం ఉత్పత్తిలో తగ్గిపోయింది. 3) 15 ఎకరాల కన్న తక్కువగా ఉన్న చిన్న కమతాల విక్రయంకాగల మిగులు పెరుగుతూ వచ్చింది. భూకమతాల పరిమాణం తగ్గిన కొద్దీ ఉత్పత్తి పెరుగుతున్నది. 4) చిన్నకారు రైతుల మొత్తం ఉత్పత్తిలో ఆపద అమ్మకాలు (Distress Sales) పెరిగాయి అనే అంశాలను ఈ అధ్యయనంలో నిరూపించారు.

ఈ సందర్భంలో పట్నాయక్ అధ్యయనాన్ని పరిశీలించవలసి ఉంది. ఈమె నారాయణ్ ఉపయోగించిన దత్తాంశాలను తీసుకొని మళ్ళి పరిశోధనను సాగించారు. ఉత్పత్తికి, విక్రయంకాగల మిగులు మధ్య ప్రమేయం ప్రతికూల సంబంధాన్ని చూపిస్తున్నదని తెలిపారు. భూకమతాల పరిమాణం పెరుగుతున్న కొద్దీ క్రమంగా విక్రగయంకాగల మిగులు పెరుగుతున్నదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో భూకమతాల పరిమాణం ప్రకారం వ్యవసాయ ఉత్పత్తి విక్రయ మయిన అమ్మకం పంపిణీని తెలుసుకొందాం.

B R A O U

### పట్టిక - 8.6 : భూకవతాల పరిమాణం, వ్యవసాయ ఉత్పత్తి, మార్కెట్ అయిన మిగులు - 1960-61 (శాతంలో)

| భూకమతాల పరిమాణం (హెక్టార్లలో) | మొత్తం వ్యవసాయ కుటుంబాల సంఖ్యలలో వాటా | సేద్యం చేసిన విస్తీర్ణం మొత్తంలో వాటా | మొత్తం ఉత్పత్తి విలువలో వాటా | అమ్మకం అయిన మిగులు మొత్తం విలువలో వాటా | మొత్తంఉత్పత్తి అమ్మకం అయిన మిగులు శాతం |
|---|---|---|---|---|---|
| 2 కన్నా తక్కువ | 73.9 | 10.9 | 25.21 | 16.3 | 23.0 |
| 2-4 | 13.5 | 20.0 | 22.7 | 17.0 | 26.6 |
| 4-10 | 9.4 | 30.5 | 27.1 | 27.1 | 35.3 |
| 10 కన్న ఎక్కువ | 3.2 | 30.6 | 25.0 | 39.6 | 56.6 |
| అన్ని పరిమాణాలు కలిసి | 100.0 | 100.0 | 100.0 | 100.0 | 35.3 |

మూలం: పట్నాయక్ (1975)

పట్టిక 8.6 భూకమతాల పరిమాణం పెరుగుతున్న కొద్దీ మొత్తం ఉత్పత్తిలో విక్రయం కాగల మిగులు శాతం పెరుగుతున్నదని గమనించవచ్చు.

1960వ సంవత్సరం ప్రారంభంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలలో కొన్ని అధ్యయనాలు జరిగాయి. 5 ఎకరాల భూకమతాలున్న రైతుల పంటల ఉత్పత్తులలో విక్రయంకాగల మిగులు మాత్రం రుణాత్మక సంబంధం (Negative relationship) ఉందని ఇంకా మిగిలిన అన్ని విషయాలలోను భూకమతాల పరిమాణం, విక్రయం కాగల మిగులు నిష్పత్తుల మధ్య పరస్పర సంబంధమున్నదని ఈ అధ్యయనాలు వివరించాయి. ఇదే విధమైన ఫలితాలను కూడా జార్జి (1969) హోటి (1976) వారి అధ్యయనంలో వెలువడ్డాయి. అభివృద్ధి చెందిన ప్రాంతాలలో హరిత విప్లవం తరువాయి, ధనిక రైతులు అధికంగా ఉత్పత్తులు సాధించారు. దీనిలో భూకమతాల పరిమాణాలకు, విక్రయం కాగల మిగులుకు మధ్య సంపూర్ణ సంబంధమున్నదని ఈ అధ్యయనంలో బయటపడింది. కాని ఉత్పత్తులు కొన్ని ప్రాంతాలలో కేంద్రీకృతం అవడంతో ఉత్పత్తిదారులపై ధరల ప్రభావం ప్రతికూలంగా పెరిగిపోతున్నదని బయటపడిది.

ఏది ఏమైనప్పటికీ ధరలననుసరించి, మార్కెట్ కాగల మిగులు స్పందనను లెక్కించడం ఎంతో కష్టమైన పని అని చెప్పవచ్చు. వివిధ కాలాలలో విక్రయం కాగల మిగులుకు సంబంధించిన భోగట్టా (Information) ప్రత్యక్షంగా లభించడం లేనందువల్ల పరోక్షంగా ఈ స్పందన ప్రమేయాన్ని లెక్కించడానికి కృష్ణ 1965లో ప్రయత్నించారు. ఈ మార్కెట్‌కాగల మిగులును లెక్కించడానికి ఉత్పత్తి ధర వ్యాకోచత్వాన్ని (Price Elasticity of output), వ్యవసాయ వినియోగపు ధర వ్యాకోచతను తీసుకొన్నారు. ఇతనే మళ్ళీ 1976లో ధరల ఆదాయ సంబంధాన్ని ఆదాయం - వినియోగాల మధ్య సంబంధాలను లెక్కించడంలో ఇబ్బందులున్నాయని వివరించారు. వీటిని గ్రహించి కృష్ణ ఉత్పత్తులకు సంబంధించిన విక్రయంకాగల మిగులు వ్యాకోచత్వం ధర ఉత్పత్తి వ్యాకోచత్వాలను కలిపి (Cross Sectional Studies) దాని ఆధారంగా పరోక్షంగా లెక్కించడానికి ప్రయత్నించాడు. వ్యవస్థాపరమైన ఉత్పత్తి వాటి వినిమయ సంబంధాలను, వినియోగదారులు ఏ పరిస్థితిలో వారికి కావలసిన వస్తువులను ఎంపిక చేసుకుంటారో వాటిని లెక్కలోకి తీసుకోకుండా మార్కెట్ ప్రవర్తనను (market behaviour) లెక్కించడం సాధ్యపడదు.

వ్యవసాయరంగంలో సాధారణంగా ఉత్పత్తులు కాని విక్రయం కాగల మిగులు ధరలననుసరించే స్పందిస్తాయని గమనించవలసి ఉంది. సాంకేతిక మార్పుల కన్న ధర విధానం ఉత్పత్తుల పరిమాణాన్ని పెంచడంలో ప్రముఖ పాత్ర వహించగలదని చెప్పవచ్చు. దీనిననుసరించే ధనిక వర్గాల వారు వారి పంటలు వాణిజ్యీకరణ ఆధారంగా పెంచగలుగుతున్నారు.

BRAOU

## 8.6 వ్యవసాయ ధరల విధానం - సేకరణ విధానం

ఆర్థికాభివృద్ధి సాధించడంలో వ్యవసాయ ధరల విధానం ప్రముఖ పాత్ర వహిస్తుంది. పెరుగుతున్న దేశ జనాభా ఆహారపు అవసరాల మేరకు వ్యవసాయ రంగం ఉత్పత్తులు పెంచవలసి ఉంటుంది. వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవించే జనాభా అవసరాలే కాక, పారిశ్రామిక రంగంలో పనిచేసే శ్రామికుల ఆహారపు అవసరాలను తీర్చే బాధ్యత ఈ రంగంపైననే ఉంది. కానీ మార్కెట్‌లో వ్యవసాయ వస్తువుల ధరలు అస్థిరంగా ఉన్నాయి. రోజురోజుకు మార్పులు చెందుతూ వచ్చాయి. ఈ మార్పుల ప్రభావం వ్యవసాయ రంగపు వస్తువులే కాక, వ్యవసాయేతర వస్తువులైన వినియోగ వస్తువులపై కూడా ప్రభావం చూపుతుంది. రైతు పండించిన పంటలపై కూడా ప్రభావం చూపుతుంది. రైతు పండించిన పంటకు ప్రతిఫలం లభించక పోవడమే కాక అతడు వినియోగించే వస్తువుల ధరలపై కూడా ప్రభావం చూపుతుంది. ఆహార వస్తువుల ధరల పెరుగుదలకన్నా వ్యవసాయేతర వస్తువుల ధరలు పెరిగితే రైతులకు లభించే ఆదాయం క్షీణిస్తుంది. వ్యవసాయ వస్తువుల ధరలు పెరిగతే వాటి డిమాండ్‌లో మార్పు వచ్చి, ప్రజల ఆదాయం తగ్గుతుంది. దీనివల్ల ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో అసమానతలు ఏర్పడతాయి. వ్యవసాయ రంగం సరఫరా చేసే ముడిసరుకుల ధరలు పెరగడంతో పారిశ్రామికాభివృద్ధి కుంటుపడి ఆర్థిక వ్యవస్థ వెనకబడిపోతుంది.

రైతుకు లభించే ధరల అస్థిరత్వాన్ని తగ్గించి అతనికి సరైన ప్రతిఫలం అందేటట్లు గాను పారిశ్రామిక రంగంలో శ్రామికుల పెరుగుతున్న అవసరాల మేరకు, ద్రవ్యోల్బణ పరిస్థితి లేకుండా ధరలు నిలకడగా ఉండేటట్లుగా ఉత్పత్తి ప్రక్రియకు సముచితమైన ధరల విధానం ఎంతైన అవసరం. పై పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయదారుల ఆదాయాలలో ధరల మూలంగా ఏర్పడే అస్థిరత ప్రభావాన్ని ప్రభుత్వం గుర్తించింది. అందుకై 1947వ సంవత్సరంలో టి.టి. కృష్ణమాచారి అధ్యక్షతన వ్యవసాయ ధరల ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ సంఘం వ్యవసాయ వస్తువుల ధరలు స్థిరంగా సముచితంగా ఉండాలని భావించింది. ప్రభుత్వమే కనిష్ఠ ధరలు నిర్ణయించి ఈ ధరలకే వ్యవసాయ వస్తువులను సరఫరా చేయాలని నిర్ణయించింది. ఈ ధరల పెరుగుదల సప్లయ్, డిమాండ్ శక్తులకే వదలక, కనిష్ఠ, గరిష్ఠ పరిమితులు నిర్ణయించాలి. మార్కెట్‌లో వస్తువుల ధరలు తగ్గినప్పుడు రైతులకు నష్టం కూడా. వినియోగదారుని రక్షించేందుకు గరిష్ఠ ధరలు నిర్ణయించాలని భావించింది.

స్వాతంత్ర్యం వచ్చినవెంటనే ప్రభుత్వం వ్యవసాయ ధరల విధానాన్ని రూపొందించడానికి రెండు సంఘాలను నియమించింది. 1947లో T.T.కృష్ణమాచారి కమిటి, 1950లో ఆహార ధాన్యాల సేకరణ కమిటీలను **(Committee on procurement of food grains)** నియమించింది. ఈ కమిటీలు వ్యవసాయ ఉత్పత్తులు స్థిరంగా ఉండాలని అందుకని ప్రభుత్వం కనిష్ఠ ధరలను నిర్ణయించింది. వస్తువులను ఆ ధరలకే సరఫరా చేయాలని సిఫార్సు చేసింది. ధరలు పెరిగేటప్పుడు వినియోగదారు నష్టపోకుండా గరిష్ఠ పరిమితి నిర్ణయించి, ధరలు తగ్గేటప్పుడు రైతులకు నష్టం జరుగకుండా కనిష్ఠ ధర నిర్ణయించడం సముచితమని ప్రభుత్వం భావించింది. ఇందుకు అవసరమైన కంట్రోలు విధానాలను కూడా సమర్థవంతంగా అమలు చేయాలి. అంతేగాక, వ్యవసాయ ఉత్పత్తులను అధికంగా పెంచేందుకు తగు ప్రోత్సాహకాలు కల్పించడానికి పట్టణ ప్రాంతాలలో ఉన్న ప్రజల ఆహార అలవాట్ల మేరకు వివిధరకాల పంటలను ఉత్పత్తి చేయడానికి వ్యవసాయదారులకు లభించే స్థిరత్వాన్ని పెంచి, వెనకబడిన బలహీన వర్గాల వారికి ఆహార ధాన్యాలు సరసమైన ధరకు అందించేందుకు ఒక నిర్దిష్టమైన ధరల విధానం అవసరం.

1950లో ఆహార ధాన్యాల సేకరణ కమిటీలను నియమించింది. ఈ కమిటీ రేషనింగ్, కంట్రోళ్ళు, ప్రజా పంపిణీ విధానాన్ని కొనసాగించాలని అభిప్రాయపడింది. ఆ తరువాత కాలంలో 1955లో నిత్యావసర వస్తువుల చట్టాన్ని అమలు పరచడానికి కావలసిన అధికారాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించారు.

పెరుగుతున్న ధరలను నియంత్రించేందుకు గాను, 1957 జూలైలో అశోక్ మెహతా అధ్యక్షతన ఆహారధాన్యాల విచారణ సంఘాన్ని ఏర్పరచారు. ఈ కమిటి కొన్ని సిఫార్సులు చేసింది. వీటిని మనం పరిశీలిద్దాం. ఈ సిఫార్సులలో ఎక్కువగా మిగులు నిల్వల కార్యక్రమానికి సంబంధించినవి. ఎక్కడైతే ధరలు తగ్గుతాయో అప్పుడు ఆ ధర ఆయా

ప్రాంతాలకే పరిమితం అవుతాయి. కాబట్టి వెంటనే మిగులు నిల్వలను పెంచేందుకు వెంటనే ఆహార ధాన్యాలను కొనుగోలు చేయాలి. ధరలు ఎప్పుడు పెరుగుతాయో అప్పుడు నిల్వలను వెంటనే మార్కెట్‌లోకి తెచ్చి ధరలు తగ్గించవలసి ఉంటుంది.

1) వ్యవసాయ ఉత్పత్తులు తక్కువగా ఉన్న రాష్ట్రాలైనా ఈశాన్య ఉత్తరప్రదేశ్, నైరుతి బీహార్‌లలో ఆహార ధాన్యాలను పెద్ద మొత్తాలలో బ్లాక్ మార్కెట్ చేస్తున్నారు. ఈ ప్రాంతాలలో పెద్ద మొత్తాలలో మిగులు నిల్వలను పంపిణీ చేసి, వ్యవసాయ ఉత్పత్తుల ధరల పెరుగుదలను అరికట్టాలి.

2) అధిక పంటలు పండించే ఉత్పత్తిదారుని లాభాలు పడిపోకుండా వినియోగదారుని సంక్షేమాన్ని కాపాడుతూ ఉండేటట్లుగా మిగులు నిల్వల కార్యక్రమాన్ని ప్రభుత్వం కొనసాగించాలి. అందుకని ప్రభుత్వం నిర్దిష్టమైన పరిమితులలోనే ధరల పెరుగుదల ఉంచడానికి ప్రయత్నిస్తుంది.

1964 ఆగస్టు నెలలో రిజర్వ్‌బ్యాంక్ మాజీ గవర్నర్ ఎల్.కె. జైన్ అధ్యక్షతన ఆహార ధాన్యాల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ వ్యవసాయ వస్తువుల ఉత్పత్తి చేసే ఉత్పత్తి దారులకు న్యాయమైన ధరలను సూచిస్తుంది. ఈ కమిటి క్రింది ముఖ్యాంశాలను సూచించింది :

1) పెద్ద పట్టణాలలో, నగరాలలోను రేషనింగ్ ప్రవేశపెట్టడం 2) తక్కువ ధరలకు ఆహార ధాన్యాలను అందించేందుకు వివిధ ప్రాంతాలలో చౌక ధరల దుకాణాలను ప్రారంభించడం, 3) మొత్తం ఉత్పత్తిలో సుమారు 20 శాతం ఉత్పత్తులను నిల్వచేసి, వాటిని నియంత్రించడం 4) ఎక్కువ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాలలో 20 శాతం లేవి (Levy)ని అధికం చేయడం 5) ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని లైసెన్సింగ్ పద్ధతుల ద్వారా నియంత్రించడం 6) ఈ విధానాలను అమలు పటిష్టంగా అమలు పరచడానికి కావలసిన పరిపాలనా యంత్రాంగాన్ని సిద్ధం చేయడం.

పై సూచనలను అమలు పరిచేందుకు 1965లో వ్యవసాయ ధరల కమీషన్ (Agricultural Price Commission) ను ఏర్పాటు చేశారు. పై కమిటి సిఫార్సులననుసరించే 1965లో భారత ఆహార సంస్థ (Food Corporation of India) ను స్థాపించారు. ఈ సందర్భంలో వ్యవసాయ ధరల కమిషన్ కూడా అనేక సిఫారసులు చేసింది అందులో ముఖ్యమైన కొన్నింటిని మనమిక్కడ పరిశీలిద్దాం. 1) అధిక ఉత్పత్తిని సాధించేందుకు ముందుగానే విత్తనాలు వేసే సమయానికి వ్యవసాయ వస్తువుల ధరలను ప్రకటించాలి. 2) ఉత్పత్తి దారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సేకరించిన వస్తువుల ధర హామీ ఇచ్చిన ధరకంటే ఎక్కువగా ఉండాలి. 3) ప్రకటించిన మద్దతు ధరలకు ఆహార ధాన్యాలను కొనుగోలు చేసేందుకు తగినంత యంత్రాగం వివిధ మార్కెట్‌లో అందుబాటులో ఉండేట్లు చూడాలి.

ఈ సిఫార్సులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొన్నది. 1965లో స్థాపించిన భారత ప్రభుత్వ ఆహార సంస్థతో బాటు కేంద్ర గిడ్డంగుల కార్పొరేషన్ (Central Ware Housing Corporation) ఏర్పాటు చేశారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలు ప్రకటించారు. వరి, గోధుమ ధాన్యాల ధరలు వివిధ రాష్ట్రాలలో వివిధ రకాలుగా ఉన్నందువల్ల 1969లో అన్ని రాష్ట్రాలలోను ఒకే విధమైన ధరను ప్రకటించారు. ఈ సమయంలోనే న్యాయ సమ్మతమైన ధరలకు వ్యవసాయ వస్తువులను, ఇతర వస్తువులను పంపిణీ చేయడానికి జాతీయ ప్రజా పంపిణీ విధానాన్ని (National Public Distribution Policy)ని రూపొందించారు.

ఈ ధరల విధానం వల్ల మన దేశంలో హరిత విప్లవం ప్రారంభం ఉన్నందువల్ల సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధికి, విత్తనాల సౌలభ్య విస్తరణ, నూతన ఆహార ధాన్యాల ఉత్పత్తికి మంచి ప్రోత్సాహం అందించింది. దీనివల్ల వ్యవస్థాపక సౌకర్యాలు (Institutional facility) బాగా అభివృద్ధి చెందాయి. ఈ వ్యూహం ఫలించినందువల్ల వ్యవసాయరంగంలో వరి, గోధుమ ధాన్యాల ఉత్పత్తులు బాగా పెరిగాయి. భారతదేశం స్వయం సమృద్ధి సాధించిందనే చెప్పాలి. ఇంకా ఈ విధానం వల్ల కొన్ని ప్రాంతాలు బాగా అభివృద్ధి చెంది, మరికొన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందక కొన్ని పంటల విషయంలో వెనకబడిపోయాయి.

BRAOU

వ్యవసాయ రంగంలో అధిక ఉత్పత్తి సాధించి, ఉత్పత్తికి అయ్యే ఖర్చును తగ్గించి, ప్రాంతీయ వ్యత్యాసాలను తొలగించేందుకు దీర్ఘకాలిక వ్యూహాన్ని (Longterm strategy)ని 1986 నవంబరు ప్రభుత్వం నూతన వ్యవసాయ విధానాన్ని (New Agricultural Policy)ని ప్రకటించింది. దేశమంతటికి ఒకేవిధమైన ధర ఉండాలి. సబ్సిడీలను పరిమితం చేసి జాతీయ వనరులను సద్వినియోగ పర్చాలని ఈ విధానం భావించింది. ఈ నూతన ధరల విధానంలోని ముఖ్యాంశాలను మనమిక్కడ పరిశీలిద్దాం.

1. మద్దతు ధరను ప్రభుత్వం ముందుగానే ప్రకటించాలి. దీని వల్ల ఏ ఏ పంటలు పండించాలి అనేది రైతులు నిర్ణయించుకోవడానికి ఉపయోగపడుతుంది. 2) ఆయా పంటల ఉత్పత్తిలో ఉపయోగించే యంత్రీకరణ, సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా మద్దతు ధరలను నిర్ణయించాలి. 3. వినియోగదారుని అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆయా పంటల ఉత్పత్తులను ప్రోత్సహించాలి. 4. నూనెగింజలు, పప్పు ధాన్యాలు, ముడి సరుకుల ఉత్పత్తిని ప్రోత్సహించే ధలను నిర్ణయించాలి. 5. ఎగుమతి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎగుమతి వస్తువుల ధరలను నిర్ణయించాలి. 6. ప్రభుత్వం ధరల విధానాన్ని అమలు చేయడానికి తగిన సౌకర్యాలు మెరుగు పరచాలి.

ఈ విధానాన్ని అనుసరించే 1986లో అన్ని రాష్ట్రాలలో ఒకే విధమైన సేకరణ ధరను (Procurement Price) నిర్ణయించారు. వరిధాన్యానికి వాటి నాణ్యతను బట్టి రేట్లను చౌకదుకాణాలలో అమ్మేన గోధుమలు, ఇతర ధాన్యాలకు ప్రభుత్వం మద్దతు, సేకరణ ధరలు ప్రకటించింది.

తరువాత, గతకాలంలో ఉన్న వివిధ రకాల ధరల విధానాలలో ఉన్న లోటుపాట్లను సవరించాలని ప్రభుత్వం భావించింది. వ్యవస్థాపక సౌకర్యాల అభివృద్ధి, ఆహార ధాన్యాల భద్రతపై శ్రద్ధ వహించి, జాతీయ, అంతర్జాతీయ వర్తకాన్నిదృష్టిలో ఉంచుకొని 1992లో నూతన వ్యవసాయ విధానాన్ని (New Agricultural Policy) ప్రభుత్వం ప్రకటించింది. ఈ విధానం విత్తనాలపై సబ్సిడీలు, ధరలు, సేకరణ, పెట్టుబడి సాంకేతిక పరిజ్ఞానం, ప్రజా పంపిణీ వ్యవస్థ మెరుగు పరచడం వంటి అంశాలపై ప్రాధాన్యతలపై దృష్టి సారించింది..

ఈ విధానంలోని ముఖ్యాంశాలు : 1. వ్యవసాయ దారులకు గిట్టుబాటు ధర లభించేట్లు చూడటం. అనుకూల పరిస్థితులనేర్పరచి, ధరల విధానాన్ని నిరంతరం సమీక్షించడం 2) వేరుశనగ, మొక్కజొన్న, ప్రొద్దుతిరుగుడు పువ్వు, పసుపు, ఆవాలు మొదలయిన పంటలకు మద్దతు ధర ప్రకటించడం 3) వ్యవసాయ రంగంలో ఆర్థిక సామర్థ్యాన్ని మెరుగు పరిచేందుకు ఉత్పత్తిని పెంచే విధంగా ధరలను పెంచడం 4. ధరల కంట్రోలు విధానాన్ని అమలు పరుస్తూ, దిగుమతుల విధానం ద్వారా ధరలను స్వీకరించడం వంటివి.

BRAOU

## 8.7 ఆహార ధాన్యాల సేకరణ ధరల విధానం

ప్రభుత్వం ప్రతి కాలానికి ప్రధాన వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలను ప్రకటిస్తూ ఉంటుంది. ఈ ధరల వద్ద ప్రభుత్వం భారత ఆహార సంస్థ, భారతీయ జనపనార కార్పొరేషన్, పత్తి కార్పొరేషన్, జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సంస్థ, పొగాకు బోర్డుల వంటి ఏజెన్సీల ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలును నిర్వహించడం జరుగుతూ ఉంటుంది. కొన్ని సార్లు రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీలు కూడా కొనుగోలు వ్యవహారాలలో పాల్గొంటూ ఉంటాయి. ప్రభుత్వ ధర విధానము కింది అంశాలతో పనిచేస్తూ ఉంటుంది. అవి : 1. కనీస మద్దతు ధరలు (Minimum Support Prices) 2. గరిష్ఠ ధరలు (Procurement Prices) 3. మిగులు నిల్వల ఆహార ధాన్యాల కార్యక్రమం (Buffer Stocks Programme) 4. ప్రజా పంపిణీ విధానం (Public Distribution System)

కనీస మద్దతు ధరలు (Minimum Support Prices) కనీస ధరల విధానాన్ని స్థిరమైన ధరల విధానమంటారు. ఒక నిర్ణీతమైన కనిష్ఠ స్థాయికి, నిర్ణీతమైన గరిష్ఠ స్థాయికి మధ్య మటుకే మారేటట్లు చూడడాన్ని కనిష్ఠ ధరల విధానమంటాం. వ్యవసాయానికి నిర్ణీత ధరకన్న ఎక్కువ ధర మార్కెట్‌లో పొందే అవకాశమిస్తూ ఎక్కువ ధరల

నిర్ణయింపబడిన ధరల కన్నా తక్కువగా నిర్ణయించిన ధరలు పొందే అవకాశం కల్పించడం. ప్రభుత్వం వ్యవసాయ దారునికి ఈ నిర్ణీతమైన కనిష్ఠ ధరలు పొందే ఏర్పాట్లు చేస్తామని పంట మార్కెట్‌కు ముందే హామీ ఇస్తుంది. కాబట్టి ఈ ధరలను కనీస హామీ ధరలు లేదా మద్దతు ధరలు (Support Price) అంటారు. కనిష్ఠ హామీ ధరలు నిర్ణయించడంలో ప్రభుత్వాలు పలురకాలైన ప్రమాణాలను అనుసరిస్తున్నాయి. వీటిలో కొన్నింటిని మనమిక్కడ పరిశీలిద్దాం.

1) మార్కెట్ ధరల ప్రమాణం (Ruling price criteria)

2) సామానుల ప్రమాణం (Parity criteria)

3) సేద్యపు ఖర్చుల ప్రమాణం (Cost of cultivation criteria)

ఈ మార్కెట్ ధరల ప్రమాణంలో కనిష్ఠ ధరలు గడిచిన మూడు నుంచి ఐదు సంవత్సరాల సరాసరి ధరకన్నా తక్కువగాకాకుండా చూడటం. మనదేశ మార్కెట్ ధరల ప్రమాణం. ఈ ప్రమాణం ప్రకారంగా ధరలను నిర్ణయించడం సాధ్యమైన పని కాదు. ఒకవేళ ధరలు నిర్ణయించిన కనిష్ఠ ధరలు అభిలషణీయమైన ధరలకన్నా తక్కువగానో ఎక్కువగానో ఉండే అవకాశమున్నది.

అభివృద్ధి చెందిన దేశాలలో ఎక్కువగా కనిష్ఠ మద్దతు ధరలు నిర్ణయించేటప్పుడు సమాన ప్రమాణాన్ని సాధారణంగా ఉపయోగిస్తారు. రైతులు వారికి లభ్యమయ్యే ధరల మార్పులు, తను కొనే వస్తువుల ధరల మార్పులకు అనుగుణంగా ఉండాలనేది ఈ సమానత ప్రమాణం లక్ష్యం. అంటే రైతు కొనే ఎరువులు, బట్టలు వాటి ధరలు మూల సంవత్సరం ఆధారంగా రెండు రెట్లు పెరిగితే, అతను అమ్మే వస్తువుల ధరలు కూడా రెండు రెట్లు పెరగాలి. అట్లా పెరిగినప్పుడు సమానత భావముంటుంది. ఈ ప్రమాణాన్ని అన్వయిస్తేకాని వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు అభిలషణీయమైన మార్పులు రావు. ఇది కేవలం అభివృద్ధి చెందిన దేశాలకే సరిపడుతుందే కాని వర్తమాన దేశాలకు మాత్రం పనికి రాదు.

ఇక మనం సేద్యపు ఖర్చుల ప్రమాణం పరిశీలిద్దాం. రైతు పండించడానికి అయ్యే ఖర్చులను బట్టి ఈ ప్రమాణాన్ని నిర్ణయిస్తారు. కనీస ధరను దానిని పండించడానికి అయ్యే ఖర్చులకన్నా తక్కువ కాకుండా ధరలను నిర్ణయించాలి. కనీస ధరలను నిర్ణయించడంలో కింది అంశాలను గుర్తుంచుకోవాలి.

1) బాడుగకు వ్యవసాయంలో ఉపయోగించే శ్రామికుల విలువ 2) బాడుగకు తెచ్చి వినియోగించిన పశువుల శక్తి 3) స్వంత పశువుల శక్తి విలువ 4) యంత్రాలపై ఖర్చు చేసిన విలువ 5) రైతుకున్న స్వంత యంత్రాల ఖర్చు విలువ 6) విత్తనాల విలువ 7) క్రిమినాశక మందుల విలువ 8) సేంద్రీయ ఎరువుల విలువ 9) రసాయనిక ఎరువుల విలువ 10) వ్యవసాయ భూములు, ఆస్తులు, యంత్రాల వినియోగం ద్వారా వచ్చే తరుగుదల విలువ 11) నీటి చార్జీలు 12) భూమి శిస్తు, నీటి పన్నులు, ఇతర పన్నులు 13) నిర్వహణ మూలధనంపై వడ్డీలు 14) ఇతరత్రా ఖర్చులు 15) స్వంతంగా ఖర్చు చేసిన స్థిరమూల ధనంపై వడ్డీ 16) వ్యవసాయ రంగంలో వినియోగించిన కుటుంబ సభ్యుల శ్రమ విలువ 17) లీజుకు తీసుకున్న భూమిపై చెల్లించిన వడ్డీ 18) స్వంత భూమిపై వడ్డీ విలువ.

పై విలువలన్నీ వివిధ రాష్ట్రాలలో అందుబాటులో ఉన్న భోగట్టా ఆధారంగా సప్లయ్ ధరను నిర్ణయిస్తారు. ఈ ధరపై సుమారు 10 శాతం నుండి 12 శాతం మేరకు అదనంగా నిర్ణయించడం జరుగుతుంది.

## 8.7.1 వ్యవసాయ గరిష్ఠ ధరల విధానం (Procurement Prices)

వర్తమాన దేశాలలో ధరల విధానంలో వ్యవసాయ వస్తువుల కనిష్ఠ ధరల విధానమే కాక, గరిష్ఠ ధరలు కూడా ఆయా వస్తువులకు పెరగకుండా చూడవలసి ఉంటుంది. అనేక వ్యవసాయ వస్తువులు వేతన వస్తువులు (Wage

goods) అయినందువల్ల వీటి ధరలు పెరిగితే ద్రవ్యోల్బణం రేటు పెరుగుతుంది. ధరలు బాగా పెరిగితే వ్యవసాయాభివృద్ధి పెరుగుతుందని అనుకోవడానికి వీలు లేదు. దీనివల్ల పారిశ్రామికాభివృద్ధి కుంటుపడుతుంది. అందువల్ల వ్యవసాయ వస్తువుల ధరల మీదను, ఆహార ధాన్యాల మీద గరిష్ఠ పరిమితులు నిర్ణయించడం ఎంతైనా అవసరం. ఈ ధరల పెరుగుదల ప్రభుత్వం కంట్రోళ్ళు విధించిన మాత్రాన ప్రయోజనం లేదు. ప్రైవేటు వ్యాపారస్థులు అత్యధిక లాభదృష్టితో సరుకును బ్లాక్ మార్కెటింగ్ చేయకుండా చేస్తూ ధరలను క్రమబద్ధం చేసేందుకు గిడ్డంగులలో ఉన్న ఆహార ధాన్యాలను విడుదల చేయాలి.

ఈ గరిష్ఠ ధరల విధానంలోని కొన్ని ముఖ్యాంశాలను మనమిక్కడ పరిశీలిద్దాం. ప్రభుత్వం తమ యంత్రాంగం ద్వారా పేదప్రజలకు న్యాయమైన ధరలకు ఆహార ధాన్యాలను అందించాలి.

1. నిర్ణీత ధరలకు పెద్ద పెద్ద భూస్వాముల వద్దను, మిల్లుల వద్ద (Millers) ఉన్న ఆహార ధాన్యాలను కొంత భాగాన్ని సేకరించడం ఇలాంటి ధరలనే సేకరణ ధరలంటారు. ఇవి కనిష్ఠ ధరలకన్న సాధారణంగా ఎక్కువగా ఉంటాయి.

2. ఆహార ధాన్యాలను సేకరించడం ప్రభుత్వానికి సులభంగా ఉండాలి. ఆహార ధాన్యాల రవాణా నిరంతరంగా కొనసాగిన, మిగులు ప్రాంతాలనుంచి, తరుగు ప్రాంతాలకు ఆహార ధాన్యాల సేకరించడం సులభమౌతుంది. ఈ పద్ధతిని జోనల్ పద్ధతి (Zonal System) అంటారు.

3. దేశంలో ఉన్న నిరుపేద ప్రజానీకానికి నిర్ణీత ధరలకు వ్యవసాయ వస్తువులను అందించేందుకు చౌకధరలను దుకాణాలు (Fair Price Shops) నెలకొల్పడం జరుగుతుంది.

4. మార్కెట్ ధరలు పెరగకుండా టోకు వ్యాపారస్థుల మీద (Wholesale Sellers) ధాన్యపు మిల్లుల పై అవసరమైన చర్యలు తీసుకోవడం.

మార్కెట్ ధరలు కనిష్ఠ ధరలు తగ్గించకుండా, గరిష్ఠ పరిమితులు మించకుండా ఉండాలంటే ప్రభుత్వ సంస్థ ధాన్యాన్ని కొనుగోలు చేసి నిలువ చేయాలి. ఈ నిలువలను ధరలు పెరిగినప్పుడు అత్యవసర పరిస్థితులలో విడుదల చేయాలి. తలసరి వినియోగానికి అందుబాటులో ఉండే ఆహార ధాన్యాల సప్లయ్ పరిమాణం ఉత్పత్తిని బట్టి ఒక సంవత్సరానికి ఇంకొక సంవత్సరానికి విపరీతంగా మారవచ్చు. అందువల్ల ధరలలో వార్షికంగా అస్థిరత్వాలు చోటుచేసుకోవడమే కాక, ప్రైవేటు వ్యాపారస్థుల వల్ల కూడా అస్థిరత్వాలు పెరిగే అవకాశాలున్నాయి. అందువల్ల ప్రభుత్వమే పంటలు బాగా పండిన సంవత్సరంలో నిలువ చేయాలి. ఈ విధమైన నిల్వలను 'బఫర్ స్టాక్స్' (Buffer Stocks) అని అంటారు.

ధరల విధానాన్ని అమలు పరచటంలోను బఫర్ నిలువలకున్న ప్రత్యేక స్థానాన్ని వర్ధమాన దేశాలలో గుర్తించారు. వరి, గోధుమ ధాన్యాలను సేకరణ ధరలను, ఇతర ధాన్యాలను కనిష్ఠ ధరలను సేకరించి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్నది. సేకరణ ధరకు, మద్దతు ధరలకు మధ్య వ్యత్యాసం కల్పించడం లేదు. *1987-94* మధ్య కాలంలో గోధుమ, బియ్యం సేకరణ ధరలు రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగాయి. అదే విధంగా ఇతర వ్యవసాయ వస్తువుల ధరలు కూడా బాగా పెరిగినట్లు మనం గమనించవచ్చు.

*1993-94*లో వరి ధాన్యాల సేకరణ ధర *14*వ శాతం, గోధుమ సేకరణ ధర *6.1* శాతం పెరిగాయి. *1987-94* మధ్యకాలంలో వ్యవసాయ వస్తువుల ధరలు క్రమంగా పెరగటం మంచిదైంది. భారతదేశంలో ప్రభుత్వం సేకరించిన వరి, గోధుమ ధాన్యాల మొత్తం పట్టిక *8.7*లో చూడవచ్చు.

BRAOU

పట్టిక - 8.7: వ్యవసాయ వస్తువుల కనిష్ఠ ధర, సేకరణ ధరలు (రూ॥ క్వింటాలుకు)

| ం. వస్తువులు | 1987-88 | 1988-89 | 1989-90 | 1990-91 | 1991-92 | 1992-93 | 1993-94 | పెరుగుదల శాతం |
|---|---|---|---|---|---|---|---|---|
| గింజ ధాన్యాలు (P) | 135 | 145 | 165 | 180 | 205 | 240 | 260 | 8.3 |
| వరి (P) | 150 | 160 | 185 | 205 | 230 | 270 | 310 | 148 |
| గోధుమ (P) | 166 | 173 | 215 | 225 | 275 | 330 | 350 | 6.1 |
| బార్లీ (M) | 135 | 135 | 180 | 200 | 210 | 260 | 275 | 5.8 |
| వేరుశనగ (M) | 390 | 430 | 500 | 580 | 645 | 750 | 800 | 6.7 |
| కుసుమలు (M) | 415 | 415 | 550 | 575 | 640 | 720 | 760 | 5.6 |
| ప్రొద్దుతిరుగుడు (M) | 390 | 450 | 530 | 600 | 670 | 800 | 850 | 6.3 |
| జనపనార (M) | 240 | 250 | 295 | 320 | 375 | 400 | 450 | 12.5 |
| పొగాకు (M) | 1,115 | 1,175 | 1,750 | 1,325 | 1,455 | 1,600 | - | - |

గమనిక :M: కనిష్ఠ ధర P: సేకరణ ధర

మూలం: Govt of India, Economic Survey. 1993-94 Page 68

BRAOU

## 8.7.2 ప్రజా పంపిణీ వ్యవస్థ

మన దేశ జనాభాలో అత్యధికులు పేదవారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో ఆహార ధాన్యాలు నిత్యం సరఫరా లేకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారు. దేశంలో ప్రజలందరికి నిత్యావసర వస్తువులైన బియ్యం, గోధుమలు లేక చక్కెర దిగుమతి చేసుకొన్న వంటనూనెలు, కిరోసిన్, కంట్రోల్ వస్త్రాలు చౌక ధరలకు తగిన స్థాయిలో వీరందరికి అందించవలసిన బాధ్యత ప్రజా పంపిణీ వ్యవస్థపై ఉంది. ఈ ప్రజా పంపిణీ వ్యవస్థ ఆహార ధాన్యాలను సేకరించి, నిల్వచేసి, పంపిణీని నిర్వహిస్తుంది.

ప్రభుత్వమే కొన్ని నిత్యావసరవస్తువులను ఎంపిక చేసి, వాటి ధరలను నిర్ణయిస్తుంది. వాటిని మార్కెట్‌కు అందిస్తుంది. దీనివల్ల ఆయా వస్తువుల ధరను అదుపుచేయవచ్చు. మార్కెట్‌లో గిట్టుబాటు ధరలు చెల్లించడం ద్వారా ఉత్పత్తిదారునికి మంచి ప్రోత్సాహం లభిస్తుంది. గిడ్డంగి సౌకర్యం లేని రైతులనుంచి ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలుచేసి నిల్వచేస్తుంది. ఎక్కడైతే అధిక ఉత్పత్తి జరుగుతుందో ఆ ప్రాంతాలలో ఉత్పత్తిని ప్రభుత్వమే సేకరించి తక్కువ ఉత్పత్తి జరిగే ప్రాంతాలలో చౌక ధరలలో సరఫరా చేస్తుంది. కొన్నిసార్లు అత్యవసర పరిస్థితులలో కరువు ప్రాంతాలలోను, మారుమూల కొండ ప్రాంతాలలోను నివసించే వారికి వస్తువులను ప్రభుత్వమే సరఫరా చేస్తుంది.

ప్రజా పంపిణీ వ్యవస్థలో కొన్ని ముఖ్యాశయాలను మనమిక్కడ పరిశీలిద్దాం: 1) నిరుపేద ప్రజలకు ఆహార ధాన్యాలను సముచిత ధరలకు అందించడం 2) వ్యవసాయ ఉత్పత్తులకు ఆకర్షణీయమైన ధరలు అందించి, వ్యవసాయదారులకు మరింత ప్రోత్సాహం కల్పించడం 3) వ్యవసాయ వస్తువులలో అనిశ్చితను, బ్లాక్‌మార్కెటింగ్ నివారించేందుకు అత్యవసర వస్తువులను గిడ్డంగులలో నిల్వచేసి సక్రమంగా నిర్వహించడం, ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు ఆహార ధాన్యాల నియంత్రణ, గిడ్డంగులను ఏర్పాటు చేసి, గ్రామీణ, కొండ ప్రాంతాలలో ఆహార ధాన్యాలను సక్రమంగా ప్రజానీకానికి అందించేందుకు భారత ప్రభుత్వం వివిధ పంచవర్ష ప్రణాళికలలో ప్రజా పంపిణీ వ్యవస్థకు ప్రాధాన్యమిచ్చింది.

ఆహార ధాన్యాలను వివిధ వర్గాల ప్రజలకుపంపిణీ చేసేందుకు చౌక దుకాణాలను ఏర్పాటు చేశారు. 1960 చివరకు మన దేశంలో 47 వేల చౌక దుకాణాలుండేవి. 1984 నాటికి వాటి సంఖ్య 3.24 లక్షలకు, 1994 నాటికి 4.24 లక్షలకు పెరిగాయి. వీటిలో 3.24 లక్షల చౌక ధరల దుకాణాలు వివిధ గ్రామీణ ప్రాంతాలలో నెలకొల్పగా 99 వేల చౌక ధరల దుకాణాలు మాత్రం పట్టణ ప్రాంతాలలో నెలకొల్పబడ్డాయి. ప్రతి చౌక ధరల దుకాణం 2000 జనాభాకు ఆహార ధాన్యాలను సరఫరా చేయవలసి ఉంటుంది. 1985-86లో 20.22 మిలియన్ల టన్నుల ఆహార ధాన్యాలు ఈ చౌకధరల దుకాణాల ద్వారా పంపిణీ చేసేందుకు సేకరించడం జరిగింది. ఇందులో 9.88 మిలియన్ టన్నుల బియ్యం 10.34 మిలియన్ టన్నులగోధుమలున్నాయి. 1993-94 నాటికి 23.75 మిలియన్ టన్నులకు పెరిగాయి. ఇందులో 10.90 మిలియన్ టన్నుల బియ్యం ఉండగా12.23 మిలియన్ టన్నులు గోధుమల సేకరణ జరిగింది. ఈ వివరాలను పట్టికలో పొందుపరిచాం. కాని ఈ సేకరించిన ఆహార ధాన్యాలలో 1991-92లో 87.8 లక్షల టన్నుల గోధుమలను 99.4 లక్షల టన్నుల బియ్యాన్ని ఈ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయడమైంది. 1993-94వ సంవత్సరంలో 50.6 లక్షల టన్నుల గోధుమలు 88.8 లక్షల టన్ను బియ్యం పంపిణీ జరిగింది.

## 8.7.3 ప్రజా పంపిణీ వ్యవస్థ - లోపాలు

నేటి వరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కేవలం బియ్యం, గోధుమలు వంటి ఆహార ధాన్యాలు మాత్రమే పంపిణీ చేస్తున్నారు. కానీ పేదప్రజలకు పౌష్టిక విలువలను అందించే జొన్నలు, సజ్జలు వంటి ఆహార ధాన్యాలను పంపిణీ చేయడంలో ఈ వ్యవస్థ శ్రద్ధ వహించడం లేదు. నివాసం ఉన్నవారికి మాత్రమే రేషన్‌కార్డులు ఇస్తున్నారు. మన దేశంలో నివాసం లేకుండా సరైనగృహ నిర్మాణాలు లేకుండా ఉన్న అనేక పేద ప్రజానీకం ఉన్నారు. వారిపై ప్రభుత్వం ఏ విధమైన చర్య తీసుకోవడం లేదు.

BRAOU

## 1. ప్రజాపంపిణీ వ్యవస్థలో ప్రయోజనాలు కొన్ని ప్రాంతాలకే పరిమితం కావడం

మన దేశంలో ప్రజా పంపిణీ వ్యవస్థ అందించే ప్రయోజనాలను 1980 నాటికి పరిశీలించిన, మొత్తంలో 63 శాతం వరకు పశ్చిమ బెంగాల్, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళ, ఆంధ్రప్రదేశ్ మొదలయిన ఐదు రాష్ట్రాలకే పరిమితమైంది. కాని బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో 47.72 శాతం జనాభా పేదరికపు రేఖ దిగువనున్నారు. కాని ఈ రాష్ట్రాలలో కేవలం 9.73 శాతమే ఆహార ధాన్యాలపంపిణీ జరుగుతున్నది. ఎస్.మహేందర్ దేవ్, ఎం.హెచ్.సత్యనారాయణ వారి పరిశోధన ఫలితంగా తేలింది.

**పట్టిక - 8.8 బియ్యం, గోధుమ సేకరణ (మిలియన్ టన్నులలో)**

| సంవత్సరం | బియ్యం | గోధుమలు | ఆహార ధాన్యాలు |
|---|---|---|---|
| 1985-86 | 9.88 | 10.34 | 20.22 |
| 1986-87 | 9.16 | 10.53 | 19.70 |
| 1987-88 | 6.90 | 7.88 | 14.99 |
| 1988-89 | 7.70 | 6.58 | 14.34 |
| 1989-90 | 11.87 | 8.94 | 21.00 |
| 1990-91 | 12.67 | 10.07 | 23.94 |
| 1991-92 | 10.75 | 7.75 | 18.50 |
| 1992-93 | 13.05 | 6.38 | 20.23 |
| 1993-94 | 10.90 | 12.83 | 23.75 |

మూలం: భారత ప్రభుత్వం ఆర్థిక సర్వే నివేదికలు 1993-94 Pg. 67

BRAOU

## 2. పట్టణ ప్రాంతాలకే పరిమితం కావడం

మన దేశంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రారంభం నుంచి పట్టణ ప్రాంతాలకే పరిమితం అవుతున్నదని పలువురు ఆర్థిక శాస్త్రవేత్తలు విమర్శించారు. 1984లో సి.ఎస్.జార్జి చేసిన పరిశోధన ప్రకారంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రయోజనాలు 85 శాతం పట్టణ ప్రాంతాలకే పరిమితం అయ్యాయని వీరు నిరూపించారు. 1990లో డ్రెజ్, ఎ.సేన్ ప్రజాపంపిణీ వ్యవస్థపై జరిపిన పరిశోధన ఫలితంగా తేలిందేమంటే మన దేశంలో కేరళ రాష్ట్రం ఒక్కటే ప్రజా పంపిణీ ఫలితాలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరింప చేసి, గ్రామీణ ప్రజల జీవన విధానానికి చేయూతనిచ్చింది. ఈ రాష్ట్రాల్లో 75 శాతం కన్నా ఎక్కువే చౌక ధరల దుకాణాలు గ్రామీణ ప్రాతాలలో నెలకొల్పారు.

## 3. ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వహణ అత్యధిక వ్యయం

ప్రజా పంపిణీ వ్యవస్థ ఒక వర్గపు ప్రజలకు మాత్రమే కాదు, ప్రజలందరికీ కావలసిన ఆహార ధాన్యాలను చౌక ధరలలో అందించే బాధ్యతను విధించడమైంది. దీనికి ఏవిధమైన లక్ష్యం (Target) లేకుండా పోయింది. ఈ వ్యవస్థ విధినిర్వహణ విస్తృతమైనది కాబట్టి అత్యధిక వ్యయంతో కూడుకున్నదని సి.హెచ్.హనుమంతరావు, సురేంద్.కె, సుబ్బారావు వంటి వారి అంచనాల వల్ల తేలింది. ఈ వ్యవస్థ నిర్వహణకు అయ్యే ఖర్చు మొత్తం ప్రణాళిక వ్యయంలో 10 శాతం కన్నా ఎక్కువే అవుతుందని అంచనా వేయడం జరిగింది.

## 4. ప్రజా పంపిణీ వ్యవస్థ ధరల పెరుగుతలకు దారితీయడం

ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వహణ వల్ల మార్కెట్‌లో ధరల పెరుగుదల దారి తీస్తుందని వివిధ ఆర్థిక శాస్త్రవేత్తలు అభిప్రాయం వెలిబుచ్చారు. ఈ ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వహణ నిమిత్తం ప్రభుత్వం ఏటేటా ఆహార ధాన్యాల సేకరణ పెరిగి పోవడం మూలంగా బహిరంగ మార్కెట్ వినియోగదారులు కొనుగోలు చేయడానికి ఆహార ధాన్యాలు మిగలడం లేదు. ఈ కారణంగా ఆహార ధాన్యాల ధరలు పెరుగుతాయి. ఇంకా ఆహార ధాన్యాల ప్రభుత్వం పెద్ద మొత్తాలలో సేకరించినా పంపిణీ మాత్రం తక్కువ చేస్తుంది. ఉదాహరణకు: 1990-91లో 41.56 మిలియన్ టన్నుల ధాన్యాన్ని సేకరించి, పంపిణీ నిమిత్తం కేవలం 15 మిలియన్ టన్నుల ధాన్యాన్ని విడుదల చేసింది.. మార్కెట్లో 26 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు తగ్గుదల ఏర్పడింది. ఈ కారణంగా మార్కెట్‌లో వ్యాపారస్తులు ఆర్థిక లాభాలను సంపాదించేందుకు ధరలు అధికంగా పెంచుతారు. వీటిని నియంత్రించేందుకు ఇటీవలి కాలం ప్రభుత్వం ప్రయత్నించి భంగపడింది.

## 5. అధిక సబ్సిడీని ప్రభుత్వం భరించడం

ప్రజా పంపిణీ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సబ్సిడీలను అందించి ప్రోత్సహించవలసి ఉంది. దీనివల్ల ప్రభుత్వ బడ్జెట్‌పై భారం అధికమైంది. అంటే భారత ఆహార సంస్థ కొనుగోలు చేసిన ధరకు, విడుదల చేసిన ధరకు మధ్య ఉన్న తేడానే సబ్సిడీ అంటారు. దీన్ని ప్రభుత్వం భరించాలి. ఈ సబ్సిడీలపై ప్రభుత్వం 1980-81లో 650 కోట్ల రూ॥లు భరించగా 1992-93 టికి రూ 3,000 కోట్లకు పెరిగింది. క్వింటాల్‌కు 1980-81లో భారత ఆహార సంస్థకు 43.36 చెల్లించారు. 1992-93 నాటికి 125 కన్న ఎక్కువ పెరిగిందని అతి తక్కువ ధరలలో ఆహార ధాన్యాలను పేద ప్రజలకుసరఫరా చేయవలసి ఉన్నందున ఎంతో కాలం నుంచి విడుదల చేసిన ధర (Issue Price of food grains) తక్కువగా ఉన్నందువల్ల కనీసం పాక్షికంగా కాని సేకరణ వ్యయం కాని, రవాణా నిల్వ పంపిణీ వంటి వ్యయాలకు కూడా సరిపోవడం లేదని మధాక్ పావస్వర్ (1990) చేసిన పరిశోధనలు తెలుపుతున్నాయి.

## 8.8 ముగింపు

అనాది కాలం నుంచి ప్రజలు ఆహార ధాన్యాల కోసం వ్యవసాయరంగం పైననే ఆధారపడి జీవిస్తున్నారు. పాశ్చాత్య దేశాలలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. దీనితో వ్యవసాయ రగంలో వృద్ధిరేటు, సాంకేతికాభివృద్ధి, ఆధునీకరణ సాధించాయి. మన దేశంలో కూడా 1967లో హరిత విప్లవం రావడంతో వ్యవసాయ రంగంలో వినూత్న మైన మార్పులు చోటు చేసుకున్నాయి. దీనితో సాంకేతికాభివృద్ధి, ఆధునీకరణ వంటివి వ్యవసాయ రంగంలో వృద్ధి రేటును పెంచాయి. కానీ ఈ రంగం అభివృద్ధికి వ్యవసాయ పనిముట్లు, సాంకేతిక పరిజ్ఞానం, రసాయనిక ఎరువుల తయారీలపై పారిశ్రామిక రంగంపై ఆధారపడవలసి వచ్చింది.

BRAOU

ప్రపంచ వ్యాపారంలో వివిధ దేశాల మధ్య వర్తక సంబంధాలు ఏర్పడ్డాయి. వ్యవసాయ, పారిశ్రామిక వస్తువుల మధ్యపోటీ పెరిగింది. పారిశ్రామిక వస్తువులను ఉత్పత్తి చేసే దేశాలు అంతర్జాతీయ వర్తకంలో వ్యవసాయ వస్తువులకు మార్పిడి చేస్తూ ఎక్కువ లాభాలు పొందుతున్నాయి. ఈ రెండు రంగాల మధ్య జరిగే వ్యాపారం ఏ రంగానికి అనుకూలంగా ఉందో, ప్రతికూలంగా ఉంటాయనేది, వర్తక నిబంధనల ద్వారా చర్చించడమైంది. ఈ వర్తక నిబంధనల మధ్య వివిధ ఆర్థిక శాస్త్రవేత్తల మధ్య జరిగిన చర్చను విపులంగా వివరించాం.

మన దేశంలో వివిధ ప్రణాళికలో వ్యవసాయరంగంలో ఉన్న ఉత్పత్తి ధోరణుల చర్చించడమే కాకుండా ఆహార ధాన్యాలలో ప్రధాన పంటలు పెంచడంలో ధరల ప్రభావం సప్లయ్ ఇతర అంశాలను విపులంగా చర్చించాం. ఆహార ధాన్యాల సేకరణ విధానాలలో ప్రభుత్వం అవలంబించిన వివిధ కార్యక్రమాలకు స్పందన ప్రజా పంపిణీ వ్యవస్థ పనితీరు లోపాలను సవివరంగా తెలుసుకొన్నాం.

## 8.9 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I *కింది ప్రశ్నలకు 40 పంక్తులలో జవాబులు రాయండి.***

1. మన దేశంలో ధరల విధానం అమలులో ప్రజా పంపిణీ వ్యవస్థ ఉపయోగాన్ని చర్చించి, లోపాలను వివరించండి.
2. వర్తక నిబంధనలంటే ఏమిటి? దీనిని ఎలా కొలుస్తారో వివరిస్తూ, దీనిపై వివిధ ఆర్థిక శాస్త్రవేత్తల మధ్య జరిగిన చర్చను విపులంగా వివరించండి
3. ప్రధాన పంటలలో సప్లయ్ స్పందనపై జరిగి వివిధ పరిశోధన ఫలితాలను వివరించండి.
4. వివిధ ప్రణాళికల కాలంలో భారత దేశ వ్యవసాయ రంగంలో ప్రధాన పంటల ఉత్పత్తుల ధోరణులను వివరించండి.

**II *కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబులు రాయండి.***

1. సప్లయ్ స్పందన, డిమాండ్ స్పందన భావనలను వివరించండి.
2. సేకరణ ధరలంటే ఏమిటి?
3. మిగులు నిల్వల ఆహార ధాన్యాల కార్యక్రమం.

## 8.10 చదవదగిన పుస్తకాలు


1. Krishna Bharadwaja — Accumulation, Exchange and Development Essays on the Urban Economy, Sage Publication. New Delhi, 1994.

2. Rudra. A.N. — Indian Agricultural Economics : Myths and Realities, Allied Publishers, New Delhi.

3. Agarwal A.N. — Indian Agricultural Problems : Progress and Prospects, Vikas Publishing House, New Delhi.

4. Subba Rao. R and D. Janisis — Agricultural Price Policy and Income Distribution in India, Oxford University Press, New Delhi.

5. Khusro A.M. — Readings in Agricultural Development, Allied Publishers Pvt. Ltd. Bombay.

6. Dantwala M.L — Agricultural Policy, Prices and Public Distribution System - A Review Indian Founder of Agricultural Economics Vol: 48 No.2, April - June, 1993.

7. Venkataramana L.S. (1979) : Inter-Sectoral Terms of trade and marketed surplus of Agriculture 1964-65 to 1973-74

8. Vittal. Nalini. (1986) : Inter-Sectoral terms of Trade in India A Story of Concept and Methods, Economic & Political Weekly 21(52) Review of Agriculture. Dec.1996

(1988) Inter-Sectoral terms of Trade in India - Reality and Hype - Economic and Political Weekly 23(39) Review of Agriculture.


B R A O U

| | |
|---|---|
| 9. Thamarajakshi 'R(1969)' | Industrial Terms of Trade and marketed ,surplus of Agriculture produce 1951-52 to 1965-66, EPW 4(26) Review of Agriculture June. |
| (1977) | Role of price in centre in Its relating Agricultural Production in developing Economy, Tata MeGraw Hill. New Delhi. |
| (1965) | Interrelation between Agriculture and Industry, Key Note paper presented at the 68th Annual Conference of the Indian Economic Association. |



రచయిత

డా. బి. సుందర్ రావు


BRAOU

BRAOU

# ఖండం - 3 : పారిశ్రామిక, అవస్థాపనల అభివృద్ధి

అభివృద్ధిచెందిన ఆర్థికవ్యవస్థల చరిత్రను పరిశీలిస్తే ఆ దేశాల సత్వర ఆర్థికాభివృద్ధిలో పారిశ్రామికీకరణ ప్రముఖపాత్రవహించిన విషయం స్పష్టమవుతుంది. భారతదేశంలో స్వాతంత్ర్యానికి ముందు పరిశ్రమల అభివృద్ధి చెప్పుకోతగ్గ విధంగా జరగలేదు.

ఈ ఖండం స్వాతంత్ర్యానంతరం పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి చేసిన విధాన నిర్ణయాలను వివరించడంతో మొదలయి (యూనిట్-13) పారిశ్రామికాభివృద్ధికి అవస్థాపన సౌకర్యాలకల్పన ఆవశ్యకతను (యూనిట్-13) వివరించడంతో ముగుస్తుంది. ఈ రెండింటి మధ్య పారిశ్రామికాభివృద్ధి తీరుతెన్నులను గురించి, పారిశ్రామికాభివృద్ధిలో విదేశీ పెట్టుబడుల పాత్రను (యూనిట్-11), మనదేశఅభివృద్ధిలో చిన్నతరహా పరిశ్రమల స్థానాన్ని (యూనిట్-12) వివరించడం జరుగుతుంది. ఆయా అంశాలను వివరించేసందర్భంలో -ముఖ్యంగా విదేశీమూలధనం పాత్రను వివరించి, ఈ మధ్యకాలంలో విధాన నిర్ణయంలో కనిపించే సరళీకృత ఆర్థిక విధానాన్ని విపులంగా చర్చించడం జరిగింది.

**ఈ ఖండంలో ఐదు భాగాలను పొందుపర్చాం**

భాగం - 9 : స్వాతంత్ర్యానంతరం పారిశ్రామిక విధానం

భాగం - 10 : పారిశ్రామికాభివృద్ధి తీరుతెన్నులు

భాగం - 11 : ఆర్థికాభివృద్ధి - విదేశీ పెట్టుబడుల పాత్ర

భాగం - 12 : ఆర్థికాభివృద్ధి - చిన్నతరహా పరిశ్రమల పాత్ర

భాగం - 13 : పారిశ్రామికాభివృద్ధి - అవస్థాపన సౌకర్యాల ఆవశ్యకత

BRAOU

BRAOU

# భాగం - 9 : స్వాతంత్ర్యానంతరం పారిశ్రామిక విధానం

విషయ క్రమం

9.0 లక్ష్యాలు

9.1 పరిచయం

9.2 పారిశ్రామిక విధానం, నిర్వచనం

9.3. పారిశ్రామిక విధాన తీర్మానాలు, 1948, 1956

9.4 పారిశ్రామిక విధానంలో 1956 తరవాతి కాలంలో వచ్చిన మార్పులు

9.4.1 నూతన పారిశ్రామిక విధానం 1991

9.5 నూతన పారిశ్రామిక విధానం: విమర్శనాత్మక పరిశీలన

9.6 ముగింపు

9.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

9.8 చదవదగిన పుస్తకాలు

9.9 భావనలు

9.10 పారిభాషిక పదకోశం

## 9.0 లక్ష్యాలు

ఒక దేశ ఆర్థికవ్యవస్థలో పారిశ్రామిక రంగం ప్రముఖమైనది. కానీ భారతదేశంలో స్వాతంత్ర్యానికి ముందు పరిశ్రమల రంగం ఎక్కువగా అభివృద్ధి చెందలేదు. భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగ ప్రాధాన్యత అధికంగా ఉండేది. అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక చరిత్రను పరిశీలిస్తే ఆదేశాల సత్వర ఆర్థికాభివృద్ధిలో పారిశ్రామికీకరణ (Industrialisation) ప్రముఖ పాత్ర వహించింది. అంతేకాకుండా ప్రణాళికాబద్ధ ఆర్థికాభివృద్ధి ద్వారా సోవియట్ యూనియన్ సత్వర అభివృద్ధి సాధించింది.

BRAOU

ఆర్థికాభివృద్ధి జరిగి ప్రజల జీవన ప్రమాణాలు సత్వరంగా పెరగాలంటే ప్రణాళికాబద్ధ పారిశ్రామికీకరణ అవసరమని భావించి స్వాంతంత్ర్యం వచ్చిన తరవాత భారత ప్రభుత్వం ప్రణాళికలను ప్రవేశపెట్టింది, పారిశ్రామిక విధానాలను రూపొందించింది. ఈ యూనిట్ ముఖ్య లక్ష్యం స్వాంతంత్ర్యం వచ్చిన తరవాత భారతదేశపు పారిశ్రామిక విధానాన్ని చర్చించడం, పారిశ్రామిక లైసెన్సింగ్ విధానంలో మార్పులు చెప్పుకోవడం మరొక లక్ష్యం. పబ్లిక్ రంగం పరిధిని గురించి, ఆ పరిధిలో వచ్చిన మార్పులను గురించి చర్చించడం ఇంకొక లక్ష్యం. భారతదేశంలో పారిశ్రామిక విధానాన్ని గురించి సమగ్రంగా చర్చించడం ఈ యూనిట్ ముఖ్య ఉద్దేశం.

## 9.1 పరిచయం

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కాలంలో ప్రపంచంలో రెండు శక్తి కూటాలు (Power blocs) ఉండేవి. ఒక శక్తి కూటమి అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఆదేశపు అనుయాయులు (allies). దీన్ని పశ్చిమ శక్తి కూటమిగా వ్యవహరించేవారు. రెండవ శక్తి కూటమి సోవియట్ యూనియన్, ఆదేశపు అనుయాయులు.దీన్ని తూర్పు శక్తి కూటమిగా వ్యవహరించేవారు. ఆర్థిక దృష్ట్యా చూస్తే పశ్చిమ శక్తి కూటమి పెట్టుబడిదారీ వ్యవస్థకు

ప్రతినిధి అయితే తూర్పు కూటమి కమ్యూనిస్టు వ్యవస్థకు ప్రతినిధి. రెండూ తమతమ ఆర్థిక వ్యవస్థల ద్వారా ఆర్థిక శక్తిని బాగా పుంజుకున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ప్రథమ శ్రేణి నాయకులైన నెహ్రూ, ఆయన అనుయాయులు రెండు వ్యవస్థలలోని మంచిని, లాభాన్ని పొందేవిధంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దడానికి నిశ్చయించారు. ఈ ప్రాథమిక నిర్ణయమే పారిశ్రామిక విధాన రూపకల్పనకు ప్రాతిపదిక అయింది.

## 9.2 పారిశ్రామిక విధానం - నిర్వచనం

భారతదేశ పారిశ్రామిక విధాన తీర్మానాలను గురించి చెప్పుకునే ముందు పారిశ్రామిక విధాన నిర్వచనాన్ని గురించి తెలుసుకుందాం. పారిశ్రామిక విధాన భావన చాలా సమగ్రమైంది. పారిశ్రామికీకరణ పోకడలను నిర్ణయించే, పారిశ్రామిక సంస్థల అదుపును నిర్ణయించే, అన్ని పద్ధతులు, సూత్రాలు, నియామాలు, నియంత్రణలు అన్నింటిని తెలియచేసేది పారిశ్రామిక విధానం.

పరిశ్రమను స్థాపించడానికి అవసరమైన నిబంధలను, సూత్రాలను తెలియచేసేది పారిశ్రామిక విధానం. ఏ నియమాలకు, నిబంధనలకు కట్టుబడి పరిశ్రమను నడిపించాలో చెప్పేది పారిశ్రామిక విధానం. పారిశ్రామికీకరణ కొనసాగడం ఎలా జరగాలన్నది, ఏ లక్ష్యాల సాధనకు జరగాలన్నది చెప్పేది కూడా పారిశ్రామిక విధానం.

## 9.3 పారిశ్రామిక విధాన తీర్మానాలు - 1948, 1956

### 9.3.1 1948వ పారిశ్రామిక విధాన తీర్మానం

ఏప్రెల్ 1948 పారిశ్రామిక విధాన తీర్మానం మిశ్రమ ఆర్థిక వ్యవస్థను ఏర్పరచదలచింది. అందుకుగాను కొన్ని పరిశ్రమలను ప్రైవేటు రంగానికి కొన్ని పరిశ్రమలను పబ్లిక్ లేదా ప్రభుత్వ రంగానికి కేటాయించింది.

### ఎ. పరిశ్రమల వర్గీకరణ

ఈ తీర్మానం పరిశ్రమలను నాలుగు వర్గాలుగా **(categories)** విభజించింది.

1. ఆయుధాలు, తత్సంబంధిత సామాగ్రి, అణుశక్తి ఉత్పాదన, నియంత్రణ, రైలు రవాణా సౌకర్యపు ఆధిపత్యం యాజమాన్యం. ఇవి కేవలం ప్రభుత్వ రంగానికే పరిమితం చేయడం జరిగింది.

2. బొగ్గు, ఇనుము, ఉక్కు, విమానాల తయారీ, నౌకా నిర్మాణం, టెలిఫోన్, టెలిగ్రాఫ్, నిస్తంత్రి యంత్ర సామాగ్రి, పరిశ్రమలు (రేడియోలను మినహాయించి)ఇకపై ఆ పబ్లిక్ రంగంలోనే స్థాపించడం జరుగుతుంది.

3. కేంద్ర ప్రభుత్వం దృష్టిలో పారిశ్రామిక ప్రాధాన్యతగల పరిశ్రమలు ఈ వర్గంలో చేర్చడమైంది. ఉప్పు, మోటారు వాహనాలు, ట్రాక్టర్లు, ప్రై మొవర్స్, ఎలక్ట్రిక్ ఇంజనీరింగ్, భారీ యంత్ర సామాగ్రి, మెషీన్ టూల్స్, భారీ రసాయనాలు, ఎరువులు ఎలక్ట్రో కెమికల్ పరిశ్రమలు, ఇనుముకాని ఇతర లోహాలు, రబ్బరు తయారీ, పవరును, పారిశ్రామిక ఆల్కాహాలు, ప్రత్తి, ఊలు పరిశ్రమలు, సిమెంట్, పంచదార, న్యూస్ ప్రింట్, సముద్ర విమానయానాలు, ఖనిజాలు గనుల్లో లభ్యమయ్యేది. **(Minerals)** రక్షణకు సంబంధించిన పరిశ్రమలు ప్రభుత్వ ప్రణాళికకు, నియంత్రణకు కట్టుబడి ఉంటాయి.

BRAOU

4. పైన చెప్పిన పరిశ్రమలను మినహాయించి ఇతర పరిశ్రమలను ప్రైవేట్ రంగానికి (సహకార రంగంతో కలుపుకుని) ఇవ్వడం జరిగింది.

సూక్ష్మంగా చెప్పాలంటే ప్రాథమిక భారీ పరిశ్రమలు, వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగిన పరిశ్రమలు పబ్లిక్ రంగానికి ప్రత్యేకించడం జరిగింది. కొన్ని ముఖ్య పరిశ్రమలపై ప్రభుత్వ అజమాయిషీ ఉంటుంది. ఇతర పరిశ్రమలు ప్రైవేటు రంగానికి కేటాయించారు.

## బి. విదేశీ మూలధనానికి సంబంధించిన విధానం

భారతదేశంలో పారిశ్రామికీకరణ ప్రక్రియను త్వరితం చేయడానికి విదేశీ మూలధనం, సాంకేతిక పరిజ్ఞానాల ఆవశ్యకతను ప్రభుత్వం గుర్తించింది. అయితే సూత్రబద్ధంగా ఆధిపత్యంలో ప్రముఖ ఆసక్తి (major interest), నియంత్రణ భారతీయుల్పై ఉండాలని తీర్మానం స్పష్టం చేసింది. అన్ని సంబంధిత పరిశ్రమలలోను భారతీయులకు శిక్షణ ఇవ్వడం ద్వారా విదేశీ నిపుణుల స్థానంలో కాలక్రమంలో భారతీయులను నియమించడం జరుగుతుంది. ఈ విధంగా విదేశీ మూలధన, సాంకేతిక పరిజ్ఞాన అవసరాన్ని గుర్తించినా క్రమంగా పరిశ్రమల భారతీకరణను ఈ తీర్మానం స్పష్టంచేసింది.

మిశ్రమ ఆర్థికవ్యవస్థ రూపొంది, ప్రైవేటు పబ్లిక్ రంగాలు సంయుక్తంగా పారిశ్రామికీకరణను కొనసాగించాలన్నది 1948 తీర్మాన ముఖ్య ఉదేశం అని గుర్తుంచుకోవలసిఉంది.

## 9.3.2 పారిశ్రామిక విధాన తీర్మానం 1956

1948 పారిశ్రామిక విధాన తీర్మానం అమలు తరవాత దేశంలో కొన్ని గణనీయమైన మార్పులు వచ్చాయి. ప్రణాళికలు అమలు ఆరంభమై మొదటి పంచవర్ష ప్రణాళిక పూర్తయింది. దేశ పార్లమెంటు సామ్యవాద తరహా సమాజం (socialist pattern of society) దేశ ఆర్థిక సాంఘిక విధానం ప్రాథమిక లక్ష్యంగా ఆమోదించింది. ఈ మార్పులు కొత్త పారిశ్రామిక విధానం రూపొందిచాల్సిన ఆవశ్యకతను తెలియచేశాయి. తత్ఫలితంగా ఏప్రిల్ 1956 లో రెండో పారిశ్రామిక విధాన తీర్మానం ప్రకటించడం జరిగింది. ఈ తీర్మానం 1948 తీర్మానానికి ప్రత్యామ్నాయం అయింది. అంటే 1948 తీర్మానం స్థానంలో ఈ కొత్త విధాన తీర్మానం అమలు అయింది. ఈ తీర్మానం ముఖ్య అంశాలను కింద విధంగా చెప్పవచ్చు :

BRAOU

### 1. పరిశ్రమల కొత్త వర్గీకరణ

ఇంతకు మునుపు 1948 తీర్మానంలో వర్గీకరణతో సారూప్యమున్న వర్గీకరణ 1956 తీర్మానం చేసింది. ఈ వర్గీకరణ పాత వర్గీకరణ కంటే నిర్దిష్టమైంది. ప్రభుత్వరంగ పరిధిని విస్తృతం చేసింది. పరిశ్రలను మూడు వర్గాలుగా విభజించడమైంది.

**(ఎ) షెడ్యూల్ ఎ పరిశ్రమలు :** ప్రభుత్వ రంగానికే పరిమితమైన పరిశ్రమలు ఈ షెడ్యూలులో పేర్కొన్నారు. ఇవి సంఖ్యలో పదిహేడు: ఆయుధాలు, తత్సంబంధిత సామాగ్రి, అణుశక్తి, ఇనుము ఉక్కు, భారీ ఇనుము ఉక్కు ఉత్పత్తులు (Heavy casting forging of iron and steel) ; ఉక్కు పరిశ్రమ, గనులు యంత్ర పరికరాల తయారీ మొదలైన వాటిలో ఉపయోగపడే భారీయంత్రాల పరిశ్రమ, భారీ ఎలక్ట్రికల్ పరిశ్రమలు; బొగ్గు; గనులలో లభ్యమయ్యే చమురులు (mineral oils) ; గనులు ;ఇనుప ఖనిజం, రాగి, లెడ్, జింక్ వంటి ఇతర ఖనిజాలు, విమానాల తయారీ; విమానయానం (Air transport), రైలు రవాణా (Railway transport) నౌకా నిర్మాణం (Ship building) టెలిఫోన్, టెలిగ్రాఫ్, నిస్తంత్రి పరికరాలు (wireless

equipment) విద్యుచ్ఛక్తి ఉత్పాదన, పంపిణీ (generation and distribution of electricity)

**బి. షెడ్యూలు బి పరిశ్రమలు :** క్రమంగా పబ్లిక్ రంగంలోనే అభివృద్ధి చెయ్యాల్సిన పరిశ్రమలు ఈ షెడ్యూల్‌లో చేర్చారు. ఈ షెడ్యూల్‌లో పన్నెండు పరిశ్రమలు ఉన్నాయి.షెడ్యూల్ ఎ లో లేని గని సంబంధిత పరిశ్రమలు (other mining industries), ఫెరో ఎలోయిస్, పరికర ఉక్కులు (tool steels); రసాయన పరిశ్రమలు; ఏంటీ బయోటిక్స్, ఇతర ముఖ్య ఔషధాలు : కృత్రిమ రబ్బరు (synthetic rubber), బొగ్గు కార్బొనైజేషన్ (carbonisation of coals), రసాయనిక గుజ్జు (chemical pulp) రోడ్డు, సముద్ర రవాణా.

**సి. షెడ్యూల్ సి లోని పరిశ్రమలు :** పైన చెప్పుకున్న పరిశ్రమలను మినహాయించి ఇతర పరిశ్రమలన్నీ ప్రైవేట్ రంగానికి కేటాయించడమైనంది. ప్రైవేట్ రంగపు చొరవకు, ఉద్యమిత్వానికి ఇచ్చిన పరిశ్రమలు ప్రభుత్వపు ఆర్థిక సాంఘిక విధానబద్ధమైనవిగా, పరిశ్రమలు (అభివృద్ధి నియంత్రణ) చట్టం, ఇతర సంబంధిత చట్టాలకు కట్టుబడి ప్రైవేట్ రంగం ద్వారా అభివృద్ధి చెందుతాయి.

పరిశ్రమలను పై విధంగా వర్గీకరించి ప్రైవేట్, పబ్లిక్ రంగాల పరిధులను స్పష్టంగా నిర్వచించినప్పటికీ ఆ వర్గాలకు సంబంధించి పట్టు విడుపులు (flexibility) లేక పోలేదు. పబ్లిక్ రంగానికి పరిమితమైన పరిశ్రమలలో కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ప్రైవేట్ రంగాన్ని అనుమతించడం జరగవచ్చు. అలానే ప్రైవేట్ రంగానికి కేటాయించిన పరిశ్రమలలో పబ్లిక్ రంగం కూడా ప్రవేశించవచ్చు. ప్రైవేట్ రంగం, పబ్లిక్ రంగం పరస్పర అవగాహనతో సహకార దృక్పథంతో దగ్గర సంబంధాలతో పనిచేయవచ్చు. తీర్మానపు ముఖ్య లక్ష్యం మిశ్రమ ఆర్థిక వ్యవస్థ (mixed economy) ని అభివృద్ధి చెయ్యడం అని గమనించాల్సిఉంది.

## 2. వివక్షలేకుండా ప్రైవేట్ రంగాన్ని న్యాయబద్ధంగా చూడడం

సమర్థవంతంగాను, నమ్మకంతోను ప్రైవేట్ రంగం పనిచేసేందుకు ప్రభుత్వం అవస్థాపన సౌకర్యాలు (రవాణా, శక్తి, ఇతర సేవలు) వృద్ధి పరచడం, తగిన కోశ, ఇతర విధానాలను అమలు చెయ్యడం ద్వారా ప్రభుత్వం ప్రైవేట్ రంగం అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. ప్రైవేట్ రంగం సమర్థవంతంగాను, పూర్తి నమ్మకంతోను పనిచేసేందుకు అవసరమైన పరిస్థితులను కల్పిస్తుంది. ప్రైవేట్ రంగానికి రుణ సదుపాయాలను అందించేందుకు సంస్థలను స్థాపించడం కొనసాగిస్తుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలోని సహకార సంస్థలకు ప్రత్యేక సహాయాన్ని ప్రభుత్వం సమదృష్టితో చూస్తుంది, వివక్షలేకుండా రెంటిని సమంగా భావిస్తుంది.

## 3. గ్రామీణ, చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం

గ్రామీణ చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించే ఉద్దేశంతో వాటికి ఆలంబనగా నిలిచే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ దిగువ చర్యలను చేబడుతుంది.

1. పెద్ద తరహా పరిశ్రమల రంగం ఉత్పత్తి పరిమాణాన్ని నియంత్రిస్తుంది, ఉత్పత్తుల మీద ఆంక్షలను విధిస్తుంది.
2. పన్ను విధింపు విషయంలో రెండు రంగాలకు మధ్య చిన్న తరహా రంగానికి అనుకూలంగా ఉండేట్లు చూస్తుంది. పన్ను విధింపులో వివక్షచూపుతుంది. (differential taxation)
3. పన్ను విధింపులో వివక్ష లేదా చిన్న తరహా పరిశ్రమలకు రాయితీలను అందిస్తుంది.

BRAOU

4. చిన్న తరహా పరిశ్రమలలో సాంకేతిక పద్ధతులను ఆధునీకరించడం ద్వారా, నిర్వహణ పద్ధతులను ఆధునీకరించడం ద్వారా వాటి పోటీ సామార్థ్యాన్ని పెంచడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది.

### 4. ప్రాంతీయ అసమానతల తొలగింపు

ప్రాంతాల మధ్య ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు కృషిజరగాలని తీర్మానం పేర్కొంది. పారిశ్రామికీకరణ వల్ల లాభాలు అన్ని ప్రాంతాలకు ఒనగూడి అసమానతలు తగ్గడానికి కారణంకావాలని తీర్మానం భావించింది. దేశమంతటిలో జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే ప్రాంతాలకు సంబంధించి వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధులు సంతులిత (balanced) రీతిలో జరగాలన్న ఆలోచనను తీర్మానం సమర్థించింది.

### 5. శ్రామికులకు కావలసిన సదుపాయాలను అందించడం

సామ్యవాద లక్ష్యంతో కొనసాగే ప్రజాస్వామ్యంలో అభివృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో శ్రామికులు ప్రధాన భాగస్వాములుగా తీర్మానం గుర్తించింది. అభివృద్ధి కృషిలో శ్రామికులు ఉత్సాహంతో పాల్గొనేటందుకు పారిశ్రామిక శాంతిని కాపాడడం అవసర నియమమని తీర్మానం గుర్తించింది. శ్రామికుల జీవన ప్రమాణాలను పెంచడం, వారి సమర్థతను మెరుగుపరచడం అవసరమని తీర్మానం స్పష్టం చేసింది. నిర్వహణలో శ్రామికులకు, సాంకేతిక సిబ్బందికి ముఖ్య పాత్ర ఇవ్వాలని తీర్మానం చెప్పింది. పబ్లిక్ రంగ సంస్థలు ఈ విషయంలో ప్రైవేట్ రంగ సంస్థలకు మార్గదర్శకం కావాలని తీర్మానం ఆశించింది.

## 9.3.3 1956 తీర్మానపు మదింపు (Assessment of 1956 Resolution)

రాజకీయంగా భారతదేశ రాజ్యాంగానికి ఆర్థికంగా సరితూగేది 1956 తీర్మానమని పలువురు ప్రశంసించారు. పారిశ్రామిక ప్రగతి ఆధారంగా సామ్యవాద సంఘ స్థాపన, మిశ్రమ ఆర్థికవ్యవస్థను రూపొందించాలనే లక్ష్యాలకు నిర్దిష్టంగా రూపొందించాలనే లక్ష్యాలకు నిర్దిష్టరూపానిచ్చింది 1956 తీర్మానం. ఏ పరిశ్రమనైనా స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానికి ఉందని 1956 తీర్మానం స్పష్టం చేసింది. త్వరితగతిని ఆర్థికాభివృద్ధి సాధించడంలో ప్రైవేట్ రంగం సామార్థ్యాన్ని ప్రభుత్వం శంకించింది. అందుకే ఆ లక్ష్య సాధన కోసం పబ్లిక్ రంగాన్ని ఎంచుకుంది. ఈ విధంగా 1956 తీర్మానం పబ్లిక్ రంగంపై పెద్ద బాధ్యతని ఉంచింది. అలా అని ప్రైవేట్ రంగం పాత్రని తక్కువగా చూడలేదు. ఈ తీర్మానం ప్రైవేట్ రంగాన్ని కబళించే యత్నం తీర్మానం ద్వారా జరిగిందన్న విమర్శ కేవలం అపోహ మాత్రమే. 1956 తీర్మానం ప్రైవేట్ రంగానికి ఆర్థిక వ్యవస్థలో శాశ్వత స్థానాన్నిచ్చింది. ప్రైవేట్ రంగం అభివృద్ధికి అవసరమైన సదుపాయాలను, ప్రోత్సాహకర వాతావరణాన్ని పబ్లిక్ రంగం అందించాలన్నది తీర్మానం ముఖ్య అంశం అని ఈ సందర్భంగా గమనించాలి. రెండు రంగాల మధ్య సామరస్యాన్ని తప్ప వైరుధ్యాల కలిగించే ఉద్దేశం తీర్మానానికి లేదు. అయితే ప్రణాళికాబద్ధ ఆర్థిక వ్యవస్థలో పబ్లిక్ రంగం సీనియర్ వాటాదారుగా దేశ సత్వర ఆర్థిక ప్రగతికి కృషి చేయాలన్నదే తీర్మానం ముఖ్య ఉద్దేశం.

అంతేకాకుండా ప్రైవేట్ రంగం విస్తరణకు తీర్మానం చాలా అవకాశాలిచ్చింది. తీర్మానం తరవాత కాలంలో వచ్చిన పరిణామాలు ప్రైవేట్ రంగం ప్రాధాన్యతను స్పష్టం చేశాయి. పబ్లిక్ రంగం విస్తరణకు ఉద్దేశించిన చాలా పరిశ్రమలలో ప్రైవేట్ రంగ సంస్థలకు లైసెన్సులు ఇవ్వడం జరిగింది. బొగ్గు, చమురు, ఎరువులు, ఇంజనీరింగ్ మొదలైన పరిశ్రమలు ఇందుకు ఉదాహరణలు. మూడు పశ్చిమ చమురు కంపెనీలు చమురు శుద్ధి కర్మాగారాన్ని స్థాపించడాన్ని ప్రభుత్వం అనుమతించింది. చమురు నిక్షేపాన్ని కనుగొనేందుకు (oil exploration) ప్రభుత్వం స్టాన్‌వాక్ (Stanvoc) తో ప్రభుత్వ మైనారిటీ వాటాతో ఒప్పందాన్ని కుదుర్చుకుంది. (స్టాన్‌వాక్ తర్వాత ఎస్సో (ESSO) గా వ్యవహరించడం మొదలైంది నిస్సందేహంగా ప్రభుత్వ విధానం వల్ల పబ్లిక్ రంగం

BRAOU

త్వరితగతిని విస్తరించడం జరిగింది. కానీ పబ్లిక్ రంగ విస్తరణ వల్ల ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అత్యధిక ప్రోత్సాహంలభించింది.

## 9.4 పారిశ్రామిక విధానంలో 1956 తరవాతి కాలంలో వచ్చిన మార్పులు

1956 పారిశ్రామిక విధాన తీర్మానం ఆధారంగానే 1973, 1977, 1980, 1985, 1986 లో పారిశ్రామిక విధానానికి సంబంధించిన అనేక ప్రకటనలు చేశారు. 1973 నాటి విధాన ప్రకటన అత్యధిక ప్రాధాన్యమున్న పరిశ్రమల (high priority industries) ను గుర్తించి ఆ పరిశ్రమలలోకి పెద్ద పారిశ్రామిక గృహాలు (large industrial houses), విదేశీ సంస్థలు పెట్టుబడి పెట్టడాన్ని అనుమతించింది. జనతా పార్టీ హయాంలో 1977 లో చేసిన పారిశ్రామిక విధాన ప్రకటన చిన్న పరిశ్రమలు, కుటీర పరిశ్రమల ప్రాముఖ్యాన్ని, పాత్రను నొక్కి చెప్పింది. 1980 నాటి పారిశ్రామిక విధాన ప్రకటన స్వదేశీ మార్కెట్లలో పోటీ తత్వాన్ని ప్రోత్సహించడంతో పాటు ఆధునికీకరణ, సాంకేతిక అభివృద్ధి మొదలైన అంశాలకు ప్రాధాన్యమిచ్చింది. ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానం అవసరమున్న పరిశ్రమల్లో విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించింది. పోటీతో కూడిన ఎగుమతుల అభివృద్ధికి పునాదులు వేసింది. ఆరో పంచవర్ష ప్రణాళికలో ఈ విధానాలే ప్రతిఫలించాయి. ఈ ప్రణాళికలో ఈ విధానాల కారణంగా సత్వర పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన వాతావరణం ఏర్పడింది. ఈ విధంగా ఏడో పంచవర్ష ప్రణాళికకు ముందు విస్తృతమైన స్థాయిలో పారిశ్రామిక ప్రాథమిక సదుపాయాల కల్పన జరిగింది. మౌలికమైన పరిశ్రమలు, యంత్రాలు యంత్ర పరికరాలను తయారుచేసే పరిశ్రమలను ఏర్పాటు చేయడం జరిగింది. ముడిసరుకులు, పూర్తిగా తయారైన వస్తువుల విషయంలో దేశం స్వావలంబన సాధించింది. పారిశ్రామికంగా సాధించిన బలాన్ని కొనసాగించేందుకు, కొత్తగా ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కొనేందుకు సంసిద్ధత అవసరాన్ని ఏడో పంచవర్ష ప్రణాళిక గుర్తించింది. 1985, 1986 సంవత్సరాలలో ప్రవేశపెట్టిన విధానపరమైన మార్పులు, పద్ధతుల్లో మార్పులు, ఉత్పాదకతను పెంచడానికి, ఉత్పత్తి వ్యయాలను తగ్గించడానికి, నాణ్యతను పెంచడానికి ఉద్దేశించినవి. పారిశ్రామిక రంగం అంతర్జాతీయంగా ఎదురయ్యే తీవ్ర పోటీ పరిస్థితులకు తట్టుకునినిలబడేట్టు చేయాలన్న లక్ష్యానికి ప్రాధాన్యతనిచ్చాయి. ప్రభుత్వ రంగ సంస్థలపై అంతవరకు ఉన్న అడ్డంకుల్ని ఆంక్షల్ని తొలగించి వాటికి స్వయం ప్రతిపత్తి కల్పించాయి. సాంకేతిక, నిర్వాహక ఆధునీకరణ ఆధారంగా ఉత్పాదకత పెంపుదల, ప్రపంచ మార్కెట్ పోటిని తట్టుకునే సమర్థత సాధించే ప్రయత్నం జరిగింది. గుత్త సంస్థల నిరోధక చట్టం (MRTP Act) ఫెరా చట్టం (Foreign Exchange Regulation Act) పరిధిలోకి వచ్చే పరిశ్రమలకు చాలా రకాలైన వెసులుబాటులు (relaxations) కల్పించడం జరిగింది. 22 పరిశ్రమలకు సంబంధించి ఎమ్.ఆర్.టి.పి. ఫెరా కంపెనీలపై అమలులో ఉన్న నియంత్రణను తొలగించారు. ఎం.ఆర్.టి.పి చట్టం పరిధిలోకి వచ్చే కంపెనీల గరిష్ఠ ఆస్తుల పరిమితిని 20 కోట్ల రూపాయల నుంచి వంద కోట్లకు పెంచారు. ఈ సడలింపు ఫలితంగా ఎం.ఆర్.టి.పి చట్టం పరిధినుంచి 112 కంపెనీలు బయటపడి 379 కంపెనీలు మాత్రమే మిగిలాయి. ఈ విధాన పద్ధతులలో మార్పుల కారణంగా ఏడో పంచవర్ష ప్రణాళికా కాలంలో భారత పారిశ్రామిక రంగం గణనీయంగాఅభివృద్ధిచెంది 8.5 శాతం వృద్ధి రేటు సాధించింది.

### 9.4.1 నూతన పారిశ్రామిక విధానం, 1991

1991 జులై 24 న ప్రకటించిన నూతన పారిశ్రామిక విధానంలో ప్రభుత్వం పారిశ్రామిక నియంత్రణ, అభివృద్ధికి సంబంధిచి మౌలికమైన, విప్లవాత్మకమైన మార్పులు చేసింది. 'మార్పుతోపాటు అభివృద్ధి కొనసాగింపు' (continuity with change) అన్న మౌలికతత్వం ఈ నూతన పారిశ్రామిక విధానానికి ప్రాతిపదిక.

BRAOU

నూతన పారిశ్రామిక విధానం కింది లక్ష్యాలను సాధించడాన్ని ప్రతిపాదించారు :

1. గత నాలుగు దశాబాలుగా ప్రణాళికాబద్ధ పారిశ్రామికాభివృద్ధికి సంబంధించిన విజయాలను సంఘటితపరిచి ఆ విజయాలు పునాదిగా భవిష్యత్తులో అభివృద్ధిని తీర్చిదిద్దడం.
2. గత నాలుగు దశాబ్దాల కాలంలో పరిశ్రమల అభివృద్ధికి ఆటంకంగా తయారైన అవరోధాలను తొలగించడం, పక్కదారులు పట్టిన సందర్భంలో వాటిని సరిదిద్దడం.
3. ఉత్పాదకతలోను, ఉపాధి కల్పనలోను నిరంతరాభివృద్ధి సాధించడం.
4. అంతర్జాతీయంగా పారిశ్రామిక రంగం పోటీకి నిలబడడం

ఈ లక్ష్యాల సాధనలో పర్యావరణాన్ని రక్షించడం, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతగా వినియోగించడం అనే ముఖ్యమైన అంశాలు విస్మరించడం జరగదు. ఈ లక్ష్యాల సాధన కోసం ప్రభుత్వం కింది విధానాలను మార్చడానికి చొరవ తీసుకుంది :

ఎ. పరిశ్రమలకు లైసెన్సులు
బి. విదేశీ పెట్టుబడులు
సి. విదేశీ సాంకేతిక ఒప్పందాలు
డి. ప్రభుత్వ రంగం పెట్టుబడి
ఇ. ఎం. ఆర్.టి.పి. చట్టం

చిన్న తరహా పరిశ్రమలు, కుటీర పరిశ్రమల అభివృద్ధికి విధానాన్ని ప్రత్యేకంగా ప్రకటించారు. నూతన పారిశ్రామిక విధానంలోని వివిధ అంశాలను ఇప్పుడు తెలుసుకుందాం.

## 1. పరిశ్రమలకు లైసెన్సులు

దత్ కమిటీ (ఇండస్ట్రియల్ లైసెన్సింగ్ పాలసీ ఎంక్వయిరీ కమిటి, 1967) నివేదికలోని సిఫారుల ఆధారంగా లైసెన్సింగ్ విధానంలో అనేక మార్పులు, సడలింపులు, సంస్కరణలు ప్రభుత్వం అమలు చేసిం ఈ సంస్కరణలను 1991 నూతన విధానం ఇంకా ముందుకు తీసుకువెళ్ళింది. పరిశ్రమల లైసెన్సింగ్‌కు సంబంధిచి నియంత్రణ పాత్రకు బదులు అభివృద్ధికి తోడ్పడే విధానపరమైన పాత్రను ప్రభుత్వం పోషించాలన్నది కొత్త లైసెన్సింగ్ విధానాలలోని ముఖ్య అంశం.

లైసెన్సింగ్ పద్ధతులను తేటతెల్లంచేయడం, అనవసరపు కాలయాపనలను తొలగించడం కొత్త విధానం ప్రధాన లక్ష్యం. కొత్త లైసెన్సింగ్ విధానంలోని ముఖ్యమైన అంశాలను దిగువ పొందు పరచడమైంది.

1. పారిశ్రామిక లైసెన్సులు 1951 నాటి పారిశ్రామిక అభివృద్ధి, నియంత్రణ చట్టం (Industries Development and Regulation Act ) ప్రకారం ఇస్తూండడం జరిగింది. ఇంతకు ముందు చెప్పుకున్నట్టు ఈ లైసెన్సుల విధానాన్ని ఎప్పటికప్పుడు సరళీకృతం చేశారు. నూతన పారిశ్రామిక విధానం ప్రకారం దేశ భద్రతకు, కీలక అంశాలకు, సామాజిక అవసరాలకు, ముఖ్యమైన పరిశ్రమలకు ప్రమాదకరమైన రసాయనాలను , సంపన్న వర్గాలు ఉపయోగించే వస్తువులను తయారు చేసే పరిశ్రమలకు, పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగించే కొద్దిపాటి పరిశ్రమలకు తప్ప మిగతా పరిశ్రమలకు లైసెన్సు విధానాన్ని రద్దు చేశారు. అంటే ఈ పరిశ్రమలకు సంబంధించి లైసెన్సులు అవసరమైన పరిశ్రమల జాబితాలో 18 పరిశ్రమలను మాత్రం మిగిల్చారు. అవి : (1) బొగ్గు పరిశ్రమ లిగ్నైటు (2) పెట్రోలియమ్, పెట్రోలియమ్ వస్తువులు (3) మద్యం తయారీ (4) పంచదార (5)జంతు కొవ్వులు, నూనెలు (6) చుట్టలు, సిగరెట్లు, ఇతర పొగాకు వస్తువులు (7)ఎస్‌బెస్టాస్,

BRAOU

ఏస్‌బెస్టాస్ వస్తువులు (8) వివిధ కర్ర వస్తువులు (Plywood, decorative veneers, and other wood-based products such as particle board, medium density fibre board, block board) (9) ముడి చర్మం, తోలు తదితర పరిశ్రమలు (Raw Hides and Skins, Leather, Chamois leather and Patent leather)

(10) టాన్డ్ లేదా డ్రెస్డ్ ఫర్‌స్కిన్స్
(11) మోటారు కార్లు
(12) కాగితం, న్యూస్ ప్రింట్ (బొగసీ ఆధార యూనిట్లును మినహాయించి)
(13) ఎలక్ట్రానిక్ ఎయిర్ స్పేస్, రక్షణ సామాగ్రి (అన్ని రకాలైనవి)
(14) పారిశ్రామిక ప్రేలుడు పదార్థాలు (industrial explosives)
(15) ప్రమాదకరమైన రసాయనాలు (hazardous chemicals)
(16) మందులు, ఇతర ఫార్మ సూటికల్స్ (డ్రగ్ విధానాన్ని అనుసరించి)
(17) ఎంటర్‌టెయిన్‌మెంట్ ఎలక్ట్రానిక్స్ (విసిఆర్‌లు, రంగు టి.వి.లు, టేప్ రికార్డర్‌లు మొదలైనవి)
(18) 'తెల్ల' వస్తువులు (గృహ రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఎయిర్ కండిషనర్లు మొదలైనవి)

2. రక్షణ, కీలక ప్రాధాన్యతగల పరిశ్రమలు పబ్లిక్ రంగానికి కేటాయించడం జరిగింది. అలా కేటాయించిన ఎనిమిది పరిశ్రమలు :

(1) ఆయుధాలు, కమ్యూనికేషన్ తత్సంబంధిత రక్షణ పరికరాలు, రక్షణ విమానాలు, యుద్ధనౌకలు.
(2) అణుశక్తి (3) బొగ్గు, లిగ్నైట్
(4) ఖనిజ చమురులు (mineral oils)
(5) ఇనుము, మేంగనీస్, క్రోమ్, జిప్సమ్, గంధకం, బంగారం, వజ్రాల గనులు
(6) రాగి, లెడ్, జింక్, టిన్, మాలిబ్డినమ్, వుల్ఫ్ రామ్ గనులు
(7) అణుశక్తి (ఉత్పత్తి, ఉపయోగం నియంత్రణ) చట్టంలోని షెడ్యూలులో చెప్పిన ఖనిజాలు (minerals)
(8) రైలు రవాణా

3 మూలధన వస్తువుల దిగుమతులు అవసరమైన ప్రాజెక్టులకు ఆటోమాటిక్ గా పరిష్కరించడం, (automatic clearance) లేదా అనుమతినివ్వడం కింది పరిస్థితులలో జరుగుతుంది.

(ఎ) విదేశీ ఈక్విటీ (foreign equity) ద్వారా విదేశీ మారక ద్రవ్య అందుబాటు గురించి భరోసా ఉన్నప్పుడు
(బి) దిగుమతి యంత్రాల సిఐయఫ్ (CIF Cost insurance and Freight) విలువ మొత్తం ప్లాంటు,యంత్ర సామాగ్రి విలువలో 25 శాతానికి తక్కువైనప్పుడు

పై నియమాలు సంతృప్తి పరచబడనప్పుడు ప్రత్యేక అనుమతిని పొందవలసి ఉంటుంది. ఉన్న విదేశీ ద్రవ్య వనరుల ఆధారంగా పరిశ్రమల శాఖ అనుమతివ్వడం జరుగుతుంది.

BRAOU

4. మిలియన్ జనాభా కంటే ఎక్కువవున్న పట్టణాలను మినహాయించి ఇతర చోట్ల పరిశ్రమలు నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం అడగాల్సిన అవసరం లేదు. మిలియన్ కంటే అధిక జనాభాగల పట్టణాల విషయంలో వాతావరణ కాలుష్యాన్ని కలిగించని (ఎలక్ట్రానిక్, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ మొదలైనవి) పరిశ్రమలను పట్టణానికి 25 కి.మీ. కు తక్కువకాకుండా దూరంలో స్థాపించవచ్చు.

5. ప్రస్తుతం ఉన్న సంస్థలకు బ్రాడ్ ల్యాడింగ్ సదుపాయం (board landing facility) ద్వారా అనుమతి అవసరం లేకుండానే ఏ వస్తువునైనా ఉత్పత్తి చేసే సదుపాయం ఏర్పరచడం జరిగింది.

6. ప్రస్తుతం పనిచేస్తున్న సంస్థలు తమ ఉత్పాదక శక్తిని లైసెన్సింగ్ అవసరంలేకుండా పెంచుకోవచ్చు.

7. తప్పకుండా జరగాల్సిన మార్పిడి సూత్రం (mandatory covertibility clause) ఫైనాన్సియల్ సంస్థలిచ్చే దీర్ఘకాలిక రుణాలకు ఇకపై వర్తించదు. అంటే రుణాన్ని ఈక్విటీగా మార్చే అవసరం ఉండదు.

8. ప్రస్తుతం అమలులో ఉన్న రిజిస్ట్రేషన్ పథకాలు (లైసెన్స్‌కు రిజిస్ట్రేషన్, మినహాయించిన పరిశ్రమల రిజిస్ట్రేషన్, DGTD ను నిషేధించడం జరిగింది.

9. ఉద్యమదారులు కొత్త ప్రాజెక్టుల విషయంలోను, ఉత్పాదక శక్తి విస్తరణకు సంబంధించి సమాచారాన్నిస్తే చాలును.

## 2. విదేశీ పెట్టుబడులు

విదేశీ పెట్టుబడులకు ఆర్థిక వ్యవస్థలో అధిక మేరకు అవకాశాలివ్వడం నూతన పారిశ్రామిక విధానంలో ఒక ముఖ్య అంశం. విదేశీ పెట్టుబడులకు సంబంధించి నూతన విధానంలో దిగువ పేర్కొన్న అంశాలు ప్రముఖమైనవి:

1. అధిక ప్రాధాన్యతగల పరిశ్రమలలో (high priority industries) 51శాతం వరకు విదేశీ ఈక్విటీకి అనుమతి నివ్వడం జరుగుతుంది. మూలధన వస్తువుల దిగుమతికి కావలసిన విదేశీ మారక ద్రవ్యం విదేశీ మారక ద్రవ్యం విదేశీ పెట్టుబడి ద్వారా లభిస్తే ఈ అనుమతి నివ్వడం జరుగుతుంది.

2. దిగుమతులకు సంబంధించి (విడిభాగాలు, ముడిసరుకులు, మధ్యంతర వస్తువులు మొదలైన దిగుమతులు) ఇతర స్వదేశీ సంస్థలకు అన్వయించే నియమాలే ఉంటాయి. కానీ డివిడెండు చెల్లింపుల విషయంలో రిజర్వ్ బ్యాంకు పర్యవేక్షణ ఉంటుంది. ఎగుమతి ఆర్జనల ఆధారంగా రిజర్వ్ బ్యాంక్ ఈ డివిడెండ్ చెల్లింపులపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

3. ఇతర విదేశీ ఈక్విటీ ప్రతిపాదనలకు పైన చెప్పిన అంశం (1) నియమాన్ని సంతృప్తి పరచనప్పుడు ముందుగా అనుమతి పొందాల్సి ఉంటుంది.

4. అంతారాజతీయ మార్కెట్‌లను అందుబాటులో ఉంచేందుకు వ్యాపార సంస్థలు ముఖ్యంగా ఎగుమతి

BRAOU

సంస్థలకు - కూడా 51 శాతం విదేశీ ఈక్విటీ అనుమతింపబడుతుంది.

## 3. విదేశీ సాంకేతిక ఒప్పందాలు

1. రాయల్టీ (Royality) చెల్లింపులకు సంబంధించి ఒక పరిమితి మేరకు విదేశీ సాంకేతిక ఒప్పందాలకు ఆటోమాటిక్ అనుమతి (automatic approval) లభిస్తుంది. ఇది అధిక ప్రాధాన్యమున్న పరిశ్రమలకు వర్తిస్తుంది.

2. ఇతర పరిశ్రమల విషయంలో, విదేశీ మారక ద్రవ్య రూపంలో చెల్లింపులు అవసరం లేని పక్షంలో విదేశీ సాంకేతిక ఒప్పందాలకు ఆటోమేటిక్ అనుమతి లభిస్తుంది.

3. విదేశీ సాంకేతిక నిపుణుల సేవలను పొందడానికి, స్వదేశీ సాంకేతిక పద్ధతులకు విదేశాలలో పరీక్ష జరుపుకోవడానికి (Foreign testing of indigenous technologies) ప్రభుత్వ అనుమతి అవసరం లేదు.

## 4. పబ్లిక్ రంగం పెట్టుబడులు

పబ్లిక్ రంగానికని ప్రత్యేకించిన పరిశ్రమల సంఖ్యని 8 కి తగ్గించడం గురించి ఇంతకు ముందే చెప్పుకున్నాం. కొత్త విధానంలో ఆర్థిక సరళీకరణ (economic liberalisation) ఒక ముఖ్య అంశం . తదనుగుణంగా పబ్లిక్ రంగం పరిధిని తగ్గించడం జరిగింది. పబ్లిక్ రంగానికి సంబంధించి నూతన విధానంలో కొన్ని ముఖ్యాంశాలను కింద చెప్పుకుందాం.

1. పబ్లిక్ రంగానికి కేటాయించిన పరిశ్రమలలో పరిస్థితులను బట్టి ప్రైవేట్ రంగాన్ని అనుమతించడం జరుగుతుంది. అలానే ప్రైవేట్ రంగానికి ఉద్దేశించిన పరిశ్రమలలో పబ్లిక్ రంగం అవసరాన్నిబట్టి ప్రవేశించవచ్చు.

2. పబ్లిక్ రంగంలో దీర్ఘకాలంగా వ్యాధిగ్రస్తమైన యూనిట్లకు సంబంధించి తగుచర్యలు తీసుకునేందుకు వాటి గురించి పారిశ్రామిక, ఫైనాన్సియల్ పునర్ నిర్మాణ బోర్డు (Board for Industrial and Financial Re-construction) కు కానీ తత్సంబంధిత ఉన్నత స్థాయి సంస్థకు కాని తెలియజేయాలి. వాటి పునరుద్ధరణ చర్యలవల్ల నష్టపోయే పనివాళ్ళకోసం తగిన సాంఘిక భద్రాతా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.

3. వనరులను సమీకరించడానికి, పబ్లిక్ రంగ సంస్థలలో పాల్గొనడాన్ని విస్తృతపరచడానికి పబ్లిక్ రంగ సంస్థలలో వాటాలను మ్యూచువల్ ఫండ్స్‌కు, ఫైనాన్సియల్ సంస్థలకు, ప్రజలకు, కార్మికులకు అమ్మచూపడం జరుగుతుంది.

4. పబ్లిక రంగ సంస్థల బోర్డులకు అధికారాలను ఎక్కువ చేసి ఆ బోర్డులో ప్రొఫెషనల్స్‌కు (professionals) స్థానం కల్పించడం జరుగుతుంది.

5. పబ్లిక్ రంగ నిర్వాహకులకు స్వయం ప్రతిపత్తినిచ్చి, వారిని జవాబుదారులుగా చేయడం జరుగుతుంది. మెమొరాండా ఆఫ్ అండర్ స్టాండింగ్ (Memoranda of understanding) ద్వారా పబ్లిక్ రంగ సంస్థల సమర్థతను పెంచడం జరుగుతుంది.

## 5. ఎమ్.ఆర్.టి.పి చట్టం

తరహా (Scale) ననుసరించి వచ్చే ఆదాలను పొందడానికి, ఉత్పాదకత పెరుగుదల పోటీ సామర్థ్యం

పెంపుదల కోసం ఏకస్వామ్య వ్యాపారంలో ఆంక్షాపూరిత ప్రవర్తనా సరళి చట్టం (Monopolies and Restrictive Trade Practices Act) లో చాలా మార్పులు తీసుకుని వచ్చారు. వాటిని దిగువ పేర్కొనడమైంది.

1. చట్టంలో చెప్పిన సంస్థల ఆస్తులకు సంబంధించిన పరిమితిని (Threshold limits of assets) తొలగించడం జరిగింది. ఈ చర్య వల్ల ఎమ్.ఆర్.టి.పి. సంస్థలు, కొత్త సంస్థలను నెలకొల్పడానికి గాని, ఉన్న ఉత్పాదక శక్తిని పెంచడానికి కానీ, ఇతర కార్పొరేట్ చర్యలకు సంబంధించి గానీ ప్రభుత్వ అనుమతి అడగాల్సిన అవసరం ఉండదు.

2. ఆంక్షాపూరిత చర్యలు, అసంబద్ధ వాణిజ్య చర్యలు, ఏకస్వామ్య చర్యలు (Restrictive and Unfair trade and Monopolistic Practices) నిరోధించేందుకు ప్రాముఖ్యమివ్వడం జరుగుతుంది.

ఇందుకు సంబంధించి తగిన అధికారాలు ఎమ్.ఆర్.టి.పి కమీషన్ (MRTP Commission) కు ఇవ్వడం జరిగింది.

## 9.5 నూతన పారిశ్రామిక విధానం : విమర్శనాత్మక పరిశీలన

సరళీకృత ఆర్థిక విధానంలో భాగంగా పారిశ్రామిక రంగాన్ని పలు ఆంక్షలనుంచి, నియంత్రణలనుంచి, స్వతంత్రం చేయడం జరిగింది. పోటీని పెంచేందుకు, తద్వారా పారిశ్రామిక సమర్థత పెంచేందుకు ఈ చర్యలు ఎంతో తోడ్పడలాయి. అలానే ఉద్యమిత్వం అభివృద్ధికి (entrepreneurial development) కూడా నూతన విధానం దోహదకారి అవుతుంది. ఆధునిక సాంకేతిక విజ్ఞాన ఉపయోగానికి, తరహానుసరించి వచ్చే ఆదాలను పొందడానికి, వాటిద్వారా ఉత్పాదకత పెంపుదల, వ్యయాలను తగ్గించడం సాధ్యపడుతుంది. అంతర్జాతీయంగా పోటీని తట్టుకుని నిలిచే శక్తి పారిశ్రామిక సంస్థలకు కలుగుతుంది. నూతన విధానం వల్ల పై లాభాలు కలిగే అవకాశం అధికంగా ఉన్నప్పటికీ ఆ విధానంపై విమర్శలు వచ్చాయి.

విదేశీ మూలధనాన్ని అధిక మొత్తంలో ఆహ్వానించడం అంతకుమునుపు విధాన లక్ష్యాలైన స్వావలంబన, జాతీయతాభావ పరిరక్షణ మొదలైన వాటిని విస్మరించడం జరగవచ్చన్నది ఒక విమర్శ. అయితే భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణాన్ని దృష్టిలో ఉంచుకుంటే మొత్తం జాతీయ పెట్టుబడిలో విదేశీ పెట్టుబడుల శాతం తక్కువే అవుతుంది. కాబట్టి ఈ విషయంలో భయాలు అనవసరం అని అప్పటి ఫైనాన్స్ మంత్రి మన్మోహన్ సింగ్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఆర్థిక సరళీకరణ, నూతన పారిశ్రామిక విధానం వృద్ధి లక్ష్యానికి ప్రాముఖ్యమిచ్చి ఆర్థిక న్యాయ లక్ష్యాన్ని తక్కువ చేస్తోందన్న విమర్శకూడా చేయడం జరిగింది. ఉత్పత్తిలో సమర్థత పెరుగుదల ద్వారా అధిక ఆర్థిక వృద్ధిరేటు, పేదరికం, నిరుద్యోగం వంటి ప్రాథమిక సమస్యల పరిష్కారంలో తోడ్పడి ఆర్థిక న్యాయ లక్ష్యాన్ని కూడా సాధించడానికి వీలవుతుంది. నూతన విధాన లాభాలు రావడానికి కొంతకాలం వేచి చూడాల్సిన అవసరముంది.

## 9.6 ముగింపు

1956 పారిశ్రామిక విధాన తీర్మానం భారతదేశంలో మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అవతరణకు, పబ్లిక్‌రంగ విస్తరణకు నాంది పలికింది. అనేక ఆర్థిక, సాంఘిక లక్ష్యాలతో విధాన రూపకల్పన, అమలు కొనసాగాయి. కాలానుగుణంగా పారిశ్రామిక విధానంలో మార్పులు చోటుచేసుకున్నాయి. 1991 లో నూతన పారిశ్రామిక విధానం ప్రకటించబడింది. పారిశ్రామిక విధానాల గురించి విపులంగా ఈ భాగంలో చెప్పుకోవడం జరిగింది. విధానాల విమర్శనాత్మక పరిశీలన కూడా ఇవ్వడం జరిగింది.

## 9.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

***I. కింది ప్రశ్నలకు సుమారు 40 పంక్తులలో జవాబులివ్వండి.***

1. 1956 పారిశ్రామిక విధాన తీర్మానాన్ని వివరించండి.
2. 1956 తరవాత 1991 వరకు పారిశ్రామిక విధానంలో వచ్చిన ప్రముఖమైన మార్పులను వివరించండి.
3. 1991 నూతన ఆర్థిక విధానం ముఖ్య అంశాలను వివరించండి.

***II. కింది ప్రశ్నలకు సుమారు 20 పంక్తులలో జవాబులివ్వండి.***

1. పారిశ్రామిక లైసెన్సింగ్ విధానంలో 1991 లో వచ్చిన మార్పులు వివరించండి.
2. పబ్లిక్ రంగం పాత్రలో 1991 కి ముందు, తరవాత వచ్చిన మార్పులు వివరించండి.
3. నూతన పారిశ్రామిక విధానం ఆర్థిక కేంద్రీకరణకు దారితీస్తుంది. చర్చించండి.

BRAOU

## 9.8 చదవదగిన పుస్తకాలు

1. Ruddar Dutt and Sundaram : Indian Economy
2. S.C. Kushal : Industrial Economy
3. V. Lakshmana Rao : Essays on Indian Economy

## 9.9 భావనలు

పారిశ్రామిక విధానం : పారిశ్రామికీకరణ పోకడలను నిర్ణయించే, పారిశ్రామిక సంస్థల అదుపును నిర్ణయించే, అన్ని పద్ధతులు, సూత్రాలు, నియమాలు, నియంత్రణ సాధనాలను తెలియజేసేది పారిశ్రామిక విధానం.

## 9.10 పారిభాషిక పదకోశం

| | | |
|---|---|---|
| Industrial Policy | – | పారిశ్రామిక విధానం |
| Resolution | - | తీర్మానం |
| Industrialisation | – | పారిశ్రామికీకరణ |
| Scap | - | పరిధి |
| Formation | – | రూపకల్పన |
| Classification | - | వర్గీకరణ |
| Ownership | - | ఆధిపత్యం |
| Discrimination | – | వివక్ష |
| Large Scale Industry | – | పెద్ద తరహా పరిశ్రమ |
| Small Scale Industry | – | చిన్నతరహా పరిశ్రమ |
| Balance | - | సంతులిత |
| High Priority Industries | - | అధిక ప్రాధాన్యతగల పరిశ్రమలు |

BRAOU

రచయిత
ఆచార్య వి. లక్ష్మణ రావు

# భాగం - 10 : భారత దేశంలో పారిశ్రామిక వృద్ధి తీరుతెన్నులు

విషయ క్రమం


10.0 లక్ష్యాలు

10.1 పరిచయం

10.2 భారతదేశ పారిశ్రామిక వ్యవస్థ స్వరూపం, స్వభావాలు.

10.3 1948 పారిశ్రామిక విధానం

10.4 పారిశ్రామిక విధాన తీర్మానం - 1956

10.5 పారిశ్రామిక విధాన తీర్మానం - 1973

10.6 నూతన పారిశ్రామిక విధానం - 1977

10.7 1980 నాటి పారిశ్రామిక విధాన ప్రకటనలు.

10.8 నూతన పారిశ్రామిక విధానం - 1990

10.9 1991 నాటి నూతన పారిశ్రామిక విధానం

- 10.9.1 ప్రభుత్వ రంగ సంస్థలు - పెట్టుబడి
- 10.9.2 ప్రభుత్వ రంగ సంస్థలు - పెట్టుబడితీరు
- 10.9.3 రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని పారిశ్రామిక సంస్థలు
- 10.9.4 ప్రభుత్వ రంగ సంస్థలు - ఉపాధికల్పన
- 10.9.5 ప్రయివేటు రంగం - పారిశ్రామికాభివృద్ధి
- 10.9.6 దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రయివేటు రంగం పాత్ర
- 10.9.7 ఆర్థిక వ్యవస్థలో చిన్నతరహా పరిశ్రమలు
- 10.9.8 చిన్నతరహా పరిశ్రమలు - ఉద్యోగిత, ఉత్పత్తుల ధోరణులు

10.10 నూతన ఆర్థిక సంస్కరణలు - పారిశ్రామిక విధానంలో మార్పులు

10.11 ముగింపు

10.12 నమూనా పరీక్షా ప్రశ్నలు

10.13 చదవదగిన పుస్తకాలు

10.14 పారిభాషిక పదకోశం


## 10.0 లక్ష్యాలు

భారతదేశ పారిశ్రామిక వ్యవస్థ స్వరూపం, స్వభావాలను పరిశీలించడం, పారిశ్రామిక విధానాలలో కాలానుగతంగా వచ్చిన మార్పులను సమీక్షించడం, పారిశ్రామికాభివృద్ధిలో ప్రయివేట్ రంగం పాత్ర ఏమిటో తెలియజెయ్యడం, ఆర్థిక సంస్కరణల నేపధ్యంలో పారిశ్రామిక విధానంలో ఇటీవల చేసిన మార్పులను తెలపడం, ప్రపంచీకరణ దిశగా పయనిస్తున్న మన ఆర్థికవ్యవస్థ చిత్రణను పరిచయం చేయడం ఈ పాఠం ముఖ్యలక్ష్యం.



BRAOU

## 10.1 పరిచయం

పారిశ్రామికీకరణ ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో ఒక కీలకమైన భాగం. వెనకబడిన దేశాలు వాటి అభివృద్ధికోసం చేసే కృషిలో పారిశ్రామికీకరణకు ఒక విశిష్ట స్థానం కల్పించడం జరుగుతోంది. తలసరి ఆదాయం విషయంలో అభివృద్ధి చెందిన దేశాలకు, వెనకబడిన దేశాలకు మధ్య కనిపించే వ్యత్యాసం చాలా వరకు వాటి ఆర్థిక వ్యవస్థ ల నిర్మాణం భిన్నంగా ఉండటం ప్రగతిసాధించినవి కాగా వెనకబడిన దేశాలు వ్యవసాయమే ప్రధానంగా ఉన్నటువంటివి.

## 10.2 భారతదేశ పారిశ్రామిక వ్యవస్థ స్వరూపం, స్వభావాలు

మనదేశ పారిశ్రామిక వ్యవస్థ స్వరూప స్వభావాలను పరిశీలిస్తే అది ఎంత వెనకబడి ఉన్నది, దానిలో ఏవిధమైన మార్పులను ఎంత త్వరగా తీసుకొని రావలసింది, అందుకోసం ఎంత కృషిచేయాల్సి ఉంది అనే విషయాలు స్పష్టంగా తెలుస్తాయి. ఈ కృషి ఎంతగా సాగిందో తెలుసుకొనే ముందు వలస పాలన కాలంలో భారతదేశ పరిస్థితిని, ఆనాటి పరాయి ప్రభుత్వం దేశ పారిశ్రామికీకరణ విషయంలో అనుసరించిన విధానాలను స్థూలంగానైనా తెలుసుకోవడం అవసరం. ఈనేపథ్యంలో స్వాతంత్ర్యానంతర కాలంలో స్వతంత్ర భారతదేశం అనుసరిస్తూ వస్తున్న అభివృద్ధి వ్యూహం సామంజస్యాన్ని, సాధించిన ప్రగతిని, జయాపజయాలను, కాలానుగతంగా చేసిన మార్పులు చేర్పులను అర్థంచేసుకోవడం సులభమవుతుంది.

స్వాతంత్ర్యానికి పూర్వం భారతప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధిపట్ల ఏవిధమైన శ్రద్ధ చూపలేదనే చెప్పవచ్చు. ఆర్థిక విషయాలలో ప్రభుత్వం జోక్యం కలిగించుకోరాదనే పందొమ్మిదో శతాబ్దపు సిద్ధాంతాన్ని అప్పటి ప్రభుత్వం అనుసరించి పరిశ్రమ లెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి పూనుకోలేదు, ఇబ్బందులను తొలగించడానికి ప్రయత్నించలేదు. ప్రభుత్వం అవలంబించిన స్వేచ్ఛావ్యాపార విధానం పరిశ్రమ పురోభివృద్ధికి ప్రతిబంధకంగా నిలిచింది. బ్రిటిష్ ప్రభుత్వం మనదేశాన్ని ఒక వలస ఆర్థిక వ్యవస్థగా పరిగణించడమే ఈ పరిస్థికి కారణమైందనడంలో ఎలాంటి సందేహం లేదు. బ్రిటిష్ పాలనలో భారతదేశ ఆర్థిక పరిస్థితి ఎంతగా చితికి పోయిందో మొదటి రెండు పాఠాలలో మీరు వివరంగాచదివే ఉన్నారు.

స్వాతంత్ర్యానంతర కాలంలో పారిశ్రామికాభివృద్ధికి చేసిన కృషి:- స్వాతంత్ర్యానంతరంమనదేశం యుద్ధం, దేశవిభజనల ఫలితంగా మన ఆర్థికవ్యవస్థలో ఎన్నో ఒత్తిడులు, సమస్యలు ఏర్పడ్డాయి. కార్మిక అశాంతి, పరిశ్రమ జాతీయీకరణకు సంబంధించిన ప్రస్తావన, ముడి సరుకుల కొరతమొదలైన అనిశ్చిత పరిస్థితుల ఫలితంగా పారిశ్రామిక రంగంలోప్రోత్సాహకరమైన పెట్టుబడి వాతావరణం లోపించి ఉత్పత్తి కార్యకలాపాలు దెబ్బతిన్నాయి. ఇట్లాంటి పరిస్థితుల్లో స్పష్టమైన, నిర్దిష్టమైన పారిశ్రామిక విధానాన్ని రూపొందించాల్సిన ఆవశ్యకాన్ని గుర్తించి ప్రభుత్వం 1948 ఏప్రిల్ 6వ తేదీన ఒక తీర్మానాన్ని ప్రకటించింది. ఇదే పారిశ్రామిక విధాన తీర్మానం - 1948.

ఈపారిశ్రామిక విధాన తీర్మానాన్ని రూపొందించడంలో ప్రభుత్వంకింద పేర్కొన్న ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొంది.

1. ప్రజలందరికీ న్యాయం, సమానావకాశాలు చేకూర్చే సాంఘిక వ్యవస్థ స్థాపన.
2. దేశంలో గుప్తంగా ఉన్న వనరులను వినియోగించుకోవడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాన్ని త్వరితంగా పెంచడం.
3. ఉత్పత్తిని పెంచడం.
4. అందరికీ ఉద్యోగావకాశాలు సమకూర్చడం.

BRAOU

ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి ఉత్పత్తిని పెంచడం ఒక్కటే మార్గమనీ, అయితే దానితోపాటు సంపద పంపకం న్యాయసమ్మతంగా (equitable) ఉండటం కూడా అవసరమనే అంశాన్ని ఈ తీర్మానంలో స్పష్టంగా పేర్కొనడం జరిగింది. పరిశ్రమలను అభివృద్ధిచేయడానికి ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాలలో క్రమంగా పాల్గొనడం అవసరమని అంగీకరించింది. అందుకు కావలసిన యంత్రాంగం, వనరులు పరిమితంగా ఉండటంవల్ల ప్రభుత్వం నిర్వహించగల పాత్ర విస్తృతంగా ఉండటం కష్టసాధ్యమని, అందువల్ల ప్రయివేట్ రంగంలోని పరిశ్రమలను జాతీయంచేసినడపడం కన్న అంతకు ముందు నుంచి ప్రభుత్వం నడుపుతున్న పరిశ్రమలను విస్తృతపరచడానికి, కొత్త పరిశ్రమలను స్థాపించడానికి కొంతకాలం పాటు ప్రభుత్వం పూనుకోవడం ప్రయోజనకరంగా ఉంటుందని ఈ తీర్మానంలో స్పష్టంచేయడం జరిగింది. ఈలోపుగా ప్రయివేట్, రంగాన్ని నియమబద్ధం చేసి సక్రమంగా నడిపితే అది పరిశ్రమలను అభివృద్ధిచేయడానికి ఎక్కువగా తోడ్పడుతుందని పేర్కొంటూ ప్రయివేట్, ప్రభుత్వరంగాల మధ్య పరిశ్రమలను కేటాయించడం కోసం ఒక పథకాన్ని అనుసరించడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

## 10.3 1948 పారిశ్రామిక విధానం

1948 పారిశ్రామిక విధానం పరిశ్రమల పట్ల ప్రభుత్వ వైఖరిని వెల్లడిచేస్తున్నదేగానీ ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం అనుసరించాల్సిన పారిశ్రామికీకరణ కార్యక్రమాలను, జరపాల్సిన కృషిని వివరించలేదని కొందరు విమర్శించారు. కానీ అప్పటి పరిస్థితుల్లో మన పారిశ్రామిక రంగంలో ఏర్పడిన చిక్కులను, అనిశ్చితంగా ఉన్న వాతావరణాన్ని తొలగించడం ప్రభుత్వం ప్రధానకర్తవ్యంగా భావించింది. అసలు ఈ పారిశ్రామిక విధానం ప్రభుత్వవైఖరిని స్థూలంగా తెలియజేసే సూచికమాత్రమేగాని పట్టువిడుపులు లేని సూత్రంగాదు, తు.చ. తప్పకుండా ఆచరణలో పెట్టాల్సిన సూత్రంకాదు.

మనదేశంలో మిశ్రమ ఆర్థికవ్యవస్థకు పటిష్టమైన పునాదివేయడానికి 1948 పారిశ్రామిక విధానం తోడ్పడిందనే చెప్పాలి. ఈ మిశ్రమ ఆర్థికవ్యవస్థలో ప్రయివేట్, పబ్లిక్‌రంగాలు రెండూ కలిసి పనిచేస్తూ పారిశ్రామికాభివృద్ధిని పెంపొందించగలవనే ఆశయం ఈ తీర్మానంలో వెల్లడవుతుంది. పారిశ్రామిక వ్యవస్థలో ఎక్కువ భాగం ప్రయివేట్ రంగంలోనే ఉంది. కొత్త పారిశ్రామిక వ్యవస్థలో ప్రభుత్వం ప్రయివేట్ రంగం సహకారం ఆశిస్తున్నది కూడా.

BRAOU

## 10.4 పారిశ్రామిక విధాన తీర్మానం-1956

మొదటి పారిశ్రామిక విధానం అమలులోకి వచ్చాక దేశంలో ముఖ్యమైన మార్పులుకలిగాయి. 1950లో రూపొందించిన కొత్తరాజ్యాంగం ప్రజలకు కొన్ని ప్రాథమిక హక్కులు కల్పించింది. ప్రభుత్వ విధానానికి వర్తించే నిర్దేశక సూత్రాలను విపులీకరించింది. 1951లో ప్రణాళికాశకం ప్రారంభమైనప్పటి నుంచి ఆర్థికాభివృద్ధి ప్రక్రియ కొనసాగుతునే ఉంది. 1956లో మొదలైన రెండో ప్రణాళికలో పారిశ్రామికీకరణకు ప్రాముఖ్యమిచ్చి భారీ పరిశ్రమల స్థాపనకు పూనుకొంది. ఇక 1954లో భారత పార్లమెంట్ సామ్యవాద రీతి సమాజాన్ని సాంఘిక, ఆర్థిక విధానానికి ప్రాతిపదికగా పెట్టుకొంది. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని వాటికి అనువుగా ఉండే పారిశ్రామిక విధానాన్ని 1956 ఏప్రెల్ నెలలో ప్రభుత్వం రూపొందించింది.

ఈ నూతన విధానం లక్ష్యాలు స్థూలంగా:

1. ఆర్థిక వృద్ధిరేటును పెంచడం.
2. పారిశ్రామికీకరణనుత్వరితంగా కొనసాగించడం, భారీపరిశ్రమలను, యంత్రనిర్మాణ పరిశ్రమలను అభివృద్ధి చేయడం.

3. ప్రభుత్వ రంగాన్ని విస్తృతపరచడం.

4. సహకార రంగాన్ని పటిష్టచేయడం.

5. ఆదాయ, సంపదలలో వ్యత్యాసాలను తగ్గించడం,

6. ప్రయివేట్ ఏకస్వామ్యాలను (monopolies), ఆర్థిక స్తోమత కేంద్రీకరణను (Concentration of economic power) నివారించడం.

మనదేశంలో పంచవర్ష ప్రణాళికలు ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొంటే 1956 పారిశ్రామిక విధానం ప్రాముఖ్యం స్పష్టమవుతుంది. అధిక పరిమాణంలో పెట్టుబడికావలసి ఉన్న దీర్ఘ ఫలనకాలం (long gestation period) ఉన్న మౌలిక భారీ పరిశ్రమలను అభివృద్ధి పరచడానికి వెనకబడిన దేశాలలో ప్రయివేట్ ఉద్యమదారుల కృషిమాత్రమే చాలదనే వాస్తవాన్ని గుర్తించి ప్రభుత్వమే పెద్దపెట్టున పారిశ్రామిక రంగంలో ప్రవేశించడానికి నిర్ణయించింది. ఈ కారణంగానే 1956 తీర్మానంలో ప్రభుత్వ రంగం విస్తరణకు అత్యంత ప్రాధాన్యమివ్వడం జరిగిందనేది వాస్తవం.

కాని ద్రవ్యవనరుల విషయంలోను, పరిపాలనా యంత్రాంగం విషయంలోను ప్రభుత్వరంగం మీద భారం ఇప్పటికే అధికంగా ఉందనీ, 1956 పారిశ్రామిక విధానం ఫలితంగా ప్రభుత్వరంగం కార్యకలాపాలు విస్తరించడం మూలంగా ఈ భారం మరీ ఎక్కువవుతుందనీ అందువల్ల ముఖ్యమైన రంగాల్లో పెరుగుదలరేటు పడిపోవచ్చనీ ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు యూజీక్‌బ్లాక్ ఈ తీర్మానంపై తమ అభిప్రాయం వెల్లడించారు. అయితే వనరుల కొరత మనలను ఎప్పుడూ వెంటాడుతూ ఉండేదే. అభివృద్ధి ప్రక్రియ ముమ్మరంగా కొనసాగాల్సిన దశలో ఈ కారణంగా కృషిని సడలిస్తే అభివృద్ధికి హానికలుగుతుంది. ఏదో ఒక దశలో వెనకబడిన దేశాలు వనరులకు సంబంధించిన సమస్యను, దానివల్ల ఉత్పన్నమయ్యే సాధకబాధకాలను ఎదుర్కోవాల్సి ఉంటుందనేది తిరుగులేని వాస్తవం.

మొత్తం మీద 1956 పారిశ్రామిక విధాన తీర్మానం సమగ్రమైందనే చెప్పాలి. అమెరికా ఆర్థికవేత్త హోరీరాబిన్‌సన్ చెప్పినట్లు ఈ తీర్మానం మనదేశానికి ''ఆర్థిక రాజ్యాంగం'' వంటిది. ప్రయివేట్ రంగంలోని పారిశ్రామికవేత్తలు, ఉద్యమదారులు ప్రభుత్వ విధానాన్ని ఒక సవాలుగా పరిగణించి, తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకొని ఆర్థిక వ్యవస్థలో సముచిత స్థానం సంపాదించుకోడానికి ఒక చక్కని అవకాశంగా భావించడం జరిగిందనే చెప్పొచ్చు.

BRAOU

## 10.5 పారిశ్రామిక విధాన తీర్మానం-1973

1973 ఫిబ్రవరి నెలలో ప్రభుత్వకొత్త లైసెన్సింగ్ విధానంతో పాటు 1956 పారిశ్రామిక విధానాన్ని పునఃస్పష్టీకరించింది. ఇందులోని ముఖ్యాంశాలు:

1. ప్రభుత్వరంగ ప్రాముఖ్యం

2. ప్రభుత్వరంగానికి కొన్ని పరిశ్రమలు నిర్దేశించడం

3. చిన్న పరిశ్రమలకు కొన్నింటిని ప్రత్యేకించడం

4. ఉమ్మడి రంగాన్ని ప్రోత్సహించడం

5. సహకార రంగాన్ని బలపరచడం

ఈ పారిశ్రామిక విధానాలు, లైసెన్సింగ్ విధానాలు ఒకే ఒక ముఖ్య లక్ష్యాన్ని గుర్తుచేస్తాయి. అదే సామ్యవాద రీతి సమాజం (Socialistic Pattern of Society) అసలైన సామ్యవాద సమాజానికి ప్రయివేట్ రంగంతో పనిలేదు. కానీ

మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. దేశంలో ఉన్న అన్ని రకాలైన శక్తులను సమీకరించి సత్వర పురోభివృద్ధి సాధించడానికి ప్రయత్నించడం ఈ రకమైన వ్యవస్థలో జరుగుతూ ఉంటుంది. కానీ జాతీయీకరణకు వెనకాడదు. అయితే ప్రయివేట్ రంగాన్ని ప్రోత్సహించడంలో, సంపద కేంద్రీకరణ జరగకుండా ఉండనంతవరకు సహాయ సహకారాలు అందించడానికి వెనకాడదు. ఉత్పాదక శక్తులను సంపూర్ణంగా హస్తగతం చేసుకోడానికీ, నిరాఘాటంగా పెట్టుబడిదారీ శక్తుల విజృంభణకు మార్గం వదలడానికి మధ్యలో ఒక చక్కని ఆర్థిక విధానం ఉండవచ్చునని ప్రముఖ ఆర్థివేత్త కీన్స్ నమ్మకం. ప్రభుత్వం తానే అన్నీ చెయ్యనక్కరలేదు. అయితే తన బాధ్యత పూర్తిగా వదిలి పెట్టకూడదు. పెట్టుబడిదారీ విధానంలో ఉన్న అన్ని దేశాలు దానిలోని లోపాలను గుర్తించి వాటిని సరిదిద్దుకోవడం, సామ్యవాదం అనుసరిస్తున్న దేశాలు తమ విధానాలను సమీక్షించుకొని అవసరమైన విధంగా సడలించుకోవడం ఈ నాడు ప్రపంచంలో కనిపించే దృశ్యం. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అంటే ఈ రెండు విధానాల మధ్య ఒక రాజీమార్గం లాంటిది. దేశాభ్యుదయాన్ని ఒక ఉమ్మడి బాధ్యతగా గుర్తించే విధానం వ్యక్తిగత ఉద్యమిత్వం స్వార్థంకోసం విజృంభించకుండా, ప్రభుత్వ శక్తులు మానవత్వపు హద్దులు దాటిపోకుండా ఏర్పాటుచేసిన కట్టడి వంటిది. మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో పబ్లిక్, ప్రయివేట్ రంగాలు రెండూ పక్కపక్కగా వర్ధిల్లుతూ ఉంటాయి. అవి వ్యాపారసరళిలో పోటీపడకుండా పరస్పరం ఆరోగ్యకరమైన స్పర్థతో, పూరకాలుగా పనిచేస్తాయి. గరిష్ఠ సాంఘిక ప్రయోజనమే ఈ వ్యవస్థకు ప్రధాన ధ్యేయం.

## 10.6 నూతన పారిశ్రామిక విధానం-1977

1956 పారిశ్రామిక విధానం నిరుద్యోగ సమస్యను పరిష్కరించకపోగా దాన్ని పెంచిందని, గ్రామీణ వ్యత్యాసాలను మరింత విస్తృతంచేసిందని, పారిశ్రామిక రుగ్మతలకు కారణమైందని, వాస్తవమైన పెట్టుబడిరేటు పడిపోవడానికి మూలమైందని 1977లో ప్రతిపాదించిన నూతన పారిశ్రామిక విధానం తీవ్రంగా విమర్శించింది. 1956 విధానం అమలులోఉన్నకాలంలో పారిశ్రామిక ఉత్పత్తి సాలుసరి పెరుగుదల 3 నుంచి 4 శాతం మాత్రమే ఉందనే విమర్శకు గురిఅయింది. అంతేకాక నూతనంగా నెలకొల్పిన పరిశ్రమలు కొన్ని పట్టణ ప్రాంతాలలోనే కేంద్రీకృతమయ్యాయే కాని వెనకబడిన ప్రాంతాలకు విస్తరించలేదు. వీటన్నింటి దృష్ట్యా నూతన పారిశ్రామిక విధానం పారిశ్రామికాభివృద్ధి కేవలం పరిమితమైన పట్టణ, నగర ప్రాంతాలకే పరిమితంకాకుండా విస్తరింపజేయాలని, చిన్న తరహా పరిశ్రమలకు తగిన ప్రోత్సాహం అందించాలని సంకల్పించింది. ఈ కాలంలోనే టైనీసెక్టార్ (Tiny Sector) భావన ప్రచారంలోకి వచ్చింది. ఈ భావననుసరించి రూ. 1 లక్ష పెట్టుబడిగల పారిశ్రామిక యూనిట్‌లు, 50,000 జనాభాగలిగిన పట్టణ ప్రాంతాలను పరిగణనలోకి తీసుకోవడం మొదలైంది. ఇంతకు ముందు చిన్న తరహా పరిశ్రమలకు ప్రత్యేకించిన అంశాలు కేవలం 180 మాత్రమే ఉండగా నూతన పారిశ్రామిక విధానం ఈ అంశాలను 1978 నాటికి 807కు పెంచింది. జిల్లా పారిశ్రామిక కేంద్రాలను (District Industries Centres) నెలకొల్పాలని ఈ నూతనవిధానం ప్రతిపాదించింది. చిన్న తరహా పరిశ్రమలలో ఉత్పాదకతను (Productivity) పెంచడం, శ్రామికుల అర్జన శక్తిని పెంపొందించడానికి అనువైన సాంకేతిక విధానాలను అభివృద్ధిచేయడానికి (చిన్న, సాధారణమైన యంత్రాలను) అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించింది. పెద్ద తరహా పరిశ్రమలకు సంబంధించి అవి అత్యవసర, మౌలిక పరిశ్రమలు, మౌలిక మూలధనవస్తూత్పత్తి పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమలకు అవసరమైన యంత్రసామగ్రి తయారుచేసే పరిశ్రమలుగా ఉండాలని, ఉన్నత సాంకేతిక పద్ధతులతో నడిచే పెద్దతరహా పరిశ్రమలు చిన్న తరహా పరిశ్రమలకు అవసరమైన యంత్రసామగ్రిని, వ్యవసాయరంగానికి అవసరమైన రసాయనిక ఎరువులు, క్రిమి సంహారకాలు, పెట్రోరసాయనాలు ఉత్పత్తులకే పరిమితం చేయాలని నిర్దేశించడం జరిగింది.

BRAOU

## 10.7 1980 నాటి పారిశ్రామిక విధాన ప్రకటనలు

నూతన పారిశ్రామిక విధానానికి సంబంధించిన తాజా ప్రతిపాదనలను 1980 జులైలో ప్రభుత్వం ప్రకటించింది. ఈ విధానం 1956నాటి పారిశ్రామిక విధానాన్ని స్థూలంగా సమర్థించి పునరుద్ఘాటిస్తూ కొన్ని మినహాయింపులను విస్తరిస్తూ చిన్నతరహా పరిశ్రమలు శీఘ్రగతిలో అభివృద్ధి చెందడానికి, ప్రయివేట్ రంగానికి సంబంధించి కొన్ని సడలింపులను ప్రకటించింది. ఒక్క మాటలో చెప్పాలంటే నూతన విధానం (1980) లక్ష్యం విస్తరణ (Expansion), ఆధునికీకరణ (Modernisation), వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి. ప్రభుత్వ ప్రకటనలోని కీలకాంశం ఈవిధంగాఉంది. సామాన్య మానవునికి అవసరమైన వస్తువులు సరసమైన ధరలకు అందుబాటులో ఉండే విధంగా సంతులిత పారిశ్రామికాభివృద్ధి (Balanced Industrialisation) సాధించడం.

ఉపాధి అవకాశాలను అధిక సంఖ్యాకులకు కల్పించడం, ప్రజల తలసరి ఆదాయం పెంపొందేట్లు చూడటమే. పారిశ్రామికాభివృద్ధి వ్యవసాయ, ప్రాథమిక అవసరాల ఏర్పాటుకు కూడా చాలా అవసరమనే విషయాన్ని ప్రభుత్వ గుర్తించింది. అంతేకాక పారిశ్రామికాభివృద్ధి ఫలితాలు దేశప్రజలలో అధిక సంఖ్యాకులకు అందేట్లు చేయాలనే సంకల్పం ప్రభుత్వానికున్నట్లు ప్రకటించడం జరిగింది.

సంక్షిప్తంగా చెప్పాలంటే 1980నాటి నూతన పారిశ్రామిక విధానం వృద్ధి లక్ష్యాలే ప్రధానమైనవిగా కనిపిస్తాయి. పెద్దపెద్ద వ్యాపార సంస్థలకు, పారిశ్రామిక సంస్థలకు సంబంధించిన లైసెన్సింగ్ పద్ధతిలో ఎంతో సడలింపు చేసింది. కానీ పెద్ద తరహా, చిన్న తరహా పరిశ్రమల మధ్యఉన్న తారతమ్యాన్ని అస్పష్టంగా ఉంచి పెద్దతరహాపరిశ్రమల అభివృద్ధికే పెద్దపీటవేసి చిన్న తరహా పరిశ్రమల ఆశలను, ఆశయాలను దెబ్బ తీసిందనే విమర్శకు అవకాశం కల్పించింది. స్థూలంగా చెప్పాలంటే ఈ నూతన విధానం మూలధన సాంద్రమైన (Capital Intensive) అభివృద్ధి పథాన్నే ఎన్నుకొన్నట్లు కనిపిస్తుంది. అంతేకాక ఉపాధికల్పనకు ఇవ్వాల్సినంత ప్రాముఖ్యం ఇవ్వలేదనే విషయం కొంతవరకు స్పష్టమవుతుంది.

## 10.8 నూతన పారిశ్రామిక విధానం - 1990

జనతాదళ్ ప్రభుత్వం 1990లో నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రకటించింది.

ఉపాధి అవకాశాలను పెంచడం, పరిశ్రమలు గ్రామీణప్రాంతాలకు విస్తరించడం, మనదేశ ఎగుమతులలో చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తులవాటాను పెంచడం అనే లక్ష్యాల దృష్ట్యా భారత ప్రభుత్వం తన నూతన పారిశ్రామిక విధానాన్ని 1990 మే లో ప్రకటించింది. ఈ విధానంలోని ప్రధానాంశాలు:

1. వ్యవసాయ ఆధారమైన గ్రామీణ పరిశ్రమలకు తగిన ప్రోత్సాహం ఇవ్వడం.
2. పరిశ్రమలస్థాపన సందర్భంలో అనుసరించాల్సిన పద్ధతులలో అవసరమైన మార్పులు తేవడం.
3. లైసెన్సింగ్ విధానాన్ని కొన్ని నిబంధనలకు లోబడి వెనకబడని ప్రాంతాలలో నెలకొల్పే పరిశ్రమల పెట్టుబడి పరిమితి రూ. 25 కోట్లు, కేంద్రం వెనకబడిన ప్రాంతాలుగా ప్రకటించిన వాటిలో నెలకొల్పే పరిశ్రమల పెట్టుబడి పరిమితి రూ. 75 కోట్లు గాను నిర్ణయించడం.
4. మూలధన సామగ్రి దిగుమతి విషయంలో సడలింపులు, అంటే దిగుమతి చేసుకొనే మూలధన సామగ్రి ప్లాంట్ మొత్తం విలువలో 30% వరకు ఉండే వీలుకల్పించడం.

B R A O U

5. ఉత్పత్తికి అవసరమైన ముడిపదార్థాలు, యంత్రాల విడిభాగాలను దిగుమతిచేసుకోడానికి అనుమతించడం.

6. విదేశీ పారిశ్రామికవేత్తలతో పరిశ్రమలస్థాపనకు సంబంధించి కొన్ని పరిమితులకు లోబడి సహకార ఒప్పందాలు చేసుకొనే వీలుకల్పించడం.

7. విదేశీ పెట్టుబడులకు అవకాశం ఇవ్వడం.

8. కేవలం ఎగుమతికోసమే ఉత్పత్తి చేసే సంస్థలకు కొన్ని పరిమితులకు లోబడి లైసెన్సింగ్ అవసరాలను ఎత్తివేయడం మొదలైనవి.

నూతన పారిశ్రామిక విధానం పేర్కొన్న ఆశయాలు ఎంత ఉన్నతం, పురోగామిగా ఉన్నా, ఆచరణలో అనేక అవాంతరాలకు దారితీసిందనే విమర్శ ప్రముఖంగా వినిపిస్తోంది. చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించాలనే ఉద్దేశం స్పష్టంగా ఉన్నా, అవి ఉత్పత్తిచేస్తున్న వస్తువులను పెద్ద తరహా పరిశ్రమలు ఉత్పత్తిచేయడాన్ని అరికట్టే యంత్రాంగం, నిబంధనలు ఆశించినంత స్పష్టంగా లేనందువల్ల, చిన్న తరహా పరిశ్రమలను పెద్ద తరహా పరిశ్రమలు మింగివేసే ప్రమాదం పొంచి ఉందనే వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించినట్లు, అవసరమైన చర్యలు తీసుకొన్నట్లు కనిపించడం లేదనేది మరో విమర్శ. ఈ ప్రమాదమే సంభవిస్తే లక్షలాది మందికి ఉపాధి నిస్తున్న పరిశ్రమలు దెబ్బతినడం, ఉపాధి అవకాశాలను పెంచాలనే లక్ష్యం నీరుగారిపోవడం అనివార్యమవుతుంది.

ఉదార విధానం (Liberalisation), డీలైసెన్సింగ్ విధానం అనేవి శ్రీ రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టినటువంటివే. కానీ వీటిని ఏ అదుపులేకుండా విచక్షణారాహితంగా ఉపయోగించడం వల్ల కలిగే ప్రమాదాలను గురించి తగిన కట్టుదిట్టాలు చేసినట్లు కనిపించదు. అంతేకాక దేశంలో అపారంగా ఉన్న, పూర్తిగా వినియోగించుకోని ఉత్పాదకశక్తి దృష్ట్యా దిగుమతుల విషయంలో ప్రకటించిన ఉదారవైఖరి ఎన్నో అనర్థాలకు దారితీయవచ్చుననే భయసందేహాలు వెలువడ్డాయి. మూలధన వస్తువుల దిగుమతిని అనుమతించిన సందర్భంలో దొంగచాటుగా అవసరంకాని అనేక రకాల వినియోగవస్తువులను కూడా దిగుమతి చేసుకొనే ప్రమాదాన్ని ప్రభుత్వం గుర్తించినట్లుగా లేదనే విమర్శ కూడా ఉంది. విదేశీ పారిశ్రామిక సంస్థల సహాయ సహకారాలు పొందడం, కల్పించిన సౌకర్యాలను దురుపయోగం చేసే అవకాశాలున్నాయని, ఈ విషయంలో కట్టుదిట్టమైన నివారణ చర్యలు తీసుకోని పక్షంలో బహుళజాతి సంస్థలు (Multinationals) సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాల్సినదిపోయి నిత్యావసర వస్తువుల ఉత్పత్తినే చేపట్టి దేశీయ పరిశ్రమలను దెబ్బతీసే ప్రమాదముంది.

## 10.9 1991 నాటి నూతన పారిశ్రామిక విధానం

దేశంలో ఏర్పడిన రాజకీయ పరిణామాలవల్ల కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చింది. శ్రీ పి.వి.నరసింహారావు గారి నేతృత్వంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం 1991 జూలైలో నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రకటించింది. 1991-96 మధ్యకాలాన్ని భారతదేశ ఆర్థిక చరిత్రలో ఒక నూతన అధ్యాయం చేర్చిన కాలంగా పేర్కొనవచ్చు. ఈ నూతన పారిశ్రామిక విధానం ఆశయాలను కింది విధంగా పేర్కొనవచ్చు :

మనదేశ పారిశ్రామిక వ్యవస్థకున్న ఉద్యోగి స్వామ్య సంకెళ్ళను తెంచి పారిశ్రామిక సంస్థలకు ఒక నూతన స్వాతంత్ర్యాన్ని కల్పించి సత్వరాభివృద్ధి సాధించేట్లు, ప్రపంచ దేశాలలో దీటుగా నిలబడే శక్తి సామర్థ్యాలు దానికి కల్పించేట్లు చేయడం ఒకటైతే, విదేశీ పెట్టుబడిని ఆహ్వానించి పారిశ్రామిక ప్రగతి వేగవంతం చేయటం మరొకటిగాను, దేశీయ పారిశ్రామిక సంస్థలను ఏకస్వామ్య నిరోధక చట్టం బంధాల నుంచి విముక్తంచేసి స్వేచ్ఛావాతావరణంలో పురోగమించే అవకాశం కల్పించడం మూడో లక్ష్యం. వీటన్నింటికి తోడుగా విపరీతమైన నష్టాలతో సతమతమవుతున్న

ప్రభుత్వరంగ సంస్థల పనితీరును సమీక్షించి అవసరమైతే వాటివల్ల కలిగే భారాన్ని తొలగించుకోవడం మరో ప్రధాన లక్ష్యంగా పేర్కొనవచ్చు. ఈ లక్ష్యాల దృష్ట్యా ప్రభుత్వం కిందపేర్కొన్న రంగాలలో కొన్ని చర్యలు చేపట్టడం ప్రారంభించింది. అవి:

1. పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం
2. విదేశీ పెట్టుబడులు
3. విదేశీ సాంకేతిక పరిజ్ఞానం బదలాయింపు
4. ప్రభుత్వరంగ సంస్థల విషయానికి సంబంధించిన విధాన నిర్ణయాలు
5. ఏక స్వామ్య ప్రతిబంధన విధానం.

పారిశ్రామిక లైసెన్సింగ్‌కు సంబంధించి అనేక విధాల సడలింపులు ప్రకటించింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అవసరమున్న, అత్యధిక స్థాయిలో పెట్టుబడులు అవసరమున్న రంగాలలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడాన్ని పేర్కొన్నారు. ఈ విషయంలో విదేశీ కంపెనీ 51% ఈక్విటీ వరకు అనుమతించడం జరిగింది. భారతదేశ ఉత్పత్తుల ఎగుమతులకు సంబంధించి, మన ఎగుమతిదారులకు సహాయ పడటానికి విదేశీ కంపెనీలను అనుమతించాలని నిర్ణయించారు.

విదేశీ సాంకేతిక పరిజ్ఞానానికి సంబధించి, అధిక ప్రాధాన్యమున్న రంగాలలో విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతిచేసుకొనే వీలుకల్పించడమైంది.

ప్రభుత్వరంగ సంస్థలు వాటిలో పెట్టిన పెట్టుబడివల్ల లభించే రాబడి స్వల్పాతిస్వల్పంగా ఉండటం, కొన్నింటి విషయంలో నష్టాలు రావడం జరుగుతూ వస్తున్నది. ఈ పరిస్థితిని సమూలంగా మార్చాలనే లక్ష్యంతో నూతన విధానంలో అనువైన పద్ధతులను సూచించడం జరిగింది. ప్రభుత్వరంగ సంస్థలను పునర్వ్యవస్థీకరించాలని నిర్ణయించడం జరిగింది. అంతేగాక ఏఏరంగాలు ప్రాధాన్యతారంగాలో గుర్తించి వాటిలోని ప్రభుత్వరంగ పారిశ్రామిక సంస్థలను పటుతరంచేయడానికి నిర్ణయించారు. అవి:

1. అత్యవసరమైన ప్రాథమికావసరాలు, సేవలు
2. చమురు నిక్షేపాల అన్వేషణ, చమురు బావుల తవ్వకం.
3. దీర్ఘకాలిక అభివృద్ధికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించే పరిశ్రమలు.
4. వ్యూహాత్మకంగా ప్రధానమైన వస్తువుల ఉత్పత్తి - ముఖ్యంగా రక్షణరంగం అవసరాలు, అణుశక్తి మొదలైనవి.

పైన పేర్కొన్న ప్రాధాన్యతారంగంలోని పరిశ్రమలకు అవసరమైన సహాయం అందించి బలోపేతం చేయడమేకాక, ఆ సంస్థల యాజమాన్యంలో సముచితమైన స్వయం నిర్ణయాధికారాలు కూడా ఇవ్వడానికి నిర్ణయించారు. ఈ రంగాలలో పోటీతత్వాన్ని ప్రోత్సహించేందుకు ప్రయివేట్ యాజమాన్యాలుకూడా పాల్గొనే అవకాశం కల్పిస్తున్నారు.

MRTP చట్టానికి సంబంధించిన సవరణలు ఈ విధంగా ఉన్నాయి : కంపెనీలు, ప్రముఖమైన పారిశ్రామిక, సంస్థలవిషయంలో ఇదివరకటి పరిమితులను చట్టాన్ని సవరించడం ద్వారా తొలగిస్తారు. దీనివల్ల ఏదైనా పారిశ్రామిక సంస్థను ప్రారంభించడానికి గతంలో మాదిరిగా ప్రభుత్వపు పూర్వానుమతి అవసరం ఉండదు. ఈ సౌకర్యం ఉన్న వాటిని విస్తృత పరచడానికి, వివిధ సంస్థలను విలీనం చేసుకోడానికి కూడా వర్తిస్తాయి. ఈ చట్టంలో ఏకస్వామ్య

సంస్థలను నియంత్రించడానికి, క్రమబద్ధంచేయడానికి వీలుకల్పించారు. అనుచితవ్యవహారాల పై అదుపు ఉండే అవకాశాలు కల్పించారు.

ప్రభుత్వరంగ సంస్థల పరిధిని పునర్నిర్వచించి ఏఏసంస్థలకు అవి పరిమితమవుతాయో ఒక పట్టికను ప్రకటించారు. ఈ పట్టికలో చేర్చిన ముఖ్యమైన పరిశ్రమలు రక్షణ రంగానికి అవసరమైన ఆ యుధాలు, ఇతర ఉత్పత్తులు, అణుశక్తి, బొగ్గు, లిగ్నైట్, ఖనిజతైలాలు, ఇనుప ఖనిజం తవ్వకాలు, క్రోమ్, జిప్సమ్, సల్ఫర్, బంగారం, వజ్రాలు మొదలైనవి ఉన్నాయి. అదేవిధంగా పారిశ్రామిక లైసెన్స్ విధిగా పొందాల్సిన అంశాల జాబితాను కూడా తయారుచేసి ప్రకటించడం జరిగింది. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి : ఈ కోవకు చెందిన వస్తువులను చిన్న తరహా పరిశ్రమలు ఉత్పత్తిచేస్తున్నట్లయితే లైసెన్స్ విధిగా పొందాలనే నియమం లేదు.

1993 ఏప్రిల్ లో జరిగిన ఆర్థిక విషయాలకు సంబంధించిన క్యాబినెట్ కమిటీ విధిగా లైసెన్స్ పొందాల్సిన జాబితాలో పేర్కొన్న 18 సంస్థలలో మరో మూడింటిని తొలగించడానికి నిర్ణయించడమైంది. అవి: మోటారు కార్లు, రెఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్‌లు, రాహైడ్స్ అండ్ స్కిన్స్, పేటెంట్ లెదర్.

పై చర్చను బట్టిచూస్తే మనదేశ పారిశ్రామిక విధానం గత 45 సంవత్సరాలలో ఎన్నో మార్పులకు, చేర్పులకు గురిఅవుతూ క్రమపరిణామంచెందుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా మారుతూ వస్తున్న అంశం కొట్టవచ్చినట్లు కనిపిస్తుంది. ప్రారంభంలో ఉన్న కాఠిన్యత రానురాను సరళము, ఉదారమూ అయి ఉదార ఆర్థిక, పారిశ్రామిక వ్యవస్థ ఆవిర్భావానికి నాంది పలికిందనేది వాస్తవం.

మన పారిశ్రామిక విధానం ఎన్నో ఉన్నత లక్ష్యాలతో, ప్రపంచ పరిస్థితులను ఆకళింపుచేసుకొని, రూపొందించినప్పటికీ విమర్శలనుంచి తప్పించుకోలేకపోతున్నది. ఉదారవిధానం, సరళీకృత విధానం, ప్రయివేటీకరణ, ప్రభుత్వరంగం ప్రాముఖ్యాన్ని తగ్గించడం వంటి విధాన నిర్ణయాలు వివిధ రాజకీయపార్టీలు, ఆర్థికవేత్తలు విమర్శించడం, పారిశ్రామిక వేత్తలు నూతన విధానాన్ని ఆహ్వానిస్తూ, మరిన్ని మార్పులతో మరింత సరళీకరించాలని కోరుకొంటున్నాయి. వాణిజ్య, పారిశ్రామికవేత్తలు MRTP లో కల్పించిన సడలింపులను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నారు. కానీ ఎన్నో ఇతర నిర్ణయాలకు సంబంధించి అనేకులు విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. వాటిలో ముఖ్యంగా పేర్కొదగింది: విదేశీ పెట్టుబడులకు కల్పిస్తున్న అవకాశాలు. వీటిని ప్రాధాన్య రంగాలకే పరిమితం చేయకపోతే దేశీయ పరిశ్రమలు- ముఖ్యంగా నిత్యావసర వస్తువులు ఉత్పత్తిచేస్తున్నవి - దెబ్బతినే అవకాశం ఉంటుందనే విమర్శ ప్రముఖంగా ఉంది. ఉదార విధానాన్ని బలపరుస్తున్న రాజకీయపార్టీలు కూడా విదేశీ సంస్థల కార్యకలాపాలు ప్రాధాన్యతా రంగాలు, అత్యాధునిక సాంకేతిక పద్ధతులు అవసరమున్న రంగాలకే పరిమితమయ్యేట్లు చూడాలని వినియోగ వస్తువుల ఉత్పత్తి రంగంలో అవి ప్రవేశించడాన్ని నిరోధించాలని, బహుళజాతిసంస్థలు, దేశీయ పరిశ్రమలను- ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమలకు అశనిపాతంగా మారకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూన్నాయి. ఇందులో కొంత వాస్తవం లేకపోలేదు.

మరికొన్ని రాజకీయ పార్టీలు ఉదారవాదం వల్ల, విదేశీకంపెనీలకు, బహుళజాతి సంస్థలకు ప్రవేశం కల్పించడంవల్ల మన దేశ సార్వభౌమత్వం దెబ్బతింటుందనే భయాన్ని వ్యక్తంచేస్తున్నాయి. కానీ విదేశీ కంపెనీలు మనదేశంలో పనిచేయడం ప్రారంభిస్తే మనదేశ పరిశ్రమల పోటీతత్వం బాగా పెరిగి లాభం పొందుతాయనే అభిప్రాయం కూడా ప్రబలంగానే ఉంది. ఈ మధ్యకాలం విధానాలలో వచ్చిన మార్పులగురించి, మనదేశ ఆర్థిక వ్యవస్థపై వాటి ప్రభావాల గురించి ''నూతన ఆర్థిక విధానం సమీక్ష'' అనే భాగంలో వివరించడం జరుగుతుంది. ఇప్పుడు ఈనేపథ్యంలో మనదేశ పారిశ్రామికాభివృద్ధి తీరుతెన్నులను, వృద్ధిరేటును, ఈ అభివృద్ధి ప్రక్రియవల్ల ఏర్పడిన ఉపాధి అవకాశాల గురించి వివరంగా పరిశీలిద్దాం. ఈ పరిశీలన ప్రభుత్వరంగ పరిశ్రమలు, ప్రయివేట్ రంగ పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమలు

BRAOU

సాధించిన ప్రగతిని 1. పెట్టుబడి, 2. ఉత్పత్తి, 3. ఉపాధికల్పన ల దృష్ట్యా పరిశీలించడం జరుగుతుంది. పరిశ్రమల అభివృద్ధి దేశ ఆర్థికవ్యవస్థ పురోగమనానికి తోడ్పడటానిక సంబంధించి పైన పేర్కొన్న మూడు అంశాలు గీటు రాళ్ళవంటివి.

## 10.9.1 ప్రభుత్వరంగ సంస్థలు - పెట్టుబడి

స్వాతంత్ర్యానికి ముందు పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం చేసిన కృషి స్వల్పాతిస్వల్పమనే విషయాన్ని ఇంతకు ముందే చదివారు. బ్రిటిష్‌పాలనాకాలంలోచెప్పుకోదగ్గ ప్రభుత్వం నిర్వహించిన సంస్థలురైల్వేలు, తంతితపాలా, పోర్ట్‌ట్రస్టులు, ఆర్డినెన్స్, ఏర్‌క్రాఫ్ట్ ఫ్యాక్టరీలు. 1956 నాటి పారిశ్రామిక విధాన తీర్మానాన్ని అనుసరించి పారిశ్రామికాభావృద్ధిలో ప్రభుత్వం గణనీయమైన పాత్రవహించాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ విధాన నిర్ణయ ఫలితంగా పారిశ్రామికీకరణ కృషి ముమ్మరమవుతూ వచ్చి 1993 నాటికి ప్రభుత్వ నిర్వహణలో పనిచేస్తున్న పారిశ్రామిక సంస్థల సంఖ్య 245కు పెరిగింది. ఈ పారిశ్రామిక సంస్థలలో పెట్టుబడి 1951 నుంచి ఏ విధంగా పెరుగుతూ వచ్చిందో 10.1పట్టిక వివరిస్తుంది.

**పట్టిక - 10.1 : పారిశ్రామిక సంస్థలలో 1451 నుండి 1993 వరకు, జరిగిన పెటుబడులు**

| ఏప్రిల్ 1వ తేదీనాటికి | పారిశ్రామిక సంస్థల సంఖ్య | పెట్టుబడి మొత్తం (రూ. కోట్లలో) |
|---|---|---|
| 1951 | 5 | 29 |
| 1956 | 21 | 81 |
| 1961 | 47 | 948 |
| 1969 | 84 | 3,897 |
| 1974 | 122 | 6,237 |
| 1980 | 179 | 18,150 |
| 1985 | 215 | 42,673 |
| 1990 | 244 | 99,329 |
| 1991 | 246 | 113,896 |
| 1992 | 246 | 135,445 |
| 1993 | 245 | 146,971 |

మూలం: భారత ప్రభుత్వం వారి Public Enterprise Survey 1992-93.

## 10.9.2 ప్రభుత్వరంగ సంస్థలు -పెట్టుబడి తీరు

పై పట్టికను పరిశీలిస్తే 1951లో కేవలం 5సంస్థలనే ప్రభుత్వం నిర్వహిస్తూ ఉండగా 1993 నాటి వాటి సంఖ్య 245కు పెరిగినట్లు స్పష్టంగా తెలుస్తుంది. అయితే పారిశ్రామికాభివృద్ధి పట్ల వలస పాలనకాలంలో ఉంటూ వచ్చిన నిర్లక్ష్య వైఖరి స్వాతంత్ర్యానంతరం తొలగిపోయి, కీలక పాత్ర వహించాలనే సంకల్పం బలపడిందనే విషయం సుస్పష్టమవుతుంది. పెట్టుబడి గణనీయంగా పెరగడమేకాక ఆ సంస్థల ఉత్పత్తికూడా గణనీయంగానే ఉంటున్నది. మొత్తం పెట్టుబడి రూ. 146, 971 కోట్లలో (1993నాటికి) వస్తూత్పత్తిచేస్తున్న సంస్థల వాటా రూ. 106, 865 కోట్లుగా ఉంది. అంటే మొత్తం పెట్టుబడిలో దీని శాతం 72.7% ఉండగా, సేవలరంగం వాటా రూ. 39,002 కోట్లు అంటే 26.5% ఉంది. 1992-93నాటి పరిస్థితిని పరిశీలిస్తే ప్రభుత్వం నిర్ణయించుకొన్న పెట్టుబడి ప్రాధాన్యతలు ఎట్లాఉంటూవస్తున్నాయో తెలుస్తుంది. ప్రభుత్వంపెట్టే పెట్టుబడిలో అధిక శాతం విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి ఇస్తున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ పెట్టుబడి ప్రాధాన్యతలకు సంబంధించిన వివరాలను కింది పట్టికలో (10.2)పొందుపరచడం

జరిగింది.

**పట్టిక - 10.2: కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థలలోని పెట్టుబడి తీరు (1992-93)**

| | పెట్టుబడి (రూ. కోట్లలో) | మొత్తంలో శాతం |
|---|---|---|
| 1. నిర్మాణంలో ఉన్న సంస్థలు | 1,104 | 0.8 |
| 2. వస్తూత్పత్తిచేస్తున్న సంస్థలు | 106,865 | 72.7 |
| (i) శక్తి | 27,942 | 19.0 |
| (ii) ఉక్కు | 19,282 | 13.1 |
| (iii) బొగ్గు, లిగ్నైట్ | 15,668 | 10.7 |
| (iv) పెట్రోలియం | 14,139 | 9.6 |
| (v) ఖనిజాలు, లోహాలు | 7,123 | 4.9 |
| (vi) ఎరువులు | 5,870 | 4.0 |
| (vii) ఇంజనీరింగ్ వస్తువులు | 5,455 | 3.7 |
| (viii) రవాణా పరికరాలు | 2,638 | 1.8 |
| (ix) వినియోగ వస్తువులు | 2,939 | 2.0 |
| (x) జౌళి వస్తువులు | 2,987 | 2.0 |
| (xi) రసాయనాలు, ఔషధాలు | 2,711 | 1.8 |
| (xii) వ్యవసాయ ప్రాతిపదిక గలవి | 62 | 0.1 |
| 3. సేవలు ఉత్పత్తి, చేసే సంస్థలు | 39,002 | 26.5 |
| 1. ద్రవ్యసంబంధసేవలు | 17,621 | 12.0 |
| 2. రవాణా సంబంధ సేవలు | 7,672 | 5.2 |
| 3. టెలీకమ్యూనికేషన్ సేవలు | 5,012 | 3.4 |
| 4. ట్రేడింగ్, మ్యానిఫ్యాక్చరింగ్ | 2,573 | 1.8 |
| 5. ఇతర సేవలు | 6,124 | 4.2 |
| (1+2+3ల మొత్తం) | 146,971 | 100.0 |

మూలం: Public Enterprises Survey (1992-93) Vol - I.

 కింది పట్టిక 10.3 ప్రధానమైన 10 ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టిన పెట్టుబడి వివరాలను చూడవచ్చు.

BRAOU

## పట్టిక - 10.3 ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడులు

| | ప్రభుత్వ రంగ సంస్థలు | 31.3.1993నాటికి పెట్టిన పెట్టుబడి (రూ. కోట్లలో) |
|---|---|---|
| 1. | నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ | 17,700 |
| 2. | కోల్ ఇండియా లిమిటెడ్ | 10,509 |
| 3. | ఆయిల్ అండ్ న్యాచురల్ గ్యాస్ కమీషన్ | 9,695 |
| 4. | రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ | 9,345 |
| 5. | స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా | 8,379 |
| 6. | ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ | 6,103 |
| 7. | నెషనల్ హైడ్రో ఎలెక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ | 5,238 |
| 8. | మహానగర్ టెలిఫోన్ నిగమ్ లి.మి. | 4,932 |
| 9. | రూరల్ ఎలెక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ | 4,678 |
| 10. | పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా | 4,528 |

మూలం: Public Enterprises Survey (1992-93)

BRAOU

ప్రభుత్వరంగపారిశ్రామిక సంస్థలను ప్రోత్సాహించాలనే నిర్ణయం ఫలితంగా ప్రభుత్వ రంగసంస్థలపై పెట్టుబడిని భారీ ఎత్తున కొనసాగించడం జరుగుతోంది. భారీ మౌలిక పరిశ్రమలు ఏర్పరచడం ద్వారా శీఘ్రపారిశ్రామికీకరణ సాధించడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉంటూవస్తున్న విషయం గుర్తించదగ్గది. 1968-69 నుంచి 1973-74 మధ్యఉన్న కాలాన్ని మినహాయిస్తే ప్రభుత్వ పెట్టుబడి పెరుగుదలరేటు 19శాతంగా ఉన్నట్లు అంచనా. ఈ వృద్ధిరేటు తీరుతెన్నులకు సంబంధించిన వివరాలకు కింది పట్టికలో (10.4) చూడవచ్చు.

## పట్టిక - 10.4: కేంద్రప్రభుత్వపు పెట్టుబడి వృద్ధి

| కాలం | సగటువృద్ధి రేటు |
|---|---|
| 1960-61 నుంచి 1968-69 వరకు | 19.3% |
| 1968-69 నుంచి 1973-74 వరకు | 9.9% |
| 1973-74 నుంచి 1980-81 వరకు | 16.5% |
| 1980-81 నుంచి 1992-93 వరకు | 19.0% |

## 10.9.3 రాష్ట్రప్రభుత్వాల అధ్వర్యంలోని పారిశ్రామిక సంస్థలు

రాష్ట్రప్రభుత్వాలు నిర్వహిస్తున్న ఉత్పత్తి సంస్థలకు సంబంధించిన సమాచారం చాలా కొద్దిగా మాత్రమే లభిస్తున్నది. ప్రణాళికా సంఘం ఆదేశాల మేరకు ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ వారు వీటి తాలూకు సమాచారాన్ని వాటి కోసం చేసిన పెట్టుబడి రూ. 10,000కోట్లని, ఇది 1977నాటి రూ. 2,860కోట్లకు దాదాపు 5 రెట్లుందని తెలియజేసింది. అదే రాష్ట్రస్థాయిలో పనిచేస్తున్న విద్యుచ్ఛక్తి బోర్డులు, రవాణా కార్పొరేషన్లలో పెట్టిన పెట్టుబడి రూ. 25,000 కోట్లుందని అంచనా వేయడం జరిగింది.

పై వివరాలన్నీ డిపార్ట్మెంట్ల అధీనంలో లేని సంస్థల పెట్టుబడులనే విషయం గుర్తుంచుకోవాలి. డిపార్ట్మెంటల్ పెట్టుబడులను కూడా కలుపుకొంటే ప్రభుత్వరంగంలోని పెట్టుబడి దాదాపు రూ. 2,20,000 కోట్లుగా ఉంటుందని అంచనా. పై విశ్లేషణను బట్టి చూస్తే దేశ పారిశ్రామికీకరణ అభివృద్ధి విషయంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న పాత్ర గణనీయంగా ఉందనే విషయం స్పష్టమవుతుంది.

## 10.9.4 ప్రభుత్వరంగ సంస్థలు-ఉపాధికల్పన

ప్రభుత్వరంగంలోని ఉపాధి అవకాశాలు రెండు రకాలుగా ఉంటాయి. 1. ప్రభుత్వపాలనా యంత్రాంగంలో పనిచేసే వారు, రక్షణశాఖలో ఉపాధి పొందినవారు. 2. ప్రభుత్వసర్వీసులైన వైద్య, ఆరోగ్య, విద్య, పరిశోధన రంగాలలో పనిచేసేవారు. ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేసే వారిని మట్టుకే పరిగణనలోకి తీసుకొంటే 1971లో 107 లక్షల మందికి, 1991లో 191 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు అంచనా. కానీ దేశం మొత్తం మీద ఉపాధి ఉన్న జనాభా దృష్ట్యా చూసినప్పుడు ప్రభుత్వ రంగంలో ఉపాధి లభించిన వారి శాతం కేవలం 6.6% మాత్రమేనని స్పష్టమవుతుంది. కానీ మనదేశంలో అత్యధికులకు అసంఘటిత (Unorganised Sector) రంగంలోనే పనిపాటలున్నందువల్ల ప్రభుత్వరంగ సంస్థలలో ఉపాధి పొందినవారి శాతం స్వల్పంగా కనిపిస్తుంది. అయితే సంఘటిత రంగంలోని ఉపాధి అవకాశాలతో పోల్చిచూసినపుడు ప్రభుత్వరంగంలో ఉపాధి లభించిన వారి శాతం దాదాపు 71% ఉన్నట్లు తెలుస్తుంది. కింది పట్టిక(10.5) ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలలోని ఉద్యోగిత పరిస్థితిని తెలియజేస్తుంది.

**పట్టిక - 10.5 : ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలలో ఉద్యోగిత స్థితి**

| సంవత్సరాలు | ప్రభుత్వరంగం | ప్రయివేట్ రంగం | మొత్తం | మొత్తంలో ప్ర.రంగం వాటా శాతంలో |
|---|---|---|---|---|
| 1971 | 71.0 | 121.0 | 192.0 | 55 |
| 1976 | 133.2 | 68.4 | 210.6 | 66.1 |
| 1981 | 154.8 | 73.9 | 228.7 | 67.7 |
| 1986 | 176.8 | 73.7 | 250.5 | 70.6 |
| 1989 | 184.5 | 74.5 | 259.0 | 71.2 |
| 1990 | 187.6 | 75.8 | 263.4 | 71.2 |
| 1991 | 190.6 | 76.8 | 267.4 | 71.3 |

BRAOU

**పట్టిక - 10.6 1989లో ప్రభుత్వరంగంలోని ఉపాధి పొందినవారి సంఖ్య**

| వివిధ ప్రభుత్వరంగాలు | ప్రభుత్వరంగం (లక్షలలో) | మొత్తంలో శాతం | పబ్లిక్+ ప్రయివేట్ రంగాల మొత్తంలో ప్రభుత్వరంగం వాటా శాతం |
|---|---|---|---|
| 1. వ్యవసాయం, వేట, అడవుల పెంపకం, చేపలుపట్టడం | 5.55 | 3.0 | 39.0 |
| 2. గనుల తవ్వకం, క్వారీయింగ్ | 9.56 | 5.2 | 90.9 |
| 3. మ్యానుఫ్యాక్చరింగ్ | 18.63 | 10.1 | 29.8 |
| 4. విద్యుచ్ఛక్తి, గ్యాస్, నీరు | 8.69 | 4.7 | 95.7 |
| 5. నిర్మాణం | 11.46 | 6.2 | 94.3 |
| 6. టోకు, చిల్లర వ్యాపారం, హోటళ్ళు రెస్టోరంట్‌లు | 1.50 | 0.8 | 34.4 |
| 7. రవాణా, స్టోరేజి, కమ్యూనికేషను | 29.74 | 16.1 | 98.3 |
| 8. ఫైనాన్సింగ్, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ అండ్ బిజినెస్ సర్వీసులు | 11.23 | 6.1 | 82.7 |
| 9. ప్రభుత్వపాలన, కమ్యూనిటీ, సోషల్ అండ్ పెర్సనల్ సర్వీసులు | 88.11 | 47.8 | 86.0 |
| మొత్తం | 185.15 | 100.0 | 71.2 |

పట్టిక 10.6ను పరిశీలిస్తే ప్రభుత్వరంగంలో పనిచేస్తున్నవారిలో 48% ప్రభుత్వపరిపాలనా విభాగం, కమ్యూనిటీ, పర్సనల్ సర్వీసుల్లో ఉన్నట్లు, మిగిలిన వారంతా ఆర్థిక వ్యవస్థలోని ఇతర రంగాలలో పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. రవాణా కమ్యూనికేషన్‌ల రంగంలో దాదాపు 30 లక్షల మంది పనిచేస్తున్నట్లు, దీని తరవాత ప్రధానమైన రంగం మ్యానుఫ్యాక్చరింగ్ రంగమనే అర్థమవుతుంది. మొత్తం మీద ప్రభుత్వరంగంలో దాదాపు 94-98 శాతం పనిచేస్తున్న విషయం స్పష్టమవుతుంది.

వ్యవసాయ రంగంపై మన జనాభాలో అధిక శాతం ఆధారపడి ఉండటం అక్కడ పూర్తికాలం పని లభించకపోవడం అనేదిగడ్డు సమస్యగానే మిగిలిపోయింది. గ్రామీణ నిరుద్యోగిత నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనువైన ఉపాధి హామీపథకాలు రూపొందిస్తున్నాయి.

ఉపాధి కల్పన ప్రభుత్వం ఎదుర్కొంటున్న పెద్ద సమస్యలలో ఒకటి. ప్రభుత్వ రంగంలో అవకాశాలు విస్తృతం కావడానికి ఉన్న వీలుకు తోడు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతూనే ఉన్నాయి.

## 10.9.5 ప్రయివేట్ రంగం-పారిశ్రామికాభివృద్ధి

స్వాతంత్ర్యానికి పూర్వం మనదేశంలోని ఉత్పత్తి, వ్యాపార వాణిజ్యాలు అన్నీ ప్రయివేట్ వ్యక్తులచేతుల్లోనే ఉండేవి. ప్రభుత్వ యాజమాన్యం కేవలం నీటిపారుదల, విద్యుచ్ఛక్తి, రైల్వేలు, తంతితపాలా సర్వీసులకే పరిమితమై ఉండేదన్న విషయం గురించి ఇదివరకే ప్రస్తావించడం జరిగింది. 1951 తరవాత అంటే ప్రణాళికా యుగం

BRAOU

ప్రారంభంతో ప్రభుత్వం నిర్వహించే పాత్ర విస్తృతమై అనేకరంగాలలో ప్రవేశించడం మొదలయింది. పెట్టుబడి, మొత్తం ఉత్పత్తి, మూలధన కల్పన, ఎగుమతి పెరుగుదల, దిగుమతుల ప్రత్యామ్నాయాలకు సంబంధించిన కృషి మొదలైన అనేక రంగాలలో ప్రభుత్వయాజమాన్యం అధికమై ఆర్థిక వ్యవస్థలో ఒక ప్రముఖపాత్ర నిర్వహించడం మొదలైంది. అయినప్పటికీ ప్రయివేట్ రంగం కూడా ఆర్థికవ్యవస్థలో ఒక ప్రముఖపాత్ర నిర్వహించడం మొదలైంది. అయినప్పటికీ ప్రయివేట్ రంగంకూడా ఆర్థికవ్యవస్థలోని అన్నిరంగాలలో ప్రముఖపాత్ర నిర్వహిస్తూ స్థూలదేశీయ ఉత్పత్తిలో 80% ఉద్యోగితలో 90% వాట పొందుతూనే వస్తున్నది. కిందిపట్టికలో (10.7) 1957నుంచి అంటే నూతన పారిశ్రామిక విధాన తీర్మానం అమలులోకి వచ్చిన తరవాతి కాలం నుంచి 1991 సం.రం వరకు ప్రయివేట్ కార్పొరేట్ రంగం ఎట్లా వృద్ధిచెందుతూ వచ్చిందో తెలియజేస్తుంది.

**పట్టిక - 10.7 : భారత దేశంలో ప్రయివేట్ కార్పొరేట్ రంగం వృద్ధి**

| | మార్చి 1957 | మార్చి 1971 | మార్చి 1991 |
|---|---|---|---|
| కంపెనీల సంఖ్య | 29,357 | 30,461 | 2,20,721 |
| ఎ) ప్రభుత్వ | 74 | 314 | 1,179 |
| బి) ప్రభుత్వేతర | 29,283 | 30,147 | 2,19,542 |
| చెల్లించిన మూలధనం (రూ. కోట్లలో) | | | |
| అన్ని కంపెనీలు | 1,0788 | 4,423 | 68,110 |
| ఎ) ప్రభుత్వ కంపెనీలు | 73 | 2,074 | 49,428 |
| బి) ప్రభుత్వేతర కంపెనీలు | 1,005 | 2,349 | 18,686 |

మూలం: CMIE, Basic Statistics Relating to the Indian Economy. Aug.1992.

B R A O U

పట్టిక 10.7 పరిశీలిస్తే గడిచిన 4 దశాబ్దాలలో మనదేశంలో ప్రయివేట్ కార్పొరేట్ రంగం గణనీయంగా వృద్ధిచెందినట్లు తెలుస్తుంది. కానీ ప్రభుత్వరంగ సంస్థల పెరుగుదలతో పోల్చి చూసినప్పుడు ప్రయివేట్ రంగం పెరుగుదల చెప్పుకోతగ్గంత లేదనే విషయం స్పష్టమవుతుంది. 1957-1991 మధ్యకాలంలో ప్రభుత్వ యాజమాన్యంలోని కంపెనీలు 74 నుంచి 1,179 కి పెరగ్గా - అంటే 16 రెట్లు ఎక్కువగా ప్రయివేట్ కంపెనీలు 29,283 నుంచి 2,19,542కు పెరిగింది. అంటే వాటి పెరుగుదల రేటు 7.5 రెట్లు మాత్రమేననిన తెలుస్తుంది. దీనికి ప్రధానమైన కారణం మనదేశం అనుసరిస్తూవస్తున్న పారిశ్రామిక విధానమేనని చెప్పవచ్చు.

స్వాతంత్ర్యానికి పూర్వం మనదేశంలో వివిధ రకాల పరిశ్రమలనుస్థాపించడం, ఉన్నవాటిని విస్తృతపరచడం వంటి కార్యకలాపాలు ప్రయివేట్ రంగం చేస్తూ ఉండేది. ఉదాహరణకు మనదేశంలో 1947 పూర్వం పత్తి, జనుము, పంచదార, కాగితం, వంటనూనెల పరిశ్రమలను ప్రయివేట్ ఉద్యమదారులే నెలకొల్పారు, విస్తరించారు. మనదేశంలో ఏర్పాటుచేసిన మొట్టమొదటి ఇనుము-ఉక్కు కర్మాగారం ప్రయివేట్ ఉద్యమదారులే (టాటాలు) అనేవిషయం మరిచి పోకూడదు. 1930లో మనదేశంలోని పరిశ్రమలకు కల్పించిన రక్షణ, రెండో ప్రపంచ యుద్ధంవల్ల పారిశ్రామికీకరణకు కొంత మద్దతు లభించింది. కానీ స్వాతంత్ర్యానంతరమే పారిశ్రామికీకరణ వేగం పుంజుకొందనడంలో సందేహంలేదు. ప్రయివేట్ రంగం కార్యకలాపాలను కొంతవరకు నియంత్రించినా అవి బాగానే అభివృద్ధిచెందాయి. అత్యావసర వినియోగవస్తువుల తయారీ, మధ్యస్థవస్తువుల (Intermediate Goods) ఉత్పత్తి, పైంట్స్, నాన్ ఫెర్రస్

పారిశ్రామికీకరణకు కొంత మద్దతు లభించింది. కానీ స్వాతంత్ర్యానంతరమే పారిశ్రామికీకరణ వేగం పుంజుకొందనడంలో సందేహంలేదు. ప్రయివేట్ రంగం కార్యకలాపాలను కొంతవరకు నియంత్రించినా అవి బాగానే అభివృద్ధిచెందాయి. అత్యవసర వినియోగవస్తువుల తయారీ, మధ్యస్థవస్తువుల (Intermediate Goods) ఉత్పత్తి, పైంట్స్, నాన్‌ఫెర్రస్ మెటల్స్, రబ్బర్, యంత్రపరికరాలు వంటి వాటి ఉత్పత్తికే పరిమితం చేయడం జరిగింది. ఈ రకం వస్తువుల ఉత్పత్తిలో ప్రయివేట్ రంగం చెప్పుకోదగ్గ ప్రగతి సాధించిందనే చెప్పాలి.

## 10.9.6 దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రయివేట్ రంగం పాత్ర

మనదేశ ఆర్థిక ప్రగతిలో ప్రయివేట్ రంగం పాత్రను జాతీయాదాయానికి దాని వాటా, ఉపాధి కల్పనలో దాని ప్రమేయం అన్న రెండు అంశాల దృష్ట్యా మూల్యాంకనం చేయవచ్చు. ఈ రెండు అంశాలకు సంబంధించిన గణాంక సమాచారాన్ని కింది పట్టికలో (10.8) పొందుపరచడమైంది.

**పట్టిక - 10.8 : నికర జాతీయోత్పాదనలో ప్రయివేట్ రంగం వాటా**

| రంగం | వాటాల శాతాలు (జాతీయ ఆర్థిక వ్యవస్థలో) | | |
|---|---|---|---|
| | 1960-61 | 1970-71 | 1982-83 |
| I. వ్యవసాయం | 98.9 | 98.5 | 97.2 |
| II. పరిశ్రమలు | 93.1 | 86.2 | 70.5 |
| (i) మైనింగ్ క్వారీయింగ్ | 88.1 | 76.1 | 28.0 |
| (ii) మ్యానుఫాక్చరింగ్ | 95.6 | 89.0 | 82.0 |
| (iii) పెద్ద, మధ్య తరహా పరిశ్రమలు | 92.3 | 82.4 | 78.0 |
| (iv) చిన్న తరహా, గృహ పరిశ్రమలు | 100.0 | 100.0 | 100.0 |
| (v) నిర్మాణం | 93.1 | 92.8 | 84.0 |
| (vi) విద్యుచ్ఛక్తి, గ్యాస్, నీటి సప్లయ్ | 33.8 | 16.4 | 7.7 |
| III రవాణా, కమ్యూనికేషన్‌లు, వర్తకం | 79.7 | 81.1 | 82.3 |
| (vii) రైల్వేలు | 0.4 | - | - |
| (viii) ఇతర విధాల రవాణా, ఇతర గిడ్డంగి సౌకర్యాలు | 77.0 | 74.9 | 74.0 |
| (ix) కమ్యూనికేషన్‌లు | - | - | - |
| (x) ట్రేడ్, హోటళ్ళు, రెస్టారెంట్‌లు | 99.6 | 97.8 | 94.4 |
| IV ఫైనాన్స్ అండ్ రియల్‌ఎస్టేట్ | 88.8 | 74.9 | 44.6 |
| (xi) బ్యాంకింగ్, భీమా | 61.2 | 34.5 | 9.8 |
| (xii) రియల్ ఎస్టేట్ | 100.0 | 100.0 | 100.0 |
| IV కమ్యూనిటీ అండ్ పర్సనల్ సేవలు | | | |
| (xiii) ప్రభుత్వ పాలన | - | - | - |
| (xiv) ఇతర సేవలు | 79.2 | 58.3 | 55.5 |
| మొత్తం | 89.3 | 85.3 | 75.9 |

మూలం: CMIE, Basic Statistics Relating to the Indian Economy, Vol.-II (Aug - 1985)

B R A O U

## 10.9.7 ఆర్థికవ్యవస్థలో చిన్న తరహా పరిశ్రమలు

స్వాతంత్ర్యం తరవాత ప్రారంభమైన ఆర్థికాభివృద్ధి కృషిలో చిన్న తరహా పరిశ్రమల పాత్ర గణనీయంగా ఉంది. ముఖ్యంగా ఉపాధి కల్పన, వృద్ధికి సంబంధించి, ఈ తరహా పరిశ్రమలు పెద్ద తరహా పరిశ్రమల పోటీని ఎదుర్కోవలసివచ్చినా, ప్రభుత్వం నుంచి తగినంత ప్రోత్సాహం ఆర్థిక సహాయం అందకున్నా ఆర్థికాభివృద్ధి, ఉపాధి కల్పనల విషయంలో చెప్పుకోదగ్గ పాత్ర నిర్వహించిందనే చెప్పాలి.

1978-88 కాలానికి సంబంధించి SSI క్రోడీకరించిన సమాచారాన్ని బట్టి చిన్నతరహా పరిశ్రమలలో 3.2శాతం సర్వీస్ సంస్థలు, 0.5% అనుషంగిక పరిశ్రమలు (Auxillary Units). కింది పట్టికలోని వివరాలు SSI లో 1987-88 సంవత్సరాలలో సేకరించిన వివరాలు తెలియజేస్తుంది.

**పట్టిక - 10.9 : 1987-88లో SSI నిర్వహించిన సర్వే ఫలితాలు**

| వరస క్రమం | అంశం | 1972 | SSI సెన్సస్ 1987-88 |
|---|---|---|---|
| 1. | ఒక్కొక యూనిట్‌కయిన స్థిర పెట్టుబడి (రూ. లక్షలు) | 0.76 | 1.60 |
| 2. | ఒక్కొక్క యూనిట్ తాలూకు ఉద్యోగిత (నంబరు) | 12.00 | 6.29 |
| 3. | పనివాళ్ళ తలసరి స్థిర పెట్టుబడి (రూ. 000) | 6.38 | 25.36 |
| 4. | పనివాళ్ళ తలసరి ఉత్పత్తి (రూ. 000) | 15.74 | 117.22 |
| 5. | పనివాళ్ళ తలసరి నెట్‌వ్యాల్యూయాడెడ్ (రూ. 000) | 5.10 | 27.99 |
| 6. | పనివాళ్ళకు చెల్లించిన తలసరి వేతనం | 1,560 | 6,270 |
| 7. | ఉత్పత్తి, విలువ/స్థిరాస్తులలో పెట్టుబడి | 2.47 | 4.62 |
| 8. | నికర వాల్యూయాడెడ్/పెట్టుబడి (స్థిరాస్తులలో) | 0.32 | 1.10 |

మూలం: Economic Survey (1992-93)

BRAOU

## 10.9.8 చిన్న తరహా పరిశ్రమలు-ఉద్యోగిత, ఉత్పత్తుల ధోరణులు

1973-74లో ఉన్న 4.2 లక్షల చిన్న తరహా పరిశ్రమలు 1992-93 నాటికి 22.2 లక్షలకు పెరిగాయి. ఇదే 19 సంవత్సరాల కాలంలో ఉద్యోగిత 4 మిలియన్‌ల నుంచి 13.4 మిలియన్‌లకు పెరిగింది. ఉత్పత్తి రూ. 7,200 కోట్ల నుంచి రూ. 2,09,300 కోట్లకు వృద్ధిచెందింది. ఈ వివరాలను కింది పట్టికలో (10.10) పొందుపరచడమైంది.

పట్టిక - 10.10 : చిన్న తరహా పరిశ్రమలలో ఉద్యోగిత, ఉత్పత్తులు (కోట్లలో)

| కాలం | ఉత్పత్తి (రూ. కోట్లలో) | ఉద్యోగిత (రూ. కోట్లలో) | ఎగుమతులు (రూ. కోట్లలో) |
|---|---|---|---|
| 1973-74 | 7,200 | 39.7 | 393 |
| 1977-78 | 14,300 | 54.0 | 845 |
| 1980-81 | 28,060 | 71.0 | 1,643 |
| 1985-86 | 61,228 | 96.0 | 2,769 |
| 1987-88 | 87,300 | 107.0 | 4,373 |
| 1989-90 | 132,320 | 119.6 | 7,626 |
| 1990-91 | 1,55,340 | 125.3 | 9,100 |
| 1991-92 | 1,78,700 | 130.0 | 13,627 |
| 1992-93 | 2,09,300 | 13,410 | 15,154 |
| **కాంపౌండ్ వార్షిక వృద్ధిరేటు** | | | |
| 1973-74 నుంచి 1980-81 వరకు | 21.4 | 8.7 | 22.6 |
| 1980-81 నుంచి 1992-93 వరకు | 18.2 | 5.5 | 20.3 |

మూలం: Small Industries Development Corporation.

చిన్న తరహా పరిశ్రమలకు సంబంధించి వివిధ వాదనలున్నాయి. కొందరు వాటిని సమర్థిస్తే మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. చిన్న తరహా పరిశ్రమల అవసరానికి అనుకూలమైన వాదనలు.

ప్రధానంగా నాలుగు రకాలుగా ఉంటున్నాయి. అవి:

1. ఉపాధికల్పన లధికంగా ఉంటుంది.
2. ఆదాయ పంపిణీలో సమానత్వం సాధ్యం
3. గుప్తంగా ఉన్న ఉత్పాదక శక్తిని వెలికితీయడం
4. వికేంద్రీకరణకు అవకాశాలు

**ఉపాధికల్పన వాదం**: చిన్న తరహా పరిశ్రమలు అధిక శ్రమసాంద్రమైనవి (**Labour Intensive**) అయి ఉండటంవల్ల జనాభాలో అధిక సంఖ్యాకులకు ఉపాధి లభించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయనేది ఒక వాదం. భారీ, పెద్ద తరహా పరిశ్రమలు ప్రధానంగా మూలధన సాంద్రమున్నవి (**Capital-intensive**) అయి ఉంటాయి. మూలధన వనరులు కొరతగాఉన్న, జనాభా అధికంగా ఉన్న మనదేశంలాంటి దేశాలకు చిన్న తరహా పరిశ్రమలు చాలా అనువైనవని వీరివాదం. కానీ ఈ వాదాన్ని ధార్, లైడల్లు (**Dhar and Lydall**) వ్యతిరేకించారు. చిన్న తరహా పరిశ్రమలు కొరతగా ఉన్న వనరులను గరిష్ఠ ప్రయోజనం లభించే విధంగా ఉపయోగించి ఉత్పత్తిని పెంచడంవల్ల ఉపాధి అవకాశాలు తప్పనిసరిగా పెరుగుతాయని వీరు వాదించారు. ఈ సందర్భంలో వారు పెద్ద తరహా పరిశ్రమలలో ఉత్పత్తి 2,3 షిఫ్టులలో జరుగుతూ ఉంటుంది. కానీ చిన్న తరహా పరిశ్రమల్లో ఇట్లాంటిది కనిపించదు. అందువల్ల ఉత్పత్తికూడా ఎక్కువగా ఉండదు.

**ఆదాయ పంపిణీలో సమానత :** చిన్న తరహా పరిశ్రమలలో ఏర్పడే ఆదాయం దేశంలోని అధిక సంఖ్యాకులకు పంపకం జరుగుతుంది. అంటే పరిశ్రమల వల్ల ఏర్పడే ఆదాయ ప్రయోజనాలు అధిక జనాభా అనుభవించే వీలుకలుగుతుంది. కాబట్టి చిన్న పరిశ్రమలు ఎంతో ముఖ్యమైనవనే వాదం ఒకటుంది.

**గుప్తంగా ఉన్న ఉత్పాదకశక్తిని వెలికి తీయడం:** మనదేశంలో చిన్న తరహా పరిశ్రమల సంఖ్య పెరిగిన తీరును బట్టిచూస్తే చిన్న పరిశ్రమల స్థాపనకు అవసరమైన ఆర్థిక సహాయం, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించినట్లయితే దేశంలో గుప్తంగాఉన్న ఉత్పాదక శక్తులు వెలుగులోకి వచ్చి ఉత్పత్తి ప్రక్రియలో భాగస్వాములు కావడానికి అవకాశాలు అధికంగా ఉన్న విషయం స్పష్టంగా తెలుస్తుంది. కానీ ఇది ఏక సమాపకమైన (Once-for-all gain) ప్రయోజనమని ధార్, లైడల్‌లు విమర్శించారు. కానీ సరిఅయిన వాతావరణం అవసరమైన ప్రోత్సాహకాలు కల్పించినట్లయితే నిద్రాణంగా ఉన్న శక్తి జాగృతమై దేశాభివృద్ధికి తమవంతు కృషిచేయగలదనడంలో సందేహం లేదు.

**వికేంద్రీకరణకు అవకాశాలు:** చిన్న తరహా పరిశ్రమల వల్ల పరిశ్రమలను వివిధ ప్రాంతాలకు విస్తరించే అవకాశంఉంది. పెద్ద పరిశ్రమలు సాధారణంగా, పెద్దపెద్ద నగరాలలోనే స్థాపించడం జరుగుతూ ఉంటుంది. మారు మూలప్రాంతాలలో పరిశ్రమలను స్థాపించినప్పుడే పారిశ్రామికీకరణ సంపూర్ణం కాగలదు. వెనకబడిన, చిన్నచిన్న పట్టణాలు, గ్రామాలలో పరిశ్రమలను నెలకొల్పడం ద్వారా స్థానికులకు ఉద్యోగావకాశాలు లభించి వారి జీవన ప్రమాణం మెరుగుపడే అవకాశముంటుంది. అంతేకాక పరిశ్రమల విస్తరణ ద్వారా నగరాలలో ఏర్పడే జనసాంద్రత, విద్య, ఆరోగ్య సమస్యలను పరిష్కరించడం కూడా సాధ్యమవుతుంది. స్థానిక వనరులను ఉపయోగించి, స్థానికంగా లభించేనైపుణ్యాన్ని ఉపయోగించి పరిశ్రమలను నడపడం చిన్న పరిశ్రమల ద్వారానే సాధ్యమవుతుందనేది నిర్వివాదాంశం. ఈ అంశాల దృష్ట్యానే మన ప్రణాళికా సంఘం చిన్న పరిశ్రమలకు తగిన ప్రోత్సాహం ఇచ్చి వాటి సక్రమ నిర్వహణకు, మనగడకు అవసరమైన ఆర్థిక, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం, శిక్షణ వసతులు లభింపచేయడానికి తగిన ప్రణాళికలు రూపొందిస్తూవస్తున్నది.

## 10.10 నూతన ఆర్థిక సంస్కరణలు-పారిశ్రామిక విధానంలో మార్పులు

మన ఆర్థిక విధానాలనుగురించి మనదేశనేతలు, ఆర్థికవేత్తలు, మేధావులు సమీక్షించి, పునర్వ్యవస్థీకరించాల్సిన అవసరముందనే అభిప్రాయాలు ప్రముఖంగా ప్రచారం చేయడం గడిచిన దశాబ్దకాలం నుంచి ప్రారంభమైంది. ఆర్థిక విధానంలో కాలానుగుణమైన సంస్కరణలు చేయాలని, ప్రపంచదేశాలు ఆర్థికవ్యవస్థలలో ఈ మధ్యకాలంలో ఏర్పడిన, ఏర్పడుతున్న తీవ్ర పరిణామాల దృష్ట్యా సంస్కరణలు అవసరమనే అభిప్రాయం సర్వత్రా ప్రచారంలో ఉంది. మన పారిశ్రామిక విధానంలో ప్రణాళికాశకం ప్రారంభించి ప్రణాళికల పరంపరలో దానికి మార్పులు చేర్పులు చేస్తూ వస్తున్నప్పటికీ ఆశించిన ఫలితాలు సాధించడంలో విఫలమైందనే విమర్శ ఈ మధ్యకాలంలో మరింత తీవ్రమైన విషయం అందరికీ తెలిసిందే. మనపారిశ్రామికీకరణ కృషిలో ప్రభుత్వరంగ సంస్థలకు పెద్దపీటవేయడం, ప్రయివేట్ పరిశ్రమల విషయంలో అనేక ఆంక్షలు విధించడం, లైసెన్సింగ్ విధానం పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకం కావడం,

B R A O U

ఉద్యోగి స్వామ్యం ప్రాబల్యం జోక్యంవల్ల జాప్యంవల్ల మన పారిశ్రామికీకరణ కొంతవరకు నత్తనడక నడిచిందనేది సత్యదూరకాదు. ఈ అంశాన్నింటి దృష్ట్యానే మన దేశనాయకులు దేశం అనుసరిస్తున్న పారిశ్రామికవిధానాన్ని పునః సమీక్షించి కాలాను గుణమైన మార్పులు ప్రవేశపెట్టి వృద్ధి గమనాన్ని, దిశను వేగవంతంచేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంలోనే 1984లోనే అప్పటి ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్‌గాంధి తన విధాన ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నాడు: ప్రభుత్వ రంగం అనవసరంగా వివిధ రంగాలకు విస్తరించింది. కానీ ఈ రంగం ప్రయివేట్ రంగంచేయలేని పనులకే పరిమితం అయి, ప్రయివేట్ ఉద్యకు దారులు చేయగల పనులను వారికి వదిలి పెట్టడం దేశ ఆర్థిక శ్రేయస్సు దృష్ట్యా అవసరం. ఈ ఆలోచనా ధోరణి మొదట్లో కొంత బలహీనంగా ఉండినా కాలంగడిచిన కొద్దీ ప్రపంచదేశాలులో ఏర్పడిన రాజకీయ పరిణామాల కారణంగా బలం పుంజుకొని మౌలికమైన మార్పులకు దారితీసింది. ఈ పిరణామాలలో ముఖ్యంగా పేర్కొదగినవి రెండున్నాయి. అవి:

1. ఈ మధ్య కాలంలో సోవియట్ యూనియన్‌లో సంభవించిన రాజకీయ పరిణామాల ఫలితంగాగత 7 దశాబ్దాల నుంచి అమలులో ఉన్న ఆర్థిక విధానాలు - ప్రణాళికాబద్ధ అభివృద్ధి విధానంకు ప్రత్యామ్నాయంగా మార్కెట్ ప్రధాన ఆర్థిక విధానాలను అనుసరించడం మొదలైంది.

2. మనదేశానికి ఎదురైన విదేశీ వ్యాపారశేషం తాలూకు సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చడంతో అంతర్జాతీయ ఆర్థిక సంస్థలైన IMF, World Bank లను ఆశ్రయించాల్సి వచ్చింది. దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభం నుంచి కాపాడటానికి 5.7 బిలియన్ డాలర్ల సహాయం కోసం అంతర్జాతీయ సంస్థల సహాయం అర్థించాల్సి వచ్చింది. ఈ ఆర్థిక రాజకీయ పరిణామాల ఫలితంగా మనదేశ అనుసరిస్తూ వస్తున్న పారిశ్రామిక విధానంలో మౌలికమైన మార్పులు ప్రవేశపెట్టి నూతన పారిశ్రామిక విధానాన్ని 1991లో ప్రకటించడం జరిగింది. నూతన పారిశ్రామిక విధాన ప్రతిపాధనను ప్రేరేపించిన అంశాలు ప్రధానంగా మూడున్నాయి. అవి:

   1. పెట్టుబడి పై లభించే రాబడి అల్పంగా ఉండటం.
   2. జాతీయ ఆదాయం, పొదుపులలో వాటి వాటా క్రమంగా తగ్గుతూ ఉండటం.
   3. స్థాపితశక్తి (Instaled Capacity) ని పూర్తిగా వినియోగించకపోవడం (Capacity Utilization).
   4. ప్రభుత్వరంగపరిశ్రమలలో ఉద్యోగుల ఆధిక్యం, ఉద్యోగిస్వామ్యప్రాబల్యంవల్ల ఏర్పడిన జాప్యం ఫలితంగా కొరతగా ఉన్న వనరులు వృధాకావడం.

ప్రభుత్వరంగసంస్థలకు సంబంధించిన మూలధనంపై లభిస్తున్న రాబడి (Return on Capital employed) ని ప్రయివేట్ రంగం సాధిస్తున్న రాబడిలో పోల్చినప్పుడు ప్రభుత్వరంగ సంస్థల పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థమవుతుంది. CMIE సంస్థ ఈ అంశానికి సంబంధించిన తులనాత్మక అధ్యయనం చేసింది. ఆ అధ్యాయం ఫలితాలను కింది పట్టికలో పొందుపరచడమైంది.

BRAOU

**పట్టిక - 10.11: ప్రయివేట్, పబ్లిక్ రంగాల తాలూకు పెట్టిన మూలధనం పై రాబడి - తులనాత్మక అధ్యయనం (1980-81 నుండి 1988-89 వరకు)**

| సంవత్సరం | నియోగించిన మూలధనం (రూ. కోట్లలో) | | స్థూల లాభం (రూ. కోట్లలో) | | నియోగించిన మూలధనంలో స్థూల లాభం శాతం | |
|---|---|---|---|---|---|---|
| | కేంద్ర ప్రభుత్వ | CMIEఎంపిక చేసిన | కేంద్ర ప్రభుత్వ | CMIEఎంపిక చేసిన | కేంద్ర ప్రభుత్వ | CMIEఎంపిక చేసిన |
| 1980-81 | 32,744 | 17,837 | 1,418 | 2,203 | 43 | 12.3 |
| 1981-82 | 40.704 | 21,224 | 2,654 | 2,382 | 6.5 | 11.2 |
| 1982-83 | 50,518 | 25,184 | 3,465 | 2,469 | 6.9 | 9.8 |
| 1983-84 | 59,366 | 30,162 | 3,565 | 2,847 | 6.0 | 9.4 |
| 1984-85 | 70,104 | 34,702 | 4,628 | 3,336 | 6.6 | 9.6 |
| 1980-81 నుంచి 1984-85 వరకు సగటు ROI | | | | | 6.1 | 10.5 |
| 1985-86 | 80,639 | 39,810 | 5,287 | 3,701 | 6.6 | 9.5 |
| 1986-87 | 98,818 | 46,762 | 6,521 | 3,840 | 6.6 | 9.5 |
| 1987-88 | 112,361 | 51,353 | 6,940 | 4,169 | 6.2 | 8.1 |
| 1988-89 | 132,886 | 65,204 | 8,572 | 6,117 | 6.5 | 9.4 |
| 1989-90 | 162,434 | 64,160 | 10,623 | 7,284 | 6.5 | 11.3 |
| 1985-86 నుంచి 1989-90 వరకు ROI | | | | | 6.5 | 9.3 |

పై పట్టిక (10.11) ను పరిశీలిస్తే ప్రయివేట్ రంగంతో పోలిస్తే ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టిన మూలధనం పై వస్తున్న రాబడి తక్కువగా ఉంటున్నట్లు తెలుస్తుంది. కానీ ఈ సందర్భంలో ఒక ముఖ్యమైన విషయం గుర్తుంచకోవాలి. ప్రయివేట్ రంగ సంస్థల ప్రధాన ధ్యేయం లాభార్జన కాగా ప్రభుత్వరంగ సంస్థలకు సాంఘిక బాధ్యాతకూడా ఉన్నందువల్ల, ప్రయివేట్‌రంగ సంస్థలకు నిర్ణయాలు తీసుకోవడంలో ఉన్న స్వాతంత్ర్యం ప్రభుత్వరంగ సంస్థల యాజమాన్యానికి లేకపోవడం, అనేక వత్తిడులకు గురిఅయి అవసరంలేకున్నా అధిక సంఖ్యలో వ్యక్తులను నియమించడం, ఉద్యోగి స్వామ్యం జోక్యం కల్పించుకోవడం వంటి అనేక పరిమితులకు లోబడి ప్రభుత్వరంగ సంస్థలు పనిచేయాల్సి ఉంటుంది. వీటన్నింటి ప్రభావం అవి పనిచేసే సామర్థ్యాన్ని దెబ్బతీయడం జరుగుతూ ఉంటుంది. ఇన్ని వాస్తవ అననుకూలపరిస్థితులున్నందువల్ల ప్రభుత్వం ప్రారంభించిన సంస్థలలో అనేకం రుగ్మతకు గురి అవుతున్నాయి. పారిశ్రామిక రుగ్మత ఒక గడ్డు సమస్యగా పరిణమించింది.

పైన పేర్కొన్న పరిస్థితులకు తోడు ప్రణాళికాబద్ధ ఆర్థికాభివృద్ధి ప్రక్రియ కొనసాగుతున్న సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ దేశాలలో సంభవించిన పరిణామాల ప్రభావం కూడా మన నేతలపైన, ప్రణాళికావేత్తలపైన ఉందనే చెప్పవచ్చు. కేవలం ప్రభుత్వ యాజమాన్యంలో పారిశ్రామికీకరణ కార్యక్రమం కొనసాగించడం శ్రేయస్కరంకాదని, ప్రయివేట్ యాజమాన్యాలకు పరిశ్రమల స్థాపనలో మరింత స్వేచ్ఛ కల్పించాలనీ, ప్రయివేటీకరణను ప్రోత్సహించాల్సిన

BRAOU

అవసరముందని భావించి 1991లో విధాన నిర్ణయాల్లో చారిత్రాత్మకమైన మార్పులు ప్రవేశ పెట్టడం జరిగింది. నూతన ఆర్థిక విధానం ఏ ఆశయాలతో ప్రవేశపెట్టాలని నిర్ణయించారో కేంద్రప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. కేంద్రప్రభుత్వ ఆశయాల ప్రకటనలోని ముఖ్యాంశాలను కిందిపట్టికలో పొందుపరచడమైంది.

**పట్టిక - 10.12: కీలకమైన స్థూల ఆర్థిక లక్ష్యాలు - 1991-92 నుంచి 1992-93**

| అంశం | 1990-91 | 1991-92 | | 1992-93 | |
|---|---|---|---|---|---|
| | | తొలుత నిర్ణయించిన కార్యక్రమం | అంచనా వేసిన వాస్తవాలు | తొలుత నిర్ణయించిన కార్యక్రమం | అంచనా వేసిన వాస్తవాలు |
| వాస్తవ స్థూల జాతీయోత్పాదక వృద్ధి | 5.5 | 3 -3.5 | 2.5 | 4.0 | 3.5 - 4 |
| ద్రవ్యోల్బణం (కాలం చివరితో) | 12.1 | 9.0 | 12.8 | 6.0 | 8.0 |
| మొత్తంమీద ప్రభుత్వరంగంలోటు/GDP | 12.2 | 10.0 | 10.0 | 8.5 | 8.5 |
| కేంద్రప్రభుత్వ లోటు/GDP | 8.7 | 6.5 | 6.5 | 5.0 | 5.0 |
| స్థూలంగా ద్రవ్యం వృద్ధి | 15.1 | 13.0 | 18.5 | 11-12 | 10.4 |
| రిజర్వ్‌ద్రవ్యం వృద్ధి | 13.1 | 15.6 | 13.3 | 11-12 | 13.8 |
| విదేశీ కరంట్ అకౌంట్ లోటు/GDP | 3.0 | 2.7 | 1.4 | 2.6 | 2.5 |
| స్థూల అధికారిక రిజర్వులు (దిగుమతుల నెలల్లో) | 1.3 | 1.3 | 3.7 | 1.7 | 3.2 |
| అధికారిక విదేశీ మారక విల్వలు (US $ Bn) | 2.2 | 2.2 | 5.6 | 3.2 | 5.9 |

మూలం: Memorandum on Economic Policies, 1992-93, Submitted by the Finance Minister to IMF, June 2, 1992.

పై లక్ష్యాల దృష్ట్యా కేంద్రప్రభుత్వం ప్రయివేట్ రంగానికి అనేక సౌకర్యాలు కల్పించింది. స్వేచ్ఛనిచ్చింది. ఈ మధ్య దేశరాజకీయాలలో కలిగిన పరిణామాలవల్ల ఆర్థిక విధానాలలో కూడా మార్పులు అనివార్యమని భయపడటం, రాజకీయ అస్థిరతవల్ల నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాలకు విఘాతం ఏర్పడుతుందని దేశప్రజలు, ప్రముఖులు ఆందోళన చెందారు. కానీ తాజారాజకీయ పరిణామాలవల్ల ఆర్థిక సంస్కరణలను కొనసాగిస్తామని, పటిష్ఠంగా అమలుచేస్తామని ప్రకటించడంతో ప్రయివేట్ ఉద్యమదారులు కొంత ఊరటచెందారు. ప్రభుత్వ సహకారం, విదేశీ పారిశ్రామికవేత్తల, నుంచి ఎదురయ్యే పోటీలకు తట్టుకొని నిగ్గుతేలి మనదేశపారిశ్రామికవేత్తలు, ఉద్యమదారులు ఆర్థికవ్యవస్థకు స్వస్థత చేకూరుస్తారని, ప్రగతి పథకంలో నడిపిస్తారని ఆశించవచ్చు.

BRAOU

## 10.11 ముగింపు

మీరింత వరకు భారతదేశం అనుసరిస్తూ వస్తున్న పారిశ్రామిక విధానాల చారిత్రక క్రమపరిణామం గురించి, కాలానుగతంగా ఆ విధానంలో కలిగిన మార్పుల గురించి తెలుసుకొన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం మనదేశంలోని పారిశ్రామిక ప్రగతినేపథ్యంలో స్వతంత్ర భారతదేశ విధానాలను సమీక్షించడం జరిగింది. వివిధ కాలాలలో ప్రకటించిన పారిశ్రామిక విధాన నిర్ణయాలను తులనాత్మకంగా విశ్లేషించడం, ప్రభుత్వరంగ ప్రాముఖ్యాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించడం, ప్రయివేట్‌రంగానికి గతంలోలేని స్వేచ్ఛను కల్పించడానికి తీసుకొన్న చర్యలను వివరించడంతోపాటు, ప్రభుత్వ, ప్రయివేట్ రంగాల పనితీరును తులనాత్మకంగా విశ్లేషించడం జరిగింది. చివరిగా 1990 దశకంలో భారత ప్రభుత్వ ఆర్థిక విధానాలలో కలిగిన మార్పులను వివరిస్తూ, నూతన ఆర్థిక విధానం వల్ల ప్రయివేట్ రంగానికి లభించిన స్వేచ్ఛను, అది ఎదుర్కోవలసిన సవాళ్ళను వివరించడం జరిగింది. 1991లో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల కొనసాగింపుకు ఏ విధమైన అవరోధంలేదని తెలపడం దేశప్రజలకు ఎంతో ఊరట కలిగించింది.

## 10.12 నమూనా పరీక్షాప్రశ్నలు

**I క్రింది ప్రశ్నలకు 40 పంక్తులలో జవాబులు రాయండి**

1. మనదేశ పారిశ్రామిక వ్యవస్థ స్వరూప స్వభావాలను వివరించండి.
2. మనదేశ పారిశ్రామిక విధానాలలో కాలానుగతంగా వచ్చిన పరిణామాలను విమర్శనాత్మకంగా పరిశీలించండి.
3. ప్రభుత్వరంగ సంస్థల పెట్టుబడి తీరును వివరించండి.
4. ప్రభుత్వరంగం ఉపాధికల్పనలో ఎంతవరకు విజయం సాధించిందో వివరించండి.
5. పెట్టుబడిపై రాబడి విషయంలో ప్రభుత్వ, ప్రయివేట్ రంగాల పరిస్థితిని తులనాత్మకంగా పరిశీలించండి.

BRAOU

## 10.13 చదవదగిన పుస్తకాలు

1. KUCHAL S.C. : Industrial Economy of India
2. HAZARI, R.K. : Industrial Planning and Licensing Policy, Final Report 1961.
3. RUDDAR DATT : Janata's Industrial Policy : A Critique Mainstream, Vol. XIV No. 34, April 1978.
4. RUDDAR DATT : New Industrial Policy : The Internal Contradisctions, Financial Express June 23, 1990.
5. RUDDAR DATT AND K.P.M. SUNDHARAM : Indian Economy, 1995.

## 10.14 పారిభాషిక పదకోశం

Equitable - న్యాయసమ్మతమైన

Monopolies - ఏక స్వామ్యాలు

Concentration of Economic Powder - ఆర్థిక స్తోమత కేంద్రీకరణ

Long Gestation Period - దీర్ఘఫలన కాలం

Productivity - ఉత్పాదకత

Labour Intensive - సంతులిత పారిశ్రామికీకరణ

Capital Intensive - శ్రమసాంద్రమైన

Capital Intensive - మూలధన సాంద్రమైన

Multinationals - బహుళజాతి సంస్థలు

Ancillary Industries - అనుషంగిక పరిశ్రమలు

Installed Capacity - స్థాపిత ఉత్పత్తి శక్తి

రచన
ఆచార్య పి. రామయ్య

BRAOU

# భాగం - 11 : భారత దేశంలో విదేశీ మూలధనం వాటా - ఇటీవల సంభవించిన మార్పులు

విషయ క్రమం


11.0. లక్ష్యాలు

11.1. పరిచయం

11.2. ఆర్థికాభివృద్ధిలో విదేశీ పెట్టుబడుల పాత్ర

11.3. విదేశీ పెట్టుబడులు - భారత ప్రభుత్వ విధానం

11.4. పారిశ్రామిక కేంద్రీకరణ

11.4.1 పారిశ్రామిక కేంద్రీకరణ స్థాయిలో పెరుగుదల

11.5. ఏకస్వామ్యాల నిర్బంధ వర్తక విధానాల చట్టం

11.6. ఆర్థికాభివృద్ధిలో ప్రయివేటు రంగం పాత్ర

11.6.1 ప్రయివేటు రంగ ప్రాధాన్యత

11.6.2 ఆధునిక పరిశ్రమల స్థాపన

11.6.3 చిన్నతరహా కుటీర పరిశ్రమలు

11.6.4 భారీస్థాయి వర్తకం, వ్యవసాయ రంగం

11.6.5 జాతీయాదాయం, ఉద్యోగిత కల్పన

11.6.6 సమస్యలు

11.6.7 ప్రభుత్వ విధానం

11.7. దేశ ఆర్థిక వ్యవస్థ, ఆర్థికవృద్ధిపై పారిశ్రామిక సరళీకరణ ప్రభావం.

11.8 ప్రభుత్వ ఆర్థిక సర్వే - 1993-94.

11.9 ముగింపు

11.10 నమూనా పరీక్షా ప్రశ్నలు

11.11 చదవదగిన పుస్తకాలు


## 11.0 లక్ష్యాలు

ఈ భాగంలో ఆర్థకాభివృద్ధిలో విదేశీ పెట్టుబడుల పాత్ర భారతదేశంలో విదేశీ పెట్టుబడులు, ప్రభుత్వ విధానం, పారిశ్రామికీకరణ పెరుగుదల, ఆర్థికాభివృద్ధిలో ప్రైవేటు రంగము పాత్ర, ఆదునియ పరిశ్రమలస్థాపన, చిన్నతరహా పరిశ్రమల ప్రాముఖ్యత ఉద్యోగ కల్పన, పారిశ్రామిక సరళీకృత విధానం మొదలగు వాటిని తెలుసుకోవడం ఈ భాగం లక్ష్యాలు.

BRAOU

## 11.1 పరిచయం

మనదేశ ఆర్థికాభివృద్ధిలో విదేశీ పెట్టుబడులకు ప్రముఖమైన పాత్రఉంది. అభివృద్ధి చెందిన దేశాల నుంచి ఎక్కువగా అభివృద్ధిచెందుతున్న దేశాలకు మూలధనం తరలించడం జరుగుతుంది. ప్రభుత్వ, ప్రయివేటు రంగాలకు విదేశీ పెట్టుబడులు సమకూర్చడం జరుగుతోంది. ఈ పెట్టుబడులు స్వల్పకాలిక, దీర్ఘకాలికమైనటు వంటివి. సంవత్సరంలోపుగా ఉన్నటువంటి పెట్టుబడులను స్వల్పకాలిక పెట్టుబడులని సంవత్సరకాలంకంటే ఎక్కువగా ఉన్నటువంటి పెట్టుబడులన్నింటినీ దీర్ఘకాలిక పెట్టుబడులని అనవచ్చు. విదేశీ మూలధనం సరఫరా వివిధ రూపాలలో ఉండడమేగాక ఒక్కొక్క సమయంలో ఒక్కొక్క విధంగా ఉంటుంది. విదేశీ మూలధనాన్ని ప్రధానంగా రెండుగా విభజించవచ్చు. అవి 1) రుణ మూలధనం లేదా రుణం 2) వాటా మూలధనం.

రుణ మూలధనం చాలా సులువైన నిబంధనల ద్వారా లభిస్తుంది. దీనిని విదేశీనిధి లేదా బహిర్గతమైన సహకారంగా కూడా పేర్కొంటారు. ఈ మూలధనంపై చెల్లించే వడ్డీరేటు మార్కెట్ వడ్డీరేటు కంటే తక్కువగా ఉంటుంది. రుణాన్ని తిరిగి చెల్లించే కాలం దీర్ఘకాలికంగా ఉండడమేగాక ఒక దశాబ్దం వరకు పొడిగించుకోవచ్చు. విదేశీ నిధిని సాధారణంగా విదేశీ ప్రభుత్వాలు, సంస్థలు అందించడం జరుగుతుంది. ఉదా! ప్రపంచ బ్యాంకు. ప్రభుత్వాలు ఈ నిధిని ఎక్కువగా పొందడం జరుగుతుంది. మన దేశానికి గ్రాంట్ల రూపంలో కూడా విదేశీ నిధులు అందుతున్నాయి. ఈ నిధులను తిరిగి చెల్లించాల్సిన అవసరం ఉండదు.

మనదేశానికి రుణాలు, గ్రాంట్ల రూపంలోనేగాక అంతర్జాతీయ మూలధన మార్కెట్ నుంచి కూడా విదేశీ నిధులు లభిస్తున్నాయి. వీటిని తిరిగి చెల్లించే కాలపరిమితి అల్పంగా ఉండడమేగాక వడ్డీరేటు మార్కెట్‌ను బట్టి నిర్ణయించడమవుతుంది.

ఈ రుణాన్ని మనదేశంలో ప్రభుత్వ, ప్రయివేటు కంపెనీలు పొందుతున్నాయి. మనదేశం కోరినట్లయితే విదేశీ బ్యాంకులు ఈ రుణాన్ని ఏర్పాటు చేయగలగుతాయి. కొన్ని విత్తసంస్థ ప్రభుత్వాధీనంలోని కంపెనీలు, ప్రయివేటు సంస్థలు అంతర్జాతీయ మార్కెట్‌లో బాండ్లను విక్రయించడం ద్వారా విదేశీ నిధులను పెంచడం జరుగుతున్నది. విదేశీ పెట్టుబడులను ప్రవాస భారతీయుల నుంచి కూడా పోగుచేస్తున్నారు.

రుణ మూలధనంతోబాటు విదేశీయుల మూలధనం వాటా రూపంలో కూడా మనదేశంలో ప్రవేశించింది. దీనిని ''ప్రత్యక్ష పెట్టుబడిగా '' పేర్కొంటున్నారు. ఈ పెట్టుబడిపై వడ్డీ చెల్లించవలసిన అవసరం లేదు కానీ వాటా మూలధనాన్ని బట్టి లాభాలలో వాటా చెల్లించవలసి ఉంటుంది. ప్రాజెక్ట్ మూలధనంలో 51 శాతం వరకు విదేశీవాటా మూలధనాన్ని పరిమితం చేశారు. అయితే ఎగుమతి ప్రాధాన్యమున్న వస్తువుల విషయంలోను, సాంకేతిక పరమైన ఉత్పాదక వస్తువుల విషయంలో ఈ శాతం ఎక్కువగా ఉంటుంది. సాధారణంగా విదేశీమూలధనాన్ని పొందే దేశాలలో అంతర్గత వనరులు కొరతగా ఉండడం వల్ల విదేశీ మూలధనం ఆయా దేశాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోడానికి ఉదా॥ ప్రణాళికలు ఆరంభమయ్యేనాటికి సహకరిస్తుంది. మనదేశంలో జాతీయాదాయపు పొదుపు కేవలం 6 శాతం మాత్రమే. ఇటువంటి దేశాలలో వినియోగప్రవృత్తి ఎక్కువగాను పొదుపు, పెట్టుబడులకు ప్రాధాన్యం తక్కువగాను ఉంటుంది. ఇటువంటి దేశాలు విదేశీ మూలధనం ద్వారా అభివృద్ధి చెందడానికి అవకాశముంటుంది. ముఖ్యంగా నిధులు పొందే దేశాలలో అంతకు ముందు చేపట్టినటువంటి నూతన ప్రాజెక్ట్‌లను నిర్మించి వనరులను ఉపయోగంలోకి తీసుకోవడం జరుగుతుంది. విదేశీ మూలధనం ద్వారా



B R A O U

స్వదేశీ అవసరాలను ఎగుమతి పరమైన వస్తూత్పత్తిని దశలవారీగా ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఉత్పాదకతను పెంపొందించడం జరుగుతుంది. విదేశీమూలధనం ద్వారా స్థాపించిన ప్రాజెక్ట్‌లు దేశ ఆర్థికవ్యవస్థ మొత్తంపై ప్రభావాన్ని చూపుతాయి. అల్పాదాయం కలిగిన దేశాలలో సాంకేతికపరమైన వస్తువుల ఉత్పత్తికి సంబంధించి పరిశ్రమలను స్థాపించాలంటే తగిన పెట్టుబడి లేక అందుకు తగిన ఇతర వనరులు నిరుపయోగంగా ఉంటున్నాయి. విదేశీ మూలధనం ద్వారా ఇటువంటి వనరులను ఉపయోగంలోకి తీసుకొని రావడం జరుగుతోంది. అదే విధంగా విదేశీ మూలధనం స్వదేశీ వనరులను పెంపొందించడానికి దోహదపడతాయి. అంతకుముందు దిగుమతి చేసుకొనే వస్తువులకు ప్రత్యామ్నాయంగా వస్తూత్పత్తి జరగడంవల్ల దిగుమతులకయ్యేటువంటి వ్యయంలో కొంత లాభం చేకూరుతుంది. కొత్త పరిశ్రమలు నెలకొల్పబడి లాభాలు చేకూరడం వల్ల స్వదేశంలోని ఉద్యమదారులకు ఆసక్తి పెరిగి వారు పొదుపు చేయడానికి, అవసరమైన సేవలు అందించడానిక ముందుకురావడం జరుగుతుంది. తత్ఫర్యవసానంగా దేశీయ వనరులు పెరుగుతాయి.

## 11.2 ఆర్థికాభివృద్ధిలో విదేశీ పెట్టుబడుల పాత్ర

ఆర్థికాభివృద్ధి తొలిదశలలో అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు అభివృద్ధి చెందిన దేశాల నుంచి మూలధన వస్తువులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడం జరుగుతుంది. స్వదేశంలోనే వాటిని ఉత్పత్తి చేసుకోవడం లాభదాయకమైనా వీటికి సంబంధించిన ఉత్పత్తి దీర్ఘకాలికమైనదేగాక అత్యంత వ్యయంతో కూడుకొని ఉంటుంది. అయితే ఉత్పత్తికి సంబంధించిన కార్యకలాపాలు ఎల్లప్పుడు దిగుమతి ద్వారానే నిరంతరం కొనసాగించక నేడు అనేక అభివృద్ధి చెందిన దేశాలు స్వదేశీ పరిజ్ఞానంతో ఉత్పత్తి విధానాలను అవలంబించడం ఆరంభమైంది. ఎందుకంటే ఈ దేశాలలో ఎగుమతులు తక్కువగా ఉండడంవల్ల విదేశీమారక ద్రవ్యపు నిల్వలుగానీ, వెండి, బంగారపు నిల్వలుగానీ ఆశించినంతగా ఉండవు. ఒకవేళ ఇటువంటి నిల్వలు ఉన్నా ఒకేసారి చెల్లింపునకు వర్తిస్తాయే తప్ప నిరంతర చెల్లింపుకు వర్తించవు. అందువల్ల దిగుమతి వస్తువులపై, పరిజ్ఞానంపై చెల్లించే బిల్లులకోసం విదేశీ మూలధనం అవసరమవుతున్నది.

విదేశీ మూలధనాన్ని తిరిగి చెల్లించడానికి అభివృద్ధిచెందుతున్న దేశాలు ఎగుమతులను పెంచడం ద్వారా విదేశీమారక ద్రవ్యాన్ని ఆర్జించడానికి కృషి చేస్తున్నాయి. అయితే ఆయా దేశాలలో వారసత్వంగా ఉన్నటువంటి బలహీనతల వల్ల కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నాయి. భారీతరహా పరిశ్రమల కోసం ఈ దేశాలు ప్రాథమిక రంగమైన వ్యవసాయోత్పత్తులపై ఆధారపడి ఉండటం, ఈ రంగం కూడా ఆశించినంతగా అభివృద్ధి చెందకపోవడం వల్ల ఎన్నో సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రాథమిక వస్తువుల ధరవ్యాకోచత్వం, ఆదాయ వ్యాకోచత్వాలు కూడా తక్కువగా ఉంటాయి. ప్రాథమిక వస్తువుల ధరలు తగ్గినప్పటికీ డిమాండ్‌లో పెద్దగా పెరుగుదల ఏర్పడదు. అభివృద్ధిచెందిన దేశాలలో ప్రాథమిక వస్తూత్పత్తి గణనీయంగా పెరిగి ఎగుమతులు పెరిగినట్లయితే ఈ సమస్య పరిష్కారమవుతుంది. కానీ ఈ దేశాలలో వ్యవసాయోత్పత్తుల ఎగుమతికి ఆటంకం ఏర్పడుతుంది. కాబట్టి ప్రాథమిక రంగమైన వ్యవసాయ రంగం ఉత్పత్తుల ఎగుమతి ద్వారా భారీతరహా పరిశ్రమలకు అవసరమైన విదేశీమారక ద్రవ్యం లభించనందువల్ల విదేశీ మూలధనం లేదా పెట్టుబడుల ఆవశ్యకత ఏర్పడుతుంది.

అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల అభివృద్ధికి విదేశీ పెట్టుబడుల ప్రాముఖ్యతపై అంశాల ద్వారా స్పష్టమవుతుంది. పట్టిక 11.1 విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహం అంగీకారాన్ని వివరిస్తుంది.

B R A O U

పట్టిక - 11.1 విదేశీ పెట్టుబడుల ప్రవాహం, అంగీకారం (మి.డాలర్లలో)

| వివరాలు | 1991 | 1992 | 1993 | 1994 | మొత్తం |
|---|---|---|---|---|---|
| అంగీకారం | 234.9 | 1,317.5 | 2,817.5 | 2,854.8 | 7.224.7 |
| వాస్తవంగా అందినవి | 154.5 | 228.8 | 568.0 | 946.6 | 1,897.9 |

మూల్యం: I.C. Dhingra : The Indian Economy, Resources, Planning and Development & Problems, Sultan Chand & Sons 11th Edn., P-No: 431

1991 నుంచి మార్చి 1995 నాటికి ()9.65 బిలియన్ రూపాయలు 29,780 కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రతిపాదనల అంగీకారం ఉండగా కేవలం 1.0 బిలియన్ (రూ.లు 1,274 కోట్లు)లు 1981-90ల మధ్య కాలంలో ధృవీకరించబడినాయి. వాస్తవంగా పెట్టుబడుల ప్రవాహం 1992 నుంచి పెరగడాన్ని పై పట్టిక ద్వారా తెలుసుకోవచ్చు. ఈ పెట్టుబడుల ద్వారా భారతదేశంలో అభివృద్ధి సాధ్యమౌతుందని విశ్వసించడం జరుగుతోంది.

## 11.3 విదేశీ పెట్టుబడులు- భారత ప్రభుత్వ విధానం

గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వం విదేశీ పెట్టుబడులను, మూలధనాన్ని పొందటానికి వెనుకంజ వేసింది. 1948 పారిశ్రామిక విధాన తీర్మానంలో విదేశీ మూలధనం ప్రాధాన్యతను గుర్తించినా కూడా దేశ సంక్షేమం దృష్ట్యా దానిని నియంత్రించవలసిన ఆవశ్యకతను గుర్తించడం జరిగింది. దీని ద్వారా విదేశీ పెట్టుబడిదారులు అసంతృప్తి చెందడం వల్ల మూలధన వస్తువుల దిగుమతులు నిలిచిపోయాయి. తత్పర్యవసానంగా 1949లో ప్రభుత్వం ప్రయివేటు విదేశీ పెట్టుబడిదారులకు కింద తెలిపిన హామీలు ఇవ్వడం జరిగింది.

1. దేశీయ సంస్థలకు వర్తించని ఎటువంటి నియమనిబంధనలను విదేశీ సంస్థలపై ప్రభుత్వం విధించబోదు.
2. లాభాలు ఆర్జించే విధంగా అవకాశాలను కల్పించడం.
3. నష్టాలు వాటిల్లినట్లయితే నష్టపరిహారం చెల్లించడం మొదలయినవి.

ఈ విధమైన అంశాలను ప్రస్తావించినప్పటికీ విదేశీ సంస్థలపై నియంత్రణను ప్రభుత్వం విరమించుకోలేదు.

అయితే, 1948, 1956వ భారత ప్రభుత్వ పారిశ్రామిక విధాన తీర్మానాలు, ప్రభుత్వ సరళీకృత ఆర్థిక విధానాలు విదేశీ పెట్టుబడుల ప్రాధాన్యతను క్రమంగా పెంచాయి. ప్రభుత్వం తన విధానాలలో అనేకమైన పన్ను రాయితీలను కల్పించింది. 1991 నూతన పారిశ్రామిక విధానం ద్వారా మన దేశంలో విదేశీ పెట్టుబడులతో పరిశ్రమలు స్థాపించడానికి అవకాశాలు బాగా పెరిగాయి. నూతన ప్రకటనల ద్వారా కొన్ని అత్యవసరం కానీ

BRAOU

వినియోగ వస్తువుల సేవలకు చెందిన పరిశ్రమలను నిరుత్సాహ పరిచింది. అయినప్పటికీ ఈ నిబంధనలను కాస్మెటిక్స్, టూత్‌పేస్ట్, లిప్‌టిక్స్ మొదలయినవి. వాటి ఉత్పత్తి విషయంలో విదేశీ సంస్థలు అతిక్రమించినప్పటికి ప్రభుత్వం వాటిని అనుమతించడం జరిగింది. విదేశీ మూలధనం వల్ల దేశీయ ఎగుమతులు పెరిగి దిగుమతి ప్రతిస్థాపన జరుగుతుందని ప్రభుత్వం విశ్వసించింది. విదేశీ పెట్టుబడుల ద్వారా నిర్వహిస్తున్న పరిశ్రమల నియంత్రణ భారతదేశం చేతుల్లో ఉండాలనే నిబంధన కూడా ఉంది. విదేశీ పెట్టుబడి ద్వారా స్థాపించిన పరిశ్రమలకు కావలసిన సాంకేతిక పరిజ్ఞానం కోసం దేశంలో శిక్షణ కార్యకలాపాలను చేబట్టడం జరుగుతుంది.

విదేశీ మూలధనాన్ని ఆకర్షించడానికి భారత ప్రభుత్వం ఇటీవలి కాలంలో ప్రవాస భారతీయుల (NRIS)ను ప్రోత్సహించడం ప్రారంభించింది. వీరి పెట్టుబడులపై అనేకమైన రాయితీలు ప్రకటించడం జరిగింది. అంటే పన్నురాయితీ, పరిశ్రమల స్థాపనలో స్వేచ్ఛ, తక్కువ వడ్డీరేటు, లాభాలలో కొంతకాలం వరకు పన్ను విధింపును రద్దుచేయడం మొదలయినవి. 1991నూతన ఆర్థిక విధానం ద్వారా హోటళ్ళు మినహాయించి సేవల రంగంలో విదేశీ వాటా మూలధనాన్ని నిరుత్సాహపరచడమైంది. ఇంటర్నేషనల్ ట్రేడింగ్ కంపెనీలు నూతన పారిశ్రామిక విధానం ద్వారా 51 శాతం వరకు విదేశీ పెట్టుబడులను ఆహ్వానించాయి. మరొక 51 శాతం విదేశీ మూలధనం ద్వారా పర్యాటక ప్రాంతాలకు సంబంధించి ప్రోత్సాహం కల్పించడం జరిగింది. వివిధ కారణాలవల్ల దేశాభ్యున్నతి వెనుకంజవేస్తున్న సమయంలో విదేశీ పెట్టుబడులు మనదేశ ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నప్పటికీ ఆశించినంతగా ఫలితాలివ్వడం లేదని తెలుస్తుంది. కాబట్టి దేశంలో పేదరికం, దారిద్ర్యం నిర్మూలనకు ఉపయోగపడే పెట్టుబడులను, పరిశ్రమలను ప్రోత్సహించడం సబబుగా ఉంటుంది.

## 11.4 పారిశ్రామిక కేంద్రీకరణ (Industrial Concentration)

మన దేశంలో సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమై ఉండడం వల్ల ఆర్థిక అసమానతలు పెచ్చు పెరిగాయి. ఈ విధానాన్ని అరికట్టడానికి భారత ప్రభుత్వం ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానాలను రూపొందించి పంచవర్ష ప్రణాళికలలో ఆర్థిక అసమానతలు రూపుమాపడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ ఉన్నటువంటి మనలాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమై ఉండడానికి అవకాశాలెక్కువ. అందువల్ల రెండో పంచవర్ష ప్రణాళికానంతరం మహలనోబిస్ ఆధ్వర్యంలో ఆర్థికశక్తి కేంద్రీకరణ ధోరణులను తెలుసుకొనేందుకు ప్రభుత్వం ఒక పరిశీలనా సంఘాన్ని నియమించింది. 'పారిశ్రామిక సంపద కొద్దిమంది చేతుల్లో తీవ్రస్థాయిలో కేంద్రీకృతమై ఉన్నట్లు ఈ సంఘం తమ పరిశీలనలో వెల్లడించింది. అంటే దేశ ఆర్థిక వనరులు కొద్దిమంది వ్యక్తుల యాజమాన్యం కింద ఉన్నట్లు పరిశీలనా సంఘం పేర్కొన్నది. పారిశ్రామిక కేంద్రీకరణ స్థాయిని తెలిపేందుకు కొన్ని ముఖ్యమైన పారిశ్రామిక ఉత్పత్తులను ఎంపిక చేయడమైంది. ఈ ఉత్పత్తులకు సంబంధించి మనదేశంలో పారిశ్రామిక సంపద కేంద్రీకరణ ధోరణులు ఏ విధంగా ఉన్నాయో 11.2 పట్టిక ద్వారా వివరించారు. దీనినిబట్టి దేశంలో పారిశ్రామిక కేంద్రీకరణ ఎంత తీవ్రంగా ఉన్నది తెలుసుకోవచ్చు.

BRAOU

## పట్టిక - 11.2 వస్తువారిగా పారిశ్రామిక కేంద్రీకరణ

| క్ర.సం. | వస్తువుపేరు | పరిశ్రమల సంఖ్య | మొత్తం పరిశ్రమలలో శాతం | కేంద్రీకరణ స్థాయి |
|---|---|---|---|---|
| 1. | పిల్లలకు సంబంధించిన పాల ఉత్పత్తులు | 3 | 100 | అధికం |
| 2. | గడియారాలు | 3 | 100 | అధికం |
| 3. | టైపురైటర్లు | 4 | 97 | అధికం |
| 4. | రిఫ్రిజిరేటర్‌లు | 6 | 89 | అధికం |
| 5. | పెట్రోలియం | 6 | 85 | అధికం |
| 6. | సిగరెట్లు | 9 | 83 | అధికం |
| 7. | వనస్పతి | 36 | 83 | శూన్యం |
| 8. | సబ్బులు | 52 | 77 | అధికం |
| 9. | టూత్‌పేస్టులు | 8 | 77 | అధికం |
| 10. | సైకిళ్ళు | 17 | 66 | మధ్యతరగతి |
| 11. | రేడియోలు | 19 | 62 | మధ్యతరగతి |
| 12. | బిస్కెట్లు | 28 | 62 | మధ్యతరగతి |
| 13. | ప్రింటింగ్ పేపర్ | 30 | 51 | తక్కువ |

BRAOU

మహలనోబిస్ కమిటీ 83 గ్రూపులకు అనుబంధంగా 2,259 కంపెనీలు ఉన్నాయని వీటి పారిశ్రామిక కేంద్రీకరణ తీవ్రస్థాయిలో ఉందని తమ నివేదికలో పేర్కొన్నది. పారిశ్రామిక కేంద్రీకరణను ఒక వస్తువు ఉత్పత్తికి సంబంధించి లేదా అనేక వస్తువుల ఉత్పత్తికి సంబంధించిన సంస్థల ద్వారా కూడా గుర్తించవచ్చు. ఈ విషయాన్ని 1964లో నియమించిన ఏకస్వామ్య పరిశీలనా సంఘం (Monopoly Enquiry Commission) వ్యవసాయేతర రంగాలలో ప్రయివేటు యాజమాన్యం ఆధీనంలో ఉన్న ఆర్థిక స్తోమత కేంద్రీకరణస్థాయి, ఆర్థిక కార్యకలాపాలలో వాటి ప్రభావాన్ని చర్చించడం జరిగింది. ఉత్పత్తిపరమైన దేశీయ పరమైన కేంద్రీకరణ అనే రెండు రకాల కేంద్రీకరణల మధ్యఉన్న వ్యత్యాసాన్ని ఈ కమీషన్ వివరించింది. ఉత్పత్తిపరమైన కేంద్రీకరణ (Product-wise Concentration)లో వస్తూత్పత్తి పంపిణి వైయక్తిక లేదా పరిమిత సంఖ్యలో ఉన్నవారు నియంత్రించడం జరుగుతుంది. అంటే ఇవి వైయక్తిక కుటుంబం, పరిమిత కుటుంబాలు పరిమిత వ్యాపార సంస్థల నియంత్రణలో ఉంటాయి. దేశవ్యాప్త కేంద్రీకరణ (Country-wise Concentration)కు సంబంధించి అధిక సంఖ్యలోగల వివిధ ఉత్పత్తులను అసంఖ్యాకంగా ఉన్నటువంటి సంస్థలు ఉత్పత్తిచేసి వైయక్తిక లేదా కొంతమంది వ్యక్తుల (గ్రూపుల) ఆధీనంలో ఉంటాయి.

ఉత్పత్తిలో వాటాను బట్టి కేంద్రీకరణస్థాయిని ''హెచ్చు''(high) ''మధ్యరకం'' (medium), ''తక్కువ''(low) రకం అనే మూడు స్థాయులుగా కమీషన్ గుర్తించింది. మూడు పెద్ద ఉత్పత్తి సంస్థలలో 75 శాతం, ఆపైన వాటా ఉన్నట్లయితే ''హెచ్చు'', 75 శాతం కంటే తక్కువ, 60 శాతం కంటే ఎక్కువ వాటా ఉన్నట్లయితే ''మధ్యరకం'' 60 శాతం కంటే తక్కువ 50 శాతం కంటే ఎక్కువ వాటా ఉన్నట్లయితే ''తుక్కువ'' స్థాయి కేంద్రీకరణగా అదే విధంగా 50 శాతం కంటే తక్కువ వాటాను కలిగి ఉన్నట్లయితే కేంద్రీకరణ శూన్యంగా పేర్కొనడం జరిగింది. ఈ వర్గీకరణ ద్వారా కమీషన్ 100ఉత్పత్తులను పరిశీలించడం జరిగింది. కమీషన్ ప్రకారం 65 ఉత్పత్తులకు సంబంధించి కేంద్రీకరణ హెచ్చుగాను, 10 ఉత్పత్తులకు మధ్యగతంగాను, కేవలం 8 ఉత్పత్తులకు తక్కువగాను ఉన్నట్లు వెల్లడించింది. దేశం వారి కేంద్రీకరణకు సంబంధించిన వివరాలను (1964లో) 11.3 పట్టికలో చూడవచ్చు.

**పట్టిక - 11.3 పరిశ్రమన వారిగా ఆర్థికకేంద్రీకరణ (రూపాయలు కోట్లలో)**

| క్ర.స. | పరిశ్రమల గ్రూపు | గ్రూపులో పరిశ్రమల సంఖ్య | ఆస్తుల విలువ | వ్యాపార స్థాయి |
|---|---|---|---|---|
| 1. | బిర్లా | 151 | 292.73 | 290.24 |
| 2. | టాట | 53 | 417.72 | 324.98 |
| 3. | బంగూర్ | 81 | 77.91 | 65.24 |
| 4. | మార్టిన్ బర్గ్ | 21 | 149.61 | 108.75 |
| 5. | ఎ.సి.సి. | 5 | 77.36 | 44.14 |
| 6. | ధావర్ | 43 | 71.90 | 70.60 |

గతమూడు దశాబ్దాల కాలానికి పూర్వం మనదేశంలో ప్రయివేటు వ్యక్తుల లేదా సంస్థల యాజమాన్యం కింది పారిశ్రామిక కేంద్రీకరణ ధోరణులు ఏ విధంగా ఉన్నాయో పట్టిక 11.3 ద్వారా తెలుస్తుంది. ఈ పెరుగుదలకు కారణం పాశ్చాత్య దేశాలలో ముఖ్యంగా బ్రిటన్‌లో సంభవించిన పారిశ్రామిక విప్లవమని చెప్పక తప్పదు. పారిశ్రామిక విప్లవం ఫలితంగా గుత్త పారిశ్రామిక సంస్థలు అవిర్భవించడానికి మార్గం సులభతరమయింది. చిన్న సంస్థల కంటే భారీ తరహా సంస్థలు ఇంకా వృద్ధి చెందాయి. మనదేశంలో కూడా చిన్న తరహ పరిశ్రమల కంటే భారీ పరిశ్రమలపై దృష్టిని సారించడం గమనించవచ్చు. కారణమేమంటే భారీ పరిశ్రమలకు అవసరమైన వస్తువులను ఉత్పత్తిచేసే సామర్థ్యం అలాంటి సంస్థలకే ఉండడం. అదేవిధంగా చిన్న తరహా పరిశ్రమల ద్వారా లభించే లాభాల రేటు కంటే భారీ పరిశ్రమలలో లభించే లాభాల రేటు ఎక్కువగా ఉండడం.

## 11.4.1 పారిశ్రామిక కేంద్రీకరణ స్థాయిలో పెరుగుదల

1947 అనంతరం మన దేశంలో ప్రణాళికాబద్ధమైన ఆర్థిక కార్యకలాపాలకు అంకురార్పణ జరిగింది. ముఖ్యంగా బ్రిటిష్ పాలనవల్ల అణగారి ఉన్నటువంటి ఆర్థిక వ్యవస్థను పటిష్ఠ పరచుకోవడం, రెండో ప్రపంచ యుద్ధంవల్ల వాటిల్లిన నష్టాన్ని పూరించుకోవడం ప్రధానమైనటు వంటివి. ఈ క్రమంలో ఉత్పత్తులకు కావల్సిన పెట్టుబడి పెద్ద పెద్ద విత్త సంస్థల నుంచి ఉత్పత్తి సంస్థలకు లభ్యం కావడం వల్ల పారిశ్రామిక గుత్త పెట్టుబడులు వృద్ధి అయ్యాయి. దీనికి తోడు 1970లో మేనేజింగ్ ఏజన్సీ విధానం రద్దు అయినప్పటికీ స్వాతంత్ర్యనంతరం దేశంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమివ్వడంవల్ల ఇతర గుత్త సంస్థలు ఆవిర్భవించాయి. ఈ సంస్థలు అత్యధిక పెట్టుబడి అవసరమైన మూలధన సాంద్రతగల ఇంజనీరింగ్, రసాయనిక పరిశ్రమలపైన దృష్టిని కేంద్రీకరించాయి. తత్ఫలితంగా కార్పొరేట్ రంగాలలోని పెద్ద పెద్ద వ్యాపార సంస్థలలో వృద్ధి చోటు చేసుకొంది. ఆర్.కె. హజారీ ప్రకారం 1951, 1958 మధ్య కాలంలో ప్రభుత్వేతరమైన నాలుగు పెద్ద పారిశ్రామిక వ్యాపార సంస్థ (టాటా బిర్లా, మార్టిన్ బర్గ్, డాల్మియా, సాహు మొదలైనవి) ల వాటా మూలధనం 18 నుంచి 22 శాతానికి పెరిగింది. హజారీ నివేదికను అనుసరిస్తూ 1969లో దత్ అధ్యక్షతలో నియమించిన పారిశ్రామిక లైసెన్సింగ్ విధాన పరశీలనా కమిటి తన నివేదికలో హజారీ కమిటీ నివేదికలో పేర్కొన్నట్లు గుత్తాధిపత్యం వేగంగా వృద్ధి చెందిందని ఆర్థికస్తోమత కేంద్రీకరణ కూడా ఇతోధికంగా పెరిగిందని పేర్కొంది.

## 11.5 ఏకస్వామ్యాల నిర్బంధ వర్తక విధానాల చట్టం (1969)
### (Monopolies Restricted Trade Practices Act)

ఏకస్వామ్యం అంటే ప్రత్యామ్నాయం లేని వస్తు సంపదను హస్తగతం చేసుకొని మార్కెట్ యంత్రాంగాన్ని శాసించడం. వైయక్తిక ఉత్పత్తిదారు మార్కెట్ మొత్తాన్ని తన ఆధీనంలో ఉంచుకొంటాడు. అంటే వస్తువు ధరను గానీ లేదా సప్లయ్‌ని గానీ శాసించగలిగి పోటీని నివారించుకోగలిగిన వాటిని ఏకస్వామ్య



BRAOU

సంస్థలంటారు. 1969 ఏకస్వామ్యాల నిర్బంధ వర్తక విధానాల చట్టం (MRTP) ప్రకారం 1985 నుంచి రూ.లు 100 కోట్లు విలువ గలిగిన ఉత్పత్తి సంస్థలన్ని కూడా ఏకస్వామ్య సంస్థలుగా వర్గీకరించడం జరిగింది. కొన్ని దేశాలలో, మార్కెట్‌లో కంపెనీ వాటాను బట్టి ఉంటుంది. ఇంగ్లాండ్‌లో మార్కెట్ అమ్మకాలలో 33 శాతం కంటే ఎక్కువగా ఉన్నటువంటి ఉత్పత్తి సంస్థలను ఏకస్వామ్యాలుగా పేర్కొనడం జరుగుతోంది. దేశంలో కొద్దిమంది చేతుల్లో ఆర్థిక స్తోమత కేంద్రీకరణను నిరోధించేందుకు 1969లో ఏకస్వామ్యాల నిర్బంధ వర్తక విధానాల చట్టం రూపొందించబడి 1970లో కమీషన్‌ను నియమించింది. ఏకస్వామ్య సంస్థలపైన ఆ సంస్థలు ఉత్పత్తిచేసే వస్తువులపైన, అభ్యంతరకరమైన వర్తక విధానాలపైన నిఘావేసి వాటిని అరికట్టడానికి ప్రభుత్వం పరిశ్రమలను రెండు రకాలుగా వర్గీకరించింది.

1. అంతర్గత సంబంధాలున్న సంస్థలు
   (INTER - CONNECTED UNDERTAKINGS)
2. ఆధిపత్య సంస్థలు
   (DOMINANT UNDERTAKINGS)

ఏ సంస్థలకయితే తమతో సంబంధాలున్న సంస్థలతో కలిపి రూ.లు 20 కోట్లకు మించిన ఆస్తులున్నాయో అలాంటి సంస్థలను మొదటి వర్గానికి చెందిన సంస్థలుగా నిర్వచించడం జరిగింది. ఆధిపత్య సంస్థల విషయంలో రెండు ప్రధాన లక్షణాలను సూచించడం జరిగింది. అవి :

1. తమ అంతర్గత సంస్థలతో కలిసి ఒక కోటి రూ.లకు తగ్గని ఆస్తులుండాలి.
2. వస్తువు లేదా సేవ ఉత్పత్తిలో కనీసం మూడో వంతు ఉత్పత్తి చేయాలి.

మొదటి రకం సంస్థలు దేశవ్యాప్తంగా ఆర్థిక శక్తి కేంద్రీకరణ చేసుకొని ఉండవచ్చుగానీ పరిశ్రమను శాసించేదిగా ఉండకపోవచ్చు. రెండోరకం సంస్థలలో కొన్ని మాత్రమే పరిశ్రమను కూడా శాసించేవిగా ఉంటాయి. ఈ రెండు వర్గాలేగాక ఈ చట్టం గుత్తాధిపత్య సంస్థలు. అనే మూడోరకం సంస్థలను కూడా నిర్వచించింది. ఇ పరిశ్రమను శాసించేవిగాను, బలమైనవిగాను ఉండవచ్చు. కాబట్టి ఏ వస్తువుకైనా, సేవకైనా గానీ 50% సప్లయ్‌ని నియంత్రించగల సంస్థలను గుత్తాధిపత్యం (Monopoly) సంస్థలుగా పేర్కొనవచ్చు.

BRAOU

యం.ఆర్.టి.పి. చట్టం పరిధిలోకి తీసుకరాబడిన సంస్థలన్ని ఉత్పత్తి విస్తరణ కోసం కమీషన్ అనుమతి పొందవలసి ఉంటుంది. ఏకస్వామ్య సంస్థలు తమ సంస్థ పరిధిని పెంచాలనుకొన్నా వేరే సంస్థతో విలీనం చేయాలన్నా కమీషన్ అనుమతి పొందవలసి ఉంటుంది. యజమానులు కేంద్ర ప్రభుత్వం నియమ నిబంధనల ప్రకారం తమ సంస్థలను రిజిస్టర్ చేసుకోవలసి ఉంటుంది. సన్నిహిత సంబంధం ఉన్నటువంటి సంస్థను విభజించటం గానీ వేరుపరచటంగానీ కమీషన్ చేయవచ్చు. ఏ సంస్థ కూడా 25 శాతం కంటే ఎక్కువ షేర్లను ప్రజల నుంచి పొందవలెనన్నా కేంద్ర ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఏదైనా కంపెనీ ఇతర కంపెనీలలో 10% కంటె ఎక్కువ షేర్లను కలిగి ఉంటే అలాంటి షేర్లు బదిలీ చేయడానికి కమీషన్ అనుమతి పొందాలి.

ఏకస్వామ్య నిర్బంధ వర్తక విధానాల కమీషన్ సిఫారసుల మేరకు కేంద్రప్రభుత్వం ఉత్పత్తి క్రమబద్ధీకరణ, ఉత్పత్తి సరఫరా, పంపిణీ, అమ్మకపు నియమాలను నిర్ధారిస్తుంది. వాణిజ్య పరమైన విధానాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవడమేగాక కంపెనీ ఉత్పత్తిచేసే వస్తువుల ప్రమాణాన్ని, విలువ సరఫరా పంపిణీల ద్వారా సంభవించే లాభాలను కూడా క్రమబద్ధీకరిస్తుంది. కొనుగోలు, అమ్మకాలను పరిమితం చేసి పోటీని నిర్బంధించడాన్ని నిర్బంధ

వర్తక విధానాలుగా నిర్వచించవచ్చు. ఉదా! కొనుగోలుదారు హోల్‌సేల్‌గానీ లేదా రిటేల్‌గా గానీ నిర్ణీత గుత్తాధిపతి నుంచే వస్తువును కొనుగోలు చేయాలి. ఇతరుల నుంచి కాదు. అమ్మకపుదారు కూడా కొనుగోలుదారులకు పరిమితులు విధించి అమ్మకాలను నిర్బంధించవచ్చు. ఉత్పత్తిదారు వస్తువు విధానాల రిజిస్ట్రార్ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

అక్రమ వ్యాపార విధానాలను కూడా ఏకస్వామ్య నిర్బంధ వర్తక విధానాల చట్టంలో చేర్చడం జరిగింది. వినియోగదారుల ప్రయోజనాలను కాపాడేందుకే ఈ చర్య తీసుకోవడమైంది. తప్పుడు ప్రకటనలు, వస్తువు నాణ్యత, పరిమాణం గురించిన అసత్యపు హామీలు, అమ్మకపు గిఫ్ట్‌లు, లక్కీ-డ్రా మొదలైనవి అక్రమ వ్యాపార విధానాలుగా చెప్పవచ్చు. వీటి ద్వారా వినియోగదారుని ఆకట్టుకొని మోసం చేయడానికి అవకాశముంది. కాబట్టి యం.ఆర్.టి.పి. కమీషన్‌కు వినియోగదార్లు లేదా విక్రయదార్ల సంఘాలు ఫిర్యాదు చేసినట్లయితే ఇటువంటి వాటిని విచారించి తగిన చర్య తీసుకొంటుంది, సూచనలు చేస్తుంది. ఆరంభంలో ప్రభుత్వ కంపెనీలను ఇందులో చేర్చలేదు. కానీ 1991లో ప్రవేశపెట్టిన నూతన పారిశ్రామిక విధానంలో 1969లో ప్రవేశపెట్టిన ఏకస్వామ్య నిర్బంధ వర్తక విధానాల చట్టాన్ని సవరిస్తూ ప్రభుత్వ సంస్థలకు కూడా వర్తింపజేశారు. నూతన ఆర్థిక విధానం ప్రకారం యం.ఆర్.టి.పి. నేడు కేవలం నిర్బంధ వర్తక విధానాల చట్టంగా (Restricted Trade Practices Act) మాత్రమే ఉంటున్నది.

పారిశ్రామిక విధానానికి చేసిన అనేక మినహాయింపుల కారణంగా యం.ఆర్.టి.పి. చట్టం అమలు పటిష్ఠంగా లేదు. కంపెనీల విస్తరణకు చట్టం కల్పించిన సదుపాయాలను ఆసరాగా చేసుకొని అవి సంపదను కేంద్రీకరించుకొని తమ ప్రాబల్యాన్ని పెంచుకోగలిగాయి. కాబట్టి చట్టంలో ఉన్నటువంటి లొసుగులవల్ల అది ఆశించిన లక్ష్యాలను సాధించలేక పోయింది. అదే విధంగా 1977లో నియమించిన కమిటి సిఫారసుల మేరకు 1982, 1983లో ప్రభుత్వం రెండుసార్లు చట్టాన్ని సవరించింది. ఈ సవరణల ద్వారా ''వ్యాపారం'' అనే కొత్త పదాన్ని నిర్వచించడం జరిగింది. దీని ద్వారా ఉత్పత్తి, సప్లయ్, నిల్వ, పంపిణీ, వస్తువుల కొనుగోలు, సేవలు అనేవి వ్యాపార సంస్థ నిర్వచనంలో చేర్చడం జరిగింది. ఈ బిల్లులోని 27వ సెక్షన్ ప్రకారం ప్రయివేటు సంస్థల షేర్లనుగానీ, సంస్థలనే కొనుగోలు చేయడానికిగానీ ప్రభుత్వానికి అధికారం దత్తం చేయబడింది. ఈ చర్యను దొడ్డిదారిన జాతీయీకరణ (Backdoor Nationalisation)గా విమర్శించడం జరిగింది. కాబట్టి చట్టానికి చేసిన సవరణలు కమీషన్‌ను బలహీన పరచాయని చెప్పవచ్చు.

BRAOU

## 11.6 ఆర్థికాభివృద్ధిలో ప్రయివేటు రంగం పాత్ర (The Role of Private Sector in Economic Development)

బ్రిటిష్ నిరంకుశ పాలన ఫలితంగా మనదేశం ఆర్థికంగా బలహీనపడింది. మనదేశం కేవలం వలస దేశంగా మాత్రమే మిగిలిపోయిందిగానీ దేశ ఆర్థికాభివృద్ధికి ఎలాంటి కృషి జరగలేదు. సరికదా జరిగిన కాస్త అభివృద్ధి ఇంగ్లాండ్‌లో తమకు కావలసిన ముడిపదార్థాల ఉత్పత్తులపైననే దృష్టిని కేంద్రీకరించినట్లు ఆర్థిక చరిత్ర స్పష్టపరుస్తుంది. 1947కు పూర్వం మనదేశంలో రైల్వేలు, తంతి తపాలా, ఆయుధాల ఉత్పత్తి మినహా మిగతా పరిశ్రమలన్నీ ప్రయివేటు పెట్టుబడిదారుల ఆధీనంలోనే ఉండేవి. వ్యవసాయం, గనులు, తోటలు మొదలైన ఆర్థిక కార్యకలాపాలన్నీ ప్రయివేటు వ్యక్తుల యాజమాన్యం నిర్వహణలోనే ఉండేవి. వ్యవస్థాపన సామర్థ్యం దేశీయ మూలధనంతో వస్త్ర పరిశ్రమ ఆరంభించబడగా, విదేశీ పెట్టుబడుల సహకారంతో జనపనార పరిశ్రమ అభివృద్ధి ఆరంభమైంది. దేశంలో మొట్టమొదటి ప్రయివేటు యాజమాన్య పరిశ్రమ 1907లో టాటా పేరుతో ఉక్కు కర్మాగారం స్థాపితమైంది. బ్రిటిష్ వారి కాలంలో మేనేజింగ్ ఏజన్సీల కారణంగా పరిశ్రమలకు కావలసిన మూలధనం, సాంకేతిక పరిజ్ఞానం అందజేయడం జరిగింది.

స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వం స్వాతంత్ర్యానికి పూర్వం కోల్పోయిన ఆర్థికాభివృద్ధిని తిరిగి సాధించడానికి ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానాలను రూపొందించుకొంది. ముఖ్యంగా 1948 పారిశ్రామిక విధాన తీర్మానాలలో దేశంలోని భారీ, కీలకమైన పరిశ్రమలన్ని ప్రభుత్వమే స్థాపించి నిర్వహించే బాధ్యతను తీసుకొంది. 1951 నుంచి ప్రణాళికలు రూపొందించబడి పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యమివ్వడం మొదలైంది.

స్వాతంత్ర్యం సిద్ధించి ఐదు దశాబ్దాలు కావస్తున్నా, ప్రణాళికాబద్ధమైన, ఆర్థిక కార్యకలాపాలు ఆరంభమై నాలుగు దశాబ్దాలు దాటినా మన జాతీయోత్పత్తిలో ప్రయివేటు రంగం వాటా దాదాపు 80 శాతం ఉండడాన్ని బట్టి ఈ రంగం ప్రాధాన్యతను గుర్తించవచ్చు. కారణమేమంటే దేశానికి వెన్నెముక వంటిదైన వ్యవసాయ రంగం ప్రయివేటు రంగంలో ఉండడమే. దీనికి తోడు చిన్న తరహా కుటీర పరిశ్రమలు కూడా ఈ రంగంలోనే కేంద్రీకృతమయ్యాయి. ప్రభుత్వ రంగంలోని ఉత్పత్తి రేటు కంటే ప్రయివేటు రంగంలో ఉత్పత్తి 4 రెట్లు ఎక్కువగా ఉంటుందని అంచనా. అంతేగాక దేశంలోని అత్యధిక జనాభాకు ప్రభుత్వరంగం కంటే ప్రయివేటు రంగమే ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతోంది.

## 11.6.1 ప్రయివేటు రంగ ప్రాధాన్యత

మన ఆర్థికవ్యవస్థలో ప్రయివేటు రంగం ప్రాధాన్యతను కింద తెలిపిన అంశాలు స్పష్టంచేస్తాయి.
1. దేశ ఆర్థికాభివృద్ధి: అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాల అభివృద్ధిలో ప్రయివేటు రంగం కీలకమైన పాత్ర పోషించింది. పోషిస్తున్నది కూడా. ఈ దేశాలలోని పారిశ్రామికీకరణ, నవకల్పనల ప్రక్రియలలో ప్రయివేటు రంగానికి ప్రధాన పాత్ర ఉన్నట్లు షుంపీటర్ (Schumpater) పేర్కొన్నాడు. లాభాల ద్వారా ప్రయివేటు ఉద్యమదారు ప్రేరేపితుడవుతాడు. ప్రయివేటు ఉత్పత్తిదారు అనునిత్యం నవకల్పనలు ప్రవేశపెడుతూ వినియోగదారులకు నూతనమైన వస్తువులను అందిస్తాడు. ఉత్పత్తి పద్ధతులలో నూతన విధానాలను అవలంబిస్తూ దానిపై అతనికి పూర్తి అజమాయిషి ఉంటుంది. ఇటువంటి కార్యకలాపాలు పారిశ్రామికీకరణకు, ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయి. ఆకారణంగానే మనదేశంలో ఈ రంగం అభివృద్ధికి 1948, 1956లోని పారిశ్రామిక విధాన తీర్మానాలలో అధిక ప్రాధాన్యమివ్వడం జరిగింది.

## 11.6.2 ఆధునిక పరిశ్రమల స్థాపన

ప్రయివేటు రంగంలో అసంఖ్యాకమైన ఆధునిక పరిశ్రమలు స్థాపించబడ్డాయి. స్వాతంత్ర్యానికి పూర్వమే ఎన్నో వినియోగ వస్తు పరిశ్రమలు నెలకొన్నాయి. ఉదా! వస్త్ర పరిశ్రమ, పంచదార పరిశ్రమ, కాగితపు పరిశ్రమ, నూనెలు మొదలయినవి. ఈ పరిశ్రమల స్థాపనకు మూలధనం అవసరం తక్కువగా ఉండడమేగాక త్వరితగతిన ప్రతిఫలాలు అందుతాయి. ఇంజనీరింగ్ పరిశ్రమలకు స్వాతంత్ర్యానికి ముందు తగిన ఆదరణ లభించనప్పటికీ జంషెడ్‌పూర్‌లో టాటా ఇనుము ఉక్కు కర్మాగారం ప్రారంభించబడింది. దీనితోబాటు దేశంలో వినియోగవస్తు పరిశ్రమల సంఖ్య కూడా గణనీయంగా పెరగనారంభమైంది. 1956 పారిశ్రామిక విధాన తీర్మానంలో మధ్య తరగతి వస్తువులను, యంత్రాలను ఉత్పత్తిచేసే పరిశ్రమలను ప్రయివేటు రంగం పరిశ్రమలుగా పేర్కొనడం జరిగింది. ఆకారణంగానే రసాయనిక పరిశ్రమలు, యంత్రపరికరాలకు చెందిన పరిశ్రమలన్ని ఈ రంగం కోవకు చెందుతాయి.

## 11.6.3 చిన్నతరహా కుటీర పరిశ్రమలు

పారిశ్రామిక రంగంలో చిన్నతరహా కుటీర పరిశ్రమకు అత్యధికమైన ప్రాధాన్యముంది. ఈ పరిశ్రమలు శ్రమసాంద్రతమైనవైనందువల్ల (Labour intensive) అత్యధిక జనాభాకు ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుంది. మనదేశంలో చిన్న తరహా కుటీర పరిశ్రమలన్నీ ప్రయివేటు రంగంలోనే కేంద్రీకృతమై ఉన్నాయి. చిన్నతరహా పరిశ్రమలలో వ్యక్తిగత శ్రద్ధ, చొరవ వెంటనే తగిన నిర్ణయాలు గైకొనడం జరుగుతుంది. కొద్దిపాటి మూలధనంతో చిన్న చిన్న ఉద్యమదారులు తమకున్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకొంటూ గరిష్ఠ లాభాలను ఆర్జించడం జరుగుతుంది. ఇటువంటి విధమైన నిర్వహణ మనకు ప్రభుత్వరంగంలో కొరవడుతుంది.



BRAOU

## 11.6.4 భారీ స్థాయి వర్తకం, వ్యవసాయ రంగం

మనదేశంలో వర్తక, వాణిజ్యాలన్నీ ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతమై ఉన్నాయి. లాభాలస్థాయి పెరుగుతున్న కొద్దీ వీరి కార్యకలాపాలు పెరుగుతాయి. మనదేశంలోని వ్యవసాయ రంగం పూర్తిగా ప్రయివేటుయాజమాన్యం కింద ఉందని వేరే చెప్పనక్కర్లేదు. ఈ రంగం దేశ జనాభాకు అత్యధిక పరిమాణంలో ఉపాధి కల్పించడమే గాక 40 శాతానికి పైగా జాతీయాదాయానికి విదేశీ మారక ద్రవ్యం సముపార్జనకు దోహదం చేస్తోంది. అయితే దేశంలోగల సన్నకారు మధ్య తరగతి రైతులకు ఈ రంగం జీవాధారమైనటువంటిదైనందువల్ల ఇది వాణిజ్యపరమైనది కాదని కాబట్టి దీనిని ప్రయివేటు రంగ పరిశ్రమగా పేర్కొనకూడదనే అభిప్రాయముంది.

## 11.6.5 జాతీయాదాయం, ఉద్యోగిత కల్పన

మనదేశంలో ప్రయివేటు రంగం కేంద్రీకరణను, ప్రాధాన్యతను జాతీయాదాయం, ఉద్యోగిత కల్పన అనే రెండు అంశాల దృష్ట్యా పరిశీలించవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ ఆధీన సంస్థలు, పాలనా రంగంలో ఉన్నటువంటి ఉద్యోగిత పరిమాణం దేశ జనాభాతో పోలిస్తే అతి తక్కువ. మిగతా వారందరికీ ప్రయివేటు రంగమే శరణ్యం. అంటే కేవలం 20శాతం వరకు మాత్రమే ప్రభుత్వపరంగా ఉపాధి అవకాశాలు లభించగా దాదాపు 80శాతం ప్రజలు ప్రయివేటు రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. అందువల్ల దేశ ఆర్థికాభివృద్ధి ప్రయివేటురంగం అభివృద్ధిపైన ఆధారపడి ఉన్నదని నిస్సందేహంగా చెప్పవచ్చు.

పై విధమైన అంశాల ద్వారా ప్రయివేటు రంగం ప్రాధాన్యతను తెలుసుకోవచ్చు. అయితే ఇంతటి ప్రాధాన్యతగల ఈ రంగం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నది. కింది పట్టిక (11.5) ప్రయివేట్ రంగం పనితీరును విశదీకరిస్తుంది.

**పట్టిక - 11.5 యాజమాన్య పరమైన వివిధ రంగాల ప్రగతి (1989-90 నాటికి)**

| క్రమ సంఖ్య | వివరాలు | పరిశ్రమల సంఖ్య | ఉద్యోగిత (వేలలో) | స్థిర మూలధనం (రూ.కోట్లలో) | స్థూల ఉత్పత్తి (రూ.కోట్లలో) | విలువ (రూ.కోట్లలో) |
|---|---|---|---|---|---|---|
| 1. | మొత్తం | 1,079,992 | 8,143 | 1,06,928 | 2,30,659 | 43,373 |
| 2. | ప్రయివేటు రంగం | 1,00,627 (93.2) | 5,372 (66.0) | 40,035 (37.5) | 1,48,718 (64.5) | 26,380 (60.8) |
| 3. | సంయుక్త రంగం | 2,333 (2.2) | 543 (6.6) | 8,040 (7.5) | 20,918 (9.0) | 3,950 (9.1) |
| 4. | ప్రభుత్వరంగం | 5,024 (4.7) | 2,227 (27.4) | 58,851 (55.0) | 61,019 26.5) | 13,043 30.1) |

:: కుండలీకరణంలోని సంఖ్యలు శాతంలో

మూలం : (Statistical Outline of India - 1994-95)

పట్టిక 11.5 ద్వారా తెలిసేదేమంటే మొత్తం పరిశ్రమలలో 4.7 శాతం ప్రభుత్వరంగంలో, 2.2శాతం సంయుక్త రంగంలో ఉండగా ప్రయివేటు రంగంలో 93.2 శాతం ఉన్నాయి. ఉద్యోగితను పరిశీలించినట్లయితే ప్రభుత్వరంగం 27.4 శాతం మందికి ఉపాధి కల్పించగా, సంయుక్త రంగం 6.6శాతం ప్రయివేటు రంగం 66.0 శాతం కల్పించడం జరిగింది. స్థిర మూలధనం విషయాన్ని గమనించినట్లయితే ప్రభుత్వరంగం స్థిర మూలధనం 55.0 శాతం ఉండగా, సంయుక్తరంగం 7.5% ప్రయివేటు రంగం 37.5% కలిగి ఉన్నది. ఈ విషయంలో ప్రభుత్వరంగం వాటా ఎక్కువగా ఉంది. కానీ స్థూల ఉత్పత్తిలో మాత్రం ప్రయివేటు రంగం వాటా ఎక్కువ

BRAOU

(64.5శాతం)గా ఉన్నట్లు పట్టిక ద్వారా తెలుస్తుంది. అంటే స్థిర మూలధనాన్ని సమకూర్చుకోవడం ప్రయివేటు వ్యక్తులకు సాధ్యపడదు. కాబట్టి ప్రభుత్వ రంగం వాటా ఎక్కువగా ఉందన్నమాట. కానీ ఈ రంగంలో మూలధనం, పెట్టుబడి ఇతోధికంగా ఉన్నప్పటికీ వ్యక్తిగతమైన ప్రోత్సాహకాలు లేకపోవడం, అంకిత భావం లేకపోవడం, జాప్యం, అవినీతి, లంచగొండితనం, బంధుప్రీతి, కులమత ప్రాంతీయ విభేదాలు మొదలైన కారణాల వల్ల ఈ రంగం నుంచి ఆశించినంతగా ఫలితాలు లభించడం లేదు. అయితే ప్రయివేటు రంగంలో ఇటువంటి విధానానికి తావుండదు. ప్రతి నిర్ణయం లాభాల దృష్ట్యానే తీసుకోవడం జరుగుతుంది. ఉత్పత్తిలో వృధా, మార్కెట్‌కు సంబంధించి తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం జరగదు.

ప్రయివేటు రంగం పరిశ్రమలు విదేశీ పెట్టుబడి ద్వారా కూడా ఇతోధికంగా పెరిగాయి. విదేశీ పెట్టుబడుల ద్వారా నెలకొల్పిన పరిశ్రమలను బహుళజాతి సంస్థలు (Multinationals) అని అంటారు. 1987 నాటికి మనదేశంలో 269 బహుళజాతి సంస్థలున్నట్లు తెలుస్తుంది. మరొక ప్రధానమైన అంశం ఏమిటంటే విదేశీ కంపెనీలకు భారతదేశం సబ్సిడీలు కల్పించడం. ఇటువంటి పరిశ్రమలు ఇదేకాలంలో (1987లో) 65గా ఉన్నట్లు తెలుస్తుంది. అమెరికా, ఇంగ్లాండ్, జపాన్, కెనడా మొదలైన అభివృద్ధి చెందిన దేశాలకు చెందిన సంస్థలే వీటిలో అధికంగా ఉన్నాయి. గత మూడు దశాబ్దాల కాలం నుంచి ఈ సంస్థలు పెరిగాయి ఉదా! 1973-74లో రూ.లు 1,645 కోట్లుగా ఉన్నటువంటి బహుళజాతి సంస్థల ఆస్తులు 1987 నాటికి 6,332 కోట్లకు పెరగడాన్ని బట్టి వాటి పెరుగుదల తెలుస్తుంది.

మనదేశంలో ప్రయివేటు రంగం వృద్ధికి ఉత్పత్తులలో చేబట్టే గణనీయమైన మార్పులు మరొక కారణంగా చెప్పుకోవచ్చు. ఆరంభంలో కేవలం చిన్నతరహా వినియోగవస్తువుల పైననే దృష్టిని కేంద్రీకరించిన ప్రయివేటు పరిశ్రమలు వినియోగవస్తువులకు సంబంధించిన యంత్రాలు, యంత్రపరికరాలు ఉత్పత్తి చేయటంలో కూడా నిమగ్నమయ్యాయి. ఉదా : వస్త్ర పరిశ్రమ, పంచదార పరిశ్రమ, నూనెగింజల పరిశ్రమ మొదలయినవి. ఈ పరిశ్రమలకు తక్కువ మూలధనం అవసరం ఉండి తక్కువ కాలంలో ఫలితాలు లభిస్తాయి. ప్రయివేటు రంగంలో మధ్య తరగతి, మూలధన వస్తు పరిశ్రమలు కూడా ఉన్నాయి. రసాయనిక పరిశ్రమ, సిమెంటు, ఇంజనీరింగ్, రబ్బర్, కాగితం, ప్రింటింగ్ పరిశ్రమలు మొదలయినవి ఇందులో ప్రధానమైనవి.

## 11.6.6 సమస్యలు

ప్రయివేటు రంగం ప్రాధాన్యత మనదేశంలో ఇతోధికంగా ఉన్నదనే విషయాన్ని పైన తెలిపిన అంశాలు స్పష్టంచేస్తున్నాయి. అయితే ఈ రంగం అనేకమైన సమస్యలను ఎదుర్కొంటోంది. వీటిలో పారిశ్రామిక విత్తం లభ్యత, లాభాలు ఆర్జించడమే ధ్యేయంగా ఉండటం అనేవి రెండు ప్రధాన సమస్యలు. ప్రయివేటు ఉద్యమదారులు కేవలం లాభాల దృష్ట్యానే ఉత్పత్తి కార్యకలాపాలు కొనసాగించడంవల్ల సంస్థల మధ్య పోటీ ఏర్పడి ఆర్థిక స్తోమత కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతుంది. సంస్థల మధ్య పోటీవల్ల ఆర్థిక స్తోమత తక్కువగా ఉండి ప్రభుత్వ విత్త సంస్థల నుంచి తగినంతగా, తగిన సమయంలో విత్తం లభ్యంకానపుడు కొన్ని సంస్థలు నష్టపోవడం, మూసివేసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వ రంగంలో కంటే ప్రయివేటు రంగంలో పారిశ్రామిక వివాదాలవల్ల ఎన్నో సమస్యలు తలెత్తుతాయి. వేతనాలు, బోనస్, తాత్కాలిక భృతి, వైద్య సదుపాయాలు, అలవెన్స్‌లు, ఇతర సదుపాయాల విషయంలో యజమానుల, ఉద్యోగ సంఘాల మధ్య సత్సంబంధాలు లేకపోతే వైరుధ్యాలు చెలరేగి కొన్ని సందర్భాలలో లాకౌట్‌కు దారితీస్తుంది. ఇటువంటివి సంభవించినపుడు వర్క్స్ కమిటీ మధ్య వర్తిత్వపు బోర్డు లు ఉన్నప్పటికీ వివాదాన్ని పరిష్కరించడంలో యజమానులదే పై చేయిగా ఉంటుంది. దీనిని ఆసరాగా తీసుకొని శ్రామికుల కోర్కెలను లేదా డిమాండ్‌లను వాయిదా వేయడం లేదా తిరస్కరించడం జరుగుతుంది. యజమానులు శ్రామికుల పట్లగల వ్యతిరేక విధానాలను ఎదుర్కోటానికి శ్రామికులు సమ్మె, ధర్నా, దీక్షలు చేబట్టి విలువైన పనిదినాలను కోల్పోవడం ద్వారా ఉత్పత్తి కార్యకలాపాలు సన్నగిల్లుతాయి. నిర్వహణ లోపం, మార్కెట్‌కు సంబంధించిన వ్యూహం విఫలం కావడం, వనరుల కేటాయింపు తగిన రీతిలో లేకపోవడం మొదలైన కారణాలవల్ల కూడా ప్రయివేటు రంగంలో పరిశ్రమలు మూతపడి వాటిపైన ఆధారపడిన వాళ్ళ పరిస్థితి దీనంగా మారుతుంది. అదే విధంగా ముడి పదార్థాల ధరలు, పరోక్ష పన్నులు అధికంగా ఉండడం కూడా ఈ పరిశ్రమలు మూతపడడానికి కారణమవుతాయి.

BRAOU

## 11.6.7 ప్రభుత్వ విధానం

నూతన ఆర్థిక విధానం (1991) వర్తకం పారిశ్రామిక విత్తం, కోశ విధానం, ప్రయివేటు రంగం విస్తరణ ప్రపంచపోటీ, గ్లోబలైజేషన్ (Gobalisation) ఆఫ్ ఎకానమీ వంటి వాటిలో గణనీయమైన మార్పులను తీసుకరావడానికి ఉద్దేశించబడింది.

భారత ప్రభుత్వం 1991 నూతన పారిశ్రామిక విధానంలో ప్రయివేటు రంగం విస్తరణకు ప్రాధాన్యమివ్వడం జరిగింది. పరిశ్రమల రంగంలో రెండు ప్రధానమైన చర్యలు తీసుకోవడమైంది. ఒకటి- ప్రభుత్వ రంగం పెట్టుబడి పెట్టడానికి నిశ్చయించినప్పటికీ వీటిలో ఎంపిక చేసిన కొన్నింటిలో పెట్టుబడి పెట్టడానికి ప్రయివేటు రంగానికి అవకాశం కల్పించారు. నూతన పారిశ్రామిక విధానల ద్వారా 1991 మధ్య భాగం నుంచి కేవలం 8 (1993మార్చి నుంచి 6) పరిశ్రమలు మాత్రమే రిజర్వ్ చేయడం జరిగింది. ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటి పరిశ్రమలైన ఇనుము, ఉక్కు కర్మాగారాలు విద్యుచ్ఛక్తి, విమానయానం, పడవల తయారీ, భారీ యంత్రాలను మొ.నవి రిజర్వ్ చేయలేదు. ప్రభుత్వ రంగానికి భద్రత వంటి వాటిని రిజర్వ్‌చేశారు.

రెండోది- ప్రభుత్వ పెట్టుబడులు ముఖ్యంగా అల్పసాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించే పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమలు, అసమర్థనీయ, అనుత్పాదకతగల పరిశ్రమలను సమీక్షించి సామాజికపరమైన అభివృద్ధికి దోహదం చేయనట్లయితే అటువంటి వాటిని ప్రయివేటు రంగానికి కేటాయించడానికి ప్రభుత్వం నిర్ణయించుకొంది. ఈ సమీక్ష ప్రయివేటు రంగానికి నష్టాలతో నడుస్తున్న పరిశ్రమలను బదిలీ చేయడానికి ఉద్దేశించబడింది.

ప్రయివేటు రంగాన్ని విస్తరించే ప్రయత్నంలో ప్రభుత్వరంగ విత్తసంస్థలలో ప్రయివేటు రంగానికి వాటాలను కల్పించడం జరిగింది. 1969లో ప్రతిపాదించిన గుత్త నిర్బంధ వర్తక విధానాల చట్టంలో (MRTP) పేర్కొన్న ''ఆస్తుల పరిమితి'' నుంచి కొన్ని పెద్ద సంస్థలకు స్వేచ్ఛ లభించింది. ఈ చట్టం ప్రకారం 1985 నుంచి రూ. 100 కోట్లు విలువ కలిగిన ఆస్తులున్న సంస్థలన్నీ యం.ఆర్.టి.పి. సంస్థలుగా వర్గీకరించబడ్డాయి. ప్రపంచపోటీ మార్కెట్‌ను తట్టుకోడానికి ప్రభుత్వం గ్లోబలైజేషన్‌కు ప్రాధాన్యమివ్వడం జరిగింది. దీనిలో భాగంగా దేశంలోకి విదేశీ పెట్టుబడులను ఆహ్వానించింది. తద్వారా నూతన పరిశ్రమలు నెలకొల్పబడ్డాయి. వీటికి కావల్సిన ముడిపదార్థాలు విదేశీ కంపెనీల నుంచి దిగుమతి చేసుకోవడం, ఉత్పత్తి ప్రక్రియలన్నీ వివిధ దేశాలలో నెలకొన్న తమతమ కంపెనీల ద్వారానే చేబట్టడం జరుగుతోంది. కస్టమ్స్ సుంకాలను తగ్గించడం ద్వారా ఎగుమతి దిగుమతులు స్వేచ్ఛగా కొనసాగడానికి వీలు కల్పించారు. వీటితోపాటు విదేశీ పెట్టుబడులు, సాంకేతిక స్థాయి మనదేశంలో స్వేచ్ఛగా ప్రవేశించడానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం జరిగింది.

పై విధమైన చర్యల ద్వారా దేశంలో పరిశ్రమలు ఖాయిలా పడడానికి అవకాశం ఉండదని ప్రపంచ పోటీ మార్కెట్‌లో భారతదేశ వస్తువులు నిలదొక్కుకొని ఆర్థికాభివృద్ధికి దోహదం చేయగలవని విశ్వసించడం జరిగింది. కానీ ఈ విధానం అధిక జనాభా కలిగిన పేద గ్రామీణ భారత దేశంలో ఇంకా అసమానతలు పెంపొందడానికి దారితీస్తుందని చెప్పవచ్చు. దీనిని ప్రపంచ పోటీ మార్కెట్ పేరిట దేశాన్ని విదేశీయులకు తాకట్టు పెట్టే ప్రయత్నంగా చెప్పవచ్చు. దేశంలో పారిశ్రామిక సంస్థలు ఖాయిలా పడుతున్నాయని ప్రభుత్వరంగ పరిశ్రమలు నష్టాలతో నడుస్తున్నాయనే ఉద్దేశంతో ప్రయివేటు రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం సరియైన చర్యకాదు అనే వాదన కూడా ఉంది.

## 11.7 దేశ ఆర్థిక వ్యవస్థ, ఆర్థికవృద్ధిపై పారిశ్రామిక సరళీకరణ ప్రభావం (Industrial Liberalisation and Its Impact on Growth and Structure of Indian Industry)

1985లో ప్రయివేటీకరణ, గ్లోబలైజేషన్ విధానాలను మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టినప్పటికీ 1991 నుంచి ఈ విధానాలను ప్రధాని పి.వి.నర్సింహారావు ప్రభుత్వం అమలు పరచడం ప్రారంభమైంది. నూతన ఆర్థిక విధానాలు దేశ ఆర్థికాభివృద్ధిని వేగిరపరచడంలో విజయాన్ని సాధించాయా? అనే విషయాన్ని ఈ కొద్ది కాలంలో నిర్ణయించడం సాధ్యపడకపోయినప్పటికీ ఆర్థికవృద్ధిపైన వ్యవస్థపైన వాటి ప్రభావన్ని వివరించవచ్చు. 1985 అనంతరం దేశ ఆర్థికాభివృద్ధిని పెంపొందించడం కోసం ప్రభుత్వం అనేకమైన చర్యలు చేబట్టింది. గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలను పరిష్కరించడానికి నూతన



BRAOU

విధానాలను, పద్ధతులను అవలంబించడం ఆరంభమైంది. ప్రభుత్వరంగం నుంచి ఆశించినంతగా ఫలితాలు అందకపోవడం, ఈ రంగంలోగల అనేక పరిశ్రమలు ఖాయిలాపడడం ప్రభుత్వంపై భారాన్ని పెంచాయి. ఈ స్థితినుంచి బయట పడటానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సరళీకృతమైన ఆర్థిక విధానాల ప్రభావాన్ని కింది పట్టిక ద్వారా వివరించవచ్చు.

**పట్టిక - 11.6 భారతదేశ ఆర్థిక వ్యవస్థ స్థూల ఆర్థిక సూచికలు**

| | వివిధ అంశాల సూచికలు | వివిధ కాలాలలో వ్యత్యాసం (శాతంలో) | | | |
|---|---|---|---|---|---|
| | | 1990-91 | 1991-92 | 1992-93 | 1993-94 |
| **I** | **టోకు ధరల సూచీ సంఖ్య:** | | | | |
| | మొత్తం వస్తువులు | 12.1 | 13.6 | 7.0 | 10.8 |
| | ప్రాథమిక వస్తువులు | 17.1 | 15.3 | 3.0 | 11.5 |
| | ఎ) ఆహార వస్తువులు | 18.9 | 20.9 | 5.4 | 5.4 |
| | బి) ఆహారేతర వస్తువులు | 19.3 | 8.1 | 1.4 | 24.9 |
| | ఇంధనం, శక్తి, కాంతి మొ.నవి | 14.4 | 13.2 | 15.2 | 13.1 |
| | తయారైన ఉత్పత్తులు | 8.9 | 12.6 | 7.9 | 9.9 |
| **II** | **జీవన ప్రమాణ సూచీ సంఖ్య** | | | | |
| | పారిశ్రామిక శ్రామికులు (1981-82=100) | 13.6 | 13.9 | 6.1 | 9.9 |
| | వ్యవసాయ శ్రామికులు (1960-61=100) | 16.6 | 21.9 | 0.7 | 11.6 |
| **III** | **స్థూల జాతీయోత్పత్తి (1980-81 ధరలో)** | 4.9 | 1.1 | 4.0 | 3.8 |
| | వ్యవసాయోత్పత్తి సూచీ | 3.0 | 1.9 | 3.9 | 0.9 |
| | ఆహార ధాన్యాల ఉత్పత్తి సూచీ | 3.2 | 4.5 | 6.9 | 0.55 |
| **IV** | **పారిశ్రామికోత్పత్తి** | | | | |
| | జనరల్ సూచీ | 8.4 | 0.5 | 2.3 | 3.0 |
| | గనులు, క్వారియింగ్ | 4.5 | 0.9 | 0.4 | 2.5 |
| | పూర్తిగా తయారైన వస్తువులు | 9.1 | 3.0 | 2.1 | 2.2 |
| | విద్యుచ్ఛక్తి | 7.8 | 8.5 | 5.1 | 7.3 |
| **V** | **విదేశీ వర్తకం (అమెరికా డాలర్ల మి.లలో)** | | | | |
| | ఎగుమతులు | 18,143 | 17,866 | 18,537 | 22,173 |
| | | 9.1 | 1.5 | 3.89 | 19.6 |
| | దిగుమతులు | 24,073 | 19,411 | 21.882 | 23,212 |
| | | (13.2) | (19.4) | 12.7) | (6.1) |
| | వర్తక సమతుల్యత | 5,930 | 1,545 | 3,345 | 1,039 |
| | ద్రవ్యసరఫరా () | 15.1 | 19.4 | 14.2 | 14.1 |

నోటు: కుండలీకరణంలోని సంఖ్యలు ముందు సంవత్సరంలో గల వ్యత్యాసాన్ని శాతంలో తెలుపుతాయి

(Source: Economic Survey (1993-94) and Economic and Political Weekly, October 15,1994)

పట్టిక 11.6 ప్రకారం 1991-92లో 1.1 శాతం ఉన్నటువంటి స్థూల జాతీయోత్పత్తి 1992-93 నాటికి 4 శాతానికి పెరిగి 1993-94లో 3.8 శాతానికి తగ్గింది. అయితే 1985-86 నుంచి 1990-91వరకు అంటే నూతన ఆర్థిక విధానాలకు పూర్వం సగటున 5.5 శాతం ఉన్నటువంటి లక్ష్యం కూడా సాధించబడలేదు.

BRAOU

పారిశ్రామికోత్పత్తిలో కూడా గణనీయమైన పెరుగుదల ఏమీ ఏర్పడలేదు. పారిశ్రామికోత్పత్తి 1992-93లో 3.0 శాతం మాత్రం పెరిగింది. ఈ విధమైన పరిస్థితి వల్ల పారిశ్రామికోత్పత్తిలో ఆశించినంతగా ఫలితాలు లభించలేదని చెప్పవచ్చు. తయారీ వస్తు రంగంలో ఈ పరిస్థితి ఇంకా అధ్వాన్నంగా ఉంది. అదే విధంగా నూతన విధానాలకు పూర్వం (1983-84 నుంచి 1990-91 వరకు) విద్యుచ్ఛక్తి రంగంలో సాలీనా సగటు వృద్ధిరేటు 9.5 శాతం ఉండగా 1990-91, 1993-94ల కాలంలో కేవలం 7.3% వృద్ధిరేటు మాత్రమే సాధ్యమైంది.

సరళీకృతమైన ఆర్థిక విధానాల ద్వారా 1994 ఆగస్టు నాటికి విదేశీ మారక ద్రవ్యం నిల్వలు ()18 బిలియన్‌లు పెరిగి వర్తకపు లోటును తగ్గించి అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం పేరు ప్రతిష్ఠలను పెంపొందించడం జరిగిందనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖామాత్యులు డాక్టర్ మన్మోహన్ సింగ్ ఉద్ఘాటించారు. అయితే ఎగుమతుల పరిస్థితిని గమనించినట్లయితే 1991-92 లో 19.6% కు పెరిగింది. 1994-95 మొదటి దశలో 12.3శాతం వృద్ధిరేటుసాధించడం జరిగింది. ఇది ప్రభుత్వం ఆశించిన లక్ష్యంకన్నా (20 శాతం లక్ష్యం)తక్కువ వర్తక సమతుల్యతను గమనించినట్లయితే కొంతవరకు దిగుమతులను అరికట్టడంవల్ల 1991-92లో ()1,545 మిలియన్‌ల తగ్గుదల ఏర్పడింది. మళ్ళీ దిగుమతులు ప్రవేశించడంవల్ల (అధికంగా) 1992-93లో వర్తక సమతుల్యతలో ()3,345 మిలియన్‌ల తగ్గుదల ఏర్పడింది. అయితే 1993-94 నాటికి ఈ తగ్గుదల కేవలం ()1,039గా ఉండడాన్ని బట్టి కొంత మెరుగుదల సాధించడమైందని చెప్పవచ్చు. సరళీకృతమైన ఆర్థిక విధానాల ద్వారా దిగుమతుల ద్వార లభించే కస్టమ్స్ సుంకాల తగ్గుదల 1993-94 కాలంలో 19.1 శాతానికి పెరిగింది. ఎగుమతుల వృద్ధిరేటు 12.3శాతం సాధించబడినప్పటికీ 1993-94లో 440 మిలియన్‌లుగా ఉన్నటువంటి వర్తకపు లోటు 1994-95కు 1,240కి పెరిగింది.

దిగుమతులను సరళీకృతం చేయడం వల్ల ఎగుమతులు తగ్గి వర్తకంలో అంతరం ఏర్పడుతోంది. నూతన విధానాలకు పూర్వం వర్తకపు లోటును ధనాత్మకమైన సమతుల్యత ద్వారా పూరించడం జరిగేది. 7వ పంచవర్ష ప్రణాళికా కాలం (1985-90)లో దేశంలోని మొత్తం వర్తకపు లోటు రూ.లు 54,204 కోట్లు ఉండగా ధనాత్మకమైన అదృశ్యగణాంకాలు రూ.లు 13,157 కోట్లు. ఈ కారణంగా విదేశీ చెల్లింపుల శేషం ప్రస్తుత గణాంకాలలో రూ.లు 41,047గా తగ్గుదల ఏర్పడింది. ఒక్క మాటలో చెప్పాలంటే అదృశ్య గణాంకాలు వర్తకపులోటును 24.3 శాతం వరకు తగ్గించడం జరిగింది. 1990-91 నుంచి పరిస్థితి దీనికి భిన్నంగా ఉంది. అంటే మిగులుకు బదులు లోటుకు దారితీసింది. బాహ్య రుణం, విదేశీ పెట్టుబడుల పెరుగుదల, నికర పెట్టుబడి ఆదాయం రుణాత్మకంగా ఉండడం మొ.వి. ఈ పరిస్థితికి ప్రధాన కారణమని చెప్పడం జరుగుతోంది.

టోకు ధరల సూచీ సంఖ్య 1991-92లో 13.6 శాతంగా ఉన్నటువంటిది 1992-93నాటికి 7.0 శాతానికి, 1993-94 నాటికి 10.8 శాతానికి పెరిగింది.

అధిక ప్రాధ్యాంగల పరిశ్రమలలో పెట్టుబడి పెట్టడానికి 51 శాతం వరకు విదేశీ పెట్టుబడులను నూతన పారిశ్రామిక విధానం ద్వారా అంగీకరించడం జరిగింది. కానీ విదేశీ సంస్థల వారీగా పరిశ్రమలను పరిశీలించినట్లయితే 1991-92 నుంచి డిసెంబర్ 1993 నాటికి అంగీకరించిన ప్రాధాన్యత రంగాలైన మెటలర్జీ, శక్తి, విద్యుచ్ఛక్తి, యంత్రాలు, యంత్రపరికరాలు, రవాణా, రసాయనాలు మొ.వి దాదాపుగా 61 శాతం ఉన్నట్లు తేలింది. అదేవిధంగా అధిక ప్రాధాన్యేతర రంగాలైన ఆహార ప్రక్రియలు, సేవల రంగం, హోటళ్ళు, పర్యాటక రంగం మొదలైనవి మొత్తం విదేశీ పెట్టుబడిలో 39 శాతం ఉన్నట్లు తెలుస్తు వ్యవసాయ రంగంలో సరళీకరణకు పూర్వం సరళీకరణ అనంతరంగల వృద్ధి రేట్లను పట్టిక 11.7 తెలుపుతుంది.

BRAOU

## పట్టిక - 11.7 వ్యవసాయోత్పత్తి వృద్ధి ధోరణులు (మిలియన్ టన్నులలో)

| వ్యవసాయోత్పత్తులు | 1980-81 | 1985-86 | 1990-91 | 1993-94 |
|---|---|---|---|---|
| ఆహార ధాన్యాలు | 129.59 | 150.44 | 176.39 | 179.01 |
| ఎ) బియ్యం | 53.63 | 63.83 | 74,29 | 74.00 |
| బి) గోధుమలు | 36.31 | 47.05 | 55.14 | 56.90 |
| సి) పప్పుధాన్యాలు | 29.02 | 26.20 | 32.70 | 33.70 |
| డి) ఇతరాలు | 10.63 | 13.36 | 14.26 | 14.50 |
| నూనె గింజలు | 9.37 | 10.83 | 18.61 | 20.50 |
| పంచదార | 154.25 | 170.65 | 241.05 | 231.00 |
| ప్రత్తి@ | 7.01 | 8.73 | 9.84 | 10.60 |
| జనపనార @@ | 8.16 | 12.65 | 9.23 | 8.30 |

★ అంచనాలు

@ 170 కి.గ్రా.లు గల మిలియన్ బేల్స్

@@ 180 కి.గ్రా.లు గల మిలియన్ బేల్స్

Source: Department of Agriculture and Co-operation Ministry of Agriculture, Govt. of India, Agri Statistics at a glance (1994)

B R A O U

## 11.8 ప్రభుత్వ ఆర్థిక సర్వే - 1993-94 (Govt. of India Economic Survey 1993-94)

పట్టిక 11.7 ప్రకారం సరళీకరణకు పూర్వం కంటే సరళీకరణ అనంతరం వ్యవసాయ రంగంలో (ఉత్పత్తిలో) కొంత మెరుగుదల ఏర్పడినట్లు తెలుస్తుంది. అయితే అన్ని ఉత్పత్తులలో ఇది సాధ్యపడలేదు. సరళీకరణ తొలిదశలలో (1991లో) సరళీకరణకు పూర్వం (1995-96) ఉన్నటువంటి వృద్ధిరేటు కంటే అత్యధికంగా ఉంది. ముఖ్యంగా ఆహార ధాన్యాల మొత్తం వృద్ధిరేటును గమనించినట్లయితే 1980-81లో 129.59 మిలియన్ టన్నులు ఉండగా 1985-86లో179.01మి.టన్నులుగా పెరగడం జరిగింది. ఇతరాలైన నూనె గింజలు, పంచదార మొదలైన వాటిలో కూడా గణనీయమైన పెరుగుదల కలిగింది. జనపనార ఉత్పత్తిలో సరళీకరణ అనంతరం వృద్ధిరేటు తగ్గుముఖం పట్టగా ప్రత్తి విషయంలో నెమ్మదిగా ఉన్నట్లు పై పట్టిక ద్వారా గమనించవచ్చు. కింది పట్టిక సరళీకరణ అనంతరం విదేశీ వర్తక పరిస్థితిని వివరిస్తుంది.

### పట్టిక-11.8 సరళీకరణ అనంతరం భారతదేశీ విదేశీ వర్తకం (1991-92 నుంచి 1994-95)

| క్రమసంఖ్య | సంవత్సరం ( మి.లలో) | ఎగుమతులు ( మి.లలో) | దిగుమతులు ( మి.లలో) | వర్తక సమతుల్యత |
|---|---|---|---|---|
| 1. | 1990-91 | 18,145 | 24,073 | 5,928 |
| 2. | 1991-92 | 17,866 | 19,411 | 1,545 |
| | | (1.5) | (19.4) | |
| 3. | 1992-93 | 16,537 | 21,882 | 3,345 |
| | | (3.7) | (12.7) | |
| 4. | 1993-94 | 22,173 | 3,212 | 1,039 |
| 5. | 1993-94 | 10,351 | 10.791 | 440 |
| | (ఏప్రిల్-సెప్టెంబర్) | | | |
| 6. | 1994-95 | 11,621 | 12,851 | 1,230 |
| | (ఏప్రిల్-సెప్టెంబర్) | (12.3) | (19.1) | |

నోటు: కుండలీకరణంలో గల సంఖ్యలు ముందు సంవత్సరంలోని పెరుగుదల లేదా తగ్గుదలను సూచిస్తాయి.

**Source : RBI, Bulletin, June 1994**

BRAOU

సరళీకరణ కారణంగా ఎగుమతి దిగుమతులలో గణనీయమైన మార్పు సంభవించినట్లు పై పట్టిక తెలుపుతుంది. 1990-91లో ()5,928 మి.ల వర్తక శేషం ఉండగా 1991-92లో 1,545 మి. డాలర్లకు తగ్గి, 1992-93కు 3,345 మిలియన్ డాలర్లకు పెరిగి తిరిగి 1993-94కు 1,039 మి. డాలర్లకు తగ్గింది. ఇదేకాలంలో (1993-94 ఏప్రిల్-సెప్టెంబర్) 440 మి.డాలర్లకు తగ్గుముఖం పట్టినట్లు తెలుస్తున్నది. అదేవిధంగా 1994-95 ఏప్రిల్-సెప్టెంబర్ల మధ్య తిరిగి 1,230 మి.డాలర్లకు పెరిగినట్లు అధికారిక గణాంక వివరాలు వెల్లడిస్తున్నాయి. అంటే సరళీకరణవల్ల మనదేశం నుంచి ఎగుమతులు పెరిగి దిగుమతులు తగ్గడంవల్ల వర్తక శేషంలో తగ్గుదల ఏర్పడిందని చెప్పవచ్చు.

### పట్టిక - 11.9 శ్రామికశక్తి, ఉద్యోగిత స్థాయి (మిలియన్లలో)

| సంఖ్య | సంవత్సరం | శ్రామికశక్తి | ఉద్యోగిత | నిరుద్యోగిత | నిరుద్యోగిత రేటు |
|---|---|---|---|---|---|
| 1. | 1990-91 | 356 | 345 | 11 | 3.1 |
| 2. | 1991-92 | 364 | 347 | 17 | 4.7 |
| 3. | 1992-93 | 372 | 353 | 19 | 5.1 |
| 4. | 1993-94 | 380 | 359 | 21 | 5.5 |

Source: Bhatta Charya, B.B. & Mitra, Arup. employment and Structural adjustment - A look at 1991 Census Data, EPW, Sept. 18, 1993

సరళీకరణవల్ల దేశంలో ఉద్యోగితాస్థాయి పెరగలేదు సరికదా నిరుద్యోగితలో పెరుగుదల ఏర్పడింది. కాబట్టి సరళీకరణను "ఉద్యోగితలేని వృద్ధి"గా పేర్కొనవచ్చు. సరళీకరణ మూలధన సాంద్రత పద్ధతులకు

దోహదం చేయడంవల్ల ఉద్యోగిత తగ్గింది. బి.బి. భట్టాచార్య () అరూప్ మిత్ర()ల ప్రకారం 1981-1991 జనాభా లెక్కలను తీసుకొని జనాభావృద్ధి రేటుకు ఆదాయవృద్ధిరేటుకు మధ్యగల వ్యత్యాసం అధికంగా ఉన్నదని పేర్కొన్నారు. అంటే ప్రాథమిక రంగంలో 0.74 ఉత్పత్తి రంగం 0.19, వర్తక వాణిజ్యం, 0.37, కమ్యూనికేషన్, స్టోరేజికి సంబంధించి కేవలం 0.34గా పేర్కొన్నారు. ఉద్యోగిత వ్యాకోచత్వాన్ని కేవలం 0.34గా పేర్కొన్నారు. ఉద్యోగిత వ్యాకోచత్వాన్ని పరిశీలించినట్లయితే సేవల రంగంలో 0.65, వ్యవస్థాపరమైన పనులలో 1.12గా ఉంది. వీరి ప్రకారం 1990-91లో 11 మిలియన్‌లుగా ఉన్నటువంటి నిరుద్యోగిత 1991-92నాటికి 17మిలియన్‌లు 1993-94నాటికి 21మిలియన్‌లకు పెరిగింది. అంటే 1990-91లో 3.1శాతం ఉన్నటువంటి నిరుద్యోగిత 1993-94కు 5.5 శాతం పెరిగిందన్నమాట. ఈ విషయాన్ని పట్టిక 11.9 వివరిస్తుంది.

## 11.9 ముగింపు

పై విషయాలను పరిశీలించినట్లయితే సరళీకరణంవల్ల అంతర్జాతీయ పోటీ మార్కెట్‌లో మనదేశ వస్తువులు నిలదొక్కుకోవడానికి వీలు కల్గినప్పటికీ దేశ ఆర్థిక, సాంఘిక పరిస్థితుల దృష్ట్యా పరిశీలించినట్లయితే వివిధ రంగాలపై దీని ప్రభావం కీలకమైందిగా ఉంది. కారణమేమంటే సరళీకరణకు పూర్వం దేశంలోని అధిక భాగం వనరులు శ్రమ సాంద్రత పద్ధతుల ద్వారా, తక్కువ మూలధనంతో వినియోగంలోనికి తీసుకోవడం వల్ల అధిక జనాభాకు ఉపాధి లభించింది. కానీ నూతన పద్ధతులు మూలధన సాంద్రమైనవి అయినందువల్ల కేవలం నైపుణ్యం అనుభవం కలిగిన వారికి మాత్రమే ఉపాధి అవకాశాలు లభించడం దీని ద్వారా నిరుద్యోగితలో పెరుగుదల ఏర్పడడం జరుగుతోంది. ప్రభుత్వ రంగంలో ఉద్యోగిత అవకాశాలు సన్నగిల్లాయి. ఈ విధానం మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు విరుద్ధం. నూతన పద్ధతుల ద్వారా ఆర్థికస్తోమత కేంద్రీకరణ కొద్దిమంది చేతుల్లోనే ఉంటుంది. కాబట్టి వీటిని అరికట్టే విధంగా విధానాలను రూపొందించాలి. అందుకు సరళీకరణలో సవరణలు చేబట్టవలసిన ఆవశ్యకత ఉంది. లేనట్లయితే దేశంలో నిరుద్యోగిత పెరిగి ఆర్థికాభ్యున్నతికి ఆటంకం ఏర్పడుతుంది. కాబట్టి ప్రభుత్వం కేవలం ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంపొందించడంపైనే దృష్టిని సారించక ప్రజాసంక్షేమం దృష్ట్యా దేశ ఆర్థికాభివృద్ధి దృష్ట్యా తగిన చర్యలు తీసుకొంటుందని ఆశిద్దాం.

B R A O U

## 11.10 నమూనా పరీక్షా ప్రశ్నలు

### కింది ప్రశ్నలకు జవాబులు రాయండి

1. భారతదేశంలో విదేశీ పెట్టుబడులు అవసరమా? లేదా? ఇటీవలి కాలంలో ఈ పెట్టుబడుల వల్ల కలిగిన ప్రయోజనాలేమిటి? వివరించండి.

2. మనదేశంలో ఆర్థికస్తోమత కొద్దిమందిచేతుల్లోనే కేంద్రీకృతమై ఉంది. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టింది? సంక్షిప్తంగా రాయండి.

3. మనదేశ ఆర్థికాభివృద్ధిలో ప్రయివేటు రంగం పాత్రను విశదీకరించండి.

4. ఆర్థిక సరళీకరణ మనదేశ ఆర్థికాభివృద్ధి పైన ఎటువంటి ప్రభావాన్ని చూపిందో వివరిస్తూ దీనిపై మీ అభిప్రాయాన్ని తెలపండి.

## 11.11 చదవదగిన పుస్తకాలు


1. Ruddar Dutt (1994) - "New Economic Policy" - A Review, The Indian Journal of Labour Economics, Vol. 37
2. Bimal Jalan - "India's Economic Crises" - The Way ahead. Oxford Unviersity Press, New Delhi
3. T.S. Papola - P.P. Gosh and Alakh N. Sharma (1993) - Labour Employment and Industrial Relations in India. B.R. Publishing Corporation, Delhi
4. A.N. Agarwal - Indian Economy-Problems of Development and Planning 21st Edition.
5. Misra & Puri - Indian Economy, Himalaya Publishing House.
6. Ishwar C Dhingra - Indian Economy



రచయిత

ఆచార్య ఎన్. నారాయణ


BRAOU

# భాగం - 12 : చిన్న తరహా పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు - ఆర్థికాభివృద్ధి

విషయ క్రమం

12.0 లక్ష్యాలు

12.1 పరిచయం

12.2 చిన్న తరహా పరిశ్రమలు - నిర్వచనం

12.3 ఆర్థికాభివృద్ధిలో చిన్నతరహా పరిశ్రమలపాత్ర

12.4 చిన్న తరహా పరిశ్రమలలో ఉద్యోగిత, ఉత్పత్తి

12.5 ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమలు

12.6 పారిశ్రామిక వ్యాధి గ్రస్తత - కారణాలు నివారణోపాయలు

12.7 ముగింపు

12.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

12.9 చదవదగిన పుస్తకాలు

12.10 భావనలు

12.11 పదకోశం

B R A O U

## 12.0 లక్ష్యాలు

భారత దేశ ఆర్థికవ్యవస్థ యొక్క ముఖ్య లక్షణం మూలధనం కొరత. శ్రామికుల సప్లయ్‌తో పోల్చిచూస్తే మూలధనం సప్లయ్ చాలా తక్కువ. త్వరిత గతిన పారిశ్రామికీకరణ జరగాలంటే శ్రమ సాంద్రత సాపేక్షంగా అధికంగా ఉండే చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి జరగాలి. చిన్న తరహా పరిశ్రమలపాత్ర, వాటి అభివృద్ధి, తత్సంబంధ అంశాలను అధ్యయనం చేయడం ఈభాగం ముఖ్య లక్ష్యం.

వికేంద్రీకృత రంగం (decentralised sector) లోని గ్రామీణ కుటీర పరిశ్రమల గురించి తెలుసుకోవడం ఈ భాగం మరో లక్ష్యం.పారిశ్రామిక రుగ్మత (Industrial Sickness) ను, ఆ రుగ్మతకు కారణాలను, నివారణోపాయలను తెలుసుకోవడం ఈ భాగం మూడో లక్ష్యం. చిన్న తరహా గ్రామీణ కుటీర పరిశ్రమల గురించి, ఆర్థికాభివృద్ధిలో వాటి పాత్రను గురించి, పారిశ్రామిక రుగ్మతకు సంబంధించిన వివిధ అంశాలను గురించి చెప్పడం ఈ భాగం ముఖ్య ఉద్దేశం.

## 12.1 పరిచయం

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నుంచి భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చిన్న తరహా పరిశ్రమలు శీఘ్రంగా అభివృద్ధి చెందనారంభించాయి. 1948, 1956 పారిశ్రామిక విధాన తీర్మానాలు చిన్న పరిశ్రమల రంగానికి ఆర్థిక ప్రాముఖ్యత ఇవ్వడం జరిగింది. తక్కువ మూలధనంతో అధిక ఉద్యోగితను కల్పించడాన్ని సాధ్యంచేసే చిన్న పరిశ్రమల అభివృద్ధికి ఆ తీర్మానాలు ప్రాధాన్యత నిచ్చాయి. 1977 పారిశ్రామిక విధాన ప్రకటన **(Industrial Policy Statement 1977)** చిన్న తరహా పారిశ్రామికాభివృద్ధికి అధిక ప్రాధాన్యమిచ్చింది. ఈ విధంగా ప్రణాళికాబద్ధ ఆర్థికాభివృద్ధి ప్రారంభమైనప్పటి నుంచి భారతదేశంలో చిన్నతరహా పారిశ్రామిక రంగానికి అధికప్రాధాన్యం ఇవ్వడం జరుగుతోంది. పారిశ్రామిక విధానాలలో చిన్నతరహా పరిశ్రమలకే కాకుండా గ్రామీణ కుటీర పరిశ్రమలకు కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఈ భాగంలో ఈ పరిశ్రమల గురించి వివరంగా అధ్యయనం చేస్తాం.

## 12.2 చిన్న తరహా పరిశ్రమలు - నిర్వచనం

స్వాతంత్ర్యం వచ్చిన తరవాతి కాలంలో చిన్నతరహా పరిశ్రమలరంగం త్వరితగతిని అభివృద్ధి చెందుతూ వస్తోంది. 1948, 1956 పారిశ్రామిక విధాన తీర్మానాలు రెండూకూడా ఉద్యోగిత అధికం చేసేవి గాను, తక్కువ మూలధన అవసరం కలవిగాను అయిన చిన్నతరహా పరిశ్రమలకు ప్రత్యేకమైన ప్రాముఖ్యత గల పాత్రను ఇవ్వడం జరిగింది. అలానే 1977 పారిశ్రామిక విధాన ప్రకటన కూడా చిన్నతరహా పరిశ్రమల ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది. ప్రారంభంలో చిన్నతరహా పరిశ్రమలను రెండు వర్గాలుగా ప్రభుత్వం విభజించింది. విద్యుచ్ఛక్తి వాడుతూ, 50 కంటె తక్కువ మందికి ఉద్యోగితనిచ్చే సంస్థలు ఒకవర్గం. రెండోవర్గంలోకి వచ్చేవి విద్యుచ్ఛక్తి వాడుతూ, నూరుకంటె తక్కువ మందికి ఉద్యోగిత నిచ్చే సంస్థలు. వ్యవస్థాపన, నిర్వహణ అంశాల ఆధారంగా చిన్న తరహా పరిశ్రమల నిర్వచనం కష్టమే. అయితే చిన్న తరహా పరిశ్రమల వ్యవస్థాపన వ్యక్తిగతం అయితే, పెద్ద పరిశ్రమల వ్యవస్థాపన, నిర్వహణ అందుకు భిన్నంగా అవ్యక్తిగతం **(impersonal)** గా ఉంటుందన్నది ఒక ముఖ్యఅంశం. అంటే ఒక వ్యక్తి లేదా ఇద్దరు ముగ్గురి యాజమాన్యం, నిర్వహణలు ఉండేవి చిన్న తరహా పరిశ్రమలుగా గుర్తించవచ్చు. అయితే కొన్ని పెద్ద పరిశ్రమల యాజమాన్యం, నిర్వహణ విషయంలో కూడా ఇటువంటి యాజమాన్యం ఎదురవ వచ్చు. అంటే వ్యవస్థాపన, నిర్వహణ, యాజమాన్యం ఆధారంగా చిన్న తరహా పరిశ్రమలను నిర్వచించడం కష్టమే. ఈ లక్షణాలు సుస్పష్టమైన వర్గీకరణకు ఆధారాన్ని **(Basis)** ఇవ్వవు. ఈ కారణంగా చిన్న తరహా పరిశ్రమల అధికారిక నిర్వచనానికి **(Official Definition)** ఆధారంగా పెట్టుబడి పరిమాణం ఉపయోగించబడుతోంది. దేశంలో ఆర్థికాభివృద్ధి కొనసాగుతున్న కొద్దీ చిన్న తరహా పరిశ్రమలను నిర్ధారించే ఈ పెట్టుబడి లక్షణం **(investment criterion)** మారుతూ వచ్చింది. మొదట్లో చిన్న తరహా పారిశ్రామిక సంస్థ ఈదిగువ విధంగా నిర్వచించబడింది.

స్థిర మూలధన పెట్టుబడి **(fixed capital investment)** రూ 7.5 లక్షలకంటె తక్కువైన సంస్థలన్నీ చిన్న తరహా సంస్థలు. ఆ పెట్టుబడి రూ.10 లక్షల కంటె తక్కువైనవి అనుబంధ **(ancillaries)** సంస్థలు అన్నది

BRAOU

ఆధికారిక నిర్వచనం. ఈ నిర్వచనాలలో పెట్టుబడి అంటే స్థిరాస్తుల (కర్మాగారం, యంత్రాలు) పై పెట్టుబడి (investment on plant and machinary) అని అర్థం. 1975 సంవత్సరంలో పెట్టుబడి పరిమితిని చిన్న తరహా సంస్థల విషయంలో రూ.10 లక్షలకు, అనుబంధ సంస్థల విషయంలో రూ.15 లక్షలకు పెంచడం జరిగింది. తరవాత 1980 పారిశ్రామిక విధాన ప్రకటనలో చిన్న తరహా పరిశ్రమలకు సంబంధించి పెట్టుబడి పరిమితిని రూ.15 లక్షలకు, అనుబంధ సంస్థలకు సంబంధించి పెట్టుబడి పరిమితిని రూ.20 లక్షలకు పెంచడం జరిగింది. అదేతీర్మానంలో అతిచిన్న సంస్థల (tiny units) పెట్టుబడి పరిమితిని రూ. 1 లక్ష నుంచి రూ. 2 లక్షలకు పెంచడం జరిగింది. మార్చి 1985 లో పెట్టుబడి పరిమితులను తిరిగి పెంచడం జరిగింది. చిన్న తరహా పారిశ్రామిక సంస్థలకు సంబంధించి పరిమితిని రూ. 20 లక్షల నుండి రూ. 35 లక్షలకు, అనుబంధ సంస్థలకు సంబంధించి పెట్టుబడి పరిమితిని రూ. 25 లక్షల నుంచి రూ. 45 లక్షలకు పెంచడం జరిగింది. 1990 పారిశ్రామిక విధాన ప్రకటనలో పెట్టుబడి పరిమితులను తిరిగి పెంచడం జరిగింది. చిన్నతరహా పారిశ్రామిక సంస్థల విషయంలో ఈ పెట్టుబడి పరిమితి రూ. 60 లక్షలు గాను, అనుబంధ సంస్థల విషయంలో రూ.75 లక్షలుగాను అతి చిన్న సంస్థల విషయంలో రూ. 5 లక్షలు గాను 1990 ప్రకటనలో చెప్పడం జరిగింది.

కాలానుగుణంగా ఆర్థికాభివృద్ధి కారణంగా పైన చెప్పిన విధంగా చిన్నతరహా పారిశ్రామిక సంస్థల ఆధికారిక నిర్వచనం మార్పు చేయబడుతూ వచ్చింది. 1990 పారిశ్రామిక ప్రకటనలో 30 శాతం ఉత్పత్తిని ఎగుమతి చేసే చిన్నతరహా సంస్థల పెట్టుబడి పరిమితిని రూ. 75 లక్షలకు పెంచడం జరిగింది. 50 శాతం అంతకు మించి ఉత్పత్తిని ఇతర పరిశ్రమలకు విక్రయించే సంస్థలను అనుబంధ సంస్థలుగా నిర్వచించడం జరిగింది.

BRAOU

చిన్నతరహా పరిశ్రమల నిర్వచన అంశాన్ని ముగించే ముందు చిన్నతరహా పరిశ్రమల వర్గీకరణ గురించి తెలుసుకుందాం. సాధారణ వర్గీకరణ ప్రకారం చిన్నతరహా పరిశ్రమలను సాంప్రదాయిక (traditional) చిన్నతరహా పరిశ్రమలు, ఆధునిక (modern) చిన్నతరహా పరిశ్రమలుగా విభజించడం జరిగింది. సాంప్రదాయిక చిన్నతరహా పరిశ్రమలకు చెందినవి - ఖాదీ, చేనేత, గ్రామీణ పరిశ్రమలు, చేతి పనులు (handicrafts), పట్టు తయారీ (Sericulture), తాళ్ళు అల్లిక (coir) మొదలైనవి. ఆధునిక చిన్నతరహా పరిశ్రమలు సరళమైన చిన్న వస్తువుల నుంచి జటిలమైన అత్యాధునిక వస్తువుల వరకూ చాలా రకాలైన వస్తువులను ఉత్పత్తి చేస్తున్నాయి. టెలివిజన్‌లు, ఎలక్ట్రానిక్ నియంత్రణ సిస్టములు (electronic control systems), వివిధ ఇంజనీరింగ్ వస్తువులు ఇందుకు ఉదాహరణలు. పెద్ద పరిశ్రమలకు అనుబంధ (ancillary) పరిశ్రమలు కూడా ఈ ఆధునిక చిన్నతరహా పరిశ్రమల కిందికే వస్తాయి. సాంప్రదాయిక చిన్నతరహా పరిశ్రమలు శ్రమ సాంద్రత ఉత్పత్తి పద్ధతుల (labour intensive production methods) ను ఉపయోగిస్తే, ఆధునిక చిన్నతరహా పరిశ్రమలు అత్యధిక ఆధునిక (sophisticated) యంత్రాలను ఉపయోగిస్తున్నాయి. ఉద్యోగితను కలగజేయడంలో సాంప్రదాయిక చిన్న పరిశ్రమలు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. ఉత్పత్తి పరిమాణంలో ఆధునిక చిన్నతరహా పరిశ్రమలకు ప్రాముఖ్యం ఎక్కువ. ఉదాహరణకు 1979-80 లో సాంప్రదాయిక చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తి విలువ మొత్తం చిన్నతరహా రంగం ఉత్పత్తిలో 13 శాతం మాత్రమే, కాని ఉద్యోగితలో ఈ పరిశ్రమల శాతం 56. 1979-80 లలో ఈ పరిశ్రమల ఉత్పత్తి విలువ రూ. 4420 కోట్లు, ఉద్యోగిత

133 లక్షల పనివారలు అంటే పనివారి సగటు ఉత్పాదితం రూ. 3300. ఆధునిక చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తి విలువ అదే సంవత్సరంలో మొత్తం చిన్న పరిశ్రమల రంగం ఉత్పత్తిలో 74శాతం, ఉద్యోగితలో 33 శాతం. 1979-80 లో ఆధునిక రంగం ఉత్పత్తి విలువ రూ. 24885 కోట్లు కాగా, ఉద్యోగిత 78 లక్షల పనివారలు. ఈ పరిశ్రమలలో పనివారి సగటు ఉత్పాదితం రూ. 31900 అంటే ఆధునిక చిన్నపరిశ్రమలలో శ్రమ ఉత్పాదకత (labour productivity) సాంప్రదాయిక పరిశ్రమలు పాక్షిక కాల ఉపాధి (part time employment) లేదా సబ్సిడరీ (subsidary) ఉపాధిని మాత్రమే ఇస్తాయని గమనించాలి. ఈ కారణంగా ఆర్థికాభివృద్ధికి, ఉపాధికల్పనకు ఆధునిక చిన్నతరహా పరిశ్రమల వృద్ధికి కృషి జరగాలి.

## 12.3 ఆర్థికాభివృద్ధిలో చిన్నతరహా పరిశ్రమల పాత్ర

భారత దేశం వంటి వర్ధమాన దేశాలలో సత్వర ఆర్థికాభివృద్ధిలో చిన్నతరహా పరిశ్రమలు ప్రముఖ పాత్ర వహిస్తాయనడంలో సందేహం లేదు. ఈ దేశాలలో శ్రామికుల సంఖ్య అధికం, మూలధనం అందుబాటు తక్కువ మేరకు మాత్రమే. ఈ దేశాల ఆర్థికాభివృద్ధిలో శ్రమ సాంద్ర పద్ధతులకు (labour intersive methods) ఉత్పత్తిలో ప్రాధాన్యమివ్వాల్సి ఉంటుంది. మూలధనాన్ని పొదుపు చేసే (capital - saving) ఉత్పత్తి పద్ధతులను విస్తారంగా ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ ప్రాథమిక అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని చిన్న తరహా పరిశ్రమల పాత్రను అర్థం చేసుకోవాల్సి ఉంది.

పారిశ్రామిక విధాన తీర్మానం 1956 లో చిన్నతరహా పరిశ్రమల ప్రాముఖ్యాన్ని ఈ దిగువ విధంగా చెప్పడం జరిగింది:

పెద్ద ఎత్తున ఉపాధి కల్పించడంలో ఈ పరిశ్రమలు ఉపయోగ పడతాయి. న్యాయబద్ధమైన ఆదాయ పంపిణీ (equitable distribution of income) ని సాధించడానికి ఈ పరిశ్రమలు దోహద కారులవుతాయి. వనరులను సమీకరించడంలో ఈ పరిశ్రమలు ఉపయోగపడతాయి. దేశంలోని అన్ని ప్రాంతీయ విభేదాలను తగ్గించడం సాధ్యపడుతుంది. పారిశ్రామిక విధాన తీర్మానం 1956, చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి ఈ దిగువ నాలుగు వాదాల్ని విశదీకరించింది:

### 1. ఉద్యోగిత వాదం (Employment arguement)

ఈ వాదనను వక్కాణిస్తూ కార్వే కమిటీ (Karve committee) ఇట్లా చెప్పింది: 'స్వీయ ఉపాధి సూత్రాని (self-employment principle)కి, విజయవంతమైన ప్రజాస్వామ్యంలో స్వీయ ఆధిపత్యానికి (self-government) ఉండే ప్రాధాన్యత ఉంది. 'చిన్నతరహా పరిశ్రమలు శ్రమ సాంద్ర పద్ధతుల (labour-intensive methods) ను ఉపయోగిస్తాయి కాబట్టి యూనిట్ మూలధనానికి అవి అధిక ఉపాధిని కల్పించగలవు. అలానే నిర్వహణ ఓవర్ హెడ్స్ (overheads) లో ఆదాలను సాధించడానికి చిన్నతరహా పరిశ్రమలకు సాధ్యమవుతుంది. తక్కువ మూలధనంతో ఎక్కువ ఉపాధిని కల్పించ గలితే చిన్నతరహా పరిశ్రమలకు అధిక ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంటుందని ఈ వాదన సారాంశం.

BRAOU

### 2. ఆర్థిక న్యాయ వాదం (Equity arguement)

అధిక సంఖ్యలో చిన్నపరిశ్రమల అభివృద్ధిని సాధించడం ద్వారా ఆదాయ పంపిణీలో అసమానతలు తగ్గుతాయన్నది ఈ వాదన సారాంశం. పెద్ద తరహా పరిశ్రమలు అసమానతలను పెంచేవి అయితే చిన్న పరిశ్రమలు అందుకు భిన్నంగా అసమానతలను తగ్గించడానికి దోహదకారులవుతాయి. అంతే కాకుండా చిన్నతరహా పరిశ్రమలలో పని వాళ్ళకు యజమాన్లకు మధ్య సత్సంబంధాలు, సంస్థలలో స్నేహ పూరిత వాతావరణం నెలకొనడానికి అవకాశమెక్కువ.

### 3. గుప్తంగా ఉండే వనరుల వాదం (latent resources arguement)

చిన్నతరహా పరిశ్రమలు నిరుపయోగంగా గుప్తంగా ఉండే వనరులను ఉపయోగంలోకి తీసుకురావడంలో అత్యంత ప్రముఖ పాత్ర వహిస్తాయన్నది ఈ వాదన సారాంశం. ఉద్యమిత్వం అభివృద్ధికిసానుకూలవాతావరణం అవసరం. చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి అటువంటి వాతావరణాన్ని సృష్టించడంలో సహకరిస్తాయి. ఉద్యమిత్వం అభివృద్ధి, వృధాగా పడి ఉన్న వనరులను సమీకరించడంలోను చిన్నతరహా పరిశ్రమలు ప్రముఖ పాత్ర వహిస్తాయి.

### 4. వికేంద్రీకరణ వాదం (The Decentralisation arguement)

పారిశ్రామిక ప్రాంతీయ వికేంద్రీకరణలో చిన్నతరహా పరిశ్రమల్లాగా కొన్ని కేంద్రాలలో మాత్రమే కేంద్రీకరింపబడకుండా పారిశ్రామికీకరణతో పాటు వికేంద్రీకరణ లక్ష్యాన్ని కూడా సాధించడంలో చిన్నతరహా పరిశ్రమలు తోడ్పడతాయి. పరిశ్రమల వికేంద్రీకరణ స్థానిక వనరుల ఉపయోగాన్ని ప్రోత్సహిస్తుంది. పెద్ద నగరాలలో రద్దీ (Congestion) సమస్యలను నిరోధించడానికి చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి తోడ్పడుతుంది.

పెద్ద తరహా పరిశ్రమలతో పాటు శ్రమసప్లయ్ అధికంగా ఉండే భారతదేశం వంటి దేశాలలో చిన్నతరహా పరిశ్రమలను భారీ ఎత్తున అభివృద్ధి పరచాలి. దీర్ఘకాలంలో స్వశక్తి మీద ఆధారపడేటట్లుగా, స్వల్ప కాలంలో చిన్నతరహా పరిశ్రమలను వివిధ విధానాల ద్వారాప్రభుత్వం ప్రోత్సహించాల్సి ఉంటుంది.

## 12.4 చిన్నతరహా పరిశ్రమలలో ఉద్యోగిత ఉత్పత్తి

స్వాతంత్ర్యం వచ్చిన తరవాతి కాలంలో చిన్నతరహా పరిశ్రమలు త్వరితగతిని అభివృద్ధి చెందాయి. పట్టిక 12.1లో చిన్నతరహా రంగానికి సంబంధించిన కీలక గణాంకాలు (key data) ఇవ్వడమైంది. చిన్నతరహా యూనిట్ల సంఖ్య 1973-74 లో 4.16 లక్షలైతే, 1994-95 సంవత్సరానికి అవి 25,71 లక్షలకు పెరిగాయి. అంటే 1971-74-1991-95 కాలంలో చిన్నతరహా సంస్థలు సుమారుగా సంఖ్యలో ఆరు రెట్లు పెరిగాయి. చిన్నతరహా పరిశ్రమలు కల్పించిన ఉద్యోగిత 1973-74 లో 39.7 లక్షల పని వారలైతే, 1994-95 సంవత్సరానికి ఈ సంఖ్య 146.6 లక్షల కు పెరిగింది. అంటే 1973-74 1994-95 కాలంలో ఉద్యోగిత సుమారు 4 రెట్లు పెరిగింది. ఇంక చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తిలో పెరుగుదలను పరిశీలిస్తే 1973-74 లో ఉత్పత్తి విలువ రూ 7200 కోట్లయితే, 1994-95 కాలానికి ఉత్పత్తి విలువ రూ. 293031 కోట్లు చిన్నతరహా రంగం ఉత్పత్తి విలువ 1973-74, 1994-95 కాలంలో సుమారు 30 రెట్లు పెరిగింది.

## పట్టిక - 12.1 చిన్నతరహా పరిశ్రమల రంగము గణాంకాలు 1973-74 - 94-95

| | యూనిట్ల సంఖ్య (లక్షలలో) | | ఉద్యోగాలు (లక్షలలో) | పెట్టుబడి (కోట్లలో) | ఉత్పత్తి (కోట్లలో) | ఎగుమతులు దేశ ఎగుమతులలో (శాతంలో) |
|---|---|---|---|---|---|---|
| 1973-74 | 4.16 | 39.7 | 2,296 | 7,200 | 3,93 | 15.6 |
| 1974-75 | 4.98 | 40.4 | 2.697 | 9,200 | 541 | 16.3 |
| 1975-76 | 5.46 | 45.9 | 3,204 | 11,000 | 532 | 13.2 |
| 1976-77 | 5.92 | 49.8 | 3,553 | 12,400 | 766 | 14.9 |
| 1977-78 | 6.70 | 54.0 | 3,959 | 14,300 | 845 | 15.6 |
| 1978-79 | 7.34 | 63.8 | 4,431 | 15,790 | 1,069 | 18.7 |
| 1979-80 | 8.05 | 67.0 | 5,540 | 21,635 | 1,226 | 19.1 |
| 1980-81 | 8.74 | 71.0 | 5,850 | 28,060 | 1,643 | 24.5 |
| 1981-82 | 9.62 | 75.0 | 6,280 | 32,600 | 2,071 | 26.5 |
| 1982-83 | 10.59 | 79.0 | 6,800 | 35,000 | 2,045 | 23.2 |
| 1983-84 | 11.55 | 84.2 | 7,360 | 41,620 | 2,164 | 22.1 |
| 1984-85 | 12.40 | 90.0 | 8,380 | 50.520 | 2,553 | 21.7 |
| 1985-86 | 12.53 | 96.0 | 9,585 | 61.228 | 2,785 | 25.6 |
| 1986-87 | 14.62 | 101.4 | 10,881 | 72,250 | 3,631 | 29.2 |
| 1987-88 | 15.83 | 107.0 | 12,610 | 87,300 | 4,373 | 27.9 |
| 1988-89 | 17.12 | 113.0 | 15,229 | 106,400 | 5,490 | 27.1 |
| 1989-90 | 18.23 | 119.6 | 18,196 | 132,320 | 7,626 | 27.5 |
| 1990-91 | 19.48 | 125.3 | | 155,340 | 9,664 | 29.7 |
| 1991-92 | 20.82 | 129.8 | | 178,699 | 13,883 | 31.5 |
| 1992-93 | 22.35 | 134.1 | | 209,300 | 17,785 | 33.1 |
| 1993-94 | 23.84 | 139.4 | | 241,648 | 25,301 | 36.3 |
| 1994-95 | 25.71 | 146.6 | | 293,031 | | |
| CARG (%) : | | | | | | |
| 1973-74 to 1980-81 | 11.2 | 8.7 | 14.3 | 21.4 | 22.7 | |
| 1980-81 to 1990-91 | 8.3 | 5.8 | | 18.7 | 19.4 | |
| 1990-91 to 1994-95 | 7.2 | 4.0 | | 17.2 | 37.8 | |

BRAOU

### పట్టిక - 12 .2 ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు : ముఖ్యగణాంకాలు

| రాష్ట్రాల పేర్లు | ఉద్యోగిత (లక్షలో) | | ఉత్పత్తి (లక్షలో) | | అమ్మకాలు (లక్షలో) | | గ్రామీణ (లక్షలో) | |
|---|---|---|---|---|---|---|---|---|
| | 1982-83 | 1992-93 | 1982-83 | 1992-93 | 1982-83 | 1992-93 | 1982-83 | 1992-93 |
| ఆంధ్రప్రదేశ్ | 3.40 | 3.34 | 4,681 | 16,222 | 5,346 | 17,173 | 1,729 | 6,305 |
| అరుణాచల్ ప్రదేశ్ | | | 0.49 | 1.38 | 0.57 | 3.39 | 0.39 | 0.35 |
| అస్సామ్ | 0.76 | 1.02 | 548 | 2,251 | 525 | 2,342 | 126 | 843 |
| బిహార్ | 2.88 | 3.59 | 5,515 | 13,858 | 5,470 | 14,197 | 1,277 | 3,989 |
| ఢిల్లీ | 0.07 | 0.18 | | 1,730 | 3,162 | | 63 | 839 |
| గోవా | | 0.05 | | 474 | | 532 | | 155 |
| గుజరాత్ | 1.24 | 0.91 | 4,917 | 10,358 | 4,122 | 9,779 | 1,181 | 2,945 |
| హర్యాణ | 0.64 | 0.84 | 2,663 | 6,420 | 2,512 | 6,841 | 664 | 1,641 |
| హిమాచల్ ప్రదేశ్ | 0.47 | 0.60 | 1,180 | 4,495 | 1,394 | 5,229 | 334 | 1,642 |
| జమ్ము, కాశ్మీరు | 0.41 | 0.82 | 1,251 | 5,830 | 1,158 | 6,351 | 316 | 2,246 |
| కర్నాటక్ | 1.17 | 1.74 | 4,997 | 14,572 | 4,397 | 14,992 | 960 | 3,202 |
| మధ్యప్రదేశ్ | 0.70 | 0.92 | 1,440 | 8,055 | 1,848 | 8,754 | 463 | 2,896 |
| మహారాష్ట్ర | 1.98 | 4.62 | 7,972 | 46,847 | 9,785 | 58,735 | 2,141 | 14,205 |
| మణిపూర్ | 0.13 | 0.38 | 542 | 2,224 | 549 | 2,379 | 71 | 684 |
| మేఘలయ్ | 0.03 | 0.10 | 63 | 740 | 77 | 906 | 30 | 517 |
| మిజోరమ్ | | 0.60 | 0 | 689 | | 683 | | 327 |
| నాగాల్యాండ్ | 0.02 | 0.05 | 19 | 315 | 38 | 359 | 12 | 176 |
| ఒరిస్సా | 0.89 | 1.63 | 1,012 | 3,657 | 975 | 3,928 | 304 | 1,855 |
| పంజాబ్ | 1.00 | 1.53 | 2,950 | 11,554 | 3.049 | 13,104 | 824 | 3,674 |
| రాజస్థాన్ | 2.28 | 3.91 | 5,498 | 21,268 | 5,676 | 25,870 | 1,539 | 8,855 |
| సిక్కిమ్ | | 0.60 | 8 | 228 | 9 | 228 | 5 | 58 |
| తమిల్‌నాడు | 5.82 | 9.98 | 11,611 | 42,008 | 11,672 | 42,901 | 3,993 | 17,390 |
| త్రిపుర | 0.19 | 0.41 | 540 | 1,768 | 574 | 2,152 | 133 | 740 |
| ఉత్తర్ ప్రదేశ్ | 7.19 | 10.73 | 13,261 | 49,372 | 14,452 | 56,663 | 3,657 | 1[illegible]336 |
| పశ్చిమ బెంగాళ్ | 1.39 | 2.95 | 2,020 | 11,896 | 1,414 | 10,736 | 664 | 4,262 |
| అండమాన్ | | | | 115 | | 137 | | 55 |
| చండిఘర్ | | 0.01 | 176 | 452 | 183 | 515 | 19 | 98 |
| దాద్రా నగర్ వెలీ | | | | 1 | | 3 | | |
| డామన్, డై | | | | | | | 8 | |
| పాండిచేర్రి | | 0.04 | | 365 | | 389 | 8 | 148 |
| ALL-INDIA | 34.33 | 52.45 | 76,306 | 287,693 | 78,360 | 319,726 | 21,960 | 101,363 |

చిన్నతరహా పరిశ్రమలు విలువైన విదేశీ మారకద్రవ్య ఆర్జనలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. భారతదేశ ఎగుమతులలో చిన్నతరహా పరిశ్రమ ఉత్పత్తులు చెప్పుకోతగినంతమేరకు చోటు చేసుకుంటున్నాయి. 1973-74 సంవత్సరంలో చిన్న పారిశ్రామిక రంగం ఎగుమతుల విలువ రూ. 393 కోట్లు. దేశపు మొత్తం ఎగుమతులలో చిన్నతరహా రంగం ఎగుమతులు 1973-74 లో 15.6 శాతం. 1993-94 సంవత్సరంలో చిన్నతరహా రంగపు ఎగుమతులు విలువ రూ. 25.301 కోట్లు. ఈ సంవత్సరంలో మొత్తం దేశపు ఎగుమతులలో చిన్నతరహా రంగపు ఎగుమతులు 36.3 శాతం - ఉద్యోగిత, ఉత్పత్తులకు సంబంధించే కాకుండా ఎగుమతులలో కూడా చిన్నతరహా పరిశ్రమల రంగం ప్రముఖ పాత్ర వహిస్తోంది.

## 12.5 ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమలు

అనాదిగా భారత దేశంలో గ్రామీణ పరిశ్రమలు ప్రముఖ పాత్ర వహిస్తూ వచ్చాయి. పారిశ్రామిక విప్లవం కారణంగా ఈ పరిశ్రమలు బాగా దెబ్బతిన్నప్పటికీ, స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ప్రభుత్వం ఈ పరిశ్రమల అభివృద్ధికి అనుకూల విధానాలను రూపొందించి అమలు చేస్తూ వస్తోంది. పట్టికలో ఇందుకు సంబంధించిన గణాంకాలు ఈ పరిశ్రమల ప్రాముఖ్యతను వివరించేందుకు ఉపయోగపడతాయి. 1992-93 సంవత్సరంలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు 3.34 లక్షల మందికి ఉపాధి అందించాయి. అదే సంవత్సరంలో ఈ పరిశ్రమల ఉత్పత్తి విలువ రూ. 162.2 కోట్లు. ఈ పరిశ్రమల ఆర్జనలు ఆ సంవత్సరంలో రూ. 63.5 కోట్లు

ఎనిమిదో పంచవర్ష ప్రణాళిక (1992-97) లో చిన్నతరహా, గ్రామీణ పరిశ్రమలకు అధిక ప్రాధాన్యంఇవ్వడం జరిగింది. పట్టికలో ఇందు సంబంధించిన గణాంకాలు ఉన్నాయి. ఆధునిక చిన్న తరహా రంగంలో ఉద్యోగిత ప్రణాళికా కాలంలో 175 లక్షల నుంచి 225.5 లక్షలకు ఎక్కువ చేయాలన్నది ప్రణాళికా లక్ష్యం (plan target). ఉత్పత్తి విలువను రూ. 174 378 కోట్ల నుంచి రూ. 253 343 కోట్లకు పెంచాలన్నది ప్రణాళికా లక్ష్యం. ఎగుమతులను రూ. 20200కోట్లకు పెంచాలన్నది ఈ పరిశ్రమలకు సంబంధించి మరొక లక్ష్యం.

సాంప్రదాయిక పరిశ్రమల (పట్టికలో ఈ పరిశ్రమల గరించిన వివరాలు ఇవ్వబడ్డాయి) కు సంబంధించి ఉత్పత్తి లక్ష్యం రూ. 41432 కోట్లు, ఉద్యోగిత లక్ష్యం 328.24 లక్షల వ్యక్తులు. ఎగుమతి లక్ష్యం రూ. 30015 కోట్లు.

## 12.6 పారిశ్రామిక వ్యాధిగ్రస్తత - కారణాలు, నివారణోపాయాలు (industrial sickness - causes and remedies)

BRAOU

గత పది సంవత్సరాలలో పారిశ్రామిక వ్యాధిగ్రస్తత పెరుగుతూవస్తోంది. సాంప్రదాయిక పరిశ్రమలైన (traditional industries)నూలు వస్త్ర పరిశ్రమ, జనపనార పరిశ్రమ, పంచదార పరిశ్రమ వాటి విషయంలోనే కాకుండా ఈ వ్యాధిగ్రస్తత ముఖ్యమైన ఇతర పరిశ్రమల్లో కూడా కనిపిస్తోంది. ఇంజనీరింగ్, రసాయనాలు, రబ్బరు, విద్యుచ్ఛక్తి, కాగితం వంటి పరిశ్రమలలో కూడా ఈ వ్యాధి గ్రస్తత చోటు చేసుకుంటోంది. ఈ వ్యాధిగ్రస్తత గురించిన గణాంకాలను పట్టిక 4లో ఇవ్వడం జరిగింది. పెరుగుతున్న వ్యాధిగ్రస్తత పారిశ్రామికరంగం ఎదుర్కొంటున్న ముఖ్య సమస్య అయింది. ఫైనాన్స్ సంస్థల రుణయోగ్య ద్రవ్య నిధులు (loanable funds) ఈ వ్యాధిగ్రస్త పరిశ్రమలలో చిక్కుకు పోయి ఉండడం కారణంగా వనరులు వృధా అవడానికే కాకుండా, ఆరోగ్యకరమైన పారిశ్రామిక వ్యాధిగ్రస్తత కారణాలను అందుకు అవసరమైన నివారణోపాయలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం. 1985 వ్యాధిగ్రస్త పారిశ్రామిక కంపెనీల చట్టం (Sick Industrial Companies Act, 1985) ప్రకారం వ్యాధిగ్రస్త యూనిట్ ఈ దిగువ విధంగా నిర్వచించబడింది: సంచయన నష్టాలు (accumulated loans) గత అయిదేళ్ళలో అత్యధిక నికర విలువ (networth) లో 50 శాతాన్ని తగ్గించేవి అయిన విషయంలో ఆ యూనిట్ వ్యాధిగ్రస్త యూనిట్ అవుతుంది. నికర విలువ నిర్వచనం : చెల్లించిన మూలధనానికి, స్వచ్ఛ నిలవలను కలపగా వచ్చేది నికర విలువ.

**పట్టిక - 12.3 గ్రామీణ, చిన్నతరహా పరిశ్రమలు - ఎనిమిదో పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలు**

| పరిశ్రమ | యూనిట్ | ఉత్పత్తి 1991-92 | ఉత్పత్తి 1996-97 | ఉద్యోగిత (లక్షలలో) 1991-92 | ఉద్యోగిత (లక్షలలో) 1996-97 | ఎగుమతులు (రూ. కోట్లు) 1991-92 | ఎగుమతులు (రూ. కోట్లు) 1996-97 |
|---|---|---|---|---|---|---|---|
| I. ఆధునిక చిన్నతరహా పరిశ్రమలు, | రూ. కోట్లు | 174378 | 25343 | 179.0 | 225.5 | 12658 | 20200 |
| II. సాంప్రదాయిక పరిశ్రమలు | రూ. కోట్లు | 20916 | 41432 | 264.3 | 328.2 | 10331 | 30015 |
| ఎ. ఖాదీ వస్త్రాలు | మిలియన్‌మీటర్లు | 114 | 160 | 14.6 | 16.5 | - | - |
| | రూ. కోట్లు | 278 | 560 | - | - | - | |
| బి. గ్రామీణపరిశ్రమలు | రూ. కోట్లు | 2150 | 7760 | 35.4 | 46.2 | - | - |
| సి. చేనేత వస్త్రాలు | మిలియన్‌మీటర్లు | 5000 | 7000 | 106.0 | 117.0 | 45.0 | 1000 |
| | రూ. కోట్లు | 4064 | 5690 | - | - | - | |
| డి. సిల్క్ | రూ. కోట్లు | 996 | 1590 | - | - | - | - |
| ఇ. చేతిపనుల వస్తువులు | రూ. కోట్లు | 13260 | 29620 | 48.3 | 77.7 | 9215 | 27915 |
| ఎఫ్. తాళ్ళు | రూ. కోట్లు | 168 | 212 | | | | |

మూలం : ప్రణాళికా సంఘం, 8వ పంచవర్షప్రణాళిక (1992-97)

BRAOU

### పట్టిక - 12.4 పారిశ్రామిక వ్యాధిగ్రస్తుల కొన్ని గణాంకాలు (మార్చి 1994 నాటికి)

| | వ్యాధిగ్రస్త యూనిట్ల సంఖ్య | యూనిట్లలో చిక్కుకున్న బ్యాంకు పరపతి రూ. (కోట్లు) | మొత్తంలో శాతంలో |
|---|---|---|---|
| 1. చిన్నతరహా కాని వ్యాధిగ్రస్త పారిశ్రామిక యూనిట్లు (Non- SSI Units) | 1909 | 8151 | 59.5 |
| 2. చిన్నతరహా కాని బలహీన యూనిట్లు (Non- SSI weak Units) | 951 | 1804 | 13.6 |
| 3. చిన్నతరహా రంగపు వ్యాధిగ్రస్త యూనిట్లు (SSI-Sick Units) | 256452 | 3680 | 26.9 |
| **మొత్తం** | **258952** | **13695** | **100.0** |

## I. చిన్నతరహా రంగంలో వ్యాధి గ్రస్తతకు ముఖ్య కారణాలు (Principal causes for sickness in small industry sector)

చిన్నతరహా రంగపు అధ్యయనాల ఆధారంగా వ్యాధిగ్రస్తతకు ఈ దిగువ కారణాలను గుర్తించవచ్చు

1. నిర్వహణ నిపుణత (managerial expertise) కొరవడడం ఒక ముఖ్యమైన కారణం. కొత్త ఉద్యమ దారులు అవసరమైన వ్యాపార సూత్రాల అవగాహన లేకుండా అధిక వడ్డీలకు రుణాలు చేసి వ్యయాల తగ్గింపు గురించి పట్టించుకోకుండా సంస్థలు నష్టాల ఊబిలో కూరుకు పోయేట్టు చేయడం జరుగుతుంది. ఈవిధంగా నిర్వహణ నిపుణత కొరవడడం పారిశ్రామిక వ్యాధిగ్రస్తతకు ఒక ముఖ్య కారణం.

2. పై కారకానికి (factor) సంబంధించినదే మరొక కారణం వ్యాపార నిర్వహణ (business management) సూత్రాల అవగాహన లోపించడం కూడా వ్యాధిగ్రస్తతకు కారణమవుతోంది. తక్కువ వాటా ధన ప్రాతిపదిక (low equity base) తో సంస్థలు స్థాపించబడడం, లాభాలు బాగా వచ్చిన సంవత్సరాలలో అంతర్గత ద్రవ్యవనరులను (internal financial resources) పెంచేప్రయత్నాలు చేయకపోవడం, ఉత్పత్తి పరిమాణానికి అవసరమైన స్థాయి కంటే ముడిసరుకులు మొదలైన వాటి నిల్వలను (inventories) అధికంగా ఉంచడం, స్వల్పకాలిక రుణాలను మధ్య లేద దీర్ఘ కాలిక పెట్టుబడులలో పెట్టడం మొదలైనవి కూడా వ్యాపారంలో కష్టకాలాన్ని ఎదుర్కొనగలిగే శక్తి లేకుండా చేశాయి.

3. ఉత్పాదక శక్తి (productive capacity) ని తక్కువ మేరకు ఉపయోగించడం - డిమాండు తగిన మేరకు లేకపోవడం, ముడిసరుకుల కొరత ఇందుకు కారణాలు - వ్యాధిగ్రస్తతకు మరో కారణం.

4. చిన్న తరహా సంస్థకు లైసెన్సు ను ఇచ్చినప్పుడు ఆర్థిక సంబంధ మదింపు సరిగా జరగకపోవడం కూడా తరవాత కాలంలో పారిశ్రామిక వ్యాధిగ్రస్తతకు కారణమవుతుంది.

5. చిన్నతరహా రంగానికి చెందిన అనుబంధ పారిశ్రామిక సంస్థలు (ancillary Units) ఆధారపడే పెద్ద సంస్థల వంంచి సకాలంలో చెల్లింపులు పొందక పోవడం కూడా వ్యాధిగ్రస్తతకు కారణమవుతోంది.

## 2. పారిశ్రామిక వ్యాధిగ్రస్తతకు నివారణోపాయాలు

చిన్నతరహా పరిశ్రమల వ్యాధిగ్రస్తత పెద్దతరహా పరిశ్రమల వ్యాధిగ్రస్తతకు భిన్నమైన సమస్యని అర్థం చేసుకోవలసి ఉంది. చిన్నతరహా సంస్థల పోటీ శక్తికి వాటి ఆర్థిక సమర్థత (economic vaiability) పెంపుకు సంబంధించిన సమస్య చిన్నతరహా రంగంలోని పారిశ్రామిక వ్యాధిగ్రస్తతని గుర్తించాల్సి ఉంది. చిన్నతరహా రంగం వ్యాధిగ్రస్తతను నివారించడంలో ఈ దిగువ నివారణోపాయాలను పరిగణనలోకి తీసుకోవలసి ఉంది.

1. చిన్నతరహా రంగం ఉద్యమదారులకు సహాయపడే విధంగా రిజర్వ్ బ్యాంక్ చిన్నతరహా పారిశ్రామిక సంస్థలను నిర్వహించడంలో సాయపడే కొన్ని మార్గ దర్శక సూత్రాలను (guidelines) ప్రకటించాల్సి ఉంది. వాటా ప్రాతి పదిక (equity base) గురించి, మిగులు, తరుగుదలకు ఉంచిన లాభాలకు (retained profits) వ్యాపార విస్తరణకు ఎలా కేటాయించాలి మొదలైన అంశాల గురించి చిన్న ఉద్యమదారులకు విశదపరచాలి.

2. సాధారణంగా రెండు మూడు సంవత్సరాలలో వ్యాధిగ్రస్త యూనిట్‌ను మూయడం జరుగుతుంది. కాబట్టి వాటిని ప్రారంభ దశలో ఆదుకొని కాపాడడం ( nursing during their infancy) అత్యవసరం. ద్రవ్య నిధుల తప్పుడు ఉపయోగతను నిరోధించడం, అలానే తక్కువ ఉత్పాదక శక్తి ఉపయోగాన్ని జరగకుండా చూడడం ద్వారా సంస్థలు వ్యాధిగ్రస్తం కాకుండా చూడవచ్చు.

3. చిన్నతరహా పరిశ్రమలకు ముడిసరుకులనందివ్వడంలో ప్రాధాన్యత ఆధారంగా (on priority basis) జాగ్రత్త తీసుకోవడం, మార్కెటింగ్‌లో సాయపడడం, కొన్ని రాయితీలను ఇవ్వడం మొదలైన ప్రోత్సాహక చర్యల ద్వారా ప్రభుత్వం వ్యాధిగ్రస్తత సమస్యను నివారించ వచ్చు.

4. వ్యవసాయరంగం విషయంలో లానే చిన్నతరహా రంగానికి తక్కువ వడ్డీ రేట్లకు రుణాలివ్వడం కూడా చిన్నతరహా సంస్థలు వ్యాధిగ్రస్తం కాకుండా చూడడంలో సాయపడుతుంది.

5. చిన్న పరిశ్రమల చెల్లింపుల విషయంలో పెద్ద పరిశ్రమలు అశ్రద్ధ చేయకుండా చూడడం ద్వారా వ్యాధిగ్రస్తత సమస్యను ఎదుర్కోవడం సాధ్యమవుతుంది.

## 3. పారిశ్రామిక, ఆర్థిక పునర్నిర్మాణ సంస్థ

పారిశ్రామిక వ్యాధిగ్రస్తత సమస్యను ఎదుర్కొనేందుకు 'వ్యాధిగ్రస్త పారిశ్రామిక కంపెనీల చట్టం 1985' ని ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ఈ చట్టం కింద ప్రభుత్వం పారిశ్రామిక వ్యాధిగ్రస్తత సమస్యను ఎదుర్కోవడానికి కావలసిన అధికారాలు ఈ సంస్థకు ఇవ్వబడ్డాయి. ఒక సంస్థ వ్యాధిగ్రస్తమైనదని నిర్ధారణ అయిన తారవాత ఆ సంస్థ పునర్నిర్మాణానికి అవసరమైన గడువు నివ్వడానికి కాని, లేదా అందుకు అవసరమైన చర్యలు - నిర్వాహకులని మార్చడం (change of management), వాటా మూలధన పునర్నిర్మాణం (reconstruction of share capital), సంస్థలో కొంత భాగాన్ని కాని మొత్తం సంస్థను కాని అమ్మడం లేదా అద్దెకివ్వడం

(lease or rent), లేదా ఆరోగ్యకరమైన సంస్థతో విలీనం చేయడం మొదలైనవి తీసుకోవడానికి గాని సంస్థకు అధికారాలు చట్టంలో ఇవ్వబడ్డాయి. మే 5, 1987 నుంచి బి.ఐ.ఎఫ్.ఆర్. పనిచేయడం వ్యాధిగ్రస్త పారిశ్రామిక కంపెనీల చట్టపు భాగం 15 కింద పరశోధించింది. 741 కేసులను పరిశీలన ఆధారంగా కొట్టివేయడం జరిగింది. నమోదైన 1756 కేసులలో 383 కేసులను సంతృప్తి కరమైన ఆధారాలు లేక పోవడంతో కొట్టి వేయడం జరిగింది. 530 కేసుల విషయంలో పునర్నిర్మాణ పథకాలు (revival schemes) ను సూచించడం జరిగింది. 407 కేసులకు సంబంధించే సంస్థల మూసివేతకు హైకోర్టులకు సిఫార్సులు చేయడం జరిగింది.

## 12.7 ముగింపు

గ్రామీణ చిన్నతరహా పరిశ్రమల రంగానికి సంబంధించి కొన్ని ముఖ్యమైన అంశాలను ఈ భాగంలో చర్చించడం జరిగింది. ఈ రంగంలోని వివిధ రకాలైన పరిశ్రమల గురించి అధికారిక నిర్వచనాల గురించి తెలుసుకొన్నారు. ఉపాధి కల్పనలో, అసమానతలను తగ్గించడంలో ఉద్యమిత్వంపెరగడంలో ఇంకా ఇతర విధాలుగా ఈ రంగం ఆర్థికాభివృద్ధిలో వహించే ముఖ్యపాత్రను వివరించడం జరిగింది. భారత దేశంలో ఈ రంగం అభివృద్ధిని గురించి తత్సంబంధిత గణాంకాలతో వివరించడం జరిగింది. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల గురించి కూడా వివరాలను ఇవ్వడం జరిగింది. పారిశ్రామిక వ్యాధిగ్రస్తతకు కారణాలను, నివారణోపాయలను విశదీకరించడం జరిగింది. బి.ఐ.ఎఫ్.ఆర్ స్థాపన, పనిచేయడాన్ని గురించి కూడా వివరించడం జరిగింది.

## 12.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I *కింది ప్రశ్నలకు సుమారు 40 పంక్తులలో జవాబు లివ్వండి.***

1. చిన్నతరహా పారిశ్రామిక రంగంలోని వివిధ రకాలైన పరిశ్రమలను తెలిపే ఈ రంగానికి సంబంధించి అధికారిక నిర్వచనంలోని మార్పులను తెలపండి.
2. భారత దేశ ఆర్థికాభివృద్ధిలో చిన్నతరహా పారిశ్రామిక రంగం పాత్రను వివరించండి.
3. పారిశ్రామిక వ్యాధిగ్రస్తతకు కారణాలను, నివారణోపాయాలను వివరించండి.

B R A O U

**II *కింది ప్రశ్నలకు సుమారు 20 పంక్తులలో జవాబు లివ్వండి.***

1. ఆర్థిక అసమానతలను తగ్గించడంలో చిన్నతరహా పరిశ్రమల పాత్రను వివరించండి.
2. చిన్నతరహా పరిశ్రమల రంగంలో ఉద్యోగిత, ఉత్పత్తుల వృద్ధిని గురించి వివరించండి
3. పారిశ్రామిక వ్యాధిగ్రస్తతకు కారణాలను వివరించండి.

## 12.9 చదవదగిన పుస్తకాలు


1. Dhar and Lydall, The Role of Small Enterprises in Indian Economic Development.
2. GOI, Report of the Village and Small Scale Industries Committee (Karve Committee)
3. Ruddar Dutt and K.P. M. Sundhram, Indian Economy, Thirty - Sixth Revised Edition.

## 12.10 భావనలు

వికేంద్రీకృత రంగం (decentralised sector) ఖాదీ గ్రామీణ, చిన్నతరహా పరిశ్రమలను వికేంద్రీకరణ రంగంగా వ్యవహరిస్తారు.

అనుబంధ సంస్థలు (Ancillary Units) 50 శాతం అంతకు మించి ఉత్పత్తిని ఇతర పరిశ్రమలకు విక్రయించే సంస్థలను అనుబంధ సంస్థలుగా నిర్వచించడం జరిగింది.

వ్యాధిగ్రస్త యూనిట్ (Sick Unit) సంచయున నష్టాలు (accumulated loses) గత అయిదేళ్ళలో అత్యధిక నికర విలువ నిర్వచనం : చెల్లించిన మూలధనానికి (paid up capital) స్వేచ్ఛానిల్వల ను కలపగా వచ్చేది నికర విలువ.

## 12.11 పదకోశం

Small Scale Industries - చిన్నతరహా పరిశ్రమలు
Village and Cottage Industries - - గ్రామీణ, కుటీర పరిశ్రమలు
Industrial Sickness - పారిశ్రామిక వ్యాధిగ్రస్తత
Causes - కారణాలు
Remedies - నివారణోపాయాలు
Decentralised Sector - వికేంద్రీకృత రంగం
Impersonal - అవ్యక్తి గతం
Official definition - అధికారిక నిర్వచనం
Ancillaries - అనుబంధసంస్థలు
Tiny Units - చిన్న సంస్థలు
Seri culture - పట్టు తయారి
Electronic Control Systems - ఎలక్ట్రానిక్ నియంత్రణ సిస్టములు
Sophisticated - అత్యంత ఆధునిక
Labour Productivity - శ్రమ ఉత్పాదకత
part-time employment - పాక్షిక కాల ఉపాధి
Plan Target - ప్రణాళికా లక్ష్యం
Earnings - ఆర్జనలు
Loanable funds - రుణయోగ్య ద్రవ్య నిధులు
Net worth - నికర విలువ
Paid-up Capital - చెల్లించిన మూలధనం
Free-reserves - స్వేచ్ఛా నిల్వలు
Factor - కారకం
Managerial expertise - నిర్వహణ నిపుణత
Low equity base - తక్కువ వాటా ధన ప్రాతిపాధిక
Productive Capacity - ఉత్పాదక శక్తి
Economic Viability - ఆర్థిక సమర్థత
Guide lines - మార్గ దర్శక సూత్రాలు
Retained Profits - ఉంచిన లాభాలు

రచయిత
ఆచార్య. వి. లక్ష్మణ రావు



BRAOU

# భాగం - 13 : అవస్థాపన నిర్మాణం - రవాణా, శక్తి రంగాల అభివృద్ధి

విషయ క్రమం


13.0 లక్ష్యాలు

13.1 పరిచయం

13.2 వివిధ రవాణా రంగాలు

13.3 రైల్వే రవాణా

- 13.3.1. స్వాతంత్ర్యానికి పూర్వం రైల్వే రవాణా
- 13.3.2. పంచవర్ష ప్రణాళికలో రైల్వే రవాణా
- 13.3.3. రైల్వేల విస్తరణ - అభివృద్ధి
- 13.3.4. రైల్వేల వస్తు పరిమాణంలో వివిధ ఉత్పత్తుల వాటా
- 13.3.5. రైల్వేల అభివృద్ధిలో సమస్యలు
- 13.3.6. ముగింపు

13.4. రోడ్డు రవాణా

- 13.4.1. వివిధ ప్రణాళికలో పెట్టుబడులు
- 13.4.2. రోడ్డు రవాణా పనితీరు
- 13.4.3. భారత దేశంలో రోడ్డు రవాణా అభివృద్ధిలో లోపాలు
- 13.4.4. ముగింపు

13.5 పౌరవైమానిక రవాణా

- 13.5.1. వివిధ ప్రణాళికలో పౌరవైమానిక రవాణా అభివృద్ధి
- 13.5.2. ముగింపు

13.6 నౌకా రవాణా

13.7 అవస్థాపన నిర్మాణం - శక్తి రంగాల అభివృద్ధి

- 13.7.1. బొగ్గు
- 13.7.2. పెట్రోలియం ఉత్పత్తులు
- 13.7.3. విద్యుచ్ఛక్తి
- 13.7.4. శక్తి రంగాల అభివృద్ధి - సారాంశం

13.8. అవస్థాపన నిర్మాణంలో వివిధ లోపాలు

13.9. అవస్థాపన నిర్మాణం - సారాంశం

13.10. నమూనా పరీక్షా ప్రశ్నలు

13.11. చదవదగిన పుస్తకాలు


BRAOU

## 13.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు;

- అవస్థాపన నిర్మాణం వివిధ రంగాలైనా రవాణా, శక్తి రంగాల పాత్రను గుర్తిస్తారు.
- వివిధ ప్రణాళికలలో రైల్వేల, రోడ్లు, పౌరవైమానిక నీటి రవాణాలపై జరిగిన పెట్టుబడులను, అవి సాధించిన అభివృద్ధి తీరును పరిశీలిస్తారు.
- అవస్థాపన నిర్మాణంలో ప్రధాన రంగాలైన బొగ్గు, పెట్రోలియం, విద్యుచ్ఛక్తులపై వివిధ ప్రణాళికలలో జరిగిన పెట్టుబడులు, సాధించిన ప్రగతిని తెలుసుకొంటారు.
- అవస్థాపన నిర్మాణంలో ఉన్న వివిధ లోపాలను గుర్తించి, వాటిపై ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలను వివరిస్తారు.

## 13.1 పరిచయం

దేశఆర్థికాభివృద్ధి వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధిపైనే ప్రత్యక్షంగా ఆధారపడి ఉంది. వ్యవసాయ రంగంలో అభివృద్ధిని గణనీయంగా సాధించాలంటే శక్తి, పరపతి, రవాణా సౌకర్యాల వంటివి ఎంతో అవసరం. అదేవిధంగా పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందాలన్నా యంత్రాలు, పరికరాలు మాత్రమే కాక, నైపుణ్యంగల శ్రామిక శక్తి, నిర్వహణ సామర్థ్యం, శక్తి, బ్యాంకింగ్ మార్కెటింగ్, రవాణా సదుపాయాలు కూడా ఎంతో అవసరం. రవాణా సౌకర్యాలంటే రైల్వేలు, రోడ్లు, సముద్రయానం. సమాచారం, శక్తి రంగాలు మొదలగునవి కలిసి అవస్థాపన నిర్మాణంగా చెప్తారు. భారత దేశం వంటి వర్తమాన దేశాలలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాల ఉత్పత్తులు విస్తృతంగా అభివృద్ధి చెందాలన్నా ఈ అవస్థాపన సౌకర్యాలు అవసరమంటారు. ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాలు రవాణా, సమాచారం వంటి రంగాలలో ఇది వరకే విప్లవాత్మక మైన మార్పులను సాధించాయి. ఫలితంగా ఇంగ్లాండులో వ్యవసాయ-పారిశ్రామిక రంగాలు విప్లవత్మాక మైన మార్పులను సాధించాయి. ప్రారంభంలో బొగ్గు వాడకం జరిగింది. ఆ తర్వాత చమురు వంటివి ఆచరణలోకి వచ్చాయి. బ్యాంకింగ్, భీమా, ఇతర ఆర్థిక పరపతిసంస్థలు బాగా విస్తరించాయి, సాంకేతిక పరిజ్ఞానం బాగా వృద్ధి చెంది వివిధ దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు పెరిగాయి. డాక్టరు వి.కె.ఆర్.వి. రావు మాటలలో చెప్పాలంటే అవస్థాపన నిర్మాణం బాగా అభివృద్ధి చెందితేనే దేశా ఆర్థికాభివృద్ధి చెందుతుంది. ఇవి ఒకదానికొకటి అంతర్గతమైన సంబంధముండి, ఒకదాన్ని ఒకటి ప్రోత్సహిస్తుంది.

అవస్థాపన సౌకర్యాలంటే ఉత్పత్తి కార్యక్రమాలకు దోహదపడే సాంఘిక మూలధనాన్ని (Social Over-head Capital), నీటిపారుదల వంటి సౌకర్యాలను అభివృద్ధి పరిచినప్పుడు ఆర్థికవ్యవస్థలో వృద్ధికి అవస్థాపన నిర్మాణం జరిగిందని చెప్పవచ్చు.

ఆర్థికవ్యవస్థలో పనితీరు అందుబాటులో ఉన్న అవస్థాపన సౌకర్యాల స్వరూప, స్వభావాలపై ఆధారపడి వుంటుంది. రవాణాసౌకర్యాల వల్ల వివిధ రవాణాలు ఉన్నపటికి ఉపమోగపడే యంత్రాలను మానవ వనరులను, పెట్టుబడులను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి చేరవేస్తుంది. అదేవిధంగా శక్తి రంగంలో విద్యుచ్ఛక్తి పరిశ్రమలను, ఫ్యాక్టరీలను నడిపి ఉత్పత్తిని చేపట్టడానికి ఉపయోగాపడుతుంది. ఈ అవస్థాపన నిర్మాణం ఎంత ఎక్కువగా వుంటే అంత మేరకు ఆర్థికాభివృద్ధిని సాధిస్తున్నదని చెప్పవచ్చు.

BRAOU

అవస్థాపన సౌకర్యాలకు, ఆర్థికాభివృద్ధికి పరస్పర సంబంధమున్నదని మన దేశంలో ప్రణాళిక రచయితలు ఎప్పుడో గ్రహించి, మొదటి ప్రణాళిక కాలంలోనే ప్రాధాన్యత ఇచ్చారు. అవస్థాపన నిర్మాణ అభివృద్ధికై మొదటి పంచవర్ష ప్రణాళికల మొత్తం వ్యయంలో 55-61 శాతం మేరకు నిధులను కేటాయించారు. భారీ పెట్టుబడుల కారణంగా అవస్థాపన సౌకర్యాలలో గమనించదగిన పెరుగుదల జరిగింది. స్థూల నీటి పారుదల పంటల విస్తీర్ణంలోను మార్పులు చోటు చేసుకొన్నవి. 1950-51లో శక్తి రంగాలలో 5 బిలియన్ల కీలో వాట్స్ వున్న శక్తి 1990-91 నాటికి 265 బిలియన్ల కీలో వాట్స్ కి పెరిగింది.

## 13.2 వివిధ రవాణా రంగాలు

అవస్థాపన సౌకర్యాలలో రవాణా రంగాలు ఒక ప్రధానమైన అంగాలు. ఒక దేశాన్ని అభివృద్ధి పరచడానికి వ్యవసాయం, పారిశ్రామిక రంగాలు వెన్నెముకగా పనిచేస్తాయి, మానవవనరులను వివిధ వస్తు రాశిని వివిధస్థాయిలలో అందిచడంలో రవాణా, సమాచారం వంటివి రక్తనాళాలుగా పని చేస్తాయి.

రవాణా రంగం మార్కెట్‌ను విస్తరింపచేయడానికి బాగా తోడ్పడుతుంది. ఈ మార్కెట్ విస్తరణ ఉత్పత్తి పరిశ్రమలను, గనులను, వ్యవసాయ రంగాలను ఎంతో విస్తృత పరస్తుంది. కొన్ని గ్రామాలు రవాణా సౌకర్యాలు లేక స్వయంపోషకాలుగా వుండేవి. రోడ్డు రవాణా పెరిగినందున పరస్పర ఆధారిత ఆర్థికవ్యవస్థలుగా మారాయి. ఈ రవాణా సౌకర్యాల వల్ల, గ్రామీణ ప్రాంతాలలో పండిన ఆహారధాన్యాలను, పండ్లను, కూరగాయలను పట్టణాలకు తరలించగా పట్టణ ప్రాంతాలనుండి పారిశ్రామిక వస్తువులు గ్రామాలకు చేరుతాయి. దీనివల్ల నూతన ఉత్పత్తి ప్రమేయాలు (New production functions) ఎర్పడుతాయి.

రవాణా సౌకర్యాలు బాగా అభివృద్ధి చెందడంవల్ల, ఉత్పత్తి కారకాల్లో (Means of Productions) గమన శీలత పేరిగి, దేశం త్వరితంగా అభివృద్ధి చెందడానికి దోహదపడతాయి. ముడిపదార్థాలు, బొగ్గు యంత్రసామాగ్రి, శ్రామికులు వివిధ ప్రాంతాల మధ్య గమనశీలత జరుతున్నందున ఉత్పత్తి నిరాఘాటంగా కొనసాగుతుంది.

రవాణా రంగాలు అభివృద్ధి చెందడంలోనూ, పట్టణ ప్రాంతాలలోఉన్న సాంకేతిక పరిజ్ఞానం, సాంస్కృతిక మార్పులు పల్లె ప్రాంతాలలో నలుమూలలలో విస్తరించి అజ్ఞానం, మూఢనమ్మకాలు వంటివి క్రమేణా సమసి పోతాయి. దేశంలో వివిధ ప్రాంతాల మధ్య ఉన్న ప్రాంతీయ వ్యత్యాసాలు నశించి దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది. ఇందువల్ల దేశ జాతీయాదాయం పెరుగుతుంది.

రవాణా రంగంలో ప్రధానంగా నాలుగు విభాగాలున్నాయి. వాటిని ఇప్పుడు వివరంగా పరిశీలిద్దాం.

1) రైల్వే రవాణా 2) రోడ్డు రవాణా 3)నౌక రవాణా 4) వైమానిక రవాణా

## 13.3 రైల్వే రవాణా

భారత దేశ ఆర్థికవ్యవస్థలో రైల్వే రవాణా ప్రధాన పాత్ర వహిస్తున్నది. దేశీయ రవాణా ప్రముఖమైన సాధనలలో ఒకటి. మన దేశంలో 80 శాతం వస్తువులను, 70 శాతం ప్రయాణీకులను వివిధ ప్రాంతాలకు చేరవేయడంలో రైల్వేలు ప్రముఖమైన పాత్ర వహిస్తున్నవని చేప్పడంలో సందేహం లేదు. భారత దేశంలో జాతీయాకరణ చేసిన సంస్థలలో రైల్వే అతి పెద్దది. వీటి మొత్తం ఆస్తుల విలువ రూ. 9,000 కోట్లు. అన్ని పరిశ్రమలలో కన్న పెట్టుబడి అధికం. పరిశ్రమలన్ని కలిసి 30 లక్షల జనాభాకు ఉద్యోగత కల్పిస్తే. రైల్వే రంగం ఒక్కటే 18 లక్షల మందికి శాశ్వత ఉద్యోగాలు, 2.3 లక్షలమంది తాత్కాలిక ఉద్యోగ సౌకర్యాలు కల్పించడం

BRAOU

జరిగింది. మన దేశంలో రైల్వేలు 62,000 కిలో మీటర్ల వరకు ప్రయాణిస్తున్నవి. ఈ రంగం రోజుకు 11,000 రైళ్లను నడుపుతూ 10 మిలియన్ల ప్రయాణీకులను, 8 లక్షల టన్నుల వస్తువులను రవాణా చేస్తువున్నది. దీనివల్ల వార్షికంగా రూ. 4,500 కోట్లు ఆదాయం లభిస్తున్నది. ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే అమెరికా, రష్యా, కెనడా వంటివి మొదటి మూడు స్థానాలు ఆక్రమించగా, భారత దేశం నాల్గవ స్థానాన్ని ఆక్రమించగలదు.

## 13.3.1 స్వాతంత్ర్యానికి పూర్వం రైల్వే రవాణా

1853 బొంబాయి, థనాల మధ్య 22 మైళ్ల రైలు మార్గం నిర్మించడంతో మనదేశంలో రైల్వే రవాణాకు అంకురార్పణ జరిగింది. 19వ శతాబ్దం ముగిసే నాటికి దేశంలో రైలు మార్గాలు 25,000 మైళ్ల వరకు విస్తరించాయి. అనేక ప్రాంతాల్లో రైలుమార్గాల నిర్మాణం పారిశ్రామికాభివృద్ధితో పాటు జరిగింది. బొంబాయిలో వస్త్రపరిశ్రమ, బెంగాల్‌లో జనపనార పరిశ్రమ, అస్సాంలో తేయాకు తోటల అభివృద్ధి కొంత మందకొడిగా సాగి ఆ మధ్య కాలంలో కేవలం 10,000 మైళ్ళు నిడివిగల రైలు మార్గాలను మాత్రమే నిర్మాణం చేయడం జరిగింది.

1925 కంటే ముందు రైల్వేల యాజమాన్యం, నిర్వహణ బ్రిటిష్ కంపెనీల చేతుల్లో ఉండేది. 1900 ల వరకు రైల్వేలకు నష్టాలు వచ్చాయి. ప్రైవేటు బ్రిటిష్ కంపనీలు మనదేశం అవసరాలను నిర్లక్ష్యం చేయడంవల్ల, రైల్వే మార్గాలు, రైల్వే రేట్లు మన పరిశ్రమలకు, వాణిజ్య వ్యాపారాలకు అనుకూలంగా లేకపోవడంవల్ల తీవ్రమైన విమర్శకు గురియైనది, 1920 లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆక్ వర్త్ సంఘపు సూచనల మేరకు 1925లో రైల్వేల జాతీయాకరణ ప్రారంభమై ఈ ప్రక్రియ 1950 నాటికి పూర్తి అయింది. 1930లో ఏర్పడిన మాంద్యం, ఆ తరవాత రెండో ప్రపంచ యుద్ధకాలం దేశవిభజనవల్ల రైల్వే రవాణా వ్యవస్థ స్వాతంత్ర్యం నాటికి ఛిన్నాభిన్నమైంది. ఇంజన్లు, వ్యాగన్లు, కోచ్‌లను తయారుచేసుకోవడానికి కావలసిన అవస్థాపనను నిర్మించుకోకపోవడం వల్ల ఈ దుస్థితి ఏర్పడి చిన్న చిన్న పరికరాలకు కూడ దిగుమతులపై ఆధారపడవలసి వచ్చింది.

BRAOU

## 13.3.2 పంచవర్ష ప్రణాళికలలో రైల్వే రవాణా

భారత దేశ జాతీయ ఆర్థికవ్యవస్థను అభివృద్ధి పరిచే రవాణా సంస్థలలో రైల్వేలు అతి పెద్ద సంస్థ. రైల్వేల కార్యక్రమాల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచి రైల్వే వ్యవస్థకు పునరావాసం కల్పించెందుకు రైల్వే రవాణా అభివృద్ధి పట్ల ప్రభుత్వం ప్రణాళికా కాలంలో ప్రత్యేక శ్రద్ధ వహించ వలసి వచ్చింది.

రెండవ ప్రపంచ యుద్ధం ఫలితంగా, దేశ విభజన కారణంగా, మిలియన్ల జనాభా మనదేశం నుంచి ఇతర దేశాలకు తరలి పోవలసి వచ్చింది. దీనితో కొంత నష్టాన్ని భరించవలసి వచ్చింది. వీటిని పూరించేందుకు మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో రూ. 425 కోట్లు కేటాయించడం జరిగింది.

రైల్వే రవాణాను స్వయంపోషకంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా చిత్తరంజన్‌లో లోకోమొటివ్ ఫ్యాక్టరీని మద్రాస్ పెరంబూర్‌లో కోచ్ బిల్డింగ్ ఫ్యాక్టరీ స్థాపన జరిగింది. రోజు రోజుకు పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీ అవసరాలను తీర్చింది. అదనపు సామర్థ్యాన్ని ఏర్పాటు చేయడమైంది.

భారీ పరిశ్రమలైన బొగ్గు, స్టీల్, సిమెంటు వంటి వాటి అవసరాల మేరకు ట్రాక్ వంతెనలు రోల్లింగ్ స్టాకలకు పునరావస కార్యక్రమాన్ని పూర్తి చేసెందుకు రెండవ ప్రణాళికలో రూ. 1,044 కోట్ల ఖర్చు చేయడం జరిగింది. ఈ ప్రణాళికలో రైల్వే మార్గాలను ఆధునీకరించడం జరిగింది. ఆవిరి ఇంజన్‌లకు బదులు డీజిల్, విద్యుత్ శక్తి ఇంజన్లలను ప్రవేశపెట్టారు.

మూడవ పంచవర్ష ప్రణాళికలో రైల్వేలను అభివృద్ధిపరిచే కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. లైనింగ్ సామర్థ్యంలో భాగంగా ఇదివరకున్న డాబులింగ్ లైన్స్‌ను పాక్షికంగానూ అభివృద్ధి పర్చడం, వున్న ఇంజన్లను డీజిల్ గాను, విద్యుదీకరణ చేయడం వంటివి. ఇందుకు గానూ ఈ ప్రణాళికలో రూ. 1.686 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

రైల్వేల వస్తురవాణాకు ప్రయాణీకుల సంఖ్యను పెంచేందుకు నాల్గవ ప్రణాళిక కాలంలో కూడా రైల్వేల అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం రూ. 1,419 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. రైల్వే యంత్ర సామగ్రిని ఆధునీకరించి రైల్వే నిర్వహణ సామర్థ్యాన్ని పెంచి వ్యయాన్ని తగ్గించేందుకు, మీటరు గేజ్‌ను బ్రాడ్ గేజ్‌కు మార్చడం వంటివి ఈ అభివృద్ధి కార్యక్రమాలలో భాగాలు.

రైల్వే ప్రణాళికలో పట్టణ ప్రాంతాల మధ్య ప్రయాణించే జనాభాను గురించి ఖచ్చితంగా సదుపాయాలను పెంచడం జరిగింది. సెమి అర్బన్ ప్రాంతాల ప్రయాణీకులను గురించి ఈ ఐదవ ప్రణాళికలో నిర్ణయం తీసుకొన్నారు. అందుకు గాను ఈ ప్రణాళికలో మొత్తం రూ. 2,102 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

ఆరవ ప్రణాళికలో ఉన్న యంత్ర సామాగ్రిని సమర్థతతో ఉపయోగించడాన్ని అభివృద్ధి పరిచేందుకు వ్యూహాన్ని అనుసరించడం జరిగింది. ఈ ప్రణాళికలో ప్రారంభానికి ముందే కాలం చెల్లిన వ్యాగన్లు, వంతెనలు వంటివి బాగా పెరిగి పోయాయి. వీటిని అభివృద్ధి పరిచేందుకు గానూ ఈ ప్రణాళికలో రూ. 5,100 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

ఏడవ ప్రణాళికలో వ్యాగన్ల నిర్మాణం డీజిల్, విద్యుత్ లోకోమోటివ్స్ నిర్మాణాలకు, ట్రాక్ పునరుద్ధరణ, విద్యుదీకరణ, ప్రయాణీకుల బోగీలను పెంచేందుకు రూ. 12,334.30 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

రైల్వేల రవాణా అభివృద్ధిని క్షుణ్ణంగా పరిశీలిస్తే, వీటి అభివృద్ధి అనేది మూడు దశల వారిగా జరిగిందని చెప్పవచ్చు. మొదటి దశలో మొదటి రెండు ప్రణాళికల కాలంలో అందుకు పూర్వమున్న రైల్వే ఆస్తులను పునరావాసం చేసి పని చేయనివాటిని క్రమేణా తొలగించి వాటి స్థానంలో కొత్తవి ప్రవేశపెట్టడం జరిగింది. రెండవ దశలో మూడవ ప్రణాళిక ప్రారంభం నుంచి వ్యవసాయ పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించే రైల్వేలను ప్రవేశ పెట్టడం, డీజిల్ విద్యుదీకరణ సిగ్నల్ సిస్టమ్ వల్ల రైల్వేలను అధునీకరంచడం వంటివి జరిగాయి. మూడవ దశలో వస్తు రవాణా అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. దీనివల్ల రైల్వేల సామర్థ్యం బాగా పెరిగిందని చెప్పవచ్చు.

## 13.3.3. రైల్వేల విస్తరణ - అభివృద్ధి

ప్రణాళికల్లో చేబట్టిన కార్యక్రమాల ఫలితంగా మొదటి ప్రణాళికలోనే రైల్వే మార్గాల అభివృద్ధి పెద్ద మొత్తంలో జరిగింది. 1950-51లో ఉన్న 53,000 కిలోమీటర్ల రూట్ నిడివి 1984-85 నాటికి 14 శాతం పెరిగింది. అదే కాలంలో ప్రయాణీకుల ట్రాఫిక్ మూడు రెట్లు పెరిగింది. వస్తు రవాణా అదే కాలంలో రెండున్నర రెట్లు అభివృద్ధి చెందింది. 1950-51, 1980-81 మధ్య కోచింగ్ వాహనాలు 33 శాతం, వ్యాగన్లు 100 శాతం రెండు సమాంతర మార్గాల నిర్మాణం చేయడం వల్ల గణనీయమైన అభివృద్ధి సాధించింది.

ఆధునికీకరణ : రైల్వేల ఆధునికీకరణలో భాగంగా నీటి ఆవిరితో నడిచే ఇంజన్లకు బదులు విద్యుత్తు, డిజిల్‌తో నడిచే యంత్రాలను విరివిగా వాడటం, రైల్వే మార్గాలను విద్యుదీకరించడం, సిగ్నలింగ్, టెలికమ్యూనికేషన్‌లలో మార్పులు ప్రవేశ పెట్టడం జరిగింది. ఫలితంగా 1950-51, 1984-85 మధ్య35 సంవత్సరాల కాలంలో విద్యుదీకరించిన రైలు మార్గం పొడవు 17 శాతానికి చేరుకుంది. విద్యుత్‌లోకోమోటివ్‌లు అదే కాలంలో 17 నుంచి 2805 కు పెరిగి 161 రేట్ల అభివృద్ధిని సాధించింది. వీటతో రైళ్ళ వేగం గణనీయంగా పెరిగింది. 1972 నాటికి ఆవిరి యంత్రాల ఉత్పత్తిని పూర్తిగా నిలిపివేడం జరిగింది.

యంత్ర సామాగ్రిలో స్వయం సమృద్ధత : రైల్వేల కోసం ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయం సమృద్ధి సాధించే దిశలో లోకోమోటివ్‌లను, కోచ్‌లను ఉత్పత్తి చేయడానికి ప్రభుత్వ రంగంలో మూడు యూనిట్లను ఏర్పాటు చేసింది. చిత్తరంజన్ లోకోమోటివ్ 1950 లో పెరంబూర్ వద్ద స్థాపించడంతో కోచ్ షెల్స్ (coach shells) ఫినిష్డ్ కోచ్‌లు (Finished coaches) ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్లు, డీజిల్ రేల్‌కార్లు, ఏర్ కండిషన్డ్ కోచ్ నిర్మాణం చేయడం జరుగుతుంది. వ్యాగన్ల విషయంలో మాత్రం ఎక్కువగా ప్రైవేటు కంపెనీలపై ఆధారపడటం జరుగుతుంది. ఇలాంటి ప్రయత్నం వల్ల దిగుమతులపై ఆధారపడటం వల్ల 1950-51, 1981-82 మధ్య 23 శాతం నుంచి 8.7 శాతానికి దిగుమతులు తగ్గాయి. దీనికి తోడుగా 1957 స్థాపించిన రిసర్చ్, డిజైన్స్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ (Research, Designs and Standards Organisation) చాలా రైల్వే అపరేషన్లను దేశీయంగా చేబట్టే వీలు కలిగింది. విద్యుత్ లోకోమోటివ్‌ల విషయంలో 100 శాతం దేశీయంగా చేసే సాంకేతికాన్ని అభివృద్ధి పరచడం జరిగింది. రైళ్ళ గమనానికి సంబంధించిన కేంద్రీకృత ట్రాఫిక్ కంట్రోల్ పద్ధతిని ప్రవేశ పెట్టడం జరిగింది. మైక్రోవేవ్ లింకు కొన్ని వేలమైళ్ళకు విస్తరించింది. ప్రణాళికల కాలంలో రైల్వేలు సాధించిన ప్రగతిని కింది పట్టిక 13.2 ద్వారా గమనించవచ్చు.

### పట్టిక - 13.2 భారతీయ రైల్వేల వివిధ కార్యకలాపాల పరిమాణం

| అంశం | 1950-51 | 1960-61 | 1970-71 | 1980-81 | 1990-91 |
|---|---|---|---|---|---|
| 1. మార్గాల పొడవు (100 కి.మీ.) విద్యుత్తు | 0.4 | 0.8 | 3.7 | 5.4 | 10.8 |
| మొత్తం | 53.6 | 56.3 | 59.8 | 61.2 | 62.4 |
| 2. ప్రారంభ ట్రాఫిక్ (మొత్తం) | 93.0 | 156.2 | 196.5 | 220.0 | 341.4 |
| 3. చేరవేసిన వస్తువులు (బిలియన్ టన్ను కి.మీ.) | 44.1 | 87.8 | 127.4 | 158.5 | 242.7 |
| 4. వస్తువుల చేరవేత ద్వారా ఆదాయం | 139.3 | 280.5 | 600.7 | 1550.9 | 8251.7 |
| 5. సగటు లీడ్ (Average Lead) | 470.0 | 561.0 | 648.0 | 720.0 | 711.0 |
| 6. టన్ను కి.మీ. ఒకంటికి సగటు రేటు | 3.2 | 3.9 | 5.4 | 10.5 | 35.0 |
| 7. ప్రయాణీకుల (originating) (మిలియన్లు) | 1284.0 | 1594.0 | 2431.0 | 3613.0 | 3858.0 |
| 8. ప్రయాణీకుల కి.మీ. (బిలియన్లు) | 66.5 | 77.7 | 118.1 | 208.6 | 295.0 |
| 9. ప్రయాణీకుల నుంచి ఆదాయం (రూ. కోట్లు) | 98.2 | 131.6 | 295.5 | 827.5 | 3144.0 |
| 10. సగటు లీడు ప్రయాణీకుల ట్రాఫిక్ | 51.8 | 48.7 | 48.6 | 57.7 | 76.0 |
| 11. సగటు ప్రయాణీకుల రేటు కి.మీ. (పైసల్లో) | 1.5 | 1.7 | 2.5 | 4.0 | 10.0 |

[1] ప్రొవిజనల్

- ఆధారం : రైల్వే మంత్రిత్వశాఖ
- ఆర్థిక సర్వే 1991-92

B R A O U

ప్రణాళికల్లో ప్రభుత్వం అనుసరించిన అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా భారతీయ రైల్వే వ్యవస్థ ఆసియాలో పెద్దదిగాను, ప్రపంచంలో నాలుగో స్థానాన్ని ఆక్రమించే దశకు ఎదిగింది. 1990-91 నాటికి మొత్తం రైల్వే మార్గం పొడవు (Route-length) 62,400 కి.మీ. ప్రారంభమైన వస్తు ట్రాఫిక్ (Originating Traffic) 1990-91లో 341.4 మిలియన్ టన్నులు కాగా వస్తు రవాణా 242.7 బిలియన్ టన్ కి.మీ. ఉంది. కాగా ప్రయాణీకుల్లో 385.6 మిలియన్లుకాగా, ప్రయాణీకు కిలోమీటర్లు 295.5 బిలియన్లకు పెరిగింది. 1984-85 నాటికి 9500 కోట్ల రూ.లో మూల ధనంతోను 1.7 మిలియన్ల సిబ్బందితో అత్యున్నతమైన ప్రభుత్వరంగ సంస్థగా ఎదిగింది.

## 13.3.4 రైల్వేల వస్తు రవాణాలో వివిధ ఉత్పత్తుల వాటా

రైల్వేలు చేరవేసిన వస్తువుల స్వరూపాన్ని గమనించినపుడు బొగ్గు ప్రధాన పాత్ర వహిస్తుంది. ఆ తరవాత ఇతర వస్తువులు, ఆహార ధాన్యాలు, సిమెంటు వరసగా ప్రాధాన్యతను సంతరించుకొని పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడుతున్నాయని చెప్పవచ్చు.

**పట్టిక - 13.3 రైల్వే ద్వారా చేరవేసిన వస్తువుల పరిమాణం (మిలియన్ టన్నులు)**

| వస్తువు | 1950-51 | 1960-61 | 1970-71 | 1980-81 | 1990-91★ |
|---|---|---|---|---|---|
| 1. బొగ్గు | 20.2 | 30.9 | 47.9 | 60.04 | 135.16 |
| 2. ఉక్కు కర్మాగారాలకు ముడి పదార్థాలు (బొగ్గు కాకుండా) కర్మాగారాల నుంచి | N.A. | 10.5 | 16.1 | 20.17 | 25.90 |
| 3. ఇనుము, ఉక్కు | N.A. | 3.8 | 6.2 | 7.53 | 10.01 |
| 4. ఎగుమతికై ముడి ఇనుము | N.A. | 2.6 | 9.8 | 11.07 | 13.14 |
| 5. సిమెంటు | 2.5 | 6.5 | 11.0 | 9.64 | 28.78 |
| 6. ఆహారధాన్యాలు | 7.8 | 12.7 | 15.1 | 18.33 | 25.35 |
| 7. ఎరువులు | | 1.4 | 4.7 | 8.11 | 18.36 |
| 8. ఖనిజ ఆయిల్ | 2.7 | 4.7 | 8.9 | 14.95 | 25.06 |
| 9. ఇతర వస్తువులు | 46.7 | 48.2 | 42.06 | 36.64 | 40.00 |
| 10. మొత్తం రాబడినిచ్చే ట్రాఫిక్ | 73.2 | 119.8 | 167.9 | 195.94 | 318.40 |

[1] ప్రావిజనల్

పట్టిక 13.3 ను పరిశీలిస్తే ప్రధానంగా బొగ్గు, సిమెంటు, ఖనిజ ఆయిల్, ఆహారధాన్యాలవంటి వస్తువుల రవాణా ప్రణాళిక ప్రారంభం నుంచి 1990-91 నాటికి గణనీయంగా పెరిగినట్లు తెలుస్తుంది. వివిధ వస్తువుల రవాణా వల్ల మొత్తం ప్రభుత్వానికి రూ.లు 318.40 కోట్ల రాబడి లభించింది.

B R A O U

### పట్టిక - 13.4 వివిధ దేశం రైల్వేల సామర్థ్యపు సూచికలు

| | వివిధ దేశాల రైల్వేలు | ప్రమాణాలు I | II | III |
|---|---|---|---|---|
| 1. | భారత రైల్వే 1970-71 | 1,091 | 22,343 | 11,601 |
| 2. | బ్రిటిష్ రైల్వేలు 1969 | 5,321 | 15,117 | 6,486 |
| 3. | కెనేడియన్ రైల్వే 1969 | 1,240 | 12,863 | 3,917 |
| 4. | ఫ్రెంచ్ రైల్వే 1969 | 2,193 | 10,618 | 3,536 |
| 5. | జర్మన్ ఫెడరల్ రైల్వే 1969 | 2,276 | 7,566 | 2,852 |
| 6. | జపనీస్ రైల్వే 1969 | 743 | 7,289 | 2,707 |
| 7. | యు.యస్. క్లాస్ రైలు రోడ్లు 1969 | 1,568 | 3,118 | 1,920 |

Note : I. No. of Wagons utilised to move a million Net tonne Kms. per pay.
II. Net Tonne Km. moved per annum per tonne. per capacity.
III. Total Traffic units per unit Km. per annum (in thousands)

ఇతర దేశాల రైల్వేల సామర్థ్య స్థాయితో పోల్చినపుడు (ఒక జపాన్ తప్ప) మన దేశ సామర్థ్య స్థాయి హెచ్చుగా ఉన్న విషయాన్ని పై పట్టిక 13.4లో గమనించవచ్చు. జాతీయ రవాణా విధానంపై (National Transport Policy Committee) (1980) తెలిపిన మేరకు 1950-51 నుంచి 1990 నాటికి రవాణా శక్తిని సృష్టించడంలో నిరంతర వృద్ధి రేటును సాధించింది. ట్రాఫిక్ పెరుగుతున్న కొద్దీ సృష్టించిన రైల్వే ఆస్తులను సాంద్రంగా ఉపయోగించింది.

B R A O U

మొదటి ప్రమాణంలో పరిశీలించిన బ్రిటిష్, జర్మన్, ఫ్రెంచి రైల్వేలు వంటివి వరుసగా మూడు స్థానాలలో వుండగా అమెరికా, భారత దేశాలు నాల్గు, ఐదు స్థానాలను క్రమంగా ఆక్రమించాయి. రెండవ ప్రమాణంలో పరిశీలించిన మొదటి మూడు స్థానాలు జపనీస్, భారత్, కెనడ రైల్వేలు సాధించగా నాల్గు, ఐదు, ఆరవస్థానాలు మాత్రం అమెరికా, ఫ్రెంచి, జర్మన్ రైల్వేలు సాధించాయి. మూడో ప్రమాణంలో చూపిన మొదటి మూడు స్థానాలలో జపనీస్, భారత్, అమెరికా వంటి ముందుండగా నాలుగు, ఐదు, ఆరు స్థానాలు మాత్రం జర్మన్, ఫ్రెంచి, బ్రిటన్ రైల్వేలు ఆక్రమించాయి.

## 13.3.5 రైల్వేల అభివృద్ధిలో సమస్యలు

పరిమాణాత్మకంగాను, గుణాత్మకంగాను గణనీయమైన అభివృద్ధి సాధించినప్పటికీ పెరుగుతున్న అవసరాల దృష్ట్యా అవి ఇంకా సరిపోయినంతగా లేకపోవడమే కాకుండా వాటి నిర్వహణలో అనేక లోటుపాట్లు ఉన్నట్లు గమనించడం జరిగింది.

రైల్వేల కొరత అనేక అంశాల దృష్ట్యా రైల్వే పద్ధతిలో కొరతలు ఏర్పడ్డాయి. వాటిలో మైలేజి తక్కువగా ఉండడం ఒకటి. పెరుగుతున్న జనాభా, దూర ప్రాంతాలు, పెరుగుతున్న వ్యవసాయ, పరిశ్రమల అభివృద్ధి దృష్ట్యా గమనించినపుడు రైల్వే రవాణా కొరత స్పష్టమవుతుంది. ప్రతి లక్ష జనాభా ఒకంటికి రైల్వే మైలేజి అభివృద్ధి చెందిన దేశాల్లో అధికంగా ఉండగా (కెనడా, బ్రిటన్ 465, అమెరికా 224) భారతదేశంలో అది కేవలం 9.5

మాత్రమే ఉంది. అదే 100 చదరపు మైళ్ళకు రైలు మార్గాల నిడివి వరుసగా ఇంగ్లాండు 20, కెనడా 10, అమెరికా 6.6 శాతంకాగా భారతదేశంలో అది 2.7 చదరపు మైళ్ళుంది.

a) రైల్వేల విస్తరణలో ప్రాంతీయ వ్యత్యాసాలు : రైల్వే నిర్మాణంలో ప్రాంతీయ వ్యత్యాసాలు ఏర్పడి వెనకబడిన ప్రాంతాల్లో వీటి సేవలు అల్పంగా ఉన్నాయి. మధ్య ప్రదేశ్, త్రిపుర, కేరళ, గుజరాత్, బీహార్‌లలో ఇట్లాంటి సేవలు అత్యల్పంగా ఉన్నాయి.

b) ఆధునికీకరణ : ఆధునికీకరణ వేగం అత్యల్పంగా ఉంది. రైలు మార్గం విద్యుదీకరణ సంతృప్తికరంగా లేదు. అట్లాగే వేగంగా నడిచే రైళ్ళు (100 కి.మీ. పైబడి) చాలా పరిమితం.

c) భద్రత, ప్రయాణీకుల సౌకర్యాలు : భద్రత, ప్రయాణీకుల సౌకర్యాల కల్పనలో చేయవలసింది ఇంకా ఎక్కువగా ఉంది. భద్రత విషయంలో భారత దేశానికి హెచ్చు రాంకింగ్ ఉండగా అది ఐదవ స్థానాన్ని ఆక్రమిస్తుంది. ప్రయాణీకుల సౌకర్యాల విషయంలో కూడా అనేక లోటు పాట్లున్నాయి. రెండవ తరగతి బోగీలు కొరతగా ఉండటం, అందువల్ల జనం క్రిక్కిరిసి పోవడం, తాగేనీటి కొరత, చిన్న అసంతృప్తికరమైన మలమూత్రశాలలు, బుకింగ్, రిజర్వేషన్, వేచియుండే గదుల విషయంలో అల్పంగాను సరియైన తీరుగా లేవు. అందువల్ల వీటి ఏర్పాటు కోసం రైల్వేలకు ఎక్కువ కేటాయింపులు చేయవలసి ఉంటుంది.

d) ద్రవ్యవనరుల కొరత : చాలా సంవత్సరాలుగా రైల్వే బడ్జెట్ లోటుతో నడుస్తోంది. వాస్తవంగా రైల్వేలు ప్రభుత్వానికి బాగా బాకీ పడ్డాయి. ఈ లోటు ఏర్పడటానికి ప్రధాన కారణాలు మూడు : (1) బొగ్గు, డీజిల్ ఉత్పాదకాల వ్యయాలు పెరగటం, సిబ్బంది వేతనాలు పెరగడం, రేట్లు పెరగడం (2) సామాజిక ప్రయోజనాలు పూరించటానికి పెరుగుతున్న రైల్వే వ్యయం, ఆహార ధాన్యాలు, మేత, ఉప్పు వంటి వాటిని నామమాత్రపు ఖర్చులతో రవాణా చేయడం పెద్ద పెద్ద నగరాల్లో రేట్లు రాయతీయలను కల్పించి నడపడం వల్ల నష్టాలు వస్తున్నాయి. (3) రైల్వే ఆపరేషన్ల సామర్థ్యం అల్పంగా ఉండటం. ఒక వైపు వ్యాగన్ల శక్తిని సక్రమంగా వినియోగించుకోలేక పోవడం అయితే రెండో వైపు వ్యయాలు పెరుగుతున్నాయి. మొత్తం వ్యయంలో నిర్వహణ వ్యయాలు 1978-79లో హెచ్చు శాతం (87.5) కాగా ఆ తరవాత ఏడెనిమిది సంవత్సరాల కాలంలో ఈ శాతం మరింత పెరిగింది. (4) రైల్వే రేట్లను నిర్ణయించడంలో ఎప్పుడూ సమస్యలు ఎదురౌతూనే ఉన్నాయి. రైల్వే బడ్జెట్‌ను సంతులనం చేయాలనే లక్ష్యం ఒకవైపు ఉండగా, సామాజిక ప్రయోజనాలను పరిరక్షించడం వంటి వైరుధ్యాలను అధిగ మించాలి. సంతులితమైన ధరల విధానాన్ని ఏర్పాటు చేసుకోవలసి ఉంటుంది.

## 13.3.6 ముగింపు

భారతదేశంలో రైల్వేల అభివృద్ధి గణనీయంగా వున్నది. ప్రపంచ రైల్వేలతో పోలిస్తే నాల్గవ స్థానాన్ని ఆక్రమించుకొన్నది. ప్రభుత్వ రాబడులు ఈ రైల్వేల వల్ల ప్రశంసనీయంలో పెరిగినవి. వస్తువుల రవాణా విషయంలోను ఇతర రవాణా రంగాలకన్న ఈ రంగమే ఎక్కువ ప్రగతి సాధించింది.

రైల్వేల అభివృద్ధిలో కొరత ప్రాంతీయవ్యత్యాసాలు, ఆధునీకరణ, ద్రవ్యవనరుల కొరత వంటి వాటిలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నవి. వీటిని అధిగమించడానికి ప్రభుత్వం రానున్న కాలంలో శ్రద్ధ వహించ వలసి వున్నది.

BRAOU

## 13.4 రోడ్డు రవాణా

ఆర్థికాభివృద్ధి సాధించే ప్రక్రియలో రోడ్డు రవాణాకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. దేశా ఆర్థిక వ్యవస్థను తీర్చి దిద్దడంలో రోడ్డు నిర్మాణాలు ప్రాథమిక అవస్థాపన సౌకర్యంగా పని చేస్తుంది. సరిపడే రవాణా సౌకర్యాలు లేక పోతే ఏవిధమైన ఆర్థికాభివృద్ధి జరిగే ప్రసక్తి లేదని చెప్పవచ్చు, రోడ్డు రవాణా వల్ల ఆర్థికాభివృద్ధి జరుగుతూ, జాతీయ సమైక్యత ఎర్పడడంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. గ్రామీణ స్థానిక రవాణా అవసరాలను తీర్చడానికి రోడ్డురవాణా అతికీలకమైన పాత్ర వహిస్తున్నదని చెప్పడం అతిశయోక్తి కాదు. రైల్వేలు చేరుకోలేని చోట దీని ప్రాధ్యాత హెచ్చుగా ఉంటుంది. ప్రపంచ రోడ్డు నిర్మాణంలో భారతదేశం భౌగోళికంగా పెద్దది. రోడ్డు రవాణా నిరుద్యోగిత ఉపాధికల్పన, వివిధ ప్రాంతాల మధ్య అభివృద్ధికి తోడ్పడుతుంది. రైల్వేల నిర్మాణంలో పెట్టుబడులు అధికంగా ఉంటాయి. కాని రోడ్డు నిర్మాణంలో పెట్టుబడులు తక్కువేనని చెప్పవచ్చు. 1970లో రిజర్వుబ్యాంకు అధ్యయనం ప్రకారం ఒక కోటి రూ.లలో అత్యధిక ఉద్యోగిత అవకాశాలు ఈ రంగంలోనే సృష్టించబడినవి. రైల్వేలు ఎక్కువగా విదేశీయ పెట్టుబడులపై ఆధారపడి పని చేస్తున్నాయి. కాని రోడ్డు రవాణా మాత్రం ఎక్కువగా విదేశీ సహాయంపై ఆధారపడక దేశీయ స్వంత వనరులపై ఆధారపడి పని చేస్తున్నది.

### 13.4.1 వివిధ ప్రణాళికలలో పెట్టుబడులు

సరైన నిధులు అందుబాటులో లేనందున రోడ్డురవాణా అభివృద్ధి చాలా కాలంనుండి నిర్లక్ష్యంగా ఉండిపోయింది. 1928లో రోడ్డు అభివృద్ధి కమిటి సిఫారసుల మేరకు కేంద్ర రోడ్డు నిధిని ఎర్పాటు చేయడం జరిగింది. 1943లో రోడ్ల అభివృద్ధి నిమిత్తం దీర్ఘ దర్శి ప్రణాళికను తయారు చేయడం జరిగింది. దీన్నే 'నాగపూర్ ప్రణాళికగా' చెబుతారు. దీని ప్రకారం వ్యవసాయంగా అభివృద్ధి చెందిన ఏ గ్రామం కూడా మెయిన్ రోడ్డుకు 5 కి.మీటర్ల కన్న దూరంగా వుండరాదు. ప్రణాళికలలో రోడ్ల నిర్మాణాభివృద్ధి నిమిత్తం ప్రత్యేక శ్రద్ధ వహించడం జరిగింది.

మొదటి పంచవర్ష ప్రణాళికలో మనదేశంలో 1.57.019 కిలో మీటర్ల సర్ఫేస్ రోడ్లు 2,42,371 కిలోమిట్ల ఉన్నవి. ఈ ప్రణాళికాంతనికి రోడ్డు 1.83,023 కిలోమిటర్లకు సర్ఫేస్ రోడ్లు 3,15,321 కిలోమిటర్లకు సర్ఫేస్ రోడ్లు పెరిగింది. ఇందుకు గాను మొదటి పంచవర్ష ప్రణాళికలో రూ.లు 142 కోట్ల ఖర్చు చేసింది.

రెండవ ప్రణాళికలో సర్ఫేస్ రోడ్లు 1.83,023 నుండి 2,35,790 కిలోమిటర్లకు సర్ఫేస్ రోడ్లు 3.15,321 నుండి 4.73,330 కిలోనిటర్లకు పెరిగింది. ఈ ప్రణాళికలలో ఈ రోడ్ల నిర్మాణంపై రూ.లు 224 కోట్లు ఖర్చు చేసింది. సరిహద్దు ప్రాంతాలను అభివృద్ధి పరిచే నిమిత్తం 1960 సరిహద్దు రోడ్ల అభివృద్ధి బోర్డు (Boarder Roads Development Board) ని ఎర్పాటు చేయడం జరిగింది.

1959లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ప్రధాన ఇంజనీర్లు హైద్రాబాద్‌లో సమావేశం అయ్యారు వీరు రోడ్డు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన 20 సంవత్సారాలకు అంటే (1960-81) అభివృద్ధి ప్రణాళిక ముసాయిదాను తయారుచేశారు. రోడ్డుల అభివృద్ధిని ఈ కాలం అంతానికి 2.52,000 మైలు వరకు రోడ్లను 4,05,00 మైలు వరకు మైలేజి పెంచాలని కొరారు.

1) వ్యావసాయకంగా అభివృద్ధి చెందిన గ్రామంలో 6 కిలోమిటర్ల వరకు మెటల్ రోడ్డు 2.5 కి. మీటర్లకు ప్రతి రోడ్డును అభివృద్ధి పర్చడం 2) సే.మి ఆర్థికాభివృద్ధి చెందిన ప్రాంతంలోనైతే 13 కి.మి మెటల్ రోడ్డును, 5 కి.మిటర్ల వరకు 3) వెనకబడిన ప్రాంతాలలో 19 కి.మీటర్ల వరకు మెటల్ రోడ్డు, 8 కి.మీటర్ల వరకు ప్రతి రోడ్డును అభివృద్ధి పర్చడం వంటివి ఈ ప్రణాళిక ధ్యేయం.

మూడవ ప్రణాళికలో కూడా 20 సంవత్సరాల రోడ్ల అభివృద్ధి కార్యక్రమం ప్రకారంగా విస్తృత ధ్యేయాలు గల ప్రణాళిను తయారు చేశారు. రెండవ ప్రణాళిక వలే ఈ ప్రణాళికలో కూడా వెనకబడిన గ్రామీణా ప్రాంతాల మధ్య తగిన రోడ్లు సంబంధాలను ఎర్పరచేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. ఈ ప్రణాళికలో సర్ఫేస్ రోడ్లు 2,35,700 కి.మీటర్ల నుండి 2,85,300 వరకును సర్ఫేస్ లేని రోడ్లు 4,73,330 నుండి 6,78,200 కి.మీటర్ల వరకు విస్తరించాయి. ఈ రకమైన అభివృద్ధి కార్యక్రమాలపై మొదటి నాల్గు సంవత్సరాలలో రూ. 329.8 కోట్ల ఖర్చు చేయడమైంది.

నాల్గవ ప్రణాళిక కాలంలో కేంద్ర రంగంలో రోడ్లు అభివృద్ధి కార్యక్రమం నిమిత్తం రూ. 418 కోట్ల వ్యయం చేశారు. తక్కువ శ్రేణి కలిగిన రోడ్లు అభివృద్ధిపర్చి, రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తూ ప్రస్తుతం అందుబాటులోఉన్న జాతీయా రహదార్లను అభివృద్ధి పర్చడం జరిగింది. వివిధ రాష్ట్రాలలోను, కేంద్ర పాలిత ప్రాంతాలలోను ఉన్న రోడ్లను అభివృద్ధి పర్చడంలో ఈ ప్రణాళికలో రూ. 411 కోట్ల వ్యయం చేశారు. సర్ఫేస్ రోడ్ల పొడవు ఈ ప్రణాళిక 3,89,000 కి.మీ. నుండి 74,000 వరకు అదనంగా పెరిగింది.

ఐదవ ప్రణాళిక కాలంలో కేంద్ర రంగంలో రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలకై రూ. 44,544 కోట్ల ఖర్చు చేయడానికి నిర్ణయించారు. ఈ ప్రణాళికలో రూ. 310 కోట్ల అదనంగా ఖర్చు జరిగింది. జాతీయ రహదార్లను రైల్వే లైన్‌లో క్రాసింగ్‌ను చేసెందుకు వంతెనల నిర్మాణం గురించి రూ.లు 25 కోట్ల ప్రత్యేకంగా కలకత్తాలో ఖర్చు చేశారు. పాట్నాలో గంగా వంతెనను, హుగ్లీ వంతెనల అభివృద్ధికై ఈ ప్రణాళికలో రూ. 20 కోట్ల అదనంగా కేటాయించడం జరిగింది.

రాష్ట్ర కేంద్ర పాలిత ప్రాంతాలలో ఉన్న రోడ్ల అభివృద్ధికై రూ. 902 కోట్లు కేటాయించారు. ఇందులో బలహీనంగా వున్న వంతెనలను, లింగ్ తప్పిన రోడ్లను, నదులపై ఉన్న వంతెనల పునర్మిణం చేయడం వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ ప్రణాళికలో కనీస అవసరాల కార్యక్రమం కింద రోడ్ల అభివృద్ధిని గ్రామీణా ప్రాంతాలలో బాగా విస్తరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది.

ఆరవ పంచవర్ష ప్రణాళిక కింద కేంద్ర రంగంలో రూ. 830 కోట్లను రాష్ట్ర రంగానికి రూ.లు 2,600 కోట్లు కేటాయించడం జరిగింది. ఫలితంగా భారతదేశంలో రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలు గణనీయమైన అభివృద్ధిని సాధించాయని చెప్పవచ్చు. 1950-51లో రోడ్లు నిడివి 4,00,000కి.మీటర్లు వుండగా, 1961 నాటికి 7,26,727 కి.మీటర్లు. 1979 నాటికి 16,04,110 కి.మీటర్ల వరకు పెరిగింది. మొత్తం నిడివి మన దేశంలో 4 వంతుల కన్న ఎక్కువగా పెరిగిందని చెప్పవచ్చు. 30 సంవత్సరాల కాలంలో ప్రయాణీకుల సంఖ్య 23 మిలియన్ల నుండి 270 బిలియల్ల కి.మీటర్ల వరకు పెరిగింది. అంటే మూడు దశాబ్దాల కాలంలో 11 వంతుల పెరిగింది. అలాగే వస్తువుల సంఖ్య 15 వంతులు పెరిగింది.

ఏడవ ప్రణాళికలో జాతీయ రహదారుల లోపాలను సరిదిద్దడానికి కనీస అవసరాల కార్యక్రమాల కింద గ్రామీణ రోడ్లను అభివృద్ధి పర్చడం రోడ్లు రవాణాలో ఉద్యోగిత, ఉత్పాదకత, ఇంధన పొదుపు వంటి ధ్యేయాలను సాధించేందుకు ఇందులో కేంద్ర రంగాలకు రూ. 1,019,75 కోట్లు రాష్ట్ర రంగాల కింద రూ. 4,180,20 కోట్లు కేటాయించారు.

## 13.4.2 రోడ్డు రవాణా అభివృద్ధి తీరు

ఇప్పుడు రోడ్డు రవాణా అభివృద్ధి తీరును పరిశీలిద్దాం.

**పట్టిక - 13.5 రోడ్డు రవాణా అభివృద్ధి తీరు (1950-51 - 1990-91)**

| | 1950-51 | 1960-61 | 1970-71 | 1980-81 | 1990-91 |
|---|---|---|---|---|---|
| రోడ్లనిడివి మొత్తం (వేల కి.మీ.) | 400.0 | 524.0 | 918.0 | 1491.0 | 2037.0 |
| సర్ఫేస్ చేసినవి | 157.0 | 263.0 | 398.0 | 788.0 | 1001.0 |
| జాతీయ రహదార్ల నిడివి :(వేల కి.మీ.) | | | | | |
| మొత్తం : | 22.0 | 24.0 | 24.0 | 32.0 | 34.0 |
| సర్ఫేస్ చేసినవి | 22.0 | 21.0 | 23.0 | 32.0 | 34.0 |
| రాష్ట్ర రహదార్ల నిడివి | | | | | |
| మొత్తం | N.A. | N.A. | 57.0 | 94.0 | 127.0 |
| సర్ఫేస్ చేసినవి | N.A. | N.A. | 52.0 | 90.0 | 122.0 |
| రిజిష్టర్డ్ వాహనాల సంఖ్య (వేలలో) | | | | | |
| మొత్తం వాహనాలు | 306.0 | 665.0 | 1865.0 | 5187.0 | 21494.0 |
| వస్తు రవాణా వాహనాలు | 82.0 | 168.0 | 343.0 | 528.0 | 1479.0 |
| బస్సులు | 34.0 | 57.0 | 94.0 | 154.0 | 352.0 |
| రవాణా రాబడి (కోట్ల రూ.) | | | | | |
| కేంద్ర | 35.0 | 112.0 | 452.0 | 1423.0 | 4250.0 |
| రాష్ట్ర | 13.0 | 55.0 | 231.0 | 750.0 | 3160.0 |

' (1) 89-90 కి చెందిన దత్తాంశం

Source : (Economic Survey) 1991-92

B R A O U

పట్టిక 13.5లో 1950-51 నుండి 1990-91 నాటికి రోడ్డు రవాణా అభివృద్ధి తీరు చూడవచ్చు. 1950-51 1990-91 మధ్య మొత్తం రోడ్ల నిడివి 400 వేల కి.మీ. నుంచి 2037 వేల కి.మీ.లకు పెరిగింది. కాగా వాహనాల సంఖ్య ఇంతకన్న ఎక్కువ రేటులో పెరిగింది. రోడ్డు వ్యవస్థపై ప్రయాణీకుల రవాణా 1950-51లో 23 బిలియన్ (P.K.M.)లుండగా 1978-79 నాటికి అది 270కి పెరిగింది. అదే కాలంలో వస్తు రవాణా 5.5 నుంచి 81 బిలియన్ (T.K.M.) లకు పెరిగింది. యాంత్రిక రవాణా ప్రయాణీకుల విషయంలో 1950-51లో 26 శాతముండగా 1977-78కి దాని వాటా 59 శాతానికి పెరిగింది. అదే కాలంలో వస్తు రవాణా విషయంలో 11 శాతం నుంచి 32 శాతానికి పెరిగింది. ఇంకొక ప్రధానమైన గమనిక ఏమంటే 1978-79 నాటికి యాంత్రిక ప్రయాణీకుల రవాణా వాహనంలో 55 శాతం ప్రభుత్వ రంగంలో ఉండడం గమనార్హం. వీటిని రవాణా వాహనంలో 55 శాతం ప్రభుత్వ రంగంలో ఉండడం గమనార్హం వీటిని నిర్వహిస్తున్న సూచికలు, సామర్థ్య సూచికలు అయిన బస్సుల ఉపయోగం, లోడు ఫ్యాక్టర్స్, ఇంధన వినియోగంపై నిర్వహించిన అధ్యయనాలను బట్టి ఇంకా అభివృద్ధి పరచడానికి అవకాశాలున్నట్లు పేర్కొన్నాయి. వస్తు రవాణా వాహనాలు ప్రధానంగా ప్రయివేటు రంగంలోనే ఉన్నాయి.

## 13.4.3 భారతదేశంలో రోడ్డు రవాణా అభివృద్ధిలో లోపాలు

రోడ్డు రవాణా అభివృద్ధి ధోరణిని పరిశీలించినప్పుడు వాటి లక్షణాలు ఈ విధంగా ఉన్నాయి.

(1) పెరుగుతున్న జనాభా, ఉత్పత్తి గమనశీలతలను పోల్చి చెప్పినప్పుడు రోడ్డు రవాణా అభివృద్ధి నెమ్మదిగానే కొనసాగుతున్ననట్లు తెలుస్తుంది. 1984-85 నాటికి ప్రతి 100 చ.కి.మీ.లకు రోడ్డు నిడివి 41.8 కి.మీ. మాత్రమే ఉంది. కాగా దీనిలో సర్ఫేస్ చేసినది 18.9 కి.మీ. మాత్రమే. ఒక లక్షా జనాభాకు ఉన్న రోడ్ల నిడివి 293 కి.మీ. మాత్రమే కాగా ఇది అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినప్పుడు చాలా అల్పంగా ఉంది.

(2) ఇంతే కాకుండా రోడ్ల పరిస్థితిలో వివిధ రాష్ట్రాల మధ్య, ప్రాంతాల మధ్య వ్యత్యాసాలున్నాయి. ఉత్తర ప్రదేశ్, బీహార్‌లాంటి రాష్ట్రాలు ఈ విషయంలో వెనకబడి ఉండగా దీనికి భిన్నంగా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఈ పరిస్థితి కొంత మెరుగ్గా ఉంది. రోడ్ల తీరులో పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య వ్యత్యాసాలున్నాయి. పర్వత ప్రదేశాలు, గిరిజన ప్రాంతాలలో అటు రైళ్ళు చేరలేక ఇటు రోడ్లు సక్రమంగా విస్తరించక పోవడం వల్ల రోడ్డు రవాణా లోపం ఎక్కువగా ఉంది.

(3) రోడ్లు తక్కువగా ఉండడమే కాకుండా ఉన్న రోడ్లు కూడా నాణ్యత లోపించి ఉండడం మరో లక్షణం. సర్ఫేస్ లేని రోడ్లు మరింత అధ్వాన్నంగా ఉంటున్నాయి. వీటి వల్ల యిబ్బందులు ఏర్పడుతున్నాయి.

(4) మన పొరుగు దేశాలైన శ్రీలంక, థాయిలాండ్, ఇండోనేషియా లాంటి దేశాలతో పోల్చినప్పుడు ప్రతి 100 కి.మీ.లకు ఉన్న వాహనాల సంఖ్య అదే విధంగా ప్రతి 1000 జనాభా ఒక్కంటికి వాహనాల సంఖ్య మన దేశంలోనే అత్యల్పంగా ఉంది.

(5) పై అంశాల దృష్ట్యా రవాణా వ్యయాలు పెరుగుతున్నాయి.

BRAOU

## 13.4.4 ముగింపు

ఆర్థికాభివృద్ధిలో రోడ్డు రవాణా పాత్ర, అది ఈనాడు ఎదుర్కొంటున్న సమస్యల దృష్ట్యా ప్రణాళికలలో
పెట్టుబడి శాతాన్ని పెంచుతూ రోడ్డు మైలేజిని పెంచడం ముఖ్యం. మన దేశంలో ఉన్నత రహదారులపై (High-
way) చేస్తున్న వ్యయం జాతీయదాయంలో ఒకశాతం కన్న తక్కువగా ఉంది. వివిధ ప్రాంతాల మధ్య రోడ్డు
రవాణా విషయంలో నెలకొన్న అసమానతలను తగ్గించే విధంగా గ్రామీణ, పర్వత, గిరిజన ప్రాంతాలను ప్రత్యేక
స్థాయిలో అభివృద్ధి పరచాలి. జాతీయీకరణ ప్రక్రియ ద్వారా రోడ్డు రవాణా సంస్థల పని తీరును మెరుగుపరచడం
ఒక వంతైతే, ప్రైవేటు వాహనాలపై విధిస్తున్న నిర్బంధాలు, అధిక రవాణా పన్నుల భారాన్ని, రిజిస్ట్రేషన్, శకటాల
పన్నుల భారాన్ని తగ్గించి నిర్వహణ వ్యయాలను తగ్గించే రీతిగా చర్యలు చేపట్టడం ఇంకోవంతు. జాతీయీకరణ
వల్ల ఉత్పన్నమైన అనిశ్చిత పరిస్థితిని మెరుగు పరచాలి. ప్రైవేటు, ప్రభుత్వ నిర్వహణకు సమన్వయపరచాలి.
అప్పుడే రోడ్డు రవాణాను మిగతా రవాణా వ్యవస్థలతో హేతుబద్ధంగా సమన్వయపరచడం సాధ్యమవుతుంది. అపుడే
రోడ్డు రవాణా దేశ అభివృద్ధిలో నిర్వహించవలసిన పాత్రను సక్రమంగా నిర్వహించగలుగుతుంది.

## 13.5 పౌరవైమానిక రవాణా

ఆధునిక ప్రపంచంలో ఉన్న ప్రయాణ సాధనాల్లో ముఖ్యమైన పౌరవైమానిక రవాణా. ఇది అన్ని ప్రయాణ సాధనాలలో కన్న అతివేగంగా ప్రయాణాన్ని తక్కువ కాలంలో అందించడంలోనే కాకుండా, దూరప్రయాణాల్లో ఎంతో కాలాన్ని ఆదా చేస్తుంది. కాబట్టి దూరప్రాంతాలకు ప్రయాణీకులను చేరవేయడంలో కీలక పాత్ర వహిస్తుంది. అల్పసామర్థ్యపు మానవ వనరులున్న భారతదేశం వంటి వెనకబడిన దేశాలలో సాంకేతిక, నిర్వహణ, పాలనాసంబంధమైన నైపుణ్యాలను పెంపొందించడంలో దీని పాత్ర ప్రముఖమైనదిగా భావించడమైనది.

మన దేశంలో పౌర వైమానిక రవాణాను 1920లో ప్రారంభించారు. అపుడు విమానాశ్రయాలను నిర్మించే బాధ్యత ప్రభుత్వం వహించింది. 1932లో తాతా ఎయిర్‌వేస్ సంస్థ దేశంలో వైమానిక రవాణా సౌకర్యాలను ప్రవేశ పెట్టింది. 1946 భారత ప్రభుత్వం తన విధానాన్ని వ్యక్తపరుస్తూ ప్రైవేటు కంపెనీల ద్వారానే పౌర వైమానిక రవాణాను నిర్వహించాలని ప్రకటించింది. అందుకు లైసెన్సింగ్ బోర్డును 1946లోనే ఏర్పాటు చేసింది. స్వాతంత్ర్యానంతరం 'నాలుగేళ్ళ కాలంలో 6 కోట్ల రూ.లను వెచ్చించి పౌర విమానయాన్ని మెరుగు పరచడానికి, వాటి కార్యకలాపాలను వివిధ మండలాలకు శాస్త్రీయంగా కేటాయించడానికి, నాలుగు కంపెనీలుగా పునర్వ్యవస్థీకరించడానికి గాను రాజాధ్యక్ష కమిటి సూచనలను చేసింది. అటువంటి విలీనీకరణానికి కంపెనీలు ఒప్పుకోక పోవడం వల్ల 1953లో వైమానిక రవాణాను ప్రభుత్వం జాతీయం చేసింది. జాతీయాకరణ వల్ల నిర్వహణ సామర్థ్యం పెరిగి, ఖర్చులు తగ్గుతాయని ఆశించింది. జాతీయం చేసిన తరవాత రెండు కార్పొరేషన్‌లు ఏర్పాటయ్యాయి. (1) ఏయిర్ ఇండియా ఇంటర్నేషనల్ (2) ఇండియన్ ఏయిర్‌లైన్స్ కార్పొరేషన్.

### 13.5.1 వివిధ ప్రణాళికలలో పౌరవైమానిక రవాణా అభివృద్ధి

పౌరవైమానిక రవాణాలను అభివృద్ధి పరిచే నిమిత్తం వివిధ ప్రణాళికలలో ప్రభుత్వాలు ఆవశ్యతను గుర్తించి ప్రాముఖ్యమిచ్చింది. దీని అభివృద్ధికై మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రారంభంలో కోట్ల 6.6 రూ.లు హెచ్చించడం జరిగింది. మొదటి ప్రణాళికలో రూ. 7.24 కోట్ల ఖర్చుచేసింది. విమానాశ్రయాలలో లోపాలను సవరించి సమాచార, ఇతర సామగ్రి అభివృద్ధి పర్చడంపై ఖర్చు చేయడం జరిగింది. దేశీయ అంతర్జాతీయ ప్రయాణపు అవసరాలకు కావలసిన వివిధ సదుపాయాలను సమకూర్చడంలో రెండవ ప్రణాళికలో రూ.15.91 కోట్ల ఖర్చు చేయడం జరిగింది. అంతర్జాతీయ స్థాయిలో వైమానిక రంగాన్ని అభివృద్ధి పర్చడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్వయించడానికి మూడవ పంచవర్ష ప్రణాళికలో రూ. 25.5 కోట్లు వెచ్చించారు. నాల్గవ పంచవర్ష ప్రణాళికలో ఈ రంగం అభివృద్ధి నిమిత్తం రూ. 185.50 కోట్ల ఖర్చు చేయాలని భావించారు.

నూతన విమానాశ్రయాల ఏర్పాటుకు కావలసిన సదుపాయాన్ని ఏర్పచేందుకు విమానాశ్రయాల సామర్థ్యాన్ని పెంచేందుకు వైమానిక సమాచారాన్ని అధునాతంగా తీర్చిదిద్ది, పటిష్ఠ పర్చేందుకు ఐదవ పంచవర్ష ప్రణాళికలో రూ. 335 కోట్ల కేటాయించారు. దీనిలో 350 మిలియన్ల టన్ను కి.మీటర్ల నుండి 800 మిలియన్ల్ టన్నులకు భారతీయ వైమానిక కార్పొరేషన్ సామర్థ్యం పెరిగింది. అత్యల్పమైన 860 మిలియన్ల నుండి 1,200 మిలియన్ల టన్నులకిలోమీటర్లు పెరిగింది.

1971 ప్రారంభంలో భారతదేశం జంబోజెట్ యుగంలో ప్రవేశించింది. నాలుగు జంబోజెట్ విమానాలను నడిపించడం ప్రారంభమైంది. 1976 డిసెంబర్‌లో దేశీయంగా సేవలందించేందుకు, పెద్ద తరహా వైమానిక బస్సులను ప్రవేశపెట్టారు. అదనపు శక్తిని సమకూర్చి, విమానాశ్రయాలపై ఒత్తిడిని తగ్గించడానికి, ఉన్నవనరులను సక్రమంగా వినియోగించుకోవడానికి, వర్క్‌షాపులను, నిర్వహణ సౌకర్యాల కల్పనకు ఆరో పంచవర్ష ప్రణాళికలో రూ. 931 కోట్ల ఖర్చు చేసింది. వనరుల కొరత తీవ్రంగా వున్నందువల్ల ఏడవ పంచవర్ష ప్రణాళికలో రూ. 730 కోట్లు మాత్రమే కేటాయించండం జరిగింది.

BRAOU

భారతదేశంలో పౌరవైమానిక సౌకర్యాలను అభివృద్ధి పర్చడానికి అనుకూల వాతావరణం ఉన్నప్పటికి అభివృద్ధి మాత్రం కావలసినంత మెరకు జరగలేదు. కాని ఇతర రవాణా సౌకర్యాలతో పోల్చిచూస్తే వైమానిక రవాణా అభివృద్ధి బాగా జరిగింది. భారత దేశ ప్రభుత్వం 1972లో భారతదేశవైమానిక సంస్థ (IAAI) ఏర్పాటు చేసి, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు కేంద్రాలకు నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. 1981లో వాయుదూత్‌ను ప్రవేశ పెట్టింది. నేటికి 45 కేంద్రాలలో వాటి సేవాలను అందించడం జరిగింది. 1985లో పవన్ హన్స్‌ని ఏర్పాట చేసి, సహజ వాయువు, కార్పొరేషన్ సంస్థ (ONGC)కు అవసరాలకు హెలికాప్టర్ సౌకర్యాలను అందించడం జరిగింది. 1990-91లో (ATKMS)లో దానిశక్తి 28.8 మిలియన్ల టన్నులు పెరిగింది. వైమానిక రవాణా రంగంలో పోటీ వాతావరణాన్ని పెంచి, దేశంలో వైమానిక సేవలను మరింతా ఏర్పాటు చేసేందుకు భారత ప్రభుత్వం వైమానిక కార్పొరేషన్ చట్టం 1953 మార్పి ఏకస్వామ్య ధోరణులను తగ్గించడానికి ప్రయత్నిస్తున్నది. దీని అభివృద్ధి కార్యక్రమాలను పట్టిక 13.5లో పరిశీలించవచ్చు.

### పట్టిక - 13.5 వైమానిక రవాణా అభివృద్ధి : 1960-61 - 1990-91

| | 1960-61 | 1970-71 | 1980-81 | 1990-91 |
|---|---|---|---|---|
| **1. మొత్తం వాహనాలసంఖ్య** | | | | |
| a) ఏయిర్ ఇండియా | 13 | 10 | 17 | 22 |
| b) ఇండియన్ ఏయిర్ లైన్స్ | 88 | 73 | 49 | 59 |
| c) వాయుదూత్ | N.A | N.A | N.A | 218 |
| **2. రాబడినిచ్చే టన్ను కి.మీ. (కోట్లు)** | | | | |
| a) ఏయిర్ ఇండియా | 7.56 | 27.52 | 98.01 | 138.07 |
| b) ఇండియన్ ఏయిర్ లైన్స్ | 10.00 | 20.00 | 40.00 | 69.42 |
| c) వాయుదూత్ | N.A | N.A | 0.03 | 1.87 |
| **3. చేరవేసిన ప్రయాణీకుల సంఖ్య (లక్షలు)** | | | | |
| a) ఏయిర్ ఇండియా | 7.27 | 4.87 | 14.18 | 21.61 |
| b) ఇండియన్ ఏయిర్ లైన్స్ | 7.90 | 21.30 | 54.10 | 78.66 |
| c) వాయుదూత్ | N.A | N.A | 0.19 | 4.42 |
| 4. ప్రయాణీకులకు (Handle) చేసింది (లక్షలు) (IAAI) విమానాశ్రయాలు | N.A | N.A. | 107.38 | 177.23 |
| 5. కార్గొను (Handle) చేసింది (వేల టన్నులు) | N.A | N.A. | 178.70 | 377.33 |

[1] ప్రావిజనల్ - Air Craft from I.A. - N.A. : Not Available

Adopted from Economic Survey 1991-92

B R A O U

పట్టిక 13.5లో వైమానిక రవాణా అభివృద్ధి 1960-61 నుండి 1990-91 వరకు ఎలా జరిగిందో గమనించవచ్చు. మనదేశంలో 1960-61లో ఎయిర్ ఇండియా 13 సంఖ్య వుండగా 1990-91 నాటికి 22కి పెరిగింది. కాని ఇండియన్ ఏయిర్ లైన్స్ సంఖ్య 1960-61లో 88 నుండి 1990-91 నాటికి 59 తగ్గిపోయింది. ఈ వైమానిక రవాణా వల్ల వచ్చే రాబడిని పరిశీలిస్తే, ఏయిర్ ఇండియా ద్వారా లాభించే రాబడి ఇండియన్ ఏయిర్‌లైన్స్‌కన్న ఎక్కువేనని గమనించవచ్చు. వాయుదూత్ వల్ల కూడా రాబడి స్వల్పంగా పెరిగింది. చేరవేసిన ప్రయాణీకుల సంఖ్య ఏయిర్ ఇండియా కన్న ఇండియన్ ఏయిర్‌లైన్స్ ప్రయాణీకుల సంఖ్య ఎక్కువే. విమానాశ్రయాల ద్వారా చేరిన ప్రయాణీకులు కార్పొరేషన్ ద్వారా చేరిన వస్తువుల సంఖ్యలు పెరిగాయి.

### 13.5.2 ముగింపు

పౌర వైమానిక రవాణా ఆవశ్యకతను గురించి ప్రణాళికలలో భారత ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చింది. భారతదేశం సరళీకృత ఆర్థిక విధానాన్ని అనుసరించిన తరువాత పౌర వైమానిక రవాణాలో ప్రైవేటు సర్వీసులను అంగీకరించడం జరిగింది.

## 13.6 నౌకా రవాణా

నదుల మీద, కాలవల మీద కొనసాగించే దేశంలోపలి నీటి రవాణా అతి చౌకగా ఉండే రవాణా మార్గం. మనదేశంలో ఉత్తర ప్రాంతంలోని నదులు జీవనదులై ఉన్న కారణంగా సంవత్సరం పొడువున రవాణా సౌకర్యాన్ని కల్పించడానికి అనువుగా ఉన్నాయి. అస్సాం, బీహార్, బెంగల్ రాష్ట్రాలలో నీటి రవాణా ఉపయోగకరంగా ఉంది. బరువైన సరుకులు రవాణా చేయడానికి ఇది చాలా అనువైనది కాగా ఈ రాష్ట్రాలలో సరుకు రవాణా 50 శాతం వరకు నదుల మీద జరుగుతుంది. స్వాతంత్ర్యానికి ముందు రైల్వేలను అభివృద్ధి పరుస్తున్న సందర్భంలో దేశంలోని నీటి రవాణాను నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ వనరుల ప్రాధాన్యత కొంత సన్నగిల్లింది. ప్రణాళికల కాలంలో ఒక కోటి రూ॥ లు మాత్రమే వెచ్చించడం జరిగింది. మొదటి ప్రణాళికలో జల మార్గాలను అభివృద్ధి పరచడానికి గంగా, బ్రహ్మపుత్ర బోర్డునొకదానిని స్థాపించి ఉత్తర ప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, అస్సాంలో కార్యక్రమాన్ని, నివేదికననుసరించి ఆ తరవాతి కాలంలో కొన్ని పథకాలను చేపట్టడం జరిగింది. ఐదు, ఆరు, ఏడు ప్రణాళికల్లో అనుగుణంగా దేశీయ పడవలను ఆధునీకరించడం, ఉత్పాదకతను పెంచడం వైపు దృష్టిని సారించడం జరిగింది. 1975 నాటికి యాంత్రీకరించిన పడవల ద్వారా సుమారుగా 16 మిలియన్ టన్నుల సరుకును రవాణా చేయడం జరిగింది. ఏడో ప్రణాళికలో 226 కోట్లను కేటాయిస్తూ కేంద్రం దేశంలోపలి నీటి రవాణా కార్పొరేషన్ నొకదానిని ఏర్పాటు చేసింది.

మన దేశానికి 4200 మైళ్ల పొడువుగల సముద్ర తీరం ఉన్నందు వల్ల తీర ప్రాంతాల మధ్య వ్యాపారం నిర్వహించడానికి నౌకారవాణా తోడ్పడుతుంది. అదే విధంగా నౌకారవాణా విదేశీ వ్యాపారానికి తోడ్పడుతుంది. నౌకారవాణా అభివృద్ధి ప్రధానంగా ఓడల సంఖ్య, ఓడ రేవుల సంఖ్య, స్థితిపైన ఆధారపడి ఉంటుంది. స్వాతంత్ర్యానికి పూర్వం నౌకా రవాణా అభివృద్ధి చాలా అల్ప స్థాయిలో ఉంది. 1947 నాటికి ఓడల సంఖ్య 42 కాగా వాటి టన్నేజ్ ఒక లక్షా జి.ఆర్.టి. కన్న తక్కువ. నౌకా రవాణాను అభివృద్ధి పరచడానికి అనుసరించవలసిన తీరును సూచించడానికి 1947లో భారత ప్రభుత్వం నౌకావిధాన సంఘాన్ని ఏర్పాటు చేసింది. 1950లో కోస్తా వ్యాపారాన్ని పూర్తిగా మన దేశ నౌకలకే కేటాయించాలని నిర్ణయించింది. స్వాతంత్ర్యానికి ముందు విదేశీ వ్యాపారంలో కేవలం రెండు శాతం మాత్రమే మన నౌకలు నిర్వహించగలిగాయి.

**వివిధ ప్రణాళికలలో నౌకా రవాణా అభివృద్ధి**

స్వాతంత్ర్యానికి ముందు నౌకా రవాణా లోటుపాట్లను సరిదిద్దడం, పెరుగుతున్న విదేశీ వ్యాపార అవసరాలకు అనుగుణంగా నౌకా రవాణాను అభివృద్ధి పరచడానికి ప్రణాళికలో ఉచితమైన ప్రాముఖ్యం ఇవ్వడం జరిగింది. మొదటి రెండు ప్రణాళికల్లో నౌకా రంగానికి వరుసగా రూ. 26 కోట్లు రూ. 45 కోట్లు 9.05 లక్షల జి.ఆర్.టి.కి పెంచడం జరిగింది. అదే కాలంలో కోస్తా నౌకా రవాణాలో కొద్ది మార్పు రాగా విదేశీ సరుకు రవాణా 1.74 లక్షల జి.ఆర్.టి. నుంచి 6.13 లక్షల జి.ఆర్.టి.కి పెరిగింది. దీని వల్ల నౌకా రవాణా శక్తి మన మొత్తం విదేశీ రవాణాలో 9 శాతానికి పెంచుకోగలిగింది. మూడో ప్రణాళికలో రూ. 55 కోట్లను వెచ్చించి ప్రభుత్వ రంగంలో నౌకా టన్నేజ్‌ని పెంచడానికి పథకాలు రూపొందించింది. నాలుగో ప్రణాళికలో రూ. 135 కోట్లు, ఆరో ప్రణాళికలో రూ. 720 కోట్లు కేటాయించింది.

B R A O U

ఇట్లాంటి కృషి ఫలితంగా నౌకారంగం గణనీయమైన అభివృద్ధి సాధించి 1980 నాటికి నౌకల సంఖ్య 319కి పెరిగి అదే సం.లో 52.9 లక్షల జి.ఆర్.టి. రవాణా శక్తిని సంతరించుకొంది. దీని వల్ల రవాణా చేసిన సరుకు 1951-52లో 1.2 మి. టన్నుల నుంచి 1984-85లో 31.4 మి. టన్నులకు పెరిగింది. అయితే కోస్తా నౌకా రవాణా విషయంలో మాత్రం మొదటి రెండు ప్రణాళికలలో పెరిగిన నౌకల సంఖ్య1980 నాటికి బాగా తగ్గాయి. సరుకు రవాణా మాత్రం అదే స్థాయిలో నిలిచింది. 1978-79 నాటికి మొత్తం వ్యాపారంలో 31 శాతం భారత నౌకా వ్యవస్థ వాటాను పెంచుకోగలిగింది.

### నౌకా నిర్మాణ కేంద్రాల ఏర్పాటు

పెరుగుతున్న నౌకా రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ రంగంలో నాలుగు ప్రధానమైన నౌకా నిర్మాణ కేంద్రాలను ఏర్పాటు చేసింది. విశాఖపట్నం (హిందూస్తాన్ షిప్‌యార్డు), కలకత్తాలో (గార్డెన్ రీచ్ వర్క్‌షాప్), బొంబాయిలో (మెజగాన్ డాక్) నాల్గవది కొచ్చిన్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. నౌకా రవాణా ప్రత్యేక అవసరాల దృష్ట్యా నావికా శిక్షణా కేంద్రాలను బొంబాయి, కలకత్తా నగరాలలో షిప్పింగ్ కంపెనీల మధ్య సమన్వయాన్ని పెంపొందించడానికి, ప్రభుత్వానికి సలహా ఇవ్వడానికి కొన్ని సంస్థలను ఏర్పాటు చేయడం జరిగింది. అవి (1) నేషనల్ షిప్పింగ్ బోర్డు (National Shipping Board), (2) షిప్పింగ్ కోఆర్డినేషన్ కమిటి, (Shipping Co-ordination Committee) ఆల్ ఇండియా షిప్పింగ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసింది.

### ఓడ రేవుల అభివృద్ధి

పెరుగుతున్న నౌకాశక్తితోపాటు రేవులను, నౌకా రవాణా సాధనాలను అభివృద్ధి పరచడం జరుగుతుంది. తీర ప్రాంతం పొడవైనది అయినప్పటికీ ప్రధానమైన ఓడరేవుల సంఖ్య పదింటికి మాత్రమే పరిమితమైంది. భారతదేశం నిర్వహిస్తున్న వ్యాపారంలో 25 శాతం ఒక బొంబాయి ఓడ రేవు నుంచే నిర్వహించబడుతుంది. కలకత్తా, కొచ్చిన్, ఖాండ్లా, మద్రాస్, మార్మగోవా, పరాదీప్, మాంగుళూర్ ఇతరమైన ఓడరేవులు. ఇట్లాంటి పెద్ద ఓడ రేవులకు తోడుగా దేశంలో 139 మధ్యతరహా చిన్న తరహా ఓడరేవులను అభివృద్ధి పరచడం జరిగింది. కొత్త ఓడ రేవులను ఒకవైపు పెంచుకొంటూనే మరొకవైపు ఉన్నవాటిని ఆధునీకరించి అభివృద్ధి పరచడం జరుగుతూ వస్తున్నది. నాల్గో ప్రణాళిక కాలంలో రేవుల అభివృద్ధికి రూ. 280 కోట్లు కేటాయించారు. ఆరో ప్రణాళికలో రూ. 550 కోట్లు కేటాయించడం జరిగింది. నౌకారవాణా ఉపకరణాలైన లైట్‌హౌస్‌లు, (Light Houses), లైఫ్ బాయిస్ (Life Bouys) ఫాగ్ సిగ్నల్స్ (Fog Signals) వంటి వాటిని అవసరానుగుణంగా పెంపొందించడం జరుగుతుంది.

### నౌక రవాణాలో లోపాలు

ప్రణాళికా కాలంలో నౌకాశక్తి, ఓడరేవుల విషయంలో గణనీయమైన అభివృద్ధి సాధించినప్పటికీ ప్రస్తుత శక్తితో మన విదేశీ సరుకు రవాణా అవసరాలలో 40 శాతం మాత్రమే తీర్చుకొనగలుగుతున్నాం. సరుకుల నిర్వహణ సక్రమంగా లేని కారణంగా రేవుల వద్ద సౌకర్యాలు తగినంతగా లేనందువల్ల కొన్ని సందర్భాల్లో రేవుల మీద వత్తిడి పెరగడం, మరికొన్ని సందర్భాల్లో సరుకులను ఎక్కించడం, దించడంలో విపరీతమైన జాప్యాలు జరగడం వల్ల నిర్వహణలో అసమర్థత చోటు చేసుకొంటోంది. శ్రామిక నిర్వహణ సక్రమంగా లేక పోవడం వల్ల శ్రామిక సామర్థ్యం లోపాలు ఏర్పడుతున్నాయి.

ఓడ రేవు స్థాయిలో పాలనా సంబంధమైన జాప్యాలు, అడ్డంకులు వంటి కారణాల వల్ల పాలనా సామర్థ్యం లోపిస్తున్నది. కోస్తా వ్యాపారంలో ప్రత్యామ్నాయ రవాణా సాధనాలైన రైలు, రోడ్డు రవాణాల పోటీ వల్ల నౌకా కోస్తా రవాణా పూర్తి శక్తిని ఉపయోగించుకోలేకపోతోంది.



BRAOU

పై అంశాల దృష్ట్యా నౌకా శక్తిని విస్తరించడం ఓడ రేవులను తదనుగుణంగా అభివృద్ధి పరుస్తూ పాలనా సంబంధమైన అవరోధాలను అధిగమించే తీరుగా ఒక సమగ్రమైన నౌకా రవాణా విధానం రూపొందించుకొని అమలు పరచవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## 13.7 అవస్థాపన సౌకర్యాలు - శక్తి రంగాల అభివృద్ధి

జీవనానికి మూలకం శక్తి గాను, పారిశ్రామికాభివృద్ధికి అవసరపడే ఇంధనంగా పనిచేస్తుంది. శక్తి వినియోగం స్థూల జాతీయోత్పత్తికి మధ్య ఎంతో సంబంధమున్నదని ప్రపంచ దేశాల అనుభవం తెలియ చేస్తున్నది. తలసరి ఆదాయానికి, తలసరి శక్తి వినియోగానికి సంబంధమున్నది. శక్తి అన్ని ఉత్పత్తి కార్యక్రమాలకు కావలసిన ప్రాథమిక ఉత్పాదకం. ఇది ఆర్థికాభివృద్ధి జరుగుతున్న కొద్దీ, శక్తి వినియోగం బాగా కావలసివున్నది. శక్తి వినియోగానికి, తలసరి ఆదాయ స్థాయులకు వివిధ దేశాల మధ్యసంబంధాన్ని పరిశీలిద్దాం. మొదటి మూడు దేశాలు ఆర్థికాభివృద్ధి చెందుతున్నాయి. యు.కే, జపాన్, అమెరికా బాగా అభివృద్ధి చెంది అత్యధిక తలసరి ఆదాయం కలిగి ఉన్నాయి. 1992 నాటికి ఈ దేశాల వినియోగంలో 6.5 శాతం, అమెరికా శక్తి వినియోగంలో 3.1 శాతం అంటే ఎంత ఆర్థికాభివృద్ధి జరుగుతూవుందో అంతమేరకు తలసరి ఆదాయం పెరిగి శక్తి వినియోగం కూడా పెరుగుతుంది. భారతదేశం ప్రపంచ దేశాలలో జనాభా రీత్యా రెండవది అయినా, ప్రపంచంలోఉన్న దేశాల జాతీయాదాయం రీత్యా అతి తక్కువ కల్గిన దేశం. శక్తి వినియోగ స్థాయిలో కూడా భారతదేశం వెనకబడి పోయింది. కాని భారతదేశం శక్తి వినియోగం విషయంలో రోజు రోజుకు పురోభివృద్ధిని సాధిస్తోంది.

శక్తి వనరులను, వినియోగాన్ని రెండు రకాలుగా విభజించవచ్చు. మొదటిది వాణిజ్య వినియోగం, రెండవది వాణిజ్యేతర వినియోగం. మొదటి రకం వినియోగంలో బొగ్గు, చమురు, విద్యుచ్ఛక్తి వంటివి వస్తాయి. వీటిని వినియోగించేందుకు ధర చెల్లించవలసి వుంటుంది. ఈ రకపు వినియోగం భారతదేశపు శక్తి వినియోగాలలో 50 శాతం మేరకు వుంటుంది. వాణిజ్యేతర వినియోగాల్లో వంట చెరకు, కూరగాయాల దుబార (Vegetable Wastes), జంతువులశ్రమ, ఎండిన పేడ (Dried dung) వంటివి వుంటాయి. వీటి వినియోగానికి ప్రారంభంలో ధర చెల్లించవలసిన అవసరం లేక పోయినప్పటికీ, కొరత ఏర్పడిన కారణంగా వంట చెరకు ఎండిన పేడ (Dried Dung) వంటివి వినియోగంలో పట్టణ ప్రాంతాలలో ధర చెల్లించవలసి వుంటుంది. అన్ని రంగాల శక్తి రూపాలల్లో విద్యుచ్ఛక్తి వాడకం వాటా క్రమంగా పెరుగుతున్నందున తలసరి విద్యుచ్ఛక్తి వినియోగం ఆర్థికాభివృద్ధికి సూచికగా పని చేస్తుంది.

మన దేశంలో బొగ్గు, చమురు వంటి శిలాజ ఇంధనాలను (fossil fuels) విరివిగా వాడకం 19వ శతాబ్దంలో ప్రారంభమైంది. వీటి వినియోగం రాను రాను ఎక్కువగా పెరిగిపోయింది. శిలాజ ఇంధనాల నిల్వలు పరిమితం అయినవి. వీటి వినియోగం భారీగా పెరగటంతో వాటి నిల్వలు తరగిపోయాయి. అందుకే వాటిని తరిగే వనరులు (Non-renewable resources) అంటారు. వీటికి ప్రత్యామ్నాయ శక్తి వనరులు సూర్యశక్తి, జల విద్యుత్తు, సముద్రపుటలలు, గాలి తరగని వనరులు (Renewable) గా చెబుతారు. భవిష్యత్తులో శక్తి అభివృద్ధి ప్రక్రియలో వీటి ఎంపిక సమస్య ఉత్పన్న మౌతుంది.

BRAOU

## 13.7.1 బొగ్గు

మన దేశంలో బొగ్గు నిల్వలు 100 బి.టి.లుగా అంచనా వేయడం జరిగింది. ప్రణాళికల మొదటి కాలంలో రైల్వేలు ఇతర పరిశ్రమలను నిర్వహించడానికి ఆవిరియంత్రాలను వాడటం వల్ల బొగ్గు డిమాండు వేగంగా పెరిగింది. రెండో ప్రణాళిక, ఆ తరవాత థర్మల్ విద్యుచ్ఛక్తి ఇచ్చిన ప్రాధాన్యం దృష్ట్యా బొగ్గు వాడకం పెరిగింది. అయితే 1972 తరవాత రైళ్ళకు ఆవిరి యంత్రాల ఉత్పత్తిని రద్దు పరచడం వల్ల బొగ్గు కుండే డిమాండు బాగా పడిపోయింది.

### ప్రణాళికలలో బొగ్గు అభివృద్ధి

బొగ్గు ఉత్పత్తిని పెంచడానికి బొగ్గు గనుల సంఖ్యను పెంచడమే కాకుండా, బొగ్గు గనులను యాంత్రీకరించడం, ఆధునీకరించడం వల్ల ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరగడం వల్ల బొగ్గు ఉత్పత్తి పెరిగింది. 1994-95 నాటికి బొగ్గు ఉత్పత్తిని పెంచే విధంగా ఆరో ప్రణాళికలో దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించుకోవడం జరిగింది. 1950-51, 1990-91 మధ్య బొగ్గు, లిగ్నైట్ ఉత్పత్తులకు సంబంధించిన దత్తాంశాన్ని కింది పట్టిక 13.6లో చూపడం జరిగింది.

**పట్టిక - 13.6 బొగ్గు, లిగ్నైట్ ఉత్పత్తి ధోరణి**
**(1950-51 - 1990-91) (మిలియన్ టన్నులు)**

| | 1950-51 | 1960-61 | 1970-71 | 1980-81 | 1990-91 |
|---|---|---|---|---|---|
| (1) కోకింగ్ (A) బొగ్గు | N.A. | 16.99 | 17.82 | 32.62 | 44.17 |
| (2) నాన్ కోకింగ్ | N.A. | 38.24 | 55.13 | 81.29 | 66.37 |
| (3) మొత్తం | 32.30 | 55.23 | 72.95 | 113.91 | 211.73 |
| (B) లిగ్నైట్ | N.A. | N.A. | 3.39 | 5.11 | 13.77 |
| (A+B)మొత్తం (బొగ్గు, లిగ్నైట్) | 32.30 | 55.23 | 76.34 | 119.02 | 225.50 |

BRAOU

కోకింగ్ బొగ్గు కన్నా నాన్ బొగ్గు ఉత్పత్తి పరిమాణం హెచ్చుగా ఉంది. అయితే 1994-95 లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుంటే 1990-91లో సాధించిన 211 మి.ట నిజంగా లక్ష్యాన్ని సాధించుకోవడం కష్టమైన పనిగా తోస్తుంది. ఇనుము, ఉక్కు, సిమెంటు కర్మాగారాల ఉత్పత్తుల పెరుగుతున్న కారణంగాను, థర్మల్ విద్యుచ్ఛక్తి ప్రాధాన్యతపెరుగుతున్న దృష్ట్యా బొగ్గు ఉత్పత్తికి మంచి భవిష్యత్తు ఉంది. కానీ ప్రస్తుతం వ్యాగన్ల కొరత వల్లనైతేనేమి, ఉత్పత్తి సామర్థ్యం లోపించటం, కార్మిక సమస్యల దృష్ట్యా బొగ్గు కొరత సమస్య కొనసాగుతూనే ఉంది.

## 13.7.2 పెట్రోలియం

పెట్రోలియం ఉత్పత్తులు బహుళ ఉపయోగాలున్న ఇంధనం అయినందువల్ల నిర్వహణలో సౌలభ్యం ఉన్న కారణంగా పెట్రోలియం ఉత్పత్తుల డిమాండు పెరుగుతోంది. 1962లో 6 మి.టన్నులున్న పెట్రోలియం వాడకం 1980 నాటికి 34 మి.ట.లకు పెరిగింది. అయితే 1980 నాటికి దేశీయ ఉత్పత్తి దానిలో సగం మాత్రమే ఉండి విదేశాల నుండి పెట్రోలియం దిగుమతి చేసుకోవలసి వచ్చింది. రైల్వేలలో డీజిల్ ఇంజన్ల ప్రవేశం పెరుగుదల, రసాయనిక ఎరువుల దేశీయ ఉత్పత్తి పెరగడం, వ్యవసాయ యాంత్రీకరణ ప్రక్రియ ద్వారా పెట్రోలియం డిమాండ్ వేగంగా పెరిగింది. పెరుగుతున్న అవసరాల దృష్ట్యా పెట్రోలియం ఉత్పత్తి పెంచడానికి కొత్త నూనెగనులను గుర్తించడానికి, అభివృద్ధి పరచడానికి విస్తృత కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అదే విధంగా నూనె కర్మాగారాలను ఏర్పాటు చేసి, ఉన్నవాటి ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రభుత్వ రంగంలో పెంచడం జరిగింది. ఇలాంటి

కృషి ఫలితంగా 1990-91 నాటికి ముడి పెట్రోలియం ఉత్పత్తి శక్తి 33.02 మిలియన్ టన్నులకు పెరగగా రిఫైనరీ 12 రిఫైనరీల ద్వారా (Refining Throughout) 51.77 మి.ట.లకు పెరిగింది. 9,10 ప్రణాళికల్లో రిఫైనరీల శక్తిని సాలీన 90 మి.టలకు పెరిగేటట్లు ప్రణాళికలు వేయడం జరుగుతుంది.

## పెట్రోలియం ఉత్పత్తుల అభివృద్ధి

మన దేశంలో ఉన్న సహజవాయువు ఉత్పత్తి 18 బిలియన్ క్యూబిక్ మీటర్లకు పెరిగింది. అయితే దీని వాడకం 12.8 బిలియన్ క్యూబిక్ మీటర్లు మాత్రమే ఉంది.

పట్టిక - 13.7 పెట్రోలియం ఉత్పత్తులు
1991-92 నుండి 1993-94 వరకు (మిలియన్ టన్నులు)

| | 1970-71 | 1980-81 | 1990-91 |
|---|---|---|---|
| 1) క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి | 30.35 | 26.95 | 27.03 |
| a) ఆన్ షోర్ | 11.38 | 11.20 | 11.65 |
| b) ఓ.ఎన్.జి.సి. | 8.85 | 8.68 | 8.84 |
| c) ఆయిల్ | 2.53 | 2.52 | 2.81 |
| d) ఆఫ్‌షోర్ | 18.96 | 15.75 | 15.38 |
| 2) రిఫైనరీ థ్రోపుట్ | 57.42 | 53.48 | 51.08 |
| 3) సహజవాయువు ఉత్పత్తి | 18.65 | 18.06 | 18.34 |

పట్టిక 13.7 లో పరిశీలిస్తే క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి 1991-92లో 30.35 మి.టన్నులుండేది. 1993-94 నాటికి ఉత్పత్తి 27.03 మి.టన్నులకు పడిపోయింది. దీనిలో 90 శాతం మేరకు చమురు సహజ వాయువు కమిషన్ (ONGC) వారే ఉత్పత్తి చేస్తారు. ఆన్‌షోర్ ఉత్పత్తిలో స్వల్పంగా పెరుగుదల కన్పిస్తుంది. ఓ.ఎన్.జి.సి. ఉత్పత్తిలో స్వల్ప హెచ్చు దగ్గులు కన్పిస్తున్నవి. ఓ.ఎన్.జి.సి. ఆయిల్ స్వల్ప పెరుగుదల. ఆఫ్‌షోర్ ఉత్పత్తి మాత్రం 18.96 మి.టన్నులు 1991-92లో ఉండగా 1993-94కు నాటికి 15.38 కి.టన్నులకు పడిపోయింది. రిఫైనరీ త్రూపుట్ సహజ, వాయువు ఉత్పత్తి రెండు క్రమేణా పడిపోయాయి.

## పెట్రోలియం వినియోగం

ఎనిమిదో ప్రణాళికలో రూ. 26,552 కోట్లు చమురు రంగానికి కేటాయించడం జరిగింది. సరళీకృత ఆర్థిక విధానం ప్రవేశ పెట్టిన తరవాత (ONGC)ని కార్పొరేషన్‌గా మార్చడం జరిగింది. (ONGC) ఈక్విటీని కొంత శాతం ప్రైవేటురంగానికి వదిలి పెట్టడం జరుగుతుంది . అదే విధంగా ప్రస్తుతమున్న 12 రిఫైనరీలకు తోడుగా, ఏడు ప్రైవేటు రంగంలో స్థాపించడానికి 'లెటర్ ఆఫ్ ఇంటెంట్' (Letter of Intent) లను జారీ చేసింది.

BRAOU

పెట్రోలియం ఉత్పత్తుల వినియోగం తీరు

పట్టిక - 13.8 పెట్రోలియం ఉత్పత్తుల వినియోగం తీరు 1991-92 నుండి 1993-94

| అంశాలు | 1991-92 | 1992-93 | 1993-94 |
|---|---|---|---|
| 1) లైట్ డిస్టిలేట్స్ | 10.12 | 10.31 | 10.40 |
| a) నాఫ్తా | 3.46 | 3.38 | 3.38 |
| b) ఎల్.పి.జి. | 2.65 | 2.87 | 3.19 |
| c) పెట్రోలియం | 3.57 | 3.62 | 3.83 |
| 2) మిడిల్ డిస్టిల్లేట్స్ | 34.40 | 36.44 | 38.15 |
| a) కిరోసిన్ | 8.38 | 8.58 | 8.70 |
| b) డీజిల్ ఆయిల్ | 22.68 | 24.45 | 25.88 |
| 3) హెవీ ఎండ్స్ | 12.46 | 12.46 | 12.48 |
| a) ఫ్యూటేల్ ఆయిల్ | 9.20 | 9.28 | 9.19 |

పట్టిక 13.8 ప్రకారంగా, లైట్ డిస్టిలేట్స్‌లో నాఫ్తా వినియోగం గత రెండు సంవత్సరాలలో పెరగలేదు. కాని ఎల్.పి.జి వినియోగం బాగా పెరిగాయి. పెట్రోలియం వినియోగం స్వల్పంగా పెరగగా మిడిల్ డిస్టిలేట్స్‌లో కిరోసిన్ వినియోగం పెరగగా డీజిల్ ఆయిల్ పెరుగుదలలో హెచ్చుతగ్గులు ఏర్పడ్డాయి. హెవీఎండ్స్‌లో ఫ్యూయర్ ఆయిల్ వినియోగం స్వల్పంగా పెరిగాయి.

## 13.7.3 విద్యుచ్ఛక్తి

విద్యుచ్ఛక్తి శక్తి రంగంలో ఒక భాగం. ఇది ఆర్థికాభివృద్ధిలో ముఖ్యమైన భాగం. విద్యుచ్ఛక్తి వాణిజ్య అవసరాలను, వాణిజ్యేతర అవసరాలను తీర్చడంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. పారిశ్రామిక రంగంలోను, వ్యవసాయ, రవాణా రంగాలలో వాడే విద్యుచ్ఛక్తి వినియోగం వాణిజ్య అవసరాల క్రిందికి వస్తాయి. గృహాలలోను, వంటకాలు, రిఫ్రిజ్‌రేటర్లు, ఎయిర్ కండిషనర్స్ వంటి వినియోగంలో వాడకం జరిగిన వాణిజ్యేతర అవసరాల క్రిందికి వస్తాయి. రోజురోజుకు జనాభా పెరగటం, గృహరంగంలో ప్రజల నిత్యావసరాలు పెరిగి రిఫ్రిజ్‌రేటర్స్, ఏయిర్ కండిషనర్స్ వంటి వస్తువుల వాడకం పెరగటంలో విద్యుచ్ఛక్తి వాడకానికి డిమాండ్ బాగా పెరిగింది. మన దేశంలో విద్యుచ్ఛక్తి వాడకాన్ని పరిశీలిస్తే. 1950-51లో పరిశ్రమలలో విద్యుచ్ఛకి వినియోగం 63 శాతమున్నది. 1992-93 నాటికి ఈ వినియోగం 41 శాతానికి పడిపోయింది. ఎందుకంటే ఐరన్, స్టీల్, యంత్ర సామగ్రి, రసాయన ఎరువుల కర్మాగారాల వంటివి పెరిగి, వాటికి గావలసిన విద్యుచ్ఛక్తి వినియోగానికి ఇతర వాటిపై ఆధారపడక, స్వంత విద్యుచ్ఛక్తి తయారుచేసుకొంటున్నాయి.

ఇక వ్యవసాయరంగం వినియోగాన్ని పరిశీలిస్తే 1950-51లో 4 శాతమే ఉన్నది. ఈ వినియోగం 1992-93 నాటికి 29 శాతానికి పెరిగింది. కారణం వ్యవసాయరంగంలో గ్రామీణ విద్యుదీకరణ, లిఫ్ట్ నీటి పారుదల, పంపు సెట్ల విద్యుదీకరణ, ఇంకా వీధి దీపాల వినియోగం తగ్గింది. కాని గృహ రంగంలో వీటి వినియోగం 13 శాతం నుండి 18 శాతం మెరకు పెరిగింది. కాని మొత్తం విద్యుచ్ఛక్తి వినియోగంలో పరిశ్రమల వినియోగం 1960-61 63 శాతముండగా 1992-93 నాటికి 41 శాతంకు తగ్గిపోయింది. అంటే పారిశ్రామిక అభివృద్ధి జరగటం లేదని కాదు. పారిశ్రామిక అవసరాలకు వినియోగపు విద్యుచ్ఛక్తి ఇతర ప్రత్యామ్నాయ మార్గాలనుండి అన్వేషిస్తుందని తెలుసుకోవాలి. పరిశ్రమల రంగాల్లో వాటి స్వంత విద్యుచ్ఛక్తి యూనిట్లను స్థాపించుకొన్నాయి. కాని గృహ అవసరాలకు, వీధి దీపాల వినియోగం స్వల్పంగా పెరిగిందని గ్రహించాలి.

విద్యుచ్ఛక్తిలో అంతర్గత భాగాలైన వివిధ రంగాల శక్తులను మనమిక్కడ పరిశీలిద్దాం. వీటిలో ప్రధానంగా మూడు రకాలు ఉన్నాయి. థర్మల్, జలవిద్యుత్, న్యూక్లియర్ విద్యుత్ వంటివి. వీటి స్థాపిత శక్తి 1950-51 నుండి 1992-93 నాటికి ఏ విధంగా వున్నదో పరిశీలిద్దాం.

**విద్యుచ్ఛక్తి స్థాపిత శక్తి**

**పట్టిక - 13.9 విద్యుచ్ఛక్తి స్థాపిత శక్తి 1950-51 నుండి 1990-91 (వేలలో)**

| | 1950-51 | 1960-61 | 1970-71 | 1980-81 | 1990-91 |
|---|---|---|---|---|---|
| I) యుటిలిటీస్ | 1.7 | 4.6 | 14.7 | 30.2 | 66.0 |
| a) థర్మల్ విద్యుచ్ఛక్తి | 0.6 | 1.9 | 6.4 | 11.8 | 18.8 |
| b) జల విద్యుచ్ఛక్తి | 1.1 | 2.7 | 7.9 | 17.6 | 45.7 |
| II) అణు విద్యుచ్ఛక్తి | - | - | 0.4 | 0.9 | 1.5 |
| a) నాన్ యుటిలిటీస్ | 0.6 | 1.0 | 1.6 | 3.1 | 8.4 |
| b) మొత్తం (I+II) | 2.3 | 5.6 | 16.3 | 33.3 | 74.4 |

BRAOU

పట్టిక 13.9 ప్రకారంగా యుటిలిటీస్ క్రింద వున్న విద్యుచ్ఛక్తి స్థాపిత శక్తిని పరిశీలించిన 1950-51లో థర్మల్ విద్యుచ్ఛక్తి కేవలం 0.6 మాత్రమే వుండేది. 1990-91 నాటికి దీని స్థాపిత శక్తి 18.8 బి.కి.వా. నకు పెరిగింది. అదేవిధంగా జలవిద్యుచ్ఛక్తిని పరిశీలిస్తే, ప్రారంభంలో 1.1 శాతముండి, 1990-91 నాటికి 45.7 బి.కి.శా నకు బాగా పెరిగింది. అణు విద్యుత్‌శక్తి 1970-71 లో ప్రారంభమైనప్పటి 1990-91 నాటికి 1.5 బి.కి.లోనకు స్వల్పంగా పుంజుకొన్నది. అదే నాన్ యుటిలిటీస్ క్రింది స్థాపితశక్తి కూడా 0.6 బి.కి.వాట్స్ నుండి 8.4 బి.కి. వాట్స్ పెరిగింది. మొత్తం స్థాపితశక్తి 1950-51లో ఉన్న 2.3 బి.కి.వాట్స్ నుండి 74.4 బి.కి.వాట్స్‌నకు పెరిగిందని గమనించాలి.

## విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

**పట్టిక-13.10 విద్యుచ్ఛక్తి ఉత్పత్తి 1950-51 నుండి 1990-91 (BKWA)**
**(బిలియన్ కి. వాట్స్)**

| | 1950-51 | 1960-61 | 1970-71 | 1980-81 | 1990-91 |
|---|---|---|---|---|---|
| ఎ. యుటిలిటీస్ | | | | | |
| 1. జలవిద్యుచ్ఛక్తి | 2.5 | 7.8 | 25.2 | 46.5 | 71.7 |
| 2. థర్మల్ విద్యుచ్ఛక్తి | 2.6 | 9.1 | 28.2 | 61.3 | 186.3 |
| 3. అణు విద్యుచ్ఛక్తి | - | - | 2.4 | 3.0 | 6.1 |
| మొత్తం (1+2+3) | 5.1 | 16.9 | 55.8 | 110.8 | 264.6 |
| బి. నాన్ యుటిలిటీస్ | 1.5 | 3.2 | 5.4 | 8.4 | 24.1 |
| సి. మొత్తం (ఎ+బి) | 6.6 | 20.1 | 61.2 | 119.3 | 288.7 |

పట్టిక 13.10 ప్రకారంగా యుటిలిటీస్ క్రింద పరిశీలించిన 1950-51లో ఉత్పత్తి 2.5 బి.కి.వా.నకు 1990-91 నాటికి 70.7 బి.కి.వా.నకు పెరిగింది. థర్మల్ విద్యుత్ 1950-51 నాటికి 2.6 బి.కి.వా. ఉత్పత్తి వుండేది. 1990-91 నాటికి 186.3 బి.కి. వాట్సుకు చేరింది. అణుశక్తి మాత్రం 1990-91 ప్రారంభించారు. 1990-91 నాటికి 6.1 బి.కి.వాట్సుకు చేరుకొన్నది. ఇంకా నాన్-యుటిలిటీస్ కింద ఉత్పత్తి జరిగన విద్యుచ్ఛక్తిని పరిశీలిస్తే 1950-51లో 1.5 బి.కి. వాట్స్ నుండి 1990-91 నాటికి 24.1 బి.కి. వాట్స్కు, కాని 1990-91 నాటికి 24.1 బి.కి. వాట్స్ కి పెరిగింది. జల విద్యుత్, థర్మల్ విద్యుత్‌లను సాపేక్షంగా పరిశీలిస్తే, ఈ రెండు 1950-51 దగ్గర దగ్గరగా ఒకే విధంగా వుండేది. కాని 1990-91 నాటికి థర్మల్ విద్యుత్ కన్న రెండున్నర వంతుల ఉత్పత్తి స్థాయి పెరిగింది. మొత్తం ఉత్పత్తి స్థాయిలో యుటిలిటీస్ ఉత్పతి, సుమారు 90 శాతమున్నదని గ్రహించవలసి వున్నది. పట్టిక 13లో వివిధ రంగాల మధ్య విద్యుచ్ఛక్తి వినియోగం కింది విధంగా ఉంది

**పట్టిక - 13.11 వివిధ రంగాల మధ్య విద్యుచ్ఛక్తి వినియోగం**
**(1950-51 నుండి 1990-91వరకు)**

| యుటిలిటీస్ | 1950-51 | 1960-61 | 1970-71 | 1980-81 | 1990-91 |
|---|---|---|---|---|---|
| గృహ అవసరాలు | 12.6 | 10.7 | 8.8 | 11.2 | 16.5 |
| వాణిజ్య | 7.5 | 6.1 | 5.9 | 5.7 | 6.1 |
| పారిశ్రామిక | 62.6 | 69.4 | 67.6 | 58.4 | 44.9 |
| రైల్వే వాడకం | 7.4 | 3.3 | 3.2 | 2.7 | 2.2 |
| వ్యవసాయం | 3.9 | 6.0 | 10.2 | 17.6 | 26.0 |
| ఇతరాలు | 6.0 | 4.5 | 4.3 | 4.4 | 4.3 |
| మొత్తం | 100.00 | 100.00 | 100.00 | 100.00 | 100.00 |

---

BRAOU

పట్టిక 13.11 ప్రకారం వివిధ రంగాలలో విద్యుచ్ఛక్తి వినియోగం పరిశీలిస్తే పారిశ్రామిక రంగాలలో వాడకం క్రమేణా పడిపోతూ వచ్చింది. కాని ఈ పెరుగుదల తీరు వ్యవసాయరంగంలో బాగా పెరిగిందని గమనించ వచ్చు. పట్టిక 13.11లో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి లక్ష్యాలు, సాధించిన ఫలితాలను చూడవచ్చు.

**విద్యుచ్ఛక్తి రంగం ఎదుర్కొనే సమస్యలు**

విద్యుత్ శక్తి ఉత్పత్తి విషయంలో ప్రాంతీయ వ్యత్యాసాలున్నప్పటికి జాతీయ గ్రిడ్ ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాల మధ్య పంపిణీ వ్యత్యాసాలను తొలగించేందుకు ప్రభుత్వాలు ప్రయత్నాలు సాగిస్తున్నా విద్యుచ్ఛక్తి వినియోగంలో వివిధ రాష్ట్రాల మధ్య ఇంకా వ్యత్యాసాలు కన్పిస్తూనే వున్నవి.

*స్థాపితశక్తి డిమాండ్ మేరకు లేకపోవడం :* విద్యుచ్ఛక్తి స్థాపిత శక్తి గణనీయంగా పెరిగింది. కావలసిన డిమాండ్ మేరకు పెరగలేదు. థర్మల్ విద్యుత్ కేంద్రాలు స్థాపిత శక్తిలో షుమారు 50-60 శాతం మేరకు ఉత్పత్తి చేస్తున్నవి. కాబట్టి విద్యుచ్ఛక్తి కొరత బాగా ఏర్పడుతోంది. విద్యుత్ లైన్లకు అక్కడక్కడ నష్టం జరుగుతున్నందున విద్యుచ్ఛక్తి వృధా అవుతోంది. గ్రామీణ రంగంలో ఈ విధమైన నష్టం 28 శాతముండవచ్చునని అంచనా.

*అనావృష్టివల్ల విద్యుత్ కొరత :* అనావృష్టి మనదేశంలో ఎక్కువ తాడవిస్తున్నది. దీనివల్ల, జల విద్యుత్ కేంద్రాల వలన జరిగే విద్యుత్ ఉత్పాదన తగ్గుతుంది. బొగ్గు, లిగ్నైట్ వంటి ఇంధన శక్తి ఉత్పాదనలు తగ్గిపోవడం వల్ల కూడా విద్యుత్ కొరత ఏర్పడుతుంది.

*భారీ ప్రసారమార్గాల నిర్మాణం తగినంత లేకపోడం :* వివిధ దూర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేసేందుకు భారీ ప్రసారమార్గాల నిర్మాణం తగినంత అందుబాటు లేనందున విద్యుత్ సరఫరా సరిపడినంత జరగటం లేదు.

*విద్యుత్ కేంద్రాల నిర్మాణంలో జాప్యం :* విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసే బాధ్యతను రాష్ట్రాల విద్యుత్ బోర్డులో చేపట్టినవి. పాలనా సంబంధమైన కారణాలు, విద్యుత్ కేంద్రాల నిర్మాణంలో జరుగు జాప్యం వల్లను, లైన్ల నష్టం వల్లను అత్యధికంగా అందించే విద్యుత్ శక్తి రాయితీల కారణంగా విద్యుత్‌శక్తి సంస్థలు నష్టాలలో కూరుకొని పోతున్నవి. స్వల్ప కేటాయింపులవల్ల విద్యుత్ శక్తి ఉత్పాదనపై ప్రభుత్వాలు తగుచర్య తీసుకో... పోతున్నవి.

*నిర్వహణ సామర్థ్యం లోపించడం :* విద్యుత్‌బోర్డు నిర్వహణ సామర్థ్యాన్ని పెంచే వృత్తిరీత్యా సామర్థ్యంగల సిబ్బంది లేకపోవడం. వీరికి నిర్వహణ సామర్థ్యాన్ని పెంచే నైపుణ్యత శిక్షణా అందించేందుకు వృత్తిరీత్యా సరైన తర్ఫీదు లేక పోవడవల్లను ఈ సంస్థలు నష్టాలలో కూరుకుపోతున్నవి.

*ముగింపు :* విద్యుత్‌శక్తి మానవ జీవన సరళిలో ప్రధాన పాత్ర వహిస్తుంది. దేశాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకపోవాలన్నా విద్యుచ్ఛక్తి రంగం శక్తివంతమైన పాత్ర నిర్వహిస్తుంది. విద్యుత్‌శక్తి రంగంలో స్థాపిత శక్తిలో జల విద్యుత్, థర్మల్ విద్యుత్ కన్న ముందంజ వేస్తుండగా. విద్యుత్ వృద్ధిలో పాత్ర థర్మల్ విద్యుత్, జల విద్యుత్ కన్న రెండున్నర రెట్లు అధికంగా ముందుకు దూసుకుపోతున్నది. ఇక విద్యుత్ వినియోగం రంగం పరిశీలిస్తే, పారిశ్రామిక రంగపు వినియోగం పడిపోగా, వ్యవసాయరంగ వినియోగం గణనీయంగా పెరిగింది.

## 13.7.4 శక్తి రంగాల అభివృద్ధి - సారాంశం

భారత దేశ శక్తి రంగాలను పరిశీలిస్తే కొన్ని వాస్తవాలు బయటకు వస్తాయి. ప్రణాళికల్లో పెట్టుబడుల కేటాయింపులలో ఇంధనవనరుల అభివృద్ధి, విద్యుచ్ఛక్తి వాటా క్రమేణా పెరుగుతూ వస్తున్నది. శక్తి రంగాలలో

BRAOU

పెట్రోలియం, బొగ్గు వినియోగాలు క్రమంగా 9.1, 9.8 శాతం దగ్గరే వున్నవి.

విద్యుత్‌శక్తి వినియోగంలో వ్యవసాయ, గృహముల వాటాలు పెరిగినవి. గ్రామీణా విద్యుదీకరణ వల్ల గ్రామీణ ప్రాంతాలలో అనేక గ్రామాలు వెలుగును చూడగలిగినాయి.

శిలాజ ఇంధనాలు (చమురు, బొగ్గు) వాడకం గణనీయంగా పెరిగినందున, శిలాజ ఇంధనాల దుర్వినియోగం జరుగుతున్నది. ఏడు, ఎనిమిదవ ప్రణాళికలో సంప్రదాయేతర వనరుల విషయంలో కొంత ఆలోచన ప్రభుత్వాలు చేసినప్పటికి వాటిని అభివృద్ధిని కావలసిన రీతిలో సాధించలేక పోయింది.

## 13.8 అవస్థాపన నిర్మాణంలో వివిధ లోపాలు

అవస్థాపన నిర్మాణంలో మనదేశం గణనీయమైన అభివృద్ధి సాధించినప్పటికి కొన్ని లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

1) రవాణా రంగాలలో వివిధ లోపాలుండడం కారణంగా సిమెంటు, బొగ్గు, ఇనుము, ఉక్కు పరిశ్రమలు కొంత దెబ్బతిన్నవి. దీని పారిశ్రామిక ప్రగతి కావలసిన మేరకు సాధించలేక పోయాము. ఇంకా దేశంలో సగం గ్రామాలకు సరియైన రోడ్లు అందుబాటులో లేనందున వ్యవసాయ పారిశ్రామిక ప్రగతి కుంటుబడింది.

2) శక్తి వినియోగంలో కూడా మనం చాలా వరకు వెనకబడి ఉన్నాం. అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చిచూస్తే ఇది ఎన్నో రెట్లు తక్కువ. శక్తి వినియోగంలో పట్టణ, గ్రామీణ రంగాలలో వ్యత్యాసాలున్నాయి. గ్రామీణ రంగాలలో వినియోగం బహుస్వల్పం. అనేక గ్రామాలకు నేటికి విద్యుచ్ఛక్తి సౌకర్యం లేదు.

3) దేశంలో అవస్థాపన సౌకర్యాల కొరత కాకుండా, కొన్ని సౌకర్యాలలో ఎక్కువ లోటు కన్పిస్తుంది. రోడ్డు రవాణా విషయంలో అభివృద్ధి చాలినంతగా లేదు. కాని జల రవాణా రంగం ఇంకా వెనకబడి వున్నది. ఎంతో చేయవలసివున్నది. విద్యుత్‌శక్తి రంగంలో ఉత్పాదక శక్తి అవసరం కన్న తక్కువగా వున్నది. డీజిల్‌తో నడిచే వాహనాలు, రైళ్లు, పంపుసెట్ల వల్ల అధికంగా ఆయిల్ వృధా జరుగుతున్నది. థర్మల్ కేంద్రాలలో ఉత్పాదన శక్తి చాలా వృధా అవుతోంది.

4) విద్యుచ్ఛక్తి రంగంలో ఉత్పాదక శక్తి అవసరం కన్న తక్కువగా ఉన్నది. డీజిల్‌తో నడిచే వాహనాలు, రైళ్లు, పంపు సెట్ల వల్ల అదికంగా ఆయిల్ వృధా జరుగుతున్నది. థర్మల్ కేంద్రాలలో ఉత్పాదకశక్తి చాల వృధా అవుతున్నది.

అవస్థాపన రంగంలోనున్న రోడ్లు, బ్రిడ్జిలు, నౌక నిర్మాణాలు పూర్తి వియోగించకపోగా, సక్రమ పద్ధతులలో వినియోగం చేయక పోవడంతోను, ఎప్పటి కప్పుడు నూతన సాంకేతిక పద్ధతులు అవలంబించక పోవడంతో ఉత్పత్తి శక్తి పడిపోయింది. జల రవాణాలలో ఓడ రేవుల అభివృద్ధి సరిగ్గా లేకపోవడంవల్ల నౌకలను సమర్థనీయంగా వినియోగించడం జరగటంలేదు.

## 13.9 అవస్థాపన నిర్మాణం - సారాంశం

భారత దేశ ఆర్థికాభివృద్ధిలో అవస్థాపన నిర్మాణం ఎంతో ప్రముఖ పాత్ర వహిస్తుంది. వివిధ ప్రణాళికలలో అవస్థాపన రంగాలైన రవాణా, శక్తి రంగాల అభివృద్ధిని ఒక్కొక్కదాని క్షుణ్ణంగా పరిశీలించాం. వివిధ ప్రణాళికలలో పెట్టుబడుల తీరు తగ్గి, విద్యుచ్ఛక్తి పై పెరగుతున్నది. అత్యధికంగా ఉద్యోగితను సృష్టించే రవాణా రంగాలు కాలక్రమేణా ప్రభుత్వానికి తప్పనిసరి అవుతున్నవని గమనించాలి. ఇంకా రామున్న ప్రణాళికలో రవాణా రంగానికి మరింత ప్రాధాన్యం ఇస్తూ, ఆధునీకరించి, రవాణా సౌకర్యాల మెరుగు పర్చవలసిన అవసరమున్నది.

శక్తి రంగానికి ప్రణాళికల్లో ఇచ్చిన ప్రాధాన్యం హర్షించదగినది. కాని సగటు ఉత్పాదన శక్తి అత్యల్పంగా వుంది. శక్తి రంగం ఉత్పాదనలో కొరత ఒక వైపు అధిక వినియోగపు వత్తిడి వల్ల అనేక సార్లు ఒడుదుడుకులకు లోనైవుంది. తరిగి పోయే వనరులను గుర్తించి, వాటికి ప్రత్యామ్నాయంగా ఉత్పాదక శక్తిని అందించే వనరులను గుర్తించ వలసివున్నది.

## 13.10 నమూనా పరీక్షా ప్రశ్నలు

***కింది ప్రశ్నలకు 40 పంక్తులలో జవాబులు రాయండి.***

1) భారత రవాణా రంగంలో రైల్వే నిర్వహిస్తున్న పాత్రను వివరిస్తూ, వాటి అభివృద్ధి ధోరణులను వివరించండి.

2) రోడ్ల రవాణా అభివృద్ధిని సమీక్షిస్తూ, దాని సమస్యలను వివరించండి.

3) ఆధునిక శక్తి వనరులుగా విద్యుత్‌శక్తి పాత్రను వివరిస్తూ, విద్యుత్‌శక్తి స్థాపిత శక్తి, పంపిణి విషయంలో సాధించిన ప్రగతిని వివరించండి.

***కింది ప్రశ్నలకు 20 పంక్తులలో జవాబు రాయండి.***

1) నౌకారవాణా ప్రాముఖ్యతను వివరిస్తూ, అది సాధించిన ప్రగతిని తెలపండి.

2) వాణిజ్య-వాణిజ్యేతర విద్యుచ్ఛక్తి మధ్య తేడాలను వివరించండి.

3) అవస్థాపన సౌకర్యాలంటే ఏమిటి ?

BRAOU

## 13.11 చదవదగిన పుస్తకాలు


| | | |
|---|---|---|
| 1) Benjamin Higgins | : | Economic Development - Principles, Problems and Policies Central Book Depot. Allahabad. 1963 |
| 2) A.N. Aggarwala E.S.P. Singh | : | The Economics of Under Development - Oxford University Press London. 1977. |
| 3) Ruddar Dutta E.K.P.M. Sundaram | | Indian Economy S.Chand & Co. Pvt Ltd. New Delhi. 1995 |
| 4) AN. Aggarwal | : | Indian Economy "Problems of Development and Planning" 14th Edition. Wiley Eastern Ltd. 1995. |
| 5) Plan Document | | I to VIII |
| 6) Economic Survey | | 1991 - 1993-94. |


BRAOU

రచయిత

డా. ఏ. సుదర్శన్ రెడ్డి

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

అర్థశాస్త్రంలో పోస్టుగ్రాడ్యుయేట్ కార్యక్రమం

కోర్సు-5 : భారత దేశ ఆర్థికాభివృద్ధి-ప్రణాళికా రచన

## అభ్యాసం-1

గమనిక :

- పుస్తకాలను చూచి జవాబులను రాయకూడదు.
- సాధ్యమైనంత వరకు జవాబులను మీ స్వంత పదాలలో రాయండి.
- జవాబులకు సంబంధించిన సమాచారాన్ని ఏదేని పుస్తకం నుండి గ్రహించినట్లైతే, ఆ పుస్తకం తాలుకు వివరాలను పొందుపర్చండి.
- అభ్యాసాలను రాయడానికి మీ స్వంత కాగితాలను వాడండి.
- మీరు రాసే జవాబుకు ఇరువైపుల మూల్యాంకనం కోసం అవసరమైన స్థలాన్ని వదలండి.
- ఈ అభ్యాసాన్ని పూర్తి చేయడానికి రెండు గంటలకు మించిన వ్యవధిని తీసుకోరాదు.

## భాగం-ఎ

**I ఈ కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.**

1. బ్రిటిష్ పాలనలో జరిగిన వ్యవసాయ వాణిజ్యీకరణను వివరించండి.
2. భూసంస్కరణ చట్టాలను విమర్శనాత్మకంగా పరిశీలించండి.

## భాగం-బి

**II ఈ కింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.**

1. భారీ పరిశ్రమల వ్యూహం
2. ఆర్థిక శక్తి కేంద్రీకరణ సమస్య

BRAOU

## డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
సామాజిక శాస్త్రాల విభాగం
అర్థ శాస్త్రంలో పోస్టుగ్రాడ్యుయేట్ కార్యక్రమం

కోర్సు-5 : భారత దేశ ఆర్థికాభివృద్ధి-ప్రణాళికా రచన

### అభ్యాసం-2

గమనిక :

- పుస్తకాలను చూచి జవాబులను రాయకూడదు.
- సాధ్యమైనంత వరకు జవాబులను మీ స్వంత పదాలలో రాయండి.
- జవాబులకు సంబంధించిన సమాచారాన్ని ఏదేని పుస్తకం నుండి గ్రహించినట్లైతే, ఆ పుస్తకం తాలుకు వివరాలను పొందుపర్చండి.
- అభ్యాసాలను రాయడానికి మీ స్వంత కాగితాలను వాడండి.
- మీరు రాసే జవాబుకు ఇరువైపుల మూల్యాంకనం కోసం అవసరమైన స్థలాన్ని వదలండి.
- ఈ అభ్యాసాన్ని పూర్తి చేయడానికి రెండు గంటలకు మించిన వ్యవధిని తీసుకోరాదు.

B R A O U

### భాగం-ఎ

I ఈ కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి

1. మన దేశంలో ధరల విధానం అమలులో ప్రజా పంపిణీ వ్యవస్థ ఉపయోగాన్ని చర్చించి, లోపాలను వివరించండి.
2. మన దేశ పారిశ్రామిక వ్యవస్థ స్వరూప స్వభావాలను వివరించండి.

### భాగం-బి

II ఈ కింది ప్రశ్నలకు లఘు వాఖ్యలను రాయండి.

1. సప్లయ్ స్పందన, డిమాండ్ స్పందన భావనలు.
2. పారిశ్రామిక వ్యాధిగ్రస్తతకు కారణాలు.

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
సామాజిక శాస్త్రాల విభాగం
అర్థశాస్త్రంలో పోస్టుగ్రాడ్యుయేట్ కార్యక్రమం

కోర్సు-5 : భారత దేశ ఆర్థికాభివృద్ధి-ప్రణాళికా రచన

**అభ్యాసం-3**

గమనిక :

- పుస్తకాలను చూచి జవాబులను రాయకూడదు.
- సాధ్యమైనంత వరకు జవాబులను మీ స్వంత పదాలలో రాయండి.
- జవాబులకు సంబంధించిన సమాచారాన్ని ఏదేని పుస్తకం నుండి గ్రహించినట్లైతే, ఆ పుస్తకం తాలుకు వివరాలను పొందుపర్చండి.
- అభ్యాసాలను రాయడానికి మీ స్వంత కాగితాలను వాడండి.
- మీరు రాసే జవాబుకు ఇరువైపుల మూల్యాంకనం కోసం అవసరమైన స్థలాన్ని వదలండి.
- ఈ అభ్యాసాన్ని పూర్తి చేయడానికి రెండు గంటలకు మించిన వ్యవధిని తీసుకోరాదు.

BRAOU

**భాగం-ఎ**

**I ఈ కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.**

1. ఆర్థిక సరళీకరణ మన దేశ ఆర్థికాభివృద్ధిపై ఎటువంటి ప్రభావం చూపిందో వివరిస్తూ, దీనిపై మీ అభిప్రాయాలు తెలపండి.

2. భారత దేశంలో నిరుద్యోగ నిర్మూలనకు ప్రభుత్వం తీసుకొన్న వివిధ చర్యలను వివరించండి.

**భాగం-బి**

**II ఈ కింది ప్రశ్నలకు లఘు వాఖ్యలను రాయండి.**

1. సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం.

2. హరిత విప్లవం.

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

అర్థ శాస్త్రంలో పోస్టుగ్రాడ్యుయేట్ అధ్యయన కార్యక్రమం

భారత దేశ అర్థికాభివృద్ధి - ప్రణాళికా రచన

రెండవ సంవత్సరం

**పాఠ్యాంశాలు.**

**ఖండం - I : భారత ఆర్థిక వ్యవస్థ - స్వరూపం, లక్షణాలు**

భాగం - 1 : భారత దేశ ఆర్థిక వ్యవస్థపై బ్రిటిష్ పాలన ప్రభావం (1850-1974)

భాగం - 2 : 1947 తరువాత భారత దేశంలో ఆర్థిక ప్రగతి - సమీక్ష

భాగం - 3 : జాతీయాదాయం - నిర్మాణగతమైన మార్పులు

**ఖండం - II : వ్యవసాయాభివృద్ధి**

భాగం - 4 : జాతీయాదాయంలో వ్యవసాయ రంగం వాటా

భాగం - 5 : వ్యవసాయ ఉత్పాదకత

భాగం - 6 : భూసంస్కరణలు

భాగం - 7 : హరిత విప్లవం

భాగం - 8 : వ్యవసాయ ధరల విధానం

**ఖండం - III : పారిశ్రామిక, అవస్థాపనల అభివృద్ధి**

భాగం - 9 : స్వాతంత్ర్యానంతరం పారిశ్రామిక విధానం

భాగం - 10 : భారతదేశంలో పారిశ్రామిక వృద్ధి - తీరు తెన్నులు

భాగం - 11 : భారత దేశపు విదేశీయ మూలధనం వాటా - ఇటీవలే సంభవించిన మార్పులు

భాగం - 12 : చిన్నతరహా పరిశ్రమలు - కుటీర పరిశ్రమలు - ఆర్థికాభివృద్ధి

భాగం - 13 : అవస్థాపన నిర్మాణం - రవాణా, శక్తి రంగాల అభివృద్ధి

B R A O U

**ఖండం - IV : జనాభా, పేదరికం**

భాగం - 14 : భారత దేశంలో వృత్తుల వారి విభజన

భాగం - 15 : నిరుద్యోగిత

భాగం - 16 : పెరుగుదల, అసమానతలు, పేదరికం

**ఖండం - V : భారతదేశ ప్రణాళిక నమూనాలు**

భాగం - 17 : వివిధ పంచవర్ష ప్రణాళికలు - నమూనాలు

భాగం - 18 : భారత దేశంలో పొదుపు, మూలధన కల్పన

భాగం - 19 : ప్రణాళికలు - వనరుల సమీకరణ

భాగం - 20 : ప్రణాళికల లక్ష్యాలు - పెట్టుబడుల తీరుతెన్నులు, సాధించిన ఫలితాలు

**ఖండం - VI : వర్తమాన సమస్యలు**

భాగం - 21 : ప్రత్యమ్నాయ వ్యూహాలు

భాగం - 22 : నియంత్రణలు, కోటాలు, పాలనా పరమైన ధరలు, సబ్సిడీలు

భాగం - 23 : సమాంతర ఆర్థిక వ్యవస్థ - దాని ఫలితాలు

భాగం - 24 : భారత ఆర్థిక ప్రణాళిక విధానం - సరళీకరణ, ప్రైవేటీకరణ

భాగం - 25 : భారత అంతర్జాతీయ ఆర్థిక విధానాలు - చోటు చేసుకొన్న పరిణామాలు

B R A O U

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

అర్థ శాస్త్రంలో పోస్టుగ్రాడ్యుయేట్ అధ్యయన కార్యక్రమం

నమూనా పరీక్షా పత్రం

కోర్సు 5 : భారత దేశ ఆర్థికాభివృద్ధి - ప్రణాళికా రచన

సమయం : 3 గంటలు

మార్కులు : 100

## భాగం - ఎ

I ఈ కింది 8 ప్రశ్నలలో ఏవైన నాల్గింటికి జవాబులు రాయండి. 4X15=60

1) భారత దేశ పంచవర్ష ప్రణాళికల్లో రెండో పంచవర్ష ప్రణాళిక ప్రాముఖ్యాన్ని తెలిపి ఆ ప్రణాళికా కాలంలో సాధించిన ప్రగతిని వివరించండి.

2) భారత దేశంలో వ్యవసాయ రంగంలో ప్రవేశ పెట్టిన సాంకేతిక మార్పులు ఉత్పాదకతపై ఎటువంటి ప్రభావం చూపాయో వివరించండి.

3) మన దేశంలో కౌలు సంస్కరణలను వివరించి వాటివల్ల కౌలుదారులు ఎంత వరకు ప్రయోజనం పొందారో తెలుపండి.

4) 1991 నాటి నూతన ఆర్థిక విధానంలోని ముఖ్యాంశాలను వివరింపుము.

5) పెట్టుబడి పై రాబడి విషయంలో ప్రభుత్వం, ప్రయివేట్ రంగాల పరిస్థితిని తులనాత్మకంగా పరిశీలించండి.

6) ఎనిమిదో ప్రణాళికా కాలం నాటికి దేశంలోని నిరుద్యోగ పరిమాణాన్ని వివరిస్తూ ఆ ప్రణాళికలో అనుసరిస్తున్న ఉద్యోగితా వ్యూహాన్ని వివరించండి.

7) భారత దేశంలో పేదరికం గురించి జరిపిన వివిధ అధ్యయనాలను పరిశీలించండి.

8) ప్రభుత్వ రంగ సంస్థల పనితీరును విశ్లేషించి, నూతన ఆర్థిక విధానంలో ప్రభుత్వ రంగ సంస్కరణలను, తీసుకొన్న చర్యలను విమర్శనాత్మకంగా సమీక్షించండి.

BRAOU

భాగం 'బి'

II ఈ క్రింది వాటిలో ఏవైన ఐదింటికి లఘుటికలు రాయండి. 5X8=40

9) హరిత విప్లవం భావనను తెలిపి, భారత దేశంలో కలిగిన మార్పులను పేర్కొనండి.

10) ఆర్థికాభివృద్ధిలో చిన్నతరహా, కుటీర పరిశ్రమల పాత్రను వివరించండి.

11) మన ప్రణాళికలలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి తీసుకొన్న చర్యలను వివరించండి.

12) భారత దేశంలో పొదుపు, మూలధన కల్పనలను క్లుప్తంగా వివరించండి.

13) నియంత్రణలు, కోటాలు పారిశ్రామికాభివృద్ధికి ఎంతవరకు అవరోధాలో వివరించండి.

14) సమాంతర (Parallel economy) ఆర్థిక వ్యవస్థ అంటే ఏమిటి ? మన ఆర్థిక వ్యవస్థలో నల్లధన సమస్య ఎంత తీవ్రంగా ఉంది ?

15) ప్రపంచీకరణ భావాన్ని వివరించి, మన దేశ ఆర్థిక ప్రగతికి అది ఎంత వరకు అవసరమో చర్చించండి.

16) మన దేశ వ్యవసాయంలో ఉత్పాదకత అల్పంగా ఉండటానికి కారణాలేవి ?

17) ఆర్థికాభివృద్ధికి అవస్థాపన సౌకర్యాల ఆవశ్యకతను వివరించండి.

18) ఆర్థిక శక్తి కేంద్రీకరణ సమస్యను తెలిపి, దాని నివారణకు తీసుకొన్న చర్యలను వివరించండి.

BRAOU

M.A.ECO.(F)-C5T

# అర్థశాస్త్రం

2

BRAOU

Dr. B.R. Ambedkar Open University, Hyderabad

BRAOU

.46530881

## అర్థ శాస్త్రం

# భారతదేశ ఆర్థికాభివృద్ధి - ప్రణాళికా రచన

## ఖండాలు : IV - VI

BRAOU

డా ॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాద్
2004

# రచయితల బృందం

**సంపాదకుడు**
ఆచార్య పి. రామయ్య

**సహా సంపాదకులు**
డా. బి. సుందర్ రావు
డా. కె. సతీష్ రెడ్డి

**రచయితలు**
ఆచార్య వి. లక్ష్మణరావు
ఆచార్య ఎన్. నారాయణ
ఆచార్య పి. రామయ్య
ఆచార్య ఎల్.కె. మోహన్ రావు
ఆచార్య. ఎన్. లింగమూర్తి
డా॥ ఏ.ఆర్.కె. మూర్తి
డా॥ బి. రాఘవులు నాయుడు
డా॥ ఏ. సుదర్శన్ రెడ్డి
డా॥ ఎం. సుందర్ రావు
డా॥ బి. సుందర్ రావు
శ్రీ ఎన్. సత్యనారాయణ

**ముఖచిత్రం**
శ్రీ చంద్ర

**డా ॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం**
హైదరాబాద్.
ప్రథమ ముద్రణ : 1997
Re-print - 2000, 2001 ,2004

**© డా ॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం**

అన్ని హక్కులు విశ్వ విద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగం అయినా ఉపయోగించదలచుకొంటే విశ్వ విద్యాలయ అనుమతి పొందాలి. ఈ పాఠాలు సార్వత్రిక విశ్వ విద్యాలయం పాఠ్య ప్రణాళికలో ఒక భాగం. పాఠ్య ప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరలో వున్నాయి.

ఇతర వివరాలకు : డైరెక్టర్ (అకడమిక్), డా ॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, రోడ్ నం. 46, జూబిలీ హిల్స్, హైదరాబాద్ - 500 033 ను సంప్రదించవచ్చు.

Lr. No. 945/Dr. BRAOU/DMP/PTG/F.No. 80/I.O. 122/2004-05/ Dt 07-09-04/Copies 400
Printed at : **SHIVA ART PRINTERS**, 1-7-571, Zamistanpur, Musheerabad, Hyderabad-20. ✆ : 92

BRAOU

# పరిచయం

భారత దేశం రాజకీయంగా బ్రిటిష్ వలస దేశంగా దాదాపు 200 సంవత్సరాల అస్వతంత్ర దేశంగా మనవలసి వచ్చింది. బ్రిటిష్ పాలకుల వలస విధానం ఫలితంగా భారత దేశ ఆర్థికవ్యవస్థకు పరిపాలన వల్ల కలిగిన విఘాతాన్ని సరిదిద్ది, కోల్పోయిన స్వస్థతను చేకూర్చి ప్రగతి మార్గంలో నడపడానికి దేశనాయకులు ప్రణాళికల పరంపరను కొనసాగిస్తూ ప్రస్తుతం 9వ పంచవర్ష ప్రణాళిక అమలుచేసే స్థాయికి చేరుకోవడం జరిగింది. పంచవర్ష ప్రణాళికల చరిత్రలో కొన్ని ఆందోళన కలిగించే సంఘటనలు ఎదురైనా, పట్టుదలతో ఎంచుకొన్న మార్గంలోనే పయనించడానికి నిశ్చయించారు దేశనాయకులు.

దేశకాల పరిస్థితులలో వచ్చిన పరిణామాల వల్ల ప్రభుత్వ దృక్పథాలలో మార్పులు కలుగుతూ వచ్చాయి. ఒకప్పుడు ప్రభుత్వ ఆధిపత్యానికి తిరుగులేని విధంగా విధాన రూపకల్పన జరిగితే ఈ మధ్య కాలంలో ప్రభుత్వరంగ ప్రాబల్యాన్ని, పాత్రను పునర్నిర్వచించాలనే ఆలోచనా ధోరణి ప్రాముఖ్యం సంతరించుకొంది. ప్రణాళికాయుగంలో దేశ ఆర్థిక వ్యవస్థ అనేకానేక అవరోధాలను ఎదుర్కొంది. వాటిని తొలగించి వివిధ రంగాలలో సాధించిన పురోగతిని విమర్శనాత్మకంగా పరిశీలించే ఉద్దేశంతోనే 'భారతదేశ ఆర్థికాభివృద్ధి - ప్రణాళికా రచన' అనే ప్రస్తుత గ్రంథం చేపట్టడం జరిగింది.

ఈ పాఠ్యాంశాలలో 6 ఖండాలు, 25 భాగాలు ఉన్నాయి. పఠన సౌలభ్యం దృష్ట్యా వీటిని రెండు విడివిడి పుస్తకాలుగా రూపొందించాం. మొదటి పుస్తకంలో 3 ఖండాలు, 13 భాగాలను వివరంగా చర్చించాం. మిగిలిన ఖండాలను, భాగాలను రెండవ పుస్తకమందు వివరిస్తున్నాం. ఈ పుస్తకంలో భారతదేశంలో వృత్తి వారి విభజన, నిరుద్యోగం, వివిధ పంచవర్ష ప్రణాళికల నమూనాలు, పొదుపు, మూలధనం, వనరుల సమీకరణ, పెట్టుబడుల తీరుతెన్నులు, వర్తమాన సమస్యలైన నియంత్రణలు, కోటాలు, సబ్సిడీలు మరియు అంతర్జాతీయ రంగంలో సరళీకరణ, ప్రైవేటీకరణ వంటివి చర్చించడమైనది. ఈ పుస్తకంలో భారతదేశ ప్రగతి తీరు తెన్నులను సమగ్రంగా చిత్రించడం జరిగిందనే మేం విశ్వసిస్తున్నాం.

BRAOU

# విషయసూచిక


| | | | పుట.నెం. |
|---|---|---|---|
| **ఖండం-IV** | : | **జనాభా, పేదరికం** | 1 |
| భాగము - 14 | : | భారతదేశంలో వృత్తుల వారీగా శ్రామికుల విభజన | 3 |
| భాగము - 15 | : | నిరుద్యోగిత | 13 |
| భాగము - 16 | : | పెరుగుదల - అసమానతలు - పేదరికం | 30 |
| **ఖండం-V** | : | **భారతదేశ ప్రణాళికా నమూనాలు** | 47 |
| భాగము - 17 | : | భారతదేశ ఆర్థికాభివృద్ధి - ప్రణాళికా రచన | 49 |
| భాగము - 18 | : | భారతదేశంలో పొదుపు, మూలధన సంచయనం | 64 |
| భాగము - 19 | : | ప్రణాళికలు - వనరుల సమీకరణ | 89 |
| భాగము - 20 | : | ప్రణాళికల లక్ష్యాలు - పెట్టుబడుల తీరుతెన్నులు, సాధించిన ఫలితాలు | 104 |
| **ఖండం-VI** | : | **వర్తమాన సమస్యలు** | 127 |
| భాగము - 21 | : | ప్రత్యామ్నాయ వ్యూహాలు | 129 |
| భాగము - 22 | : | నియంత్రణలు, కోటాలు, పాలనాపరమైన ధరలు, సబ్సిడీలు | 139 |
| భాగము - 23 | : | సమాంతర ఆర్థిక వ్యవస్థ - దాని పరిణామాలు | 153 |
| భాగము - 24 | : | భారత ఆర్థిక, ప్రణాళికా విధానాలలో సంభవించిన పరిణామాలు : సరళీకరణ, ప్రయివేటీకరణ | 164 |
| భాగము - 25 | : | భారత అంతర్జాతీయ ఆర్థిక విధానాలు - చోటుచేసుకున్న పరిణామాలు - ప్రపంచీకరణ | 192 |


BRAOU

BRAOU

# ఖండం - IV

# జనాభా, పేదరికం

BRAOU

BRAOU

# భాగం-14 : భారతదేశంలో వృత్తులవారీగా శ్రామికుల విభజన

**విషయక్రమం**


14.0 లక్ష్యాలు

14.1 పరిచయం

14.2 స్వాతంత్ర్యము రాకపూర్వం వృత్తులవారీగా శ్రామిక విభజన

14.3 స్వాతంత్ర్యము తరువాత వృత్తుల విభజన

14.4 ముగింపు

14.5 నమూనా పరీక్షా ప్రశ్నలు

14.6 సంప్రదింపు గ్రంథాలు


## 14.0 లక్ష్యాలు

భారతదేశ ఆర్థిక చరిత్రలో శ్రామిక విభజన వృత్తుల ప్రాతిపదికపై జరుగుతున్నట్లు మనకు గోచరిస్తుంది. ఇతర దేశాలలో పోల్చి చూసినపుడు భారతదేశంలో శ్రామిక జనాభా నిష్పత్తి తక్కువ. ఈ భాగంలో స్వాతంత్ర్యం రాకపూర్వం మరియు స్వాతంత్ర్యం తదుపరి వృత్తులవారీగా శ్రామిక విభజనను తెలియపరచాం.

## 14.1 పరిచయం

ఆర్థికాభివృద్ధి ప్రక్రియ శ్రామికులను వ్యవసాయరంగం నుంచి వ్యవసాయేతర రంగాలలోకి తరలిస్తుంది. కేవలం ఇంగ్లండ్ మాదిరిగా అభివృద్ధిచెందిన దేశాలు మాత్రమే కాకుండా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, డెన్మార్కువంటి వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించిన దేశాలలో కూడా వ్యవసాయ రంగంలో పనిచేసే జనాభా 10 లేదా 15 శాతానికి తగ్గింది. ప్రసిద్ధ అమెరికన్ ఆర్థికవేత్త సైమన్ కుజ్నెట్స్ (Simon Kuznets) ప్రకారం తాను విశ్లేషణ చేసిన 25 దేశాలలో కేవలం భారతదేశంలో మాత్రమే వృత్తుల ప్రాతిపదికపై శ్రామికు విభజనలో మార్పులేదు. ఈ విషయంలో భారతదేశానికి ఒక వింత అనుభవం ఉండి ఆర్థికాభివృద్ధి చరిత్రలో ప్రాముఖ్యం సంతరించుకున్నది. కాబట్టి భారతదేశ శ్రామికుల వృత్తి విభజన సునిశిత పరిశీలనకు లేదా విశ్లేషణకు ముఖ్యమైంది.

ఉత్పత్తిలో శ్రమ కీలకమైన పాత్ర నిర్వహిస్తుంది. ఇది తనంతట తాను ఉత్పాదకమేగాక ఇతర ఉత్పాదకాలను కూడా ఉత్పత్తి కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేటట్లు చేయడం వల్ల దీనిని మౌలికమైన ఉత్పత్తి కారకమని కూడా అంటారు. కాబట్టి దేశంలోని శ్రామికుల పరిమాణం, నాణ్యత ఆర్థిక కార్యకలాపాల స్థాయిని నిర్ణయిస్తాయనడంలో సందేహం లేదు. సాధారణంగా ఒక దేశంలోని శ్రామిక బలగం పరిమాణం ఆ దేశ జనాభాలో 15 నుంచి 60 సం॥ల మధ్య ఉన్న జనాభాపై ఆధారపడి ఉంటుంది. ఎందుకంటే 60 సం॥ల పైబడిన వారిని 15 సం॥లోపు వారిని సర్వసాధారణంగా ఆధారపడేవారుగా (Dependents) పరిగణిస్తాం కాబట్టి మన భారతదేశంలో 1991 జనాభాలెక్కల ప్రకారం 37.46 శాతం జనాభా శ్రామికుల క్రిందకు వస్తారు. ఇది బ్రిటన్‌లో 45 శాతంగా, జపానులో 50 శాతంగా ఉంది. అంటే భారతదేశంలో పనిచేసే జనాభా (working population) అభివృద్ధి చెందిన దేశాలకంటే చాలా తక్కువ. మన దేశ పారిశ్రామిక బలగం యొక్క కొన్ని విశిష్ట లక్షణాలు కింది విధంగా పేర్కోవచ్చు.

1. అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినపుడు మన దేశంలో శ్రామిక జనాభా నిష్పత్తి తక్కువ. మొత్తం జనాభాలో ఆర్థిక కార్యకలాపాలలో పనిచేసే వారి శాతానికి నిరుద్యోగుల సంఖ్యను కలిపితే శ్రామిక - జనాభా నిష్పత్తి వస్తుంది. ఈ శతాబ్ద ప్రారంభం నుంచి ఇప్పటి వరకు మనం జనాభా లెక్కలు పరిశీలించినట్లయితే మనదేశ శ్రామిక - జనాభా నిష్పత్తి ఏ రకంగా మారుతున్నదో తెలుస్తుంది.

పట్టిక-14.1 : పనిచేసే జనాభా నిష్పత్తులు (Working Population Ratios) (1901–1991)

| సంవత్సరం | వ్యక్తులు | పురుషులు | స్త్రీలు |
|---|---|---|---|
| 1901 | 46.1 | 60.8 | 31.7 |
| 1911 | 48.1 | 62.0 | 33.7 |
| 1921 | 46.9 | 60.4 | 32.6 |
| 1931 | 43.8 | 58.1 | 28.8 |
| 1951 | 39.1 | 53.9 | 23.4 |
| 1961 | 43.1 | 57.3 | 28.0 |
| 1971 | 34.2 | 52.7 | 14.2 |
| 1981 | 36.7 | 52.6 | 19.7 |
| 1991 | 37.7 | 57.6 | 22.7 |

ఆధారం - జనాభాలెక్కలు

పై పట్టికవల్ల మనకు తెలిసేదేమంటే మనదేశంలో పనిచేసే వారి శాతం జనాభాలో తక్కువ. ప్రతి జనాభా లెక్కలను సరిగ్గా పోల్చుకునే అవకాశం లేకున్నప్పటికీ పనిచేసేవారి శాతం తక్కువ అనేది మాత్రం వాస్తవం. అందులో పురుషుల కంటే స్త్రీల శాతం చాలా తక్కువ. దీనికి కారణం అధిక జనాభా పెరుగుదల, స్త్రీలలో పనిచేసే వారి శాతం తక్కువగా ఉండడం, ఇంట్లో పనిచేసేవారిని శ్రామికుల కింద లెక్కవేయక పోవడం.

2. గ్రామీణ ప్రాంతాలలో శ్రామిక - జనాభా నిష్పత్తి ఎక్కువ; పట్టణ ప్రాంతాలలో తక్కువ.

3. స్త్రీలలో పనిచేసే వారి శాతం పురుషులలో కంటే చాలా తక్కువ. ఇది 1991లో కేవం 22.7 గానే ఉంది. ఈ రకమైన శ్రామిక వ్యవస్థ మన సాంఘిక, ఆర్థిక దుర్బలతను తెలియజేస్తుంది.

4. పనిచేసే వారి శాతం వేరు వేరు రాష్ట్రాలలో వేర్వేరుగా ఉంది. ఇందుకు మనం ప్రత్యేక కారణాలు ఏవీ కూడా చెప్పలేం.

ఏ దేశంలోనైనా ఆర్థిక కార్యకలాపాను ప్రధానంగా మూడు ముఖ్య వృత్తులుగా విభజించవచ్చు. అవి :

1. వ్యవసాయం లేదా ప్రాథమిక రంగం,
2. పారిశ్రామిక రంగం లేదా ద్వితీయ రంగం,
3. సేవలరంగం

సేద్యం చేయడం, దానికి అనుబంధ వృత్తులన్నీ అంటే పశుపోషణ, చేపల పెంపకం, కోళ్ల పెంపకం మొదలయినవన్నీ ప్రాథమిక రంగం కిందకు వస్తాయి. వెనకబడిన దేశాలలో ఎక్కువ శాతం జనాభా ఈ కార్యకలాపాలలోనే నిమగ్నమై ఉంటుంది. కానీ అభివృద్ధి సాధించిన కొద్దీ క్రమంగా ప్రాథమికరంగంలో పనిచేసేవారి సంఖ్య తగ్గి ఇతర రంగాలలోని శ్రామికుల సంఖ్య పెరుగుతుంది. అన్ని అభివృద్ధి చెందిన దేశాల అనుభవాలు సాధారణంగా ఈ విధంగానే ఉన్నాయి. వ్యవసాయేతర రంగాలలో శ్రామికుల శాతం పెరిగి వ్యవసాయ రంగంలో శ్రామికుల శాతం తగ్గడం వల్ల ఆదేశాలలో జాతీయాదాయం కూడా చాలా పెరిగింది. పారిశ్రామికరంగం అభివృద్ధి చెందడం ఫలితంగా సేవల రంగం కూడా వృద్ధి చెంది వ్యవసాయేతర రంగాల ప్రాముఖ్యం పెరుగుతుంది. అభివృద్ధిచెందుతున్న దేశాలలో పారిశ్రామిక రంగం చాలా తక్కువ జనాభాను

BRAOU

ఇముడ్చుకుంటుంది. ఇది వెనకబడిన దేశాల బలహీన స్వభావాన్ని తెలియజేస్తుంది. అందులోను పారిశ్రామిక రంగంలోని శ్రామికులలో ఎక్కువ మందికి చిన్న తరహా, కుటీర పరిశ్రమలో ఉద్యోగిత ఉంటుంది. దీనికి కారణం ఇవి తక్కువ మూలధనంతో నడిచే పరిశ్రమలు కాబట్టి. శ్రామిక ఉత్పాదకత మాత్రం ఈ రంగంలో మూడో ప్రపంచ దేశాలన్నింటిలోనూ తక్కువగా ఉంటుంది.

వ్యాపారం, రవాణా, కమ్యూనికేషన్లు, బ్యాంకింగ్, ఇన్సూరెన్సు మొదలైనవన్ని సేవలరంగం కిందకు వస్తాయి. సైమన్ కుజ్నెట్స్ (Simon Kuznets), కోలిన్ కార్క్ (Colin Clark) వంటి ఆర్థికవేత్తలు ఈ రంగాన్ని సేవల పరిశ్రమల రంగం అని పిలవడం సబబు అంటారు. సాధారణంగా ఈ రంగంలో పారిశ్రామిక రంగంతో సమానంగా ఒకోమారు అంతకంటె ఎక్కువగా ఉత్పాదకత ఉంటుంది. కాబట్టి వ్యవసాయరంగం నుంచి పారిశ్రామిక, సేవల రంగంలోకి బదలాయింపు జరగడం ఆర్థికాభివృద్ధికి ఒక సూచికగా తీసుకోవడం పరిపాటి. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి కొన్ని వ్యవసాయ దేశాలలో వ్యవసాయరంగం ఉత్పాదకత పారిశ్రామిక రంగం కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ వీటిని మనం సాధారణ ఉదాహరణలుగా మాత్రం తీసుకోరాదు.

## 14.2 స్వాతంత్ర్యం రాక పూర్వం వృత్తుల వారీగా శ్రామిక విభజన

శ్రామికుల వృత్తుల వారీ విభజన మనకు జనాభా లెక్కల ఆధారంగానే లభ్యమవుతున్నది. బ్రిటిషువారి పాలనలో కూడా కేవలం 1871 నుంచే ఈ సమాచారం లభ్యమవుతున్నది. మొట్ట మొదటిసారిగా బ్రిటిష్ ఇండియాలో 1871లో జనాభా లెక్క సేకరణ జరిగింది. 1871, 1881, 1891 సంవత్సరాలలో జనాభాకు సంబంధించిన సమాచారం దొరికినప్పటికీ అది పోల్చడానికి అనువుగా లేదు. 1891 జనాభా లెక్కలు మొత్తం జనాభాకు సంబంధించిన వృత్తుల విభజన తెలుపుతుంది కాని కేవలం శ్రామికుల వృత్తుల విభజన గురించి ప్రత్యేక సమాచారాన్ని ఇవ్వదు. విశ్వసించదగిన సమాచారం శ్రామిక వృత్తుల విభజనపై 20వ శతాబ్దం ప్రారంభం నుంచే లభ్యమవుతుంది. 1881, 1911 జనాభా లెక్కలు కొంతవరకు పోల్చడానికి వీలున్నది. కింది పట్టిక వివరాలు తెలియజేస్తుంది.

పట్టిక-14.2 : పురుష శ్రామికుల వృత్తుల విభజన నిర్మితి (1881 - 1911) : శాతంలో

| రంగం | 1881 | 1911 |
|---|---|---|
| 1. వ్యవసాయదారులు | 51.7 | 53.5 |
| 2. వ్యవసాయ శ్రామికులు | 10.7 | 13.4 |
| 3. సాధారణ శ్రామికులు (General Labour) | 8.3 | 2.7 |
| 4. తోటలు, అడవులు, చేపలు పట్టడం | 1.7 | 4.9 |
| 5. గనులు, భూగర్భ కార్యకలాపాలు | 0.1 | 0.2 |
| 6. పారిశ్రామికరంగం | 10.6 | 9.1 |
| 7. కట్టడాలు | 0.5 | 1.1 |
| 8. వ్యాపారం, వాణిజ్యం | 4.9 | 5.5 |
| 9. రవాణా, నిల్వలు, కమ్యూనికేషన్లు | 1.8 | 1.7 |
| 10. ఇతర సేవలు | 9.8 | 7.7 |
| మొత్తం శ్రామికులు | 100.00 | 100.00 |

Source : Dharmakumar (ed), **The Cambridge Economic History of India**, Vol. II, 1757-1970, Orient Longmen, New Delhi, 1984.

BRAOU

పై పట్టికను పరిశీలిస్తే వృత్తుల విభజనలో చెప్పుకోదగిన మార్పులు 1881, 1911 మధ్య కనిపించవు. వ్యవసాయరంగంలో కొద్ది పెరుగుదల పారిశ్రామికరంగంలో కొంచెం తగ్గుదల కనిపిస్తున్నది. సేవల రంగంలో కూడా 9.8 శాతం నుంచి 7.7 శాతానికి తగ్గుదల కనిపిస్తుంది. ఇవి మౌలికమైన మార్పులు కావు.

20వ శతాబ్దం ప్రారంభం నుంచి మనకు ఉద్యోగిత, ఉత్పత్తులపై సరి అయిన సమాచారం లభిస్తున్నది. భారత ఆర్థిక వ్యవస్థ వెనకబడినతనాన్ని పారిశ్రామిక రంగం కుంటుపడిన స్థితిని మన జాతీయాదాయపు లెక్కలు, శ్రామికుల వృత్తుల వారీ విభజనకు సంబంధించిన లెక్కలు తెలియజేస్తాయి. వ్యవసాయరంగం దాదాపు స్తబ్దత (near stagnation)లో ఉన్నట్లు సమాచారం వల్ల తెలుస్తుంది. కింది పట్టిక పూర్తి వివరాలు అందజేస్తాయి.

పట్టిక-14.3 : అవిభక్త భారతదేశంలో వృత్తులవారీగా శ్రామికుల విభజన (1901 - 1951) : శాతంలో

| క్ర.సంఖ్య వృత్తి | పు/స్త్రీ | 1901 | 1911 | 1921 | 1931 | 1951 |
|---|---|---|---|---|---|---|
| 1. వ్యవసాయ దారులు | పు | 53.2 | 53.5 | 56.1 | 49.8 | 54.4 |
| | స్త్రీ | 43.6 | 41.0 | 48.1 | 30.4 | 45.7 |
| | మొ | 50.3 | 49.6 | 53.5 | 44.3 | 52.2 |
| 2. వ్యవసాయ శ్రామికులు | పు | 14.3 | 15.4 | 14.4 | 19.5 | 16.4 |
| | స్త్రీ | 30.2 | 32.5 | 28.0 | 43.8 | 34.5 |
| | మొ | 19.1 | 20.8 | 18.6 | 26.3 | 21.1 |
| 3. పశుసంపద, అడవులు, చేపలు పట్టడం, వేట, తోటల పెంపకం Orchard & allied activities | పు | 4.2 | 4.9 | 4.1 | 4.9 | 2.4 |
| | స్త్రీ | 2.9 | 3.2 | 3.2 | 3.8 | 2.3 |
| | మొ | 3.8 | 4.4 | 4.0 | 4.6 | 2.4 |
| 4. గనులు మరియు క్వారియింగ్ | పు | 0.1 | 0.2 | 0.2 | 0.2 | 0.4 |
| | స్త్రీ | 0.1 | 0.2 | 0.3 | 0.2 | 0.3 |
| | మొ | 0.1 | 0.2 | 0.2 | 0.2 | 0.4 |
| 5. పారిశ్రామిక రంగం | పు | 9.5 | 9.1 | 9.0 | 8.4 | 9.1 |
| | స్త్రీ | 11.4 | 10.9 | 8.4 | 8.8 | 7.7 |
| | మొ | 10.1 | 9.6 | 8.8 | 8.5 | 8.7 |
| 6. కట్టడాలు | పు | 1.1 | 1.3 | 1.1 | 1.2 | 1.4 |
| | స్త్రీ | 0.8 | 0.8 | 0.8 | 0.9 | 0.9 |
| | మొ | 1.0 | 1.2 | 1.0 | 1.1 | 1.3 |
| 7. వ్యాపారం | పు | 5.8 | 5.5 | 5.9 | 5.9 | 6.1 |
| | స్త్రీ | 3.5 | 5.3 | 5.2 | 4.8 | 2.8 |
| | మొ | 5.1 | 5.4 | 5.7 | 5.6 | 5.2 |
| 8. రవాణా, నిల్వలు, కమ్యూనికుషన్స్ | పు | 1.5 | 1.7 | 1.3 | 1.4 | 1.9 |
| | స్త్రీ | 0.2 | 0.2 | 0.2 | 0.1 | 0.3 |
| | మొ | 1.1 | 1.2 | 1.0 | 1.1 | 1.5 |
| 9. మిగతా సేవలు | పు | 10.2 | 8.3 | 7.8 | 8.6 | 7.8 |
| | స్త్రీ | 7.2 | 5.9 | 5.7 | 7.1 | 5.6 |
| | మొ | 9.3 | 7.6 | 7.2 | 8.2 | 7.2 |
| మొత్తం పనివాళ్లు | పు | 100.00 | 100.0 | 100.0 | 100.0 | 100.0 |
| | స్త్రీ | 100.0 | 100.0 | 100.0 | 100.0 | 100.0 |
| | వ్యక్తులు | 100.0 | 100.0 | 100.0 | 100.0 | 100.0 |

Source : Dharmakumar (Ed), **The Cambridge Economic History of India**, Vol. II, 1757 - 1970, Orient Longman, New Delhi, 1984.

BRAOU

పై పట్టికను పరిశీలిస్తే 1901, 1951 మధ్య శ్రామికుల వృత్తుల విభజనలో పెద్ద మార్పేమీ కనబడదు. వ్యవ సాయరంగంలో శ్రామికుల శాతం పెరిగినట్లు, పారిశ్రామిక, సేవలరంగంలో కొంచెం తగ్గినట్లు పట్టికలోని సమాచారం తెలుపుతుంది. కాబట్టి మొదటి అర్థ శతాబ్దంలో శ్రామికుల వృత్తుల విభజనలో భారతదేశం అనుభవం వింతగా ఉంది.

ఇదే కాలంలో వివిధ రంగాలలో ఉత్పత్తులు, శ్రామికుల శాతం గురించి తెలుసుకోవడం వల్ల ఉత్పత్తికి, శ్రమ విభజనకు మధ్య సంబంధం తెలుస్తుంది. కింది పట్టికలోని వివరాలు ఈ విషయం స్పష్టం చేస్తాయి.

పట్టిక-14.4 : అవిభక్త భారతదేశంలో జాతీయాదాయం, శ్రామిక సంపద పంపిణీ

(వివిధ రంగాలలో) : (1901 - 1951)

| రంగం | శ్రామికుల శాతం | | జాతీయాదాయం | |
|---|---|---|---|---|
| | 1911 | 1951 | 1900-04 | 1946 |
| 1. వ్యవసాయరంగం | 74.8 | 75.7 | 66.6 | 57.6 |
| 2. పారిశ్రామికరంగం | 12.2 | 11.9 | 20.9 | 25.3 |
| 3. సేవలరంగం | 13.0 | 12.4 | 12.4 | 17.1 |

Source : Dharma Kumar (Edi), **The Cambridge Economic History of India**, Vol. II, C. 1757-1970, Orient Longman, New Delhi, 1984.

పై పట్టిక ననుసరించి జాతీయాదాయంలో వ్యవసాయరంగం వాటా తగ్గింది. ఇందుకు కారణం 1911 తరవాత భారతదేశం వ్యవసాయరంగంలో నెలకొన్న స్తబ్ధతే (stagnation). మిగతా రంగాల వాటా కొంచెం పుంజుకొన్నది. కానీ ఇది చెప్పుకోదగ్గ మార్పుకాదు. వృత్తుల విభజనలో మాత్రం ఇదే కాలంలో ఎక్కువ మార్పులేమీ కనిపించవు. కాబట్టి వృత్తుల విభజన స్తబ్దంగా ఉందని మనం భావించవచ్చు. ఇందుకు బ్రిటిష్‌వారి తప్పుడు ఆర్థిక విధానాలేనని చెప్పవచ్చు.

BRAOU

## 14.3 స్వాతంత్ర్యం తరవాత వృత్తుల విభజన (1951 - 1991)

స్వాతంత్ర్యం తరవాత భారతదేశం ప్రణాళికలను ప్రారంభించి భారీ తరహాలో పారిశ్రామికీకరణకు పూనుకొనడం వల్ల వ్యవసాయరంగంలో శ్రామికుల శాతం పడిపోతుందని భావించడం జరిగింది. 1970లలో ఇది 70 నుంచి 60 శాతానికి పడిపోతుందనుకున్నారు. కాని ఇది నిరాశగానే మిగిలింది. పట్టిక 14.5లో వివరాలు ఇచ్చాం.

పట్టిక 14.5 ప్రకారం 1971లో దాదాపు 72 శాతం శ్రామిక బలగం వ్యవసాయ రంగంలోనే పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. 1971 1991 మధ్య వ్యవసాయరంగంలో కొంచెం తగ్గుదల కనిపిస్తున్నది.

1991 జనాభా లెక్కల ప్రకారం దాదాపు 66.8 శాతం శ్రామిక బలగం వ్యవసాయరంగంలోనే పనిచేస్తున్నారు. అంటే మూడింట రెండు వంతుల శ్రామికులకు ఇంకా వ్యవసాయమే శరణ్యం. పారిశ్రామిక రంగంలో పనిచేసేవారు 1951, 1991 మధ్యకాలంలో సూక్ష్మంగా పెరిగారు. కానీ సేవల రంగంలో మాత్రం కొంచెం ఎక్కువగానే పెరిగారు. కానీ నాలుగు దశాబ్దాల ప్రణాళికా కాలంలో ఈ కొద్ది మార్పులు చెప్పుకోదగినవి కావు. అందువల్ల స్వాతంత్ర్యం తరవాత కూడా మన పారిశ్రామిక వృత్తుల విభజనలో పెద్ద మార్పులు లేవని భావించవచ్చు.

పట్టిక-14.5 : పనిచేసేవారి వృత్తుల విభజన (1951-1991)

| వృత్తి | 1951 | 1961 | 1971 | 1981 | 1991 |
|---|---|---|---|---|---|
| I. వ్యవసాయరంగం (1+2+3) | 72.1 | 71.8 | 72.1 | 68.7 | 66.8 |
| 1. వ్యవసాయదారులు | 50.0 | 52.8 | 43.4 | 41.5 | 38.4 |
| 2. వ్యవసాయ కూలీలు | 19.7 | 16.7 | 26.3 | 25.1 | 26.5 |
| 3. పశుపోషణ, అడవులు, చేపల పెంపకం మొ॥వి | 2.4 | 2.3 | 2.4 | 2.1 | 1.9 |
| వృత్తి | 1951 | 1961 | 1971 | 1981 | 1991 |
| II. పారిశ్రామికరంగం (4+5+6) | 10.6 | 12.2 | 11.2 | 13.5 | 12.7 |
| 4. గనులు, త్రవ్వకాలు | 0.6 | 0.5 | 0.5 | 0.6 | 0.6 |
| 5. గృహ మరియు గృహేతర పరిశ్రమలు | 9.0 | 10.6 | 9.5 | 11.3 | 10.2 |
| 6. కట్టడాలు | 1.0 | 1.1 | 1.2 | 1.6 | 1.9 |
| III. సేవలరంగం (7+8+9) | | | | | |
| 7. వ్యాపారం, వాణిజ్యం | 5.3 | 4.0 | 5.6 | 6.3 | 7.5 |
| 8. రవాణా, నిలువలు, కమ్యూనికేషన్స్ | 1.5 | 1.6 | 2.4 | 2.7 | 2.8 |
| 9. ఇతర సేవలు | 10.5 | 10.4 | 8.7 | 8.8 | 10.2 |
| మొత్తం | 100.00 | 100.00 | 100.00 | 100.00 | 100.00 |

Source : Mishra & Puri, **Indian Economy,** Himalaya Publications, Bombay, 1994, p. 182.

స్వాతంత్ర్యం వచ్చిన తరవాత మన దేశంలో పారిశ్రామికీకరణ ప్రక్రియ మొదలైనప్పటికీ అధిక జనాభా పెరుగుదల రేటు, పారిశ్రామికాభివృద్ధి మందకొడిగా జరగడంవల్ల వ్యవసాయరంగంనుంచి ఎక్కువ జనాభా వ్యవసాయేతర రంగాలకు తరలిపోలేదు. గత నాలుగు దశాబ్దాలలో ప్రభుత్వం అవలంబించిన విధానాలు ఉద్యోగితను ఎక్కువగా పెంచ లేదు. మిగతా కొన్ని మూడో ప్రపంచ దేశాలతో పోల్చినప్పుడు భారతదేశ పరిస్థితి అంత నిరాశజనకంగా కనిపించదు. దక్షిణ కొరియా, మలేసియా, ఈజిప్టు, ఇండోనేసియా మొదలైన దేశాలలో వ్యవసాయేతర రంగాలు విస్తరిరంచడం వల్ల వ్యవసాయ రంగంలో జనాభా చాలా వరకు తగ్గింది. భూసంస్కరణలు ప్రవేశపెట్టినప్పటికీ, హరిత విప్లవం కొన్ని ప్రాంతాలలో వచ్చినప్పటికీ వ్యవసాయ శ్రామికుల శాతం పెరిగింది కాని తగ్గలేదు. సేవల రంగంలో శ్రామిక జనాభా శాతం దాదాపు పెద్ద మార్పులేకుండానే ఉంది.

పై విశ్లేషణవల్ల తేలేదేమంటే భారతదేశంలో వృత్తుల విభజనలో కొద్ది మార్పులున్నప్పటికీ అవి చెప్పుకో దగినంతగా లేవు. కాబట్టి దాదాపు శ్రామికుల వృత్తులలో విభజన నిలకడగానే ఉందని భావించవచ్చు. ఇందుకు ప్రధానకారణాలు వ్యవసాయరంగంలో అల్ప ఉత్పాదకత, పారిశ్రామిక రంగం తగినంతగా విస్తరించకపోవడం,

BRAOU

జనాభా విజృంభణ మొదలైనవి. అందువల్ల స్వాతంత్ర్యం వచ్చిన తరవాత కూడా భారతదేశ ఆర్థిక వ్యవస్థలోని వివిధరంగాలలో పనిచేసే శ్రామికుల శాతంలో గమనించదగ్గ మార్పులేదు. ఇప్పటికీ మనదేశం వ్యవసాయ ప్రధాన దేశమే.

వివిధ రంగాల మధ్య శ్రామికుల విభజనలో పెద్ద మార్పులు లేకున్నప్పటికీ ఉద్యోగితల స్వభావంలో మాత్రం కొన్ని మార్పులు ఈ మధ్య చోటుచేసుకున్నట్లు నేషనల్ సాంపుల్ సర్వేవారి సమాచారం ద్వారా తెలుస్తున్నది. పట్టిక 14.6 దీనికి సంబంధించిన కొన్ని వివరాలను పొందుపరచడమైంది.

పట్టిక-14.6 : ఉద్యోగిత స్వభావాన్ని బట్టి శ్రామికుల విభజన

| ఉద్యోగిత | గ్రామీణ శ్రామికుల శాతం | పట్టణ శ్రామికుల శాతం | మొత్తం |
|---|---|---|---|
| I. స్వయం ఉద్యోగిత (Self Employment) | | | |
| 1972-73 | 65.4 | 40.9 | 61.4 |
| 1977-78 | 62.5 | 42.4 | 59.3 |
| 1983 | 61.0 | 41.9 | 57.3 |
| 1987-88 | 59.4 | 42.8 | 56.3 |
| II. వేతనాలతో స్థిరమైన ఉద్యోగాలున్నవారు | | | |
| 1972-73 | 9.2 | 46.4 | 15.3 |
| 1977-78 | 7.8 | 41.7 | 13.2 |
| 1983 | 7.5 | 39.9 | 13.7 |
| 1987-88 | 7.7 | 40.2 | 13.7 |
| III. దినసరి వేతన కూలీ ఉద్యోగం | | | |
| 1972-73 | 25.4 | 12.6 | 23.3 |
| 1977-78 | 29.7 | 15.9 | 27.5 |
| 1983 | 31.5 | 18.2 | 28.9 |
| 1987-88 | 32.8 | 17.0 | 29.9 |

Source : Planning Commission, **Employment,** Past Trends and Prospects for 1990's, working paper, Govt. of India, New Delhi, May 1990.

BRAOU

పట్టిక 14.6 వల్ల స్వయం ఉద్యోగిత, స్థిర జీతగాళ్ల శాతం క్రమంగా తగ్గి దినసరి వేతన ఉద్యోగుల శాతం పెరుగుతున్నట్లు మనకు తెలుస్తుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలు కలిపి 1972-73, 1987-88 సం॥ల మధ్య దాదాపు 15 సం॥ల కాలంలో దినసరి వేతన కూలీ ఉద్యోగుల శాతం 23 నుంచి 30కి పెరిగింది. స్వయం ఉద్యోగిత శ్రామికుల సంఖ్య ఇదే కాలంలో 61 శాతం నుంచి 56 శాతంకు తగ్గింది.

స్వాతంత్ర్యం వచ్చిన తరవాత వృత్తుల వారీగా శ్రామికుల విభజనలో పెద్ద మార్పులు లేకున్నా జాతీయాదాయంలో వివిధ రంగాల వాటా మాత్రం మార్పుకు గురి అయింది. పట్టిక 14.7 లో 1950-51, 1990-91 మధ్య జాతీయాదాయంలో మూడు ప్రధాన రంగాల వాటాలలో మార్పులు గమనించవచ్చు.

పట్టిక-14.7 : స్థూల జాతీయోత్పత్తిలో వివిధ రంగాల వాటా (ప్రస్తుత ధరలలో)

| సంవత్సరం | జాతీయాదాయంలో వాటా | | |
|---|---|---|---|
| | వ్యవసాయ రంగం | పారిశ్రామిక రంగం | సేవల రంగం |
| 1951-61 | 50.6 | 17.5 | 31.9 |
| 1961-71 | 45.4 | 21.4 | 33.2 |
| 1971-81 | 41.2 | 24.0 | 34.8 |
| 1981-91 | 33.8 | 27.8 | 38.3 |

Source : Centre for Monitoring Indian Economy, **Basic statistics**, India, August 1994.

పట్టిక 14.7 వల్ల వ్యవసాయరంగం వాటా జాతీయాదాయంలో 50% నుంచి 33% నికి తగ్గినట్లు తెలుస్తుంది. ఇదే కాలంలో పారిశ్రామికరంగం, సేవలరంగం వాటాలు పెరిగాయి. జాతీయాదాయంలో వివిధ రంగాల వాటాలో మౌలికమైన మార్పులు వచ్చినప్పటికీ శ్రామికు వృత్తుల విభజనలో మాత్రం మన దేశంలో పెద్ద మార్పు రాకపోవడం ఆచార్య వి.కె.ఆర్. వి. రావుగారి దృష్టిలో ఒక వైపరీత్యం (paradox). వ్యవసాయేతరరంగాలలో ఉత్పాదకత పెరిగినప్పటికీ ఉద్యోగిత పెరగక పోవడం వల్ల భారతదేశంలో ఆర్థికవృద్ధికి, ఉద్యోగిత కల్పనకు మధ్య ఒక విచిత్రమైన సంబంధం మనకు కనిపిస్తుంది. ప్రణాళికా సంఘం అంచనాల ప్రకారం ఉద్యోగిత పెరుగుదలరేటు 1973-78 నుంచి 1987-88 మధ్య 2.82 శాతం నుంచి 1.55 శాతానికి తగ్గింది. ఇది మనకు అన్ని రంగాలలోను కనిపిస్తుంది. దీని తాలూకు వివరాలను పట్టిక 14.8 తెలియజేస్తుంది.

పట్టిక - 14.8 : పెరుగుదల రేట్లు - వివిధ రంగాలలో (1973-88)

| రంగం | 1972-73-1977-78 | 1977-78-1983 | 1983-1987-1988 |
|---|---|---|---|
| 1. వ్యవసాయరంగం | 2.32 | 1.20 | 0.65 |
| 2. గనుల త్రవ్వకం | 4.68 | 5.85 | 6.16 |
| 3. పారిశ్రామికరంగం | 5.10 | 3.75 | 2.10 |
| 4. కట్టడాలు | 1.59 | 7.45 | 13.69 |
| 5. ఎలక్ట్రిసిటీ, గ్యాస్, వాటర్ సప్లయ్ | 12.23 | 5.07 | 4.64 |
| 6. రవాణా నిలువలు మరియు కమ్యూనికేషన్లు | 4.85 | 6.35 | 2.67 |
| 7. సేవలు | 3.67 | 4.69 | 2.50 |
| మొత్తం | 2.82 | 2.22 | 1.55 |

Source : Govt. of India, Planning Commission, **Employment**, Past Trends & Prospects for 1990's, New Delhi, 1990.

BRAOU

మొత్తం ఉద్యోగిత పెరుగుదలరేటు తగ్గడమే కాకుండా వ్యవసాయం, వ్యవసాయేతర రంగాలలో ఒకేమాదిరిగా ఉద్యోగితరేటు తగ్గడం మనకు పై పట్టికలో చూడవచ్చు. ముఖ్యంగా వ్యవసాయరంగంలో ఉద్యోగిత పెరుగుదలరేటు 1% కంటె తక్కువకు పడిపోయింది. పారిశ్రామిక, సేవలరంగంలో కూడా తగ్గుదల మనకు స్పష్టంగా అగుపిస్తుంది. లభ్యమయిన సమాచారం ప్రకారం ఈ తగ్గుదల అసంఘటిత రంగంలో కంటే సంఘటిత రంగంలో చాలా తొందరగా జరుగుతున్నట్లు స్పష్టమవుతుంది. మనదేశ గత అనుభవాన్ని పరిశీలిస్తే ఉత్పత్తి పెరుగుదలకు, ఉద్యోగితకు సహసంబంధం లేనట్లు తెలుస్తుంది. ప్రతి ఒక శాతం ఉత్పత్తి పెరుగుదలకు 0.37 శాతం మాత్రమే ఉద్యోగిత పెరుగుతోంది. ఈ సంబంధాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలించవలసిన అవసరం చాలా ఉంది. మూడో పంచవర్ష ప్రణాళిక కాలంనుంచి ఇప్పటి వరకు ఎన్నో ప్రత్యేక ఉపాధి కల్పనా పథకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పటికీ ఇది కేవలం నిరుద్యోగులకు ఉపశమనాన్ని కలిగించాయి. కాని నిరుద్యోగితను నిర్మూలించ లేకపోయాయి. కొంత మంది అర్థశాస్త్రవేత్తల అభిప్రాయంలో ప్రభుత్వ విధానాలు ఎప్పుడూ ఆర్థికవృద్ధి గురించి మాత్రమే ప్రణాళికలు కూడా ఆర్థికవృద్ధి రేట్లు నిర్ణయించడంలోనే నిమగ్నమయ్యాయి కాని ఉద్యోగకల్పన ప్రణాళికా వ్యూహంలో అంతర్భాగంగా చేర్చడంలో విఫలమయ్యాయి. అందుకే ఉద్యోగ కల్పన అనేది ప్రభుత్వం ఎప్పుడూ సవతి తల్లి దృష్టితో చూడటం జరిగిందని విమర్శకుల భావన. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయేతర రంగాలలో, పారిశ్రామిక, సేవలరంగాలలో ఉద్యోగితకు సమగ్ర వ్యూహాన్ని ప్రభుత్వం రూపొందించి చిత్తశుద్ధితో ఆ వ్యూహాన్ని అమలు పరచినప్పుడే నిరుద్యోగ నిర్మూలన, ప్రచ్ఛన్న నిరుద్యోగులకు సంపూర్ణ ఉద్యోగిత లభించి శ్రామికుల వృత్తుల విభజనలో తగిన మార్పులు ఏర్పడతాయి. ఇలా జరిగినపుడే ఆర్థికవృద్ధితో పాటు సాంఘిక న్యాయం, వృత్తులలో వైవిధ్యం సాధ్యమవుతుంది.

## 14.4 ముగింపు

పై విశ్లేషణ వల్ల మన దేశంలో వృత్తుల వారీ శ్రామిక విభజనలో మౌలికమైన మార్పులు చోటు చేసుకోలేదని తెలుస్తున్నది. స్వాతంత్ర్యం రాక పూర్వం వ్యవసాయరంగంలో శ్రామికుల శాతం కొంచెం పెరిగినట్లు భోగట్టా తెలుపుతోంది. ఇందుకు కారణం బ్రిటిష్ పాలనలోని భారతదేశంలో పారిశ్రామిక తిరోగమనం (De-Industrialisation) జరగడంవల్ల పారిశ్రామిక, సేవలరంగంలోని శ్రామికులకు వ్యవసాయ శరణ్యం కావడం వల్ల పై మార్పు జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత కూడా పారిశ్రామికీకరణ మందకొడిగా జరగడంవల్ల జనాభా వృద్ధిరేటు పుంజుకోవడం వల్ల వ్యవసాయరంగంలోని శ్రామికులు వ్యవసాయేతర రంగాలకు భారీ తరహాలో తరలించబడలేదు. అందువల్ల గత నాలుగు దశాబ్దాల ప్రణాళికా కాలంలో కూడా వృత్తుల విభజనలో అతి స్వల్పమైన మార్పులే భారతదేశంలో చోటుచేసుకొన్నాయి. ఈ పరిస్థితి మనదేశ వెనుకబడినతనాన్ని కూడా ప్రతిబింబిస్తున్నదని చెప్పవచ్చు.

## 14.5 నమూనా పరీక్షా ప్రశ్నలు

1. స్వాతంత్ర్యం రాకపూర్వం భారతదేశ శ్రామికుల వృత్తుల మార్పులను గురించి సవివరంగా తెలపండి.
2. ప్రణాళికల కాలంలో భారతదేశ శ్రామికుల వృత్తుల విభజనలో మౌలిక మార్పులు చోటుచేసుకోకపోవడానికున్న కారణాలేవి?
3. స్వాతంత్ర్యం తరవాత శ్రామికుల వృత్తుల విభజనలో స్తబ్దత ఉందనే వాదనతో మీరు అంగీకరిస్తారా ?

BRAOU

## 14.6 సంప్రదింపు గ్రంథాలు


1. Mishra & Puri, **Indian Economy,** Himalaya Publishing House, Bombay, 1995.
2. A.N. Agarwal , **Indian Economy,** Problems of Development and Planning, Wishva Prakasham, New Delhi, 1995.
3. Simon Kuznets, **Economic Growth of Nations,** Cambridge Press, 1971, p.250-253.
4. J. Krishna Murthy, "The Occupational Structure" in Dharma Kumar (Edited), **The Cambridge Economic History of India,** Vol. II, C-1757-C 1970, Orient Longman, New Delhi, 1984.
5. J. Krishna Murthy, "Changes in the Indian Work Force," **Economic and Political Weekly,** December 15, 1984, p. 2128.
6. Colin Clark, **The Conditions of Economic Progress,** 1940.
7. V.K.R.V. Rao, **"Changing Structure of Indian Economy," Economic and Political Weekly,** December 15, 1979.
8. Bimal Jalan, **The Indian Economy, Problems & Prospects,** Penguin Books, India Ltd., New Delhi 1992.
9. Ruddar Dutt, and K.P.M. Sundaram, **Indian Economy,** S. Chand and Company, New Delhi, 1995.
10. Uma Kapila (Edi), **Indian Economic Development Since Independence.**



రచయిత

ఆచార్య యస్. లింగమూర్తి


BRAOU

# భాగం - 15 : నిరుద్యోగిత

## విషయక్రమం


15.0 లక్ష్యాలు

15.1 పరిచయం

15.2 నిరుద్యోగిత స్వభావం

15.3 నిరుద్యోగిత అర్థం - నిర్వచనాలు

15.4 నిరుద్యోగితలో రకాలు

15.5 భారతదేశంలో నిరుద్యోగిత

- 15.5.1 గ్రామీణ పట్టణ ప్రాంతాలలో నిరుద్యోగిత
- 15.5.2 పట్టణ ప్రాంతాలలో నిరుద్యోగిత

15.6 భారతదేశంలో నిరుద్యోగిత పరిమాణం

- 15.6.1 సాధారణ స్థాయి నిరుద్యోగిత
- 15.6.2 వారస్థాయి నిరుద్యోగిత
- 15.6.3 రోజువారీ స్థాయి నిరుద్యోగిత
- 15.6.4 ఆచార్య రాజ్‌కృష్ణ అంచనాలు
- 15.6.5 ప్రణాళికా సంఘం అంచనాలు
- 15.6.6 1990 నాటికి నిరుద్యోగిత అంచనాలు
- 15.6.7 ప్రణాళికల్లో నిరుద్యోగిత
- 15.6.8 ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలో నమోదయిన సంఖ్య
- 15.6.9 1990-2000 నాటికి నిరుద్యోగిత సంఖ్య అంచనాలు

15.7 నిరుద్యోగితను లెక్కించటంలో ఉన్న ఇబ్బందులు

15.8 నిరుద్యోగితకున్న కారణాలు

15.9 ప్రణాళికలు - నిరుద్యోగ నిర్మూలన కార్యక్రమాలు

- 15.9.1 గ్రామీణ పనుల కార్యక్రమం
- 15.9.2 ఉపాంత వ్యవసాయదారుల, వ్యవసాయకూలీల పథకం
- 15.9.3 సన్నకారు వ్యవసాయ అభివృద్ధి సంస్థలు


BRAOU

15.9.4 అరమిలియన్ ఉద్యోగ పథకం

15.9.5 తరచు క్షామాలకు గురయ్యే ప్రాంతాల అభివృద్ధి

15.9.6 మెట్ట భూములు - సమగ్ర వ్యవసాయాభివృద్ధి

15.9.7 వ్యవసాయ సేవా కేంద్రాలు

15.9.8 గ్రామీణ ఉద్యోగితను పెంచడానికి ఉధృత ప్రత్యేక పథకం

15.9.9 పనికి ఆహార పథకం

15.9.10 జాతీయ గ్రామీణ ఉద్యోగితా పథకం

15.9.11 జవహర్ రోజ్‌గార్ యోజన

15.9.12 సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం

15.9.13 ఉద్యోగిత హామీ పథకం

15.9.14 ఉద్యోగ భీమా పథకం

15.9.15 నెహ్రూ రోజ్‌గార్ యోజన

15.9.16 చదువుకొన్న నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకం

15.9.17 ప్రధాని రోజ్‌గార్ యోజన

15.10 ఎనిమిదో ప్రణాళిక - ఉద్యోగిత 1992-97

15.11 ముగింపు

15.12 నమూనా పరీక్షా ప్రశ్నలు

15.13 సంప్రదింపు గ్రంథాలు

## 15.0 లక్ష్యాలు

ఈ భాగం యొక్క ముఖ్య లక్ష్యం, భారతదేశంలో నిరుద్యోగిత స్వభావం, నిరుద్యోగితలోని రకాలు, వివిధ అంచనాలు, నిరుద్యోగితకు గల కారణాలు, ప్రణాళికలో నిరుద్యోగ నిర్మూలనకు చేపట్టిన చర్యలు మొదలగు అంశాలను చర్చించడం జరిగినది.

## 15.1 పరిచయం

"సమస్యలకే సమస్య నిరుద్యోగ సమస్య. నిరుద్యోగ సమస్య వల్లనే మన యువత నక్సలైట్లుగా మారుతున్నారు. చదువుకొన్న యువతను అవసరమైన సౌకర్యాలు లభించక తీవ్రమైన అసంతృప్తితో వేగంగా నక్సలిజం రూపుదిద్దుకొన్నది " స్వర్గీయ రాష్ట్రపతి వి.వి. గిరి మాటలివి. భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలలో నిరుద్యోగ సమస్య అతి తీవ్రమైనది. బహుముఖమైనది. క్లిష్టమైనది కూడాను. ఈ భాగంలో నిరుద్యోగ సమస్య స్వభావం, తీవ్రత, నిరుద్యోగ అంచనాలు, నిరుద్యోగ నిర్మూలనకు భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలను విశ్లేషించటం జరిగింది.



BRAOU

## 15.2 నిరుద్యోగిత స్వభావం

సాధారణంగా అభివృద్ధి చెందిన దేశాలలో సార్థక డిమాండ్ లోపించినప్పుడు - అంటే ఆర్థికమాంద్య పరిస్థితులలో - నిరుద్యోగిత ఏర్పడుతుంది. దీనిని చక్రీయ నిరుద్యోగిత (Cyclical Unemployment) అంటారు. దీనిని సమష్టి డిమాండ్‌లో మార్పులతో సరిచేయటం జరుగుతుంది. అయితే భారతదేశంలాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో నిరుద్యోగిత స్వభావం పైన పేర్కొన్న నిరుద్యోగితకంటె భిన్నమైంది. పైగా అభివృద్ధిచెందిన దేశాలలో ఏర్పడే నిరుద్యోగిత తాత్కాలికమైనది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో కన్పించే నిరుద్యోగిత శాశ్వత మైనది, పైగా ఎక్కువ సాంద్రమైనదిగా ఉండటం వల్ల ఈ దేశాలలో నిరుద్యోగిత ఎంతో తీవ్రంగా ఉంటుంది. మన దేశంలోని నిరుద్యోగిత ముఖ్యంగా వ్యవస్థాపరమైన నిరుద్యోగిత (Structural Unemployment) అంటే గత నాలుగు దశాబ్దాలుగా శ్రామికుల సప్లయ్ పెరిగినంత వేగంగా ఉద్యోగావకాశాలు అంటే శ్రామికుల డిమాండ్ పెరగనందు వల్ల ఏర్పడిన నిరుద్యోగిత. ఇది ముఖ్యంగా ఆర్థికాభివృద్ధి కొరవడినందువల్ల ఏర్పడింది. ఇది మన ఆర్థికవ్యవస్థలో దీర్ఘకాలంగా పాదుకొని ఉంది.

## 15.3 నిరుద్యోగిత అర్థం - నిర్వచనాలు

నిరుద్యోగిత అంటే అసలు ఉద్యోగం లేదనికాదు. ఉపాధి కొరత అని చెప్పవచ్చు. అదే విధంగా సంపూర్ణోద్యోగితను స్పష్టంగా నిర్వచించటం కష్టం. ఇచ్ఛాపూర్వకమైన నిరుద్యోగిత (voluntary unemployment) లేనటువంటి స్థితిని సంపూర్ణోద్యోగితగా నిర్వచించవచ్చు. మార్కెటులో ఉన్న వేతన రేటుని అంగీకరించి, శ్రామికులు పనిని కోరినప్పటికీ వారికి ఉద్యోగావకాశాలు లభించనట్లయితే అటువంటి స్థితిని అనైచ్ఛిక నిరుద్యోగిత (involuntary unemployment) అని అంటారు. అయితే నిరుద్యోగితను నిర్వచించటానికి అనేక మంది ఆర్థికవేత్తలు అనేక నిర్వచనాలు ఇచ్చారు. ఇప్పుడు వాటిని పరిశీలిద్దాం.

ఎ.సి. పిగూ అభిప్రాయం ప్రకారం నిరుద్యోగి అంటే "ఒక వ్యక్తి నిరుద్యోగిగా ఉండి అంటే ఉద్యోగితను కోరుతూ నిరుద్యోగిగా మిగిలిపోయినప్పుడు మాత్రమే అతనిని నిరుద్యోగి" అని అనాలన్నాడు. "పని లభించే టటువంటి స్థితిలో అంటే ఉద్యోగం ప్రతిపాదించినపుడు అంగీకరించే స్థితిలో ఉండి, ఒక నిర్ణీత దినాన పనిని కోరుకుంటున్న వ్యక్తులు అసలు పనిలేకుండా ఉండిపోయే స్థితిని నిరుద్యోగమంటారని" అంతర్జాతీయ కార్మిక సంఘం (International Labour Organisation) నిర్వచించింది.

పనికోసం వెతుకుతున్న వ్యక్తులు ఒక నిర్ణీత వారంలో పూర్తిగా పని లేకుండా ఉండి, భవిష్యత్తులో కూడా ప్రయోజనకరమైన పనిలేకుండా మిగిలిపోయే స్థితిని నిరుద్యోగితగా గుర్తించాలని యం.యల్. దంత్వాలా ఆధ్వర్యంలో నిరుద్యోగితపై ఏర్పాటయిన నిపుణుల సంఘం నిర్వచించింది.

సంపూర్ణోద్యోగితకు నిర్ణయించిన ప్రమాణాలకంటె తక్కువగా సంవత్సరంలో ప్రయోజనకరమైన పనిలేకుండా ఉన్న వ్యక్తులను నిరుద్యోగులు, అల్ప ఉద్యోగులని ప్రొఫెసర్ రాజ్‌కృష్ణ నిర్వచించారు. అయితే సంపూర్ణోద్యోగితకు నిర్ణయించిన ప్రమాణమేమిటో ఆయన స్పష్టం చేయలేదు.

ప్రస్తుతం ఉన్న వేతనాల రేటుకు ఇష్టపడి పనిచేయగోరే వారికి ఏమంత కష్టం లేకుండా పని దొరకటం సంపూర్ణోద్యోగిత అని ఎ.సి. వెర్నర్ నిర్వచించారు.

పై నిర్వచనాలనుబట్టి మనకు అర్థమయ్యేదేమంటే ఒక వ్యక్తి పని కోరుకొంటున్నప్పటికీ (ప్రస్తుత వేతన రేటు వద్ద) అతనికి పని లభించినటువంటి స్థితిని నిరుద్యోగితగా భావించవచ్చు.



BRAOU

## 15.4 నిరుద్యోగితలో రకాలు

నిరుద్యోగిత అనేది అనేక రకాలుగా ఉంటుంది. ముఖ్యంగా అనైచ్ఛిక నిరుద్యోగిత అనేది అనేక విధాలుగా ఉంటుంది. వీటిలో ముఖ్యమైనవి :

### 15.4.1 ఋతుసంబంధ నిరుద్యోగిత (Seasonal Unemployment)

కొన్ని ఉద్యోగాలు ఋతుసంబంధమైనవిగా ఉండి ఆయా ఋతువుల్లో ఉపాధి ఉండి మిగతా రోజుల్లో పనిలేకుండా ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి ఉంటుంది. ఉదాహరణకు మన దేశంలో వ్యవసాయరంగంలో శ్రామికులు సంవత్సరంలో కొన్ని నెలలు మాత్రమే పని ఉండి మిగిలిన కాలంలో నిరుద్యోగులుగా ఉంటారు. పొగాకు గ్రేడింగ్, పంచదార మిల్లులలో పనిచేసేవారు, ఐస్‌క్రీమ్ పరిశ్రమలలో పనిచేసేవారు ఈ రకమైన నిరుద్యోగితకు ఉదాహరణలుగా పేర్కొనవచ్చు.

### 15.4.2 చక్రీయ నిరుద్యోగం (Cyclical Unemployment)

ఇది వ్యాపార చక్రాల దశలతో ముడిపడినటువంటిది. అభివృద్ధిచెందిన పెట్టుబడిదారీ దేశాలలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. ఆర్థికమాంద్యం దశలో ఈ రకపు నిరుద్యోగిత ఎక్కువగా ఉంటుంది. అయితే ఆర్థిక వ్యవస్థ మాంద్య దశను దాటి పునరుజ్జీవనం పొందగానే ఈ రకమైన నిరుద్యోగం తగ్గి పోతుంది.

### 15.4.3 సంఘృష్ట నిరుద్యోగం (Frictional Unemployment)

ఆర్థికవ్యవస్థలోని అంతర్గత సంఘర్షణలు లేదా అసంపూర్ణతల వల్ల ఇది ఏర్పడుతుంది. ఉద్యోగావకాశాల గురించి అవసరమైనవారికి తెలియకున్నా, శ్రామికులకు గమనశీలత లేకున్నా ఇది ఏర్పడుతుంది. ఏదైనా పరిశ్రమ మూసివేసే పరిస్థితి ఏర్పడినపుడు కొందరు కార్మికులు నిరుద్యోగులవుతారు. మార్కెట్ అసంపూర్ణతలు ఏర్పడటానికి మూలకారణం డిమాండ్ - సప్లయ్‌ల మధ్య అంతరాలు ఏర్పడటం. అదే విధంగా వనరుల కొరత వల్ల కొన్ని పరిశ్రమల్లో ఉత్పత్తిపడిపోయి నిరుద్యోగితకు దారి తీయవచ్చు.

### 15.4.4 ప్రచ్ఛన్న నిరుద్యోగిత (Disguised Unemployment)

అభివృద్ధి చెందున్న దేశాలలో ప్రచ్ఛన్న నిరుద్యోగిత గురించి తొలుత చెప్పినవారు రోసెన్‌స్టీన్ - రోడాన్. కొద్దిమంది చేయాల్సిన పనిని ఎక్కువమంది చేయటాన్ని ప్రచ్ఛన్న నిరుద్యోగిత అంటారు. మన దేశంలో ఈ రకపు నిరుద్యోగిత వ్యవసాయరంగంలో 17 శాతం వరకు ఉన్నట్లు శ్రీమతి శకుంతల మెహ్రా అంచనాలబట్టి వెల్లడవు తుంది. దాదాపు ఈ 20 శాతం జనాభాని వ్యవసా యరంగం నుంచి తొలగించినా వ్యవసాయ ఉత్పత్తులలో తరుగుదల ఏమీ ఉండదు.

### 15.4.5 అల్ప ఉద్యోగిత (Under Employment)

ఉద్యోగం ఉన్నటువంటి వ్యక్తులు ఉత్పత్తిలో తమ స్థాయి కంటె తక్కువ ఉత్పత్తి చేయటాన్ని ఈ రకపు నిరుద్యోగితగా పేర్కొనవచ్చు. ఉదాహరణకు, ఇంజనీరింగ్ డిగ్రీ హోల్డర్‌నే తీసుకోండి. అతను రెసిడెన్షియల్ కళాశాలలో వార్డెన్‌గా పనిచేస్తూ సంపాదిస్తున్నప్పటికీ అతను అల్ప ఉద్యోగితలో ఉన్నట్లే లెక్క. అంటే నిజానికి అతను పనిచేస్తున్న తన సామర్థ్యాన్ని పూర్తిగా వెలికితీసి ఉత్పత్తికి సహకరించే పనిలో మాత్రం లేదు.

BRAOU

### 15.4.6 సాంకేతికపరమైన నిరుద్యోగం (Technical Unemployment)

సాంకేతిక అభివృద్ధి మూలంగా ఇది ఏర్పడుతుంది. నూతనంగా యాంత్రీకరణను ప్రవేశపెట్టినపుడు కొత్త యంత్రాలు ఉత్పత్తిలో ప్రవేశపెట్టబడినపుడు శ్రమ సాంద్రపద్ధతులకు బదులుగా మూలధన సాంద్ర పద్ధతులు ప్రవేశపెడతాయి. తత్ఫలితంగా కొందరు శ్రామికులు ఉపాధి కోల్పోతారు.

### 15.4.7 చదువుకొన్నవారిలో నిరుద్యోగిత (Educated Unemployement)

విద్యావంతులలో నిరుద్యోగిత నానాటికి పెరిగిపోతున్నది. చదువుకున్న వారి సంఖ్య (మెట్రిక్యులేషన్ ఆ పైన చదివిన వారు) అధికం కావటానికి వారికి తగిన ఉద్యోగాలు లభించకపోవటమే.

## 15.5 భారతదేశంలో నిరుద్యోగిత

భారతదేశంలో నిరుద్యోగిత స్వభావాన్ని తెలుసుకోవటానికి గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగితను, పట్టణ ప్రాంతాల నిరుద్యోగితను విడివిడిగా పరిశీలించాల్సి ఉంది.

### 15.5.1 గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగిత

భారతదేశంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రధానంగా రెండు రకాల నిరుద్యోగితలు కనిపిస్తాయి. దీనిలో మొదటిది రుతు సంబంధమైన నిరుద్యోగిత (Seasonal unemployment), రెండోది ప్రచ్ఛన్న నిరుద్యోగిత (Disguised unemployment). రుతుసంబంధ నిరుద్యోగిత అంటే గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయరంగాలపై ఆధారపడిన శ్రామికులకు సంవత్సరంలో కొంతకాలం పాటు పని ఉండి మిగిలిన కాలంలో వృధాగా కాలం వెళ్ళబుచ్చుతూ బహిరంగ నిరుద్యోగులుగా కన్పిస్తారు. ఈ విధంగా రుతుసంబంధ నిరుద్యోగులు సంవత్సరంలో ఎంతకాలం వృధాగా ఉంటారనే విషయం ఆయా ప్రాంతాలనుబట్టి ఉంటుంది. ఒక్కొక్క ప్రాంతంలో ఉండే భూసార పరిస్థితి, నీటిపారుదల సౌకర్యాలు, పంటలతీరు మొదలైన పరిస్థితులనుబట్టి ఆ ప్రాంతంలోని రుతుసంబంధ నిరుద్యోగకాలం ఆధారపడి ఉంటుంది. మన దేశంలో ప్రాథమిక రంగంలో పనిచేసే శ్రామికుల శాతం 1901 నుంచి 1991 వరకు దాదాపు 70 శాతంగానే ఉంది. సాధారణంగానైతే ఆర్థికాభివృద్ధి జరిగేటప్పుడు వ్యవసాయరంగంపై ఆధారపడిన జనాభా శాతం, సంఖ్యకూడా తగ్గవలసి ఉంటుంది. కాని దేశంలో పారిశ్రామిక, సేవల రంగాలలో ఉద్యోగావకాశాలు సరిపడా పెరగకపోవటంతో పెరుగుతున్న వ్యవసాయరంగంపై ఆధారపడవలసి రావటంతో వ్యవసాయరంగంలో ఒత్తిడి ఏర్పడి ప్రచ్ఛన్న నిరుద్యోగిత ఏర్పడుతుంది.

### 15.5.2 పట్టణ ప్రాంతాలలో నిరుద్యోగిత

పట్టణ ప్రాంతాలలోని నిరుద్యోగితను తిరిగి రెండు రకాలుగా విభజించవచ్చు. అది (1) పారిశ్రామిక నిరుద్యోగిత (2) విద్యావంతులలో ఉన్న నిరుద్యోగిత. పారిశ్రామిక నిరుద్యోగితకు కారణం పట్టణ ప్రాంతాలలో పెరిగే జనాభా. సహజంగా జనాభా పెరగటం మూలాన, గ్రామాల నుంచి పట్టణాలకు ప్రజలు తరలిపోవటం, వారికి తగిన విధంగా పారిశ్రామిక ఉద్యోగ విస్తరణ జరగకపోవటంతో కొందరు పరిశ్రమలలో ఉద్యోగాలు దొరకక, వాటికి ఎదురుచూసే నిరుద్యోగులుగాను, మరికొందరు కొన్ని గంటలు మాత్రమే పనిచేసే వారుగాను, తమ సామర్థ్యానికి తగినటువంటి లేదా తగిన కనీస ఆదాయాన్ని సమకూర్చనటువంటి పనులలో ఉండే వారుగాను అంటే అల్పోద్యోగులుగా కాలం గడుపుతున్నారు. ఇక రెండోది విద్యావంతులలో నిరుద్యోగిత. ఇది నానాటికి విషమంగా పరిణమిస్తున్నది. విద్యావంతులలో నిరుద్యోగిత విషయానికొస్తే విద్యావంతులు పెరిగినంత వేగంగా వారికి తగిన ఉద్యోగావకాశాలు పెరగకపోవటం, విద్యావంతులలో కూడా సాధారణ విద్యని అభ్యసించినవారు ఎక్కువగా ఉండటం వల్ల వారు తమ సొంతంగా ఉత్పత్తి కార్యక్రమాలను చేపట్టి స్వయం ఉపాధిని కల్పించుకోలేక పోవటం, మరికొందరు వృత్తిపరమైన, సాంకేతికపరమైన విద్యని అభ్యసించినా తగిన ఆర్థికస్థాయి లేక తమ నైపుణ్యాన్ని ఉపయోగించుకోవటానికి వీలయిన కార్యక్రమాలను చేపట్టి స్వయం ఉపాధిని ఏర్పరచుకోలేకపోవటం వల్ల మన దేశంలో విద్యావంతులలో నిరుద్యోగిత పెరుగుతుంది.

BRAOU

## 15.6 భారతదేశంలో నిరుద్యోగిత పరిమాణం

భారతదేశంలో నిరుద్యోగిత పరిమాణానికి సంబంధించిన ఖచ్చితమైన అంచనాల వివరాలు లేవు. పైగా అంచనాలు వేయటంలో అనేక ఇబ్బందులున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అనేక అంచనాలు కూడా వెలువడ్డాయి. "నిరుద్యోగానికి సంబంధించిన నిపుణుల సంఘం"(Committee of experts on unemployment) సలహామేరకు నేషనల్ శాంపిల్ సర్వే సంస్థవారు నిరుద్యోగిత, ఉద్యోగిత అనే పదాలను మన దేశ పరిస్థితులకు అనుగుణమైన ప్రమాణీకరమైన భావనలను, నిర్వచనాలను అభివృద్ధిచేశారు. ప్రణాళికా సంఘం కూడా ఈ భావనలనే ఉపయోగిస్తున్నది. నిరుద్యోగానికి సంబంధించి వారు ప్రవేశపెట్టిన మూడు భావనలను దిగువ వివరించటం జరిగింది.

### 15.6.1 సాధారణ స్థాయి నిరుద్యోగిత (Usual Status Unemployment)

నిరుద్యోగానికి సంబంధించి సర్వే జరిపే సంవత్సరానికి సంబంధించిన మొత్తం కాలంలో నిరుద్యోగులుగా ఉన్నవారిని సాధారణ స్థితి నిరుద్యోగులు అంటారు. సంవత్సరంలో ఏ కొద్ది రోజులు పని ఉన్నా ఈ విధమైన నిరుద్యోగులు లెక్కలోకి రారు. ఈ సాధారణ స్థితి నిరుద్యోగితను దీర్ఘకాలిక నిరుద్యోగిత (chronic unemplyment) అని అనవచ్చు.

### 15.6.2 వారస్థాయి నిరుద్యోగిత (Weekly Status Unemployment)

నిరుద్యోగానికి సంబంధించి సర్వే జరిపే వారంలో అంటే సర్వే జరిపే రోజుకి ముందు ఉన్న ఏడు రోజులలో ఏ ఒక్క ఏ ఒక్క రోజు ఏ మాత్రం పనిదొరకక ఉన్నవారిని వారస్థాయి నిరుద్యోగులంటారు. ఈ వారం రోజులలో ఏ ఒక్క రోజైనా, ఒక్క గంటపని లభించినా ఈ భావన ప్రకారం వారు ఉద్యోగులుగానే పరిగణన పొందుతారు.

### 15.6.3 రోజువారీ స్థితి (Daily Status Unemployment)

నిరుద్యోగానికి సంబంధించి సర్వే జరిపే వారానికి సంబంధించిన ఏడు రోజులలో ఉన్న మొత్తం శ్రమ దినాలలో నిరుద్యోగితగా ఉన్న శ్రమదినాలు ఎన్ని ఉన్నాయో లెక్కించి మొత్తం శ్రమ దినాలో నిరుద్యోగితగా ఉన్న శ్రమ దినాలు ఎంత నిష్పత్తిలో ఉన్నాయో చెప్పటం జరుగుతుంది.

పైన పేర్కొన్న మూడు భావనలలో మొదటి రెండు భావనలు శ్రామికుల సంఖ్య ఆధారం చేసుకుని నిరుద్యోగితా రేటుని తెలుపుతుంటే చివరి భావన కాలాన్ని ఆధారం చేసుకొని నిరుద్యోగితా రేటుని తెలుపుతుంది. పై మూడు భావనలలో రోజువారీ స్థితి భావన నిరుద్యోగితను కొలవటానికి సరయినదని ఆర్థికవేత్తల అభిప్రాయం.

### 15.6.4 ఆచార్య రాజ్‌కృష్ణ అంచనాలు

పైన పేర్కొన్న భావనలను ఉపయోగించి ఆచార్య రాజ్‌కృష్ణ 1961 నుంచి 1978 వరకు వేసిన అంచనాలను పరిశీలిస్తే సాధారణస్థితి నిరుద్యోగిత 1961లో 1.36 మిలియన్లు ఉంది. అంటే మొత్తం శ్రామికులలో ఈ విధమైన నిరుద్యోగితలో ఉన్నవారి శాతం 0.72 ఉంది. 1978 నాటికి ఈ సాధారణస్థితి నిరుద్యోగిత 7.11 మిలియన్ల (2.58 శాతం) కు పెరిగింది. వారంవారీ స్థితి నిరుద్యోగిత 1958-59లో 8.98 మిలియన్లు (5.28 శాతం)గా ఉంది. ఇది 1977-78 నాటికి 11.5 మిలియన్లు (4.56 శాతం)కు మారింది. రోజువారీ స్థితి నిరుద్యోగిత 1972-73లో 18.63 మిలియన్లు (8.35 శాతం) ఉంది. ఇది 1977-78 నాటికి 19.17 మిలియన్లు (8.23) శాతంకు మారింది.

BRAOU

ఐదో పంచవర్ష ప్రణాళిక తర్వాత వచ్చిన పంచవర్ష ప్రణాళిక (1978-83) ముసాయిదా ప్రకారం 1978లో మన దేశంలో దీర్ఘకాలిక నిరుద్యోగిత 4.4 మిలియన్లు, వారంవారీ స్థితి నిరుద్యోగిత 11.2 మిలియన్లు, రోజువారీ నిరుద్యోగిత 11.2 మిలియన్లు, రోజువారీ నిరుద్యోగిత 20.6 మిలియన్లుగా ఉంది. ఆరో పంచవర్ష ప్రణాళిక ప్రకారం ఐదు సంవత్సరాలకు పైబడి వయస్సుగల వారిలో 1980లో సాధారణ స్థితి నిరుద్యోగిత 12.02 మిలియన్లు, వారంస్థాయి నిరుద్యోగిత 12.18 మిలియన్లు, రోజువారీ స్థితి నిరుద్యోగిత 20.74 మిలియన్లు ఉంది.

**15.6.5 ప్రణాళికా సంఘం అంచనాలు**

నేషనల్ శాంపిల్ సర్వేవారి 43వ రౌండ్ ఆధారంగా 1987-88కి సంబంధించిన నిరుద్యోగ వివరాలను ప్రణాళికా సంఘం ప్రకటించింది. ఈ వివరాలనుపట్టిక 15.1లో చూడవచ్చు.

పట్టిక-15.1 : 1987-88 మధ్య నిరుద్యోగిత

| | సంవత్సరం | గ్రామీణ | | | పట్టణ | | | మొత్తం (గ్రామీణ+పట్టణ) |
|---|---|---|---|---|---|---|---|---|
| | | పురుషులు | స్త్రీలు | మొత్తం | పురుషులు | స్త్రీలు | మొత్తం | |
| సాధారణ స్థితి | 1983 | 2.12 | 1.41 | 1.91 | 5.86 | 6.90 | 6.04 | 2.77 |
| | 1987-88 | 2.87 | 3.52 | 3.07 | 6.07 | 8.77 | 6.56 | 3.77 |
| వారస్థాయి స్థితి | 1983 | 3.72 | 4.26 | 3.88 | 6.69 | 7.46 | 6.81 | 4.51 |
| | 1987-88 | 4.16 | 4.27 | 4.19 | 6.71 | 8.93 | 7.12 | 4.80 |
| రోజువారీ స్థితి | 1983 | 7.52 | 8.98 | 7.94 | 9.23 | 10.99 | 9.52 | 8.25 |
| | 1987-88 | 4.58 | 6.91 | 5.25 | 8.79 | 12.00 | 9.26 | 6.09 |

మొత్తం శ్రామిక శక్తిలో, నిరుద్యోగుల రేటుని నిష్పత్తిలో పరిశీలిస్తే మూడు రకాలయిన నిరుద్యోగులు 1988లో 3.77, 4.80, 6.09 ఉన్నట్లుగా తేలింది. గ్రామీణ ప్రాంతాలతో పోల్చినపుడు పట్టణప్రాంత నిరుద్యోగిత ఎక్కువగా ఉంది. అందులోను మహిళల్లో ఎక్కువగా ఉంది.

పై పట్టికను పరిశీలిస్తే సాధారణ స్థాయి నిరుద్యోగిత గ్రామీణ ప్రాంతాలలో 1983లో 1.91 శాతం ఉంది 1987-88 నాటికి 3.07 శాతానికి పెరిగింది. అదే రోజువారీ స్థాయినిరుద్యోగిత గ్రామీణ ప్రాంతాలలో 7.94 శాతం నుంచి 5.25 శాతానికి తగ్గింది. పట్టణ ప్రాంతాల విషయంలో స్వల్పమైన మార్పులు అదే సాధారణ స్థాయి నిరుద్యోగిత 6.04 శాతం నుంచి 6.56 శాతానికి, రోజువారీ స్థాయి నిరుద్యోగిత 9.52 శాతం నుంచి 9.26 శాతానికి మారింది.

ఇక సాధారణ స్థాయి నిరుద్యోగితలో మహిళల పరిస్థితి పరిశీలిస్తే గ్రామీణ పట్టణ ప్రాంతాలలో రెండింటిలోను పెరుగుదల కనిపించింది. 1983లో సాధారణ స్థాయి నిరుద్యోగిత మహిళల్లో 1.41 శాతం ఉండగా (గ్రామీణ ప్రాంతాలలో) 1987 - 88 నాటికది 3.52 శాతానికి పెరిగింది. ఇదే కాలంలో పట్టణ ప్రాంతాలలో సయితం 6.90 శాతం నుంచి 8.77 శాతానికి పెరిగింది. మొత్తం మీద పురుషులతో పోల్చినపుడు మహిళల్లోనే నిరుద్యోగితా నిష్పత్తి ఎక్కువగా ఉన్నట్లు వెల్లడవుతున్నది. నిరుద్యోగితను తెలుసుకోవటానికి బాగా ఉపయోగపడేది

BRAOU

రోజువారీ స్థాయి నిరుద్యోగిత (దీనిలో రాజువారీ స్థాయితో పాటు అల్ప ఉద్యోగిత కూడా కలిసి ఉంది) ఈ రకమైన నిరుద్యోగిత 1987-88లో 5143 మిలియన్ వ్యక్తుల రోజులు లేదా 18.95 మిలియన్ల SPY (Standard person year ప్రణాళికా సంఘం అభిప్రాయం ప్రకారం ఒక వ్యక్తి రోజుకు 8 గంటల చొప్పున సంవత్సరంలో 273 రోజులు పనిచేస్తే అది ఒక SPY కి సమానం).

**15.6.6 ఏప్రిల్ 1, 1990 నాటికి నిరుద్యోగిత అంచనాలు (మిలియన్లలో)**

| | | పురుషులు | స్త్రీలు | మొత్తం |
|---|---|---|---|---|
| I. | సాధారణస్థాయి స్థితి | | | |
| | గ్రామీణ | 4.97 | 2.66 | 7.63 |
| | పట్టణ | 4.16 | 1.30 | 5.46 |
| | మొత్తం | 9.13 | 3.96 | 13.09 |
| II. | వారస్థాయి స్థితి | | | |
| | గ్రామీణ | 7.06 | 2.92 | 9.98 |
| | పట్టణ | 4.59 | 1.31 | 5.90 |
| | మొత్తం | 11.65 | 4.23 | 15.88 |
| III. | రోజువారీస్థాయి స్థితి | | | |
| | గ్రామీణ | 7.75 | 4.59 | 12.34 |
| | పట్టణ | 5.91 | 1.66 | 7.57 |
| | మొత్తం | 13.66 | 6.25 | 19.90 |

పై పట్టికను పరిశీలిస్తే 1990 ఏప్రిల్ నాటికి సాధారణ స్థాయి నిరుద్యోగిత 13.09 మిలియన్లు, వారస్థాయి నిరుద్యోగిత 15.88 మిలియన్లు, రోజువారీస్థాయి నిరుద్యోగిత 19.90 మిలియన్లు ఉన్నట్లు తేలింది.

B R A O U

**15.6.7 ప్రణాళికల్లో నిరుద్యోగిత**

వివిధ ప్రణాళికల్లో ఆయా ప్రణాళికాంతానికి నిరుద్యోగిత దిగువ పేర్కొన్న విధంగా ఉంది.

| | | |
|---|---|---|
| మొదటి ప్రణాళిక | .... | 5.3 మిలియన్లు |
| రెండో ప్రణాళిక | .... | 7.1 మిలియన్లు |
| మూడో ప్రణాళిక | .... | 9.6 మిలియన్లు |
| నాలుగో ప్రణాళిక | .... | 1.87 మిలియన్లు |
| ఆరో ప్రణాళిక | .... | 9.2 మిలియన్లు |
| ఏడో ప్రణాళిక | .... | 8.2 మిలియన్లు |

పై వివరాలు పరిశీలిస్తే పంచవర్ష ప్రణాళికలు నిరుద్యోగితను తొలగించలేక పోయినట్లుగా తెలుస్తున్నది. ప్రణాళికాంతానికి ఉన్న నిరుద్యోగుల సంఖ్య నాలుగో ప్రణాళికవరకు పెరుగుతూనే వచ్చింది. ఆరో ప్రణాళికాంతానికి

కొంత, ఏడో ప్రణాళికాంతానికి కొంత తగ్గినా 1990 నాటికి 28 మిలియన్లు ఉన్నట్లుగా అంచనా వేయబడింది. గత ఇరవయి సంవత్సరాలుగా ఉద్యోగార్థుల సంఖ్య సంవత్సరానికి సగటున 2.5 శాతం పెరుగుతుండగా ఉద్యోగాలు 2.2 శాతం వంతున పెరుగుతున్నాయి. దీనివల్ల మొత్తం మీద నిరుద్యోగం పెరుగుతూనే ఉంది.

### 15.6.8 ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజీలలో నమోదయిన సంఖ్య

ఉపాధి కల్పనా కార్యాలయంలో (Employment Exchanges) నమోదయిన నిరుద్యోగుల సంఖ్య 1961లో 18.33 లక్షలు కాగా 1981 నాటికి 165.84 లక్షలకు, 1990 చివరి నాటికి 347.36 లక్షలకు పెరిగింది. జూన్ 1993 చివరికి ఈ సంఖ్య 363.10 లక్షలకు పెరిగింది. విద్యావంతులలో నిరుద్యోగిత 1990 అంచనాల ప్రకారం 347.36 లక్షల నిరుద్యోగులలో 61 శాతం ఉంది. దీనిలో మెట్రిక్ నుంచి గ్రాడ్యుయేషన్‌లోపు చదివినవారు 82.8 శాతం ఉండగా మిగిలిన 17.2 శాతం గ్రాడ్యుయేషన్, ఆపైన చదివిన వారున్నారు. నిరుద్యోగులయిన విద్యావంతులలో 21.6 శాతం మహిళలున్నారు. ఒక అంచనా ప్రకారం ఎనిమిదో ప్రణాళికలో 58 మిలియన్ల మందికి ఉద్యోగిత కల్పించాల్సి ఉంది.

### 15.6.9 1990-2000 నాటికి నిరుద్యోగిత అంచనాలు

నేషనల్ శాంపిల్ సర్వేవారి అంచనాలను ఆధారంచేసుకుని ప్రణాళికా సంఘంవారు తయారుచేసిన అంచనాలను బట్టి 1990-2000 సంవత్సరాలనాటికి నిరుద్యోగ పరిస్థితిని దిగువ పట్టికలో సూచించడమైంది.

| | | మిలియన్లలో |
|---|---|---|
| 1. | 1990 నాటికి నిరుద్యోగులుగా మిగిలినవారు | 28 |
| 2. | 1990-95లో అదనంగా చేరే శ్రామికశక్తి | 37 |
| | మొత్త ఎనిమిదో ప్రణాళికా ఆరంభానికి నిరుద్యోగులు 1+2 | 65 |
| 3. | 1995-2000లలో అదనంగా చేరే శ్రామికశక్తి | 41 |
| 4. | తొమ్మిదో ప్రణాళికకు నిరుద్యోగులు | 106 |

## 15.7 నిరుద్యోగితను లెక్కించటంలో ఉన్న ఇబ్బందులు

మన దేశంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో అనేకమంది నిరుద్యోగులుగా ఉన్నారనేది నిర్వివాదాంశం. అయితే వీటికి సంబంధించిన వివరాలు ఖచ్చితమైనవని చెప్పటం కష్టం. ముందే పరిచయంలో పేర్కొన్నట్లు భారతదేశంలో నిరుద్యోగ సమస్య అత్యంత తీవ్రమైనది, బహుముఖమైనది, క్లిష్టమైనది. మనదేశంలో ఎందరు నిరుద్యోగులున్నారనే విషయంపై భిన్న కథనాలున్నాయి. ఏయే లేబర్ మార్కెట్‌లో ఎందరు నిరుద్యోగులున్నారు? మీరు ఎంత కాలంగా నిరుద్యోగులుగా ఉన్నారనే విషయంపై భిన్నాభిప్రాయాలున్నాయి. ప్రణాళికా సంఘం లేదా, జనాభా వివరాలు, లేదా డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రెనింగ్ లేదా ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజీలు లేదా కేంద్ర గణాంక సంస్థకాని మరో సంస్థకాని మనకు విశ్వసనీయమైన సమాచారాన్ని అందించలేవు. ఎందుకంటే నిరుద్యోగితకు సంబంధించిన భావనలలోనే పరస్పర వైరుధ్యాలున్నాయి. అంచనాలు వేసేందుకు తీసుకునే స్టాటిస్టికల్ పద్ధతులలో కొన్ని ఇబ్బందులున్నాయి. అందువల్ల మన దేశంలో నిరుద్యోగుల సంఖ్యకు సంబంధించి పరస్పర వైరుధ్యాలున్న అంచనాలు కనపడతాయి. మొత్తం మీద మనకు లభ్యమయ్యే వివరాల ద్వారా పైన



B R A O U

పేర్కొన్న నిరుద్యోగ పరిమాణాన్ని సూచించటం జరిగింది. ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిల వివరాలతో పోల్చినపుడు నేషనల్ శాంపిల్ సర్వేవారి అంచనాలు కొంచెం తక్కువగా కనిపిస్తున్నాయి. 1990-2000 సంవత్సరాలకు సంబంధించి ప్రణాళికా సంఘం వేసిన అంచనాలు నేషనల్ శాంపిల్ సర్వేవారు అందించిన వివరాల ఆధారంగా రూపొందించినవే.

## 15.8 నిరుద్యోగితకు గల కారణాలు

మన దేశంలో నానాటికి తీవ్రమవుతున్న నిరుద్యోగితకు అనేక కారణాలున్నాయి. మనదేశంలో నిరుద్యోగిత అనేక కారణాలవల్ల ఏర్పడుతున్నది. వాటిలో ముఖ్యమైనవి కొన్నింటిని స్థూలంగా పరిశీలిద్దాం.

### 15.8.1 జనాభా పెరుగుదల

1950 నుంచి మనదేశంలో జనాభా విపరీతంగా పెరుగుతున్నది. ప్రస్తుత జనాభా పెరుగుదలరేటు 2.11 శాతం ఉంది. అంటే ప్రతి సంవత్సరం సుమారు 40 లక్షలమంది శ్రామిక వర్గంలో చేరుతున్నారు. వీరందరికీ ఉద్యోగావకాశాలు కల్పించటం సాధ్యం కావటంలేదు.

### 15.8.2 అల్ప వృద్ధి రేటు

మన దేశం ప్రణాళికా కాలంలో ఇంచుమించుగా అన్ని రంగాలలో ఎంతో ప్రగతి సాధించింది. కాని పెరుగుదల రేటు మాత్రం నామమాత్రంగా ఉంది. అనేక విషయాలలో అనుకున్న లక్ష్యాలను అధిగమించటం లేదు. ఫలితంగా అనుకున్న మేర ఉపాధి సౌకర్యాలు కల్పించలేకపోతున్నాం.

### 15.8.3 వెనకబడిన వ్యవసాయరంగం

ప్రాచీనకాలం నుంచి భారతదేశం వ్యావసాయిక దేశమైనప్పటికీ నేటికీ వ్యవసాయరంగంలో ఉత్పాదకత చాలా అల్పంగా ఉంది. పైగా ఇంకా ప్రాచీన పద్ధతులను అనుసరిస్తున్నారు. అందువల్ల వ్యవసాయ ఉత్పాదకత, ఈ శ్రామికుల సగటు ఉత్పాదకత కూడా చాలా తక్కువగా ఉంది. పైగా వ్యవసాయం రుతు సంబంధమైనది. ఈ రంగంలో వారికి ఉపాధి అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఫలితంగా గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు దీర్ఘకాలిక నిరుద్యోగితతోను, పాక్షిక నిరుద్యోగితతోను బాధపడుతున్నారు.

### 15.8.4 ఆర్థిక ప్రణాళికల్లోని లోపాలు

మన ప్రణాళికల్లో ఉపాధి కల్పించే, శ్రమ అధికంగా ఉపయోగించే పద్ధతులనభివృద్ధి చేయటానికి తగిన కృషి జరగలేదు. కనీసం అటువంటి విధానాలకయినా రూపకల్పన జరగలేదు. నర్క్స్ చెప్పిన విధంగా గ్రామీణ ప్రాంతంలో మిగులు శ్రామికశక్తిని వినియోగించుకోవటంలోను విఫలమవుతున్నాం.

### 15.8.5 పేదరికం

అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎక్కువగా పేదరికపు విషవలయాల్లో చిక్కుకుని ఉన్నాయి. వీటి ఫలితంగా ఉపాధి అవకాశాలు తీవ్రంగా దెబ్బతింటాయి. పైగా పేదరికంలో ఉన్నవారు లభ్యమవుతున్న వనరులను సయితం సమర్థవంతంగా వినియోగించుకోలేరనేది జగమెరిగిన సత్యం.

### 15.8.6 మూలధన సాంద్రత పద్ధతులు ఎక్కువగా ఉపయోగించటం

మనదేశంలో పారిశ్రామిక రంగంతోపాటు వ్యవసాయరంగంలోను శ్రామికుల సాంద్రత పద్ధతులను నిర్లక్ష్యం చేసి మూలధన సాంద్ర పద్ధతులపై ఎక్కువ శ్రద్ధ చూపారు. నైపుణ్యంలేని శ్రామికులు ఎక్కువగా ఉన్న

దేశాలలో ఉత్పత్తి పద్ధతుల ఎంపికలో చాలా జాగ్రత్త పడాలని ఆర్థర్ లెవిస్ చెప్పిన విషయాన్ని మనం ఇక్కడ విస్మరించటానికి వీల్లేదు.

### 15.8.7 లోపభూయిష్టమైన విద్యా విధానం

మనదేశ అవసరాలకు సరిపోయే మానవ వనరులను రూపొందించే విద్యా విధానాన్ని మనం రూపొందించు కోలేదు. చదువుకున్నవారు తాము ఏం చేయాలో తెలియని స్థితిలో నిరాశా, నిస్పృహలలో కొట్టుమిట్టాడుతున్నారు. వృత్తి విద్య అభివృద్ధి పట్ల చర్యలు తీసుకోవటంలో విఫలమవటం మరో లోపం. దీనితో చదువుకున్నవారి సంఖ్య పెరిగి ప్రతి సంవత్సరం నిరుద్యోగం పెరుగుతున్నది.

### 15.8.8 సేవల రంగంలో పెరుగుదల రేటు తక్కువ

మన దేశంలో సేవల రంగం అంటే వాణిజ్యం, వ్యాపారం, రుణం మొదలైన రంగాలలో పెరుగుదల రేటు తక్కువగా ఉంది. అందువల్ల ఈ రంగాలలో ఎక్కువ మందికి ఉపాధి లభించటం లేదు.

### 15.8.9 ప్రాంతీయ వ్యత్యాసాలు

మన దేశంలో ప్రాంతీయ వ్యత్యాసాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. వీటి మూలంగా వెనకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందటం లేదు. దానితో ఆ ప్రాంత ప్రజలు వెనకబడి ఉండటమే కాకుండా నిరుద్యోగులుగా మిగిలి ప్రతి సంవత్సరం నిరుద్యోగిత పెరగటానికి తమ యథాశక్తి తోడ్పడుతున్నారు.

### 15.8.10 స్వయం ఉపాధి అవకాశాలు చాలా తక్కువ

మన దేశంలో స్వయం ఉపాధి అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో చిన్న చిన్న పట్టణాలలో ఈ సౌకర్యాలు చాలా తక్కువగా ఉండటంవల్ల ఎక్కువ మంది నిరుద్యోగులుగా మిగిలిపోవాల్సి వస్తుంది.

### 15.8.11 ఇతర కారణాలు

మన దేశంలో పరిశ్రమల్లో స్థాపిత శక్తిని పూర్తిగా వినియోగించుకోకపోవటం, చిన్న తరహా పరిశ్రమలలో పెరుగుదల ఆశించినంతగా లేకపోవటం, ముడి పదార్థాల కొరత, విద్యుచ్ఛక్తి ఇంధన కొరత మొదలయిన వాటి మూలంగా కూడా నిరుద్యోగం పెరిగిపోతున్నది.

## 15.9 ప్రణాళికలు - నిరుద్యోగ నిర్మూలన కార్యక్రమాలు

మన దేశంలో నిరుద్యోగ సమస్యలను పరిష్కరించటంకోసం ఉపాధి అవకాశాలను ఎక్కువ చేయటం ప్రణాళికల ప్రధాన లక్ష్యాలలో ఒకటిగా ఎంచుకున్నారు. మూడో ప్రణాళికా కాలం నుంచి నిరుద్యోగ నిర్మూలనకై ప్రభుత్వం కొన్ని ప్రత్యేక పథకాలను చేపట్టింది. ఇదే లక్ష్యంతో భారత ప్రభుత్వం భగవతి కమిటీని నియమించి సమస్య పరిష్కారానికి తగిన సూచనలు చేయాల్సిందిగా కోరింది. భగవతి కమిటీ 1973లో తన నివేదికను సమర్పించింది. ఈ కమిటీ తన సూచనలలో గ్రామీణ విద్యుదీకరణ, రోడ్ల నిర్మాణం, గ్రామీణ ఇళ్ళ నిర్మాణం, మైనర్ నీటిపారుదల సౌకర్యాలను కల్పించటం మొదలైన కార్యక్రమాలను సూచించారు. దీనిని అనుసరించి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం అనేక పథకాలను చేపట్టింది. వీటిలో ముఖ్యమైనవాటిని దిగువ పేర్కొనటం జరిగింది.



B R A O U

#### 15.9.1 గ్రామీణ పనుల కార్యక్రమం (Rural Works Programme)

తరచూ దుర్భిక్షానికి గురి అవుతున్న గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలకు పనిపాటలు కల్పించటం దీని లక్ష్యం. దీని కోసం 100 కోట్ల రూపాయలు కేటాయించి సివిల్ పనులను అంటే శాశ్వతంగా ఉపయోగపడే వాటిని చేపట్టి 2.5 మిలియన్ల వ్యక్తులకు ఉపాధి కల్పించాలని సంకల్పించారు. కాని ఈ కార్యక్రమం కింద కేవలం 4 లక్షల మందికి మాత్రమే ఉపాధి కల్పించటం జరిగింది.

#### 15.9.2 ఉపాంత వ్యవసాయదారుల, వ్యవసాయకూలీల పథకం (Marginal Farmers and Agricultural Labourers)

నాలుగో ప్రణాళికలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దీని కింద 4750 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం కింద పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, కోళ్ళ పరిశ్రమ, పందుల పెంపకం, తోటల పెంపకం చేపట్టే కుటుంబాలకు సబ్సిడీరూపంలో రుణాలందిస్తారు. ఈ కార్యక్రమం కింద ఒక్కొక్క ప్రాజెక్టు 20,000 వ్యవసాయదారుల, వ్యవసాయకూలీలకు వర్తిస్తుంది. 9 లక్షల మంది ఈ పథకం కింద ప్రయోజనం పొందుతారు.

#### 15.9.3 సన్నకారు వ్యవసాయ అభివృద్ధి సంస్థలు (Small Farmers Development Agencies)

సన్నకారు రైతులకు తగిన పరపతిని అందించి నూతన ఉత్పత్తి పథకాలను ప్రవేశపెట్టడం మొదలైన కార్యక్రమాలకు ప్రత్యేక అభివృద్ధి సంస్థలు రూ. 67.5 కోట్లతో స్థాపించబడతాయి. ఈ పథకం కింద 46 ప్రాజెక్టులు స్థాపించబడ్డాయి.

#### 15.9.4 అర మిలియన్ ఉద్యోగ పథకం (Half-A-Million Job Programme)

చదువుకొన్నవారిలో నిరుద్యోగితను తొలగించేందుకుగాను ప్రత్యేకంగా ఐదు లక్షల ఉద్యోగ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. 1973-74లో ఈ పథకానికి 100 కోట్ల రూపాయలు కేటాయించబడ్డాయి. ఈ పథకం కింద తగినంత మందికి ఉపాధి కల్పించటానికి అవసరమైన పథకాలను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఈ కార్యక్రమాన్ని అమలు చేశాయి.

#### 15.9.5 తరచు క్షామాలకు గురయ్యే ప్రాంతాల అభివృద్ధి (Drought Prone Area Programme)

తరచు క్షామాలకు గురయ్యే ప్రాంతాల అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలను పెంపొందించటం ఈ పథకం ప్రధాన లక్ష్యం. మధ్య తరహా, మైనర్ నీటి పారుదల పథకాలు, భూసార పరిరక్షణ, అటవీ సంరక్షణ, రోడ్ల నిర్మాణం మొదలైన కార్యక్రమాలు దీనిలో భాగంగా చేర్చారు. అయితే తరవాత ఈ పథకం సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకంలో విలీనమయింది.

#### 15.9.6 మెట్ట భూములు - సమగ్ర వ్యవసాయాభివృద్ధి (Integrated Dry Land Agricultural Development)

మెట్ట భూముల సమగ్ర వ్యవసాయాభివృద్ధి పథకం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. 12 రాష్ట్రాలలో భారత వ్యవసాయ పరిశోధనా మండలికి సంబంధించిన కేంద్రాలవద్ద దీన్ని అమలుచేశారు. ఆధునిక ఉత్పాదకాల వాడకం, అవస్థాపనా నిర్మాణం, భూసార సంరక్షణ, భూమి అభివృద్ధి మొదలయిన కార్యకలాపాలను ఈ పథకం కింద చేపడతారు. ప్రతి వంద కోట్ల రూపాయల ఖర్చుకు 15,000 మందికి ఈ పథకం కింద ఉద్యోగాలు కల్పించ వచ్చు.



BRAOU

### 15.9.7 వ్యవసాయ సేవా కేంద్రాలు (Agro Service Centres)

నిరుద్యోగులుగా ఉన్న వ్యవసాయ పట్టభద్రులకు, ఇంజనీర్లకు సహాయం చేయడం ఈ పథకం ఉద్దేశం. వర్క్‌షాపులు నెలకొల్పటం, వ్యవసాయ యంత్రాలు రిపేరు చేయటం, అద్దెకివ్వటం, రైతులకు సాంకేతిక సహాయం అందించటం, ఎరువుల సప్లయ్ మొదలయిన కార్యక్రమాలు వ్యవసాయ పట్టభద్రులు, ఇంజనీర్లు చేపట్టడానికి ప్రభుత్వం సహాయం చేస్తుంది. వారికి స్వయం ఉపాధి కల్పిస్తుంది. ఇటువంటివి దేశమంతటా 5000 కేంద్రాలు స్థాపించబడతాయి. స్టేట్ బాంకు మొదలయినవి వీరికి సహాయం చేస్తాయి.

### 15.9.8 గ్రామీణ ఉద్యోగితను పెంచుటకు ఉధృత ప్రత్యేక పథకం (Crash Programme for Rural Employment)

ఈ పథకాన్ని 1971-72లో ప్రారంభించారు. శ్రమ సాంద్ర పద్ధతులతో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం దీని లక్ష్యం. ప్రతి జాతీయ విస్తరణ బ్లాకులో ఈ పథకం కింద 100 ఉద్యోగాలు కల్పించాలి. ఈ పథకం కింద 1971-74లో 150 కోట్లు ఖర్చుచేశారు. 4 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించబడ్డాయి. తరవాత ఈ పథకాన్ని సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకంలో విలీనం చేయటం జరిగింది.

### 15.9.9 పనికి ఆహార పథకం (Food For Work Scheme)

ఈ పథకాన్ని ఏప్రిల్ 1977లో ప్రారంభించారు. గ్రామీణ పేదలు, భూములులేని గ్రామీణ కార్మికుల ప్రయోజనాలకు ఉద్దేశించిన పథకం ఇది. ఈ పథకం కింద పనిచేసే శ్రామికులకు వేతనంలో భాగంగా ఆహార ధాన్యాలను యిస్తారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఆహారధాన్యాలను రాష్ట్ర ప్రభుత్వాలకు ఉచితంగా పంపిణీ చేస్తుంది. గ్రామీణ రుతు సంబంధ నిరుద్యోగితను కొంత వరకు నివారించటానికి ఈ పథకం కొంతమేర తోడ్పడింది.

### 15.9.10 జాతీయగ్రామీణ ఉద్యోగితా పథకం (National Rural Employment Programme)

పనికి ఆహార పథకం స్థానంలో 1980 అక్టోబర్ నుంచి ఈ పథకం ప్రారంభించబడింది. గ్రామీణ నిర్మాణ కార్యక్రమాలను చేపట్టి ఉద్యోగావకాశాలను పెంచటం, గ్రామీణ అవస్థాపనా సౌకర్యాలను అభివృద్ధి చేయటం ఈ పథకం ముఖ్య లక్ష్యం. ఆరో ప్రణాళికలో ఈ పథకం కింద 1775 మిలియన్ మనుష్య పని దినాలను కల్పించాలని నిర్ణయించారు. ఏడో ప్రణాళికలో ఈ పథకం కింద 1445 మిలియన్ మనుష్య పని దినాలను కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఏడో ప్రణాళిక మొదటి నాలుగు సంవత్సరాలలో 1985-86 నుంచి 88-89 వరకు 2940 కోట్లు ఖర్చుచేసి 1477 మిలియన్ మనుష్య పనిదినాలు కల్పించటం జరిగింది. అయితే 1989లో ఈ పథకాన్ని కూడా జవహర్ రోజ్‌గార్ యోజనాలో విలీనం చేయటం జరిగింది.

### 15.9.11 జవహర్ రోజ్‌గార్ యోజన

రాజీవ్‌గాంధి 1989 ఏప్రిల్ 28న జవహర్ రోజ్‌గార్ యోజన పథకం ప్రకటించారు. ఇప్పటి వరకు ఉన్న అన్ని గ్రామీణ వేతన ఉద్యోగితా సృష్టి పథకాలన్నీ దీనిలో విలీనం చేయటం జరిగింది.

**ముఖ్య లక్షణాలు**

1. యన్.ఆర్.యి.పి. ఆర్.యల్.ఇ.జి.పి మొదలయిన పథకాలు 55 శాతం గ్రామాలకు మాత్రమే విస్తరించాయి. కానీ జవహర్ రోజ్‌గార్ యోజన ప్రతి పంచాయితీకి విస్తరిస్తుంది.

BRAOU

2. పేదరికంలో ఉన్న 440 లక్షల కుటుంబాలకు సహాయం అందించటానికి గ్రామ పంచాయితీలు ఈ పథకాన్ని అమలుచేస్తాయి.

3. ఈ పథకం కింద ఖర్చుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 80:20 నిష్పత్తిలో భరిస్తాయి.

4. ఆయా రాష్ట్రాలలోని పేదవారి సంఖ్యనుబట్టి నిధులు కేటాయిస్తారు

5. పేద కుటుంబంలో కనీసం ఒక సభ్యునికి సంవత్సరంలో 50 నుంచి 100 రోజుల పని కల్పిస్తారు.

6. ఈ పథకం కింద సృష్టించే ఉద్యోగితలో 30 శాతం స్త్రీలకు కేటాయించటమైంది.

ఈ పథకం కింద 1991-94 మధ్యకాలంలో 2541 మిలియన్ల మనుష్య పని రోజుల ఉపాధి కల్పించబడింది. దాని కోసం 10587 కోట్ల రూపాయలు ఖర్చు చేయటం జరిగింది. 1994-95 సంవత్సరంలో 1150 మిలియన్ల మనుష్య పనిదినాలు సృష్టించేందుకుగాను రూ. 3855 కోట్లు కేటాయించటం జరిగింది.

### 15.9.12 సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం (Integrated Rural Development Programme)

గ్రామీణ ఉద్యోగిత కల్పించే వివిధ పథకాలను కలిపి అంతటా ఒక సమగ్ర పథకం అమలు జరపాలని ఆరో ప్రణాళికా కాలంలో నిర్ణయించారు. ఈ సమన్విత పథకాన్ని సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకంగా 1977 నుంచి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలో స్వయం ఉపాధి కల్పించటం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. ఈ పథకం గ్రామీణాభివృద్ధి కోసం బహుముఖంగా కృషి చేస్తుంది. ఆరో ప్రణాళిక సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకంలో జాతీయ గ్రామీణ ఉద్యోగితా పథకాలకే ప్రాధాన్యమిచ్చింది.

దేశంలోని మొత్తం 5011 బ్లాకులలో ఈ పథకాన్ని అక్టోబర్ 2, 1980 నుంచి ప్రారంభించారు. 1980-85 మధ్య కాలంలో ప్రతి బ్లాకులో సంవత్సరానికి 600 కుటుంబాలకు సహాయం చేసేందుకు ప్రతి బ్లాకుకు 35 లక్షల రూపాయలు కేటాయించారు. ఈ పథకాన్ని ప్రతి జిల్లాలో జిల్లా గ్రామీణాభివృద్ధి ఏజెన్సీ (డి.ఆర్.డి.ఎ) అమలు చేస్తుంది. ఆరో ప్రణాళికలో ఈ పథకం కింద 1661 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఏడో ప్రణాళికలో ఈ పథకం కింద 20 మిలియన్ కుటుంబాలకు సహాయం చేయాలని నిర్ణయించారు. 1991-94 మధ్యకాలంలో 7.14 మిలియన్ల కుటుంబాలు ఈ పథకం కింద లబ్ది పొందాయి. ఈ పథకం కింద లబ్ది పొందినవారిలో 50 శాతం యస్.సి/యస్.టి తెగలవారు కాగా 40 శాతం మహిళలు, 3 శాతం అంగ వికలురు కూడా ఉన్నారు.

### 15.9.13 ఉద్యోగిత హామీ పథకం (Employment Guarantee Scheme)

1972-73లో మహారాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. కష్టించి పనిచేయటానికి ముందుకు వచ్చే వారికి పని కల్పించటం ప్రభుత్వ బాధ్యతగా తీసుకున్నారు. ఈ పథకం కింద శ్రమ సాంద్రమైన చిన్న తరహా నీటిపారుదల, భూసార పరిరక్షణ, కాలువల పూడిక తీయటం, పంట కాలువల నిర్మాణం, అటవీకరణ వంటి ఉత్పాదక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. పని విలువలో 60 శాతం, శ్రమరూపంలో 40 శాతం పరికరాలు, పర్యవేక్షణ, సాధనాలపై ఖర్చు రూపంలో ఉంటుంది. 1972-73 నుంచి 1982-83 వరకు ఈ పథకం కింద సృష్టించిన పనిదినాల్లు మహారాష్ట్రలో 45 లక్షల నుంచి 1280 లక్షలకు పెరిగాయి. ఈ పథకం కింద చేపట్టిన పనులలో 72.8 శాతం పూర్తి చేశారు.

### 15.9.14 ఉద్యోగ భీమా పథకం (Employment Assurance Scheme)

ఈ పథకాన్ని ఆగస్టు 15, 1993లో ప్రవేశపెట్టారు. పనిలేనటువంటి రోజులలో వ్యవసాయ కార్మికులకు కనీసం 100 పనిదినాలను గ్రామీణ పేదరికంలో ఉన్నవారికి కల్పించటం ఈ పథకం లక్ష్యం. ఈ పథకం కింద పనివారికి జీతంలో కొంత భాగం ఆహారధాన్యాల రూపంలో ఇస్తారు. ఈ పథకం కింద ఖర్చు అయ్యే మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 80 : 20 నిష్పత్తిలో భరిస్తాయి. పునర్వ్యవస్థీకరించిన ప్రజా పంపిణీ పథకాన్ని అమలు చేస్తున్న 1752 వెనకబడిన బ్లాకుల్లో ఈ పథకాన్ని అమలుచేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద 1993-94లో 600 కోట్లు కేటాయించగా 1994-95లో 1200 కోట్లు కేటాయించింది.

### 15.9.15 నెహ్రూ రోజ్‌గార్ యోజన

పట్టణ పేదరిక నిర్మూలనకై అక్టోబర్ 1989లో ఈ పథకాన్ని ప్రారంభించారు. దీనికి ప్రారంభంలో రూ. 600 కోట్లు కేటాయించారు. దీనికయ్యే వ్యయంలో 80 శాతం కేంద్రం భరిస్తుంది. గృహనిర్మాణం, గృహ వసతులు మెరుగుపరచుట, చిన్న పరిశ్రమలు నెలకొల్పటం, వేతన - ఉద్యోగితను పెంచటం మొదలయిన పథకాల ద్వారా పట్టణ పేదవారికి ఉద్యోగాలు కల్పించటం దీని ధ్యేయం. 1992-93 సంవత్సరంలో ఈ పథకం కింద 133.9 లక్షల మనుష్య పని దినాలను కల్పించటం జరిగింది.

### 15.9.16 చదువుకొన్న నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకం

ఈ పథకాన్ని 1983 ఆగస్టు 15న ప్రారంభించారు. చదువుకొన్న నిరుద్యోగులు, స్వయం ఉపాధి కింద పరిశ్రమలు, సేవలు, వ్యాపారం ప్రారంభించటానికి సహాయమందించటం ఈ పథకం ప్రధాన లక్ష్యం. 1983-92 మధ్య 1.52 మిలియన్ల మందికి ఈ పథకం కింద 3004 కోట్ల రూపాయలను రుణాలుగా అందించటం జరిగింది.

### 15.9.17 ప్రధాని రోజ్‌గార్ యోజన

దేశంలోని ఒక మిలియన్ చదువుకున్న యువకులకు స్వయం ఉపాధి కల్పించేందుకు అక్టోబర్ 2, 1993న ఈ పథకం ప్రారంభించబడింది. ఎనిమిదో ప్రణాళికా కాలంలో 7 లక్షల సూక్ష్మస్థాయి సంస్థల పారిశ్రామిక, సేవా, వ్యాపారరంగాలలో ఏర్పాటుచేసి చదువుకొన్న నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించాలని నిర్ణయించారు. 1994-95 నుంచి 1996-97 వరకు సంవత్సరానికి 2.2 లక్షల చదువుకొన్న నిరుద్యోగులకు ఈ పథకం కింద ప్రయోజనం కల్పిస్తారు.

BRAOU

## 15.10 ఎనిమిదో ప్రణాళిక - ఉద్యోగిత(1992-97)

ఎనిమిదో ప్రణాళికలో ఉద్యోగితను పెంచటం ప్రణాళిక ప్రధాన లక్ష్యాలలో ఒకటి. ఈ శతాబ్దం చివరకు సంపూర్ణ ఉద్యోగిత సాధించాలని ప్రధాని పేర్కొన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు వేతన - ఉద్యోగిత పథకాలకు ప్రాధాన్యమిచ్చారు. ఈ ప్రణాళికలో ఉపాధి అవకాశాలను మెరుగుపరచటానికి తీసుకోవటానికి నిర్ణయించిన చర్యలు ఈ విధంగా ఉన్నాయి.

1. ఇప్పటి వరకు వ్యావసాయకంగా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయటానికి అత్యధిక కేటాయింపులు చేస్తారు. వ్యవసాయరంగంలో వైవిధ్యం కల్పిస్తూ ఎక్కువ శ్రమ సాంద్రతను ఉపయోగించే పంటలను పండిస్తారు.

2. వ్యవసాయ ప్రధానమైన, దానికి సంబంధమైన కార్యకలాపాలకు సంబంధించి మార్కెటింగ్, అవస్థాపనా సౌకర్యాలను అభివృద్ధి చేయటం జరుగుతుంది.

3. బంజరు భూములను ఉపయోగంలోకి తెచ్చి పంటలు పండించటం, అడవులు పెంచటం చేస్తారు.

4. గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ తరహా, పట్టణాలలో వ్యవసాయేతర కార్యకలాపాలు ముఖ్యంగా తయారీ రంగాన్ని అభివృద్ధి చేయటానికి తగిన చర్యలు చేపడతారు.

5. చిన్న తరహా వికేంద్రీకరించిన తయారీ రంగాన్ని అభివృద్ధి చేయటానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవటం జరుగుతుంది.

6. ప్రైవేటు రంగంలో గృహ నిర్మాణాలను బాగా ప్రోత్సహిస్తారు. అవస్థాపన సౌకర్యాలను ఇతోధికంగా మెరుగుపరుస్తారు.

7. గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్యం, వైద్య, విద్యా సౌకర్యాలను మెరుగుపరుస్తారు.

8. ఉపాధి పెరుగుదలను అడ్డుకుంటున్న అంశాలను గుర్తించి చట్టపరంగా ఆ లోపాలను సరిదిద్దే ఏర్పాటు చేస్తారు.

9. ప్రత్యేక ఉపాధి పథకాలను సాంఘిక అభివృద్ధి పథకాలతో మేళవించి అభివృద్ధి చేస్తారు.

ఎనిమిదో ప్రణాళికలో స్థూల జాతీయోత్పత్తి పెరుగుదల లక్ష్యం 5.6 శాతం కాగా సంవత్సరానికి 2.6 నుంచి 2.8 మిలియన్ల ఉపాధి సౌకర్యాలను సగటున కల్పించవచ్చని అంచనా చేశారు. అనుకున్న లక్ష్యాలను అనుకున్న రీతిలో నెరవేర్చుకోగలిగితే 2002 సంవత్సరం నాటికి నిరుద్యోగితను దాదాపు నిర్మూలించవచ్చు. ఎనిమిదో ప్రణాళికలో గ్రామీణ నిరుద్యోగిత నిర్మూలనకుగాను 23644.88 కోట్ల రూపాయలను కేటాయించారు.

## 15.11 ముగింపు

ప్రభుత్వం ఇప్పటి వరకు తీసుకున్న చర్యల వల్ల సమస్య తీవ్రత ఏ మాత్రం తగ్గలేదు. పైగా నానాటికి తీవ్రమయ్యే సూచనలు కన్పిస్తున్నాయి. ఈ లక్ష్యాన్ని చేరుకోవటంలో కూడా అనేక ఇబ్బందులు కన్పిస్తున్నాయి. ముఖ్యంగా ప్రణాళికా సంఘం అంచనా వేసిన ఉద్యోగిత - వ్యాకోచత్వాలు అవాస్తవమైనవి. పబ్లిక్‌రంగ సంస్థల పునర్నిర్మాణ కార్యక్రమం మూలంగా నిరుద్యోగులు యింకా పెరగవచ్చు. నూతన సరళీకృత పారిశ్రామిక ఆర్థిక విధానాల వల్ల బహుళజాతి సంస్థలు బహుముఖంగా విస్తరించి మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతులను ఎక్కువగా ప్రవేశపెట్టడం వల్ల నిరుద్యోగిత పెరగవచ్చు. అన్నింటిని మించి నిరుద్యోగిత నిర్మూలన కోసం పైన వివరించిన కొన్ని ముఖ్యమైన పథకాలతో పాటు అనేక కార్యక్రమాలు అమలులో ఉన్నాయి. అయితే ఈ పథకాల ఆశయాలు ఎంతో ఉన్నతంగా ఉన్నా ఆచరణలో కొన్ని ఇబ్బందులు, అవినీతి, నిధుల దుర్వినియోగం, దళారీలు కొన్ని ఫలితాలు అనుభవించటం వంటి లోపాలనేకం ఉన్నాయి. ప్రభుత్వం ఈ పథకాలను పటిష్టంగా, సమర్థవంతంగా అమలు చేయటం, లబ్దిదారులలో ఈ పథకాలకి సంబంధించిన పరిజ్ఞానం పెంపొందించటం వల్ల విజయవంతం చేయవచ్చు. కాబట్టి ఈ విషయాలన్నింటిని దృష్టిలో పెట్టుకుని తగిన చర్యలు తీసుకుంటేగాని మన దేశంలో ఆశించిన విధంగా నిరుద్యోగితను పారద్రోల లేము.

## 15.12 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 40 పంక్తులలో జవాబులు రాయండి.**

1. భారతదేశంలో నిరుద్యోగ స్వభావాన్ని, దాని పరిమాణాన్ని పరిశీలించండి.

2. భారతదేశంలో నిరుద్యోగితకు సంబంధించిన వివిధ అంచనాలను వివరించండి.

3. భారతదేశంలో నిరుద్యోగితకు కారణాలను వివరించి, నిరుద్యోగ నిర్మూలనకు ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యలను వివరించండి.

4. మనదేశంలో ఉద్యోగావకాశాలను పెంచటానికి ఇటీవల కాలంలో ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలను వివరిస్తూ అవి ఎంత వరకు విజయవంతమైనవో తెలియచేయండి.

**II. క్రింది ప్రశ్నకు సుమారు 20 పంక్తులలో జవాబు రాయండి.**

1. ఎనిమిదో ప్రణాళికా కాలం నాటికి దేశంలోని నిరుద్యోగ పరిమాణాన్ని వివరిస్తూ ఎనిమిదో ప్రణాళికలో అనుసరిస్తున్న ఉద్యోగ వ్యూహాన్ని వివరించండి.

## 15.13 సంప్రదింపు గ్రంథాలు


Ruddar Dutt & K.P.M. Sundharam : *Indian Economy*

Misra & Puri : *Indian Economy*

A.N. Aggrawal : *Indian Economy*

D.T. Lakdawala : *Growth, Unemplyment and Poverty*

Government of India, Report of the Committee on Unemployment, May 1973.

Approach to the Eighth Five Year Plan (1990-95) May – 1990.


BRAOU


రచయిత

ఆచార్య యల్.కె. మోహన్‌రావు

# భాగం -16 : పెరుగుదల - అసమానతలు - పేదరికం

## విషయక్రమం

16.0 లక్ష్యాలు

16.1 పరిచయం

16.2 సాంఘిక న్యాయంతో కూడిన వృద్ధి

16.3 పేదరికం భావన - నిర్వచనాలు

16.4 పేదరికంలో రకాలు

  16.4.1 నిరపేక్ష పేదరికం

  16.4.2 సాపేక్ష పేదరికం

16.5 దారిద్ర్యరేఖ

16.6 పేదరికం అంచనాలు

  16.6.1 ఓఝా అంచనాలు

  16.6.2 దండేకర్, రథ్ అంచనాలు

  16.6.3 మినహాస్ గ్రామీణ పేదరికపు అంచనాలు

  16.6.4 బర్దన్ గ్రామీణ పేదరికపు అంచనాలు

  16.6.5 మాంటిక్ అహ్లూవాలియా అంచనాలు

  16.6.6 ఏడో ఆర్థిక సంఘపు అంచనాలు

  16.6.7 ప్రపంచ బాంకు అంచనాలు

16.7 దారిద్ర్యరేఖ - దారిద్ర్యపు అంతరం అధ్యయనాలు

16.8 భారతదేశంలో దారిద్ర్య భారపు అంచనాలు

16.9 పేదరికం - అసమానతలు -అంతర్జాతీయ పోలికలు

16.10 పేదరిక నిర్మూలన - వ్యూహాలు - విధానాలు

  16.10.1 పంచవర్ష ప్రణాళికలు - పేదరిక నిర్మూలన

  16.10.2 ఆరో ప్రణాళిక - పేదరిక నిర్మూలన

  16.10.3 ఏడో ప్రణాళిక - పేదరిక నిర్మూలన

  16.10.4 సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం

16.11 ముగింపు

16.12 నమూనా పరీక్షా ప్రశ్నలు

16.13 సంప్రదింపు గ్రంథాలు

BRAOU

## 16.0 లక్ష్యాలు

అభివృద్ధి చెందుతున్న దేశాలను పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్యలలో ముఖ్యమైనది పేదరికం. నిజానికిది ఒక్క అభివృద్ధిచెందుతున్న పేద దేశాల సమస్య మాత్రమే కాదు. అభివృద్ధి చెందిన దేశాలలో సయితం పేదరికం ఉంటుంది. అయితే అది ఇంత తీవ్రమైనది కాదు. అందువల్ల అభివృద్ధి చెందుతున్న దేశాలలో, పేద దేశాలలో పేదరికం ఏ స్థితిలో ఉంది, పేదరికం ప్రభావం, పేదరికపు నిర్మూలనకు ప్రభుత్వం అనుసరించిన వ్యూహాలను తెలుసుకోవటం ఈ విభాగం ముఖ్య ఉద్దేశం.

## 16.1 పరిచయం

ఏదేశాల్లోనయితే తక్కువ తలసరి ఆదాయాలు, ఎక్కువ ఆదాయ అసమానతలు ఉంటాయో ఆ దేశాలలో పేదరికం కూడా చోటు చేసుకుని ఉంటుంది. భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పటినుంచి పేదరికాన్ని ఎదుర్కోవటానికి అనేక చర్యలు చేపట్టింది. ప్రణాళికలు ప్రారంభించినప్పటినుంచి మనదేశంలో అభివృద్ధికి అనేక పథకాలను చేపట్టారు. అయితే వీటి ద్వారా అందిన అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు సమానంగా అందలేదు. అందుకని ప్రణాళికా కాలంలో భారతదేశంలో అభివృద్ధి ఫలితాలు ఏవిధంగా పంచబడ్డాయి, అనే అంశాన్ని పరిశీలించాల్సి ఉంది. అభివృద్ధి ఫలితాల ద్వారా పేదరికం ఎంతవరకు నిర్మూలించబడిందనేది ఇప్పుడు పరిశీలిద్దాం.

## 16.2 సాంఘిక న్యాయంతో కూడిన వృద్ధి (Growth With Equity)

ఆర్థిక వృద్ధి, ఆదాయ పంపిణీ అనేవి ఒకదానికొకటి పరస్పర పూరకంగా నడవవనేది పశ్చిమ దేశాల ఆర్థిక చింతనబట్టి తెలుస్తుంది. వీరి అభిప్రాయం ప్రకారం ఆర్థిక వ్యవస్థలో పెరుగుదలరేటు గరిష్ఠంగా ఉండాలని భావిస్తారు కాని అదే సమయంలో ఆదాయ పంపిణీ విషయాన్ని దానిమానాన వదిలివేస్తారు. ఆర్థర్ లెవిస్ మాటల్లో చెప్పాలంటే "అది ఆర్థికాభివృద్ధి అనే గుర్రాన్ని స్వారీచేస్తూ, ఆర్థిక సమానత్వం అనే గుర్రాన్ని తనకు తానే పోషించుకోమని వదిలివేయటం లాంటిది." ఆర్థికవృద్ధి - సమానత్వ చర్చ ఈనాటిది కాదు. సంప్రదాయవేత్తలు మొదలుకొని నేటి ఆర్థికవేత్తలు, రాజకీయవేత్తలవరకు కొనసాగుతూనే ఉంది. ఆర్థికాభివృద్ధి పెరుగుదలకు ఆదాయ పంపిణీలో అసమానతలు అనివార్యమనేది సంప్రదాయ ఆర్థికవేత్తల అభిప్రాయం. వారి అభిప్రాయం ప్రకారం ఆదాయపు పంపిణీలో సమానత్వం అనేది శ్రామిక వర్గాలకు అధిక ఆదాయాలను సమకూర్చి తద్వారా పొదుపును నిర్లక్ష్యం చేసి జనాభా పెరుగుదలకు దారి తీస్తుంది. ఈరకంగా చేయటం వల్ల ఆర్థిక వ్యవస్థ స్తబ్దంగా తయారయి ఆర్థికాభివృద్ధి ప్రక్రియను ఆపేస్తుందని వారి అభిప్రాయం. ఆర్థికవృద్ధికి ఆదాయ పంపిణీలలోని అసమానతలు ఆవశ్యమని వారి అభిప్రాయం.

వీరి అభిప్రాయాలు ఇలా ఉండగా, ఆదాయ పంపిణీలోని అసమానతలే పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చివేస్తాయని కార్ల్‌మార్క్స్ అభిప్రాయపడ్డాడు. మార్క్స్ అభిప్రాయం ప్రకారం అసమాతలంటే శ్రామికులకు తక్కువ ఆదాయాలు, తద్వారా పేదలు / శ్రామిక వర్గాలకు అల్పవినియోగం ఉంటుంది. దీనివల్ల, పెట్టుబడిదారీ అభివృద్ధి ప్రక్రియవల్ల అత్యుత్పత్తి జరిగి వస్తువుల నిల్వలు బాగా పెరిగిపోతాయి. ఫలితంగా అత్యుత్పత్తి అల్ప వినియోగంతో పెట్టుబడి దారీ వ్యవస్థ చిరకాల స్తబ్దతలో చిక్కుకుంటుంది. కార్ల్‌మార్క్స్ మాదిరిగానే కీన్స్ కూడా ఆదాయ అసమానతలు చిరకాల స్తబ్దతకు దారి తీస్తాయని అయితే ఇది ఇంకో విధంగా ఉంటుందని చెప్పాడు. అందుకని సంపదలోని అసమానతలను తొలగించాలని కీన్స్ చెప్పాడు. ఏ వ్యవస్థ అయితే అసమానతలవల్ల

BRAOU

ఎక్కువ పొదుపు చేస్తుందో అది చిరకాల స్తబ్దతకు దారితీస్తుంది. ఎందుకంటే అసమానతలు వినియోగస్థాయిని తగ్గించి డిమాండ్‌ను తగ్గిస్తాయి. కాబట్టి నిరంతర ఆర్థికవృద్ధికి ఆర్థిక సమానత్వం ఉండాలని కీన్స్ అభిప్రాయపడ్డాడు.

కీన్స్ తరవాతి కాలంలో కీన్స్ ఆలోచనలను మరింత విస్తృత పరిచాడు కె. కె. కురిహార. పొదుపుకు ప్రత్యామ్నాయంగా వినియోగాన్ని కీన్స్ ప్రోత్సహిస్తే, కురిహార అవి రెండు పరస్పర పూరకాలని పేర్కొన్నాడు. కురిహార అభిప్రాయం ప్రకారం ఆదాయ అసమానతలు పెట్టుబడిలో తగ్గుదలకు దారితీసి తద్వారా ఉపాంత మూలధన సామర్థ్యం క్షీణిస్తుందని పేర్కొన్నాడు. ఆర్థికవృద్ధికి పై రెండు శక్తుల మధ్య సమతౌల్యం ఉండాలి. ఇది ఎక్కువ వేతనాలు, తక్కువ లాభాలు, పెట్టుబడి గల ఆంక్షలు లేని సమాజంలోనే సాధ్యమవుతుంది. 20వ శతాబ్దపు మధ్యకాలంలో వృద్ధి -సాంఘిక న్యాయం అనే భావన సైమన్ కుజ్‌నట్స్ రూపొందించిన U ఆకారపురేఖ ద్వారా ప్రభావితమైంది. చారిత్రాత్మకంగా పరిశీలించినపుడు ఆర్థికాభివృద్ధి తొలి దశలో ఆదాయ అసమానతలు పెరుగుతాయని, తరవాత కాలంలో దేశాలు అట్టడుగు స్థాయినుంచి అభివృద్ధి సాధించడంతో అసమానతలు తగ్గుతాయని కురిహార అభిప్రాయం. కాబట్టి ఆర్థికాభివృద్ధి తొలిదశలో ఆదాయ పంపిణీలో అత్యధికంగా ఉన్న అసమానతలు ఆర్థికాభివృద్ధికి అనుకూలించి సహకరిస్తాయని తరవాత అభివృద్ధి వేగం పుంజుకుని దీర్ఘకాలంలో ఆ ఫలితాలు అల్ప ఆదాయ వర్గాలవారివైపు జాలువారతాయని భావించబడుతుంది. అంటే ఈ ఆలోచన ప్రకారం అభివృద్ధికవసరమైన సాంఘిక, ఆర్థిక అవస్థాపన సౌకర్యాలను కల్పించినపుడు ఆర్థిక వృద్ధిరేటు గరిష్ఠంగా ఉంటుందని ఆదాయ పంపిణీ గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదని భావించారు. 18వ శతాబ్దంలో ఇంగ్లండ్, పందొమ్మిదో శతాబ్దంలో పశ్చిమ యూరప్, 20వ శతాబ్దపు తొలిదశలో జపాన్ సాధించిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఆర్థర్ లెవిస్ ఈ ఆలోచనను మరింత బలపరచాడు. పైగా ఆధునిక పారిశ్రామిక రంగాన్ని విస్తరించి అభివృద్ధి చెందుతున్న దేశాలకు కూడా ఇదే పంథాను విస్తరింపచేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డాడు. దీర్ఘకాలంలో, ఉపాధి అవకాశాలు బాగా పెరగటంతో సనాతన రంగం కూడా అభివృద్ధిచెంది ఆదాయ పంపిణీ కూడా ఒక స్థాయివద్ద నిలకడగా ఉంటుందనే అభిప్రాయాన్ని లెవిస్ వెలిబుచ్చారు.

జాతీయాదాయంలో లాభాల వాటాను పెట్టుబడిరంగాన్ని విస్తరించి ప్రభుత్వం అభివృద్ధి చేయాలి. ఈ లక్ష్యాన్ని సాధించటానికి అవసరమైన విధానాన్ని ప్రభుత్వం చేపట్టాలి. అధిక లాభాలు పొదుపుని పెంచి, పెట్టుబడులు పెరగటానికి తద్వారా మూలధన పెరుగుదలకు, అత్యధిక పెరుగుదలరేటుకు దారితీస్తాయి. అయితే ఆదాయ అసమానతలతో అభివృద్ధిచెందుతున్న దేశాలలో అభివృద్ధి సాధించటమనే అంశాన్ని అనేకమంది తీవ్రంగా విమర్శించారు. ఉదాహరణకు, అభివృద్ధి చెందుతున్న దేశాల రాజకీయవ్యవస్థలు ముఖ్యంగా ప్రజాస్వామ్యదేశాలు నిరంతరం ఆదాయ అసమానతలను ప్రోత్సహించవు. అంతకంటె ముఖ్యంగా అవి కొనసాగటం కూడా అనుమతించవు. లేదంటే పొదుపును పెంచటానికి లాభాలు పెంచి మూలధన కల్పన చేయాలనే అంశం సాంఘిక అశాంతికి దారితీయవచ్చు. పైగా సాంఘికంగా అభిలషణీయమైనటువంటి రీతిలో పెట్టుబడికి తోడ్పడకపోవచ్చు. ఎందుకంటే పెట్టుబడిదారీ వర్గాలవారు పేద ప్రజల సంక్షేమాన్ని అంతగా పట్టించుకోకపోవచ్చు. ఇటువంటి పరిస్థితిలో ఆదాయ అసమానతలు అభివృద్ధికి దారితీయకపోగా ఆర్థికాభివృద్ధికి అవరోధాలుగా పరిణమించవచ్చు.

ఇంకో అభిప్రాయం ఏమిటంటే ఆదాయ పంపిణీలోని అసమానతలు మానవ వనరుల పెరుగుదలకు తోడ్పడకపోవచ్చు. ఆర్థికాభివృద్ధిని వేగిరపరచటానికి అభివృద్ధిచెందుతున్న దేశాలలో, ఆర్థికాభివృద్ధిని నిరంతరం కొనసాగించటానికి అభివృద్ధిచెందిన దేశాలలో వీటి అవసరం ఎంతయినా ఉంది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో అత్యధిక జనాభా పేదవారు. అత్యల్ప ఆదాయాలతో అతి తక్కువ జీవన ప్రమాణంతో వారికి అవసరమైన పోషకాహారం, కనీస విద్య, శిక్షణ సౌకర్యాలను కూడా పొందలేకపోతున్నారు. ఫలితంగా వారి సామర్థ్యం తక్కువగా

BRAOU

ఉండి ఉత్పాదకత తక్కువగా ఉంటుంది. చివరకది ఆర్థిక వ్యవస్థ పెరుగుదలరేటుని మందగిస్తుంది. అంటే దీనిని బట్టి తెలిసేదేమంటే ఆదాయ పంపిణీలోని అసమానతలను తొలగించి పేదవారి ఆదాయాలను పెంచితే వారి జీవన ప్రమాణ స్థాయి పెరగటమే కాకుండా వారి ఉత్పాదకతా శక్తి కూడా బాగా పెరిగి ఆర్థిక వ్యవస్థకూడా బాగా అభివృద్ధి చెందుతుంది. అంతేకాదు పేదల ఆదాయాలు పెరగటంతో స్థానికంగా వారుపయోగించే వస్తువులకు డిమాండ్ పెరిగి ఉత్పత్తి కూడా పెరుగుతుంది. అంటే ఈ వస్తువులపై పెట్టుబడి మరింత పెరిగి మరింత మూలధన కల్పన జరిగి ఆర్థికవ్యవస్థలో పెరుగుదల రేటు బాగా పుంజుకుంటుంది.

పైన చర్చించిన అంశాలన్నింటిని పరిశీలిస్తే మనకు అర్థమయ్యేదేమంటే భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆదాయ, అసమాతల ద్వారా అభివృద్ధి సాధించడమనేది సరయిన ఆలోచన కాదని వెల్లడయింది. ముఖ్యంగా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభా ఎక్కువ ఉన్నందువల్ల ఇది భారతదేశానికి అనుకూలించదు. కాబట్టి ఆదాయ, పంపిణీలలోని అసమానతను భారతదేశంలో మార్కెట్ శక్తులకు వదిలివేయకుండా ప్రభుత్వం తన విధానాల ద్వారా అదుపు చేయాల్సి ఉంటుంది. అది దిగువ పేర్కొన్న విధంగా చేయవచ్చు. (1) వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకొని స్థూల జాతీయోత్పత్తిని పొదుపు పెంచటం ద్వారా పెంచుకోవాలి. సమాజంలో అన్ని వర్గాలవారు ఈ వనరుల ఉపయోగం ద్వారా ప్రయోజనం పొందేలా ఉండాలి. (2) సబ్సిడీలు, పరపతి మొదలైన సౌకర్యాలద్వారా పేదలకు చేయూతనివ్వాలి. (3) ప్రభుత్వ విత్త విధానం ద్వారా పేదలకు ఆదాయాన్ని పునః పంపిణీ చేయాలి లేదా వినియోగవస్తువులపై సబ్సిడీలందించటం ద్వారా నేరుగా సహాయాన్ని అందించాలి. (4) భూసంస్కరణలను సమర్థవంతంగా అమలుచేసి ఆస్తులను బదిలీ చేయాలి. (5) దీర్ఘకాల జనాభా విధానం, మానవ వనరులను ప్రణాళికాబద్ధంగా నియంత్రించి దీర్ఘ కాలంలో పేదల అభివృద్ధికి సహకరించాలి. దీని ద్వారా ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగానైనా వారికి మేలు జరుగుతుంది. కాబట్టి అభివృద్ధిచెందుతున్న దేశాలలో అనుసరించాల్సిన వ్యూహం అభివృద్ధి, సాంఘిక సమానత్వం. దీనిని సాధించ టానికి కడు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలి.

వృద్ధితోకూడిన సమానత్వాన్ని అందించటానికి భారత రాజ్యాంగంలోనే అత్యధిక ప్రాధాన్యమిచ్చారు. భారత రాజ్యాంగంలోని ఆదేశసూత్రాల్లో ఆర్థిక స్తోమత కేంద్రీకరణను నివారిస్తూ సంపదను సామాన్య మానవ ప్రయోజనాలకు భంగం కలిగించని రీతిలో పంపిణీ చేసేలా ప్రభుత్వ విధానం ఉండాలని పేర్కొన్నారు. దీని కనుగుణంగానే ప్రభుత్వం తన విధానాలను రూపొందించుకుంటుంది. ఈవిధంగా ఆదాయ, పంపిణీల్లోని వ్యత్యాసాలను తొలగించటమనేది భారతీయ పంచవర్ష ప్రణాళికలలో ఒక లక్ష్యంగా ప్రతి ప్రణాళికలోను చేపట్టడం జరిగింది.

## 16.3 పేదరికం భావన - నిర్వచనాలు

అందాన్ని గుర్తించటం తేలిక. కాని నిర్వచించటం చాలా కష్టం. అదేవిధంగా పేదరికాన్ని కూడా తేలికగా గుర్తించవచ్చు. కానీ నిర్వచించటం కష్టం. సాంఘికశాస్త్రవేత్తలు, అర్థశాస్త్రవేత్తలు కనీస అవసరాలను ప్రమాణంగా తీసుకొని పేదరికాన్ని నిర్వచించారు. సమాజంలోని ఒక వర్గం కనీస జీవితావసరాలు పొందలేని సామాజిక దృగ్విషయాన్ని పేదరికం అనవచ్చు. ఒక సమాజంలోని అధికభాగం జనాభా కనీస జీవన ప్రమాణస్థాయి పొందలేకపోతే ఆ సమాజం తీవ్ర పేదరికంలో ఉన్నదంటారు. టౌన్‌సెండ్ (Townsend) మహాశయుడు పేదరికాన్ని ఇలా నిర్వచించాడు. "సగటు స్థాయి కన్నా వనరులు బాగా తక్కువగా ఉండటం వల్ల ఒక సమాజంలోని సభ్యులకు వచ్చే లాభాలు పొందలేక, సమాజానికి సాంప్రదాయికంగా ఉండే కార్యకలాపాలలో పాల్గొనలేక ఉండే వర్గం జనాభా

BRAOU

పేదరికంలో ఉన్నారనవచ్చు." ప్రతి సమాజంలోను కనీస జీవన స్థాయిని ఆధారం చేసుకునే పేదరికాన్ని నిర్వచించారు. అయితే ఈ కనీస జీవన స్థాయి అనేది అన్ని దేశాలకు ఒకేవిధంగా ఉండదు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కనీస జీవన స్థాయిగా భావించేది భారత దేశంలో భాగ్యవంతుల జీవన్నస్థాయి అవుతుంది.

## 16.4 పేదరికంలో రకాలు

పేదరికాన్ని రెండు రకాలుగా చెబుతారు. ఒకటి నిరపేక్షమైన పేదరికం (Absolute Poverty), రెండోది సాపేక్షమైన పేదరికం (Relative Poverty)

### 16.4.1 నిరపేక్షమైన పేదరికం (Absolute Poverty)

కనీస జీవన ప్రమాణ స్థాయిని నిర్ణయించి ఆ స్థాయికన్నా తక్కువగా ఉన్నవారిని నిరపేక్షమైన పేదరికంలో ఉన్నారంటారు. దీనిని నిర్ణయించటానికి జీవించేందుకు అవసరమైన పోషక పదార్థాల పరిమాణాలను (బియ్యం, పప్పులు, పాలు మొదలయినవి) ముందుగా నిర్ణయిస్తారు. తరవాత మార్కెట్ ధరల ఆధారంతో వాటి వ్యయాలను అంచనావేసి, వాటిని కలుపుకొని కనీస జీవితావసర వినియోగవ్యయ మొత్తాన్ని నిర్ధారిస్తారు. కనీస జీవనాధార వినియోగ వ్యయస్థాయిని దారిద్ర్య రేఖగా పిలుస్తారు. కనీసం ఆ వ్యయాన్ని కూడా చేయలేని వారిని పేదలుగా నిర్ణయిస్తారు. నిరపేక్షంగా పేదరికాన్ని నిర్ణయిస్తారు. కనక దీనిని నిరపేక్షమైన పేదరికం అంటారు. పేదలంటే ఎవరనేది తెలుసుకోవటానికిది ఉపయోగపడుతుంది.

### 16.4.2 సాపేక్షమైన పేదరికం ( Relative Poverty)

సాపేక్షమైన పేదరికాన్ని గురించి చెప్పేందుకు ఆదాయ స్థాయిలనుబట్టి ప్రజలను వివిధ గ్రూపులుగా వర్గీకరిస్తారు. ఆ గ్రూపుల జీవన ప్రమాణ స్థాయిలను పోల్చి, వాటి ఆధారంగా పేదరికాన్ని నిర్ధారిస్తారు. ఒక సమాజంలో వివిధ వర్గాలమధ్య ఆదాయ పంపిణీని అంచనావేసి సమాజంలో ఎగువన ఉన్న 5 నుంచి 10 శాతం జనాభా ఆదాయం దిగువన ఉన్న 5 నుంచి 10 శాతం జనాభా ఆదాయంతో పోల్చిచూస్తే సాపేక్షమైన పేదరికం తెలుస్తుంది. జీవన ప్రమాణంలో అసమానతలు ఎక్కువైనకొద్దీ ఇటువంటి పేదరికం కూడా అధికమవుతుంది.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో కనపడేది ప్రముఖంగా నిరపేక్షమైన పేదరికం. అయితే ధనికులు, మధ్యతరగతి, పేదలు అనేవర్గీకరణ సాధ్యపడినచోట సాపేక్షపేదరికం కూడా ఉంటుంది. సాపేక్షమైన పేదరికం అభివృద్ధి చెందినదేశాల్లో కూడా ఉంటుంది. మన దేశంలో పేదరికం అంటే నిరపేక్షమైన పేదరికమే. దానిని గురించే మనం ఈ పాఠంలో చర్చించటం జరిగింది.

## 16.5 దారిద్ర్యరేఖ (Poverty Line)

భారతదేశంలో నిరపేక్షమైన పేదరికాన్ని కొలవటానికి దారిద్ర్యరేఖ నిర్ణయించి ఆ స్థాయికి తక్కువగా ఉన్నవారు పేదరికంలో ఉన్నట్లు అంచనా వేస్తారు. ఐక్యరాజ్యసమితి వారి ఆహార వ్యవసాయ సంస్థ మొదటి డైరెక్టర్ జనరల్ బాయడ్ - ఒర్ (Boyd-Orr) మొదటిగా "ఆకలిరేఖ" భావనను ప్రతిపాదించారు. ఇదే క్రమంగా దారిద్ర్యరేఖగా రూపాంతరం చెందింది.

గ్రామీణ ప్రాంతాలలో సగటున ఒక వ్యక్తికి రోజుకు 2400 కేలరీల, పట్టణ ప్రాంతాలలో సగటున ఒక వ్యక్తికి రోజుకి 2100 కేలరీల శక్తినివ్వటానికి కావలసిన ఆహార అవసరాల ఆధారంగా ప్రణాళికా సంఘం దారిద్ర్య రేఖను నిర్ణయించింది.

BRAOU

ఆరో ప్రణాళికలో 1978-79 ధరలలో గ్రామీణ ప్రాంతాలలో నెలసరి వినియోగం రూ 76/- పట్టణ ప్రాంతాలలో రూ. 88/- పేదరికపు గీతగా నిర్ణయించారు.

కనీస ఆహార విలువల ద్వారా దారిద్ర్యం నిర్ణయించటానికి ప్రణాళికా సంఘం ప్రయత్నించింది. అయితే యిది వివాదస్పద విషయమని కొందరి అభిప్రాయం. మనం తీసుకునే ఆహారంలో పోషక విలువలు లోపం లేకుండా ఉండాలంటే కాలరీలతోపాటు ప్రోటీన్లు, ఖనిజాలు, విటమిన్లుండాలి. అవిలేకపోతే పోషకాహారలోపం వల్ల వివిధ వ్యాధులకు గురిఅవుతారు. అందువల్ల దారిద్ర్యరేఖ నిర్ణయంలో కాలరీలకు ప్రాధాన్యం ఇచ్చి తక్కిన పోషకవిలువలను పట్టించుకోలేదనే విమర్శ ఉంది. సరిపోయే కాలరీలనిచ్చే ఆహారంలో తక్కిన విలువలుండకపోవచ్చు. కాని ఇటీవల పరిశోధనల ప్రకారం ప్రజలకు కాలరీల కొరత ఉంటేనే ప్రోటీన్ల కొరత ఉంటుందని ప్రజలకు కాలరీల కొరతలేకపోతే ప్రోటీన్ల కొరత ఉండదని తెలుస్తున్నట్లుగా సుఖాత్మే పేర్కొన్నారు. అందువల్ల దారిద్ర్యరేఖ నిర్ణయంలో కాలరీలకు ప్రాధాన్యమిచ్చారు.

## 16.6 పేదరికం అంచనాలు

పేదరికాన్ని నిర్వచించటం ఎంత కష్టమో పేదరిక పరిమాణాన్ని నిర్ణయించటంలోను అనేక చిక్కులున్నాయి. అయినా అనేకమంది ఆర్థికవేత్తలు, సంస్థలు మనదేశంలో దారిద్ర్యాన్ని అంచనావేశాయి. అయితే వీరి అంచనాలలో అనేక తేడాలు కన్పిస్తాయి. దీనికి గల ముఖ్య కారణం పేదరికాన్ని లెక్కించటానికి వారి ఎంపిక చేసుకున్న విధానాలు, అనుసరించిన పద్ధతులలోని తేడాలే. మనదేశంలో పేదరికాన్ని గురించి అధ్యయనం చేసిన కొందరు ఆర్థికవేత్తల, సంస్థల అంచనాలను ఇప్పుడు పరిశీలిద్దాం.

### 16.6.1 ఓఝా పేదరికం అంచనాలు

సగటున ఒక మనిషికి రోజుకు 2250 కేలరీల శక్తినిచ్చే ఆహారం ఆధారంగా ఓఝా దారిద్ర్యరేఖను నిర్ణయించారు. 2250 కేలరీల శక్తినిచ్చే ఆహారం కోసం 1960-61 ధరలలో తలసరి వినియోగ వ్యయం గ్రామీణ ప్రాంతాలలో రూ 8-11, పట్టణ ప్రాంతాలలో రూ. 15-18గా నిర్ణయించారు. ఈ ప్రాతిపదిక ప్రకారం గ్రామీణ ప్రాంతాలలో 184 మిలియన్లు (మొత్తం గ్రామీణ జనాభాలో 51.8 శాతం) పట్టణ ప్రాంతాలలో 6 మిలియన్లు (పట్టణ జనాభాలో 7.6 శాతం) పేదరికం ఉంది. దేశం మొత్తం మీద 1960-61లో 190 మిలియన్లు (మొత్తం జనాభాలో 44 శాతం) పేదరికంలో ఉన్నట్లు తేలింది. 1967-68లో గ్రామీణ ప్రాంతాలలో 289 మిలియన్లు అంటే గ్రామీణ జనాభాలో 70 శాతం పేదరికంలో ఉన్నారు. ఓఝా అంచనాల ప్రకారం గ్రామీణ పేదరికం పెరిగింది.

### 16.6.2 దండేకర్, రథ్‌ల అంచనాలు

2250 కాలరీలనిచ్చే ఆహారాన్ని ప్రమాణంగా తలసరి వ్యయం ఎంత స్థాయిలో ఉంటే ఈ కనీస ప్రమాణంలో ఆహార అవసరాలు తీరుతాయనే విషయాన్ని వీరు పరిశీలించారు. వీరి అంచనా ప్రకారం 1960-61లో గ్రామీణ ప్రాంతాలలో తలసరి వ్యయం నెలకు రూ 13-15 (సంవత్సరానికి సుమారు రూ. 170) ఉండాలి. ఈ లెక్క ప్రకారం గ్రామీణ ప్రజలలో 33 శాతం వరకు కనీస ప్రమాణంలో కాలసిన ఆహారాన్ని పొందలేకపోతున్నారు. పట్టణ ప్రాంతపు ప్రజల ఆహారధాన్యాల వినియోగం 490 (గ్రాముల స్థాయిలో ఉండాలంటే వారి తలసరి వినియోగ వ్యయం నెలకు రూ. 21-24 (అంటే సంవత్సరానికి సుమారు రూ 270) ఉండాల్సి ఉంటుంది. ఈ ప్రమాణంలో వినియోగ వ్యయం చేయలేనివారు 1960-61లో పట్టణ ప్రజలలో 4.90 శాతం ఉన్నట్లు అంచనా వేశారు. 1968-69 ధరలలో గ్రామీణ, పట్టణ జనాభాలకు వరసగా రూ. 324, రూ. 486 కనీస తలసరి వార్షిక ఆదాయంగా నిర్ణయించారు. దీని ప్రకారం 1968-69లో గ్రామీణ ప్రాంతాలలో 40 శాతం, పట్టణ ప్రాంతాలలో 50 శాతం



BRAOU

పేదరికంలో ఉన్నట్లు 1960-61 నుంచి 1968-69 మధ్యలో పేదరికంలో ఉన్నవారి శాతం మారలేదని తెలిపారు.

### 16.6.3 మినహాస్ గ్రామీణ పేదరికపు అంచనాలు

1956-57 నుంచి 1967-68 వరకు మనదేశంలో గ్రామీణ పేదరికం ఏ విధంగా ఉందనే విషయాన్ని బి.యస్. మినహాస్ అంచనా వేశారు. ఈయన తన అంచనాలను రెండు వేర్వేరు పేదరికపు రేఖల ద్వారా చూపాడు. దానిలో మొదటిది ప్రణాళికా సంఘం నియమించిన ప్రత్యేక అధ్యయన బృందం సూచించిన 1960-61 ధరలలో సంవత్సరానికి రూ. 240 తలసరి వినియోగ వ్యయం ఆధారంగా రెండోది 1960-61 ధరలలోనే తలసరి సాలుసరి రూ. 200 వినియోగవ్యయ ఆధారంగా నిర్ణయించినది. 1960-61 ధరలలో ప్రణాళికా సంఘ ప్రత్యేక అధ్యయన సంఘం సూచించినట్లుగా సంవత్సరానికి రూ. 240ను కనీస స్థాయి తలసరి వ్యయంగా తీసుకుంటే పేదరికంలో ఉన్న జనాభా శాతం 1956-57లో 65.0గా ఉన్నదల్లా మధ్యలో కొన్ని మార్పులకులోనయి 1967-68 నాటికి 50.6గా మారింది. అయితే పేదరికంలో ఉన్నవారి సంఖ్య మాత్రం 215 మిలియన్ల నుంచి 210 మిలియన్లకు తగ్గింది. ఈ పేదరికంలో ఉన్నవారి శాతం మరియు సంఖ్య 1956-57 నుంచి 1967-68 మధ్యకాలంలో కొన్ని సాధారణంగా ఉన్న సంవత్సరాలలో తక్కువగాను, కరువు పరిస్థితులు ఉన్న సంవత్సరాలలో ఎక్కువగాను ఉన్నట్లు మినహాస్ పేర్కొన్నాడు. 1960-61 ధరలలో సంవత్సరానికి తలసరి వినియోగ వ్యయం రూ. 200ని ఆధారం చేసుకుని చూస్తే పేదరికంలో ఉన్నవారి శాతం 52.4 నుంచి 37.1కి తగ్గింది. వారి సంఖ్య కూడా 173 మిలియన్ల నుంచి 154 మిలియన్లకు తగ్గింది.

### 16.6.4 బర్ధన్ గ్రామీణ పేదరికపు అంచనాలు

1960-61 నుంచి 1968-69 సంవత్సరాలకు సంబంధించి గ్రామీణ పేదరికాన్ని పి.కె. బర్ధన్ అధ్యయనం చేశారు. 1960-61 ధరలలో నెలకు రూ. 15 కనీస వ్యయంగా నిర్ణయించారు. బర్ధన్ అంచనాల ప్రకారం గ్రామీణ పేదరికం 1960-61లో 38 శాతం, 1964-65లో 45 శాతం, 1967-68లో 53కి, 1968-69లో 54కి పెరిగింది.

### 16.6.5 మాంటెక్ అహ్లూవాలియా అంచనాలు

ఈయన 1956-57 నుంచి 1973-74 వరకు గ్రామీణ ప్రాంతాలలోని పేదరికాన్ని అంచనా వేశాడు. 1960-61 ధరలలో నెలకు రూ. 15 తలసరి వ్యయాన్ని దారిద్ర్య రేఖగా గుర్తించి మిగిలిన సంవత్సరాలలోని వ్యయాలను వ్యవసాయ కార్మికుల వినియోగధరల సూచిక ఆధారంగా 1960-61 ధరలలోకి నెలకు తలసరి రూ. 15కు సమానమయ్యేటట్లు సవరించి వివిధ సంవత్సరాలలో పేదరికంలో ఉన్నవారిని అంచనా వేశాడు. 1956-57లో గ్రామీణ ప్రాంతాలలో దారిద్ర్యరేఖ కింద ఉన్న జనాభా 181 మిలియన్లు, అంటే మొత్తం గ్రామీణ జనాభాలో 54.1 శాతంగా ఉన్నది. ఈ జనాభా 1960-61కి 141 మిలియన్లు అంటే 38.9 శాతానికి, 1967-68లో 235 మిలియన్లు అంటే 56.5 శాతానికి 1973-74 సంవత్సరానికి 241 మిలియన్లకు అంటే 46.1 శాతానికి మారింది. మొత్తం మీద దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న జనాభా శాతం కొంత తగ్గినట్లు ఉన్నా,వారి సంఖ్య మాత్రం పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తి ఎక్కువగా ఉన్న సంవత్సరాలలో పేదరిక ప్రభావం తక్కువగా ఉందని, కరువు పరిస్థితులున్నప్పుడు పేదరికం ఎక్కువగా ఉందని అహ్లూవాలియా తెలియచేశారు.

### 16.6.6 ఏడో ఆర్థిక సంఘం పేదరికపు అంచనాలు

ఏడో ఫైనాన్స్ కమీషన్‌వారు ఇప్పటివరకు అనుసరిస్తున్న దారిద్ర్యరేఖను మరింత సమగ్రంగా రూపొందించాలని నిర్ణయించారు. దానికనుగుణంగా ఇప్పటివరకు ప్రాతిపదికగా తీసుకుంటున్న కుటుంబ వినియోగానికి ప్రభుత్వం వ్యయంవల్ల సమకూరే ప్రయోజనాలను జోడించి "హెచ్చించిన దారిద్ర్యరేఖ (Augmented poverty line) ను నిర్ణయించారు. దీనిలో భాగంగా 1970-71లో రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం (2) నీటి సరఫరా,

B R A O U

పరిశుభ్రత (3) విద్య (4) పోలీసు, జైళ్ళు, కోర్టుల పాలనా అంగాలు (5) రోడ్లు, సాంఘిక సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకున్నారు. ఈ రకంగా సవరించి తయారుచేసిన సమగ్రమైన దారిద్ర్యరేఖను "హెచ్చించిన దారిద్ర్యరేఖ" (Augmented poverty line) అని అన్నాడు. ఈ అంచనాల ప్రకారం 1970-71లో 277 మిలియన్ ప్రజలు హెచ్చించిన దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నట్లు అంచనావేశారు. దీనిలో 225 మిలియన్ల గ్రామీణ ప్రాంతాలలో ఉండగా 52 మిలియన్లమంది పట్టణ ప్రాంతాలలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్లు అంచనా వేశారు. ఏడో ఆర్థిక సంఘం అంచనాల ప్రకారం దిగువ విషయాలు స్పష్టమయ్యాయి.

1. ఇంతవరకు వేసిన అంచనాలకు భిన్నంగా హెచ్చించిన దారిద్ర్యరేఖకు దిగువన జీవించేవారి శాతం 52 ఉంది.

2. దీనిలో పట్టణాలలోను, పల్లె ప్రాంతాలలోను దారిద్ర్యరేఖకు దిగువన జీవించేవారి నిష్పత్తి యించుమించు ఒకే రకంగా ఉంది.

**16.6.7 ప్రపంచబాంకు అంచనాలు**

ఇండియా, పావర్టీ, ఎంప్లాయిమెంట్ అండ్ సోషల్ సర్వీసెస్ (1989) అనే అధ్యయనంలో ప్రపంచబాంకు సయితం ప్రణాళికా సంఘం అనుసరించిన పద్ధతినే అనుసరించింది. కనీస కాలరీల ప్రమాణాన్ని తీసుకొని దారిద్ర్యరేఖను నిర్ణయించటం జరిగింది. 1973-74 సంవత్సరాలకు గ్రామీణ ప్రాంతాలకు రూ. 49.1 పట్టణ ప్రాంతాలకు రూ 56.6 తలసరి నెలసరి వినియోగ వ్యయాన్ని పేదరికపు గీతగా ప్రణాళికా సంఘంవారు నిర్ణయించారు. నేషనల్ శాంపిల్ సర్వేవారు, ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్‌వారు అభివృద్ధిపరిచిన డిఫ్లేటర్ సీరీస్‌ని ఉపయోగించి ప్రత్యామ్నాయ పద్ధతి నుపయోగించి ప్రపంచ బాంకు పేదరికపు గీతను నిర్ణయించారు. వీరి అంచనా ప్రకారం ప్రస్తుత ధరలలో 1977-78కుగాను గ్రామీణ ప్రాంతాలకు 55.2 రూపాయలు, పట్టణ ప్రాంతాలకు రూ. 68.6; 1983వ సంవత్సరానికి గ్రామీణ ప్రాంతాలకు రూ. 89.0 పట్టణ ప్రాంతాలకు రూ. 112.2గా నిర్ణయించారు. ఈ ప్రాతిపదికన 1970, 1983, 1988 సంవత్సరాలకు వీరు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారిని అంచనావేశారు. వీరి అంచనాలను పట్టిక 16.1లో చూడవచ్చు.

పట్టిక-16.1 : భారతదేశంలో దారిద్ర్యరేఖకు దిగువ వున్న జనాభా

ప్రపంచబాంకు అంచనాలనుబట్టి దిగువ విషయాలు వెల్లడవుతున్నాయి.

| | | సంఖ్య (మిలియన్లలో) | | | దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారు (శాతంలో) | | |
|---|---|---|---|---|---|---|---|
| | | 1970 | 1983 | 1988 | 1970 | 1983 | 1988 |
| పేదరికపు గీతకు దిగువన ఉన్నవారు | | | | | | | |
| | గ్రామీణ | 236.8 | 252.1 | 252.2 | 53.0 | 44.9 | 41.7 |
| | పట్టణ | 50.5 | 64.7 | 70.1 | 45.5 | 36.4 | 33.6 |
| | మొత్తం | 287.3 | 311.7 | 322.3 | 52.4 | 42.5 | 39.6 |
| తీవ్రమైన దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారు | | | | | | | |
| | గ్రామీణ | 134.6 | 128.1 | 123.6 | 30.1 | 22.8 | 20.4 |
| | పట్టణ | 28.4 | 31.5 | 32.9 | 25.6 | 17.7 | 15.8 |
| | మొత్తం | 163.0 | 159.6 | 156.5 | 29.8 | 21.8 | 19.2 |
| మొత్తం జనాభా | | 547.6 | 733.2 | 813.7 | 100.0 | 100.0 | 100.0 |

1. 1970లో 237 మిలియన్లు ఉన్న గ్రామీణ పేదవారి సంఖ్య 1983 నాటికి 252 మిలియన్లకు పెరిగినా సాపేక్షికంగా చూస్తే తరుగుదల కనిపిస్తున్నది. అదే విధంగా గ్రామాల్లో దారిద్ర్యరేఖకు దిగువ జీవించేవారి శాతం 1970లో 53 ఉండగా అది 1983 నాటికి 45 శాతానికి, 1988 నాటికి 42 శాతానికి తగ్గింది.

2. పట్టణాల్లో దారిద్ర్యరేఖకు దిగువన జీవించేవారి శాతం కూడా 1970లో 45.5 ఉండగా అది 1983 నాటికి 36.4 శాతం, 1988 నాటికి 33.6 శాతానికి తగ్గింది.

3. గ్రామీణ ప్రాంతాల్లో దారిద్ర్యరేఖకు దిగువన జీవించేవారి సంఖ్య 1983-88 మధ్య యించుమించుగా 2.52 మిలియన్ల వద్ద నిలకడగా ఉండగా, అదే పట్టణ ప్రాంతాలకు 1970లో 50.7 మిలియన్లు 1983లో 64.7 మిలియన్లు, 1988 నాటికి 70.1 మిలియన్లకు పెరిగింది.

4. మొత్తం మీద దారిద్ర్యరేఖకు దిగువన జీవించేవారి సంఖ్య 1970లో 52.4 శాతం ఉండగా 1983 నాటికి అది 42.5 శాతానికి, 1988 నాటికి 39.6 శాతానికి తగ్గింది. అయితే సంఖ్యాపరంగా చూస్తే 1970లో 287 మిలియన్లుండగా 1983 నాటికి 312 మిలియన్లు, 1988 నాటికి 322 మిలియన్లకు పెరిగింది.

5. అతి పేదరికం (Ultra Poor) ఉన్నవారి శాతం 1970లో 30 శాతం ఉండగా అది 1983 నాటికి 22 శాతం 1988 నాటికి 19 శాతానికి తగ్గింది. ఈ నిష్పత్తి గ్రామీణ ప్రాంతాల్లో 30 శాతం నుంచి 20 శాతానికి తగ్గగా పట్టణ ప్రాంతాలలో ఈ నిష్పత్తి 1970-1988 మధ్య 26 శాతం నుంచి 16 శాతానికి తగ్గింది. మొత్తం గ్రామీణ పేదవారిలో షెడ్యూల్ కులాలు, తెగలవారు మూడో వంతు ఉన్నారు.

పేదరికపు అంచనాలను పరిశీలిస్తే పేదరికంలో పై వర్గాలలో ఉన్నవారికి అందిన ప్రయోజనాలు అట్టడుగున ఉన్న వర్గాలవారికి అందలేదని స్పష్టమవుతుంది.

## 16.7 దారిద్ర్యరేఖ - దారిద్య్రపు అంతరం : అధ్యయనాలు (Study on Poverty Line and Poverty Gap)

గౌరవ్‌దత్తా, మార్టిన్ రవాలియాన్ అనేవారు దారిద్ర్య రేఖతోపాటు దారిద్ర్య అంతరం అనే భావనను రూపొందించారు. వీరు కూడా తమ అధ్యయనానికి రూ. 89ని దారిద్ర్యరేఖగా తీసుకొన్నారు. దారిద్ర్యరేఖకు ఎంత దూరంలో ఉన్నారనే అంశాన్ని సగటు వినియోగ వ్యయ ఆధారంగా ప్రతి రాష్ట్రంలో ఉన్న పేదవారిని లెక్కించి మొత్తం దేశంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారిలో వీరి శాతమెంతో లెక్కించారు. వీరి అధ్యయనం ప్రకారం 43.9 శాతం జనాభా దారిద్ర్యరేఖకు దిగువన 1983లో ఉన్నట్లు, గ్రామీణ ప్రాంతాలలో వీరి శాతం 45 పట్టణ ప్రాంతాలలో అది 40 శాతం ఉన్నట్లు అంచనా వేశారు. వీరి అధ్యయనం ప్రకారం గ్రామాల్లో దారిద్ర్యపు అంతరం పట్టణాలతో పోల్చినపుడు ఎక్కువగా ఉంది. దీనినిబట్టి మనకు అర్థమవుతున్నదేమంటే దారిద్ర్య నిర్మూలన పథకాలు పేద ప్రజలకు అందేలా రూపొందించాలి.

## 16.8 భారతదేశంలో దారిద్ర్యభారపు అంచనాలు (Study of Incidence of Poverty in India)

బి.యస్. మినహాస్, యల్.ఆర్.జైన్, యస్.డి. టెండుల్కర్ భారతదేశంలో 1970-71 నుంచి 1987-88 వరకు ఉన్న దారిద్ర్యపు భారాన్ని అంచనావేశారు. అవసరమైన మార్పులు చేర్పుల సాయంతో నేషనల్ శాంపిల్ సర్వేవారి అంచనాలనుపయోగించుకొని వారు గ్రామీణ, పట్టణ ప్రాంతాల దారిద్ర్యభారాన్ని అంచనా వేశారు. 20 రాష్ట్రాలకు సంబంధించిన వివరాలను పైన సూచించిన రీతిలో అధ్యయనం చేసే పేదవారికి సంబంధించి అఖిల

భారతస్థాయిలో పేదల తలల నిష్పత్తిని, అంతర్ రాష్ట్రాల మధ్యగల తేడాలను లెక్కించటం జరిగింది. వారి అధ్యయనంలో కింది అంశాలు వెల్లడయ్యాయి.

(i) దారిద్ర్యభారం గ్రామీణ భారతదేశంలో 1970-71లో 58.8 శాతం ఉండగా అది 1983 నాటికి 50.8 శాతానికి, 1987-88 నాటికి 48.7 శాతానికి తగ్గింది. అదే కాలంలో పట్టణ ప్రాంతాలలో 1970-71లో 46.2 శాతం ఉండగా 1983 నాటికది 39.7 శాతానికి, 1987-88 నాటికి 37.8 శాతానికి తగ్గింది. మొత్తం భారతదేశానికి తీసుకుంటే దారిద్ర్యభారం 1970-71లో 56.3 శాతం ఉండగా అది 1983 నాటికి 48.1 శాతానికి, 1987-88 నాటికది 45.9 శాతానికి తగ్గింది. ప్రణాళికా సంఘంవారు పేదరికం తగ్గిందంటూ ఇచ్చిన వివరాలను వారు తీవ్రంగా విమర్శించారు. నిజానికి ప్రణాళికా సంఘంవారు పేర్కొనట్లుగా 1983 నుంచి 1987-88 మధ్య దారిద్ర్య భారం తగ్గలేదు. అది చాలా కొద్ది మొత్తంలోనే తగ్గింది. నిజానికి 1987-88లో అఖిలభారతస్థాయిలో గ్రామీణ ప్రాంతాలలో 44.8 శాతం, పట్టణ ప్రాంతాలకు 36.5 శాతం ఉంది అంతేకాని ప్రణాళికా సంఘం పేర్కొన్నట్లుగా 32.7, 19.4 శాతం మాత్రం కాదు. మొత్తం భారతదేశానికి తీసుకున్నట్లయితే 1987-88లో అది 42.7 శాతం ఉంది కాని ప్రణాళికా సంఘం పేర్కొన్నట్లుగా 29.2 శాతం మాత్రం కాదు.

(ii) 1970-71లో గ్రామీణ పేదలు 258 మిలియన్లుండగా వారి సంఖ్య 1987-88 నాటికి 284 మిలియన్లకు పెరిగింది. అదే కాలంలో పట్టణ పేదల సంఖ్య 50 మిలియన్ల నుంచి 77 మిలియన్లకు పెరిగింది. మొత్తం భారతదేశంలో పైన పేర్కొన్న కాలంలో పేదల సంఖ్య 308 మిలియన్ల నుంచి 361 మిలియన్లకు పెరిగింది.

(iii) 1971 నుంచి భారతదేశంలో జనాభా 2.2 శాతం పెరుగుతుండగా 1970-71, 1987-88 మధ్య పేదల సంఖ్య సంవత్సరానికి సగటున 0.9 శాతం చొప్పున పెరిగింది. దీనినిబట్టి అభివృద్ధి పేదరిక నిర్మూలన కార్యక్రమాలు అనుకున్న దిశలో జనాభారేటుని, దారిద్ర్యాన్ని తగ్గించటంలో కొంత ఆరోగ్యవంతమైన ప్రభావాన్ని చూపాయనటంలో సందేహం లేదు.

iv) తలల లెక్కింపు ప్రాతిపదికన రాష్ట్రాలను రెండు వర్గాలుగా విభజించటం జరిగింది. మొదటి వర్గంలో అఖిల భారత స్థాయికంటె పేదరికపు నిష్పత్తి ఎక్కువ ఉన్నవి కాగా రెండో వర్గంలో అఖిలభారత స్థాయికంటె తక్కువ పేదరికం ఉన్నవి ఉన్నాయి. 1987 - 88 లో మొదటి వర్గంలో చేరిన రాష్ట్రాలేవంటే బీహార్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, అస్సాం, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, కర్నాటక రెండో వర్గంలో పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్ము కాశ్మీర్, మణిపూర్, రాజస్థాన్, త్రిపుర, ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలున్నాయి. పేదరికపు నిష్పత్తులను పరిశీలించినపుడు రాష్ట్రాలలో తీవ్రమైన వ్యత్యాసాలు కనిపిస్తాయి. 1987-88లో బీహార్‌లో దారిద్ర్య నిష్పత్తి 65 శాతం కాగా పంజాబ్‌లో 18 శాతం మాత్రమే ఉంది. మణిపూర్ అతిచిన్న రాష్ట్రం అయిననప్పటికీ 17 శాతం పేదరికపు నిష్పత్తిని కలిగి ఉంది.

## 16.9 పేదరికం - అసమానతలు - అంతర్జాతీయ పోలికలు

ప్రపంచబాంకు, ససెక్స్ యూనివర్శిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ స్టడీస్ వారు సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనంలో అసమానతలను మూడు కేటగరీలుగా వర్గీకరించారు. దీనిలో మొదటిది అత్యధిక అసమానతలు, రెండోది మాదిరి అసమానతలు, మూడోది తక్కువ అసమానతలు. అసమానతలను పరిశీలించటానికి

వీరు అట్టడుగు 40 శాతం ఆదాయ వర్గాల వారిని, మధ్య 40 శాతం, అగ్రభాగాన ఉన్న 20 శాతం గృహసముదాయాలవారని ఎంపికచేసుకున్నారు. అట్టడుగు 40 శాతం జనాభా ఆదాయ వాటా ప్రాతిపదికగా అసమానతల తీవ్రతను వీరు ఈ విధంగా లెక్కకట్టారు.

జాతీయదాయంలో అట్టడుగు 40 శాతం జనాభా వాటా ప్రాతిపదికగా

| | |
|---|---|
| అత్యధిక అసమానతలు | 12 శాతం కంటె తక్కువ |
| మాదిరి అసమానతలు | 12 17 శాతం మధ్య |
| అల్ప అసమానతలు | 17 శాతం మరియు ఆ పైన |

66 దేశాల ఆదాయాలను పరిశీలించిన తరవాత ఈ అధ్యయనంలో కింది అంశాలను గుర్తించారు.

ఆదాయలు పరిశీలించినపుడు సోషలిస్టు దేశాలలో ఆదాయాల్లో సమానతలు ఎక్కువగా ఉన్నాయి. కనిపించే కొద్ది అసమానతలైనా వివిధ రంగాలు, నైపుణ్య వర్గాల వారికి వేతనాల్లో వ్యత్యాసం మూలంగానే సంభవిస్తున్నాయి. ఈ దేశాల్లో ఆదాయ అసమానతలను నిర్మూలించే నిర్మాణాత్మకమైన చర్యలు పటిష్టంగా ఉండటాన ఈ దేశాల్లో మొత్తం ఆదాయంలో 25 శాతం అట్టడుగు 40 శాతం వారు అనుభవించగలుగుతున్నారు.

ఇక అభివృద్ధి చెందిన దేశాల విషయానికొస్తే తక్కువ, ఒక మోస్తరు అసమానతలు ఇంచుమించుగా సమానంగా ఉన్నాయి. అయితే అట్టడుగు 40 శాతం వారు మొత్తం ఆదాయంలో 16 శాతం మాత్రమే అనుభవిస్తున్నారు అంటే ఇది సోషలిస్టు దేశాలతో పోల్చినపుడు తక్కువయినా అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోల్చినపుడు ఎక్కువే అని చెప్పవచ్చు. చాలా అభివృద్ధి చెందుతున్న దేశాలలో అట్టడుగు 40 శాతం జనాభా మొత్తం ఆదాయంలో 9 శాతం మాత్రమే పొందగలుగుతున్నారు.

పై అధ్యయనం ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాలలో పేదరికానికి గల ముఖ్య కారణం తలసరి ఆదాయాలు తక్కువగా ఉండటమే. నిరపేక్షితమైన పేదరికానికి గల మరో ముఖ్య కారణం ఆదాయ పంపిణీలోని అసమానతలు. ఉదాహరణకు ఈక్వెడార్, శ్రీలంక దేశాల్లో మూడింట ఒక వంతు జనాభా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారు (50 అమెరికన్ డాలర్ల ప్రాతిపదికన) అయితే ఇక్కడ గమనించాల్సిన అంశమేమంటే ఈక్వెడార్‌లో తలసరి ఆదాయం శ్రీలంకతో పోల్చినపుడు మూడు రెట్లు ఎక్కువ. అంటే దీనిని బట్టి అర్థమయ్యే దేమిటంటే అధిక తలసరి ఆదాయం ఉన్నా అత్యధిక అసమానతలుంటాయనేది. దీనినిబట్టి ఈ అధ్యయనం సారాంశంలో "ఆదాయాలను పెంచేందుకు ఉపయోగపడే అభివృద్ధి వ్యూహాలు పేదరికాన్ని పరిష్కరించటంలో పనిచేయకపోవచ్చు. అదే ఎప్పుడయితే ఆదాయపంపిణీలలో అసమానతలు ఎక్కువగా ఉంటే అక్కడ ఇవి ఉపయోగపడవు"

ఈ అధ్యయనంలో మరో ముఖ్య అంశం ఏమిటంటే పేదలు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లోనే స్థిరపడ్డారు పైగా వ్యవసాయం, దాని అనుబంధ వృత్తుల్లోనే నిమగ్నమై ఉన్నా వీరిలో మూడింట రెండు వంతుల మందికి వ్యవసాయమే జీవనాధారం. వీరిలో అత్యధికులు సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులు. గ్రామీణాభివృద్ధికి కేటాయించిన వనరులలో అత్యధిక భాగం గ్రామీణ ప్రాంతాలలోని ధనిక వర్గాల పరమయ్యాయి. కాబట్టి అభివృద్ధి ప్రక్రియతోపాటు నిర్మాణాత్మక మార్పులను చేపట్టి అభివృద్ధి ఫలాలను అభిలషించిన వర్గాలకు మళ్ళేలా చేయకపోతే తిరిగి యివి ధనిక వర్గాలకే చిక్కే ప్రమాదం ఎక్కువగా ఉంది.

BRAOU

## 16.10 పేదరిక నిర్మూలన - వ్యూహాలు - విధానాలు

అభివృద్ధితో పాటు సాంఘిక న్యాయాన్ని సాధించటానికి మన దేశంలో పంచవర్ష ప్రణాళికలలో అనేక వ్యూహాలు, విధాలను రూపొందించటం జరిగింది. ఇవి కాకుండా భూసంస్కరణలు, యం.ఆర్.టి.పి. చట్టం మొదలైన వాటిద్వారా పేద - ధనిక వర్గాల మధ్య అంతరాలను తగ్గించి గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజల ఆదాయాలలో కల వ్యత్యాసాలను తగ్గించేందుకు అనేక చర్యలను చేపట్టడం జరిగింది.

### 16.10.1 పంచవర్ష ప్రణాళికలు - పేదరిక నిర్మూలన

మొదటి మూడు పంచవర్ష ప్రణాళికలలో పేదరిక నిర్మూలనకు, ఆదాయ పంపిణీలో అసమానతలను తొలగించేందుకు తగినంత శ్రద్ధ చూపలేదు. మొదటి ప్రణాళికలో దేశ విభజన మూలంగా ఏర్పడిన శరణార్థుల సమస్య, ఆహార సమస్య నివారణ, ధరల పెరుగుదల నివారణకు ప్రాధాన్యమిచ్చారు. మొదటి ప్రణాళికలో అనుకున్న లక్ష్యాలనధిగమించటంతో వ్యవసాయ రంగానికి తక్కువ ప్రాధాన్యతనిచ్చి భారీ, కీలక పరిశ్రమలను ప్రోత్సహించాలనుకున్నారు. తదనగుణంగా రెండో ప్రణాళికలో భారీ ఎత్తున పారిశ్రామికీకరణను చేపట్టి భారీ మరియు మౌలిక పరిశ్రమలను అభివృద్ధి చేయ సంకల్పించారు. రెండో ప్రణాళికాంతానికి భారతదేశం "టేకాఫ్" (Take-off) దశకు చేరుకుందని, మొదటి రెండో పంచవర్ష ప్రణాళికలు అవసరమైన వ్యవస్థాగత ప్రాతిపదికలను శీఘ్ర ఆర్థికాభివృద్ధికి ఏర్పాటుచేశాయని మన ప్రణాళికా వేత్తలు భావించారు. ఫలితంగా మూడో ప్రణాళికను స్వావలంబనదిశలో నడిపే లక్ష్యంతో అమలుచేశారు. ఈ ప్రణాళికలో వ్యవసాయనికి అత్యధిక ప్రాధాన్యమిచ్చారు. దీనికి గల ముఖ్య కారణం రెండో ప్రణాళికలో వ్యవసాయ రంగంలో ఆశించిన లక్ష్యాలను చేరకపోవటమే. ఈ ప్రణాళికలో మౌలిక పరిశ్రమల అభివృద్ధికి కూడా తగిన ప్రాధాన్యమిచ్చారు. కానీ తరవాత జరిగిన దురదృష్టకర సంఘటనల మూలంగా అంటే 1962లో చైనాతో యుద్ధం 1965లో పాకిస్తాన్‌తో యుద్ధం మూలంగా అభివృద్ధికి కేటాయించిన వనరులు శిక్షణకు ఖర్చుపెట్టటం జరిగింది. ఫలితంగా ప్రణాళికా విరామాన్ని (1966-69) ప్రకటించాల్సివచ్చింది. ఈ కాలంలో మూడు వార్షిక ప్రణాళికలను ప్రవేశ పెట్టడం జరిగింది. మొట్టమొదటి సారిగా నాలుగో పంచవర్ష ప్రణాళికలో పేదరిక నిర్మూలనను ప్రణాళికా లక్ష్యంగా ఎంచుకోవటం జరిగింది. "స్థిరత్వంతో కూడిన వృద్ధి", "స్వావలంబన" - ఈ రెండింటిని ఈ ప్రణాళిక ప్రధాన లక్ష్యాలుగా నిర్ణయించారు. జాతీయాదాయంలో సాలుసరి 5.5 శాతం పెరుగుదల లక్ష్యంగా నిర్ణయించి బలహీనవర్గాల వారికి కనీస అవసరాలను సమకూర్చాలని సంకల్పించారు. తర్వాత దీనినే "గరీబీహటావో" గా మార్చారు. ఐదో ప్రణాళిక మొదలయ్యే నాటికి దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుని ఉంది. దీనికి ముఖ్య కారణం తీవ్రమైన ద్రవ్యోల్బణ ఒత్తిడులు. సెప్టెంబర్ 1973 నుంచి ఆయిల్ ధరలు పెరగటంతో పై పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ ప్రణాళికలోను "సాంఘిక న్యాయంతో కూడిన వృద్ధి" "గరీబీ హటావో" నినాదాలు కొనసాగించారు. ఐదో ప్రణాళిక ఖరారయ్యేటప్పటికి అధిక వృద్ధిరేటు, ఆదాయ పంపిణీ సక్రమంగా జరగటం, దేశీయ పొదుపు వనరులను గణనీయంగా పెంచటంద్వారా పేదరికాన్ని నిర్మూలించి స్వయం పోషకత్వాన్ని సాధించవచ్చని నిర్ణయించారు. ఆరో ప్రణాళికలో పేదరికం మీద ప్రత్యక్ష యుద్ధానికి దిగారు. ఈ ప్రణాళికలో, ప్రణాళికల్లో భాగంగా పేదరిక నిర్మూలన కార్యక్రమాలను చేపట్టి వనరులను నేరుగా వీటికి కేటాయించి పేదరికాన్ని నిర్మూలించటమే లక్ష్యంగా పెట్టుకున్నారు.

BRAOU

### 16.10.2 ఆరో ప్రణాళిక - పేదరిక నిర్మూలన

1980-85 కాలానికి ప్రకటించిన ఆరో ప్రణాళికలో పేదరికాన్ని నిర్మూలించటానికి ఆర్థికవృద్ధి సాధించట మొక్కటే సరిపోదనే విషయాన్ని గుర్తించారు. జనబాహుళ్యానికి అవసరమైన వినియోగ వస్తువుల ఉత్పత్తి చేపట్టి

శ్రమ సాంద్రమైన కుటీర, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించాలని నిర్ణయించారు. దీనికి తోడు పేద వర్గాలకు ప్రభుత్వ విధానాల ఫలితాలందేలా సంస్థాగతమార్పులను ప్రతిపాదించారు. అభివృద్ధి ప్రక్రియద్వారా ఈ ప్రణాళికలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న జనాభాను 48.4 శాత నుండి 38.9 శాతానికి తగ్గించాలని సంకల్పించారు. గ్రామీణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలనకు రెండు ప్రత్యేక కార్యక్రమాలను ప్రారంభించారు. మొదటిది సమగ్ర గ్రామీణభివృద్ధి పథకం. దీనిద్వారా అతి పేదవారి ఆదాయాలను పెంచి గ్రామీణ ప్రాంతాలలో శాశ్వత ఆస్తులను నెలకొల్ప సంకల్పించారు. రెండోది జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం. దీనిద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పనుల్లేని రోజుల్లో అభివృద్ధి పనులను చేపట్టి గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించటానికి నిర్ణయించారు. సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం కింద వ్యక్తిగత అప్రోచ్‌కు బదులు "గృహాల" వారీ అప్రోచ్‌ను చేపట్టాలని నిర్ణయించారు. పేదల్లో అతి పేదకుటుంబాల వారికి ఈ పథకంకింద అత్యధిక ప్రాధాన్యం కల్పిస్తారు. మొదట ఈ అతి పేద కుటుంబ వర్గాలను గుర్తించి తరవాత వీరి అభ్యున్నతికి ఉపయోగపడేలా ఇంట్లోని అందరు సభ్యులకు పనికల్పించేలా ముఖ్యంగా మహిళలను దృష్టిలో ఉంచుకొని కార్యకలాపాలను నిర్వర్తిస్తారు. దీనికి తోడు ఐదో ప్రణాళికలో ప్రారంభించిన కనీసావసరాలకార్యక్రమాన్ని ఈ ప్రణాళికలోను కొనసాగించాలని నిర్ణయించారు. సంకల్పించిన పథకాలన్నింటిద్వారా ఈ ప్రణాళికద్వారా 1984 - 85 నాటికి అంటే ప్రణాళికాంతానికి దారిద్ర్య రేఖకు దిగువన ఉండే జనాభాను దేశం మొత్తం మీద 30 శాతానికి తగ్గించగలమని అంచనా వేశారు.

### 16.10.3 ఏడో ప్రణాళిక - పేదరికం

పేదరిక నిర్మూలన కార్యక్రమాలను సమీక్షిస్తూ ఏడో ప్రణాళిక ఇలా అభిప్రాయపడింది "ఆర్థికాభివృద్ధి, దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాలు చెప్పుకోతగిన ప్రగతి సాధించాయి. దారిద్ర్యంపై తగిన ప్రభావాన్ని చూపాయి". నేషనల్ శాంపిల్ సర్వే 38వ రౌండ్ ప్రకారం 1977-78, 1984-85 మధ్య 34 మిలియన్ల ప్రజలు దారిద్ర్య రేఖ ఎగువకు వచ్చారు. ఏడో ప్రణాళికా కాలంలో 1984-85లో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభా 36.9 శాతాన్ని 1987-90 నాటికి 25.8 శాతానికి తగ్గించవచ్చని భావించారు. 1994-95 నాటికి ఈ సంఖ్యను 10 శాతానికి ఆ పైన 2000 సంవత్సరం నాటికి 5 శాతానికి తగ్గించవచ్చని అంచనా వేశారు. అయితే ఇది సాధ్యమయ్యే పని కాదని కనీసం అభివృద్ధి చెందిన దేశాలు సయితం దారిద్ర్య రేఖకు దిగువన ఉండే జనాభాను 5 శాతానికి తగ్గించలేక పోయాయని, 2000 సంవత్సరాల నాటికి భారత దేశం 5 శాతానికి తగ్గించటమనేది ఆలోచనా రహితంగా చేసిన అంచనా అని ఆర్థికవేత్తలు ఎద్దేవా చేశారు.

ఏమైనప్పటికీ, ముమ్మరంగా చేపట్టిన దారిద్ర్య నివారణ పథకాలు ఒకవైపు, వ్యవసాయరంగంలో ప్రగతిమరోవైపు (ముఖ్యంగా 1980 దశాబ్దపు తొలిసగం) దారిద్ర్య రేఖకు దిగువన ఉండే వారి సంఖ్యను తగ్గించగలిగింది. అయితే 1980-85 మధ్య అది 12 శాతానికి తగ్గిందని, 1985 - 90 మధ్య నాటికి మరో 4 శాతం తగ్గుతుందని వేసిన అంచనా మాత్రం అత్యాశ అని చెప్పక తప్పదు. ఎందుకంటే యింత వేగంగా పేదరికాన్ని నిర్మూలించటం సాధ్యమయ్యే పని కాదు.

### 16.10.4 సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం, గ్రామాల్లో పేదరిక నిర్మూలన

ముందే చెప్పినట్లుగా సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం అనేది ఆరో ప్రణాళికలో ప్రారంభించి తరవాత ప్రణాళికల్లో కూడా ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు. గ్రామాల్లో పేదరిక నిర్మూలనకిది మంచి ఫలితాలనిస్తున్న కారణంగా పేదరికంపై ప్రత్యక్ష దాడికి ముఖ్యంగా పేదవారికి ఉత్పాదక ఆస్తుల సృష్టికి, నైపుణ్యాలు కలవారికి

BRAOU

ఉపాధి కల్పించి వారిని దారిద్ర్య రేఖకు ఎగువకు తీసుకొని రావటం దీని లక్ష్యం. ఆరో ప్రణాళిక ముసాయిదాలో అన్ని కార్యక్రమాలను సమ్మిళితం చేసి అభివృద్ధి, పేదరిక నిర్మూలన ఉపాధి కల్పనల ద్వారా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారిని ఎగువకు తీసుకొని రావచ్చని భావించడమైంది. ముఖ్యంగా సన్నకారు, ఉపాంత రైతులు, వ్యవసాయ కార్మికులు గ్రామీణ చేతి పనులవారు మొదలైన వారికి మెరుగయిన జీవనం అందించే దిశలో ఈ లక్ష్యాలను ఏర్పాటు చేసుకున్నారు.

అక్టోబర్ 2, 1980న మన దేశంలోని 5011 బ్లాకులలో సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకాలను ప్రారంభించటం జరిగింది. ప్రతి బ్లాకులోను సంవత్సరానికి 6000 పేద కుటుంబాల చొప్పున మొత్తం ప్రణాళికా కాలంలో 15 మిలియన్ల పేద కుటుంబాలమ ఈ కార్యక్రమంకింద మేలు చేకూర్చాలని సంకల్పించారు. ప్రతి బ్లాకుకి 35 లక్షల రూపాయలు కేటాయించారు. వీటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమంగా భరిస్తాయి. ఈ పథకం కింద మూలధన వ్యయంలో చిన్న రైతులకు 25 శాతం, ఉపాంత రైతులకు 33.3 శాతం, వ్యవసాయ కార్మికులకు, గ్రామీణ చేతి పనివారలకు, గిరిజనులకు 50 శాతం సబ్సిడీగా ఇవ్వటం జరుగుతుంది. "అంత్యోదయ" కార్యక్రమాన్ని కొనసాగిస్తూ లబ్ధిదారుల ఎంపికకు ముందుగా పేదల్లో అతి పేద కుటుంబాలను, తరవాత మిగిలిన పేద కుటుంబాలను ప్రాధాన్య క్రమంలో ఎంపిక చేసుకుని ఉద్ధరించాలని నిర్ణయించారు.

నిజానికి ఆరో ప్రణాళికలో ఈ కార్యక్రమానికి కేటాయించింది రూ. 1500 కోట్లు అయినప్పటికీ మొత్తం మీద వ్యయం చేసింది రూ. 1661 కోట్లు. కాలపరిమితి రుణాల లక్ష్యం రూ. 3000 కోట్లు కాగా రూ. 3102 కోట్లు సమకూర్చటం జరిగింది. ఫలితంగా ముందు నిర్ణయించిన 15 మిలియన్లకు బదులుగా 16.56 మిలియన్ల మంది ప్రయోజనం పొందారు. ఏడో ప్రణాళికా కాలంలో రూ. 8668 కోట్లు అంటే కేంద్ర సహాయం రూ. 3316 కోట్లు కాగా కాలపరిమితి రుణాల సహాయం రూ. 5372 కోట్లు ఖర్చు చేసి 18.2 మిలియన్లకు లబ్ధి చేకూర్చటం జరిగింది. అయితే ఇక్కడ ముందు నిర్ణయించిన లక్ష్యం ప్రకారం 20 మిలియన్లకు లబ్ధి చేకూరలేదు. ఏనిమిదో ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలు (తర్వాత ఇవి వార్షిక ప్రణాళికలుగా మార్చారు) అంటే 1990 - 91, 1991-92లో ఈ కార్యక్రమం కింద మొత్తం రూ. 1999 కోట్ల రూ. 1920 కోట్లు ఖర్చు చేసి 29 లక్షలు 25 లక్షల మందికి లబ్ధి చేకూర్చాలని నిర్ణయించారు. అయితే సవరించిన ఎనిమిదో ప్రణాళిక (1992-97)లో గ్రామీణాభివృద్ధికై రూ. 34,425 కోట్లు కేటాయించటం జరిగింది.

B R A O U

సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకాన్ని ప్రవేశపెట్టినప్పటి నుంచి క్షుణ్ణంగా సమీక్షిస్తే మనకు అనేక అవకతవకలు కన్పిస్తాయి. ప్రభుత్వ నివేదికలు వెల్లడిస్తున్న సబ్సిడీలు, బ్యాంకు రుణాలు, దారిద్ర్య రేఖనిమించిన జనాభా వివరాలు మొదలైనవన్నీ దారిద్ర్య నిర్మూలనలో తక్కువ ప్రభావాన్ని చూపాయనటంలో అతిశయోక్తి లేదు. సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకాలపై నాబార్డ్ నిర్వహించిన సర్వేల ఆధారంగా నీలకంఠరాథ్ ఈ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. "అస్సాంలో 42 శాతం, హర్యానాలో 17.76 శాతం, పంజాబ్‌లో 35 శాతం, మధ్యప్రదేశ్‌లో 19 శాతం, మహారాష్ట్రలో 13 శాతం లబ్ధిదారులని చేసిన వర్గీకరణ తప్పు. సర్వేలో 11 శాతం తప్పు వర్గీకరణ తమిళనాడు, కర్ణాటక విషయంలోనూ, 7 శాతం ఆంధ్రప్రదేశ్, ఒక శాతం అంతకంటె తక్కువ ఒరిస్సా, బీహార్, ఉత్తర ప్రదేశ్‌లోను ఉన్నట్లు తేలింది. మొత్తం మీద పరిశీలిస్తే పేదవారని నిర్ధారించి లబ్ధిపొందినవారిలో 15 శాతం అసలు పేదవర్గాలకే చెందని వారవటం శోచనీయం. ప్రాంతీయ అధ్యయనాలలో సయితం ఇంచుమించుగా ఇవే ఫలితాలు కన్పించాయి. కేరళలో కుట్టికృష్ణన్ అంచనాల ప్రకారం లబ్ధి పొందిన వారిలో దాదాపు 80 శాతం ఈ కార్యక్రమంకింద సహాయం పొందటానికి అర్హులు కారు. గుజరాత్‌లో ఇందిరా హిరావే అధ్యయనంలో కూడా ఇటువంటి ఫలితమే కన్పించింది. లబ్ధి పొందిన కుటుంబాలలో 55 నుంచి 60 శాతం పేదవర్గాలకు చెందనివారే.

పైన పేర్కొన్న అధ్యయనాల దృష్ట్యా ప్రభుత్వం ఈ పథకం కింద దారిద్ర్యరేఖకు ఎగువకు ఈ కార్యక్రమం కింద ఉద్ధరించామని చెప్పుకుంటున్న సంఖ్యను కూడా ప్రశ్నించటం జరిగింది. అర్హత కలిగిన లబ్ధిదారులలో 47 శాతం దారిద్ర్య రేఖ నధిగమించారని నాబార్డ్ అధ్యయనంలో లెక్కించారు. ఈ విషయంపై వ్యాఖ్యానిస్తూ "ఈ అంచనాలు ప్రస్తుత ధరలకు సంబంధించినవి. 1979-80 ధరలకు ఈ అంచనాలను సవరించినట్లయితే అధ్యయన కాలంలో (1984) కేవలం 22 శాతం మాత్రమే దారిద్ర్య రేఖను అధిగమించినట్లు రుజువయిందని నీలకంఠ్‌రథ్ పేర్కొన్నారు. ఇంకా లబ్ధిదారులు ప్రతి సంవత్సరం చెల్లించే రుణాల వాయిదాలను వారి ఆదాయంనుంచి తగ్గిస్తే (సర్వేలో ఈ విధంగా చేయలేదు) దారిద్ర్య రేఖ నధిగమించిన వారి శాతం దాదాపు 10 శాతం మాత్రమే ఉండవచ్చు. ఆర్థిక వేత్తలు, సంస్థలు జరిపిన ప్రాంతీయ అధ్యయనాలలో సయితం ఇంచుమించుగా ఇవే ఫలితాలు కనిపించాయి.

ఈ విధంగా ప్రయోజనాలు ఆశించిన విధంగా పేదలకు అందకపోవటానికి గల కారణాలను పరిశీలిస్తే ఈ కార్యక్రమంలో ఉన్నలోపాలు కన్పిస్తాయి. ముఖ్యంగా లబ్ధిదారుల ఎంపిక సక్రమంగా జరగలేదు. ఈ పథకాన్ని సక్రమంగా సమర్ధవంతంగా అమలుచేయాలంటే, అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే, లోపాలను సరిదిద్ది, రుగ్మతలను సవరించి ప్రభుత్వ యంత్రాంగాన్ని తగిన విధంగా తయారుచేసి పథకాలను అమలు చేస్తే అనుకున్న లక్ష్యాలను చేరుకోవటం జరుగుతుంది."

## 16.11 ముగింపు

భారత దేశపు పంచవర్ష ప్రణాళికలను ముఖ్యంగా ఆరు, ఏడు ప్రణాళికలను విమర్శనాత్మకంగా పరిశీలిస్తే పేదరిక నిర్మూలన కార్యక్రమాల అమలులో - ముఖ్యంగా భౌతిక, ద్రవ్య లక్ష్యాలను పరిశీలించినపుడు - అందులోను ముఖ్యంగా వనరుల కేటాయింపు, లబ్ధిదారుల ప్రయోజనాలను పరిశీలించినపుడు ఇవి విజయవంత మైనట్లుగా వెల్లడవుతున్నది. అయితే పేదరికపు రేఖకు దిగువన ఉన్న వారిని ఎగువకు తీసుకొనిరావటంలో అనుకున్న లక్ష్యాలనధిగమించలేదని చెప్పవచ్చు. ఇలా జరగటానికి గల ముఖ్య కారణాలు అభివృద్ధితో పాటు జాతీయాదాయం పెరుగుదల, పురోగామి పన్నుల విధానాలు, ప్రభుత్వ వ్యయం ద్వారా వీరి స్థాయి పెరుగుతుందని ప్రణాళికా వేత్తలు భావించటమే. ఇదే విషయాన్ని ఐదో ప్రణాళిక ముసాయిదాలో పేర్కొనటం జరిగింది. "ముందు అమలు చేసిన ప్రణాళికలలో అనుసరించిన వ్యూహాల ద్వారా జాతీయాదాయంలో సత్వర పెరుగుదలను సాధించి తద్వారా ఎక్కువ ఉపాధి అవకాశాలను కల్పించి పేదల జీవన ప్రమాణ స్థాయిని పెంచవచ్చని ఆశించాం. అయితే ఆదాయ, పంపిణీలోని అసమానతలను తొలగించేందుకు పునః పంపిణీ విధానాలు పరిమితంగా అవలంబించటం జరిగింది. అయితే వృద్ధితో పాటు ఆదాయ అసమానతలను తొలగించినప్పుడే పేదరికంమీద దాడి విజయవంతం అవుతాయనే విషయాన్ని ప్రణాళికా వేత్తలు విస్మరించారు.

మరో ముఖ్య విషయమేమిటంటే ఈ దేశంలో కేంద్రంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా, ఉత్పత్తి పంపిణీ అనేవాటిని విడివిడిగా విడదీసి చూడటం జరిగింది. ఉత్పత్తి శక్తులు పంపిణీ విధానాన్ని నిర్ణయిస్తాయి. అందువల్ల ఈ రెండింటిని విడివిడిగా చూడటం సమంజసం కాదు. ఇవి రెండు పరస్పర పూరకాలు. ఆదాయ పంపిణీ విధానం, ఉత్పత్తి పంపిణీ విధానాన్ని నిర్ణయిస్తుంది. కాబట్టి ఆదాయ పంపిణీ విధానాలను సమూలంగా మార్చివేసి వేతన వస్తువుల ఉత్పత్తిని పెంచే లక్ష్యాలను రూపొందించుకోకుంటే పేదరికాన్ని నిర్మూలించటం కష్టం. కాబట్టి సత్వరమే గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఆస్తుల పంపకాలలో ఉన్న లొసుగులను సవరించాలి. అయితే దీనికి సంబంధించి పునః పంపిణీ జరిగే రీతిలో భూ సంస్కరణల అమలు కాని, పట్టణ ఆస్తులగరిష్ఠ పరిమితులను

BRAOU

సమగ్రంగా సమర్థవంతంగా అమలు చేయటం కాని జరగలేదు. భూ సంస్కరణలు, పట్టణ ఆస్తుల గరిష్ఠ పరిమితుల చట్టాలద్వారా ఇప్పటి వరకు సాధించినది చాలా స్వల్పం. అందువల్ల పేదరిక నిర్మూలన లక్ష్యం కూడా ఎండమావిగానే మిగిలిపోయింది.

## 16.17 నమూనా పరీక్షా ప్రశ్నలు

1. భారతదేశంలో పేదరికం గురించి జరిపిన వివిధ అధ్యయనాలను పరిశీలించండి.
2. ప్రపంచ బ్యాంకు పేదరికపు అధ్యయనంలోని ముఖ్య అంశాలను వివరించండి.
3. దారిద్ర్యరేఖ అంటే ఏమిటో వివరిస్తూ దారిద్ర్య రేఖకు దారిద్ర్యపు అంతరాలపై జరిపిన అధ్యయనాలను విశ్లేషించండి.
4. దారిద్ర్య భారపు అంచనాలను వివరించండి.
5. దారిద్ర్యనిర్మూలనకు ప్రభుత్వం అనుసరించిన విధానాలు వ్యూహాలను విమర్శనాత్మకంగా పరిశీలించండి.
6. ఆరో ప్రణాళికలో దారిద్ర్య నిర్మూలనకు చేపట్టిన కార్యక్రమాలను వివరించండి.
7. దారిద్ర్య నిర్మూలన సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం పాత్రను పరిశీలించండి.
8. భారతదేశంలో దారిద్ర్య నిర్మూలనకు చేపట్టిన చర్యలు సత్ఫలితాల నిచ్చాయా ? లేనట్లయితే దారిద్ర్య నివారణకు మీరు సూచించే చర్యలేవి?

## 16.13 సంప్రదింపు గ్రంథాలు


Bardhan, P.K., : *"On the Incidence of Poverty in India"*, Economic and Political Weekly, Annual Number February, 1973.

Dandekar, VM and Rath, N : *"Poverty in India, Directions and Trends"*, Economic and Political Weekly, January 2, 1971 and January 9, 1971.

Planning Commission : (Government of India) : *Reports of Different Five Year Plans*

Gauravu Dutt, Martin Ravallion : *Regional Disparsities, Targeting and Poverty in India*, 1990.

Ruddar Dutt & Sundharam KPM : *Indian Economy*, 1996.

Myrdal, G : *The Challenges of World Poverty*

Chakravarthy, S ; *Development Planning - The Indian Experience*, 1987.


B R A O U

| | | |
|---|---|---|
| Chenery, et al | : | *Redistribution with Growth* |
| Ahluwalia, M | : | "Rural poverty and Agricultural Performance in India, The Journal of Development studies, 1977. |
| Rath, Nilkanth | : | *"Garibi hatao - Can IRDP do it".* Economic and Political Weekly, Feb 9, 1985. |
| Indira Hiraway | : | *"Critique of Target Group Approach, A study in Gujarat."* Indian Journal of Agricultural Economics, July - September, 1984. |



రచయిత :
ఆచార్య యల్.కె. మోహనరావు


BRAOU

## ఖండం - V

# భారతదేశ ప్రణాళిక నమూనాలు

BRAOU

# భాగం - 17 : భారతదేశ ఆర్థికాభివృద్ధి - ప్రణాళికా రచన

**విషయక్రమం**


17.0 లక్ష్యాలు

17.1 పరిచయం

17.2 ప్రథమ పంచవర్ష ప్రణాళిక - హారడ్ - డోమర్ నమూనా

17.2.1 హారడ్ - డోమర్ నమూనా

17.3 మహలనోబిస్ నమూనా - దాని మదింపు

17.3.1 మహలనోబిస్ రెండు రంగాల నమూనా

17.2.2 మహలనోబిస్ నాలుగు రంగాల నమూనా

17.3.3 నమూనా విధాన ఉపయోగం

17.3.4 మహలనోబిస్ నమూనా మదింపు

17.4 బహుళరంగ నిలకడ నమూనాలు

17.4.1 మానే - రుద్ర నమూనా

17.4.2 శ్రీనివాసన్ మొదలైన వారు రూపొందించిన నమూనా

17.4.3 అయిదవ పంచవర్ష ప్రణాళిక నమూనా

17.5 అభిలషణీయ ప్రణాళికా నమూనాలు

17.5.1 చక్రవర్తి - లెఫెబర్ నమూనా

17.6 ముగింపు

17.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

17.8 సంప్రదింపు గ్రంథాలు

17.9 భావనలు

17.10 పదకోశం


BRAOU

## 17.0 లక్ష్యాలు

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశంలో ప్రణాళికాబద్ధ ఆర్థికాభివృద్ధికి నాంది పడింది. ప్రణాళికల ద్వారా అప్పటి సోవియట్ యూనియన్ కొన్ని శతాబ్దాలలో ఆర్థికంగా ఆర్థికాభివృద్ధిని సాధించడం భారతదేశానికి ప్రణాళికా రచనకు స్ఫూర్తి నిచ్చింది. పేదరికం, నిరుద్యోగిత, ఆర్థిక అసమానతలవంటి ప్రముఖ ఆర్థిక సమస్యలకు పరిష్కారం లభించేది ప్రణాళికాబద్ధ ఆర్థికాభివృద్ధి ద్వారానే అని దేశ నాయకత్వం నమ్మి ప్రణాళికను రూపొందిచడాన్ని అమలును ఆరంభించింది.

ఆర్థిక ప్రణాళికా రచన స్వభావం గురించి, ప్రణాళికా నమూనాలు గురించి వివరంగా తెలుసుకోవడం ఈ భాగపు ముఖ్య లక్ష్యం. ప్రణాళికా నమూనాలలో ప్రముఖమైన హారడ్ - డోమర్ నమూనా, మహలనోబిస్ నమూనాలను సవివరంగా అధ్యయనం చేయడం ఈ భాగపు మరో లక్ష్యం. బహుళరంగ నిలకడ నమూనాలు, అభిలషణీయ ప్రణాళికా నమూనాల గురించి వివరంగా తెలుసుకోవడం ఈ భాగపు మరొక లక్ష్యం. ప్రణాళికా నమూనాల గురించి సవివరంగా తెలుసుకోవడం ఈ భాగపు ముఖ్య ఉద్దేశం.

## 17.1 పరిచయం

రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఆర్థికాభివృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో ప్రణాళికా రచన పాత్ర అభివృద్ధి చెందుతున్న దేశాలన్నిటిలో గుర్తించబడింది. ఆర్థిక ప్రగతి సాధించడానికి ఖచ్చితమైన మార్గం ప్రణాళికల అమలు అన్న ఆలోచన ఈ దేశాలలో దృఢంగా విస్తరించింది. ఆర్థికాభివృద్ధికి ఉన్న అడ్డంకులను తొలగించుకొని సత్వర ఆర్థికాభివృద్ధిని సాధించడంలో ప్రణాళికా రచన ఒక సంస్థాపరమైన నిర్వహణాంశంగా గుర్తించబడింది. ఆర్థికాభివృద్ధి ప్రణాళికా రచన (economic development planning) గురించి కొన్ని ప్రధానాంశాలను ఇప్పుడు తెలుసుకొందాం.

ఉద్దేశ పూర్వకంగా ప్రభుత్వం ఆర్థిక నిర్ణయాలన్నిటిని దీర్ఘకాలానికి సంబంధించి సమన్వయపరచి, ప్రముఖ స్థూల ఆర్థిక చలరాశుల (జాతీయాదాయం, వినియోగం, పెట్టుబడి, ఉద్యోగిత, పొదుపు మొదలైన వాటిని) ప్రభావితం చేయడం, వాటి పోకడలను నడిపించడం, నియంత్రించడం ద్వారా ముందే నిర్ణయించిన జాతీయ అభివృద్ధి లక్ష్యాలను సాధించ ప్రయత్నించడాన్ని ఆర్థిక ప్రణాళికా రచనగా వర్ణించవచ్చు. ఆర్థిక ప్రణాళిక అంటే రాశి రూపాన నిర్వచించిన, నిర్దిష్ట ఆర్థిక లక్ష్యాల సమూహాన్ని నిర్దిష్ట ప్రణాళికా కాలంలో సాధించే ప్రయత్నంగా చెప్పుకోవచ్చు. విస్తృత జాతీయస్థాయి ప్రణాళికా (comprehensive national level plan) మొత్తం ఆర్థిక వ్యవస్థనంతటినీ గణనలోకి తీసుకుంటుంది.

వర్ధమాన దేశాలలో ప్రణాళికా రచన అవసరాన్ని దిగువ కారకాలల ఆధారంగా విశదీకరించవచ్చు.

1. మార్కెట్లు విఫలం కావడం ప్రణాళికా రచనకు అనుకూలంగా చెప్పబడే ఒక వాదన. (Market failure arguement)

2. వనరుల సమీకణ, వాటి సక్రమ కేటాయింపు వాదన (The Resource mobilisation and proper allocation arguement)

3. మనస్తత్వ సంబంధిత వాదన (psychological arguement) విస్తృత ప్రణాళికా రచన, ఆ ప్రణాళిక అమలు ప్రయత్నం ప్రజల్లో చైతన్యాన్ని, ఐక్యతనీ తెచ్చి ఆర్థికాభివృద్ధి సాధనకు దోహదకారు లవుతాయి.

4. విదేశీ సహాయ వాదం (Foreign aid argument) ప్రణాళికా రచన అందులో భాగంగా పథకాల రచన విదేశీ సహాయాన్ని పొందడంలో దోహదకారులవుతాయి.

ప్రణాళికా ప్రక్రియ (planning process) ప్రధాన లక్షణాలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం:

వివిధ వర్ధమాన దేశాలమధ్య ప్రణాళికా ప్రక్రియకు సంబంధించి వివరాలలో తేడాలున్నా, విస్తృత ప్రణాళికా రచనకు సంబంధించి కొన్ని మౌలిక లక్షణాలు వివిధ దేశాలకు వర్తించేవే. ఈ లక్షణాలను దిగువ చెప్పుకొందాం.

1. **లక్ష్యాలను రూపొందించడం**

ప్రభుత్వపు రాజకీయ అభిప్రాయాలు, లక్ష్యాలు ఆధారంగా **ప్రణాళికా రచన, విధాన లక్ష్యాలను,** ముఖ్యంగా ఆర్థికాభివృద్ధికి సంబంధించి, **నిర్వచించడం జరుగుతుంది.**

2. **అభివృద్ధి వ్యూహాన్ని నిర్దేశించడం**

ప్రణాళికా రచన లక్ష్యాలను (సాధారణంగా వీటిని పరిమాణాత్మకంగా నిర్వచించడం జరుగుతుంది) సాధించేందుకు ఒక వ్యూహాన్ని (strategy) నిర్దేశించడం, జరుగుతుంది.

3. **కేంద్రీయ ఆచరణ ప్రణాళిక**

కేంద్రీయంగా సమన్వయ పరచబడిన, అంతర్గతంగా నిలకడైన (internally consistent) సూత్రాలు, విధానాలను పొందుపరచడం జరుగుతుంది. ఈ సూత్రాలు, విధానాలు నిర్దేశించిన వ్యూహం ఆధారంగా లక్ష్యాలను చేరుకోవడానికి అభిలషణీయత నియమాన్ని సంతృప్తి పరచేవిగా ఉంటాయి.

4. ప్రణాళిక మొత్తం ఆర్థిక వ్యవస్థకు సంబంధించినదై ఉంటుంది.

5. అభిలషణీయత, నిలకడ (optimality, consistency) నిబంధనలు సంతృప్తిపరచబడడానికి ఒక స్థూల ఆర్థిక ప్రణాళికా నమూనా (planning model) ఆధారంగా ప్రణాళికా రచన జరుగుతుంది.

6. సాధారణంగా అభివృద్ధి ప్రణాళిక కొంత కాల నిడివికి సంబంధించి ఉంటుంది. భారతదేశంలో ప్రణాళికా కాల నిడివి అయిదు సంవత్సరాలు. దీర్ఘదర్శి ప్రణాళిక (perspective plan) పంచవర్ష ప్రణాళికల వెనుక మార్గదర్శిగా ఉండవచ్చు.

భారతదేశ ప్రణాళికా రచన ఉపయోగించిన కొన్ని ప్రముఖ ప్రణాళికా నమూనాలను ఇప్పుడు అధ్యయనం చేద్దాం.

## 17.2 ప్రథమ పంచవర్ష ప్రణాళిక - హారడ్ డోమర్ నమూనా

ప్రణాళికా యుగ ఆరంభ దశలో ప్రథమ పంచవర్ష ప్రణాళిక (1951-56) రూపొందించబడినది. ఈ ప్రణాళికా కాల ఆరంభంలో భారతదేశం మూడు ముఖ్య సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. అవి

1. కాందిశీకులు వలస రావడం (influx of refugees)

BRAOU

2. తీవ్రమైన ఆహారకొరత (serious food shortage)

3. ద్రవ్యోల్బణ సమస్య (inflation problem)

ఈ సమస్యలే కాకుండా రెండవ ప్రపంచ యుద్ధం, దేశ విభజనల కారణంగా తల ఎత్తిన ఆర్థిక వ్యవస్థలో అసమతౌల్యత సమస్యను కూడా దేశం ఎదుర్కోవలసి వచ్చింది. పై సమస్యల కారణంగా ప్రథమ పంచవర్ష ప్రణాళికలో ఈ దిగువ లక్ష్యాలను ప్రాధాన్యత ఇవ్వబడింది.

1. కాందిశీకుల పునరావాసం (Rehabilitation of refugees)

2. సత్వర వ్యవసాయ అభివృద్ధి ద్వారా ఆహారరంగంలో స్వయం సమృద్ధి (self- sufficiency) సాధించడం.

3. ద్రవ్యోల్బణాన్ని అదుపుచేయడం

పై లక్ష్యాలతో పాటు సర్వతోముఖాభివృద్ధిని సాధించడం ద్వారా జాతీయాదాయాన్ని పెంచడం, జీవన ప్రమాణాలను మెరుగు పరచడం, లక్ష్యాలను కూడా ప్రణాళికా సాధించదలచింది.

ప్రణాళికా కృషిలో ప్రథమ ప్రణాళిక మొదటి ప్రయత్నం. కాబట్టి ఈ ప్రణాళికను కొన్ని పథకాల సముదాయంగా (a collection of projects) వర్ణించడం జరిగింది.

ప్రథమ పంచవర్ష ప్రణాళిక రూపొందనలో హారడ్ - డోమర్ నమూనా వాడడం జరిగింది. ఈ నమూనాను గురించి వివరంగా తెలుసుకున్న తర్వాత ప్రథమ పంచవర్ష ప్రణాళికలో ఈ నమూనా ఎలా ఉపయోగించబడింది చెప్పుకుందాం.

### 17.2.1 హారడ్ - డోమర్ నమూనా

ఒక ఆర్థిక వ్యవస్థ వృద్ధిని సాధించడానికి నికర పెట్టుబడిని చేయాల్సి ఉంటుంది. నికర పెట్టుబడి అంటే ఉన్న మూలధన నిల్వకు అదనంగా చేరిన మూలధనం. మొత్తం మూలధనానికి (K), జాతీయాదాయానికి (Y) మధ్య ఒక నిశ్చల సంబంధం ఉందనుకుందాం. ఈ మూలధన - ఉత్పత్తి నిష్పత్తి (capital - output ratio) ని k అని సూచిద్దాం. జాతీయ పొదుపు నిష్పత్తిని s (S/Y) అని సూచిద్దాం. ఇది స్థిరంగా ఉండే నిష్పత్తి అనుకుందాం. నూతన పెట్టుబడులు జాతీయ పొదుపు పైన ఆధారపడి ఉంటుందను కుంటే, ఈ దిగువ వృద్ధి నమూనాను రూపొందించవచ్చు. పొదుపు (S) జాతీయాదాయం (Y) లో స్థిరభాగం (s) అనుకుంటే

$$S = sy \qquad \ldots (1)$$

పెట్టుబడి (I) అంటే మూలధన నిల్వలో (K) మార్పు (ΔK). దీన్ని ఈ దిగువ సమీకరణంగా వ్రాయవచ్చు.

$$I = \Delta K \qquad \ldots (2)$$

కాని మొత్తం మూలధన నిల్వ (K) జాతీయాదాయాల మధ్య స్థిర నిష్పత్తి సంబంధం ఉందనుకున్నాం.

కాబట్టి

$$\frac{K}{Y} = k \text{ లేక } \frac{\Delta K}{\Delta y} = k \text{ లేక } \Delta K = k\Delta Y \qquad \ldots 2\,(a)$$

సగటు మూలధన ఉత్పత్తి నిష్పత్తి, ఉపాంత మూలధన ఉత్పత్తి నిష్పత్తి సమానమవుతాయి. సమతౌల్యానికి జాతీయ పొదుపు, పెట్టుబడులు సమానం కావాలి.

కాబట్టి $S = I$ ... (3)

కాని మొదటి సమీకరణం ద్వారా $S = sy$ అని మనకు తెలుసు. (2) (2a) సమీకరణాల ద్వారా $I = \Delta K = k\Delta Y$ అని మనకు తెలుసు. ఈ అంశాలను సమీకరణం మూడులో ప్రవేశపెట్టడం ద్వారా ఈ దిగువ సంబంధం వ్యుత్పన్నమవుతుంది.

$S = sy = K\Delta y = \Delta K = I$ ... (3a)

లేదా

$sy = k\Delta y$ ... (3b)

పై సమీకరణంలో రెండు వైపులను Y చేత భాగిస్తే

$$= s = k \frac{\Delta y}{y} \quad \ldots (3c)$$

పై సమీకరణంలో రెండు వైపులను k చేత భాగిస్తే

$$\frac{\Delta y}{y} \quad s/k \quad \ldots (4)$$

పై సమీకరణంలో ఎడమచేతి వైపు ఉన్న సమాసము (expression) ఆదాయవృద్ధి రేటును తెలుపుతుంది. హారడ్ - డోమర్ వృద్ధి నమూనా సమీకరణం **(4)** జాతీయ పొదుపురేటు (s) మూలధన ఉత్పత్తి నిష్పత్తి (k) సంయుక్తంగా జాతీయ ఆదాయవృద్ధి రేటు (ఆర్థికవృద్ధి రేటు) ను నిర్ణయిస్తాయని చెపుతుంది.

మరొకలా చెప్పాలంటే ఆర్థికవృద్ధిరేటు పొదుపు/పెట్టుబడి రేటుతో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉంటుంది. మూలధన - ఉత్పత్తి నిష్పత్తిలో విలోమ (inverse) సంబంధం కలిగి ఉంటుంది.

ప్రణాళికా రచనలో వృద్ధిరేటుకు సంబంధించి లక్ష్యం (target) 5 శాతం అనుకుందాం. ఆర్థిక వ్యవస్థ సగటు (ఉపాంత, సగటు నిష్పత్తులు సమానం) మూలధన - ఉత్పత్తి నిష్పత్తి 3 అనుకుందాం. ఆర్థికవ్యవస్థలో పెట్టుబడిరేటు (I/Y నిష్పత్తి) ఎంత ఉంటే ఆర్థిక వృద్ధి రేటు లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యపడుతుందో హారడ్ - డోమర్ నమూనా సాయంతో తెలుసుకోవచ్చు. సమీకరణం **(4)**లో లక్ష్యవృద్ధి రేటు (Target growth rate) వి, మూలధన ఉత్పత్తి నిష్పత్తిని ప్రతిక్షేపిస్తే కావలసిన పెట్టుబడి రేటు తెలుస్తుంది.

$$\frac{\Delta y}{y} = \frac{s}{K} \ldots$$

$$5\% = \frac{s}{3}$$

అంటే $s = 15\% \; (= I/Y)$



BRAOU

5 శాతం వృద్ధిరేటును ప్రణాళికా కాలంలో సాధించాలంటే, మూలధన-ఉత్పత్తి నిష్పత్తి 3 అయినప్పుడు, పెట్టుబడిరేటు 15 శాతం ఉండాలి.

మొదటి పంచవర్ష ప్రణాళికలో హారడ్ - డోమర్ నమూనాను ఆదాయ విక్షేపానికి (income projection) వాడడం జరిగింది. హారడ్ - డోమర్ నమూనాను ఉపయోగించి, పెట్టుబడికి ఆదాయానికి మధ్య ఫలనకాలం (gestation lag) రెండు సంవత్సరాలుంటుందనుకుని, పొదుపు రేటు 5 నుంచి 6 శాతం ఉంటుందని ప్రణాళికా సంఘం అంచనా వేసింది.

ఉపాంత మూలధన - ఉత్పత్తి నిష్పత్తి (marginal incremental capital-output ratio) 3 ఉంటుందనుకుని వృద్ధిరేటు 2 నుంచి 2 f(1,4) ఉండవచ్చని ప్రణాళికా సంఘం అంచనా వేసింది. అంటే మొత్తం ప్రథమ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఆదాయ వృద్ధిరేటు 10 నుంచి 11.25 శాతం వరకు ఉండవచ్చని అంచనా. కాని ప్రణాళికా కాలంలో సాధించిన వృద్ధిరేటు సుమారు 18.4 శాతం.

హారడ్ - డోమర్ వృద్ధి నమూనా ఆధారంగా ఆదాయ - కాల పథాన్ని (income timepath) ఈ దిగువ విధంగా వ్రాయవచ్చు.

$y_t = y_0 (1 + sk)^t$

$y_t$ = t కాలంలో ఆదాయం

$y_0$ = ప్రారంభ కాలంలో ఆదాయం

s, k ఇంతకు ముందు చెప్పుకున్నవే.

## 17.3 మహాలనోబిస్ నమూనా - దాని మదింపు (Mahalanobis Model and its Evaluation)

హారడ్ - డోమర్ నమూనా కంటే విశ్లేషణను ముందుకు తీసుకువెళ్ళేది మహాలనోబిస్ నమూనా హారడ్ - డోమర్ నమూనా పూర్తిగా సమష్టి నమూనా (aggregate model). ఆర్థిక వ్యవస్థను విభజించి విశ్లేషణ సాగించింది మహాలనోబిస్ నమూనా. ఆర్థిక వ్యవస్థను రెండు భాగాలుగా విభజించి విశ్లేషణ సాగించిన నమూనాను మహాలనోబిస్ రెండు రంగాల నమూనా (two-sector model) గా వ్యవహరిస్తారు. ఆర్థిక వ్యవస్థను నాలుగు రంగాలుగా విభజించిన నమూనాను మహాలనోబిస్ నాలుగు రంగాల నమూనా (Mahalanobis four-sector model) గా వ్యవహరిస్తారు. రెండవ పంచవర్ష ప్రణాళిక రూపొందించడంలో ఈ నాలుగు రంగాల నమూనా ఉపయోగపడింది. మహాలనోబిస్ రూపొందించిన ఈ రెండు నమూనాలను ఇప్పుడు అధ్యయనం చేద్దాం.

BRAOU

### 17.3.1 మహాలనోబిస్ రెండు రంగాల నమూనా

మహాలనోబిస్ నమూనాలు సంవృత ఆర్థిక వ్యవస్థ నమూనాలు (closed economy models). ఎందుకంటే ఈ నమూనాలు విదేశీ వాణిజ్యాన్ని, లావాదేవీలను గణనలోకి తీసుకోవు. ఆర్థికవ్యవస్థను రెండు రంగాలుగా విభజించడం జరిగింది. పెట్టుబడి వస్తువులరంగం ఒకటి, రెండవది వినియోగ వస్తువుల రంగం. ఒక్కొక్క రంగం వర్టికల్ ఇంటిగ్రేషన్ (vertical integration) లక్షణం కలిగి ఉంటుందన్నది ఈ నమూనాలో ఒక ప్రమేయం (assumption). అంటే వినియోగ వస్తువుల రంగానికి ముడి సరుకులు ఉత్పత్తిచేసే రంగాలను వినియోగ రంగంలో భాగంగా పరిగణించడం జరుగుతుంది. అలాగే పెట్టుబడిరంగంకూడా. మార్క్సియన్ నమూనాలో ఇందుకు

భిన్నంగా పరిగణించడం జరిగింది. ముడి సరుకు ఉత్పత్తి చేసే రంగాలు పెట్టుబడి రంగంతో కలపబడ్డాయి. (ఇవన్నీ డిపార్టుమెంటు I గా మార్క్సియన్ స్కీములో పరిగణించడం జరిగింది.)

ఏ కాలంలో మొత్తం పెట్టుబడినైనా రెండు భాగాలుగా విభజించడమనే ప్రమేయాన్ని మహాలనోబిస్ చేయడం జరిగింది. ఒక భాగం పెట్టుబడి వస్తువుల రంగంలో ఉత్పాదకశక్తిని అధికంచేసేదైతే, రెండవ భాగం వినియోగ వస్తు రంగపు ఉత్పాదక శక్తిని అధికం చేసేదవుతుంది.

పై ప్రమేయం ప్రకారం t కాలంలో పెట్టుబడి It ని రెండు భాగాలుగా, $\lambda_k$ It Isdo3(t) మరియు $\lambda_c$ It గా, విభజించవచ్చు. λk మూలధన (పెట్టుబడి) రంగ భాగం. λc వినియోగ వస్తువుల రంగానికి చెందే భాగం.

పైన చెప్పిన విభజన కారణంగా

$\lambda_k + \lambda_c = 1$

$b_k$, $b_c$ లు రెండు రంగాల ఉత్పత్తి - మూలధన నిష్పత్తులనుకుంటే

$$I_t - I_{t-1} = b_k \lambda_k I_{t-1} \quad \ldots (1)$$

$$C_t - C_{t-1} = b_c \lambda_c I_{t-1} \quad \ldots (2)$$

సమీకరణం (1)ని క్రింది విధంగా పరిష్కరించవచ్చు.

$I_t - I_0 (1 + \lambda_k b_k)^t$, $I_0$ = ప్రారంభకాలంలో $(t = 0)$ పెట్టుబడి ... (3)

లేదా $I_t - I_0 = I_0 = I_0 \{(1 + \lambda_k b_k)^t - 1)\}$ ... (4)

సమీకరణం (2) నుంచి ఈ దిగువ సాధనము (solution) ను ఉత్పన్నం చేయవచ్చు.

$$C_t - C_0 = b_c \lambda_c I_0 \left( \frac{I_t + \lambda k\, b_k)t-1}{\lambda_k b_k)} \right) \quad \ldots (5)$$

**(4), (5)** సమీకరణాలను కలిపితే

$$y_t - y_0 = I_0 \{(1+b_k \lambda_k)^t - 1\} \left( \frac{b_c \lambda_c}{b_k \lambda_k} - 1 \right) \quad \ldots (6)$$

$I_0 = \alpha_0 \lambda_0$ అనుకుంటే (ఒకటి కంటె తక్కువైన స్థిర విలువ $\alpha_0$)

$$y_t = y_0 = \alpha_0 y_0 \frac{b_c \lambda + b_k \lambda_k}{b_k \lambda_k} \{(1 + b_k \lambda_k)^t - 1\}$$

లేదా

$$\left( y_t = y_0 \left[1 + \left(\frac{b_c \lambda_c + b_k \lambda_k}{b_k \lambda_k}\right)\{(1 + b_k \lambda_k)^t - 1\}\right]\right)$$

పై సమీకరణం ఇచ్చే ఆదాయపు కాలపథం (time-path of income) హారడ్ - డోమర్ నమూనా పథం కంటే ఎక్కువ నిర్మాణ గుణకాల (structural coefficiency) పై ఆధారపడి ఉంటుంది. హారడ్ - డోమర్ నమూనాలో సమష్టి పొదుపు రేటు (aggregate saving rate) ఆర్థిక వ్యవస్థ కంతటికీ సంబంధించిన మూలధన గుణకం (మూలధన - ఉత్పత్తి నిష్పత్తి) మాత్రమే నిర్మాణ గుణకాలని గుర్తు చేసుకోవలసి ఉంది. మహాలనోబిస్ నమూనాలో మొత్తం (over-all) మూలధన గుణకం రెండు రంగాల గుణకాల భారిత సగటు (weighted average) అవుతుంది. రెండు రంగాల మధ్య పెట్టుబడి ఏ అనుపాతంలో విభజించబడుతుందో ఆ అనుపాతాలే భారాలు (weights) అవుతాయి. $b_k$, $b_c$ లు స్థిరాలనుకుంటే, ఆదాయవృద్ధిరేటును నిర్ణయించే అంశాలు $\alpha_0$ (ప్రారంభ పెట్టుబడి - ఆదాయ నిష్పత్తి) మరియు $\lambda_k$ (మొత్తం పెట్టుబడిలో పెట్టుబడిరంగపు భాగము) $\lambda_k$ తెలిస్తే $\lambda_c$ తెలిసినట్టే. ఎందుకంటే $\lambda_k + \lambda_c = 1$ కాబట్టి. $\lambda_0$ కూడా తెలిసినదే అనుకుంటే, ప్రణాళికా సంఘానికి మిగిలిన విధాన పనిముట్టు (policy instrument) $\lambda_k$ ఒక్కటే. ఒక విధాన పనిముట్టుతో ఒక లక్ష్యాన్ని (target) సాధించవచ్చు. ఈ నమూనాలో లక్ష్యం ఆర్థిక వృద్ధిరేటు $\lambda_k$ కి అధిక విలువనిస్తే (అంటే పెట్టుబడిలో ఎక్కువ భాగం పెట్టుబడిరంగానికి కేటాయిస్తే) మొదట్లో వృద్ధి తక్కువ రేటులో సాగినా క్రమేపి వృద్ధి వేగం పుంజుకుంటుంది. $\lambda_k$ కి అధిక విలువ అంటే $(1 + \lambda_k b_k)^t$ విలువ అధికం

$$\frac{b_c \lambda_c + b_k \lambda_k}{b_k \lambda_k}$$

నిష్పత్తి విలువ తక్కువ. ఈ కారణంగా వృద్ధిపోకడ పై విధంగా ఉంటుంది.

ప్రారంభ సంవత్సరాలో పై నిష్పత్తిలో తగ్గుదలలు, $(1 + \lambda_k b_k)^t$ లో పెరుగుదల కంటె అధికంగా ఉండటంతో ఆర్థిక వృద్ధిరేటు తక్కువ ఉంటుంది. కాని కాలం గడుస్తున్న కొలదీ (t విలువ పెరుగుతున్న కొలది $(1 + \lambda_k b_k)^t$ మొత్తం వృద్ధి ప్రక్రియలో అధిక ప్రాముఖ్యత వహిస్తుంది. కాబట్టి $\lambda_k$ అధికమైన కొలది వృద్ధిరేటు అధికమవుతుంది. $b_k < b_c$ అయినంత వరకూ, దీర్ఘకాలంలో అధిక వృద్ధిరేటును సాధించడానికి $\lambda_k$ విలువ ఎక్కువ కావాలి.

**ఆర్థిక** తర్క రూపంలో (in terms of economic reasoning) చేసే వ్యవస్థ (system) లో ఉపాంత పెట్టుబడి ప్రవృత్తి (marginal property to invest) ని నిర్ణయించేది $\lambda_k$.

ఈ అంశాన్ని వివరంగా చర్చిద్దాం.

$$\frac{\lambda_c b_k + \lambda_c b_c}{\lambda_k b_k}$$ నిష్పత్తి వ్యుత్క్రమము (reciprocal).

$$\frac{\lambda_k b_k}{\lambda_k b_k + \lambda_c b_c}$$ అవుతుంది.

వాస్తవిక ఉత్పత్తిలో పెట్టుబడి వస్తువుల (investment) అనుపాతాన్ని (proportion) పై నిష్పత్తి తెలుపుతుంది. ఎందుకంటే $\lambda_k b_k + \lambda_c b_c = b$ లేక పెట్టుబడి సమష్టి ఉత్పాదకత (aggregate productivity of investment)



BRAOU

పెట్టుబడి, పొదుపు సమానం కాబట్టి, ఈ నిష్పత్తి ఉపాంత పొదుపు ప్రవృత్తి (marginal property save) కూడా అవుతుంది. $b_c = b_k$ అయితే

$$\frac{\lambda_k b_k}{\lambda_k + \lambda_c b_c} \quad \lambda_k = \text{ఉపాంత పొదుపు ప్రవృత్తి.}$$

అంటే $\lambda_k$ విలువ అధికంగా ఉండాలంటే కోరుకో వలసిన (ప్రణాళికలో అనుసరించాల్సిన) పొదుపు ప్రవృత్తిగా కూడా అధికంగా ఉండాలి. అంటే ఒక ఆర్థిక వ్యవస్థ వృద్ధిచెందాలంటే అధిక మూలధనాన్ని ఉత్పత్తిచేయడానికి కొంత మూలధనం అవసరమవుతుంది. మూలధన రంగ పెరుగుదలను వక్కాణించేది కాబట్టి మహాలనోబిస్ నమూనాలో ఉన్న వృద్ధి వ్యూహాన్ని భారీ పరిశ్రమ వ్యూహంగా" వ్యవహరించడం జరిగింది.

### 17.3.2 మహాలనోబిస్ నాలుగు రంగాల నమూనా

మహాలనోబిస్ రెండు-రంగాల నమూనాను అధ్యయనం చేసి ప్రణాళికా రచన దృష్ట్యా ఆ నమూనా ప్రాధాన్యతను తెలుసుకున్నాం కాబట్టి, ఇప్పుడు మహాలనోబిస్ నాలుగు రంగాల నమూనా గురించి తెలుసుకుందాం. ఈ నమూనాలో పెట్టుబడి రంగాన్ని అలానే వదలి వినియోగరంగాన్ని మూడు రంగాలుగా విభజించడం జరిగింది. అంటే నమూనాలో మొత్తం నాలుగు రంగాలు చోటు చేసుకున్నాయి.

1. పెట్టుబడిరంగం (K)

వినియోగ వస్తువుల రంగం మూడు రంగాలుగా విభజించబడింది.

2. $C_1$ రంగం, కర్మాగారాల్లో వినియోగ వస్తువుల ఉత్పత్తి
3. $C_2$ రంగం, చిన్న, గృహ పరిశ్రమలలో వినియోగ వస్తువు ఉత్పత్తి (వ్యవసాయ వస్తువులతో సహా)
4. $C_3$ రంగం, సేవ రంగం (ఆరోగ్యం, విద్య మొదలైనవి)

ఆదాయ నిర్ణయ ప్రక్రియను అర్థం చేసుకోవడంలో మెరుగైన పరిస్థితి వస్తుందని మహాలనోబిస్ ఈ విభజనను ప్రవేశపెట్టలేదు. వాస్తవంగా ఆదాయ కాలపథంలో మార్పు ఉండదు. $b_c$ వివిధ వినియోగ రంగ ఉత్పత్తి - మూలధన నిష్పత్తుల భారిత సగటు అవుతుందన్న అంశాన్ని మినహాయిస్తే, ఈ నవ్య నమూనాలో మహాలనోబిస్ ఒక కొత్త చలరాశి, ఉద్యోగితను ప్రవేశపెట్టాడు. అలానే కొన్ని కొత్త పరామితుల (parameters) ను ప్రవేశ పెట్టడం జరిగింది. అవి రంగాలకు సంబంధించి మూలధన - శ్రమ నిష్పత్తులు ($\theta$ లు).

ఈ "$\theta$" లు b లతో సంబంధం లేకుండా స్వతంత్రంగా ఉంటాయని మహాలనోబిస్ ఒక ప్రమేయాన్ని చేసుకున్నాడు.

### 17.3.3 నమూనా విధాన ఉపయోగం

కొన్ని ఆర్థిక విధాన సమస్యలను పరిష్కరించడానికి మహాలనోబిస్ నాలుగు-రంగ నమూనాను ఉపయోగించాడు. ఆయన దృష్టిలో రెండు లక్ష్యాలున్నాయి. ఒకటి కొలత కాలంలో నిర్దిష్ట పరచిన వృద్ధిరేటు, అదే కాలంలో ఉద్యోగితలో పెరుగుదల. ఈ లక్ష్యాల సాధనకు పనిముట్లు (instruments), వివిధ రంగాలకు సంబంధించి పెట్టుబడి భాగాలు మహాలనోబిస్ నమూనా ఆధారంగా ఉత్పన్నమయే విధాన నిర్ణయ స్థితిని ఈ దిగువ విధంగా

వ్రాయవచ్చు.

దత్తాంశం : $b_1, b_2, b_3, b_4; \theta_1, \theta_2, \theta_3, \theta_4, I$

లక్ష్యాలు (targets) : $\Delta_y, \Delta_N, \Delta_v$ = ఉద్యోగితలో పెరుగుదల,

$\Delta_y$ = ఆదాయ పెరుగుదల

పనిముట్లు (Instruments): $\lambda_k, \lambda_{c1}, \lambda_{c2}, \lambda_{c3}$ పనిముట్ల విలువలు తెలుసుకున్నప్పుడు వివిధ రంగాలలో ఆదాయ పెరుగుదలలు తెలుస్తాయి.

### 17.3.4 మహాలనోబిస్ నమూనా మదింపు

చాలా మంది ఆర్థికవేత్తలు మహాలనోబిస్ నమూనాను విమర్శనాత్మకంగా అధ్యయంచేసి మదించారు. చక్రవర్తి, ఘోష్, కొమియా, లిటిల్, మిత్రా, ప్రసాద్, రాజ్ మరియు సేన్, రుద్రా, సెన్ గుప్తా మరియు టింటనర్, తుసురు మొదలైన ఆర్థికవేత్తలు మహాలనోబిస్ నమూనాలపై వ్యాఖ్యానించడం జరిగింది. నమూనాలపై ఈ క్రింది విమర్శలు వీరు చేశారు.

1. మహాలనోబిస్ నమూనాలో కొన్ని గుణకాలకు (coefficients) ఇచ్చిన విలువలు అర్థరహితం కాకపోయినా, ప్రశ్నించదగినవి. పరిష్కారం (solution) ఈ విలువకు సంబంధించి సున్నితమైనది (sensitive) కాబట్టి, ఈ గుణకాల విలువలలో కొంచెం మార్పులు కూడా పరిష్కార విలువలలో పెద్ద మార్పులు తీసుకువస్తాయి.

2. $\theta$లు, b లు స్వతంత్రం (independent) అన్న ప్రమేయం చాలా అవాస్తవికమైనది (unrealistic) అలానే $\lambda$ లు ఉపయోగించిన తీరు పెట్టుబడి అంతా సజాతీయమన్న ప్రమేయాన్ని ఆధారంగా తీసుకుంది. ఇదికూడా అవాస్తవిక ప్రమేయమే. ఫలన కాలాన్ని (gestation periods) మహాలనోబిస్ విస్మరించాడు.

3. సరళమైన ఏకఘాత ప్రణాళిక (linear programming) లెక్కింపు ద్వారా మహాలనోబిస్ నమూనా అందించే వనరుల కేటాయింపు లోపభూయిష్టమైనదిగా చూపించవచ్చునని కొమియా (Komiya) వాదించేడు. అలానే మహాలనోబిస్ నమూనా ఇచ్చే పరిష్కార విలువలు అభిలషణీయ విలువలు కాక పోవచ్చని తుసురు (Tsuru) వాదించేడు. పెట్టుబడిని, మూలధన వస్తువులుగా పరిగణించడాన్ని కూడా పొరపాటని తుసురు వాదించాడు.

4. కీన్సియన్ పద్ధతిలో పెట్టుబడిని విభజించడం సిద్ధాంతరీత్యా అర్థవంతం, ప్రస్తుతం అయినప్పటికి ఆచరణలో సాధ్యం కాదని కొందరు వాదించారు.

5. నమూనా మొత్తం సప్లై దిశనే (supply side) దృష్టిలో ఉంచుకుని డిమాండును పూర్తిగా విస్మరించింది.

6. వివిధ నిష్పత్తుల (శ్రమ - మూలధనం, మూలధనము - ఉత్పత్తి మొదలైనవి) నిర్ణయం చాలా అవాస్తవికంగా జరిగింది.

7. వివిధ రంగాలలో సాంకేతిక పరిజ్ఞానం స్థిరంగా ఉంటుందన్న ప్రమేయం ఆర్థికవృద్ధి సందర్భంగా చాలా అవాస్తవికం.

BRAOU

8. నమూనాలో ధరలకు తగిన స్థానం ఇవ్వబడలేదు.

## 17.4 బహుళరంగ నిలకడ నమూనాలు (Multi-Sectoral Consistency Models)

సమష్టిత (aggregation) అధికంగా ఉన్న హారడ్ - డోమర్, మహలనోబిస్ నమూనాలు, ఆర్థిక వ్యవస్థలో వివరాలను (details) విస్మరిస్తాయి. అటువంటి నమూనాల పైన ఆధారపడిన ఆగమ సూచనలు (forecasts) లోప భూయిష్టమైనవి అవుతాయి. ఎక్కువ మేరకు అసమష్టిత (disaggregation) పై లోపాన్ని నివారించేందుకు తోడ్పడుతుంది. ఈ కారణంగా బహుళరంగ ప్రణాళికా నమూనాలు (multi-sectoral planning models) సమష్టి నమూనాల కంటె నిశ్చయంగా మెరుగైనవి. ఈ తరగతికి సంబంధించిన కొన్ని నమూనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### 17.4.1 మానే - రుద్ర నమూనా (Manne - Rudra Model)

30 రంగాల అంతర పరిశ్రమ (inter industry) నమూనాను రూపొందించి 1960-61 ఆధార లేక ప్రాతిపదిక సంవత్సరంగా 1970-71 సంవత్సరానికి విక్షేపాలను (projections) మానే-రుద్రా కనుగొన్నారు. వినియోగం, పెట్టుబడులకు సంబంధించి వివిధ ప్రమేయాలు దిగుమతుల పైన ఆదాయం పైన ఎలాంటి ప్రభావం చూపుతాయో పరిశీలించారు. అలానే మూలధన ఉత్పత్తి నిష్పత్తులకు సంబంధించి, యంత్రాల రంగంలో దిగుమతి ప్రత్యామ్నాయ ఉత్పత్తులకు సంబంధించి వివిధ ప్రమేయాల ప్రభావాలు అధ్యయనం చేశారు. వీరి నమూనా సాంప్రదాయ నిశ్చల లియోంటెఫ్ అంతర-పరిశ్రమ నమూనా (conventional static leontief inter - industry model) మూలధన రూపొందనను నమూనాలో అంతర్గత చలరాశి (endogenous variable) గా పరిగణించారు. ఈ నమూనాలో ఎగుమతులు బహిర్గతంగా నిర్ణయించబడతాయి. (enogenously determined) ఈ నమూనా నిర్మాణ మార్పుల ప్రభావాలను అధ్యయనం చేయడంలో తోడ్పడుతుంది.

### 17.4.2 శ్రీనివాసన్ మొదలైనవారు రూపొందించిన నమూనా (Srinivsan etal. Model)

ఈ నమూనా మానే-రుద్రా నమూనా వంటిదే. అయితే చివరి సంవత్సరం (terminal year) 1970-72 కాకుండా 1975-76గా తీసుకోవడం జరిగింది. సిద్ధాంత ఫ్రేమ్ వర్క్ (theoretical framework) రంగాలను పోల్చడం (sectoral identification) దత్తాంశ ప్రాతిపదిక (data base) మానే-రుద్ర నమూనా లోనివే.

### 17.4.3 అయిదవ పంచవర్ష ప్రణాళిక నమూనా (The Fifth Five Year Plan Model)

నిలకడ నమూనా అన్వయింపుకు ఉదాహరణగా అయిదవ పంచవర్ష ప్రణాళిక నమూనాను చెప్ప వచ్చును. ఈ ప్రణాళిక నమూనాలో 3 ఉప నమూనాలు (sub models) ఉన్నాయి.

1. స్థూల ఆర్థిక నమూనా (macro economic model)
2. ఉత్పాదక - ఉత్పత్తి నమూనా (input - output model)
3. వినియోగ నమూనా (consumption model)

BRAOU

**స్థూల ఆర్థిక నమూనా**

స్థూల ఆర్థిక నమూనా స్థూల చలరాశుల గురించిన సమాచారాన్ని అందిస్తుంది. జాతీయాదాయపు క్రమకాల పథం (graduatist time path) ఆధారంగా స్థూల ఆర్థిక విక్షేపాల (macro economic projections) ను ఈ నమూనా ఇస్తుంది. జాతీయదాయపు కాలపథం కోరిన సగటు వృద్ధిరేటుతో నిలకడ (consistent)గా ఉంటుంది. ప్రత్యామ్నాయ (alternative) వృద్ధిరేట్ల ఆధారంగా, మూలధన - ఉత్పత్తి నిష్పత్తులను అన్వయించి పెట్టుబడి స్థాయులను నిర్ణయించడం జరిగింది. మొత్తం పబ్లిక్ వినియోగాన్ని, ఎగుమతులను బహిర్గతంగా అంచనా వేయడం జరిగింది. ప్రైవేటు వినియోగం శేషంగా కనుగొనబడింది.

**ఉత్పాదక - ఉత్పత్తి నమూనా విశ్వ లియోంటెఫ్ అంతర - పరిశ్రమ నమూనా**

ఈ నమూనాలో దిగుమతుల అంతర్గత అంచనాలకు, ధనిక వర్గాల నుండి పేద వర్గాలకు ఆదాయ పునఃపంపిణీకి అవకాశాల నేర్పరచడం జరిగింది. పబ్లిక్ వినియోగం కొరకు, ఎగుమతుల కొరకు, పెట్టుబడుల కొరకు, వివిధ రంగాల నుండి వెళ్ళే ఉత్పత్తులను నమూనాలో బహిర్గతంగా అంచనా వేయడం జరిగింది. వేరే వినియోగ నమూనాతో ప్రైవేటు వినియోగ అంచనాలు చేయబడ్డాయి.

1973-74 ప్రాతిపదిక సంవత్సరంగా విక్షేపాలు (projections) చేయబడ్డాయి. ఉత్పత్తి విక్షేపాలను ఆధారం 1965-66 సంవత్సరానికి సంబంధించిన అంతర - పరిశ్రమ ప్రస్తుత ప్రవాహ మాత్రిక (inter-industry current flow matrix) గణనలోకి తీసుకున్న ఉత్పాదక - ఉత్పత్తి పట్టికలో 66 రంగాలున్నాయి.

**వినియోగ నమూనా**

వినియోగ ఉప నమూనా ద్వారా అట్టడుగు 30 శాతం ఆదాయ వర్గం ఒక కనీస వినియోగ ప్రమాణాన్ని 1978 సంవత్సరంలో చేరుకునేందుకు అవకాశాన్ని పరీక్షించేందుకు ప్రయత్నం జరిగింది.

## 17.5 అభిలషణీయ ప్రణాళికా నమూనాలు

నిలకడ పంథా (consistency approach) ను అవలంబించిన నమూనాలను ఇంతకు ముందు చెప్పుకున్నాం. అయితే అభిలషణీయత పంథా (optimination approach) నిలకడ పంథా కంటే ఎక్కువ సమర్థనీయమైనది. ఎందుకంటే అభిలషణీయ పథం (optimal path) నిలకడ నియమాన్ని సంతృప్తిపరుస్తుంది. కాని నిలకడ పథం (consistent path) అభిలషణీయ పథం కాకపోవచ్చు. అభిలషణీయ పద్ధతి ప్రత్యామ్నాయ అభిలషణీయ చర్యా మార్గాలను (courses of action) వ్యుత్పన్నం చేయడానికి తోడ్పడుతుంది. పరిమితుల (constraits) పై ఆధారపడే అభిషణీయత పంథా కొరతగా ఉండే వనరు షాడో ధరల (Shadow prices) ను కనుగొనడానికి (లక్ష్య ప్రమేయాన్ని (objective function) దృష్టిలో ఉంచుకొని) అవకాశాన్నిస్తుంది. అయితే స్థూలంగా రెండు రకాలైన అభిలషణీయ ప్రణాళికా నమూనా సముదాయాలున్నాయి. ఒక సముదాయం తులనాత్మక విశ్చల ఏకఘాత ప్రణాళిక అభిలషణీయ నమూనాలు (comparative static linear programming optimising planning models). రెండవ సముదాయం అంతరకాల ఏకఘాత ప్రణాళికా అభిలషణీయ ప్రణాళికా నమూనాలు (Inter-temporal linear programming optimising planning models) ప్రణాళికా రచనలో అంతరకాల, అంతరంగ సంబంధాలు రెండింటిని గణనలోకి తీసుకోవడం ద్వారా అభివృద్ధి విధానానికి సంబంధించి పలు అంశాలను విశ్లేషించడం

వాస్తవికం అవుతుంది. కాబట్టి చర్చించడానికి రెండవ సముదాయాన్ని ఎంచుకుందాం. ఈ రెండవ సముదాయంలో ప్రముఖ నమూనా చక్రవర్తి - లెఫెబర్ నమూనా, ఈ నమూనా గురించి తెలుసుకుందాం.

### 17.5.1 చక్రవర్తి - లెఫెబర్ నమూనా (Chakravarti - Lefebr Model)

11 రంగాల, అనంతం కాని నిర్ణీత కాల పరిధి (finite horizon)తో విచ్ఛిన్న కాలం (discrete period) గల ప్రణాళికా నమూనా చక్రవర్తి - లెఫెబర్‌లు రూపొందించిన నమూనా. ప్రణాళికా కాలవిడివిలో డిస్కౌంట్ చేయబడిన వినియోగ మొత్తాలను (discounted sum of consumption over the planning period) గరిష్ఠపరచడం నమూనాలో లక్ష్య ప్రమేయంగా (objective function) తీసుకోబడింది. వినియోగాన్ని ఒక సంయుక్త వస్తువు గా నిర్వచించడం జరిగింది. ఈ సంయుక్త వస్తువులో వివిధ వినియోగ వస్తువులు స్థిర అనుపాతంలో వినియోగింపబడతాయి. నమూనాలో మూడు రకాలైన పరిమితులు ఉన్నాయి. అవి 1. సాంకేతిక పరమైనవి 2. మార్కెట్టుచే నిర్ణయించబడేవి. 3. రాజకీయ పరమైనవి. విదేశీ సహాయం (foreign aid), ప్రభుత్వ డిమాండు (వస్తువులు, సేవల కొరకు), ఎగుమతులు వార్షిక పునఃస్థాపన అవసరాలు (annual replacement requirements) బహిర్గతంగా (exo genously) నిర్ణయించబడ్డాయి. వ్యవస్థ (system) లో రెండే కొరతైన వనరులు ఉన్నాయి. అవి 1. ప్రతి రంగపు ఉత్పాదకత శక్తి 2. విదేశీ మారక ద్రవ్య సప్లై. దిగుమతులను రెండు రకాలుగా విభజించడం జరిగింది. అవి 1. పోటీ రహితమైనవి (non-competitive) పోటీ సహితమైనవి (competitive).

నమూనా కొన్ని లెక్కింపు ప్రయోగాలను జరిపింది భారతదేశ మూడవ పంచ ప్రణాళికకు సంబంధించి నిలకడను పరీక్షించడం (test the consistency) ఒకటి. మరొక ప్రయోగం ద్వారా వినియోగ రంగాలను ప్రణాళికా కాలంలో పరిమితి రంగాలు (constraining sectors) గా చూపించడం.

నమూనా ఆధారంగా కనుగొన్న షాడో ధరలు (Shadow prices) ముఖ్యంగా విదేశీ మారక ద్రవ్య షాడోధర, వనరుల కేటాయింపు గురించి మంచి అవగాహన నిచ్చాయి.

## 17.6 ముగింపు

నలభై సంవత్సరాలకు పైగా భారతదేశంలో ప్రణాళికా రచన కొనసాగుతూ వస్తోంది. ఎనిమిది పంచవర్ష ప్రణాళికలు పూర్తిచేసుకొని తొమ్మిది పంచవర్ష ప్రణాళికా కాలంలోకి అడుగుపెట్టాం. ఈ సందర్భంగా ప్రణాళికా నమూనాలను అధ్యయనం చేయడం అవసరం. ఈ భాగంలో ప్రముఖ ప్రణాళికా నమూనాల గురించి చెప్పుకున్నాం. సంపూర్ణ ప్రణాళికా లక్షణాలను గురించి, ప్రణాళికా రచన అవసరం గురించి క్లుప్తంగా చెప్పుకున్న తర్వాత ప్రథమంగా రూపొందించబడి; వ్యవహారంలోకి వచ్చిన హారడ్ - డోమర్ నమూనా గురించి చెప్పుకున్నాం. తరువాత మహలనోబిస్ రెండు రంగ, నాలుగు రంగ నమూనాల గురించి చెప్పుకున్నాం. హారడ్ - డోమర్ నమూనా మొదటి పంచవర్ష ప్రణాళికా రచనలో ఉపయోగింపబడింది. మహలనోబిస్ నమూనాల రెండవ పంచవర్ష ప్రణాళిక రూపొందనలో ఉపయోగించబడ్డాయి. తరువాత కాలంలో వచ్చిన ప్రణాళికల రూపొందనలో ఉపయోగించబడిన బహుళరంగ నిలకడ నమూనాలను అభిలషణీయ ప్రణాళికా నమూనాలను పాఠకుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని చర్చించడం జరిగింది.

## 17.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలకు సుమారు 40 పంక్తులలో జవాబులిమ్ము.**

1. వర్ధమాన దేశాలలో ప్రణాళికా రచన అవసరాన్ని, ప్రణాళికా లక్షణాల్ని వివరింపుము.
2. మహాలనోబిస్ రెండు-రంగాల ప్రణాళికా నమూనాను వివరింపుము.
3. బహుళరంగ నిలకడ ప్రణాళికా నమూనాల స్వభావములను వివరింపుము.

**II. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 20 పంక్తులలో జవాబులిమ్ము.**

1. హారడ్-డోమర్ నమూనాలను వివరింపుము.
2. భారీ పరిశ్రమల వ్యూహాన్ని సమర్థింపుము.
3. అభిలషణీయ ప్రణాళికా నమూనాల తరగతులను చెప్పి, వాటి స్వభావాన్ని వివరింపుము.

## 17.8 సంప్రదింపు గ్రంథాలు


1. S. Chakravarti, **The Logic of Investment Planning.**
2. S. Bhagwan Dahiya, **Development Planning Models, Vol. 1**
3. B.A. Chansarkar, **Models for Planning in India.**
4. Ashok Rudra, **Indian Planning Models.**
5. S. Chakravarti, **Development Planning, The Indian Experience.**
6. S. Chakravarti, **Selected Economic Writings.**


B R A O U

## 17.9 భావనలు

1. **ప్రణాళికా రచన :** ఉద్దేశ పూర్వకంగా ప్రభుత్వం ఆర్థిక నిర్ణయాలన్నిటిని దీర్ఘకాలానికి సంబంధించి సమన్వయపరచి, ప్రముఖ స్థూల ఆర్థిక చలరాశుల (జాతీయాదాయం, పెట్టుబడి, వినియోగం, ఉద్యోగిత మొదలైనవి)ను ప్రభావితం చేయడం, వాటి పోకడలను నడిపించడం, నియంత్రించడం ద్వారా ముందే నిర్ణయించిన జాతీయ అభివృద్ధి లక్ష్యాలను సాధించ ప్రయత్నించడాన్ని ఆర్థిక ప్రణాళికా రచనగా వర్ణించవచ్చు.
2. **ఆర్థిక ప్రణాళిక :** ఆర్థిక ప్రణాళిక అంటే రాశి రూపాన నిర్వచించిన ఆర్థిక లక్ష్యాల సమూహాన్ని నిర్దిష్ట ప్రణాళికా కాలంలో సాధించే ప్రయత్నంగా చెప్పుకోవచ్చు.

## 17.10 పదకోశం

| | | |
|---|---|---|
| Strategy | : | వ్యూహం |
| Targets | : | లక్ష్యాలు |
| Perspective Plan | : | దీర్ఘదర్శి ప్రణాళిక |
| Projections | : | విక్షేపాలు |
| Timepath | : | కాల పథము |
| Aggregate | : | సమష్టి |
| Closed | : | సంవృత |
| Objective Function | : | లక్ష్య ప్రమేయము |
| Structural Coefficients | : | నిర్మాణ గుణకాలు |
| Weighted average | : | భారిత సగటు |
| Multi sectoral consistency models | : | బహుళరంగ నిలకడ నమూనాలు |
| Optimising Planning Models | : | అభిలషణీయ ప్రణాళికా నమూనాలు |

రచయిత

ఆచార్య వి. లక్ష్మణరావు

B R A O U

# భాగం-18 : భారతదేశంలో పొదుపు, మూలధన సంచయనం

విషయక్రమం


18.0 లక్ష్యాలు

18.1 పరిచయం

18.2 పొదుపు వనరులు

18.2.1 మూలధన సంచయనం - మూలధన రకాలు

18.2.2 మూలధనం - అర్థం - దశలు

18.2.3 మూలధన ఉత్పాదన నిష్పత్తి

18.3 భారతదేశంలో దేశీయ పొదుపు ధోరణులు

18.3.1 దేశీయ పొదుపు ధోరణులు - పెరుగుతున్న పొదుపు రేటు

18.3.2 రంగాల వారీగా పొదుపు

18.3.3 ప్రైవేటు రంగం

18.3.4 కార్పొరేటు రంగం

18.3.5 పబ్లిక్ రంగం

18.3.6 తగ్గుతున్న /స్తబ్దంగా ఉన్న పొదుపు రేటు - కారణాలు

18.3.7 1991 ఆర్థిక సంస్కరణలు - పొదుపుపై ప్రభావం

18.3.8 పొదుపురేటు లక్ష్యాలు - వాస్తవాల తేడా

18.3.9 సమీక్ష ప్రభుత్వ చర్యలు

18.4 భారతదేశంలో మూలధన సంచయనం రేటు - ధోరణులు

18.4.1 వివిధ రంగాల ప్రాధాన్యత

18.4.2 స్థిర మూలధనం - ఇన్వెంటరీలు

18.4.3 పొదుపు పెట్టుబడుల వ్యత్యాసం

18.4.4 దేశీయ పొదుపు ప్రాధాన్యత

18.4.5 మూలధన అంచనాల్లో సమస్యలు

18.4.6 మూలధన సంచయనం నెమ్మదిగా పెరగడానికి కారణాలు

18.4.7 ప్రణాళికల్లో ద్రవ్యవనరుల సమీకరణ

18.4.8 పెట్టుబడి తీరు


BRAOU

18.5 ఉత్పాదిత/మూలధన నిష్పత్తిలో ధోరణులు

18.5.1 భారతదేశంలో O/K నిష్పత్తి ధోరణులు

18.5.2 రంగాలవారీ O/K నిష్పత్తులు

18.5.3 ICOR పెరుగుదలకు కారణాలు

18.5.4 O/K పరిస్థితి పెరుగుదలకు సూచనలు

18.6 ముగింపు

18.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

18.8 సంప్రదింపు గ్రంథాలు

18.9 భావనలు

18.10 పదకోశం

## 18.0 లక్ష్యాలు

ఆర్థికాభివృద్ధిలో పొదుపు మరియు మూలధనానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా భారతదేశ అనుభంలో పొదుపు మరియు మూలధన సంచయనం పరిమాణం మరియు గుణాత్మక మార్పులకు సంబంధించిన ధోరణులు, రేట్ల పట్ల అవగాహన పెంచడం, అల్ప పొదుపు, మూలధనానికి కారణాలు వెతకడం ఈ పాఠ్యాంశం ఉద్దేశ్యం. అదే విధంగా పెట్టుబడి నిర్ణయాలలో మూలధన - ఉత్పాదన నిష్పత్తి పాత్రను వివరిస్తూ, ఆ నిష్పత్తిలో కాలాంతరంగా వస్తున్న మార్పులను, ధోరణులను తెలుపటం మరో లక్ష్యం.

## 18.1 పరిచయం

భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల మౌళిక లక్షణాల్లో మూలధనం కొరత ఒకటి. "అల్పాదాయం - అల్ప పొదుపు - అల్ప పెట్టుబడి - అల్పాదాయం" అనే పేదరికపు విషవలయంలో చిక్కుకున్న ఈ ఆర్థిక వ్యవస్థల్లో వేగంగా అభివృద్ధి సాధించాలంటే, ఈ విషవలయాన్ని ఛేదించవలసి ఉంటుంది. అందు ఒక మార్గం పొదుపును ఎక్కువచేసి, ఆ పొదుపును మూలధనంగా వినియోగించడం. మూలధనం మొత్తం దేశంలో జరిగే పొదుపు పైన, విదేశాల నుంచి వివిధ రూపాల్లో వచ్చే పెట్టుబడులపై ఆధారపడి ఉంటుంది.

## 18.2 పొదుపు వనరులు

భారతదేశంలో పొదుపు వ్యక్తుల పొదుపు, సంస్థల పొదుపు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పొదుపుపైన ఆధారపడి ఉంటుంది. వ్యక్తుల పొదుపు రేటు అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. (1) ఆదాయ స్థాయి (2) ఆదాయ పంపిణీ (3) పొదుపును ప్రోత్సహించే వ్యవస్థల అభివృద్ధి (4) వ్యక్తి తన ఆర్థిక, సాంఘిక పరిస్థితులను మెరుగుపరచుకోవడానికి తగిన అవకాశాలు, ప్రోత్సాహాలు (5) సాంఘిక విలువలు, ముఖ్యంగా ఆర్థికాభివృద్ధికి సంబంధించినవి. వ్యాపార సంస్థల పొదుపు, అవి ఆర్జించే లాభాలు, మూలధనం తరుగుదల కోసం కూడ పెట్టిన నిల్వల నుండి వస్తుంది. ప్రభుత్వం పొదుపులు వాటి స్వంత పొదుపు ద్వార కాని, సలహాలు, సంస్థల నుంచి చేసే రుణాల ద్వారా సాధించడం జరుగుతుంది. పన్నుల నుండి వచ్చే ఆదాయానికి, వాటి ఖర్చుకు గల తేడా ప్రభుత్వం

చేసే పొదుపునకు మూలమౌతాయి. ప్రభుత్వం పొదుపును మించి ఋణాల ద్వారా పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పెట్టుబడి ప్రజలు, సంస్థలు ఇష్టపడి చేసిన పొదుపు ద్వారా జరగవచ్చు. లేదా ప్రభుత్వం 'లోటు బడ్జెట్' ద్రవ్యోల్బణ రీతుల్లో ద్రవ్యాన్ని సమకూర్చుకున్నప్పుడు జరిగే పొదుపు ప్రజల ఇష్టాన్ని బట్టి ఉండవపోవచ్చు.

### 18.2.1 మూలధన సంచయనం - మూలధనం రకాలు

ఉత్పత్తిలో సహాయపడే మానవ నిర్మితమైన వస్తువుల మొత్తాన్ని కలిపి మూలధనమని సాధారణంగా చెబుతుంటారు. కాని విద్య, పరిశోధన వంటి అంశాలు, పేద దేశాల్లో శ్రమ, ఉత్పాదకతను పెంచే వినియోగం కూడ మూలధనం అవుతుందన్న వాదనలు లేకపోలేదు. ఈ వివాదం దృష్ట్యా, మరియు ఆర్థికాభివృద్ధి విశ్లేషణ దృష్ట్యా మూలధనం భౌతిక లక్షణాలు ఆర్థిక విధులు, మరియు ఆధిపత్యం ప్రమాణాల దృష్ట్యా ఈ క్రింది తరగతులుగా విభజించవచ్చు. (1) సాంఘిక వ్యవస్థాపూర్వక మూలధనం (అవస్థాపన పెట్టుబడుల ఫలం), దీనిలో కూడ రెండు రకాలు (a) వస్తు సేవల ఉత్పత్తికి కావలసిన పెట్టుబడి ఆర్థిక వ్యవస్థా మూధనాన్ని సృష్టించడానికి పనికివచ్చేది (b) రవాణా, పోర్టు, రోడ్లు, రైల్వేలు, విద్యుచ్ఛక్తి, వాయువు, సమాచార వ్యాప్తి సౌకర్యాలు మొదలైనవి. (2) కర్మాగారం, యంత్రాలు, పనిముట్లు మొదలైనవి. (3) నిలువలు (4) వ్యావసాయిక మూలధనం (5) సాంఘిక వ్యవస్థా మూలధనం.

### 18.2.2 మూలధనం - అర్థము - దశలు

మూలధనాన్ని భౌతిక పునరుత్పత్తి చేయగల ఉత్పత్తి కారకాల రాశిగా గమనించినపుడు, కాలాంతరంగా ఈ మూలధన రాశిలో వచ్చే మార్పునే 'మూలధన సంచయం' అంటాం. మూలధన సంచయం ప్రధానంగా సంచితమైంది మరియు దానికదే ఏర్పాటు చేసుకొనేది (స్వయం పోషకం). ఈ ప్రక్రియలో మూడు దశలుంటాయి; (1) వాస్తవ పొదుపులుండటం మరియు వాటి పెరుగుదల; (2) పొదుపులను సమీకరించి వాటిని వివిధ రంగాలకు అందించడానికి కావలసిన పరపతి/ద్రవ్య సంస్థలుండటం, (3) మూలధన వస్తువుల కోసం చేసే పెట్టుబడికి ఈ పొదుపును వాడటం.

అందువల్ల పొదుపు, దాని ద్వారా వచ్చే అధిక పెట్టుబడి, మూలధన సంచయనం ఆర్థికాభివృద్ధి కారకాల్లో ముఖ్యమైందని చెప్పవచ్చు. మూలధన సంచయనం ఫలితంగా భౌతికశ్రమ ఉత్పాదకత కూడా పెరుగుతుంది.

### 18.2.3 మూలధన ఉత్పాదన నిష్పత్తి

ఒక ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన మూలధనం/ఉత్పాదన నిష్పత్తి తెలిసినపుడు మూలధన సంచయనం ఉత్పత్తి పెరుగుదలకు, దాని ద్వారా పొదుపు/పెట్టుబడుల పెరుగుదలకు, ఉత్పత్తి పెరుగుదలకు దారితీసి ఆర్థికాభివృద్ధి గమనాన్ని పెంచేదిగా ఉంటుంది.

మూలధనం/ఉత్పాదనం నిష్పత్తి ఒక యూనిట్ ఉత్పత్తికి సగటున ఎంత మూలధనం ఉపయోగంలో ఉందో, ఉండవలె అనేదాన్ని తెలియజేస్తుంది. ఈ నిష్పత్తిని సగటు మూలధనం/ఉత్పాదిత నిష్పత్తి (Average Capital/Output Ratio : K/O) అంటాం. దీనికి సరిపోయే నిష్పత్తి మరొకటుంది. అదే ఉపాంత మూలధన/ఉత్పాదిత నిష్పత్తి (Marginal Capital output Ratio : K/O). ఒక యూనిటు ఉత్పత్తి పెరగవలెనన్న మూలధనం ఎంత పెరగాలో ఈ నిష్పత్తి తెలుపుతుంది. సాంకేతిక కారణాలవల్లను, సాపేక్ష ఉత్పాదకాల ధరల్లోను వచ్చే మార్పుల కారణంగా మూలధన నిర్మాణంలో మార్పులు జరిగి ఈ నిష్పత్తి మార్పులు రావచ్చు. హరాడ్ - డోమర్

BR AOU

ఆర్థికాభివృద్ధి నమూనాలో ఇవ్వబడిన మూలధనం/ఉత్పాదిత నిష్పత్తి సహాయంతో పొదుపు రేటు ద్వారా జాతీయాదాయంలోని మార్పు రేటును తెలుసుకొనవచ్చు. అదే రీతిగా మన దేశంలో కూడా ప్రణాళికా రచనలో ఈ నిష్పత్తిని వాడటం జరుగుతుంది. పి.సి. మహలనబిస్ తయారుచేసిన ప్రణాళిక నమూనాలో దీని ప్రయోగం జరిగింది.

## 18.3 భారతదేశంలో దేశీయ పొదుపు ధోరణులు

స్వాతంత్ర్యానంతరం మన దేశంలో పొదుపు రేటును, పొదుపు తీరును అంచనా వేసేందుకు అనేక పరిశీలనలు జరిపారు. జాతీయ ఆర్థిక పరిశోధనా సంఘం (National Council of Applied Economic Research, NCAER) వారు 1948-49 నుంచి 1957-58 వరకు పొదుపు ధోరణులను లెక్కించి 'భారతదేశంలో పొదుపు' అనే గ్రంథాన్ని వెలువరించారు. అదే విధంగా కేంద్ర గణాంక సమాఖ్య (Central Statistical Organisation – CSO) మరియు రిజర్వు బాంకు (Reserve Bank of India – RBI) వారు 1948-49 నుంచి 1960-65ల వరకు వారు 1950-51 నుండి 1958-59 వరకు పొదుపు ధోరణులను అంచనా వేశారు.

### 18.3.1 దేశీయ పొదుపు ధోరణులు - పెరుగుతున్న పొదుపు రేటు

దేశీయ పొదుపు ధోరణుల్లో ప్రముఖమైంది పొదుపురేటులో గణనీయమైన పెరుగుదల. పట్టిక 18.1లో స్థూల జాతీయోత్పత్తిలో దేశీయ పొదుపు "పొదుపురేటుగా పరిశీలించినపుడు ఈ విషయం విదితమౌతుంది. 1950-51లో దేశీయ పొదుపు రేటు 10.4 శాతం కాగా 1990-91 నాటికి అది రెండింతలకన్న పైబడి పెరిగింది. అయితే సాలుసరిగా పోల్చినపపడు మాత్రం పొదుపురేటు హెచ్చుతగ్గులకు లోనవుతుంది. ఉదాహరణకు 1980-81లో పొదుపురేటు 21.2 శాతం కాగా, ఆ తర్వాతి కాలంలో అనగా 1988-89 నాటికి అంతకన్న తక్కువ లేదా స్తబ్దంగా ఉంటూ, 1990-91లో 1980-81 రేటును కొంత అధిగమించి 1991-92 నాటికి అత్యున్నత స్థాయికి చేరుకుంది. 1991-92 తర్వాతి రెండు సంవత్సరాల్లో పొదుపు రేటు పడిపోయి తిరిగి 1994-95లో అది 24.4 శాతానికి చేరి అత్యుత్తమ స్థాయిని చేరుకుంది. ఈ విధంగా దేశీయ పొదుపురేటు 1980-81 వరకు గణనీయ అభివృద్ధిని సాధించినా, ఆ పిదప మాత్రం కొంత హెచ్చు, తగ్గులకు గురియై పొదుపురేటు తగ్గడం గాని, లేదా స్తబ్దంగా ఉంటుంది. ఇట్టి పరిస్థితికి గల కారణాలను పట్టిక - 18.1 ద్వారా వివరిస్తాం.

### 18.3.2 రంగాలవారీ పొదుపు

దేశీయ పొదుపును అంచనా వేయడానికి ఆర్థిక వ్యవస్థను మూడు ప్రధాన రంగాలుగా విభజించడం జరిగింది. (1) ప్రైవేటు రంగం, (2) కార్పొరేటు రంగం, (3) ప్రభుత్వ రంగం.

సాధారణంగా ప్రైవేటు రంగం వ్యక్తులకు, స్వంత వ్యాపారులకు, భాగస్వామ్యాలకు పరిమితమై ఉంటుంది. కార్పొరేటు రంగం ఉమ్మడి వాటా కంపెనీలకు సంబంధించి ఉంటుంది. ప్రభుత్వరంగం ప్రభుత్వాలకు ఉంటే ఉత్పత్తి సంబంధమైన ఆస్తులకు, ప్రభుత్వాలకు ఉండే ఉత్పత్తి సంబంధమైన ఆస్తులకు, ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహించబడే పరిశ్రమలకు వర్తిస్తుంది. 1950 దశకంలో జాతీయ ఆర్థిక పరిశోధనా సంఘంవారు 1948-49 నుండి 1957-58 వరకు చేసిన అంచనాల ప్రకారం ప్రైవేటు (వ్యక్తుల) రంగం మొత్తం దేశీయ పొదుపులో 82 శాతం, కార్పొరేటు రంగం 3 శాతం, ప్రభుత్వరంగం 15 శాతం అందించాయి. కాగా రిజర్వుబాంకు వారి అంచనా ప్రకారం అవి వరుసగా 74.8 శాతం, 7.8 శాతం, 17.4 శాతం కలవు. అనగా దేశీయ పొదుపు ప్రధానంగా ప్రైవేటు

రంగంపై ఆధారపడి ఉంటుంది. ఆ పిదప ప్రాధాన్యతను సంతరించుకున్నది ప్రభుత్వ రంగం. కాగా తక్కువ ప్రాముఖ్యతను సంతరించుకున్నది ప్రైవేటు కార్పొరేటు రంగం.

### 18.3.3 ప్రైవేటు రంగం

ప్రణాళికల కాలంలో ఈ మూడు రంగాలు పొదుపుకు అందించే వాటాల్లో మార్పులు వస్తున్నాయి. అట్టి ధోరణులను పట్టిక 18.1లో పరిశీలించవచ్చు. మొత్తం కాలంలో కూడ ప్రైవేటు రంగం సుమారుగా 75 శాతం వరకు అందిస్తుంది. అయితే ఈ వాటా 1960, 1970 దశకాల్లో కొంత తగ్గి ఆ పిదప మళ్ళీ పెరిగింది. 1950-51 నుండి 1990-91 మధ్య దశకాల్లో 1960-61లో అతి తక్కువ (66.0 శాతం) 1990-91లో అతి ఎక్కువ (84.3 శాతం) వరకు మారింది. అయితే ప్రైవేటు రంగం పొదుపు స్థూల జాతీయోత్పత్తిలో శాతంగా మాత్రం 1990-91 వరకు నిరంతరంగా పెరుగుతున్న ధోరణిని తెలుపుతుంది. ఆ తర్వాతి కాలంలో మాత్రం కొంత తగ్గింది. ఈ విధంగా ప్రైవేటు (గృహ) రంగం అందించిన పొదుపు శాతంలో వచ్చిన మార్పుల ప్రభావం మొత్తం దేశీయ పొదుపు రేటు పై బాగా పడింది.

### 18.3.4 కార్పొరేటు రంగం

ప్రైవేటు కార్పొరేటు రంగం అందించిన వాటా మొదట్లో కొంత తక్కువగా ఉండి ఆ తర్వాతి కాలంలో పెరుగుదలను సూచిస్తుంది. అయితే మొదటి నాల్గు దశాబ్దాల్లో అతి తక్కువగా (7.9 శాతం) 1980-81లో అందించగా 1960-61లో మాత్రం అతి ఎక్కువగా 13.4 శాతం ఉంది. 1991-92 తర్వాత నుండి క్రమేపీ పెరుగుతుంది. ప్రైవేటు కార్పొరేటు రంగం అందిస్తున్న పొదుపు, స్థూల జాతీయోత్పత్తి నిష్పత్తిగా చూసినపుడు ఇది కొంత పెరుగుతున్న ధోరణినే తెలుపుతుంది.

### 18.3.5 పబ్లిక్ రంగం

స్థూల దేశీయ పొదుపుతో పబ్లిక్ రంగం అందిస్తున్న వాటా 1950-51లో 17.3 శాతం నుండి 1960-61 నాటికి 20.6 శాతానికి పెరిగింది. కాని ఆ తర్వాత క్రమంగా తగ్గనారంభించింది. 1990-91 నాటికి అది కేవలం 4 శాతానికి పడిపోయింది. ఆ తర్వాత రెండు సంవత్సరాలు కొంత పెరిగి 1993-94 నాటికి అది 1.2 శాతానికి పడిపోయింది. ఈ విధంగా గత 15 సంవత్సరాల కాలంలో ప్రభుత్వరంగం పొదుపు గణనీయంగా తగ్గిపోయింది. దేశీయ పొదుపు రేటు గత 15 సంవత్సరాల కాలంలో పడిపోవడానికి లేదా స్తబ్దంగా ఉండటానికి ప్రభుత్వ రంగం వాటా తగ్గడమే ప్రధాన కారణంగా కనిపిస్తుంది.

పై ధోరణులను పరిశీలించినపుడు దేశీయ పొదుపుకు సంబంధించి కొన్ని అంశాలు ప్రస్ఫుటమౌతాయి. ప్రణాళికలు ఆరంభమైనప్పటి నుండి (1950-51) 1980-81 వరకు పొదుపు గణనీయంగా పెరిగింది. ఈ పెరుగుదల చాల సందర్భాల్లో ఆశించిన దానికన్న తక్కువ వృద్ధి జరిగింది. సమకాలీన వర్ధమాన దేశాల్లో పొదుపు రేట్లను పోల్చినపుడు మనదేశంలో ఏర్పడిన పొదుపు రేటు ఎక్కువగా ఉంటూ వచ్చింది. ఆర్థర్ లెవిస్, డబ్ల్యు. డబ్ల్యు. రాస్టో వంటి ఆర్థికశాస్త్రవేత్తలు అభిప్రాయపడినట్లు 'ఒక దేశం స్వయం పోషకమైన అభివృద్ధిని సాధించడానికి' ఉండవలసిన పొదుపురేటును మనం సాధించుకోగలిగాము. కేవలం జాతీయోత్పత్తిలో 2 లేదా 3 శాతం ఉన్న విదేశీ పెట్టుబడితో పోల్చినపుడు పొదుపు విషయంలో మనం సాధించిన ప్రగతి గణనీయంగా ఉన్నట్లుగా భావించాలి.

BRAOU

పట్టిక-18.1 : సంస్థాగత రంగాల్లో దేశీయ పొదుపు అంచనాలు (ప్రస్తుత ధరల్లో) (రూ॥లు కోట్లలో)

| రంగాలు | 1950-51 | 1960-61 | 1970-71 | 1980-81 | 1990-91 | 1991-92 | 1992-93 | 1993-94 |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. ప్రైవేటు గృహరంగం | 718 | 1362 | 4873 | 21848 | 106914 | 109804 | 10838 | 125396 |
| (a) మొత్తం దేశీయ పొదుపులో శాతం | 73.6 | 66.0 | 71.8 | 75.9 | 84.3 | 77.9 | 77.4 | 80.9 |
| (b) స్థూల దేశీయ ఉత్పత్తిలో శాతం | 7.7 | 8.4 | 11.3 | 16.1 | 20.0 | 17.8 | 15.4 | 15.9 |
| 2. ప్రైవేటు కార్పోరేటు రంగం | 8.9 | 276 | 657 | 2284 | 14443 | 14490 | 20804 | 31135 |
| (a) మొత్తం దేశీయ పొదుపులో శాతం | 9.1 | 13.4 | 9.7 | 7.9 | 11.3 | 10.2 | 14.7 | 19.7 |
| (b) స్థూల దేశీయోత్పత్తిలో శాతం | 1.0 | 1.7 | 1.5 | 1.7 | 2.7 | 3.2 | 3.0 | 4.0 |
| 3. పబ్లిక్ రంగం | 168 | 425 | 1253 | 4654 | 5436 | 12735 | 10893 | 1994 |
| (a) మొత్తం దేశీయ పొదుపులో శాతం | 17.3 | 20.6 | 18.5 | 16.2 | 4.0 | 9.0 | 7.7 | 1.2 |
| (b) స్థూల దేశీయోత్పత్తిలో శాతం | 1.8 | ·2.6 | 2.9 | 3.4 | 1.0 | 2.1 | 1.5 | 0.2 |
| 4. మొత్తం దేశీయ పొదుపు 1+2+3 | 975 | 2063 | 6783 | 28786 | 126793 | 142029 | 140635 | 158493 |
| స్థూల దేశీయోత్పత్తిలో శాతం | 10.4 | 12.7 | 15.7 | 21.2 | 23.7 | 23.1 | 20.0 | 20.2 |

ఆధారం : భారత ప్రభుత్వం - ఆర్థిక సర్వే 1993-94

BRAOU

### 18.3.6 తగ్గుతున్న/స్తబ్దంగా ఉన్న పొదుపు రేటు - కారణాలు

అయితే ఒక అసంతృప్తి కరమైన లక్షణం ఏమంటే ఈ మధ్య కాలంలో అనగా, 1981-82 నుండి 1986-87 మరియు 1991-92 తర్వాత పొదుపురేటు పడిపోవడం, లేదా కొంత స్తబ్దతకు గురికావడం, ముఖ్యంగా సరళీకృత ఆర్థిక విధానాన్ని 1991లో ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఈ ధోరణి కొంత విచిత్రంగా తోస్తుంది. ఆర్థికశాస్త్రజ్ఞులు దీనికి గల కారణాలను వెతక నారంభించారు. అందులో సులభంగా గోచరించేది ప్రభుత్వరంగం పొదుపు బాగా పడిపోవటం. బడ్జెట్‌లో రెవెన్యూలోటు విపరీతంగా పెరగడం, ప్రణాళికేతర వ్యయం బాగా పెరగడం, ప్రభుత్వరంగ సంస్థల లాభసాటితనం తగ్గిపోవడం, వంటి కారణాల వల్ల ప్రభుత్వరంగ పొదుపు కొంత కుంచించుకు పోయింది.

జాతీయాదాయ వృద్ధిరేటులో వచ్చే తాత్కాలిక ఒడుదుడుకల కారణంగా కూడ పొదుపురేటు ప్రభావితమౌతుందన్నది మరో అంశం. స్వల్పకాలంలో వినియోగ ప్రవృత్తి మారదని భావించి జాతీయాదాయ పెరుగుదలలో వచ్చిన మార్పే పొదుపు మార్పును నిర్ధారిస్తుందని పేర్కొన్నారు. 1990-91లోని అధిక పొదుపురేటును, అదే విధంగా 1994-95లోని అధిక పొదుపు రేటును ఆ సంవత్సరాల్లో సాధించిన అధిక ఆదాయ పెరుగుదలేనని ఒక అభిప్రాయం. అయితే 1992-93లో ఆదాయం గణనీయంగా పెరిగినప్పటికి పొదుపురేటు పడిపోవడం ఒక చిక్కుముడిగా (puzzle) మిగులుతుంది. దీనికి కొన్ని ప్రత్యేక కారణాలునట్లు కొందరు ఆర్థిక శాస్త్రజ్ఞులు విశ్లేషించారు. 1992లో ద్రవ్యపరమైన కుంభకోణాలు బయటపడటం వల్ల గృహరంగం పొదుపు కొంత తగ్గిందని దీనికి తోడు 'స్టాక్' ధరలు పడిపోవడం వల్ల కూడ ప్రైవేటు రంగం పొదుపు తగ్గిందనడానికి నిదర్శనం. 1992లో బంగారం దిగుమతిని సరళీకృత పరచడం వల్ల బంగారం దిగుమతి పెరిగి ప్రైవేటు పొదుపు కొంత తగ్గింది. 1992-93లో పెరిగిన జాతీయాదాయం వ్యవసాయం వల్ల ఎక్కువగా సంక్రమించింది. కాగా పారిశ్రామిక ఉత్పత్తి కేవలం 2.2 శాతమే ఉండగా వ్యవసాయేతర రంగంలో ఉపాంత వినియోగ ప్రవృత్తి కొంత ఎక్కువగా ఉండటం వల్ల పొదుపు పడిపోవడానికి అవకాశం ఉందని కొందరు ఆర్థిక శాస్త్రస్నులు వాదించారు. సరళీకృత ఆర్థిక విధానాన్ని ప్రవేశపెట్టిన అనంతరం మన్నిక గల (Consumer Durbles) వినియోగవస్తువులపై ప్రైవేటు రంగం చేసిన వ్యయం పెరిగిందని, అందువల్ల ప్రైవేటు రంగం పొదుపురేటు కొంత తగ్గడం వల్ల కూడ దేశీయ పొదుపు రేటు తగ్గిందని భావించడం జరుగుతూంది. 40 సంవత్సరాల ప్రణాళికాభివృద్ధి ఫలితంగా ఆదాయ అసమానతలు తగ్గడం కాదుగదా పైగా హెచ్చు పెరిగాయి. అందువల్ల ఆర్థిక వ్యవస్థలో దాదాపు 20 శాతంతో మధ్య తరగతి కుటుంబాల వర్గం ఒకటి ఆవిర్భవించింది. ఆర్థిక సరళీకృత విధానం ఫలితంగా, మధ్య తరగతి, హెచ్చు ఆదాయవర్గాల ప్రజలు వాడే మన్నికగల వస్తూత్పత్తి (consumer durables) పెరిగి, పోటీ పెరిగి 'వస్తు సంస్కృతి' పెరుగుతున్న నేపథ్యంలో ఈ అంశం కొంత ప్రాధాన్యత కల్గి ఉంది.

### 18.3.7 1991 ఆర్థిక సంస్కరణలు - పొదుపుపై ప్రభావం

ప్రైవేటు రంగం పొదుపురేటు 1990-91లో 20 శాతం ఉండగా 1993-94 నాటికి అది 15.9 శాతానికి పడిపోయింది. మొత్తం ప్రైవేటు రంగం పొదుపులో దాదాపు సగభాగంగా ఉంటున్న గృహరంగ భౌతిక పొదుపు (Household physical saving) కూడ గణీయంగా పడిపోవడం వల్ల కూడ గృహరంగం అందించే పొదుపు రేటు తగ్గడం ఒక కారణం. స్థూల దేశీయ ఉత్పత్తిలో గృహరంగం భౌతిక పొదుపు వాటా 1990-91లో అతి హెచ్చుగా (11.3 శాతం) ఉండగా 1993-94 నాటికి అది 5.6 శాతానికి పడిపోయింది. ఇదే రకమైన ధోరణి 1980-81 నుండి కొనసాగుతున్న నేపథ్యంలో పొదుపురేటు పడిపోవడానికి దీన్ని ఒక ముఖ్యమైన అంశంగా పరిగణించవలసి ఉంటుంది. పట్టిక 18.2ను గమనింపుము.

BRAOU

**పట్టిక - 18.2 : రంగాలవారీగా దేశీయ పొదుపు (ప్రస్తుత ధరల్లో)**

1981-1994 (GDPలో శాతం)

| సంవత్సరం | ప్రైవేటు గృహ రంగం | ప్రైవేటు కార్పోరేటు రంగం | పబ్లిక్ రంగం | స్థూల దేశీయ పొదుపు |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| 1980-81 | 16.1 | 1.7 | 3.4 | 21.2 |
| 1981-82 | 13.7 | 1.6 | 4.5 | 19.8 |
| 1982-83 | 12.9 | 1.6 | 4.4 | 19.0 |
| 1983-84 | 14.1 | 1.5 | 3.3 | 18.9 |
| 1984-85 | 13.7 | 1.7 | 2.8 | 18.2 |
| 1985-86 | 14.6 | 2.0 | 3.2 | 19.8 |
| 1986-87 | 14.2 | 1.8 | 2.7 | 18.7 |
| 1987-88 | 17.0 | 1.7 | 2.2 | 20.9 |
| 1988-89 | 17.3 | 2.2 | 2.0 | 21.5 |
| 1989-90 | 18.1 | 2.6 | 1.6 | 22.3 |
| 1990-91 | 20 | 2.7 | 1.0 | 23.7 |
| 1991-92 | 17.8 | 2.6 | 1.7 | 23.1 |
| 1992-93 | 15.5 | 2.8 | 2.1 | 20.0 |
| 1993-94 | 15.9 | 4.0 | 0.2 | 20.2 |

ఆధారం : కేంద్ర గణాంక సంస్థ (CSO), National Accurents Statistics

B R A O U

### 18.3.8 పొదుపురేటు లక్ష్యాలు - వాస్తవాల తేడా

దేశీయ పొదుపు రేటులో సాధించిన ప్రగతి గణనీయమైందే అయినప్పటికి, ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి అవసరాల దృష్ట్యా ఇది సరిపోయినంతగా లేదు. వివిధ ప్రణాళికల్లో సాధించవలసిన పొదుపురేటు లక్ష్యాన్ని, వాస్తవంగా సాధించిన రేటు తక్కువగా ఉండటం జరుగుతుంది. అయితే కొన్ని ప్రణాళికల్లో ఆశించిన దానికన్న ఎక్కువరేటు కూడ సాధించక పోలేదు. మొదటి ప్రణాళికలో పెట్టుబడి రేటును జాతీయాదాయంలో 5 శాతం నుండి 8 శాతానికి రెండవ ప్రణాళికలో 11 శాతానికి పెరగడం పొదుపురేటు పెరగడంవల్లే సాధ్యమయిందని చెప్పవచ్చు. మూడవ ప్రణాళికలో ఆశించినదానికన్న పొదుపురేటు హెచ్చుగా ఉంది. అయితే ఏడు, ఎనిమిది ప్రణాళికలకు వచ్చేటప్పటికి పొదుపురేటు ఆశించిన దానికన్న వాస్తవరేటు ఎంతో వెనకబడి ఉంది. తాత్కాలికంగా పెట్టుబడిని సమకూర్చుకోడానికి లోటు ద్రవ్యం, విదేశీ పెట్టుబడి, ఋణాలపై ఎక్కువగా ఆధారపడవలసి వస్తుంది.

### 18.3.9 సమీక్ష - ప్రభుత్వ చర్యలు

మన దేశంలో ఇంకను సంభావ్యతా పొదుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గుర్తించడం జరిగింది. ఆదాయ సంపన్న వర్గాల్లో 'అతి వినియోగం' పెరుగుతున్న దృష్ట్యా పొదుపును పెంపొందించుకొనే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. పొదుపురేటు పెరగడానికి అనువైన పరిస్థితులను సృష్టించడానికి చేపట్టిన చర్యలను

సమీక్షిస్తూ ముందు ముందు చేబట్టవలసిన చర్యలను చర్చించడం ఎంతేని అవసరం. ప్రభుత్వం ఇంత వరకు చేపట్టిన చర్యలను, చేబట్టవలసిన చర్యలను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు; (1) సాధారణ చర్యలు (2) ప్రత్యేక చర్యలు.

**సాధారణ చర్యలు**

సాధారణ చర్యలను తిరిగి ఐదు విధాలుగా విభజించవచ్చు. (1) ద్రవ్య సంస్థలు (2) వడ్డీరేటు (3) ద్రవ్యోల్బణ (4) ఆదాయ పంపిణీ మరియు (5) కోశ సంబంధమైనవి.

**ద్రవ్య సంస్థలు :** ప్రైవేటు రంగంలో వ్యక్తులు, సంస్థల నుండి పొదుపులను సేకరించడానికి తగినన్ని ద్రవ్యసంస్థలను ఏర్పాటు చేయడం ఎంతేని అవసరం. ఇట్టి అవస్థాపన సౌకర్యం వల్ల సులభంగా పొదుపును సమీకరించడానికి వీలు ఏర్పడుతుంది. వాణిజ్యబాంకులను విస్తరించడం, జీవిత భీమా, ప్రావిడెంట్ ఫండ్ వంటి సంస్థల ఏర్పాటు అవసరం. మొదట ఈ సంస్థల ఆవిర్భావం పట్టణాలకే పరిమితం కావడం వల్ల ఈ ప్రాంతాల నుండి మాత్రమే పొదుపును సమీకరించడం జరిగింది. 1950లో రిజర్వుబాంకువారి అంచనా ప్రకారం గ్రామీణ రంగం కన్న పట్టణరంగంలో $3^1/_2$ రేట్ల పొదుపు జరిగింది. అయితే 1969లో వాణిజ్య బాంకుల జాతీయీకరణ మొదట గ్రామీణ అర్ధ-పట్టణ ప్రాంతాల్లో బాంకు బ్రాంచీలు విస్తరించడం వల్ల పొదుపులను పెంచే అవకాశం పెరిగింది. అయితే గ్రామీణుల్లో 'బాంకు అలవాటు' (Banking habits) పెరగకపోవడం వల్ల ఇంకా అవి ప్రాచుర్యాన్ని పొందలేకపోయాయి. ముందు ముందు ఈ లోపాన్ని సరిచేయవలసి ఉంటుంది.

ఇవే సంస్థలు కేవలం పొదుపును సమీకరించడమే కాక వాటిని వివిధ రంగాల్లో అవసరమున్న వారికి అందించ వలసి ఉంటుంది. ఇవి పొదుపును అందించేవారికి, పొదుపును గ్రహించేవారికి మధ్యవర్తిగా ఉంటూ సేవ నందిస్తాయి. పొదుపు సంక్రమ వినియోగం జరిగే తీరుగా ఇవి తోడ్పడతాయి. కాబట్టి బాంకుల అందుబాటు తనాన్ని పెంచుతూ, గ్రామీణుల్లో బాంకు అలవాట్లను పెంచి చిన్న మొత్తాలుగా ఉన్న పొదుపులను సమీకరించడానికి ఉచిత చర్యలను చేబట్టాలి.

**వడ్డీరేటు :** ప్రైవేటు రంగంలో వ్యక్తుల్లో గాని, సంస్థల్లోగాని పొదుపు చేయగల ఇచ్ఛను పెంపొందించడంలో వడ్డీరేటు కీలకపాత్ర వహిస్తుంది. హెచ్చు, అనుకూల వడ్డీరేటు ఉన్నట్లయితే తప్పకుండా పొదుపు పెరుగుతంది. ద్రవ్యోల్బణ రేటుకు అనుగుణంగా, పొదుపు ప్రవృత్తిని పెంపొందిండానికి అనువైన రీతిగా వడ్డీరేట్లను ఎప్పటి కప్పుడు సవరించవలసి ఉంటుంది. కాని మన దేశంలో వాస్తవ పరిస్థితిని పరికించినపుడు వడ్డీరేటు, ద్రవ్యోల్బణం రేటుకన్న ఎంతో వెనకబడి ఉంటున్నాయి. అయినప్పటికీ కొన్ని సంవత్సరాల్లో పొదుపు పెరిగింది. ఈ మధ్య గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చిట్ ఫండ్స్, ఫైనాన్స్ కంపనీల విస్తృతి ద్వారా బాంకుల డిపాజిట్లు తగ్గుతున్నాయి. అవి ఎక్కువ వడ్డీరేటును ఇస్తూ పొదుపును ఆకర్షించగల్గుతున్నాయి. ఈ విధంగా ఆర్థికవ్యవస్థలో 'సంభావ్య పొదుపు' (potential saving) అవకాశాలున్నట్లు తెలుస్తుంది. వడ్డీరేట్ల ప్రోత్సాహంతో దీన్ని నిజ పొదుపుగా మార్చే వీలుంది.

**ద్రవ్యోల్బణం :** ధరల పెరుగుదల సాధారణంగా పొదుపుకు అనువైన పరిస్థితులు కల్పిస్తుంది. ధరలు పెరిగినపుడు లాభాలు పెరగడం, తద్వారా వ్యాపార, ధనికవర్గాల్లో ఉన్న హెచ్చు పొదుపు ప్రవృత్తి కారణంగా పొదుపు పెరుగుతుంది. కాని ఇదే సందర్భంలో నల్లధనం ఎక్కువగా ఉండటంవల్ల అనుత్పాదక, ఆడంబర యుతమైన

విలాసవంతమైన వస్తు వినియోగానికి వ్యయం పెరిగే అవకాశం కూడ ఉంది. దీని ప్రదర్శనా ప్రభావం వల్ల మధ్య తరగతి వినియోగంపై ప్రభావం ఏర్పడుతుంది. దానివల్ల పొదుపు తగ్గుతుంది. ద్రవ్యోల్బణ కాలంలో అల్పాదాయ వర్గాల్లో కొనుగోలుశక్తి తగ్గి చిన్న మొత్తాలుగానైనా చేసే పొదుపు చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. నిజమైన పొదుపు తగ్గుతుంది. అందువల్ల ద్రవ్యోల్బణ పరిస్థితిని అరికట్టి అల్ప స్థాయిలో ఉంచవలసిన అవసరం ఎంతేని ఉంది.

అయితే కార్పోరేటు రంగంలో పొదుపుకు కొంత ఎక్కువ అవకాశం ఉన్న కారణంగా వివిధ ప్రోత్సాహకాలతో ఈ రంగంలో పొదుపును పెంచవలసి ఉంటుంది. సరళీకృత ఆర్థిక విధానం ప్రవేశపెట్టిన పిదప ఈ విధంగా సమకూర్చే అవకాశాన్ని పెంపొందించడం అవసరం.

**ఆదాయ పంపిణీ :** ఆదాయ అసమానతలు పెరుగుతున్నపుడు హెచ్చు ఆదాయ తరగతుల్లో ఉన్న హెచ్చు పొదుపు ప్రవృత్తి వల్ల ఈ వర్గం ద్వారా పొదుపు ఎక్కువగా ఏర్పడమున్నని భావించబడుతుంది. కాని వాస్తవంగా భారతదేశంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నప్పటికీ పొదుపుపై దాని ప్రభావం నిర్దిష్టంగా లేదని చెప్పడం జరిగింది. అయితే సామాజిక శ్రేయస్సు దృష్ట్యా ఆదాయ పంపిణి సమానత్వం వైపు జరుపుతూనే ప్రజల్లో పొదుపు ప్రవృత్తిని పెంపొందిస్తూ పొదుపును పెంచవలసి ఉంటుంది.

ఆర్థిక సరళీకరణ అనంతర స్థితిలో కార్పోరేటు రంగంలో సంభావ్య పొదుపు పెరగడానికి అవకాశం ఉన్న కారణంగా ఈ వనరును సక్రమంగా వినియోగించుకోవలసి ఉంటుంది. అప్పటికే ఆ ధోరణి కొంత కనబడుతుంది.

**కోశ సంబంధ అంశాలు :** కోశ సంబంధ అంశాల్లో ప్రధానంగా గమనించదగింది పన్నుల విధింపు. పన్ను విధింపు ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచి తద్వారా ప్రభుత్వ పొదుపును పెంచవచ్చు. అయితే ఈ వనరుకు కొన్ని పరిమితులు ఉంటాయి. పరోక్ష పన్నుల శాతాలను ఎక్కువగా విధించినపుడు ఇది ధరల పెరుగుదలకు దారితీసి ద్రవ్యోల్బణకు ఆజ్యం పోయవచ్చు. అదే విధంగా ఆదాయ పన్ను రేట్లను పెంచడం వల్ల పని ఉత్సాహం తగ్గి దీర్ఘకాలంలో ఉత్పత్తికి నిరుత్సాహం ఏర్పడి రాబడి తగ్గే ప్రమాదం ఉంది. వాస్తవంగా భారతదేశంలో నిరంతరం పెరిగిన ఆదాయ పన్ను రేట్ల ద్వారా పన్ను ఎగవేత జరిగింది. తాత్కాలికంగా ఈ మధ్యకాలంలో ఈ రేట్లను చాలవరకు తగ్గించడం జరిగింది. గరిష్ఠంగా ఉన్న పన్ను 70 శాతాన్ని 30 శాతానికి తగ్గించడం జరిగింది. అదే విధంగా కార్పోరేటు పన్నుల విషయంలో కూడ కొంత సడలింపు జరిగింది.

ప్రణాళికేతర వ్యయం విశృంఖలంగా పెరుగుతున్న కారణంగా ప్రభుత్వ ఆర్థిక లోటు పెరుగుతుంది. దీనివల్ల ప్రభుత్వరంగ పొదుపు క్రమేపీ తగ్గుతుంది. కాబట్టి రెవెన్యూ ఖాతాలో మిగులు ఏర్పడునట్లు చూడవలసి ఉంటుంది. లోటును భర్తీ చేసుకొనడానికి లోటు ద్రవ్య విధానాన్ని పాటించడం చాలకాలం జరిగి ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణకు ఆజ్యం పోస్తున్న ధోరణిలో గత ఐదారేళ్ల ఆ లోటును తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ ఒకటి రెండు సంవత్సరాల్లో తప్పితే చాల సంవత్సరాల్లో ఈ లోటు తగ్గాల్సిన శాతానికి తగ్గలేదు. చర్యలను ఈ వైపు మరింత పటిష్ఠపరచ వలసిన అవసరం ఎంతేని కలదు.

**ప్రత్యేక చర్యలు :** పైన పేర్కొన్న సాధారణ పొదుపు చర్యలేకాకుండా మూడు పొదుపు రంగాల్లో పొదుపు ప్రోత్సహించ డానికి చర్యలు గైకొనవలసి ఉంటుంది.

**ప్రైవేటు రంగం :** దేశీయ పొదుపును బహుళంగా అందించేది ప్రైవేటు రంగమని అప్పటికే గమనించారు. అందులో చిన్న చిన్న మొత్తాలలో పొదుపు చేసేవారిని అనుకూలమైన పథకాలను అందించి ఆకర్షించవలసి ఉంటుంది. జాతీయ పొదుపు పథకాల్లో కొంత విశాలాన్ని మార్పులతో జాతీయ పొదుపు సర్టిఫికేట్లు యూనిట్ ట్రస్టుల యూనిట్లలో

BRAOU

పెట్టుబడి పెట్టడానికి ప్రోత్సాహాలను కల్పించవలసి ఉంటుంది. మ్యుచ్యువల్ ఫండ్ పథకం తొలిదశలో విజయం పొందిన తీరును చూస్తే నమ్మకమైన, ఎక్కువ ఫలితాలనివ్వగల పథకాల ద్వారా పొదుపును సేకరించే అవకాశం ఉందని తెలుస్తుంది. డిపాజిట్లు, 'పెన్షన్' మరియు 'ప్రావిడెంట్ ఫండ్' పొదుపు సర్టిఫికేట్లను విస్తృతంగా ప్రచారం చేసి పొదుపును ఆకర్షించవలసి ఉంటుంది. 'జీవిత భీమా'లో ఎప్పటికప్పుడు వినూత్న పథకాలను ప్రవేశపెట్టడం వల్ల పెద్ద మొత్తంలో పొదుపులను ఆకర్షించుకోగల్గింది. తద్వారా దీర్ఘకాలిక మూలధనాన్ని ఏర్పాటు చేస్తుంది.

మనం ఇదివరకే చెప్పుకున్నట్లు ప్రైవేటురంగం పొదుపులో దాదాపు సగభాగం భౌతిక వస్తు రూపేణ ఉంది. ఇది నేరుగా మూలధన కల్పనకు దోహదపడుతుంది. అందువల్ల అసంఘటిత గ్రామీణ/వ్యవసాయ రంగంఓ భౌతిక వస్తు రూపేణ పొదుపును ప్రోత్సహించవలసి ఉంటుంది. ఇది నేరుగా మూలధన సంచయనానికి తోడ్పడుతుంది. భారీ, దీర్ఘకాలిక 'భౌతిక వస్తువును పెంచలేక పోయినప్పటికీ ఇది ఉత్పత్తికి ఎంతో దోహదపడుతుంది. కాబట్టి ఈ రంగంలో భౌతికరూపమైన పొదుపును ప్రోత్సహించవలసి ఉంటుంది.

**కార్పొరేటు రంగం :** ప్రస్తుతం పొదుపుకు అందిస్తున్న వాటా తక్కువే అయినప్పటికీ, పెరుగుతున్న పారిశ్రామికీకరణ, ముఖ్యంగా ఆర్థిక సరళీకరణ పిదప ఈ రంగం పెరగడానికి కొంత అనువైన వాతావరణం ఏర్పడింది. తద్వారా కార్పొరేటు రంగం విస్తరించి పొదుపు వాటాను మరింత పెంచే అవకాశం ఉంది. అయితే వివిధ కంపనీల మధ్య ఏర్పడిన పోటీని ఎదుర్కోడానికి చేస్తున్న అమ్మకపు వ్యయాలు మొదలగు వాటిపై ఎక్కువగా ఖర్చుచేయడం జరుగుతుంది. వీటిని తగ్గించాల్సి ఉంటుంది. తిరిగి పెట్టుబడిగా లాభాలపై రాయితీలను ఇచ్చి మూలధన పెరుగుదకు తోడ్పడాలి. అదే విధంగా ఉత్పత్తి వ్యయాలను తగ్గించడానికి అనువైన సాంకేతిక పద్ధతులను పాటించే విధంగా సహాయపడవలసి ఉంటుంది. వీటివల్ల పెట్టుబడిరంగం విస్తృతమౌతుందని భావించడం జరుగుతుంది.

**పబ్లిక్ రంగం :** పబ్లిక్‌రంగం పొదుపు ప్రధానంగా రెండు, మూడు అంశాల నుండి ఏర్పడుతుంది. ప్రస్తుత రాబడిని గరిష్ఠం చేసుకొని, ప్రస్తుత ప్రభుత్వ వ్యయాలను, అందులో ముఖ్యంగా ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించుకొని పొదుపును సాధించడం. అనేక అంచనాలను బట్టి మన దేశంలో పన్ను ద్వారా పొందే రాబడి అవకాశాలు ఎక్కువగాను ఉన్నాయి. ప్రస్తుత ప్రభుత్వ ఆదాయం మొత్తం జాతీయోత్పత్తిలో 20 శాతం మాత్రమే ఉంది. ఇంకా పెంచడానికి వీలుంది. గ్రామీణరంగంలోని ధనిక వర్గం నుండి పన్నుల ద్వారాను, పన్నుల ఎగవేతను అరికట్టడంవల్లనూ, విలాస/మన్నికగ వస్తువులపై ఎక్సైజు సుంకాన్ని పెంచడం వంటి చర్యల ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకొనే అవకాశం ఉంది.

పబ్లిక్ రంగ సంస్థల నుండి ఎప్పుడూ కూడ ఆశించినంత పొదుపు ఎప్పుడూ సమకూరలేదు. ప్రభుత్వరంగ సంస్థల్లో నెలకొన్న సామర్థ్యం అల్పంగా ఉండటం, అనుత్పాదక శక్తి ఎక్కువగా ఉండటం, హేతుబద్ధమైన ధరల విధానం లేకపోవడం వల్ల చాలా సంస్థలు నష్టాల్లో ఇరుక్కుపోవడంవల్ల తగిన రీతిగా పొదుపును సమకూర్చుకో లేకపోతున్నాయి. ఈ అన్నింటి విషయంలో తగు చర్యలు చేపట్టి ప్రభుత్వ రంగాన్ని మెరుగుపరచవలసి ఉంది.

అల్పాదాయంగల దేశమే అయినప్పటికీ మన దేశంలో ప్రణాళికలల కాలంలో ముఖ్యంగా మొదటి మూడు దశాబ్దాల కాలంలో 'అల్పాదాయం-అల్ప పొదుపు' విషవలయాన్ని కొంతవరకు ఛేదించగలిగాం. అభివృద్ధి ప్రక్రియలో హెచ్చు పొదుపు ప్రవృత్తి గల ధనికవర్గాలకు అనుకూలంగా ఆదాయ పంపిణీ జరగడం, వ్యవసాయేతర రంగాల వాటా పెరగడం, గ్రామాలకన్నా పట్టణాల ఆదాయాలు వేగంగా పెరగడం వంటి కారణాల వల్ల పొదుపు రేటు గణనీయంగా పెరిగింది. పొదుపునుప్రోత్సహించడానికి ప్రభుత్వం తీసుకున్న ప్రోత్సాహక చర్యలు, ఇస్తున్న రాయితీలు, ద్రవ్యసంస్థల ఏర్పాటు వంటి చర్యల మూలంగా కూడ పొదుపురేటు బాగా పెరిగింది. అయితే 1980

తర్వాత పొదుపురేటు తగ్గడం లేదా స్తబ్ధతకు గురికావడానికి గల కారణాలను సరిగా విశ్లేషించి ఉచిత చర్యలను చేబట్టినపుడు ఆర్థిక వ్యవస్థలో నెలకొని ఉన్న సంభావ్యత పొదుపును వాస్తవ పొదుపుగా మార్చి వేగవంతమైన మూలధన కల్పనకు సుగమనం ఏర్పరచాలి.

## 18.4 భారతదేశంలో మూలధన సంచయనం రేటు - ధోరణులు

ఒక దేశంలో కల్పించబడిన మూలధనాన్ని స్థూల దేశీయ మూలధన కల్పన (జి.డి.సి.యఫ్.) Gross Domestic Capital Formation గా పేర్కొంటూ దీనిలో తరుగుదల కలిసి ఉంటుంది. సంచయనం రేటును దేశీయ జాతీయోత్పత్తిలో (జి.డి.పి.) భాగంగా శాతంలో కొలుస్తాము. జి.డి.సి.యఫ్ నుండి తరుగుదల తీసివేస్తే 'నికర దేశీయ మూధన సంచనం' ఏర్పడుతుంది. విషయ వివరణకై జి.డి.సి.యఫ్‌ను తీసుకొని ప్రణాళికల కాలంలో దాని ధోరణులను వివరించడమైంది.

మొదటి ప్రణాళిక కాలంలో మూలధన కల్పన రేటు కేంద్ర గణాంక సంస్థ (సి.యస్.ఓ.) ననుసరించి 7.5 శాతం కాగా జాతీయ ఆర్థిక పరిశోధనా సంఘం (NCAER) వారి ననుసరించి 8.2 శాతం ఉంది. 1950-51 మొదలు మొత్తం ప్రణాళికల కాలంలో మూలధన సంచయనం రేటు ధోరణిని పరిశీలించడానికి తగిన దత్తాంశాన్ని క్రింది పట్టిక 18.3లో చూపడం జరిగింది..

**పట్టిక-18.3 : స్థూల దేశీయ మూలధన కల్పన (జి.డి.పి. శాతంగా)**

| సంవత్సరం | పబ్లిక్ రంగం | ప్రైవేటు రంగం | మొత్తం | తగుళ్ళు/ వదలివేతలు | సరిచేసిన మొత్తం |
|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| 1950-51 | 2.8 | 8.3 | 11.1 | 0.9 | 10.2 |
| 1960-61 | 7.0 | 8.9 | 15.9 | 0.2 | 15.7 |
| 1970-71 | 6.5 | 10.6 | 17.1 | 0.5 | 16.6 |
| 1980-81 | 8.7 | 12.3 | 20.9 | 1.8 | 22.7 |
| 1990-91 | 9.7 | 15.9 | 25.7 | 1.4 | 27.1 |
| 1991-92 | 9.2 | 13.7 | 22.9 | 0.7 | 23.6 |
| 1992-93 | 8.9 | 14.4 | 23.3 | 1.3 | 22.0 |
| 1993-94 | 8.9 | 12.4 | 21.3 | 0.9 | 20.4 |

1950-51 నుండి 1990-91 వరకు స్థూల దేశీయ మూలధన కల్పన రేటు గణనీయంగా పెరిగింది. 1950-51లో ఈ రేటు 10.2 శాతం ఉండగా 1990-91 నాటికి 27.1 శాతానికి పెరిగింది. అయితే ఆర్థిక సంస్కరణలు చేబట్టిన 1991 పిదప మాత్రం ఆ రేటు క్రమేపీ తగ్గుముఖం పట్టి 1993-94 నాటికి అది 20.4 శాతానికి పడిపోయింది. అదే విధంగా అంతకు ముందు కూడ 1980 దశకంలో దాదాపు 20 శాతం లోపు చాల కాలం స్తబ్దంగా ఉంది.

BRAOU

మూలధన సంచయనం రేటును పెంచి సత్వరమైన అభివృద్ధిని సాధించాలన్నది ప్రణాళికల ముఖ్యోద్దేశం. ఈ ఉద్దేశ్యం మేరకు వివిధ ప్రణాళికలలో సాధించదలచిన మూలధనం రేటును నిర్దేశించడం జరుగుతూ వచ్చింది. అయితే వాస్తవంగా సాధించిన మూలధన సంచయనం రేటు అంచనాలను చేరుకోలేకపోయినప్పటికీ, సాధించిన ప్రగతి మాత్రం గణనీయమైందని చెప్పవచ్చు. ప్రతి ప్రణాళికాంతంలో సాధించిన మూలధన సంచయనం రేటు అంతకుముందున్న ప్రణాళికాంతంలో సాధించిన దానికన్న ఎక్కువగా ఉంటూ వచ్చింది. ఒక్క ఆరవ ప్రణాళిక మినహాయించి ఎనిమిదవ ప్రణాళికలో ఉద్దేశించిన 23.2 శాతం మూలధన సంచయనం రేటు వాస్తవంగా సాధించలేకపోవచ్చు.

### 18.4.1 వివిధ రంగాల ప్రాధాన్యత

భారతదేశంలో మూలధన కల్పన ప్రైవేటు, పబ్లిక్ రంగాల నుండి ఏర్పడుతుంది. అయితే కాలాంతరంగా వీటి ప్రాధాన్యతల్లో మార్పులు వచ్చాయి. 1950-51లో ప్రభుత్వరంగం స్థూల దేశీయ ఉత్పత్తిలో కేవలం 2.8 శాతం మాత్రమే ఉండగా 1990-91 నాటికి అది 9.7 శాతానికి పెరిగింది. అయితే ఆ తర్వాతి కాలంలో అది కొంత తగ్గింది. 1950-51లో పబ్లిక్‌రంగంవాటా మొత్తం మూలధన సంచయనంలో 25 శాతం ఉండగా 1993-94 నాటికి 40 శాతానికి పెరిగింది. దీనికి భిన్నంగా ప్రైవేటురంగంలో ఏర్పడుతున్న మూలధన సంచయనం 1950-51లో 75 శాతం కాగా 1993-94 నాటికి 60 శాతానికి పడిపోయింది. ఆ విధంగా ప్రభుత్వరంగంలో మూలధన సంచయనం రేటు ప్రైవేటు రంగం మూలధన సంచయనం రేటుకన్నా వేగంగా పెరిగి తన ప్రాముఖ్యతను పెంచుకుంది.

అయితే 1980-81 తర్వాత వచ్చిన ధోరణులను పరిశీలించగా 1981-82 నుండి 1986-87 మధ్య పబ్లిక్‌రంగం వాటా ప్రైవేటురంగంలోని గృహరంగం మరియు కార్పోరేటు రంగాలకన్నా హెచ్చు వాటాను సంతరించుకొంది. కాని ఆ పిదప పబ్లిక్ రంగం వాటా తగ్గగా, కొంతకాలం గృహరంగంలో గణనీయమైన మార్పు వచ్చింది. 1991-92 తర్వాత మాత్రం మళ్ళీ తగ్గింది. ప్రైవేటు కార్పోరేటు రంగం మాత్రం 1987-88 నుండి వరసగా తన వాటాను పెంచుకుంటూ వస్తూంది.

### 18.4.2 స్థిర మూలధనం - ఇన్వెంటరీలు

స్థూల మూలధన కల్పనలో రెండు భాగాలుంటాయి: (1) స్థూల స్థిర మూలధన కల్పన (2) ఇన్వెంటరీలు (స్టాక్స్). భవనాలు, నిర్మాణాలు, యంత్రాలు, సామాగ్రి కలిసి స్థూల స్థిర మూలధన కల్పన కాగా ఆహార నిల్వలు, ఇతర స్టాక్‌లను ఇన్వెంటరీలుగా పరిగణిస్తాం. స్థూల మూలధన కల్పనలో స్థూల స్థిరమూలధనం (Gross Fixed Capital Formation) హెచ్చు భాగాన్ని కల్గి ఉంటుంది. 1980-81 నుండి 1993-94 మధ్య స్థూల స్థిర మూలధన కల్పన రేటు 19.3 శాతం నుండి 23.2 శాతం వరకు మారుతూ వచ్చింది. దీనికి భిన్నంగా ఇన్వెంటరీల మూలధన కల్పనరేటు 0.4 శాతం నుండి 4.1 శాతం వరకు మారింది. అనగా స్థూల స్థిర మూలధనం అతి హెచ్చుభాగంలో ఉంది. నిజంగా ఈ స్థూల స్థిరమూలధన సంచయనం రేటే ఆర్థికాభివృద్ధిలో కీలకమైన పాత్ర వహిస్తుంది. అయితే మన ఆర్థిక వ్యవస్థలో అప్పుడప్పుడు ఈ ఇన్వెంటరీల శాతం పెరగడం వల్ల స్థూల స్థిర మూలధన కల్పన రేటుకు విఘాతం ఏర్పడుతుంది. సాంకేతికంగా ఇది పెట్టుబడిలో భాగమే అయినప్పటికి ఇది కొంత అనుచితమైన పరిణామంగా గుర్తించాలి.

### 18.4.3 పొదుపు - పెట్టుబడుల వ్యత్యాసం

ఇంకొక ముఖ్యమైన లక్షణం పొదుపును పెట్టుబడిగా మార్చడానికి సంబంధించింది. 1975 నుండి 1977 వరకు తప్పితే మిగతా అన్ని సంవత్సరాల్లో దేశీయ పొదుపును పూర్తిగా ఉపయోగించుకోవడం జరిగింది.

B R A O U

అందువల్లనే మూలధన సంచయనం రేటులో వచ్చిన మార్పును పొదుపురేటు నిర్దేశించేదిగా ఉంది. 98 శాతానికి పైబడి దేశీయ పొదుపు నుండి మూలధన సంచయనం జరుగుతున్న కారణంగా పొదుపు రేటు నిర్దేశించేదిగా ఉంది. 98 శాతానికి పైబడి దేశీయ పొదుపు నుండి మూలధన సంచయనం జరుగుతున్న కారణంగా పొదుపు రేటులో వచ్చే మార్పులను బట్టి మూలధన సంచయనంలో మార్పులు వస్తున్నాయి.

### 18.4.4 దేశీయ పొదుపు ప్రాధాన్యత

భారతదేశ మూలధన కల్పనలో ఇంకొక లక్షణం దేశీయ పొదుపుతో పెట్టుబడిని కొనసాగించడం. మొత్తం మూలధన కల్పనలో 97 నుండి 98 శాతం వరకు దేశీయ పొదుపుతో ఏర్పడిందే. ముఖ్యంగా 1970వ దశకంలో ఈ శాతం 99 వరకు ఉంది. విదేశీ పెట్టుబడి రాబడులు స్థూల దేశీయ ఉత్పత్తికి పోల్చినపుడు సాధారణంగా 2 శాతం మాత్రమే. అయితే వివిధ సంవత్సరాల్లో ఇది 0.1 శాతం నుండి 4 శాతానికి మారింది. ఈ విధంగా మన ఆర్థిక వ్యవస్థలో స్వయం సమృద్ధమైన ఉత్పత్తి ఆధారాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆర్థిక వ్యవస్థకు మంచి పటుత్వాన్ని ఆపాదించి పెట్టింది. (పట్టిక 18.4 చూడుము.)

**పట్టిక-18.4 : దేశీయ పొదుపు, మూలధన కల్పన, విదేశీ మూలధనం (జి.డి.పి.లో శాతం) మార్కెట్‌ధరల్లో**

| సంవత్సరం | స్థూల దేశీయ పొదుపు | నికర విదేశీ మూలధనం | మొత్తం మూలధనం |
|---|---|---|---|
| 1. | 2. | 3. | 4. |
| 1980-81 | 21.2 | 1.5 | 22.7 |
| 1981-82 | 19.8 | 1.6 | 21.4 |
| 1982-83 | 19.0 | 1.4 | 20.4 |
| 1983-84 | 18.9 | 1.2 | 20.1 |
| 1984-85 | 18.2 | 1.4 | 19.7 |
| 1985-86 | 19.8 | 2.4 | 22.2 |
| 1986-87 | 18.7 | 2.2 | 20.9 |
| 1987-88 | 20.9 | 2.0 | 22.9 |
| 1988-89 | 21.5 | 3.1 | 24.6 |
| 1989-90 | 22.3 | 2.7 | 25.0 |
| 1990-91 | 23.7 | 3.4 | 27.1 |
| 1991-92 | 23.1 | 0.5 | 23.6 |
| 1992-93 | 20.0 | 2.0 | 22.0 |
| 1993-94 | 20.2 | 0.3 | 20.5 |

ఆధారం : CSO NAS Issues

BRAOU

### 18.4.5 మూలధన అంచనాల్లో సమస్యలు

వ్యవసాయరంగంలో, గృహరంగంలో ప్రణాళికయుతం కాని పెట్టుబడులు పెట్టడం జరుగుతుంది. నీటి పారుదల వనరులను సృష్టించే భౌతిక వనరులపై పెట్టిన పెట్టుబడిని గృహరంగంలో పొదుపుగా గణించడం జరిగింది. ఈ సందర్భంగా గృహరంగ పెట్టుబడి అంచనాలు అనుమానాస్పదంగా మారి 'హెచ్చు అంచనాకు' (over estimation) గురి అయ్యే ప్రమాదం ఉంది. అదే విధంగా వ్యవసాయ ధాన్యాల నిల్వకు సంబంధించి, నిర్మాణాలకు సంబంధించిన అంచనాలు మూలధన వస్తువులను దిగుమతి చేసుకొన్నప్పుడు 'ఓవర్ ఇన్ వాయిసింగ్' వల్ల మూలధన అంచనాలను 'హెచ్చు'గా చూపెట్టడం జరుగుతుంది.

### 18.4.6 మూలధన సంచయనం నెమ్మదిగా పెరగడానికి కారణాలు

పరిమాణాత్మకంగా మూలధన సంచయనం రేటులో పెద్ద మార్పు వచ్చినప్పటికీ, ఇది చాల నెమ్మదిగా పెరిగి ప్రస్తుత స్థాయిని చేరుకోవడానికి సుదీర్ఘమైన కాలం పట్టింది. ఇట్టి నెమ్మదిగా పెరిగిన పెట్టుబడికి 'కారణాలను, ఆ తర్వాత ముఖ్యంగా ఆర్థిక సంస్కరణల అనంతరం తగ్గిన రేటుకు కారణాలను విశ్లేషించడం అవసరం. మనం ఇదివరకే చెప్పినట్లు పెట్టుబడి ప్రధానంగా దేశీయంగా ఏర్పడే పొదుపు స్థాయి పై ఆధారపడి ఉంటుంది. కాబట్టి పొదుపు పెరగడానికున్న అవరోధాలే పెట్టుబడికి కూడ వర్తిస్తాయి. సాధారణంగా పొదుపు ఎక్కువగా ఉన్న సంవత్సరాల్లో పెట్టుబడి రేటు కూడ ఎక్కువగానే ఉంది. రెండవ ప్రణాళిక కాలంలో 'దీర్ఘఫలన కాల' పరిశ్రమల్లో హెచ్చుగా పెట్టుబడి పెట్టడం వల్ల 1960-61 నాటికి ప్రభుత్వరంగం వాటా పెరిగింది. అయితే ప్రైవేటు రంగం అంతగా పెరగలేదు. తత్కారణంగా స్థూలదేశీయ మూలధనం రేటు తక్కువగా ఉంది. అంతేకాకుండా విదేశీ సహాయంపై ఆధారపడవలసి వచ్చింది. అదే తీరు ధోరణి మూడవ ప్రణాళికలలో కొనసాగింది. ఫలితంగా విదేశీయ సహాయం అవశ్యకత మరింత పెరిగింది. కాని విదేశీ మారక ద్రవ్యం లోటు కారణంగా తర్వాతి ప్రణాళికల్లో విదేశీ సహాయం పాత్రను చాలవరకు తగ్గించుకోవడం జరిగింది.

ఇంతేకాకుండా ప్రణాళిక వ్యూహాలను సక్రమంగా అమలుచేయకపోవడం వల్ల మూలధన సంచయనం రేటు అల్పంగా మాత్రమే పెరిగింది. భౌతిక లక్ష్యాల సాధనకు కావలసిన ద్రవ్య వనరులను సమకూర్చలేకపోవడం వల్ల పెట్టుబడి కొంత కుంటుపడింది. ప్రభుత్వ రంగంలోని మౌళిక పరిశ్రమల ఉత్పత్తులకు ప్రభుత్వ నిధుల కొరత కారణంగా తానే స్వయంగా డిమాండును సృష్టించలేక పోయింది. ఇంతవరకే పేర్కొన్న తీరుగా ప్రభుత్వ రంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యల దృష్ట్యా అంతర్గత వనరులను ఏర్పాటు చేసుకోలేకపోవడం వల్ల మూలధన సంచయనం రేటు అనుకున్న రీతిగా పెరగలేకపోయింది. దాదాపు 1975-76 వరకు నిరంతరంగా కొనసాగిన ఆహార దిగుమతులకు గాను కొఱతగా ఉన్న విదేశీమారక ద్రవ్యాన్ని వాడటం వల్ల పరిశ్రమలకు కావలసిన యంత్ర, సాంకేతిక దిగుమతులు తగ్గి, పరిశ్రమల అభివృద్ధికి అవరోధంగా నిలిచింది.

పై కారణాల వల్ల స్థూల దేశీయ మూలధనం రేటు నెమ్మదిగా పెరగడమే కాకుండా నూతన ఆర్థిక విధానాన్ని ప్రవేశపెట్టిన పిదప మూలధన సంచయనం రేటు పడిపోవడం మరో అసంతృప్తికర పరిణామం. ప్రైవేటు కార్పోరేటు రంగం స్థూల దేశీయ పొదుపుకు అందించే వాటా పెరిగినప్పటికీ, ప్రభుత్వరంగం వాటా గణనీయంగా తగ్గింది. ప్రైవేటు గృహరంగం వాటా కూడ ఈకాలంలో తగ్గిపోవడం మరో గమనించ దగ్గ విషయం. ఇది బహుశా ప్రైవేటు భౌతిక పొదుపు తగ్గడం వల్ల ఈ పరిణామం ఏర్పడి ఉంటుంది. ఇది గ్రామీణ రంగంలో క్షీణిస్తున్న పెట్టుబడి ధోరణిని తెలుపుతుంది. దీనికిసంబంధించిన ధోరణులను 18.4 పట్టికలో గమనించవచ్చు.

### 18.4.7 ప్రణాళికల్లో ద్రవ్య వనరుల సమీకరణ

ఈ సందర్భంగా పబ్లిక్ రంగంలో వివిధ ప్రణాళికల్లో ద్రవ్యవనరుల సమీకరణను పరిశీలించుట కూడ కొంత అవసరమే. పట్టిక 18.5లో ఎనిమిది పంచవర్ష ప్రణాళికల్లో ప్రభుత్వరంగానికి ద్రవ్య వనరుల సమీకరణకు సంబంధించిన వివరాలు పొందుపరచడం జరిగింది. ఇందులో దేశీయ బడ్జెట్ వనరులను మూడు విభాగాలుగా చూపెట్టడం జరిగింది. (i) ప్రస్తుత రాబడి నుండి మిగుళ్ళు (ii) ప్రభుత్వరంగ సంస్థల మిగుళ్ళు (iii) మూలధన వసూళ్ళు. లోటు ద్రవ్యం మరియు విదేశీ వనరులను ఇతర వనరులుగా పేర్కొనడం జరిగింది. కాలాంతరంగా సమకూర్చిన మొత్తం ప్రణాళిక ద్రవ్య వనరుల్లో మూలధన వసూళ్ళ వాటా హెచ్చుగా ఉంటూ కొంత హెచ్చు తగ్గుదలకు గురి అవుతూంది. ఐదవ ప్రణాళిక నుండి పెరుగుదలను సూచిస్తుంది. పబ్లిక్ రంగ సంస్థల మిగుళ్ళు మొదటి ఐదు ప్రణాళిక నుండి పెరగనారంభిస్తుంది. ప్రస్తుత రాబడుల మిగుళ్ళు మొదటి ఆరు ప్రణాళికల్లో గణనీయంగాఉంటూ ఏడు ఎనిమిది ప్రణాళికల్లో బాగా పడిపోయింది. లోటు ద్రవ్యం వాటా ఐదవ ప్రణాళికలో కొంత తక్కువగా ఉంటూ మిగతా ప్రణాళికల్లో ఇది 13.2 శాతం నుండి 20.4 శాతం వరకు మారుతూ ఉంది. విదేశీ వనరుల వాటా మొదటి మూడు ప్రణాళికలో పెరిగి ఆ తర్వాత తగ్గ నారంభించింది.

**పట్టిక-18.5 : పబ్లిక్ రంగంలో ప్రణాళిక పెట్టుబడి వనరుల సమీకరణ (రూ. కోట్లలో)**

| ప్రణాళికా (కాలం) | దేశీయ బడ్జెటరీ వనరులు | | | | | |
|---|---|---|---|---|---|---|
| | ప్రస్తుత రెవెన్యూ/మిగులు | ప్రభుత్వరంగ సంస్థల/మిగులు | మూలధన రాబడులు | లోటు ద్రవ్యం | విదేశీ వనరులు | మొత్తం |
| 1. | 2. | 3. | 4. | 5. | 6. | 7. |
| మొదటి ప్రణాళిక (1951-56) | 637 (32.5) | 115 (5.8) | 686 (35.0) | 333 (17.0) | 189 (9.6) | 1960 |
| రెండవ ప్రణాళిక (1956-61) | 1,063 (22.7) | 167 (3.6) | 1,439 (30.0) | 954 (20.4) | 1,049 (22.5) | 4,672 |
| మూడవ ప్రణాళిక (1961-66) | 2,473 (28.8) | 435 (5.1) | 2,113 (24.6) | 1133 (13.2) | 2423 (28.3) | 8,577 |
| నాల్గవ ప్రణాళిక ((1969-74) | 4,044 (25.0) | 1431 (8.8) | 6,538 (40.5) | 2,060 (12.8) | 2,087 (12.9) | 16,160 |
| ఐదవ ప్రణాళిక (1974-79) | 16,936 (41.6) | 2583 (6.3) | 12,424 (30.5) | 3,560 (8.6) | 5209 (12.8) | 40,712 |
| ఆరవ ప్రణాళిక (1980-85) | 22,039 (19.8) | 18,634 (16.8) | 45,935 (41.4) | 15,684 (14.1) | 8,529 (7.7) | 1,10,821 |
| ఏడవ ప్రణాళిక (1985-90) | 3,647 (2.0) | 29,325 (16.4) | 1,01,218 (56.7) | 28,256 (15.3) | 16,124 (9.2) | 1,78,570 |
| ఎనిమిదవ ప్రణాళిక (1992-97) | 35,005 (8.0) | 1,48,140 (34.1) | 2,02,255 (46.5) | 20,000 (4.6) | 28,700 (6.6) | 4,34,100 |

BRAOU

వివిధ అంశాల్లో కాలాంతరంగా వచ్చిన మార్పులు ఆయా ప్రణాళికల్లో ఇచ్చిన పెట్టుబడి ప్రాధాన్యతలు, అభివృద్ధి వ్యూహం, సమకాలీన ఆర్థిక స్థితిపైన ఆధారపడి ఉన్నాయి.

### 18.4.8 పెట్టుబడి తీరు

మూలధన కల్పన విషయంలో స్థూల పరిణామాత్మకమైన మార్పులతో పాటు వివిధ రంగాలలో దాని పంపిణీని పరిశీలించడం అంతే ముఖ్యం. వివిధ రంగాలకు కేటాయించిన పెట్టుబడి వనరులను బట్టి మూలధన కల్పన తీరును అంచనా వేయవచ్చు. వివిధ ప్రణాళికలో వివిధరంగాలకు కేటాయించిన ప్రభుత్వరంగం మరియు ప్రైవేటురంగాలకు కలిపి చేసిన పెట్టుబడి వివరాలను పట్టిక 18.6లో పేర్కొనడం జరిగింది.

**పట్టిక-18.6 : ప్రణాళికలల్లో రంగాల వారీ పెట్టుబడి (పబ్లిక్ + ప్రైవేటు రంగాలు)**

**(మొత్తం పెట్టుబడిలో శాతాలు)**

| క్రమ సంఖ్య | ప్రణాళికలు | I | II | III | IV | VI | VII | VIII |
|---|---|---|---|---|---|---|---|---|
| (1) | వ్యవసాయం | 15.0 | 12.0 | 14.0 | 16.4 | 15.2 | 11.2 | 18.6 |
| (2) | గనులు, త్రవ్వకాలు | } | } | } | } | 6.1 | 6.7 | 5.0 |
| (3) | ఉత్పత్తిరంగం | 6.0 | 27.0 | 29.0 | 26.7 | 23.6 | 26.0 | 23.6 |
| (4) | విద్యుచ్ఛక్తి, గ్యాస్, నీరు | 29.0 | 13.0 | 16.0 | 15.9 | 12.1 | 13.7 | 12.8 |
| (5) | నిర్మాణం | - | - | - | - | 2.7 | 1.9 | 2.6 |
| (6) | రవాణా | } | } | } | } | 9.4 | 9.9 | 11.0 |
| (7) | కమ్యూనికేషన్లు | 27.0 | 21.0 | 17.0 | 18.2 | 1.5 | 2.0 | 3.3 |
| (8) | సేవలు | 23.0+ | 19.0 | 16.0 | 15.7 | 29.4 | 28.6 | 23.1 |
| (9) | ఇన్వెంటరీలు | - | 8.0 | 8.0 | 7.1 | - | - | - |
| (10) | మొత్తం | 100.00 | 100.00 | 100.00 | 100.00 | 100.00 | 100.00 | 100.00 |

+ ఇతరాలు కలిపి ఉన్నాయి

ఆధారము : వివిధ ప్రణాళిక ముసాయిదాలు

మొదటి ప్రణాళిక తప్ప మిగితా అన్ని ప్రణాళికల్లోను పారిశ్రామిక రంగానికి కేటాయింపు హెచ్చుగా ఉంది. రెండవ ప్రణాళిక మొదలుకొని పారిశ్రామికీకరణ కిచ్చిన ప్రాధాన్యత ఈ కేటాయింపు ద్వారా విదితమౌతుంది. అయితే భారీ కీలక పరిశ్రమలకు ఎక్కువ ప్రాధాన్యత నివ్వటం జరిగి చిన్న పరిశ్రమలు నిర్లక్ష్యానికి గురి అయ్యాయి. మొదటి నాల్గు ప్రణాళికల్లో రవాణా కమ్యూనికేషన్లు రెండవపాత్ర వహించగా తర్వాతి ప్రణాళికలో దానిపాత్ర బాగా తగ్గిపోయింది. విద్యుచ్ఛక్తి, గ్యాస్ మరియు నీరు కలిపి నాల్గవ స్థానాన్ని ఆక్రమించాయి. అయితే ఆ తర్వాతి ప్రణాళికల్లో దీని వాటా క్రొద్దిగా పడిపోయి అదే నాల్గవ స్థానాన్ని కొనసాగిస్తుంది. సేవారంగంలో మొదటి నాల్గు ప్రణాళికన్న తర్వాతి ప్రణాళికల్లో గణనీయమైన పెరుగుదల జరిగి దాదాపు ప్రథమ స్థానాన్ని ఆక్రమిస్తుంది. మొదటి నాల్గు ప్రణాళికల్లో ఇన్వెంటరీల క్రింద ఉన్న కేటాయింపులు తర్వాతి ప్రణాళికల్లో అసలే చోటు చేసుకోలేదు. ఈ విధంగా ప్రణాళికల్లో వివిధ రంగాలకు పంపిణీ చేసిన పెట్టుబడి ప్రాధాన్యతల్లో కాలాంతర మార్పులు సంతరించుకొన్నది. మొదటి నాలుగు ప్రణాళికల్లో రవాణా, శక్తి నీరుకు ప్రాధాన్యతనిచ్చి అవస్థాపన

BRAOU

సౌకర్యాల విస్తృతి మూలధన కల్పన జరిగింది. తర్వాతి ప్రణాళికల్లో గనులు, పరిశ్రమలు, వ్యవసాయం కలుపుకొని ఉత్పత్తిరంగాలకు ప్రాధాన్యతను పెంచడం జరిగింది. పరిశ్రమల రంగంలో కూడ యంత్రాల నుత్పత్తి చేసే యంత్రాలు, వాటి ఉత్పాదకాలైన ఉక్కు వంట మౌళిక పరిశ్రమలకు కేటాయింపు బహుళంగా పెరిగింది. టర్బో జెనరేటర్లు, పవర్ బాయిలర్లు, మెటలర్జికల్ పరికరాలు, యంత్ర పరికరాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, విద్యుత్ మోటారు పరిశ్రమల కేటాయింపు పెరిగి మూలధన వస్తూత్పత్తి రంగంలో 'మూలధన కల్పన' జరిగింది.

సేవల రంగం కేటాయింపు గణనీయంగా పెరగడంతో విద్య, శాస్త్ర పరిశోధన, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, సాంఘిక సంక్షేమం వంటి అంశాల్లో మూలధన కల్పన జరిగి ఆర్థిక వ్యవస్థ పెరుగుదలకు దోహదపడుతుంది. అయితే వ్యవసాయిక ప్రాధాన్యత గల మన దేశంలో వ్యవసాయ రంగానికి పెట్టుబడి కేటాయింపులు తగినంతగా లేవు. దీనికి తోడుగా ఈ మధ్యకాలంలో వ్యవసాయంలో 'మూలధన క్షీణత' ఏర్పడుతుందన్న అంశం కొంత కలవర పరచేదిగా ఉంది. ఒక రకంగా వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం, వ్యవసాయరంగంలో ప్రభుత్వ పెట్టుబడి సన్నగిల్లడం వల్లే ఈ ప్రమాదం సంభవిస్తుంది. ఇది అసంపూర్ణ అభివృద్ధికి దారితీస్తుంది.

పారిశ్రామిక రంగానికి ఇస్తున్న ప్రాధాన్యత ఫలితంగా తలెత్తే సమస్య పట్టణీకరణ-పక్షపాత అభివృద్ధి వైఖరి. పరిశ్రమలన్నీ నగర పరిసరాల్లో ఏర్పాటు అవుతున్న దృష్ట్యా అవసస్థాపన సౌకర్యాలు కూడ పట్టణాలకే ఎక్కువ అందుబాటులోకి వచ్చాయి. ఈ విధంగా మూలధన కల్పనలో ప్రాంతీయ వ్యత్యాసాలు ఏర్పడుతున్నాయి. దీనికి తోడు హెచ్చు సాంకేతిక పద్ధతుల అవలంబన, కేంద్రీకృత ఉత్పత్తి ధోరణి పెరగడం వల్ల ఉద్యోగావకాశాలు పెరగక శ్రమశక్తి వృధాపోతుంది. కాబట్టి పెట్టుబడి తీరులో శ్రమ సాంద్రమైన ఉత్పత్తి ప్రక్రియలకు ప్రాధాన్యత నిచ్చి, ప్రాంతీయ, రంగాలవారీ మూలధన కల్పనలో ఉన్న లోటుపాట్లను సవరించవలసిన అవసరం ఎంతేని కలదు.

## 18.5 ఉత్పాదిత/మూలధన నిష్పత్తిలో ధోరణులు

ఒక ఆర్థిక వ్యవస్థ వృద్ధి సాంద్రత ప్రధానంగా రెండు నిష్పత్తులపై ఆధారపడి ఉంటుంది. (i) I/Y : Ratio పెట్టుబడి జాతీయాదాయ నిష్పత్తి - అనగా ఉత్పత్తి ప్రక్రియలో ఉపయోగించిన పునరుత్పత్తి సంపద/ జాతీయాదాయం.

(ii) O/K Ratio : మూలధన/ఉత్పాదన నిష్పత్తి. ఇవ్వబడిన ఉత్పత్తి కాలంలో ఇది సగటు మూలధనం ఉత్పాదికతను సూచిస్తుంది. వేరే రకంగా చెప్పాలంటే ఆర్థిక వ్యవస్థలో మొత్తంగా వాడబడిన పునరుత్పత్తి మూలధనపు యూనిటు ఒక్కంటికి పొందే ప్రతిఫలాన్ని ఇది సూచిస్తుంది.

అభిలషణీయమైన ఉత్పత్తి పద్ధతిని ఒకసారి ఎంపికచేస్తే, ఆ పద్ధతిలో ఒక నిష్పత్తి ఉంటుంది. అదే ΔO/I (అదనపు ఉత్పాదన/పెట్టుబడి). అంటే ఉపాంత ఉత్పాదన/మూలధన నిష్పత్తి (Marginal O/K ratio). దాన్నే వేరే విధంగా Incremental Capital/Output Ratio (ICOR) అనవచ్చు. అయితే ఇది ప్రస్తుతం ఉన్న O/K నిష్పత్తికి సమానమైంది కాదు. కాలక్రమంగా పెట్టుబడి (I) అనేది (K) మూలధనంలో కలుస్తూ దానిని పెంచుతూ పోతూ ఉంటుంది. అందువల్ల O/K నిష్పత్తి నెమ్మదిగా చివరకు ΔO/I నిష్పత్తిగా రూపొందుతుంది. ప్రణాళికాయుతమైన ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో అనుగుణమైన ఉత్పాదనను పొందడానికి కొలతగా ఉన్న పెట్టుబడిని వివిధ రంగాలలో పంపిణీ చేయడానికి ఈ నిష్పత్తి బాగా తోడ్పడుతుంది.

హారాడ్-డోమర్ వృద్ధి నమూనాలో ఈ నిష్పత్తి కీలకమైన పాత్ర వహిస్తుంది. మన దేశంలో కూడ రెండవ పంచవర్ష ప్రణాళిక కోసం అనుసరించిన ఆచార్య మహలనోబిస్ నమూనాలో O/K నిష్పత్తిని వాడటం అంచనావేయడం జరిగింది. ఆ నమూనాలో ఆర్థిక వ్యవస్థను రెండు రంగాలుగా విభజించడం జరిగింది. ఉత్పాదక వస్తూత్పత్తి రంగం (K రంగం) మరియు వినియోగ వస్తూత్పత్తిరంగం (C రంగం) వినియోగ వస్తూత్పత్తి రంగాన్ని

BRAOU

తిరిగి ఆధునిక ($C_1$), చిన్నతరహా ($C_2$), సేవల ($C_3$) రంగాలుగా విభజించి ఆయారంగాలలో ఉత్పాదన, మూలధన నిష్పత్తులను ఈక్రింది విధంగా అంచనా వేశారు. అవి ఐదు సంవత్సరాల వరకు నిలకడగా ఉంటాయని భావించారు. ఆయా నిష్పత్తులను బట్టి అనువైన పెట్టుబడి పంపిణీ విధానాన్ని చేపట్టడం జరిగింది.

| రంగము | (O/K ratio : ఉత్పాదన మూలధన నిష్పత్తి) |
|---|---|
| ఉత్పాదక వస్తూత్పత్తి రంగం (K రంగం) | 0.20 |
| వినియోగ వస్తూత్పత్తి రంగం | |
| $C_1$ – ఆధునిక, ఉత్పత్తిరంగం | 0.35 |
| $C_2$ – చిన్న, మధ్య తరహా రంగం | 1.25 |
| $C_3$ – సేవలు | 0.45 |

ఈ విధంగా వృద్ధి నమూనా తయారీలో ఉత్పాదన/మూలధన (O/K) నిష్పత్తి కీలకమైన పాత్రను నిర్వహిస్తుంది.

### 18.5.1 భారతదేశంలో O/K నిష్పత్తి ధోరణులు

**పెరుగుతున్న O/K నిష్పత్తి :** ఉపాంత ఉత్పాదన/మూలధన నిష్పత్తులను (ICOR) రెండు రకాలుగా అంచనా వేయడం జరిగింది. (1) స్థూల O/K నిష్పత్తి (2) నికర O/K నిష్పత్తి. తరుగుదలను తీసివేసిన పిదప ఉన్న ఉత్పాదనను ఇందులో ప్రమాణంగా తీసుకుంటారు. మొదటి పంచవర్ష ప్రణాళికలో నికర ఉపాంత ఉత్పాదన/మూలధన నిష్పత్తి 3:1 కాగా 70 వ శతాబ్ది మధ్యకాలం వరకు అది 5:1కి పెరిగింది. అయితే ఆ పిదప అది కొంత తగ్గి ప్రస్తుతం 4.6:1గా ఉంది.

స్థూల ఉపాంత ఉత్పాదన/మూలధన నిష్పత్తి అంచనా మొదటి ప్రణాళిక కాలంలో 4:1 కాగా 70వ శతాబ్దపు మధ్యకాలం నాటికి అది 6:1కి పెరిగి అత్యధిక స్థాయిని అందుకుంది. అయితే ఆ తర్వాతి కాలంలో ఈ నిష్పత్తి 5.4:1కి తగ్గింది. మొదటి ఐదు ప్రణాళిక కాలంలో కలత చెందింప జేసిన అంశాల్లో ఒకటి పెరుగుతున్న ఉత్పాదన/మూలధన నిష్పత్తి. దాదాపు అన్ని ప్రణాళికల్లోను ఈ నిష్పత్తి ఊహించిన వాటి కన్న మించి పెరిగినాయి. ఇటువంటి ధోరణిని అసమర్థమైన వనరుల వినియోగంగా పరిగణించడం జరుగుతుంది.

అందువల్లనే ఆరవ ప్రణాళిక ముసాయిదా ఈ పెరుగుతున్న ధోరణిని తీవ్రంగా గమనించింది. పెట్టుబడులను వృథా చేయరాదన్న భావనతో ICORను తగ్గించడానికి ప్రత్యేక శ్రద్ధను కనబరచింది. అదే విధంగా ఏడవ పంచవర్ష ప్రణాళికలో ICOR ను తగ్గించడానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. ఇట్టి కృషి ఫలితంగా ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికలో ఈ నిష్పత్తి 4.1:1గాఉంటుందని అంచనా వేసింది. ఇంకా ఈ పరిస్థితి మెరుగుదలను అవకాశాలున్నాయని కూడ పేర్కొంది.

### 18.5.2 రంగాల వారీ O/K నిష్పత్తులు

భారతదేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి K/O నిష్పత్తులను ప్రధానంగా 13 రంగాలుగా విభజించి అంచనా వేయడం జరుగుతుంది. 1981-82 నికరజాతీయోత్పత్తి ఆధారంగా అంచనావేసిన రంగాలవారీ K/O నిష్పత్తుల అంచనాలను 18.7 పట్టికలో పొందుపరచడం జరిగింది. ఈ పట్టిక ననుసరించి విద్యుచ్ఛక్తి, గ్యాస్, నీటి పారుదల, రైల్వేలు, రవాణా వంటి రంగాల్లో ఈ నిష్పత్తులు అతి ఎక్కువగాను, గనులు, కమ్యూనికేషన్లు, స్టోరేజీ, పారిశ్రామిక వస్తూత్పత్తిరంగం, రియల్ ఎస్టేటు, వ్యాపార సేవలు, ప్రభుత్వ పాలన, రక్షణ రంగాల్లో మధ్యస్థంగాను, వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, నిర్మాణం వంటి ప్రాథమిక రంగంలో ఈ నిష్పత్తి అత్యల్పంగాను ఉంది. అనగా

దీర్ఘఫలన కాలం గల భారీ, కీలక పరిశ్రమలు, అవస్థాపనకు సంబంధించిన రైల్వేలు, విద్యుదుత్పాదన, భారీ ఆనకట్టలు వంటి రంగాల్లో మూలధన సాంద్రమైన ఉత్పత్తి ప్రక్రియలు కొనసాగుతున్నాయి. హెచ్చు స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడటం ఇందుకు దోహదపడింది.

**పట్టిక-18.7 : నికర దేశీయోత్పత్తి ఆధారంగా రంగాలవారీ మూలధన/ఉత్పాదన నిష్పత్తులు (1981)**

| రంగం | స్థిరమూలధన/ ఉత్పాద నిష్పత్తి FC/O | మూలధన / ఉత్పాదన నిష్పత్తి O/K |
|---|---|---|
| 1. వ్యవసాయం | 1.5 | 1.6 |
| 2. అడవులు | 0.3 | 0.3 |
| 3. మత్స్య పరిశ్రమ | 0.7 | 0.7 |
| 4. గనులు/త్రవ్వకం | 3.4 | 4.2 |
| 5. మాన్యుఫాక్చరింగ్ | 2.3 | 3.3 |
| 5.1 రిజిష్టర్డు | 3.1 | 4.7 |
| 5.2 రిజిష్టర్డు కానివి | 1.4 | 1.8 |
| 6. విద్యుచ్ఛక్తి, గ్యాస్, నీటిపారుదల | 27.1 | 28.5 |
| 7. నిర్మాణం | 0.4 | 0.5 |
| 8. వ్యాపారం, హోటళ్ళు, కమ్యూనికేషన్లు | 0.5 | 1.1 |
| 8.1 వ్యాపారం | 0.4 | 1.0 |
| 8.2 హోటళ్ళు | 2.7 | 2.7 |
| 9. రవాణా, స్టోరేజీ | 6.7 | 7.0 |
| 9.1 రైల్వేలు | 23.5 | 24.0 |
| 9.2 ఇతర రవాణా సౌకర్యాలు | 3.5 | 3.8 |
| 9.3 స్టోరేజీ | 3.5 | 3.6 |
| 9.4 కమ్యూనికేషన్లు | 4.3 | 4.6 |
| 10. బాంకింగ్ ఇన్సూరెన్సు | 0.3 | 0.3 |
| 11. రియల్ ఎస్టేటు, గృహాలు | 12.7 | 12.7 |
| వ్యాపార సేవలు | 5.8 | 5.9 |
| 12. ప్రభుత్వపాలన, రక్షణ | 2.6+ | 2.7+ |
| 13. ఇతర సేవలు | 0.9 | 0.9 |
| 14. మొత్తం | 2.5 | 2.9 |

+ రోడ్లు, బ్రిడ్జీలు మినహాయించి

ఆధారము : నేషనల్ అకౌంట్సు, స్టాటిస్టిక్స్ - 1989.

BRAOU

ఉత్పాదన/మూలధన నిష్పత్తి పెరుగుదల అన్ని రంగాల్లో పెరుగుదల ధోరణే కొనసాగింది. అయితే అత్యధిక పెరుగుదల మాన్యు ఫాక్చరింగ్, గనులు, విద్యుచ్ఛక్తి, గ్యాస్, నీటి పారుదల/సరఫరా రవాణా, స్టోరేజి, కమ్యూని కేషన్ రంగాల్లో ఏర్పడింది. ఈ విషయంలో అల్పంగా పెరిగిన రంగాలు : వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ వృత్తులు నిర్మాణం మొదలైనవి.

### 18..5.3 ICOR పెరుగుదలకు కారణాలు

భారతదేశ ప్రణాళికల కాలంలో అల్ప ఆదాయవృద్ధి రేటుకు ఒక కారణం ఆర్థిక వ్యవస్థలో చాల కాలంగా పెరుగుతున్న O/K నిష్పత్తి. మూలధన సంచయనం పెరిగినప్పటికీ, ఉత్పత్తి దానికి అనుగుణంగా పెరగలేదు. అదనపు మూలధనం వల్ల జరిగే అదనపు ఉత్పత్తి తగ్గుతూంది. అందుకు ప్రధాన కారణాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

(i) **పెట్టుబడి తీరులో మార్పు**

రెండవ పంచవర్ష ప్రణాళిక నుండి చేబట్టిన భారీ పారిశ్రామిక విధానం ఫలితంగా మూలధన సాంద్రత గల భారీ, కీలక పరిశ్రమలను విరివిగా నెలకొల్పడం జరిగింది. ఇందులో రసాయనిక ఎరువులు, నూనె శుద్ధి కర్మాగారాలు, ఇనుము, ఉక్కు పరిశ్రమలను ఎక్కువగా నెలకొల్పడం జరిగింది. అవస్థాపన సౌకర్యాల పెంపుదలకై రైల్వేలు, రోడ్ల ద్వారా రవాణా పెంపుదల, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, భారీ ఆనకట్టలు నిర్మించడం జరిగింది. ఇవి ఆధునిక సాంకేతిక పద్ధతి, పెద్ద తరహా ఉత్పత్తి, దీర్ఘ ఫలన కాలానికి సంబంధించినవి కావడం వల్ల మూలధన సాంద్రత పెరిగి ఉత్పాదన/మూలధన నిష్పత్తి గణనీయంగా పెరిగింది. పట్టణీకరణ ఫలితంగా మూలధన వ్యయాలు విపరీతంగా పెరిగాయి.

(ii) భారీ పారిశ్రామిక విధానం వల్ల ఉత్పన్నమైన మరో సమస్య మూలధన వస్తువుల ధరలకు సంబంధించింది. సాధారణ వినియోగ వస్తువుల ధరలకన్న సాపేక్ష మూలధన వస్తువుల ధరలు హెచ్చురేటులో పెరగడం వల్ల మూలధన ఖర్చు విపరీతంగా పెరిగింది. దీనివల్ల O/K నిష్పత్తి పెరిగింది. రెండవ పంచవర్ష ప్రణాళిక మొదలుకొని 1970 వ దశకం మధ్యభాగం వరకూ ఈ ధోరణి కొనసాగింది.

(iii) మూడవ ప్రధానమైన కారణం వనరుల వినియోగంలో అల్ప సామర్థ్యం. ఇది రెండు అంశాల్లో గమనించవచ్చు. (a) పెట్టుబడి మూలధన వ్యయాలు పెరగడం (b) పెట్టుబడి వనరుల నుండి ఉత్పాదన తగ్గడం.

మొదటి అంశాన్ని ప్రభావితం చేసిన విషయాలు ప్రాజెక్టులను పూర్తి చేయడంలో జరిగే జాప్యాలు, ఉత్పత్తుల ఎంపికలో పొరపాట్లు, మూలధన వస్తువుల ధరలు పెరగడం మొదలైనవి. కొన్ని కొన్ని భారీ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి 6, 7 సంవత్సరాలు తీసుకున్నా, అవి అంచనాకు మించి జాప్యాలు జరగడం వల్ల సకాలంలో ఉత్పాదన రాలేకపోవడమే కాకుండా పెట్టుబడి ఎన్నో రెట్లు పెరుగుతూ వచ్చాయి. దీనివల్ల మూలధన వ్యయం గణనీయంగా పెరిగింది. కొన్ని సందర్భాల్లో భారీ ఉత్పత్తి ప్రక్రియలను ప్రోత్సహిస్తూ చిన్న పథకాలను నిర్లక్ష్యం చేయడం వల్ల కొన్ని అనవసరపు ఎంపిక పొరపాటు దొర్లినాయి. అందువల్ల ఉత్పాదన/మూలధన నిష్పత్తి పెరిగింది.

రెండవ అంశంలో గమనించవలసిన అంశాలు పెట్టుబడి లోపంవల్ల గాని, ఇతర నిర్వహణ సామర్థ్యం లోపం వల్ల గాని, ఇతర నిర్వహణ సామర్థ్యం లోపాలవల్ల గాని పూర్తి ఉత్పత్తి వినియోగించుకొనక పోవడం వల్ల ఉత్పత్తి బాగా తగ్గింది. చాల సందర్భాల్లో కీలకమైన ఇంధనం (పెట్రోలు, బొగ్గు, విద్యుచ్ఛక్తి) రవాణా వంటి వాటి కొఱతల వల్ల, కూడ ఉత్పత్తి తగిన స్థాయికి రాలేకపోయింది. వీటికి తోడు కార్మిక వివాదాల వల్ల ఎన్నో పనిదినాలు నష్ట

B R A O U

పోవడం వల్ల కూడ ఉత్పత్తి దెబ్బ తింటూంది. వీటన్నిటి కారణాలవల్ల ఆర్థిక వ్యవస్థలో మూలధన సాంద్రత పెరుగుతూ వచ్చింది.

6, 7, 8 పంచవర్ష ప్రణాళికల్లో ఉత్పాదన/మూలధన నిష్పత్తిని తగ్గించవలసిన అవసరాన్ని గుర్తించి ఆ మార్గంలో చర్యలు చేబట్టడం జరిగింది. ఆ ఫలితంగానే స్థూల ఉత్పాదన / మూలధన నిష్పత్తి 1970 దశకంలోని గరిష్ఠ నిష్పత్తి కన్న తక్కువ నిష్పత్తిలో నిర్వహించడం జరుగుతుంది. ఎనిమిదవ ప్రణాళికలో ఈ నిష్పత్తి **4.1:1**గా ఉండాలనుకున్నారు. ఇంకా తగ్గించడానికి అవకాశాలు ఉన్నాయని కూడ భావించడం జరిగింది.

**18.5.4 O/K పరిస్థితి మెరుగుదలకు సూచనలు**

పైన పేర్కొన్న కారణాలను దృష్టిలో పెట్టుకుని లోపాలను సరిదిద్దుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతంగా లభించే మూలధన రాశి నుండి ఉత్పాదకతను పెంపొందించుకోవాలి. అందుకోసం పారిశ్రామిక రంగంలో నెలకొని ఉన్న నిరుపయోగ ఉత్పత్తి శక్తిని వినియోగించుకోవాలి. ఆ దిశగా అవసరపడే పెట్టుబడిని అదనంగా సమకూర్చాలి. భారీ ఉత్పత్తి ప్రాజెక్టుల ఉత్పాదకతను పెంచడానికి ఉన్నతమైన నిర్వహణను అందించవలసి ఉంది. పాలనా సంబంధమైన అవరోధాలను తొలగించడం, విద్యుచ్ఛక్తి, ఇతర ఇంధన వనరులను తగినంతగా, నిరంతరంగా అందించే ఏర్పాట్లు చేయాలి. యాజమాన్య/శ్రామిక సంబంధాలను మెరుగుపరచి శ్రామిక సమ్మెలను అరికట్టాలి. ఉచితమైన ధరలను ఉత్పాదక వస్తువులకు అందే విధంగా చూడాలి. పెట్టుబడి తక్కువ వడ్డీరేటుకు అందించేటట్లు చేయడం, కొన్ని సందర్భాల్లో వీటి డిమాండును పెంచే చర్యలను చేబట్టడం వల్ల పరిస్థితిలో కొంత మెరుగు పడే అవకాశం ఉంది. నూతన ఆర్థిక విధానం ద్వారా ఉత్పాదన / మూలధన నిష్పత్తి తగ్గించే వాతావరణాన్ని సృష్టించవలసిన అవసరం ఎంతేని ఉంది.

## 18.6 ముగింపు

అధిక ఆర్థిక వృద్ధిరేటును సాధించడంలో మూలధన సంచయనం రేటు కీలకమైన పాత్ర నిర్వహిస్తుంది. అందువల్ల పొదుపు శక్తిని, పొదుపు చేయగల ఇచ్ఛను ప్రభావితం చేసి పొదుపును పెంచి తద్వారా మూలధన సంచయనం రేటును పెంచుకోవడం అత్యవసరం. అయితే మూలధన సంచయనమే అధిక ఆర్థికవృద్ధిని అందించ లేకపోవచ్చు. భారతదేశ అనుభవంలో పెరుగుతున్న ఉత్పాదన/మూలధన నిష్పత్తి అధిక ఆర్థికవృద్ధిరేటుకు అవరోధంగా ఏర్పడిన అంశాన్ని భారతదేశ అనుభవంలో గమనించడం జరిగింది. పెట్టుబడి తీరు, ఉత్పాదక వస్తువుల ధరలు, వనరుల సక్రమ వినియోగం లేపోవడం O/K పెరుగుదల జరిగిన దృష్ట్యా ఇట్టి లోపాలను సరిదిద్దుకొని మూలధన సంచయనం రేటుకు అనుగుణమైన రీతిగా మూలధన ఉత్పాదకతను ఉత్పత్తి పెంచడానికి కృషి సల్పవలసిన అవసరం ఉంది. వివిధ రంగాలలో పెట్టుబడిని కేటాయించే దిశలో O/K నిర్వహించే పాత్రను అర్థంచేసుకొని అనుగుణమైన అభివృద్ధి నమూనాను పొందుపరచుకొని అమలు పరచవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## 18.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 40 పంక్తుల చొప్పున జవాబులు రాయండి.**

1. భారతదేశ ప్రణాళికల కాలంలో పొదుపు రేటు మార్పు, ధోరణులను వివరింపుము.
2. భారతదేశంలో పొదుపురేటు పెరగడానికి తోడ్పడిన అంశాలను పేర్కొనుము.

B R A O U

3. 1980-81 తర్వాత భారతదేశంలో పొదుపురేటు తగ్గడానికి లేదా స్తబ్దంగా ఉండడానికి గల కారణాలను వివరింపుము.

4. పొదుపును సమకూర్చడంలో తోడ్పడుతున్న వివిధ పొదుపు రంగాల ప్రాధాన్యతల్లో వస్తున్న మార్పు ధోరణులను విశదీకరింపుము.

5. భారతదేశంలో ప్రణాళికల కాలంలో మూలధన సంచయనం రేటులో వచ్చిన పెరుగుదల ధోరణిని వివరింపుము.

6. భారతదేశంలో మూలధనం సంచయనం రేటు ప్రధాన లక్షణాలను వివరింపుము.

7. భారతదేశ ప్రణాళికల కాలంలో పెట్టుబడి తీరును వివరింపుము.

8. భారతదేశంలో మూలధన సంచయనం రేటు 1980-81 తర్వాత మందకొడిగా సాగడానికి గల కారణాలను వివరింపుము.

9. ప్రణాళికల కాలంలో సాధారణ ఉత్పాదిత/మూలధన నిష్పత్తిలో వచ్చిన మార్పు ధోరణులను పరిశీలింపుము.

10. ఉత్పాదిత/మూలధన నిష్పత్తిలో రంగాలవారీ తేడాలను తెలుపుతూ అట్టి తేడాలకు కారణాలను వివరింపుము.

**II. ఈ క్రింది ప్రశ్నలకు 20 పంక్తుల చొప్పున సమాధానమిమ్ము**

1. దేశీయ పొదుపులో ప్రభుత్వరంగం పాత్రను వివరింపుము.
2. నూతన ఆర్థిక విధానం ప్రవేశపెట్టిన అనంతరం పొదుపురేటు తగ్గడానికి కారణమేమి?
3. భారతదేశంలో ఆదాయం తక్కువ ఉన్నా పొదుపు ఎలా పెరిగింది?
4. పొదుపు రేటు పెరుగుదలలో వడ్డీరేటు పాత్రను వివరింపుము.
5. "దేశీయ మూలధన సంచయనం రేటు" భావనను వివరింపుము.
6. మూలధన సంచయనంలో విదేశీ పెట్టుబడి పాత్రను వివరింపుము.
7. పెట్టుబడి తీరులో రెండవ ప్రణాళికలో వచ్చిన మార్పును తెలుపుము.
8. ప్రణాళికల కాలంలో 'సేవల రంగాని'కిచ్చిన ప్రాధాన్యతను వివరింపుము.
9. మూలధన సాంద్రమైన భారీ పరిశ్రమరంగం అభివృద్ధి ప్రభావాన్ని వివరింపుము.
10. వ్యవసాయ రంగంలో ఉత్పాదిత/మూలధన నిష్పత్తిలో వచ్చిన మార్పును వివరింపుము.

## 18.8 సంప్రదింపు గ్రంథాలు


1. Celso Furtado – Chapter on "Capital formation Economic Development" in Agarwala, A.N. & Singh Sp. *The Economics of Underdevelopment,* OUP New Delhi.

2. Agarwal A.N., *Indian Economy – Problems of Development and planning* 21st ed. Wishwa Prakashan, New Delhi - 1995.

3. Government of India, Ministry of Finance, *Economic Survey – 1994-95.*

4. Narayana, D.L. (Ed.) భారతదేశ ఆర్థికాభివృద్ధి - సమస్యలు, తెలుగు అకాడమి, హైద్రాబాదు, 1984.

5. Sarveshwara Rao B(Ed.),ఆర్థికాభివృద్ధి - వృద్ధి సిద్ధాంతాలు, తెలుగు అకాడమి, హైద్రాబాదు, 1983.


BRAOU

6. EPW Research Foundation "Economic Reforms and Rate of Saving" *Economic and Political Weekly* Vol XXXI No. 35, 36, 37, September 1996.

7. Balakrishnan, Pulapre. "Saving in Indian Economy Since 1991", *Economic and Polityçal Weekly* Vol. XXXI No 35, 36, 37 September 1996.

## 18.9 భావనలు

**దేశీయ మూలధన సంచయనము (Domestic Captal formation) :**

ఐక్యరాజ్య సమితి గణాంక విభాగం నిర్వచించిన విధానం "గణాంక కాలంలో ఏ దేశీయ ఉత్పత్తి ని మరియు దిగుమతులను వినియోగించకుండా లేదా ఎగుమతి చేయకుండా మూలధనరాశికి కలుపడానికి కేటాయించిన మొత్తాన్ని దేశీయ మూలధన సంచయనం" అంటాం.

**మూలధన వస్తువులు (Capital Goods) :**

యంత్రాలు, పరికరాలు, భవనాలు ఇతర నిర్మాణ పనులు మరియు ఉత్పత్తిదారుల వద్దనున్న ముడి సరుకులు, అసంపూర్తి వస్తువుల తయారైన వస్తువుల రాశులు ఏవైతే భవిష్యత్తు ఉత్పత్తి ప్రక్రియలో వాడబడతాయో వాటిని మూలధన వస్తువులు అంటాం.

**స్థూల మూలధన సంచయనము (Gross Capital Formation) :**

స్థూల స్థిర మూలధనం మరియు రాశిలో మార్పులు కలుపుకొని స్థూల మూలధన సంచయనం అంటాం.

**నికర మూలధన సంచయనము (Net Capital Formation) :**

స్థూల మూలధన సంచయనం నుండి స్థిరమూలధన వినియోగన్ని (తరుగుదలను) తీసివేయగా వచ్చేది నికర మూలధన సంచయనం అంటాం.

**స్థూల స్థిరమూలధన సంచయనం (Gross Fixed Capital Formation) :**

స్థిర, నూతన స్థిరాస్థులు మరియు సెకండ్‌హాండ్ భౌతిక ఆస్థుల నికర కొనుగోళ్ళు కలిసి స్థూల స్థిర మూలధన సంచయనం ఏర్పడుతుంది.

**రాశిలో మార్పు (Change in Stock) :**

ముడి సరుకుల, జరుగుతున్న పనులు మరియు పూర్తిగా తయారైన ఉత్పత్తుల భౌతిక మార్పు విలువల మొత్తాన్ని రాశిలో మార్పు అంటాం.

**సగటు మూలధనం/ఉత్పాదన నిష్పత్తి (Capital output Ratio)**

ఒక యూనిటు ఉత్పాదనకు ఎంత సగటు మూలధనం ఉపయోగంలో ఉందో తెలిపే నిష్పత్తిని సగటు మూలధన/ఉత్పాదన నిష్పత్తి అంటాం.

**ఉపాంత మూలధన/ఉత్పాదన నిష్పత్తి [Marginal Capital / Output Ratio (Incremental Capital/output ratio)]**

ఒక యూనిటు ఉత్పత్తి పెరగవలెనన్న మూలధనం ఎంత పెరగాలో తెలిపే నిష్పత్తిని ఉపాంత మూలధన ఉత్పాదన నిష్పత్తి అంటాం.

B R A O U

## 18.10 పదకోశం

| | | |
|---|---|---|
| పేదరికపు విషవలయం | : | Vicious Circle of Poverty |
| పొదుపు | : | Savings |
| మూలధనం | : | Capital |
| మూలధన సంచయనం | : | Capital formation |
| పొదుపు వనరులు | : | Sources of savings |
| లోటు బడ్జెట్ | : | Deficit Budget |
| సాంఘిక వ్యవస్థా పూర్వక పెట్టుబడి | : | Social Overhead Capital |
| సగటు ఉత్పాదన/మూలధన నిష్పత్తి | : | Average Output/capital Ratio (O/K) |
| ఉపాంత ఉత్పాదన/మూలధన నిష్పత్తి | : | Marginal Output/Capital Ratio or Incremental Capital output Ratio (ICOR) |
| స్థూల దేశీయోత్పత్తి | : | Gross Deomestic Product |
| సరళీకృత ఆర్థిక విధానం | : | System ofEconomic Liberalisation |
| రెవెన్యూ లోటు | : | Revenue Deficit |
| ప్రణాళికా వ్యయం | : | Plan Expenditure |
| ప్రణాళికేతర వ్యయం | : | Non-Plan Expenditure |
| ఉపాంత వినియోగ ప్రవృత్తి | : | Marginal Propensity to consume |
| మన్నికగల వినియోగ వస్తువులు | : | Consumer Durables |
| గృహరంగ భౌతిక పొదుపు | : | Household Physical Saving |
| అవస్థాపన సౌకర్యం | : | Infra structural Facility |
| బాంకు అలవాటు | : | Banking Habit |
| సంభావ్య పొదుపు | : | Potential Savings |
| కొనుగోలు శక్తి | : | Purchasing power |
| రెవెన్యూ ఖాతా | : | Revenue Account |
| స్థూల దేశీయ మూలధన కల్పన | : | Gross Domestic Capital Fromation (GDCF) |

BRAOU

రచయిత
డా. ఏ. సుదర్శన్ రెడ్డి

# భాగం - 19 : ప్రణాళికలు - వనరుల సమీకరణ

విషయ క్రమం


19.0 లక్ష్యాలు

19.1 పరిచయం

19.2 వనరుల విభజన

19.2.1 అంతర్గత లేదా స్వదేశీ వనరులు

19.2.2 బహిర్గత వనరులు

19.3 వివిధ ప్రణాళికల్లో వనరుల సమీకరణ

19.3.1 మొదటి ప్రణాళిక

19.3.2 రెండో ప్రణాళిక

19.3.3 మూడో ప్రణాళిక

19.3.4 వార్షిక ప్రణాళికలు

19.3.5 నాల్గో ప్రణాళిక

19.3.6 ఐదో ప్రణాళిక

19.3.7 ఆరో ప్రణాళిక

19.3.8 ఏడో ప్రణాళిక

19.3.9 ఎనిమిదో ప్రణాళిక

19.4 వివిధ ప్రణాళికల్లో వనరులు సమకూర్చిన తీరు

19.5 వివిధ ప్రణాళికలకు వివిధ మూలాల నుంచి ద్రవ్య వనరులు

19.5.1 పన్నులు

19.5.2 రుణాలు

19.5.3 చిన్న మొత్తాల పొదుపు

19.5.4 ప్రభుత్వ సంస్థల మిగుళ్ళు

19.5.5 లోటు ద్రవ్యం

19.5.6 విదేశీ సహాయం

19.6 ముగింపు

19.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

19.8 సంప్రదింపు గ్రంథాలు


BRAOU

## 19.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు

- ప్రణాళికకు ద్రవ్య వనరులు ఎలా సమకూరుతాయి ?
- వనరుల విభజన
- వివిధ వనరులు
- వివిధ ప్రణాళికల్లో వనరులు ఎలా సమకూరాయి ?
- ఏయే వనరులపై ఎక్కువ ఆధారపడాలి అనే అంశాల్ని గురించి బాగా వివరించగలుగుతారు.

## 19.1 పరిచయం

ఆర్థిక ప్రణాళికలను విజయవంతం చేయటానికి, ప్రణాళికను సమర్థవంతంగా అమలు జరపటానికి ప్రధానంగా ఎదురయ్యే ఇబ్బంది వనరుల సమీకరణ. ప్రణాళికలను తయారుచేయటం, ప్రాధాన్యతాక్రమాలను నిర్ధారించటం చాలా సులువైన పని కానీ వాటిని సమర్థవంతంగా అమలుచేయటానికి అవసరమైన నిధులను సమీకరించటం చాలా కష్టసాధ్యమైన విషయం. ఏ ప్రణాళిక విజయం అయినా భౌతిక, ఆర్థిక వనరుల సమీకరణ మీదే ఆధారపడి ఉంటుంది. వనరుల సమీకరణ లేకుండా ప్రణాళికను గురించి ఆలోచించటమంటే చీకట్లో గెంతటమే అవుతుంది. నిజానికి ప్రణాళికా సంఘం అమలు చేయటానికి మనదేశంలో వనరులు ఎలా సమకూరుతాయనే అంశం ఈ పాఠంలో చదువుతాం.

## 19.2 వనరుల విభజన

ప్రణాళికలకు లభ్యమయ్యే వనరులను అంతర్గత, బహిర్గత వనరులని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

### 19.2.1 అంతర్గత లేదా స్వదేశీ వనరులు

స్థూలంగా వీటిని తిరిగి రెండు రకాలుగా విభజించవచ్చు. ఎ) బడ్జెట్ వనరులు బి) స్వదేశీ రుణాలు

**ఎ) బడ్జెట్ వనరులు :** బడ్జెటరీ పొదుపులు అంటే ప్రభుత్వం దేశంలో సమీకరించిన దేశీయ నిధులని చెప్పవచ్చు. వీటిని తిరిగి నాలుగు రకాలుగా విభజించవచ్చు.

**(1) ప్రస్తుత రాబడి నిల్వలు :** ప్రస్తుత వ్యయం కంటె అదనంగా ఉన్నవాటిని ప్రస్తుత రాబడి నిల్వలంటారు. ఇవి ప్రణాళికకు ముందున్న పన్నురేట్లపై ఆధారపడి ఉంటాయి.

**(2) అదనపు నిల్వలు :** వనరుల సమీకరణలో అతి ముఖ్యమైన భాగం ఇది. దీనిలో అదనపు పన్నులు, ప్రభుత్వ రంగ సంస్థల నుంచి అదనపు రాబడులుంటాయి.

**(3) రిజర్వుబాంకు లాభాలు :** మన దేశంలో వనరుల సమీకరణలో ప్రధానమైన వనరుల్లో ఇది ఒకటి.

**(4) ప్రభుత్వ రంగ మిగుళ్ళు :** మన దేశంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ప్రభుత్వరంగం విస్తరిస్తూ ఉన్నది కాని విచారించాల్సిన విషయమేమిటంటే ఈ సంస్థలు జాతికి ప్రధానమైన వనరులను సమకూర్చాల్సింది పోయి

B R A O U

దయనీయమైన స్థితిలో ఉండి ప్రతి సంవత్సరం వేలాది కోట్ల రూపాయల నష్టాల ఊబిలో ఉండి వనరులను సమకూర్చలేకపోతున్నాయి.

**బి) స్వదేశీ రుణాలు :** దీనిలో కింది అంశాలు ఇమిడి ఉన్నాయి.

**1) పొదుపు :** భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పొదుపును ప్రోత్సహించటానికి అనేక చర్యలను తీసుకుంటున్నారు. ముఖ్యంగా వాణిజ్య బాంకులు, భీమా కంపెనీలు, పోస్టాఫీసులు మొదలయినవి పొదుపును ప్రోత్సహిస్తూ ప్రతిసంవత్సరం వేలాది కోట్ల రూపాయలను సమీకరిస్తున్నాయి. అయితే ఇక్కడ స్వచ్ఛంద పొదుపు తగినంతగా రానపుడు ప్రభుత్వం నిర్బంధ పొదుపుకయినా పూనుకోవాలని నర్క్స్ పేర్కొనటం గమనించదగినది.

**2) ప్రభుత్వ రుణాలు :** అవసరమైనపుడు ప్రజల నుంచి సేకరించే రుణాలు, ప్రభుత్వరంగ పరిశ్రమలనుంచి సేకరించే రుణాలు, మార్కెట్ రుణాలు, ఆర్థిక సంస్థలనుంచి సేకరించే రుణాలు ఈ కోవలోకి వస్తాయి.

**3) డిపాజిట్లు :** నిర్బంధ డిపాజిట్లు, ప్రైజు, గోల్డ్ బాండులు, యాన్యుటీ డిపాజిట్లు మొదలయినవి ఈకోవలోకి వస్తాయి.

**4) ప్రావిడెంట్ ఫండ్ :** జనరల్ ప్రావిడెంట్ ఫండ్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, టీచర్స్ ప్రావిడెంట్ ఫండ్ మొదలయినవి దీనిలో ఉంటాయి.

**5) లోటు ద్రవ్య విధానం :** అదనపు ద్రవ్యాన్ని ముద్రించి చెలామణిలో పెట్టడాన్ని లోటు ద్రవ్య విధానమంటారు. ఇది ఈరోజుల్లో అత్యంత ఆకర్షణీయమైన వనరుగా రూపొందటం విశేషం.

**6) ఇతరాలు :** రాష్ట్ర సమానీకరణ నిధి, కేపిటల్ రిసీట్స్ దీని కింద వస్తాయి.

### 19.2.2 బహిర్గత వనరులు

విదేశీ సహాయంలో విదేశాలనుంచి లభించిన గ్రాంట్లు, రుణాలు, సహాయం, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బాంకు, అంతర్జాతీయ అభివృద్ధి ఏజెన్సీ మొదలయిన వాటినుంచి సేకరించిన రుణాలు దీనికింద వస్తాయి.

అంతర్గత, బహిర్గత వనరులు చాలనపుడు ప్రభుత్వం లోటు ద్రవ్యవిధానం ద్వారా తన అభివృద్ధి కార్యకలాపాలను నిర్వహిస్తుంటుంది. ఇంతవరకు మనం ప్రభుత్వ రంగంలో ప్రణాళిక వనరుల సమీకరణ గురించి పరిశీలించాం. ఇప్పుడు ప్రైవేటు రంగంలో వనరులు ఎలా సమకూరుతాయో పరిశీలిద్దాం.

1. వ్యక్తుల పొదుపు, కంపెనీల, సంస్థల పొదుపు. బాంకులద్వారా ఇవి వినియోగంలోకి వస్తాయి.
2. ప్రభుత్వ రంగ పారిశ్రామిక విత్త సంస్థలయిన పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ, రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థలు, పరిశ్రమల పరపతి, పెట్టుబడుల సంస్థ, పారిశ్రామికాభివృద్ధి బాంకు మొదలయినవి ప్రైవేటు సంస్థలకందించే నిధులు.
3. మార్కెట్లో షేర్లు, డిబెంచర్లు, డిపాజిట్లు మొదలయిన వాటి ద్వారా అత్యధిక మొత్తాల్లో నిధుల సేకరణ.
4. చివరగా విదేశీనిధులు ఈక్విటీ మూలధనరూపంలో, విదేశీ సహాయంతో సంయుక్త నిర్వహణ, ప్రవాస భారతీయుల నుంచి పెట్టుబడులు, ఈక్విటీ రూపంలో నిధులు, అంతర్జాతీయ ఫైనాన్స్ కార్పొరేషన్, ప్రపంచ బాంకు రుణాలు మొదలయినవి.

BRAOU

## 19.3 వివిధ ప్రణాళికల్లో వనరుల సమీకరణ

ఇప్పుడు వివిధ ప్రణాళికలలో ప్రభుత్వ రంగ వనరుల సమీకరణ ఎలా జరిగిందో పరిశీలిద్దాం.

**19.3.1 మొదటి ప్రణాళిక (1951 - 56)**

ఈ ప్రణాళికలో మొత్తం ప్రభుత్వరంగ వ్యయం రూ. 1960 కోట్లు. దీనిలో ప్రభుత్వం రూ. 1352 కోట్లను దేశీయ వనరుల ద్వారా సమకూర్చుకొనగా రూ. 188 కోట్లు విదేశీ సహాయంతో, రూ. 420 కోట్లు లోటు బడ్జెట్ ద్వారా సమకూర్చుకున్నది. వనరుల సమీకరణకు సంబంధించిన వివరాలను కింది పట్టికలో చూడండి.

| అంశం | మొత్తం కోట్ల రూపాయలలో | శాతం |
|---|---|---|
| 1. పన్నులు, రైల్వేల నుంచి మిగులు | 752 | 38 |
| 2. మార్కెట్ రుణాలు | 205 | 10 |
| 3. చిన్న మొత్తాల పొదుపు, అన్‌ఫండెడ్ రుణం | 304 | 16 |
| 4. ఇతర మూలధన వసూళ్ళు | 91 | 5 |
| 5. విదేశీ సహాయం | 188 | 10 |
| 6. లోటు బడ్జెట్ | 420 | 21 |
| మొత్తం | 1960 | 100 |

ఈ ప్రణాళికలో పెట్టుబడి వ్యయంలో వీలైనంత మేర ప్రస్తుత ఆదాయం నుంచి సమకూర్చుకోవాలని ప్రభుత్వం ఆశించింది. నిజానికిది ప్రభుత్వ కోశ విధాన ప్రధాన లక్ష్యంకూడాను. కానీ వాస్తవంలో పరిస్థితి అంత ప్రోత్సాహకరంగా లేదు. అదనపు పన్నులద్వారా (ఎగుమతి పన్నులు మినహాయించి) కేంద్ర ప్రభుత్వం రూ. 176 కోట్ల వరకు సమీకరించింది. రాష్ట్ర ప్రభుత్వాలు 230 కోట్ల వరకు సమీకరించుకోవలసి ఉండగా కేవలం రూ. 60 కోట్లు మాత్రమే లభ్యమయ్యాయి. తమ ప్రస్తుత ఆదాయాల నుంచి రాష్ట్రాలు రూ 410 కోట్లు ప్రణాళికావసరాలకు సమకూర్చుకోవలసి ఉండగా అవి కేవలం రూ. 269 కోట్లు మాత్రమే సమకూర్చుకోగలిగాయి. రైల్వేల పరిస్థితి కూడా దీనికంటె భిన్నంగా లేదు. రైల్వేలు రూ. 170 కోట్లు బదులుగా రూ. 115 కోట్లు మాత్రమే సమకూర్చుకోగలిగాయి. అయితే రుణాల విషయంలో ప్రభుత్వం అనూహ్యమైన విజయాన్ని చవిచూసింది. దీనికున్న ప్రధాన కారణం ప్రణాళిక మొదలయినపుడు బలహీన స్థాయిలో ఉన్న ద్రవ్య మార్కెట్ తరవాత వేగం పుంజుకోవటమే. ప్రణాళికా కాలంలో రూ. 155 కోట్లు రుణసేకరణ లక్ష్యం కాగా సేకరించింది రూ. 205 కోట్లని తేలింది. అదేవిధంగా చిన్న పొదుపు మొత్తాలు అన్‌ఫండెడ్ రుణాలు కూడా నిర్దేశించిన లక్ష్యంకన్న రూ. 34 కోట్లు ఎక్కువగా ఉన్నాయి. అయితే విచారించదగిన విషయమేమిటంటే ప్రభుత్వరంగంలోని అభివృద్ధి కార్యక్రమాలకుగాను గ్రాంట్లు, రుణాల రూపంలో రూ. 296 కోట్ల విదేశీ సహాయం లభించగా అందులో రూ. 188కోట్లు మాత్రమే వినియోగించుకోవటమైనది. లోటుబడ్జెట్ పద్ధతి ఈ ప్రణాళికా కాలంలోనే ఆరంభమైంది. మొదటి ప్రణాళికలో లోటు ద్రవ్యాన్ని రూ. 290 కోట్లకు పరిమితి చేయాలని సంకల్పించినా చివరకది రూ. 420 కోట్లకు చేరుకున్నది.

BRAOU

**19.3.2 రెండో ప్రణాళిక (1956 - 1961)**

రెండో ప్రణాళిక విషయంలో ప్రణాళికాసంఘం వారు ముందుగా భౌతిక లక్ష్యాలను నిర్ణయించుకుని వాటిని సాధించటానికి అవసరమైన ద్రవ్య వనరులను సమీకరించ ప్రయత్నించారు.

ప్రభుత్వరంగంలో అభివృద్ధికార్యక్రమాలను కొనసాగించటానికి రూ. 4800 కోట్లు అవసరం అని ఆదిలో అంచనా వేసినా చివరకు రూ. 4600 కోట్లని తేలింది.

**19.3.3 మూడో పంచవర్ష ప్రణాళిక (1961 - 66)**

ఈ ప్రణాళికను రూపొందించేటప్పుడు రూ. 7500 కోట్ల మేర ద్రవ్య వనరులు అందుబాటులో ఉంటాయని భావించారు. అయితే భౌతిక కార్యక్రమాలమీద జరిగే వ్యయం రూ. 8000 కోట్ల వరకు ఉంటుందని మొదట్లో అంచనా వేసినప్పటికీ ప్రణాళిక ముగిసే నాటికది రూ. 8630 కోట్లకు పెరిగింది. ఈ ప్రణాళికలో ప్రభుత్వరంగ వనరుల సమీకరణ ఏ విధంగా జరిగిందనేది పట్టిక 19.1 ద్వారా తెలుసుకోవచ్చు.

**పట్టిక 19.1 మూడవ ప్రణాళికలో ప్రభుత్వరంగ వనరుల సమీకరణ**

| అంశం | మొత్తం కోట్ల రూపాయలలో | శాతం |
|---|---|---|
| 1. ప్రస్తుత ఆదాయం నుంచి లభించే మిగులు | - 470 | - 5.4 |
| 2. రైల్వేల నుంచి లభించే మిగులు | 80 | 0.9 |
| 3. ఇతర ప్రభుత్వ సంస్థలనుంచి లభించే మిగులు | 395 | 4.5 |
| 4. రుణాలు (నికరం) | 915 | 10.6 |
| 5. చిన్న మొత్తాల పొదుపు (నికరం) | 585 | 6.8 |
| 6. ప్రావిడెంట్ ఫండ్, ఇతర డిపాజిట్లు | 640 | 7.4 |
| 7. అదనపు పన్నులు | 2880 | 33.4 |
| 8. విదేశీ సహాయం | 2455 | 28.4 |
| 9. లోటు బడ్జెట్ | 1150 | 13.4 |
| మొత్తం | 8630 | 100 |

మొదట్లో బడ్జెట్ వనరుల ద్వారా (1 నుంచి 7 వరకు) రూ. 4750 కోట్లు అంటే 63.2 శాతం సమకూర్చుకోవాలని నిర్ణయించారు. కానీ చివరకు అది రూ. 5025 కోట్లు అంటే 58.2 శాతం మాత్రమేనని తేలింది. ప్రస్తుత ఆదాయం నుంచి లభించే మిగులు విషయంలో రెండో ప్రణాళికనుంచే అంచనాలు తారుమారవటం మొదలయింది. ఈప్రణాళికలో రూ. 550 కోట్లు మిగులునాశించగా అది చివరకు రూ. 470

BRAOU

కోట్లని తేలింది. ప్రభుత్వ రుణాల విషయంలో పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నా చిన్న మొత్తాల పొదుపు కింద సేకరణ సంతృప్తికరంగా లేదు. రైల్వేలనుంచి, ప్రభుత్వ సంస్థలనుంచి ఆశించిన మేర మిగులు సమకూరలేదు. డిపాజిట్లనుంచి రూ. 100కోట్లు, అదనపు పన్నుల నుంచి రూ. 1170 కోట్లు, విదేశీ సహాయం ద్వారా రూ. 255 కోట్లు అదనంగా లభించింది. అయితే లోటు బడ్జెట్ తొలుత రూ. 550 కోట్లని అంచనా వేసినా చివరకిది రూ. 1150 కోట్లకు పెరిగింది.

### 19.3.4 వార్షిక ప్రణాళికలు 1966 - 69

మూడో పంచవర్ష ప్రణాళిక ఘోరంగా విఫలంకావటంతో నాలుగో ప్రణాళికను వెంటనే అమలు చేయలేని పరిస్థితి ఏర్పడింది. దీనికి ఉన్న ముఖ్య కారణాలు : (1) మూడో ప్రణాళికలో మొత్తం ఐదు సంవత్సరాలలో మూడు సంవత్సరాలు వాతావరణం అనుకూలించకపోవటంతో తీవ్ర అనావృష్టి పరిస్థితులు ఏర్పడ్డాయి. (2) 1962లో చైనాతో యుద్ధం, 1965లో పాకిస్తాన్‌తో యుద్ధంతో రక్షణ వ్యయం విపరీతంగా పెరిగింది. (3) విదేశీ సహాయం అందిస్తున్న దేశాలు ఏకపక్షంగా సహాయాన్ని నిలిపివేశాయి. (4) 1966లో రూపాయి విలువ తగ్గింపుతో ధరలు పెరిగాయి. ఈకారణాల మూలంగా అభివృద్ధికవసరమైన నిధులు కొరవడటంతో 1966 - 69 కాలాన్ని ప్రణాళికా శలవుగా ప్రకటించి ఆ కాలానికి (1966 - 69) మూడు వార్షిక ప్రణాళికలను ప్రవేశపెట్టారు. ఈమూడు వార్షిక ప్రణాళికలలో మొత్తం ప్రభుత్వ రంగ వ్యయం రూ. 6628 కోట్లు. దీనిలో బడ్జెట్ వనరుల ద్వారా రూ. 3542 కోట్లు అంటే మొత్తంలో 53.4 శాతం, లోటు ద్రవ్యం ద్వారా రూ. 676 కోట్లు అంటే 10.2 శాతం, విదేశీ సహాయం ద్వారా రూ. 2410 కోట్లు అంటే 36.4 శాతం సమకూర్చుకోవటం జరిగింది.

### 19.3.5 నాలుగో ప్రణాళిక (1969 - 1974)

నాలుగో ప్రణాళికలో అభివృద్ధి కార్యక్రమాల మీద మొత్తం రూ. 15902 కోట్లు ప్రభుత్వరంగంలో వ్యయం చేయాలని సంకల్పించినా చివరికది రూ. 16160 కోట్లని తేలింది. ఈ ప్రణాళికకు వనరులను ఏవిధంగా సమీకరించినది 19.2 పట్టిక తెలియజేస్తుంది.

BRAOU

**పట్టిక 19.2 నాల్గవ ప్రణాళికలో వనరుల సమీకరణ**

| అంశం | మొత్తం కోట్ల రూపాయలలో | శాతం |
|---|---|---|
| 1. ప్రస్తుత ఆదాయం నుంచి లభించే మిగులు | 1673 | 10.5 |
| 2. ప్రభుత్వ సంస్థలు సమకూర్చే మిగులు | 2231 | 14.0 |
| 3. రుణాలు | 1820 | 11.4 |
| 4. చిన్న మొత్తాల పొదుపు | 769 | 4.8 |
| 5. ప్రావిడెంట్‌ఫండ్, డిపాజిట్లు మొదలయినవి | 2241 | 14.1 |
| 6. అదనపు వనరుల సమీకరణ | 3198 | 20.1 |
| 7. భీమా సంస్థల నుంచి, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుంచి రుణాలు | 506 | 3.1 |
| 8. విదేశీ సహాయం | 2614 | 16.4 |
| 9. లోటు ద్రవ్యం | 850 | 5.3 |
| మొత్తం | రూ.15902 | 100 |

ఈ ప్రణాళికలో స్థిరత్వంతో కూడిన వృద్ధిని సాధించటం, స్వావలంబమైన లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని వనరుల సమీకరణలో దేశీయ వనరుల మీద ఎక్కువగా ఆధారపడాలని నిర్ణయించారు. తదనుగుణంగా సవరించిన అంచనాల ప్రకారం మొత్తం పెట్టుబడి రూ. 16160 కోట్లలో 74% అంటే 1200 కోట్ల రూపాయలు బడ్జెట్ వనరుల ద్వారా సమకూరగా 26% అంటే రూ. 4160 కోట్లు విదేశీ సహాయం లోటు ద్రవ్య విధానం ద్వారా లభించింది.

### 19.3.6 ఐదో ప్రణాళిక (1974 - 79)

ఐదో ప్రణాళికలో మొత్తం ప్రభుత్వ, ప్రైవేటు రంగాల కింద పెట్టుబడి రూ. 54,400 కోట్లు. దీనిలో ప్రభుత్వరంగ వాటా రూ. 37,250 కోట్లు తరవాత దీనిని రూ. 39,303 కోట్లకు పెంచటం జరిగింది. ఈ ప్రణాళికలో వనరుల సమీకరణ ఏ విధంగా జరిగిందో 19.3 పట్టిక ద్వారా గమనించండి.

పట్టిక - 19.3 : ఐదవ ప్రణాళికలోవనరుల సమీకరణ

| అంశం | మొత్తం కోట్ల రూపాయలలో |
|---|---|
| 1. బడ్జెట్ వనరులు | 7348 |
| 2. ప్రస్తుత ఆదాయం నుంచి లభించే మిగులు | 5612 |
| 3. ప్రభుత్వ సంస్థల నుంచి లభించే మిగులు | 5988 |
| 4. రుణాలు | 7232 |
| 5. చిన్న మొత్తాల పొదుపు | 1850 |
| 6. ప్రావిడెంట్ ఫండ్ | 1280 |
| 7. ద్రవ్య సంస్థల నుంచి నిర్ణీత రుణాలు | 895 |
| 8. ఇతర వనరులు | 6850 |
| 9. లోటు ద్రవ్యం | 1000 |
| 10. విదేశీ సహాయం | 2443 |

దేశీయ వనరుల ద్వారా రూ. 32120 కోట్లు అంటే మొత్తంలో 82%, విదేశీ సహాయం ద్వారా రూ. 5830 కోట్లు అంటే 15శాతం, మిగిలిన 3 శాతం లోటు ద్రవ్యం ద్వారా సమకూర్చుకోవటం జరిగింది.

### 19.3.7 ఆరో ప్రణాళిక (1980 - 85)

ఆరో ప్రణాళికలో/మొత్తం వ్యయం రూ. 1,72,210 కోట్లు దీనిలో ప్రభుత్వ రంగ పెట్టుబడి రూ. 97,500 కోట్లుగా నిర్ణయించారు. అయితే తరవాతి అంచనాల ప్రకారం ప్రస్తుత ధరలలో అది రూ. 1,10,820 కోట్లు అని తేలింది. ఈ ప్రణాళికలో వనరుల సమీకరణ ఏవిధంగా జరిగిందో పట్టిక 19.4 ద్వారా గమనించవచ్చు.

### పట్టిక19.4 : ఆరవ ప్రణాళికలో వనరుల సమీకరణ

| అంశం | 1979 - 80 ధరలలో తొలి అంచనాలు (కోట్లరూ.లలో) | శాతం | ప్రస్తుత ధరలలో తొలి అంచనాలు (కోట్ల రూ.లలో) | శాతం |
|---|---|---|---|---|
| A దేశీయ బడ్జెట్ వనరులు | 81,570 | 84 | 86,610 | 78 |
| i) ప్రస్తుత ఆదాయం నుంచి లభించే మిగులు | 14,480 | 15 | 1,890 | 2 |
| ii) ప్రభుత్వరంగ సంస్థల ద్వారా లభించే మిగులు | 9,390 | 10 | 5,810 | 5 |
| iii) అదనపు వనరుల సమీకరణ | 12,520 | 13 | 20,150 | 18 |
| ఎ) అదనపు పన్నులు | 8,760 | 9 | 12,820 | 12 |
| బి) ప్రభుత్వరంగ సంస్థలు | 19,500 | 20 | 22,120 | 20 |
| iv మార్కెట్ రుణాలు | 16,900 | 17 | 23,820 | 21 |
| v) ఇతర అంతర్గత ప్రైవేటు పొదుపు | 10,930 | 11 | 8,530 | 8 |
| B విదేశీ నిధులు | 5,000 | 5 | 15,680 | 14 |
| C లోటు బడ్జెట్ | | | | |

ఈ ప్రణాళికలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కరంటు ఖాతా వ్యయాన్ని అదుపులో ఉంచి అభివృద్ధికోసం నిధులను సమకూర్చుకోవాలని ప్రణాళికా సంఘం అభిప్రాయపడింది. అయితే ప్రతి ప్రణాళికలోను మిగులుకు సంబంధించిన అంచనాలు తారుమారయి చివరకు మిగులు తేలకపోగా లోటు పెరుగుతూ వస్తున్నది. ప్రభుత్వరంగ సంస్థల అంతర్గత మిగుళ్ళు, లాభాల ద్వారా రూ. 9400 కోట్లు సమకూరుతాయని ఆశించారు. ఈ ప్రణాళికలో దాదాపు 37 శాతం అంతర్గత ప్రైవేటు పొదుపు ద్వారా అంటే (నికర మార్కెట్ రుణాలద్వారా రూ. 19,500 కోట్లు మరియు అంతర్గత ప్రవేటు పొదుపుద్వారా రూ. 16,900 కోట్లు) సమకూరుతాయని ఆశించారు. ఈ ప్రణాళికలో రూ. 21300 కోట్లు అదనపు వనరుల సమీకరణ ద్వారా సమకూర్చ సంకల్పించారు. విదేశీ వనరుల ద్వారా రూ. 10,930 కోట్లు అంటే మొత్తం ప్రభుత్వ రంగ వ్యయంలో 10 శాతం సమకూరుతుందని ఆశించారు. ఇక లోటు బడ్జెట్ ద్వారా రూ. 5000 కోట్లు అంటే 5 శాతం అని ఆశించినప్పటికీ అది చివరి అంచనాలబట్టి 14 శాతానికి అంటే రూ. 15,680 కోట్లకు చేరింది. పై పట్టికను పరిశీలిస్తే తొలి అంచనాలకు, చివరి అంచనాలకు చాలా వ్యత్యాసం కన్పిస్తుంది. ధరలు అదుపులో లేకపోవటం, ప్రణాళికేతర వ్యయం అదుపులో లేకపోవటం ఈ దుస్థితికి మూలకారణాలుగా పేర్కొనవచ్చు.

### 19.3.8 ఏడో ప్రణాళిక (1985 - 1990)

ఈ ప్రణాళికలో ప్రభుత్వరంగంలో రూ. 1,80,000 కోట్లు వ్యయం చేయాలని నిర్ణయించినప్పటికీ చివరికది రూ. 1,82,816 కోట్లు అని తేలింది. ఈ ప్రణాళిక కాలంలో వనరుల సమీకరణ ఏవిధంగా జరిగింది పట్టిక 19.5లో గమనించండి.

BRAOU

**పట్టిక-19.5: ఏడవ ప్రణాళికలో వనరుల సమీకరణ**

| అంశం | 1979 - 80 ధరలలో తొలి అంచనాలు (కోట్లరూ.లలో) | శాతం | ప్రస్తుత ధరలలో తొలి అంచనాలు (కోట్ల రూ.లలో) | శాతం |
|---|---|---|---|---|
| A. దేశీయ బడ్జెట్ వనరులు | 74,938 | 41.6 | 35,988 | 19.7 |
| i) ప్రస్తుత ఆదాయం నుంచి లభించే మిగులు | 5249 | 2.9 | 14,261 | 7.8 |
| ii) ప్రభుత్వరంగ సంస్థల ద్వారా లభించే మిగులు | 35,485 | 19.7 | 13,246 | 7.2 |
| iii) అదనపు వనరుల సమీకరణ | 44,702 | 24.8 | 37,003 | 20.3 |
| B కాపిటల్ రిసీట్స్ (నికరం) | 73,062 | 40.6 | 103,232 | 56.5 |
| C విదేశీ సహాయం | 18,000 | 10.0 | 15139 | 8.3 |
| D లోటు బడ్జెట్ | 14,000 | 7.8 | 28,457 | 15.5 |
| మొత్తం | 1,80,000 | 100 | 1,82,816 | 100 |

పై పట్టికను పరిశీలిస్తే తొలి అంచనాలకు, తుది అంచనాలకు చాలా వ్యత్యాసం కనపడుతున్నది. ప్రభుత్వం నిధుల సమీకరణాలను, వ్యయాన్ని అదుపు చేయటంలోను విఫలమైనదనే విషయం మనకు స్పష్టమవుతున్నది. కరెంటు ఖాతాలో నిల్వలను మిగల్చలేకపోయింది. ప్రభుత్వరంగ సంస్థల పనితీరు ఏమాత్రం మెరుగుపరచలేకపోయింది. లోటు ద్రవ్యం కూడా అనుకున్నదానికంటె రెట్టింపు పెరిగింది. ఈ ప్రణాళిక ఎక్కువగా మార్కెట్ రుణాలమీద ఆధారపడిందనే విషయం రుజువవుతున్నది.

**19.3.9 ఎనిమిదో ప్రణాళిక (1992 - 97)**

ఈ ప్రణాళికలో మొత్తం పెట్టుబడి రూ. 8,71,000 కోట్లుగా నిర్ణయించారు. అయితే దీనిలో 49.5 శాతం అంటే రూ. 4,34,000 కోట్లు ప్రభుత్వరంగ పెట్టుబడిగా నిర్ణయించారు.

ఈ ప్రణాళికలో వనరుల సమీకరణ కింది విధంగా జరపాలని లక్ష్యంగా నిర్ణయించారు.

**పట్టిక-19.6 : ఎనిమిదవ ప్రణాళికలో వనరుల సమీకరణ**

| అంశం | మొత్తం కోట్ల రూపాయలలో | శాతం |
|---|---|---|
| I దేశీయవనరులు | | |
| ఎ) ప్రస్తుత ఆదాయం నుంచి లభించే మిగులు | 35,005 | 8.1 |
| బి) ప్రభుత్వ రంగస్థల చెల్లింపులు | 148,140 | 34.1 |
| సి) రుణాలు, యితర కాపిటల్ రిసీట్లు | 202,255 | 46.6 |
| II విదేశాలనుండి నికర రాబడి | 28,700 | 6.6 |
| III లోటు బడ్జెట్ | 20,000 | 4.6 |
| మొత్తం | 4,34,100 | 100 |

BRAOU

## 19.4 వివిధ పంచవర్ష ప్రణాళికలకు వనరులు సమకూర్చినతీరు

ఈ విభాగంలో వివిధ పంచవర్ష ప్రణాళికలలో వనరులు ఎలా సమకూర్చారనే విషయాన్ని పరిశీలించవచ్చు. (చూడండి పట్టిక) పట్టికను పరిశీలిస్తే ప్రణాళికలకు వనరులు సమకూర్చే ప్రధానవనరులు దేశీయ బడ్జెట్ వనరులని తెలుస్తుంది. రెండవ, మూడవ ప్రణాళికను మినహాయిస్తే మిగిలిన అన్ని ప్రణాళికలలో ఈ వనరులద్వారా 70 నుంచి 85 శాతం వరకు సమకూరుతున్నట్లు వెల్లడవుతున్నది. మొదటి ప్రణాళికలో సాధించిన విజయాలను దృష్టిలో ఉంచుకొని రెండో ప్రణాళిక, మూడో ప్రణాళికలో భారీ ఎత్తున విదేశీ సహాయంతో, లోటు ద్రవ్య విధానంతో ప్రణాళికలకు వనరులు సమకూర్చాలని సంకల్పించారు. ఉదాహరణకు తొలి ప్రణాళికలో 10 శాతం మాత్రమే ఉన్న విదేశీ సహాయం రెండు, మూడు ప్రణాళికలలో 24, 28 శాతానికి పెంచటం జరిగింది. లోటు ద్రవ్యం కూడా రెండో ప్రణాళికలో 20 శాతానికి చేరుకుని తరవాత మూడో ప్రణాళికలో 13 శాతానికి, తగ్గింది. అయితే ఇక్కడ గమనించదగిన విషయమేమంటే నాలుగో ప్రణాళికా కాలంనుంచి వనరుల సమీకరణ విధానంలో మార్పు. ముఖ్యంగా విదేశీ సహాయం మీద ఆధారపడితే జరిగే అనర్థాలను గుర్తించిన తరవాత నాలుగో ప్రణాళికనుండి స్వయంపోషకత్వం ప్రణాళిక యొక్క ప్రధాన లక్ష్యంగా మార్చారు. విదేశీ సహాయాన్ని మూడో ప్రణాళికలో 28 శాతానికి నాలుగో ప్రణాళికలో 13 శాతానికి, ఐదో ప్రణాళికలో 15 శాతానికి ఆరో ప్రణాళికలో 8 శాతానికి తగ్గించగా అదే ఎనిమిదో ప్రణాళికకు వచ్చేసరికి 6.6 శాతంగా నిర్ణయించారు. అదేవిధంగా లోటు ద్రవ్య విధానంలోని దుష్ఫలితాలను ప్రభుత్వం గమనించకపోలేదు. దీనిభారం ధరలపై పడటం తద్వారా అంచనాలన్నీ తలక్రిందులు కావటమనేది అందరూ ఎరిగిన విషయమే. నాలుగో ప్రణాళికలో లోటుద్రవ్యం 13 శాతం ఉన్నా ఐదో ప్రణాళికలో దానిని 3 శాతానికి తగ్గించగలిగారు. అయితే ఆరో ప్రణాళికలో తిరిగి 14 శాతానికి చేరుకోవటం ప్రమాదరకమైన విషయం. ఏడో ప్రణాళికలో తిరిగి ఇది 15.5 శాతానికి చేరుకోవటం మరీ ఆందోళన కలిగించే విషయం. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని ఎనిమిదో ప్రణాళికలో లోటు ద్రవ్యాన్ని 4.6 శాతం వద్ద ఉంచాలని లక్ష్యంగా ఉంచినప్పటికి గత అనుభవాలనుబట్టి ఇది భారీగా పెరిగే అవకాశముందనే విషయాన్ని విస్మరించరాదు. కాబట్టి దీనిని అదుపుచేయటానికి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలి.

విదేశీ సహాయం మీద ఆధారపడటం తగ్గించటానికి నాలుగో ప్రణాళికా కాలంనుంచే ప్రయత్నాలు ఆరంభమయ్యాయని ముందే చెప్పటం జరిగింది. అయితే ఇప్పటివరకు దేశీయ బడ్జెట్ వనరుల ద్వారా అత్యధిక మొత్తం అంటే 82 శాతం ఒక్క ఐదో ప్రణాళికలో సాధించటం జరిగింది. ఆరో ప్రణాళికలో దీనిని 84 శాతానికి పెంచాలని ఆశించినప్పటికీ చివరకు నికరం 78 శాతంగా తేలింది. ఇంచుమించుగా ఏడో ప్రణాళికలోను యిదే పరిస్థితికొనసాగింది. ఎనిమిదో ప్రణాళికలో దీనిని 88.8 శాతం లక్ష్యంగా నిర్ణయించారు. అయితే చివరి అంచనాలు తేలితేగాని ఈ విషయంలో విజయవంతమైనది లేనిది ఖచ్చితంగా చెప్పలేము.

## 19.5 వివిధ ప్రణాళికలకు వివిధ మూలాల నుంచి ద్రవ్య వనరులు

ప్రణాళికా విజయం అనేది వనరుల లభ్యతమీద ఆధారపడి ఉంటుందని ముందే వివరించటం జరిగింది. వనరులు లేనపుడు, సమకూరనప్పుడు ఎంత గొప్పగా నిర్మించిన ప్రణాళిక అయినా అనుకున్న లక్ష్యాలను సాధించలేదనేది నిర్వివాదాంశం. కాబట్టి వనరుల సమీకరణకు ప్రణాళికలలో అత్యంత ప్రాధాన్యమయింది. ప్రభుత్వానికి అందుబాటులో ఉండే ద్రవ్య వనరులను అంతర్గత, బహిర్గత వనరులని రెండుగా విభజించవచ్చని

BRAOU

ముందే పేర్కొనటం జరిగింది. భారతదేశంలాంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో ఏ ఒక్క వనరుతో ప్రణాళికావసరాలు తీరవు. అందువల్ల అన్ని మూలాలనుంచి లభించే వనరులను సమీకరించుకోవాల్సి ఉంటుంది.

మన పంచవర్ష ప్రణాళికలకు అవసరమైన ద్రవ్య వనరులను ప్రభుత్వం కింది మూలాల ద్వారా సమకూర్చుకుంటుంది. అవి (1) పన్నులు (2) రుణాలు (3) చిన్నమొత్తాల పొదుపు (4) ప్రభుత్వ సంస్థల మిగుళ్ళు (5) లోటు ద్రవ్యం (6) విదేశీ సహాయం ఇప్పుడు వీటిని పరిశీలిద్దాం.

### 19.5.1 పన్నులు (Taxation)

భారతదేశంలో ప్రస్తుత ఆదాయం నుంచి లభించే మిగులులో అతి ప్రధానమైన వనరు పన్నులు. అదేవిధంగా అదనపు వనరుల కోసం విశ్వసించదగిన వనరు కూడా ఇదే. గతంలో ప్రణాళికకు అవసరమైన ద్రవ్య వనరులలో 20 నుంచి 35 శాతం వరకు పన్నుల నుంచే లభించేవి. ఇది బాగా విశ్వసించదగిన వనరు. అయితే మన ప్రజలలో పేదవారు ఎక్కువ కావటాన ప్రజలలో పొదుపు చేసే శక్తి చాలా తక్కువగా ఉంది. పైగా ఉన్నవారు సయితం పొదుపుని ప్రోత్సహించక ఆడంబర వినియోగంపై ఖర్చు చేస్తున్నారు. పల్లె ప్రాంతాల్లో లభ్యమయ్యే పొదుపుని సేకరించేందుకు తగినటువంటి బాంకింగ్ సౌకర్యాలు లేవు. పట్టణ ప్రాంతాలలో పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు, ప్రభుత్వ ఉద్యోగులు తదితర మధ్యతరగతి ప్రజానీకం పాశ్చాత్య జీవనశైలిని అనుకరిస్తూ తమ వినియోగ స్థాయిని పెంచుకుంటున్నారే తప్ప పొదుపు గురించి ఆలోచించటం లేదు. కాబట్టి ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం వనరులకోసం పన్నులమీద ఆధారపడటం అనివార్యం. పైగా పన్నులు ముఖ్యంగా ప్రత్యక్ష పన్నులు సంపన్నులనుంచి ఎక్కువ మొత్తాలను వసూలుచేస్తాయి. కాబట్టి పన్నులు ప్రణాళికలకవసరమైన వనరులను సమకూర్చటమే కాకుండా ఆర్థిక అసమానతలను తగ్గించటంతో సహాయపడతాయనే విషయం విస్మరించరాదు.

మన మొదటి ప్రణాళికలో అదనపు పన్నుల ద్వారా మొత్తం ప్రణాళికావ్యయంలో 13%, రెండో పంచవర్ష ప్రణాళికలో 22.8%, మూడో ప్రణాళికలో 33.4%, నాలుగో ప్రణాళికలో 26.5%, ఐదవ ప్రణాళికలో 20%, ఆరో ప్రణాళికలో 22% సమకూర్చబడింది. భారీగా పన్నులు వేస్తున్న దేశంలో ఇప్పుడు మనదేశం కూడా ఉంది. అదనపు వనరులకోసం ఇంకా అదనపు పన్నులు వేయటానికి సరయిన స్థితిలేదని చెప్పాలి. గ్రామీణ ప్రాంతాలలో ధనవంతులయిన రైతులు ఆదాయపు పన్ను పరిధిలో లేకపోవటం వల్ల పన్ను సమానత్వం కనపడటం లేదని వీరిపై కూడా పన్నులు విధించాలని వేద్ పి. గాంధి, రాజ్ కృష్ణల అభిప్రాయం.

### 19.5.2 రుణాలు (Public Debt)

పన్నుల ద్వారా వనరులను ఒక స్థాయి వరకే సేకరించవచ్చు. అవసరమని అదేపనిగా పన్నులు పెంచుతూ పోతుంటే అనేక దుష్ఫలితాలు ఎదురవుతాయి. ప్రజలు ఎదురు తిరిగే స్థితి వస్తుంది. కాబట్టి పన్నుల తర్వాత ఆలోచించదగిన మరో ముఖ్యమైన వనరు రుణాలు. రుణాలనేవి స్వచ్ఛందంగా సమకూర్చుకునేవి పైగా పన్నులకు పూరకంగా ఉంటాయి. అందుకే ప్రభుత్వం ప్రజలనుంచి రుణాలను సేకరిస్తుంది. పైగా ఈ రుణాలకు వడ్డీని కూడా చెల్లిస్తుంది. అయితే ప్రైవేటు రంగాన్ని సమర్థించేవారు ప్రభుత్వం ప్రజలవద్దనుంచి రుణాలను స్వీకరించటాన్ని తప్పుని విమర్శిస్తారు. వారి ఉద్దేశం ప్రభుత్వం మార్కెట్‌ద్వారా రుణాలు తీసుకుంటే ప్రైవేటు రంగానికి వనరులు లభించవని. కాని ఈ ఆలోచన సరయినది కాదు. ఎందుకంటే ప్రజలు తమ డబ్బంతా ప్రైవేటు రంగంలోనే మదుపుచేస్తారనుకోవటం పొరపాటు పైగా ప్రభుత్వం రుణాలుచేసినందువల్ల ప్రైవేటు

రంగానికి వనరులు లభించవనుకోవటం కూడా పొరపాటే, అందువల్ల ప్రభుత్వ రుణాలద్వారా వనరుల సేకరణ సరయిదనే అంశాన్ని మన ప్రణాళికా సంఘం ఎప్పుడో గుర్తించింది. మన మొదటి పంచవర్ష ప్రణాళిక మొత్తం వ్యయంలో ప్రజలనుంచి సేకరించిన రుణం 10.5, రెండో ప్రణాళికలో 16.5, మూడో ప్రణాళికలో మరియు వార్షిక ప్రణాళికలలో అది 10% ఉండగా నాలుగో ప్రణాళికలో 19.4% ఐదో ప్రణాళికలో 18.3%, ఆరో ప్రణాళికలో 25.9% ఏడో ప్రణాళికలో 17% అని అంచనా వేశారు.

### 19.5.3 చిన్న మొత్తాల పొదుపు (Small Savings)

అభివృద్ధి చెందుతున్న దేశాలలో అత్యధిక ప్రజలు పొదుపు చేయలేరనే విషయం ముందే తెలుసుకున్నాం. అయినప్పటికీ ఈ దేశాలలో చిన్న మొత్తాల పొదుపుకి అత్యంత ప్రాధాన్యముంది. ఎందుకంటే అల్పాదాయ వర్గాల ప్రజలనుంచి ప్రత్యక్ష పన్నులను వసూలుచేసే అవకాశం లేదు. పరోక్ష పన్నులు ఎక్కువయినా వీరి నుంచి వ్యతిరేకత వస్తుంది. అందుకే ప్రభుత్వం ఆర్థిక ప్రణాళికల ఆరంభంలోనే చిన్న మొత్తాల పొదుపు ప్రాధాన్యతను గుర్తించింది.

మొదటి ప్రణాళికా వ్యయంలో చిన్న మొత్తాల పొదుపు ద్వారా 13%, రెండో ప్రణాళికలో 8.7, మూడో ప్రణాళికలో 5.3%, నాలుగో ప్రణాళికలో 7.2%, ఐదో ప్రణాళికలో 5.1, ఆరో ప్రణాళికలో 9%, ఏడో ప్రణాళికలో 10% సమకూరినట్లు అంచనావేయడమైంది.

### 19.5.4 ప్రభుత్వ సంస్థల మిగుళ్ళు (Contribution of public Enterprises)

స్వాతంత్ర్యం వచ్చేనాటికి భారతదేశంలో ప్రభుత్వరంగం చాలా చిన్నది. ప్రభుత్వరంగంలో రూ. 26 కోట్లు పెట్టుబడిలో ఐదు సంస్థలు మాత్రమే ఉండేవి. మొదటి, రెండవ ప్రణాళికా కాలంలో 43 ప్రభుత్వరంగ సంస్థలను ఏర్పాటుచేశారు. రెండో ప్రణాళికాంతానికి వీటిమీద పెట్టుబడి రూ. 953 కోట్లకు చేరుకున్నది. అదే 1993 ఏప్రిల్ నాటికి ఈ సంస్థల సంఖ్య 245 కి చేరుకుంది. పెట్టుబడి కూడా రూ 1,46,971 కోట్లకు చేరుకుంది. దీనినిబట్టి ప్రభుత్వ రంగానికి ఎంత ప్రాధాన్యమిచ్చారు గమనించవచ్చు.

మొదటి రెండు ప్రణాళికల్లో ప్రభుత్వ రంగంలో మిగుళ్ళనేవి లేవు. ప్రత్యేక కేటగరీ కింద ఉండే రైల్వేలు మాత్రమే రూ. 382 కోట్లను సమకూర్చాయి. రైల్వేలు కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలు తొలిసారిగా మూడో ప్రణాళికలో మొత్తం ప్రణాళికా వ్యయంలో 7.7%, నాలుగో ప్రణాళికలో 9.9%, ఐదో ప్రణాళికలో 1.2% సమకూర్చగా ఆరో ప్రణాళికలో ఇది 12% ఉండగా, ఏడో ప్రణాళికలో 19.7 ఉంటుందని అంచనా వేశారు. ఏమైనప్పటికీ ప్రభుత్వరంగం మీద ప్రభుత్వం పెట్టిన పెట్టుబడికి తగినట్లుగా ప్రభుత్వరంగ సంస్థల మిగుళ్ళు లేకపోవటం విచారించదగిన విషయం.

BRAOU

### 19.5.5 లోటు ద్రవ్యం (Deficit Financing)

భారతదేశంలాంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో ప్రణాళికలకు వనరులను సమకూర్చుకోవటానికి తప్పనిసరయిన సాధనం ఇది. అయితే ఇది నిప్పులాంటిది. అధికంగా ఈ సాధనాన్ని ఉపయోగిస్తే ధరలు విపరీతంగా పెరుగుతాయనే విషయాన్ని విస్మరించకూడదు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో అభివృద్ధి వనరుగా ఈ మార్గాన్ని అనుసరించటంపై కూడా ఆర్థిక వేత్తలలో భిన్నాభిప్రాయాలున్నాయి. లోటుద్రవ్యం ద్రవ్యోల్బణాన్ని పెంచుతుందని కొందరు ఆందోళన వెలిబుచ్చుతుండగా మరి కొందరు ఇది ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుందని అభిప్రాయపడుతున్నారు. ఆదాయంకంటె ఎక్కువ ఖర్చు చేయటాన్ని లోటు ద్రవ్య విధానమంటారు. ఆదాయాన్ని మించిచేసే ఖర్చుకు అవసరమైన వనరులను అదనపు ద్రవ్య సరఫరా ద్వారా సమకూర్చుకుంటారు.

మనదేశంలో ప్రణాళికకు వనరుల సమీకరణ కోసం లోటు ద్రవ్య విధానం మొదటి ప్రణాళికనుంచే ఆరంభమైంది. మొత్తం ప్రణాళికా వ్యయంతో మొదటి ప్రణాళికలో లోటు ద్రవ్య విధానం ద్వారా 17%, రెండో ప్రణాళికలో 20%, మూడో ప్రణాళికలో 13%, వార్షిక ప్రణాళికలలో 10.2%, నాలుగో ప్రణాళికలో 13%, ఐదో ప్రణాళికలో 13%, ఆరవ ప్రణాళికలో 14%, ఏడో ప్రణాళికలో 15.5%, సమకూర్చుకోగా ఎనిమిదో ప్రణాళికలో దీనిద్వారా 4.6% మాత్రమే సమకూర్చ సంకల్పించారు. అయితే గత అనుభవాలను పరిశీలిస్తే ఎనిమిదో ప్రణాళికలోను ఈ సంఖ్య 10% మించగలదనటంలో సందేహంలేదు. దీనిమూలంగా ద్రవ్యోల్బణం ఏర్పడి ధరలు విపరీతంగా పెరుగుతున్నాయనే విషయాన్ని విస్మరించరాదు. అయితే మనదేశంలో లోటు ద్రవ్యమనేది అనివార్యమైన వనరులు అని చెప్పకతప్పదు. దీనికగల ముఖ్యకారణం ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థల నుంచి అనుకున్న మిగుళ్ళను ప్రతిసంవత్సరం పొందలేకపోతున్నది. రెండోది ప్రభుత్వపు అభివృద్ధేతర కార్యకలాపాలపై అనుత్పాదక వ్యయాన్ని అదుపుచేయలేకపోతున్నది తత్ఫలితంగా ప్రతి ప్రణాళికలోను లోటు ద్రవ్యాన్ని అదుపులో ఉంచాలని ప్రభుత్వం సంకల్పించినా చివరకది అన్ని అంచనాలను మించి పెరుగుతున్నది. దానితో ద్రవ్యోల్బణ పరిస్థితులు ఎక్కువయి వృద్ధిరేటు పడిపోవటం, విదేశీ చెల్లింపుల పరిస్థితి అధ్వాన్నంగా తయారవ్వటం జరుగుతున్నది.

### 19.5.6 విదేశీ సహాయం (Foreign Aid)

ఖచ్చితంగా చెప్పాలంటే గత నాలుగు దశాబ్దాలుగా అభివృద్ధి కార్యకలాపాలకు భారతదేశం భారీ మొత్తంలో విదేశీ సహాయాన్ని అందుకుంది. అయితే మనకున్న జనాభా దృష్ట్యా ఇది పెద్దగా ఏదేశం అసూయపడాల్సిన విషయం కాదని చెప్పవచ్చు. పేదరికం, నిరుద్యోగితతో నిత్యం బాధపడే అభివృద్ధి చెందుతున్న దేశాలలో సత్వర ఆర్థికాభివృద్ధి సాధించటానికి భారీ ప్రణాళిక అవసరం. అయితే ఈదేశాలలో పెద్ద ప్రణాళికలకు అవసరమైన వనరులు లభ్యంకావు. కాబట్టి ఈదేశాలలో పన్నులు, రుణాలు, లోటుద్రవ్యం ఒక స్థాయివరకే ఉపయోగపడతాయి. అందువల్ల ఆ స్థాయికి మించిన ద్రవ్యావసరం ఏర్పడితే విదేశీ సహాయం తప్పనిసరి అవుతుంది. అలా అని విదేశీ సహాయం మీద ఎక్కువగా ఆధారపడితే ఏమి జరుగుతుందనేది మూడవ ప్రణాళికానంతర పరిస్థితులే సాక్ష్యాలు. ఈసహాయం ఎల్లప్పుడూ లభించదు. పైగా విదేశీయులు విధించే షరతులు ఆర్థిక వ్యవస్థను బలహీన పరచేవిగా ఉండవచ్చు. అంతేకాకుండా విదేశీ మూలధనం తేలిగ్గా లభిస్తుంటే దానికి అలవాటుపడి స్వదేశీ మూలధనాన్ని అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేసే ప్రమాదముంది.

మనదేశంలో మొదటి ప్రణాళికా కాలంలో మొత్తం వ్యయంలో 10%, రెండో ప్రణాళికలో 24%, మూడో ప్రణాళికలో 28%, మూడో వార్షిక ప్రణాళికలో 36.4% నాలుగో ప్రణాళికలో 13%, ఐదో ప్రణాళికలో 15%. ఆరో ప్రణాళికలో 8%, ఏడో ప్రణాళికలో 8.3% ఉండగా ఎనిమిదో ప్రణాళికలో ఇది 6.6 ఉంటుందని అంచనా వేయబడింది. నాలుగో ప్రణాళిక నుంచి విదేశీ వనరుల మీద ఆధారపడటం తగ్గించారన్నది సంతోషించదగిన విషయం.

## 19.6 ముగింపు

ప్రణాళికలకు వనరులను సమీకరించిన తీరుని పరిశీలిస్తే ప్రణాళికల మొదటి దశాబ్దంలో విదేశీ సహాయం మీద ఎక్కువగా ఆధారపడినట్లు తెలుస్తున్నది. లోటు ద్రవ్య విధానం విషయంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడు జాగ్రత్త పడాలని ఆలోచించినా ఆచరణలో అది విఫలమైనదనే విషయం మనకు స్పష్టమవుతుంది. పైగా దీని ఫలితంగా ద్రవ్యోల్బణ వత్తిడులు బాగా పెరిగాయి. దీనికగల ముఖ్య కారణం దేశీయ వనరులద్వారా అవసరమైన

BRAOU

నిధులను సమకూర్చుకోలేకపోవటమే. ప్రభుత్వరంగ ప్రాజెక్టులు తమకవసరమైన వనరులను మాత్రమే కాకుండా అవసరమైన అదనపు వనరులకు కూడా ప్రభుత్వం మీద ఆధారపడటం శోచనీయం. తొలిదినాల్లో ప్రభుత్వరంగ సంస్థల పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉన్నా నాలుగో ప్రణాళికా కాలం నుంచి కొంచెమైనా మిగుళ్ళను చూపటం సంతోషించదగిన విషయం. బాంకు డిపాజిట్లు, ఇన్సూరెన్స్ ప్రీమియం, ప్రావిడెంట్ ఫండ్ తదితర వనరుల ద్వారా సమకూరుతున్న వనరులు కూడా స్వల్పంగానే ఉన్నాయి. అయితే నాలుగో ప్రణాళికా కాలం నుంచి దేశీయ వనరుల మీద ఆధారపడాలని నిర్ణయించటంలో ఈ పరిస్థితి కొంత మెరుగయ్యింది.

ప్రణాళికా సంఘ అభిప్రాయం ప్రకారం భారతదేశంలో వనరుల సమీకరణ అనుకున్నవిధంగా సమర్థవంతంగా జరగకపోతే లోటుబడ్జెట్‌ని ఆపుచేయటం చాలా కష్టం. పన్నులద్వారా సమకూరే ఆదాయం నేడు జాతీయాదాయంలో 20శాతం దాకా ఉంది కాబట్టి ఇంకా అదనపు పన్నులద్వారా వనరులను సమీకరించే అవకాశం చాలా తక్కువ. ప్రత్యక్ష పన్నులలో ఆదాయపు పన్ను, కార్పొరేట్ పన్నుద్వారా ఇంకా అదనపు వనరులను సమీకరించటం కష్టం. అయితే భారీ ఎత్తున పన్ను ఎగవేతలను అరికట్టగలిగితే అదనపు ఆదాయాన్ని చాలావరకు సమకూర్చుకోవచ్చు. దీనికోసం ప్రభుత్వం హేతుబద్ధమైన పన్ను విధానాన్ని అనుసరించాలి. పన్నుల వ్యవస్థలో ఉన్న లొసుగులన్నింటిని సవరించాలి. పన్నులు వసూలు చేసే వ్యవస్థను బాగా పటిష్టం చేయుటం ద్వారా అదనపు వనరులను పన్నులద్వారా సాధించవచ్చునటంలో సందేహంలేదు. వ్యవసాయ ఆదాయాలపై ప్రత్యక్ష పన్నులు ఇప్పుడు వాటి ఆదాయంలో ఒక శాతం కూడా లేకపోవటం గమనించదగిన అంశం. దీనివల్ల వ్యవసాయరంగంమీద పన్నుభారం తక్కువ అనిపించటమేకాకుండా రంగాల మధ్య అసమానత కూడా కన్పిస్తుంది. వ్యవసాయరంగంమీద ఉన్న ప్రత్యక్ష పన్ను భూమిశిస్తు ఒక్కటే. ఇది కూడా అన్ని రాష్ట్రాలలో ఒకేరకంగా లేదు. గత నలభై సంవత్సరాలుగా ప్రభుత్వం అనుసరించిన వ్యవసాయ విధానం వల్ల వ్యవసాయదారుల ఆదాయాలు ముఖ్యంగా పెద్ద రైతుల ఆదాయాలు పెద్ద మొత్తాల్లో పెరిగాయి. కాబట్టి వ్యవసాయరంగంలో కూడా పురోగామి పన్నుని ప్రవేశపెట్టి వ్యవసాయ ఆదాయాలపై పన్నుని ప్రవేశపెట్టి అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చు. ఇక పరోక్ష పన్నుల విషయానికివస్తే దేశం ఇంకా ఈ పన్నులను కొత్తగా విధించే స్థితిలో లేదని చెప్పవచ్చు. ఎందుకంటే ప్రణాళికా కాలంలో అనేకానేక వస్తువులను పన్ను పరిధిలోకి తీసుకొనిరావటమే కాకుండా పన్నురేట్లను కూడా ఎప్పటికప్పుడు పెంచుతూ వచ్చారు.

భారత ఆర్థిక వ్యవస్థ వనరుల పునాది సక్రమంగా లేకపోవటానికి మరో ప్రధాన కారణం ప్రభుత్వ రంగ సంస్థల దుస్థితి. ఇది అవసరానికి అవసరమైన అదనపు ఆదాయాలను సమకూర్చుకోలేకపోయాయి. వీటి సామర్థ్యం సరిగా లేకపోవటం, స్థాపిత శక్తిని సరిగా వినియోగించుకోలేకపోవటం, వ్యవస్థాగతమైన బలహీనతల మూలంగా ఇవి నష్టాల ఊబిలో నుంచి బయటపడలేకపోతున్నాయి. ఇవి ఇకనయినా లాభాలవైపు దృష్టి సారించాలంటే అవసరమైన మేనేజిమెంటు పద్ధతులను ప్రవేశపెట్టుకోవటం, స్థాపితశక్తిని పూర్తిగా వినియోగించుకోవటం, దుబారా ఖర్చులను తగ్గించుకొని తగిన ధరల విధానాన్ని రూపొందించుకోవాలి. రాష్ట్రాలలో ఎలక్ట్రిసిటీబోర్డులు, రోడ్డు రవాణా కార్పొరేషన్లు పీకలలోతు నష్టాలలో కూరుకొని పోతున్నాయి. నీటిపారుదలమీద వచ్చే ఆదాయాలు వాటి రోజువారీ నిర్వహణకే సరిపోవటం లేదు. కాబట్టి తమ ఆర్థిక సామర్థ్యాన్ని మెరుగుపరచుకొని అవసరమైన అభివృద్ధిని సాధించటానికివి తగినటువంటి విధానాలను రూపొందించుకొని అమలు జరపాల్సి ఉంటుంది.

ప్రణాళికలకవసరమైన వనరులను సమీకరించటంలో ఇంకా కొన్ని కఠినమైన చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనాకర్షక పథకా ఖర్చుపెడుతున్న సబ్సిడీలను పూర్తిగా తగ్గించుకోవాలి. అదేవిధంగా ప్రభుత్వాలు అనుత్పాదక ఖర్చుని బాగా తగ్గించాలి. ప్రణాళికేతర వ్యయాన్ని కూడా

BRAOU

కనిష్ఠ స్థాయిలో ఉంచాలి. ప్రభుత్వం సరియైన కోశ, ద్రవ్య విధానాన్ని అనుసరించి పొదుపును బాగా పెంచాల్సిన అవసరం ఉంది. బాంకులు, పోస్టాఫీసులు, ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా, ప్రావిడెంట్ ఫండ్ ద్వారా జమలు పెంచుకుంటే మార్కెట్ రుణాల ద్వారా పెద్ద మొత్తాలలో వనరులను సమీకరించుకోవచ్చు.

పై విషయాలన్నింటిని పరిశీలిస్తే ప్రభుత్వం లోటు ద్రవ్య విధానాన్ని విడనాడాలని తెలుతున్నది. అదేవిధంగా విదేశీ సహాయంపై ఆధారపడటం కూడా తప్పనిసరి అయితే అతి కనిష్ఠ స్థాయిలో దానిని ఉంచాలి. ప్రణాళికలకవసరమైన అభివృద్ధి వనరులను సమకూర్చుకోవటానికి దేశీయ బడ్జెట్ వనరులను బాగా పెంచుకుని గరిష్ఠ స్థాయిలో దానిమీదే ఆధారపడాల్సిన అవసరం ఎంతయినా ఉంది. అయితే ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో అది అంత సులభంగా కన్పించటం లేదు.

## 19.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

1. మన పంచవర్ష ప్రణాళికలకు అవసరమైన ద్రవ్య వనరులను ప్రభుత్వం ఏవిధంగా సమకూర్చుతున్నదో వివరించండి.
2. ప్రణాళికకవసరమైన ద్రవ్య వనరులను సమకూర్చే వివిధ మూలాలను (Sources) వివరించండి.
3. పంచవర్ష ప్రణాళికలలో లోటు ద్రవ్యం పాత్రను వివరించండి. లోటు ద్రవ్య నివారణకు నీవేమి పరిష్కారాలు సూచిస్తావు ?
4. పంచవర్ష ప్రణాళికకు వనరుల మూలాలను పరిశీలించి ఏ వనరు ద్వారా ప్రభుత్వం అత్యధిక ద్రవ్యాన్ని సమకూర్చుకొనవచ్చో వివరించండి ?
5. ఏడో పంచవర్ష ప్రణాళికకు ప్రభుత్వరంగ ద్రవ్య వనరులు ఏవిధంగా సమకూర్చారు ?
6. ఆరో పంచవర్ష ప్రణాళికకు ప్రభుత్వరంగ ద్రవ్య వనరులు ఏవిధంగా సమకూర్చబడ్డాయి.
7. ప్రణాళికలకు అవసరమయ్యే వనరులను ఏరకంగా విభజించవచ్చు. వాటి గురించి క్లుప్తంగా రాయండి.
8. పన్నులద్వారా ప్రణాళికలకు అవసరమైన ద్రవ్యం వివిధ ప్రణాళికలో ఏమేర లభ్యమైందో వివరించండి.

B R A O U

## 19.8 సంప్రదింపు గ్రంథాలు


| | | | |
|---|---|---|---|
| 1. | Ruddar Datt<br>K. P. M. Sundharam | : | Indian Economy |
| 2. | Misra & Puri | : | Indian Economy |
| 3. | A. N. Aggarwal | : | Indian Economy |
| 4. | Sukhamoy Chakravarty | : | Development Planning, The Indian Experience |
| 5. | B. R. Shenoy | : | Indian Planning And Economic Development |
| 6. | D. T. Lakdawala | : | India - The Socialist Republic |



రచయిత :

వెల్లూరి సత్యనారాయణ

# భాగం - 20 : ప్రణాళికల లక్ష్యాలు - పెట్టుబడుల తీరుతెన్నులు సాధించిన ఫలితాలు

విషయ క్రమం


20.0 లక్ష్యాలు

20.1 పరిచయం

20.2 ప్రణాళికలు ప్రధాన లక్ష్యాలు

- 20.2.1 పెరుగుదల రేటు
- 20.2.2 స్వయంపోషకత్వం
- 20.2.3 సాంఘిక న్యాయం
- 20.2.4 పేదరిక నిర్మూలన
- 20.2.5 ఉపాధి అవకాశాలను మెరుగుపరచటం
- 20.2.6 ప్రధాన అవరోధాలను అధిగమించటం
- 20.2.7 ఆధునికీకరణ

20.3 ప్రణాళికల్లో పెట్టుబడి తీరుతెన్నులు

- 20.3.1 మొదటి ప్రణాళిక
- 20.3.2 రెండో ప్రణాళిక
- 20.3.3 మూడో ప్రణాళిక
- 20.3.4 వార్షిక ప్రణాళికలు
- 20.3.5 నాల్గో ప్రణాళిక
- 20.3.6 ఐదో ప్రణాళిక
- 20.3.7 ఆరో ప్రణాళిక
- 20.3.8 ఏడో ప్రణాళిక
- 20.3.9 ఎనిమిదో ప్రణాళిక

20.4 ప్రాధాన్యతాక్రమాల్లో మార్పులు

20.5 లక్ష్యాలు - సాధించిన ప్రగతి

20.6 నాలుగు దశాబ్దాల ప్రణాళికా ప్రగతి - సమీక్ష

20.7 ప్రణాళికా వైఫల్యాలు


B R A O U

20.8 ముగింపు

20.9 నమూనా పరీక్షా ప్రశ్నలు

20.10 సంప్రదింపు గ్రంథాలు

## 20.0 లక్ష్యాలు

ఈ పాఠంలో భారతదేశంలో ప్రణాళికల లక్ష్యాలు - అవి ఏ మేర సాధించామనే విషయాన్ని చర్చించటం జరిగింది.

ఈ పాఠాన్ని చదివిన తరవాత మీరు

- భారతదేశంలో ప్రణాళిక లక్ష్యాలు
- ప్రణాళికల్లో పెట్టుబడి తీరుతెన్నులు
- ప్రాధాన్యతా క్రమాల్లో మార్పులు
- ప్రణాళికా లక్ష్యాలు ఏమేర సాధించబడ్డాయనే విషయాన్ని వివరించగలుగుతారు.

## 20.1 పరిచయం

స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి ఆర్థికాభివృద్ధి కోసం భారతదేశం తహతహలాడుతున్న విషయం అందరూ ఎరిగినదే. అయితే స్వాతంత్ర్యానికి పూర్వం పరాయి పాలనలో ఉండటంవల్ల మనం ఈ విషయంలో ఏమీ చేయలేకపోయాం. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత సమగ్ర ఆర్థికాభివృద్ధికై సాంఘిక, ఆర్థిక వ్యూహాలను రూపొందించు కుని వాటి సాధనకు ప్రయత్నాలు ప్రారంభించాం. ఈ దిశలో ఆర్థిక ప్రణాళికలు మనం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారంగా భావించటం జరిగింది. తదనుగుణంగానే ప్రణాళికల లక్ష్యాలను నిర్ణయించటం జరిగింది. ప్రణాళికా సంఘం అభిప్రాయం ప్రకారం భారతదేశంలోని పంచవర్ష ప్రణాళికల ప్రధాన లక్ష్యాలను - వృద్ధి, ఆధునీకరణ, స్వయం పోషకత్వం, సాంఘికన్యాయం కింద విభజించవచ్చు. ఇప్పుడు మన దేశంలో పంచవర్ష ప్రణాళికల ప్రధాన లక్ష్యాలు ఏ మేరకు సాధించామనే విషయాన్ని ఇప్పుడు విపులంగా పరిశీలిద్దాం.

## 20.2 ప్రణాళికల ప్రధాన లక్ష్యాలు

స్వాతంత్ర్యం పొందే నాటికి భారతదేశ పరిస్థితి దుర్భరంగా ఉంది. పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, స్తబ్దత గురైన వ్యవసాయం ఈ నేపథ్యంలో మనం స్వాతంత్ర్యం పొందాం. కాబట్టి సమస్యలు చాలా క్లిష్టమైనవి, బృహత్తరమైనవి కూడాను. వీటిని పరిష్కరించటానికి భారీఎత్తున కృషి జరగాలని గుర్తించటం జరిగింది. దీనికనుగుణంగా క్రమబద్ధమూ, బహుముఖమైన ప్రక్రియ అవసరమని భావించటం జరిగింది. ఈ విషయాలన్నింటిని దృష్టిలో పెట్టుకునే మన ప్రణాళికల ప్రధాన లక్ష్యాలను నిర్ణయించారు. ఈ లక్ష్యాలను ఇప్పుడు వివరంగా పరిశీలిద్దాం.

### 20.2.1 పెరుగుదల రేటు

జాతీయాదాయం, తలసరి ఆదాయాన్ని వృద్ధిచేయటం మన ఆర్థిక ప్రణాళికల ప్రధాన లక్ష్యం. తలసరి ఆదాయాన్ని వృద్ధి చేయాలంటే, ఉత్పత్తిలో పెరుగుదల రేటు జనాభా పెరుగుదల రేటు కంటె ఎక్కువగా ఉండాలి. ఉత్పత్తిలో భారీ పెరుగుదల సాధించాలంటే

i) వ్యవసాయరంగాన్ని అభివృద్ధిచేయాలి. ఉత్పాదకతను బాగా పెంచాలి. ఉత్పాదకతను పెంచటానికి నీటిపారుదల, ఎరువులు అభివృద్ధి చెందిన మార్కెటింగ్ సౌకర్యాలు మొదలయినవి అభివృద్ధి చేయాలి.

ii) పారిశ్రామిక అభివృద్ధిని వేగిర పరచాలి : ఈ లక్ష్యాన్ని సాధించాలంటే ప్రభుత్వరంగంలో పెట్టుబడిని పెంచాలి. అదే సమయంలో ప్రైవేటు రంగానికి మార్గదర్శకంగా ఉంటూ ఆ రంగానికి సహాయమందించాలి.

మన దేశంలో అన్ని ప్రణాళికలు వ్యావసాయిక, పారిశ్రామికాభివృద్ధికి అనేక చర్యలు చేపట్టాయి. ప్రణాళికాపరంగా పెరుగుదల రేటు లక్ష్యాలని పరిశీలిస్తే, తొలి ప్రణాళికలో జాతీయాదాయంలో పెరుగుదల లక్ష్యం 11 శాతంగా నిర్ణయించగా అది 18 శాతాన్ని చేరి లక్ష్యాన్ని అధిగమించింది. రెండో ప్రణాళికలో సాలుసరి 5 శాతం చొప్పున పెరుగుదల రేటుని ఆశిస్తే సాధించింది మాత్రం 4 శాతం. మూడో ప్రణాళికలో పరిస్థితులు అననుకూలంగా ఉండటం వల్ల పెరుగుదలరేటు 11.2 శాతం మాత్రమే ఉంది. నాల్గో ప్రణాళికలో సాలుసరి పెరుగుదల లక్ష్యం 5.7 శాతం కాగా వాస్తవానికి సాధించింది 3.4 శాతం మాత్రమే. ఆరో ప్రణాళికలో మాత్రం 5.2 శాతం పెరుగుదల రేటుని సాధించటం జరిగింది. ఏడో ప్రణాళిక లక్ష్యం 5 శాతం కాగా వాస్తవంగా సాధించింది 5.8 శాతం. ఎనిమిదో ప్రణాళికలో పెరుగుదలరేటు 5.6 శాతంగా నిర్ణయించారు. గత రెండు ప్రణాళికల అనుభవాలను పరిశీలిస్తే ఎనిమిదో ప్రణాళికలో ఈ లక్ష్యాన్ని సునాయాసంగానే అధికమించవచ్చని భావించవచ్చు.

### 20.2.2 స్వయం పోషకత్వం

మన ప్రణాళికల మరో లక్ష్యం స్వయంపోషకత్వం. అయితే తొలి రెండు ప్రణాళికల్లో ఈ అంశం పట్ల అంతగా శ్రద్ధ చూపలేదు. తొలిసారిగా మూడో ప్రణాళికలో స్వయంపోషకత్వ భావన గురించి దృష్టి సారించటం జరిగింది. నాలుగో ప్రణాళికా కాలంలో నెమ్మదిగా విదేశీ సహాయాన్ని తగ్గించుకోవాలని, పి యల్ 480 పథకం కింద ఆహారధాన్యాల దిగుమతులను నిలిపివేయాలని నిర్ణయించారు. అయితే ఈ విషయంలో మనం సాధించింది చాలా స్వల్పం. అయినప్పటికీ 1977 - 78 నుంచి ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవటం గణనీయంగా తగ్గింది. మూలధన సామగ్రికి అభివృద్ధి చెందిన దేశాలపై ఆధారపడటం కూడా తగ్గించగలిగాం. ప్రాథమిక పరిశ్రమలైన ఇనుము - ఉక్కు, మెషీన్ టూల్స్, హెవీ ఇంజనీరింగ్, రసాయనాలు, అనుబంధ పరిశ్రమలు, టెక్స్‌టైల్ పరిశ్రమలు, మెటలర్జికల్ పరిశ్రమలు మొదలైన వాటి విషయంలో స్వయం సమృద్ధి సాధించగలిగాం. ప్రస్తుతం మన ఎగుమతులలో ఇంజనీరింగ్ వస్తువులు ప్రధాన స్థానమాక్రమిస్తున్నాయి. అయినప్పటికీ స్వయంపోషకత్వం విషయంలో ఇంకా సాధించాల్సింది చాలా ఉంది. స్వయం పోషకంగా నిలబడాలంటే ముఖ్యంగా దేశంలో పెట్రోలియం వనరులను భారీ ఎత్తున ఉత్పత్తి చేయాలి. ప్రత్యామ్నాయ ఇంధన వనరులను బాగా మెరుగుపరచాలి.

BRAOU

### 20.2.3 సాంఘిక న్యాయం

ప్రణాళికల మరో ముఖ్య లక్ష్యం సమాజంలోని అట్టడుగువర్గాలకు, బలహీనవర్గాలకు సాంఘిక న్యాయాన్ని సమకూర్చటం అంటే ఆదాయ, సంపిణీల్లోని అసమానతలను తొలగించటం, పేదరికాన్ని నిర్మూలించటం. ఈరెండు అంశాలను అన్ని ప్రణాళికల్లోను ప్రధానాంశాలుగా తీసుకోవటం జరిగింది. సాంఘిక న్యాయంలో రెండు అంశాలు ఇమిడి ఉన్నాయి. 1) ఆదాయ, సంపిణీలోని అసమానతలను తొలగించటం 2) ఆర్థికస్థోమత కేంద్రీకరణను నివారించటం.

రెండో ప్రణాళికలో సామ్యవాదరీతి సమాజాన్ని స్థాపించటం ప్రభుత్వ లక్ష్యంగా ప్రకటించటం జరిగింది. దీనికనుగుణంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంచటం, ధనిక, పేదవర్గాలమధ్య అంతరాలను తగ్గించటం, ఆర్థిక సంపదస్తోమత కేంద్రీకరణను నివారించి ధనవంతులకు ప్రభుత్వ పథకాలలో ఎక్కువ వాటా అందకుండా చూడటానికి అనేక చర్యలను తీసుకున్నారు. నూతన ఆర్థిక విధానంలో ఆదాయ, పంపిణీల్లోని అసమానతలను తొలగించటానికి అనేక చర్యలను ప్రారంభించారు. అయితే ఈ విషయంలో సాధించింది చాలా స్వల్పం.సాధించాల్సింది ఎంతో ఉంది.

### 20.2.4 పేదరిక నిర్మూలన

నాలుగో ప్రణాళికవరకు ప్రభుత్వం అనుసరించిన విధానాలవల్ల అభివృద్ధి ఫలాలు పేదలకు అందలేదు. పైగా పేదరిక నిర్మూలనకు ప్రత్యేక శ్రద్ధ కనపరచలేదు. ఐదో ప్రణాళికలో పేదరికంపై ప్రత్యక్ష యుద్ధాన్ని ప్రకటించింది. "గరీబీ హటావో" నినాదాన్ని చేపట్టారు. ఈప్రణాళికలో తొలిసారిగా కనీస అవసరాల పథకాన్ని, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని చేపట్టారు. ఆరోప్రణాళికలో మరో రెండు ముఖ్యమైన పథకాలు (1) సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం (2) జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంకా ఇవి కాకుండా జవహర్ రోజ్‌గార్ యోజనా, ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజనా తదితర కార్యక్రమాలెన్నింటినో చేపట్టి పేదరికంపై అలుపులేని పోరాటం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ చర్యల మూలంగా 1989 - 90 నాటికి దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభా 26 శాతానికి దిగిపోయినట్లుగా అంచనావేయటం జరిగింది.

### 20.2.5 ఉపాధి అవకాశాలను మెరుగుపరచటం

అభివృద్ధి చెందుతున్న దేశాలను పట్టి పీడిస్తున్న దీర్ఘకాలిక సమస్యలలో అత్యంత ప్రధానమైనది నిరుద్యోగ సమస్య. మనదేశం ఇటీవల కాలంలో అభివృద్ధి చెందుతున్న దేశంగా రూపాంతరం చెందుతున్నప్పటికీ, దేశంలో తీవ్రమైన ప్రచ్ఛన్న నిరుద్యోగిత ఉంది. అల్ప ఉద్యోగిత ఉంది. కాబట్టి నిరుద్యోగాన్ని, అల్ప ఉద్యోగితను, ప్రచ్ఛన్న నిరుద్యోగితను నిర్మూలించాల్సిన అవసరం ఎంతయినా ఉంది. నిజానికి సంపూర్ణ ఉద్యోగిత అనే కార్యక్రమాన్ని ఏ ప్రణాళికలోను దానికివ్వవలసిన ప్రాధాన్యతతో చేపట్టలేదనే చెప్పవచ్చు. మనదేశంలో రెండో ప్రణాళికా కాలం నుంచి.నిరుద్యోగ నిర్మూలనకు అనేక పథకాలను చేపట్టటం జరిగింది. ఇటీవల కాలంలో ప్రభుత్వం నిరుద్యోగ సమస్య నివారణకు సంబంధించి తన విధానంలోనే సమూలమైన మార్పులను ప్రవేశపెట్టింది. అయినా ఈ సమస్య తీవ్రత తగ్గలేదు. ప్రతి ప్రణాళికలోను మిలియన్ల కొద్దీ జనాభాకు ఉపాధి కల్పిస్తున్నప్పటికీ ప్రణాళికాంతానికి నిరుద్యోగులుగా అనేకులు మిగిలిపోతూనే ఉన్నారు. దీనికిగల ముఖ్య కారణం జనాభా విస్ఫోటనం. 1980 ప్రాంతానికి శ్రామిక శక్తి సగటున సంవత్సరానికి 2.2 శాతం చొప్పున పెరుగుతుంటే ఉపాధి కల్పనరేటు 1.55 శాతం ఉంది. అందువల్ల రెండింటికి మధ్య అంతరం పెరుగుతున్నది. దీనిని దృష్టిలో ఉంచుకునే ఎనిమిదో ప్రణాళికలో మొదటి రెండున్నర సంవత్సరాలలో సంవత్సరానికి సగటున 8 మిలియన్ ఉద్యోగాలు కల్పించాలని చివరి రెండున్నర సంవత్సరాల్లో సంవత్సరానికి సగటున 9 మిలియన్ ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించారు.

### 20.2.6 ప్రధాన అవరోధాలను అధిగమించటం

మనం మూడు ప్రధానమైన అవరోధాలను ఎదుర్కొంటున్నాం. అవి (1) వ్యవసాయరంగం వెనకబడి ఉండటం (2) తయారీ రంగం సామర్థ్యాన్ని పెంపొందించుకోలేకపోవటం 3) చెల్లింపుల సమతౌల్యంలో లోటు.

ప్రతి ప్రణాళికలోను ఈ అడ్డంకులను అధిగమించటానికి తగిన ప్రయత్నాలు చేయటం జరిగింది. ఆహారధాన్యాల విషయంలో స్వయం సమృద్ధి సాధించాలనేది మన ప్రణాళికల ప్రధాన లక్ష్యాలలో ఒకటి. పైగా మన దేశంలో వ్యవసాయం, పారిశ్రామిక రంగాలు పరస్పర పూరకాలు. ఒకదాని మనుగడ మరొకదానిమీద ఆధారపడి ఉంది. ఉత్పాదక వస్తువుల కొరత తీర్చేందుకు ప్రధానమైన మౌలికమైన పరిశ్రమల స్థాపిత శక్తిని పెంచాలని నిర్ణయించారు. రెండో ప్రణాళికలో భారీ పరిశ్రమల వ్యూహాన్ని రూపొందించి పారిశ్రామికీకరణకు శ్రీకారం చుట్టారు. ఇక మూడో అడ్డంకి విషయానికొస్తే మన దేశం మొదటి నుంచి చెల్లింపుల శేషంలో లోటు ఎదుర్కొంటున్నది. మనం ప్రాథమిక ఉత్పత్తులను ఎగుమతి చేసినా అభివృద్ధికవసరమైన, దిగుమతులకవసరమయ్యే విదేశీమారకాన్ని సమకూర్చుకోలేకపోవటంతో చెల్లింపులలో లోటు ఏర్పడుతుంది. ఈ సమస్యను అధిగమించటానికి దిగుమతుల ప్రతిస్థాపన చేసి అవసరమైన వస్తువులను దేశంలోనే తయారుచేసుకోవటం, విదేశీ సహాయంపై ఆధారపడకుండా ఉండాలని నిర్ణయించారు. పారిశ్రామిక శక్తిని పెంచి, ఆహారధాన్యాల విషయంలో స్వయం సమృద్ధి సాధించినట్లయితే ఇతర దేశాలమీద ఆధారపడాల్సిన అవసరం దాదాపుగా తగ్గిపోతుంది.

### 20.2.7 ఆధునికీకరణ

దేశ ఆర్థికాభివృద్ధిలో శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధిని భారతీయ ప్రణాళికావేత్తలు ఆదినుంచే గుర్తించారు. శాస్త్రాభివృద్ధిని, సాంకేతిక ప్రగతి ఉత్పత్తిని పెంచి ఆర్థికాభివృద్ధిరేటుని వేగిర పరుస్తుంది. స్వాతంత్ర్యం పొందినప్పుడు మనం సాంకేతికంగా బాగా వెనకబడి ఉన్నాం. పైగా ప్రణాళికలు మొదలయ్యేనాటికి విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని భారీఎత్తున దిగుమతి చేసుకుంటున్నాం. ఈ సమస్యలన్నింటిని దృష్టిలో పెట్టుకుని ప్రణాళికా కాలంలో పరిశోధనారంగం అభివృద్ధిచేయాలని సంకల్పించారు. కానీ ఆరో ప్రణాళిక వరకు ఈ విషయాన్ని అంత తీవ్రంగా పట్టించుకోలేదు. తొలిసారిగా ఆరో ప్రణాళికలో ఆధునికీకరణ లక్ష్యాన్ని ప్రతిపాదించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరచటం, వ్యవస్థాపరమైన, నిర్మాణాత్మక మార్పులను ఆర్థిక వ్యవస్థలో తీసుకుని రావటమే ఆరో ప్రణాళిక లక్ష్యంగా ప్రణాళికా ముసాయిదా పేర్కొన్నది. ఈవిషయంలో వ్యవసాయరంగంలో చెప్పుకోదగిన ప్రగతి సాధించాం. అధిక దిగుబడి వంగడాలను ఉత్పత్తిచేసే భూమి విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచగలిగాం. రసాయనిక ఎరువుల వాడకం ఎన్నో రెట్లు పెరిగింది. నీటిపారుదల సౌకర్యాలు, నీటి వినియోగం కూడా బాగా మెరుగుపడింది. వ్యవసాయ రంగంలో విద్యుచ్ఛక్తి వినియోగం బాగా పెరిగింది. పారిశ్రామికంగా చూసినా పరిశ్రమలలో ముఖ్యంగా అవస్థాపన సౌకర్యాలలో చెప్పుకోదగిన ఆధునికీకరణ జరిగింది. ఎనిమిదో ప్రణాళికలో సాంకేతికంగా ఉన్న లోపాలను సరిదిద్దుకోవాలని సంకల్పించటం జరిగింది.

గత నాలుగు దశాబ్దాలలో ఆర్థిక ప్రణాళికల ద్వారా అనేక ప్రధానమైన మార్పులను తీసుకుని రావటం జరిగింది. అయినప్పటికీ సగటు మానవుని స్థితిగతులలో ఇవి ఆశించిన ప్రభావాన్ని చూపలేదని చెప్పవచ్చు. వారి జీవన ప్రమాణ స్థాయిలో పెద్ద పెరుగుదల లేదు. జపాన్, చైనా, మలేషియా మొదలైన దేశాలతో పోల్చినపుడు భారతదేశంలో పెరుగుదల రేటు చాలా స్వల్పంగా ఉంది.

కొత్త ఉత్పత్తి సంబంధాలు, కొత్త నైపుణ్యాలు, నూతన సాంకేతిక విజ్ఞానం బాగా అభివృద్ధి చెందింది. అయినా ఆదాయ, పంపిణీలోని అసమానతలు పెరుగుతున్నాయే తప్ప తగ్గటంలేదు. అత్యవసర వస్తువులకు ఎప్పుడూ కొరతగానే ఉంటున్నది. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. చెల్లింపుల సమతౌల్యం సమస్యగానే ఉంటున్నది. నిరుద్యోగం నానాటికీ పెరుగుతూనే ఉంది. మొత్తంమీద పరిశీలిస్తే మన ప్రణాళికలలో తమ లక్ష్యాలను అధిగమించటంలో కొంతమేర మాత్రమే సఫలీకృతులమయ్యామని చెప్పవచ్చు.

BRAOU

## 20.3 ప్రణాళికల్లో పెట్టుబడి తీరు తెన్నులు

పెట్టుబడి తీరు అంటే ఆర్థిక వ్యవస్థలోని వివిధరంగాల మధ్య కేటాయింపుల తీరు అని చెప్పవచ్చు. ప్రణాళికాబద్ధమైన వ్యవస్థలో వనరుల కేటాయింపు లేదా పెట్టుబడి తీరు ప్రణాళికా లక్ష్యాలకనుగుణంగా ఉంటుంది. ఆర్థిక వ్యవస్థలో అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే పెట్టుబడులు సయితం సమతూకంలో ఉండాలి. మనదేశంలో వివిధ రంగాల ప్రాధాన్యతలను, అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికా సంఘం వనరులు కేటాయింపు చేస్తుంది. అందువల్ల ఇవి ప్రతిప్రణాళికకు మారే అవకాశం ఉంది. ఇప్పుడు వివిధ ప్రణాళికల్లో పెట్టుబడి తీరుతెన్నులను వివరంగా పరిశీలిద్దాం.

### 20.3.1 మొదటి ప్రణాళిక

యుద్ధం వల్ల, దేశ విభజన వల్ల దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థను పుంజుకునేలా చేయటం మొదటి ప్రణాళిక లక్ష్యం. అందుకని అన్ని రంగాల్లో సమానాభివృద్ధి సాధించి జాతీయాదాయాన్ని పెంచి తద్వారా ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంచాలని నిర్ణయించారు. ఈ ప్రణాళికలో వ్యవసాయం, నీటిపారుదలకు అత్యంత ప్రాధాన్యతనివ్వటం జరిగింది. ఈ విషయాన్ని పట్టిక 20.1లో గమనించవచ్చు.

**పట్టిక-20.1 : మొదటి ప్రణాళికలో వివిధ రంగాలలో పెట్టుబడి కేటాయింపులు (కోట్ల రూపాయలలో)**

| వరస నెం. | అంశం | వ్యయం | మొత్తంలో శాతం |
|---|---|---|---|
| 1. | వ్యవసాయం, అనుబంధ రంగాలు | 290.0 | 14.8 |
| 2. | నీటిపారుదల & వరదనిరోధం | 434.0 | 22.2 |
| 3. | విద్యుచ్ఛక్తి | 149.0 | 7.6 |
| 4. | కుటీర & చిన్న పరిశ్రమలు | 49.0 | 2.1 |
| 5. | పరిశ్రమలు & ఖనిజాలు | 55.0 | 2.8 |
| 6. | రవాణా, కమ్యూనికేషన్లు | 518.0 | 26.4 |
| 7. | విద్య & శాస్త్ర పరిశోధన | 149.0 | 7.6 |
| 8. | ఆరోగ్యం - కుటుంబ నియంత్రణ | 98.0 | 5.0 |
| 9. | నీటి సరఫరా & పరిశుభ్రత, గృహనిర్మాణం పట్టణ & ప్రాంతీయాభివృద్ధి | 33.0 | 1.7 |
| 10. | వెనకబడిన తరగతుల, కార్మిక సంక్షేమం | 32.00 | 1.6 |
| 11. | ఇతర కార్యక్రమాలు | 160.0 | 8.2 |
| | మొత్తం | రూ. 1960.0 | 100.0 |

ఈ ప్రణాళికలో మొత్తం ప్రభుత్వరంగ వ్యయం రూ. 1960 కోట్లు. దీనిలో 22.2 శాతాన్ని నీటిపారుదల, వరద నిరోధానికి కేటాయించారు. వ్యవసాయరంగానికి 14.8 శాతం తరవాత విద్యుచ్ఛక్తి రంగానికి 7.6 శాతం కేటాయింపులు జరిగాయి. ఈ ప్రణాళికలో పారిశ్రామిక రంగానికి అంతగా ప్రాధాన్యమివ్వలేదు. పైగా మొత్తం పెట్టుబడిలో 2.8 శాతం మాత్రమే ఈ రంగానికి కేటాయించారు. పారిశ్రామిక రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల దీర్ఘకాలంలో విదేశీ మారకం, ధరల పెరుగుదల, ముడిపదార్థాల కొరత మొదలైన సమస్యలు తలెత్తాయి.

### 20.3.2 రెండో ప్రణాళిక

భారీ పరిశ్రమల వ్యూహంతో ప్రారంభించిన ఈ ప్రణాళికలో భారీ మూలధన పెట్టుబడి వస్తువుల అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చారు. ఈ ప్రణాళికలో వివిధ రంగాల కేటాయింపులు పట్టిక 20.2లో చూడవచ్చు.

**పట్టిక-20.2 : రెండో ప్రణాళికలో వివిధ రంగాలలో పెట్టుబడి కేటాయింపులు (కోట్ల రూపాయలలో)**

| వరస నెం. | అంశం | వ్యయం | మొత్తంలో శాతం |
|---|---|---|---|
| 1. | వ్యవసాయం, & అనుబంధ రంగాలు | 549.0 | 11.7 |
| 2. | నీటిపారుదల & వరదనిరోధం | 430.0 | 9.2 |
| 3. | విద్యుచ్ఛక్తి | 452.0 | 9.7 |
| 4. | కుటీర & చిన్న పరిశ్రమలు | 187.0 | 4.0 |
| 5. | పరిశ్రమలు & ఖనిజాలు | 938.0 | 20.1 |
| 6. | రవాణా &కమ్యూనికేషన్లు | 1261.0 | 22.0 |
| 7. | విద్య & శాస్త్ర పరిశోధన | 273.0 | 5.9 |
| 8. | ఆరోగ్యం & కుటుంబ నియంత్రణ | 228.0 | 4.8 |
| 9. | నీటి సరఫరా, పరిశుభ్రత, గృహనిర్మాణం పట్టణ & ప్రాంతీయాభివృద్ధి | 85.0 | 1.8 |
| 10. | వెనకబడిన తరగతుల, కార్మిక సంక్షేమం | 83.0 | 1.8 |
| 11. | ఇతర కార్యక్రమాలు | 186.0 | 4.0 |
| | మొత్తం | రూ. 4672.0 | 100.0 |

ప్రాధాన్యతలకనుగుణంగా మొత్తం పెట్టుబడి 4672 కోట్ల రూపాయలలో 20.1 శాతాన్ని పరిశ్రమల రంగానికి కేటాయించారు. రవాణా, కమ్యూనికేషన్ల రంగం అభివృద్ధి పట్ల ఎక్కువ శ్రద్ధ చూపటం జరిగింది. ఈ రంగానికి హెచ్చు మొత్తంలో అంటే 22.0 శాతాన్ని కేటాయించారు. మొదటి ప్రణాళికతో పోల్చినపుడు రెట్టింపు కేటాయింపు జరిగినప్పటికీ వ్యవసాయరంగానికి ఈ ప్రణాళికలో 11.7 శాతం మాత్రమే కేటాయింపు జరిగింది. (మొదటి ప్రణాళికలో కేటాయింపు 14.8 శాతం) విద్యుచ్ఛక్తి రంగానికి 9.7 శాతం, చిన్న తరహా పరిశ్రమలకు 4.0

శాతం కేటాయింపులు చేయటం జరిగింది. సాంఘికసేవలకు 7.6 శాతాన్ని కేటాయించారు. రెండో ప్రణాళికలో భారీ ప్రణాళికల స్థాపనకు పెద్దమొత్తంలో కేటాయింపులు జరిగాయి. రవాణా, కమ్యూనికేషన్, విద్యుచ్ఛక్తి రంగాలకు కేటాయింపులు పెంచి అవస్థాపన సౌకర్యాలను పెంచటానికి తగిన చర్యలు తీసుకున్నారు. వ్యవసాయ రంగాన్ని అశ్రద్ధ చేయటవ వల్ల ముడి పదార్థాల కొరత తీవ్రమైంది.

### 20.3.3 మూడో ప్రణాళిక

పొలుసరి 5 శాతం పెరుగుదల రేటు లక్ష్యంతో వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని విస్తృతం చేస్తూ ప్రాథమిక పరిశ్రమలైన రసాయనాలు, ఇంధనం, మెషినరీ, విద్యుత్ రంగాలను అభివృద్ధిచేయాలని ఈ ప్రణాళికలో నిర్ణయించారు. లభ్యమవుతున్న మానవ వనరులను పూర్తిగా వినియోగించుకొని ఉపాధి అవకాశాలను విస్తృతం చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రణాళికలో మొత్తం పెట్టుబడిగా రూ. 8576.5 కోట్లు ఖర్చు చేశారు. ఈ ప్రణాళికలో వివిధ రంగాల తాలూకు కేటాయింపులను పట్టిక 20.3లో చూడవచ్చు.

**పట్టిక-20.3 : మూడో ప్రణాళికలో వివిధ రంగాల పెట్టుబడి కేటాయింపులు (కోట్ల రూపాయలలో)**

| వరస నెం. | అంశం | వ్యయం | మొత్తంలో శాతం |
|---|---|---|---|
| 1. | వ్యవసాయం, & అనుబంధ రంగాలు | 1088.9 | 12.7 |
| 2. | నీటిపారుదల & వరదనిరోధం | 664.7 | 7.8 |
| 3. | విద్యుచ్ఛక్తి | 1252.0 | 14.6 |
| 4. | కుటీర & చిన్న పరిశ్రమలు | 240.8 | 2.8 |
| 5. | పరిశ్రమలు & ఖనిజాలు | 1726.3 | 20.1 |
| 6. | రవాణా & కమ్యూనికేషన్లు | 2111.7 | 24.6 |
| 7. | విద్య | 588.7 | 6.9 |
| 8. | శాస్త్ర పరిశోధన | 71.6 | 0.8 |
| 9. | ఆరోగ్యం | 225.9 | 2.6 |
| 10. | కుటుంబ నియంత్రణ | 24.9 | 0.3 |
| 11. | నీటి సరఫరా & పరిశుభ్రత, | 105.7 | 1.2 |
| 12. | గృహనిర్మాణాలు పట్టణ ప్రాంతీయాభివృద్ధి | 127.6 | 1.5 |
| 13. | వెనకబడిన తరగతుల సంక్షేమం | 99.1 | 1.2 |
| 14. | సాంఘిక సంక్షేమం | 19.4 | 0.2 |
| 15. | కార్మిక సంక్షేమం & వృత్తి పనివారల శిక్షణ | 55.8 | 0.7 |
| 16. | ఇతర కార్యక్రమాలు | 173.1 | 2.0 |
| | మొత్తం | రూ. 8576.5 | 100.0 |

BRAOU

ఈ ప్రణాళికలో వ్యవసాయం, దాని అనుబంధరంగాలపై 12.7 శాతం, నీటిపారుదల, వరదనిరోధానికి 7.8 శాతం, విద్యుచ్ఛక్తి రంగంపై 14.6 శాతాన్ని కేటాయించారు. పరిశ్రమలకు 20.1 శాతాన్ని కేటాయించారు. రవాణా, కమ్యూనికేషన్ల రంగానికి 24.6 శాతాన్ని కేటాయించారు.

### 20.3.4 వార్షిక ప్రణాళికలు

వ్యవసాయ రంగంలో ఏర్పడిన ఇబ్బందులను అధిగమించటానికి మూడు వార్షిక ప్రణాళికలలో తగిన లక్ష్యాలను నిర్ణయించారు. ఒక్కమాటలో చెప్పాలంటే మూడో ప్రణాళికలో అస్తవ్యస్తంగా తయారయిన ఆర్థిక వ్యవస్థను తిరిగి పుంజుకునే రీతిలో ఉంచేలా వార్షిక ప్రణాళికల కేటాయింపులు జరిగాయి. పైగా మొదటి మూడు ప్రణాళికలతో పోల్చినపుడు విద్యుచ్ఛక్తి రంగానికి కేటాయింపులు గణనీయంగా పెరిగాయి. మొత్తం మూడు ప్రణాళికల్లో పెట్టుబడి రూ. 6625 కోట్లు కాగా రూ. 1578 కోట్లు (23.8 శాతం) వ్యవసాయ రంగానికి, పరిశ్రమలు, ఖనిజాలకు రూ. 1510.4 (22.8 శాతం) రవాణా, కమ్యూనికేషన్ రంగాలకు 18.5 శాతం కేటాయించారు. వివరాలను పట్టిక 20.4లో పొందుపరచడమైంది.

**పట్టిక-20.4 : వార్షిక ప్రణాళికల్లో వివిధ రంగాల కేటాయింపులు (కోట్ల రూపాయలలో)**

| వరస నెం. | అంశం | వ్యయం | మొత్తంలో శాతం |
|---|---|---|---|
| 1. | వ్యవసాయం, & అనుబంధ రంగాలు | 1107.1 | 16.7 |
| 2. | నీటిపారుదల & వరదనిరోధం | 471.0 | 7.1 |
| 3. | విద్యుచ్ఛక్తి | 1212.5 | 18.3 |
| 4. | కుటీర & చిన్న పరిశ్రమలు | 126.1 | 1.9 |
| 5. | పరిశ్రమలు & ఖనిజాలు | 1510.4 | 22.8 |
| 6. | రవాణా & కమ్యూనికేషన్లు | 1222.4 | 18.5 |
| 7. | విద్య & శాస్త్ర పరిశోధన | 354.2 | 5.3 |
| 8. | ఆరోగ్యం | 140.0 | 2.1 |
| 9. | కుటుంబ నియంత్రణ | 70.0 | 1.1 |
| 10. | ఇతరాలు (నీటి సరఫరా, గృహనిర్మాణం సాంఘిక సంక్షేమం, పట్టణాభివృద్ధి) | 413.0 | 6.2 |
| | మొత్తం | రూ. 8576.5 | 100.0 |

### 20.3.5 నాలుగో ప్రణాళిక

ఈ ప్రణాళికలో రూ. 15779 కోట్లు ఖర్చుచేయటం జరిగింది. దీనిలో రవాణా & కమ్యూనికేషన్లకు సింహ భాగం అంటే 19.5 శాతం, తరవాత విద్యుచ్ఛక్తి 18.6 శాతం, తరవాత 18.2 శాతాన్ని పారిశ్రామిక రంగానికి

BRAOU

కేటాయించారు. ఈ ప్రణాళికలో స్థిరత్వంతో కూడినవృద్ధిని సాధించే విధంగా, స్వయంపోషకత్వం సాధించే దిశగా కేటాయింపులు జర్గిగాయి. వ్యవసాయ, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మొదలైన వాటికి ప్రాధాన్యం ఇచ్చినప్పటికీ వ్యవసాయరంగంలో ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోలేదు. ఆయిల్ ధరలు పెరగటాన అనేక రంగాలలో లక్ష్యాలను చేరుకోలేకపోయింది. ఈ ప్రణాళికలో వివిధ రంగాల కేటాయింపులను పట్టిక 20.5లో ఇవ్వడమైంది.

**పట్టిక-20.5 : వాల్గో ప్రణాళికలో వివిధ రంగాల కేటాయింపులు (కోట్ల రూపాయలలో)**

| వరస నెం. | అంశం | వ్యయం | మొత్తంలో శాతం |
|---|---|---|---|
| 1. | వ్యవసాయం, అనుబంధ రంగాలు | 2320.41 | 14.7 |
| 2. | నీటిపారుదల & వరదనిరోధం | 1354.1 | 8.6 |
| 3. | విద్యుచ్ఛక్తి | 2931.7 | 18.6 |
| 4. | & చిన్న పరిశ్రమలు & కుటీర పరిశ్రమలు | 242.6 | 1.5 |
| 5. | పరిశ్రమలు & ఖనిజాలు | 2864.4 | 18.2 |
| 6. | రవాణా & కమ్యూనికేషన్లు | 3080.4 | 19.5 |
| 7. | విద్య | 774.3 | 4.9 |
| 8. | శాస్త్ర పరిశోధన | 130.8 | 0.8 |
| 9. | ఆరోగ్యం | 335.5 | 2.1 |
| 10. | కుటుంబ నియంత్రణ | 278.0 | 1.8 |
| 11. | నీటి సరఫరా & పరిశుభ్రత, | 458.9 | 2.9 |
| 12. | గృహవసతి, పట్టణ & ప్రాంతీయాభివృద్ధి | 270.9 | 1.7 |
| 13. | వెనకబడిన తరగతుల సంక్షేమం | 164.6 | 1.1 |
| 14. | సాంఘిక సంక్షేమం | 64.4 | 0.4 |
| 15. | కార్మిక సంక్షేమం & వృత్తి పనివారల శిక్షణ | 31.1 | 0.2 |
| 16. | ఇతర కార్యక్రమాలు | 179.8 | 1.1 |
| 17. | ప్రత్యేక పథకాలు | 123.6 | 0.8 |
| 18. | చదువుకొన్న నిరుద్యోగుల కొరకు పథకాలు | 54.0 | 0.3 |
| 19. | ఐదో ప్రణాళికకు ముందు చర్యలు | 120.0 | 0.8 |
| | మొత్తం | రూ. 15778.8 | 100.0 |

BRAOU

### 20.3.6 ఐదో ప్రణాళిక

పేదరిక నిర్మూలన, ఆర్థిక స్వావలంబన అనే రెండు ప్రధాన ఆశయాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రణాళికలో కేటాయింపులు చేయటం జరిగింది. ఈ ప్రణాళికలో మొత్తం వ్యయం చేసింది రూ. 39426.2 కోట్లు. రంగాలవారీ కేటాయింపులను పట్టిక 20.6లో చూడండి.

**పట్టిక-20.6 : ఐదో ప్రణాళికలో వివిధ రంగాల కేటాయింపులు (కోట్ల రూపాయలలో)**

| వరస నెం. | అంశం | వ్యయం | మొత్తంలో శాతం |
|---|---|---|---|
| 1. | వ్యవసాయం, అనుబంధ రంగాలు | 4864.9 | 12.3 |
| 2. | నీటిపారుదల & వరదనిరోధం | 3876.5 | 9.8 |
| 3. | విద్యుచ్ఛక్తి | 7399.5 | 18.8 |
| 4. | కుటీర & చిన్న పరిశ్రమలు | 592.5 | 1.5 |
| 5. | పరిశ్రమలు & ఖనిజాలు | 8988.6 | 22.8 |
| 6. | రవాణా & కమ్యూనికేషన్లు | 6870.3 | 17.4 |
| 7. | విద్య & శాస్త్ర పరిశోధన | 1710.3 | 4.4 |
| 8. | ఆరోగ్యం | 760.8 | 1.9 |
| 9. | కుటుంబ నియంత్రణ | 491.8 | 1.3 |
| 10. | నీటి సరఫరా & పారిశుధ్యం | 1091.6 | 2.8 |
| 11. | గృహవసతి, పట్టణ & ప్రాంతీయాభివృద్ధి | 1150.0 | 2.9 |
| 12. | వెనకబడిన తరగతుల సంక్షేమం | 724.0 | 1.8 |
| 13. | సాంఘిక సంక్షేమం | 88.2 | 0.2 |
| 14. | కార్మిక సంక్షేమం & వృత్తి పనివారల శిక్షణ ఇతర ప్రత్యేక పథకాలు | 817.2 | 2.1 |
| | మొత్తం | రూ. 39426.2 | 100.0 |

పై పట్టికను పరిశీలిస్తే పరిశ్రమలు, ఖనిజాలు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు అర్థమవుతుంది. మొత్తం పెట్టుబడిలో 22.8 శాతం అంటే రూ. 8988.6 కోట్లు తరువాత స్థానంలో 22.1 శాతం, విద్యుచ్ఛక్తికి 18.8 శాతం, రవాణా, కమ్యూనికేషన్ రంగాలకు 17.4 శాతం, సాంఘిక సేవలకుగాను 18 శాతం కేటాయింపులు జరిగాయి.

BRAOU

### 20.3.7 ఆరో ప్రణాళిక

ఈ ప్రణాళికలో స్థూల జాతీయోత్పత్తిలో 5.2 శాతం, తలసరి జాతీయాదాయంలో 3.3 శాతం పెరుగుదల లక్ష్యాన్ని సాధించే రీతిలో పెట్టుబడి రేటుని నిర్ణయించారు. ఈ ప్రణాళికలో మొత్తం రూ. 109291.7 కోట్లు ఖర్చు చేయటం జరిగింది. ఈ ప్రణాళికలో అత్యధిక ప్రాధాన్యం ఇంధన రంగానికి ఇచ్చి అధిక మొత్తంలో అంటే రూ. 30751 కోట్లు (28.1 శాతం) కేటాయించారు, తరువాతి స్థానంలో పారిశ్రామికరంగం ఉంది. దీనికి రూ 16947.5 కోట్లు (15.5 శాతం), రవాణా, కమ్యూనికేషన్ రంగాలకు 13 శాతం, తర్వాత 14.6 శాతాన్ని సాంఘిక సేవలకు కేటాయించారు. ఈ ప్రణాళికలో వివిధ రంగాలకు కేటాయింపులను పట్టిక 20.7లో ఇవ్వడం జరిగింది.

**పట్టిక-20.7 : ఆరో ప్రణాళికలో వివిధ రంగాల కేటాయింపులు (కోట్ల రూపాయలలో)**

| వరస నెం. | అంశం | వ్యయం | మొత్తంలో శాతం |
|---|---|---|---|
| 1. | వ్యవసాయం | 6623.5 | 6.1 |
| 2. | గ్రామీణాభివృద్ధి | 6996.8 | 6.4 |
| 3. | ప్రత్యేక ప్రాంత అభివృద్ధి కార్యక్రమాలు | 1580.3 | 1.4 |
| 4. | నీటి పారుదల & వరద నిరోధం | 10929.9 | 10.0 |
| 5. | ఇంధన రంగం | 30751.3 | 28.1 |
| 6. | పరిశ్రమలు & ఖనిజాలు | 16947.5 | 15.5 |
| 7. | రవాణా | 14208.4 | 13.0 |
| 8. | కమ్యూనికేషన్లు సమాచార బ్రాడ్ కాస్టింగ్ | 3469.5 | 3.2 |
| 9. | సైన్సు & టెక్నాలజీ | 1020.4 | 0.9 |
| 10. | సాంఘిక సేవలు | 15916.6 | 14.6 |
| 11. | ఇతరాలు | 847.5 | 0.8 |
| | మొత్తం | రూ. 109291.7 | 100.0 |

### 20.3.8 ఏడో ప్రణాళిక

5.8 శాతం పెరుగుదల రేటు లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రణాళికలో కేటాయింపులు జరిగాయి. ఈ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి, వివిధ రంగాలకు అత్యధిక ప్రాధాన్యమిస్తూ మొత్తం వ్యయం రూ. 218729.6 కోట్లలో 28.2 శాతం అంటే 61689.3 కోట్లు కేటాయించగా తరవాత స్థానంలో 19.1 శాతంలో సాంఘిక సేవలున్నాయి. రవాణా & కమ్యూనికేషన్ రంగాలకు 14.4 శాతం, పరిశ్రమల రంగానికి 11.9 శాతం వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు 14.4 శాతం కేటాయించటం జరిగింది. ఈ ప్రణాళికలో వివిధ రంగాల కేటాయింపులను పట్టిక 20.8లో చూడవచ్చు.

**పట్టిక-20.8 : ఏడో ప్రణాళికలో వివిధ రంగాల కేటాయింపులు (కోట్ల రూపాయలలో)**

| వరస నెం. | అంశం | వ్యయం | మొత్తంలో శాతం |
|---|---|---|---|
| 1. | వ్యవసాయం అనుబంధ రంగాలు | 31509.4 | 14.4 |
| 2. | నీటి పారుదల మరియు వరద నిరోధం | 16589.4 | 7.6 |
| 3. | విద్యుచ్ఛక్తి మరియు ఇంధనం | 61689.3 | 28.2 |
| 4. | కుటీర మరియు చిన్నతరహా పరిశ్రమలు | 3249.3 | 1.5 |
| 5. | పరిశ్రమలు మరియు ఖనిజాలు | 25971.1 | 11.9 |
| 6. | రవాణా మరియు కమ్యూనికేషన్లు | 37973.6 | 17.4 |
| 7. | సాంఘిక సేవలు ఇతరాలు | 41747.00 | 19.1 |
| | మొత్తం | రూ.218729.6 | 100.0 |

## 20.3.9 ఎనిమిదో ప్రణాళిక

ఈ ప్రణాళికలో ప్రభుత్వరంగంలో రూ. 434100 కోట్లు ఖర్చుచేయాలని నిర్ణయించారు. దీనిలో సింహ భాగం ఇంధన రంగానికి కేటాయించారు. మొత్తం పెట్టుబడిలో 26.6 శాతం అంటే 1,15,561 కోట్లు ఈ రంగానికి కేటాయించగా తరవాతి స్థానంలో 10.8 శాతం అంటే రూ. 46.922 కోట్లు పరిశ్రమలు, ఖనిజాలకు కేటాయించారు. మొత్తం పబ్లిక్ ప్రైవేటు రంగ పెట్టుబడిలో అత్యధిక భాగం అంటే 23.8 శాతం వ్యవస్థాపన రంగాలకు అంటే రూ. 1,90,030 కోట్లు కేటాయంచటం జరిగింది. పట్టిక 20.9లో వివిధ రంగాల కేటాయిపులను గమనించండి.

BRAOU

**పట్టిక-20.9 : ఎనిమిదో ప్రణాళికలో వివిధ రంగాల కేటాయింపులు (కోట్ల రూపాయలలో)**

| వరస నెం. | అంశం | వ్యయం | మొత్తంలో శాతం |
|---|---|---|---|
| 1. | వ్యవసాయం, అనుబంధ రంగాలు | 22,467 | 5.2 |
| 2. | గ్రామీణాభివృద్ధి | 34,425 | 7.9 |
| 3. | ప్రత్యేక ప్రాంత అభివృద్ధి కార్యక్రమాలు | 6,750 | 1.6 |
| 4. | నీటి పారుదల & వరద నిరోధం | 32,525 | 7.5 |
| 5. | ఇంధనం | 1,15,561 | 26.6 |
| 6. | పరిశ్రమలు & ఖనిజాలు | 46,922 | 10.8 |
| 7. | రవాణా | 55,926 | 12.9 |
| 8. | కమ్యూనికేషన్లు | 25,110 | 5.8 |
| 9. | సైన్సు & టెక్నాలజీ, పర్యావరణ | 9,042 | 2.1 |
| 10. | సాంఘిక సేవలు | 79,012 | 18.2 |
| 11. | సాధారణ మరియు ఆర్థికసేవలు | 6,360 | 1.4 |
| | మొత్తం | రూ. 4,34,100 | 100.0 |

## 20.4 ప్రాధాన్యతా క్రమాల్లో మార్పులు

మన ప్రణాళికల పెట్టుబడి తీరుతెన్నులను గమనిస్తే ప్రాధాన్యతా క్రమాలను అవసరాన్ని బట్టి మార్చారనే విషయం అవగతమవుతుంది. మొదటి ప్రణాళికను ఆనాటి దేశ ఆర్థిక పరిస్థితి ఎక్కువగా ప్రభావితం చేసింది. రెండో ప్రపంచ యుద్ధం, ఆ తరవాత విభజన మన ఆర్థిక వ్యవస్థను బాగా దెబ్బతీశాయి. ఆర్థిక వ్యవస్థలో ఎన్నో ఒడిదుడుకులను కలగచేశాయి. ఆహారధాన్యాల కొరత తీవ్రమైంది. ద్రవ్యోల్బణం ఉధృత రూపం దాల్చింది. కాబట్టి ఆర్థిక వ్యవస్థలో ఏర్పడిన అసమతౌల్యాన్ని సరిదిద్దటం మొదటి ప్రణాళిక స్థూల లక్ష్యం. దీనిని దృష్టిలో పెట్టుకునే మొదటి ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యమిచ్చారు. వ్యవసాయం తరవాత రవాణ, సాంఘిక సేవలకు ప్రాధాన్యమిచ్చారు. అయితే మొత్తంమీద ఈ ప్రణాళికలో పరిశ్రమలకు ఏమాత్రం ప్రాధాన్యం కల్పించలేదు. అయితే ఈ రంగానికి చాలా తక్కువ మొత్తంలో కేటాయించారు.

రెండో ప్రణాళిక మొదటి ప్రణాళికా కాలంలో ప్రారంభించిన అభివృద్ధిని కొనసాగించేదే అయినా ప్రాధాన్య క్రమాల్లో పెద్ద మార్పు కన్పిస్తుంది. 1956 నాటి పరిస్థితులు ముఖ్యంగా వ్యవసాయరంగంలో సాధించిన ప్రగతి ప్రోత్సాహకరంగా ఉండటంవల్ల ఆర్థిక వ్యవస్థను ఉన్నత స్థాయికి తీసుకుని వెళ్ళటానికి జాతీయాదాయాన్ని త్వరితగతిన పెంచటానికి కీలకమైన పారిశ్రామికీకరణ ప్రక్రియను ముమ్మరంగా కొనసాగించే ఉద్దేశంతో ప్రణాళికా సంఘంవారు పెట్టుబడి ప్రాధాన్యాలను మార్చారు. తదనుగుణంగా పరిశ్రమలమీద పెట్టుబడిని 20.1 శాతానికి పెంచారు. అంటే మొదటి ప్రణాళికలో పరిశ్రమలమీద పెట్టుబడి రూ. 55 కోట్లు ఉండగా ఈ ప్రణాళికలో దానిని రూ. 938 కోట్లకు పెంచారు. వ్యవసాయం, నీటి పారుదల మీద వ్యయాన్ని 31 శాతం నుంచి 20 శాతానికి తగ్గించటంతో పాటు మొత్తం వ్యయంలో పరిశ్రమలవాటా 4 శాతం నుంచి 20 శాతానికి పెరగటం ప్రాధాన్య క్రమాలలో ఏర్పడిన మార్పుని సూచిస్తుంది. అయితే ఈ ప్రణాళికలో ప్రాధాన్యాలు ఒక్కసారిగా తారుమారయ్యాయని రష్యాదేశపు వృద్ధినమూనాను ఆదర్శంగా తీసుకొని ప్రణాళికను రూపొందింటం జరిగిందని కొంతమంది విమర్శించారు. కానీ మొదటి ప్రణాళికలో వ్యవసాయరంగం అభివృద్ధి చెందిన తీరుని ఆధారంచేసుకుని రెండో ప్రణాళికలో పారిశ్రామికీకరణకు ప్రాధాన్యమివ్వటం అభిలషణీయం, అవసరం కూడాను.

రెండో ప్రణాళికలో నిర్ణయించిన ప్రాధాన్యతలు దాదాపుగా మూడో ప్రణాళికలో కూడా కొనసాగాయి, అయితే వ్యవసాయానికి తిరిగి అత్యంత ప్రాధాన్యమివ్వటం జరిగింది. వ్యవసాయోత్పాత్తి తగినంతగా పెరగకపోతే ఆర్థికాభివృద్ధి మందగిస్తుందని రెండో ప్రణాళిక అనుభవం ద్వారా తెలుసుకున్నాం. అందువల్ల మూడో ప్రణాళికలో పరిశ్రమల ప్రాధాన్యాన్ని తగ్గించకుండా వ్యవసాయాభివృద్ధి పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపటం జరిగింది. పరిశ్రమల రంగంలో ఆర్థికవ్యవస్థను స్వయంపోషకంగా ఉండేటట్లు చేసే ఉక్కు, యంత్ర నిర్మాణంవంటి రెండు ప్రణాళికల మాదిరిగానే ఈ ప్రణాళికలో రవాణా, కమ్యూనికేషన్ రంగాలకు హెచ్చు మొత్తంలో కేటాయింపులు జరిగాయి.

మూడో ప్రణాళికలో అస్తవ్యస్తంగా తయారయిన ఆర్థిక వ్యవస్థను తిరిగి పుంజుకునేలా చేసేలా వార్షిక ప్రణాళికల ప్రాధాన్యతలను నిర్ణయించారు. ముఖ్యంగా విద్యుత్‌కొరత మూలంగా పారిశ్రామికీకరణ మందగిస్తున్నందువల్ల విద్యుత్ రంగానికి ఈ వార్షిక ప్రణాళికల్లో అత్యధిక కేటాయింపులు ప్రాధాన్యతను కల్పించారు.

నాలుగో ప్రణాళికలో స్థిరత్వం కూడిన వృద్ధితో పాటు స్వావలంబనను సాధించాలనే ఆశయాలతో ప్రారంభించారు. మూడో ప్రణాళికలోను తరవాత వార్షిక ప్రణాళికల్లోను పారిశ్రామిక ప్రగతి మందకొడిగాను, అస్తవ్యవస్తంగాను ఉన్నది. అందువల్ల పారిశ్రామిక రంగంలో ఈ అసమతౌల్యాలను తొలగించి స్థాపిత శక్తిని

BRAOU

పూర్తిగా వినియోగించుకునే రీతిలో విధానాల రూపకల్పన చేయటం జరిగింది. ఈ ప్రణాళికలో వ్యవసాయరంగపు కేటాయింపులు రెండు, మూడు ప్రణాళికలతో పోల్చినపుడు ఎక్కువగా చేశారు. వ్యవసాయం, పరిశ్రమలకు సంబంధించిన అభివృద్ధి కృషిలో ఏమాత్రం సడలింపు లేకుండా ఈ ప్రణాళికలో నిర్ణయాలు తీసుకున్నారు.

ఐదో ప్రణాళిక పేదరికం నిర్మూలన, స్వావలంబన సాధించాలనే ప్రధానాశయాలతో ప్రారంభించబడింది. ఈ ప్రణాళికలో పరిశ్రమలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వటం జరిగింది. నాలుగో ప్రణాళికలో ఇంధన సంక్షోభం మూలంగా తలెత్తిన సమస్యల నివారించేందుకు శక్తి రంగానికి అత్యంత ప్రాధాన్యమివ్వటం జరిగింది. సామాన్య ప్రజానీకానికి అవసరమైన వినియోగవస్తువుల ఉత్పత్తిని భారీగా పెంచాలని నిర్ణయించారు. మొదటి నాలుగు ప్రణాళికలలో చేపట్టిన పథకాలు పేదరిక నిర్మూలనకు పెద్దగా తోడ్పడనందువల్ల పేదరికంపై ప్రత్యక్ష చర్యలను ఈ ప్రణాళికలో చేపట్టారు. వ్యవసాయరంగంలో గ్రామీణ పేదరికాన్ని నిర్మూలించే పథకాలనేకం చేపట్టారు. పేదప్రజల జీవన స్థితిగతులను మెరుగు పరచేందుకు కనీసావసరాల పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద ప్రాథమిక విద్య, వైద్య, ఆరోగ్య రక్షణ, మంచినీటి సరఫరా, పోషకాహారం, భూముల్లేని పేదలకు ఇళ్ళస్థలాల పంపిణీ, గ్రామీణ రోడ్లు, విద్యుదీకరణ, మురికివాడల నిర్మూలన మొదలయిన వాటిని చేర్చారు.

ఆర్థికవృద్ధిని వేగంగా సాధించటంద్వారా పేదరికం, నిరుద్యోగం, తగ్గదనే విషయం మొదటి నాలుగు ప్రణాళికల ద్వారా రుజువయింది. స్థిరత్వంతో కూడిన వృద్ధి లక్ష్యంతో ఆరో ప్రణాళికలో ఉద్యోగితకు ద్వితీయ స్థానం ఇచ్చారు. కనీస అవసరాల పథకం ద్వారా సామాజిక న్యాయం లభిస్తుందని భావించారు. అవస్థాపనసౌకర్యాలకు ప్రాధాన్యమిచ్చారు. ఆరో ప్రణాళికలో ఇంధన రంగానికి అత్యధిక కేటాయింపులు జరిగాయి. 1978-97లలో ఆయిల్ ధరలు మూడు రెట్లు పెరగటాన ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది. తరవాతి స్థానంలో రవాణా, కమ్యూనికేషన్ రంగాలకు ప్రాధాన్యమిచ్చింది. శాతాలతో పోల్చినపుడు ఈ ప్రణాళికలో పారిశ్రామిక రంగానికి తొలిసారిగా తక్కువ కేటాయింపులు జరిగాయి. ఈ రకంగా మార్చటానికి గల కారణం మహలనోబిస్ వ్యూహం నుంచి మారిపోవటమే. నిరుద్యోగం, పేదరికాన్ని నిర్మూలించేందుకు ఆరో ప్రణాళిక వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యమిచ్చింది. ఈ దృష్టితోనే వ్యవసాయ రంగానికి పెద్ద మొత్తంలో కేటాయింపులు జరిగాయి.

సామాజిక న్యాయంతో కూడిన స్వయం పోషకవృద్ధిని సాధించాలనేది ఏడో ప్రణాళిక ప్రధాన లక్ష్యం. దీనికనుగుణంగా ఈ ప్రణాళికలో ఆహారం, పని, ఉత్పాదకతలకు ప్రాధాన్యమిచ్చారు. ఆధునికీకరణ, సాంకేతిక ప్రగతికి శక్తి లభ్యత అవరోధంగా ఉన్నదని భావించి ఈ రంగానికి ఎక్కువ మొత్తం కేటాయించారు. ఆరో ప్రణాళిక నుంచి అభివృద్ధి వ్యూహాన్ని వ్యవసాయ రంగం వైపు మళ్ళించటంతో ఈ ప్రణాళికలోనూ వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యమిచ్చారు. ప్రభుత్వరంగ పెట్టుబడుల విషయంలోను సత్వర ఫలితాలనిచ్చే ప్రాజెక్టులకే ప్రాధాన్యమివ్వటం జరిగింది. ఆధునికీకరణను ప్రవేశపెట్టి ఉత్పాదకతను పెంచాలని కూడా నిర్ణయించారు. మొత్తంమీద ఈ ప్రణాళికలో అవస్థాపన రంగం ఇతర ఉత్పాదక రంగాలు, మానవ వనరుల అభివృద్ధి రంగం అన్నీ సమతూకంలో అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టారు.

పెరుగుతున్న ఫిస్కల్ బడ్జెటరీ లోటు నానాటికి పెరుగుతున్న ప్రభుత్వ రుణం, విదేశీ మారకపు చెల్లింపుల సంక్షోభం, తీవ్రమైన ద్రవ్యోల్బణం - ఈ నేపథ్యంలో ఎనిమిదో ప్రణాళికను ప్రారంభిచటం జరిగింది. పూర్తి ఉద్యోగితను కల్పించటం, నిరక్షరాస్యతను నిర్మూలించటం, ఆహార ధాన్యాలవిషయంలో స్వయం సమృద్ధి అవస్థాపన సౌకర్యాలను బలోపేతం చేయటం మొదలైన లక్ష్యాలతో ఎనిమిదో ప్రణాళిక మొదలయింది. ఈ ప్రణాళికలోను ఇంధన రంగానికి అత్యధిక ప్రాధాన్యమివ్వటం జరిగింది. తరవాతి స్థానంలో వ్యవసాయ, గ్రామీణాభివృద్ధికి కేటాయింపులు జరిగాయి. మొత్తం మీద మొదటి ప్రణాళికను మినహాయిస్తే అవస్థాపన సౌకర్యాల అభివృద్ధికి (ఇంధనం, రవాణ, కమ్యూనికేషన్లు) పరిశ్రమలు, ఖనిజాలకు మొత్తం ప్రభుత్వం రంగ పెట్టుబడులలో ఇంచుమించు ప్రతి ప్రణాళికలోను 60 శాతం కేటాయింపులు జరిగాయి. విచారించదగిన

BRAOU

విషయమేమిటంటే రాను రాను ప్రతి ప్రణాళికలోను శాతంలో లెక్కిస్తే విద్య, ఆరోగ్యం మీద కేటాయింపులు తగ్గుతూ వచ్చాయి. దీనిని బట్టి ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చటం అనే ప్రభుత్వ లక్ష్యాన్ని శంకించాల్సి వస్తుంది. మొత్తంమీద అవసరాల కనుగుణంగా ప్రతి ప్రణాళికలోను ప్రాధాన్యతా క్రమాలను మారుస్తూ ఆర్థిక వ్యవస్థను అనుకున్న లక్ష్యాలవైపు మళ్ళించటానికి ప్రయత్నిస్తున్నారనటంలో అతిశయోక్తి లేదు.

## 20.5 లక్ష్యాలు - సాధించిన ప్రగతి

భారత ప్రణాళికల లక్ష్యాలను ప్రతి ప్రణాళికల్లోను మారుతున్నప్పటికీ మొత్తం మీద ముఖ్యమైన లక్ష్యాలను ఈ పాఠంలో ముందే చర్చించటం జరిగింది.

### 20.5.1 పెరుగుదల రేటు

1951-1991 మధ్య భారత ప్రణాళికల్లో సాధించిన పెరుగుదలరేటుని బ్రిటిష్ వారు వదలివెళ్ళిన స్తబ్ద ఆర్థిక వ్యవస్థ నేపథ్యంలో సమీక్షించాల్సి ఉంటుంది. 1900-1950 మధ్య కాలంలో భారత ఆర్థిక వ్యవస్థ పెరుగుదల రేటు సగటున సంవత్సరానికి ఒక శాతం చొప్పున పెరిగింది. ఇదే కాలంలో జనాభా పెరుగుదల రేటు 1.5 శాతం ఉండటంవల్ల తలసరి ఆదాయంలో తగ్గుదల ఉంది. ఆర్థిక ప్రణాళికల ద్వారా ఆర్థిక వ్యవస్థలోని స్తబ్దతను వదిలించటానిక స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. అయినప్పటికీ 1950 నుండి స్థూల జాతీయోత్పత్తిలో పెరుగుదల చాలా ఒడిదుడుకులకు లోనయింది. 1950 దశాబ్దంలో ఈ పెరుగుదల రేటు 3.8 శాతం ఉండగా, 1960 దశాబ్దంలో 3.5 శాతం ఉండగా, 1970 దశాబ్దంలో 3.4 శాతం, 1980 దశాబ్దంలో 5.2 శాతం ఉంది. 1950-51 నుంచి 1979-80 వరకు స్థూల జాతీయోత్పత్తిలో సంవత్సరానికి సగటున 3.5 శాతం పెరుగుదల రేటు ఉండగా 1980 - 81 నుంచి 1989-90 వరకు 5.2 శాతం ఉంది. అంటే 1980 దశాబ్దం తర్వాతనే భారత దేశంలో పెరుగుదల రేటు "హిందూ గ్రోత్ రేట్" అనే అపప్రథనుంచి బయటపడింది. దీన్ని పట్టిక 20.10లో చూడవచ్చు.

**పట్టిక-20.10 : ప్రణాళికల్లో వాస్తవిక వృద్ధి రేటు (సంవత్సరానికి శాతంలో పెరుగుదల)**

| ప్రణాళిక | ప్రణాళికలో పెరుగుదల తుల్యం | | వాస్తవిక పెరుగుదల | రంగాలవారీగా పెరుగుదల | | |
|---|---|---|---|---|---|---|
| | | | | వ్యవసాయం | పరిశ్రమలు | సేవలు |
| మొదటి | నికర జాతీయోత్పత్తులు | 2.1 | 3.6 | 2.9 | 5.9 | 3.7 |
| రెండవ | " | 4.5 | 3.9 | 3.2 | 6.4 | 4.6 |
| మూడవ | " | 5.6 | 2.3 | 0.5 | 6.8 | 5.0 |
| నాల్గవ | నికర దేశీయోత్పత్తి | 5.7 | 3.2 | 2.6 | 3.7 | 4.0 |
| ఐదవ | స్థూల జాతీయోత్పత్తి | 4.4 | 4.8 | 3.4 | 6.3 | 5.5 |
| ఆరవ | " | 5.2 | 5.7 | 5.5 | 6.2 | 5.4 |
| ఏడవ | " | 5.0 | 5.8 | 3.4 | 6.5 | 7.4 |
| ఎనిమిదవ | " | 5.6 | | | | |

BRAOU

మొదటి మూడు దశాబ్దాలలో తలసరి ఆదాయం పెరుగుదల రేటు 1.3 శాతం ఉండగా 1980 దశాబ్దంలో ఇది 3 శాతం ఉంది. నిజానికి మన పెరుగుదలరేటు లక్ష్యమైన 5.2 శాతం చాలా తక్కువ అని చెప్పవచ్చు. ఆసియా దేశాలు ముఖ్యంగా కొరియా, తైవాన్, సింగపూర్, హాంగ్‌కాంగ్, మలేషియా, ఇండొనేషియా, థాయ్‌లాండ్ మొదలైన దేశాలలో పెరుగుదలరేటు 8 శాతం ఉండగా మన పెరుగుదల రేటు 5.2 శాతం చాలా తక్కువే అని చెప్పవచ్చు. 1980 - 90 దశాబ్దంలో 5.2 శాతం వార్షిక పెరుగుదల రేటు సాధించటానికి గల ముఖ్యకారణాలు పారిశ్రామిక రంగంలో 7 శాతం పెరుగుదల ఉండటం,అవస్థాపనసౌకర్యాల పరిశ్రమల మంచి అభివృద్ధిని సాధించటం, ఆర్థిక సరళీకరణ, మూలధన ఉత్పాదకత పెరగటం మొదలయినవి. మొత్తం మీద 1980 తరవాత ఆర్థిక వ్యవస్థలో సాలుసరి వృద్ధిరేటు 5 శాతం పైన ఉండటం హర్షించదగిన విషయమని చెప్పవచ్చు.

### 20.5.2 నిర్మాణాత్మక మార్పులు - ఆధునికీకరణ

మనదేశంలో 1950-51 నుంచి 1989 - 90 మధ్యకాలంలో ప్రాథమిక రంగం వాటా నికరజాతీయోత్పత్తిలో తగ్గుతూ వస్తున్నది. ఇది చాలా హర్షింపదగిన పరిణామం. 1950 - 51లో 58.3 శాతం ఉన్న ఈ రంగ వాటా 1989 - 90 నాటికి 35.2 శాతానికి తగ్గింది. ఇదే సమయంలో ద్వితీయ రంగం వాటా 15.1 శాతం నుంచి 25.5 శాతానికి పెరగటం మరో శుభ పరిణామం. అయితే నిర్మాణాత్మక మార్పులు ఎక్కువ భాగం రెండు, మూడు ప్రణాళికల కాలంలోనే జరిగాయి. తరవాత వీటి వేగం మందగించిందని చెప్పవచ్చు.

ఆధునికీకరణ విషయంలో ప్రముఖంగా చెప్పుకోదగింది వ్యవసాయరంగం. ఈ రంగంలో ఆధునికీకరణ చెప్పుకోతగినంత జరిగిందని చెప్పవచ్చు. స్వాతంత్ర్యం పొందే నాటికి శతాబ్దాల తరబడి వెనకబడి ఉన్న వ్యవసాయరంగాన్ని వారసత్వంగా స్వీకరించాం. తోట పంటలు వాణిజ్య పంటలయిన పంచదార, ప్రత్తి, నూనెగింజల విషయంలో ఆధునికీకరణ సాధించటం జరిగింది. జమీందారీ వ్యవస్థ పెత్తందారీ వ్యవస్థ రద్దు కావటంతో భూ యాజమాన్య సంబంధాలలోనే మార్పులు వచ్చాయి. నీటి పారుదల సౌకర్యాలను మెరుగు పరచటం, అధిక దిగుబడి వంగడాలు, రసాయనిక ఎరువుల వాడకం పెరిగింది. సహకార పరపతి విస్తరించింది. వ్యవసాయ రంగంలో యంత్రాలు ప్రవేశ పెట్టబడ్డాయి. రెగ్యులేటెడ్ మార్కెట్లను అభివృద్ధి చేయటం, వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఆగ్రో ప్రాసెస్డ్ పరిశ్రమలనభివృద్ధి చేయటం మొదలైనవన్నీ ఆధునికీకరణలోని అంశాలే. మొత్తం ఏడు ప్రణాళికలలో మూడు ప్రణాళికల కాలంలో ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యాల నధిగమించటం జరిగింది. ఈ విషయాన్ని పట్టిక 20.11లో గమనించడం.

**పట్టిక-20.11 : ఆహార ధాన్యాల ఉత్పత్తి**

| ప్రణాళిక | లక్ష్యం | సాధించినది (మి. టన్నులు) |
|---|---|---|
| మొదటి | 63 | 67 |
| రెండవ | 82 | 82 |
| మూడవ | 102 | 72 |
| నాల్గవ | 129 | 105 |
| ఐదవ | 126 | 131 |
| ఆరవ | 152.4 | 152 |
| ఏడవ | 178 | 172 |

BRAOU

మూడు, నాలుగో ప్రణాళికల్లో తరుగుదలలు ఎక్కువగా ఉండటానికి గల కారణం దేశంలో ఉన్న క్షామ పరిస్థితులే అని చెప్పవచ్చు.

### 20.5.3 స్వయం పోషకత్వం

మన ప్రణాళికల మరోముఖ్య లక్ష్యం స్వావలంబన. ఈ విషయంలోను అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నప్పటికి చెప్పుకోతగిన ప్రగతిని సాధించామనటంలో సందేహం లేదు. స్వావలంబన అంటే విదేశీ సహాయం లేకుండా ముందుకు కొనసాగటం. మొదటి రెండు ప్రణాళికల్లో స్టెర్లింగ్ నిల్వలు ఎక్కువగా ఉండటాన విదేశీ సహాయం గురించి ఎక్కువ ఆలోచించాల్సిన అవసరం కలగలేదు. కానీ మూడో ప్రణాళిక నుండి విదేశీ సహాయం కొరకు అర్రులు చాచవలసి వచ్చింది. నాలుగో ప్రణాళికలు తీసుకొన్న చర్యల మూలంగా విదేశీ సహాయాన్ని చాలా వరకు తగ్గించగలిగాం. ఐదో ప్రణాళికలో మరింత తగ్గించుకొవటమే కాకుండా ప్రణాళికాంతానికి పెద్ద మొత్తంలో విదేశీ మారక నిల్వలను సమకూర్చుకోవటం జరిగింది. 1972 - 73లో దిగుమతులు భారీ ఎత్తున చేసుకున్నప్పటికీ ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోలేదు. అదే విధంగా 1987 - 88లో సంభవించిన కఱవు పరిస్థితులలోను ఆహార ధాన్యాలను దిగుమతులు చేసుకోకుండా బఫర్ నిల్వలనుపయోగించుకొని ఆ పత్కాలంనుంచి బయట పడ్డాం. ఒక్క ఆహార ధాన్యాలలోనే కాదు నూనెలు, రక్షణ సామగ్రి, అణు శక్తి మొదలైన వాటి విషయాల్లోను దేశంలోను వనరులను పెంపొందింపచేసుకున్నాం. మెషిన్‌టూల్స్, ఇనుము, ఉక్కు తదితర పరిశ్రమల విషయంలోను అభివృద్ధి చెందిన దేశాలు అసూయ పడే రీతిలో అభివృద్ధి సాధించాం.

### 20.5.4 పేదరికం, నిరుద్యోగ నిర్మూలన, అసమానతల తొలగింపు

పేదరికాన్ని నిర్మూలించి ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంచాలనే లక్ష్యం విషయంలో సాధించింది చాలాస్వల్పం. సాధించాల్సింది చాలా ఉంది. భయంకరమైన మశూచి, కలరా వంటి వ్యాధులను నిర్మూలించగలిగాం. ప్రజల ఆయుః ప్రమాణం పెరిగింది. తలసరి వినియోగ వ్యయం పెరిగింది. సైకిళ్ళు కుట్టుమిషన్లు, రేడియోలు, టెలివిజన్లు, గడియారాలు మొదలైనవాటి వినియోగం ఎన్నో రెట్లు పెరిగింది. విద్య, ఆరోగ్య సౌకర్యాలు చాలా మందికి అందుబాటులోకి వచ్చాయి. కమ్యూనికేషన్లు బాగా మెరుగుపడ్డాయి. ఇవన్నీ సామాన్య మానవుని జీవన ప్రమాణస్థాయిని పెంచటానికి బాగా ఉపయోగపడినటువంటివే. అయితే ఈ రంగంలో సాధించాల్సింది చాలా ఉంది. నిరుద్యోగ సమస్య తీవ్రత యింకా తగ్గలేదు. 1971 - 91 మధ్యకాలంలోఉపాధి పెరుగుదల రేటు సగటున సంవత్సరానికి 2.2 శాతం ఉంటే శ్రామిక శక్తి పెరుగుదల సంవత్సరానికి సగటున 2.5 శాతం ఉంది. ఫలితంగా నిరుద్యోగుల సంఖ్య నానాటికి పెరుగుతున్నది.

అభివృద్ధి ఫలితాలు అందరికీ సమానంగా పంపిణీ కాలేదు. ఈ విషయాన్ని ప్రణాళికా వేత్తలు కూడా గుర్తించారు. అయితే గత 15 సంవత్సరాలుగా ఈ అసమానతలను తొలగించటానికి ప్రత్యేకమైన కృషి జరుపుతున్నారు. ఈ చర్యలో భాగంగా ఫలితాలు నేరుగా బలహీన వర్గాలకందేలా ప్రయత్నిస్తున్నారు. ప్రాంతాలవారీగా వ్యత్యాసాలను తొలగించటానికి కూడా ప్రత్యేక చర్యలను తీసుకుంటున్నారు.

## 20.6 నాలుగు దశాబ్దాల ప్రణాళికా ప్రగతి - సమీక్ష

భారత దేశం నలభై సంవత్సరాలుగా ప్రణాళికలను అమలు చేసింది. ఈ కాలంలో సాధించిన ప్రగతిని, వైఫల్యాలను ఇప్పుడు పరిశీలిద్దాం.

BRAOU

సాధించిన విజయాలు

1. **వృద్ధి రేటు :** 1950 - 51 నుంచి 1987 - 88 మధ్య కాలంలో నికర స్వదేశీ ఉత్పత్తి సంవత్సరానికి సగటున 3.6 శాతం చొప్పున పెరిగింది. 1980 - 81 ధరలలో తలసరి ఆదాయం 1950 - 51 లో 1127 రూపాయలుండగా 1993 - 94లో అది 2282 రూపాయలుంది.

2. **పొదుపు నిష్పత్తి :** స్థూల జాతీయోత్పత్తిలో పొదుపు నిష్పత్తి 1950 - 51లో 10.2 శాతం ఉంటే 1991 - 92లో 24.3 శాతానికి పెరిగింది. జనాభా సంవత్సరానికి 2 శాతం చొప్పున పెరిగింది. తలసరి వినియోగం చాలా స్వల్పంగా అంటే సంవత్సరానికి 1.4 శాతం చొప్పున పెరిగింది.

3. **ఆహార ధాన్యాల వినియోగం :** తలసరి కాయధాన్యాల వినియోగం 1951లో రోజుకు 334 గ్రాములుండగా అది 1991 నాటికి 471 గ్రాములకు పెరిగింది కాని ఇదే కాలంలో పప్పు ధాన్యాల వినియోగం రోజుకు 61 గ్రాములనుంచి 40 గ్రాములకు తగ్గింది.

4. **వంట నూనెల లభ్యత :** వంట నూనెలు, వనస్పతి తలసరి లభ్యత 1951 - 52లో 3.1 కిలోలుంటే అది 1991 - 92 నాటికి 6.2 కిలోలకు పెరిగింది.

5. **చేపలు, కూరగాయలు, పాలు :** తలసరి చేపల వినియోగం 1.5 కిలోలనుంచి 4.9 కిలోలకు, కూరగాయల వినియోగం 10.3 కిలోలనుంచి 24.7 కిలోలకు పెగింది. తలసరి పాల వినియోగం 1950 - 51 లో 46.8 కిలోలుండగా 1990 - 91 నాటికి 66.5 కిలోలకు పెరిగింది.

6. **పానీయాల వినియోగం :** పానీయాలలో తేయాకు లభ్యత 1953 - 54లో 214 గ్రాములుండగా అది 1991 - 92 నాటికి 621 గ్రాములకు పెరిగింది. ఇదే కాలంలో కాఫీ లభ్యత 61 గ్రాముల నుంచి 59 గ్రాములకు తగ్గింది.

7. **వస్త్రాలు :** తలసరి వస్త్రాల వినియోగం 1951లో 11 మీటర్లుండగా 1991 - 92లో అది 17.4 మీటర్లకు పెరిగింది.

8. **ఇతర జీవన సౌకర్యాలు :** ప్రణాళికా కాలంలో ఇతర జీవన సౌకర్యాలు కూడా బాగా పెరిగాయి. డ్రై బ్యాటరీలు, రేజర్ బ్లేడులు, విద్యుత్ లాంపులు, విద్యుత్ ఫ్యాన్ల వంటి వస్తువుల ఉత్పత్తి పెద్ద మొత్తంలో పెరిగింది. సైకిళ్ళు, కుట్టుమిషన్లు, రిఫ్రిజిరేటర్లు, పాసింజర్ కార్లు, స్కూటర్లు, మోపెడ్ల ఉపయోగం గణనీయంగా పెరిగింది.

9. **పారిశ్రామికీకరణ :** ప్రభుత్వ రంగం బాగా విస్తరించటంతో భారత దేశంలో పారిశ్రామిక ఉత్పత్తి సామర్థ్యంలో వైవిధ్యం, విస్తరణ పెరిగింది. వినియోగవస్తువులు, ఉక్కు, సిమెంట్ వంటి ప్రాతిపదిక వస్తువులలో దేశం స్వయంసమృద్ధిని సాధించింది. మూలధన వస్తు పరిశ్రమల వృద్ధివల్ల వస్త్ర, ఆహార, సిమెంట్, రసాయన, మెటలర్జికల్, ఇంజనీరింగ్ పరిశ్రమలకు కావలసిన మూలధన వస్తువులు పెద్దగా దిగుమతులతో పనిలేకుండా స్వదేశంలోనే తయారవుతున్నాయి.

10. **అవస్థాపన సౌకర్యాల వృద్ధి :** ఆర్థిక అవస్థాపనా సౌకర్యాలు బాగా అభివృద్ధి చెందాయి. రోడ్లు, రవాణా పెరగటం వల్ల మార్కెట్ విస్తరణ జరిగింది. నీటి పారుదల, జల విద్యుత్ పథకాలు, వ్యవసాయాభివృద్ధికి తోడ్పడ్డాయి. వార్తా సౌకర్యాలు బాగా అభివృద్ధి చెందాయి.

11. **ఎగుమతుల వైవిధ్యం, దిగుమతుల ప్రత్యామ్నాయం :** పారిశ్రామికీకరణ వల్ల మూలధన వస్తువుల దిగుమతి కోసం విదేశాలపై ఆధారపడటం తగ్గింది. ఇంతకుముందు విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న అనేక

B R A O U

రకాల వినియోగ వస్తువులు స్వదేశంలోనే తయారవుతున్నాయి. ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతి ముడి సరుకులకు బదులు పారిశ్రామిక వస్తువులు, ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతి పెరిగింది.

12. **ఆయుః ప్రమాణం పెరుగుదల :** భారతీయుల సగటు ఆయుః ప్రమాణం 1951లో 32 సంవత్సరాలుండగా 1991 - 92 నాటికది 58 సంత్సరాలకు పెరిగింది. మశూచి, కలరా, మలేరియా లాంటి అంటువ్యాధుల నిర్మూలన వల్ల చిన్న పిల్లల మరణాలు బాగా తగ్గాయి.

13. **విద్యాభివృద్ధి :** ప్రపంచంలోనే మూడో అతి పెద్ద విద్యా వ్యవస్థ ఈ ప్రణాళికాయుగంలో అభివృద్ధి చెందింది. 1950 - 51లో విద్యార్థుల సంఖ్య 239 లక్షలుండగా 1989 - 90 నాటికది 1611 లక్షలకు అంటే ఏడు రెట్లు పెరిగింది.

14. **శాస్త్ర - సాంకేతికాభివృద్ధి :** ఆధునిక పారిశ్రామిక వ్యవస్థను నడపటానికి అవసరమైన సాంకేతిక, యాజమాన్య సిబ్బంది పెరిగింది. దీనివల్ల విదేశీ నిపుణులపై ఆధారపడటం తగ్గింది. మధ్య ప్రాచ్య, ఆఫ్రికాన్ దేశాలకు భారతదేశ సాంకేతిక నిపుణులు వెళ్ళే స్థితికి భారత దేశం ఎదిగింది.

## 20.7 ప్రణాళికా వైఫల్యాలు

సామ్యవాద రీతి సమాజ స్థాపనే ప్రణాళికల ప్రధాన లక్ష్యమని చెబుతున్నప్పటికి వాస్తవంలో ప్రణాళికా ఫలితాలు అట్టడుగు వర్గాలవారికి అందలేదనే విషయాన్ని విస్మరించరాదు. ఈ కింది వైఫల్యాలను పరిశీలిస్తే మనకీవిషయం స్పష్టమవుతుంది.

1. **కనీస జీవన స్థాయి అందించటంలో వైఫల్యం :** 1984 - 85లో పేద వారి సంఖ్య 273 మిలియన్లు ఉందని ఏడో ప్రణాళికలో అంచనావేశారు. అందులోను గ్రామీణ ప్రాంతాలలో పేదరికం ఎక్కువగా ఉంది. ఇటీవల కాలంలో ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం అయినా ఇంకా నాలుగో వంతు జనాభా దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్నారు.

2. **నిరుద్యోగిత :** ప్రణాళికా కాలంలో పెరిగే శ్రామికులకు ఉద్యోగిత సృష్టించలేకపోవటం వల్ల ప్రణాళిక ప్రారంభ సంవత్సరం కన్న చివరి సంవత్సరంలో నిరుద్యోగిత శాతం ఎక్కువగా ఉంటున్నది. ఎనిమిదో ప్రణాళికా కాలానికి 65 మిలియన్ల నిరుద్యోగులుంటారని, 9వ ప్రణాళిక నాటికి ఈ సంఖ్య 106 మిలియన్లకు చేరుకుంటుందని భావించబడుతుంది.

3. **ఆదాయ, పంపిణీలలో అసమానతలు :** ప్రణాళికా కాలంలో 1950 - 51 నుంచి 1990- 91 మధ్య తలసరి ఆదాయం సగటున 1.5 శాతం పెరిగింది. ఈ కొద్ది పాటి పెరుగుదల అయినా జనాభా అందరికీ సమానంగా పంపిణీ కాలేదు. అట్టడుగున ఉన్న 20 శాతం జనాభా జీవన పరిస్థితి క్షీణించింది. వారికంటె కొంచెం పై స్థాయిలో ఉన్న 20 శాతం జనాభా జీవన పరిస్థితిలో అసలు మార్పేమీ లేదు. ఆదాయం సంపద బాగా కేంద్రీకరణ జరిగినట్లు వివిధ సంఘాల విచారణలో వెల్లడయింది.

4. **ఆర్థికశక్తి కేంద్రీకరణ :** ప్రణాళికా కాలంలో మన దేశంలో ఏక స్వామ్య ధోరణులు బాగా పెరిగాయి. ప్రభుత్వ కోశ విధానాలు వీటిని ఏమాత్రం నివారించలేక పోయాయి. సంపద కేంద్రీకృతమై ఉన్నదే తప్ప వికేంద్రీకరణ జరగలేదు. విలాసవస్తువుల వినియోగం తగ్గలేదు. భూమి పంపిణీ విధానాలు అనుకున్నంత ఫలితాలనివ్వలేదు. పైన ఉన్న మూడు శాతం కుటుంబాలకు 50 శాతం వ్యవసాయ భూమిని ఉండగా దిగువ ఉన్న 75 శాతం కుటుంబాల చేతుల్లో 10 శాతం భూమి మాత్రమే ఉంది.

BRAOU

5. **కోశ విధానం చర్యలు :** అంచనా వ్యాపారాల ద్వారా లాభాలు, కాంట్రాక్టులవల్ల లాభాలు, రక్షిత మార్కెట్లవల్ల లభించే గాలిపాటు లాభాలు, ఏకస్వామ్య ధోరణులు, లైసెన్సులలో అవినీతి మొదలైనవి ఉన్నత ఆదాయాలవారికి అక్రమ ఆదాయాలను సమకూర్చిపెట్టాయి. ద్రవ్యోల్బణం, కంట్రోళ్ళ వల్ల అవినీతి, పన్నుల ఎగవేతలాంటి కార్యకలాపాలు బాగా విస్తరించాయి. ఉన్నతాధికారులు, రాజకీయ నాయకుల అందరూ డబ్బు సంపాదనలో పడిపోయారు. ప్రభుత్వం పరంగా తీసుకున్న చర్యలేవీ నల్లధనాన్ని వెలికి తీయలేక పోయాయి. ఫలితంగా విలాస వస్తువుల వినియోగం బాగా పెరిగింది.

6. **భూమి పంపిణీ, పురోగామి వ్యవసాయం :** భూ సంస్కరణల అమలు సరిగా లేదు. అనేక కారణాలవల్ల అన్నిరాష్ట్రాలలో ఇవి అనుకున్న లక్ష్యాలను చేరలేదు. సహకార సంస్థలు కూడా తమ లక్ష్యాలను నెరవేర్చలేకపోయాయి. ఒక్క మాటలో చెప్పాలంటే సామ్యవాద రీతి సమాజమనేది నినాదాలకే పరిమితమైంది.

## 20.8 ముగింపు

భారత దేశంలో ప్రణాళికలు సాంఘిక, ఆర్థిక అవస్థాపన సౌకర్యాలను కల్పించటంలోను, పారిశ్రామికీకరణకు గట్టి పునాదులు వేయటంలోను, విద్యావకాశాలను మెరుగుపరచటంలోను చాలా వరకు ఉపయోగపడ్డాయి. కానీ అవసరమైన వారందరికి ఉపాధి కల్పించటంలోను, పేదరికాన్ని నిర్మూలించటంలోను, ఆదాయ పంపిణీల్లోని అసమానతలను తొలగించటంలోను ఆశించిన ఫలితాలను సాధించలేదని చెప్పవచ్చు. పైగా ప్రణాళికలో సాధించిన విజయాలు, ఫలితాలు కూడా సంపన్నులకే దక్కాయి. అందులోను పట్టణప్రాంతాలవారికి గరిష్ఠ వాటా లభించింది. అందువల్ల సాంఘిక సమానత్వం అనేది అందనంత దూరంలోనే ఉండి పోయింది. పూర్తి ఉద్యోగితను సాధించి, పేదరికాన్ని నిర్మూలించి, సమాజంలో అందరికీ సమానావకాశాలను కల్పించినపుడే ప్రణాళికా లక్ష్యాలు నెరవేరినట్లు. ఈ దిశలో ప్రణాళికలను పునర్నిర్మించాల్సిన అవసరం ఎంతయినా ఉంది.

BRAOU

## 20.9 నమూనా పరీక్షా ప్రశ్నలు

1. భారత దేశ ఆర్థిక ప్రణాళికల ప్రధాన లక్ష్యాలను వివరించండి.
2. భారతదేశంలో ప్రణాళికల్లో పెట్టుబడి తీరుతెన్నులను వివరించండి.
3. ప్రణాళికా కాలంలో ప్రాధాన్యతా క్రమాల్లో మార్పులు ఆర్థికాభివృద్ధికి దోహదపడ్డాయా.
4. భారత దేశంలో ప్రణాళికాల లక్ష్యాలు ఏమేర సాధించబడ్డాయి.
5. నాలుగు దశాబ్దాల ప్రణాళికా ప్రగతిని సమీక్షించండి.
6. భారత ఆర్థిక ప్రణాళికల ప్రధాన వైఫల్యాలను విశ్లేషించడం.

## 20.10 సంప్రదింపు గ్రంథాలు


1) K.K. Dewett, J.D. Varma, M.L. Sharma : *Indian Economics* (A Development - Oriented Study)

2) Ruddar Datt, K.P.M. Sundharam : *Indian Economy.*

| | | | |
|---|---|---|---|
| 3) | S.K. Misra,<br>V.K. Puri | : | *Indian Economy* |
| 4) | A.N. Agarwal | : | *Indian Economy* |
| 5) | Sukhamoy Chakravarthi | : | *Development Planning - The Indian Experience* |
| 6) | Pramit Chaudhuri | : | *The Indian Economy:Poverty and Development* |
| 7) | Bimal Jalan (ed) | : | *The Indian Economy : Problems and Prospects* |
| 8) | Bimal Jalan | : | *India's Economic Crisis - The Wayahead.* |



**రచయిత :**

**వెల్లూరి సత్యనారాయణ**


BRAOU

BRAOU

## ఖండం VI

# వర్తమాన సమస్యలు

BRAOU

BRAOU

# భాగం - 21 : ప్రత్యామ్నాయ వ్యూహాలు

విషయ క్రమం


21.0 లక్ష్యాలు

21.1 పరిచయం

21.2. ఆర్థికాభివృద్ధి కొరకు వాణిజ్య వ్యూహాలు

21.2.1 ఎగుమతి ప్రోత్సాహం

21.2.2 దిగుమతి పత్యామ్నాయత

21.2.3 మహలనోబిస్ వ్యూహం - వకీల్ బ్రహ్మనంద వేతన వస్తువుల వ్యూహం

21.3 ముగింపు

21.4 నమూనా పరీక్షా ప్రశ్నలు

21.5 సంప్రదింపు గ్రంథాలు

21.6 భావనలు

21.7 పదకోశం


## 21.0 లక్ష్యాలు

ప్రణాళికా నమూనాల గురించి, ప్రణాళికా లక్ష్యాలు, ఫలితాల గురించి ఇంతకు ముందు ఖండంలో వివరంగా తెలుసుకున్నాం. సమకాలీన అంశాలు (contemporary issues) గురించి చర్చలు ఈ ఆరవ ఖండంలో పొందు పరచడం జరిగింది. కొన్ని అభివృద్ధి వ్యూహాల (development strategies) గురించి విపులంగా చర్చించడం ఈ భాగపు ముఖ్య ఉద్దేశం.

ప్రత్యామ్నాయ వ్యూహాలలో (alternative strategies) ఎగుమతుల ప్రోత్సాహం (export promotion) దిగుమతుల ప్రత్యామ్నాయతవ్యూహాల్ని విపులంగా చర్చించడా ఒక లక్ష్యం. మహాలనోబిస్ వివరించిన భారీ పరిశ్రమలవ్యూహాన్ని (Heavy industry strategy) వకీల్ - బ్రహ్మనందలు ప్రతిపాదించిన వేతన వస్తువులు (wage goods) వ్యూహాల్ని చర్చించడం మరొక లక్ష్యం. అభివృద్ధి వ్యూహాలలో ప్రముఖమైన వాటిని చర్చించడం ఈ భాగపు ఉద్దేశం.

## 21.1 పరిచయం

చాలా జటిలమై అంశాలతో కూడిన విదేశీ వాణిజ్య విధానాలను (Forign Trade Policies) చర్చించడం అవసరం. ఈ విధానాలను వర్థమాన దేశాల ప్రాథమిక బహిర్ వీక్షణ (out ward looking) అంతర్ వీక్షణ (inward looking) వ్యూహాల దృష్ట్యా పరిశీలించడం ఉపయోగకరం, అర్థవంతం. బహిర్ వీక్షణ విధానాలను పాల్ స్ట్రీటిన్ Paul Streetin) ఈ దిగువ విధంగా నిర్వచించాడు :



BRAOU

ఈ విధానాలు స్వేచ్ఛా వాణిజ్యాన్ని (Free Trade) ప్రోత్సాహించడమే కాకుండా, దేశాల మధ్య శ్రామికులను, మూలధనాన్ని, సంస్థల్ని విధ్యార్థుల్ని స్వేచ్ఛగా తరలి పోయేందుకు అవకాశాల్నివ్వడం, బహుళజాతి సంస్థలకు, స్వేచ్ఛాయుత ప్రసారాలకు (free communications) ఆహ్వానం పలకడం చేస్తాయి". ఇందుకు భిన్నంగా అంతర్ వీక్షణ విధానాలు వర్ధమాన దేశాలు తమకు వర్తించే అభివృద్ధి పంథాలను ఎంచుకొన ప్రోత్సహిస్తాయి. వనరుల అందుబాటు (resource endowment) ఆధారంగా స్వదేశీ సాంకేతిక అభివృద్ధిని, స్వదేశీ "చేయడంద్వారా అభ్యసించడాన్ని" (learning by doing) ప్రోత్సాహిస్తాయి. ఈ విధమైన స్వావలంబన ద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించడానికి ఈ దిగువ విధానలు మాత్రమే తోడ్పడతాయి.

1. విదేశీ వాణిజ్యంపై వివిధ ఆంక్షలు (Restriction on foreign trade)

2. ప్రజలు, ప్రసారాల కదలికలపై ఆంక్షలు

3. బహుళ జాతి సంస్థలను అనుమతించకపోవడం (కోరికలను పెంచి అనవసర వస్తువులను, దేశానికి అప్రస్తుత సాంకేతిక విజ్ఞానంతో ఉత్పత్తి చేసే సంస్థలుగా వీటిని కొందరు భావిస్తారు)

ఆర్థికాభివృద్ధికి సంబంధించి పై రెండు పంథాలను దృష్టిలో ఉంచుకుని (బహిర్ వీక్షణ పంథా, అంతర్ వీక్షణ పంథా) ఈ దిగువ రెండు వ్యూహాలను చర్చిదాం.

1. ఎగుమతి ప్రోత్సాహ వ్యూహం

2. దిగుమతి ప్రత్యామ్నాయత వ్యూహం ఇవి కాకుండా భారీ పరిశ్రమల వ్యూహాన్ని, వేతన వస్తువులవ్యూహాన్ని కూడా చర్చిద్దాం.

## 21.2 ఆర్థికాభివృద్ధి కొరకు వాణిజ్య వ్యూహాలు (TRADE STRATEGIES FOR ECONOMIC DEVELOPMENT)

19వ శతాబ్దంలో కొన్ని దేశాల ఆర్థికాభివృద్ధిలో విదేశీ వాణిజ్యం చాలా ప్రముఖ పాత్ర వహించింది. ఈ దేశాలలో ప్రముఖమైనది అమెరికా. ఆ కాలంలో అమెరికాకు శ్రామికులు వలస వచ్చారు, మూలధనం పంపబడింది. పశ్చిమ యూరప్, ముఖ్యంగా బ్రిటన్ నుండి, ఆహార దినుసులు, ముడి సరుకుల కోసం డిమాండు విపరీతంగా పెరిగింది. అమెరికా వంటి దేశాలు వాణిజ్యంద్వారా ఈ డిమాండు సాయంతో త్వరిత గతిని అభివృద్ధిని సాధించాయి. క్రొత్త ప్రపంచానికి (New World) ఈ విధంగా పాత ప్రపంచం (Old World) మార్కెట్టును సృష్టించింది. క్రొత్త ప్రపంచం అంటే అమెరికా మొదలైన దేశాలు పాత ప్రపంచం అంటే ప్రముఖంగా యూరప్‌లోని దేశాలు ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకునే మార్షల్ (Marshall) ఈ క్రింది విధంగా చెప్పాడు.

"జాతుల ఆర్థికాభివృద్ధి కారణాలు విదేశీ వాణిజ్య అధ్యయనానికి చెందుతాయి." అయితే 20 వ శతాబ్దం ఉత్తరార్ధంలో ఈ వ్యాఖ మనకు వింతగా తోచవచ్చు కాని చారిత్రాత్మకంగా పరిశీలిస్తే ఈ వ్యాఖ్యలో సత్యం బోధపడుతుంది.

19వ శతాబ్దంలో అభిలషణీయ వనరుల కేటాయింపుకు విదేశీ వాణిజ్యం ఒక ముఖ్యమైన పద్ధతి లేక పనిముట్టు (Device) అయింది. అంతే కాదు విదేశీ వాణిజ్యం వృద్ధికి ఇంజన్ (Engine of Growth)గా అయిందని డెన్నిస్ రాబర్ట్ సన్ అన్నారు.

BRAOU

(strong industrial base) ఏర్పడింది. మూలధన వస్తువుల కొరకు విదేశాల నుండి దిగుమతులపై ఆధారపడడం తగ్గింది. మానవవనరుల అభివృద్ధి ముఖ్యంగా సాంకేతిక జ్ఞాన అభివృద్ధి జరిగింది.

చాలా పారిశ్రామిక వస్తువుల విషయంలో భారతదేశం స్వావలంబన స్థితిని చేరుకుంది. అయితే భారీ పారిశ్రామిక వ్యూహాన్ని అనుసరించడం వలన కొన్ని అవాంఛనీయ పరిణామాలు కూడా సంభవించాయి.

1. దిగుమతి ప్రత్యామ్నాయత ఉత్పత్తి (import substituting production) జరిగింది; అధిక ఉత్పత్తి వ్యయాల ద్వారానే అని గుర్తుంచుకోవాలి.

2. రెండవ ప్రణాళికా కాలం నుండే ప్రారంభమైన ద్రవ్యోల్బణ సమస్యకు భారీ పారిశ్రామిక వ్యూహం ఒక కారణం.

3. భారతదేశం వంటి వర్ధమాన దేశాలు మూడు ప్రాథమిక ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. అవి పేదరికం, నిరుద్యోగిత, ఆర్థిక అసమానతలు ఈ సమస్యలను పరిష్కరించడంలో మహాలనోబిస్ వ్యూహం సాయపడలేదు. నిరుద్యోగిత, అసమానత సమస్యలు తీవ్రరూపం దాల్చాయి.

వకీల్ - బ్రహ్మానంద వేతన వస్తువుల వ్యూహం మహానోబిస్ వ్యూహానికి భిన్నమైనది. ఈ వ్యూహం వేతన వస్తువుల ఉత్పత్తికి ప్రాముఖ్యతనిస్తుంది. మహాలనోబిస్ వ్యూహంలో వేతన వస్తువులు ప్రాథమికం (basic) కాదు. వకీల్ - బ్రహ్మానంద వ్యూహం వేతన వస్తువు ఉత్పత్తికి ప్రాధాన్యత న్విడమ కాకుండా సంపూర్ణ ఉద్యోగిత సాధన లక్ష్యాన్ని నొక్కి చెప్తుంది. వకీల్ - బ్రహ్మానంద నమూనా ధరల స్థిరతతో కూడిన ఆర్థికాభివృద్ధి సాధనకు ప్రాముఖ్యాన్ని ఇచ్చింది. వేతన వస్తువుల నమూనా (తత్సంబంధిత వ్యూహాపు) ప్రాథమిక ఆలోచనను ఈ దిగువ వాక్యలలో బ్రహ్మానంద స్పష్టంగా చెప్పడం జరిగింది.

"ప్రజా జీవనాధార వస్తువులు, శ్రామికులు సమర్థవంతంగా పనిచేయడానికి వలసిన వినియోగ అవసరాలను వేతన వస్తువులుగా పరిగణించవచ్చు. వేతన వస్తువులను ఉత్పత్తి చేయడానికి అవసరమైన ఉత్పాదకాలు (inputs), యంత్రాలు (machines) మొదలైన వాటిని ఉత్పత్తి సాధనాలుగా (means of production) పరిగణించవచ్చు. ప్రత్యామ్నాయ ఉత్పత్తి పద్ధతులను వాటికి అనుగుణమైన నిర్దిష్ట యంత్రాలు, పరికరాలు మొదలైనవి (వాటి వలన, పునఃప్రతిష్ట కాలంతో సహా) వేతన వస్తువుల ఉత్పత్తికి అవసరమంటే ఉత్పత్తి సాధనాలుగా పరిగణించవచ్చు.

"ఉన్న మానవ వనరులను తెలుసుననుకుంటే ఈ వనరులను శ్రమగా మార్చవచ్చు. ఈ శ్రమ ఇతర ఉత్పత్తి సాధనాలు కేవలం వేతన వస్తువుల ఉత్పత్తికే వినియోగించే ఆర్థిక వ్యవస్థకు వేతన వస్తువుల ఆర్థిక వ్యవస్థగా పరిగణించవచ్చు".

వేతన వస్తువుల వ్యూహం ప్రాథమిక ఆర్థిక సమస్యల పరిష్కారానికి తోడ్పడుతుంది. ఈ ప్రాథమిక సమస్యలు పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు వంటి సమస్యలను పరిష్కరించడంలో తోడ్పడకపోగా మహాలనోబిస్ వ్యూహం ద్రవ్యోల్బణ సమస్యకు ఒక కారణమయింది. రెండో పంచవర్ష ప్రణాళికా కాలం నుంచి ద్రవ్యోల్బణ సమస్య ఉంటూనే వస్తుంది. వేతన వస్తువుల నమూనా అందించే అవగాహన ఆధారంగా ఈ ద్రవ్యోల్బణ సమస్యను విశ్లేషిద్దాం. రెండవ పంచవర్ష ప్రణాళికా కాలం నుంచి భారీ పరిశ్రమల వ్యూహం (మహాలనోబిస్ సూచించిన) అమలవుతూ వచ్చింది. భారీ పెట్టుబడుల విషయంలో ఉండే దీర్ఘఫలన కాలం (long gestation period) కారణంగా ఉత్పత్తి పెరుగుదలకు పెట్టుబడి వ్యయాలకు మధ్య ఎక్కువకాలం పడుతుంది. అంటే ఉత్పత్తిలో పెరుగుదలకు చాలాకాలం ముందే ఆదాయ పెరుగుదల కారణంగా

BRAOU

1. పెట్టుబడి, పన్నుప్రోత్సాహాల (investment and tax investment) రక్షణ గోడ ఫలితంగా వర్ధమాన దేశాలలోని విదేశీ కంపెనీలు ప్రత్యామ్నాయత వ్యూహం కారణంగా లాభాల్ని పొందేరు. వారికి రావలసిన వడ్డీ,లాభాలు, రోయల్టీ, నిర్వహణ ఫీస్ (management fees) రాబడి నుంచి కొట్టుకున్న తర్వాత వర్ధమాన దేశాలకు మిగిలింది తక్కువే. ఆ తక్కువ కూడా పెద్ద పారిశ్రామిక వేత్తలకు చెందిందని చెప్పవచ్చు.

2. దిగుమతి ప్రత్యామ్నాయత జరిగింది మూలధన, మధ్యంతర వస్తువుల (Capital and intermediate goods) దిగుమతి ద్వారానే. ఈదిగుమతులకు ప్రభుత్వాల రాయితీ సదుపాయాలు కూడా విదేశీ కంపెనీలకు అందాయి. అంతేకాకుండా ఈ దిగుమతులు విదేశీ కంపెనీలు విదేశీలలో ఉన్న తమ పితృ సోదరి కంపెనీలు (Parent and sister Companies) నుండే ఈ వస్తువుల కొనడంతో వర్ధమాన దేశాలకు సంబంధించి రెండు ఫలితాలు సంభవించాయి వీటిని ఇక్కడ పరిశీలిద్దాం :

a మూలధన సాంద్రత అధికంగా ఉన్న పరిశ్రమలు స్థాపించి ధనిక వర్గాలకు అవసరమైన వినియోగ వస్తువులను ఉత్పత్తి చేయడం జరిగింది. చెప్పుకోతగిన మేరకు ఉద్యోగిత పెరగలేదు.

b విదేశీ చెల్లింపుల (balance of Payment) స్థితి మెరుగు పడకపోవడమే కాకుండా మూలధన వస్తువులు దిగుమతి మూలంగాను లాభాలను విదేశాలకు మళ్ళించడం వలన విదేశీ చెల్లింపుల సమస్యలు తీవ్రతరం అయ్యాయి.

c పారిశ్రామిక వస్తువుల దిగుమతులకు ప్రత్యామ్నాయాల ఉత్పత్తిని ప్రోత్సహించడం వలన ప్రాథమిక వస్తువుల ఎగుమతులు దెబ్బతిన్నాయి. విదేశీ మారకపు రేటును క్రతిమంగా తక్కువగా ఉండడం వలన ఎగుమతులు ధరలు అధికం, దిగుమతుల ధరలు తక్కువ అవడం జరిగింది. ఎగుమతుల ధరలు అధికమవడం ఎగుమతులు దెబ్బతినడానికి కారణం.

d దిగుమతి ప్రత్యామ్నాయత వ్యూహం వలన ఒనగూరుతాయనుకున్న ముందు వెనుక అనుబంధ పరిణామాలు రాలేదు. అంటే పారిశ్రామికీకరణ ప్రక్రియ అనుకున్న విధంగా తర్వితగతిని జరగలేదు.

ఎగుమతి విస్తరణ వ్యూహానికి దిగుమతి ప్రత్యామ్నాయంలో కూడా కొన్ని పరిమితులున్నాయి. వీటినిపైన చెప్పుకున్నాం. ఈ కారణంగా చాలా వర్ధమాన దేశాలు, భారత దేశంతో సహా, ఈవ్యూహాల మిశ్రమాన్ని అనుసరిస్తున్నాయి. కొన్ని వస్తువులకు సంబంధించి దిగుమతి ప్రత్యామ్నాయ వ్యూహాన్ని ప్రోత్సహించడం, కొన్ని వస్తువులకు సంబంధించి ఎగుమతుల ప్రోత్సాహ వ్యూహాన్ని సమర్ధించడం జరుగుతోంది.

### 21.2.3 మహాలనోబిస్ వ్యూహం - వకీల్ బ్రహ్మానంద వేతన వస్తువుల వ్యూహం

మహాలనోబిస్ ప్రణాళికా నమూనాల గురించి ఆ నమూనాలు సూచించే భారీ పరిశ్రమల వ్యూహం గురించి భాగం 17లో చెప్పుకోవడం జరిగింది. మహాలనోబిస్ భారీ పరిశ్రమల వ్యూహాన్ని ప్రతిపాదించారు. ఈ వ్యూహం రెండవ ప్రణాళికా కాలం నుంచి అమలు చేయడం జరిగింది. భాగం 17లో మహాలనోబిస్ అమలు చేయడం జరిగింది. భాగంలో 17లో మహాలనోబిస్ నమూనాలను వివరించాం. ఒక ఆర్థిక వ్యవస్థ వృద్ధిచెందాలంటే అధిక మూలధనాన్ని ఉత్పత్తి చేయడానికి కొంత మూలధనం అవసరమవుతుంది. మూలధనరంగ పెరుగుదలను వక్కాణించేది కాబట్టే మహాలనోబిస్ నమూనాలో ఉన్న వృద్ధి వ్యూహాన్ని "భారీ పారిశ్రామిక వ్యూహంగా" జరిగింది. ఈ వ్యూహం వలన కలిగిన ముఖ్యమైన మేలు ఏమిటంటే దేశ ఆర్థిక వ్యవస్థలో దృఢమైన పారిశ్రామిక ప్రాతిపదిక

BRAOU

పారిశ్రామిక వస్తువుల ఎగుమతుల విస్తరణకు పెద్ద అవరోధంగా పరిణమిస్తున్నాయి. ముఖ్యంగా శ్రమసాంద్రత ఎక్కువగా కలిగిన తేలిక పరిశ్రమల (light industries) విషయంలో పై అవరోధం ఎగుమతుల విస్తరణను ప్రోత్సహించడం లేదు. వస్త్ర పరిశ్రమ, పాద రక్షలు, రగ్గులు, క్రీడా వస్తువులు, చేతి సంచులు, ప్రోసెస్ చేసిన ఆహార వస్తువులు (Processed foods) మొదలైనవి. ఈ తేలిక పరిశ్రమలకు ఉదాహరణలు.

అయితే వర్ధమాన దేశాలపైనే ఎగుమతుల కోసం పూర్తిగా ఆధారపడకుండా తమలో తాము ఎగుమతులను చేసుకోవడం ద్వారా (export trade among developing Countries) పారిశ్రామిక వస్తువులు ఎగుమతులను విస్తరింపచేసుకోవచ్చును.

### 21.2.3 దిగుమతుల ప్రత్యామ్నాయత

గత నాలుగు దశాబ్దాలుగా వర్ధమాన దేశాలు దిగుమతుల ప్రత్యామ్నాయత ద్వారా పారిశ్రామికాభివృద్ధికి గట్టి కృషిని సాగిస్తున్నందుకు కారణాలు ఈ దిగువ చెప్పుకుందాం.

1. ప్రపంచ మార్కెటులో ప్రాథమిక వస్తువుల (Primary Commodities) కొరకు డిమాండు తగ్గుతూండడం ఒక కారణం.

2. విదేశీ వ్యాపార చెల్లింపుల (Balance of Payments) కరెంటు ఎకౌంట్‌లో లోటు సమస్య తీవ్రరూపం దాల్చడం మరొకకారణం.

3. దేశ సర్వతోముఖాభివృద్ధికి పారిశ్రామీకరణ అత్యవసరం అన్న నమ్మకం మూడవ కారణం.

విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్న పారిశ్రామిక వస్తువులను దేశీయంగా దేశీయ వనరులను ఉపయోగించి ఉత్పత్తి చేయడాన్నే దిగుమతి ప్రత్యామ్నాయత ద్వారా పారిశ్రామికీకరణ (Import substituting industrialisation) అంటారు.

ఈ దిగుమతి ప్రత్యామ్నాయత వ్యూహాన్ని అనుసరించేటప్పుడు మొదటగా దిగుమతులపై ఆంక్షలు విధించడం జరుగుతుంది. టారిఫ్ అడ్డంకులు (Tariff barriers) కోటాల (Quotas) విధింపు మొదలైనవి. ఈ ఆంక్షలు విధించి దేశీయంగా ఇప్పటివరకూ దిగుమతి చేసుకుంటున్న వస్తువుల ఉత్పత్తికి పరిశ్రమల స్థాపన జరుగుతుంది. ఉదాహరణకు రేడియోలు, సైకిళ్ళు, ఎలక్ట్రానిక్ వస్తువుల పరిశ్రమలు. దిగుమతి ప్రత్యామ్నాయాల్ని ఉత్పత్తి చేసే పరిశ్రమల (సాధారణంగా రక్షణ గోడల చాటున) అభివృద్ధి కొరకు విదేశీకంపెనీల సహకారం పొందడం వర్ధమాన దేశాలు అనుసరించే విధానం. మొదట్లో దేశీయ ఉత్పత్తి వ్యయాలు అధికమైనప్పటికి కొంతకాలం తర్వాత తరహాను బట్టి లభించే ఆదాల కారణంగా వ్యయాలు తగ్గుతాయన్నది. దిగుమతుల ప్రత్యామ్నాయత వ్యూహానికి ఒక సమర్థింపు. దిగుమతులు తగ్గుతాయి కాబట్టి విదేశీ వాణిజ్య చెల్లింపుల స్థితి మెరుగు పెరుగుతుందన్నది మరొక వాదన. మొదటి వాదనను శైశవ పరిశ్రమ వాదంగా (infant industry argument) కూడా వ్యవహరిస్తారు.

చాలా వరకు వర్ధమాన దేశాల్లో ముఖ్యంగా దక్షిణ అమెరికా దేశాల్లో దిగుమతి ప్రత్యామ్నాయత వ్యూహం విఫలమయిందని చాలామంది పరిశీలకులు ఒప్పుకునే విషయం. నిర్దిష్టంగా చెప్పాలంటే దిగుమతి ప్రత్యామ్నాయత వ్యూహం నాలుగు అవాంఛనీయ పరిణామాలకు దారితీసింది. వాటిని ఈదిగువ పొందుపరిచాము :

BRAOU

రాహిత్యానికి కారకాలు. ఈ రాహిత్య కారణంగా సప్లై స్పందన (supply-response) చాలా వ్యవసాయిక వస్తువుల విషయంలో అనుకూలంగా ఉండదు. డిమాండు పెరుగుదలకు అనుకూలంగా సప్లై పెరగదని భావం.

గ్రామీణ రంగపు ద్వంద్వత్వం (dualism) కూడా ఎగుమతి విస్తరణకు అవరోధంగా నిలుస్తుంది. చిన్న కమతాలు అధిక సంఖ్యలో ఉండి, మూలధన సాంద్రత కలిగి వ్యాపార ధోరణిలో సాగే తక్కువ సంఖ్యలో ఉండే పెద్ద కమతాలు ఈ ద్వంద్వ లక్షణం. ఎగుమతి రాబడులు ఎక్కువగా పెట్టుబడిదారీ సేద్యం నెరిపే వారికే చెందుతాయి. పైన చెప్పుకున్న కారణాల దృష్ట్యా వ్యవసాయరంగంలో కొన్ని ప్రాథమిక సంస్కరణలు సాధిస్తే తప్ప ఎగుమతి విస్తరణ వ్యూహం కొంతమేరకైనా విజయవంతంకాలేదు. అంతేకాకుండా డిమాండు దిశ కారకాల కారణంగా దీర్ఘకాలంలో వ్యవసాయ ఎగుమతుల విస్తరణ పెద్ద ఎత్తులో సాధ్యం కాదు. ప్రపంచ ప్రాథమిక వస్తువుల మార్కెట్లులో వర్ధమాన దేశాలే పాలుపంచుకోవాలంటే ఈ దిగువ అంశాలు అత్యవసరం.

1. సంస్థాగత సంస్కరణలు

గ్రామీణ రంగంలో సంస్థాగత సంస్కరణలు జరగాలి.

2. వర్ధమాన దేశాల మధ్య సహకారం అవసరం.

3. ధనిక దేశాల సహాయ సహకారాలతో అంతర్జాతీయ వస్తు ఒప్పందాలు (International Commodity agreements) కుదుర్చుకోవాలి.

4. లావాదేవీల కొరకు ధనిక దేశాల మార్కెట్లు వర్ధమాన దేశాలకు ఎక్కువ మేరకు అందుబాటులో ఉండాలి.

ప్రాథమిక వస్తువుల ఎగుమతి విస్తరణకు సంబంధించి కొన్ని సమస్యలు, అవరోధాలున్నప్పటికి వర్ధమాన దేశాలు ఇందుకు సంబంధించి తగిన విధానాల ద్వారా ఎగుమతి విస్తరణను సాధించవచ్చు. కలప వస్తువులు (timber products) మాంసం (Meat), చేపలు (fish) మొదలైన ప్రాథమిక వస్తువుల ధర, ఆదాయ డిమాండు వ్యాకోచత్వాలు అధికమేనని ఈ సందర్భంగా గుర్తుంచుకోవలసి ఉంది.

BRAOU

**పారిశ్రామిక వస్తువుల ఎగుమతుల విస్తరణ (Expanding exports of manufactured goods)**

1960లలో దక్షిణ కొరియా, సింగపూరు, హాంగ్‌కాంగ్, తైవాన్, బ్రెజిల్ మొదలైన దేశాలు ఎగుమతి రంగంలో సాధించిన ప్రగతిని దృష్టిలో పెట్టుకుని వర్ధమాన దేశాలు పారిశ్రామిక వస్తువుల ఎగుమతులకు ప్రాధాన్యతనివ్వనారంభించాయి. ఉదాహరణకు, 1960లలో తైవాన్ (Taiwan) దేశపు ఎగుమతులు 20 శాతం వార్షిక వృద్ధిరేటుతో పెరగడం జరిగింది. దక్షిణ కొరియా ఎగుమతులు ఇంకా అధికరేటులో పెరగడం జరిగింది. ఈరెండు దేశాల విషయంలో పారిశ్రామిక ఎగుమతులు మొత్తం ఎగుమతులలో 75 శాతాన్ని మించి ఉండడం జరిగింది. వర్ధమాన దేశాలన్నిటికి సంబంధించి పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతులు 1950లలో మొత్తం ఎగుమతులలో 6 శాతం. 1979 నాటికి ఈ శాతం 28కి పెరిగింది. అయితే ప్రపంచ వాణిజ్యంలో వర్ధమాన దేశాల పారిశ్రామిక ఎగుమతుల శాతం మాత్రం 8 కంటే తక్కువే ఉండడం గమనార్హం.

వర్ధమాన దేశాల పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతి విస్తరణలో సమస్యలను చెప్పుకుందాం. వ్యవసాయిక వస్తువులతో పోల్చి చూస్తే, పారిశ్రామిక వస్తువుల కొరకు డిమాండు వ్యాకోచ్యాలు (ధర, ఆదాయానికి సంబంధించి) అధికమే. కాని ధనికదేశాలు అవలంబిస్తున్న రక్షణ విధానాలు (Protectionist policies) వర్ధమాన దేశాల

అంటే ధనిక దేశాల ఆదాయాలు ఎంతో అధిక రేటులో పెరిగితే తప్ప ప్రస్తుత ఎగుమతులను కూడా సాగేట్టు చూడడం కష్టం. మరి 1970లలో ఆదాయ పెరుగుదల రేట్లు 1960 కంటె తక్కువ. అంటే ఆదాయానికి సంబంధించి డిమాండు వ్యాకోచత్వం తక్కువ ఉండడం ప్రాథమిక వస్తువుల ఎగుమతులు అధిక రేటులో పెరగడాన్ని నిరోధించే ఒక కారణం.

2. డిమాండు పెరుగుదలకు జనాభా పెరుగుదల ఒక కారణమని మనకు తెలుసు. అయితే ధనిక దేశాలలో జనాభా స్థిరంగా ఉండడం కారణం ఆ డిమాండు పెరుగుదలకు ఈ మూలం తోడ్పడదు.

3. ఇంధనేతర ప్రాథమిక వస్తువుల కొరకు డిమాండు వ్యాకోచత్వం (ధరకు సంబంధించి) తక్కువ వ్యవసాయ వస్తువుల ధరలు పడుతున్న కొలది ఎగుమతి రాబడులు కూడా పడతాయని అర్థం - అయితే పంచదార, కాఫీ తదితర వస్తువుల ధరలు పెరిగితే ఆ వస్తువుల ఎగుమతి దారులకు లాభకారి అవుతుంది.

వ్యవసాయ ఉత్పత్తుల ధరల ధోరణుల్ని అరికట్టడానికి విరివిగా వాడబడుతున్న పనిముట్టు (device) అంతర్జాతీయ వస్తు ఒప్పందాలు (International Commodity agreements) ప్రపంచ ప్రాథమిక వస్తువుల ధరల్ని అదుపులో పెట్టడం లేదా నియంత్రించడం ఈ ఒప్పందాల ప్రముఖ లక్ష్యం. ఉత్పత్తి స్థాయిలను నిర్ధారించడం వివిధ దేశాలకు కోటాలను నిర్ణయించడం ద్వారా ధరలను అదుపుచేయడం జరుగుతుంది. కాఫీ, టీ, రాగి (Copper), సీసం (Lead) పంచదార మొదలైన వస్తువులకు సంబంధించి ఈ ఒప్పందాలను చేసుకోవడం జరిగింది. ఈ ఒప్పందం అనవసర స్పర్ధను తగ్గించి ఎగుమతులు చేసే దేశాలకు తోడ్పడతాయి. 1976లో అంక్టాడ్ (UN Committee On Trade and Development - UNCTAD) $ 11 బిలియన్‌ల నిధి ఏర్పాటుకు ప్రతిపాదించింది. బఫ్ఫర్ నిల్వలను (buffer stocks) ఫైనాన్స్ చేయడం ద్వారా 19 ప్రాథమిక వస్తువుల ధరలను ఆదుకునేందుకు ఈ నిధి ఉపయోగపడుతుంది. వర్ధమాన దేశాల ఎగుమతి రాబడులను స్థిరీకరించడానికి ఈ నిధి తోడ్పడుతుంది.

4. దీర్ఘకాలంలో వర్ధమాన దేశాల ఎగుమతుల వృద్ధికి అవరోధంగా నిలుస్తున్న ప్రముఖ కారకం, కృత్రిమ ప్రత్యామ్నాయాలు (Synthetic substitutes) ఉపయోగంలోకి రావడం. గోనె సంచులకు ప్రత్యామ్నాయంగా కాగితం, పోలిథిన్, దళసరి కాగితపు సంచులు ఒక ఉదాహరణ. కృత్రిమదారాలు (Synthetic fibres) మరొక ఉదాహరణ. కలప, లోహం మొదలైన వాటికి ప్రత్యామ్నాయంగా వివిధ రకాలైన ప్లాస్టిక్‌లు ఇంకొక ఉదాహరణ. ప్రపంచంలో కృత్రిమ ప్రత్యామ్నాయాల ఎగుమతుల వాటా మొత్తం ఎగుమతి రాబడిలో పెరుగుతూ వస్తోందని ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకోవాలి.

5. విదేశీ వాణిజ్యానికి సంబంధించి అభివృద్ధి చెందిన దేశాలు అనుసరిస్తున్న రక్షణ విధానం (protectionist policy) మరొక ముఖ్యమైన కారకం. వర్ధమాన దేశాల ఎగుమతుల పెరుగుదలకు ఈ రక్షణ విధానం మరొక తీవ్ర అవరోధాన్ని సృష్టిస్తోంది.

పైన చెప్పిన కారకాలన్నీ ఎగుమతుల డిమాండుకు సంబంధించినవి. వర్ధమాన దేశాల ఎగుమతుల ప్రోత్సాహ విధానాలు (export promotion policies) విఫల మయేందుకు పై కారకాలు కారణాలవుతున్నాయి.

వర్ధమాన దేశాల ఎ గుమతి సప్లై దిశ (supply side) ను పరిశీలిస్తే ఎగుమతుల విస్తరణకు వ్యతిరేకంగా పనిచేస్తున్న శక్తులు ఉన్నాయి. ఆ శక్తుల్ని ఈ క్రింద చెప్పుకుందాం. గ్రామీణ ఉత్పత్తికి సంబంధించి నిర్మాణంలో చోటు చేసుకున్న చలన రాహిత్యం, పరిమితమైన వనరులు, ప్రతికూల వాతావరణం, భూసారానికి సంబంధించి లోపాలు, ఆర్థికాభివృద్ధికి అనుకూలంకాని సాంఘిక ఆర్థిక వ్యవస్థలు, అలవాట్లు, మొదలైనవి ఈ చలన

BRAOU

19వ శతాబ్దపు పరిస్థితులలో విదేశీ వాణిజ్యం ప్రముఖ పాత్ర వహించిదనడంలో సందేహంలేదు. 1850 - 1931 మధ్య కాలంలో విదేశీ వాణిజ్యం పరిమాణంలో పదిరెట్లు పెరిగింది. ఈ పెరుగుదలరేటు ప్రపంచ ఉత్పత్తి పెరుగుదల రేటుకు రెండింతలు అయితే ఈ విదేశీ వాణిజ్యం పెరుగుదల వెనుకబడిన దేశాలకు ఎక్కువగా ఉపయోగపడలేదు. ముఖ్యంగా ఉష్ణదేశాలలో (Tropical countries) ఈ వాణిజ్యం ఆర్థికాభివృద్ధికి తోడ్పడలేదు. ముడిసరుకుల ఎగుమతికి మూలంగా, పారిశ్రామిక వస్తువులు దిగుమతులకు మార్కెట్లు అందించేవిగా ఈ దేశాలు తోడ్పడ్డాయి. విదేశీ పెట్టుబడులు ఎగుమతుల రంగంలో కేంద్రీకృతమయ్యాయి. తత్ఫలితంగా ఈ వెనుక బడిన దేశాల ఆర్థిక వ్యవస్థలుగా ద్వంద్వ ఆర్థిక వ్యవస్థలుగా (dualistic economices) పరివర్తన చెందాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వర్ధమాన దేశాలు ఆర్థిక విధానాల గురించి నిర్ణయాలు చేసుకున్నాయి. ఆర్థికాభివృద్ధిలో విదేశీ వాణిజ్యం పాత్రను గుర్తించినా ఆ వాణిజ్య వ్యూహాలు ఎలా ఉండాలన్న అంశం ప్రముఖంగా చర్చనీయాంశం అయింది. ఆ వ్యూహాలు విపులంగా దిగువ చర్చించ బడ్డాయి.

### 21.2.1 ఎగుమతి ప్రోత్సాహ వ్యూహం

వర్ధమాన దేశాల దీర్ఘకాల అభివృద్ధి వ్యూహంలో ఎగుమతుల ప్రోత్సాహం ఒక ముఖ్యమైన అంశంగా ఎప్పటి నుంచో భావింప బడుతోంది. ఈ ఎగుమతులు వ్యవసాయ ఉత్పత్తులు కావచ్చు, పారిశ్రామిక వస్తువులు కావచ్చు. ఆఫ్రికా, ఆసియాలోని నిన్నటి కాలనీలలో విదేశీ సంస్థలు (గనులు, ప్లాంటేషన్స్ మొదలైన రంగాలలో) ప్రముఖంగా ఉండడం బహిర్ వీక్షణ వ్యూహాల అమలుకు ప్రముఖ మైన ఉదాహరణలు. అయితే స్వతంత్రం వచ్చిన తర్వాత వర్ధమాన దేశాలు (పారిశ్రామికీకరణ సాధన లక్ష్యం కారణంగాను, విదేశీ సంస్థలు "ఎన్‌క్లేవ్" ఆర్థిక నిర్మాణత (enclave economic structure) ను సృష్టించడం కారణంగాను)పారిశ్రామిక ఉత్పత్తిని తొలుతగా స్వదేశీ మార్కెట్ల కోసం (ద్వితీయా అంతర్ వీక్షణ (Secondary - inward) తరువాతే ఎగుమతులకోసం ద్వితీయ బహిర్ వీక్షణ (Secondary - outward) ఉద్దేశించడం జరిగింది. కాబట్టి ఎగుమతుల ప్రోత్సాహం వ్యూహపు పరిధి గురించి, ఆ వ్యూహపు పరిమితుల (Limitations) గురించి చెప్పుకుందాం.

#### ప్రాథమిక వస్తువులకు సంబంధించి ఎగుమతుల ప్రోత్సాహం

చాలావర్ధమాన దేశాలు ఇప్పటికి కూడా ప్రాథమిక వస్తువుల (Primary Products) ఎగుమతుల పైనే ఆధార పడుతున్నాయి. సుమారు నాలుగులో మూడు వంతులు ఇటువంటి ఎగుమతులనే చేసేవి అయితే పెట్రోలియమ్ ఎగుమతులు, కొన్ని ప్రముఖ ఖనిజాలను (minarals) మినహాయిస్తే ప్రాథమిక వస్తువుల ఎగుమతుల రేటు ప్రపంచ వాణిజ్య వృద్ధిరేటు కంటే తక్కువగానే ఉంటూ వస్తోంది. అంతే కాకుండా ఈ ఎగుమతులలో అల్పాభివృద్ధి దేశాలు (Less developed countries) వాటా గత రెండు దశాబ్దాలలోనూ తగ్గుతూ వస్తోంది. ఆహారం, ఆహార వస్తువులు, ముడిసరుకులు వర్ధమాన దేశాల ప్రముఖ ప్రాథమిక ఎగుమతుల కాబట్టి ఈ వస్తువుల కొరకు డిమాండు, ఈ వస్తువుల సప్లై గురించి చర్చిద్దాం. ప్రాథమిక వస్తువలు కొరకు ఎక్స్‌పోర్టు డిమాండు (ముఖ్యంగా ధనిక దేశాల) అధిక రేటులో విస్తరణకు వ్యతిరేకంగా పని చేస్తున్న శక్తుల్ని దిగువ చెప్పుకుందాం.

1. ఇంధనాలు కొన్ని ఖనిజాలు, పారిశ్రామిక ఉత్పత్తులతో పోల్చిచూసినప్పుడు ప్రాథమిక వస్తువుల కొరకు డిమాండు వ్యాకోచత్వం ఆదాయానికి సంబంధించి (Income elasticity of demand) సాపేక్షంగా తక్కువ అంటే ధనికదేశాల ఆదాయ పెరుగుదల శాతం కంటే ప్రాథమిక వస్తువలు కొరకు డిమాండు పరిమాణ పెరుగుదల రేటు తక్కువ ఉదాహరణకు పంచదార, కోకో, టీ, కాఫీ, అరటి పళ్ళ కొరకు ఆదాయానికి సంబంధించి డిమాండు వ్యాకోచత్వం 0.3 నుంచి 0.5 మధ్యలోనే ఉందని అంచనా వేయడం జరిగింది.

డిమాండు పెరిగి ధరలు పెరగనారంభిస్తాయి. వకీల్ - బ్రహ్మానంద వ్యూహాన్ని అనుసరించి ఆదాయ పెరుగుదలకు అనుగుణంగా వేతన వస్తువుల ఉత్పత్తిని పెంచితే వేతన వస్తువుల కొరకు డిమాండు వాటి సప్లై సమతూకంలో ఉండి ధరలు నిలకడగా ఉంటాయి. కాని అలా వేతన వస్తువుల సప్లై పెరగనపుడు, డిమాండులో పెరుగుదల ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. ఇతర ద్రవ్యోల్బణ కారణాలు, ఈ ధరల పెరుగులను కొనసాగే ప్రక్రియగా చేస్తాయి.

## 21.3 ముగింపు

వర్ధమాన దేశాలు తమ ఆర్థికాభివృద్ధి కృషిలో విదేశీ వాణిజ్యంపైన ఆధారపడక తప్పదు. విదేశీ వాణిజ్యానికి సంబంధించి ఎగుమతుల ప్రోత్సాహ వ్యూహాన్ని దిగుమతుల ప్రత్యామ్నాయత వ్యూహాన్ని ఈ భాగంలో తొలుతగా అధ్యయనం చేశాం. రెండు వ్యూహాలకు సంబంధించి ప్రముఖ పరిమితులను తెలుసుకున్నాం. భారతదేశం వంటి పెద్ద వర్ధమాన దేశాలు ఈ సందర్భంగా విధాన మిశ్రమాన్ని (policy mix) అవలంబించాలని ఈ వ్యూహాలకు సంబంధించిన చర్చను ముగించాం. మహాలనోబిస్ సూచించిన భారీ పారిశ్రామిక వ్యూహాన్ని రెండవ ప్రణాళికా కాలం నుండి భారతదేశం అవలంబిస్తూ వచ్చింది. ఈ వ్యూహం వలన కలిగిన లాభాలు, అవాంఛనీయ పరిణామాలు చెప్పుకున్న తర్వాత వకీల్ - బ్రహ్మానంద ప్రతిపాదించిన వేతన వస్తువుల వ్యూహం గురించి చెప్పుకున్నాం. ఈ వ్యూహం ద్రవ్యోల్బణాన్ని అరికట్టడంలోను ప్రధాన ఆర్థిక సమస్యల పరిష్కారంలోను ఎలా తోడ్పడుతుందో చెప్పుకున్నాం.

## 21.4 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. ఈ కింది ప్రశ్నలకు సుమారు 40 పంక్తులలో జవాబులివ్వండి.**

1. వర్ధమాన ఆర్థికాభివృద్ధిలో విదేశీ వాణిజ్య పాత్రను వివరింపుము.
2. ఎగుమతి విస్తరణ వ్యూహపు పరిమితులను వివరింపుము.
3. "వేతన వస్తువుల వ్యూహం భారతదేశ ప్రముఖ ఆర్థిక సమస్యలను పరిష్కరించగలదు" చర్చింపుము.

**II. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 20 పంక్తులలో జవాబులివ్వండి.**

1. దిగుమతి ప్రత్యామ్నాయత వ్యూహపు పరిమితులను వివరింపుము.
2. మహాలనోబిస్ భారీ పారిశ్రామిక వ్యూహాన్ని వివరించి, ఆ వ్యూహాన్ని అనుసరించడం వలన కలిగిన లాభనష్టాలను వివరింపుము.
3. ద్రవ్యోల్బణాన్ని నిర్వచించి, వేతన వస్తువుల వ్యూహం ద్వారా ద్రవ్యోల్బణాన్ని ఎలా నివారించవచ్చునో వివరింపుము.

## 21.5 సంప్రదింపు గ్రంథాలు

1. S. Chakravarthi, *The Logic of Investment Planning.*
2. S. Charkravarti, *Development Planning, the Indian Experience*

B R A O U

3. Michael P. Todaro, *Economic Development in the Third World.*

4. Gerald M. Meier, *Leading Inves in Economic Development*

5. C.N. Vakil and P.A. Brahmananda, *Planning for an Expanding Economy*

6. P.R. Brahmananda, *"The Theory Behind the Wage-Goods Model" (mimeo)*

## 21.6 భావనలు

1. **ఎగుమతి ప్రోత్సాహ వ్యూహం :** ఒక ఆర్థిక వ్యవస్థ ఆర్థికాభివృద్ధి విధానంలో ఎగుమతులను ప్రోత్సహించే చర్యలు చేపడితే ఎగుమతి ప్రోత్సాహ వ్యూహాన్ని అవలంబించినట్టవుతుంది.

2. **దిగుమతి ప్రత్యామ్నాయత వ్యూహం :** ఒక ఆర్థిక వ్యవస్థ ఆర్థికాభివృద్ధి విధానంలో దిగుమతులకు ప్రత్యామ్నాయాల్ని ఉత్పత్తి చేయడానికి చర్యలు చేపడితే దిగుమతి ప్రత్యామ్నాయ వ్యూహాన్ని అనుసరించినట్టవుతుంది.

3. **వేతన వస్తువులు :** ప్రజానీకానికి అవసరమైన వస్తువులు, శ్రామికుల సమర్థతను పెంచే వస్తువులు వేతన వస్తువులనబడతాయి.

## 21.7 పదకోశం

| | | |
|---|---|---|
| Strategy | : | వ్యూహం |
| Export Promotion | : | ఎగుమతి ప్రోత్సాహం |
| Import Subtitution | : | దిగుమతి ప్రత్యామ్నాయత |
| Heavy Industries | : | భారీ పరిశ్రమలు |
| Wage goods | : | వేతన వస్తువులు |
| Development Strategies | : | ఆర్థికాభివృద్ధి వ్యూహాలు |
| Alternative strategies | : | ప్రత్యామ్నాయ వ్యూహాలు |
| Restrictions | : | ఆంక్షలు |
| Foreign trade | : | విదేశీ వాణిజ్యము |
| Leaving by doing | : | చేయడం ద్వారా అభ్యసించడం |
| Free communication Resource endoment | : | స్వేచ్ఛాయుత ప్రసారాలు |
| Resource Endowment | : | వనరుల అందుబాటు |
| Old World | : | పాత ప్రపంచం |
| Outward Looking | : | బహిర్ వీక్షణ |
| Tropical Countries | : | ఉష్ణ దేశాలు |
| Primary Commodities | : | ప్రాథమిక వస్తువులు |
| International Commodity Agreements | : | అంతర్జాతీయ వస్తు ఒప్పందాలు |

**రచయిత : ఆచార్య వి. లక్ష్మణరావు**

# భాగం-22 : నియంత్రణలు, కోటాలు, పాలనాపరమైన ధరలు, సబ్సిడీలు

## (Controls, Quotas, Administered Prices And Subsidies)

**విషయక్రమం**


22.0 లక్ష్యాలు

22.1 పరిచయం

22.2 నియంత్రణలు

- 22.2.1 నియంత్రణలో రకాలు
- 22.2.2 వినియోగంపై నియంత్రణ
- 22.2.3 పెట్టుబడులపై నియంత్రణ
- 22.2.4 ఉత్పత్తిపై నియంత్రణ
- 22.2.5 దిగుమతి నియంత్రణ
- 22.2.6 ఎగుమతి నియంత్రణ
- 22.2.7 వినిమయ నియంత్రణ
- 22.2.8 నియంత్రణ - పరిమితులు

22.3 పాలనాపరమైన ధరలు

22.4 ముగింపు

22.5 నమూనా పరీక్షా ప్రశ్నలు

22.6 సంప్రదింపు గ్రంథాలు


BRAOU

## 22.0 లక్ష్యాలు

ఈ భాగం యొక్క ముఖ్యోద్దేశం నియంత్రణలు, కోటాలు, పాలనాపరమైన ధరలు మరియు సబ్సిడీలను గురించి తెలుసుకోవడం. ఇందులో ముఖ్యంగా నియంత్రణలోని రకాలు, వినియోగ పెట్టుబడి, ఉత్పత్తి, దిగుమతి, ఎగుమతి మరియు వినిమయంలోని నియంత్రణ, పాలనాపరమైన ధరలు మరియు నియంత్రణలోని పరిమితులను గురించి వివరంగా తెలుసుకొంటాము.

## 22.1 పరిచయం

ప్రణాళికా బద్ధమైన ఆర్థిక వ్యవస్థలో నియంత్రణ (Controls) అంతర్భాగం. నియంత్రణ స్వభావం, ఇతర అంశాలు ఆర్థిక వ్యవస్థలోని ప్రణాళికల తీరుతెన్నులపై ఆధారపడి ఉంటాయి. కేంద్రీకృతమైన విధానాలు ఉన్న ఆర్థిక వ్యవస్థ దేశంలోని ఆర్థిక కార్యకలాపాలపై సంపూర్ణమైన నియంత్రణ ఉంటుంది. అంటే ఉత్పత్తి (Production) వినియోగం (Consumption) మార్పిడి (Exchange) పంపిణీ (Distribution) అంతర్గత అంతర్జాతీయ వర్తకం, పొదుపు, పెట్టుబడి మొదలైనవి. కొరతగా ఉన్నటువంటి వనరుల వల్ల

కేటాయింపులో మిశ్రమ ఆర్థిక వ్యవస్థ సంపూర్ణమైన నియంత్రణ ఉండదు. వనరుల కేటాయింపు సక్రమంగా ఉండే విధంగా వ్యవహరిస్తుంది. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలన్నిటిలో దాదాపు మిశ్రమ ఆర్థిక వ్యవస్థలే ఉంటాయి. ఈ వ్యవస్థలో ప్రభుత్వ, ప్రయివేటు రంగాల ప్రాముఖ్యత ఎక్కువగా ఉంటుంది. ప్రణాళికల లక్ష్యాలను సాధించడానికి నియంత్రణ నియమాలు అవసరమౌతాయి. కొరతగా ఉన్నటువంటి వనరులను పోటీదారుల మధ్య పంపిణీ చేయడానికి ప్రణాళికా వేత్తలు వస్తూత్పత్తిలో ఏవస్తువును ఉత్పత్తి చేయాలి (what to produce), ఎట్లా ఉత్పత్తి చేయాలి (how to produce), ఎంత ఉత్పత్తి చేయాలి (how much to produce) అనే నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది.

## 22.2 నియంత్రణలు (Controls)

అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ప్రణాళికల రూపకల్పన ద్వారా ఆదాయ, పొదుపు, పెట్టుబడులు నియంత్రితమవుతాయి. ఈ వ్యవస్థలలో అత్యవసర వస్తువులు కూడా నియంత్రణకు గురిఅవుతాయి. విదేశీ వ్యాపార చెల్లింపుల శేషం ప్రతికూలంగా ఉండడం, విదేశీ మారక ద్రవ్యం తక్కువగా ఉండడం వల్ల ఎగుమతులు, దిగుమతులు, మారకంపై నియంత్రణను ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఈ విధమైన నియంత్రణతో పాటు కొన్ని ప్రత్యేకమైన వస్తువులను ప్రభుత్వ రంగం పరిధిలోకి తీసుకోవడం జరుగుతుంది. ఉదా : రవాణ, విద్యుచ్ఛక్తి, శక్తి మౌలిక, భారీ పరిశ్రమలు, మౌలికమైన ముడి పదార్థాలు మొదలైనవి

**22.1 నియంత్రణలో రకాలు** : నియంత్రణ రెండు రకాలు

1. ప్రత్యక్ష నియంత్రణ (Direct controls)
2. పరోక్ష నియంత్రణ (Indirect controls)

ప్రత్యక్ష నియంత్రణను భౌతిక నియంత్రణ అని కూడా అంటారు. లైసెన్సింగ్, రేషనింగ్, ధరల నియంత్రణ, ఎగుమతి సుంకాలు, ఎగుమతి - దిగుమతి, మారకం నియంత్రణ కోటాలు, ఆథరైజేషన్, విదేశీ మారకం రేషనింగ్, అనధికార నిల్వల నియంత్రణ, గుత్తాధిపత్యం నియంత్రణ మొదలుగు రూపాలలో ప్రత్యక్ష నియంత్రణ ఉంటుంది.

పరోక్ష నియంత్రణను సాధారణ నియంత్రణ అని కూడా అంటారు. ఈ నియంత్రణ ధరలపై ప్రభావాన్ని చూపుతుంది. తద్వారా ఆదాయం, ఆర్థిక వ్యవస్థ వ్యవహారాలపై ప్రభావాన్ని చూపుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే సాధారణ నియంత్రణ ఆర్థిక వ్యవస్థలోని సమష్టి డిమాండ్‌ను, ద్రవ్య పరమైన, కోశ విధానాలను ప్రభావితం చేస్తుంది. కాబట్టి పరోక్ష నియంత్రణలో పన్నులు, దేశవ్యయం రుణాలు, కేంద్ర బ్యాంకు ద్రవ్య విధానాలు, ఓపెన్ మార్కెట్ ఆపరేషన్‌లు, పరపతి నియంత్రణ మొ॥ వి ఇమిడి ఉంటాయి.

ధరల స్థిరీకరణకు కొరతగా ఉన్నటువంటి వనరులను సమర్థవంతంగా కేటాయిచడం భౌతికపరమైన నియంత్రణముఖ్యోద్దేశం. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఆహారం, ముడి పదార్థాలు, వినియోగవస్తువులు, మూలధన యంత్రాలు, పరికారాలు, మౌలికమైన సదుపాయాలు, విదేశీ మారకం మొదలైనవి కొరతగా ఉంటాయి. ఈ వ్యవస్థలు అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి అమలు పరచినట్లయితే వివిధ వనరులకు డిమాండ్ పెరిగి వస్తువుల ధరలు పెరగడానికి దోహదం ఏర్పడుతుంది. అభివృద్ధికి జరిగే కృషిలో భాగంగా పెట్టుబడి పెంచడం జరుగుతుంది. దీనిద్వారా ఆదాయ స్థాయిలు పెరుగుతాయి. ధరల పెరుగుదల ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో సమష్టి డిమాండ్ సమిష్టి ధరలను అదుపు చేయడానికి ద్రవ్య

B P A O U

కోశ విధానాలు మాత్రమే సమర్థవంతంగా నియంత్రించలేకపోవచ్చు. కాబట్టి ఈ పరిస్థితులను అధిగమించడానికి భౌతికపరమైన నియంత్రణ ఆవశ్యకమవుతుంది.

**22.2.2 వినియోగం పై నియంత్రణ :** వినియోగాన్ని (Control over consumption) రెండు విధాలుగా నియంత్రించ వచ్చు :-

1. ముడి పదార్థాల కేటాయింపు, శ్రామిక, ఉత్పాదకతా కోటాల ద్వారా వినియోగవస్తూత్పత్తిని పరిమితం చేయడం.
2. ధరల నియంత్రణ రేషనింగ్‌లద్వారా వస్తువులకున్న భౌతికపరమైన డిమాండ్‌ను పరిమితం చేయడం.

రేషనింగ్ కంటే ధరల నియంత్రణ తక్కువ సమస్యలను కలిగి సమగ్రంగా ఉంటుంది కాబట్టి ఉత్పాదకాల పంపిణీలో, వస్తువుల సరఫరాలో అత్యధికంగా ఉపయోగకారిగా ఉంటుంది. కానీ పోటీ మార్కెట్‌లో ధరల నియంత్రణ విజయవంతమైనదికాగా రేషనింగ్ అవసరమైనదిగా ఉంటుంది. ఎందుకంటే వస్తువుల ధరలు తక్కువ స్థాయిలో నిర్ణయించబడి ఉండి నియంత్రిచిన ధరల వద్ద వస్తువు సరఫరా డిమాండ్‌కంటే తక్కువగా ఉంటుంది. అందువల్ల రేషనింగ్ లేకుంటే ధరల నియంత్రణ "క్యూ" లకు, అసమానమైన పంపిణీ, బ్లాక్ మార్కెటింగ్ లకు దారి తీస్తుంది. భారతదేశ వ్యవసాయ రంగంలో ఉత్పత్తి ప్రణాళికల లక్ష్యాలలో పేర్కొన్న విధంగా అనావృష్టి, అతి వృష్టి, కరువు మొ॥ న కారణాలవల్ల సాధించబడకపోవచ్చు. ఇటువంటి పరిస్థితుల్లో ఆహార ధాన్యాలు నియంత్రణ, రేషనింగ్ తప్పనిసరి అవుతాయి. మన ఆర్థిక కార్యకలాపాలు ఎక్కువగా వ్యవసాయ రంగంపైననే ఆధారపడి ఉంటాయి కాబట్టి అత్యవసరమైన వినియోగ వస్తువులకు సంబంధించి నియంత్రణ తప్పనిసరి. ఉదా. ప్రత్తి నూనె గింజలు, జనపనార, చెరుకు ఉత్పత్తి తక్కువగా జరిగితే వీట ప్రభావం టెక్స్‌టైల్ పరిశ్రమ, నూనెలు, జనపనార పంచదార ధరలపై పడుతుంది. భారత దేశంలో ఆహార ధాన్యాల ధరలు మూడు స్థాయులలో నియంత్రించ డమవుతుంది.

1. ఉత్పత్తి దారు
2. టోకు వర్తకుడు
3. రిటేల్ వర్తకుడు.

బొంబాయి, కలకత్తా, మద్రాస్, ఢిల్లీ, హైద్రాబాద్ వంటి మహానగరాలలో రేషనింగ్ పకడ్బందీగా ఉంటుంది. ఇతర పట్టణాలలో, ప్రాంతాలలో ఆహార ధాన్యాలు, పంచదార ప్రభుత్వ చౌకదుకాణాల ద్వారా నిర్ణీత పరిమాణంలో నియంత్రించిన ధరలకు పంపిణీ చేయడం జరుగుతుంది. ఇతర అత్యవసర వినియోగ వస్తువుల ధరలు, సప్లయ్‌లు వినియోగదారుల సంహకార సంఘాలు, సూపర్ బజార్ మొ॥ వాటి ద్వారా నియంత్రితమై క్రద్ధమవుతాయి. ఉదా:- వస్త్రం, సబ్బులు నెయ్యి, కిరోసిన్, పిల్లల ఆహార పదార్థాలు, టైర్లు ట్యూబ్‌లు, మందులు మొదలైనవి.

**22.2.3 పెట్టుబడులపై నియంత్రణ (CONTROLS OVER INVESTMENT)**

అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో పెట్టుబడి కొరతగా ఉంటుంది. ఈ వ్యవస్థలో పారిశ్రామిక ముడిపదార్థాలు, ఆహారం, నైపుణ్యం కలిగిన శ్రామికులు విదేశీ మారకం మొ॥ నవి. కొరతగా ఉంటాయి. భౌతికమైన నియంత్రణ, హేతుబద్ధమైన కేటాయింపు, కొరతగా ఉన్నటువంటి వనరులను వినియోగించుకోవడానికి సహకరిస్తాయి. పెట్టుబడి నియంత్రణలల్లోని సాధారణ పద్ధతులలో "కోటా" లను నిర్ణయించడం, లైసెన్స్‌లు జారీ చేయడం, ప్రాధాన్యతను బట్టి ఆథరైజేషన్ ఇవ్వడం వంటివి ఉన్నాయి. మార్కెట్ అసంపూర్ణతలున్న ఆర్థిక వ్యవస్థలలో పెట్టుబడిపై ప్రత్యక్ష నియంత్రణ అనివార్యమౌతుంది. నివాస భవనాలకు ప్రయివేటు పెట్టుబడి లభించినట్లయితే భవన నిర్మాణాలకు అనుమతి ఇవ్వవచ్చును. కర్మాగారాల స్థాపన నివాస ప్రదేశాలకు దూరంగా

B R A O U

ఉండే విధంగా లేదా కొన్ని నగరాలలోనే పరిశ్రమలు అధికంగా కేంద్రీకృతమయ్యే విధానాన్ని తగ్గిస్తూ వికేంద్రీకరణ దృష్టితో ప్రాధాన్యతను బట్టి పరిశ్రమలకు లైసెన్స్‌లు మంజూరు చేయడం అత్యవసరం. దేశీయంగా ఉత్పత్తి అయ్యే సిమెంటు మొదలైన వాటి సప్లయ్‌ను "కొరత' ను సృష్టించడానికి ఉత్పత్తి దారులునిల్వచేయడం జరుగుతుంది. కాబట్టి ఇటువంటి విధానాన్ని అరికట్టవలసి ఉంటుంది. దిగుమతి చేసుకొనే యంత్రాలు, యంత్ర పరికరాలు, ముడి పదార్ధాలకు సంబంధించి "దిగుమతి కోటా" లు, సుంకాలు, విదేశీ మారకపు రేషనింగ్ వంటి భౌతికమైన నియంత్రణను చేబట్టవలసి ఉంటుంది. మూలధన వాటా, భద్రత (సెక్యూరిటీ) లను నిర్బంధించడం ద్వారా జాయింట్ స్టాక్ కంపెనీలకు ప్రయివేటు పెట్టుబడులు తరలిపోకుండా నియంత్రించవచ్చు. వీటి ద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాలలో కొరతగా ఉన్నటువంటి వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చు.

### 22.2.4 ఉత్పత్తిపై నియంత్రణ (CONTROL OVER PRODUCTION)

ఉత్పత్తి నియంత్రణకు, పెట్టుబడి నియంత్రణకు దగ్గర సంబంధముంటుది. అభివృద్ధి ప్రణాళికలో కొన్ని ప్రత్యేకమైన వస్తువుల ఉత్పత్తికి అత్యవసరం కాని వినియోగ వస్తువుల ఉత్పత్తి కంటే అధిక ప్రాధాన్యం ఇవ్వవచ్చు. అదే విధంగా మౌలికమైన ముడి పదార్ధాలు, ప్రధాన ఉత్పత్తులైన బొగ్గు, ఇనుము, ఉక్కు, రసాయనాలు, సిమెంట్ మొ॥న వాటి ఉత్పత్తులకు లక్ష్యాలను నిర్ధారించాలి. ఇవి పెట్టబడి పైననే గాక ఉత్పత్తి పైన కూడా "కోటా"ల నిర్ధారణ, ఆథరైజేషన్, లైసెన్స్‌ల రూపాలలో ప్రభావితం చేస్తాయి. ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాల మధ్య సంతులితాభివృద్ధికి ఇది తప్పనిసరియైనది.

భారత దేశం స్వతంత్ర దేశం అయినప్పటినుంచి పంచదార, నూలు వస్త్రాలు, ఉక్కు, బొగ్గు, అల్యూమినియం, రసాయనాలు, సిమెంట్, కాగితం, కాగితపు బోర్డు మొ॥ వి. నియంత్రణకు గురిఅవుతూ ఉన్నాయి. గత కొన్ని సంవత్సరాల నుంచి ధరలు, పంపిణీ విధానాలపై నియంత్రణను క్రమబద్ధీకరించడానికి మధ్యతరగతి, ఉత్పాదకత వస్తువులుపై క్రమంగా అనేక విధాలైన నియంత్రణను ప్రవేశపెట్టడం జరిగింది.

పారిశ్రామిక రంగంలో లక్ష్యాలను సాధించడానికి ప్రణాళికలో పెట్టుబడి, ఉత్పత్తులపై నియంత్రణ చాలా పకడ్బందీగా ఉంటుంది. పరిశ్రమల అభివృద్ధి, నియమాల చట్టం 1951 పరిశ్రమల అభివృద్ధికి సంబంధించిన అంశాలను నిర్దేశిస్తుంది. ఈ చట్టం కింద ఎవరైన కొత్త పరిశ్రమను నెలకొల్పాలనుకొన్న, పరిశ్రమ స్థాయిని విస్తరించాలనుకొన్నా లేదా కొత్త వస్తువును ఉత్పత్తి చేయాలనుకొన్నా లైసెన్స్ పొందవలసి ఉంటుంది. అయితే అన్ని పరిశ్రమలకు లైసెన్స్ ఇవ్వడం జరగదు. ప్రవయివేటు వ్యక్తులు నెలకొల్పే పరిశ్రమలలో కొన్నింటిని ప్రభుత్వం నిషేధిస్తుంది. ప్రతి సంవత్సరం నిషేధిస్తున్న పరిశ్రమల పట్టికను ప్రభుత్వం తయారుచేస్తుంది. పరిశ్రమల స్థాపనకు అనువుగా ఉన్నటువంటి పట్టిక కూడా ఉంటుంది. ఈ పట్టికననుసరించి పరిశ్రమలకు స్థాపించాలను కొన్నవారి అర్హతలను బట్టి లైసెన్స్‌ల మంజూరి అవుతుంది. ప్రాధాన్యతను బట్టి పరిశ్రమలు లైసెన్స్‌లు ఇవ్వడమేగాక పరిశ్రమలకు కావాల్సిన ముడి పదార్థాలను యంత్రాలను ఇతర దేశాలనుండి దిగుమతి చేసుకోవడానికి అవసరమైన మూలధనాన్ని అంతర్గంతగా, అంతర్జాతీయంగా పొందడానికి అనుమతి ఇవ్వవచ్చు. ఒకవేళ పరిశ్రమకు ఇతర దేశాల నుంచి ముడిపదార్థాల అవసరం లేనట్లయితే ప్రాధాన్యతను బట్టి "డీలైసెన్సింగ్" జారీ చేయడం జరుగుతుంది. అయితే పరిశ్రమ స్థిరాస్తులు 25 లక్షల రూ॥ల కంటే మించి ఉండనట్లయితే ఈ చట్టం పరిధిలోకి రారు. పరిశ్రమకు లైసెన్స్ ఇవ్వాలంటే పరిశ్రమ పేరు, ఉత్పత్తి స్వభావం, వార్షిక ఉత్పత్తి, పరిమాణం, పరిశ్రమను నెలకొల్పే ప్రదేశం, మూలధనం మొదలైన పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది.

షెడ్యూల్ 'A' లో చేర్చిన (1956 పారిశ్రామిక విధాన తీర్మానంలో) భారీ, వ్యూహాత్మకమైన పరిశ్రమల ఉత్పత్తులు సంపూర్ణంగా ప్రభుత్వ నియంత్రణలో ఉంటాయి. ఉదా. ఆయుధాలు, ఆయుధ సామాగ్రి, భారీ తరహా యంత్రాలు, యంత్ర పరికరాలు, భారీ విద్యుత్ యంత్రాలు, ఖనిజాలు, నూనెలు, రైల్వేలు, రవాణ, తంతి తపాలా, టెలిఫోన్, టెలిఫోన్ కేబుల్స్, ఆటోమిక్ ఎనర్జీ మొ॥వి.

BRAOU

**22.2.5 దిగుమతి నియంత్రణ :** అనవసరమైన వినియోగ వస్తువుల దిగుమతికి బదులుగా ఆర్థికాభివృద్ధిని కాంక్షించి మూలధన వస్తువులైన ముడిపదార్థాలను పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన ఇతర వస్తువులను దిగుమతి చేసుకోవడం జరుగుతుంది. అనవసరమైన వినియోగవస్తువులు అంటే దిగుమతి చేసుకొనే విలాసవస్తువులు. వీటి వినియోగాన్ని అరికట్టడానికి పన్నులను అధికంగా విధించడం జరుగుతుంది. తద్వారా అవసరమైన వస్తువుల దిగుమతికి లైసెన్స్, 'కోటా' విధించడం వంటి చర్యలు తీసుకొనడం జరుగుతుంది. కాబట్టి అభివృద్ధి చెందుతున్న దేశాలలో దిగుమతిపై నియంత్రణ రెండు రకాలుగా ఉంటుంది.

ఒకటి - అత్యవసరం కాని వస్తువుల దిగుమతిని నిషేధించడం

రెండు - దిగుమతి చేసుకొనే దేశంతో ఉన్న ఆర్థిక సంబంధాలు, దిగుమతి చేసుకొనే వస్తువు అవసరం, కోటాలు, ద్రవ్యపరమైన పరిమితులు, ప్రత్యేకమైన ఒప్పందాలు , అంతర్జాతీయ కేటాయింపు మొదలైన వాటిననుసరించి లైసెన్స్‌లు జారీచేయడం.

భారత దేశంపై రెండు పద్ధతులను అనుసరిస్తున్నది. మనదేశంలో ఉన్న లైసెన్సింగ్ విధానం అవసరం, ప్రత్యేకమైన ఒప్పందాలు, అంతర్జాతీయ కేటాయింపులపై ఆధారపడి ఉన్నది. మూల్యహీనీకరణకు ముందు విదేశీ నిధులు కేవలం కొన్ని ప్రత్యేకమైన ప్రాజెక్ట్‌లకు మాత్రమే పరిమితమయ్యేవి. కానీ 1966 - 67 అనంతరం ఈ నిధులు ఇతర ప్రాజెక్ట్‌లకు కూడా అందడం ఆరంభమైంది. అత్యధికులు వినియోగించే వస్తువుల ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ధరలస్థాయిలు పెరగకుండా చూడడానికి అవసరమైన ఉత్పాదకాలను పొందడానికి దిగుమతులపై సరళీకృతమైన విధానాలను అవలంబించడం జరుగుతుంది. దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు నియంత్రణలో మార్పులు తీసుకురావడం ప్రధానమైంది. లెథర్ మిషనరీ, గార్మెంట్స్ తయారీ మిషనరీ, డ్రగ్స్, మందులు, రసాయనాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇనుము - ఉక్కు వస్తువులు, శాస్త్రీయమైన సాంకేతికపరమైన పుస్తకాలు మొ॥న వాటికి సంబంధించి "ఓపెన్ జనరల్ లైసెన్సింగ్"ను విస్తృతపరిచారు.

**22.2.6 ఎగుమతి నియంత్రణ (Export controls) :** అభివృద్ధి చెందుతున్న దేశాలలో వివిధ ఉత్పత్తులకు సంబంధించిన నియంత్రణ దేశంలో అంతర్గత సప్లయ్ పరిస్థితులు, అంతర్గతంగా, అంతర్జాతీయంగా ఉత్పత్తులకున్న డిమాండ్‌లో వ్యత్యాసాలు ముడిపదార్థాల నిల్వల ఆవశ్యకతలపై ఆధారపడి ఉంటుంది. 1957 - 58 వరకు మనదేశ ఎగుమతులు దాదాపుగా స్తబ్దంగా ఉన్నాయి. అందువల్ల ఈ కాలంలో ఎగుమతి సుంకాలు తగ్గించడం వల్ల విదేశీ మారక ద్రావ్యాన్ని ఇతోధికంగా సముపార్జించడం జరిగింది. అదేవిధంగా వస్తువుల నాణ్యతను, గ్రేడింగ్‌కు సంబంచి నియంత్రణను ప్రవేశ పెట్టినారు. 1965-66లో మరొకసారి మనదేశ ఎగుమతులు దెబ్బతిన్నాయి. 1966లో రూపాయి మూల్యహీనీకరణ చేశాక ఎగుమతి అయ్యే అనేక సాంప్రదాయ సిద్ధమైన వస్తువులపై సుంకాలను విధించడం జరిగింది. విదేశీ మారక ద్రవ్యంలో లోటును పూడ్చడానికే ఈ సుంకాల విధింపు ఉద్దేశించడమైనది. అయితే ప్రపంచ మార్కెట్‌లో భారత దేశ వస్తువులకున్న డిమాండ్‌ను బట్టి రేషనలైజేషన్, ఎగుమతి సుంకాల రద్దు మారుతూ ఉంటుంది. మన దేశంలో 2/3 వంతు ఎగుమతులు నియంత్రణ ద్వారా జరుగుతాయి. దేశీయంగా అందుబాటులో ఉన్నటువంటి వస్తువులు, ధరలను బట్టి కొన్ని వస్తువుల ఎగుమతిని ప్రోత్సహించడం, కొన్నింటిని నిషేధించడం జరుగుతూ ఉంటుంది.

**22.2.7 వినిమయ నియంత్రణ (Exchange control)** అంతర్జాతీయ చెల్లింపుల శేషం పై వినిమయ నియంత్రణ ప్రభావాన్ని చూపుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలు ఈ చెల్లింపుల సమస్యలు ఎక్కువగా ఉంటాయి. ఎందుకంటే ఈ దేశాల ఎగుమతులు ప్రధానంగా ముడిపదార్థాలై ఉండి దిగుమతులు తయారైన వస్తువులై ఉండడమే గాక ఎగుమతుల విలువలకంటే ఎక్కువగా ఉంటాయి. ఫలితంగా ఇతర దేశాలకు చెల్లించవలసిన వాటిపైన ప్రత్యక్షమైన నియంత్రణ అవసరం ఉంటుంది. ఇతర దేశాల కరెన్సీ స్వదేశీ కరెన్సీకి

సమాన విలువలో లభ్యం కాదు. అంతేగాక ఆథరైజేషన్ ద్వారానే కరెన్సీ మార్పిడి జరుగుతుంది. అనధికారికంగా మార్పిడి జరగదు. మన దేశంలో విదేశీ మారకాన్ని పరిరక్షించడానికి వినిమయ నియంత్రణ రెండో ప్రపంచ యుద్ధానంతరం ప్రవేశ పెట్టబడింది. దీనికి సంబంధించి 1939లో రిజర్వ్ బ్యాక్ ఆఫ్ ఇండియా వినిమయ నియంత్రణ డిపార్ట్‌మెంట్‌ను నెలకొల్పింది. కాబట్టి మన దేశంలో వినిమయ నియంత్రణాధికారాన్ని రిజర్వ్ బ్యాంక్‌కు ఇవ్వడమైంది. దేశం నుంచి జరిగే ఎగుమతుల ద్వారా లభించిన ఇతర దేశాల కరెన్సీ మొత్తం రిజర్వ్ బ్యాంక్‌లో గానీ లేదా దాని డీలర్స్ వద్దగానీ జమ చేసి నిర్ణయించిన రేటువద్ద మార్పిడి చేయడమవుతుంది. దిగుమతి చేసుకొనే దేశాలు తాము దిగుమతి చేసుకొనే వస్తువులకు సంబంధించి సంబంధిత అధికారుల నుంచి అనుమతి పొందవలసి ఉంటుంది. వారికి విదేశీ మారక ద్రవ్యం బ్యాంకు ద్వారా చెల్లించడం జరుగుతుంది. అదే విధంగా ఎవరైనా వ్యక్తులు వ్యాపారం, ఉన్నత విద్యనభ్యసిచడానికి మొ॥ న వాటి నిమిత్తమై విదేశాలకు వెళ్లదలచుకొంటే వారికి పరిమిత పరిమాణంలో, పరిమిత కాలానికి విదేశీ మారక ద్రవ్యం విడుదల చేస్తారు.

**22.2.8 నియంత్రణ - పరిమితులు**

సమర్థవంతమైన పాలన ఉన్న దేశాలలో ధరల, రేషనింగ్ రూపంలో వినియోగంపై నియంత్రణ సాధ్యమవుతుంది. నియంత్రణ నిర్బంధంగా ఉండకూడదు. వివిధ వస్తువులకు వివిధ దశలలో, వివిధ ప్రదేశాలలో ధరల నిర్ణయానికి నియంత్రణ అవసరం ఉంటుంది. వస్తువుల సరఫరా మెరుగైనప్పుడు నియంత్రణను పునరాలోచించి తగిన మినహాయింపులను తీసుకొంటారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయానికి నియంత్రణ ఆవశ్యకత ఉంది. స్వాతంత్ర్యానంతరం దేశంలో పెరగిన అవినీతి, బ్లాక్ మార్కెట్‌ల కారణంగా పరిపాలనా సామర్థ్యం సన్నగిల్లి నియంత్రణలో లోపాలు చోటుచేసుకొన్నాయి. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకొన్నప్పటికీ ఇంకా కొన్ని లొసుగులు ఉన్నాయి.

భారత దేశంలో వినియోగవస్తువులైన గోధుమ, బియ్యం, కూరగాయలు, నెయ్యి, పంచదార మొదలైన వాటిపైన నియంత్రణ ఉంది. నియత్రించిన వస్తువుల ధరలు పెరిగినట్లయితే నియంత్రించని వస్తువుల ధరలు వాటికంటే ఎక్కువగా పెరుగుతాయి. నియంత్రించని వస్తువుల ధరలు ఒకసారి పెరిగితే వాటిని తగ్గించడానికి ప్రయత్నాలేమి జరగవు. అదే విధంగా పాలు, టీ, కాఫీ, బూట్లు మొ॥ న వినియోగవస్తువుల ధరలు కూడా పెరుగుతాయి. ఇవి నియంత్రణలోకి రానటువంటివే కాబట్టి భారత దేశంలో పాక్షిక నియంత్రణ ద్రవ్యోల్బణాన్ని అదుపుచేయటంలో అసమర్థంగా ఉంటోందని చెప్పవచ్చు.

బ్లాక్ మార్కెట్, అవినీతిని అరికట్టడానికి కొన్ని వస్తువులకు అధిక స్థాయిలో రేషనింగ్ సౌకర్యం కల్పించాలి. మనదేశంలో కుటుంబ పరిమాణాన్ని బట్టి వివిధ రకాలైన వస్తువులను నిర్ణీతమైన ధరల వద్ద నిర్ణీతమైన పరిమాణంలో సరఫరా చేయడం జరుగుతోంది. తత్కారణంగా శ్రామిక వాడలలో లేదా శ్రామిక జనం అధికంగా ఉన్న ప్రాంతాలలో నాణ్యమైన వస్తువుల కొనుగోలు కంటే చౌకబారు వస్తువుల కొనుగోలు అధికంగా ఉండి నాణ్యమైన వస్తువులు అమ్ముడుపోకుండా మిగులుగా ఉండడం జరుగుతుంది. మిగతా ప్రాంతాలలో చౌకబారు వస్తువులు అమ్ముడుకాకుండా ఉండి నాణ్యమైన వస్తువుల కొరత ఏర్పడుతోంది. అంతేగాక ప్రజల పొదుపు పరిమాణం పెరగడంతో నిత్యావసర వస్తువులను నిర్ణీత ధరలవద్ద నిర్ణీతమైన పరిమాణంలో సరఫరా చేయడం ద్వారా నియంత్రిచని విలాస వస్తువులకు డిమాండ్ పెరిగింది. తత్ఫలితంగా వనరులు నిత్యావసరమైన వస్తువుల నుంచి విలాసవస్తువు వినియోగంపై మళ్ళించడం జరుగుతోంది.

భారత దేశంలో లైసెన్సింగ్, కోటాలు, ఆథరైజేషన్ రూపంలో నియంత్రణ కొనసాగుతోంది. అయితే ప్రభుత్వం విధాన నిర్ణయంలో జాప్యం పరిపాటి అయింది. ఉదా:- ఒక సంస్థను స్థాపించాలంటే దానికి కావల్సిన

of India), జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫెడరేషన్, పొగాకు బోర్డుల ద్వారా ఆయా వస్తువులను కొనుగోలు చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ ఏజన్సీల ద్వారా వస్తువులను మద్దతు ధరకు కొనుగోలు చేసి నిల్వ చేస్తుంది.

వరి, గోధుమ, జొన్న, సజ్జలు, మొక్కజొన్న, రాగి, బార్లీ అనే ఏడు ధాన్యాలు, మినుములు (Gram) పెసలు (Moong) మొ॥ వి కాయ ధాన్యాలు; వేరుశనగ, ప్రొద్దు తిరుగుడు, సోయాబిన్, మొ॥ వి నూనెగింజలు, చెరుకు, ప్రత్తి, జనపనార, పొగాకు వంటి ఉత్పత్తులకు ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటిస్తుంది. సాధారణ రకమైన వరి ధాన్యానికి 1992-93 కంటే 1993-94 లో మద్దతు ధర క్వింటాల్‌కు రూ॥ 270/- నుంచి రూ॥ లు 350 కి పెంచడం జరిగింది. ఇదే కాలంలో మినుముల మద్దతు ధరను రూ॥లు 600 నుంచి రూ॥ లు 640 కు పెంచడం జరిగింది.

ప్రభుత్వం ఆహార ధాన్యాలను మద్దతు ధరకు కొనుగోలు జేసి వినియోగదారులకు అందిస్తుంది. 1993 - 94లో ప్రభుత్వం దగ్గర 10.90 మిలియన్ టన్నుల బియ్యం, 12.83 మిలియన్ టన్నుల గోధుమ నిల్వలున్నాయి. బియ్యం నిల్వలలో తగ్గుదల (1992 - 93 లో 13.05 మిలియన్ టన్నులు) ఏర్పడగా ఇదే కాలంలో గోధుమ నిల్వలు (6.38 మిలియన్ టన్నులు 1992 - 93లో) పెరిగాయి.

మార్చి 1993 నాటికి దేశంలో 4 లక్షల చౌక దుకాణాలున్నాయి. వీటిలో 3.13 లక్షల గ్రామీణ ప్రాంతాలలో, 0.96 లక్షలు పట్టణ ప్రాంతాలలో కేంద్రీకృతమై ఉన్నాయి. బియ్యం, గోధుమ, నూనెలు, పంచదార, కిరోసిన్ వంటివి చౌకదుకాణాల ద్వారా చౌకగా అంటే ప్రభుత్వ నిర్ణయించిన ధరకు వినియోగదార్లకు అందించడం జరుగుతోంది. గోధుమ ధరలు 1993లో క్వింటాల్‌కు రూ॥ లు 330 ఉండగా 1994లో రూ॥ లు 402 కు పెరగడం జరిగింది. అదే విధంగా ఇతర వ్యవసాయ వస్తువుల ధరలు కూడా పెంచడం జరిగింది.

ప్రభుత్వ వ్యవసాయ ధరల విధానం అంతర్గత, అంతర్జాతీయ వ్యవసాయోత్పత్తుల మధ్య సమానతను చేకూర్చడంలో విఫలమైంది. పెద్దరైతుల లేదా భూస్వాముల వద్ద మిగులు ఎక్కువగా ఉన్నటువంటి వస్తువులకే ధరలు అధికంగా విధించడానికి ప్రభుత్వ ధరల విధానం తోడ్పడుతుందనే విమర్శ ఉంది.

పై అంశాల దృష్ట్యా పాలనా పరమైన ధరలు లాభాల దృష్ట్యా గాకుండా సామాజిక సంక్షేమం దృష్ట్యా నిర్ణయించవలసి ఉంటుంది. సమాజం మొత్తం లాభపడేందుకు వనరుల కేటాయింపు అభిలషణీయంగా ఉండే విధంగా చూడడమే ధరల విధానం మౌలికమైన లక్ష్యం. అదే విధంగా ప్రభుత్వ రంగ సంస్థలు ఉత్పత్తిచేసే వస్తువులు ఈ ధరల ద్వారా నష్టపోకుండా కూడా చూడవలసి ఉంటుంది. అంటే ప్రభుత్వరంగం ఉత్పత్తులకు ధర తక్కువగాను, ప్రయివేటు రంగంలోని ఏకస్వామ్యదారునివలె గరిష్ఠ లాభాలు ఆర్జించే విధంగా ఎక్కువగాను ఉండకూడదు. వస్తువుల ధరలు పెరగడం వల్ల ద్రవ్యోల్బణం రేటు పెరుగుతుంది. ఈ విధానం లోటు ద్రవ్య విధానానికి దారితీసి ఆర్థికాభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుంది. కాబట్టి వస్తువులలో సామర్థ్యాన్ని పెంచి వస్తు నాణ్యతకు తగిన విధంగా ధరలు నిర్ణయించబడినట్లయితే లాభదాయకంగా ఉంటుంది. కొన్ని ప్రభుత్వ రంగ పరిశ్రమలలో అసమర్థత వల్ల ఉత్పత్తి వ్యయాలు పెరిగి మద్దతు ధరలు లభించడం లేదు. అంతర్గతమైన కారణాలవల్ల, సమన్వయ లోపం వల్ల ఈ అనిశ్చిత పరిస్థితి ఏర్పడుతోంది. కాబట్టి వీటిని తగిన సమయంలో అరికట్టవలసిన అవ[illegible] ఒకవేళ బహిర్గతమైన కారణాల వల్ల ధరల పెరుగుదల సంభవించినట్లయితే ప్రభుత్వం దీని[illegible] ఉత్పత్తి వ్యయాలను తగ్గించడానికి సబ్సిడీ వంటి వాటిని ప్రోత్సాహకరంగా ఉత్పత్తిదారులకు కల్పించవలసి ఉంటుంది.

వస్తువు ధరను నిర్ణయించేపుడు ఆ వస్తువు మౌలికమైన ఉత్పాదకమా? లేదా పూర్తిగా తయారైన వస్తువా? అనేది పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. మౌలికమైన ఉత్పాదకాల ధరలను విధిలేని పరిస్థితుల్లోను, న్యాయసమ్మతమైన రీతిలో ఉన్నపుడే సవరించడం సమంజసంగా ఉంటుంది. వస్తువుల ధరలో అసమంజసమైన పెరుగుదల ఏర్పడితే ప్రజా పంపిణీ వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం ఏర్పడుతుంది. కాబట్టి ఉత్పాదకం,ధర పెంచడం ఆర్థికాభివృద్ధి దృష్ట్యా సమంజసమైనటువంటిది కాదని నిస్సందేహంగా చెప్పవచ్చు.

అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో "సబ్సిడీ" పథకాలకు అధికంగా ప్రాధాన్యమివ్వడం ఇటీవలి కాలంలో జరుగుచున్నది. "సబ్సిడీ" అధికంగా వ్యవసాయ రంగానికి వర్తిస్తున్నందువల్ల దీని ప్రభావం వ్యవసాయో త్పత్తి, ఉద్యోగిత, పెట్టుబడిపై అధికంగా పడుతోంది. మనదేశంలో పంచవర్ష ప్రణాళికల కాలంలో "సబ్సిడీ" పరిధి, పరిమాణం కాలనుగుణంగా పెంచడం జరిగింది. "సబ్సిడీ" వ్యవసాయరంగానికి వర్తింపజేయడం వల్ల సన్నకారు, చిన్నకారు రైతులు ఉత్పత్తి, అనిశ్చితమైన పరిస్థితులల్లో పంట నష్టపోయినా దీనివల్ల కొంత మెరుగైన జీవనాన్ని గడపడానికి వీలుంటుంది. అంతేగాక "సబ్సిడీ" వల్ల వ్యవసాయ కార్యకలాపాలలో నూతన విధానాలను అవలంబించడానికి, వారసత్వంగా ఎదురయ్యే ఇబ్బందులను తొలగించడానికి వీలు కలుగుతుంది. కాబట్టి సబ్సిడీలు అనేవి ఇబ్బందుల నుంచి రక్షించడానికి ప్రత్యామ్నాయమైనవిగా పేర్కోవచ్చు. ఇవి వ్యవసాయోత్పత్తిలో నూతన ఉత్పాదకాల వినియోగం, ఉత్పత్తి ఫలంలో అవసరమైన మార్పులు చేపట్టడం, ఉత్పత్తిదారుల ప్రవర్తనలో మార్పులు తేవడానికి ఉపయోగపడుతుంది.

నూతన ఉత్పత్తులకు సంబంధించి వినియోగించే రసాయనిక ఎరువులు, యంత్రాలు, యంత్ర పరికరాలు మొదలైనవాటి ధరలు అధికంగా ఉంటాయి. వీటిని కొనుగోలుజేసే స్థితిలో రైతు ఉండడు. వీటిని వినియోగించి వట్లయితే వ్యవసాయోత్పత్తి ఎన్నో రెట్లు పెరగడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఉత్పాదకాల కొనుగోలుకు సంబంధించి తగిన ఆర్థిక స్తోమతలేని రైతులకు "సబ్సిడీ" ద్వారా వాటిని అందజేయడం వల్ల వ్యవసాయోత్పత్తిలో పెరుగుదలకు దోహదం చేసినట్లవుతుంది. "సబ్సిడీ" ఉన్నటువంటి పథకాలపైన పనిముట్ల పైనా లబ్ధిదారులు దృష్టిని కేంద్రీకరించడం పరిపాటి అయింది. రుణ సంస్థలను ఆశ్రయించేటపుడు రుణం పొందేవారి వద్ద తగిన హామీ లేకపోవడం మళ్ళీ మధ్యవర్తుల "బెడదకు" అవకాశం ఏర్పడుతుంది. అయితే, దీనివల్ల లబ్ధిదారులకు సంభవించే నష్టం ప్రయివేటు వడ్డీ వ్యాపారస్తుల నుంచి రుణం పొందడం వల్ల కలిగే నష్టంతో పోల్చితే కొంత తక్కువే. వ్యవసాయ, వ్యవసాయానుబంధ పరిశ్రమలలో ఉత్పత్తిని పెంపొందించే ఉద్దేశ్యంతో కల్పించిన సబ్సిడీల వల్ల కొన్ని ఇబ్బందులు తప్పడం లేదు. పెద్ద రైతుల విషయంలో ఈ భయం ఉండదు. వీరికి తిరిగి చెల్లించే స్తోమత ఉంటుంది కాబట్టి ఈ ప్రక్రియలు నిరంతరం కొనసాగడానికి అవకాశం ఉంటుంది. అందువలన సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీల దగ్గర ఉండే వనరులు పరిమితంగాను, అనుకోకుండా సంభవించే వైపరీత్యాల వల్ల కలిగే నష్టం ఎదుర్కొనే స్తోమత తక్కువగా ఉంటుంది కాబట్టి దీనికి ప్రతిగా ప్రోత్సాహకరంగా "సబ్సిడీలు" కల్పించవలసిన ఆవశ్యకత ఉంది. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ యాంత్రీకరణను ప్రవేశపెట్టాలనే సంకల్పంతో బలహీన వర్గాలకు "సబ్సిడీ" పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుపరచడం జరిగింది. "సబ్సిడీ"ల ద్వారా నిరుత్సాహంగా ఉన్నటువంటి బలహీన గ్రామీణ సమాజం వ్యవసాయ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనడానికి ప్రేరణను ఇవ్వడం జరిగింది. అంతకుముందు కేవలం "వర్షాధార" వ్యవసాయ కార్యకలాపాలు చేబడుతున్న చిన్నకారు, సన్నకారు రైతులు దీర్ఘకాలికమైన అధికోత్పత్తిని ఇవ్వగల కార్యకలాపాలపై పెట్టుబడి పెట్టడానికి "సబ్సిడీ"లు ప్రధానమైన పాత్ర నిర్వహించాయి. పెరుగుతున్న జనాభాకు అవసరమైన ఆహారోత్పత్తులను అందించడంలో క్షేత్ర నిర్వహణను సమర్థవంతంగా చేపట్టి తక్కువ వ్యయంతో ఉత్పత్తి చేయుడానికి "సబ్సిడీ" ఎంతగానో దోహదం చేస్తాయి.

BRAOU

కాగితం, పంచదార, సిమెంట్ పాక్షికంగా పాలనాపరమైన ధరలుగా పేర్కొనవచ్చు. ప్రభుత్వ రంగం ఉత్పత్తి చేసే వస్తువుల కంటే వస్తువులు ధరలను నిర్ధారించడం ప్రభుత్వానికి ఒక పెద్ద సమస్యగా పరిణమిస్తుంది.

ప్రజా సంక్షేమం, ఆర్థికాభివృద్ధి వనరుల సద్వినియోగం, ప్రభుత్వంరంగ సంస్థల అభ్యున్నతి మొ॥ వి అన్నీ కూడా వస్తువుల ధరలపై ఆధారపడి సాధించడం జరుగుతుంది. దేశంలో పేదవారి సంఖ్య అత్యధికంగా ఉండడం వల్ల నిత్యావసర ఇతర వినియోగ వస్తువుల ధరలలో సంభవించే హెచ్చుతగ్గులు ఆర్థిక వ్యవస్థపై అమితమైన ప్రభావాన్ని చూపుతాయి. ప్రభుత్వ రంగం ఉత్పత్తుల ధరలు పెరిగితే ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో ద్రవ్యోల్బణం రేటుపై ప్రభావాన్ని చూపుతాయి. వీటి ధరలు పెరిగితే టోకధరల సూచీపై ప్రత్యక్షమైన ప్రభావం ఏర్పడుతుంది. అదే విధంగా మౌలికమైన లేదా మధ్యతరగతి వస్తువుల ధరలు పెరిగినట్లయితే వాటి ద్వారా ఉత్పత్తి అయ్యే ఉత్పాదకాల పై ప్రభావం పడుతుంది. దీనిని పరోక్ష ప్రభావంగా పేర్కొనవచ్చు. ఈ విషయాన్ని కింది పట్టిక స్పష్టంచేస్తుంది.

**పాలనా పరమైన ధరల ప్రత్యక్ష ప్రభావం**

| క్రమ సంఖ్య | సంవత్సరం | ద్రవ్యోల్బణం రేటు (సాలీనా) | ద్రవ్యోల్బణం రేటులో పాలనా పరమైన ధరల వాటా (సాలీనా శాతంలో) |
|---|---|---|---|
| 1. | 1984-85 | 5.70 | 17.50 |
| 2. | 1985 - 86 | 3.38 | 28.03 |
| 3. | 1986 - 87 | 5.43 | 14.42 |
| 4. | 1987 - 88 | 10.21 | 17.53 |
| 5. | 1988 - 89 | 5.00 | 22.83 |
| 6. | 1989 - 90 | 9.05 | 19.00 |
| 7. | 1990 - 91 | 12.10 | 15.00 |
| 8. | 1993 - 94 | 10.8 | 20.1 |
| 9. | 1994 - 95 | 11.5 | 3.6 |

పై పట్టిక ప్రకారం కొన్ని సంవత్సరాలలో మొత్తం ద్రవ్యోల్బణంలోని పెరుగుదలకు 1/4 వంతు పాలనా పరమైన ధరలు కారణంగా చెప్పవచ్చు. ఇటీవలి పరిశీలనల ప్రకారం ప్రభుత్వ రంగంలో ఉత్పత్తి చేసిన వస్తువు ఇతర రంగాలలో ఉత్పాదకంగా ఉన్నపుడు వస్తువు ధర పెరిగినట్లయితే ఆ వస్తువుపై పరోక్షమైన ప్రభావం పడుతుంది. వస్తువు ధర పెరగడం వల్ల ప్రభుత్వ, ప్రయివేటు రంగం రెండింటిలో వాస్తవమైన పెట్టుబడులు తగ్గి కొత్త పెట్టుబడులు నిరుత్సాహంగా ఉంటాయి. ఉత్పత్తి యూనిట్లలో ఉన్న ఆ సామర్థ్యాన్ని తొలగించి లాభాలు పొందే బదులు వస్తువుల ధరలు పెంచి లాభాలు పొందడం జరుగుతుంది. వస్తువుల ధరలు పెరగడం వల్ల దానికి అనుగుణంగా ప్రభుత్వోద్యోగుల జీత భత్యాలలో ఎప్పటికప్పుడు సవరణలు చేబట్టవలసిన అవసరం ఏర్పడుతుంది.

ప్రభుత్వం కొన్ని ప్రధానమైన వ్యవసాయ వస్తువులకు మద్దతు ధరను ప్రకటిస్తుంది. ఈ ధరలవద్ద ప్రభుత్వ సంస్థలైన భారత ఆహార సంస్థ (Food Corporation of India), భారత ప్రత్తి కార్పోరేషన్ (Cotton Corporation

BRAOU

లైసెన్స్ పొందటం మనదేశంలో అంత తేలికైన పనికాదు. ఎందుకంటే కంపెనీ నెలకొల్పే ప్రదేశం, ఉత్పత్తి చేసే వస్తువు, మూలధనం మొ॥ వి ఆయా డిపార్ట్‌మెంటుల నుంచి ధృవీకరణ పొందాలి. వీటిని ధృవీకరించడంలో ఎన్నో సమస్యలు, ఎదురవుతాయి, వ్యయాన్ని భరించవలసి ఉంటుంది. ఇందులో అవినీతి, మధ్యవర్తిత్వం ప్రధానమైనవి. ఈ విధానం ప్రాంతీయ అసమానతలను పెంచింది. ముఖ్యంగా చిన్న తరహా ఉత్పత్తి సంస్థలు నియంత్రణకు సంబంధించిన నియమాలను తట్టుకొనే స్థితిలో అవి లేవు. వీరు లైసెన్స్ పొందడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. దీనివల్ల పారిశ్రామిక కేంద్రీకరణ కొద్దిమంది కే పరిమిత మయింది. ఈ విషయాన్ని ప్రణాళికా సంఘంకూడా అంగీకరించింది. అభివృద్ధి చెందుతున్న దేశాలన్నింటిలో లైసెన్సింగ్ నియంత్రణ అంటే అవినీతి, జాప్యం, అసంపూర్ణమైన విధాన నిర్ణయాలుగా ఉన్నాయి.

దిగుమతులపై నియంత్రణలో కూడా జాప్యం, అవినీతి చోటుచేసుకొన్నాయి. దీనివల్ల ప్రాధాన్యత రంగాలు ఉత్పాదకాలను సరియైన సమయంలో దిగుమతి చేసుకోలేక పోతున్నాయి. కొన్ని సందర్భాలలో డిమాండ్‌తో నిమిత్తం లేకుండా "కోటా" లను నిర్ణయించడమవుతోంది. ఎగుమతులపై విధించిన నియంత్రణవల్ల అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో లోటును కనిష్ఠీకరించడం ద్వారా విదేశ మారక ద్రవ్యం అధికంగా సముపార్జించడం జరుగుతుంది. ఇక పోతే వినిమయ నియంత్రణ ప్రయివేటు సంస్థలకు స్వేచ్ఛను పరిమితం చేసి ఇతర దేశాల నుంచి యంత్రాల కొనుగోలు, ముడి పదార్థాల కొనుగోలును నిర్బంధిస్తుంది. ఎందుకంటే రిజర్వ్ బ్యాంక్ వద్ద ఏ దేశం కరెన్సీ అయితే ఉంటోందో ఆ దేశం నుంచి మాత్రమే వస్తువులను దిగుమతి చేసుకోవలసి ఉంటుంది. తత్కారణంగా నాణ్యమైన తక్కువ ధర వద్ద వేరే దేశాలలో వస్తువులు లభిస్తున్నా వాటిని దిగుమతి చేసుకునే అవకాశం లేదు.

నియంత్రణలో పై విధమైన బలహీనతలు లేదా పరిమితులున్నప్పటికీ భారతదేశంలో ప్రత్యక్ష నియంత్రణ వల్ల కొరతగా ఉన్నటువంటి వనరులను సమర్థవంతంగా కేటాయించడానికి సహాయపడుతున్నదనే చెప్పవచ్చు. ప్రణాళికా బద్ధమైన ఆర్థిక కార్యకలాపాల నిర్వహణకు నియంత్రణ కొంత వరకు మాత్రమే దోహదం చేయ గలుగుతుంది. ద్రవ్యకోశ పరమైన నియంత్రణల వల్ల ఆర్థిక ప్రగతికి మార్గం సులభతరమౌతుంది. వినియోగం, ఉత్పత్తి, దిగుమతి, ఎగుమతులకు సంబంధించినియంత్రణ ఇంకా పటిష్ఠంగా అమలుపరచవలసిన అవసరం ఎంతైనా ఉంది.

BRAOU

## 22.3 పాలనా పరమైన ధరలు

ఆర్థిక వ్యవస్థలోని అసంఖ్యాకమైన వస్తువుల ధరలను లాంఛనంగా ప్రభుత్వం అదుపులో పెడుతుంది. వస్తువులు ముడిపదార్థాల రూపంలోను, పూర్తిగా తయారైనవిగా ఉంటాయి. ధరల స్థాయిలు సామాన్య మానవుని సంక్షేమంతోపాటు దేశ ఆర్థికాభివృద్ధిని ప్రభావితం చేసే విధంగా ఉంటాయి. పేదవారు కొనుగోలు చేసే నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచడానికి ప్రభుత్వం కొన్ని ఎంపికజేసిన వినియోగ వస్తువుల ధరలను నిర్ధారించడానికి జోక్యం చేసుకోవల్సి ఉంటుంది. ఉదా : బియ్యం, గోధుమ, పంచదార, నూనెలు, కంట్రోల్ చేసిన వస్త్రాలు మొ॥ వి. మార్కెట్‌ల్లో ఇలాంటి వస్తువులకు డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పటికీ వాటి ధరలను విక్రయదారులు పెంచకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ విధానాన్ని అమలుచేయడానికి చాలా రకాలైన వినియోగవస్తువులకు సంబంధించి ప్రభుత్వం. వస్తువులను సంపూర్ణ పాలనాపరమైన, పాక్షికంగా పాలనా పరమైన ధరలు అనే రెండు విధాలుగా వర్గీకరించడమైంది. పెట్రోలియం ఉత్పత్తులు, బొగ్గు, విద్యుచ్ఛక్తి ఎరువులు, మౌలికమైన లోహాలు, డ్రగ్స్, న్యూస్ ప్రింట్, మొదలైనవి సంపూర్ణ పాలనాపరమైన ధరలుగాను,

వ్యవసాయదారులకు, భూమిలేని వ్యవసాయ శ్రామికులకు ప్రభుత్వం కల్పించే "సబ్సిడీ" వివిధ రంగాలలో ఉంటుంది. ముఖ్యంగా -

1. కొత్తగా సేద్యపు నీటి బావుల త్రవ్వకం, నీటిపారుదలకు అవసరమైన పంపుసెట్లు, ఇతర వ్యవసాయ పనిముట్లు అయిన ట్రాక్టర్, థ్రెషర్, పవర్ టిల్లర్ మొ॥న వాటికి నగదు రూపంలో ప్రభుత్వం నిర్ణీతమైన "సబ్సిడీ"తో రుణ సహాయం అందిస్తుంది.

2. వ్యవసాయోత్పత్తికి అవసరమైన ఉత్పాదకం కొనుగోలు చేసినట్లయితే రుణాన్ని తిరిగి చెల్లించే కాల పరిమితిని పెంచడం.

3. ఉత్పాదకాన్ని (input) కొనుగోలు జేసినపుడు దాని మొత్తం వ్యయంలో "సబ్సిడీ"ని తీసివేయడం.

4. వ్యవసాయ, వ్యవసాయనుబంధ కార్యకలాపాలపై జేసే పెట్టుబడికి పొందిన రుణాలపై వడ్డీని మినహాయించడం.

5. భూమి చదును చేయడం, నీటిపారుదల సౌకర్యాలు, మొ॥వి "సబ్సిడీ" రేటుపైన నిర్వహించడం.

అభివృద్ధి చెందిన దేశాలైన ఇంగ్లాండ్, జపాన్‌లలో ప్రపంచంలోనే ఉన్నతమైన స్థాయిలో వ్యవసాయోత్పత్తి ఉన్నది. ఈ దేశాలలో కూడా 40 శాతం నుంచి 50 శాతం వరకు వ్యయంలో ప్రభుత్వం వ్యవసాయదారులకు "సబ్సిడీ"లు కల్పిస్తున్నారు. వ్యవసాయోత్పత్తులకు "మద్దతు ధర"ను ప్రకటిస్తూ ఈ సౌకర్యాన్ని కల్పించడం ద్వారా ఆయా దేశాలలో వ్యవసాయోత్పాదితాన్ని ఇంకా పెంపొందించడం జరుగుతుంది. మరొక ముఖ్యమైన అంశం ఏమిటంటే ఐరోపా దేశాలలో ఆహారపు వస్తువులు చాలా చౌకగా ఉత్పత్తి అవుతాయి. అయినా ఇటువంటి పథకాల ద్వారా వ్యవసాయదారులకు తగిన సహకారం అందించడం జరుగుతోంది. అదే విధంగా అభివృద్ధి చెందుతున్న దేశాలైన బర్మా, సిలోన్, ఇండోనేషియా, పాకిస్తాన్, థాయ్‌లాండ్‌లలో వ్యవసాయ సమాజం చేసే వ్యయంలో 50 శాతం వరకు "సబ్సిడీ" అందించడం ద్వారా నూతన ఉత్పాదకాల వాడకం పెరిగి ఉత్పత్తి పెరిగినట్లు వెల్లడైంది. మనదేశంలో సన్నకారు రైతులు 25 శాతం వరకు సబ్సిడీ పొందుతున్నారు. ఆహార ధాన్యాలు "ప్రజా పంపిణీ వ్యవస్థ" ద్వారా సబ్సిడీ రేటుపైన అందించడం జరుగుతుంది. అధిక దిగుబడినిచ్చే వంగడాలు, భూమి పునరుద్ధరణ, భూసార సంరక్షణ, గొట్టపుబావుల నిర్మాణం, కమతాల సమీకరణ, భూమి అభివృద్ధి, ఎరువులు, పురుగుల మందు వాడకం మొ॥నవి సబ్సిడీ రేటు పైన అందించడం జరుగుతోంది. నూతన యంత్రాలు లేదా ఉత్పాదకాల ద్వారా సంక్రమించే లాభాలు వాటి ధరలపై ఆధారపడి ఉంటాయి. నూతన ఉత్పాదకాల ద్వారా దిగుబడి సాంప్రదాయ పద్ధతుల కంటే ఎక్కువగా లేనట్లయితే ఉత్పాదకాలపై అయినటువంటి వ్యయం ఎక్కువగా ఉండి లాభాలు తగ్గు ముఖం పడతాయి. ఇటువంటి సందర్భాలలో ఉత్పాదకాల కొనుగోలు పై "సబ్సిడీ"ని సమకూర్చినట్లయితే ఈ సమస్య తీరుతుంది.

ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించే ఉద్దేశంతో వీటి ఉత్పాదితాన్ని పెంచడానికి అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎరువులను "సబ్సిడీ" రేటు వద్ద వ్యవసాయదారులకు అందించడం జరుగుతుంది. అయితే మన దేశ పరిస్థితిని గమనించినట్లయితే అభివృద్ధి చెందుతున్న దేశాలు సగటున వినియోగిస్తున్న స్థాయిలో కూడా మనం ఎరువులను వాడడం లేదని చెప్పవచ్చు. ఆ కారణంగానే మన దేశంలో ఎకరం దిగుబడి ఇతర దేశాలలో కంటే తక్కువగా ఉంది.

BRAOU

అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యవసాయ రంగంలో స్వయం సమృద్ధిని సాధించడానికి చేస్తున్న ప్రయత్నాలలో ఎరువులపై కల్పించే "సబ్సిడీ" తప్పనిసరియైంది. వీటి ద్వారా దేశంలో ఉత్పత్తి, ఉద్యోగిత, పెట్టుబడి పెరిగి దేశంలో ఇతర పరిశ్రమల అభివృద్ధి జరుగుతుందని విశ్వసిస్తున్నారు.

మన దేశంలో వ్యవసాయోత్పాదకాలైన ఎరువులు, నీటిపారుదల, గ్రామీణ విద్యుదీకరణ మొదలైన వాటికి వ్యవసాయదారులకు "సబ్సిడీ" సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. దీనికి సంబంధించి రెండు వాదనలున్నాయి. అవి : ఒకటి "సబ్సిబీ" కి అనుకూలంగా, రెండోది ప్రతికూలంగా ఉన్నవి.

సబ్సిడీ వల్ల వ్యవసాయ ఉత్పాదకాలు తక్కువ ధరలకు విక్రయించబడతాయని అనుకూలంగా వాదించే వారు పేర్కొంటున్నారు. దీని వల్ల వ్యవసాయోత్పత్తి కూడా పెరుగుతుందని వీరి అభిప్రాయం. వీటి నుంచి సబ్సిడీ తొలగించినట్లయితే ధరలు పెరిగి కొనుగోలు తగ్గి వాడకం కూడా తగ్గుముఖం పడుతుంది. నూతన ఉత్పాదకాల వినియోగం తగ్గడం వల్ల ఉత్పత్తి తగ్గి వీటి ధరలు పెరుగుతాయి. అదే విధంగా దిగుమతులు పెరుగుతాయి. దిగుమతులు పెరగడంవల్ల వస్తువుల ధరలు ఇంకా పెరగడం ఆరంభమవుతుంది. కాబట్టి ఈ స్థితి నుంచి అధిగమించడానికి "సబ్సిడీ"ల ఆవశ్యకతను వీరు గుర్తించారు. సబ్సిడీలతో బాటు ఉత్పాదకాల కొనుగోలుకు పరపతి సౌకర్యాన్ని కల్పించడం వల్ల నూతన సాంకేతిక పద్ధతులను వ్యవసాయ రంగంలో ప్రవేశపెట్టడానికి వీలు కలిగింది. ఒక పరిశీలన ప్రకారం (సిరోహి) ఎరువులపై "సబ్సిడీ"ని ఒక రూపాయికి పెంచితే ఉత్పాదితంలో పెరుగుదల ఏర్పడి జాతీయాదాయంలో రూ॥లు 27లు పెరిగినట్లు వెల్లడించారు.

సబ్సిడీలకు ప్రతికూలమైన వాదాన్ని పరిశీలించినట్లయితే ఇవి ప్రాంతీయ అసమానతలకు దారితీసిందని, దీనివల్ల సన్నకారు, చిన్నకారు, భూమిలేని వ్యవసాయ శ్రామికులకు పెద్దగా లాభం చేకూరలేదని పెద్ద రైతులు, భూస్వాములే అధికంగా లాభం పొందినారని తెలుస్తున్నది.

అశోక్ గులాటి (Ashok Gulati) ప్రకారం గోధుమను ఉత్పత్తిచేసే వారి కంటే బియ్యం ఉత్పత్తి చేసే వారికి తగిన రక్షణ లేదు. ఉదా. పంజాబ్, హర్యానాలలో గోధుమ ఉత్పత్తి చేసే రైతులకు, పంజాబ్,ఆంధ్రప్రదేశ్‌లలో బియ్యం ఉత్పత్తి చేసే రైతులకు ఆయా ఉత్పత్తులకు సంబంధించి తగిన రక్షణ లేదు. అయితే "సబ్సిడీ"ల ద్వారా పంజాబ్, హర్యానా రాష్ట్రాలలోని గోధుమ ఉత్పత్తిదారులకు మద్దతు ధర లేదా మంచి ధర పొందేందుకు, అధికోత్పత్తిని చేపట్టడానికి అవసరమైన నూతన ఉత్పాదకాల కొనుగోలు కోసం తగిన రక్షణ కల్పించబడుతుండగా ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం ధాన్యాన్ని ఉత్పత్తిచేసే రైతులు ఇంకా అనేక సమస్యలను ఎదుర్కోవడం జరుగుతోంది.

ఎకరం ఉత్పాదకత, ఆదాయ, ఉద్యోగితపై సబ్సిడీల ప్రభావాన్ని యస్.పి. సిన్హా (S.P. Sinha) తన పరిశీలనలో 5 ఎకరాల లోపు కలిగిన రైతులు భూమిపై కొంత అభివృద్ధిచేసి ఉత్పాదకతను పెంచడం జరిగిందనే విషయాన్ని వెల్లడించారు. "సబ్సిడీ" సౌకర్యం వల్ల సన్నకారు, ఉపాంత రైతుల ఆదాయ, ఉద్యోగిత పరిస్థితులలో మెరుగుదల ఏర్పడిందని వీరు పేర్కొన్నారు.

బార్కర్ (Barker), హయామి (Hayami) ప్రకారం ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించడానికి ప్రభుత్వం స్వల్పకాల విధానాలైన మద్దతు ధర, ఉత్పాదకాలను "సబ్సిడీ" ధరలకు ఉత్పత్తిదారులకు అందించడం ద్వారా ఆహారోత్పత్తిని పెంచడం జరుగుతుంది.

పి.కె. జోషి (P.K. Joshi) అగ్నిహోత్రి (Agnihotri A.K.) ప్రకారం భూమి పునరుద్ధరణ ద్వారా ఉత్పత్తి పెరుగుతుంది. దీనికయ్యేటువంటి పెట్టుబడి ఇతోధికంగా ఉంటుంది. కాబట్టి "సబ్సిడీ"లను సమకూర్చడం ద్వారా భూమి పునరుదర్ధరణ జరిగి సన్నకారు, ఉపాంత రైతులు వ్యవసాయోత్పాదితాన్ని పెంచడానికి వీలుకల్గుతుందని అభిప్రాయపడ్డారు.

పై అంశాల వల్ల ద్యోతకమయ్యేదేమంటే వ్యవసాయ రంగంలో ఉత్పత్తి పెంచడానికి సన్నకారు, ఉపాంత రైతులకు, వ్యవసాయ శ్రామికులకు నూతన ఉత్పాదకాలను అందించడానికి "సబ్సిడీ" అవసరాన్ని, ప్రాముఖ్యాన్ని తెలుస్తుంది. అయితే "సబ్సిడీ"లు అనేవి ఏ ఉద్దేశంతోనైతే, ఎవరి ప్రయోజనం దృష్ట్యా ఏర్పరచడమైందో వారికి అందలేదనే విషయాన్ని పరిశీలకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా అధిక పరిమాణంలో భూకమతాలున్న రైతులే, భూస్వాములే వీటి ద్వారా లబ్ధిపొందగలిగారని చెప్పవచ్చు. నూతన ఉత్పాదకాల వాడకానికి తగిన స్తోమత వీరికే ఉండడమేగాక అధికారులను లొంగదీసుకొని తప్పుడు సమాచారంతో రకరకాల అక్రమ మార్గాల ద్వారా ప్రభుత్వం నుంచి సబ్సిడీ సౌకర్యాలను పొంది ఇతోధికంగా లబ్ధిపొందారని చెప్పవచ్చు.

సన్నకారు, చిన్నకారు, ఉపాంత రైతులకు "సబ్సిడీ" పై అందించే ఎరువులు ఇతర ఉత్పాదకాలు తగిన సమయంలో అందుబాటులో ఉండవు. ఖరీఫ్ కాలానికి అవసరమై ఉన్నటువంటి ఎరువులు 'రబీ కాలానికి' కూడా అందించలేని పరిస్థితులు దేశంలో ఎన్నో ఉన్నాయని చెప్పవచ్చు. దీనివల్ల సన్నకారు రైతులు తిరిగి గ్రామీణ వడ్డీ వ్యాపారిని ఆశ్రయించవలసిన అవసరం ఏర్పడుతుంది. ఫలితంగా రైతు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నాడు.

అంతర్జాతీయ పోటీ మార్కెట్‌లో భారతదేశ వ్యవసాయోత్పత్తులకు మంచి డిమాండ్ ఉన్నదనడంలో సందేహం లేదు. అందువల్ల దేశ అవసరాలు, విదేశీమారక ద్రవ్యం సముపార్జనకు వ్యవసాయోత్పత్తిని పెంపొందించవలసిన ఆవశ్యకత ఎంతో ఉంది. కాబట్టి సంక్షేమ రాజ్య స్థాపన కలిగిన ప్రభుత్వం గ్రామీణ రైతాంగాన్ని ప్రోత్సహించే విధంగా "సబ్సిడీ"లు, తక్కువ వడ్డీరేటు ఎక్కువ వాయిదాలతో కూడిన ఋణ సౌకర్యాన్ని కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు.

## 22.4 ముగింపు

అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రణాళిక రూపకల్పన ద్వారా ఆదాయ, పొదుపు, పెట్టుబడులు నియంత్రితమవుతాయి. ఈ నియంత్రణలు ప్రత్యక్షంగాను మరియు పరోక్షంగా ఉంటాయి. అంతేకాకుండా, ఈ నియంత్రణలు వినియోగం, పెట్టుబడులు, ఉత్పత్తి, దిగుమతి, ఎగుమతులపై విధించడం గమనించవచ్చు. భారతదేశంలో స్వాతంత్ర్యానంతరము వివిధ దశలలో విధింపబడిన పరిమితులను తెలుసుకోవడంతో బాటు పాలనాపరమైన ధరలను కూడ అర్థం చేసుకోవచ్చును.

## 22.5 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. ఈ క్రింది ప్రశ్నలకు 40 పంక్తులకు మించకుండా జవాబులిమ్ము.**

1. నియంత్రణలు అనగా నేమి? వివిధ అంశాలపై విధించబడు నియంత్రణలను గురించి విశదీకరించుము.
2. పాలనాపరమైన ధరలు ఆర్థికాభివృద్ధిలో ఎంతవరకు ఉపయోగపడుతాయో వివరించుము.

BRAOU

**II.** ఈ క్రింది ప్రశ్నలకు 20 పంక్తులకు మించకుండా జవాబులిమ్ము.

1. సబ్సిడీ అనగా నేమి? భారతదేశంలో దీని అవసరాన్ని గురించి వ్రాయుము.

2. ప్రత్యక్ష మరియు పరోక్ష నియంత్రణలను గురించి విశదీకరించుము.

## 22.6 సంప్రదించు గ్రంథాలు


1. Gavin MC Crove : *The Economics of subsidising Agriculture*, George Allen and Unwin Ltd, London.
2. Sharma R.S. : The Case for Agricultural Subsidies, Agricultural Situation in India, Vo. 19. No.12, Dec. 1965.
3. Lal C. : "Subsidy to Identified Beneficierics in SFDA and MFAL area "*Financing Agriculture*, Vol. 7 Annual 1975.
4. Pratap Narayan : Marketing Fertilisers Affordable for Farmers - Subsidies and Alternatives, Fertiliser News, Vol. 32, No. 10, Oct. 1987.
5. Ashok Gulati : *"Effective Protection and subsidies in Indian Agriculture - case of wheat and Rice"* Indian Journal of Agri. Eco, Vol. 42, No. 4, Oct-Dec, 1987.
6. Sinha S.P. and Jagadish Prasad : *"Impact of Farm subsidies on productivity, Income and Employment in Bihar – A case study", Agricultureal situation in India* Vol. XXXVIII, No. 6, Sept. 1983.
7. Joshi P.K. and Agnihotri A.K. : *"Impact of subsidy on income and equity under land reclamation"*, IJAE Vol. XXXVIII, No. 3 July – Sept, 1982, p. 252.
8. Randol P. Barker and Yujiro Hayami : *"Price support v/s Input subsidy for self-sufficiency in developing countries"*, American Journal of Agri. Eco, Nov, 1976. p. 617.
9. M.L. Jhingan : *Indian Economy*
10. Misra & Puri : *Indian Economy*
11. I.C. Dhingra : *Indian Economy*
12. Reports of Govt. of India.



రచయిత

**ఆచార్య యన్. నారాయణ**


BRAOU

# భాగం - 23 : సమాంతర ఆర్థిక వ్యవస్థ- దాని పరిణామాలు

## (Parallel Economy & Its Implications)

**విషయక్రమం**


23.0 లక్ష్యాలు

23.1 పరిచయం

23.2 గుప్తధనం తాలుకు అంచనాలు

23.3 జాతీయ ప్రభుత్వ విత్త, విధాన సంస్థ అధ్యయనం

23.3.1 డా. సూరజ్ బి. గుప్తా అధ్యయనం - నల్లధనం తాలూకు అంచనా

23.4 ఆర్థిక, సామాజిక వ్యవస్థపై గుప్తధన ప్రభావం

23.5 నల్లధనాన్ని వెలికి తీయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు

23.6 ముగింపు

23.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

23.8 సంప్రదింపు గ్రంథాలు


BRAOU

## 23.0 లక్ష్యాలు

ఈ భాగంలో భారతదేశంలో నల్లధనం సమాంతరంగా పెరిగి ఆర్థిక వ్యవస్థ లక్ష్యాలకు భిన్న లక్ష్యాలను ఏర్పరుచుకొని ప్రభుత్వ చర్యలను విఫలం చేయడం జరుగుతున్నది. ఆదాయ అసమానతలను, రూపుమాపడం, పేదరిక నిర్మూలన, నిరుద్యోగ నిర్మూలన వంటి ఎన్నో మిగతా లక్ష్యాలు కూడ సాధించలేక పోవడానికి కారణం సమాంతరంగా పెరుగుతున్న నల్లధనమే భారతదేశంలో గుప్తధనం తాలూకు అంచనాలు, గుప్తధనం పెరగడానికి గల కారణాలు, ఆర్థిక సామాజిక వ్యవస్థ పై దీని ప్రభావం, ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఈ భాగంలోని ముఖ్య లక్ష్యాలు.

## 23.1 పరిచయం

ఏ దేశంలోనైనా నల్లధన రంగం ఆర్థికవ్యవస్థలో సమాంతరంగా (parallel) పెరిగి తన కార్యకలాపాలను కొనసాగించినప్పుడు ప్రణాళికలలో ఆ దేశ ప్రభుత్వం పెట్టుకొన్న లక్ష్యాలకు విరుద్ధంగా అది వ్యవహరించడంవల్ల ఆ ఆర్థిక వ్యవస్థ అనుకొన్న ఆర్థిక, సామాజిక ప్రయోజనాలు సాధించడం వీలుపడదు. నల్లధనం అనేది ఒక అనధికార వ్యవస్థ లేదా చట్టరహిత వ్యవస్థ. దీని చలామణి పెరిగితే ఇది చట్టబద్ధత గలిగిన ఆర్థిక వ్యవస్థకు సమాంతర వ్యవస్థగా రూపొంది ఆర్థిక వ్యవస్థ లక్ష్యాలకు భిన్న లక్ష్యాలను ఏర్పరచుకొని ప్రభుత్వ చర్యలను విఫలం చేయడంలో ప్రధాన పాత్ర వహిస్తుంది. ఉదాహరణకు మన ఆర్థిక వ్యవస్థ దీర్ఘకాలంలో సామ్యవాదరీతి సమాజ స్థాపన అనే ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ప్రయత్నం చేసినప్పుడు అందుకు భిన్నంగా నల్లధనరంగం చలామణి చేసే

స్వార్థపరశక్తులు ప్రయత్నం చేస్తాయి. ఇందువల్ల ఆదాయఅసమానతలను రూపుమాపడం, పేదరిక నిర్మూలన, నిరుద్యోగ నిర్మూలన వంటి ఎన్నో మిగతా లక్ష్యాలు కూడా ఆర్థిక వ్యవస్థ సాధించలేకపోవడం వల్ల ఆ సమాజం ఆర్థికవృద్ధి, సాంఘిక న్యాయం అనే రెండు లక్ష్యాలు కుంటుపడతాయి. కాబట్టి ఇటువంటి సమాంతర వ్యవస్థను నడిపే నల్లధనరంగాన్ని నియంత్రించి చట్టబద్ధ ఆర్థిక వ్యవస్థ నడవడికను పటిష్ఠపరచవలసిన అవసరం ఎంతైనా ఉంది.

రెండో ప్రపంచ యుద్ధకాలంలో మనదేశంలో ఈ నల్లధన రంగం యొక్క ఆవిర్భావం జరిగింది. యుద్ధకాలంలో కొన్ని అత్యవసర వస్తువుల కొరత తొలగించడానికి ప్రభుత్వం కంట్రోళ్ళను (controls) రేషనింగులను ప్రవేశపెట్టింది. ఇవి యుద్ధకాలం తర్వాత ముగియాలన్నప్పటికీ స్వాతంత్ర్యం తరువాత కూడా ఏదో కొంత మేరకు కొనసాగినాయి. ప్రణాళికాబద్ధమైన ఆర్థికవ్యవస్థను రూపొందించుకొని పెట్టుబడి మరియు ఉత్పత్తి పెంచడానికి ప్రయత్నాలు స్వాతంత్ర్యం తరువాత మొదలయ్యాయి. ప్రైవేటు, ప్రభుత్వ రంగాలు కలిసిన మిశ్రమ ఆర్థిక వ్యవస్థ ద్వారా ఆర్థికవృద్ధికి, సాంఘిక శ్రేయస్సు లక్ష్యాలుగా ఆర్థిక కార్యకలాపాలు కొనసాగాయి. రెండు రంగాలు కూడా పెట్టుబడి, ఉత్పత్తిని ప్రోత్సహించాయి.

స్వాతంత్ర్యం తరవాత ఆర్థిక కార్యకలాపాలు విస్తరించడంవల్ల, నల్లధనరంగం పెరుగుదల చాలా త్వరితగతిన జరిగిన ప్రభుత్వ విధానాల రూపకల్పనలో ప్రధాన పాత్ర నిర్వహించే స్థాయికి ఎదిగింది. దాని ప్రభావం ఉత్పత్తిని నిర్ణయించడమే కాక నల్లధనం ద్వారా అధికారం చెలాయించే ఒక పలుకుబడిగల వర్గాన్ని సృష్టించింది. కాబట్టి ఇది ఒక సమాంతర నల్ల ఆర్థిక వ్యవస్థను సృష్టించింది. ఈ గుప్తధనం అనుభవించే వాళ్లంతా ఒక పలుకుబడిగల ధనిక వర్గంగా ఏర్పడి ఆదాయ అసమానతలు, ఆస్తుల అసమానతలను పెంచి పోషించారు. నల్లధనం వినియోగించే వారంతా ఆడంబర వినియోగదారులే. దాని చలామణి పెరిగిన కొద్దీ మన ఆర్థిక వ్యవస్థ యొక్క రూపురేఖలు మారుతూ వచ్చి ఆర్థికవ్యవస్థపై ప్రభుత్వ అదుపు సన్నగిల్లింది. ఇటువంటి చరిత్ర గలిగిన గుప్తధన ప్రభావాన్ని సరిగా అవగాహన చేసుకోవాలంటే దానికి సంబంధించిన అంచనాలను విశ్లేషణ చేయాల్సిన అవసరం ఉంటుంది. వేర్వేరు కాలాలలో చేసిన కొన్ని అంచనాలు కింది విధంగా ఉన్నాయి.

## 23.2 గుప్తధనం తాలూకు అంచనాలు

భారతదేశంలో గుప్తధనాన్ని అంచనా వేయడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. స్థూలంగా ఈ అంచనాలు రెండు పద్ధతులను ఉపయోగించాయి. అవి :

I. ఆదాయపు పన్ను మినహాయింపు పరిధిపైబడిన వేతనేతర (Kaldor's Approach) ఆదాయాలను గుణించే కాల్డర్ పద్ధతి;

II. ద్రవ్య నిల్వ నిష్పత్తుల ఆధారంగా జరిగే ఆదాయ కార్యకలాపాల ద్వారా గుప్త ఆదాయాలను కనుక్కోవడం. దీనిని Edgar L. Feige's పద్ధతి అంటారు.

భారతదేశ పన్నుల సంస్కరణల సంఘం (Indian Tax Reforms Committee) ప్రత్యక్ష పన్నుల పరిశీలక సంఘం కాల్డర్ పద్ధతిని అవలంబించే నల్లధనాన్ని అంచనా వేశారు. D.K. Rangnekar (Editor, Times of India), O.P. Chopra లు కూడా స్వల్పతేడాతో కాల్డర్ పద్ధతి నవలంబించే అంచనా వేయడం జరిగింది. Feige's పద్ధతి ద్వారా పూనమ్ గుప్త (Poonam Gupta) సంజీవ్ గుప్త (Sanjeev Gupta) అంచనాలు వేశారు.

పై రెండు పద్ధతుల ననుసరించి వేసిన అంచనాలు, ఇంకొన్ని వేరే అంచనాలను కింది విధంగా నిర్వచించారు :

### భారతదేశంలో గుప్తధన అంచనాలు (రూ.లు కోట్లలో)

| సంవత్సరం | మార్కెట్ ధరలలో స్థూల జాతీయోత్పత్తి | కాల్డర్ | వాంచూ కమిటీ | రాంగ్నేకర్ | వోహ్రా | పూనమ్ గుప్తా సంజీవ్ గుప్తా | NIPFP | సూరజ్ బి. గుప్తా |
|---|---|---|---|---|---|---|---|---|
| 1953–54 | 9993 | 600 (6+) | - | - | - | - | - | - |
| 1960–61 | 14946 | - | - | - | 916 (6.1) | - | - | - |
| 1961–62 | 15879 | - | 700 (4.4) | 1150 (7.2) | 716 (4.5) | - | - | - |
| 1962–63 | 16991 | - | - | - | 837 (4.9) | - | - | - |
| 1963–64 | 19544 | - | - | - | 1452 (7.4) | - | - | - |
| 1964–65 | 22897 | - | - | - | 1564 (6.8) | - | - | - |
| 1965–66 | 23948 | - | 1000 (4.2) | 2350 (8.8) | 1439 (6.4) | - | - | - |
| 1966–67 | 27461 | - | - | - | 1685 (6.1) | - | - | - |
| 1967–68 | 32036 | - | - | - | 1816 (5.7) | 3034 (9.5) | - | - |
| 1968–69 | 33024 | - | 1400 (4.2) | 2833 (8.6) | 1318 (4.0) | 4505 (13.4) | - | - |
| 1969–70 | 36580 | - | - | 3080 (8.4) | 2714 (7.4) | 5459 (14.9) | - | - |
| 1970–71 | 40177 | - | - | - | 2062 (5.1) | 8900 (22.2) | - | - |
| 1971–72 | 43266 | - | - | - | 1392 (3.2) | 12355 (28.6) | - | - |
| 1972–73 | 47750 | - | - | - | 1795 (3.8) | 15195 (31.8) | - | - |
| 1973–74 | 58863 | - | - | - | 4757 (8.1) | 15895 (27.0) | - | - |
| 1974–75 | 69755 | - | - | - | 8611 (12.3) | 14518 (20.8) | – | - |
| 19775–76 | 72698 | - | - | - | 7292 (10.0) | 18458 (25.4) | 9958 to 11870 (15 to 18) | - |
| 1976–77 | 76937 | - | - | - | 8098 (10.5) | 30015 (39.0) | - | - |
| 1977–78 | 86860 | - | - | - | - | 34335 (39.5) | - | - |
| 1978–79 | 96080 | - | - | - | - | 46867 (48.8) | - | - |
| 1980–81 | 122226 | - | - | - | - | - | 20362 to 23678 (18 to 21) | 50977 (41.7) |
| 1983–84 | 185991 | - | - | - | - | - | 31,584 to 36784 (18 to 21) | 85,208 (45.8) |
| 1987–88 | 294408 | - | - | - | - | - | | 149297 (51.7) |

Note : Figures in brackets indicate black income as percentage of GNP at price in the respective year.

BRAOU

పై పట్టిక ద్వారా మన దేశంలో 1980-81 నుంచి 1987-88 మధ్య నల్లధన పరిమాణం దాదాపు 51 వేల కోట్ల నుంచి 1,49,297 కోట్లకు పెరిగింది. సంవత్సర సగటు పెరుగుదల రేటు ఈ కాలంలో 16.54 శాతంగా ఉంది. స్థూల జాతీయోత్పత్తిలో గుప్తధనం యొక్క శాతం 41.7 నుంచి 50.7 శాతానికి 1980-81, 1987-88 మధ్య పెరిగింది. ఇది గణనీయమైన పెరుగుదల. మన దేశంలో మొదటి 100 శాతం ధనిక వర్గం గుప్తధనాన్ని పెంచి పోషించింది. ఈ కుటుంబాలలో సగటున గుప్తధనం పరిమాణం రూ॥లు 36,900ల నుంచి రూ॥లు 54,093లకు 1980-81, 1987-88 మధ్య పెరిగిందని గుప్తాగారి అభిప్రాయం. సగటున ప్రతి ధనిక కుటుంబ గుప్తధన పెరుగుదల రేటు 46.5 శాతంగా ఉంది.

పై అంచనాలన్నీ గుప్త ధన పరిమాణాన్ని, మన స్థూల జాతీయోత్పత్తిలో దాని భాగాన్ని తెలియచేశాయి. అంచనాలలో వైవిధ్యం ఉన్నప్పటికీ గుప్తధనం పరిమాణం చాలా ఆందోళనకరంగా పెరుగుతూ వచ్చిందనే వాస్తవాలను తెలుపాయి. ఏ రకమైన అదుపు చర్యలు లేకుంటే ఈ ధనం వాస్తవంగా సమాంతర ప్రభుత్వాలను నడుపుతాయనడంలో సందేహం లేదు.

## 23.4 ఆర్థిక, సామాజిక వ్యవస్థపై గుప్త ధన ప్రభావం

గుప్తధనం ఆవిర్భావం, చలామణి కాలక్రమంలో దాని పెరుగుదల ఎన్నో విధాలుగా భారత ఆర్థిక వ్యవస్థపై దుష్పరిణామాలను కలుగజేస్తుంది. కాబట్టి దాని ప్రభావం గురించి విశ్లేషణ చేయడం చాలా అవసరం.

I. గుప్తధనం యొక్క ప్రత్యక్ష ప్రభావం ప్రభుత్వ ఖజానాపై సూటిగా పడుతుంది. నల్లధనం వృద్ధి పన్ను ఎగవేత వల్ల జరిగితే ప్రభుత్వ పన్నుల రాబడి తగ్గుతుంది. దీనిని పూడ్చడానికి ప్రభుత్వం ఎక్కువ పన్నులు విధించవలసివస్తుంది. ఇందువల్లనే భారతదేశంలో తిరోగామి పన్ను పద్ధతి (Regressive tax Structure) వృద్ధి చెందిందని చాలామంది అభిప్రాయం. నల్లధనం, పన్ను ఎగవేత రెండూ ఒకదానిపై ఒకటి పెనవేసుకొని ఉంటాయి. ఇవి రెండూ కలిసి నీతిమంతమైన పన్ను చెల్లింపుదారునిపై భారమవుతాయి. ఆదాయం, ఆస్తుల అసమానతలకు దారి తీస్తాయి. పన్ను ఎగవేతదార్లు మాత్రం ఆడంబర వినియోగం పెంచుకోవడానికి నల్లధనం దోహదపడుతుంది. డి.కె. రాంగ్నేకర్ (D.K. Rangnekar) ప్రకారం పన్ను చెల్లింపుదారుల ఆదాయాలు పడిపోతుంటే, ఎగవేతదార్ల ఆదాయాలు, ఆడంబర వినియోగాలు పెరిగి ఆస్తులు, ఆదాయ అసమానతలు వృద్ధి చెందడానికి దారితీస్తున్నాయి.

II. వ్యాపారస్తులు పెట్టుబడిదార్లు పన్ను ఎగవేసిన గుప్తధనంతో విలాస వస్తువులపై వినియోగాన్ని హెచ్చిస్తారు. దీని ప్రదర్శన ప్రభావం (Demonstration Effect) సమాజంలోని అన్ని వర్గాల ప్రజలపై ఉంటుంది. అత్యవసర వస్తువుల స్థానంలో విలాసవస్తువుల ఉత్పత్తి పెరిగి అల్పాదాయ వర్గాల వస్తువులకు కొరత ఏర్పడుతుంది. దీని పర్యవసానంగా అత్యవసర వస్తువుల ధరలు పెరిగి అల్పాదాయాల వారి వాస్తవ ఆదాయాలు పడిపోతాయి. ప్రణాళికలలో మనం ఉద్దేశించిన లక్ష్యాలకు ఆర్థిక వ్యవస్థలో జరిగే ఉత్పత్తి కార్యకలాపాలకు మధ్య సంబంధం లేకుండా పోతుంది.

III. గుప్తధనం చలామణి చాలా ఖరీదైన వజ్రాలు (రాళ్లు), బంగారు నగలు మొదలైన అనుత్పాదక వస్తువులపై పెట్టుబడికి దోహదం చేసి ఉత్పాదకరంగంలో పెట్టుబడిని కుంటుపరుస్తుంది. ఆర్థిక కార్యకలాపాలలో ద్రవ్య చలామణి తగ్గుతుంది. ఉత్పత్తి పెరుగుదల నిరోధిస్తుంది.

IV. గుప్తధనం వల్ల ఇంటి ఆస్తులు పెంచుకోవడం, విలాసవంతమైన ఇళ్లు కట్టుకోవడం మొదలైనవి ప్రోత్సహించబడతాయి. ఆస్తులను కృత్రిమంగా విలువ తగ్గించి రిజిస్ట్రేషనులు జరుగుతాయి. దీనివల్ల చాలా

B R A O U

నల్లధనాన్ని వెలికితీసి వాడుకోవచ్చు. నల్లధనం పెరుగుదల వల్ల భూముల, ఇళ్ల ధరలు బాగా పెరుగుతున్నాయి. దేశ శ్రేయస్సు దృష్ట్యా చూస్తే మన ఆర్థిక వ్యవస్థకు ఇది ఒక పెద్ద గొడ్డలి పెట్టు.

V. సాధారణంగా నల్లధనం కొంత డబ్బు రూపంలో ఉంటుంది కాబట్టి ఇది ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యత్వాన్ని పెంచుతుంది. దీనిని నల్ల ద్రవ్యత్వం (Black Liquidity) ను పెంచడంవల్ల నల్ల బజారు వృద్ధి చెందుతుంది. దీని పర్యవసానంగా ప్రభుత్వం ఎప్పుడైనా పరపతి నియంత్రణను (Credit control) అమలు పరచితే దాని ప్రభావం ద్రవ్యత్వాన్ని తగ్గించడంలో ఏమాత్రమూ ఉండదు. ప్రభుత్వ నియంత్రణ ఆర్థిక వ్యవస్థపై లేకపోవడం వల్ల ధరలు అదుపు తప్పి ద్రవ్యోల్బణంకు దారితీస్తుంది. అనధికార గుప్త ఆర్థిక వ్యవస్థ అధికార ప్రభుత్వానికి పోటీగా చలామణి అవుతుంది.

VI. గుప్తధనం మన దేశ ద్రవ్యవనరులను విదేశాలకు తరలించడంలో సహాయపడుతుంది. ఎగుమతి వస్తువుల విలువ తగ్గించడం, దిగుమతి వస్తువుల విలువపెంచడం వంటి చెడు కార్యకలాపాలు నల్ల ధనం ముసుగులో చలామణి అవుతాయి. ఒక ప్రఖ్యాత అంతర్జాతీయ అధ్యయనం ప్రకారం 1975 నుంచి 1983 మధ్య 120 బిలియన్ డాలర్ల గుప్త ఆదాయం వెనుక బడిన దేశాలనుంచి అభివృద్ధి చెందిన దేశాలలోకి వివిధ ఆస్తుల రూపంలోకి తరలించడం జరిగింది. ఇది వెనకబడిన ఆర్థిక వ్యవస్థల అభివృద్ధికి ఒక ప్రత్యేక నిరోధక శక్తిగా పనిచేస్తుంది.

VII. గుప్త ధనం పోగుచేసే వారు దానిని రక్షించుకోవడానికి గూండాలను, దళారీలను పోషించి దేశ రక్షణకు భంగం కలిగించే కార్యకలాపాలు కొనసాగిస్తారు. ఆర్థిక వ్యవస్థలో క్రమశిక్షణ క్షీణిస్తుంది.

VIII. గుప్తధనం మన రాజకీయ వ్యవస్థను కూడా పూర్తిగా లంచగొండి వ్యవస్థగా మార్చి వేసింది. ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ నాయకులు వీరివద్ద నుంచి విరాళాలను వసూలు చేయడంవల్ల ప్రభుత్వమంటే ప్రజలలో భయం సన్నగిల్లుతోంది. లంచగొండిరాజకీయ వ్యవస్థ రాజ్యం ఏలినప్పుడు సమాజ శ్రేయస్సు ముఖ్యంగా సాంఘిక న్యాయానికి తావులేకుండా పోతుంది.

పై విశ్లేషణ వల్ల గుప్తధనం చలామణి ఆర్థిక వ్యవస్థకు ఒక క్యాన్సరువ్యాధి వంటిదని దానిని ఆదిలోనే తుంచి వేయకుంటే అది పెద్ద వృక్షమై ఆర్థిక వ్యవస్థను కూకటివేళ్లతో పెకలించే ప్రమాదముంటుంది. కాబట్టి గుప్తధన ప్రభావవల్ల ఏర్పడే సామాజిక ఆర్థిక దుష్పరిణామాల గురించి ప్రజలు, ప్రభుత్వం జాగరూకతతో తెలుసుకొని దానిని నియంత్రించడానికి తగిన చర్యలు తీసుకోవాల్సి అవసరం ఎంతైనా ఉన్నదని మనమంతా గమనించాలి.

**నల్లడబ్బు పెరుగుదలకు తోడ్పడిన కారకాలు**

నల్లధనం పెరగడానికి చాలా కారణాలు దోహదపడ్డాయి. వాటి విశ్లేషణ వల్ల మనకు నల్లధనం పుట్టుక, పెరుగుదల వ్యాప్తి గురించిన అవగాహన ఏర్పడుతుంది. కొన్ని ముఖ్యమైన దోహదకాలను క్రింద ఇవ్వడం జరిగింది.

I. సాధారణంగా వ్యక్తులంతా తమవద్ద ఉన్న డబ్బుపై చట్టబద్ధమైన రాబడికంటె ఎక్కువ రావాలని ఆకాంక్షిస్తున్నారు. మనదేశంలో చాలా కాలంవరకు ఆదాయంపన్ను రేటు చాలా పెచ్చుగా ఉండేది. ఇంతే దాదాపుగా అత్యధిక స్థాయిలో 97.5గా ఉండేది. దానివల్ల చాలామంది ప్రభుత్వ విత్త నిపుణులు మనది ప్రపంచంలో కెల్లా ఎక్కువ పన్ను విధించే దేశమన్నారు. వాంచూ కమిటీ (Wanchoo Committee) వారుకూడా ఆదాయపు పన్ను గరిష్ఠంగా 75 శాతాన్ని మించి ఉండరాదన్నారు. దానితో సామ్యవాద భావాలు గలవారు మాత్రం ఏకీభవించరు. ఆచార్య కె. యన్. కాబ్రా గారు (Prof. K. N. Kabra) మనదేశ వివిధ ఆదాయ స్థాయులలో పన్ను ఎగవేతల గురించి విశ్లేషణ చేశారు. కింది పట్టిక ద్వారా వివరాలను తెలుసుకోవచ్చు.



BRAOU

## పన్ను ఎగవేతకు సంబంధించిన అంచనాలు
### (కార్పొరేటు రంగం మినహా)

(కోట్ల రూ॥ లలో )

| | సంవత్సరం | సంభావ్య పన్ను ఆదాయం | వాస్తవ పన్ను ఆదాయం | ఎగవేసిన పన్ను ఆదాయం | రాబడిలో ఎగవేత రాబడి శాతం |
|---|---|---|---|---|---|
| 1. | 1971-72 | 2427 | 537 | 1890 | 77.9 |
| 2. | 1972-73 | 2524 | 630 | 1894 | 75.0 |
| 3. | 1974-75 | 3850 | 874 | 2976 | 77.3 |
| 4. | 1975-76 | 4313 | 1214 | 3099 | 71.9 |
| 5. | 1976-77 | 4915 | 1194 | 3721 | 75.7 |
| 6. | 1977-78 | 5470 | 1002 | 4460 | 81.7 |
| 7. | 1978-79 | 6562 | 1177 | 5305 | 82.1 |

Source : K.N. Kabra, The Black Ecomony of India Problems and Policies, P. 107.

పై పట్టిక ననుసరించి పన్ను ఎగవేత 80 శాతం పైగా ఉన్నట్లు తెలుస్తుంది. ఈ ఎగవేసినపన్ను ఆదాయమంతా నల్లధనమవుతుంది. దీనిని తిరిగి ఎక్కువ రాబడిగల చట్టబద్ధంకాని కార్యకలాపాలలోనే పెడతారు. ఇది దృష్టిలో ఉంచుకొనే భారత ప్రభుత్వం గరిష్ఠ పన్ను స్థాయిని చాలా తగ్గించింది. ప్రస్తుతం గరిష్ఠ పన్ను స్థాయి కేవలం 40 శాతం ఉంది. పన్ను రేటు తగ్గితే పన్ను ఎగవేత తగ్గుతుందని చాలా మంది ఆర్థిక నిపుణుల అభిప్రాయం.

II. కొంతమంది అభిప్రాయంలో నియంత్రణలు పర్మిట్లు(Permits) లైసెన్సులు మొదలైనవి ఆర్థిక వ్యవస్థలో ఎక్కువ ప్రవేశ పెడితే నల్లధనం ఎక్కువ చలామణిలోకి రావడం వృద్ధికావడం జరుగుతుంది. ఇది లంచాలకు దారితీసి నల్లధనాన్ని ప్రోత్సహిస్తుంది. నియంత్రణలు (Controls) సబ్సిడీలు (Subsidies)పైన నియమించిన డగ్లీ కమిటీ (Dagli Committee) ప్రకారం "ధరలు పంపిణీ పై అదుపులు గతంలో ఎప్పుడు నల్లధనం అభివృద్ధికి దారితీశాయి.

III. రాజకీయ పార్టీలకు కావలసిన ముఖ్యంగా ఓట్లకోసం చేసే ఖర్చంతా నల్లధనం గల పెద్ద పెద్ద వ్యాపారస్తులదే నని చెప్పవచ్చు. ఈ రకంగా ఎన్నికలపై ఖర్చుచేసి గెలిచిన పార్టీ నాయకుల ద్వారా తమకు అనుకూలమైన వ్యాపార విధానాలను వ్యాపారస్తులు రాజకీయ నాయకులు రూపొందించేట్లు చేసి లాభపడటం మనదేశంలో పరిపాటే. రాజకీయ అనిశ్చితత్వం దేశంలో ఈమధ్య కాలంలో ఎక్కువచోటు చేసుకొంటున్నాయి. ఇటువంటి రాజకీయ వ్యవస్థకు నల్లధనాన్ని అదుపులో పెట్టాలనే చిత్తశుద్ధి ఉండదు. కాబట్టి నల్లధనం చలామణి జరుగుతుంది. అందువల్ల రాజకీయ పార్టీల డొనేషన్లకు వ్యాపారస్తులు మరియు పారిశ్రామిక వేత్తల నల్లధనం మధ్య ఉండే సంబంధాన్ని పెంచడానికి ప్రయత్నం చేయాలి.

IV. పన్ను చట్టాలను ముఖ్యంగా సేల్స్‌టాక్సు, ఎక్సైజు సుంకాలు, స్టాంపుడ్యూటీలు మొదలయినవి సరిగా అమలు చేయకపోవడంవల్ల కూడా నల్లధనం చలామణి అవుతోంది. ఇవి సక్రమంగా అమలు కాకపోవడానికి కారణం లంచగొండితనమే. ఈ పన్నుల ఎగవేత హోల్‌సేల్ దగ్గర నుంచి రిటేలర్ వరకు పాకి నల్లధనం వృద్ధి అవుతోంది. పెద్ద పారిశ్రామిక వేత్తలపై ప్రభుత్వం చాలా మెతక వైఖరి అవలంభించడం వల్ల పన్ను రాబడితగ్గుతోంది. ఆర్థిక మంత్రిత్వశాఖ ఆధారం ప్రకారం ఫిబ్రవరి 28, 1990 నాటికి దాదాపు 224 కోట్లు రూపాయల పన్ను రూపంలో ఆదాయం 20 గుత్తాధిపత్య సంస్థల నుంచి రావలసినది పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తున్నది. ఇందులో మోది (Modis) సింఘానియా, టాటా, బిర్లా, మఫత్‌లాల్, శ్రీరాం, థాపర్ వంటి పెద్ద పెద్ద సంస్థలున్నాయి.

BRAOU

V. ప్రభుత్వ రంగ సంస్థలలో కూడా నల్లధనంచాలా ఉంది. మంత్రులు, ప్రభుత్వాధికారులు, పెద్ద పెద్ద ప్రాజెక్టులకు సంబంధించిన కాంట్రాక్టర్ల మధ్య ఉండే సంబంధాలు నల్లధనం వృద్ధిని ప్రేరేపిస్తున్నాయి. మనం తరచుగా దిన పత్రికలలో టెండర్లలో జరిగే అవకతవకల గురించి చదువుతుంటాం రాజకీయ అస్థిరత్వం ఉండే దేశం ఏమంత్రి వర్గం ఎప్పుడు పోతుందో తెలియదు. అందుకే పదువులు ఉన్నప్పుడే రాజకీయ నాయకులు జాగ్రత్తపడి నల్లధనాన్ని ప్రభుత్వం రంగం నుంచి ప్రోగుచేసుకోంటుంటారు. ప్రభుత్వ రంగాలలో జరిగే అక్రమాలను (Scandals) గురించి మనం చదువుతుంటాం. ఒక్కొక్క అక్రమం వెనుక కొన్ని కోట్ల రూపాయల నల్లధనం వృద్ధి అవుతుంది.

ప్రభుత్వం రూపొందించే చట్టాలలోని లొసుగులను ఆధారం చేసుకొని వ్యాపారస్తులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు అందరూ కూడా నల్లధనం అభివృద్ధికి దోహదం చేస్తున్నారు. అందువల్లనే నల్లధనం ఎప్పుడూ సమాంతర ప్రభుత్వం నడుపుతుంది.

## 23.5 నల్లధనం వెలికి తీయడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలు

స్వాతంత్ర్యం వచ్చినతరవాత మన ప్రభుత్వం నల్లధనం చలామణివల్ల కలిగే దుష్పరిణామాలను గమనించి ఎన్నో రకాల చర్యలను కాలానుగుణంగా చేపట్టడం జరిగింది. అందులో కొన్ని ప్రధాన చర్యలను గురించి ఇక్కడ చర్చించడం జరిగింది.

పన్ను ఎగవేతలను అరికట్టడానికి సూచనలను సలహాలను ఇవ్వడానికి పన్నుల పరిశీలక సంఘం Taxation Enquiry Commission) ప్రత్యక్షపన్నుల పాలన పరిశీలక సంఘం (Direct Taxes Enquiry Committee) పాలనా సంస్కరణల సంఘం. (Administrative Reforms Commission) వంటి ఎన్నో సంఘాలను ప్రభుత్వం నియమించింది. ఈ సంఘాలు ప్రభుత్వానికి సూచనలు ఇచ్చినప్పటికీ ఆ సూచనలను చిత్తశుద్ధితో అమలుజరపకపోవడంవల్ల అవి నీటిపై రాతలుగానే మిగిలాయి. ఒక్కోసారి చాలా నీతిమంతమైన అధికారులను పన్ను ఎగవేత దారులను పట్టుకొన్నేప్పుడు రాజకీయ నాయకులు ఉద్యోగస్తులనే అవమానపరచి పన్ను ఎగవేత దారులపై ఉదారంగా ప్రవర్తించడం చాలా మార్లు జరిగింది. కాబట్టి పన్ను చట్టాలను సమర్ధవంతంగా అమలుపరిచి నల్లధన నిల్వలను అరికట్టాలంటే రాజకీయ చిత్తశుద్ధి అవసరం.

BRAOU

II. ద్రవ్య చలామణిని అరికట్టడం (Demonetisation) ద్వారా నల్లధనం వెలికితీయవచ్చని చాలామంది ఆర్థిక వేత్తలు రాజకీయ నాయకులు భావిస్తారు. 1946లో ఒకసారి డీమానిటైజేషన్ (Demonetisation) జరిగినప్పటికీ అది చాలా కొద్ది మేరకే జరగడంవల్ల అనుకొన్న ఫలితాల నివ్వలేదు. 1978లో రెండో సారి రూ॥లు వెయ్యి, రూ॥కోట్లు ఇందులో రూ॥ లులో 70 కోట్లు బ్యాంకులు, ప్రభుత్వ ఖజానాలలోనే ఉండేవి. కేవలం 55 కోట్ల రూ॥లు మాత్రమే నల్లధనం వెలికితీయడం జరిగింది. దీనివల్ల పెద్ద ప్రభావం అగుపించలేదు. నల్లధనం కేవలం డబ్బు రూపంలోనే కాకుండా బంగారం, ఇళ్ళు, ఇళ్లస్థలాలు, అనేక రీతులలో ఉంటుంది కాబట్టి కేవలం డీమానిటైజేషన్ ((Demonetisation)) వల్ల నలధనాన్ని అరికట్టలేం.

(III. స్వచ్ఛందంగా నల్లధనాన్ని ప్రకటిస్తే ఎటువంటి శిక్ష విధించమని కూడా ప్రభుత్వం ఎన్నో మార్లు ప్రకటించింది. ప్రథమంగా 1951లో ఒకసారి స్వచ్ఛంద ప్రకటన పథకాన్ని (Voluntary Disclosure Scheme) ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దానివల్ల కేవలం 71 కోట్ల రూ॥లు మాత్రమే వెలికి వచ్చాయి. 1965 సం॥ లో రెండో సారి 60:40 నిష్పత్తిలో స్వచ్ఛందప్రకటన ప్రథకాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ప్రకటించిన నల్లధనంలో కేవలం

60 శాతానికి మాత్రమే పన్ను విధించి మిగతాది వదలివేయడం జరిగింది. కేవలం రూ॥ లు 31 కోట్లు మాత్రమే ఇందువల్ల వెలికి వచ్చాయి. 1968 సంవత్సరం వరకు మొత్తం రూ॥ లు 519 కోట్లు మాత్రమే వెలికి తీయడం సాధ్యమయింది కాబట్టి ప్రత్యక్షపన్నుల పరిశీలక సంఘంవారు దీనిని వ్యతిరేకించారు. అంతే కాకుండ నల్లధన యజమానులు ప్రతి సారి కొంత నల్లధనాన్ని చట్టబద్ధ ద్రవ్యంగా మార్చుకోవడానికి అవకాశం కల్పించింది. 1975లో ప్రభుత్వం మరొకసారి నల్లధనం, ఆస్తికి సంబంధించిన పథకాన్ని ప్రవేశ పెట్టింది (voluntary discosure scheme of income and wealth). అప్పుడు అత్యవసర పరిస్థితి ఉన్నందువల్ల ప్రజలు భయపడి చాలా వరకు తమ వద్ద ఉన్న నల్లధనాన్ని ప్రకటించారు. దాదాపు రూ॥ లు 1578 కోట్ల విలువ కలిగిన నల్లధనం ఆస్తుల వెలికి వచ్చాయి. కాని తరవాత వచ్చిన ప్రభుత్వాలు దీనిని పెద్దగా పట్టించుకోలేదు.

IV. నల్లధనాన్ని ఉత్పాదక రంగాలలోకి మళ్లించడానికి 1981లో భారత ప్రభుత్వం ప్రత్యేక బాండ్ల పథకాన్ని Special Bearer Bonds Scheme) ప్రవేశ పెట్టింది. ఈ ప్రత్యేక బాండులు రూ॥ లు 10,000ల ముఖ విలువ కలిగి 10 సం॥ ల తరువాత తిరిగి చెల్లించే విధంగా జారీ చేశారు. ఈ బాండ్లను తీసుకొనే వారికి 12,000 రూ॥ లు ఫలాన కాలంతరువాత చెల్లించడం జరుగుతుంది. వీరిని కొనుగోలు చేసే వారిని ఎటువంటి ప్రశ్నలకు గురి చేయడం జరగదు. 1982 - 83 బడ్జెట్ ప్రకారం ప్రత్యేక బాండ్లవల్ల రూ॥ లు 875 కోట్లు ప్రభుత్వానికి సమకూరింది. దీనివల్ల కూడా పెద్దగా ఫలితం సమకూరలేదు.

పై చర్యలన్నీ సమగ్రమైనవి కాకపోవడం వల్ల నల్లధనాన్ని వెలిక తీయడంలో ప్రభుత్వం విఫల మైనదనే వాదన బయలుదేరింది.

పైన వివరించిన చర్యలన్నీ నల్లధనాన్ని అరికట్టడానికి భారత దేశం లాంటి మిశ్రమ ఆర్థిక వ్యవస్థలలో సరిఅయినవనే చెప్పవచ్చు. మనది ప్రజాస్వామ్యం కాబట్టి మనమవలంబించే చర్యలు కూడా ప్రజలకు సమ్మతంగా ఉండాలి అలా లేనప్పుడు ప్రజలు సహకరించకపోవడంవల్ల ప్రభుత్వ చర్యలు విఫలమవుతాయి. ప్రభుత్వ చర్యలవల్ల ఆశించిన ఫలితాలు సమకూరవలెనంటే నిబద్ధత (Committment) సమర్థవంతమైన ఉద్యోగిస్వామం, రాజకీయ వ్యవస్థ అవసరం. ఇవి లోపించినప్పుడు ఎంతమంచి చర్యలను ప్రభుత్వం చేపట్టినప్పటికీ అవి నీటిగారిపోయే ప్రమాదముంటుంది. అందులో నల్లధనం కలిగిన వారు రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత-వర్గాలకు చెంది చాలా పలుకుబడి (influence) కలిగిన వ్యక్తులు కాబట్టి అటువంటి వారికి సంబంధించిన వ్యతిరేక చర్యలు తీసుకొనే ప్రభుత్వాలు చాలా నిబద్ధత కలిగినవి, నైతిక శుద్ధి కలిగినవి అంటూ ఉండాలి. ప్రజలే శంకించే మంత్రులు, ఉద్యోగి స్వామ్యం, రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు నడిపితే నల్లధనం వెలికితీత చర్యలు కంటితుడుపులు గానే మిగిలి ప్రజల నమ్మకాలు సడలే ప్రమాదముంది.

BRAOU

## 23.6 ముగింపు

భారతదేశంలో రెండో ప్రపంచ యుద్ధకాలంలో ఈ నల్లధన యుగం యొక్క ఆవిర్భావం జరిగింది. తదుపరిప్రభుత్వం కంట్రోళ్ళను, రేషనింగ్‌లను ప్రవేశపెట్టడం జరిగింది. స్వాతంత్ర్యము తదుపరి ఆర్థిక కార్యకలాపాలు విస్తరించడం వల్ల, నల్లధన రంగం పెరుగుదల కూడ త్వరితగతిన జరిగినది. ఈ నల్లధనం పెరుగుదలను జాతీయ ప్రభుత్వ విత్త విధాన సంస్థ, డా॥ సూరజ్ గుప్త అంచనా వేయడం గమనించవచ్చు. ఈ నల్లధన పెరుగుదల యొక్క ప్రభావం ఆర్థిక కార్యకలాపాలపై ప్రత్యక్ష, మరియు పరోక్ష ప్రభావాలను తెలియ పరచడమైనది. దీనిని రూపుమాపడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యల వలన దీనిని కొంతవరకు అరికట్టవచ్చునని తెలియపరచడం జరిగింది.

## 23.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. ఈ క్రింది ప్రశ్నలకు 40 పంక్తులలో జవాబులు వ్రాయుము.**

1. నల్లధన మనగానేమి? భారతదేశంలో వివిధ గుప్తధనం అంచనాలను వివరముగా తెలుపుము.

2. భారతదేశంలో గుప్తధనం పెరగడానికి గల కారణాలను, ప్రభుత్వ చర్యలను గురించి వివరంగా వ్రాయుము.

**II. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 20 పంక్తులలో జవాబులిమ్ము.**

1. ఆర్థిక సామాజిక వ్యవస్థపై గుప్తధనం యొక్క ప్రభావాన్ని విశదీకరించుము.

2. నల్లధనం వెలికి తీయడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలను గురించి వ్రాయుము.

## 23.8 సంప్రదించు గ్రంథాలు


1. K.N. Kabra, *The Black Economy of India, problems and policies,* 1982, New Delhi.
2. K. Sundaram & V. Pandit, *"On Black Money" Indian Economic Review,* Vol IX, No. 2 October 1976.
3. O.P. Chopra, *"Unaccounted income Some Estimates"* Economic and Political Weekly Vol. XVII, No.s 17, and 18, April 24 to May 31st, 1982.
4. Amaresh Bagchi, *"Inflation and personal Income Tax"* - A Note, Economic and Political Weekly, Vol. XVII, Nos, 17 and 18, April - May, 1982
5. Poonam Gupta and Sanjeev Gupta, *"Estimates of the unreported Economy in India* Econimic and Political Weekly, Vol. XVII, No. 3 Jan. 16, 1982.
6. Govt. of India, Ministry of Finance, *Direct Taxes Enquiry committee Final Report,* 1971 New Delhi.
7. Amit Bhaduri *"Menauce of Black Money - A Feasible Remedy"*, Times of India, August 12, 1981.
8. *National Institute of Public Finance and policy Aspects of the Black Economy in India,* New Delhi.
9. Ruddar Dutt, *Parallel Economy in India Keynote paper presented at 65th Annual conference of the Indian Economic Association,* December 28-30.1982.
10. Ruddar Dutt & K.P.M. Sundaran, *Indiam Economy,* 1995 Edition, New Delhi.
11. Prem Shankar Jha, *"Black Money and Crime"* Times of India, December 7, 1981.
12. N. Kaldar, *Indian Tax Reform, Dept. of Econimic Affairs, Ministry of Finance,* Govt. of India, 1956, New Delhi.
13. Govt. of India, *Ministry of Finace, Report of the Committee on Controls and Subsidies,* May 1979.
14. Suraj. B Gupt, Black Income in India 1992.


BRAOU


రచయిత

ఆచార్య. యస్. లింగమూర్తి

# భాగం-24 : భారత ఆర్థిక, ప్రణాళికా విధానాలలో సంభవించిన పరిణామాలు: సరళీకరణ, ప్రయివేటీకరణ

విషయక్రమం


24.0 లక్ష్యాలు

24.1 పరిచయం

24.2 సరళీకృత ఆర్థిక విధానాలు

24.2.1 పారిశ్రామిక విధానం

24.2.2 ఇతర విధానాలు

24.3 పెట్టుబడి ఉపసంహరణ

24.4 ప్రయివేటీకరణ విధానాలు

24.4.1 పారిశ్రామిక రంగంపై ప్రయివేటీకరణ ప్రభావం

24.4.2 ఇతర రంగాలపై ప్రయివేటీకరణ ప్రభావం

24.5 విదేశీ మూలధనం, పెట్టుబడుల పట్ల మారిన దృక్పథం

24.6 మారిన ప్రణాళికా విధానం పాత్ర

24.7 సూచీ ప్రణాళికా విధానం

24.8 ముగింపు

24.9 నమూనా పరీక్షా ప్రశ్నలు

24.10 సంప్రదింపు గ్రంథాలు

24.11 పదకోశం


B R A O U

## 24.0 లక్ష్యాలు

ఈ అధ్యాయంలో ముఖ్యంగా 1970 దశాబ్దం మధ్య భాగం నుంచి భారత మిశ్రమ ఆర్థిక ప్రణాళికా విధానంలో క్రమంగా చోటు చేసుకున్న మౌలిక పరిణామాలు వివరించడం జరుగుతుంది. 1970 దశాబ్దంలో మొదట ప్రవేశపెట్టిన సరళీకరణ ప్రక్రియ 1980 దశాబ్దంలో ఏ విధంగా విస్తృతమైంది, అదే విధానాలు 1990 దశాబ్దం ప్రారంభంలో నూతన ఆర్థిక సంస్కరణల రూపంలో మరింత వేగవంతం చేయడమైంది విపులముగా చర్చించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో మారిన ప్రణాళికా విధానం పాత్రను వివరిస్తూ ప్రస్తుతం భారతదేశం అనుసరిస్తున్న సూచీ ప్రణాళికా విధాన స్వరూప స్వభావాలను విపులీకరించడం జరుగుతుంది.

ఈ భాగం చదివిన తరవాత మీరు కింది భావనలను విపులంగా అవగాహన చేసుకోగలుగుతారు.

- సరళీకరణ విధానాలు,
- పెట్టుబడి ఉపసంహరణ ప్రక్రియ, ప్రభుత్వ రంగ సంస్థల పనితీరు
- ప్రయివేటీకరణ విధానాలు
- విదేశీ పెట్టుబడులపట్ల మారిన దృక్పథం
- మార్పు చెందిన ప్రణాళికా పాత్ర
- సూచీ ప్రణాళికా విధానం

## 24.1 పరిచయం

స్వాతంత్ర్యానంతర కాలంలో ఆనాడు నెలకొని ఉన్న రాజకీయ, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ప్రవేశ పెట్టబడిన మిశ్రమ ఆర్థిక వ్యవస్థ ప్రణాళికా విధానంలో ప్రభుత్వ నియంత్రణకు లోబడిన పెరుగుదలకి ప్రాధాన్య మిచ్చారు. సామ్యవాద తరహా సమాజాన్ని నిర్మించడమే అభివృద్ధి సాధనకు ఉత్తమ మార్గంగా భావించారు. అందుకు అనుకూలంగా ప్రభుత్వ రంగానికి పెద్ద పీట వేసారు. అదే సమయంలో సామాజిక న్యాయం దృష్ట్యా ప్రయివేట్ రంగానికి కఠిన తరమైన పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం (పారిశ్రామికాభివృద్ధి, నియంత్రణ చట్టం) గుత్తాధిపత్య వ్యాపార నిరోధక చట్టం 1970 (MRTP), విదేశీ మారక ద్రవ్య చట్టం 1973 (FERA) మొదలయిన వాటి ద్వారా ప్రభుత్వం పూర్తిగా నియంత్రించడం జరిగింది. అయితే ప్రభుత్వ రంగానికి అధిక ప్రాధాన్యమివ్వడం వల్ల త్వరితగతిని పారిశ్రామికీకరణ సాధించాలనే లక్ష్యం దెబ్బతింటుందనే సంగతి క్రమంగా అర్థమయింది. వ్యాపారంలో పోటీ అనేది లేకపోవడం, అధికారుల గుత్తాధిపత్య ధోరణి పెరుగుతూ ఉండటం, లాభాపేక్ష లేకపోవడం కారణంగా ప్రభుత్వ రంగం పెరుగుదల నత్త నడక నడిచింది. ఆర్థిక వ్యవస్థ వ్యయ భారం పెరగ నారంభించింది. చాలా ప్రభుత్వ రంగ సంస్థలు సామర్థ్యం చూపటంలో విఫలం కావడంతో అవి భారీ నష్టాల ఊబిలో చిక్కుకుపోవడం వల్ల దేశ ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం కావడం వల్ల ప్రభుత్వ రంగంపాత్రను పునః సమీక్షించవలసిన సమయం ఆసన్నంకావడంతో మన దేశ ఆర్థిక, ప్రణాళికా విధానాలలో మౌలికమైన మార్పులు ప్రవేశపెట్టవలసి వచ్చింది. ఎన్ని నియంత్రణలు ఉన్నప్పటికీ సామర్థ్యం చూపటంలో ప్రయివేట్‌రంగం సఫలం కావడంవల్ల ప్రయివేట్‌రంగం ప్రధాన పాత్ర వహించేలా మన విధానాలను తిరిగి రూపొందించడానికి, సవరించ డానికి 1970 దశాబ్ద మధ్య భాగం నుంచి సరళీకరణ, ప్రయివేటీకరణల దిశలో మన ప్రణాళికా విధానం మౌలిక మార్పులు క్రమంగా ప్రవేశపెట్టడం మొదలైంది. ఈ నేపథ్యంలో మన ఆర్థిక, ప్రణాళికా విధానాలలో చోటు చేసుకున్న పరిణామాలను తరవాతి భాగాలలో వివరంగా చర్చించడం జరుగుతుంది.

## 24.2 సరళీకృత ఆర్థిక విధానం

సరళీకృత ఆర్థిక విధానం ప్రధాన ఆశయం ప్రయివేటు రంగాన్ని నియంత్రించడానికి ఉద్దేశించన కఠిన తరమైన పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం MRTP, FERA మొదలైన చట్టాల ద్వారా ప్రభుత్వం విధిస్తున్న నిబంధనలను క్రమంగా సడలించడం ద్వారా విధానాలను సులభతరం చేయుటంద్వారా ప్రయివేటు రంగ సంస్థలును చైతన్యవంతంచేసి స్వేచ్ఛా వాతావరణంలో విధానం నిర్ణయాలు తీసుకొని అవి ఉత్పాదకతను, సామర్థ్యాన్ని పోటీతత్వాన్ని పెంపొందించడానికి అవకాశం కల్పించటం అంతేకాక సరళీకృత విధానాల అమలు వల్ల మారుతున్న జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులుకు అనుగుణంగా పారిశ్రామిక రంగాన్ని అనవసరమైన

BRAOU

చట్టబద్ధమైన పరిపాలన నియంత్రణల నుంచి విముక్తి చేయవచ్చు. పరిశ్రమలు వాటి సామర్థ్యాన్ని బట్టి అభివృద్ధి చెందేటట్లు చేయవచ్చు. ఉద్యోగ అవకాశాలు మెరుగు పరచడానికి స్వావలంబన సాధించడానికి ఇది ఎంతో ఉపకరిస్తుంది. సరళీకరణ ప్రక్రియ వల్ల ఈ ఆశయాలు నెరవేరితే సత్వర పారిశ్రామికాభివృద్ధి తద్వారా ఆర్థికాభివృద్ధి సాధించవచ్చునని ఆర్థిక వేత్తల అభిప్రాయపడ్డారు. భారత ఆర్థిక ప్రణాళికా విధానాన్ని తొలుతగా 1973 పారిశ్రామిక విధాన ప్రకటనలో ఈ సరళీకరణ ప్రక్రియ ప్రవేశ పెట్టడమైనంది. ఈ సరళీకరణ చర్యలు ముఖ్యంగా పారిశ్రామిక రంగంలో విదేశీ వ్యాపార, పెట్టుబడుల రంగంలో సేవా రంగంలో క్రమంగా అమలు పర్చడం ప్రాంభమైంది.

### 24.2.1 పారిశ్రామిక విధానం

మొదటిసారిగా ఈ సరళీకరణ విధానం 1973 ఫిబ్రవరి పారిశ్రామిక విధాన ప్రకటనలో వెలువడినవి. దాని ప్రకారం షెడ్యూల్ "ఎ" పట్టికలో నిర్దేశించిన పరిశ్రమలు ప్రభుత్వరంగానికి కేటాయించినా 20 కోట్లకు పైగా స్థిరాస్తులు ఉన్న పెద్ద పారిశ్రామిక సంస్థలకు దీనిలో ప్రవేశించడానికి కొన్ని షరతులకు లోబడి అవకాశం కల్పించడం జరిగింది. విదేశీ సంబంధమైన సహాయక సంస్థలు విదేశీ కంపెనీలకు కూడా కొన్ని పరిశ్రమలలో ప్రవేశించడానికి అనుమతించడం జరిగింది. ఎక్కువ మందికి అవసరమయ్యే వినియోగ వస్తువుల ఉత్పత్తిలో సహకార పరిశ్రమలకు చిన్న తరహా, మధ్యతరహా వ్యవస్థాపకులకు ఎక్కువ ప్రోత్సాహకాలు కల్పించడం జరిగింది. ప్రాధాన్యతా రంగాల వస్తువుల ఉత్పత్తిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పాల్గోడానికి ఏర్పాట్లున్నాయి.

1975వ సంవత్సరం అక్టోబర్ నెలలో ప్రభుత్వం పారిశ్రామిక లైసెన్సింగ్ విధానంలో సరళీకరణను ప్రవేశ పెట్టింది. 21 పరిశ్రమలకు లైసెన్సింగ్‌ను తొలగించి ఈ పరిశ్రమల అపరిమిత విస్తరణకు అనుమతి ఇవ్వడమైంది. అంతేగాక ఇతర ముఖ్య పరిశ్రమలలో విదేశీ కంపెనీలకు లైసెన్సు ఇచ్చి సామర్థ్యాన్ని మించి పెట్టుబడి పెట్టాడానికి అనుమతించారు. అదే విధంగా నవంబరు 5, 1975న ప్రభుత్వం వారు పరిశ్రమల విస్తరణలో 25 శాతం అనధికారకంగా, అధిక సామర్థ్య విస్తరణ దృష్ట్యా చట్టబద్ధం చేయడమే కాక మరొక 25 శాతం 5 సంవత్సరాలలో దానంతట అదే చట్టబద్ధం కావడానికి అవకాశమిచ్చింది. అదే విధంగా పెద్ద పరిశ్రమలలో కూడా అనధికార సామర్థ్యం పెంపుదలను ప్రభుత్వం అధికారికంగా గుర్తించడానికి నిర్ణయించింది. ఈ దిశలో ప్రభుత్వ ఆశయం పరిశ్రమలలో ఉత్పత్తిని పెంచడానికే ప్రాధాన్యమిచ్చి ఈ మేరకు ఆర్థిక శక్తి వికేంద్రీకరణ లక్ష్యాన్ని కొంత మేరకు తగ్గించింది అని చెప్పవచ్చు. 1984లో ప్రభుత్వం లైసెన్సింగ్ విధానంలో సరళీకృత విధానం మరింత తీవ్రతరం చేసింది. పెద్ద పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా - ముఖ్యంగా M.R.T.P, FERA నిబంధనాలను సడలించడం జరిగింది. ఈ విధానంలో ప్రభుత్వం అనేక నూతన విధానాలును ప్రవేశ పెట్టింది. వాటిలో, ఆధునిక సాంకేతిక పద్ధతులును ఉపయోగించి పారిశ్రామిక సామర్థ్యాన్ని పెంపొందించడానికి అవకాశం కల్పించబడింది. దీనికనుగుణంగా జనవరి 30, 1986న ప్రభుత్వం M.R.T.P, FERA నిబంధనలనుంచి 23 పరిశ్రమలను సడలించింది. ఉత్పత్తిని పెంచడానికి, ఉత్పత్తి దారులుకు మార్కెట్ డిమాండ్‌ను పెంచుకోవడానికి బ్రాడ్ - బేండింగ్ విధానాన్ని ఎక్కువ వస్తువులపై ప్రవేశ పెట్టడం జరిగింది. అవి యంత్ర సామాగ్రి, ద్విచక్ర మోటారు వాహనాల, నాలుగు చక్రాల మోటారు వాహనాలు, మందులు, రసాయనాలు, ఎరువులు, M.R.T.P, FERA చట్టంలో ఆస్తుల పరిధిని 20 కోట్ల నుంచి 100 కోట్లకు పెంచడం జరిగింది. దీని ఫలితంగా 112 కంపెనీలు ఈ చట్టం పరిధి నప్పించడం జరిగింది. చిన్న తరహా పరిశ్రమల పెట్టుబడి పరిధిని 20 లక్షలు 25 లక్షల నుంచి 35 నుంచి 45 లక్షల వరకు పెరిగింది.

భారత ప్రభుత్వం 1988 జూన్ 3వ తేదిన మరికొన్ని సరళీకరణ విధానాలను ప్రవేశ పెట్టింది. ముఖ్యంగా అవి పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం మరింత సరళతరం చేయడానికి, వెనక బడిన ప్రాంతాలలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించడానికి ఉద్దేశించ బడ్డాయి. M.R.T.P, FERA చట్టాల పరిధిలోకి రాని కంపెనీలు వెనకబడిన ప్రాంతాలలో 50 కోట్ల రూపాయిల వరకు పెట్టుబడి పెట్టడానికి లైసెన్సు పొందనవసరం లేదు. అదే విధంగా ఇతర ప్రాంతాలలో పరిశ్రమలును నెలకొల్పే సంస్థలు రూ. 15 కోట్ల వరకు పెట్టుబడి పెట్టడానికి లైసెన్సు పొందనవసరం లేదు. అంతే గాక తప్పనిసరిగా లైసెన్సు పొందవలసిన సంస్థల సంఖ్యను 56 నుంచి 26కు తగ్గిచటం జరిగింది. ఇంతకుముందు 15 శాతం ఉత్పాదకాలు దిగుమతి చేసుకొనే సంస్థలుకు మాత్రమే ఉన్న లైసెన్సు అవసరం లేని పరిస్థితిని ఈ విధానంలో 30 శాతం వరకు ఉత్పాదకాలును దిగుమతి చేసుకొనే సంస్థలకు కూడా వర్తింపచేశారు. ఈ విధంగా దిగుమతి సరళీకరణ, పారిశ్రామిక సరళీకరణ రెండింటిని పారిశ్రామికాభివృద్ధి కోసం మేళవించడం జరిగింది.

వెనకబడిన ప్రాంతాల పారిశ్రామికాభివృద్ధి నిమిత్తం దేశం మొత్తం మీద 5 సంవత్సరాలో 100 వృద్ధి కేంద్రాలను స్థాపించి వాటిద్వారా ఆ ప్రాంతాలలో పారిశ్రమలుకు కావలసిన వసతులు - ముఖ్యంగా విద్యుత్, నీరు, టెలికమ్యూనికేషన్ బ్యాంకుల స్థాపన కల్పించడం జరుగుతుంది. ఈ వసతుల కల్పనకు ఒక్కో వృద్ధి కేంద్రానికి దాదాపు 25 నుంచి రూ. 30 కోట్ల వరకు నిధులు సమకూరుస్తారు. అదే విధంగా వెనక బడిన ప్రాంతాలలో కొత్త పారిశ్రామిక కేంద్రాలు నెలకొల్పడానికి వ్యవస్థాపకులుకు ఎన్నో రాయితీలను ప్రకటించారు. ఇవి ముఖ్యంగా ఆదాయపు పన్ను మినహాయింపునకు సంబంధించినవి.

1990 మే 31న ప్రకటించిన పారిశ్రామిక విధానంలో ఉద్యోగ అవకాశాలును విస్తృతం చేయడం, గ్రామీణ ప్రాంతాలలో పారిశ్రామిక అవకాశాలను విస్తృత పరచడం, చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహ మివ్వడం వంటి అంశాలు చోటు చేసుకున్నాయి. ఈ పారిశ్రామిక విధానంలోని ముఖ్యాంశాలలో చిన్న తరహా పరిశ్రమల పెట్టుబడి పరిమితి 35 లక్షల నుంచి 60 లక్షలకు పెంచడం ఒకటి 836 విషయాలను చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తులుకు కేటాయించారు. వెనకబడిన గ్రామీణ ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచడానికి కేంద్ర పెట్టుబడి రాయితి అనే కొత్త విధానాన్ని ప్రవేశ పెట్టారు. చిన్న తరహా పరిశ్రమల రుణ సౌకర్యం కోసం చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు [SIDBI] అనే కొత్త సంస్థను ప్రారంభించడానికి నిర్ణయం తీసుకున్నారు, అంతేగాక వెనకబడిన ప్రాంతాలలో ఈ చిన్న పరిశ్రమల స్థాపనకు ఎన్నో రాయితీలను ప్రకటించారు.

ఈ విధానాలు అమలు జరగక ముందే 1991 లో ఏర్పడిన నూతన ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రకటించింది. ఈ ప్రకటన అంతకు ముందున్న అనవసర ఉద్యోగిస్వామ్య విధానాలలో మగ్గేతున్న భారత పారిశ్రామిక రంగానికి నూతన చైతన్యాన్ని కలగ చేస్తోంది. ఈ విధానంలోని ముఖ్యాంశాలు :

పారిశ్రామిక లైసెన్సింగ్ విధానంతో ప్రభుత్వ రంగ పాత్రను అధికారికముగా నియంత్రణలను విధించేదిగా గాక అక్కరలేని విధానాలు, నిబంధనలు, నియంత్రణలు సడలించడం ద్వారా ఆలస్యాన్ని తగ్గించి పరిశ్రమలకు సహాయం, మార్గదర్శకత్వం వహించేలా మార్పు చేయడం జరిగింది. ఈ విధానం ద్వారా ప్రభుత్వం జాతి అవసరాలు ఆశయాలు, దెబ్బతినకుండా చూస్తూ మిగిలిన విషయాలన్నింటిలో పరిశ్రమలకు వాటి సామర్థ్యాన్ని పెంపొందించుకోడానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఇస్తుంది. ప్రభుత్వ రంగానికి ప్రత్యేకించిన కేవలం 18 వ్యూహాత్మక, కీలక మౌలిక, పర్యావరణ, భద్రతా సంబంధిత అంశాలు మినహా మిగిలిన అన్ని అంశాలలో పెట్టుబడి స్థాయితో నిమిత్తం లేకుండా పరిశ్రమలు లైసెన్స్ పొందనక్కర్లేని వసతిని కల్పించారు. దీనితో లైసెన్సింగ్

BRAOU

విధానం పూర్తిగా దాని ప్రభావాన్ని కోల్పోయి ప్రయివేట్ సంస్థల విస్తరణకు పూర్తి స్వేచ్ఛా వాతావరణం కల్పించడమైనంది. అందువల్ల ప్రయివేట్ పరిశ్రమలు మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వాటి వ్యూహాలను అమలు చేయడానికి వీలుకలిగింది.

ప్రభుత్వం ఇంతకుముందు ఏకస్వామ్య వ్యాపార నిరోధక చట్టం ద్వారా ప్రయివేటు సంస్థల పెట్టుబడి నిర్ణయాలను ప్రభావితం చేసేవి. ప్రస్తుత విధానం ద్వారా ఈ చట్ట పరిధిలోకి వచ్చే సంస్థల సంఖ్యను పెట్టుబడి పై పరిమితి పెంచడంద్వారా తగ్గిచడమే గాక ఈ సంస్థల విస్తరణకు కొత్త సంస్థల కొనుగోళ్ళకు, కొత్త శాఖలు తెరవడానికి ఇతర సంస్థలును తనతో కలుపుకోడానికి డైరెక్టర్ల నియామకం మొదలయిన విషయాలలో స్వేచ్ఛను కల్పించే విధంగా ఈ చట్టానికి సవరణలు చేశారు. దిగుమతి మూలధన వస్తువులు అవసరమైన పరిశ్రమలకు ఈక్విటీల ద్వారా విదేశీ మారకం పొందగలిగితే వాటికి నిబంధనలు లేని సత్వర అనుమతి లభిస్తుంది. దశల వారీగా ఉత్పత్తి చేసే పరిశ్రమల నిబంధనలు కొత్త పరిశ్రమలకు వర్తించవు. రిజిస్ట్రేషన్ విధానాన్ని పూర్తిగా రద్దు పరిచారు. వ్యవస్థాపకులు తమ కొత్త ప్రాజెక్ట్‌ల విషయమై సవివరమైన ఒక పత్రాన్ని దాఖలు పరచాలి. పెట్టుబడి అధికం చేయకుండా ఉత్పత్తి చేస్తున్న పరిశ్రమలు తమ ఉత్పత్తిని పెంచుకోవడానికి కొత్త బ్రాడ్ - బేండింగ్ విధానములో అవకాశం కల్పించారు ఉత్పత్తి చేస్తున్న పారిశ్రామిక సంస్థలు తగినంత విస్తరణ కోసం లైసెన్సింగ్ విధానాన్ని మినహాయించారు. ఈ పైన తెలిపిన సరళీకరణ విధానాల ప్రభావం పారిశ్రామిక రంగంపై, మొత్తం ఆర్థిక వ్యవస్థపై ఏవిధంగా ఉంటుంది అనే విషయం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం ఉత్పాదకతా సామర్థ్యం సాంకేతికాభివృద్ధి, పోటీతత్వం మొదలయిన లక్ష్యాలను ఉద్దేశించి ప్రయివేటు రంగ పెట్టుబడుల పరిమితిపై ఉన్న ఆంక్షలు, నిబంధనలు, నియంత్రణా విధానాలు సడలించడం జరిగింది. కానీ ఈ పెట్టుబడులపై ఆంక్షలు సడలించడం వాటి విస్తరణకు అనుమతించడం వాటి ప్రవేశాన్ని చిన్న పరిశ్రమలకు పూర్వం కేటాయించిన 200 అంశాలుకు కూడా అనుమతించటంవల్ల ఈ చిన్న పరిశ్రమల పురోభివృద్ధికి ఆటంకంగా మారడమేగాక, పెద్ద పరిశ్రమలు అనుసరించే ఎక్కువ సామర్థ్యమున్న యాంత్రిక, సాంకేతిక, ఉత్పత్తి పద్ధతులు సంపూర్ణ ఉద్యోగితా లక్ష్య సాధనకు అవరోధం కావచ్చునని కొంత మంది ఆర్థిక వేత్తల అభిప్రాయం. కాబట్టి చిన్న తరహా పరిశ్రమల పురోభివృద్ధికి ఆటంకం కలగనీయని విధంగా, ఉద్యోగిలో కల్పన స్థాయి తగ్గని విధంగా తగు విధానాలును ఈ సరళీకరణ ప్రక్రియతో అమలు పరిస్తే అది దేశ పారిశ్రామికాభివృద్ధికి తద్వారా ఆర్థికాభివృద్ధికి దారితీస్తుంది అనడంలో సందేహం లేదు.

BRAOU

### 24.2.2 ఇతర విధానాలు

ఈ సరళీకరణ విధానాలు కేవలం భారత పారిశ్రామిక రంగాలే గాక విదేశీ వ్యాపారం, విదేశీ పెట్టుబడులు, సేవా రంగాలుకు కూడా విస్తరించాయి. ఈ సరళీకరణ విధానం విదేశీ మూలధనం, పెట్టుబడుల పట్ల ఏ విధంగా అమలు అయింది ఇదే అధ్యాయం ఐదవ భాగంలో (24.5) విస్తృతంగా చర్చించడం జరిగింది. భారత దేశంలో పారిశ్రామిక విధానం అంతర్జాతీయ వ్యాపారానికి సంబంధించిన ఎగుమతి దిగుమతి విధానాలతో అనుసంధానం చేసి ఉండడం వల్ల పారిశ్రామిక విధానంలో ప్రవేశపెట్టిన మార్పులకు సమాంతరంగా ఎగుమతి దిగుమతుల విధానము కూడా మార్చడం జరుగుతోంది. ప్రామాణిక తొలి దశలలో దిగుమతి ప్రతిస్థాపక విధానాన్ని అమలు పరచడానికే ప్రాధాన్యమిచ్చి ఎగుమతుల రంగాన్ని నిర్లక్ష్యం చేయటం జరిగింది. మూడో ప్రణాళికాంతములో ఏర్పడిన విదేశీ వినిమయ సంక్షోభ పరిష్కారానికి ప్రభుత్వం మూల్య హీనీకరణతోపాటు ఎగుమతుల ప్రోత్సాహక విధానాన్ని అమలు పరచింది. క్రమముగా 1970 దశాబ్దం మధ్యభాగం నుంచి ప్రవేశపెట్టిన పారిశ్రామిక సరళీకరణ ప్రక్రియ అనుసరించి ఎగుమతులు చేసే ఉత్పాదక సంస్థల విషయంలో దిగుమతి సరళీకరణ విధానాన్ని అమలు పరచింది. పారిశ్రామిక సరళీకరణ విస్తృతం అవుతున్నకొద్దీ అంతర్జాతీయ వ్యాపార

రంగంలో దిగుమతి సరళీకరణ విధానం విస్తృతమవుతూ ప్రస్తుతం ఎగుమతులను పెంపొందించడానికి దిగుమతి సరళీకరణ విధానం అనుబంధ విధానంగా ఉపకరిస్తుంది. ఎగుమతి వస్తువులు ఉత్పత్తి చేసే సంస్థలకు కావలసిన ఉత్పాదకాల దిగుమతి విషయంలో ప్రస్తుతం చాలా ఉదార విధానాన్ని అనుసరిస్తున్నారు. అంతేగాక సేవారంగంలో సామర్థ్యం పెరిగి అంతర్జాతీయ సంస్థలో దీటుగా తలపడే విధంగా పోటీ తత్వాన్ని పెంపొందించడానికి ఈ సరళీకరణ ప్రక్రియలో భాగంగా అంతర్జాతీయ సేవాసంస్థలు మన దేశ సేవారంగంలో ప్రవేశించడానికి అనుమతి ఇవ్వడం జరుగుతుంది. ముఖ్యంగా బ్యాంకింగ్, భీమా, సమాచార, టెలికమ్యూనికేషన్, విద్యుత్ తదితర సేవారంగాలో అంతర్జాతీయ సంస్థల ప్రవేశానికి అనుమతి ఇవ్వడం జరుగుతోంది. ఈ విషయమై ఆర్థికవేత్తలలో కొన్ని అభిప్రాయ భేదాలు న్నప్పటికీ మన సేవారంగ పటిష్ఠతకు పురోభివృద్ధికి ఇది అవశ్యకంగా ప్రభుత్వం పరిగణిస్తున్నది.

## 24.3 పెట్టుబడి ఉపసంహరణ

ప్రణాళిక తొలి దశలో భారత మిశ్రమ ఆర్థిక వ్యవస్థ ప్రణాళికా విధానంలో ప్రభుత్వ రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. 1956 పారిశ్రామిక తీర్మానం ప్రకారం ప్రభుత్వ రంగాన్ని విస్తరించడం జరిగింది తత్ఫలితంగా భారీ, ముఖ్య పరిశ్రమల స్థాపనే ప్రభుత్వ ధ్యేయమయింది. ప్రభుత్వ రంగ సంస్థలు ఆర్థిక వ్యవస్థలో పారిశ్రామికీకరణకు ఆధారంగా నిలిచాయి. మిగిలిన రంగాలలో ప్రయివేటు రంగం, ప్రభుత్వ రంగంచేత సరఫరా చేసిన రంగాలలో పెట్టుబడులును పెడుతున్నది. కానీ ప్రభుత్వరంగ సంస్థల సర్వే ప్రకారం ప్రారంభదశలో ప్రభుత్వరంగం దృష్టి ముఖ్యమైన అవస్థాపన కల్పనలపై కేంద్రీకృతమై అవి ఆర్థిక వ్యవస్థ అంతటా అల్లుకోసాగాయి.

వివిధ రకాలయిన అవస్థాపన అవసరాలైన నీటి పారుదల, విద్యుచ్ఛక్తి, రవాణా, మొదలగునవి నెలకొల్పటం ద్వారా ప్రభుత్వ రంగం సంఘటితమై తద్వారా ప్రయివేటు రంగం వేళ్లానుకోడానికి మార్గం సుగమం చేసిందని చెప్పవచ్చు. తొలి దశలలో ప్రభుత్వ రంగసంస్థల పనితీరును ఈ దిగువ పట్టిక సూచిస్తుంది.

**పట్టిక-24.1 : ప్రభుత్వరంగం యొక్క పనితీరు (కోట్ల రూపాయలలో)**

| క్రమసంఖ్య విషయం | 1960-61 | 1970-71 | 1980-81 | 1986-87 | 1987-88 | 1988-89 |
|---|---|---|---|---|---|---|
| 1. స్థూల జాతీయోత్పత్తిలో ప్రభుత్వ భాగం | 10.0 | 13.8 | 19.8 | 26.4 | 27.1 | 26.4 |
| 2. స్థూల జాతీయ పొదుపు ప్రభుత్వ భాగం | 26.6 | 18.5 | 6.2 | 13.9 | 10.5 | 7.7 |
| 3. స్థూల మూలధన కల్పనలో ప్రభుత్వ భాగం | 44.2 | 38.1 | 45.1 | 49.7 | 46.5 | 43.1 |
| 4. అంతిమ వినియోగ వ్యయంలో ప్రభుత్వ భాగం | | 10.5 | 11.7 | 14.9 | 15.9 | 15.3 |

మూలం : కేంద్ర గణాంక సంస్థ : గణాంక విభాగం, ప్రణాళికా మంత్రిత్వ శాఖ

BRAOU

పై పట్టిక ద్వారా స్థూల జాతీయోత్పత్తి సమకూర్చడానికి మొత్తం జాతీయ పొదుపులో, మూలధన కల్పనలో అంతిమ వినియోగ వ్యయ విషయంలో ప్రభుత్వ రంగం 1960, 70, 80 దశాబ్దాలలో చక్కని పురోగతి చూపిందని తెలుస్తుంది. కానీ కాలానుగుణంగా ప్రభుత్వరంగ సంస్థలు వివిధ అవస్థాపనేతర అంశాలకు ఎక్కువగా విస్తరించడం వల్ల ప్రభుత్వ రంగ సంస్థల నైపుణ్యం క్రమంగా తగ్గిపోవడం ప్రారంభించి ప్రభుత్వ పెట్టుబడులపై లాభాలకు బదులుగా తీవ్ర నష్టాలు రావడం మొదలైంది. దిగువ పట్టిక ఈ విషయాలను తెలియజేస్తుంది.

**పట్టిక-24.2 : దీర్ఘకాలం ఖాయిలపడిన ప్రభుత్వరంగ సంస్థల వివరాలు**

| క్రమ సంఖ్య | పరిశ్రమ | ప్రభుత్వ సంస్థల సంఖ్య | పెట్టబడిన మూలధనం | పొందిన నష్టాలు | నికరనష్టాలు (1989-90) | మొత్తం ఉద్యోగులు |
|---|---|---|---|---|---|---|
| 1. | ఇంజనీరింగ్ | 12 | 177.53 | 423.86 | 69.47 | 40.0 |
| 2. | టెక్స్‌టైల్స్ | 11 | 491.84 | 1711.88 | 224.38 | 150.2 |
| 3. | వినియోగ వస్తువులు | 9 | 146.81 | 985.57 | 143.07 | 43.2 |
| 4. | రసాయనాలు | 8 | 56.45 | 472.36 | 72.57 | 17.4 |
| 5. | రవాణాసంబంధ పరికరాలు | 6 | 86.75 | 793.46 | 193.48 | 20.1 |
| 6. | ఎరువులు | 2 | 85.50 | 2166.71 | 316.59 | 21.6 |
| 7. | ఉక్కు, గనులు | 2 | 262.36 | 670.53 | 174.45 | 47.0 |
| 8. | సేవాసంస్థలు | 8 | 132.54 | 1312.59 | 384.69 | 68.3 |
| | మొత్తం | 58 | 536.58 | 8536.76 | 1578.70 | 407.8 |

**ఆధారం :** ప్రభుత్వరంగ సంస్థల పనితీరుపై ప్రభుత్వ రంగ సంస్థల శాఖ ప్రచురించిన మోనోగ్రాఫ్ మొదటి భాగం డిసెంబరు 1991.

పై పట్టికను పరిశీలిస్తే ప్రభుత్వ రంగ సంస్థలు - ముఖ్యంగా ఎరువుల తయారీ, టెక్స్‌టైల్స్, సేవా సంస్థల - నిర్వహణలో వైఫల్యం చెందడంవల్ల దీర్ఘకాలంలో క్రమంగా పెరిగిన నష్టాల ఊబిలో చిక్కుకుని దాదాపు 58 సంస్థలు 1989-90 సంవత్సరానికి దాదాపు 1578.70 కోట్ల రూపాయలు నికర నష్టం పొందాయి.

1992-93 ప్రభుత్వరంగ సంస్థల సర్వే ప్రకారం మొత్తం 237 ప్రభుత్వరంగ సంస్థలకు గాను 104 సంస్థలు తీవ్ర నష్టాలకు గురి అవుతున్నాయి. దీని శాతం మొత్తంలో 53.8గా గుర్తించబడింది. ఆ సర్వే లోని మరికొన్ని వివరాలు దిగువ పట్టిక ద్వారా వివరించడం జరిగింది.

BRAOU

| పట్టిక-24.3 : ప్రభుత్వరంగ సంస్థల నికరాభాలు/నష్టాలు (కోట్ల రూపాయలలో) | | | | |
|---|---|---|---|---|
| | లాభాలు పొందుతున్న సంస్థలు | నష్టాలు పొందుతున్న సంస్థలు | మొత్తం | 2ను 1కు శాతంగా |
| 1980-81 | 557<br>(94) | 760<br>(74) | 203<br>(168) | 136.4 |
| 1981-82 | 1293<br>(104)<br>(108) | 847<br>(83)<br>(92) | 446<br>(188)<br>(201) | 65.5 |
| 1984-85 | 2021<br>(113) | 1112<br>(92) | 909<br>(207) | 55.0 |
| 1989-90 | 5751<br>(131) | 1962<br>(98) | 3789<br>(229) | 34.1 |
| 1990-91 | 5393<br>(123) | 3121<br>(111) | 2272<br>(234) | 57.9 |
| 1991-92 | 6079<br>(133) | 3723<br>(102) | 2356<br>(237) | 61.2 |
| 1992-93 | 7346<br>(131) | 3951<br>(104) | 3395<br>(237) | 53.8 |

**గమనిక :** బ్రాకెట్‌లో ఇచ్చిన అంకెలు సంస్థల సంఖ్యను తెలియచేస్తాయి. మొత్తంలోనికి రాని సంస్థలను లాభాలుగాని, నష్టాలుగాని లేని సంస్థలుగా పరిగణించాలి/.

**ఆధారం :** ప్రభుత్వరంగ సంస్థలు సర్వే 1992-93.

BRAOU

ఈ ప్రభుత్వ రంగ సంస్థలు నష్టాల ఊబిలో చిక్కుకోడానికి అనేక కారణాలున్నాయి. వాటిలో ముఖ్యమైనవిగా (i) స్థల నిర్ణయ విషయంలో రాజకీయ ప్రాబల్యం (ii) పని పూర్తి చేయటంలో జరిగిన ఆలస్యం వల్ల వాటి నిర్మాణ వ్యయంలో పెరుగుదల (iii) అధిక పెట్టుబడీకరణ (iv) అసమంజసమైన ధరల విధానం (v) అవసరానికి మించి శ్రామికులను వినియోగించుట (vi) పూర్తి సామర్థ్యం వినియోగించుకొనలేక పోవడం (vii) సరియైన నియంత్రణలు, నిర్వహణ సామర్థ్యం లేకుండటం మొదలైనవి. అందువల్ల ఖాయిలాపడిన ప్రభుత్వ రంగ సంస్థల పని తీరును చక్కదిద్దడానికై ఒక సమగ్ర విధానం అవసరం కావడం వల్ల భారత ప్రభుత్వం జూలై 24, 1991లో కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రకటించింది. ఈ విధాన ప్రకటనలో ఖాయిలా పడిన ప్రభుత్వరంగ సంస్థల నిర్వహణా విషయమై, పెట్టుబడుల ఉపసంహరణా విషయమై అత్యధిక ప్రాధాన్యమిచ్చి ప్రభుత్వరంగ సంస్థలను సంస్కరించ డానికి కింది ముఖ్య మార్పులు ప్రవేశపెట్టడం జరిగింది. (1) ప్రభుత్వ రంగ పెట్టుబడులను పునః సమీక్షించి ప్రభుత్వ రంగాన్ని వ్యూహాత్మక, అత్యధిక, సాంకేతిక విషయాలకు, అత్యవసర అవస్థాపన విషయాలకు పరిమితం

చేశారు. ఈ విషయాలుకు సంబంధించి ప్రభుత్వరంగ ప్రాధాన్యం కొనసాగుతుంది. మిగిలిన విషయాలలో ప్రయివేటు రంగానికి ప్రవేశం కల్పించినప్పటికీ అవసరమని భావించిన పక్షంలో ప్రభుత్వ ప్రవేశానికి అవకాశం ఇవ్వడమైంది. (2) దీర్ఘకాలం ఖాయిలా పడినటువంటి ప్రభుత్వరంగ సంస్థలను పునర్జీవింప చేయడానికి ఉత్తేజ పరచడానికి కొన్ని పథకాలు ప్రవేశపెట్టి ఈ సంస్థలను, వీటి సమస్యల పరిశీలన కోసం పారిశ్రామిక విత్త పునర్నిర్మాణ బోర్డ్ (BIFR) పరిధిలోకి తెచ్చారు. ప్రభుత్వరంగ సంస్థల పనితీరును మెరుగుపరచేందుకు దోహదపడే కార్యక్రమాలను చేపడుతున్నారు. అంచలవారీగా ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టుబడులు తగ్గించుకోవడం, వాటికి సాధ్యమైనంత వరకు స్వయం నిర్ణయాధికారాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ పునర్నిర్మాణ ప్రక్రియలో ఉపాధి కోల్పోయిన శ్రామికుల శ్రేయస్సు పరిరక్షణార్థం వారికి అవసరమైన సాంఘిక భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టబడతాయి. (3) వనరులును కూడగట్టుకొనే ప్రక్రియలో ఎక్కువమంది ప్రజలకు భాగస్వామ్యం ఉండేందుకు ప్రభుత్వరంగ సంస్థలలో కొన్ని షేర్‌లను మ్యూచ్యువల్ ఫండ్స్ వైపు - అలాగే ఆర్థిక సంస్థలకు, సాధారణ ప్రజలకు, శ్రామికులలో కొనుగోళ్ళు చేసే నిమిత్తం మళ్లించడం జరుగుతుంది. (4) ప్రభుత్వ రంగ కంపెనీల బోర్డులను పునర్వ్యవస్థీకరించే వానికి ఎక్కువ అధికారాలు ఇస్తారు. (5) అదే విధంగా ఈ సంస్థలు శక్తివంతంగా నడవడానికి అవగాహన పత్ర పద్ధతి ద్వారా యాజమాన్యానికి ఎక్కువ స్వతంత్ర్య ప్రతిపత్తిని ఇస్తూ అవే బాధ్యత వహించే విధంగా అవకాశం ఇవ్వబడుతుంది. ఈ అవగాహన పత్ర విధానం సమర్థవంతంగా అమలుపరచడానికి, చర్చలు ఫలవంతంకావడానికి కావలసిన సాంకేతిక సహాయం ప్రభుత్వం చేస్తుంది.

ఈ విధాన చర్యలతో పాటు ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థల పనితీరుపై ఒక మోనోగ్రాఫ్‌ను తీసుకు వచ్చి అందులో దీర్ఘకాలం ఖాయిలాపడిన పరిశ్రమలను BIFR కు దీనిని పునరుజ్జీవింప చేయడానికి కావలసిన పథకాలను రూపొందించడానికి పంపడం జరిగింది. 1993 అక్టోబర్ చివరి వరకు ఇటువంటి ఖాయిలా పడిన 46 ప్రభుత్వరంగ సంస్థలను BIFR పరిశీలనకు పంపడం జరిగింది. ప్రభుత్వం కొన్ని వ్యూహాత్మక అంశాల విషయంలో కూడా ప్రయివేటు రంగం ప్రవేశాన్ని అనుమతించింది. శక్తి ఉత్పాదన రంగంలో విదేశీ సంస్థల ప్రవేశానికి, అనుమతి ఇవ్వడం జరిగింది. అంతేగాక ప్రభుత్వం టెలీ కమ్యూనికేషన్ రంగంలో ప్రవేశానికి బహుళ జాతి సంస్థను ఆహ్వానించడం జరిగింది.

అంతేగాక ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలలో నియమించిన అధిక శ్రామిక శక్తిని తగ్గించడానికి ప్రయత్నం చేసింది. ఈ విషయమై ప్రభుత్వం స్వేచ్ఛా నియంత్రణ విధానాన్ని ప్రవేశపెట్టగా చాలా కార్మిక సంఘాలు ఈ విధానాన్ని ప్రతిఘటించడంతో ప్రభుత్వం స్వచ్ఛందంగా పదవీ విరమణలను ప్రోత్సహించడానికి అనేక ప్రోత్సాహక పథకాలు ప్రవేశపెట్టి కొంత వరకు ఫలితం సాధించింది. దీని ఫలితంగా 1990-91 సంవత్సరంలో ప్రభుత్వరంగ సంస్థలో పనిచేసిన రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య 22.19 లక్షలుండగా అది 1992-93 నాటికి 21.37 లక్షలకు తగ్గింది.

అదే విధంగా ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టుబడుల ఉప సంహరణకు కొన్ని చర్యలు చేపట్టింది. వనరులను సమీకరించడానికి ఎక్కువ మందికి భాగస్వామ్యం కల్పించడానికి, బాధ్యతాయుత తత్వం పెంపొందించడానికి ప్రభుత్వం 20 శాతం వరకు ప్రభుత్వరంగ షేర్లను మ్యూచువల్ ఫండ్స్ వైపునకు ఆర్థిక సంస్థలకు సాధారణ శ్రామికులకు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అమ్మడానికి నిర్ణయించింది. ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను గుర్తించి 1991-92, 1992-93 సంవత్సరాలలో దాదాపు 3,308 కోట్లు, 1,912 కోట్ల మేరకు ఈ సంస్థల షేర్లను అమ్మడం జరిగింది. ఈ షేర్ల అమ్మకంలో కొన్ని అవకతవకలు జరిగినట్లు పబ్లిక్ అకౌంట్ కమిటీ ప్రభుత్వాన్ని తప్పుపట్టింది. ఈ అవకతవకల పరిశీలన కోసం ప్రభుత్వం 1992 నవంబరులో పి. రంగరాజన్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది. ఈ సంఘం కొన్ని ముఖ్యమైన సూచనలు చేసింది. అవి :

B R A O U

(1) పారిశ్రామిక విధానంలో పెట్టుబడుల ఉపసంహరణ కోసం నిర్దేశించిన లక్ష్యం నిలకడగా ఉండాలి. సాధారణంగా చెప్పాలంటే ప్రభుత్వరంగం కోసం ఉద్దేశించిన సంస్థలలో 49 శాతం ఈక్విటీని ఉపసంహరించు కోవాలి, మిగతా విషయాలలో 74 శాతం ఈ కమిటీల ఉపసంహరణ జరగాలి.

(2) ప్రతి సంవత్సరం ఈక్విటీ ఉపసంహరణలకు బదులుగా ఖచ్చితమైన ప్రణాళికను రూపొందించుకోవాలి.

(3) ప్రభుత్వరంగ సంస్థలను కార్పోరైజేషన్ చేయడంలోను సంబంధిత రంగానికి అవసరమైతే స్వతంత్ర్య రెగ్యులేటరీ కమీషనను నియమించి నిర్ణయాలను తీసుకోవలసిన అవసరముంది.

(4) ప్రభుత్వరంగం సంస్థలలో షేర్లను ఉపసంహరించడంలో జాగ్రత్తలు వహించాలి.

(5) షేర్లను ఉద్యోగులకు అనుగుణంగా ప్రభుత్వరంగంలో ఉండే విధంగా విధానాన్ని మార్పు చేయాలి.

(6) షేర్ల ఉపసంహరణలో 10 శాతం ప్రభుత్వరంగ సంస్థలకు అప్పుగా ఇవ్వాలి. ఈ అప్పును రాయితీగా పరిగణించి వాటి విస్తరణకు ఉపయోగించేలా చూడాలి.

(7) ప్రభుత్వ సంస్థలలో పెట్టుబడుల ఉపసంహరణ మీద ఒక స్టాండింగ్ కమిటీని నియమించాలి. ఈ కమిటీ సంస్థల స్వరూపాన్ని పునర్నిర్మాణం ఉపసంహరణ, అభివృద్ధిని చూస్తుంది. ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగుల కోసం నేషనల్ రెన్యూవల్ ఫండ్‌ను 1992 ఫిబ్రవరిలో ఏర్పాటు చేశారు. ఉద్యోగుల స్వచ్ఛంద పదవీ విరమణ జరిగినపుడు లేదా అధికంగా ఉద్యోగులును తొలగించినపుడు దానిని ఉపయోగిస్తారు. దీనిని 700 కోట్ల రూపాయలతో ప్రారంభించారు. తరవాత 320 కోట్ల అదనపు నిధులు ఈ నిధికి 1993 డిసెంబరులో కేటాయించారు.

ప్రభుత్వ రంగ సంస్కరణలలో భాగంగా ప్రభుత్వం అర్జున్ సేన్ గుప్తా కమిటీ ప్రభుత్వ రంగ సంస్థల పనితీరును విశ్లేషించి చేసిన సూచనల ఆధారంగా చాలా ప్రభుత్వరంగ సంస్థలతో అవగాహన ఒప్పందాలును కుదుర్చుకుంది. ఈ అవగాహనా ఒప్పందాల ప్రధాన ఆశయం: ప్రభుత్వరంగ సంస్థల స్వతంత్ర ప్రతిపత్తికి, వాటి కార్యకలాపాలుకు అవే బాధ్యత వహించటం, ఈ రెండు విషయాలను సమన్వయం చేయడం. 1991 నుంచి పారిశ్రామిక విత్త పునర్నిర్మాణ బోర్డు పరిశీలనకు పంపిన అన్ని ప్రభుత్వరంగ సంస్థలకు ఈ అవగాహన ఒప్పందాల పరిధిని విస్తృతము చేయడం జరిగింది. దీని ప్రకారం ప్రభుత్వరంగ సంస్థలపై నియంత్రణ పెంచడంకంటె వాటికి స్వతంత్ర్య ప్రతిపత్తిని ఇచ్చి వాటి ఆశయ సాధనకు కృషిచేసి అవి కష్టనష్టాలకు బాధ్యత వహించే విధంగా తీర్చి దిద్దడం మంచిది. సాధారణంగా ప్రభుత్వరంగ సంస్థలు లాభార్జన ధ్యేయంగా గాక ఎన్నో సాంఘిక ఆశయాల సాధన కోసం ప్రారంభమయ్యాయి. ఈ ఆశయాలలో కొన్ని పరస్పర వైరుధ్యాలు ఉండటంతో ఈ సంస్థలు నష్టాలుకు లోను కావల్సి వస్తుంది. అందువల్ల ఈ సంస్థలు తిరిగి లాభాల బాటలో పయనించాలంటే వాటి ఆశయాలను పునః నిర్వచించి లాభాలుకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వవలసి ఉంటుంది. ఈ బాటలోకి ప్రభుత్వరంగ సంస్థల ఆశయాలు, పనిచేసే విధానం మార్చడానికి అవగాహన ఒప్పందాలు ఉద్దేశించబడ్డాయి. 1992-93 సంవత్సరంలో 98 ప్రభుత్వరంగ సంస్థలు ఈ అవగాహన ఒప్పందాలపై సంతకం చేయగా వీటి సంఖ్య 1993-94 సంవత్సరానికి 104 నకు చేరింది. ఇంతేగాక ఈ అవగాహన ఒప్పందాలపై సంతకం చేసిన సంస్థలను వాటికి సంబంధించిన మంత్రిత్వ శాఖల నియంత్రణల పరిధి నుంచి తప్పించి వాటి స్వయం ప్రతిపత్తిని పోటీ తత్వాన్ని పెంపొందించు కోవడానికి వీలుగా అవి పురోగమించడానికి కావలసిన వాతావరణం కలుగజేస్తున్నారు. 1992-93 సంవత్సరంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న 97 ప్రభుత్వరంగ సంస్థలలో 37 సంస్థలు అత్యధిక

ఉత్పత్తి వంటి ప్రాధాన్యతారంగాలును అప్పగించి ప్రయివేటు రంగం, ప్రయివేటు రంగ పరిధిని నియంత్రణ చేయడంతో ప్రయివేటు రంగం ఆర్థికాభివృద్ధికి దోహదము చేయటంలో దానికి కేటాయించిన ద్వితీయ స్థానంలోనే నిలబడమని వచ్చింది.

ప్రణాళికా కాలంలో దాదాపు 5వ పంచవర్ష ప్రణాళిక వరకు ప్రభుత్వం ప్రయివేటు రంగానికి అభివృద్ధి ప్రక్రియ సాధనలో ద్వితీయ స్థానమే కల్పించినప్పటికీ ఆరో పంచవర్ష ప్రణాళిక (1980-85) ప్రయివేటు రంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది. మొత్తం పెట్టుబడులలో దాదాపు 47 శాతం ప్రయివేటు రంగానికి కేటాయించటం జరిగింది. ఈ ప్రణాళికా కాలంలోనే ప్రయివేటురంగం చాలా చక్కని ప్రగతి సాధించింది. ఇదే కాలంలో ప్రవేశపెట్టిన సరళీకరణ విధానాలు ప్రయివేటురంగ పురోగతికి ఇతోధికంగా తోడ్పడ్డాయి. ఈ సరళీకరణ విధానాలు 7వ ప్రణాళికలో కూడా కొనసాగటంతో ప్రయివేటు రంగం క్రమంగా సామర్థ్యాన్ని ఉత్పాదకతను, పోటీ తత్వాన్ని పెంచుకోటానికి అవకాశం ఏర్పడింది.

దిగువ పట్టిక ఈ పైన చెప్పిన విషయాలను ప్రణాళికా కాలంలో ప్రభుత్వప్రయివేటు రంగాల పెట్టుబడులలో వచ్చిన మార్పులను విశదీకరిస్తుంది.

**పట్టిక-24.5 : ప్రణాళిక పెట్టుబడుల వర్గీకరణ (కోట్ల రూపాయలలో)**

| | మొదటి ప్రణాళిక | రెండవ ప్రణాళిక | మూడవ ప్రణాళిక | నాల్గవ ప్రణాళిక | ఐదవ ప్రణాళిక | ఆరవ ప్రణాళిక | ఏడవ ప్రణాళిక | ఎనిమిదవ ప్రణాళిక |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. ప్రతిపాదిత పెట్టుబడుల మొత్తం | 3,870 | 7,900 | 11,600 | 24,880 | 53,410 | 1,58,710 | 3,22,366 | 7,98,000 |
| (ఎ) ప్రయివేటురంగం పెట్టుబడి | 1,800 | 3,100 | 4100 | 8,980 | 16,160 | 61,210 | 1,68,148 | 4,37,000 |
| (బి) ప్రభుత్వరంగం పెట్టుబడి | 2070 | 4800 | 7500 | 15900 | 37250 | 97500 | 1,54,218 | 3,61,000 |
| 2. ప్రభుత్వ, ప్రయివేటు పెట్టుబడుల నిష్పత్తి | 53:47 | 61:39 | 65:35 | 64:36 | 69:31 | 61:39 | 47.8:52.2 | 45.2:54.8 |

**ఆధారం :** ప్రణాళికా సంఘం-ప్రచురించిన వివిధ పంచవర్ష ప్రణాళికా ప్రతులు.

BRAOU

పట్టిక 24.5 ను పరిశీలించినట్లయితే రెండో ప్రణాళికా కాలంలో మొత్తం పెట్టుబడులలో ప్రభుత్వరంగం వాటా 54.6 శాతం కాగా మిగిలిన 45.4 శాతం ప్రయివేటు రంగం నుంచి వచ్చింది. ఐదో ప్రణాళికా కాలంలో ప్రభుత్వరంగం పెట్టుబడి 57.6 శాతానికి పెరిగి అప్పటినుంచి క్రమంగా తగ్గుతూ వస్తున్నది. ఆరో ప్రణాళికా కాలం నుంచి ప్రవేశపెట్టబడిన సరళీకరణ, ప్రయివేటీకరణ విధానాలవల్ల ప్రయివేటు రంగం పెట్టుబడుల శాతం పెరుగుతూ వచ్చింది. ఈ సరళీకరణ విధానంలో 7వ ప్రణాళికా కాలంలో తీవ్రతరం కావడంవల్ల ప్రయివేటు రంగం పెట్టుబడి 50 శాతం పైగా పెరిగింది అదే విధంగా నూతన ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో ఎనిమిదో ప్రణాళికా కాలంలో ప్రయివేటు పెట్టుబడులు 54.8 శాతానికి పెరిగాయి.

భారత ఆర్థిక ప్రగతిలో ప్రయివేటు రంగం ప్రధాన పాత్ర వహించి తన వంతు బాధ్యతను నెరవేరుస్తున్న దని చెప్పవచ్చు. సైకిళ్ళు, స్కూటర్లు, నూలు వస్త్రాలు, చర్మాల ఉత్పత్తులు, మన ప్రయివేటు రంగంలో ఉత్పత్తి

అయి ప్రపంచ మార్కెటులో మంచి పేరు తెచ్చుకొన్నాయి. ఇప్పుడు వివిధ రకాల సేవలలో కూడా ఈ రంగం ప్రవేశిస్తున్నది. గతంలో ఆంక్షలు, పరిమితులతో కూడిన పారిశ్రామిక విధానాన్ని అమలుచేసి ఉండకపోతే ప్రయివేటు రంగం మరింతప్రధానపాత్రవహించి ఉండేదని కొందరు ఆర్థిక వేత్తల భావన. అత్యంత విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించడంలో కూడా ప్రయివేటు రంగానిదే పైచేయి. అదే విధంగా స్థూల జాతీయోత్పత్తి విషయంలోను, ఉద్యోగితా కల్పనా విషయంలోను ప్రయివేటు రంగం కీలకపాత్ర వహిస్తున్నది. 1991 మార్చి నాటికి 71 శాతం ఉపాధి అవకాశాలు ప్రయివేటు రంగంలోనే కల్పించబడ్డాయి. గత 43 సంవత్సరాలలో జరిగిన పారిశ్రామిక ప్రగతిని పరిశీలిస్తే ఈ ప్రగతికి ప్రయివేటు రంగం గణనీయమైన కృషి చేసి అధిక ఉత్పాదకతా స్థాయిని స్థాపించింది. నికర సంపదతోను స్థూల పెట్టుబడుల సమీకరణతోను దామాషా ప్రకారం ఈ రంగం సాధించింది ఎంతో ఎక్కువ అని చెప్పవచ్చు. అందువల్ల గతంలో రూపొందించిన పారిశ్రామిక విధానాన్ని పునః సమీక్షించి ప్రయివేటు రంగం ప్రధాన పాత్ర వహించేలా విధానాలును తిరిగి సవరించుకునేందుకు ప్రయత్నాలు తప్పని సరి అయ్యాయి. చైతన్యవంతమైన ప్రయివేటు రంగం దేశంలోను, విదేశాలలోను ఆరోగ్యమైన పోటీ ఉన్న స్వేచ్ఛాయుతమైన ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి సన్నాహాలు చేయవలసి వచ్చింది.

అంతర్జాతీయంగా సంభవించిన కొన్ని పరిణామాలు కూడా భారతదేశంలో ప్రయివేటీకరణ మరింత పర్యాప్తి చెందడానికి దోహదం చేశాయి. సోవియట్ రష్యా మరికొన్ని తూర్పు ఐరోపా దేశాలు, చైనా వంటి సామ్యవాద దేశాలు దీర్ఘకాలంగా అనుసరించిన సామ్యవాద విధానాలు సరియైన ఫలితాలు ఇవ్వకపోవడంతో అవి మార్కెట్ శక్తుల వైపు మొగ్గుచూపి వాటి ప్రణాళికా పథాన్ని మార్చుకొన్నాయి. పాశ్చాత్య దేశాలు, జపాన్ పారిశ్రామికంగా పురోగమించడానికి కారణమై ఉండటం, అంతేగాక కొరియా, మలేషియా, హాంకాంగ్, సింగపూర్ వంటి ఆసియా దేశాలు శీఘ్రకాలంలో ప్రయివేటీకరణ, మార్కెట్ శక్తులను ఆశ్రయించి సాధించిన ఆశ్చర్యకరమైన పురోభివృద్ధి భారత దేశంలో ప్రయివేటు రంగ పరిధిని మరింత విస్తృతపరచడానికి దోహదం చేస్తుంది. అంతేగాక స్వదేశంలో ప్రభుత్వరంగ సంస్థలు సామర్థ్య నిరూపణలో విఫలమై ఖాయిలా పడిన పరిశ్రమలుగా రూపాంతరం చెందటం, నియంత్రణలు ఉన్నప్పటికీ కేటాయించిన పరిమిత పరిధిలోనే సామర్థ్యాన్ని ఉత్పాదకతను పోటీతత్వాన్ని చూపడం ద్వారా ప్రయివేటురంగం అనతికాలంలోనే అభివృద్ధిచెందడం వంటి అంశాలు అంతర్గత కారణాలుగూడా, ప్రభుత్వ రంగ ప్రాధాన్యం కలిగిన మిశ్రమ ఆర్థిక వ్యవస్థ నుంచి క్రమంగా మార్కెట్ శక్తుల కు ప్రాధాన్యమున్న నియంత్రణలు సడలించిన మిశ్రమ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందడానికి మార్గం సుగమమయింది.

1991లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక సంస్కరణలు ముఖ్యంగా ప్రయివేటీకరణ పరిధి పెరగడానికి మరింత దోహదం చేసింది. పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం కేవలం 18 ముఖ్యమైన వ్యూహాత్మక, కీలక, మౌలిక, పర్యావరణ భద్రతా సంబంధిత అంశాలకు పరిమితం చేసి మిగిలిన అన్ని అంశాలకు సంబంధించి లైసెన్సింగ్ విధానాన్ని రద్దు పరచారు. అదే విధంగా పరిశ్రమలు విస్తరణకు కూడా ప్రభుత్వ అనుమతి నిబంధనలుఅమలుచేయ నవసరము లేదు. అధిక ప్రాధాన్యం వున్న పరిశ్రమలలో 51 శాతం వరకు విదేశీ ఈక్విటీని ప్రత్యక్షంగా పెట్టుబడి చేయు విదేశీ సంస్థలకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించారు. విదేశీ పెట్టుబడులకు సంబంధించి పూర్వమున్న ఆంక్షలను రద్దు చేస్తారు. 'విదేశీ క్రమబద్ధచట్టానికి అవసరమైన సవరణలను చేపడతారు. అనేక అంతర్జాతీయ సంస్థలు సంప్రదింపులు జరిపి ఎంపిక చేసిన కొన్ని రంగాలలో విదేశీ పెట్టుబడులను ఆమోదించేందుకు ప్రత్యేకాధికారాలు గల బోర్డును ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వ రంగంలో ప్రభుత్వం చేపట్టిన షేర్లలో కొంత భాగం మ్యూచువల్ ఫండ్స్ ఆర్థిక సంస్థలకు ప్రయివేటు వ్యక్తులకు అమ్ముకోడానికి అనుమతించారు. నూతన పారిశ్రామిక విధానంలో

BRAOU

MRTP చట్టాన్ని సవరించడానికి నిర్ణయించడమైంది. ఈ సవరణల ననుసరించి కొత్త పరిశ్రమల స్థాపన విస్తరణ విలీనానికి పరిశ్రమలను స్వాధీనం చేసుకోడానికి కొన్ని పరిస్థితులలో డైరెక్టర్ల నియామకానికి ముందుగా ప్రభుత్వానుమతి తీసుకోనవసరం లేదు. గుత్తాధిపత్యాన్ని క్రమబద్ధం చేసి ఆంక్షలతో కూడిన వ్యాపార ధోరణులను నిరోధించడానికి ప్రాధాన్యమిచ్చారు. గుత్తాధిపత్య సంస్థలపైన, ఆంక్షాపూరిత వ్యాపారం చేస్తున్న సంస్థలపైన అక్రమ వ్యాపారాలపైన వ్యక్తుల వద్ద నుంచిగానీ వినియోగదారుల మండలుల నుంచిగాని ఏమైన అభియోగాలు అందినట్లయితే వాటిపై చర్యలు తీసుకొనడానికి ఈ విధానం MRTP కమీషన్‌కు ఎక్కువ అధికారాలు ఇచ్చింది. అదే విధంగా MRTP పరిధిలోనికి వచ్చు ప్రయివేటు రంగాల పరిశ్రమల కనీస పెట్టుబడి స్థాయి ఎక్కువగా పెంచడం వల్లపెద్ద వ్యాపార సంస్థలకు పెద్ద మొత్తంలో పెట్టుబడి చేయడానికి స్వేచ్ఛ ఇవ్వడం జరిగింది. నూతన విధానాన్ని అనుసరించి దిగుమతులుకు అవసరమయ్యే విదేశీ మారక ద్రవ్యాన్ని విదేశీ మూలధనం ద్వారా సంపాదించగలిగితే అట్లాంటి సంస్థలకు మూలధన వస్తువుల దిగుమతిని వెంటనే అనుమతి ఇస్తారు. ఇతర సంస్థల విషయంలో ప్రభుత్వం వద్ద ఉన్న విదేశీ మారక నిల్వ పరిస్థితులనుబట్టి ఆచరణీయమైన సులభమైన పద్ధతిని అనుసరిస్తారు. ఈ విధంగా ప్రయివేటురంగ సంస్థలకు అంతకు ముందున్న నిబంధనలు, నియంత్రణలను సడలించి వాటికి స్వేచ్ఛను ప్రసాదించి అవి వాటి సామర్థ్యం, ఉత్పాదకతను పెంచుకోడానికి అవకాశం కల్పించారు.

ప్రభుత్వరంగ సంస్థల విషయంలో వ్యూహాత్మక, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన అవస్థాపన సౌకర్యాల లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వరంగ సంస్థలు పెట్టుబడులను సమీక్షిస్తారు. ప్రభుత్వ రంగంలో మ్యూచువల్ ఫండ్స్, ద్రవ్య సంస్థలు, ప్రజల భాగస్వామ్యం కోరటం ద్వారా ప్రభుత్వరంగంలో ప్రజల పాత్రను ప్రోత్సహించే ప్రయత్నం చేస్తారు. ప్రభుత్వ రంగానికై కేటాయించిన రంగాలలో కూడా ప్రయివేటు పరిశ్రమలను అనుమతిస్తారు. నష్టాలతో నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను వ్యవసాయ, పారిశ్రామిక ఉపాధి అవకాశాలను పెంచేందుకు చిన్నతరహా పరిశ్రమల రంగానికి కేటాయించిన వస్తువుల ఉత్పత్తిని కొనసాగించాలని నిర్ణయించారు. పెట్టుబడులు పరిమితిని పునస్సమీక్షించి, చిన్న తరహా ఉత్పత్తి సంస్థ మూలధన పెట్టుబడి పరిమితి రూ. 60 క్షలకు లోబడి ఆనుషంగిక సంస్థలో మూలధనం పెట్టుబడి పరిమితి రూ. 70 లక్షలకు లోబడి ఉండాలని, బాగా లఘు పరిశ్రమలైతే రూ. 5 లక్షలకు లోబడి పరిమితి ఉండాలని నిర్ణయించారు.

కొత్త పారిశ్రామిక విధానం ప్రయివేటు రంగ పరిధిని విస్తృతపరిచి దాని ప్రాధాన్యతను పెంచిదనటంలో సందేహం లేదు. 1992-93లో 4,57,050 కోట్ల రూ॥ మొత్తాన్ని అంటే స్థూల ఉత్పత్తిలో 72.8 శాతాన్ని ప్రయివేటు రంగం అందించటం దీనికి నిదర్శనంగా చెప్పవచ్చు.

### 24.4.2 ఇతర రంగాలపై ప్రయివేటీకరణ ప్రభావాలు

ప్రయివేటీకరణ ప్రభావం భారత పారిశ్రామిక రంగంతోపాటు విదేశీ పెట్టుబడి, అంతర్జాతీయ వ్యాపారం, సేవారంగాలపై కూడా ఎక్కువ ఉందని చెప్పవచ్చు. 1991 పారిశ్రామిక విధానంలో సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి నిర్వహణా సామర్థ్య పెంపుదల, మార్కెటింగ్ నిర్వహణా మెరుగుదలను ఉద్దేశించి విదేశీ ప్రయివేటు పెట్టుబడులు మన దేశంలోకి తలుపులు తెరిచే విధానాన్ని ప్రవేశపెట్టింది. ముఖ్యంగా ఈ విదేశీ పెట్టుబడులను, బహుళ జాతి సంస్థల ప్రవేశాన్ని ఇప్పటికే స్వావలంబన పొందిన పరిశ్రమలలో ప్రవేశానికి అనుమతించబడింది. అదే విధంగా ప్రవాస భారతీయులు చేసే పెట్టుబడులకు ఎన్నో రాయితీలు, వసతులు కల్పించడమైంది (వీటికి సంబంధించిన వివరాలు తరవాతి భాగంలో విస్తృతంగా చర్చించడం జరుగుతుంది). సేవారంగంలో మన ప్రయివేటు రంగ

సంస్థలు విదేశీ ప్రయివేటు సంస్థలతో సాంకేతిక మార్పిడికి సంబంధించిన ఒప్పందాలు కుదుర్చుకోడానికి అదే విధంగా బాంకింగ్, భీమా, విద్యుత్ ఉత్పాదన, టెలి కమ్యూనికేషన్స్ మొ॥ సేవలలో స్వదేశీ, విదేశీ ప్రయివేటు సంస్థల ప్రవేశానికి నిబంధనల మేరకు అనుమతించడం జరుగుతుంది. ఈ విధంగా ప్రభుత్వ వ్యూహం మారడంతో రానున్న కాలంలో పారిశ్రామిక ఉత్పత్తి, స్థూల జాతీయోత్పత్తి, ఆర్థిక ప్రగతి రేటు మరింత వేగంగా పెరగడానికి అవకాశాలు మెరుగుకాగలవని చెప్పవచ్చు. అంతేగాక నూతన ఆర్థిక సంస్కరణలలో భాగంగా ప్రవేశ పెట్టిన ప్రభుత్వరంగ సంస్థ సంస్కరణలు, కొన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేయడానికి నిర్ణయించడంతో భారత ఆర్థిక వ్యవస్థ ప్రయివేటు రంగ పరిశ్రమలు ప్రధాన పాత్ర వహించే మార్కెట్ అనుకూల ఆర్థిక వ్యవస్థతా రూపాంతరం చెందటానికి మార్గం ఏర్పడింది.

## 24.5 విదేశీ మూలధనం, పెట్టుబడుల పట్ల మారిన దృక్పథం

మొట్ట మొదటిసారిగా 1948 పారిశ్రామిక విధాన తీర్మానం భారత పారిశ్రామిక వ్యవస్థ పురోగతికి విదేశీ పెట్టుబడులు, సాంకేతిక సహాయం ఆవశ్యకతను గుర్తించినప్పటికీ, యాజమాన్యం నియంత్రణ భారతీయుల చేతులోనే ఉండటం వల్లనేనని చెప్తుంది. అదే విధానం 1956 విధానంలో కూడా అనుసరించడం జరిగింది. తదనుగుణంగా విదేశీ మూలధనం, ప్రభుత్వ నియంత్రణలకు లోబడి కొన్ని రంగాలకు అనుమతిస్తారు. అంతేగాక ప్రభుత్వం వివిధ రకాలైన రాయితీలను కల్పించి విదేశీ సంస్థలతో మన సంస్థలు కుదుర్చుకొనే ఒప్పందాల విషయాలలో జాప్యం జరగకుండా ఉండటానికి పారిశ్రామిక లైసెన్సింగ్ విధానాన్ని సులభతరము చేసింది. 1972వ సంవత్సరంలో ప్రభుత్వం కొన్ని పూర్తి యాజమాన్యం వహించే విదేశీ సబ్సిడీ కంపెనీలను వాటి ఉత్పత్తి మొత్తము ఎగుమతి చేసే నిబంధనతో అనుమతించడం జరిగింది. అయిప్పటికీ కొత్త విదేశీ సంస్థలు తమ ఉత్పత్తిని 100 శాతం ఎగుమతి చేయలేక పోతే అవి ప్రభుత్వంతో చర్చించి కొనసాగటానికి అవకాశమిచ్చారు. దీనితో చాలా విదేశీ సంస్థలు మన దేశ అనుబంధ కంపెనీలలో మూలధనం పెట్టడం ద్వారా ఉత్పత్తి ప్రక్రియ విస్తృతం కావడానికి వివిధ దశలలో పర్యాప్తి చెందడానికి ఎగుమతు పెరుగులకు అవకాశం ఏర్పడింది. విదేశీ సంస్థలు మన దేశ సంస్థలో పెట్టిన ఈక్విటీ భాగం గురించి కొన్ని సందేహాలు తలెత్తటంవల్ల 1972 ఫిబ్రవరి నెలలో ప్రభుత్వం ఒక కొత్త నమూనాను రూపొందించింది. దాని ప్రకారం ఏ కంపెనీలలో విదేశీ పెట్టుబడులు 75 శాతం మించి ఉంటాయో అవి వాటి సంస్థలను విస్తరించడానికి అయ్యే వ్యయంలో 40 శాతం అదనపు ఈక్విటీ భాగం కింద పొందవచ్చు. 60 నుంచి 70 శాతం విదేశీ భాగస్వామ్య సంస్థలు 33.3 శాతాన్ని, 51 నుంచి 60 శాతం విదేశీ యాజమాన్య సంపదలలో25 శాతం అదనపు ఈక్విటీల కింద పొందవచ్చు. ఈ విధంగా 1972 విదేశీ పెట్టుబడుల విధానం విదేశీ సబ్సిడీ సంస్థలను క్రమంగా భారతీయకరణ చేయడానికి తద్వారా ఎగుమతులను ఈ సంస్థల ద్వారా పెంచడానికి ఉద్దేశించబడింది.

1977 నవంబరు నెలలో జనతా ప్రభుత్వం అమలు పరచిన ఆర్థిక విధానంలో విదేశీ భాగస్వామ్యమున్న సంస్థల విషయంలో మరి కొన్ని కొత్త సూచనలు చేసింది. వాటి ప్రకారం ఏయే పరిశ్రమలలో భారత పరిశ్రమలు నైపుణ్యం చూపగలవో ఆ పరిశ్రమలలో విదేశీ భాగస్వామ్యానికి అవకాశాలు ఇవ్వలేదు. దానికి బదులు విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని యంత్ర సామగ్రిని కొనుగోలు చేయడానికి ప్రాధాన్యమివ్వడమైంది. అదే విధంగా విదేశీ వినిమయ నియంత్రణ చట్టం వినియోగ వస్తూత్పత్తి పరిశ్రమలపైన తీవ్రంగా విదేశీ సంపదలను సత్వర భారతీయాకరణకు అవకాశమిచ్చారు. రెండు సంవత్సరాల జనతా ప్రభుత్వ కాలంలో బహుళ జాతి సంస్థల విషయంలో నిర్దిష్ట విధానం రూపొందించారు. వానిని అంతగా ప్రాధాన్యం లేని రంగాలకు ముఖ్యంగా పొగాకు, సేనిటరీ, వస్తువులు, మాదక ద్రవ్యాలు మొ॥ వాటిలో ప్రవేశానికి అనుమతించారు. 1991 జూలైలో ప్రవేశపెట్టిన

BRAOU

పట్టిక-24.7 : పరిశ్రమలవారీగా వర్గీకరించిన విదేశీ భాగస్వామ్య సంస్థల వివరాలు.

| పరిశ్రమ | విదేశీ భాగస్వామ్య సంస్థల సంఖ్య | | | మొత్తం పెట్టుబడి | మొత్తం పెట్టుబడిలో శాతం |
|---|---|---|---|---|---|
| | సాంకేతిక పరమయిన | ఆర్థిక పరమయిన | మొత్తం | | |
| లోహపరిశ్రమ | 102 | 63 | 165 | 1,321 | 10.0 |
| విద్యుత్ | | 7 | 7 | 2,014 | 15.3 |
| చమురుశుద్ధి | 3 | 15 | 18 | 2,222 | 16.9 |
| విద్యుత్ పరికరాలు | 348 | 303 | 651 | 1,104 | 8.4 |
| రవాణా | 118 | 58 | 176 | 472 | 3.6 |
| ఎరువుల మినహా మిగిలిన రసాయనాలు | 311 | 165 | 476 | 851 | 6.5 |
| ఆహార పదార్థాల తయారీ | 46 | 150 | 196 | 1,348 | 10.2 |
| సేవారంగం | 9 | 80 | 89 | 1,216 | 9.2 |
| హోటల్, పర్యాటక రంగాలు | 18 | 32 | 50 | 568 | 4.3 |
| ఇతరములు | 996 | 806 | 1,802 | 2,045 | 15.5 |
| మొత్తం | 1,951 | 1,697 | 3,630 | 13,161 | 100.0 |

**ఆధారం :** భారత ప్రభుత్వం, పరిశ్రమల మంత్రిత్వశాఖ నివేదిక 1991.

పట్టిక 24.7ను పరిశీలిస్తే విదేశీ భాగస్వామ్య సంస్థలు ప్రాధాన్యతా రంగంతోపాటు ప్రాధాన్యత లేని ఇతర రంగాలలో (అధిక ఆదాయ స్థాయి వర్గాలు వినియోగించే వస్తువుల ఉత్పత్తి) కూడా దాదాపు 40 శాతం ఆక్రమించి ఉన్నట్లు తెలుస్తుంది. దానికి కారణం ఈ ప్రాధాన్యేతర రంగాలలో ఈ సంస్థలకు ఎక్కువ రాబడులు రావడం. దీని వలన వచ్చు ఈ ప్రాధాన్యేతర రంగాలలో విదేశీ భాగస్వామ్య సంస్థల పోటీని స్వదేశీ సంస్థలు తట్టుకొన లేక పోవడం జరుగుతుంది. కాబట్టి ప్రాధాన్యేతర రంగాలలో విదేశీ భాగస్వామ్య సంస్థల స్వేచ్ఛా ప్రవేశం తగ్గిస్తే కాని స్వదేశీ సంస్థలు నిలదొక్కుకొన లేవనే వాదన బలపడుతోంది. విదేశీ భాగస్వామ్య సంస్థలతోపాటు, బహుళ జాతి సంస్థల ప్రత్యక్ష విదేశీ పెట్టుబడిని కూడా ఈ ప్రాధాన్యేతర రంగాలలో పెరుగుతుండటాన్ని అరికట్టవలసి ఉంది.

అయినప్పటికీ భారతదేశ విదేశీరుణభారం విపరీతంగా పెరగటం వల్ల అది అంతర్జాతీయ రుణాల ఊబిలో చిక్కుకొను పరిస్థితులు తలెత్తటంవల్ల ఇకపై విదేశీ రుణాలను భరించలేని స్థితిలో ఉండటంవల్ల, అంతే కాక విదేశీ రుణం వడ్డీ చెల్లింపుల నిమిత్తం మన ఎగుమతుల ఆర్జనలో ఎక్కువ మొత్తం కేటాయించడంవల్ల విదేశీ

B R A O U

చెల్లింపుల ఖాతాపై దాని ప్రభావం ఎక్కువై అంతర్జాతీయ చెల్లింపుల లోటు తీవ్రతరము కావడం మొదలయిన కారణాల వల్ల విదేశీ ప్రయివేటు పెట్టుబడుల ప్రవాహాలపై ఆధారపడక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఈ విదేశీ ప్రయివేటు పెట్టుబడుల, బహుళజాతి సంస్థల నుంచి పోటీని ఎదుర్కొనడానికి స్వదేశీ పరిశ్రమల సామర్థ్యం ఉత్పాదకత, పోటీ తత్వం పెంపొందించటం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని చెప్పవచ్చు.

## 24.6 మారిన ప్రణాళిక విధానం పాత్ర

ఆర్థిక ప్రణాళికా విధానం అంటే ఒక నిర్ణీత కాలవ్యవధులలో స్పష్టంగా నిర్ణయించిన లక్ష్యాలను, ఆశయాలను వాదించడానికి ఆర్థిక వ్యవస్థను ప్రయత్నపూర్వకంగా నియంత్రణ చేసి ముందుకు నడిపించడం అని అనేక ఆర్థిక వేత్తల అభిప్రాయం. దీనిని బట్టి ఆర్థిక ప్రణాళికా రచన ముఖ్య లక్షణాలు ఈ విధంగా చెప్పవచ్చు. ఆర్థిక వనరులును సహేతుకంగా ఉపయోగించడానికి ఏర్పాటు చేయడం ఇంతకు పూర్వమే నిర్ణయించిన చక్కగా నిర్వచించిన ఆశయాలు ఉండటం, ఒక నిర్ణీత కాలవ్యవధిలో ఆశయాలను సాధించడానికి ప్రయత్నం చేయడం. దాదాపు వనరులన్నింటిని ప్రభుతమే నియంత్రణ చేయడం, కార్యక్రమాల ప్రాధాన్యతలను ప్రయత్నపూర్వకంగా ఎన్నుకోవడం. ఈ లక్షణాలు పరిశీలిస్తే ఆర్థిక ప్రణాళికా రచన అమలు జరుగుతూ కొన్ని ఆశయాలను నిర్దిష్ట లక్ష్యాలను సాధిస్తుందని తెలుస్తుంది. వీటిని సాధించడానికి తగు రీతిలో నిర్ణయించిన ఉత్పత్తి పద్ధతులు ఉపయోగించిన వనరులు సహేతుకంగా సద్వినియోగం చేయడం జరుగుతుంది. ఈ పద్ధతిని ఒక ఉత్పాదన యూనిట్‌కు మాత్రమేకాక ఆర్థిక వ్యవస్థ అంతటా అమలు జరపటం వల్ల ప్రణాళికా రచన జాతీయ ప్రణాళిక రచనగా మాత్రమే కొనసాగవలసి ఉంటుంది. ఇట్లాంటి ప్రణాళికా రచనను అమలు చేయడానికి రాజ్యాంగ యంత్రాంగం మాత్రమే పరిపాలన నిర్వహణను సాధిస్తుంది. ఈ పరిపాలన నిర్వహణ ప్రణాళికా రచన, ఆశయాలను, లక్ష్యాలను నిర్ణీత వ్యవధిలో సాధిస్తుంది.

1947 రాజకీయ స్వాతంత్ర్యం తరవాత భారతదేశ నాయకులందరు ఆర్థిక స్వాతంత్ర్యం లేని రాజకీయ స్వాతంత్ర్యం నిరర్థకం అని భావించారు. నిరక్షరాస్యత, దారిద్ర్యం, నిరుద్యోగం, ఆకలి బాధలూ సతమతమవుతున్న అశేష ప్రజానీకం, జీవన ప్రమాణం పెంచడానికి తదితర సమస్యల నిర్మూలనకు ప్రణాళికా బద్ధమైన ఆర్థికాభి వృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే ఏకైక మార్గంగా భావించారు. ఈ లక్ష్య సాధనకు ప్రభుత్వం 1950 మార్చిలో ప్రణాళికా సంఘ స్థాపన చేసింది. దీనితో మన దేశంలో సక్రమమైన ప్రణాళికా శకం ఆరంభమైంది. ప్రణాళిక తొలిదశలలో సమసమాజ స్థాపన ధ్యేయంగా మన దేశం ఆనాటి సోవియట్ రష్యా అనుసరిస్తున్న ప్రణాళికలు రూపొందించి దేశ ఆర్థిక వ్యవస్థను పునర్జీవింపచేసి ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరచ దలచుకొంది. ఆ ఉద్దేశ్యంతోనే ప్రణాళికా పరంపర ప్రారంభించింది, తదనుగుణంగా రూపొందించిన ప్రణాళికల మౌలిక ప్రధాన ఉద్దేశాలలో ముఖ్యమైనవి : (1) జాతీయాదాయాన్ని తలసరి ఆదాయాన్ని వీలైనంత ఎక్కువ చేయడం, (2) శీఘ్ర పారిశ్రామికీకరణ సాధించడం, (3) ఆహార పదార్థాలు, ముడి సరుకుల విషయంలో స్వయం సమృద్ధి సాధించడం, (4) ఆర్థిక అసమానతలు తగ్గించడం, (5) ఆర్థిక వ్యవస్థలోను అసమతౌల్యాలను సరిదిద్దడము మరియు (6) సంపూర్ణ ఉద్యోగితను సాధించడం.

ఈ ఆశయాల సాధనకై భారత ప్రభుత్వం మిశ్రమ ఆర్థిక వ్యవస్థా విధానాన్ని ఎంచుకుని అవస్థాపన వసతుల కల్పన ప్రజోపయోగాల నిర్మాణం ఆవశ్యకత దృష్ట్యా ప్రభుత్వ రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి సామాజిక న్యాయ సూత్రాల దృష్ట్యా ప్రయివేటు రంగానికి నియంత్రణ లోబడి కొన్ని అంశాలకు మాత్రమే ప్రవేశం కల్పించింది. దేశ భద్రతా దృష్ట్యా, సహేతుకమైన ముఖ్యమైన అంశాలన్నీ ప్రభుత్వ రంగానికే వదిలివేశారు. ప్రభుత్వ

రంగ ఆధ్వర్యంలో జాతీయ ప్రణాళికా విధానాన్ని అమలు మొదటి ప్రణాళిక నుంచి ఆరంభమై అది ఐదు, ఆరు పంచవర్ష ప్రణాళికల వరకు ప్రభుత్వరంగ ఆధిపత్యం నిరాటకంగా కొనసాగింది. కానీ కొన్ని అంతర్గత, బహిర్గత కారణాల వల్ల చాలా ప్రభుత్వరంగ సంస్థలు నష్టాల ఊబిలో కూరుకొని పోయి ఖాయిలా పడిన పరిశ్రమలుగా రూపాంతరం చెంది వాటి సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో విఫలమవటంవల్ల అవి జాతీయ ఆర్థిక వ్యవస్థ, జాతీయ బడ్జెట్‌పై తీవ్ర వత్తిడి తీసుకొని రావడంలో 1970 దశాబ్ద మధ్యభాగం నుంచి భారత ప్రభుత్వం తన ప్రణాళికా విధానంలో క్రమంగా కొన్ని మౌలిక మార్పులను తీసుకుని వచ్చింది. ప్రయివేటురంగ సంస్థలు వాటి సామర్థ్యం పోటీతత్వాన్ని పెంపెందించుకొనటంలో ఆర్థిక వ్యవస్థ భవిష్యత్ దృష్ట్యా ప్రయివేటు రంగంపై అంత వరకు విధించిన వివిధ తీవ్ర నియంత్రణలను క్రమంగా సడలించడానికి పూనుకొన్నాయి. స్వదేశీ ప్రయివేటు రంగ సంస్థలు అంతర్జాతీయ సంస్థలతో సమానంగా పోటీచేయగల శక్తిని పెంపొందించుకోడానికి భారత ప్రభుత్వం 1980 దశాబ్దం నుంచి నియంత్రణలను సడలించటం ద్వారా సరళీకరణ ప్రయత్నాలను ముమ్మరం చేయడంతో ప్రయివేటురంగ సంస్థలును క్రమంగా వివిధ అంశాలుకు విస్తరించడానికి కూడా ప్రయత్నాలు ఆరంభంకావడంతో క్రమంగా ప్రయివేటు రంగ వాటా విస్తృతం కాజొచ్చింది. అదే సమయంలో ప్రభుత్వరంగ సంస్థలును సంస్కరించ డానికి ఖాయిలా పడిన పరిశ్రమలను పునర్జీవింప చేయుడానికి చేసిన వివిధ సంస్కరణల వల్ల కొన్ని అంశాల నుంచి ప్రభుత్వ రంగాన్ని ఉపసంహరించటం జరగటంతో ప్రభుత్వ పరిధి కుదించబడింది.

మొదటి ప్రణాళికా కాలంలో ప్రభుత్వ పెట్టుబడులు 53 శాతం కాగా ప్రయివేటు పెట్టుబడులు 47శాతం మాత్రమే. అలాగే రెండో ప్రణాళికలో ప్రభుత్వ పెట్టుబడి 61 శాతం. ప్రయివేటు పెట్టుబడి 39 శాతం, మూడో ప్రణాళికలో ప్రభుత్వరంగం 65 శాతం ప్రయివేటు రంగం 35 శాతం, నాలుగో ప్రణాళికలో ప్రభుత్వరంగం 64 శాతం ప్రయివేటు రంగం 36 శాతం, ఐదో ప్రణాళికలో ప్రభుత్వరంగం 69 శాతం ప్రయివేటురంగం 31 శాతం పెట్టుబడులు పెట్టాయి. తరవాత అమలు చేసిన ప్రణాళికలలో ప్రయివేటు పెట్టుబడుల శాతంలో పెరుగుదలను ప్రభుత్వ దృక్పథంలో ప్రయివేటు పెట్టుబడుల పట్ల వచ్చిన మార్పుగా చెప్పవచ్చు. ఆరో ప్రణాళికలో ప్రభుత్వ రంగం పెట్టుబడి 61 శాతం ప్రయివేటు రంగ పెట్టుబడి 39 శాతం, ఆయిదో ప్రణాళికలో ప్రయివేటు రంగానికి అత్యధిక ప్రాధాన్యమిచ్చి ప్రభుత్వ రంగ పెట్టుబడిని కేవలం 47.8 శాతంగా ప్రయివేటు రంగ పెట్టుబడికి ప్రోత్సాహం ఇచ్చి 52.2 శాతానికి పెట్టడానికి అవకాశమిచ్చింది. ప్రయివేటురంగ పెట్టుబడి క్రమంగా పెరిగి ఎనిమిదో ప్రణాళికలో 54.8 శాతానికి చేరింది. ఈ విధంగా రెండో, ఎనిమిదో ప్రణాళికల పూర్వకాలంలో ప్రభుత్వ, ప్రయివేటు పెట్టుబడి శాతాలు తారుమారు అయ్యాయి. ఈ మార్పు మన ప్రణాళికా విధానంవల్ల వచ్చిన మార్పునుప్రస్ఫుటంగా సూచిస్తున్నది. సరళీకరణ విధానాల అమలువల్ల భారత ఆర్థిక వ్యవస్థ, 1980వ దశాబ్దంలో పారిశ్రామిక వ్యవసాయ రంగంలో చక్కని అభివృద్ధి రేటు సాధించటం ద్వారా మొత్తం ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి రేటు కూడా (5.5 శాతము) సాధించింది. కాని ఈ పెరుగుదల కృత్రిమమైందిగా ఆర్థికవేత్తల భావన. ఎందువల్ల అంటే ఈ దశాబ్దం నందే బడ్జెట్‌లోటు విపరీతంగా పెరగటం, విదేశీ, స్వదేశీ రుణాలు కొన్ని రెట్లు పెరగటం మొదలయిన కారణాలు వల్ల 1990 దశాబ్దంలో భారతదేశం ప్రవేశించే సరికి మున్దెన్నడు కని విని ఎరగని సంక్షోభంలో చిక్కుకొంది. విదేశీమారక ద్రవ్యం అత్యల్ప స్థాయికి చేరుకోడానికి మన దేశ విదేశీ చెల్లింపుల విషయాన్ని అంతర్జాతీయంగా విశ్వసనీయత దెబ్బతిన్నది. విదేశీ చెల్లింపుల నిమిత్తం కావలసిన విదేశీ మారక ద్రవ్యం కోసం మన దేశ బంగారాన్ని విదేశీ బాంకులకు తరలించ వలసిన పరిస్థితి తలెత్తింది. గల్ఫ్ సంక్షోభం ఈ పరిస్థితిని మరింత తీవ్రతరం చేసింది. 1991-92 సంవత్సరంలో వ్యవసాయ రంగంలో అభివృద్ధి తిరోగమనాన్ని సూచించటం, పారిశ్రామిక రంగంల పురోభివృద్ధి లేకుండటం మొ॥ కారణాల వల్ల జాతీయాదాయం 1 శాతం మాత్రమే పెరిగింది. ద్రవ్యోల్బణం రెండెంకల స్థాయికి చేరి ఆర్థిక వ్యవస్థను మరింత కృంగదీసింది.

BRAOU

ఈ విషమ పరిస్థితుల నుంచి ఆర్థిక వ్యవస్థను పరిరక్షించడానికి ప్రభుత్వం అంతర్జాతీయ సంస్థలు తృతీయ ప్రపంచ దేశాలు అనుసరించడానికి రూపొందించిన విధానాలాధారంగా ఆర్థిక సంస్కరణలను రూపొందించింది. ఈ ఆర్థిక సంస్కరణలలో స్థిరీకరణ, వ్యవస్థను సరిదిద్దు విధానాలు కలిసి ఉన్నాయి. స్థిరీకరణ విధానాలు స్వల్పకాల, మాధ్యమిక కాలానికి సంబంధించిన సమస్యలయిన ద్రవ్యోల్బణం విదేశీ చెల్లింపులకు సంబంధించినవి. వ్యవస్థను సరిదిద్దే విధానాలు దీర్ఘకాలంలో వ్యవస్థ ఉత్పాదకతను పెంపొందించి తద్వారా అధిక వృద్ధి సాధించడానికి ఉద్దేశించినవి. మొత్తం మీద అంతర్జాతీయ సంస్థలు సూచించిన విధానంలో మార్కెట్ శక్తులకు ప్రాధాన్యమిచ్చి ఈ దేశాలను సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణల దిశగా నడిపించాలని ఉద్దేశం. అంతర్జాతీయంగా ఏర్పడిన అసాధారణ పరిస్థితుల్లో కూడా తృతీయ ప్రపంచ దేశాలు ఈ విధానాల వైపు మొగ్గడానికి కారణమైంది. ముఖ్యంగా కొరియా, తైవాన్, సింగపూర్, మలేషియా, థాయిలాండ్ మొ॥ చిన్న దేశాలు స్వేచ్ఛా మార్కెట్, విదేశీ పెట్టుబడుల విధానాలను అనుసరించటం ద్వారా సాధించిన సత్వర ప్రగతి, సోవియట్ యూనియన్ తూర్పు ఐరోపా దేశాలలో కమ్యూనిష్టు వ్యవస్థ సఫలీకృతం కాకపోవడంవల్ల చైనాతో సహా ఈ దేశాలన్నీ మార్కెట్ వ్యవస్థ వైపు మొగ్గు చూపి విదేశీ పెట్టుబడులపట్ల వాటి విధానం మార్చుకొనడం మొదలయిన **అంశాలన్నీ భారతదేశం** వంటి తృతీయ ప్రపంచ దేశాలు అంతర్జాతీయ సంస్థలు రూపొందించిన ఆర్థిక విధానాలను అనుసరించక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయి. అందువలనే ఆర్థికవేత్తలు భారతదేశానికి ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు అంతర్జాతీయ సంస్థలు సూచించిన విధానాల అమలును విమర్శించటం జరిగింది.

మన ఆర్థిక వ్యవస్థ సామర్థ్యాన్ని పెంపొందించడానికి ప్రయివేటు రంగంపై ఉన్న నియంత్రణలు, నిబంధనలు ఏవైతే పోటీతత్వాన్ని తగ్గించి వేస్తాయో వాటి నన్నింటినీ ఉపసంహరించి, తద్వారా వ్యవస్థలో పోటీ తత్వం పెరగడానికి అనుకూలమైన వాతావరణం కల్పించి వ్యవస్థ ఉత్పాదకతా సామర్థ్యం పెంపొందించడానికి వివిధ చర్యలు తీసుకొన్నది. ఈ చర్యలు ముఖ్యంగా నూతన పారిశ్రామిక, అంతర్జాతీయ వ్యాపార విధానంలో ఎక్కువగా తీసుకుని వచ్చారు. 1991లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం భారత ప్రణాళికా విధానాన్ని, ప్రణాళికా పాత్రను సమూలంగా మార్చివేసింది. ఈ నూతన పారిశ్రామిక విధానం ప్రకారం ప్రభుత్వరంగ పరిధిని కేవలం కొన్ని మౌలిక, కీలక, వ్యూహాత్మక అంశాలుకు కుదించి అంతకుముందు ప్రవేశం లేని చాలా పరిశ్రమలలో ప్రయివేటు రంగానికి అనుమతి ఇవ్వబడింది. ప్రభుత్వరంగ సంస్థలను పునర్నిర్మాణము చేసి వానితో సామర్థ్యం, పోటీతత్వం పెంచడానికి పూనుకొని అందుకు అనుకూలంగా లేని సంస్థలను ప్రయివేటు రంగానికి బదిలీ చేయడానికి ఏర్పాట్లు చేశారు. దీనితో ప్రభుత్వరంగ సంస్థలు నిర్వహిస్తున్న ఆర్థిక కారకలాపాల పరిధి కుదించు కొని పోవటంతో చాలా మంది ఆర్థికవేత్తలు ఈ మౌలిక మార్పును ప్రణాళికా విధానంలో వచ్చిన మార్పుగా పరిగణిస్తున్నారు. నూతన ఆర్థిక విధాన నేపధ్యంలో మన ప్రణాళికా విధాన గమనం మారిందని చెప్పవచ్చు. అదే విధంగా అంతకు ముందు మాదిరిగా ప్రభుత్వరంగం ప్రత్యక్షంగా అన్ని ఆర్థిక కార్యకలాపాలో ఆర్థిక వ్యవస్థ దిశను నిర్దేశించడానికి బదులు అది కీలక అంశాలకే పరిమితమై ప్రయివేటు రంగానికి ఎక్కువ ఆర్థిక కార్యక్రమాలతో ప్రవేశం కల్పించి అవి ఆర్థిక వ్యవస్థను పురోగమన దిశలో నడిపించడానికి కావలసిన సూచనలను మాత్రం ఇవ్వడం ద్వారా ప్రణాళికా విధానంలో తన పాత్ర మార్చుకొంది. అంటే ప్రణాళికా తొలిదశలలో ప్రభుత్వ రంగంలోనే కేంద్రీకృతమైన ఆర్థిక కార్యకలాపాలలో చాలా వరకు నూతన ఆర్థిక విధానం అమలు, తరవాత ప్రయివేటు రంగానికి వికేంద్రీకృతమైంది. అదే విధంగా ప్రణాళికా తొలి దశలలో సామాజిక న్యాయసూత్రానుసారంగా లాభాపేక్షతో గాక ప్రజోపయోగాలు ప్రాధాన్య మివ్వడంతో మార్కెట్‌శక్తులకు ఇవ్వవలసిన ప్రాధాన్యం ఇవ్వడం జరగలేదు. కానీ ప్రస్తుత నూతన ఆర్థిక విధానంలో ప్రయివేటు రంగ సంస్థల సామర్థ్యాన్ని ఉత్పాదక శక్తిని పెంపొందించుకోడానికి అవలంబించవలసి వచ్చింది. దీనితో క్రమంగా ఆర్థికవ్యవస్థ పథ నిర్దేశంలో ప్రణాళికా

BRAOU

విధాన ప్రాముఖ్యం తగ్గి మార్కెట్ శక్తుల ప్రాధాన్యం పెరగడంతో మన ప్రణాళికా విధానం సోషలిస్టు ప్రణాళికా మార్గం నుంచి పెట్టుబడిదారీ ప్రణాళిక విధానం వైపు మొగ్గుచూపుతున్నదనవచ్చు. అయినప్పటికీ కీలక, మౌలిక అవస్థాపనా రంగం అంతా ప్రభుత్వరంగ పర్యవేక్షణ క్రింద ఉండటం వల్ల ప్రయివేటు రంగం ప్రభుత్వం సూచించిన మార్గంలోనే విస్తరించక తప్పదు. అందువల్ల ఈ మారిన ప్రణాళికా విధానాన్ని చాలా మంది ఆర్థికవేత్తలు సూచీ ప్రణాళికా విధానంగా పరిగణిస్తున్నారు. అంటే పథ నిర్దేశం ప్రభుత్వరంగం చేస్తే ప్రభుత్వరంగ సూచలను అనుసరించి ప్రయివేట్ రంగం తన పరిధిని విస్తృత పరచుకోడానికి ఈ విధానంలో అవకాశముంది. ఇంతేకాక సామాజిక న్యాయం, పంపిణీలో అసమానతలు తగ్గించడం అనే బాధ్యతలు ప్రాధమికంగా ప్రభుత్వరంగానికి చెందినవి కాబట్టి ఈ సూచీ ప్రణాళికా విధానంలో ప్రయివేటురంగ విస్తరణల వల్ల సామర్థ్యం, ఉత్పాదకత పెంపొంది ప్రభుత్వరంగ మార్గదర్శకత్వంలో సామాజిక న్యాయం, పంపిణీలో సమర్థత పరిరక్షితమై ఆర్థిక వ్యవస్థ "సామాజిక న్యాయం"తో కూడిన వృద్ధి" అనే లక్ష్యం చేరే అవకాశముంది.

## 24.7 సూచీ ప్రణాళికా విధానం

ప్రణాళికా రచన ప్రధానంగా రెండు రకాలు. నిర్దేశిక ప్రణాళికా రచన (Planning by direction). 2. ప్రోత్సాహక ప్రణాళికా రచన (Planning by inducement). నిర్దేశిక ప్రణాళిక రచన యందు స్వేచ్ఛాయుతమైన ఆర్థిక కార్యకలాపాలు ఉండనే ఉండవు. అందువల్ల ఈ విధానంలో స్వేచ్ఛా మార్కెట్ శక్తులుకు మార్కెట్ ధర విధానమునకు తావుండదు. డా॥ ఆస్కార్ లాంగ్ నిర్దేశిక ప్రణాళిక గురించి ఈ విధంగా ప్రస్తావించారు.

"ఈ జాతీయ ప్రణాళిక సోషలిస్టు రంగానికి తప్పనిసరిగా అమలు జరపవలసిన ఆదేశాలను ఇస్తోంది. వివిధ మంత్రిత్వశాఖలు వాటికి సంబంధించిన పరిశ్రమలకు ఇచ్చే ఆదేశాలను జాతీయ ప్రణాళికా లక్ష్యాలు, ద్రవ్య వనరులను ప్రతిబింబిస్తాయి. ప్రణాళికా ఆదేశాలు తప్పనిసరిగా అమలు జరపవలసిన కర్తవ్యాలుగా భావించడం జరుగుతుంది. ప్రయివేటు వ్యవసాయిక, పారిశ్రామిక, బ్యాంకింగ్, రవాణా రంగాలన్నింటిని తన ఆధీనం చేసుకొని ఆదేశించడానికి అవసరమైన ఉద్యోగాలన్నింటిని రాజ్యాంగ యంత్రం తన చేతులలో ఉంచుకుంటుంది. అటువంటి అధికార కేంద్రీకరణ లేకపోతే రాజ్యాంగ యంత్రాంగానికి ప్రణాళికా కార్యాలను అమలు జరిపే సాధానాలు లభ్యంకావు". కానీ ప్రణాళికా రచన ఉద్యోగిస్వామ్యం క్రింద అమలు జరగటం వల్ల వినియోగదారుల సార్వభౌమత్వం లోపిస్తుంది. ఒక్కొక్కసారి సరళతా రహితంగా ఉంటుంది; చాలా వ్యయంతో కూడికొన్నది. ప్రోత్సాహక ప్రణాళికా రచన ప్రజాస్వామిక ప్రణాళికా రచన మార్కెట్‌ను అనుసంధానం చేయడం ద్వారా ఈ ప్రణాళికా రచన అమలు జరుగుతుంది. ఆర్థిక ఉద్యమదారుకు వినియోగానికి, ఉత్పాదనకు స్వేచ్ఛ ఉంటుంది. ఈ స్వేచ్ఛలు రాజ్యాంగ యంత్ర నియంత్రణకు నియమబద్ధతకు లోబడి లభ్యమౌతాయి. ద్రవ్య, విత్త చర్యల ద్వారా ప్రజలను ఒక మార్గంలో పని చేయించడానికి ప్రోత్సహిస్తారు. అయినప్పటికీ ఈ ప్రోత్సాహక ప్రణాళికా రచన అనేక ఆటంకాలను ఎదుర్కొనవలసి ఉండటం వల్ల తులనాత్మకంగా తక్కువ విజయాన్ని పొందుతుంది.

ఒక దేశములో ఉన్న ప్రభుత్వ వ్యవస్థను అనుసరించే అక్కడ అనుసరించే ఆర్థిక ప్రణాళికా రచన ఉండవచ్చు. పూర్తి సామ్యవాద దేశంలో నిర్దేశిక ప్రణాళిక అమలు అవుతుండవచ్చు. పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్న దేశంలో ప్రోత్సాహక ప్రణాళిక అమలు అవుతూ ఉండవచ్చు. అయితే ఈ రెండు పద్ధతులు పరస్పర పూరకాలు కావడంతో మార్కెట్ శక్తులను ప్రభుత్వరంగాన్ని సమన్వం చేసే విధంగా మిశ్రమ ఆర్థిక వ్యవస్థా విధానంలో అవకాశ ముండటంతో దానిని మధ్యేమార్గంగా చాలా దేశాలు అమలు చేస్తున్నాయి.

స్వాతంత్ర్యానంతరం భారతదేశం అమలుపరచిన ప్రణాళికా విధానాల ప్రాతిపదికగా ఈ మిశ్రమ ఆర్థిక వ్యవస్థను ఎంచుకొనటం జరిగింది. 1950-60 దశాబ్దాలలో ఆర్థికవేత్తలు మార్కెట్ శక్తులకు ప్రాధాన్యమిస్తే అవి పెట్టుబడులను ప్రాధాన్యతారంగాలకు కాక ఇతర రంగాలకు మళ్లించి అభిలషణీయంగా పెట్టుబడి కేటాయింపులు జరగడానికి అవరోధం అవుతాయని భావించడంవల్ల ఆర్థిక వ్యవస్థ మొత్తాన్ని సమన్వయపరిచే విధాన నిర్ణయం తీసుకొని వాటిని అమలుపరిచే ప్రధాన బాధ్యతను ప్రభుత్వ రంగానికి అప్పగించడమైంది. కానీ నాలుగు దశాబ్దాల ప్రణాళికా అమలు పరిశీలిస్తే ప్రభుత్వరంగం కూడా ఈ ఆశయ సాధనలో విఫలమయిందని స్పష్టమవుతుంది. అందువల్ల మన ఆర్థిక ప్రణాళికా విధానంలో 1970 దశాబ్ద మధ్య భాగం నుంచి క్రమంగా మార్పులు చోటు చేసుకొన్నాయి. ప్రయివేటు రంగానికి అనుకూలంగా 70 దశాబ్దంలో ప్రవేశపెట్టిన సరళీకరణ ప్రక్రియ 1980 దశాబ్దంలో తీవ్రతరం అయి 1990 దశాబ్ద ఆరంభానికి అవి నూతన ఆర్థిక సంస్కరణలుగా రూపొందటం వల్ల ఆ నేపథ్యంలో 1992 సంవత్సరం ఏప్రిల్ 1 వ తేదీన అమలు ప్రారంభం అయిన ఎనిమిదో ప్రణాళిక వ్యూహంలో ఇతర ప్రణాళికలతో పోల్చిచూస్తే స్పష్టమయిన మార్పు గోచరిస్తుంది. దీనికి ప్రధాన కారణం 1991 జూలై నుంచి ప్రవేశపెట్టిన స్థిరీకరణ, వ్యవస్థను సర్దుబాటు చేసే నూతన ఆర్థిక సంస్కరణలు, మార్కెట్ వ్యవస్థకు అత్యధిక ప్రాధాన్యమిచ్చె ప్రభుత్వరంగ ప్రణాళికా పరిధిని పరిమితం చేసింది. ఈ నేపథ్యంలో చాలామంది ఆర్థికవేత్తలు భారతదేశంలో ప్రణాళికా అమలుకు భవిష్యత్తు లేదని, ఆవశ్యకత సన్నగిల్లుతున్నదని అభిప్రాయపడ్డారు. అందువల్ల ఈ పరిస్థితులను స్పష్టంగా భారత ప్రభుత్వం ఎనిమిదో ప్రణాళిక నిర్దేశిక పత్రంలో మన ప్రణాళికా విధానం క్రమంగా సూచీ ప్రణాళికా విధానంగా రూపాంతరం చెందుతోందని వివరించటం జరిగింది. మన ప్రణాళికా విధానంలో దీర్ఘదర్శి స్వభావం తగ్గించడం జరిగింది. సూచనా విధానంవైపు పురోగమించటం జరుగుతున్నదని స్పష్టం అవుతుంది.

ఈ సూచీ ప్రణాళికా విధానం భారతదేశంలో ఇంతకు ముందే కొన్ని రంగాలకు అమలుపరచడం జరిగింది. ఉదాహరణకు మన ప్రణాళికా విధానంలో వ్యవసాయరంగం విషయంలో మొదటి నుంచి సూచీ విధానాన్నే అమలుపరుస్తూ వస్తున్నారు. స్థూల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా వ్యవసాయరంగంలో స్వావలంబన సాధించాలన్నది మన ప్రణాళికల ఆశయం. ఈ ఆశయ సాధనకు కావలసిన అవస్థాపనా వసతుల కల్పన, అనుకూలమయిన వాతావరణం కల్పించి తదనుగుణమయిన జాతీయ విధానాలను ప్రభుత్వం అమలుపరచగా కొన్ని కోట్ల మంది వ్యవసాయదారులు ఉత్పత్తి విషయమై స్వంత నిర్ణయాలు తీసుకొని అమలుపరిచిప్పటికీ ప్రయివేటు వ్యక్తుల కృషి సరి అయిన దిశలో జరిగి మొత్తం వ్యవస్థ ఆశయమయిన స్వాలంబన సాధించటం జరిగింది. ఈ విధానం వ్యవసాయరంగంలో సత్ఫలితమివ్వడం వల్ల దీనిని వ్యవస్థలోని ఇతర రంగాలకు విస్తరించడానికి అవసరమైన విధానాన్ని ప్రణాళిక వ్యూహంలో ప్రభుత్వం పొందుపరిచింది.

చాలా పారిశ్రామిక దేశాలు ఈ సూచీ ప్రణాళికా విధానం రెండో ప్రపంచ యుద్ధానంతర కాలంలో అమలు పరిచి సత్వర పారిశ్రామికాభివృద్ధిసాధించాయి. ఆదేశాలలో ఈ సూచీ ప్రణాళికా విధానం చాలా సమర్థవంతంగా అమలు అవుతోంది. ముఖ్యంగా ఈ దేశాలలో ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థలు భవిష్యత్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన సమాచారం, వివరాలు, అంచనాలు రూపొందించి అవి ప్రయివేటు రంగానికి మార్గదర్శకంగా ఉండేలా అందించారు. ఆ సమాచారం ఆధారంగా ప్రయివేటు వ్యక్తులు సంస్థలు వ్యవస్థకు కావలసిన విధంగా విధాన నిర్ణయాలను తీసుకొని వాటి పెట్టుబడులను కేటాయించి ఆయా ఆవశ్యక రంగాలను పురోభివృద్ధి చేయటం వల్ల ఈ దేశాలు సత్వర ప్రగతిని సాధించాయి. ముఖ్యంగా జపాన్ వంటి దేశాలలో ప్రభుత్వ సంస్థలు భవిష్యత్‌లో అభివృద్ధి పొందే, మార్కెట్ పరిస్థితులు అనుకూలం ఏయే పరిశ్రమలకు ఎక్కువగా ఉంటాయో వాటిని స్పష్టంగా

BRAOU

# భాగం -25 : భారత అంతర్జాతీయ ఆర్థిక విధానాలు - చోటుచేసుకున్న పరిణామాలు - ప్రపంచీకరణ

విషయక్రమం


25.0 లక్ష్యాలు

25.1 పరిచయం

25.2 భారత ప్రపంచ మార్కెట్ల మధ్యగల అనుబంధం

25.2.1 ప్రణాళికా తొలిదశలలో అవలంబించిన అంతర్జాతీయ వ్యాపార విధానాలు

25.2.2 సరళీకృత అంతర్జాతీయ వాణిజ్య విధానాలు

25.2.3 ప్రపంచీకరణ దిశగా అమలు అవుతున్న అంతర్జాతీయ వాణిజ్య విధానాలు

25,3 ప్రపంచీకరణ విధానాలు

25.3.1 అభివృద్ధి చెందుతున్న దేశాలు - ప్రపంచీకరణ ఆవశ్యకత

25.3.2 భారతదేశానికి ప్రపంచీకరణ విధానాల ఆవశ్యకత

25.3.3 ప్రపంచీకరణ విధానాల అమలులో వెనకబడిన దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలు

25.3.4 ప్రపంచీకరణ దిశగా భారతదేశం నిర్వహించాల్సిన పాత్ర

25.4 గాట్ ఒప్పందం - భారతదేశం

25.4.1 ఉరుగ్వే ప్రతిపాదనల స్వరూప స్వభావాలు

25.4.2 గాట్ ఒప్పందం ప్రపంచీకరణ

25.4.3 భారతదేశ అంతర్జాతీయ వాణిజ్యవిధానాలపై గాట్ ఒప్పంద ప్రభావం

25.5 భారత ఆర్థిక వ్యవస్థ దీర్ఘకాలిక దృక్పథం

25.6 ముగింపు

25.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

25.8 సంప్రదింపు గ్రంథాలు

25.9 పదకోశం


## 25.0 లక్ష్యాలు

ఈ అధ్యాయంలో ముఖ్యంగా భారతదేశ అంతర్జాతీయ వ్యాపార విధానంలో సరళీకృత విధానాలు ఏ విధంగా ప్రవేశపెట్టింది, అవి నూతన ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో ప్రపంచీకరణ విధానాలుగా ఎలా రూపు

BRAOU

దిద్దుకొన్నది విశదీకరించడం జరుగుతుంది. అంతేకాక గాట్ ఒప్పందం వల్ల అంతర్జాతీయంగా మన ఆర్థిక వ్యవస్థకు కలిగే లాభనష్టాలను బేరీజు వేస్తూ అది ప్రపంచీకరణ దిశలో మనకు ఏ విధంగా ఉపకరిస్తుంది అనే విషయాలు చర్చించడమైంది. దీనితోపాటు సామర్థ్యం, సామాజిక న్యాయంతో కూడిన ఆర్థికాభివృద్ధికి కావలసిన దీర్ఘకాలిక విధానాలను గురించి వివరించడం జరుగుతుంది. ఈ అధ్యాయం చదివిన తరవాత ఈ కింది భావనలను విపులంగా ఆకళింపు చేసుకోగలుగుతారు.

- భారత అంతర్జాతీయ వ్యాపార విధాన క్రమం
- సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలు
- గాట్ ఒప్పందం భారత ఆర్థిక విధానాలపై వాని ప్రభావం
- భవిష్యత్ అంతర్జాతీయ ఆర్థిక విధానాల స్వరూపం

## 25.1 పరిచయం

స్వాతంత్ర్యానంతర కాలంలో భారతదేశంలో అవలంబించిన ప్రణాళికా విధానాల లక్ష్యాలకు అనుగుణంగా అంతర్జాతీయ ఆర్థిక విధానాలు రూపుదిద్దుకొన్నాయి. మన అంతర్జాతీయ వ్యాపార విధాన తొలిదశలలో దిగుమతులపై ఎక్కువ నియంత్రణలను, ఎగుమతులపై ఎటువంటి ప్రత్యేక శ్రద్ధలేని విధానాలు అవలంబించడం జరిగింది. 1960 దశకంలో ఎగుమతుల పెరుగుదలకు సంబంధించిన ప్రోత్సాహక విధానాలు అమలు జరిపారు. 1970 దశాబ్దంలో మన ఎగుమతి దిగుమతి విధానాల మధ్య సమన్వయం సాధించడం జరిగింది. 1980 దశాబ్దంలో దిగుమతుల విషయంలో సరళీకృత, విధానాలు రూపొందించారు. 1990 దశాబ్ద ఆరంభంలో అమలుపరిచిన నూతన వాణిజ్య విధానాలు ప్రపంచీకరణ దిశగా మన అంతర్జాతీయ ఆర్థిక విధానాన్ని మళ్లించాయి. 1994 ఏప్రిల్ 15న మరకేష్‌లో జరిగిన గాట్ ఒప్పందం మన ప్రపంచీకరణ విధానాన్ని మరింత ప్రభావితం చేస్తున్నది. ఈ పరిణామాల దృష్ట్యా పటిష్ఠమయిన దీర్ఘకాలిక అంతర్జాతీయ విధానాల రూపకల్పన ఆవశ్యకత ఎంతో ఉంది. ఈ అంశాలన్నింటినీ రాబోయే భాగాలలో వివరంగా చర్చించడం జరిగింది.

## 25.2 భారత - ప్రపంచ మార్కెట్ల మధ్య ఉన్న అనుబంధం

ప్రపంచ మార్కెట్‌లో భారతదేశానికున్న సంబంధాలన్నీ మన ప్రభుత్వం అమలు పరిచిన అంతర్జాతీయ వ్యాపార విధానంలో ప్రతిబింబిస్తాయి. భారత ఆర్థిక వ్యవస్థ చారిత్రక పరిణామాలను పరిశీలిస్తే స్వాతంత్ర్యానికి పూర్వం శతాబ్దాల తరబడి బ్రిటీష్ సామ్రాజ్యవాద వలస వ్యాపార విధానాలకు వేదికగా నిలబడటంవల్ల ఆర్థిక వ్యవస్థ తీవ్ర దోపిడికి గురి అయింది. బ్రిటీష్ వారి వలస వాణిజ్య విధానాలు మన దేశాన్ని అన్ని రంగాలలోను వెనక బడేలా చేశాయి. అందువల్ల స్వాతంత్ర్యానంతరం ప్రారంభించిన ప్రణాళికాభివృద్ధి ప్రక్రియ తొలిదశలలో మన అంతర్జాతీయ వాణిజ్య విధానంలో విదేశీ పెట్టుబడులకు సంబంధించి తీవ్ర నియంత్రణలు అవలంబించాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో మొదటి ప్రణాళికా కాలంలో మన ప్రభుత్వం అవలంబించిన అంతర్జాతీయ వాణిజ్య విధానంలో దిగుమతి విషయంలో స్వావలంబన ఆశయంగా విధాన రూపకల్పన చేశారు. దిగుమతులను నియంత్రణ చేయడం ద్వారా స్వదేశీ పరిశ్రమలకు రక్షణ కల్పించి వాటి అభివృద్ధికి దోహదం చేయాలని ప్రణాళికా వేత్తల ఉద్దేశం. అందుచే విదేశీ పోటీని నియంత్రించటానికి దిగుమతి లైసెన్సింగ్ విధానం, దిగుమతి కోటా, దిగుమతి సుంకాలు, వినియోగించటమేకాక అత్యవసర విషయాలలో కొన్ని వస్తువుల దిగుమతులను నిషేధించడం

BRAOU

జరిగింది. దేశ పారిశ్రామికాభివృద్ధి దృష్ట్యా మన దేశంలో లభ్యంకాని వస్తువులు, అభివృద్ధి ప్రక్రియకు కావలసిన అత్యావశ్యకమైన వస్తువులకు మాత్రమే దిగుమతులకు అనుమతించటం జరిగింది. అదే విధంగా మన దిగుమతులు, ఎగుమతులలో పెరుగుదలను సాధించడానికి ఉపకరించి తద్వారా వ్యాపార లోటును తగ్గించాలన్నది మరొక ప్రధానాశయం.

## 25.2.1 ప్రణాళికా తొలిదశలలో అవలంబించిన అంతర్జాతీయ వ్యాపార విధానాలు

రెండో ప్రణాళికా కాలంలో ప్రవేశపెట్టిన పారిశ్రామికీకరణ కార్యక్రమాలవల్ల దిగుమతుల విషయంలో తప్పనిసరి అయిన ఉదార విధానం అవలంబించ వలసి వచ్చింది. అదే కాలంలో ఎగుమతులకు సంబంధించి సరి అయిన విధానం అవలంచించకపోవడం వల్ల అది ఎగుమతుల స్తబ్దతకు దారితీసి విదేశీ మారక సంక్షోభం కలగజేసింది. అందువల్ల మూల్యహీనీకరణను నివారించడానికి సంక్షోభాన్ని పరిష్కరించడానికి 1962వ సంవత్సరంలో తొలిసారిగా ఎగుమతి ప్రోత్సాహక విధానం అమలుపరిచారు. కానీ ఆ విధానాల అమలు పటిష్టంగా లేకపోవటం వల్ల అవి సంక్షోభ నివారణ చేయటంలో విఫలంకావడంవల్ల తప్పనిసరి పరిస్థితులలో 1966వ సంవత్సరంలో మూల్య హీనీకరణను అమలుచేశారు. ఈ చర్య ఎగుమతుల పెరుగుదలకు ఉపకరిస్తుంది. కాబట్టి ఎగుమతులకు ఇచ్చిన సబ్సిడీలను, ప్రోత్సాహకాలను ఉపసంహరించటం జరిగింది. దీనితోపాటు 57 ప్రాధాన్యతా పరిశ్రమలకు కావలసిన దిగుమతుల విషయంలో ఉదార విధానం అవలంబించారు. కాని మూల్యహీనీకరణ ఊహించినంతగా ఎగుమతులలో పెరుగుదల తీసుకురాలేకపోవడం వల్ల ఎగుమతి పెంపుదల ప్రోత్సాహకాలను తిరిగి ప్రవేశ పెట్టడమేకాక మొదలియార్ కమిటీ సూచనల మేరకు 59 ప్రాధాన్యతా పరిశ్రమలకు కావలసిన ముడి పదార్థాలు, యంత్ర భాగాల దిగుమతుల విషయంలో ఉదార విధానం అవలంబించడమైంది. ఆ పరిశ్రమలలో ఉత్పత్తి పెరుగుట ద్వారా ఎగుమతుల పెరుగుదలకు ఈ విధానం ఉపకరిస్తుందని భావించారు. ఇదే విధంగా ప్రాధాన్య మున్న చిన్న తరహా పరిశ్రమలకు కావలసిన దిగుమతి లైసెన్సు విధానం సరళతరం చేశారు. 1970 ఎగుమతి దిగుమతి విధాన ప్రకటనలో ఎగుమతి పెంపుదల చర్యల పరిధి విస్తృతం చేశారు. విదేశీ మార్కెట్‌కు కావలసిన వస్తువుల ఉత్పత్తిని పెంచడం ఈ విధానం ముఖ్య లక్ష్యమయింది. ఉత్పత్తి నాణ్యతను పెంపొందించడానికి అనేక చర్యలు తీసుకొన్నారు. ఎగుమతులను లాభదాయకం చేయడానికి ధనరూపంలో సబ్సిడీలు ప్రకటించారు. నాలుగో ప్రణాళికా కాలంలో అమలుపరిచిన అనావశ్యక దిగుమతులకు సంబంధించి నియంత్రణా విధానం, ఆవశ్యక వస్తువుల విషయంలో ఉదార విధానం ఎగుమతుల పెరుగుదలకు దారి తీసి వాణిజ్య లోటు నియంత్రణలో ఉండటానికి కారణమయింది. ఈ విధాన తీర్మానంలో ప్రవేశపెట్టిన మరికొన్ని ముఖ్యాంశాలుగా రెప్లినిష్‌మెంట్ లైసెన్సులు, వివిధ సుంకాల తొలగింపు, ఉత్పాదకాలను అంతర్జాతీయ ధరలకు సరఫరా చేయడం, రాయతీలతో కూడిన ఎగుమతి పరపతి భీమా సౌకర్యాలు, ఎగుమతులకు మార్కెటింగ్, ప్రచార సౌకర్యాలు కల్పించడం మొదలైన వాటిని చెప్పవచ్చు. ఎగుమతుల పెంపుదలను నిర్లక్ష్యం చేయకుండా అనుసరించిన దిగుమతి ప్రతిస్థాపన వాణిజ్య విధానం నాలుగో ప్రణాళికా కాలం, ఐదో ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో సఫలీకృతం కావడం వల్ల 1975-76 సం॥ నుంచి ఉదార దిగుమతి విధానాన్ని ఎగుమతుల పెంపుదల కోసం ఉద్దేశించిన పరిశ్రమలు వాని వినియోగ సామర్థ్యం పెంపొందించుకోడానికి కావలసిన నిర్వహణా దిగుమతుల విషయంలో ఉదార విధానం అమలు చేయడం జరిగింది. తద్వారా ఎగుమతుల పెంపుదలకు, సత్వర పారిశ్రామికీకరణకు; ఆధునీకరణకు, సాంకేతిక పురోభివృద్ధికి ఈ ఉదార దిగుమతి విధానం ఆవశ్యకమని భావించారు. ఈ విధానంలోని ముఖ్యాంశాలుగా సార్వత్రిక లైసెన్సులు, రెప్లెనిష్‌మెంట్ విధానం, సులభతరం చేసి పాలనా పద్ధతులు స్వేచ్ఛా వ్యాపార ప్రాంతాలను ఏర్పాటు చేయడం మొదలైనవిగా చెప్పవచ్చు. ఈ విధానాన్నే ఎగుమతులు ఉద్దేశించిన దిగుమతి విధానంగా పేర్కొనటం జరిగింది. 1977-78 సం॥న దిగుమతి విధానంలో

BRAOU

సరళీకరణ దిశగా కొన్ని మార్పులు చేయడం జరిగింది. ఎగుమతుల ద్వారా విదేశీ మారకాన్ని ఆర్జించే పారిశ్రామిక సంస్థలకు కావలసిన దిగుమతి అవసరాలను తీర్చడానికి ప్రాధాన్యమిచ్చారు. అనావశ్యక దిగుమతులను నిషేధించే విధానం ఉన్నప్పటికీ ఈ నిషేధించిన దిగుమతుల సంఖ్య 59 నుంచి 17కు తగ్గించారు. లైసెన్సుల జారీ విషయంలో జరిగే పాలనా పరమయిన జాప్యాన్ని తగ్గించడానికి కొన్ని చర్యలు తీసుకొన్నారు. ఈ విధానాలు దిగుమతుల ధరలు ఎక్కువగా పెరుగుతున్నప్పుడు మన ఎగుమతులకు మార్కెట్ క్షీణిస్తున్న సమయంలో ప్రవేశ పెట్టడం వల్ల అవి మన వ్యాపార శేషంలో ఎక్కువ లోటును కలగచేశాయి.

### 25.2.2 సరళీకృత అంతర్జాతీయ వాణిజ్య విధానాలు

దిగుమతులకు సంబంధించి సరళీకృత, ఉదార విధానాలు 1980 దశాబ్దం నుంచి మరింత తీవ్రతరం అయ్యాయి. ఈ సరళీకృత వాణిజ్య విధానాలు ఎగుమతులను ఎక్కువ రేటులో పెంచడం, స్వదేశీ పరిశ్రమలను సాంకేతికంగా అభివృద్ధి చేయడం, దేశంలో ఉన్న వనరులను అభిలషణీయంగా వినియోగించడం, దిగుమతులలో వీలయినంత పొదుపు సాధించడం లక్ష్యంగా ఉంది. 1980-81 నుంచి టాండన్ కమిటీ సిఫార్సుల మేరకు అనుసరించిన సరళీకృత వాణిజ్య విధానం క్రమంగా వ్యవస్థ సామర్థ్యాన్ని పెంపొందించటం ద్వారా వ్యవస్థను ఆధునీకరించడంపై విధాన పరమయిన ఎన్నో అడ్డంకులను తొలగించడానికి ప్రయత్నం చేసింది. ఏడో ప్రణాళికా కాలంలో ఎక్కువ రేటులో ఎగుమతుల పెరుగుదలను ఉద్దేశించి దిగుమతులకు సంబంధించి ఉదార విధానాన్ని మరింత తీవ్రతరం చేయడం జరిగింది. ఈ సరళీకృత దిగుమతి విధానం ఎగుమతుల మార్కెట్‌ను విస్తరింప చేయడం ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఎక్కువ ఆధారపడే విధంగా మలచారు. ఇతర దేశాలతో తక్కువ నిబంధనలతో కూడిన అంతర్జాతీయ వాణిజ్య విధానాన్ని రూపొందించడంవల్ల రూపకల్పన ఈ కాలంలో మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచ దేశాలతో స్వేచ్ఛా మార్కెట్ శక్తుల ఆధారంగా వాణిజ్యాన్ని పెంపొందించుకొనే అవకాశం ఏర్పడింది.

1985 వ సం॥న మొట్టమొదటగా మూడు సంవత్సరాలకు ఉద్దేశించబడిన ఎగుమతి దిగుమతి విధానం ప్రవేశపెట్టబడింది. దాని ప్రధాన ఉద్దేశ్యం దిగుమతి చేసుకొనే ఉత్పాదకాల విషయంలో ఉదార విధానం అవలంబించడం ద్వారా స్వదేశీ పరిశ్రమల ఉత్పాదకతను పెంపొందింప చేయడం, ఎగుమతి దిగుమతి విధానంలో స్థిరీకరణ నిరంతర ప్రవేశపెట్టడం, ఎగుమతుల ఉత్పత్తి స్థాయిని పటిష్టంచేయడం, సాంకేతిక పురోభివృద్ధి కలగచేయడం, వీలయినంత వరకు దిగుమతులను ఆదా చేయడం అయి ఉంది. ఈ విధానంలో దాదాపు 53 దిగుమతి వస్తువులను సార్వత్రిక లైసెన్సింగ్ విధానం నుంచి తొలగించడం దాదాపు 201 వస్తువులను పారిశ్రామిక యంత్రాలకు సంబంధించినవి సార్వత్రిక లైసెన్సు పట్టికలో ఉంచడం, ఎగుమతి-దిగుమతి పాస్‌బుక్ విధానాన్ని ప్రవేశపెట్టడం మొదలైనవి ఈ విధానంలో చేర్చారు.

1988లో ప్రవేశపెట్టిన ఎగుమతి దిగుమతి విధానంలో ముఖ్యంగా దాదాపు 745 వస్తువులను సార్వత్రిక లైసెన్సు పట్టికలో (OGL) పొందుపరిచారు. వాటిలో 200 వస్తువులు జీవితాన్ని పరిరక్షించే సామగ్రి, 108 వస్తువులు ఔషధాలకు, 99 వస్తువులు యంత్రసామగ్రికి సంబంధించినవి 26 వస్తువులు OGL నుంచి తొలగించడమైంది. ఎగుమతులు, వ్యాపారాలు చేసే సంస్థలను గుర్తించడానికి పరిమితిని రెండు కోట్లు, పదికోట్లు నికర విదేశీ మారక ఆర్జనలుగా నిర్ణయించడం జరిగింది. ప్రవాస భారతీయులకు ప్రత్యేక దిగుమతి వసతులు కల్పించారు. ఈ వాణిజ్య విధానంలో 1988 నుంచి 1991 వరకు ప్రకటించగా అనుకొన్న దానికన్నా ఒక సంవత్సరం ముందుగానే 1990లో మరో మూడు సంవత్సరాల కాలానికి కొత్త ఎగుమతి-దిగుమతి విధానం ప్రవేశపెట్టారు. ఈ విధానం

BRAOU

ముఖ్య ఉద్దేశం దిగుమతుల విషయంలో అవలంబిస్తున్న ఉదార విధానాలను మరింత శీఘ్రపరచి పారిశ్రామిక, ఎగుమతుల పెరుగుదలను సాధించటం. ఈ విధానంలో సార్వత్రిక లైసెన్సుల పట్టికలో మరో 82 మూలధన వస్తువులను చేర్చడం ద్వారా విస్తృత పరచడంవల్ల సార్వత్రిక లైసెన్సు పట్టిక కింద ఉన్న మూలధన వస్తువుల సంఖ్య 1261 నుంచి 1343కు పెరిగింది. దీనితోపాటు ఆర్థిక వ్యవస్థను ఆధునీకరించడానికి సాంకేతికంగా పురోభివృద్ధి చేయడానికి కావలసిన దిగుమతులను చేసుకోడానికి రిప్లెనిష్మెంట్ లైసెన్సులతోపాటు ప్రత్యేక లైసెన్సులు, ఆదనపు లైసెన్సులు మంజూరు చేయడమైంది. వివిధ రకాలైన ముడిపదార్థాల దిగుమతులు అవసరమయితే వాటిని దిగుమతి చేసుకోడానికి వ్యాపార సంస్థలకు, స్టార్ వ్యాపార సంస్థలకు అనుమతి ఇచ్చారు. గత సంవత్సరం ఇచ్చిన దిగుమతుల లైసెన్సుల మొత్తంలో 10 శాతం దిగుమతి చేసుకోడానికి స్వేచ్ఛా లైసెన్సింగ్ విధానం ప్రవేశ పెట్టబడింది. రెప్లెనిష్మెంట్ లైసెన్సు విధానం విస్తృతపరిచి సులభతరం చేయడం జరిగింది. 1986లో ప్రవేశపెట్టిన ఎగుమతి - దిగుమతి పాస్‌బుక్ విధానం రద్దుపరచారు.

కానీ 1980 దశాబ్దంలో ఎక్కువగా పెరిగిన స్వదేశీ విదేశీ రుణాలు, వడ్డీ చెల్లింపులు, బడ్జెట్ లోటు, ఆహారం, ఎరువులపై ఇచ్చిన అత్యధిక సబ్సిడీలు వ్యవసాయదారుల రుణాల వడ్డీ మాఫీ మొదలైన చర్యలన్నీ ఏడో ప్రణాళికాంతానికి మన విదేశీ చెల్లింపుపై ప్రభావం చూపింది. అంతేకాక గల్ఫ్ దేశాలలో ఏర్పడిన సంక్షోభ పరిస్థితులు అప్పటి సోవియెట్ రష్యాలో ఏర్పడిన పరిణామాల వల్ల ఆదేశంలో మన వ్యాపార సంబంధాలలో వచ్చిన మార్పులు, పారిశ్రామిక దేశాలలో ఏర్పడిన మాంద్య పరిస్థితులు మొదలయిన అంతర్జాతీయ పరిణామాలు కూడా 1990 దశాబ్ద ఆరంభానికి మన అంతర్జాతీయ చెల్లింపుల పరిస్థితిలో తీవ్ర సంక్షోభం కలగచేసింది. 1988-89 నుంచి 1990-91 వరకు భారత విదేశీ వాణిజ్య పోకడలను విదేశీ చెల్లింపుల ఖాతా ముఖ్య అంశాలను కింది పట్టికలో పొందుపరచడమైంది.

**25.1 పట్టిక**

**భారత విదేశీ వాణిజ్య పోకడలు (కోట్ల రూపాయలలో)**

| సంవత్సరం | దిగుమతులు | ఎగుమతులు | వ్యాపారశేషం | దిగుమతులలో ఎగుమతుల శాతం |
|---|---|---|---|---|
| 1980-81 | 12549 | 6711 | 5838 | 53.5 |
| 1981-82 | 13608 | 7806 | 5802 | 57.4 |
| 1982-83 | 14293 | 8803 | 5490 | 61.6 |
| 1983-84 | 15832 | 9771 | 6061 | 61.7 |
| 1984-85 | 17134 | 11744 | 5390 | 68.5 |
| 1985-86 | 19658 | 10895 | 8763 | 55.4 |
| 1986-87 | 20096 | 12452 | 7644 | 62.0 |
| 1987-88 | 22399 | 15741 | 6658 | 70.3 |
| 1988-89 | 28194 | 20302 | 7892 | 72.0 |
| 1989-90 | 35412 | 27681 | -7731 | 78.2 |
| 1990-91 | 43171 | 32527 | -10644 | 75.3 |

**ఆధారం :** భారత ప్రభుత్వ ఆర్థిక సర్వే : 1990-91.

ప్రక్క పట్టికను పరిశీలిస్తే వ్యాపారశేషం లోటు 1990-91 నాటికి 10644 కోట్లకు పెరిగింది. ఈ వ్యాపార

ధోరణులు, శేషంలో పెరిగిన లోటులు మన విదేశీ మారక నిల్వలు కనీసస్థాయికి పడిపోవడానికి దారితీసింది. కరంటు ఖాతా లోటు GDP లో 2.5 శాతం కన్నా అధికం కావడం గమనించదగిన అంశం. అదే విధంగా విదేశీ రుణసేవల భారం ఎక్కువగా పెరిగి దాదాపు కరెంటు ఖాతా రాబడులలో 21 శాతంగా ఉండటం, దిగుమతుల పెరుగుదల రేటుకన్నా ఎగుమతుల పెరుగుదల రేటు ఎక్కువగా ఉన్నప్పటికీ ఎగుమతుల రాబడులలో 26 శాతానికి విదేశీ రుణ సేవల చెల్లింపులు ఉండటంవల్ల మన విదేశీ మారక నిల్వలో 1990-91 నాటికి గణనీయ మయిన తరుగుదల ఏర్పడింది. ఇదే సమయంలో ప్రవాస భారతీయుల డిపాజిట్ల ఉపసంహరణ ఈ సమస్యను మరింత తీవ్రతరం చేసింది. దీనివల్ల అంతర్జాతీయ పరపతి పొందే స్థాయి తగ్గింది.

జూన్ 1991 నాటికి మన విదేశీ మారక నిల్వలు అత్యల్పస్థాయికి పడిపోయి కనీసం రెండు నెలల దిగుమతులకు, అంతర్జాతీయ చెల్లింపులకు సరిపోని స్థితి ఏర్పడటం వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో మన దేశం పట్ల విశ్వసనీయత సమస్య ఏర్పడింది. మన విదేశీ మారక నిల్వలలో కలిగిన సంక్షోభాన్ని కింది పట్టిక ద్వారా గ్రహించవచ్చు.

**25.2 పట్టిక**

**విదేశీ మారకపు నిల్వలలో వచ్చిన మార్పులు (మిలియన్ డాలర్లలో)**

| సంవత్సరం | విదేశీ కరెన్సీ ఆస్తులు | విదేశీ కరెన్సీ నిల్వలు | నిల్వలలో వచ్చిన మార్పులు | IMF నుండి పొందిన సహాయం |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1980-81 | 5850 | 6823 | 538 | 1029 |
| 1981-82 | 3582 | 4390 | 2433 | 639 |
| 1982-83 | 4281 | 4896 | 506 | 1958 |
| 1983-84 | 5099 | 5649 | 753 | 1298 |
| 1984-85 | 5482 | 5952 | 303 | 53 |
| 1985-86 | 5972 | 6520 | 568 | 267 |
| 1986-87 | 5924 | 6574 | 54 | 690 |
| 1987-88 | 5618 | 6223 | 351 | 1123 |
| 1988-89 | 4226 | 4802 | 1421 | 1175 |
| 1989-90 | 3368 | 3962 | 840 | 1035 |
| 1990-91 | 2236 | 5834 | 1872 | 1106 |

**ఆధారం :** భారత ప్రభుత్వ ఆర్థిక సర్వే : 1992-93.

ఈ పరిస్థితిని ఎదుర్కోడానికి మనదేశం అంతర్జాతీయ ద్రవ్యనిధి అందచేసే వివిధ సహాయాల ద్వారా ఎన్నో నిబంధనల మేరకు స్వల్పకాలిక రుణాలను తీసుకొనవలసి వచ్చింది. అయినప్పటికీ 1991 జూలై నాటికి సాధారణ అంతర్జాతీయ చెల్లింపులకు కావలసిన విదేశీ మారకద్రవ్యం కోసం మన బంగారు నిల్వలను విదేశీ బాంకులకు తరలించ వలసి వచ్చింది. విదేశీ మారక నిల్వల కొరత పారిశ్రామిక రంగ అభివృద్ధిరేటును ప్రభావితం చేసి అది మొదట సంఘటిత రంగానికి, తరవాత అసంఘటిత రంగానికి వ్యాపించి మొత్తం ఆర్థికవ్యవస్థలో ఉత్పత్తిని,

BRAOU

గుర్తింపు లభిస్తుంది. ప్రస్తుతం దేశంలో మూడు సంస్థలకు మాత్రమే ఈ గుర్తింపు పొందే అర్హత ఉంది. ఈ స్టార్ వాణిజ్య కేంద్రాలు తమ ఎగుమతి ఆదాయంలో 25 శాతం మేరకు తమ వద్ద ఉంచుకొని ఎగుమతి కార్యక్రమాలకు వినియోగించుకోవచ్చు. ఇపుడు సూపర్‌స్టార్ కేంద్రాలు ఇంకో 10 శాతం ఆదాయాన్ని తమ వద్దే ఉంచుకోవచ్చు. ఒక దేశంలో వస్తువులు కొని మరొక దేశంలో విక్రయించే అంతర్జాతీయ వాణిజ్య సంస్థలుగా ఎదగాలన్నదే ఈ విధాన ప్రధాన లక్ష్యం. ఈ విధానంలో నిబంధనలను, దరఖాస్తు పద్ధతులను మరింత సులభతరం చేశారు. విలువ ప్రాతిపదికగల అడ్వాన్సు లైసెన్సింగ్ పథకాన్ని సుంకం మినహాయింపు పథకాలను మరింత సరళీకృతం చేశారు.

ఎగుమతులను కేవలం విదేశీ మారక ద్రవ్య సముపార్జనా సాధనాలుగా మాత్రమే కాక అంతర్జాతీయ మార్కెట్లో నిఖార్సయిన సరఫరాదారుగా పేరు పొందాలంటే నాణ్యత, ఉత్పత్తి సామర్థ్యం పెరుగుదల వంటి లక్షణాలు కలిగి ఉండాలి అనే ఉద్దేశంతో భారతీయ ఉత్పత్తిదారులు అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించేందుకు వీలుగా మన విదేశీ వాణిజ్య విధానం సరళీకృతం అయి ప్రపంచీకరణ దిశగా రూపొందించడం జరిగింది. ఈ విధంగా మన అంతర్జాతీయ వాణిజ్య విధానం ప్రపంచీకరణ దిశకు మళ్ళించడం వల్ల ఇటీవల మన దేశము అత్యంత సానుకూలత లభించేదేశం (MFN) హోదాను అంతర్జాతీయంగా పొందగలిగింది. అంతేకాక ఇటీవల ప్రవేశపెట్టిన అంతర్జాతీయ విధానాలన్నీ స్వేచ్ఛా మార్కెట్‌లో పోటీతత్వాన్ని భారతదేశం హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నదని, ఈ దిశలో మరింత పయనించి వచ్చే శతాబ్దంలో ప్రపంచంలో అతి పెద్ద స్వేచ్ఛా మార్కెట్‌గా భారతదేశం రూపొందించడానికి కావలసిన అంతర్జాతీయ విధానాలు అమలుపరచబడుతున్నాయని విశదమవు తుంది.

## 25.3 ప్రపంచీకరణ విధానాలు

BRAOU

గత కొద్ది కాలంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకున్న పరిణామాలవల్ల ప్రపంచదేశాల మధ్యగల సంబంధాలలో వాటి అంతర్జాతీయ వాణిజ్య విధానాలలో చెప్పుకోదగిన మార్పులు తీసుకుని రావడం జరుగుతోంది. ముఖ్యంగా అమెరికా-సోవియట్ రష్యాల మధ్య 1950 నుంచి 1990 వరకు కొనసాగిన ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం అంతరించి అంతర్జాతీయంగా అమెరికా దేశ ఆధిక్యత కొనసాగింపు, ఐక్య జర్మనీ అవతరణ, తూర్పు ఐరోపా దేశాలలో కమ్యూనిస్టు వ్యవస్థ విఫలమయి అవి మార్కెట్ శక్తులవైపు చేస్తున్న పయనం, సాంకేతికంగా జపాన్ సాధించిన అద్భుత ప్రగతి, తూర్పు ఆసియా పులులుగా పేరు పొందిన కొరియా, హాంగ్‌కాంగ్, సింగపూర్, తైవాన్‌లు, థాయ్‌లాండ్, మలేషియా, ఫిలిప్పీన్ దేశాలు ఎగుమతుల రంగంలో సాధించిన అద్భుత విజయాలు కాలానుగుణంగా ఆర్థిక సంస్కరణలను చేపట్టి తూర్పు ఆసియా దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలకు కొత్తజీవం పోయడం, భారత్‌కు పొరుగున ఉన్న ఇండోనేషియా, పాకిస్తాన్ వంటి దేశాలు ప్రయివేటీకరణ దిశగా తమ విధానాలు మలచుకొని బాగా ప్రయోజనం పొందటం, ఆధునీకరణ దృష్ట్యా విదేశీ పారిశ్రామిక వేత్తల నుండి చైనా భారీస్థాయిలో పెట్టుబడులను ఆకర్షించడం 1994 ఏప్రిల్‌లో మరకేష్ సమావేశంలో ఆమోదించిన గాట్ ఒప్పందం మొదలైన పరిణామాలన్నీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కొత్త రూపాన్నిచ్చాయి. అంతర్జాతీయ వాణిజ్యరంగంలో కూడా ఇవే మార్పులు చోటుచేసుకొనడంతో అంతర్జాతీయ వాణిజ్య పరిస్థితులలో దేశాలు ఒకదానిపై మరొకటి ఆధారపడి ఉండటం, వివిధ దేశాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అంతర్భాగంగా మారి వాటి మార్కెట్‌లను ప్రపంచ మార్కెట్‌తో అనుసంధానం చేసికొనడానికి ప్రయత్నించడం జరుగుతున్నది. దీనినే ఆర్థికవేత్తలు ప్రపంచీకరణ లేదా విశ్వ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానంగా భావిస్తున్నారు. ప్రపంచీకరణ అంటే దేశ

స్థూల జాతీయ ప్రధాన ఆదాయవనరుగా ఎగుమతుల రంగం గుర్తింపుపొందటం, ఎగుమతల పెరుగుదలకు అనుకూలంగా దేశ పారిశ్రామిక రంగాన్ని బాంకింగ్, సేవారంగాలను అనుసంధానం చేయటం ద్వారా దేశ అభివృద్ధికి ఈ ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఎక్కువగా ఆధారపడటం ఆవశ్యకమవుతోంది. అంతర్జాతీయ పోటీకి తట్టుకొని దేశీయ మార్కెట్‌ను ప్రపంచ మార్కెట్‌తో అనుసంధానం చేయటంతో ఆవశ్యకమయిన అంశాల గురించి మైఖేల్ పోర్టర్ ఈ విధంగా ఉదహరించారు. ప్రపంచ దేశాల మధ్య అవస్థాపనా కల్పన, పంపిణీ మార్గాలు మార్కెట్ పద్ధతులు వీలయినంత వరకు ఒకేలా ఉండేట్లు చూడటం, దేశాల మధ్య పెద్ద మొత్తాలలో మూలధన నిధులు ప్రవహించడం వల్ల జాతీయ మూలధన మార్కెట్‌లు సమానంగా ప్రపంచ మూలధన మార్కెట్‌లుగా ఆవిర్భవించడం, అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ వాతావరణ స్వభావాన్ని మార్చడానికి సాంకేతికపరంగా దేశాలను పునర్వ్యవస్థీకరించడం, ఎక్కువ మంది ప్రపంచ వినియోగదారులకు వ్యయం తగ్గి ఉత్పత్తి పెరగడానికి వీలయినంత సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉండేలాచూడటం, సాధారణంగా ఉండే దేశీయ పోటీదారులు విశ్వ పోటీ దారులుగా పెరగాల్సిన అవసరం మొదలైన అంశాలు ఇందులో ఉంటాయి.

ప్రపంచ సంస్థలు, కార్పొరేషన్‌లు, వాని వ్యవహారాలను, నిర్వహించేటపుడు ప్రపంచం మొత్తాన్ని ఒకే యూనిట్‌గా భావించాలి. ప్రపంచ మార్కెట్ కోసం ఉత్పత్తిచేసే ఉత్పత్తిదారులు అత్యధిక నాణ్యత కలిగి తక్కువ వ్యయంతో ఉత్పత్తిచేసి వారి సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి. వనరుల సామర్థ్యం పెంపొందించడానికి కొన్ని దేశాల ముడిసరుకులపై మరికొన్ని దేశాలు సాంకేతిక పరమయిన సమాచారం కోసం ఆధారపడవలసి ఉంది. విశ్వ వ్యాప్తంగా పారిశ్రామిక వస్తువులను ఉత్పత్తిచేసే ఉత్పత్తిదారులు వారి శ్రామిక వ్యయాలను విదేశీపోటీదారుల శ్రమ వ్యయాలతో సమానం అయ్యేలా ప్రయత్నించాలి. అంతేకాక పోటీ ద్వారా వచ్చే ప్రయోజనాలను పొందడానికి ప్రపంచ కార్పొరేషన్‌లు ఇతర సంస్థలు అవసరమయితే స్వదేశంలోని వాటి పోటీ సంస్థలతో వ్యూహాత్మకంగా ఒప్పందాలు కుదుర్చుకోవాలి.

### 25.3.1 అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రపంచీకరణ ఆవశ్యకత

ప్రస్తుత ప్రపంచ వ్యవస్థలో వివిధ దేశాలు అమలుచేస్తున్న మార్కెట్, అంతర్జాతీయ వ్యాపార విధానాలు 1940 దశాబ్దంలో నెలకొల్పిన అంతర్జాతీయ ద్రవ్యనిధి (IMF), ప్రపంచబాంకు (IRBD) వంటి అంతర్జాతీయ సంస్థల ద్వారా రూపొందించినవి. ఈ సంస్థలు వివిధ ప్రపంచ దేశాలను వాటి అంతర్గత వృద్ధి కోసం స్వేచ్ఛా విధానాలవల్ల అంతర్జాతీయ వాణిజ్యం తగినంతగా అభివృద్ధి చెందకపోవడమేకాక ప్రపంచ వాణిజ్యంలో అధిక భాగం అభివృద్ధి చెందిన దేశాల ఆధిపత్యం కొనసాగడానికి దోహదం చేశాయి. అంతర్జాతీయ సంస్థలు అమలు పరచిన విధానాలు అభివృద్ధిచెందిన దేశాలకు, అభివృద్ధి చెందుతున్న దేశాలకు మధ్య అంతర్జాతీయ వ్యాపారంలో చాలా తారతమ్యాలు ఏర్పరిచింది. కింది పట్టికను పరిశీలిస్తే ప్రపంచ ఎగుమతుల సరళి అభివృద్ధి చెందుతున్న అభివృద్ధి చెందిన పారిశ్రామిక దేశాలు వ్యాపారాలలోని తేడాలు తెలుస్తాయి,

B R A O U

## 25.3 పట్టిక
### ప్రపంచ ఎగుమతులు (బిలియన్ డాలర్లలో)

| సంవత్సరం | అభివృద్ధిచెందుతున్న దేశాలు | అభివృద్ధిచెందిన దేశాలు | మొత్తం |
|---|---|---|---|
| 1985 | 500 | 1250 | 1750 |
| 1986 | 480 | 1500 | 1900 |
| 1987 | 550 | 1800 | 2350 |
| 1988 | 700 | 2050 | 2750 |
| 1989 | 820 | 2150 | 2970 |
| 1990 | 900 | 2500 | 3400 |
| 1991 | 990 | 2450 | 3440 |
| 1992 | 1100 | 2750 | 3850 |

తక్కువ సంఖ్యలో ఉన్న అభివృద్ధి చెందిన దేశాలు చేస్తున్న ఎగుమతుల విలువలో అత్యధిక సంఖ్యలో ఉన్న అభివృద్ధి చెందుతున్న దేశాలు చేస్తున్న ఎగుమతుల విలువ కనీసం సగం శాతం కూడా లేకుండటం ప్రపంచ వ్యాపారం అభివృద్ధి చెందిన దేశాలకు అనుకూలంగా పరిణమిస్తున్నదని తెలుస్తుంది. ఇందుకు మూల కారణంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు వ్యవసాయ వస్తువులను ఎక్కువ మొత్తంలో ఎగుమతి చేయడం, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు పారిశ్రామిక వస్తువులను ఎక్కువ ఎగుమతి చేయడం అని చెప్పవచ్చు. కింది పట్టికను పరిశీలిస్తే అంతర్జాతీయ వ్యాపారంలో వ్యవసాయ వస్తువుల ఎగుమతులలోను పారిశ్రామిక వస్తువుల ఎగుమతులలోను గత నాలుగు దశాబ్దాలుగా సంభవించిన వ్యాపార ధోరణులను పరిశీలిస్తే అంతర్జాతీయ వర్తక నిబంధనలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు అనుకూలంగా లేకపోవటంవల్ల అంతర్జాతీయ ఎగుమతులలో అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రధానంగా చేసే వ్యవసాయ ఎగుమతుల శాతం గణనీయంగా పడిపోవటాన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రధానంగా చేసే వారి పారిశ్రామిక వస్తువుల ఎగుమతుల శాతం అత్యధికంగా పెరగడం అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల వ్యాపార ధోరణులలో వచ్చిన మార్పులను స్పష్టం చేస్తున్నాయి. అంతర్జాతీయ వ్యాపార ధోరణులు ఈ విధంగా ఉన్న దశలలో 1986 సెప్టెంబరులో ఉరుగ్వేలో జరిగిన గాట్ సమావేశం ప్రపంచ వాణిజ్య ప్రక్రియలో నూతన అధ్యాయాన్ని ప్రవేశపెట్టిందని చెప్పవచ్చు. ఈ సమావేశంలో పారిశ్రామిక ఉత్పత్తులకు పరిమితమయిన గాట్ పరిధిని వ్యవసాయం , ప్రభుత్వ సేవలతో జరిగే వాణిజ్య లావాదేవీలను కూడా చేర్చారు. వివిధ దేశాలలో అమలులో ఉన్న వాణిజ్య రక్షణలను తొలగించాలని విదేశీ సంస్థలను ఎగుమతుల పెంపుదలకు

## 25.4 పట్టిక
### ప్రపంచ ఎగుమతుల స్వరూపము (బిలియన్ డాలర్లలో)

| రంగం | 1950 | 1991 |
|---|---|---|
| వ్యవసాయ ఉత్పత్తులు | 28 (46.7%) | 540 (15.4%) |
| గనులు | 9 (15%) | 444 (12.7%) |
| పారిశ్రామిక ఉత్పత్తులు | 23 (38.3%) | 2522 (71.9%) |
| మొత్తం | 60 (100%) | 3506 (100%) |

ఆధారం : ఎకనమిక్స్ టైమ్స్ డిసెం : 12-1993

B R A O U

ప్రవేశానికి వీలు కల్పించాలని నిర్ణయించారు. అంతేకాక అంతర్జాతీయ స్వేచ్ఛా వాణిజ్యానికి సంబంధించిన మరికొన్ని ప్రతిపాదనలు కూడా పొందుపరచడం జరిగింది. విదేశీ సంస్థలకు కూడా స్వదేశీ సంస్థల హోదాను కల్పించడం విదేశీ అనుమతి మంజూరు చేయని దేశాలపై చర్యలు తీసుకొనడం, విదేశీ సంస్థల ప్రవేశానికై అనుమతి నిరాకరించిన దేశాలపై ఆర్థికపరమయిన ఆంక్షలు విధించడం వంటివి ప్రతిపాదనలలోని ముఖ్యాంశాలు. ఈ ప్రతిపాదనలన్నీ అంతర్జాతీయ వాణిజ్యాన్ని సరళీకృతం చేయడానికి, వివిధ ప్రపంచదేశాలు వాటి వాణిజ్య విధానాలను ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో స్వేచ్ఛా మార్కెట్ దిశగా అనుసంధానం చేయడానికి ఉద్దేశించినవి. గాట్ ప్రతిపాదనలు 1994 ఏప్రిల్‌లో జరిగిన మరకేష్ సమావేశంలో 117 దేశాలు ఆమోదించడం, అభివృద్ధిచెందుతున్న దేశాలు అమలు చేస్తున్న సరళీకృత వాణిజ్య విధానాలకు ఎంతో బలం చేకూర్చిందని చెప్పవచ్చు. ఈ దేశాలు ఖాటి వ్యవసాయ వస్తువుల ఎగుమతులు అంతర్జాతీయంగా పెంచుకోవడం ప్రపంచ వాణిజ్యంలో వాటి పరిధిని మరింత విస్తృతం చేసుకోడానికి ఉన్న మార్గాన్ని సుగమం చేసింది.

అంతేకాక చాలా అభివృద్ధి చెందుతున్న దేశాలు అవి వాటి పారిశ్రామికీకరణ, సాంకేతిక పురోగతికి కావలసిన అత్యావశ్యకాల దిగుమతుల చెల్లింపులవల్ల ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యగా అంతర్జాతీయ రుణ భారమేనని చెప్పవచ్చు. అభివృద్ధిచెందుతున్న దేశాల మొత్తం రుణం 1990 నాటికి 1365 బిలియన్ డాలర్లుగా గుర్తించ బడింది. కాబట్టి ఈ దేశాలు ఎగుమతులకు ప్రాధాన్యమివ్వనిదే అవి అంతర్జాతీయ రుణ భారం నుంచి విముక్తి కాలేవు. అంతేకాక ఈ దేశాలలో పెరుగుతున్న రుణభారం వాటి అభివృద్ధిరేటుపై కూడా దుష్ప్రభావం చూపుతోంది. ఈ అంశం దృష్ట్యా కూడా వాటి ఎగుమతులను పెంచడం కోసం అభివృద్ధి చెందుతున్న దేశాలకు సరళీకృత వాణిజ్య విధానం, ప్రపంచీకరణ విధానాలు అవసరమని చెప్పవచ్చు. ఈ విధానాలను సరి అయిన దిశలో అమలుపరిస్తే అవి అంతర్జాతీయ రుణభారం నుంచి విముక్తం కావడమేగాక ఎగుమతులను ఎక్కువగా పెంచుకోవడం ద్వారా వాటి ఆర్థిక వ్యవస్థలను అభివృద్ధిచేసుకోడానికి వీలవుతుంది.

### 25.3.2 భారతదేశానికి ప్రపంచీకరణ విధానాల ఆవశ్యకత

భారతదేశంలో మిశ్రమ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించేందుకు ఇంతవరకు చేసిన ప్రయత్నాలలో ప్రపంచ మార్కెట్‌లో కాలూనేందుకు ప్రభుత్వం ఎగుమతులను ప్రోత్సహించింది. దిగుమతులకు ప్రత్యామ్నాయంగా స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడానికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానం మొదలయిన వనరుల సాధనే ఈ ఎగుమతుల నుంచి ఆశించిన ప్రయోజనం. అయితే సాంకేతిక పరిజ్ఞాన స్థాయి పెంపుదల అంటే ప్రపంచీకరణ కాదు ఎందువల్లనంటే సాంకేతిక పరిజ్ఞాన స్థాయి అంతర్జాతీయ పోటీ ద్వారా రాదు. విదేశీవనరుల ఆర్జనకు శ్రమ సాంద్రమయిన ఎగుమతులను మన దేశం ప్రోత్సహిస్తున్నప్పటికీ సాంకేతిక పరిజ్ఞాన స్థాయిలో ఆశించినంతగా పెరుగుదల రాలేదు.

ఇదివరకు విదేశీ పోటీకి వ్యతిరేకంగా మనలను మనం రక్షించుకునేందుకు చేసిన ప్రయత్నాలు మనకు పోటీ ఒత్తిడులు లేకుండా లాభాలను తెచ్చిపెట్టాయి. దీనివల్ల మన ఉత్పత్తిదారులు సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించి ఎదుగు బొదుగులేని స్థితిలో ఉండిపోయారు. ప్రస్తుతం ప్రపంచంలో ఇంకా సర్వ సాధారణంగా ఉన్న వ్యాపార పరంగా దిగుమతులను అడ్డుకొని రక్షణ కల్పించే విధానంలో సాంకేతిక పరిజ్ఞాన స్థాయి పెంపుదల ద్వారా విదేశీయులు లాభాలను తీసుకుపోకుండా నిరోధించే ప్రయత్నం జరుగుతున్నది. చాలామంది ఆర్థికవేత్తలు ప్రపంచ వ్యాపారంలో భారతదేశం పాత్ర చాలా తక్కువగా ఉందని భావిస్తున్నారు. కాబట్టి ప్రపంచీకరణ విధానాలు భారతదేశానికి అంతగా ఉపకరించలేకపోవచ్చునని భావించారు. ప్రపంచ ఎగుమతులలో భారత దేశపు వాటాలో



B R A O U

కలిగిన మార్పులను పట్టిక 25.5 సూచిస్తుంది. 1950 సంవత్సరంలో మన ఎగుమతుల వాటా 1.91 శాతం ఉండగా అది క్రమంగా తగ్గి 1990 నాటికి 0.54 శాతానికి పడిపోయింది. అదే విధంగా భారత ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా వ్యవసాయ రంగంపైనే ఎక్కువ ఆధారపడటం, 1990 నాటికి ఎగుమతులు మన స్థూల జాతీయ ఉత్పత్తిలో కేవలం 7 శాతంగాను దిగుమతులు 9 శాతంగాను నమోదు కావడం మన అంతర్జాతీయ వాణిజ్యం ఆర్థికాభివృద్ధి రేటును అంతగా ప్రభావితం చేయలేక పోవచ్చు. కాబట్టి ప్రపంచీకరణ విధానాలు అంత అవశ్యకం కావని వారి అభిప్రాయం. కాని మనదేశ విదేశీ రుణానికి సంబంధించి పట్టిక 25.6 ను పరిశీలిస్తే భారత విదేశీ రుణం 1980లో 23.5 బిలియన్ డాలర్లు కాగా 1991-91 నాటికి 67.58 బిలియన్ డాలర్లకు పెరిగినట్లు స్పష్టమవుతుంది. స్థూల జాతీయోత్పత్తిలో విదేశీ రుణ సేవలు 27.3 శాతంగాను, కరెంటు రాబడులలో రుణ సేవల శాతం 25గా నమోదయింది.

**25.5 పట్టిక**

**ప్రపంచ ఎగుమతుల భారతదేశపు వాటా (శాతం)**

| సంవత్సరం | ఎగుమతులు |
|---|---|
| 1950 | 1.91 |
| 1960 | 1.10 |
| 1970 | 0.70 |
| 1980 | 0.45 |
| 1990 | 0.54 |
| 1992 | 0.54 |

ఆధారం : ఎకనమిక్స్ టైమ్స్ డిశెం : 12-1993

**పట్టిక -25.6 : భారత విదేశీ రుణాలు : ముఖ్య సూచికలు**

| విషయం | 1980-81 | 1985-86 | 1988-89 | 1989-90 | 1990-91 | 1991-92 |
|---|---|---|---|---|---|---|
| సంవత్సరాంతానికి విదేశీ రుణం | 23.50 | 47.35 | 53.90 | 58.63 | 63.40 | 67.58 |
| GDPలో మొత్తం రుణం శాతంగా | 13.7 | 17.4 | 19.7 | 21.5 | 21.4 | 27.3 |
| కరెంటు రాబడులలో రుణసేవల శాతం | 9.3 | 16.7 | 26.5 | 25.6 | 25.2 | 25.0 |

**ఆధారం :** ఆర్థిక సర్వే 1992-93.

B R A O U

మన విదేశీ రుణంలో 1980 దశాబ్దంలో సంభవించిన గణనీయమయిన పెరుగుదల మన దేశం ప్రపంచంలో అతి పెద్ద రుణగ్రస్త దేశాలలో బ్రెజిల్ (1.22 బిలియన్ డాలర్లు) మెక్సికో (101 బిలియన్ డాలర్లు)ల తర్వాత మూడో స్థానం ఆక్రమించింది. ఈ తీవ్ర రుణ భారము నుంచి బయటపడటానికి ఎగుమతులు పెంపొందించుకోవడంపై ఆధారపడక తప్పని సరి పరిస్థితులు ఏర్పడటంతో మన దేశం సరళీకృత వాణిజ్య విధానం, ప్రపంచీకరణ విధానాలను అనుసరించవలసిన అవసరం కలగజేశాయి. అంతేకాక ప్రపంచ మార్కెట్‌లో మనం ప్రయోజనకరంగా సంబంధాలను పెంపొందించుకోవాలంటే పారిశ్రామిక, వ్యాపార రంగాలు పోటీతత్వాన్ని-ముఖ్యంగా నాణ్యత, విశ్వసనీయత, వ్యయాల విషయాలలో-పెంచుకోవలసి ఉంటుంది. ఆర్థిక వ్యవస్థలో సామర్థ్యాన్ని పోటీతత్వాన్ని పెంపొందించడానికి ప్రస్తుతం అవలంబిస్తున్న వివిధ రకాలయిన అంతర్గత, బహిర్గత రక్షణ చర్యలను ఉపసంహరించవలసి ఉంది.

ప్రణాళికా తొలిదశలలో మన అంతర్జాతీయ వ్యాపార విధానంలో అమలుపరిచిన నియంత్రణ రక్షణ విధానాలవల్ల మన వ్యవస్థలో పోటీతత్వాన్ని, సామర్థ్యాన్ని పెంపొందించుకొన లేకపోవడం వల్ల మన ఎగుమతి

వస్తువులు అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీకి నిలబడలేని పరిస్థితి ఏర్పడింది. అందువల్ల 1980 దశాబ్దంలో దిగుమతుల విషయంలో ఉదార విధానం, సరళీకృత వాణిజ్య విధానాలు అమలుపరుచడం మొదలైంది. దీనికి భారత అంతర్జాతీయ ఆర్థిక వాణిజ్య విధానం ప్రపంచీకరణ దిశగా రూపుదిద్దుకొనడం ఆరంభమయింది. 1991 సంవత్సరంలో భారతదేశం అంతర్జాతీయ చెల్లింపుల విషయంలో ఎదుర్కొన్న తీవ్ర సంక్షోభ పరిస్థితులు నూతన ఆర్థిక సంస్కరణల అమలుకు దారితీశాయి. వాటిలో అంతర్భాగంగా మన అంతర్జాతీయ విధానంలో ప్రపంచీకరణ దిశగా ఎన్నో పరిణామాలు చోటుచేసుకున్నాయి (ఈ పరిణామాలన్నిటిని ముందు భాగములో విపులంగా వివరించడం జరిగింది).

ఇటీవలికాలంలో చాలా అభివృద్ధి చెందుతున్న దేశాలు వాటి స్వదేశీ ఆర్థిక విధానాలను సంస్కరించుకొనటం ద్వారా ఎగుమతులను పెంచుకోవడానికి ప్రయత్నించాయి. దక్షిణ కొరియా, తైవాన్, హాంకాగ్, సింగపూర్ వంటి దేశాలు అటు ఎగుమతులందును ఇటు దేశ ఆదాయాన్ని వాటి అంతర్జాతీయ విధానాన్ని మార్చుకొనడం ద్వారా ఇతర దేశాలతో స్వేచ్ఛా వ్యాపారం పెంపొందించుకోవడం ద్వారా, పెంచుకొన్నాయి. అవి ప్రపంచ మార్కెట్‌లో ప్రవేశించడం ద్వారా తరహా ననుసరించిన ఆదాలు ఎక్కువగా పొంది వృద్ధిచెందాయి. ఈ దేశాలు ప్రపంచీకరణ విధానాల ద్వారా సాధించిన ప్రగతి మన ప్రపంచీకరణ విధానాలను స్ఫూర్తినిచ్చింది. అంతేకాక 1994 ఏప్రిల్‌లో మరకేష్‌లో ఆమోదించిన గాట్ ఒప్పందంలో భారతదేశం భాగస్వామి కావడంతో ప్రపంచీకరణ దిశగా మన అంతర్జాతీయ వ్యాపార విధానాలు మరింత విస్తృతం కావడానికి అవకాశాలు ఏర్పడ్డాయి.

భారత ఆర్థికవ్యవస్థకు విస్తృతమయిన స్వదేశీ మార్కెట్, కావలసిన పారిశ్రామిక అవస్థాపనా వసతులు ఎక్కువ మొత్తంలో శిక్షణ పొందిన మానవశక్తి, కావలసినంతమంది శ్రామికులు తక్కువ రేటుకు సరఫరా కావడం కావలసినంత జాతీయ వనరులు ఉన్నప్పటికీ మన దేశం పైన చెప్పిన ఇతర ఆసియా దేశాలతో సామర్థ్యం పోటీకి నిలబడగలిగిన శక్తి విషయాలలో వెనకబడి ఉండడంవల్ల ప్రపంచ మార్కెట్‌లో మన భాగం పరిమితమయి ఉంది. ప్రపంచీకరణ విధానాలు ప్రపంచ మార్కెట్‌లో మన పాత్రను మరింత పెంపొందించుకోడానికి ఎన్నో మన దేశం కోల్పోకూడని అవకాశాలను కలగచేస్తున్నాయి. 1980వ దశాబ్దంలో పై పేర్కొన్న ఆసియా దేశాలు ఏ విధంగా అయితే ప్రపంచ వ్యవస్థలో ప్రధాన ఉత్పత్తి కేంద్రాలుగా పనిచేసి విజయం సాధించాయో అదే విధంగా ప్రస్తుతం భారతదేశాన్ని ప్రపంచంలో ప్రధాన ఉత్పత్తి కేంద్రంగా మార్చగలిగే అవకాశముంది. ఎందువల్లనంటే ప్రపంచంలో వ్యవసాయ ఆధార పరిశ్రమల విషయంలో భారతదేశంలో అత్యధిక నైపుణ్యం, కనిష్ట వ్యయాలతో ఉత్పత్తి చేయగలదు. కాబట్టి ఈ రంగంలో పెట్టుబడులను ప్రపంచ మార్కెట్ ద్వారా మరింత పొందగలిగితే మరికొన్ని దేశాలను భాగస్వామ్యం చేసి వారి విధానాలతో అనుసంధానం చేస్తే ఈ రంగంలో ఎంతో రాణించడానికి వీలుంది. భారతదేశానికి విజ్ఞతతో కూడిన సేవారంగంలో వివిధరకాలయిన వ్యవసాయ, పారిశ్రామిక, అలంకరణ వస్తువుల ఉత్పత్తిలో ఎక్కువ అవకాశం ఉన్నందువల్ల ఆ వస్తువుల ఉత్పత్తికి భారతదేశ పారిశ్రామిక సంస్థలు విదేశాలలో వాటి ఉత్పత్తి కేంద్రాలను తెరవడం ద్వారా బహుళజాతి సంస్థలుగా ప్రపంచ వ్యాప్తంగా ఆవిర్భవించడానికి, లాభాలు గడించడానికి ఎక్కువ అవకాశాలున్నాయి.

విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా మన పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయడం, మన విధానమయి ఉండగా ఈ విషయంలో లాటిన్ అమెరికా, తూర్పు ఐరోపా దేశాలు పూర్వపు సోవియట్ అత్యంత ప్రశంసనీయంగా ఉండటంవల్ల ఆ దేశాలు ఆకర్షిస్తున్న విదేశీ పెట్టుబడులలో చాలా తక్కువ పెట్టుబడులు మాత్రమే మనం పొందగలుగుతున్నాం కాబట్టి ప్రపంచీకరణ విధానాలను మరింత వేగవంతం చేస్తే ఆదేశాల మాదిరిగానే మనదేశం కూడా విదేశీ పెట్టుబడులను అత్యధిక రేటులో ఆకర్షించగలుగుతుంది.

సాగుతున్న సాంకేతిక పరిజ్ఞానం విషయంలో పోటీ విధానాలుఅంతర్జాతీయంగా అభివృద్ధి చెందుతున్న దేశాల వ్యాపార పెట్టుబడుల విషయంలో మరిన్ని సమస్యలను కలుగచేస్తున్నాయి. సరళీ కృత ప్రపంచీకరణ విధానాలలో భాగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు బహుళ జాతి సంస్థల, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల, ప్రవాస భారతీయుల పెట్టబడుల విషయంలో అనుసరిస్తున్న ఉదార విధానాలు ఆదేశాలలో అవి ప్రత్యక్షంగా పెట్టుబడులు పెట్టి ఉత్పత్తి కార్యక్రమాలను నిర్వహించడానికి అవకాశం కల్పిస్తున్నాయి. బహుళ జాతి సంస్థలు ఇతర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు చేసే సంస్థలు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోడానికి నిరంతర పరిశోధనా విధానము అవలంబించటం వల్ల స్వదేశీ పరిశ్రమల పై ఆధిక్యాన్ని సాధించి వాటి మార్కెట్లను కైవసం చేసుకొనే అవకాశం కలిగింది. అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రపంచీకరణ దిశలో అమలు చేసే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు సంబంధించి ఉదార విధానాలు స్వదేశీ పారిశ్రామిక సంస్థల పతనానికి కారణమవుతున్నాయి. ఈ రకమయిన పరిస్థితులు వెనకబడిన దేశాల పారిశ్రామిక సాంకేతిక రంగాలను పురోగమన మార్గంలో నడింపించ లేకపోవడంవల్ల ఈ దేశాలకు ప్రపంచీకరణకన్నా అంతర్జాతీయ వ్యాపారంలేని వ్యవస్థ ఉపయోగకరం కావచ్చు కాబట్టి ప్రపంచీకరణ విధానాల అమలుకు ముందు ఈ అంశాలన్నింటినీ పరిశీలించ వలసి ఉంటుంది.

అంతేకాక ప్రపంచీకరణ విధానాలు అమలు పరుచటంలో భాగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు వాటి జాతీయ విధాన రూపకల్పన విషయంలో ప్రధానమయిన మార్పులు చేయవలసి ఉండటంవల్ల అవి కొన్ని విధాన పరమయిన సమస్యలను సృష్టించే అవకాశముంది. ప్రపంచ మార్కెట్‌లో సంభవిస్తున్న శీఘ్ర పరిణామాలు అభివృద్ధి చెందుతున్న దేశాల విషయంలో పారిశ్రామిక దేశాలు అమలుపరిచే విధాన పరమయిన మార్పులు అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఎంతో శ్రమను కలగ చేయవచ్చు.పారిశ్రామిక దేశాలలో వృద్ధిరేటు ఎక్కువగా ఉన్నపుడు అభివృద్ధి చెందుతున్న దేశాల విషయంలో ఉదార విధానాలు ఆదేశాలలో మాంద్య పరిస్థితులు ఏర్పడినపుడు వీటి విషయంలో కఠిన నియంత్రణ విధానాలను అమలు చేయడం వల్ల ఆదేశాలలో వస్తున్న ఆర్థిక ఒడుదుడుకులకు వాటిపై ఆధారపడుతున్న అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎంతో ప్రయాసలకు గురికావలసి స్తున్నది.

సరళీకృత వాణిజ్య విధానాలు ఎగుమతులను ఉద్దేశించినప్పటికి, వాటివల్ల దిగుమతులలో పెరుగుదల తప్పనిసరి అవుతుంది. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే వెనబడిన దేశాలలో ఎగుమతుల పెరుగుదల ద్వారా పెంపొందు ఆదాయం కన్నా (డిమాండ్ కన్నా) దిగుమతుల వల్ల కోల్పోయే ఆదాయాలు (స్వదేశీ డిమాండ్) ఎక్కువగా ఉండటానికి అవకాశం ఉండడంవల్ల అది అంతర్జాతీయ చెల్లింపుల పరిస్థితిపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశముంది.

శీఘ్రగతిన మారుతున్న అంతర్జాతీయ ఆర్థిక వాతావరణ పరిస్థితులను సమీక్షిస్తే అభివృద్ధి చెందుతున్న దేశాలు స్వేచ్ఛా వ్యాపార దిశగా ప్రపంచీకరణ దిశలో తమ అంతర్జాతీయ విధానాలను మార్చుకొన్నప్పటికీ ఆ విధానాలు వాటికి అన్ని రంగాలలో పురోగతిని ఖచ్చితంగా కలగచేస్తాయనే నమ్మకం తగ్గుతోంది. ఎందువల్ల నంటే ఇటీవల జరిగిన ఒక పరిశోధనలో వెలిబుచ్చిన అభిప్రాయం ప్రకారం సిద్ధాంతపరంగా స్వేచ్ఛా వ్యాపారం అభివృద్ధి చెందిన దేశాలకే మేలు చేకూరుస్తుంది.

### 25.3.4 ప్రపంచీకరణ దిశగా భారతదేశం నిర్వహించాల్సిన పాత్ర

ప్రస్తుత పరిస్థితులలో భారతదేశానికి ప్రపంచీకరణ విధానాల అమలు ఆవశ్యకమయింది. ఎందువల్లనంటే

B R A O U

ప్రపంచీకరణ దిశలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు పైన చెప్పిన అవరోధాలు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రపంచ స్థాయిలో వర్తక సరళి మార్పుచెందుతోంది. తత్ఫలితంగా ఒకవైపున వాణిజ్య కార్యకలాపాల అంతర్జాతీయకరణ అవసరమవుతోంది. మరొకవైపున ద్వైపాక్షిక విధానానికి, వర్తక కూటాల స్థాపనకు ప్రాధాన్యమివ్వవలసి ఉంది. ఈ నేపథ్యంలో ముఖ్య భూమిక వహించవలసి ఉన్న భారతదేశం అంతర్జాతీయ ప్రధాన స్రవంతిలో చేరకపోయినట్లయితే క్రమంగా ఒంటరిపాటును ఎదుర్కొనవలసి వస్తుంది. ఈ తరుణంలో భారతదేశ ఆర్థికవ్యవస్థను విశ్వవిపణికి అనుసంధానం చేసే సక్రమ వ్యూహరచన ప్రాధాన్యాన్ని సంతరించుకొంటుంది. ముఖ్యమయిన వర్తక కూటాలతో ప్రాధాన్యతా పూరక ఒప్పందాలు కుదుర్చుకొనడం ద్వారా మన ఆర్థిక వ్యవస్థను పటిష్టపరచుకొనవలసి ఉంది. ప్రపంచ మార్కెటులో విజయం సాధించాలంటే భారతీయ ఉత్పత్తిదారులు వారి పోటీతత్వాన్ని పెంపొందించుకోవలసి ఉంది. అధిక ఉత్పాదకతావృద్ధి అత్యధిక నాణ్యత కలిగిన వస్తువులు, ఉత్పత్తులలో నవ కల్పనలు మొదలైనవి అవసరమవుతాయి. మన సంస్థలు ఇతర దేశ సంస్థలతో ఒప్పందాలు కేవలం సాంకేతిక పరిజ్ఞానం దిగుమతి చేసుకోడానికి మాత్రమేకాక వాటి ద్వారా వ్యయాలను తగ్గించుకొని సామర్థ్యం పెంపొందించుకొని ప్రపంచ మార్కెట్‌లో ప్రవేశించ గలగాలి. చాలా కాలంగా పారిశ్రామిక సంస్థలు వివిధ రక్షణల నీడలో ఉత్పత్తి ప్రక్రియ కొనసాగించడం వల్ల అవి ఈ దిశలో పయనించే ముందు వాస్తవాలను పరిశీలించి తదనుగుణంగా సన్నద్ధం కావాలి. భారత పరిశ్రమలు నాణ్యతను, ప్రామాణికతను సాధించి అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీని ఎదుర్కొని మన ఎగుమతులలో గణనీయమయిన పెరుగుదల సాధించిన గాని ప్రపంచీకరణ విధానాలు మన వ్యవస్థ పురోభివృద్ధికి దోహదం చేయలేవు.

## 25.4 గాట్ ఒప్పందం - భారతదేశం

రెండో ప్రపంచ యుద్ధం వల్ల దెబ్బతిన్న ప్రపంచదేశాల పునర్నిర్మాణానికి 1944లో బ్రిటన్ ఉడ్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశ ఫలితంగా అంతర్జాతీయ పునర్నిర్మాణ అభివృద్ధి బ్యాంకు (IBRD) అవతరించింది. తరవాత IBRD నుంచి రెండు అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు ఆవిర్భవించాయి. అవే ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి. రెండో ప్రపంచయుద్ధకాలంలో వివిధ దేశాలు స్వదేశ లాభాపేక్షతో అనుసరించిన విధానాలవల్ల అంతర్జాతీయ వాణిజ్యం దెబ్బతింటుందనే ఉద్దేశంతో స్వేచ్ఛా వాణిజ్య నియమావళిని రూపొందించాలని బ్రిటన్ ఉడ్స్ సమావేశం సూచించింది. ఇదే కాలంలో అంతర్జాతీయ వాణిజ్య సంస్థ హవానాలో ఏర్పడింది. ఇదే కాలంలో ప్రపంచ వాణిజ్యాన్ని స్వేచ్ఛాయుతం చేసేందుకు కృషి జరుగుతూనేఉన్నది. 1947లో ఇందుకుగాను ఒప్పందం కుదిర్చేందుకు ప్రయత్నించింది. రెండో ప్రపంచయుద్ధం ముగిసే నాటికి చాలా దేశాలకు విదేశీ వాణిజ్య విషయంలలో నిర్దిష్టమయిన నియమ నిబంధనలు లేవు. ఈ సమయంలోనే అనేక దేశాలు రాజకీయ స్వాతంత్ర్యాన్ని పొందాయి. మరోవైపు ప్రపంచ నాయకులు ప్రపంచ ఆర్థిక హోదాపైపు తమ దృష్టిని సారించారు. 1930వ దశకంలో నెలకొన్న మాంద్యాన్ని ఎదుర్కొనడానికి విశ్వవ్యాప్తంగా ఒక ఆర్థికవేదిక అవసరమని భావించారు. ఫలితంగా 1948లో గాట్(వాణిజ్య సుంకాలపై సార్వత్రిక ఒప్పందం) సంస్థ ఆవిర్భవించింది. ఆరంభంలో 23 దేశాలు గాట్‌లో ఉన్నాయి. ప్రస్తుతం గాట్‌లో 117 దేశాలకు సభ్యత్వం ఉంది. ప్రపంచ వాణిజ్యంలో 90 శాతం గాట్ దేశాల మధ్యనే జరుగుతుంది. కనక గాట్ నిర్ణయాలకు అత్యధిక ప్రాధాన్యముంటుంది. ప్రపంచంలో తన వాణిజ్య ఆసక్తులను పెంపొందించుకొనే నిమిత్తం భారతదేశం కూడా గాట్‌లో సభ్యదేశమయింది. అంతర్జాతీయ విపణి కోసం ఒక ప్రవర్తనా నియమావళిని అందించవలసిన బాధ్యత గాట్‌పై పడింది. ప్రపంచ ఆర్థికాభివృద్ధికి ప్రపంచ వనరుల

BRAOU

అభివృద్ధి జీవన ప్రమాణాల పెంపుదల ద్వారా సహాయాన్నందించే బాధ్యత కూడా గాట్‌పై ఉంది. కనకనే గాట్‌లో పాల్గొనే సభ్యదేశాల సంఖ్య క్రమంగా పెరిగి 117కు చేరుకుంది. గాట్ ద్వారా జరిగిన వివిధ వాణిజ్య సంప్రదింపులలో పాల్గొన్న దేశాల సంఖ్యను కింది పట్టిక ద్వారా తెలియచేస్తుంది.

**25.7 పట్టిక**

**గాట్ ద్వారా ఎనిమిది పార్లు జరిగిన వాణిజ్య సంప్రదింపులు**

| సంవత్సరం | ప్రాంతం | పాల్గొన్న దేశాల సంఖ్య |
|---|---|---|
| 1947 | జెనీవా | 23 |
| 1949 | అన్నెసీ - ఫ్రాన్స్ | 13 |
| 1950-5 | టార్క్వే-ఇంగ్లాండు | 38 |
| 1956 | జెనీవా | 26 |
| 1960-61 | జెనీవా | 26 |
| 1964-67 | జెనీవా | 62 |
| 1973-79 | జెనీవా | 99 |
| 1986-94 | ఉరుగ్వే | 117 |

పై పట్టికను పరిశీలిస్తే గాట్‌లో పాల్గొంటున్న దేశాల సంఖ్యలో 1960-61 వరకూ అంతగా లేదు. 1969-67 జెనీవా సమావేశం నుంచి గాట్ సభ్య దేశాల సంఖ్య బాగా పెరగటం ఆరంభించి ఉరుగ్వే సమావేశాల సమయానికి సభ్య దేశాల సంఖ్య బాగా పెరిగింది. ఉరుగ్వే సమావేశాల సమయానికి సభ్య దేశాల సంఖ్య అత్యధికంగా 117 దేశాలకు పెరిగింది.

అంతర్జాతీయ వాణిజ్య సూత్రాలను రూపొందించి వాటి ద్వారా ప్రపంచ దేశాల ఆర్థిక ప్రగతికి కృషి చేయాలన్నిది గాట్ ఆశయం. సభ్యదేశాల మధ్య వివాదాలు తలెత్తకుండా సమస్యలను పరిష్కరిస్తుంది గాట్. గాట్ ఇప్పటివరకు 8 సార్లు సమావేశమయింది. 1947, 49 సమావేశాల ఫలితంగా పలు వస్తువులపై దిగుమతి సుంకాలు తగ్గాయి. 1973-79 మధ్య జరిగిన సమావేశాలలు కొన్ని వస్తువులపై సుంకాలు తగ్గాయి.

### 25.4.1 ఉరుగ్వే ప్రతిపాదనల స్వరూప స్వభావాలు

1986 సెప్టెంబరు 20న ఉరుగ్వేలో జరిగిన గాట్ సమావేశాలకు ప్రాధాన్యం ఉంది. ఈ సమావేశంలో పారిశ్రామిక ఉత్పత్తులకు పరిమితమయిన గాట్ పరిధిని వ్యవసాయం ప్రభుత్వ సేవలలో జరిగే వాణిజ్య లావాదేవీలను కూడా చేర్చారు. వివిధ దేశాలలో ప్రస్తుతం ఉన్న వాణిజ్య రక్షణలను తొలగించాలని, విదేశీ సంస్థలకు ఎగుమతుల ప్రవేశానికి వీలు కల్పించాలని ప్రతిపాదించారు. ఈ సమావేశంలో గాట్ డైరెక్టర్ జనరల్ శ్రీ ఆర్థర్ డంకెల్ అంతర్జాతీయ స్వేచ్ఛా వాణిజ్యానికి సంబంధించిన కొన్ని ప్రతిపాదలను సమర్పించారు. ఈ ప్రతిపాదనలు అంతర్జాతీయ వాణిజ్యాన్ని సరళీకృతం చేయడానికి, ప్రపంచీకరణకు ఉద్దేశించిన వాటిలో విదేశీ సంస్థలకు కూడా స్వదేశీ సంస్థల హోదాను కల్పించాలి. విదేశీ సంస్థలకు అనుమతి మంజూరు చేయని దేశాలపై చర్యలు తీసుకోవచ్చు. అనుమతినివ్వడానికి నిరాకరించిన దేశాలమీద ఆర్థిక పరమయిన ఆంక్షలు విధించడం

వంటి అంశాలున్నాయి. సాధారణంగా గాట్ సమావేశంలో చర్చించే వాణిజ్యరంగాలకు సంబంధించిన నియమ నిబంధనలనే కాకుండా సేవలు మేధాసంపత్తి హక్కులకు సంబంధించిన అంశాలను కూడా ఉరుగ్వే సమావేశం అజెండాలో చేర్చారు. ఫలితంగా గాట్ పరిధి విస్తృతమయి ఉరుగ్వే సమావేశచర్చలలో వ్యవసాయరంగం, జౌళిరంగం, మేధాసంపత్తి హక్కులకు సంబంధించిన అంశాలపై సభ్యదేశాల మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తి ప్రతిష్టంభన ఏర్పడింది. సభ్యదేశాల మధ్య తలయెత్తిన అభిప్రాయ భేదాలను తొలగించేదుకు గాట్ డైరక్టర్ జనరల్‌గా ఉన్న ఆర్థర్ డంకెల్ 1991లో ప్రతిపాదనలతో కూడిన ఒక ముసాయిదా నివేదికను సమర్పించారు. దీనినే డంకెల్ ముసాయిదా అని పిలుస్తారు. గాట్ ఒప్పంద పరిధిలోకి వచ్చే అంశాలు సాంప్రదాయకమయినవి, సంప్రదాయేతర మయినవి అని రెండు వర్గాలుగా విభజించవచ్చు. దిగుమతి సుంకాలు, కోటాలు తగ్గించడం ద్వారా దేశాలమధ్య వాణిజ్య అవకాశాలను విస్తృతపరచడం అంతర్జాతీయ వాణిజ్యం సునాయాసంగా జరగడానికి ఇతర వాణిజ్య విధానాలకు సంబంధించిన సూత్రావళిని దృఢం చేయడం, సంప్రదాయ విషయాలుగా చెప్పవచ్చు. రక్షణలు కల్పించడం, సబ్సిడీలు, దేశీయ ఉత్పత్తులకు నష్టం రాకుండా దిగుమతులపై విధించే సుంకాలు. వివాద పరిష్కార విధానాలకు సంబంధించిన వాటిని వాణిజ్య సూత్రావళికి ఉదాహరణలుగా పేర్కొనవచ్చు. వాణిజ్య సంబంధమయిన మేథో సంపద హక్కులు (TRIPS) వాణిజ్య సంబంధమయిన పెట్టుబడి చర్యలు (TRIMS) సేవలకు సంబంధించిన వాణిజ్యం సంప్రదాయేతర విషయాల పరిధిలోకి వచ్చే వాటిలో ముఖ్యమయినది.

డంకెల్ ప్రతిపాదనలపై దాదాపుగా రెండు సంవత్సరాలపాటు చర్చించి చివరకు 1993 డిసెంబరులో గాట్ సభ్యదేశాలు ఒక ఒప్పందానికి వచ్చాయి. ఉరుగ్వే చర్చలు 1994 ఏప్రిల్ 15వ తేదీన మరాకేష్‌లో 124 దేశాలు కుదుర్చుకొన్న కొత్త గాట్ ఒప్పందం ప్రపంచ వాణిజ్య సంస్థ (W. T. O.) గా ఆవిర్భవించడానికి దారి తీయడంతో అవిపరిసమాప్తి అయ్యాయి.

### 25.4.2 గాట్ ఒప్పందం ప్రపంచీకరణ

1994 ఏప్రిల్ 15న మరకేష్‌లో 117 దేశాలు ఆమోదించిన గాట్ ఒప్పందం అంతర్జాతీయ వ్యాపార ధోరణులలో విప్లవాత్మకమయిన మార్పులు తీసుకురావడానికి ఉద్దేశించింది. అంతర్జాతీయ సంస్థలయిన IMF, IBRD సభ్యదేశాల అంతర్జాతీయ వ్యాపార విధానాల విషయంలో అవలంబించిన స్వేచ్ఛా విధానం వల్ల సభ్యదేశాలలో వాటి అంతరంగిక ఆర్థిక విధానాలకు ప్రాముఖ్యమిచ్చి అంతర్జాతీయ వ్యాపార విధానం రక్షణ, నియంత్రణ విధానాలు అవలంబించడం వల్ల ప్రపంచదేశాల మధ్యజరిగే మొత్తం వ్యాపారంలో గణనీయమయిన పెరుగుదల ఏమీలేదు. అంతేకాక పారిశ్రామిక దేశాలు అవలంబిస్తున్న రక్షణ నియంత్రణ విధానాల వల్ల అభివృద్ధి చెందుతున్న దేశాలు - ప్రముఖంగా ఎగుమతి చేసే ప్రాథమిక ఎగుమతులకు సరిఅయిన మార్కెట్ పరిస్థితులు లేకపోవటం వల్ల అభివృద్ధి చెందుతున్న దేశాలు అంతర్జాతీయ వ్యాపారాన్ని లాభదాయకంగా మలచుకోలేకపోవడం వల్ల ప్రపంచ వ్యాపారంలో ఈ దేశాల వ్యాపార శాతం అతి తక్కువగా నమోదయింది.

ప్రపంచ ఆర్థిక వాతావరణంలో శీఘ్రగతిన సంబంధిస్తున్న పరిణామాలవల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు 1990లో 2.2 శాతం కాగా అది 1991 సం॥లో 0.9 శాతానికి పడిపోయింది. 1982 తదుపరి ప్రపంచ వ్యాపారం ఇంత కనీస స్థాయికి పడిపోవడం ఇదే ప్రథమం. అదే సమయంలో ప్రపంచ వ్యాపారం 1990లో 4.3 శాతం ఉండగా అది 1991 నాటికి 0.6 శాతానికి గణనీయంగా పడిపోయింది. జపాన్, జర్మనీ మినహా చాలా పారిశ్రామిక దేశాలలో చాలాకాలంగా కొనసాగుతున్న ఆర్థిక మాంద్య పరిస్థితులు సామ్యవాద దేశాలలో సంభవించిన పరిణామాల అనంతరం అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రముఖంగా చేసే ప్రాథమిక ఎగుమతుల ధరలు గణనీయంగా పడిపోవటం వల్ల అభివృద్ధి చెందుతున్న దేశాల అంతర్జాతీయ వ్యాపార అవకాశాలు

BRAOU

సన్నగిల్లటం, ఈ ప్రపంచ వ్యాపారం 1991 సంవత్సరంలో అతి తక్కువ వృద్ధిరేటు నమోదుకావడానికి కారణంగా చెప్పవచ్చు. ఇటీవల ప్రపంచ ఆర్థిక వాతావరణంలో, ప్రపంచ వ్యాపార పోకడలలోను గోచరిస్తున్న అనుకూల పరిస్థితుల నేపథ్యంలో 1994 సంవత్సరంలో ప్రపంచ దేశాల మధ్య కుదిరిన గాట్ ఒప్పందం ఒక నూతన ఉద్యమాన్ని ప్రారంభించడానికి అవకాశముందని చాలామంది ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

గాట్ ఒప్పందం వల్ల మొట్టమొదటిసారిగా ఎగుమతులలో అంతర్జాతీయ క్రమశిక్షణ నిబంధనలు అమలులో రావడం వల్ల ప్రపంచ వ్యాపారంపై అది చూపే ప్రభావం చెప్పదగ్గంతగా ఉండవచ్చు. చారిత్రాత్మకమయిన గాట్ ఒప్పందం వల్ల ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎక్కువగా ఎగుమతి చేసే వ్యవసాయ వస్తువుల వ్యాపారంపై అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. ఎందువల్లనంటే ఈ ఒప్పందం కన్నా ముందు వ్యవసాయ ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్‌లో అమ్మడానికి ఎలాంటి స్థిరమయిన నిబంధనలు కాని, అదుపుచేసే విధానాలు కానీ లేవు. గాట్ నూతన ఒప్పందం ప్రకారం స్పష్టమయిన, నిర్దిష్టమయిన సూత్రాలతో వ్యవసాయ ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్ లభిస్తుంది. అందువల్ల ఈ ఒప్పందాన్ని నిశితంగా పరిశీలిస్తే అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యవసాయంపై అది చూపే మంచి ప్రభావం అననుకూల అంశాలతో పోల్చితే ఎంతో ఎక్కువ. కాబట్టి గాట్ ఒప్పందం అమలు చేయడం వల్ల వ్యవసాయ ఉత్పత్తుల అంతర్జాతీయ మార్కెట్‌లో మరింత ప్రభావితం చూపే విధంగా ఎగుమతులను పెంచుటకే అవకాశం కూడా ఉన్నది. ఈ అంశాలను పరిశీలిస్తే గాట్ ఒప్పందానంతరం అభివృద్ధి చెందుతున్న దేశాలు వాటి అంతర్జాతీయ వ్యాపారాన్ని సరిఅయిన దిశలో అమలు పరిచినట్లయితే ప్రపంచ వ్యాపారంలో వాటి శాతం పెంచుకోడానికి అవకాశాలు పెరిగాయి. అంతేకాక ప్రచ్ఛన్న యుద్ధానంతర కాలంలో వాటి అంతర్జాతీయ వాణిజ్య పటిష్టత కోసం పారిశ్రామిక దేశాలు శక్తివంతమయిన ప్రాంతీయ వ్యాపార సంఘటనలుగా ఏర్పడడం తృతీయ ప్రపంచ దేశాలు వాటి వ్యవస్థ పునర్నిర్మాణానికి ప్రపంచీకరణ దిశగా అమలు పరుస్తున్న సరళీకృత వాణిజ్య విధానాలకు విఘాతం కలుగచేసుకున్న సమయంలో ఆవిర్భవించిన గాట్ ఒప్పందం తృతీయ ప్రపంచ దేశాలకు వాటి సరళీకృత వాణిజ్య విధానాల ప్రయోజనకరంగా అమలుపరుచుకోడానికి ప్రపంచ మార్కెట్‌లో అనుకూలమయిన వాతావరణం కలుగచేస్తున్నది. కాబట్టి ఈదేశాలు ప్రపంచీకరణ విధానాలతో వాటి అంతర్జాతీయ వాణిజ్యాన్ని పెంపొందించుకొనే అవకాశం ఉంది.

అంతేకాక గాట్ ఒప్పందం వల్ల అంతర్జాతీయంగా ప్రపంచదేశాలు దిగుమతి సుంకాలు, కోటాలు తగ్గించడం ద్వారా అంతర్జాతీయ వాణిజ్యాన్ని పెంపొందించుకొనేందుకు వీలుగా గాట్ సభ్యదేశాల సమావేశాలు నిర్వహించటం వల్ల వాటి మధ్య వాణిజ్య అవకాశాలను విస్తృత పరుచుకోడానికి అవకాశాలు మెరుగవుతాయి. ఈవిధంగా అంతర్జాతీయ వాణిజ్యం సరి అయిన దిశగా వృద్ధి చెందేందుకు వీలుగా గాట్ ఒప్పందం ఒక స్థిరమయిన వ్యవస్థను అందించటమేకాక అంతర్జాతీయ వాణిజ్య విషయాలలో దేశాల మధ్య తలయెత్తే వివాదాల పరిష్కారానికి పటిష్టమయిన యంత్రాంగాన్ని అందించడం ద్వారా ప్రపంచీకరణ దిశగా అన్ని ప్రపంచదేశాలు సరళీకృత ఉదార విధానాలను స్వేచ్ఛా మార్కెట్ శక్తుల ప్రాతిపదికగా ప్రయోజనకరంగా అమలుపరచడానికి అవకాశాలు కల్పిస్తున్నది.

### 25.4.3 భారత అంతర్జాతీయ వాణిజ్య విధానాలపై గాట్ ఒప్పంద ప్రభావం

భారతదేశం గాట్ ఒప్పందాన్ని ఆమోదించడానికి గాట్‌లో భాగస్వామిగా ఉండటానికి గల కారణాలను ముందుగా పరిశీలిద్దాం. వాణిజ్య రంగానికి సంబంధించి గాట్‌లో భాగస్వాములుగా ఉండడం వల్ల పలు ప్రయోజనాలున్నాయి. అంతర్జాతీయ వాణిజ్యం సజావుగా సాగేందుకు వీలుగా గాట్ ఒక స్థిరమయిన పరిష్కారానికి గాట్ పటిష్టమయిన యంత్రాంగాన్ని అందిస్తుంది. సుంకాల తగ్గింపుకు అవకాశం కల్పించి

అంతర్జాతీయ వాణిజ్యాన్ని పెంపొందించేందుకు వీలుగా గాట్ సభ్యదేశాల సమావేశాలను నిర్వహిస్తుంది. గాట్‌లో భాగస్వాములుగా ఉండడంవల్ల మనం మన ఉత్పత్తులను ఎగుమతి చేసుకుంటూ మనకు అవసరమయిన చమురు, పారిశ్రామిక ముడిపదార్థాలు యంత్రాలను దిగుమతి చేసుకునేందుకు అవకాశాలు సులభంగా అభిస్తాయి. గాట్‌లో భాగస్వాములుగా ఉంటూ గతంలో మన వాణిజ్యాన్ని పెంపొందించుకున్నాం. గాట్‌లో కొనసాగుతూ అంతర్జాతీయ వాణిజ్యంలో మన వాటాను పెంచుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉన్నది. తద్వారా మన ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పథం వైపుకు పరుగులు తీయించవచ్చు. భారత ఎగుమతి బ్యాంకు [Exim Bank] మనదేశపు ఎగుమతులపై గాట్ ఒప్పంద ప్రభావాన్ని గురించి అధ్యయనం చేసి దీనివల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొంది. మన ఎగుమతులపైన విదేశీ పెట్టుబడులపైన చెప్పుకోదగిన అనుకూల ప్రభావం ఉంటుందని అధ్యయనంలో తేల్చారు. గాట్ ఒప్పందం ప్రధాన లక్ష్యం అంతర్జాతీయ వాణిజ్యాన్ని మరింత సరళీకృతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలగురించి సభ్య దేశాలమధ్య సాధారణ సమ్మతిని సాధించడం. ఇందుకోసం ఏడు సంవత్సరాలపాటు జరిగిన చర్చల్లో కొన్ని లోపాలున్నప్పటికీ మొత్తం మీద ఈ ఒప్పందం భారత ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనకరమవుతుందని విశ్వాసంతోనే మనదేశం ఈ సంభాషణలలో పాల్గొంది.

మనదేశం గాట్‌లో సభ్యురాలిగా ఉండడంవల్ల ఇంతకాలం మనం అవలంబిస్తున్న సరళీకరణ ప్రపంచ ఆర్థికవ్యవస్థతో అనుసంధానం వంటి ఆర్థికంగా అభివృద్ధిదాయక విధానాలు మరింత వేగాన్ని పుంజుకుంటాయి. మన ఎగుమతి వ్యాపారం మరింతగా పెరుగుతుంది. ప్రపంచ ఎగుమతుల స్వభావాన్ని పరిశీలిస్తే వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు 1950లో 46.7 శాతం ఉండగా 1991కి అది గణనీయంగా 15.4 శాతానికి పడిపోయింది. ఎందువలనంటే గాట్ ఒప్పందం వల్ల మొట్టమొదటి సారిగా ఎగుమతులలో అంతర్జాతీయ క్రమశిక్షణా నిబంధనలు అమలులోకి రానున్నాయి. కొత్త గాట్ ఒప్పదం లేదా ప్రపంచ వాణిజ్య సంస్థ (W.T.O.) ఆవిర్భావానికి సంతకాలు చేసిన దేశాలలో భారత దేశం కూడా ఒకటి కావడంతో ఈ గాట్ ఒప్పందంలో ఉన్న వివిధ అంశాలు భారత ఆర్థిక వ్యవస్థను ఏవిధంగా ప్రభావితం చేస్తాయి. అనే విషయం తీవ్రంగా చర్చనీయాంశం అయినది. అందువల్ల గాట్ ఒప్పంద ప్రభావం భారతదేశంపై ఏవిధంగా ఉంటుందని. తెలుసుకోవాలంటే గాట్ ఒప్పందంలోని కొన్ని ముఖ్యాంశాలను పరిశీలించి అవి మనదేశ పరిస్థితులను ఏవిధంగా ప్రభావితం చేస్తాయో చెప్పవచ్చు.

**వ్యవసాయ రంగం - గాట్**

ఈ గాట్ ఒప్పందం వల్ల వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారంపై గణనీయమయిన ప్రభావం ఉంటుంది. ఎందువల్లనంటే ఈ ఒప్పందంకన్నా స్థిరమయిన నిబంధనలు కాని, అదుపుచేసే పధానాలకానీ లేవు. అంతేకాక వ్యావసాయక దేశమైన భారతదేశం బలమయిన పరిశోధన అభివృద్ధి పునాదులు కలిగి ఉండుటవల్ల వ్యవసాయ ఉత్పత్తుల అంతర్జాతీయ మార్కెట్‌లో మనదేశ ఎగుమతులను పెంచుకొనే అవకాశం ఉన్నది. అయితే ఒప్పందంలో సూచించిన కఠిన తరమయిన నిబంధనలను సంతృప్తి పరచడం ఉత్పత్తులకు ఎగుమతి ప్రాతిపదికగా నాణ్యతను సాధించి పెట్టడానికి సమీకృత కృషి అవసరమవుతాయి. వ్యాపారంలో స్వదేశంలోను విదేశాలలోను పటిష్టమయిన కార్యకలాపాలను నిర్వహించడానికి వీలుగా వాణిజ్య చట్టాన్ని సవరించడం, క్రొత్తవి ప్రవేశపెట్టడం కూడా అవసరం. విశ్వవిపణిలో మనది పై చేయిగా ఉన్న రంగాలలో పెట్టుబడులు కూడా అధికం చేయవలసి ఉంది. కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ గాట్ ఒప్పందంవల్ల భారతదేశ ఎగుమతులలో సహజమైన పెరుగుదలతో పాటు అమెరికా కన్నా 150 నుంచి 200 కోట్ల డాలర్ల మేరకు ఎక్కువ ఎగుమతులుచేసే అవకాశం కలుగుతుందని

అభిప్రాయపడింది. అభివృద్ధి చెందిన దేశాలు వ్యవసాయ ఎగుమతులపై ఇచ్చే రాయతీలను తగ్గించినపుడు భారతీయ ఉత్పత్తులకు గిరాకి పెరుగుతుందనే భావనతో ఈ అంచనావేశారు. అంతే కాక గాట్ నూతన ఒప్పందం ప్రకారం స్పష్టమయిన నిర్దిష్టమయిన సూత్రాలతో వ్యవసాయ ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్ లభించేలా చేశాయి. ఇది అమలుచేసిన ఆ సంవత్సరాలలో సబ్సిడీల సహాయంతో చేసే ఎగుమతులను 21 శాతం, దిగుమతి సబ్సిడీలకోసం బడ్జెట్ కేటాయిపులను వాటి విలువలో 36 శాతం మేరకు తగ్గించాలనే షరతు విధించారు.

వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతి విషయంలో గాట్ ప్రతిపాదనలు స్పష్టంగా ఉన్నాయి. విదేశీ చెల్లింపుల విషయంలో సర్దుబాటుకోసం తప్ప స్వదేశీ మార్కెట్ రక్షణకోసం దిగుమతులపై పరిమితులు విధించకూడదు. అలాంటి పరిమితులను కూడా ధరల ఆధారంగానే విధించాలి. అంతేకాకుండా మిగతా దేశాల ఎగుమతి అవకాశాలను పరిరక్షించేందుకు ప్రతి దేశం కనీస గ్యారంటీ మేరకు దిగుమతులను ఆహ్వానించాలని ఇది ఆయాదేశాల వినియోగంలో కనీసం మూడు శాతం మేరకు ఉండాలని నిర్దేశించారు. ఇది ఆరు సంవత్సరాలలో ఐదు శాతానికి పెరగాలని కూడా ఒప్పందంలో పేర్కొన్నారు. అయితే అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇందులో కొంత సడలింపు ఇచ్చారు. వాటి ప్రకారం ప్రారంభంలో రెండు శాతం నుంచి ఐదేళ్లలో 3.33 శాతం మాత్రమే పెంచారు. కానీ మార్కెట్ సౌలభ్యం 1986 నుంచి 1988 సంవత్సరాల మధ్య కాలంలో ఆయాదేశాలు చేసుకున్న సగటు దిగుమతుల శాతం కన్న తక్కువ ఉండరాదు.

ఈ ఒప్పందం వల్ల వ్యవసాయ దారులకు ప్రస్తుతం లభిస్తున్న సబ్సిడిలను తగ్గించడం జరుగుతుందని ఉత్పత్తి అయ్యేవాటికి గిట్టుబాటు ధరలు అభించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు నిలిచిపోతాయని కొన్ని అనుమానాలు తలెత్తాయి. కానీ ఒప్పందంలోని అంశాలను పరిశీలిస్తే మొత్తం ఉత్పత్తిలో సబ్సిడీల వాటా విలువ పది శాతం మించినపుడు ఆ విధమయిన ప్రభుత్వ సహాయాన్ని తగ్గించవలసిందిగా మాత్రమే ఈ ఒప్పందం కోరుతున్నది. అలా అయితే భారత దేశంలో వ్యవసాయానికి సబ్సిడీకంటే పన్నుల భారమే హెచ్చు అని తేలింది. చాలా వ్యవసాయ పైరులకు ఇస్తున్న ఉత్పత్తిలో సబ్సిడీల విలువ పది శాతానికి లోపే ఉందని మరికొన్ని పైరులకు మాత్రమే ఆరు శాతంలలోపే ఉందని వాణిజ్య మంత్రిత్వ శాఖ తయారుచేసిన గణాంకాలు తెలుపుతున్నాయి. అందువల్ల వ్యవసాయ రంగంలో ప్రభుత్వం ఇస్తున్న సహాయాన్ని తగ్గించవలసిన అవసరం ఏర్పడదు. అంతేకాక విదేశీ వాణిజ్యంలో లోటుఉన్న వర్ధమాన దేశం కాబట్టి విదేశీ వ్యవసాయ ఉత్పత్తులను భారత పంపిణీలో ప్రవేశం కల్పించవలసిన బాధ్యత మనకు ఉండదు.

అదే విధంగా విత్తనాలు పేటెంటు చేసుకోడానికి సంబంధించిన నిబంధనలు మన దేశంలో అనేక అనుమానాలను రేకెత్తించాయి. ఈ ఒప్పదం వల్ల విత్తనాల ధరలు పెరుగుతాయని రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయని చాలామంది అభిప్రాయం కానీ విత్తనాలన్నింటినీ పేటెంటు చేయవలసినదని గాట్ ఒప్పందం చెప్పడం లేదు. కొత్త రకాలయిన మొక్కలను సృష్టించినపుడు వాటిని రక్షించుకోనడానికి మనమే ఒక విధానాన్ని రూపొందించుకొనాలని ఈ ఒప్పదం చెబుతున్నది. రైతులు తమవ్యవసాయానికి విత్తనాలను తయారుచేసుకోవచ్చు, వాడుకోవచ్చు. ఇందుకు ఎటువంటి అవరోధం ఉండదు. వ్యాపార నిమిత్తం కొత్త మొక్కలను రూపొందించే వారికి మాత్రమే పేటెంట్లు వర్తిస్తాయి. అంటే సహజ సిద్ధంగా లభించే వాటిని, ప్రస్తుతం అందరికీ తెలిసినవి, వాడుకొనేవి, అవి విత్తనాలయినా మందులయినా, జన్యు పదార్థామయినా పేటెంట్ ద్వారా ఎవరూ స్వంతం చేసుకోలేరు. మానవ మేథోజనితమయినదీ ఇంతకు పూర్వం ఎవరికీ తెలియనిదీ అయని సరిక్రొత్తపరిశోధనా ఫలాన్ని మాత్రమే పేటెంట్ ద్వారా రక్షించుకోనగలుగుతారు. దీనికి సంబంధించి ఒక క్రొత్త చట్టాన్ని అమలులోకి తీసుకురావాలని

BRAOU

ప్రభుత్వం యోచిస్తున్నది. చట్టం ద్వారా రక్షణ కల్పించిన వంగడాలను వాణిజ్యపరంగా విక్రయించాలనుకుంటే వాటిపై హక్కు ఉన్న వ్యక్తినుంచి అనుమతి పొందాలి.

ప్రభుత్వ పంపిణీ పథకంద్వారా పంపిణీచేస్తున్న ఆహార ఉత్పత్తులను ఈ ఒప్పందం నుంచి మినహాయిస్తూ ఒక ప్రత్యేక నిబంధన ఉంది. వ్యవసాయ రంగానికి సంబంధించి క్రొత్త గాట్ ఒప్పందంవల్ల భారతదేశం ఎటువంటి క్రొత్త భాద్యతలను తనపై పెట్టుకోలేదు. అంతేకాకుండా ఏరాష్ట్ర ప్రభుత్వమయినా వ్యవసాయ రంగానికి సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ఈ ఒప్పందం ఏవిధంగానూ అడ్డురాదు.

వ్యవసాయానికి అనువయిన విభిన్న పరిస్థితులు విస్తృతశ్రేణి ఉత్పత్తులు ఉన్న భారత వ్యవసాయరంగం మెరుగయిన ఎగుమతి అవకాశాలు కలిగిఉంది. కాబట్టి ప్రపంచ విపణిలో ఉన్నగిరాకీ వల్ల గ్రామీణులు ప్రయోజనం పొందాలనే దృష్టితో నూతన వ్యవసాయ విధానంలో వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు పెంచడాన్ని అత్యధిక ప్రాధాన్యత రంగంగా పేర్కొన్నారు.

ఈ రంగంలో ఉత్పత్తిని, ఎగుమతిని పెంచడంలో పండ్లు కూరగాయల తోటలపై దృష్టి కేంద్రీకరించారు. గాట్ ఒప్పదంతో విశ్వవిపణి ద్వారాలు తెరుచుకుంటున్నందున ఐరోపా దేశాలు, మలేషియా, జపాన్ వంటి ఆసియా దేశాలు మార్కెట్‌లో భారతదేశం ప్రవేశించవచ్చు. సాంప్రదాయకంగా భారత వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకొనే దేశాలకు భారతదేశం పండ్లు కూరగాయల ఎగుమతులను లాభసాటిగా పెంచుకోవచ్చు.

**వాణిజ్య పరమయిన మేధో సంపద హక్కులు - మన ఔషధ పరిశ్రమ**

వాణిజ్య పరమయిన మేధో సంపద హక్కులు [TRIPS] రక్షణకు గాట్ ఒప్పందం కట్టుదిట్టమయిన ఏర్పాట్లు చేసింది. మందులు రసాయనాలు, ఆహార పధార్థాల విషయంలో వాటిని తయారుచేసే పద్ధతికి కాక ఉత్పత్తి చేసిన పధార్థాలకే పేటెంట్ తీసుకునే కొత్త విషయం భారతదేశంలో పెద్ద అలజడి కలిగించింది. అందువల్ల ఔషధాల ధరలు పెరుగుతాయని చాలామంది భావించారు. కానీ సర్వసాధారణంగా వాడే మందులకు పేటెంట్లు లేవు. ఈ ఒప్పందం వల్ల పేటెంట్ హక్కులు కేవలం వినూత్నమయిన వాటికి పరిశోధన. అవిష్కరణ మిళితమయినవాటికి పారిశ్రామిక ప్రక్రియద్వారా ఉత్పత్తి చేయగల వాటికి మాత్రమే వర్తిస్తుంది. కానీ మొక్కలకు, జంతువులకు, మానవుల జంతువుల రోగనిర్ధారణ చికిత్స, శస్త్ర చికిత్స పద్ధతులకు మొక్కలు, జంతువుల ఉత్పత్తికి అవసరమయిన జీవరసాయన ప్రక్రియలకు వర్తించవు. అయితే శానిటరీ, ఫైటో శానిటరీ నిబంధనలు, అవసరమయిన మేరకు శాస్త్రీయమయిన సూత్రాలకు కట్టుబడి ఉండాలి. అంతేకాక అవి అంతర్జాతీయ ప్రమాణాలకు సరితూగేలా ఉండాలి. కాబట్టి భారతదేశం స్పష్టమయిన శానిటరీ, ఫైటో శానిటరీ చర్యలను తీసుకునే పద్ధతిని ప్రవేశపెట్టి దానికి మెరుగుపరుచుకొనాల్సిన ఆవశ్యకత ఉంది. అత్యవసరమయిన మందులుగా ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిన వాటిలో పదిశాతానికి మాత్రమే పేటెంటు రక్షిత ఉంది. కాబట్టి క్రొత్తగా కనిపెట్టే మందులకు మాత్రమే ధర పెరిగే అవకాశం ఉంటుంది. వాటికి కూడా ధరలను అదుపు చేయడానికి వీలు ఉన్నది. మందుల ధరలపై నియంత్రణ హక్కును ప్రభుత్వం కోల్పోలేదు. ఔషధ తదితర రంగాలపైకి సంబంధించిన పేటెంట్ల పరిరక్షణకు ఇప్పటివరకు మనదేశంలో చట్టంలేదా, అయితే గాట్ ఒప్పందం ఫలితంగా పది సంవత్సరాలలోగా మనం ఔషధ తదితర రంగాలలో పేటెంట్ల పరిరక్షణకు చట్టాన్ని రూపొందించవలసి ఉంటుంది.

గాట్ ఒప్పంద నేపధ్యంలో భారత ఔషద పరిశ్రమ అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా ఉత్పత్తులు చేపట్టేందుకు వీలుగా **1994** సెప్టెంబరు **15**న నూతన సరళీకృత ఔషధ విధానం ప్రకటించింది. ఔషధ పరిశ్రమను ప్రోత్సహించేందుకు లైసెన్సింగ్ విధానాన్ని ఎత్తివేయడమే కాక అత్యవసరమయిన మందులు

BRAOU

సామాన్యుడికి సైతం సముచిత ధరలలో లభించేట్లు చేసేందుకు ఈ విధానంలో చర్యలు తీసుకున్నారు. అందువల్ల మనదేశ ఔషధ కంపెనీలు విదేశీ కంపెనీల పోటీని తట్టుకొని ఎగుమతులు పెంచుకోవచ్చు. ఈ రంగంలో విదేశీ పెట్టుబడుల విషయంలో ప్రకటించిన ఉదార విధానంవల్ల విదేశీ పెట్టుబడులు మన దేశంలోకి ప్రవహించటమేకాక అధునాతన మయిన సాంకేతిక పరిజ్ఞానం సయితం సులభంగా లభిస్తుంది.

### వాణిజ్య సంబంధమయిన పెట్టుబడి చర్యలు (TRIMS)

గాట్ ఒప్పందంలో మరొక ముఖ్యమయిన అంశమయిన వ్యాపార పరంగా పెట్టుబడులు [TRIMS] విషయంలో కూడా మనదేశంలో భిన్న స్వరాలు వినిపించాయి. పెట్టుబడులకు సంబంధించిన విషయాలకు వస్తే విదేశీయులు మనదేశంలో పెట్టుబడి పెట్టడంపైన ఈక్విటీవాటాల కొనుగోలు పరిమితిపైన ఇప్పుడున్న విధి నిషేధాలు తొలగించవలసిన బాధ్యతను మనకు కొత్తగా సంక్రమించదు. గాట్ ఒప్పందంలోని 18వ అధికరణం ప్రకారం విదేశీ వాణిజ్యలోటు ఉన్న వర్ధమాన దేశాలకు TRIMS నిబంధనలనుంచి మినహాయింపు ఉంది. అందువల్ల విదేశీ పెట్టుబడులకు సంబంధించిన మన వర్తమాన విధానం పైన ఈ ఒప్పందం ఎటువంటి ప్రభావం చూపదని ఎగ్జిమ్ బ్యాంకు నివేదిక స్పష్టం చేస్తున్నది. బహుపాక్షిక వాణిజ్య విధానాలను పరిపుష్టం చేయడానికి ఈ ఒప్పదం దోహదం చేస్తుంది కనుక భారత్ వంటి దేశాలకు ఇది ముఖ్యంగా లాభదాయకం. ద్వైపాక్షికత, ప్రాంతీయత సమర్థించే శక్తులవల్ల ప్రాంతీయ వాణిజ్య సంఘటనల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న మన దేశానికి ఇది ఎంతో ఉపయోగకరం కాబట్టి ఈ ఒప్పదం వల్ల విదేశీ పెట్టుబడిపై ఎటువంటి ఆంక్షలు ఉండవు. దీనితో ఈ పెట్టబడి మన ఇష్టానుసారం మన పరిశ్రమలను కొనివేయవచ్చు, మనకు అవసరం లేకపోతే ఆ పెట్టుబడిని తిరస్కరించవచ్చు. అందువల్ల మన అవసరాలకు మించిన పెట్టుబడి మనదేశంలోకి రాదు. పైగా మన అవసరం తీరగానే విలువపైగానీ, పెట్టుబడిపై గానీ కట్ ఆఫ్ లిమిట్‌ను విధించవచ్చు. దీనివల్ల దిగుమతులుగానీ విదేశీ పెట్టుబడులుగానీ భారత ఆర్థిక వ్యవస్థ సమతౌల్యాన్ని దెబ్బతీయలేదు. అంతేకాక మన ప్రభుత్వం అములుచేస్తున్న ఆర్థిక సంస్కరణల కారణంగా పారిశ్రామిక వస్తువులపై సుంకాలు తగ్గడం ఆర్థిక సేవలు, పర్యటన, టెలికమ్యూనికేషన్, కార్మిక సేవలు అనే కొత్త మార్కెట్‌లు ఏర్పడతాయి.

### దిగుమతి సుంకాలు - దిగుమతి ఆంక్షలు

గాట్ ఒప్పందం ప్రకారం దిగుమతి సుంకాలను విశ్వమంతటా 22 నుంచి 40 శాతం వరకు తగ్గించాలి. పారిశ్రామిక దేశాల సగటు సుంకపుస్థాయి ప్రస్తుతం ఉన్న అయిదు, ఆరు శాతం నుంచి మూడు, నాలుగు శాతానికి తగ్గిపోతుంది. అందువల్ల భారతదేశం వంటి వర్ధమాన దేశాలు సంపన్నదేశాలకు ఎగుమతులను అధికం చేయవచ్చు. దీనికి ప్రతిగా భారతదేశం పారిశ్రామిక ముడిసరుకులపైన యంత్రాలపైన, మధ్యస్థాయి వస్తువులపైన దిగుమతి సుంకాన్ని 40 శాతం మించకుండా తగ్గించడానికి అంగీకరించింది. ఇపుడే 40 శాతం కంటే తక్కువ ఉంటే సుంకాన్ని 25 శాతానికి తగ్గిస్తారు. ఈ తగ్గింపులు ఆరేళ్లకాలంలో నింపాదిగా అమలుపరచవచ్చు. అంతర్జాతీయ ప్రమాణాలతో పోల్చిచూస్తే మన దిగుమతి సుంకాలు చాలా హెచ్చు. అందువల్లనే 1991 నుంచి అమలు అవుతున్న ఆర్థిక సంస్కరణలద్వారా భారత ప్రభుత్వం సుంకాలను క్రమంగా తగ్గిస్తూ వస్తున్నది. ఎందువల్లనంటే సుంకాలను తగ్గించడం వల్ల కొంతకాలం తరవాత మన ఎగుమతులు పెరిగే అవకాశం ఉంది. అంతర్జాతీయ విపణిలో మన సరుకులు ఇతరదేశాల సరుకులతో ధరల విషయంలో పోటీకి తట్టుకొనగలుగుతాయి. సంపన్న దేశాలలో దిగుమతి సుంకాలు సగటున 5, 6 శాతం మాత్రమే కాబట్టి కేవలం సుంకాల తీరులో మార్పువల్ల కానీ ఇతర అవరోధాలు తొలగించడంద్వారా మన ఎగుమతులను పెంచుకోవలసి ఉంది.

సరళీకృత ఆర్థిక విధానాలను అమలుపరుస్తున్నప్పటికీ భారత దేశంతో ఇప్పటికీ దిగుమతుల రాశి సంబంధించిన ఆంక్షలను అమలు పరుస్తూనే ఉన్నారు. దిగుమతి చేసుకునేందుకు ఏవస్తువుకు ఎంతవరకు అనుమతి ఇవ్వాలి అనే నిబంధనలు ఈ ఆంక్షలలో ఒక భాగం వ్యవసాయం, వస్త్రాలు వంటి ప్రత్యేక రంగాలను మినహాయిస్తే ఇటువంటి ఆంక్షలను సాధారణంగా తొలగించాలని గాట్ ఒప్పందం నిర్దేశిస్తుంది. అయితే ఒప్పందంలోని 18వ అధికరణం ప్రకారం విదేశీ వాణిజ్యంలో లోటు భర్తీ చేయలేక అవస్థపడుతున్న దేశాలు ఈ ఆంక్షలను అమలు చేయవచ్చు. కోటాలు లైసెన్సులు వంటి రాశికి సంబంధించిన ఆంక్షలు ధరలకు సంబంధించిన చర్యలకంటే ఎక్కువగా భారత్‌వంటి దేశాలకు ప్రయోజనాన్ని కలిగిస్తాయి కాబట్టి భారతదేశం తన జాతీయ విధానాలకు అనుగుణంగా విదేశీ చెల్లింపులలో సమతౌల్యాన్ని సాధించేందుకు ఈ దిగుమతి ఆంక్షలను కొనసాగించవచ్చు.

**సబ్సిడీలు, ఇతర అవరోధాలు**

ఎగుమతులు ప్రోత్సహించడానికి ఇచ్చే అనేక రకాల సబ్సిడీలను ఎత్తివేయాలని గాట్ ఒప్పందం ఆదేశిస్తున్నది. ప్రత్యక్ష పన్నుల చెల్లింపులో రాయితీలు కూడా సబ్సిడీలో భాగమే అయితే పరోక్ష పన్నుల చెల్లింపులో ముదరాలు, ఇతర ప్రోత్సాహకాలు ఇవ్వడానికి ఈ ఒప్పదం అనుమతిస్తుంది. తలసరి ఆదాయం 10,000 డాలర్ల కంటే తక్కువగా ఉన్న భారతదేశం వంటి వర్ధమాన దేశాలకు సబ్సిడీలు తొలగించాలనే నియమం వర్తించదు. అయితే సబ్సిడీ పొందుతున్నఆ వస్తువుల వ్యాపారం విశ్వవిపణిలో మూడుంపాతిక శాతం కంటే తక్కువ అయితేనే ఈ సౌకర్యం లభిస్తుంది. మన ఎగుమతులలో ఒక్క వజ్రాలకు మాత్రమే విశ్వవిపణిలో 10 శాతం వాటా ఉంది కాబట్టి సబ్సిడీలు తొలగించాలి లేదా ఎత్తివేయాలి అనే నిబంధన సత్వరమే అమలు చేయాల్సిన అవసరం ప్రస్తుతం ఏమీలేదు.

అదే విధంగా అవసరం కంటే అధికంగా వస్తువులను కుమ్మరించే వీలు లేకుండా గాట్ ఒప్పందం కట్టుబాట్లను విధించింది. దిగుమతి చేసుకొనే దేశంలో ఒక వస్తువుకు ఉన్న అమ్మకాలలో దిగుమతి చేసుకున్న వస్తువు గిరాకీ 3 శాతం కన్నా తక్కువ అయితే ఈ కట్టుబాట్లు వర్తించవు. అలాగే ధర విషయంలో కూడా తేడా 2 శాతం కంటే తక్కువ అయితే కట్టుబాట్లు అమలులోకి రావు. దిగుమతులవల్ల దేశీయ పరిశ్రమలకు ఎంత నష్టం కలుగుతుందో నిర్ణయించిన మీదట ఈ కట్టుబాట్లను వర్తింపచేయాలని గాట్ ఒప్పందం స్పష్టం చేస్తుంది.

**సామాజిక, పర్యావరణ అంశాలు**

ఈ సామాజిక పర్యావరణ అంశాలను ఉరుగ్వే చర్చలలో ప్రతిపాదించలేదు. అయినప్పటికీ మరకేష్ సమావేశంలో అమెరికా ప్రతినిధి ఈ రెండు అంశాలను గాట్ ప్రతిపాదనలో చేర్చడానికి ప్రవేశ పెట్టడం జరిగింది. ఇవి ముఖ్యంగా వెనకబడిన దేశాలు విధిస్తున్న ఎక్కువ దిగుమతి సుంకాలు, ఆ దేశాలలో అమలులో ఉన్న తక్కువ శ్రామికవ్యయాలకు సంబంధించినవి. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఈ రెండు విషయాలలో ఉన్న వివక్షాత్మక ప్రయోజనాన్ని (Differential Advantage) తగ్గించి వాటికి సుంకాలు, వ్యయాల ఎడల గల ప్రయోజనాన్ని పరిహరింప చేయాలని ఈ అంశాల ప్రధానోద్దేశం. ఈ సామాజిక అంశాలకు మానవతా దృక్పథం ఇచ్చి అభివృద్ధి చెందుతున్న దేశాలలోని శ్రామికుల జీవన ప్రమాణాలు మెరుగు పరచవలసిన ఆవశ్యకతను తెలుపుతున్నప్పటికీ అభివృద్ధి చెందిన దేశాలు ఈ సామాజిక అంశాలను (Social clause) ప్రవేశపెట్టడం కేవలం తృతీయ ప్రపంచ దేశాలను ప్రపంచ మార్కెట్‌లో ఉన్న అవకాశాలను దెబ్బతీయడానికి ఉద్దేశించబడినవిగా భావిస్తున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలలో లభ్యమవుతున్న సాంకేతిక పరిజ్ఞానం ఈ దేశాలకు అతిఎక్కువకు కాని లభ్యం కాని స్థితిలో

BRAOU

ఉన్నపుడు లేని సామాజిక అంశాల ప్రాధాన్యత ఈ పరిస్థితులలో ప్రవేశపెట్టడం ఎంతవరకు భావ్యమని అవి ప్రశ్నిస్తున్నాయి.

దీనితోపాటు అభివృద్ధి చెందుతున్న దేశాలలో అమలు పరుస్తున్న పర్యావరణ సమతౌల్యాన్ని దెబ్బతీసే పదార్థాల వినియోగానికి సంబంధించి కొన్ని పర్యావరణ అంశాలు మరకేష్‌లో లేవనెత్తడం జరిగింది. కానీ అనుభవజ్ఞుల దృష్టిలో ఇది చాలా విచక్షణాయుత విధానం. గత రెండు దశాబ్దాలలో అభివృద్ధి చెందిన దేశాలు ఆ దేశాల పారిశ్రామికీకరణదృష్ట్యా దాదాపు ప్రపంచ పర్యావరణానికి 3/4 వంతు నష్టమును కలగచేసి తిరిగి అభివృద్ధి చెందుతున్న దేశాల విషయంలో ఈ అంశాలను లేవనెత్తడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించడం జరుగుతోంది. తృతీయ ప్రపంచ దేశాలు ఈ అంశాలను వ్యతిరేకించడంతో మరకేష్‌సమావేశంలో తాత్కాలికంగా ఈ అంశాలను ఉపసంహరించడం జరిగింది. ఇటువంటి అంశాల విషయంలో తృతీయ ప్రపంచ దేశాలన్నీ సంఘటితమయి ఎదిరించితే తప్ప వాటి ప్రయోజనాలను అంతర్జాతీయ మార్కెట్‌లో పరిరక్షించుకోలేవు.

గాట్ ఒప్పందం ఫలితంగా చేకూరే లాభ నష్టాలను బేరీజు వేసుకుని చేస్తే మనకు లాభంకలిగే అంశాలే అధికంగా ఉన్నాయి. గాట్ ఒప్పందం నుంచి వైదొలగడం ద్వారా మనకు వచ్చే అదనపు ప్రయోజనం లేదు. ప్రస్తుతం మన అంతర్జాతీయ వాణిజ్యంలో యాభై శాతం వాణిజ్యం అభివృద్ధి చెందిన దేశాలలోనే జరుగుతుంది. గాట్ నుంచి వైదొలిగితే ఈ దేశాలన్నింటిలోనూ మనం ద్వైపాక్షిక ఒప్పందాలను కుదుర్చుకోవాలి. అటువంటి ఒప్పందాలలో అభివృద్ధి చెందిన దేశాలదే పై చేయిగా ఉంటుందని వేరే చెప్పనవసరం లేదు. గాట్ నుంచి వైదొలగడం సులభమే కానీ తిరిగి చేరాలంటే చాలా కష్టం. మనపొరుగునే ఉన్న దేశం చైనా చాలాకాలంగా గాట్‌లో చేరాలని ప్రయత్నిస్తుంది. 1986 నుంచి చైనా విజ్ఞప్తి పరిశీలనలోనే ఉన్నది. బహులదేశాల వాణిజ్య వేదిక అయిన గాట్‌లో కొనసాగూతూ, అంతర్జాతీయ వాణిజ్యంలో మన వాటాను పెంచుకుని మన ఆర్థిక వ్యవస్థను పటిష్టపరుచుకొనడమే ఉత్తమమార్గం. పేటెంట్లు, మేధో సంపితిత్తికి సంబంధించిన ఆంక్షలు మనదేశానికి తాత్కాలికంగా ఇబ్బంది కరమయినప్పటికీ వీటి మూలంగానైనా మనదేశం ఉత్తేజితమయి పరిశోధనలపైన, వైజ్ఞానికులపైన మరింత శ్రద్ధ చూపి అభ్యుదయం, స్వయం సమృద్ధిని సాధించనట్లయితే వాటివల్ల మనకు దీర్ఘకాలంలో ప్రయోజనం కలుగుతుంది. అప్పుడు కానీ పోటీ ప్రపంచంలో తట్టుకొని ముందుకు పోవడం సాధ్యం కాదు. గాట్ ప్రతిపాదనలలో చాలావరకు మార్పులు చేశారు. ఇంకా కొన్ని మార్పులు కావలసి ఉంది. చర్చలద్వారా మార్పులు సాధించే అవకాశం ఉంది. వీటిద్వారా దేశాభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలను చేపట్టవచ్చు. లోపాలను లాభాలుగా మార్చుకోనడం అలవరచుకుంటే తప్ప పోటీ తత్వాన్ని సామర్థ్యాన్ని పెంచుకోలేం. మనదేశం సరళీకరణ విధానాన్ని అవలంబిస్తున్న తరుణంలో వచ్చిన ఈ గాట్ ఒప్పందం మరింతగా లాభాన్ని చేకూర్చడానికి అవకాశముంది. ఇటీవల భారత దేశం అత్యంత సానుకూలత లభించే దేశం (Most Favoured Nation) హోదాను అంతర్జాతీయంగా పొందగలిగింది. దీనివల్ల వివిధ దేశాలతో వ్యవసాయం, రవాణా, కమ్యూనికేషన్, వైద్యం, బ్యాంకింగ్ సాంకేతిక విజ్ఞానాభివృద్ధి వంటి రంగాలలో సంయుక్త కృషి సాధ్యమవుతుంది.

వస్తువులు సేవల వాణిజ్య రంగ వాటాను పెంపొందించుకొనే అవకాశాన్ని గాట్ ఒప్పందం మనకు కల్పించింది. ఉత్పాదకత, సామర్థ్యాల ప్రాతిపదికపైనే మనం ప్రపంచంలో పోటీ పడగలుగుతాం. గాట్ ఒప్పందం ఫలితంగా ప్రపంచ వాణిజ్యం 27,000 కోట్ల డాలర్ల నుంచి 74,500 కోట్ల డాలర్లకు పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ పెరుగుదలలో అత్యధిక శాతం పెరుగుదల వస్త్ర రంగానికి (60 శాతం), వ్యవసాయ అటవీ ఉత్పత్తులు, పానీయాలకు 19 శాతం ఉంటుందని అంచనా, కొత్తగా పెరిగే అంతర్జాతీయ వాణిజ్యంలో మన వాటాను ఒక శాతం పెంచుకోగలిగినా దానిలాభం 250 కోట్ల డాలర్ల నుంచి 700 కోట్ల డాలర్ల వరకూ ఉంటుంది. ఇది కేవలం

BRAOU

వస్తువు వాణిజ్యానికి సంబంధించిన అంచనా మాత్రమే. సేవలకు సంబంధించిన రంగాలలో పెరిగే లాభాలను ఇంకా అంచనా వేయలేదు. మొత్తంగా చూస్తే మనకు ఒనగూడే లాభాలే అధికమని చెప్పవచ్చు. మన వికాసానికి సోపానమయ్యే గాట్ ఒప్పందంలో భాగస్వాములుగా కొనసాగుతూ రానున్న కాలంలో అభివృద్ధి ఫలాలను అందుకునే కృషి చేయాలి.

## 25.5 భారత ఆర్థిక విధానాల విషయంలో దీర్ఘకాలిక దృక్పథం

మన ఆర్థిక ప్రణాళికా విధానాలలో 1991 జూలై నుంచి నూతన ఆర్థిక సంస్కరణలు, 1994 మార్చిలో మరకేష్‌లో కుదిరిన గాట్ ఒప్పందం, ప్రస్తుత అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో సత్వరం చోటు చేసుకుంటున్న పరిణామాలు అన్నీ మన దేశ ఆర్థిక భవిష్యత్తును నిర్ణయించే ప్రధాన అంశాలుగా చెప్పవచ్చు. నూతన ఆర్థిక సంస్కరణల అంతర్భాగంగా అమలు అయిన కొన్ని స్థిరీకరణ, వ్యవస్థను సరిదిద్దు విధానాలు ఇప్పటికే కొన్ని రంగాలలో సత్ఫలితాలను ఇవ్వటం ప్రారంభించాయి. ఈ సంస్కరణలు జాతీయంగా, అంతర్జాతీయంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఆర్థిక వ్యవస్థ గమనదిశనే మార్చివేసింది. వీటి ఫలితాలను పదిలపరుచుకోడానికి ఈ చర్యల పూర్తి ఫలాలను మనం అందుకోడానికి ఈ సంస్కరణలను పూర్తిగా అమలు జరపవలసిన అవసరముంది. ప్రపంచ బ్యాంకు 1995 మే 30వ తేదీన విడుదల చేసిన మెమోరాండంలో భారత ఆర్థిక వ్యవస్థ సాధించిన అభివృద్ధి సవాళ్లకు సంబంధించిన అంశాలకు ప్రాధాన్యతనిచ్చింది. ప్రపంచ బ్యాంకు 1991-92లో మన దేశం ఎదుర్కొన్న అంతరంగిక విదేశీ చెల్లింపుల అసమతౌల్యానికి సంక్షోభాన్ని నేపథ్యంగా తీసుకొని భారత ఆర్థికాభివృద్ధిని అంచనావేసింది.

కేంద్ర ప్రభుత్వ ద్రవ్యంలోటు తగ్గిపోయింది. కరంటు ఖాతాలో లోటు తగ్గి రుణ చెల్లింపు ఖాతాలు పటిష్టమయ్యాయి. మూలధన ఖాతాలో పెద్ద ఎత్తున అదనపు మిగులు ఏర్పడింది. GDP తిరిగి చెల్లింపుల సంక్షోభానికి మునుపటి స్థాయిని చేరుకుంది. పారిశ్రామిక రంగం కోలుకుంటున్న సూచనలు కనబడుతున్నాయి. పన్నుల విధానాన్ని సరళీకరించి, పటిష్టం చేయడం జరిగింది. గత మూడేళ్లలో సంస్కరణలు చేపట్టిన ప్రతి ఒక్క రంగంలో గణనీయమయిన ప్రగతి సాధించాం. ఈ మార్పులన్నీ రానున్న ఐదేళ్ల కాలంలో ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేవే. ప్రపంచ బ్యాంకు కూడా ఇదే నైపుణ్యం, ఈ సంస్కరణల ప్రక్రియ విశ్వసనీయతను పెంచుతుంది అని ప్రపంచ బ్యాంకు తన కంటే ఎకనామిక్ మెమోరాండంలో పేర్కొంది.

అన్నింటికన్నా విప్లవాత్మకమయిన మార్పులు, పారిశ్రామిక విధానం, విదేశీ వాణిజ్యం చెల్లింపుల విధానం ఆర్థిక పెట్టుబడుల మార్కెట్టు పన్నుల వ్యవస్థకు సంబంధించిన రంగాలలో చూడవచ్చు. పారిశ్రామిక రంగంలో ప్రవేశించేందుకు ప్రతిబంధకాలన్నిటిని తొలగించి వేశారు. ఎన్నో కీలక పరిశ్రమలలో ప్రయివేటు రంగాన్ని అనుమతించారు. వీటిలో శక్తి, హైడ్రోకార్బనులు, విమాన రవాణా, టెలికమ్యూనికేషన్ల రంగాలలో స్వదేశీ విదేశీ ప్రయివేటు పెట్టుబడి దారులు ఆసక్తి చూపించారు. ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టిన అనంతర కాలంలో విదేశీ ప్రత్యక్ష పోర్టుఫోలియో పెట్టుబడులు మనదేశంలోకి ఏవిధంగా ప్రవేశించింది కింది పట్టికలోని వివరాలు స్పష్టంచేస్తాయి.

BRAOU

**పట్టిక - 25.8**

**విదేశీ ప్రత్యక్ష పోర్టుఫోలియో పెట్టుబడులు**

(బిలియన్ డాలర్లలో)

| | 1990-91 | 1991-92 | 1992-93 | 1993-94 | 1994-95 |
|---|---|---|---|---|---|
| విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి | 0.2 | 0.2 | 0.2 | 0.6 | 1.3 |
| పోర్టుఫోలియో పెట్టుబడి | 0 | | 0.2 | 3.5 | 3.7 |
| విదేశీ పొదుపు సంస్థల పెట్టుబడి | 0 | 0 | 1 | 1.7 | 1.6 |
| యూరో ఇష్యూలు /జి.డి.ఆర్. | 0 | 0 | 0.2 | 1.5 | - |
| ప్రత్యక్ష పోర్టుఫోలియో పెట్టుబడుల మొత్తం మెమోరాండం ఐటమ్ : విదేశీ ద్రవ్యరూపంలోని కన్వర్టబుల్ బాండ్స్ | 0 | 0 | 0 | 914 | 34 |
| ఫ్లోటింగ్ రేట్ నోట్స్ | 0 | 0 | 0 | 0 | 167 |

*ఆధారం : భారత రిజర్వుబ్యాంకు, ఆర్థిక మంత్రిత్వశాఖ*

పరిశ్రమల విషయంలో ఆంక్షలు తొలగించడమైంది. దీనితోపాటు విదేశీ పెట్టుబడులకు సంబంధించిన విధానాన్ని పునర్వ్యవస్థీకరించారు. 1991 జూలైనుంచి నేరుగా విదేశీ పెట్టుబడులు పెట్టేందుకు అనుమతించిన ప్రతిపాదనల సంఖ్య పెరుగుతూ 1994 మే నెలనాటికి పెట్టుబడులు మొత్తం 500 కోట్ల డాలర్లకు చేరుకుంది. విదేశీ మారక ద్రవ్య నియంత్రణ చట్టం సవరించి విదేశీ భాగస్వామ్యంలో సంస్థలు నెలకొల్పడంపై ఆంక్షలను తొలగించారు. విదేశీ భాగస్వామ్యపు స్థాయిలో నిమిత్తం లేకుండా అన్ని సంస్థలను ఒకే మాదిరిగా పరిగణిస్తారు. భారత దేశం బహుముఖ పెట్టుబడుల హామీ సంస్థ [MIGA] లో చేరింది. 1994వ సంవత్సరం ప్రారంభంలో బ్రిటన్‌తో ద్వైపాక్షిక పెట్టుబడుల పరిరక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. పెట్టుబడులు పెట్టగల ఇతర పెద్ద దేశాలతో ఇటువంటి ఒప్పందాలకై 500 కోట్ల డాలర్లు పెట్టుబడిగా లభించాయి. ఈ పెట్టుబడుల క్రమబద్ధీకరణకు ప్రపంచ బ్యాంకు నివేదిక ఈ విధంగా సూచించింది. "పెట్టుబడుల ప్రవాహం వాస్తవ ద్రవ్యమారకపు రేట్లలో పెద్ద ఎత్తున చలనాన్ని, నిరోధించేందుకు గాను అంతరంగిక నియంత్రణల రద్దు, విదేశీ వాణిజ్య సరళీకరణను వస్తువుల మార్కెట్ల సర్దుబాటు చేసుకోతగిన విధంగా అమలు జరపాలి. పెట్టుబడుల ప్రవాహాన్ని కూడా ఇందుకు తగిన విధంగా నియంత్రించాలి" ఈ దిశలో మన విదేశీ పెట్టుబడుల విధానాన్ని పునర్ వ్యవస్థీకరించుకొనాల్సిన అవసరముంది.

నూతన ఆర్థిక సంస్కరణలలో అధిక భాగం పారిశ్రామిక రంగాన్ని పునరుజ్జీవింపచేసి అధిక అభివృద్ధి రేటు సాధించడానికి ఉద్దేశించినప్పటికీ, విదేశీ పెట్టుబడుల ప్రవాహం దేశములోకి ప్రవేశించినప్పటికీ పారిశ్రామిక

BRAOU

రంగంలో ఆశించినంత అభివృద్ధి రేటు పెరగలేదు. 1991 - 92 పారిశ్రామిక రంగంలో రుణాత్మక వృద్ధిరేటు ఉంది. 1992 - 93, 1993 - 94 ఆర్థిక సంవత్సరాలలో మాంద్య పరిస్థితుల ప్రభావంలో పారిశ్రామిక ప్రగతిరేటు ఆశించిన దానికన్నా చాలా తక్కువ స్థాయిలో ఉంది. 1995 - 96 సంవత్సరంలో ప్రవేశ పెట్టిన అనేక పారిశ్రామిక ప్రోత్సాహక విధానాలు పారిశ్రామిక రంగాన్ని కొంత ఉత్తేజపరిచింది. సంస్కరణల తదనంతరకాలంలో కనిపిస్తున్న తక్కువస్థాయి పారిశ్రామిక ప్రగతిని స్థిరీకరణ, సర్దుబాట్ల కార్యకలాపాలవల్ల కలిగిన తాత్కాలిక స్థితిగా పరిగణిస్తున్నారు. స్థిరీకరణ సంస్థాగత సర్దుబాట్లకు సంబంధించిన, మిగిలిఉన్న సంస్కరణల్నింటిని అమలుపరిచిన గానీ దీర్ఘకాలిక పారిశ్రామిక ప్రగతిలో ఆశించినంత వృద్ధి పొందజాలమని ఆర్థికవేత్తల భావన కాబట్టి అత్యధిక పారిశ్రామిక ప్రగతి రేటు పొందడానికి మరింత పటిష్టంగా మిగిలిన సంస్కరణ విధానాలను రూపొందించి అమలు పరచవలసి ఉంది.

ద్రవ్యపరంగా స్థిరత్వాన్ని సాధించడం ఆర్థిక సంస్కరణల ప్రధాన ఆశయం కానీ, గత నాలుగు సంవత్సరాలుగా అమలు జరుగుతున్న ద్రవ్యవిధానాన్ని అనుసరించి ద్రవ్యనియంత్రణలో ఆకస్మిక సడలింపు ప్రమాదకరమని ప్రభుత్వం గుర్తించింది. ద్రవ్యలోటును తగ్గించడానికి తీసుకున్న నిర్ణయాలలో ముఖ్యమయినది. రిజర్వుబ్యాంకు నుంచి తాను స్వయంగా విధించుకున్న పరిమితికి మించి ప్రభుత్వం అప్పుచేసే వీలులేదు. రెవిన్యూ ఆదాయాన్ని పటిష్టం చేసి వ్యయాన్ని నియంత్రించే చర్యలు కూడా తీసుకోబడ్డాయి. అంతే కాక బ్యాంకింగ్ వ్యవస్థను ఈ దిశగా పునర్వ్యవస్థీకరించడానికి. నరసింహం కమిటీ చేసిన సూచనల ఆధారంగా కొన్ని విధానాలు అమలుపరుచడం జరిగింది. వాణిజ్య బ్యాంకుల పెట్టుబడి మార్కెట్ల నుంచి వనరులు సమకూర్చుకునేందుకు వీలుగా బ్యాంకుల జాతీయాకరణ చట్టాన్ని సవరించటం మొదలైన ఉదారవైఖరులు ఆర్థిక రంగం మరింత బలపడటానికి అవసరమయ్యాయి. అలాగే భీమా సర్వీసులలోకూడా మల్హోత్రా చేసిన సిఫార్సుల ఆధారంగా ఇదే మోస్తరు సంస్కరణలు ఆవశ్యకంగా గుర్తించారు. ఈ దిశలో ద్రవ్య మార్కెట్‌ను, మూలధన మార్కెట్ పరిస్థితులను చక్కదిద్దడానికి మరిన్ని విధానల ఆవశ్యకత ఉంది.

ఆర్థిక సంస్కరణలలో మరో భాగంగా ప్రవేశపెట్టిన కోశనియంత్రణలు ముఖ్యంగా పన్నుల సంస్కరణలు ప్రధానమయినవి. పన్నుల సంస్కరణల ప్రధాన లక్ష్యం మరీ హెచ్చు తగ్గులులేని రేట్లతో సరళమయిన, విస్తృతమయిన పన్నుల వ్యవస్థ నిర్మాణం, రాయితీలకు అంగీకరించకపోవడం ముఖ్య విధానాలు గత నాలుగు బడ్జెట్‌లద్వారా ఈ దిశలో చెల్లయ్య కమిటీ సిఫార్సులను అమలు పరచడానికి కొంతవరకు ప్రయత్నాలు జరిగాయి. రకరకాల రేట్లు లేకుండా రేట్ల సంఖ్యను కుదించారు. నిర్దిష్టయిన సుంకం కాక విలువను బట్టి సుంకం విధించే మార్పు తెచ్చారు. కొన్ని సేవారంగాలపై పరోక్షపన్నులకు అవకాశం ఉండే MODVAT పద్ధతిని ప్రవేశ పెట్టారు. విలువ చేర్చిన పన్ను [VAT] ప్రవేశ పెట్టడంపై ఇపుడు దృష్టి సారించారు. రాగలకాలంలో వీటి స్ఫూర్తి దెబ్బతినకుండా వీటిని కొనసాగించవలసి ఉంటుంది. వస్తూత్పత్తుల పూర్తి విలువ మదింపు వేసి పన్నులెక్కకట్టే సవరించిన విధానం [MODVAT] అన్ని రంగాలకు విస్తరింపవలసి ఉంటుంది. అయితే ఇందుకు పన్ను విధింపులో కేంద్ర రాష్ట్ర అధికారాలకు సంబంధించి ప్రస్తుతం అమలులో ఉన్న రాజ్యాంగ నిబంధనల సంస్కరణ అవసరమవుతుంది. సబ్సిడీల విషయంలో ప్రస్తుతం ఎరువులు చమురు ఉత్పత్తులు, కిరోసిన్, వంటగ్యాస్ వంటి ఉత్పత్తులపై భారీగాను విద్యుత్‌చ్ఛక్తి, నీటిపారుదల రోడ్డు రావాణా వంటి రంగాలకు విస్తృతంగా ఇవ్వడం జరుగుతుంది అయితే ఆర్థిక సంస్కరణల అనుసారం ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడం ద్వారా బడ్జెట్‌లోటు తగ్గించే నిమిత్తం క్రమంగా ఈ సబ్సిడీలను ఉపసంహరించాల్సి ఉంటుంది. అందువల్ల ఈ విషయమయి ప్రభుత్వం సమగ్ర విధానాన్ని రూపొందించ వలసి ఉంది. ప్రజా పంపిణీ వ్యవస్థకు ప్రస్తుతం లభిస్తున్న సబ్సిడీలను

ఎత్తివేయడం సముచితం కాదు. కనుక సమాజంలో అట్టడుగున ఉన్న పేద ప్రజానీకానికి మాత్రమే వీటిని పరిమితం చేస్తూ సబ్సిడీ వ్యవస్థను ప్రక్షాళనం చేయాలి. ఆర్థిక సంస్కరణల అమలు కాలంలో ఒక్క 1991 - 92 సం॥ మాత్రమే కోశ నియంత్రణలను పటిష్టంగా అమలు చేయడంవల్ల దిగుమతుల నియంత్రణ వల్ల 1992 - 93 నాటికి ద్రవ్యోల్బణాన్ని కొంత నియంత్రించగలిగారు కానీ 1992 - 93 నుంచి వివిధ కారణాలవల్ల కోశ నియంత్రణలు అమలు చేయలేక పోవడం వల్ల అంతర్గత మయిన విత్త ద్రవ్యస్థితి ద్రవ్యోల్బణం రేటు తిరిగి పుంజుకోడానికి అవకాశం కల్పించింది. కాబట్టి ద్రవ్యోల్బణ తీవ్రతను తగ్గించడానికి మరింత పటిష్టమయినద కోశద్రవ్య విధానాల రూపకల్పన అత్యావశ్యకం. మొత్తం మీద ద్రవ్యకోశ విధానాల భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా కిందపేర్కొన్న చర్యలు తీసుకొనవలసి ఉంది.

సబ్సిడీల తగ్గింపుద్వారా మిగుల్లను ఇతర రంగాలకు మళ్లించటం ఉత్పత్తి వ్యయాన్ని పూర్తిగా రాబట్టే విధంగా ధర నిర్ణయించి వినియోగ ఉత్పత్తులు కొన్నిటిని చౌకగా సరఫరాచేసే ప్రభుత్వ విధానానికి స్వస్తి చెప్పడం, ప్రభుత్వ రంగ సంస్థలకు బడ్జెట్ కేటాయింపులలో కోత, వ్యయనియంత్రణను కట్టదిట్టంచేసే చర్యలు, పన్నుల సంస్కరణల పరిపూర్తి సబ్సిడీలపై సమగ్ర వ్యూహం, కస్టమ్స్ సుంకాల రేట్ల విషయంలో అన్ని ఉత్పత్తులపై టారిఫ్ రేటు సగటున 25 శాతానికి కుదించి ఎలాంటి పరిస్థితులలోను 50 శాతానికి మించకుండా చేయడం ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి పటిష్టమయిన **కోశ, విత్త** విధానాలు తీసుకోవడం మొదలైనది ప్రధాన అంశాలు.

ప్రపంచ బ్యాంకు నివేదిక - 95 మనదేశ ఆంతరంగిక పొదుపు, మదుపు తగ్గిపోవడం ప్రధాన సమస్యలుగా గుర్తించడం జరిగింది. **1991 లో GDP లో 25.6** శాతంగా ఉన్న స్థూల జాతీయ మదుపు 1993 - 94 లో 21.3 శాతానికి పెట్టుబడులు 15.9 శాతం నుంచి 12.4 శాతానికి తగ్గిపోయాయి. మొత్తం పెట్టుబడుల ధోరణిని పరిశీలిస్తే ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలు అదనపు ఆదాయాన్ని ఆర్జించటంలో విఫలమవుతున్నాయి. ప్రభుత్వ పెట్టుబడులు ఆంతరంగిక మదుపులకు సంబంధించిన సమస్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండింటికీ చెందినది. ప్రపంచ బ్యాంకు మెమోరాండం ఈ విషయమయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించింది. ఇందుకు పరిష్కారంగా భారత ఆర్థిక రంగం ప్రయివేటు రంగంపై ఆధారపడాలని సూచించింది. కాబట్టి ఈ దిశలో మరింత సమగ్రమయిన, సమర్థవంతమయిన ప్రయివేటీకరణ విధానాలు అమలు పరచవలసి ఉన్నది.

ప్రధానంగా వ్యవసాయక దేశమయిన భారతదేశం వంటి దేశాలలో నిరంతర వ్యవసాయాభివృద్ధికి, ఉత్పాదకత పెరుగుదలకు దోహదపడని ఆర్థిక సంస్కరణలు అంతగా విజయవంతం కావు. గత నాలుగు సంవత్సరాలుగా అమలు పరుస్తున్న ఆర్థిక సంస్కరణ వల్ల వ్యవసాయ రంగానికి కొంతవరకు ప్రయోజనం కలిగింది. ఈ సరళీకరణ విధానాలవల్ల స్వదేశీ పరిశ్రమలకు రక్షణ కల్పించడం తగ్గి ఆ మేరకు వ్యవసాయ రంగానికి భద్రత కలిగి లాభాలు హెచ్చాయి. మార్కెట్ శక్తులు నిర్దేశించే ఏకీకృత మార్కెట్ రేటువ్యవస్థ సాపేక్షంగా అభివృద్ధి సాధించాలంటే భారీ పెట్టుబడులు, వనరుల సద్వినియోగం అవసరం. అయితే ఇటీవలి కాలంలో వ్యవసాయ రంగంపై పెట్టుబడులు సన్నగిల్లాయి. ఈ పరిస్థితి మారవలసిన ఆవశ్యకత ఎంతయినా ఉంది. పరిశోధన విస్తరణ రంగాలలో మెరుగయిన సేవలు అందుకునేందుకు వాటిని అన్వయించుకునేందుకు వీలుగా వ్యవసాయ విధానం రూపుదిద్దుకోవాలి. అందేకాక గాట్ ఒప్పందం వ్యవసాయ వస్తువులకు కల్పించే అంతర్జాతీయ మార్కెట్ ప్రయోజనాలను మన వ్యవసాయ రంగం ఉపయోగించుకునే విధంగా సమగ్ర వయమసాయ విధాన్ని రూపొందించాల్సిన అవసరముంది.

ఆర్థిక సంస్కరణలలో భాగంగా అంతర్జాతీయ వ్యాపార, వినిమయ విధానాలలో గత నాలుగు సంవత్సరాలుగా ప్రవేశ పెట్టిన విధానాలు విదేశీ చెల్లింపుల రంగంపై ఎక్కువ అనుకూల ప్రభావాలను చూపాయి. చెల్లింపుల సమతౌల్యానికి సంబంధించిన స్వల్పకాలిక సమస్యయులు, ఎగుమతుల వృద్ధి రేటు పెరిగి విదేశీ మారక ద్రవ్య నిల్వలు గణనీయంగా పెరుగడంవల్ల సుస్థిర మారకపు రేటు విధానం వల్ల పరిష్కారమయినప్పటికీ దీర్ఘకాలిక సమస్యలు అదేవిధంగా ఉన్నాయి. ప్రస్తుతం జాతీయ స్థాయి వినియోగంలో ఉన్న 40 శాతంగా ఉన్న అంతరంగిక చమురు ఉత్పత్తి స్థాయి తగ్గిపోవడం ప్రధాన సమస్యగా పరిణమించింది. ప్రపంచ బ్యాంకు నివేదిక అనుసారం 1998 నుంచి చమురు దిగుమతులు పెరగవచ్చు అంతేకాక మొత్తం 9,500 కోట్ల డాలర్ల విదేశీ రుణాలలో దాదాపు 2400 కోట్ల డాలర్లను రాబోయే నాలుగేళ్లలో తిరిగి చెల్లించాల్సి ఉంది. ఒక్క 1996 - 97 సం॥ లోనే గరిష్ట స్థాయిలో 700 కోట్ల డాలర్ల వరకు విదేశీ రుణాలను తిరిగి చెల్లించాల్సి ఉంది. దీనికి తోడు ఇదే సమయానికి మరి కొన్ని స్వల్పకాలిక రుణాల గడువు చెల్లిపోతుంది. కరంటు ఖాతాలోటు కొనసాగింపు కూడా పరిగణనలోకి తీసుకున్నట్లయితే రానున్న నాలుగేళ్ల కాలంలో మనదేశం 4000 కోట్ల డాలర్ల విదేశీ ద్రవ్యాన్ని సమీకరించు కోవాల్సి ఉంటుంది.

ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వీలయినంతరకు మనదేశం విదేశీ రుణాలపై ఆధారపడే పరిస్థితి మార్చుకోవాలి. అందుకు ఎగుమతులను మరింతగా ప్రోత్సహించి దిగుమతులకు స్వయంగా నిధులు సమకూర్చుకోవాలి. ఈ దిశలో ఆర్థిక సంస్కరణలలో అంతర్భాగంగా విదేశీ వాణిజ్య విధానాలను అమలు పరచినప్పటికీ ఎగుమతులను ప్రోత్సహిస్తూ మరేమయినా ఆంక్షలు ఉంటే అవి కూడా ఎత్తివేయాలి. అలాగే దిగుమతులను కూడా స్వేచ్ఛగా జరుపుకొనే చర్యలు పూర్తి చేయాలి. పెట్రోలియం దిగుమతుల ఒత్తిడి తగ్గించడానికి ONGC ని ప్రక్షాళనం చేసి చమురు అన్వేషణ ఉత్పత్తి రంగాలలో ప్రయివేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించడం అవసరం. పెట్టుబడులకు ప్రోత్సాహకరమయిన వాతావరణాన్ని కల్పిస్తూ సరాసరి విదేశీ పెట్టుబడులను అనుమతించే చర్యలు ఆర్థిక వ్యవస్థను చైతన్యం చేస్తాయి. 1996 - 97 నాటికి 200 కోట్ల డాలర్ల మేర విదేశీ పెట్టుబడిని ఆకర్షించే ప్రయత్నం చేయవలసి ఉంది. అంతేకాక మన విదేశాంగ విధానం దేశాన్ని రుణాల ఊబిలో చిక్కుకొనకుండా ఉండేలా, మరింత సమర్థవంతంగా రూపొందాల్సిన అవసరం ఎంతయినా ఉంది.

ఇటీవల మన అంతర్జాతీయ మారకపురేటు విధానంలో ప్రవేశపెట్టిన కరంటు ఖాతాలో రూపాయి పూర్తి మార్పిడి విధానం విజయవంతంగా అమలు కావాలంటే మన వస్తు, ఉత్పాదకాల మార్కెట్లలో ఉన్న అంతర్గత వైవిధ్యాలను తొలగించాల్సి ఉంది. అంతేకాక మన కరెన్సీ కొనుగోలు శక్తి నిలకడగా ఉంచాలంటే ఆర్థిక వ్యవస్థలో ఉన్న ద్రవ్యోల్బణాన్ని కనీస స్థాయికి నియంత్రించవలసి ఉంది. కానీ ఇదే సమయంలో కొన్ని అధికార వర్గాలు మూలధన ఖాతాలో కూడా రూపాయి పూర్తి మార్పిడి విధానాన్ని ప్రవేశపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రకటిస్తున్నారు. మూలధన ఖాతలో రూపాయికి పూర్తి మార్పిడి కల్పించవలెనంటే ముఖ్యంగా మన ద్రవ్య మార్కెట్‌ను, మూలధన మార్కెట్‌ను పునర్వ్యవస్థీకరించవలసి ఉంది. స్టాక్, మూలధన మార్కెట్‌లనుద్దేశించిన సంస్కరణలు ఇంకా ఆరంభదశలోనే ఉన్నాయి. ఆ వ్యవస్థలను పునర్నిర్మించడానికి కొంతకాలం పట్టవచ్చు. కాబట్టి ద్రవ్యస్టాక్, మూలధన మార్కెట్‌లను సమూలంగా పునఃనిర్మాణం చేసి ఆతరవాతగాని మూలధన ఖాతాలో రూపాయి పూర్తి మార్పిడి విధానం ప్రవేశ పెట్టడం చేయాల్సి ఉంది. అంతేకాక ప్రస్తుత వినిమయ రేటు విధానంలో విదేశీ మూలధన ప్రవాహాలు స్వేచ్ఛగా దేశంలోకి ప్రవేశించడానికి అవకాశముంది కాబట్టి అతిత్వరలో రూపాయికి పూర్తి మార్పిడి మూలధన ఖాతాలో వెంటనే కల్పించకున్నా దేశానికి విదేశీ మూలధనం విషయంలో ఎటువంటి సమస్యలుత్పన్నంకావు.

ఆర్థిక సంస్కరణల అమలు ఉద్యోగిత కల్పించని పారిశ్రామికాభివృద్ధిని తీసుకొచ్చి నిరుద్యోగ సమస్యను మరింత తీవ్రతరం చేయడానికి అవకాశాలు ఉన్నాయని చాలామంది ఆర్థికవేత్తలు మరింత ఎక్కువయి ఎన్నో సాంఘిక సమస్యలకు కారణం కాగలవని వారి అభిప్రాయం. వీరి దృష్టిలో సంస్కరణలు వ్యవస్థ సామర్థ్యాన్ని పెంపొందింపచేయగలవే కానీ పంపిణీలో న్యాయాన్ని కలగచేయవు. వాస్తవానికి ఆర్థిక సంస్కరణ అన్నింటికి ధ్యేయం పేదరిక నిర్మూలనే మానవ అభివృద్ధికి జరిగే ఈ కృషిలో ఈ విషయం దృష్టిలో ఉంచుకున్నపుడు ఆర్థికాభివృద్ధి ప్రమాణాలు పేదవర్గాలకు అనుకూలంగా మారతాయి. భారతదేశంలో అట్టడుగు ప్రజానీకానికి అక్షరాస్యత, ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలు సక్రమంగా సమకూర్చగలిగితే అభివృద్ధి పథంలో అడుగిడినట్లే అయితే అదాయం ఉపాధి అవకాశాలపెరుగుదల ఫలితాలను పేద ప్రజానీకం అనుభవించలేక పోతున్నారనేది వాస్తవం. సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం, జవహర్ రోజ్‌గార్ యోజన పథకాల వంటివి పేదలకు తప్పనిసరిగా ఉపకరించేలా చిత్త శుద్ధితో అమలు జరపాలి. ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార ధాన్యాలు, ఇతర నిత్యావసర వస్తువుల సరఫరావల్ల పేదలకు ముందుగా ప్రయోజనం చేకూరాలి. చిన్న తరహా పరిశ్రమల విషయంలో సమగ్ర ప్రోత్సాహక విధానం అత్యావశ్యకం, గ్రామీణ పరిశ్రమలు, హస్తకళలు వంటి వాటిని ప్రోత్సహించడంద్వారా గ్రామీణ పేదలకు శాశ్వతమయిన ఆస్తులు సమకూర్చడం, ఉపాధి అవకాశాలు పెంచడం లక్ష్యంగా పంచాయతీ వ్యవస్థను వికేంద్రీకరించాలి.

ఆర్థికాభివృద్ధి మౌలిక సదుపాయాల లభ్యతపై ఆధారపడుతుంది. కాబట్టి ప్రాథమిక సదుపాయాల విస్తరణ ఆర్థికాభివృద్ధికి మూలం. కాబట్టి విద్యుదుత్పాదన, రోడ్లు, రేవులు, సమాచార సౌకర్యాలవంటి ఈ సదుపాయాల రంగంలోనే పరిశ్రమలన్నీ చాలా కాలం సబ్సిడీలు, బడ్జెట్ నిధుల తోడ్పాటుతో కల్పించబడ్డాయి. ఆర్థికసంస్కరణలలో భాగంగా అమలు పరిచన కోశ నియంత్రణ విధానాలవల్ల ఈ రంగాలపై ప్రభుత్వ వైఖరి మారి పెట్టుబడులు అధికంగా అవసరమయ్యే ఈ రంగాలలో ప్రయివేటు సంస్థలను అనుమతిస్తున్నది. ఈ రంగాలలో పనిచేసే ప్రభుత్వ సంస్థలు కూడా వాణిజ్య సరళిలో పనిచేస్తూ స్వతంత్రంగా పనిచేసేందుకు అనువయిన వాతావరణం కావాలి. అంతేకాక మౌలిక రంగాలుకాని ఇతర రంగాలకు సబ్సిడీలు తగ్గించి ఆ సబ్సిడీలన్ని ప్రాథమిక వసతుల కల్పన రంగానికి తరలించాల్సిన అవసరం ఎంతయినా ఉంది. ఈ విషయమై ప్రపంచ బ్యాంకు మెమోరాండం 1995 లో ఒక అధ్యాయాన్ని "ప్రాథమిక సదుపాయాల రంగంలో ప్రయివేటు పెట్టుబడులకు వీలుకల్పించడం" అనే శీర్షికలో వివరించింది. ప్రాథమిక సదుపాయాల రంగంలో ప్రయివేటు పెట్టుబడులకు అనుకూలమయిన రీతిలో పరిపాలన చట్ట సంబంధమయిన రంగాలలో అనేక మార్పులు తేవాలని ప్రపంచ బ్యాంకు సూచించింది. రానున్న సంవత్సరాలలో విద్యుత్, రవాణా, టెలీకమ్యూనికేషన్ రంగాలలో అవసరాలు ఎక్కువగా పెరుగుతాయని అంచాన వేయడమైంది. కాబట్టి ఇంత పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టడమన్నది ప్రభుత్వ తాహతకు మించినది కాబట్టి ఈ రంగాలలో ప్రయివేటు రంగ ప్రవేశం అనివార్యంగా పేర్కొనడం జరిగింది. తగిన ప్రోత్సాహకాలు, హామీలతో ప్రయివేటురంగ పెట్టుబడులను ఆకర్షించేందుకు కృషి అవసరం. అధికారిక అభివృద్ధి సహాయం (Official development Assistance) వంటి వివిధ విధానాలను రూపొందించి అమలు పరుచవలసి ఉంది. ఈ సదుపాయాల కల్పనలో ప్రయివేటు సంస్థలు పెట్టుబడి పెట్టినప్పటికీ అవి వీలయినంత తక్కువ వ్యయాలతో కనీస ధరకు ఈ సదుపాయాలను సమాజంలోని అట్టడుగు వర్గాలందరికి లభ్యమయ్యే విధంగా సరమయిన విధానాలను మార్గదర్శక సూత్రాలను రూపొందించి అమలు పరుచవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

ఈ పునః చర్చించిన వివిధ అంశాలను పరిశీలిస్తే తెలియవచ్చేది ఏమంటే 1991 సం॥ జూలైలో మనదేశంలో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల అమలు ఇంకా పూర్తి కాలేదు. ఈ సంస్కరణలలో అంతర్భాగాలయిన

BRAOU

స్థిరీకరణ, సంస్థాగత సర్దుబాటు చర్యలు ఇప్పటివరకు అమలుచేయడం జరిగింది. ఇది కొంతవరకు వివిధ రంగాలపై అనుకూల ప్రభావాన్ని చూపాయి. ముఖ్యంగా మన పారిశ్రామిక అంతర్జాతీయ వాణిజ్య రంగాలపై వీటి ప్రభావం చెప్పుకోదగ్గ స్థాయిలో ఉంది. ఈ సంస్కరణలనుంచి ఆశించిన మేరకు ప్రయోజనం పొందవలెనంటే సంస్కరణలలో క్లిష్టమయిన భాగం ఇంకా చేపట్టవలసి ఉంది. వాణిజ్య రంగానికి మరింత స్వేచ్ఛనిచ్చేందుకు గాను సుంకాలను మరింత తగ్గించడం, పరిమాణానికి సంబంధించిన పరిమితులను పూర్తిగా తొలగించడం వంటి ఎన్నో అంశాలు వీటిలో ఉన్నాయి. కాబట్టి ప్రస్తుతం అమలు అవుతున్న ప్రయివేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణ, విధానాలు మరింత వేగంగా అమలు కావడానికి మనదేశ ద్రవ్య కోశ పారిశ్రామిక వ్యవసాయక అంతర్జాతీయ సేవారంగాలకు సంబంధించి ఈ దిశగా సమగ్రమయిన విధానాలు రూపొందించి సమర్థవంతంగా అమలు పరచవలసి ఉంది. అంతేకాక, ఆర్థిక వ్యవస్థ సామర్థ్యంతో పాటు పంపిణీలో న్యాయం కలిగించడానికి ఉపాధి కల్పన, పేదరిక నిర్మూలన, మానవ వనరుల అభివృద్ధి, ప్రాథమిక మౌలిక వసతుల కల్పన విషయంలో ప్రభుత్వం మరికొన్ని ప్రత్యేక విధానాలు రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విధానాలన్నీ సమగ్రంగా రూపొందించి అమలు పరిస్తే గాని సంస్కరణల ప్రక్రియ పూర్తిఅయి దీర్ఘకాలానికి భారత వ్యవస్థకు కావలసిన సామాజిక న్యాయం, సామర్థ్యంతో కూడిన పురోభివృద్ధిని సాధించలేం.

## 25.6 ముగింపు

నూతన ఆర్థిక సంస్కరణలలో ప్రధాన అంశమయిన ప్రపంచీకరణ విధానాలను గురించి ఈ అధ్యాయంలో విస్తృతంగా చర్చించాం. భారతదేశ అంతర్జాతీయ వ్యాపార విధానంలో తెచ్చిన విధాన పరమైన మార్పులను పరిశీలించగా సరళీకరణ ప్రక్రియతో అనుబంధంగా అంతర్జాతీయ వాణిజ్య విధానంలో దిగుమతుల విషయంలో ఉదార విధానం 1980 దశాబ్దంనుంచి విస్తృతం చేయడం జరిగింది. ఆ ఉదార విధానాలు మన అంతర్జాతీయ వాణిజ్య విధానంలో ప్రపంచీకరణ ప్రక్రియకు బాట వేసింది. ఆ నేపథ్యంలో 1991 జూలైలో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక సంస్కరణలు మన అంతర్జాతీయ వ్యాపార విధానాన్ని ప్రపంచీకరణ దిశవైపు మరింత వేగవంతంగా పయనింపచేశాయి. ఎగుమతుల విషయంలో అవలంబించిన ప్రోత్సాహక విధానాలు దిగుమతుల విషయంలో అనుసరించిన ఉదార విధానాలు, మూల్య హీనీకరణ, విదేశీ మారకపు రేటు విధానంలో అనుసరించిన రూపాయి పాక్షిక మార్పిడి, ఏకీకృత మార్పిడి రేటు లేదా కరంటు ఖాతాలో రూపాయికి పూర్తి మార్పిడి కల్పించడం మొదలైన విధానాల ద్వారా మన విదేశీ వినిమయ నియంత్రణలను తగ్గించి IMF 8వ ఆర్టికల్‌ను అమలు పరిచిన దేశంగా మనదేశం అవతరించింది. అంతేకాక 1994 ఏప్రిల్‌లో జరిగిన మరేకేష్ గాట్ ఒప్పందంలో భాగస్వామి కావడంతో గాట్ ఒప్పందం ద్వారా అమలు అయ్యే అంతర్జాతీయ ప్రపంచీకరణ విధానాలన్నింటినీ భారత దేశం అమలు పరచడానికి సన్నద్ధమయింది. కాబట్టి గాట్ ఒప్పందం మన ప్రపంచీకరణ విధానాలను మరింత వేగంగ చేస్తుదనడంలో సందేహంలేదు. ఇదే సమయంలో గాట్ ఒప్పందం కలగచేసే అంతర్జాతీయ మార్కెట్ ప్రయోజనాలను పొందడానికి అనువుగా మన దేశీయ, అంతర్జాతీయ వ్యాపార విధానాలను రూపొందించుకోవలసి ఉంది.

ఈ నేపథ్యంలో దీర్ఘకాలిక పురోభివృద్ధికి భారత ఆర్థిక వ్యవస్థను ఏవిధంగా సన్నద్ధం చేసుకోవాలి అనేది ప్రాధాన్యత కలిగిన అంశంగా చెప్పవచ్చు. 1991 జులై నుంచి మనదేశంలో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు ప్రయివేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణ అనే ప్రాథమిక సూత్రాల ఆధారంగా విధానాల రూపకల్పన జరుగుతుంది. కానీ ఈ సంస్కరణల అమలు ఇంకా మార్గమధ్యంలోనే ఉంది. అయినప్పటికీ ఇప్పటివరకు

అమలు పరిచిన విధానాలు కొన్నిరంగాలపై ఆశించిన ఫలితాలను కలగచేశాయి. ఈ సంస్కరణల పూర్తి ప్రయోజనాన్ని పొందాలంటే ఈ మిగిలిన సంస్కరణ విధానాలన్నీ అమలు పరచవలసి ఉంది. కాబట్టి మరిన్ని సమగ్రమయిన విధానాలు మన ద్రవ్య కోశ, పారిశ్రామిక, అంతర్జాతీయ సేవారంగాలకు సంబంధించి రూపొందించి సమర్థవంతంగా అమలు పరుచవలసి ఉంది. ఈ వివిధ విధానాలు మన ఆర్థిక వ్యవస్థ సామార్థ్యాన్ని దీర్ఘకాలంలో పెంపొందించడానికి ఉద్దేశించినవి కాబట్టి సామాజిక న్యాయం, పంపిణీలలో సమానతను సాధించడానికి ప్రత్యేకంగా ఉపాధికల్పన, పేదరికనిర్మూలన మానవ వనరుల అభివృద్ధి, మౌలిక ప్రాథమిక వసతుల కల్పన విషయములో విధాన రూపకల్పన చేసి పటిష్టంగా అమలు పరుచవలసి ఉంది. ఈ విధమయిన సంగ్రహ విధానాలను రూపొందించి అమలుపరిస్తే గానీ సమీప భవిష్యత్తులో సామాజిక న్యాయం సామార్థ్యంతో కూడిన ఆర్థిక పురోభివృద్ధిని సాధించలేం.

## 25.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

1. భారతదేశ అంతర్జాతీయ వాణిజ్య విధానములోని పోకడలను తెలియచేయుచూ అవి ప్రపంచీకరణ దిశగా ఏ విధంగా అమలు పరచబడ్డాయో విశ్లేషింపుము.

2. అభివృద్ధి చెందుతున్న దేశాల అంతర్జాతీయ ఆర్థిక విధానాలలో ప్రపంచీకరణ విధానాల ఆవశ్యకతను వివరించి ఆ మార్గంలో అవి ఎదుర్కొనవలసి వచ్చే సమస్యలను విశదీకరింపుము.

3. గాట్ ఒప్పందంలోని వివిధ ముఖ్య అంశములను వివరించి అవి అంతర్జాతీయంగా భారత వాణిజ్య పరిస్థితులను ఎలా ప్రభావితం చేస్తాయో విమర్శనాత్మకంగా వివరింపుము.

4. నూతన ఆర్థిక సంస్కరణల అమలు నేపథ్యంలో దీర్ఘకాలిక అభివృద్ధి దృష్ట్యా భారతదేశం అమలు పరచవలసియున్న విధానాలను చర్చించుము.

5. భారతదేశము వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు వాటి వ్యవస్థా పునర్నిర్మాణానికై ప్రపంచీకరణ దిశగా అమలు పరుచుచున్న అంతర్జాతీయ వాణిజ్య విధానాలను గాట్ ఒప్పందం ఏ విధంగా ప్రభావితం చేస్తుందో పరిశీలింపుము.

## 25.8 సంప్రదించు పుస్తకములు


RUDDAR DUTT AND K.P.M. SUNDARAM : INDIAN ECONOMY

IC DHINGRA : INDIAN ECONOMY

WORLD BANK PUBLICATION : MEMORANDUM ON INDIAN ECONOMY (MAY 30, 1995)

DEBENDRA K. DAS : STRUCTURAL ADJUSTMENT IN THE INDIAN ECONOMY

ECONOMIC SURVEY (DIFFERENT VOLUMES)

## 25.9 పదకోశము

| | | |
|---|---|---|
| Regional Trading Blocs | : | ప్రాంతీయ వాణిజ్య సంఘటనలు |
| Open General Licence (OGL) | : | సార్వత్రిక లైసెన్సింగ్ విధానము. |
| General Agreement on Tarriffis and Trade (GATT) | : | వాణిజ్య సుంకాలపై సాధారణ ఒప్పందం |
| Trade Related to Intellectual Property Rights ((TRIPS) | : | వాణిజ్య పరమయిన మేధో సంపద హక్కులు |
| Trade Related to Investments (TRIMS) | : | వాణిజ్య సంబంధమయిన పెట్టుబడిచర్యలు |
| Social Clause | : | సామాజిక అంశాలు |
| Export Promotion Council (EPC) | : | ఎగుమతి పెంపొందించు సంస్థ |
| Internaltional Trade organisation | : | అంతర్జాతీయ వాణిజ్య సంస్థ |
| Special Import Licence | : | ప్రత్యేక దిగుమతి లైసెన్స్‌లు |

BRAOU

రచయిత
**డా॥ యం. సుందర్ రావు**

**డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం**

**సామాజిక శాస్త్రాల విభాగం**

**అర్థ శాస్త్రంలో పోస్టు గ్రాడ్యుయేట్ కార్యక్రమం**

**కోర్సు - V: భారత దేశ ఆర్థికాభివృద్ధి - ప్రణాళికా రచన**

**అభ్యాసం - I**

**గమనిక :**

- పుస్తకాలను చూచి, జవాబులను రాయకూడదు.
- సాధ్యమైనంతవరకు జవాబులను మీ స్వంత పదాలలో రాయాలి.
- జవాబులకు సంబంధించిన సమాచారాన్ని ఏదేని పుస్తకం నుండి గ్రహించినట్లయితే, ఆ పుస్తకం తాలూకు వివరాలను పొందుపర్చండి.
- అభ్యాసాలను రాయడానికి మీ స్వంత కాగితాలను వాడండి.
- మీరు రాసే జవాబునకు ఇరువైపుల మూల్యాంకనం కోసం అవసరమైన స్థలాన్ని వదలిండి.
- ఈ అభ్యాసాన్ని పూర్తి చేయడానికి రెండు గంటలకు మించిన వ్యవధిని తీసుకోరాదు.

**భాగం - ఎ**

**క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.**

1. బ్రిటిష్ పాలనలో జరిగిన వ్యవసాయ వాణిజ్యీకరణను వివరించండి.
2. భూసంస్కరణ చట్టాలను విమర్శనాత్మకంగా పరిశీలించండి.

**భాగం - బి**

**క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.**

1. భారీ పరిశ్రమల వ్యూహంను వివరించండి
2. ఆర్థిక శక్తి కేంద్రీకరణ సమస్యను విశ్లేషించండి.

BRAOU

# డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
## సామాజిక శాస్త్రాల విభాగం
## అర్థ శాస్త్రంలో పోస్టు గ్రాడ్యుయేట్ కార్యక్రమం

**కోర్సు - V: భారత దేశ ఆర్థికాభివృద్ధి - ప్రణాళికా రచన**

**అభ్యాసం - II**

**గమనికలు :**

✡ పుస్తకాలను చూచి, జవాబులను రాయకూడదు.

✡ సాధ్యమైనంతవరకు జవాబులను మీ స్వంత పదాలలో రాయాలి.

✡ జవాబులకు సంబంధించిన సమాచారాన్ని ఏదేని పుస్తకం నుండి గ్రహించినట్లయితే, ఆ పుస్తకం తాలూకు వివరాలను పొందుపర్చండి.

✡ అభ్యాసాలను రాయడానికి మీ స్వంత కాగితాలను వాడండి.

✡ మీరు రాసే జవాబునకు ఇరువైపుల మూల్యాంకనం కోసం అవసరమైన స్థలాన్ని వదలండి.

✡ ఈ అభ్యాసాన్ని పూర్తి చేయడానికి రెండు గంటలకు మించిన వ్యవధిని తీసుకోరాదు.

**భాగం - ఎ**

**క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.**

1. మన దేశంలో ధరల విధానం అమలులో ప్రజా పంపిణీ వ్యవస్థ ఉపయోగాన్ని చర్చించి, లోపాలను వివరించండి.

2. మన దేశ పారిశ్రామిక వ్యవస్థ స్వరూప స్వభావాలను వివరించండి.

**భాగం - బి**

**క్రింది ప్రశ్నలకు లఘు వాఖ్యలను రాయండి.**

1. సప్లయ్ స్పందన, డిమాండ్ స్పందన భావనలను చర్చించండి.

2. పారిశ్రామిక వ్యాధిగ్రస్తతకుగల కారణాలను వివరించండి.

BRAOU

# డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
## సామాజిక శాస్త్రాల విభాగం
## అర్థ శాస్త్రంలో పోస్టు గ్రాడ్యుయేట్ కార్యక్రమం

### కోర్సు - V: భారత దేశ ఆర్థికాభివృద్ధి - ప్రణాళికా రచన

### అభ్యాసం - III

**గమనికలు :**

- పుస్తకాలను చూచి, జవాబులను రాయకూడదు.
- సాధ్యమైనంతవరకు జవాబులను మీ స్వంత పదాలలో రాయాలి.
- జవాబులకు సంబంధించిన సమాచారాన్ని ఏదేని పుస్తకం నుండి గ్రహించినట్లయితే, ఆ పుస్తకం తాలూకు వివరాలను పొందుపర్చండి.
- అభ్యాసాలను రాయడానికి మీ స్వంత కాగితాలను వాడండి.
- మీరు రాసే జవాబునకు ఇరువైపుల మూల్యాంకనం కోసం అవసరమైన స్థలాన్ని వదలిండి.
- ఈ అభ్యాసాన్ని పూర్తి చేయడానికి రెండు గంటలకు మించిన వ్యవధిని తీసుకోరాదు.

### భాగం - ఎ

**క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.**

1. ఆర్థిక సరళీకరణ మన దేశ ఆర్థికాభివృద్ధిపై ఎటువంటి ప్రభావం చూపిందో వివరిస్తూ, దీనిపై మీ అభిప్రాయాలు తెలపండి.
2. భారతదేశంలో నిరుద్యోగ నిర్మూలనకు ప్రభుత్వం తీసుకొన్న వివిధ చర్యలను వివరించండి.

### భాగం - బి

**క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.**

1. సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకాన్ని వివరించండి.
2. హరిత విప్లవం అంటే ఏమిటో విశ్లేషించండి.

BRAOU

# డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## అర్థ శాస్త్రంలో పోస్టు గ్రాడ్యుయేట్ అధ్యయన కార్యక్రమం

### నమూనా పరీక్షా పత్రం

**కోర్సు - 5: భారత దేశ ఆర్థికాభివృద్ధి - ప్రణాళికా రచన**

సమయం : 3 గంటలు — మార్కులు : 100

**భాగం - ఎ**

**ఈ కింది 8 ప్రశ్నలలో ఏనైన వాల్గింటికి జవాబులు రాయండి.** **4×15 = 60**

1) భారత దేశ పంచవర్ష ప్రణాళికల్లో రెండో పంచవర్ష ప్రణాళిక ప్రాముఖ్యాన్ని తెలిపి ఆ ప్రణాళికా కాలంలో సాధించిన ప్రగతిని వివరించండి.

2) భారత దేశంలో వ్యవసాయ రంగంలో ప్రవేశ పెట్టిన సాంకేతిక మార్పులు ఉత్పాదకతపై ఎటువంటి ప్రభావం చూపాయో వివరించండి.

3) మన దేశంలో కౌలు సంస్కరణలను వివరించి వాటివల్ల కౌలుదారులు ఎంత వరకు ప్రయోజనం పొందారో తెలుపండి.

4) 1991 నాటి నూతన ఆర్థిక విధానంలోని ముఖ్యాంశాలను వివరింపుము.

5) పెట్టుబడి పై రాబడి విషయంలో ప్రభుత్వం, ప్రయివేట్ రంగాల పరిస్థితిని తులనాత్మకంగా పరిశీలించండి.

6) ఎనిమిదో ప్రణాళికా కాలం నాటికి దేశంలోని నిరుద్యోగ పరిమాణాన్ని వివరిస్తూ ఆ ప్రణాళికలో అనుసరిస్తున్న ఉద్యోగితా వ్యూహాన్ని వివరించండి.

7) భారత దేశంలో పేదరికం గురించి జరిపిన వివిధ అధ్యయనాలను పరిశీలించండి.

8) ప్రభుత్వ రంగ సంస్థల పనితీరును విశ్లేషించి, నూతన ఆర్థిక విధానంలో ప్రభుత్వ రంగ సంస్కరణలను, తీసుకొన్న చర్యలను విమర్శనాత్మకంగా సమీక్షించండి.

**భాగం - బి**

**ఈ క్రింది పది ప్రశ్నలలో ఏనైన ఐదింటికి జవాబులు రాయండి.** **5×8=40**

9) హరిత విప్లవం భావనను తెలిపి, భారత దేశంలో కలిగిన మార్పులను పేర్కొనండి.

10) ఆర్థికాభివృద్ధిలో చిన్నతరహా, కుటీర పరిశ్రమల పాత్రను వివరించండి.

BRAOU

11) మన ప్రణాళికలలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి తీసుకొన్న చర్యలను వివరించండి.

12) భారత దేశంలో పొదుపు, మూలధన కల్పనలను క్లుప్తంగా వివరించండి.

13) నియంత్రణలు, కోటాలు పారిశ్రామికాభివృద్ధికి ఎంతవరకు అవరోధాలో వివరించండి.

14) సమాంతర (Parallel economy) ఆర్థిక వ్యవస్థ అంటే ఏమిటి?

మన ఆర్థిక వ్యవస్థలో నల్లధన సమస్య ఎంత తీవ్రంగా ఉంది?

15) ప్రపంచీకరణ భావాన్ని వివరించి, మన దేశ ఆర్థిక ప్రగతికి అది ఎంత వరకు అవసరమో చర్చించండి.

16) మన దేశ వ్యవసాయంలో ఉత్పాదకత అల్పంగా ఉండటానికి కారణాలేవి?

17) ఆర్థికాభివృద్ధికి అవస్థాపన సౌకర్యాల అవశ్యకతను వివరించండి.

18) ఆర్థిక శక్తి కేంద్రీకరణ సమస్యను తెలిపి, దాని నివారణకు తీసుకొన్న చర్యలను వివరించండి.

BRAOU

# ఎం.ఎ. అర్థశాస్త్రం ( రెండవ సంవత్సరం)

## కోర్సు - 5: భారతదేశ ఆర్థికాభివృద్ధి - ప్రణాళికా రచన

### పాఠ్యాంశాలు

**ఖండం I : భారతదేశ ఆర్థిక వ్యవస్థ - స్వరూపం, లక్షణాలు**

భాగం - 1 : భారతదేశ ఆర్థిక వ్యవస్థపై బ్రిటిష్ పాలన ప్రభావం (1850 - 1947)

భాగం - 2 : 1947 తరువాత భారతదేశంలో ఆర్థిక ప్రగతి - సమీక్ష

భాగం - 3 : జాతీయాదాయం - నిర్మాణాత్మక మార్పులు

**ఖండం II : వ్యవసాయాభివృద్ధి**

భాగం - 4 : జాతీయాదాయంలో వ్యవసాయ రంగం వాటా

భాగం - 5 : వ్యవసాయ ఉత్పాదకత

భాగం - 6 : భూసంస్కరణలు

భాగం - 7 : హరిత విప్లవం

భాగం - 8 : వ్యవసాయ ధరల విధానం

**ఖండం III : పారిశ్రామిక, అవస్థాపనల అభివృద్ధి**

భాగం - 9 : స్వాతంత్ర్యానంతరం పారిశ్రామిక విధానం

భాగం - 10 : భారతదేశంలో పారిశ్రామికాభివృద్ధి - తీరుతెన్నులు

భాగం - 11 : భారతదేశపు, విదేశీయ మూలధనం వాటా - ఇటీవల సంభవించిన మార్పులు

భాగం - 12 : చిన్న తరహా పరిశ్రమలు - కుటీర పరిశ్రమలు - ఆర్థికాభివృద్ధి

భాగం - 13 : అవస్థాపన నిర్మాణం - రవాణా, శక్తి రంగాల అభివృద్ధి

**ఖండం IV : ఉపాధి, పేదరికం**

భాగం - 14 : భారతదేశంలో వృత్తులవారీగా శ్రామికుల విభజన

భాగం - 15 : నిరుద్యోగిత

భాగం - 16 : పెరుగుదల - అసమానతలు - పేదరికం

**ఖండం V : భారతదేశ ప్రణాళిక నమూనాలు**

భాగం - 17 : భారతదేశ ఆర్థికాభివృద్ధి - ప్రణాళికా రచన

BRAOU

| | | |
|---|---|---|
| భాగం - 18 | : | భారతదేశంలో పొదుపు, మూలధన సంచయనం |
| భాగం - 19 | : | ప్రణాళికలు - వనరుల సమీకరణ |
| భాగం - 20 | : | ప్రణాళికల లక్ష్యాలు - పెట్టుబడుల తీరుతెన్నులు, సాధించిన ఫలితాలు |
| **ఖండం VI** | : | **వర్తమాన సమస్యలు** |
| భాగం - 21 | : | ప్రత్యమ్నాయ వ్యూహాలు |
| భాగం - 22 | : | నియంత్రణలు, కోటాలు, పాలనాపరమైన ధరలు, సబ్సిడీలు |
| భాగం - 23 | : | సమాంతర ఆర్థిక వ్యవస్థ - దాని ఫలితాలు |
| భాగం - 24 | : | భారత ఆర్థిక, ప్రణాళికా విధానాలలో సంభవించిన పరిణామాలు : సరళీకరణ - ప్రయివేటీకరణ |
| భాగం - 25 | : | భారత అంతర్జాతీయ ఆర్థిక విధానాలు - చోటుచేసుకున్న పరిణామాలు - ప్రపంచీ |

BRAOU